ఈనాడు అల్లూరి సీతారామరాజు

శుక్రవారం 18 జులై 2025

అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు

★ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ★ డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్ కోన తాతారావు తెలిపారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి గల యువత, నూతన పారిశ్రామికవేత్తలకు అతి తక్కువకే రాయితీ రుణాలు ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖతో అనుసంధానమై.. రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఇటీవల విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బ్యాంక్ లక్ష్యాలు, చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి 'ఈనాడు డిజిటల్'తో పంచుకున్నారు. పాలనాపరమైన అంశాలను ప్రస్తావిస్తూ.. అందరి సహకారంతో డీసీసీబీ లక్ష్యాలు అనుసరించి ముందుకెళ్తామని చెప్పారు.

రూ. 1400 కోట్లు లక్ష్యం

అన్నదాతలకు, కొత్తగా చిన్న పరిశ్రమలు పెట్టాలనుకునే ఔత్సాహికులకు వివిధ రూపాల్లో రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ. 324 కోట్ల రుణాలు అందించాం. అన్నదాతలకు 50 పైసలకే రుణాలు ఇస్తున్నాం. నేరుగా రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల ద్వారా తీసుకోవచ్చు. వ్యవసాయేతర భూములకు 75 పైసల వడ్డీతో రుణాలు ఇస్తాం.

విద్యార్థుల చదువుకు తోడ్పాటు

గత ప్రభుత్వం విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఎలాంటి సాయం అందించలేదు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కోర్సులకు అధిక ప్రాధాన్యం ఉంది. ఎంచుకున్న కోర్సులను బట్టి విద్యార్థులకు రుణాలు అందిస్తాం. యువకులు.. డెయిరీ, పౌల్ట్రీ, శీతల గిడ్డంగులు, పెట్రోల్ బంకులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నా.. ప్లాన్ చూపిస్తే రుణాలు మంజూరు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలోని ఔత్సాహికులను గుర్తిస్తున్నాం. రుణాలు మంజూరు చేసినప్పుడే బీమా తీసుకునేలా కొత్తగా వెసులుబాటు కల్పిస్తున్నాం. సాధారణ, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రూ. 2 లక్షల వరకు బీమా అందిస్తున్నాం.

మద్దతు ధర కల్పిస్తాం

అల్లూరి జిల్లాలో గిరిజనులు పండించిన పసుపు, మిరియాలు, పోడు పంటలు, కాఫీ గింజలను తక్కువ ధరకు దళారులకు విక్రయిస్తున్నారు. ఒక్కోసారి దిగుబడి అధికంగా వస్తుంటుంది. అప్పుడు పంట నిల్వ చేసేందుకు వీలు లేకపోవడంతో దళారులు చెప్పిందే ధరగా చెల్లుబాటవుతోంది. ఈ సమస్యకు పరిష్కారం మన్యంలో శీతల గిడ్డంగులను త్వరలో నిర్మిస్తాం.

అక్రమాల నిగ్గుతేలుస్తాం

వైకాపా పాలనలో సహకార శాఖలో రూ. కోట్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. సహకార సంఘాల నిధుల దుర్వినియోగం, అధికారులు అండతో వాటాలు పంచుకున్నారు. ఈ అక్రమాల వెలికితీతకు ఓ కమిటీ వేశాం. వీరు ప్రతి సొసైటీకి వెళ్లి నిధుల రికవరీ అవుతాయోలేదని కారణాలు, ఖాతాదారులను పిలిపించి విచారిస్తారు. వైకాపా హయాంలో నేతలు వ్యక్తులు పలికి.. బినామీ రుణాలు వాడుకున్నారి వివరాలు త్వరలో బయటపడతాయి.

★ 33 డీసీసీబీల పరిధిలో 98 ఏ కేటగిరి, 320 బీ కేటగిరి సొసైటీలున్నాయి. గత ప్రభుత్వంలో వీటి ద్వారా భారీగా నిధులు పక్కదారి పట్టాయి. తాజాగా వాటన్నింటిలో రుణాల స్టేటస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతి రోజూ జరిగిన లావాదేవీలు అంతర్జాలంలో అందుబాటులో ఉంటాయి.

రైల్వే ప్రయాణికులకు జరిమానాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రైల్లో సరైన టికెట్లు లేకుండా ప్రయాణించిన వారికి, సరకు రవాణా చేసిన వారికి అధికారులు జరిమానాలు విధించారు. గురువారం సింహాచలం రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించిన పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు.. 211 కేసులు నమోదు చేసి, రూ.1,10,100 జరిమానా వసూలు చేశారని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

★ జులై 1 నుంచి 16 వరకు డివిజన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 26,411 మంది ప్రయాణికులు అనధికారికంగా ప్రయాణిస్తున్నట్లు గుర్తించి, వారి వద్ద రూ. 1.5 కోట్ల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.

గెడ్డ దాటేవరకూ గండమే

అరకులోయ మండలవ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రెండురోజులుగా కురిసిన భారీ వర్షంతో గెడ్డలు.. వాగులు, రహదారుల పైనుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. ఉద్యోగులు, గ్రామీణ ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అరకులోయ మండలం సిరగాం పంచాయతీ నడిమివలస, కోడిపుంజువలస గ్రామాల మధ్య గెడ్డజోరు రహదారిపై నుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ద్విచక్రవాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక యువత సాయంతో ఇలా సాహసం చేసి గెడ్డ వాగు దాటే ప్రయత్నం చేశారు.

– అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

జలతరంగం

ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న జోలాపుట్టు జలాశయం వర్షాలకు నీటితో నిండి కళకళలాడుతోంది. జలాశయం గేట్ల నుంచి ఎగిసిపడుతున్న వరదనీరు ఆహ్లాదాన్ని అందిస్తోంది. జలాశయ ప్రాంతం నీటి తుంపర్లతో, మంచు సోయగాలతో కమ్ముకుని ప్రకృతి అందాలను రెట్టింపు చేస్తున్నాయి. చల్లని వాతావరణంతో జలాశయ ప్రాంతం ఆకట్టుకుంటోంది. ఎగిసిపడుతున్న నీటి సోయగాలను చూసేందుకు సరిహద్దు గ్రామాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే



బదిలీ అయినా తిష్ఠ.. అక్రమాల పుట్ట

ఇన్‌ఛార్జి డీడీపై ఆరోపణలు

పాడేరు, న్యూస్‌టుడే

కంచే చేను మేస్తున్న చందాన ఉంది పాడేరు ఐటీడీఏ గిరిజన సంక్షేమ విద్యాశాఖలో ఉన్నతాధికారి తీరు. రాజు మనవాడైతే అడ్డగోలు పనులకు అడ్డం ఎవరొస్తారనే ధోరణిలో ఈ అధికారి వ్యవహారం సాగుతోంది.

ఎనిమిదేళ్ల క్రితం సీతంపేట ఐటీడీఏ పరిధిలో సహాయ గిరిజన సంక్షేమాధికారిగా (ఏటీడబ్ల్యూఓ) పనిచేసిన రజిని పాడేరు ఐటీడీఏకు బదిలీపై వచ్చారు. డివిజన్ కేంద్రంలో విధులు నిర్వహించడంతో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పరిచయాలు పెంచుకోగలిగారు. గత విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులుగా (డీడీ) పనిచేసిన కొండలరావును సరెండర్ చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. పాడేరు డివిజన్‌లోని 11 మండలాల్లో ఉన్న 117 వసతిగృహాలు, గిరిజన గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత డీడీదే. ఏటా సుమారు రూ. 70 కోట్ల వరకూ ఉపకార వేతనాలు, ఇతర బిల్లుల చెల్లింపులు ఈ పోస్టు ద్వారానే జరగాల్సి ఉంది. సుమారు ఐదు వేలమంది ఉపాధ్యాయులను పర్యవేక్షించాల్సి ఉంది. ఈ తరుణంలో పాడేరులో ఏటీడబ్ల్యూఓగా రజినికి ఉన్న పరిచయాలు, పలుకుబడితో ఆమెకు ఇన్‌ఛార్జి డీడీ పోస్టు లభించింది. అప్పటి నుంచి అదే పోస్టులో కొనసాగుతున్నారు. ఇటీవల ఆమెకు పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయింది. ఆమె స్థానంలో బదిలీపై ఇక్కడికి వచ్చిన ఓ అధికారిని డిప్యుటేషన్‌పై ఏకంగా కడప జిల్లాకు పంపించేసి, నేటికీ ఆమె ఈ పోస్టులో కొనసాగుతుండటం విశేషం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎనిమిదేళ్ల సర్వీసు నిండినవారు ఒకే స్థానంలో ఉండకూడదు. ఈ నిబంధన ఇక్కడ అమలు కావడం లేదు. ఏళ్ల తరబడి అదే స్థానంలో కొనసాగుతున్నా ఉన్నతాధికారులు అదేమంత పెద్ద విషయం కాదన్నట్లు మిన్నకుండిపోతున్నారు. పదోన్నతులు, బదిలీలు, ఇంక్రిమెంట్లు, ఇతర ప్రోత్సాహకాలు మంజూరు కావాలంటే ఆమె ప్రసన్నం చేసుకోవడం తప్ప మరో మార్గం లేకుండాపోయిందని ఉద్యోగుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రైతుల సొమ్ముకు ఎగనామం: ఇన్‌ఛార్జి డీడీ మిరియాలు, ఇటీవల కాఫీ వ్యాపారాల్లోకి ప్రవేశించారు. ఇందుకోసం ఆమె కార్యాలయంలో కాపలాదారుగా పనిచేస్తున్న ఉదయ్‌ను బినామీగా వాడుకున్నారు. రూ. లక్షల్లో డబ్బులు సంపాదించిన తర్వాత.. రైతులకు బకాయిలు ఎగనామం పెట్టారు. దీంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. రైతుల్లో ఆగ్రహం వెల్లువెత్తిన డీడీ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ఆ గిరిజన ఉద్యోగి దండకారణ్య విమోచన సమితిని (డీఎల్‌ఓ) ఆశ్రయించారు. తనను బినామీగా చూపించి డీడీ సుమారు రూ. 74 లక్షల వరకూ వ్యాపార వ్యవహారాలు జరిపారని కాపలాదారు ఉదయ్ వారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: డీడీ:

దీనిపై ఉప సంచాలకులు రజిని వివరణ కోరగా.. తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. తాను ఎఫ్‌ఏసీగా ఛార్జ్ తీసుకున్న తర్వాత డీడీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నానని, ఏటీడబ్ల్యూఓ కార్యాలయానికి వెళ్లలేదన్నారు. కాపలాదారు కె.ఉదయ్‌కుమార్ రెండు నెలల నుంచి విధులకు రావడం లేదని తెలిసిందని, దాంతో ఆయనకు రెండు నెలల జీతాలు నిలిపేశామన్నారు. దీంతో సంఘాలతో కుమ్మక్కయి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఒప్పంద అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.చిట్టిబ్బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25లో పనిచేసినవారు మాత్రమే ఈనెల 20లోగా కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 23న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఫసల్ బీమా నమోదుకు గడువు 31

పాడేరు, అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి ఈనెల 31వ తేదీలోగా నమోదు చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారి శరణ్య మాధురి, అరకులోయ మండల వ్యవసాయాధికారి ఫణిరాజ్ వర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద రైతులు నష్ట పరిహారం పొందవచ్చన్నారు. ఎకరానికి రూ. 1,336 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ. 89,069 వరకు బీమా వర్తిస్తుందని చెప్పారు.

69 పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు

స్పందనకు వందనం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభమైనా పాఠాలకు నోచుకోని పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. 69 పాఠశాలలకు ఉపాధ్యాయులను పంపడంతో గురువారం నుంచి బోధన మొదలైంది. సాధారణ బదిలీల్లో భాగంగా మన్యంలో ఉపాధ్యాయులు మైదాన ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఆ స్థానాల్లో ఉపాధ్యాయుల నియామకం జరగక పోవడంతో 69 పాఠశాలల్లో బోధన నిలిచిపోయింది. ఈ సమస్యపై ఈనెల 9న 'మాస్టారూ.. పాఠం చెప్పేదెవరు?' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో ఉన్నతాధికారులు స్పందించి 69 పాఠశాలలకు ఆశ్రమ పాఠశాలలు, ఎంటీఎస్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేసినట్లు చింతపల్లి సహాయ గిరిజన సంక్షేమాధికారి జయనాగలక్ష్మి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గొందిపల్లిలో బోధిస్తున్న ఉపాధ్యాయిని చినతల్లి

హస్తకళలకు ప్రోత్సాహం

సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్, వేదికపై ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన కళాకారులను ప్రోత్సహిస్తున్నామని, హస్తకళల ద్వారా వివిధ ఉత్పత్తులను తయారు చేయించి ఉపాధి కల్పనకు చర్యలు చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. వేములకొండ పంచాయతీ సువర్లవాడ గ్రామంలో వెదురుతో గిరిజనులు తయారుచేస్తున్న కుర్చీలు, సోఫా సెట్లు, గృహ అలంకరణ వస్తువులతోపాటు వివిధ పరికరాలను పరిశీలించేందుకు గురువారం ఆయన రంపచోడవరం విచ్చేశారు. స్థానిక ఆర్కా రెసిడెన్సీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం హస్తకళలను ఎంతగానో ప్రోత్సహిస్తోందన్నారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి వంపూరి గంగులయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కుర్ల రాజశేఖరరెడ్డి, రంపచోడవరం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పాపోలు శ్రీనివాసరావు, వీరమహిళలు పండా వరలక్ష్మి, కాకి స్వామి, రమణి, సీతామహాలక్ష్మి, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

పంట కుంటలతో మేలు



బోందుగుడలో పంట కుంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పంట కుంటలతో గిరిజన కుటుంబాలు వ్యవసాయాభివృద్ధి సాధించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కొర్రాయి పంచాయతీ బోందుగుడ గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా జరిగిన అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. పంటకుంటలు, పశువుల తొట్టెలు, ఇంకుడు గుంతలను చూశారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. విద్య, వైద్యంతోపాటు మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా ఉద్యాన, కాఫీ పంటల సాగుకు చర్యలు చేపట్టామని వివరించారు. జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఏపీడీ పవన్, ఏపీఓ సంగంనాయుడు, సర్పంచి కొములు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల ఇక్కట్లు ఇన్నిన్ని కావయా!

అనంతగిరి, న్యూస్‌టుడే

అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సమస్యలతో సహవాసం చేయాల్సి వస్తోంది. మండలంలోని మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు రెండేళ్లపాటు పడరాని పాట్లు పడుతున్నారు. 2002లో ఈ కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇంతవరకు పూర్తిస్థాయిలో భవనాలు నిర్మించలేదు. సరిపడా వసతి కల్పించలేదు. దీంతో విద్యార్థులంతా అద్దె భవనాల్లోనే తలదాచుకోవాల్సి వస్తోంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు, తల్లిదండ్రులు కలిసి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎట్టకేలకు స్పందించిన అధికారులు సుమారు ఏడేళ్ల క్రితం అనంతగిరిలో ఖాళీగా ఉన్న వెలుగు భవనానికి మరమ్మతులు చేయించి మరుగుదొడ్లు నిర్మించి బాలికలకు కేటాయించారు. నాటి నుంచి బాలికలకు కాస్త సమస్య తీరినా బాలురు మాత్రం ఇప్పటికీ అద్దె గదుల్లోనే తల దాచుకుంటున్నారు. దీంతో రెండేళ్లపాటు తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పడం లేదు.

ఇదీ వంటశాల దుస్థితి

శిథిల భవనంలోనే వంట: బాలురు అద్దె గదుల్లో ఉంటున్నా వారికి భోజనం మాత్రం కళాశాల ద్వారానే అందిస్తున్నారు. విద్యార్థులకు భోజనం వండేందుకు సైతం కనీసం సరైన భవనం లేని పరిస్థితి. గతంలో ఐసీడీఎస్ సరకులు నిల్వ ఉంచేందుకు ఏర్పాటు చేసిన భవనంలోనే ప్రస్తుతం వంట చేస్తున్నారు. ఈ భవనం ఎప్పుడో 25 ఏళ్ల కిందట నిర్మించినది. భవనంలో చాలాభాగం కూలిపోగా.. కొంత భాగం మాత్రమే పడిపోకుండా ఉంది. అందులోనే విద్యార్థులకు వండి వడ్డించాల్సిన పరిస్థితి ఉంది. ఇదికూడా నేడో, రేపో కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. దీంతో భోజనం చేస్తున్నంతసేపు విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తోంది. ఇదేవిధంగా కళాశాలలో మరుగుదొడ్ల సమస్య సైతం ఉంది. గతంలో వీటిని నిర్మించినా నేటికీ ప్రారంభించలేదు.

అసంపూర్తిగా నిర్మాణం: వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కళాశాలలో నూతన భవన నిర్మాణం కోసం సుమారు రూ. 2 కోట్ల నిధులు మంజూరైనట్లు అధికారులు ప్రకటించారు. పనులు సైతం ప్రారంభించారు. స్తంభాల వరకు నిర్మించి అంతటితో పనులు ఆపేశారు. ఆ పనులు ఇంతవరకు పూర్తి కాలేదు. బిల్లులు చెల్లించని కారణంగానే పనులు నిలిపివేసినట్లు గుత్తేదారు చెబుతుండగా.. అధికారులు మాత్రం సాంకేతిక సమస్యల పేరు చెప్పి మాట దాటవేస్తున్నారు. నూతన భవనం నిర్మాణంతో సమస్యలు తొలగుతాయని భావించిన విద్యార్థులకు నిరాశే ఎదురైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాలలో సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విధేయతకు పట్టం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా (ఏఎంసీ) బొరిబొరి లక్ష్మిని ప్రభుత్వం నియమించింది. అరకులోయ మండలం బోసుబెడకి చెందిన ఈమె గతంలో తెదేపా తరపున ఎంపీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. అనంతరం అరకులోయ మండల మహిళా అధ్యక్షురాలిగా పనిచేయటంతోపాటు రాష్ట్ర తెదేపా మహిళా కమిటీలోనూ ప్రాతినిధ్యం వహించారు. తొలి నుంచి తెదేపాలోనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ఈమెకు ఏఎంసీ పదవి కట్టబెట్టడంతో స్థానిక తెదేపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తనకు పదవి వచ్చేలా తోడ్పడిన ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

బొరిబొరి లక్ష్మి కిల్లో పూర్ణిమ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా కిల్లో పూర్ణిమ నియమితులయ్యారు. ఈమె 2013 నుంచి 2018 వరకు కొత్తపాలెం సర్పంచిగా పనిచేశారు. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా పది సంవత్సరాలు ఉన్నారు. ఈమె భర్త కిల్లో పూర్ణచంద్రరావు ప్రస్తుతం తెదేపా మండల అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. తనపై ఎంతో నమ్మకంతో పదవి కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, పాడేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

మరుగున పడ్డాయ్!

ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది. వీటికోసం రూ.లక్షలు ఖర్చు చేస్తోంది. గిరిజనుల్లో చాలా మందికి అవగాహన లేక వీటిని ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. అరకులోయ మండలం గన్నెల పంచాయతీ సబక గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లలో సామగ్రి నిల్వ చేస్తున్నారు. వాటి పైకప్పులు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. – న్యూస్‌టుడే, అరకులోయ

చోడవరంలో జాబ్‌మేళా రేపు

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం చోడవరంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు. ఈ మేళాలో 16 కంపెనీల ప్రతినిధులు 1,740 ఉద్యోగాలు భర్తీ చేస్తారని చెప్పారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ చదివిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసున్న యువత అర్హులు. ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు నకళ్లతో శనివారం ఉదయం హాజరుకావాలి. వివరాలకు 9494791935 నంబరులో సంప్రదించాలని గోవిందరావు పేర్కొన్నారు.

వాగు పొంగిందా.. బడికి సెలవు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: కుంతర్ల పంచాయతీ కన్నెలకట్టు గ్రామానికి ఏళ్ల తరబడిగా రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబుజి తదితరులు పేర్కొన్నారు. గురువారం గ్రామాన్ని ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులతో గెడ్డలో దిగి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కుంతర్ల, కిముడుపల్లి మధ్యలో రోడ్డు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడి 30 మంది విద్యార్థులు గెడ్డలు దాటుకుంటూ బడికి వెళ్తున్నారని, భారీ వర్షాలు పడితే ఇళ్లకే పరిమితమవుతున్నారన్నారు. పీఎం జన్‌మన్ పథకం కింద ఇళ్లు మంజూరైనా సామగ్రి తెచ్చుకునేందుకు వీలుపడటం లేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరారు. కొర్ర మాధవరావు, కొర్రా మత్స్యరాజు, పెసా కమిటీ అధ్యక్షులు సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గెడ్డలో నిల్చుని కన్నెలకట్టు గ్రామస్థులు, గిరిజన విద్యార్థి సంఘ నాయకుల నిరసన

విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

ముంచంగిపుట్టు, పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి విశ్వేశ్వరనాయుడు అన్నారు. గురువారం ఆయన ముంచంగిపుట్టులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఇద్దరే వైద్యులు ఉండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మహిళా సంఘం అధ్యక్షురాలు ఈశ్వరి కోరారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ గీతాంజలి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు. మలేరియా కేసుల వివరాలపై సమగ్ర సమాచారం ఇవ్వకపోవడంతో ల్యాబ్ టెక్నీషియన్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనంతరం పెదబయలు మండలం అడుగులపుట్టు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ సందర్శించారు. ఇక్కడ 14 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న అడుగులపుట్టు ఎంఎల్‌హెచ్‌పీ డి.మౌలికలతకు ఛార్జి మెమో జారీ చేశారు. అనంతరం పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. డాక్టర్ నిఖిల్, బి లక్ష్మణ్, ఆరోగ్య విస్తరణ అధికారి జి.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ విశ్వేశ్వరనాయుడు

భద్రాచలం భూముల వివాదం పరిష్కరించండి

ఎటపాక, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయ భూముల సమస్యపై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు స్టాండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆనందాశ్రమ పీఠాధిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయ భూముల్లో నెలకొన్న వివాదాలను తెలుసుకునేందుకు గురువారం ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రామాలయ భూముల్లో ప్రస్తుతం ఉన్న వారికి న్యాయం జరిగేలా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి సమస్య వివరిస్తామని పేర్కొన్నారు. ఏపీ సాధు పరిషత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయానికి చేయూత

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో వ్యవసాయానుబంధ రంగాల్లో రైతులు అభివృద్ధి చెందాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ అన్నారు. అరకులోయ మండలం పద్మాపురం ఉద్యానంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయానికి ఊతమిచ్చేలా అనుబంధ రంగాలను కలుపుతూ రానున్న మూడేళ్ల ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలోని వనరులను ఉపయోగించుకొని సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ పంటలకు డిమాండ్ ఉందని పేర్కొన్నారు. అరకు ప్రాంతాన్ని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ముఖ్య కేంద్రంగా చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేలా పండ్ల తోటల పెంపకాన్ని విస్తృతం చేయాలని పేర్కొన్నారు. రాజ్‌మా, వరి, రాగులు, ఇతర చిరుధాన్యాల విస్తీర్ణం పెరిగేలా చూడాలని చెప్పారు. అనంతరం రైతులు పండిస్తున్న కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం, పర్యాటక రంగాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నాణ్యత పాటిస్తే పంటలకు అధిక ధరలు లభిస్తాయన్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్, సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులుసింహాచలం, అపూర్వ భరత్, సమున్నతి ఫౌండేషన్ ఛైర్మన్ పర్వేశ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఏపీవో వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి నంద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్

(c) eenadu

గేట్ల మరమ్మతులకు ప్రణాళికలు

స్పందనకు వందనం

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రానికి చెందిన డుడుమ జలాశయం స్పిల్‌వే, పవర్‌గేట్లు, జోలాపుట్ జలాశయానికి చెందిన గేట్ల మరమ్మతులకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నామని ఏపీ జెన్‌కో జలవిద్యుత్తు సంచాలకుడు సుజయ్‌కుమార్ తెలిపారు. గురువారం 'ఈనాడు' ప్రధాన ప్రతికలో 'మాచ్‌ఖండ్ గేట్లు ఎత్తలేం.. దించలేం' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఇప్పటివరకు డుడుమ జలాశయం నిర్వహణ సివిల్ అధికారుల పర్యవేక్షణలో ఉండటంతో నిర్వహణ లోపాలు తలెత్తుతున్నాయని.. వెంటనే దీని నిర్వహణ జనరేషన్ డివిజన్‌కు అప్పగించేలా డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారని మాచ్‌ఖండ్ ఇన్‌ఛార్జి ఎస్ఈ బి.గోవిందరాజులు తెలిపారు. డుడుమ జలాశయం గేట్ల మరమ్మతులు జరపాలంటే.. విద్యుత్తు ఉత్పాదన పూర్తిగా నిలిపివేయాల్సి ఉంటుందని, దీనికి ప్రణాళికలు, సామగ్రి సిద్ధం చేసుకుంటామని పేర్కొన్నారు.

వైభవంగా గ్రామదేవతల ఊరేగింపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కడుగులలో గ్రామదేవతల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామదేవతలు సోడపల్లి మానవుడు, తలుపులమ్మ తల్లికి మూడురోజులపాటు పూజలు చేశారు. చివరిరోజైన గురువారం ఊరేగింపు జరిగింది. ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.

ఊరేగింపులో మహిళలు, భక్తులు

అదిగో ఉద్యోగ సాగరం.. అందుకో సమాచారం!!

ఈనాడు, విశాఖపట్నం: పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్.. ఇలా ఏం చదివినా చాలా మంది యువత ఉపాధి అవకాశాలు లభించక నిరుత్సాహానికి గురవుతున్నారు. కొందరికి సరైన నైపుణ్యాలు లేక పోగా.. మరికొందరు ఉద్యోగాన్వేషణకు సరైన వేదిక కనిపించక ముందుకు వెళ్లలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏపీ నైపుణ్యం, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతున్న ఉద్యోగాల సమాచారాన్ని పరిశీలించొచ్చు.

వరుసగా జాబ్‌మేళాలు.. శిక్షణ కార్యక్రమాలు

నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాసట

అప్రమత్తత తప్పనిసరి: కేంద్ర కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖతో కలిసి పనిచేస్తున్నట్లు ఎన్‌సీఎస్ లోగోతో సైబర్ నేరగాళ్లు ఫేక్ వెబ్‌సైట్లు నిర్వహిస్తున్నారు. వీటి పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్‌సీఎస్‌లో సేవలన్నీ ఉచితం. ఎలాంటి రుసుము వసూలు చేయరు. సందేహాలుంటే support.ncs@gov.in లేదా 1514 నంబర్‌ను సంప్రదించాలి.

వెబ్‌సైట్లు..: ncs.gov.in, naipunyam.ap.gov.in employment.ap.gov.in

అన్ని సేవలు ఉచితమే

ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో దేశంలోని అన్ని ఉపాధి కార్యాలయాల సమాచారం అందుబాటులో ఉంటుంది. దేశంలోని అన్ని జిల్లాల్లో జరిగే జాబ్ మేళాలు, సెమినార్లు, కెరీర్ టాక్స్ తదితరాల వివరాలుంటాయి. అభ్యర్థుల నైపుణ్యాలను అంచనా వేసుకోవడానికి సైకోమెట్రిక్ టెస్ట్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో అభ్యర్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

- రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వెబ్‌సైట్లలో జాబ్ మేళాలు జరిగే జిల్లాలు, తేదీ, శిక్షణ కార్యక్రమాల వివరాలు కనిపిస్తాయి. ఉద్యోగం కోసం నమోదు, నవీకరణ, జత చేయడం, తొలగించడం, తదితర అన్ని సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. జాబ్ మేళాలు, శిక్షణ కార్యక్రమాల కోసమే కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది.
- జిల్లా ఉపాధి కార్యాలయం పరిధిలోని మోడల్ కెరీర్ సెంటర్లలో ప్రతి నెల నాలుగు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో బుధవారం నిర్వహిస్తున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్ ఇస్తున్నారు.

ఏయూలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

- ఏయూలోని ఎంసీసీలో ప్రతి నెల 100 నుంచి 150 మంది అభ్యర్థులు నమోదు చేసుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన నాలుగు జాబ్ మేళాలకు 500 మంది హాజరయ్యారు. అందులో 220 మందికి పైగా వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
- మోడల్ కెరీర్ సెంటర్లలో కంప్యూటర్ ఆధారిత, సాఫ్ట్‌వేర్, రిటైల్, ఇన్సూరెన్స్, బీపీవో తదితర అంశాలకు శిక్షణ ఇస్తున్నారు. ఏయూలో రిటైల్, ఇన్సూరెన్స్ రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులెవరైనా చేరొచ్చు. కోర్సు ఆధారంగా రెండు నుంచి మూడు నెలలు శిక్షణ ఉంటుంది.

అందుబాటులో ఉద్యోగాలు: ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో 5 లక్షలకు పైగా ఎంప్లాయర్స్ (యజమానులు) నమోదు చేసుకున్నారు. విద్యార్థుల్లో తగినంత నైపుణ్యాలు లేకపోవడం, దూర ప్రాంతాలకు వెళ్లకపోవడం తదితర కారణాలతో చాలా ఉద్యోగాలు మిగిలిపోయాయి. ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు ఆసక్తి చూపితే.. అనేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. కళాశాలల్లో ప్రాంగణ నియామకాల మాదిరిగా ఎంసీసీలో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, నిరుద్యోగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

–శ్యామ్, ఎన్‌సీఎస్ ప్రతినిధి, మోడల్ కెరీర్ సెంటర్, ఏయూ

సరిగ్గా తినకపోతే ఎలాగమ్మా?

మహిళల్లో పెరుగుతున్న రక్తహీనత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ఇంటికి దీపం ఇల్లాలు. ఆమె ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది. కానీ జిల్లాలోని మహిళల్లో చాలామంది రక్తహీనతతో బాధపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వీరిలోనూ గర్భిణులు, బాలింతలు, బాలికలు ఎక్కువగా ఉంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో గర్భిణులకు చికిత్స అందించే సమయంలో చాలామందికి రక్తం ఎక్కించాల్సి వస్తోంది. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలసంజీవని కిట్ల పేరుతో పోషకాలు, బెల్లం, ఎండుఖర్జూరం, అటుకులతోపాటు నెలలో 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, మూడు కేజీల విటమిన్లతో కూడిన బియ్యం అందిస్తున్నారు. ఆరునెలల వరకు బాలింతలకు వీటిని అందిస్తున్నారు. కానీ దీంతో ఆశించిన స్థాయిలో ప్రయోజనం నెరవేరడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఎలా వాడాలో కొంతమందికి అవగాహన ఉండటం లేదు. గర్భిణులు ఈ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, వైద్యులు చెబుతున్నారు.

ఏడాది	గర్భిణులు	బాధితులు
2022-23	26,293	11,831
2023-24	24,903	10,497
2024-25	24,208	9,432
2025-26 జూన్ వరకు	5712	2,106

ఎన్నో సమస్యలు: రక్తహీనత బారినపడిన మహిళల్లో [illegible] లోపిస్తుంది. మెదడు, వెన్నెముక సమస్యలు వస్తాయి. తల్లి బలహీనంగా ఉంటే శిశువులు సైతం అలాగే ఉంటారు. రక్తహీనత బారిన పడిన శిశువుల్లో ఎదుగుదల ఉండదు. ప్రసవం జరిగాక కొన్ని రోజులు ఆసుపత్రిలోనే ఉంచాల్సి వస్తుంది. అందుకే గర్భిణులు మందులు వాడుతూ మంచి పోషకాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గర్భిణులు ఎలాంటి ఆహారం తీసుకోవాలి అన్నదానిపై అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో డైటీషియన్‌తో అవగాహన కల్పిస్తున్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు దీనిపై అవగాహన కల్పించి వారితో ప్రచారం చేస్తున్నారు.

అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన గర్భిణులు

సమతుల ఆహారం తప్పనిసరి

మహిళలు సమతుల ఆహారం తీసుకోవాలి. గర్భిణుల ఆహారంలో ఆకుకూరలు, పప్పు తప్పనిసరిగా ఉండాలి. రాగిజావలో బెల్లం కలుపుకొని తాగాలి. కోడిగుడ్లుతోపాటు ఆకుకూరలో పప్పును మిళితం చేసుకుని తినాలి. తగిన రీతిలో పాలు తీసుకోవాలి.

– దర్శిత, న్యూట్రిషియన్, అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి

నిర్లక్ష్యం చూపితే ప్రమాదం

రక్తహీనత బారిన పడకుండా ఉండేలా గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వపరంగా పోషకాహారాన్ని అందిస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నెలనెలా సరుకులు అందిస్తున్నాం. వీటిని సమృద్ధిగా తింటే మంచిది. కొంతమంది నిర్లక్ష్యం చూపుతూ సరిగా తినడం లేదు. గర్భిణులు బాగా తింటేనే బిడ్డ ఎదుగుదల బాగుంటుంది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నాం.

– సూర్యలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ, అనకాపల్లి

చిత్తశుద్ధితో పథకాల అమలు

ఉమ్మడివరంలో...

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పథకాలను అమలుచేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు, లబ్బర్తి ఎంపీటీసీ సభ్యుడు జి.పెద్దిరాజు అన్నారు. రాజవొమ్మంగి, సూరంపాలెం, అప్పలరాజుపేట గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, కూటమి నాయకులు చిన్నారావు, నూకరాజు, బూలోకం, లోవరాజు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: కరపత్రాలు అందజేస్తున్న పెద్దిరాజు తదితరులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెదేపా నియోజకవర్గ [illegible] బీరక ప్రకాశరావు వివరించారు. ఉమ్మడివరంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. పాయం సుబ్బారావు, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించాలి

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలోని చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు కోరారు. తహసీల్దార్ హుసేన్‌ను గురువారం కలిసి మాట్లాడారు. మన్యం చట్టాల పుస్తకాన్ని బహూకరించారు. గ్రామాల్లో అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు జల్లి నరేశ్, సీతారామయ్య, శ్రీను, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని వినతి

చింతూరు, న్యూస్‌టుడే: గతంలో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసిన ఏఎన్‌ఎంలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారంతా గురువారం చింతూరు ఐటీడీఏలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం తమను విధుల నుంచి తొలగించిందని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.

పరిహారం చెల్లించాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: గడ్డిమర్రి గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదివాసీ గిరిజన మహిళ సంఘ జిల్లా కార్యదర్శి హైమావతి డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల సమీపంలో తీసిన చెరువుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వి.విజయ, కౌసల్య పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ నియామకాలకు దరఖాస్తులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇండియన్ ఎయిర్ ఫోర్సులో మెడ్ అసిస్టెంట్/మెడికల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు అగ్నివీర్ నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా పోస్టుల భర్తీకి ఎంపిక పరీక్ష ఉంటుందని, ఈనెల 31వ తేదీ రాత్రి 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. అగ్నిపథ్ వాయు వెబ్‌పోర్టల్‌లో తాత్కాలిక అడ్మిట్ కార్డు జారీ అయిన రిజిస్టర్డ్ అభ్యర్థులకు మాత్రమే ఎంపిక పరీక్షకు హాజరయ్యే అవకాశమిస్తారన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషి

అర్జీలు స్వీకరిస్తున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. అందిన వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గుంటసీమ - తడ్డా రోడ్డు నిర్మాణానికి అటవీ అనుమతులు ఇప్పించాలని స్థానికులు కోరారు. తెదేపా ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, దారెల సర్పంచి పాండురంగస్వామి, ఎంపీపీ అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం

లోయలపాలెంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ బాబు

కొయ్యూరు, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో మంజూరైన గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) బి.బాబు అన్నారు. బూదరాళ్ల పంచాయతీ బాలరేవుల, లోయలపాలెం, నూకరాయితోట గ్రామాల్లో గృహ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. గృహాలు నిర్మించుకున్నవారికి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. మండలంలో 938 గృహాలు మంజూరవగా.. నేటికి 534 ఇళ్ల పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఏఈ గోవింద్‌ను ఆదేశించారు. సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల మెరుగుకు వినతి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మన్యం నేతలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంప్రాంతంలో విద్య, రహదారులు, వైద్యసేవలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్యపడాల్ కోరారు. గురువారం చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన పార్టీ నాయకులు భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను విశాఖపట్నంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మన్యం ప్రాంతంలో సమస్యలను ఆయనకు వివరించారు. నాయకులు సుబ్రహ్మణ్యం, కదుళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చందాలతో గోతుల పూడ్చివేత

గోతులు పూడ్చుకుంటున్న గిరిజనులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వై.గొందిపల్లి తారురోడ్డు నిర్మించి అయిదేళ్లు పూర్తికాకుండానే గుంతలు పడ్డాయి. అయిదేళ్లలోపు రోడ్డు మరమ్మతులకు గురైతే గుత్తేదారు బాగు చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు. దీంతో స్థానిక గిరిజనులు సుమారు రూ. 10వేల మేర చందాలు వేసుకుని సిమెంట్, ఇసుక, కంకర కొనుగోలు చేసి గురువారం గుంతలను పూడ్చుకున్నారు. అధికారులు స్పందించి రహదారిని పూర్తిస్థాయిలో బాగుచేయాలని కోరుతున్నారు. ఉప సర్పంచి రాంబాబు, వీఆర్పీ లక్ష్మణ్, భీమరాజు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

కుడుముసారిలో సచివాలయ ఉద్యోగులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ సీతామహలక్ష్మి

చింతపల్లి, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమల్లో నిర్లక్ష్యం పనికిరాదని చింతపల్లి ఎంపీడీఓ సీతామహలక్ష్మి అన్నారు. గురువారం కుడుముసారి, లోతుగెడ్డ, చౌడుపల్లి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడంతోపాటు అనునిత్యం గిరిజనులకు అందుబాటులో ఉండాలన్నారు. ఆధార్ లేని చిన్నారులకు తక్షణమే నమోదు చేయించాలని పేర్కొన్నారు. సంపద కేంద్రాలను పరిశీలించారు. కుడుమసార సర్పంచి కోటేశ్వరరావు, పెసా కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి ముక్కలి వెంకట్రావు, నేతలు భాస్కరరావు, గిరిబాబు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: బంగారంపేటలో ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో ప్రసాదరావు గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లు దాటిన పిల్లల ఆధార్‌ని నవీకరించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు.

ఆయిల్‌పామ్ రైతుకు మరింత ఆసరా

అనకాపల్లి, న్యూస్‌టుడే

చెరకు, మినుము, పెసర, వేరుశనగ, కందులు వంటి పంటలు గిట్టుబాటు కానందున జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెడుతున్నారు. ఇంతవరకు జిల్లాలో ఈ పంట 7,809 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఈ ఏడాది అదనంగా మరో 1,900 హెక్టార్లలో సాగు చేయించాలని ఉద్యాన శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆయిల్‌పామ్ సాగుదారులకు ప్రోత్సాహకంగా కూటమి ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇస్తోంది. ఒక్కో మొక్క ఖరీదు రూ. 133 కాగా, 90 శాతం రాయితీ ఇస్తారు. గతంలో హెక్టారుకు 143 మొక్కలు వేసేవారు. ఇప్పుడు వంద మొక్కలు సరిపోతాయని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. పంట కోతకు రావడానికి అయిదేళ్లు పడుతుంది. అంతవరకు అంతర పంటల సాగుతోపాటు ఎరువుల కోసం ఏడాదికి రూ. 5,250 రాయితీ ఇస్తారు. ఇలా నాలుగేళ్లు అందిస్తారు. వర్మి కంపోస్టు యూనిట్‌కు రూ. 30 వేలు ప్రోత్సాహంగా అందిస్తారు. అంతర పంటలుగా కూరగాయలు, బొప్పాయి, అరటి, పుచ్చ, కోకో, పూల సాగు చేసుకోవచ్చు. పంపుసెట్ ఏర్పాటు చేసుకుంటే రూ. 25 వేలు, గెలలు కోయడానికి అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ. 15 వేలు రాయితీగా అందిస్తారు. పంట ధరలను ప్రతి నెలా నిర్ణయిస్తారు. టన్ను రూ. 18 వేల నుంచి రూ. 20 వేల వరకు ఉంటుంది. ★ ఆయిల్‌పామ్‌కు నీటి సౌకర్యం ఉండాలి. బిందు సేద్యం ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రాయితీలు అందిస్తుంది. అయిదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచితం. అయిదు నుంచి పది ఎకరాలుంటే ఎవరికైనా 70 శాతం, పది ఎకరాల కంటే ఎక్కువుంటే 50 శాతం రాయితీ లభిస్తుంది.

నీటి వసతి ఉంటేనే..

ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుంది. దీనిని వర్షాధారంగా సాగు చేయరాదు. నీటి వసతి ఉంటేనే సాగు చేపట్టాలి. పంట కొనుగోలు చేసిన 15 రోజుల్లోపు రైతు బ్యాంకు ఖాతాకు ఆయిల్‌పామ్ కంపెనీలు డబ్బు జమ చేస్తాయి. అయిదేళ్ల నుంచి పంట కోతకు వస్తుంది. దాదాపు 20 ఏళ్ల వరకు పెద్దగా పెట్టుబడి లేకుండానే ఆదాయం వస్తుంది.

– ఎం.ఎ.రహీం, ఉద్యానశాఖ జిల్లా అధికారి

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు తహసీల్దార్‌గా కె.శంకర్రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రోలుగుంట డిప్యూటీ తహసీల్దార్‌గా సేవలు అందించిన శంకర్రావును పదోన్నతిపై ప్రభుత్వం ఇక్కడకు బదిలీ చేసింది.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల తహసీల్దారుగా గిడ్డి రాజ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇదే రెవెన్యూ కార్యాలయంలో ఉప తహసీల్దారుగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి లభించింది. పూర్తిస్థాయి తహసీల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి తహసీల్దారుగా జి.ఆనందరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన రావికమతం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు (డీటీ)గా పనిచేశారు. పదోన్నతిపై చింతపల్లి తహసీల్దారుగా నియమితులయ్యారు. డీటీ చంద్రశేఖర్, ఆర్ఐ కృష్ణమూర్తి, వీఆర్వో పండన్న తదితరులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జీకేవీధి తహసీల్దార్‌గా హెచ్ అన్నాజీరావు విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన టి.రామకృష్ణ విశాఖపట్నం బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న అన్నాజీరావుని నియమించారు. పూర్వ తహసీల్దార్ రామకృష్ణ, ఉప తహసీల్దార్లు సత్యనారాయణ, సీతారాం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

ఏఎస్సైగా నాగేశ్వరరావు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల ఏఎస్సైగా కె.నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇదే పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి లభించింది.

రెగ్యులర్ ఉపాధ్యాయుల్లేక ఇబ్బందులు

పాఠశాల వద్దతల్లిదండ్రుల ధర్నా

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం అనంతగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే శిరీషాదేవి సొంత గ్రామంలో ఉన్న ఈ పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు సుమారు 30 మంది చిన్నారులు చదువుతున్నారు. గతేడాది నుంచి సీఆర్టీతోనే పాఠశాల నడుస్తోందని, ఒక్క రెగ్యులర్ ఉపాధ్యాయుడిని కూడా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులకు తెలిపినా నేటికి పరిష్కారం కాలేదన్నారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు

చోటాముఖిపుట్టులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రియ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఏనుగురాయి పంచాయతీలోని చోటాముఖిపుట్టు గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలాల్లోకి రైతులను తీసుకువెళ్లి వరుసగా వరి నాటే పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆనంద్, రామస్వామి పాల్గొన్నారు.

అడ్డతీగల, న్యూస్‌టుడే: పామాయిల్ తోటల సాగుతో రైతులు ఆర్థికంగా బలోపేతమవ్వొచ్చని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ అన్నారు. తిమ్మాపురంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యానశాఖ సంయుక్తంగా పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవం నిర్వహించారు. ఉప సర్పంచి అట్టా శ్రీను, సిబ్బంది రాంబాబు, కొండలరావు పాల్గొన్నారు.

TO LET
WANTED
GENERAL
WANTED
Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact : 9490564901

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించిన కొబ్బరి కాయలలో సగభాగం కొబ్బరి చెక్కలు తీసుకొనుటకు, శ్రీ అమ్మవారి పోటోలు అమ్ముకొనుటకు, శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, రవికెలు తీసుకొనుటకు, పూజా సామాగ్రి, కొబ్బరికాయలు, అరటిపండ్లు వగైరాలు మరియు భక్తి గీతాలు సీడీలు, బుక్స్, ఫాన్సీ సామాగ్రి అమ్ముకొనుటకు, లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం తయారుచేయుటకు రసపర్గాలు సప్లై చేయుటకు, లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం తయారుచేయుటకు లేబర్ సప్లై చేయుటకు లైసెన్స్ హక్కులకు ఒక సంవత్సర కాలానికి **28-07-2025**వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటలకు తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో దేవస్థానం ఆఫీసు వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులచే టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును. మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పని వేళల్లో సంప్రదించగలరు.

గొందూరు, ది. 15-07-2025 సం/- కార్యనిర్వహణాధికారి

సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మృతి

ఏలుమలై (పాత చిత్రం)

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు సర్కిల్ డొంకరాయి సీఆర్పీఎఫ్ క్యాంపు, బీ-42 బెటాలియన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై జిల్లా పడివేడుకు చెందిన ఏలుమలై(59) బుధవారం అర్ధరాత్రి హఠాన్మరణం చెందారు. రెండు గంటల సమయంలో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని తోటి సిబ్బందికి తెలపడంతో ఏపీ జెన్‌కో అంబులెన్స్‌లో డొంకరాయి జెన్‌కో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యాధికారి సుభాష్ ఈసీజీ తీసి వైద్యం చేస్తుండగా గుండెపోటుతో మృతిచెందారు. అధికారులు, జవాన్లు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

సీఈ దృష్టికి కార్మికుల సమస్యలు

ముఖ్య ఇంజినీర్‌తో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ రాజారావును సీఐటీయూ యూనియన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. 2022లో జీవో ఇచ్చినా గుత్తేదారు కార్మికులకు ఇప్పటివరకు ఇళ్లు కేటాయించలేదని పేర్కొన్నారు. కొంతమందికి ఆరు నెలలు గడుస్తున్నా పెంచిన జీతాలు చెల్లించడం లేదన్నారు. మన్యం ప్రాంతంలో కార్మికులకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. చింత రాంబాబు, బీవీ రమణ, ప్రేమ్‌సన్, పేపకాయల శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	85	73
లైవ్	107	93
డ్రెస్‌డ్	155	156
స్కిన్‌లెస్	177	166

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. గురువారం ముసురుమిల్లి జలాశయం నుంచి పంట కాలువలకు నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ.. రంపచోడవరం, గంగవరం, దేవీపట్నం, మండలాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ మండలాల్లో 22,643 ఎకరాలకు ప్రస్తుత ఖరీఫ్‌లో సాగునీరు అందుతుందన్నారు. ఇప్పటికే రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ★ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు. బొర్నగూడెం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో అమలు చేసిన పథకాలు వివరించారు. మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, నియోజకవర్గ పరిశీలకులు కొల్లభోయిన శ్రీనివాసయాదవ్, మండల తెదేపా అధ్యక్షుడు కారం సురేష్, నాయకులు అడబాల బాపిరాజు, వై.నిరంజనీదేవి, అనంతమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బొర్నగూడెంలో సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

జామిగుడ సమీపంలో జాతీయ రహదారిపై..

వర్షాకాలంలోనూ మంచు అందాలు

మన్యంలో వర్షాకాలంలోనూ మంచు అందాలు ఆకట్టుకుంటున్నాయి. అరకు జాతీయ రహదారిపై జామిగుడ సమీపంలో రహదారిపై గురువారం ఉదయం పొగమంచు చూపరులను కట్టిపడేసింది. ఈ అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. – హుకుంపేట, న్యూస్‌టుడే

చింతపల్లి ఆసుపత్రిలో వసతి చింత!

చింతపల్లి, న్యూస్‌టుడే: సాధారణంగా దేనికైనా స్థాయి పెరిగిందంటే సౌకర్యాలు సమకూరాలి. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా అందుకు తగ్గట్లుగా వసతులు సమకూరని పరిస్థితి. ప్రధానంగా వైద్యులుండేందుకు, రోగులను పరీక్షించేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇరుకు గదుల్లోనే వైద్యులు ఇబ్బంది పడుతూ విధులు నిర్వహిస్తున్నారు.

★ ఈ ఆసుపత్రిలో వసతి సమస్య అధికంగా ఉంది. ఒకప్పుడు చింతపల్లిలో నిర్మించిన ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నే వందపడకల ప్రాంతీయ ఆసుపత్రిగా మార్చారు. కానీ ఇక్కడ ఉన్నవి కేవలం 30 పడకలే. వైద్యులు ఉన్న దాంట్లోనే మరో 20 పడకలను ఏర్పాటు చేశారు. ఇక ప్రాంతీయ ఆసుపత్రిగా దీన్ని అప్‌గ్రేడ్ చేయడంతో అదనంగా వైద్యులు, సిబ్బందిని నియమించారు. ఇతర విభాగాలు, పరికరాలు, యంత్రాలు వచ్చాయి. వీటిని ఎక్కడ పెట్టాలో తెలియని పరిస్థితి. వంద పడకల ఆసుపత్రి పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రోగులు, వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆసుపత్రిలో బారులుతీరిన రోగులు

రెండు మండలాలకు పెద్దదిక్కుగా..

చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లో మొత్తం 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఈ పీహెచ్‌సీల పరిధిలో అత్యవసర రోగులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, గర్భిణులను చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలిస్తుంటారు. సుమారు 30 వేల మంది జనాభాకు ఈ దవాఖానా సేవలందిస్తోంది. ప్రతిరోజూ 250 నుంచి 300 వరకు ఓపీ నమోదవుతోంది. పెరుగుతున్న రోగుల సంఖ్యకు తగ్గట్లుగా ఇక్కడ వసతులు లేవు. ప్రసవం కోసం వచ్చే గర్భిణుల సంఖ్య ఇటీవల బాగా పెరిగింది. ప్రతినెలా సుమారు 80 వరకు ఆసుపత్రిలో ప్రసవాలు జరుగుతున్నాయి. టీబీ యూనిట్, రక్తనిల్వ కేంద్రం, దంత వైద్య విభాగం, ఎక్స్‌రే యూనిట్, నవజాత శిశుసంరక్షణ కేంద్రం వంటి పలు విభాగాలు ఉండటంతో రోగుల రద్దీ పెరుగుతోంది. ఈ సంఖ్యకు తగ్గట్లుగా పడకలు లేకపోవడంతో వసతి సమస్య వేధిస్తోంది. ప్రతినెలా ప్రసవాలకోసం గర్భిణులు అధికంగా వస్తున్నారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే ఈ ఇబ్బందులు తప్పుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.

నిర్మాణంలో నూతన భవనం

విద్యార్థులతో ప్రిన్సిపల్ పీఎస్ మూర్తి, కోచ్ రాజబాబు

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

అరకులోయ, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల ప్రిన్సిపల్ పీఎస్ మూర్తి తెలిపారు. ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు అండర్-11 విభాగంలో జెర్సీపాల్, వరుణ్‌కుమార్, సాయిరాం, అండర్-13 విభాగంలో సుజిత్, యశ్వంత్ తేజ్, జగదీష్, అండర్-15 విభాగంలో మహేంద్రదాస్, శేఖర్‌రెడ్డి, రాజా రితీష్, రాజేష్‌రెడ్డి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. కోచ్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

22 వరకు తపాలా లావాదేవీల నిలిపివేత

చింతపల్లి గ్రామీణం: స్థానిక తపాలా కార్యాలయంలో ఈ నెల 17 నుంచి 22 వరకు నగదు లావాదేవీలు నిలిపివేస్తున్నట్లు [illegible] సబ్‌పోస్టు మాస్టర్ లోకేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, ఖాతాదారులు సహకరించాలని కోరారు.

రోడ్డు చెంతనే చెత్త

ముంచంగిపుట్టులో మండల పరిషత్ కార్యాలయం, గ్రామ సచివాలయం, వెలుగు కార్యాలయానికి సమీపంలో రోడ్డు పక్కనే చెత్త పేరుకుపోయినా తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. జోలాపుట్టు వెళ్లే రహదారి పక్కన ఉన్న చెత్త వర్షానికి తడిసి కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగలు పెరిగి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలో చెత్త నుంచి సంపద ఉత్పాదక కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో వ్యర్థాలు తరలించక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

నివాసగృహాలపై నిర్లక్ష్యం

ఆక్రమణకు గురైన ఇళ్లు

శిథిలావస్థలో నివాసగృహాలు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా నివాసం ఉండేలా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మన్యంలో నివాసగృహాలు నిర్మించారు. ఉద్యోగులకు ఎంతో సౌకర్యవంతమైన ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఆ తర్వాత వాటి ఆలనాపాలన పట్టించుకోకపోవడంతో ఇవి శిథిలమయ్యాయి. వర్షానికి స్లాబ్ నుంచి నీరు కారుతోంది. పెదబయలులో గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగుల నివాసగృహాలు పాడయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా వీటిని పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. వీటిలో వసతులు లేకపోవడంతో ఇక్కడ నివాసం ఉండేందుకు ఉద్యోగులు ముందుకు రావడం లేదు. అద్దె ఇళ్లలో ఉండాల్సి వస్తోంది. కొన్ని ఇళ్లలో ఉద్యోగులు కాకుండా ఇతరులు నివాసం ఉంటున్నారు. నివాసగృహాల స్థలాలు ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ముప్పు

ముంచంగిపుట్టు మండలంలోని వనబసింగి పంచాయతీ చిప్పాపుట్టు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సౌరఫలకలు, ఇనుప స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పాఠశాలకు రక్షిత నీరు అందించాలని కొన్నేళ్ల కిందట సౌర విద్యుత్తు ఆధారంగా నీటి పథకం ఏర్పాటు చేశారు. ఇనుప స్తంభాలు అమర్చి, సౌరఫలకలు, నీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. కొన్నాళ్లు పని చేసిన పథకం మూలకు చేరింది. నీటి ట్యాంకు పాడై.. సౌరఫలకలు, స్తంభాలు మిగిలాయి. ఇవి తుప్పు పట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. స్తంభాలు కూలితే పాఠశాల భవనానికి ముప్పు వాటిల్లుతుందని, నిరుపయోగంగా ఉన్న సౌరఫలకలు, స్తంభాలను తొలగించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

పాఠశాల ఆవరణలో స్తంభాలు, సౌర ఫలకలు

అ వీ ఇ వీ

రహదారులపై పశువులు వదిలితే జరిమానా

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో రహదారులపై పశువులను వదిలేసే యజమానులపై చర్యలు చేపడతామని గ్రామ పంచాయతీ హెచ్చరించింది. దీనిపై స్థానికంగా మైక్‌ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. మారేడుమిల్లి నుంచి రంపచోడవరం, భద్రాచలం రహదారులపై పశువులు తిష్ఠ వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలబారిన పడుతున్నారని 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. వీటికి పంచాయతీ అధికారులు స్పందించారు. మూగజీవాలను వదిలేస్తే యజమానులపై కేసులు నమోదు చేయడంతోపాటు, అపరాధ రుసుములు వసూలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

అభివృద్ధికి చర్యలు తీసుకోండి

సీలేరు, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన కొయ్యూరు, చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మండలాల్లో కాఫీ, రాజ్‌మా చిక్కుళ్లు ఎక్కువగా సాగవుతోందని, వీటికి మంచి ధరలు దక్కేలా చూడాలన్నారు.

సంస్కృతి కాపాడేలా జనగణన

పాడేరు, న్యూస్‌టుడే: ఆదివాసీల అస్తిత్వం, సంస్కృతి సంప్రదాయాలు, విశ్వాసాలు కాపాడేలా జనగణన చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. గురువారం పాడేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధర్మాన్నపడాల్, పి.బాల్‌దేవ్, సూర్యనారాయణ, కృష్ణారావు, బాలయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంపై ఆందోళన

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై ఈ నెల 21న రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తీగల బాబూరావు తెలిపారు. సంఘ సమావేశం గురువారం రంపచోడవరంలో జరిగింది. బాబూరావు మాట్లాడుతూ.. ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్యసేవలు అందకపోవడంతో వై.రామవరానికి చెందిన గిరిజన మహిళ పార్వతి మృతి చెందిందన్నారు. సంఘ నాయకులు మోడిద నూకరాజు, పీట ప్రసాద్, కడబాల శ్రీనుబాబు, చిలకల గుణేశ్వరరావు, చిన్నారావు, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వీఆర్ పురం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా గొంది చంద్రయ్య, డైరెక్టర్‌గా బొర్రా సత్యనారాయణ గురువారం రేఖపల్లి కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర రెడ్డి, రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యులు ముత్యాల రామారావు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు వారిని సత్కరించి అభినందించారు. మల్లికార్జున్, నరసింహారావు, ప్రకాశరావు, చంద్రశేఖర్, రమేశ్, రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు..

రేఖపల్లిలో చంద్రయ్యను సత్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు, మార్కెట్ కమిటీ సభ్యులు

సొసైటీ పాలకవర్గాల బాధ్యతల స్వీకరణ

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఛైర్మన్‌గా బుర్లె హరిబాబు, డైరెక్టర్లుగా గంజి రమణ, కవడం చిన్నాలమ్మ బాధ్యతలు చేపట్టారు. తెదేపా మాజీ మండల అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, భాజపా జిల్లా కార్యదర్శి ఈరోజి స్వప్నకుమారి, కూటమి నాయకులు పుడిగి ఆదిలక్ష్మి, బీరా బాలయోగి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఏసుబాబు పాల్గొన్నారు.

అడ్డతీగలలో పీఏసీఎస్ ఛైర్మన్ హరిబాబును సన్మానిస్తున్న కూటమి నాయకులు

పి. లక్ష్మీభూపతిరెడ్డి, మారేడుమిల్లి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ప్రాథమిక సహకార సంఘం (సొసైటీ) ఛైర్మన్‌గా పల్లాల లక్ష్మీభూపతి రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు గురువారం ఉత్తర్వులు అందుకున్నారు. చావడికోట పంచాయతీ బొడ్లంక గ్రామానికి చెందిన ఆయన తెదేపా సీనియర్ నాయకుడు. రెండుసార్లు చావడికోట ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేశారు. 2006 నుంచి 2011 వరకు ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన కుమారుడు డాక్టర్ రాజ్‌కుమార్‌రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

నాలుగు నెలలుగా తాగునీటి ఎద్దడి

మోతుగూడెం, న్యూస్‌టుడే: చదలవాడ పంచాయతీ లక్కవరం గ్రామంలో నాలుగు నెలలుగా తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఖాళీ బిందెలతో గురువారం పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు. లలిత, కాంతమ్మ, బుచ్చమ్మ, సీపీఎం నేతలు చిన్నయ్య, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

చదలవాడ పంచాయతీ కార్యాలయం వద్ద లక్కవరం మహిళల ధర్నా

గండిపోశమ్మ ఆలయం శుభ్రం

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరిలో నీటి మట్టం తగ్గడంతో గండిపోశమ్మ అమ్మవారి ఆలయాన్ని సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. గురువారం నాటికి ఆలయ మండపంలో వరద నీరు తొలగింది. పేరుకుపోయిన బురద మట్టిని తొలగించి శుభ్రం చేశారు. అమ్మవారి విగ్రహాన్ని శుభ్రం చేశామని, ఇక్కడ రెండు అడుగుల మేర వరద నీరు ఉందని పూజారులు తెలిపారు. సీతపల్లి వాగులో వరద ఉద్ధృతి తగ్గడంతో దామనపల్లి పరిసర ప్రాంతాల గిరిజనులు ఇందుకూరుపేట వైపునకు రాకపోకలు సాగిస్తున్నారు. పాపికొండల విహారయాత్రకు మరికొన్ని రోజులు సమయం పడుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

బయటపడిన అమ్మవారి విగ్రహం

చట్టాలపై అవగాహన అవసరం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మంచి, చెడు స్పర్శలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని శిక్షణ ఎస్సై అంజలి అన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. మహిళా సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. చరవాణులకు దూరంగా ఉండాలన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రణాళికా ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. మహిళా ఏఎస్సై లత పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శిక్షణ ఎస్సై

పెదబయలులో భారీ వర్షం

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మూడురోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు వర్షం ఊరటనిచ్చింది. సుమారు గంటపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో ఇళ్ల ముందు చెరువులను తలపించే నీరు చేరింది.

ఇంటి ముందు నిలిచిన వర్షపు నీరు

ఉపాధిహామీలో జిల్లాకు ప్రథమస్థానం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా 69 వేల కుటుంబాలకు ఉపాధిహామీలో 100 పనిదినాలు కల్పించామని డ్వామా పీడీ విద్యాసాగర్ అన్నారు. సాగర పంచాయతీ పొడ్డగుడలో అడవితల్లి బాటలో భాగంగా నిర్మించిన బీటీరోడ్డును గురువారం పరిశీలించారు. కురిడిలో సీసీ రోడ్డు, పాఠశాల ప్రహరీ గోడ అభివృద్ధి పనులపై సమీక్షించారు. మొత్తం 1.48 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉండగా.. 1.68 లక్షల పనిదినాలను కల్పించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. 30 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు శ్రీకారం చుట్టామన్నారు. జిల్లావ్యాప్తంగా 13,608 ఇంకుడు గుంతలు నిర్మించామని తెలిపారు. అరకు క్లస్టర్ ఏపీడీ పవన్, ఏపీవో సంగంనాయుడు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కురిడిలో సీసీ రోడ్డును పరిశీలిస్తున్న డ్వామా పీడీ విద్యాసాగర్

సచివాలయ సిబ్బందికి వీడ్కోలు

అరకులోయ పట్టణం: గన్నెల పంచాయతీ సచివాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సర్పంచి, గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. సర్పంచి బొజ్జ, ఎంపీటీసీ సభ్యురాలు లలిత, ఉపసర్పంచి చిన్నారావు, వార్డు సభ్యులు, గ్రామస్థులతో కలసి గురువారం సచివాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉద్యోగులను సత్కరించారు.

సత్యసాయి పథకం నిర్వహణ మెరుగుపరుస్తాం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి రక్షిత తాగునీటి పథకం నిర్వహణ మెరుగుపరుస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ (పాడేరు) నాగేశ్వరరావు తెలిపారు. కుట్రవాడలోని నీటిశుద్ధి ప్లాంటుతోపాటు, పాములేరు వాగుపై ఇన్‌టేక్‌వెల్‌ను గురువారం ఆయన పరిశీలించారు. మోటార్ల పనితీరు, నీటి సరఫరాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కార్మికులకు 24 నెలలుగా జీతాలు పెండింగులో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. దీనిపై కలెక్టర్ ద్వారా మంత్రి, కమిషనర్, ముఖ్య ఇంజినీర్లకు నివేదించామన్నారు. రంపచోడవరం డీఈఈ సుబ్రహ్మణ్యం, ఏఈ రామారావు, సూపర్‌వైజర్ గంగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీలు పరిశీలిస్తున్న ఈఈ నాగేశ్వరరావు

బాధ్యతగా మొక్కల పెంపకం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని స్థానిక ఎంపీపీ పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ త్రిత్వదాసు పిలుపునిచ్చారు. గురువారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు ఇప్పటినుంచే మొక్కలు సంరక్షించడం అలవాటుగా మార్చాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు వీణాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయులు

సిమెంట్ స్తంభం ఏర్పాటు

స్పందనకు వందనం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఆర్వీనగర్ ఏపీఎఫ్‌డీసీ నివాసగృహాల సమీపంలో విద్యుత్తు వైర్లు వేలాడుతుండటంతో స్థానికులు కర్రను ఏర్పాటు చేశారు. ఇది ప్రమాదకంగా ఉండటంపై గురువారం ఈనాడులో 'కర్రే.. కరెంట్ స్తంభం' శీర్షిక చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి ఏపీఈపీడీసీఎల్ ఏఈఈ ప్రభాకర్‌రావు వెంటనే స్పందించారు. గురువారం సిబ్బందితో కర్ర తొలగించి సిమెంట్ స్తంభం ఏర్పాటు చేశారు.

వినియోగంలోకి సంపద తయారీ కేంద్రం

మోతుగూడెం, న్యూస్‌టుడే: బొడ్డగండి పంచాయతీ డొంకరాయిలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న సంపద తయారీ కేంద్రాన్ని కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి రఘు వినియోగంలోకి తీసుకొచ్చారు. మరమ్మతులతో మూలన ఉన్న ట్రాక్టర్‌కు సైతం మరమ్మతులు చేయించారు. ముగ్గురు కార్మికులను నియమించారు.

స్మార్ట్ మీటర్లు మాకొద్దు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లు తమకు వద్దంటూ మాదల పంచాయతీ దాబుగుడ గ్రామస్థులు గురువారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. సీపీఎం నాయకులు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాతమీటర్ల విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు బాలరాజు, సంతోష్, అప్పన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం నుంచి గోకవరం వెళ్లే ప్రధాన రహదారిలో సుద్దగొమ్ము మలుపులో తుప్పలు పెరిగిపోయాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదు. – మడకం బాబూరావుదొర, పోక్సుపేట, ✔: తుప్పల తొలగింపునకు చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, రంపచోడవరం

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు, అరడకోట, బొండాపల్లి తదితర చోట్ల సంపద కేంద్రాలని వినియోగంలోకి తీసుకురావాలి. – సుబ్బారావు, పెదబయలు, ✔: నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తిచేస్తాం– ఎల్ పూర్ణయ్య, ఎంపీడీవో, పెదబయలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి నుంచి అమినాబాద్ వెళ్లే మార్గం గోతులమయంగా ఉంది. మరమ్మతులు చేపట్టాలి.– సత్యనారాయణ, రాజవొమ్మంగి, ✔: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – యాదగిరీశ్వరరావు. ఎంపీడీవో

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రధాన కూడలిలో ప్రైవేటు వాహనాలు రోడ్లపైనే నిలిపేస్తున్నారు. ప్రాంతీయ ఆసుపత్రికి చెందిన అంబులెన్సులు వచ్చి వెళ్ల లేని పరిస్థితి ఏర్పడుతోంది. – ముర్ల వెంకటరమణ, చింతపల్లి, ✔: ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతాం. – వినోద్‌బాబు, సీఐ చింతపల్లి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సున్నంపాడులో ప్రధాన రహదారి పక్కనే ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా ఉంది. – పొడియం కన్నపుదొర, సున్నంపాడు, ✔: చెట్టును తొలగించడానికి చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: వనబసింగి పంచాయతీలోని చిప్పాపుట్టు గ్రామంలో తాగునీటి బోర్లు మూలకు చేరాయి. – రామారావు, స్థానికుడు, ✔: మండల పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి మరమ్మతులు చేయిస్తాం. – సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, వనబసింగి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కొల్లాపుట్టు పంచాయతీ బోడ్లమామిడి కూడలి నుంచి దిగువ కొల్లాపుట్టు గ్రామానికి రోడ్డు నిర్మాణం ఏడాదిగా నిలిచిపోయింది. – సింహాచలం, స్థానికుడు, ✔: బిల్లులు మంజూరైన వెంటనే పనులు పూర్తిచేస్తాం. – అజయ్‌కుమార్, పంచాయతీరాజ్ ఏఈఈ

46 కిలోల గంజాయి స్వాధీనం

విజయనగరం, న్యూస్‌టుడే: విజయనగరం ట్యాంక్‌బండ్ రోడ్డులో 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం వివరాలు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పడాల్‌పుట్టు గ్రామానికి చెందిన చందక శ్రీను, హుకుంపేట మండలం సిమిలిగడ పంచాయతీకి చెందిన అన్నదమ్ములు చొంపి దివాకర్, సన్యాసిరావు, కల్యాణ్, డుంబ్రిగుడ మండలం కొర్రా గ్రామ వాసి టి.కిరణ్‌కుమార్, కాకినాడ జిల్లా శంఖవరం మండలం గౌరంపేట గ్రామానికి చెందిన పి.శివ, పరమలయ్యపేట గ్రామానికి చెందిన పి.కమలాకర్ ఒడిశా నుంచి గంజాయి తరలిస్తుండగా ఒకటో పట్టణ పోలీసులకు పట్టుబడ్డారు. కాకినాడకు చేర్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రణాళిక వేశారని ఎస్పీ చెప్పారు. పోలీసుల కంట పడకుండా హెచ్చరించేందుకు శ్రీను ముందు ద్విచక్రవాహనంపై బయలు దేరాడన్నారు. ఏడుగురినీ అదుపులోకి తీసుకున్నామని, సరకుతో పాటు ఆటో, బైక్, చరవాణులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయండి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు గురువారం డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో పెరుగుతున్న జనాభా ప్రాతిపదికన ఈ పోస్టుల నియామకాలు జరగాలని పేర్కొన్నారు.

డిగ్రీ ప్రవేశ ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలి

పాడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశ, ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్‌శ్రీను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఐటీడీఏ ప్రధాన గేటు వద్ద నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఫీజులు తగ్గించి కళాశాలలు ప్రారంభించాలన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బాలుర వసతిగృహంలో గదులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఆశ్రమాల్లో ఆరోగ్య సహాయకులను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ ఏఓ హేమలతకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్, సహాయ కార్యదర్శి చిన్నారావు, సింహాద్రి, ఈశ్వర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థుల ధర్నా

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మరమ్మతు పనుల నిమిత్తం ఈనెల 18న మారేడుమిల్లికి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ గాబ్రియేలు గురువారం తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొంటామని రంపచోడవరం సీఐ రవికుమార్ హెచ్చరించారు. రంపచోడవరం, పెదగెద్దాడ, బొర్నగూడెం గ్రామాల్లో దుకాణాలను తనిఖీ చేశారు. సిగరెట్లు, బీడీలు, గుట్కాలు తదితర మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వ్యాపారులకు రూ.200 చొప్పున అపరాధ రుసుం విధించారు. ఎస్సై భూషణం, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ట్రైనీ ఎస్సైలు ఇందిర, నాగమణి, శ్రావణి పాల్గొన్నారు.

బొర్నగూడెం దుకాణంలో తనిఖీ చేస్తున్న సీఐ రవికుమార్, ఎస్సైలు

లక్కవరంలో పెసా గ్రామసభ

మోతుగూడెం, న్యూస్‌టుడే: చదలవాడ పంచాయతీలోని లక్కవరంలో గురువారం పెసా గ్రామసభ నిర్వహించారు. పెసా కమిటీల సభ్యులు మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం గిరిజన రైతుల భూముల్లో బినామీల పేర్లతో గిరిజనేతరులు అక్రమంగా జమాయిల్ తోటలు వేశారన్నారు. ఈ జమాయిల్ తోటల వల్ల పక్కన ఉన్న సాగు భూముల్లో వ్యవసాయ పంటలు సరిగ్గా పండక గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సభ్యులు నాగేశ్వరరావు, లలిత, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మాంసం దుకాణాలకు స్టీల్‌బాక్సులతో వస్తే కిలోపై రూ. 10 తగ్గింపు

ప్లాస్టిక్ వినియోగాన్ని అడ్డుకునేందుకు జీఎంసీ యోచన ● అంగీకరించిన నిర్వాహకులు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: చికెన్, మటన్ దుకాణాలకు స్టీల్ బాక్సులతో వచ్చే వారికి కిలో ధరలో రూ. 10 తగ్గించేందుకు సంబంధిత నిర్వాహకులు అంగీకరించారని ఇన్‌ఛార్జి కమిషనర్ చల్లా ఓబులేసు చెప్పారు. గురువారం కౌన్సిల్ హాలులో హోటళ్ల యజమానులు, చికెన్, మటన్ స్టాల్స్, కర్రీ పాయింట్ల నిర్వాహకులతో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల నిషేధంపై సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అడ్డుకునేందుకు వాటిని నిషేధించినట్టు అన్నిదుకాణాలు, హోటళ్ల వద్ద బోర్డులు పెట్టాలని ఓబులేసు సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయించే దుకాణాల యజమానులపై అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు. ప్రజలు సహకరించాలని కాగితం, వస్త్రం, జనపనార సంచులను వినియోగించాలని కోరారు. సమావేశంలో డీసీ, ఇన్‌ఛార్జి సీఎంవోహెచ్ టి.వెంకటకృష్ణయ్య, ఇన్‌ఛార్జి ఎంహెచ్‌వో సోమశేఖర్, ప్రజారోగ్య అధికారులు, వివిధ దుకాణాలు, హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఓబులేసు

రాజధాని గ్రామాల్లో సీఆర్డీఏ సమావేశాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో అమలవుతున్న పర్యావరణ, సామాజిక రక్షణ చర్యల గురించి మూడు రోజులుగా రాజధాని గ్రామాల్లో సీఆర్డీఏ నిర్వహిస్తున్న సమావేశాలు ముగిశాయి. గురువారం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో అనంతవరం, నెక్కల్లు, తుళ్లూరు గ్రామాల వారికి సమావేశం నిర్వహించారు. రాజధాని నిర్మాణంలో పాటిస్తున్న భద్రతా నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా కార్మికుల సంక్షేమం, వలస కార్మికుల భద్రతకు చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. స్థానికుల నుంచి సమస్యలు, సూచనలు, సలహాలు స్వీకరించారు. వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. స్థానికులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి జాబ్ మేళాలు నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

వచ్చింది వరద.. తెస్తోంది బురద..!

● నీటి శుద్ధిప్లాంట్లలోకి రంగు మారిన నీరు ● పెరిగిన టర్బిడిటీ నమోదు

ఈనాడు – అమరావతి

జీఎంసీ పరిధిలో సరఫరా చేస్తున్న తాగునీటిలో టర్బిడిటీ (మాలిన్యాలు, బురద) విలువ పెరిగిన నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. నీటిని పరిశుభ్రంగా మార్చే ప్రక్రియపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టింది. గతంలో అతిసారం కేసులు, మరణాలతో ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.

ఏమిటీ టర్బిడిటీ?

కృష్ణా నది నుంచి సాధారణంగా వచ్చే నీటిలో టర్బిడిటీ విలువ 5 నుంచి 6 మధ్య ఉంటుంది. వర్షాలు, వరదలొచ్చినప్పుడు మట్టి కలవడం వల్ల ఈ విలువ పెరుగుతుంది. ప్రస్తుతం 40 నుంచి 50 వరకు నమోదవుతోంది. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. గతంలో భారీ వరదలొచ్చినప్పుడు ఈ విలువ 200 వరకు నమోదైంది.

ఎందుకిలా?

ఎగువన కురిసిన వర్షాల కారణంగా గోదావరి వరద నీరు ప్రవహిస్తోంది. ఈ ప్రవాహం పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా నదిలోకి చేరుతోంది. ఈ బురద నీరు ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి పైపులైన్ల ద్వారా తక్కెళ్లపాడులో ఉన్న జీఎంసీ నీటి శుద్ధి ప్లాంట్లకు సరఫరా అవుతోంది.

అధికారులు అప్రమత్తం

గుంటూరు నగర ప్రజల తాగునీటి అవసరాలకు కృష్ణానది జలాలే ఆధారం. తక్కెళ్లపాడు నీటి శుద్ధి కేంద్రం నుంచే ఎక్కువశాతం నీరు సరఫరా అవుతుంటుంది. రోజుకు 155.25 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా 135.50 మిలియన్ లీటర్లు సరఫరా అవుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. చాలాచోట్ల నీటి లీకేజీలుండడం, పైపులైన్లు మురుగుకాలువల్లోంచి వెళ్తున్న నేపథ్యంలో నీటి పరీక్షల్లో డొల్లతనం తదితర ప్రతిబంధకాలను తొలగించేందుకు ఉన్నతస్థాయి అధికారులు గత కొద్దిరోజులుగా దృష్టి పెట్టారు. ★ హెడ్ వాటర్‌వర్క్స్‌లో ముడినీటిని మరింత శ్రద్ధగా ఫిల్టరేషన్ చేయడం, ఆలం, క్లోరిన్ నిల్వలు సమృద్ధిగా ఉండేలా చూడడంతోపాటు వాటి మిక్సింగ్ తగిన మోతాదులో ఉండేలా చూడాలని ఎస్‌ఈ, ఈఈలను కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. రిజర్వాయర్లవారీగా ఏఈలు, టెయిల్ ఎండ్ పాయింట్ల వరకు ఎమినిటీ కార్యదర్శులు నీటి నాణ్యత పరీక్షలు పక్కాగా చేపట్టాలని స్పష్టం చేశారు.

తక్కెళ్లపాడు నీటిశుద్ధి కేంద్రం

కాచి చల్లార్చి తాగడం మేలు

ప్రకాశం బ్యారేజ్ నుంచి బురద నీరు వస్తోంది. అందుకే ఆ నీటిని మరింతగా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించాం. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటూ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని సూచించాం. కొద్ది రోజులపాటు ప్రజలు నీటిని కాచి చల్లార్చి తాగడం మంచిది. - **పులి శ్రీనివాసులు, కమిషనర్, జీఎంసీ**

గ్రామాల్లో అంతర్ రహదారులకు రూ.22 కోట్లు

పీఎంఏజీవై కింద ఒక్కో పంచాయతీకి రూ. 60 లక్షలు

'న్యూస్‌టుడే'తో ఉమ్మడి జడ్పీ సీఈవో జ్యోతిబసు

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్ రహదారులతోపాటు గ్రామాలను అనుసంధానించే మార్గాల నిర్మాణానికి రూ. 22 కోట్లు కేటాయించినట్లు జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు తెలిపారు. గ్రావెల్ రోడ్లతోపాటు బీటీ, సీసీ రోడ్లు నిర్మించి గ్రామాల మధ్య రహదారుల సౌకర్యం కల్పించనున్నారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...

✦ 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 424 పనులను జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా సమ్మతితో ఈ నెల 4న జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టాం. సభ్యులు ఆమోదించారు. గ్రావెల్, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు జడ్పీ సాధారణ నిధుల నుంచి రూ. 22 కోట్లు మంజూరు చేశాం. త్వరలోనే గుత్తేదారులకు పనులు కేటాయించి ప్రారంభించేస్తాం.

✦ ఉమ్మడి జిల్లాలోని 70 సీపీడబ్ల్యూఎస్ పథకాల ఓఅండ్ఎం (ఆపరేషన్, నిర్వహణ) కింద రూ. 31 కోట్లు విడుదల చేశాం. ఈ పథకాల పరిధిలోని ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాన్ని ఆదేశించాం. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే ప్రక్రియ పూర్తిచేశాం. సీపీడబ్ల్యూఎస్ ట్యాంకులకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం.

✦ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజీవై) పథకం కింద గుంటూరు జిల్లాలో 39, పల్నాడు జిల్లాలో 21, బాపట్ల జిల్లాలో 58 వెరసి 118 గ్రామ పంచాయతీలను కేంద్రం ఎంపిక చేసింది. ఈ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతీ గ్రామానికి కేంద్రం రూ. 20 లక్షలు ఇస్తుంది. కన్వర్జెన్సీ కింద అనుబంధ శాఖల నుంచి మరో రూ. 60 లక్షల చొప్పున సేకరించి మొత్తం రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తారు. ఈ నిధులతో ఆయా గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

✦ ఉమ్మడి జిల్లాలో ఏడుచోట్ల డివిజన్ కేంద్రాల్లో డీఎల్‌డీవో కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ భవనాలను గుర్తించి, వాటికి మరమ్మతులు చేయిస్తున్నాం. వీటిని ఆగస్టు 15న ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది కేటాయింపుతోపాటు మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ/వార్డు సచివాలయాలపై పర్యవేక్షణ చేయనుండడంతో పంచాయతీరాజ్‌శాఖ బలోపేతం కానుంది.

మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారులు, శిశువులకు అత్యాధునిక వైద్యం

ఇంటెన్సివ్ కేర్ బ్లాకులు ప్రారంభిస్తున్న డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్, పక్కన వైద్యులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాలలోని ఐపీడీ బ్లాక్‌లోని మూడో అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ), నియోనాటల్ ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ) బ్లాకులను ఎయిమ్స్ డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్ గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు, పిల్లలకు 24 గంటలూ ఈ నూతన విభాగాల ద్వారా సత్వర వైద్యం అందుతుందని, నిపుణులైన వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు అకడమిక్స్ డీన్, మెడికల్ సూపరింటెండెంట్, ఫ్యాకల్టీ, నర్సింగ్ సిబ్బంది, డైరెక్టర్ పీడియాట్రిక్స్ బృందం పాల్గొంది.

అదనంగా కావాల్సిన బస్సులు 40

ఈనాడు – అమరావతి

బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి ఆర్టీసీ అధికారులు సమగ్రంగా అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడికక్కడ జిల్లా పరిధిలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో తిరుగుతున్న బస్సులెన్ని? ఎంతమంది ప్రయాణిస్తున్నారు? ఉచిత పథకం అమల్లోకి వస్తే రద్దీ ఎంతమేర పెరుగుతుంది? తదితర అంశాలపై అంచనాలు సిద్ధం చేస్తున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తోంది. పెరిగే రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచాలని ఇటీవల సీఎం ఆదేశించారు. ఇందుకు కొత్త బస్సులు కొనుగోలు చేయడం లేదా అద్దె బస్సులను తీసుకోవడంపై చర్చించిన నేపథ్యంలో అధికారులు లెక్కలు తీస్తున్నారు. పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ పథకాన్ని ఇప్పటికే మంత్రుల కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించిన విషయం విదితమే.

ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణంపై అధికారుల అంచనా

★ పాత జిల్లాలు, కొత్త జిల్లాలవారీగా ప్రస్తుతం ఆయా కేటగిరీల్లో తిరుగుతున్న బస్సులు.. రాకపోకలు సాగిస్తున్నవారి సంఖ్య, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగుతోపాటు సిటీ బస్సులపైనా అధికారులు లెక్కలు తీస్తున్నారు.

★ గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఉచిత బస్సు ప్రయాణ అవసరాలకు సుమారు 40 బస్సులు అదనంగా అవసరమని అంచనా.

★ ప్రస్తుతం ఉన్న బస్సుల సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్పేర్‌గా ఉన్నవాటిని ఫిట్‌గా ఉంచడంపైనా అధికారులు దృష్టి సారించారు.

★ ఆర్టీసీ బాపట్ల రీజనల్ మేనేజర్, గుంటూరు ఇన్‌ఛార్జి ఆర్ఎం సామ్రాజ్యం 'ఈనాడు'తో మాట్లాడుతూ.. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు, మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉందని చెప్పారు. రద్దీ పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నామన్నారు.

జిల్లా	డిపోలు	బస్సులు	వినియోగంలో..	పల్లెవెలుగు	ప్రయాణికులు	దూరం (రోజుకు)
గుంటూరు	5	412	370	220	1.20 లక్షలు	1.45లక్షల కి.మీ.
బాపట్ల	4	272	236	107	75 వేలు	90 వేల కి.మీ.

రూ.57.11 లక్షల ఎరువుల అమ్మకాల నిలిపివేత

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

కలెక్టరేట్, తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సరైన పత్రాలు లేని కారణంగా గుంటూరు, తెనాలి, ప్రత్తిపాడు మండలాల్లో రూ.57.11 లక్షల విలువైన 318.67 టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం కూడా వ్యవసాయ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు చేసినట్లు తెలిపారు. 11 పురుగు మందుల దుకాణాల్లో రూ.19.83 లక్షల విలువైన 6,630 లీటర్ల పురుగు మందులు, ఐదు విత్తన దుకాణాల్లో రూ.8.58 లక్షల విలువైన 1,278 మెట్రిక్ టన్నుల విత్తనాల అమ్మకాలు నిలిపేశామన్నారు. కార్యక్రమంలో ఏడీఏలు పి.మురళీకృష్ణ, ఎం.సునీల్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కె.వెంకటేశ్వర్లు, సీహెచ్ రవిబాబు, ఏవోలు సునీల్‌కుమార్, బి.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్పత్తులకు బ్రాండింగ్.. ఆన్‌లైన్‌లో మార్కెటింగ్

● స్వయంసహాయక మహిళలకు అండగా ప్రభుత్వం
● పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా శిక్షణ

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే

మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం మేరకు స్వయంసహాయక సంఘాల సభ్యులకు శిక్షణ మొదలైంది. మండలానికి 50 మంది చొప్పున 17 మండలాల నుంచి 850 మందిని ఎంపిక చేశారు. గురువారం తాడికొండ, తుళ్లూరు మండలాల్లోని స్వయం సహాయక సంఘాల వారికి డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో శిక్షణ ఇచ్చారు.

● జిల్లాలోని స్వయంసహాయక సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి ఏడాదిలో రూ.900 కోట్ల రుణాలు తీసుకుంటున్నారు. అత్యధికశాతం మంది వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు ఆ మొత్తాన్ని వినియోగిస్తున్నారు. ● కూటమి ప్రభుత్వం 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' నినాదంతో ఎస్‌హెచ్‌జీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించిన నేపథ్యంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు టి.వి.విజయలక్ష్మి పర్యవేక్షణలో డీపీఎం అశోక్ ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు.

తోడ్పాటు ఇలా...

శిక్షణ ఇస్తున్న డీఆర్‌డీఏ డీపీఎం అశోక్

▮ ఎస్‌హెచ్‌జీ మహిళలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నాక ఆ మొత్తాన్ని పెట్టుబడికి వినియోగించుకునేలా అవగాహన కలిగిస్తారు. ▮ పీఎం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పీఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్‌లలో యూనిట్లు పెట్టడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయిస్తారు. ▮ ఆన్‌లైన్ నెట్‌వర్కింగ్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ)లో దరఖాస్తు చేయించి ఉత్పత్తులను విక్రయించేలా చూస్తారు. ▮ ఎస్‌హెచ్‌జీ మహిళలు 980 రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీటికి బ్రాండింగ్, ట్రేడ్‌మార్క్, లైసెన్స్ వంటివాటికోసం డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు దరఖాస్తు చేయిస్తారు. ▮ కేంద్రసహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాజధాని పరిధిలోని 7 మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించడంతో డీఆర్‌డీఏ అధికారులు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. రుణాలిచ్చేందుకు వారు అంగీకరించారు. ▮ మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారితే కుటుంబాలు ఆర్థిక వృద్ధి సాధిస్తాయని, ఈ ఏడాది 850 మందిని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ విజయలక్ష్మి, చెప్పారు.

శిక్షణ షెడ్యూల్ ఇలా...

తేదీ	మండలాలు
18	మేడికొండూరు, ఫిరంగిపురం
19	ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు
21	కాకుమాను, పెదనందిపాడు
22	గ్రామీణ గుంటూరు, పెదకాకాని
23	చేబ్రోలు, పొన్నూరు
24	తెనాలి, కొల్లిపర
25	తాడేపల్లి, దుగ్గిరాల

స్వచ్ఛ గుంటూరుకు పురస్కారం

దిల్లీలో అందుకున్న మంత్రి నారాయణ, మేయర్ రవీంద్ర

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్రం ఈ ఏడాది నుంచి అమల్లోకి తెచ్చిన సూపర్ స్వచ్ఛ లీగ్ (3 లక్షల నుంచి 10 లక్షల్లోపు జనాభా నగరాలు)లో గుంటూరు కార్పొరేషన్‌కు పురస్కారం దక్కింది. గురువారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మేయర్ కోవెలమూడి రవీంద్ర, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం అందుకున్నారు. ఈ సందర్భంగా జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నగరాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రోత్సహిస్తున్న కేంద్రం 2014 నుంచి స్వచ్ఛ ర్యాంకులు ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి పదేళ్లయిన సందర్భంగా ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛలీగ్ నగరాలుగా ప్రకటించిందని చెప్పారు.

3 లక్షల నుంచి 10 లక్షల్లోపు జనాభా ఉన్న నగరాల జాబితాలో గుంటూరుకు స్థానం దక్కిందన్నారు. 5స్టార్ రేటింగ్‌తో మల, మూత్ర విసర్జన రహితం(ఓడీఎఫ్)++ సాధించినట్టు వివరించారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. తడి, పొడి చెత్త సేకరణ-తరలింపు, ఒకసారి వినియోగించి పడేసే వస్తువులపై నిషేధం, పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములు చేయడం ద్వారా స్వచ్ఛ గుంటూరు సాధనకు కృషి చేస్తామని చెప్పారు.

పురస్కారంతో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

● వ్యాలెట్‌తో నేరుగా

దీపం-2 చెల్లింపులు

పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరిలోని గ్యాస్ ఏజెన్సీ ఎంపిక

కలెక్టరేట్, న్యూస్‌టుడే

పీఎన్‌బీ స్పెషల్ వ్యాలెట్ యాప్

కూటమి ప్రభుత్వం దీపం-2 పథకంలో సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. సాంకేతికత జోడించి లబ్ధిదారులకు నేరుగా రాయితీ చెల్లించేలా కార్యాచరణ అమలు చేస్తోంది. ప్రస్తుతం ఒక గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు యాప్‌ను లబ్ధిదారుల అండ్రాయిడ్ చరవాణిలో ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ఆ వ్యాలెట్‌లో ప్రభుత్వం సిలిండర్ రాయితీ సొమ్ము జమ చేస్తుంది. వినియోగదారులు గ్యాస్ సిలిండర్ స్వీకరించే సమయంలో ఏజెన్సీ బిల్లు వెనక ఉన్న క్యూఆర్‌ను స్పెషల్ వ్యాలెట్‌లో స్కాన్ చేస్తే నేరుగా గ్యాస్ ఏజెన్సీకి డబ్బులు జమవుతాయి. ఇప్పటివరకు వినియోగదారులు ముందుగా నగదు చెల్లించాక ప్రభుత్వం రాయితీ మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేసేది.

మంగళగిరిలోని రాయల్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోఈ ప్రక్రియ ప్రారంభించారు. దీని పరిధిలో 1,032 మంది లబ్ధిదారులున్నారు. పౌరసరఫరాల శాఖ, రెవెన్యూశాఖ అధికారులు సదరు వినియోగదారులను నేరుగా కలిసి పీఎన్‌బీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఇప్పటివరకు 205 మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేశారు. బటన్ ఫోన్లలో ఈ యాప్ డౌన్‌లోడు చేసుకోవడం కుదరదు. దీపం-2 షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ నుంచి జులై వరకు, ఆగస్టు నుంచి నవంబరు వరకు, డిసెంబర్ నుంచి మార్చి వరకు మూడు దఫాలుగా ప్రభుత్వం ఉచిత సిలిండరును అందజేస్తోంది. ఆమేరకు యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారికి షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వం సిలిండర్ రాయితీ నగదును వ్యాలెట్‌లో జమ చేస్తుంది. తద్వారా ఉచిత సిలిండరును పొందిన సమయంలోనే రాయితీ సొమ్మును నేరుగా గ్యాస్ ఏజెన్సీకి చెల్లించవచ్చు.

చెల్లింపు ప్రక్రియ పరిశీలిస్తున్నాం

దీపం-2 పథకంలో డిజిటల్ వ్యాలెట్ ద్వారా నేరుగా రాయితీ సిలిండర్‌కు నగదు చెల్లించేలా గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు ఏజెన్సీలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేశాం. యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా గ్యాస్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నాం. సాంకేతికపరమైన సమస్యలేమైనా ఉన్నాయా? అని కొందరు వినియోగదారులు డిజిటల్ వ్యాలెట్ నుంచి చెల్లించే ప్రక్రియ పరిశీలించాం. - **ఆర్.చంద్రముని, డీఎస్‌వో**

రెండు మార్కెట్ కమిటీల పగ్గాలు మహిళలకే

ఫిరంగిపురం గ్రామీణం, తాడికొండ, పొన్నూరు న్యూస్‌టుడే

కేశవరావు

నీలాల ధనలక్ష్మి

పఠాన్ రిజ్వానా

జిల్లాలోని ఫిరంగిపురం, తాడికొండ, పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఇందులో తాడికొండ, పొన్నూరు ఛైర్‌పర్సన్‌లుగా మహిళలను ఎంపిక చేయడం విశేషం. ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా తడవర్తి కేశవరావు ఎంపికయ్యారు. యర్రగుంట్లపాడుకు చెందిన కేశవరావు గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి, గ్రామ సర్పంచిగా పని చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పార్టీనేతలు బోనబోయిన శ్రీనవాసయాదవ్, గాదె వెంకటేశ్వరావు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

☛ తాడికొండలో కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్ద పీట వేసింది. స్థానిక మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌గా నీలాల ధనలక్ష్మిని ఎంపిక చేసింది. ముక్కామలకు చెందిన నీలాల కృష్ణారావు, ధనలక్ష్మి దంపతులు దశాబ్దాలుగా తెదేపాలో కొనసాగుతున్నారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. తమ శ్రమను పార్టీ గుర్తించి తగు ప్రాధాన్యం ఇవ్వడంపై ధనలక్ష్మి సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

☛ పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పట్టణ పరిధిలోని 20వ వార్డుకు చెందిన పఠాన్ రిజ్వానా ఎంపికయ్యారు. వ్యవసాయ మార్కెట్ యార్డును తొలిసారిగా ముస్లిం మహిళకు కేటాయించారు. ఆమె భర్త పఠాన్ అహ్మద్ ఖాన్ తెదేపా పొన్నూరు పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

గుంటూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్ మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు, తిరుపతి మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఆగస్టు 16వ తేదీ నుంచి అక్టోబరు 11వ తేదీ వరకు ప్రతి శనివారం ఈ రైలు(07193) హైదరాబాద్‌లో 23.10 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ 23.30, నడికుడి 02.59, పిడుగురాళ్ల 03.43, సత్తెనపల్లి 04.33, గుంటూరు 05.30, తెనాలి 06.45, బాపట్ల 07.43, తిరుపతి 14.00, కొల్లాం సోమవారం 07.10 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07194) ఆగస్టు 18 నుంచి అక్టోబరు 13వ తేదీ వరకు ప్రతి సోమవారం కొల్లాంలో 10.45 గంటలకు ప్రారంభమై తిరుపతి 02.55, బాపట్ల 09.18, తెనాలి 09.48, గుంటూరు 10.40, సత్తెనపల్లి 11.33, పిడుగురాళ్ల 11.53, నడికుడి 12.19, సికింద్రాబాద్ 15.55, హైదారబాద్ 17.30 గంటలకు చేరుతుంది.

పల్లె పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో జిల్లా ప్రథమ స్థానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయడంలో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టీజీఎస్ ద్వారా నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో జిల్లాకు చెందిన 75 శాతం మంది ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర సగటు 62 శాతం ఉంటే.. గుంటూరు జిల్లా 75 శాతం సాధించడం విశేషం. కృష్ణా జిల్లా ద్వితీయ స్థానం (72 శాతం), తూర్పు గోదావరి జిల్లా తృతీయ స్థానం(71 శాతం), పల్నాడు జిల్లా నాలుగో స్థానం (68 శాతం) పొందాయి. గుంటూరు జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా.. 225 గ్రామాల్లో ఐవీఆర్ఎస్ సర్వే చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ... జడ్పీ సీఈవో, డీపీవోలు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐవీఆర్ఎస్ సర్వే వివరాలు ప్రకటించారు. గుంటూరు జిల్లా ప్రథమ స్థానం సాధించినందుకు జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా సీఈవో, డీపీవో, డీఎల్‌డీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సిబ్బంది రోజూ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు గ్రామాల్లో పర్యటించి వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ సిబ్బందితో పని చేయిస్తున్నారు.

సాంకేతిక విప్లవం.. శరవేగంగా నిర్మాణం


నిర్మాణం కోసం పిల్లర్ పనులు (రెండు నెలల కిందట)

ఐరన్‌కాలమ్స్ ఏర్పాటు చేస్తూ.. (నెల కిందట)

సుందరమైన కార్యాలయం సిద్ధం చేస్తూ..



అమరావతిలో కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. సీఆర్‌డీఏకు అనుబంధంగా ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది కార్యాలయాల భవనాలను ప్రీ ఇంజినీరింగ్ బిల్డింగ్(పీఈబీ) టెక్నాలజీతో నెలల వ్యవధిలో నిర్మిస్తున్నారు. ఇందులో ముందుగా గ్రౌండ్ లెవెల్ వరకు పిల్లర్లు పూర్తి చేసి ప్లాట్‌ఫాం లెవల్ వరకు క్యాంపులు వేసి ప్లింత్ బీమ్‌తో కనెక్ట్ చేస్తారు. దానిపై ఐరన్ కాలమ్స్ ఏర్పాటు చేసి కావాల్సిన సైజుల్లో కార్యాలయాలు విభజిస్తారు. పైన ఐరన్‌షీట్‌లు, ఇన్సులేషన్ మెటీరియల్ వేసి పైకప్పు పూర్తి చేసి ఆకర్షణీయమైన రంగులు అద్ది భవనాన్ని పూర్తి చేస్తారు. ఈ సాంకేతికతలో 75 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పు ఉన్న విశాలమైన కార్యాలయం మూడు నెలల్లోపే పూర్తి చేస్తున్నారు. సీఆర్‌డీఏకు అనుబంధ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన మరో రెండు భవనాలు రెండు నెలల్లో పూర్తి చేసేలా పనులు వేగవంతం చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

-ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే తుళ్లూరు

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme® People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

(c) eenadu

యేరువ కోటిరెడ్డి ట్రస్ట్ సేవలు ఎనలేనివి

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పక్కన ట్రస్ట్ నిర్వాహకులు యేరువ సాయిరామ్ తదితరులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా వందల మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. పేదపిల్లలకూడలిలోని శ్రీచైతన్య స్కూల్ మైదానంలో యేరువ కోటిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 50 ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన 1,525 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.50 లక్షల ఉపకార వేతనాలు గురువారం అందజేశారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఒకనాడు ఉపకార వేతనాలు అందుకుని నేడు విదేశాల్లో స్థిరపడిన యేరువ సాయిరామ్ గతాన్ని మర్చిపోకుండా ఎందరికో ఉపకార వేతనాలందిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన తండ్రి యేరువ కోటిరెడ్డి భౌతికంగా లేకున్నా సాయిరామ్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో ఎప్పటికీ సజీవంగానే ఉంటారన్నారు. సాయిరామ్‌ను ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ నిర్వాహకులు యేరువ సాయిరామ్ మాట్లాడుతూ చదువుకునేందుకు తాను పడిన కష్టం మరే ఇతర విద్యార్థులు పడకూడదన్న సంకల్పంతోనే తండ్రి పేరిట ట్రస్ట్ స్థాపించినట్లు తెలిపారు. చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదన్న ఏకైక లక్ష్యంతో సంపాదనలో సింహభాగం పేద విద్యకు వినియోగిస్తున్నట్లు వివరించారు. వైకాపా లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు యేరువ దారు, జగదీశ్వరి, శ్రీదేవి, రమణి, అభిరాం, పాలనాస్ల కళ్యాణి, వైకాపా యువజన విభాగం రాష్ట్ర నాయకులు నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు పఠాన్ సుభాని రెడ్డి, ఉడుముల లక్ష్మి, శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ శనగల సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాపకు పురస్కారం

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ, అతిథులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకటజ్యోతిర్మయి ప్రతాపకు మువ్వా విజయలక్ష్మి స్మారక పురస్కారాన్ని అందించనున్నట్లు మువ్వా విజయలక్ష్మి స్మారక సేవా సమితి, తెనాలి వ్యవస్థాపక అధ్యక్షుడు మువ్వా సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో గురువారం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ.. పురస్కార గ్రహీత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జ్యోతిర్మయి ప్రతాప తెనాలి ప్రాంతానికి చెందిన వారని.. స్థానిక బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి వరకు, ఇంటర్, డిగ్రీ తెనాలిలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో పూర్తి చేశారని చెప్పారు. న్యాయవాదిగా ప్రస్థానం ప్రారంభించి జిల్లా న్యాయమూర్తి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి హోదాలను అధిరోహించి ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న తెనాలి వాసికి పురస్కారాన్ని అందించడం తమ సంస్థకు గర్వకారణమని వివరించారు. కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో 550కు పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 60 మందికి ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున రూ.3 లక్షల విలువైన నగదు బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ శనివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటలకు పురస్కార వేడుక ఉంటుందని, ఆత్మీయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రామమూర్తి, రామకృష్ణ, శరత్, కె.రామకృష్ణ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రైలు ధర్మవరం వరకు పొడిగింపు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తొలిసారి ప్రారంభించిన ప్రయాణికుల రైలును వచ్చే నెల నుంచి ధర్మవరం వరకు పొడిగించారు. జులై 4వ తేదీ నుంచి ఈ రైలును నాందేడ్-తిరుపతి-నాందేడ్ మధ్య మాత్రమే నడుపుతున్నారు. ధర్మవరం వరకు పొడిగించిన తర్వాత ఆగస్టు ప్రతి శుక్రవారం నాందేడ్‌లో 16.30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలు(07189) చర్లపల్లి 21.15, నడికుడి 00.03, పిడుగురాళ్ల 00.28, నెమలిపురి 00.58, రొంపిచర్ల 01.23, వినుకొండ 01.58 మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల, కడప మీదుగా తిరుపతి శనివారం 12.00, ధర్మవరం 17.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07190) ప్రతి ఆదివారం ధర్మవరంలో 05.30 గంటలకు బయలుదేరి తిరుపతి 10.20, వినుకొండ 19.28, రొంపిచర్ల 20.03, నెమలిపురి 20.28, పిడుగురాళ్ల 20.58, నడికుడి 21.28, చర్లపల్లి 23.48, నాందేడ్ సోమవారం 08.30 గంటలకు చేరుతుంది.

జీవో 36 ప్రకారం వేతనాలివ్వండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో- 36 ప్రకారం వేతనాలివ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని సీడీఎంఏ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి కార్మికులు తరలివచ్చారు. లోపలికి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో అండర్ పాస్ వద్దే ఉండిపోయారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వేతనాలు పెంచడంతోపాటు కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 11 వేల సంతకాలు సేకరణ, 7 వేల పోస్టుకార్డుల వినతులతో ప్రభుత్వానికి విన్నవించుకున్నా స్పందించలేదన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలను రూ.21 వేల నుంచి రూ.24 వేలకు పెంచాలని కోరారు. ఆ విభాగం రాష్ట్ర కన్వీనర్ ముత్యాలరావు, కోకన్వీనర్ జ్యోతిబసు, తాడేపల్లి సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, ఎస్ఎస్ చంగయ్య, దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు, పక్కన నాయకులు

రెండు రోజుల్లో సానుకూల ప్రకటన

కార్మికులకు సానుకూలమైన ప్రకటన రెండు రోజుల్లో వస్తుందని పట్టణాభివృద్ధి, పుర పరిపాలనా శాఖ జాయింట్ డైరెక్టర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరామయ్యలు వివరించారు. ఈ మేరకు వడ్డేశ్వరం అండర్ పాస్ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకున్నారు.

SBI యస్.యమ్.ఇ. బ్రాంచి గుంటూరు-06830

సవరణ

ది.13-07-2025న 'ఈనాడు' దినపత్రికలో ప్రచురితమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ బ్రాంచి వారి మెస్సర్స్ ఆర్.వి.ఎస్ జ్యువెల్లరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఇ-వేలము ద్వారా అమ్మకం ప్రకటనలో

వేలం తేది : 08-08-2025 కి

బదులుగా **వేలం తేది : 21-08-2025,**

అని చదువుకొనవలెను.

మిగిలిన నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

ప్రదేశం: గుంటూరు, తేది: 17-07-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యం.ఇ బ్రాంచ్ గుంటూరు, గుంటూరు

నకిలీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై కేసు

పట్నంబజారు: గుంటూరు తూర్పు మండల తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నానని నమ్మించి లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై గురువారం లాలాపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్.ఆర్. కాలనీకి చెందిన అంగిరేకుల గోపీ కొద్ది రోజుల నుంచి మధ్యాహ్నం వేళల్లో పొన్నూరురోడ్డులోని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి భోజన విరామ సమయంలో ఎవరూ లేకుండా చూసి.. టేబుళ్లపైన ఉన్న ఎఫ్ఎంసీ, ఈడబ్ల్యూసీ, కుల ధ్రువీకరణ, ఇతర దరఖాస్తులను తీసుకెళ్లిపోతున్నాడు. వాటిల్లో పేర్కొన్న చిరునామాలకు వెళ్లి తాను ఆ ఏరియా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పరిచయం చేసుకుని దరఖాస్తుదారుల నుంచి నగదు వసూలు చేస్తున్నాడు. పొన్నూరురోడ్డుకు చెందిన కరీముల్లా ఇటీవల తమ ప్రాంతానికి వచ్చిన గోపీ గురించి వాకబు చేయగా అతను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాదని తేలింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

FINANCIAL SERVICES

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్), ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యూలర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్. GNT, Cont: 98854 69566.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

LEASE/ SALE

GENERAL

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు దగ్గర, విద్యాసంస్థలకు, హాస్టల్స్‌కు అనుకూలమైన 13,000 Sft, Ready to occupy 10 ఫ్లాట్స్ గల అపార్ట్మెంట్ మొత్తముగా అద్దెకు/ అమ్మకానికి కలదు. 95531 55743, 90590 66880.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

గుంటూరు సిటీ, ఓల్డ్ క్లబ్ రోడ్‌లోని, ఆపిల్ డెంటల్ కేర్ నందు పనిచేయుటకు చైర్ సైడ్ అసిస్టెంట్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కొరకు పనిచేయుటకు ఇన్సూరెన్స్ అడ్వైజర్స్, ఏజెంట్స్, పార్ట్ టైం/ఫుల్ టైం కావలెను. ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. 99856 66606.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm)

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టెన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

పూర్ణ ఎంటర్ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం: 15,000/- Ph: 78931 36195.

MEDICAL

Wanted Lab Technician for Sample Collection & Training cum Job with Food and Accommodation. 9440843857, 9440666949.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

దుగ్గిరాల, న్యూస్‌టుడే

బీర సాగు.. ఆదాయం బాగు

బీర మంచి ఆదాయాన్నిస్తోందని దుగ్గిరాలకు చెందిన **రైతు సింగంశెట్టి ఏడుకొండలు** తెలిపారు. శ్రద్ధపెట్టి, ఎక్కువ పని ఇంట్లో వాళ్లే చేసుకుంటే బీరసాగు మేలే నన్నారు. ఈ సాగుకయ్యే పెట్టుబడి, ఆదాయం నేరుగా ఆయన మాటల్లోనే... నేను అరెకరం సాగుచేస్తున్నాను. దుక్కి దగ్గర నుంచి పెట్టుబడి లెక్కేసుకోవాలి. రెండుసార్లు దుక్కి, కట్టర్ వేసినందుకు ఎకరాకు రూ.1000 అవుతోంది. విత్తనాలు అరెకరానికి మూడు సోలలు. ఇందుకు రూ.1250 ఖర్చవుతోంది. విత్తనాలు మేమే నాటుకున్నాం. సాళ్లు చేసినందుకు నాగలికి రూ.1000, బలం కోసం అరెకరాకు ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువు వేశాను. దీనికి రూ.1300 అయ్యింది. తడికి రూ.1500 ఖర్చు పెట్టాను. పురుగు నివారణ మందు మొదట్లో పిచికారీ చేశాను. దీనికి రూ.1000 పెట్టుబడి. పురుగు మందు నేనే పిచికారీ చేసుకున్నాను. విత్తిన తర్వాత 40 రోజులకు పంట చేతికి వచ్చింది. పంట చేతికొచ్చాక ఒకరోజు కోసి రెండు రోజులు ఖాళీ ఇచ్చి మళ్లీ కోస్తున్నాం. కూలీలు లేకుండా మా ఇంట్లో వాళ్లమే చేసుకుంటున్నాం. 20 కోతలు ఉంటాయి. కౌలు రూ.40 వేలు(మూడు పంటలు కలిపి)గా ఉంది. బీర సాగు వరకు కౌలు లెక్కేస్తే రూ.13,500 అవుతోంది. నేను మార్కెట్‌కు తక్కువగా తీసుకెళుతున్నా. ఎక్కువగా నేనే అమ్ముతున్నా. మార్కెట్‌కు తీసుకెళ్లాలంటే బస్తాకు రూ.50 తీసుకుంటారు. మొత్తం ఖర్చు చూస్తే కౌలుతో కలుపుకుని రూ.20,550 అయింది.

దిగుబడి గమనిస్తే..

అరెకరానికి ఒక కోతకు రెండు క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తోంది. 10 కిలోలు రూ.200కి కొంటున్నారు. అంటే క్వింటాకు రూ.2,000. కోతకు రెండు క్వింటాళ్లు కాబట్టి రూ.4,000 వస్తోంది. అలా 20 కోతలు వస్తాయి. అంటే రూ.80 వేలు వస్తోంది. ఈ మేరకు ఖర్చులు పోను నాకు అరెకరానికి రూ.60 వేల వరకు మిగులుతోంది.



ఖరీఫ్‌లో వేయడానికి వీలున్న స్వల్పకాలిక పంటల వివరాలు చెప్పండి? –భాగ్యరాజు, తాడికొండ

సమాధానం: రైతులు శనగను రబీలో అనగా అక్టోబరు నుంచి డిసెంబరు వరకు తగిన వర్షపాతం లభించినప్పుడు విత్తుకుంటున్నారు. జూన్ నుంచి అక్టోబరు వరకు శనగ పంట వేసే పొలాలను ఖాళీగా ఉంచుతున్నారు. అలా ఉంచకుండా తక్కువ కాల పరిమితిలో గల పెసర, మినుము, కొర్ర, సోయా చిక్కుడు సాగు చేసుకుని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. పెసరలో ఎల్‌జీజీ-607, డబ్ల్యూజీజీ-42, జీజీజీ-1 రకాలు 65 రోజుల్లో చేతికి వస్తాయి. మినుముకు సంబంధించి పీయూ-31 రకం 70 రోజుల్లో పూర్తవుతుంది. కొర్రలో సూర్యనంది రకం 65 రోజుల పంట కాలం. సోయా చిక్కుడులో ఎల్ఎస్‌బీ-1, 2 రకాలు 60-65 రోజులకు కోతకు వస్తాయి. కాబట్టి రైతులు శనగ పంట ముందు ఖరీఫ్‌లో ఈ రకాలను సాగు చేసుకున్నట్లయితే అదనపు ఆదాయం పొందవచ్చు.

-డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త

– జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ఉద్యాన పంటల్లో పసుపు పంటకు ఎంతో ప్రాధాన్యం ఉంది. పెట్టుబడి కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకే విత్తనం నాటే సమయంలోనే రైతులు తగిన సూచనలు పాటించాలని దుగ్గిరాల **ఉద్యాన శాఖాధికారిణి శ్రీనిత్య** వివరించారు. **- దుగ్గిరాల, న్యూస్‌టుడే**

పసుపు నాటడంలో జాగ్రత్తలు

★ గరపనేలలు, మురుగునీరు పారుదల సౌకర్యం ఉన్న నేలల్లోనే పసుపు వేసుకోవాలి. చేలల్లో నీరు నిల్వ ఉండకూడదు. ★ లోతుగా దున్నాలి. దుక్కి బాగా మెత్తగా ఉండాలి. కనీసం ఆరు సార్లు దుక్కి చెయ్యాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు, చెరువు మట్టి వెయ్యాలి. ★ ఎకరాకు 1000 కిలోల విత్తనం వేయాలి. తల్లి కొమ్ములు వాడితే ఎక్కువ దిగుబడి వస్తుంది. ★ 8 సెం.మీ. నుంచి 12 సెం.మీ. పొడవు దృఢంగా ఉన్న కొమ్ములు నాటుకోవాలి. చిల్లకొమ్ములైతే 20గ్రా. నుంచి 30గ్రా. ఉండాలి. ★ విత్తనశుద్ధి చేస్తే దుంపకుళ్లు, వేరుకుళ్లు, తాటాకు తెగులు రాకుండా ఉంటాయి. ★ విత్తనశుద్ధి కోసం 3 గ్రాముల మెటలాక్సిల్ లేదా 3 గ్రాములు మాంకోజెబ్ కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 40 నిమిషాలు ఉంచి బయటకు తీసి నీడలో ఆరబెట్టి తర్వాత నాటుకోవాలి. విత్తన పసుపునకు పొలుసు పురుగులు ఉంటే లీటరు నీటికి 3 మి.లీ. నుంచి 5 మి.లీ. మలాథియాన్ లేదా 2 మి.లీ. మోనోక్రోటోఫాస్ మందు కలిపితే మంచిది. తర్వాత వీటిని ఆరబెట్టి వేరే నీటిలో లీటరుకు 5 గ్రాముల ట్రైకోడెర్మావిర్డీ కలిపి ఆ ద్రావణంలో దుంపలను ముంచి ఆరబెట్టాలి. ★ ఎత్తుమడులైతే మడికి మడికి మధ్య 30 సెం.మీ, సమతల మడులైతే 15 సెం.మీ, బోదెసాళ్ల పద్ధతి అయితే 45 సెం.మీ-60 సెం.మీ దూరం ఉండాలి. ★ రెండు వరుసల మధ్య ఉన్న సాలు ద్వారా నీరు అందించడం వల్ల బోదె నీటిని పీల్చుకుంటుంది. ★ పసుపులో మొక్కజొన్న, ఆముదం అంతరపంటలుగా సాగు చేసుకుంటే లాభం ఉంటుంది. పసుపులో 10 నుంచి 12 సాళ్లకు ఒక వరుస చొప్పున నాటుకోవచ్చు. కొబ్బరి, మామిడి తోటల్లో పసుపును అంతరపంటగా వేయాలంటే పీటీఎస్-43, ప్రభ రకాలు అనుకూలమైనవి.

విత్తనశుద్ధి.. మొక్కకు రక్షణ కవచం

పంట దిగుబడి విత్తన నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన విత్తనమైతే.. జన్యుపరమైన లక్షణాలు, మొలక శాతం, మొలకెత్తే శక్తిని కలిగి ఉండి పైరు ఏకరీతిగా పెరుగుతుంది. అలాంటి విత్తనాలను ఉపయోగించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు. వరిలో విత్తనశుద్ధి ప్రాముఖ్యతను **పొన్నూరు మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరరావు** వివరించారు. వివిధ తెగుళ్ల నుంచి కాపాడడానికి వరి విత్తనాలను శుద్ధి చేయాలి. విత్తనాలకు రసాయన మందులు లేదా జీవ సంబంధమైన మందులతో శుద్ధి చేస్తారు. ఇది ఆరోగ్యకరమైన పంట దిగుబడికి దోహదపడుతుంది. రసాయన మందులతో విత్తనశుద్ధి చేస్తే.. దంప నారుమళ్ల పరంగా.. లీటరు నీటికి 1.0 గ్రాము కార్బండిజమ్ కలుపుకొని కిలో విత్తనాన్ని 24 గంటలు నాన బెట్టాలి. తరువాత 24 గంటలు మండెకట్టి మొలకెత్తిన విత్తనాన్ని దంప నారుమళ్లలో చల్లుకోవాలి. పొడి పద్ధతిలో విత్తనశుద్ధి చేయాలంటే కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బండిజమ్ కలిపి 24 గంటల తరువాత నారుమడిలో వేసుకోవాలి. జీవ సంబంధమైన మందులతో విత్తనశుద్ధి చేస్తే.. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ పొడి మందు 10 గ్రాములు కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేయడం ద్వారా అగ్గి తెగులు, పొడ తెగులు, కాండం కుళ్లు తెగులు కొంతవరకు అదుపు చేయవచ్చు.

– పొన్నూరు, న్యూస్‌టుడే

యాంటీబయాటిక్ నిరోధకతతో పెను ప్రమాదం

సదస్సు బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నందకిశోర్, అమరలింగేశ్వరరావు, సాయికృష్ణ, సుబ్బారాయుడు, నాగేంద్రప్రసాద్, కల్యాణ చక్రవర్తి, నీరేన్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: యాంటీబయాటిక్ నిరోధకతతో 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మంది చనిపోతారని భారత వైద్య సంఘం(ఐఎంఏ) రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నందకిశోర్ హెచ్చరించారు. ఐఎంఏ, క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ(సిడ్స్) సంయుక్తంగా గుంటూరు వైద్య కళాశాలలో ఈనెల 20న నిర్వహించనున్న యాంటీ మైక్రోబియల్ నిరోధకతపై రాష్ట్ర స్థాయి నిరంతర వైద్య విద్య కార్యక్రమం బ్రోచర్‌ను గుంటూరు ఐఎంఏ సమావేశ మందిరంలో గురువారం ఆవిష్కరించారు. నందకిశోర్ మాట్లాడుతూ ఒకప్పటిలా కొత్త యాంటీ బయాటిక్స్ రావడం లేదన్నారు. ఇప్పుడున్నవీ సరిగా పని చేయడం లేదన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి పెను ప్రమాదంలో పడుతుందన్నారు. క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించలేమన్నారు. ప్రాణరక్షణ ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టాలని, ఎప్పుడెలా వాడుకోవాలో నిర్దేశించేందుకు ఐఎంఏ రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తిరుపతి, విశాఖపట్నం, గుంటూరులో మూడు ప్రయోగశాలలు ఏర్పాటు చేసి వచ్చిన ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. సిడ్స్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ యాంటీబయాటిక్ నిరోధకత ముప్పుపై ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే అంతర్జాతీయంగా 2050కి ఏడాదికి రూ.లక్ష కోట్ల భారం రోగులపై అదనంగా పడుతుందని పలు అధ్యయనాల్లో తేలిందన్నారు. కార్యక్రమంలో సదస్సు నిర్వాహక కమిటీ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, సిడ్స్ కోశాధికారి నీరేన్, ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షుడు సుబ్బారాయుడు, ఉపాధ్యక్షుడు అమరలింగేశ్వరరావు, కార్యదర్శి సాయికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సేవకుమార్ పాల్గొన్నారు.

పరిశోధనకు రూ.58.27 లక్షల మంజూరు

చరణ్‌రాజాకు ప్రాజెక్టు పత్రాలు అందచేస్తున్న లావు రత్తయ్య

పొన్నూరు, న్యూస్‌టుడే: విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్.చరణ్ రాజాకు న్యూదిల్లీలో ఏఎన్ఆర్ఎఫ్-పీఎంఈసీఆర్జీ (అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రైమ్ మినిస్టర్స్ ఎర్లీ కెరియల్ రీసెర్చ్ గ్రాంట్) నుంచి రూ.58.27 లక్షలు మంజూరు చేశారని ఉపకులపతి పి.నాగభూషణ్ గురువారం వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. స్టడీ ఆఫ్ యాంటీ లీష్మానియల్ యాక్టివిటీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఐసోలేటెడ్ ఫ్రం సీడ్స్ ఆఫ్ కారికా పపాయా అగెనెస్ట్ లీష్మానియా డోనోవాని అనే అంశంపై మూడేళ్ల పాటు పరిశోధన చేస్తారని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్.చరణ్ రాజాకు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధ్యక్షుడు ప్రాజెక్టు పత్రాలు అందజేసి అభినందించారు.

కళాశాలకు వైఎస్ పేరు తొలగించాలి

వీసీకి వినతిపత్రం ఇస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ పేరును తొలగించాలని తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రిజిస్ట్రార్ సింహాచలం, ప్రిన్సిపల్ రాజుకు వినతిపత్రం అందజేశారు. 2019లో ఉన్న ఏఎన్‌యూ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ పేరును అప్పటి వీసీ, ఇతర అధికారులు వైఎస్ పేరు పెట్టారని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. అనుమతులు లేకపోయినా వైకాపా ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం వైఎస్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి వీసీ రాజశేఖర్ అయిష్టంగానే తొలగించిన వైఎస్ విగ్రహం శిథిలాలు అక్కడే ఉన్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే శిథిలాలు తీయిస్తామని వీసీ హామీ ఇచ్చారు. నాయకులు యశ్వంత్, అనిల్, ఉపేంద్ర, పూర్ణ, సాయి, కిరణ్, భాను, విజయ్‌మోహన్ పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)



వచ్చిన బస్తాలు:	35,268
అమ్మకాలు:	36,922
నిల్వలు:	7,521

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	9,500-13,000
నంబర్ 5	10,000-13,400
341	10,000-13,500
సూపర్ 10	10,000-13,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-14,000
బాడిగ	10,000-12,300
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-10,800

ఏసీ కామన్ వెరైటీ

334	9,500-12,800
నంబర్ 5	10,000-13,500
341	10,000-13,800
4884	10,000-12,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,800
బాడిగ	10,000-12,700
తాలు	4,500-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

ఎయిమ్స్‌లో ఉద్యోగాలిప్పిస్తామని భార్యాభర్తల కుచ్చుటోపీ

★ నిరుద్యోగుల నుంచి రూ.12 లక్షల వసూలు

★ భర్త అరెస్టు.. పరారీలో భార్య, మరో నిందితుడు

మంగళగిరి, న్యూస్‌టుడే: ఎయిమ్స్‌ ఉద్యోగాలిప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్న ముగ్గురు నిందితుల్లో ఒకరిని అరెస్టు చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు మంగళగిరి గ్రామీణ ఎస్సై వెంకట్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో పేర్కొన్న వివరాల మేరకు.. 'మంగళగిరి ద్వారకానగర్‌కు చెందిన మిరియాల త్రినాథ్ హైకోర్టు న్యాయవాది వద్ద గుమస్తా. ఆయన కొన్నాళ్ల కిందట డెలివరీ బాయ్‌గా పని చేశారు. ఆ సమయంలో ఎర్రబాలెం గ్రామానికి చెందిన అంబటి అనూష తాను ఎయిమ్స్‌లో పనిచేస్తున్నానని, భర్త వెలంగణిరాజు అక్కడే హెచ్ఆర్ మేనేజర్‌గా ఉన్నాడని నమ్మబలికింది. రూ.2 లక్షలు ఇస్తే ఎయిమ్స్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చింది. ఆ మేరకు త్రినాథ్ నుంచి నగదు తీసుకున్నారు. ఇదే తరహాలో బాధితుడితోపాటు అతడి స్నేహితులు అయిదుగురు నుంచి రూ.12 లక్షలు తీసుకున్నారు. అనంతరం నకిలీ నియామక పత్రాలు ఇచ్చి ఎయిమ్స్‌లో శిక్షణ పేరుతో వైద్యశాల రూముల వద్ద నిలబడి గమనించమని చెప్పి పత్తాలేకుండా పోయారు. బాధితులు ప్రశ్నిస్తుంటే మాయమాటలు చెప్పి తప్పించుకుంటున్నారు. ఈ నెల 14న త్రినాథ్ జేబులో నుంచి రూ. 2 వేలు బలవంతంగా తీసుకున్నాడు. డబ్బు తిరిగి ఇమ్మని బాధితుని తల్లి వెళ్లగా నిందితులు ఆమెను అసభ్యపదజాలంతో అవమానించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామంటూ బెదిరించారు. త్రినాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ అనంతరం వెలంగణిరాజును ఈ నెల 16వ తేదీ అరెస్టు చేసి, అతడి నుంచి రూ.2 వేలు స్వాధీనం చేసుకున్నామని, అనూష, ఈ కేసులో మరో నిందితుడు బట్టు అవినాష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడ్డ నిందితుడిపై ఏడు కేసులు నమోదయ్యాయని ఎస్సై వెంకట్ తెలిపారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 104, 112, 123 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ, ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? మండలంలోని అంగలకుదురు క్రిస్టియన్‌పేటలో మురుగు కాలువలో రాళ్లు ఉండటం వల్ల నీరు పారడం లేదు. - స్థానికులు

✔ సమస్య పరిష్కరిస్తాం. - వై.వి.డి.ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో

? పట్టణంలోని వహాబ్‌రోడ్డు కూడలి, కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు

✔ మరమ్మతులు చేయిస్తాం. - వి. లక్ష్మీపతిరావు, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పట్టణ పరిధిలోని క్యాబిన్‌పేటలో వీధి దీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలు నిర్వహించడం చాలా ఇబ్బందిగా ఉంది. - కె.సుబ్బారావు, స్థానికుడు

✔ బాగు చేయిస్తాం. - జి.అశ్విని, సహాయ ఇంజినీరు

? పట్టణ పరిధిలోని విద్యానగర్‌లో చెత్త పేరుకుపోయింది. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. - జి.నాగరాజు, స్థానికుడు

✔ చెత్త తొలగిస్తాం. - శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి

మేమున్నాం...మీకు తోడుగా శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని డీవీసీ కాలనీలోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు - న్యూస్‌టుడే, పొన్నూరు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పొన్నూరుకు 11వ ర్యాంకు

పూడికతీతను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించిన 2024 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పొన్నూరు పురపాలక సంఘం రాష్ట్రంలో 11వ ర్యాంకు దక్కించుకుందని కమిషనర్ ఎం.రమేష్‌బాబు గురువారం వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. చెత్త సేకరణతో పాటు, మురుగు నీటి కాలువల్లో వ్యర్థాలు తొలగించడంలో కార్మికులు ఎంతో కృషి చేశారని చెప్పారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1500
అత్యల్పం: 1000
సగటు: 1200

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

హోంమంత్రి అనితకు ఘన స్వాగతం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా మండూరు మండలం వేటపాలెంలో గురువారం నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలకు వెళ్లే క్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత తెనాలిలో ఆగారు. ఆమెకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెను దర్శకుడు దిలీప్‌రాజా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తను తీస్తున్న బాబు జగ్జీవన్‌రామ్ సినిమాలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పాత్రలో మంత్రి అనిత నటించినట్లు తెలిపారు.

పర్యవేక్షణ లేక.. ప్రజాధనం వృథా

శునకాల కు.ని.శస్త్ర చికిత్సల్లో అవకతవకలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేసిన వీధి కుక్కల లెక్కలు ఎక్కువ చూపి బిల్లులు చేసుకోవడం పరిపాటిగా మారింది. దీంతో ప్రజా ధనం వృథాగా ఖర్చు చేస్తున్నట్లు పుర ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇవి తెలియకుండా ఉండడానికి తమకు అనుకూలమైన వారిని శస్త్రచికిత్సల వద్ద పనికి పెట్టుకోవడానికి అధికారులు సహకరించడం గమనార్హం.

★ తెనాలి పురపాలక సంఘం పరిధిలో వీధి శునకాలు చేసి తరచూ ప్రజలు, జంతువులపై దాడి చేస్తున్నాయి. దీంతో అధికారులు సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్స చేసి వదిలి పెడుతున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో తెనాలి కంపోస్టు యార్డు ప్రాంగణంలో రూ.32 లక్షలతో వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు. కాని పర్యవేక్షణ లేకపోవడంతో ఆపరేషన్లు సక్రమంగా చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్స కేంద్రం

★ మున్సిపల్ అధికారులు ఆసుపత్రి దస్త్రాల్లో నమోదు చేసిన కు.ని. వీధి కుక్కల సంఖ్య చూసి గుడ్డిగా బిల్లులు చెల్లించారు. వైద్యుడు సిబ్బందితో కలిసి శునకాల లెక్కల్లో అవకతవకలకు పాల్పడుతున్నట్లు తెలిసి కు.ని. కుక్కల అవయవాలు చూసి బిల్లులు చెల్లిస్తున్నారు. అప్పటి నుంచి వైద్యుడు ఎత్తుగడ మార్చి తొలగించిన ఒక వీధి కుక్క అవయవాన్ని రెండు ముక్కలు చేసి చూపి బిల్లులు పొందుతున్నారు. ఇటీవల అధికారులు దస్త్రాల్లో వీధి శునకాల సంఖ్యను తొలగించిన అవయవాల సంఖ్యతో సరిపోల్చగా ఎక్కువ ఉన్నట్టు కనిపించింది.

★ మున్సిపల్ అధికారులు 2023 నవంబరు నుంచి 2024 ఆగస్టు వరకు 1,005 వీధి కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్సలు చేయించారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు 200 పైన వీధి కుక్కలకు కు.ని. ఆపరేషన్ చేయించారు. కానీ వైద్యుడు 300కు పైగా ఆపరేషన్లు చేసినట్టు లెక్కల్లో చూపించారు.

★ దీనిపై కమిషనర్ **వి.లక్ష్మీపతిరావును సంప్రదించగా..** చేసిన శస్త్ర చికిత్సలపై అనుమానం రావడంతో పరిశీలించామని చెప్పారు. అదనంగా కలిపిన వాటిని లెక్కల నుంచి తొలగించి బిల్లులు చేసినట్టు తెలిపారు. ఒక్కో కుక్కకు ఆపరేషన్ చేసినందుకు రూ.1,500 చెల్లిస్తున్నట్టు వివరించారు.

నిబద్ధత కలిగిన నాయకుడు త్రిమూర్తి

త్రిమూర్తికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీకి వెన్నంటి నిలిచి, ప్రజలకు తన వంతు సేవలు అందిస్తున్న తెనాలి 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ కౌన్సిల్లో తెదేపా ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తి నిబద్ధత కలిగిన నాయకుడని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణ వహాబ్‌చౌక్‌లోని కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన త్రిమూర్తి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. త్రిమూర్తితో కలిసి కేక్ కోశారు. పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసి వస్త్రాలు పంచారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అండగా నిలిచామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని తెదేపా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 16 మంది బాధితులకు రూ.18 లక్షలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించామని వెల్లడించారు. గత వైకాపా పాలన పేదలకు అందించే ప్రక్రియలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

ఓబీసీల రిజర్వేషన్లకు సిఫార్సు చేయండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చట్ట సభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయాలని జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు కోరారు. ఈ మేరకు విజయవాడలో గురువారం ఆయనను ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ సమక్షంలో కలిసి వినతిపత్రం అందించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న శంకరరావు, చిత్రంలో మంత్రి సత్యకుమార్ తదితరులు

ఏఎన్‌యూలో ఐసెట్ పరీక్షల నిర్వహణ

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ అనుబంధ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ పరీక్షలు గురువారం నిర్వహించారు. సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరీలో సీట్ల భర్తీ కోసం ఐసెట్ నిర్వహించామని ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య బ్రహ్మాజీరావు చెప్పారు. మొత్తం 119 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 100 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. ఏఎన్‌యూలోని పరీక్ష కేంద్రాన్ని బ్రహ్మాజీ తనిఖీ చేశారు. ఈనెల 19న ఐసెట్ ఫలితాలు, ర్యాంకులను విడుదల చేసి 21 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభిస్తామని బ్రహ్మాజీరావు వెల్లడించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకు రావాలన్నారు. ఈనెల 23న ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. మొత్తం 200 మంది దరఖాస్తు చేసుకున్నారని సంచాలకులు తెలిపారు.

మల్లన్న సన్నిధిలో ప్రత్యేక హోమాలు

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. చతుర్వేద పారాయణాలు, మంత్ర పుష్పం, హారతి తదితర పూజలు నిర్వహించినట్లు ఈవో తెలిపారు. దాతలు నేలవెల్లి కోటేశ్వరి, కర్నె శివ సందీప్, నాగశిరీష, రెడ్డి నవీన్ కుమార్, విజయలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

గంధం సమర్పించేందుకు వెళ్తున్న అర్చకులు, వేద పండితులు, ఈవో

అమ్మవారికి సారె సమర్పణ

కార్యక్రమంలో భక్తులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా భక్తులు గురువారం పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలోని సువర్చలా అమ్మవారికి పూజలు నిర్వహించి సారె సమర్పించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, కిరణ్, సురేష్, ఈవో హరిప్రసాద్, సంకీర్తనా బృందం అధ్యక్షురాలు మూర్తి అనూరాధ పాల్గొన్నారు.

శాకంబరిగా దర్శనం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా భక్తులు గురువారం రామలింగేశ్వరపేట రామలింగేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

కూరగాయలతో అమ్మవారి అలంకరణ

అర్ధ చాతుర్మాస్య వ్రత దీక్ష ఉత్సవాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అర్ధ చాతుర్మాస్య వ్రత దీక్ష ఉత్సవాల సందర్భంగా గురువారం గంగానమ్మపేట కమిషన్ మర్చంట్ అసోసియేషన్ హాలులో పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా చేపట్టిన 60 రోజుల అఖండ హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞం ఎనిమిదో రోజుకు చేరింది. ఎన్.వెంకటకృష్ణమూర్తి, ఆర్.సుబ్బారావు, ఎం.రమణయ్య, జి.రామకృష్ణ, రాజేశ్వరరావు, సంపత్‌రాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 38, 39 వార్డుల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పర్యటించారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమం, సాధించిన ప్రగతి గురించి వివరించారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఎన్‌యూలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో విగ్రహాన్ని పెట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని వీసీ హామీ ఇచ్చారు.

చెత్త తరలించరూ..?

పట్టణంలోని నందులపేటకు దారి తీసే ప్రధాన రోడ్డు మలుపు వద్ద చెత్త గుట్టలు పడి ఉంటున్నాయి. గాలికి ఇళ్ల ముందుకు చేరుతుంది. మరో వంక రోడ్డుకు రెండో వైపు ఉన్న ప్రధాన కాలువలో తీగలతో కూడిన ఇనుప స్తంభం అడ్డుగా ఉండడంతో మురుగు కదలడం లేదు. అటు చెత్త, ఇటు మురుగుతో స్థానికులు ప్రతి రోజూ ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

దుర్గంధంతో తప్పని తిప్పలు

ఉప్పలపాడులో నందివెలుగు రోడ్డు వెంట మురుగు కాలువలో నీరు ప్రవహించడం లేదు. దీనికి ప్రధాన కారణం మురుగు కాలువలోని చెత్త వ్యర్థాలు తన ఇంటి వరకు రాకుండా ఉండేందుకు గ్రీన్ మ్యాటు కాలువలో పరిచారు. దీంతో పాటు రాకపోకలు సాగించేందుకు ఎక్కువ ఎత్తులో పైపులు వేయడంతో మురుగు నీరు ప్రవహించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఉప్పలపాడు(పెదకాకాని)

తవ్వారు.. వదిలేశారు..

పొన్నూరు-చందోలు ప్రధాన మార్గంలోని 12వ వార్డులో ప్రధాన తాగునీటి పైపులైనుకు 20 రోజులు కిందట లీకు ఏర్పడింది. ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేశారు. అయితే మరమ్మతులు కోసం తీసిన గుంత పూడ్చడం లేదు. ప్రధాన మార్గం కావడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వర్షపు నీరు గుంతలోకి వెళ్తున్నాయి. తాగునీరు కలుషితం కాకముందే అధికారులు స్పందించి వెంటనే దాన్ని పూడ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పొన్నూరు

మురుగంతా రోడ్డు మీదే...

పట్టణంలోని ఈటీ కాలనీ ప్రధాన మార్గంలో మురుగు కాలువల్లో కాకుండా ఇలా రోడ్డు మీద పారుతుంది. కాలువ సరిగ్గా లేక పోవడం, అడ్డంకులు, పూడికలు సరైన తీరులో తొలగించని కారణంగా ప్రతి రోజూ ఇదే తీరు కొనసాగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని, అధికారులు సమస్య పరిష్కార చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజూ సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చూడాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఎంఏ ఫలితాలు విడుదల

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎంఏ నాలుగో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఎంఏ ఆర్కియాలజీలో 19 మంది, అర్థశాస్త్రంలో పరీక్ష రాసిన 21 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షా పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 23లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ తెలిపారు.

లాడ్జిల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలి

తెనాలి టౌన్: లాడ్జిలు, అతిథి గృహాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని సీఐ రమేష్‌బాబు తెలిపారు. తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన లాడ్జల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలి

తెనాలి(కొత్తపేట): పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం 2, 4 డివిజన్లలో పర్యటించారు.

వృథా నీటి పారుదలకు కాలువ ఏర్పాటు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని నేలపాడు గ్రామంలోని పొలాల వద్ద గురువారం వృథా నీటి పారుదలకు కాలువ ఏర్పాటు పనులను తహసీల్దార్ గోపాలకృష్ణ, ఓఎస్‌డీ ఏసురత్నం పర్యవేక్షించారు. గత ప్రభుత్వ హయాంలో కాలనీ ఏర్పాటు వల్ల తమ పొలాలు మునిగిపోతున్నాయని రైతులు మంత్రి నాదెండ్ల మనోహర్‌కు తమ ఆవేదన వినిపించారు. మంత్రి సూచనలతో కాలువ పనులు మొదలయ్యాయి.

ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా రామానుజరావు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రామానుజరావు బాధ్యతలు స్వీకరించినట్లు ఆర్ఎంవో మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ టి.సౌభాగ్యవాణి ఈనెలాఖరు వరకు వ్యక్తిగత సెలవులో వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.

గిట్టుబాటు ధరలు లేవని ఆందోళన

తెనాలి టౌన్: తమకు పడిన ధర కంటె తక్కువ ధరకు విక్రయాలు ఎలా చేస్తామని రైతులు, దుకాణదారులు ఆందోళన చేశారు. తెనాలి పట్టణ చెంచుపేటలోని రైతు బజార్‌లోని దుకాణాలను రైతులు, ఇతర నిర్వాహకులు గురువారం ఉదయం తెరవలేదు. అధికారులు రాస్తున్న విక్రయ ధరలు తమకు గిట్టుబాటు కావని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పర్యవేక్షక అధికారి రామకృష్ణ అక్కడికి వెళ్లి, ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పడంతో దుకాణాలు తెరుచుకున్నాయి.

తెనాలిలో రెండు గంటల పాటు వర్షం

తెనాలి టౌన్: ఎండాకాలం మాదిరిగా ఉక్కపోతతో ఉన్న వాతావరణం గురువారం ఒక్కసారిగా మారింది. మధ్యాహ్న సమయంలో తెనాలిలో రెండు గంటల పాటు వాన కురిసింది. దీంతో పట్టణ ప్రజలు సేద తీరారు.

విలేకరులకు ఆరోగ్య కార్డుల పంపిణీ

తెనాలి టౌన్: విలేకరులకు రాయితీతో కూడిన చికిత్సలు అందించడానికి ముందుకు వచ్చిన గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన సమావేశంలో స్థానిక విలేకరులకు ఆరోగ్య కార్డులు అందించారు.

విత్తనాల నాణ్యత పరిశీలన

మొలకలు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఏవో రమణకుమార్

నంబూరు (పెదకాకాని), న్యూస్‌టుడే : ప్రభుత్వం పంపిణీ చేసిన వరి విత్తనాల మొలకలు, నాణ్యతను జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఐ.నాగేశ్వరరావు పరిశీలించారు. నంబూరులోని రైతు సేవా కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది పాటించాల్సిన 28 రిజిస్టర్లు పరిశీలించారు. గుంటూరు ఛానల్ నీటిని విడుదల చేయించాలని రైతులు కోరారు. దీంతో గుంటూరు ఛానల్ ఎస్ఈతో మాట్లాడారు. గ్రామంలో నాలుగు కేంద్రాలుండగా ఇద్దరు వీఏఏలు మాత్రమే ఉండడం ఏంటని ఏవో రమణకుమార్‌ను ప్రశ్నించారు. విధులకు సంబంధించి ఛార్జ్ అందించేందుకు గతంలో పని చేసిన ప్రాంతాలకు వెళ్లినట్లు ఆయన సమాధానం ఇచ్చారు.

గుంటూరు సీడ్ సంస్థతో ఒప్పందం

సీఎస్ఆర్‌తో ఒప్పందం చేసుకుంటున్న సీడ్ సంస్థ అధ్యక్షురాలు ఖాదర్ బేగం

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: గుంటూరులోని సీడ్ ఆర్గనైజేషన్ సంస్థ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సీఎస్ఆర్(కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ)తో గురువారం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి రెక్టార్ రత్న షీలామణి సమక్షంలో సీడ్ అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బేగం, సీఎస్ఆర్ విభాగాధిపతి డాక్టర్ బబిత ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా రెండు సంస్థలు శిక్షణ తరగతులు, నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కలిసి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సింహాచలం, సీడీసీ డీన్ ఆచార్య రవికుమార్, ప్రోగ్రామ్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: క్షయ నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ రక్షిత పేర్కొన్నారు. ఆమె గురువారం పట్టణంలోని పలు వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

చిన్నారులతో తహసీల్దార్ గోపాలకృష్ణ, సిబ్బంది

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మండలం అంగలకుదురు గ్రామంలోని ముక్తి ట్రైబల్ పాఠశాలల్లోని 115 మంది విద్యార్థులకు రూ.70 వేలు విలువ చేసే పుస్తకాలను తహసీల్దార్ గోపాలకృష్ణ అందించారు. పాఠశాల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రెవెన్యూ అధికారులు, సిబ్బంది సాయంతో పిల్లలకు పుస్తకాలను అందించామని వివరించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ తహసీల్దార్, సిబ్బందికి అభినందనలు, పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

కొల్లిపర: విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల వితరణ ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయిని మునగాల ధనలక్ష్మి పేర్కొన్నారు. మున్నంగి ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన వితరణ కార్యక్రమంలో మాట్లాడారు. స్నేహ హస్తాలు ఫౌండేషన్ నిర్వాహకులు అందచేసిన రాత పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులు విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీలక్ష్మీ వెంకాయమ్మ, నాగూర్‌బీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తి అరెస్ట్

పెదకాకాని: స్థానిక తహసీల్దార్ పి.కృష్ణకాంత్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ సర్వే ధ్రువీకరణ పత్రాన్ని తయారు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపినట్లు గురువారం స్థానిక సీఐ నారాయణస్వామి తెలిపారు. పెదకాకాని వెంగళ్రావునగర్‌కి చెందిన కూరాకుల సత్యనారాయణ తన ఇంటిని బంధువైన కూరాకుల వాసుదేవ్‌కు రూ.33 లక్షలకు విక్రయించేందుకు అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ సమయంలో ఇచ్చిన సర్వే ధ్రువీకరణ పత్రం నకిలీదని తెలిసిన వెంటనే వాసుదేవ్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదైంది.

క్రైమ్ కార్నర్

ఉరి వేసుకుని భర్త ఆత్మహత్య

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని పెదరావూరుకు చెందిన జగదీష్ (30), అతని భార్యకు నడుమ మనస్పర్థల నేపథ్యంలో భార్య తాను పుట్టింటికి వెళ్తానని చెప్పడంతో ఆమెను నిలువరించడానికి జగదీష్ ఇంట్లోనే ఉరి వేసుకున్నారు. ఘటన రెండు రోజుల కిందట జరిగింది. గమనించిన భార్య, కుటుంబ సభ్యులు అతడిని తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ జగదీష్ గురువారం మృతి చెందినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు.

వేతనాలివ్వలేదని కార్మికుడి ఆత్మహత్యాయత్నం

చీమకుర్తి: వేతనాలివ్వలేదన్న మనస్తాపంతో ఓ కార్మికుడు నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా చీమకుర్తి పరిధిలోని ఓ ప్రైవేట్ గ్రానైట్ క్వారీలో గురువారం చోటు చేసుకుంది. బాధితుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన పి.సుబ్రహ్మణ్యం చీమకుర్తి ప్రాంతంలోని ఓ గ్రానైట్ క్వారీలో గత నాలుగేళ్లుగా బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా యాజమాన్యం వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు గురువారం సంస్థ ప్రతినిధులతో క్వారీలో చర్చలు జరుపుతున్నారు. సంస్థ ఎండీని పిలిపించి తమకు హామీ ఇవ్వాలని వారు కోరుతుండగా.. వెనుక వరుసలో ఉన్న సుబ్రహ్మణ్యం పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. అప్రమత్తమైన తోటి కార్మికులు, క్వారీ ప్రతినిధులు అతన్ని ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మంత్రి లోకేశ్‌ను కలిసిన భాజపా నాయకులు

తాడేపల్లి: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో గురువారం భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు తులిమిల్లి రామకృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అమ్మ యాచౌదరి, నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

నియామకపత్రం అందుకుంటున్న పాతూరి కృష్ణారావు, సభ్యులు

లేమల్లె పాడు(వట్టి చెరుకూరు), న్యూస్‌టుడే: లేమల్లెపాడు సొసైటీ ఛైర్మన్‌గా పాతూరి కృష్ణా రావు, గంగసాని తిరుపతయ్య, కాకమాను నిర్మల గురువారం బాధ్యతలు స్వీకరించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు కోసూరి నాగరాజకుమారి, బొమ్మినేని భాస్కరరావు, బొడ్డు శివయ్య, మాజీ సర్పంచి కాకమాను మరియ రాజేలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన

దుగ్గిరాల: దుగ్గిరాల ఎస్సీ కాలనీలో మురుగు నీరు పోయే దారిలేక ప్రజలు అల్లాడుతున్న విషయాన్ని 'ఈనాడు'లోని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి వివేకానంద దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. కాల్వలో అడ్డు పడిన రాళ్లను పొక్లెయిన్‌తో తీయించారు.

డిగ్రీ కళాశాలల బంద్ 21న

మంగళగిరి, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21వ తేదీ మంగళగిరిలో డిగ్రీ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వీవీ ప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ప్రొ. వెంకయ్య కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కోరారు.

కారంచేడు మృతవీరులకు నివాళి

మంగళగిరి, న్యూస్‌టుడే: కారంచేడు మృతవీరులకు నివాళి కార్యక్రమాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆర్ట్సిస్ట్స్, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ యాక్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంతాప సభకు ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యదర్శి కొరుముంచి రామారావు అధ్యక్షత వహించారు. తొలుత కార్యాలయంలో డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కారంచేడు ఘటనకు 40 ఏళ్లు పూర్తయినందున ఈ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ కార్యదర్శి గరికిముక్కు డేవిడ్, మేకల మోహన్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వర్షం... రైతుల హర్షం

బస్టాండు వద్ద ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు

ప్రత్తిపాడులో గురువారం మధ్యాహ్నం రెండున్నర గంటల పాటు వర్షం కురిసింది. రెండు వారాల నుంచి భానుడి ప్రతాపంతో ఎండ తీవ్రతకు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఉపశమనం పొందారు. పత్తి విత్తనాలు నాటి వర్షం కోసం ఎదురు చూసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెదనందిపాడు ప్రాంతంలో గురువారం 26.8 మిమీ వర్షపాతం నమోదైంది. విత్తనాలు విత్తేందుకు వీలు కలిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. -ప్రత్తిపాడు, పెదనందిపాడు, న్యూస్‌టుడే

పీ4పై గ్రామ సభలు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు, పుల్లడిగుంట గ్రామాలలో పీ4 కార్యక్రమాలపై గురువారం గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా ఎంపీడీవో రమేష్‌బాబు మాట్లాడుతూ పీ4 లబ్ధిదారుల ఎంపిక పక్కాగా జరుగుతోందని వివరించారు. సర్పంచి సయ్యద్ పర్వీన్ సుల్తానా, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి సరిత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఫలాలు దక్కేలా.. లాభాలు పూసేలా..

మెట్ట ప్రాంతాల్లో పండ్ల, పూల తోటలు ★ ఉచితంగా మొక్కలు, ఎరువుల పంపిణీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

గొట్టిపాడు: సాగు చేసిన నిమ్మ పంటకు నీరు మళ్లిస్తున్న రైతు

మెట్ట ప్రాంతాల్లోని రైతులను పండ్ల, పూల తోటల సాగుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు, గ్రామీణ గుంటూరు మండలాల్లో పత్తి, మిరప, పొగాకు, అపరాల పంటలు సాగు చేస్తున్నారు. నాలుగేళ్ల నుంచి ఈ పంట దిగుబడులు రాక, ఒకవేళ దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో ఈ ఏడాది ఏ పంట సాగు చేయాలో.. అని రైతులు గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. తొలకరి జల్లులు కురిసి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన క్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అయిదెకరాలలోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ రైతులకు నూరుశాతం ఉచితంగా 19 రకాల పండ్ల, పూల మొక్కలు నాటించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. మూడేళ్ల పాటు మొక్కల పోషణకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వనున్నారు. రైతులు తమకు నచ్చిన మేలైన రకాల పండ్ల మొక్కలను నర్సరీల నుంచి తెచ్చుకుని నాటాలి. ఇందుకు ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేస్తారు.

ఎకరానికి ప్రభుత్వం అందించే సాయం ఇలా..

రకం	సాయం (రూ.ల్లో)
మామిడి	1,09,950
జామ	1,46,971
నిమ్మ	1,46,311
సపోట	95,584
దానిమ్మ	2,16,417
కొబ్బరి	99,183
ఆయిల్ పామ్	55,770
యాపిల్ బేర్	1,26,189
డ్రాగన్ ఫ్రూట్	2,00,714 (అర ఎకరానికి)
మునగ	27,515 (25 సెంట్లకు..)
మల్బరీలు	55,124 (")
గులాబీ	62,355 (")

ప్రతి మండలంలో కనీసం 50 ఎకరాలు...

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కనీసం 10 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటించాలని ప్రభుత్వం అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటికే దాదాపు 12 ఎకరాలలో మొక్కలు నాటించగా.. మరో 20 ఎకరాలలో మొక్కలు నాటించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి..

మెట్టప్రాంతాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సొంత భూమి, నీటి వసతి ఉన్న సన్నకారు రైతులు ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదిస్తే పూర్తి సహకారం అందిస్తారు. పూర్తి వివరాలకు 91009 72579 నంబరులో సంప్రదించవచ్చు.
- ఎస్.ఏడుకొండలు, ఏపీవో, ఉపాధి పథకం

డిగ్రీలో ప్రవేశాలకు షెడ్యూల్ ప్రకటించండి

మంగళగిరి, న్యూస్‌టుడే: డిగ్రీ అడ్మిషన్ల ప్రవేశానికి జీవో విడుదల చేసిన ప్రభుత్వం షెడ్యూల్‌ను కూడా వెంటనే ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలు కోరాయి. ఈ మేరకు మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ మధుమూర్తికి గురువారం వినతిపత్రం అందించాయి. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యి మూడు నెలలు గడుస్తున్నా డిగ్రీలో ప్రవేశాలను ప్రారంభించలేదన్నారు. ప్రవేశాలను పూర్తి గా ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ పీడీఎస్‌వో రాష్ట్ర నాయకురాలు భాను, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మేడికొండూరు, న్యూస్‌టుడే: సిరిపురానికి చెందిన నాగూర్ మీరావలి, రజియా దంపతులకు చెందిన కుమార్తె పర్వీన్ వివాహ నిమిత్తం నూర్‌బాషా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాబస్, రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహ్మద్ ఆదేశాల మేరకు రూ.48 వేలు, గిద్దలూరుకు చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ ఖాసింవలి సూచనలు మేరకు మరో రూ.52 వేలు అందించారు. ఆ సంఘం నగర అధ్యక్షుడు షేక్ ఆదంషఫీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమితోనే సాధ్యం

చినకాకానిలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, నాయకులు

దుగ్గిరాల: కంఠంరాజుకొండూరులో..

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరి మండలం చిన కాకానిలో గురువారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేశ్ దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతారని తెలిపారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు: వడ్డమాను, నెక్కల్లు గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పర్యటించి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వడ్డమానులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెదేపా కార్యకర్త ముప్వా నరసింహారావు ఇంటికి వెళ్లి పరామర్శించి.. వైద్య ఖర్చుల కోసం రూ. 10 వేలు అందించారు. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, మండల తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, నాయకులు రావెల గోపాలకృష్ణ, రామినేని చిన్నా, ఆలూరి రామారావు, పుచ్చకాయల సాంబశివరావు, గిరిబాబు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు పాలన ఆదర్శం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పరిపాలన ప్రజారంజకంగా ఎలా ఉండాలో సీఎం చంద్రబాబు ప్రతిపక్షాలకు తెలియజేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. గురువారం కంఠంరాజుకొండూరులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

సత్యాలో అత్యాధునిక 'సోనీ బ్రావియా' సౌండ్ బార్

కార్యక్రమంలో సత్యా షోరూం ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి, విజయవాడలోని సత్య ఏజెన్సీ షోరూంల్లో గురువారం సోనీ బ్రావియా ఎస్-60 న్యూమోడల్ సౌండ్ బార్‌ను లాంచ్ చేశారు. సోనీ విజయవాడ బీఎం అయ్యప్పన్, సత్య ఏజెన్సీ ఏపీ హెడ్ సెంథిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంథిల్ మాట్లాడుతూ ఈ అత్యాధునిక సౌండ్ బార్‌ను జీరో డౌన్ పేమెంట్‌తో నెలకు ఈఎంఐ కేవలం రూ.2990 చెల్లింపుతో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

పంచమ వర్ధంతి

మంచికి మారుపేరు, కపటం లేని వ్యక్తిత్వం, సహనశీలి,
పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా మీ చిరునవ్వుల
పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది,
మాకు ఆదర్శంగా నిలిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమై
5 సంవత్సరముల కాలం గడిచినను మీ మధుర స్మృతులు
మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచే ఉన్నాయి..
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ శీలం కోటిరెడ్డి గారు
ఫౌండర్: సీకో బయోటిక్స్,
కోనిస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
జననం: 01-07-1958 మరణం: 18-07-2020

భార్య: శీలం వనజాక్షమ్మ

కుమారులు - కోడళ్ళు
శీలం జయరామిరెడ్డి - కళ్యాణి
శీలం రామసంజీవరెడ్డి - ఝాన్సీ రాణి
శీలం శివకోటిరెడ్డి (లేటు) - అనిత దుర్గ

మనుమలు, మనుమరాళ్ళు: శీలం ఈశ్వరి ఇందు, శీలం కోనిరెడ్డి, శీలం కార్తీక్ రెడ్డి, శీలం మణిదీప్ రెడ్డి, శీలం ప్రజ్వల్‌రెడ్డి

పాఠశాలకు 'అదనపు' సాయం

విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్న చిత్రం

పెదనందిపాడు, న్యూస్‌టుడే

అబ్బినేనిగుంటపాలెం ఎంఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహణకు దాతలు సహకరించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు అదనపు తరగతులు (ట్యూషన్) నిర్వహించేందుకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి వారికి వేతనం ఇచ్చేందుకు దాతలు మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, పెద్ది సాంబశివరావు, ఎం మల్లికార్జునరావు, ఎం కృష్ణమోహన్, ఎం. శ్రీనివాసరావు, మరి 15 మంది రూ. లక్ష నిధిని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రామంలో దాత మాకినేని సత్యవతి తన ఇంటిని వినియోగించుకునేందుకు అంగీకరించి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మేలు

తాడికొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మేలు జరుగుతుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరులోని జేకేసీ రోడ్డులో ఉన్న తాడికొండ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో లబ్ధిదారులకు గురువారం రూ.60.32 లక్షలు విలువైన చెక్కులను అందించారు. తాడికొండ మండల పార్టీ అధ్యక్షుడు తలశిల ప్రసన్న కుమార్, నాయకులు యడ్లపల్లి సాంబశివరావు, చిగురుపాటి అనూప్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ప్రసన్న

మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి ఇస్లాంపేటకు చెందిన షేక్ నసీమకు సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో బాధితురాలు భర్తకు మంజూరైన సహాయ నగదు చెక్కును తెదేపా నాయకులు అందజేశారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కూలీ మృతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కూలీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. డోకిపర్రుకు చెందిన జె. శ్రీనివాసరావు(30) కూలీ పని చేస్తుంటాడు. మద్యానికి బానిసగా మారాడు. బుధవారం సాయంత్రం గ్రామ శివారు చెట్టుకు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. పేరేచర్లలోని ఓ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

కుర్నూతల(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: యడ్లపాడు గ్రామానికి చెందిన డి.నాగచౌదరి(42) గుంటూరులో ఉంటున్నారు. ఈ నెల 16న ద్విచక్రవాహనంపై పెదనందిపాడు వెళ్తుండగా కుర్నూతల శివారులో ఆగి ఉన్న బస్‌ను బలంగా ఢీకొన్నారు. తీవ్ర గాయాలతో గుంటూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందూతూ మృతి చెందారని, ఈ మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ రామానాయక్ తెలిపారు.

29వ వర్ధంతి



మీరు మా వెనుక
ఉన్నారు అనే
మనోధైర్యమే
మేము వేసే
ప్రతి అడుగుకి మార్గం.
29వ వర్ధంతి
సందర్భంగా
ఘన నివాళి అర్పిస్తూ...

జననం 10-4-1967 మరణం 18-7-1996
కీ॥శే॥ బత్తుల రామమోహన్‌రావు (రాము)
ఉద్దండ్రాయునిపాలెం, తుళ్ళూరు మం॥

భార్య: కోటేశ్వరి

కుమారుడు: చరణ్ వెంకట్ చౌదరి
కుమార్తె - అల్లుడు: విజయశ్రీ - కొడాలి శ్రీరామ్
తండ్రి: బత్తుల వెంకటేశ్వరరావు(లేటు) - తల్లి: ద్రాక్షాయమ్మ
మనుమరాళ్ళు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగిస్తాం

సమావేశంలో సీఎండీ పి.పుల్లారెడ్డి, విద్యుత్తు శాఖ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: లోవోల్టేజ్ సమస్యలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయటానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం రాజధాని గ్రామం రాయపూడిలోని విద్యుత్తు భవన్‌లో ఉద్యోగులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో స్మార్ట్ మీటర్లపై ఉన్న అపోహలను తొలగిస్తామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించి ప్రోత్సహించాలని సూచించారు. నిరంతరం నియంత్రికలను పర్యవేక్షిస్తూ సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ఏ.మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ మూర్తి, సీజీఎం ఫైనాన్స్ రాందాస్, సీఆర్డీపీ ఎస్.ఈ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

ధ్రువీకరణపత్రాలు అందుకున్న మహిళలతో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తే ఆ కుటుంబం పేదరికం నుంచి బయటపడుతుందని భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా గ్రూపులకు రూపకల్పన చేశారని డీఆర్‌డీఏ జిల్లా పీడీ విజయలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ పొందిన 30 మంది మహిళలకు ఆమె ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ చంద్రబాబు మానస పుత్రిక డ్వాక్రా అని, జులై 16 నాటికి గ్రూపులు ఏర్పడి పాతికేళ్లు పూర్తి అయిందన్నారు. ఇప్పటికీ నిరాటంకంగా కొనసాగుతుడడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమన్నారు. మహిళలు ఒకరిపై ఆధారపడకుండా ఎవరి కాళ్లపై వారు నిలవాలని ఎంపీపీ షేక్ జబీన్, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి, తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత అన్నారు. ఏపీఎం సురేష్‌కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు యార్లగడ్డ శ్రీలక్ష్మి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అదానీతో సోలార్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: అదానీ గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న సోలార్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ కోరారు. స్మార్ట్ విద్యుత్తు మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థలను గుజరాత్ పెట్టుబడిదారులకు ప్రధాని మోదీ కట్టబెడుతున్నారని ఆరోపించారు. తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో పార్టీ ద్వితీయ మహాసభను గురువారం నిర్వహించారు. సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఐ తాడేపల్లి ప్రాంతీయ నూతన కార్యవర్గాన్ని ఎంపికచేశారు. కార్యదర్శిగా కంచర్ల కాశయ్యను మహాసభ ఎంపిక చేసింది. సహాయ కార్యదర్శిగా తడిమెల్ల వెంకటయ్య, ముసునూరి సుహాస్ నియమితులయ్యారు.

స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మంచి నీటిని పరిశీలిస్తున్న శ్రీవ్యాల్, పాఠశాల హెచ్‌ఎమ్ లక్ష్మీదుర్గ

మేడికొండూరు, న్యూస్‌టుడే: సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని గురువారం ఆ సంస్థ ఛైర్మన్ శ్రీవ్యాల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ తరపున మొత్తం రూ.4 లక్షలతో ఉచితంగా నీటి శుద్ధి యంత్రం, గ్రంథాలయానికి కావాల్సిన బీరువాలు, ఒక కుట్టు మిషన్ అందించినట్లు తెలిపారు. అంతే కాకుండా అదనపు క్లాసులు చెప్పేందుకు ప్రత్యేకంగా నలుగురు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి.. ప్రతి నెలా రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాతను గ్రామస్థులు అభినందించారు. ఆ సంస్థ ప్రతినిధి కడియాల శివప్రసాద్, గ్రామ తెదేపా నాయకులు కడియాల గణేష్, మర్రిపూడి రాంబాబు, హనుమంతరావు, వడ్డెంపూడి భాను ప్రసాద్, హెచ్‌ఎం లక్ష్మీదుర్గ, పీఈటీ శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో హెల్పర్ దుర్మరణం


సాయికృష్ణ (పాత చిత్రం)

పేరకలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పేరకలపూడిలో ఆ గ్రామానికి చెందిన విద్యుత్తు హెల్పర్ చిమటా సాయికృష్ణ(24) గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గ్రామంలోని ఒకరి చేలో విద్యుత్తు మోటారు బాగుచేయడానికి ఉదయం 8 గంటల సమయంలో వెళ్లాడు. ఈ క్రమంలో సరఫరా లేదనుకుని స్తంభం ఎక్కాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

బాలిక అనుమానాస్పద మృతిపై కేసు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక దళితవాడకు చెందిన కొక్కిలిగడ్డ అమూల్య(14) గురువారం మృతిచెందింది. దీనిపై తల్లి స్రవంతి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. రెండు రోజుల క్రితం బాలిక తీవ్ర వాంతులతో అనారోగ్యానికి గురికావడంతో స్థానికంగా ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. గురువారం బాలికకు మళ్లీ వాంతులు కావడంతో తెనాలిలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి బాగాలేదని చెప్పడంతో మరో ఆస్పత్రికి తీసుకెళ్లారు. కొద్దిసేపటికి బాలిక మృతి చెందింది. బాలిక తండ్రి, తాతయ్య, నాయనమ్మల వద్ద దుగ్గిరాలలో ఉంటోంది. బాలిక తల్లి కొంత కాలంగా స్వగ్రామం కొలకలూరులో ఉంటోంది. విషయం తెలుసుకుని వచ్చిన తల్లి పోలీసుల వద్ద కుమార్తె మృతిపై అనుమానం వ్యక్తం చేయడంతో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు.

గేదెను ఢీకొని..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడుకు చెందిన షేక్.అన్సార్(45) గుంటూరులోని బీరువాలు తయారు చేసే కంపెనీలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. బుధవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. కోయవారిపాలెం సమీపంలో వేబ్రిడ్జి వద్దకు వచ్చేసరికి ఆకస్మికంగా గేదె రోడ్డుపైకి రావడంతో వాహనాన్ని అదుపు చేయలేక ఢీకొట్టారు. తలకు బలమైన గాయాలతో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్.రాజేశ్ తెలిపారు.

అనధికారికంగా ఇసుక తరలింపు

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పెదకొండూరు ఇసుక రీచ్ నుంచి అనధికారికంగా ఇసుక తోడేస్తున్నారు. గురువారం పొక్లెయిన్‌తో ఇసుక తీస్తున్న వైనాన్ని కొందరు గ్రామస్థులు గమనించారు. ఉదయం 9 గంటల నుంచి ఇసుక తీస్తూనే ఉన్నారని అన్నారు. ఇసుక తీసి అక్కడ గుంతలు పెడితే తమకు ఉన్న పట్టా భూములు మునిగిపోతాయని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొందరు గురువారం సాయంత్రం తరలింపును అడ్డుకున్నట్లు సమాచారం.

మహిళ కనిపించడం లేదని ఫిర్యాదు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన తన సోదరి ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం నుంచి కనిపించటం లేదని ఆమె సోదరుడు హేమంత్ గురువారం తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన పత్తిపాటి శివాజీ అనే వ్యక్తి మీద అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుళ్లూరు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4,
ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

1) శ్రీ కొణతం వినోద్ కుమార్, తండ్రి: అసుదాస్
2) శ్రీమతి కొణతం దీప్తి, భర్త: వినోద్ కుమార్
జి-4, చైతన్య హోమ్స్, తాడేపల్లి దగ్గర, గుంటూరు జిల్లా మరియు బ్లాక్-సి, ఫ్లాట్ నెం.432, 4వ అంతస్తు, పూజితాస్ "వాటర్ ఫ్రంట్", తాడేపల్లి మునిసిపాలిటి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.
అకౌంట్ నెంబర్లు. హెచ్‌యల్: 38637515121 & సురక్ష: 38637467834
సార్ / మేడమ్,
మీరు స్వాతి జంక్షన్ బ్రాంచి, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి లోన్ ఫెసిలిటీస్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు లోన్ ఋణము ది.05-07-2025వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.62,98,026/- (రూ.62,30,334/- + రూ.67,692/-) (అక్షరాల అరవైరెండులక్షల తొంబైఎనిమిదివేల ఇరవైఆరు రూపాయిలు మాత్రమే) మరియు ఒప్పందపరమైన వడ్డీ తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము
గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మునిసిపాలిటి, ఆర్‌యస్ నెంబర్లు: 76/ఎ, 76/బి మరియు 76/సి, సమీప డోర్ నెం.12-472, పూజితాస్ "వాటర్ ఫ్రంట్", 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.432, బ్లాక్-సి, ప్లింత్ మరియు కామన్ ఏరియా 1450 చ॥అడుగులు, కారు పార్కింగ్ 100 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 13261 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 60.0 చ॥గ॥లు కలిగిన భవనము శ్రీమతి కొణతం దీప్తి, భర్త: వినోద్ కుమార్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.12025/2019, తేది: 30-07-2019, మంగళగిరి జెయస్‌ఆర్ఒ, గుంటూరు జిల్లా. అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: జిల్లా పరిషత్‌కు చెందిన భూమి, దక్షిణం: కొల్లూరి శివయ్య మరియు ఇతరుల భూమి, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు, ఉత్తరం: నందిపాటి రామ్‌దేవ్ మరియు పులగం సీతారావమ్మ మరియు ఇతరుల భూమి. ఫ్లాట్ నెం.432కు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
శ్రీమతి కొణతం దీప్తి, భర్త: వినోద్ కుమార్ మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తులను తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ది.05-07-2025వ తేదీన డిమాండ్ నోటీసును బ్యాంకుచే మీకు జారీచేయడమైనది. కానీ జారీ చేసిన నోటీసును ఋణగ్రహీత స్వీకరించనందున ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది. బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్.పి.ఎగా (మొండిబకాయి) వర్గీకరించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 17-07-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుంటూరు తూర్పు

అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని మహిళా జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ మహిళా ప్రజా ప్రతినిధులు వారి పరిధిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం క్రిస్టినా, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసులతో సభ్యులు బృంద చిత్రం దిగారు.



ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్న,టివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 31, వంగ 22, బెండ 16, పచ్చిమిర్చి 72, కాకర 22, క్యారెట్ 40, క్యాబేజీ 23, బీర 24, దొండ 24, బంగాళాదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 30, దోస 14, పొట్ల 23, చామదుంప 28, మునగ 6, గోంగూర 7, తోటకూర 8, చుక్కకూర 10, కొత్తిమీర 12, బీట్‌రూట్ 30, కీర 48, క్యాప్సికం 84, అల్లం 55, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097
స్పందన

★ తారకరామనగర్ నాలుగో లైన్‌లో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు శ్రీను 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. ★ ఆర్టీసీ కాలనీ ప్రధానరోడ్డులో ప్రైడాకులు పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకం ఉందని స్థానికుడు ప్రసాద్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

బిజినెస్ అసోసియేట్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సిమ్ కార్డులు రీఛార్జ్, మొబైల్, ఎఫ్‌టీటీహెచ్ సేవల విస్తరణకు బీఎస్ఎన్ఎల్ బిజినెస్ అసోసియేట్స్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీఎస్ఎన్ఎల్ జీఎం ఎస్.శ్రీధర్ గురువారం తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైనవారు. ఆధార్, పాన్ కార్డులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు, రూ.100 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపరు తీసుకురావాలని కోరారు. వివరాలకు 0863-2248500, 2248532, agmsmgtr@gmail.com, https://dsaonboard.bsnl.co.in చూడాలని.

ఈ నరకం ఇంకెన్నాళ్లు?

★ నాడు రోడ్లను గాలికొదిలేసిన వైకాపా ప్రభుత్వం
★ కొత్తగా నిర్మించేందుకు ముందుకు రాని యంత్రాంగం

న్యూస్‌టుడే - నెహ్రూనగర్

న్యూగుంటూరుకు వెళ్లే రహదారి..

రహదారిపై ఒక్కటైంది గుంతలు ఉంటేనే అటువైపు వెళ్లడానికి ఇబ్బందులు పడుతుంటాం. అలాంటిది ఆ మార్గం పొడవునా గోతులమయమైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సంజీవనగర్ రైల్వేగేటు నుంచి న్యూగుంటూరు, నెహ్రూనగర్‌లకు వెళ్లే రహదారులు దారుణంగా ఉన్నాయి. వీటిని గత వైకాపా ప్రభుత్వ హయాంలో గాలికి వదిలేశారు. స్థానికులు అప్పటి ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కలిసి మొరపెట్టుకున్నా పట్టించుకున్నవారు లేరు. కాస్త వర్షం కురిస్తే చాలు.. రోడ్లు చెరువుల్లా మారిపోతున్నాయి. ఇన్నర్‌రింగ్‌రోడ్డు, రెడ్డిపాలెం, శారదాకాలనీ, సంజీవనగర్, రాజీవ్‌గాంధీనగర్, వసంతరాయపురం, వెంగళరావునగర్, వెంకటాద్రిపేట, చేనేతకాలనీ, నెహ్రూనగర్, కొత్తపేట, సీతానగరం తదితర ప్రాంతాలవాసులు నిత్యం వేలాదిగా ఈ మార్గాల్లో ప్రయాణిస్తుంటారు. తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు తప్ప.. శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. రోడ్లు నిర్మించాలని స్థానికులు ఎన్నోసార్లు ఆందోళనలు చేశారు. చేసేది లేక స్పందిస్తున్న అధికారులు అప్పటికప్పుడు చిప్స్ డస్ట్ పోయించి ఊరుకుంటున్నారు. అదేమని ఎవరైనా అడిగితే.. పనులు పెండింగ్‌లో ఉన్నాయని అవి ముగిశాక రోడ్లు వేస్తామని చెబుతున్నారు. ఎండ, గాలి, వాహనాల వేగానికి దుమ్ము రేగి చుట్టుపక్కల ఇళ్లను ముంచెత్తుతోంది. దుకాణాలు రాబడి కోల్పోతున్నాయి. ఆ గుంతల్లో నీరు నిలిచి వాహనాలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు వేదన చెందుతున్నారు. సంజీవనగర్ రైల్వేగేటు మీదుగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువ. దీని కితోడు శంకర్‌విలాస్ పైవంతెన పనుల కారణంగా వాహనాలను ఈ మార్గంలో మళ్లిస్తున్నారు. ఈ నెల 20 నుంచి గుంటూరు పశ్చిమ వైపు వాహనాలతోపాటు ఇన్నర్‌రింగ్‌రోడ్డు వాహనాలు ఇటుగా ప్రయాణిస్తే రద్దీ మరింత పెరుగుతుంది. అప్పటికి రహదారి నిర్మాణం పూర్తి చేయకపోతే నరకయాతన తప్పదని జనం ఆందోళన చెందుతున్నారు. నీటి పైపు ఏర్పాటు చేసినప్పుడు రోడ్లను తవ్వేశారు.

సంజీవనగర్ నుంచి నెహ్రూనగర్‌కు వెళ్లే రోడ్డు

నీళ్లు రావడం లేదన్న ప్రగతినగర్‌వాసులు

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మంచినీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రగతినగర్‌వాసులు ఫిర్యాదు చేయగానే తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అక్కడకు చేరుకుని స్థానికుల ఇబ్బందులపై ఆరా తీశారు. మంచినీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. ఆయన వెంటనే స్పందించి సమస్యకు కారణాలపై ఆరా తీశారు. వెంటనే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు వెంటనే ప్రగతినగర్‌కు ట్యాంకర్లను పంపి మంచినీరందించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. పరిష్కారం చేయడం వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, మీరావలి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లోనూ ప్రతిభ కనబర్చాలని మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత సెబాస్టియన్ ఆకాంక్షించారు. ఆదివారం నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు. వివిధ కేటగిరీల్లో పలు క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను విద్యార్థులు సాధించారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మంజు సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

శివారును వీడని తాగునీటి సమస్య

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమైనా.. శివారు ప్రాంతాల్లో ఇంకా ఇబ్బందులు తప్పడం లేదు. ఇంజినీరింగ్ విభాగ కార్మికుల గత ఆదివారం నుంచి సమ్మెలోకి వెళ్లడంతో తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగిన విషయం విదితమే. ప్రధాన వాటర్ వర్క్స్ వద్ద, నగరంలోని రిజర్వాయర్ల వద్ద శాశ్వత కార్మికులతోపాటు, అందుబాటులో ఉన్న సిబ్బందిని వినియోగించిన అధికారులు సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గురువారం చాలా ప్రాంతాలకు మంచినీరందింది. శివారు ప్రాంతాలు, రిజర్వాయర్లకు దూరంగా ఉన్న కాలనీల్లో సమస్య తీరలేదు. పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, రైలుకట్ట ప్రాంతం, సీతమ్మకాలనీ, మిర్చియార్డు పక్క కాలనీలు, శివనాగరాజుకాలనీ, రాజీవ్‌గాంధీనగర్, తారకరామనగర్, పొన్నూరురోడ్డు ఏటీ అగ్రహారం, ఇతర రోడ్డు ఆమినగర్ ప్రాంతాల్లో జనం ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం వరకు అధికారులు చెబుతున్నారు.

మహిళా ఒప్పంద ఉద్యోగుల కొట్లాట

నల్లచెరువు రిజర్వాయర్ వద్ద మహిళా ఒప్పంద ఉద్యోగులు బుధవారం సాయంత్రం గొడవ పడి దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఒకరికి స్వల్ప గాయాలు కాగా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తాగునీరు రావడం లేదని రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతవాసులు అక్కడికి రాగా ట్యాంకర్లను పంపామని, ఇంకా అవసరమైతే అధికారులకు తెలియజేయాలని సిబ్బంది సూచించారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ట్యాంకర్ పంపాలని సిబ్బందిని ఆదేశించారు. కానీ ఆ ట్యాంకర్‌ను ప్రజల వద్దకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు పంపారని కొందరు స్థానికులు రిజర్వాయర్ వద్దకు వచ్చి సిబ్బందిని నిలదీశారు. ఈ విషయమై ఇద్దరు మహిళా ఒప్పంద ఉద్యోగులు గొడవపడి కొట్టుకున్నారు.

స్వయం ఉపాధి రుణాలు సద్వినియోగం చేసుకోండి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ప్రభుత్వం, బ్యాంకర్లు పంపిణీ చేసే రుణాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని డీఆర్‌డీఏ ఏపీడీ కిరణ్‌కుమార్ అన్నారు. నగరంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో విభాగాల మేనేజర్లతో కన్వర్జన్సీ సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం పున్నారావు, డీపీఎం అశోక్, బ్యాంకు లింకేజ్ మేనేజర్ కేశవ, రిసోర్స్‌పర్సన్ చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో నందివెలుగు పైవంతెన నిర్మాణం పూర్తి

✤ ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: నందివెలుగు పైవంతెన పనులు ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. గురువారం నందివెలుగు వంతెనను ఆయన తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. నసీర్ మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 27 కోట్లతో నందివెలుగు పైవంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పనులు కొనసాగించకుండా అటకెక్కించిందని ఆరోపించారు. పలితంగా వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నందివెలుగు పైవంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన నందివెలుగు వంతెన పనుల్ని చూపుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఉక్కపోత నుంచి ఉపశమనం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. గురువారం ఉదయం కూడా తీవ్రమైన ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం ఆకాశమంతా మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. చల్లని గాలులు వీయడంతో ప్రజలు ఉక్కపోత నుంచి ఊపిరి పీల్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా మోస్తరుగా వర్షాలు కురిశాయి. ఈ వర్షం విత్తనాలు నాటేందుకు సరిపోదని రైతులు అంటున్నారు.

నగరవాసులకు తంటాలు.. గుంటూరు నగరంలో గురువారం మధ్యాహ్నం కొన్నిచోట్ల కురిసిన వర్షానికి ప్రధాన వీధుల్లో నీరు నిలిచింది. వర్షం నీటితో మురుగునీరు కలిసి రోడ్లపైకి ప్రవహించింది. రోడ్లపై వెళ్తుంటే దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. దీనికితోడు రహదారులపై గుంతల్లో నీరు నిలవడంతో వాహనచోదకులు వాహనాలు అదుపు తప్పి పడ్డారు. బ్రాడీపేట నాలుగో లైను, 18వ అడ్డరోడ్డు వద్ద మురుగునీరంతా రోడ్డుపైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కలెక్టరేట్ రోడ్డు, కంకరగుంట ఆర్‌యూబీ, పరిసర ప్రాంతాల్లోని రోడ్లపై వర్షపునీరు నిలిచింది.

మంగళగిరిలో 37.4 మి.మీ వర్షపాతం.. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు సగటున 3.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మంగళగిరి 37.4, తాడేపల్లి 11.4, తుళ్లూరు 6.8, కొల్లిపర 4.4, తాడికొండ 4.2, పెదకాకాని 4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

రహదారులు చెరువులాయె

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో గురువారం కురిసిన వర్షానికి లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. రైలుపేట, సాంబశివపేట, గుంటూరువారితోట, మూడు వంతెనలు, నెహ్రూనగర్, కొత్తపేట, శారదా కాలనీ, ఆర్టీసీ కాలనీ, సీతానగర్ పరిసర ప్రాంతాల్లో రహదారులపై మురుగునీరు నిలవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలు, కళాశాలలు వదిలిన సమయంలో వాన కురవడంతో ఇళ్లకు వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడ్డారు. రహదారులు చెరువులను తలపించాయి. చాలాచోట్ల ట్రాఫిక్ స్తంభించింది.

మూడు వంతెనల కింద మురుగునీరు

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

శ్రీనగర్ నుంచి అమరావతిరోడ్డుకు వెళ్లే రహదారిలో పొట్టి శ్రీరాములునగర్ వద్ద మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతుకు గురవ్వడంతో కొద్ది రోజుల కిందట బాగు చేయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ మూత రోడ్డుకంటే ఎత్తుగా ఉండటం సమస్యగా మారింది. ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అవి అదుపు తప్పి ప్రమాదాలబారిన పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో అది కనబడక మరీ ఇబ్బందికరంగా మారింది. ప్రమాదాలు జరగకుండా సమీపంలో ఉన్న బారికేడ్‌ను అడ్డుగా పెట్టారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులొస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

బస్టాండులో పగుళ్లిచ్చిన రోడ్లు

ఆర్టీసీ బస్టాండులో రోడ్లు అధ్వానస్థితికి చేరాయి. దాదాపు ఆరేళ్ల నుంచి రోడ్లు పగుళ్లిచ్చి కంకరరాళ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి. తెనాలి, పొన్నూరు, రేపల్లె, విజయవాడ ప్లాట్‌ఫారంల వద్ద ఈ పరిస్థితి కనిపిస్తోంది. ప్రయాణికులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. కొద్ది నెలల కిందట బస్టాండులో రోడ్డు దాటుతున్న యువకుడిని బస్సు ఢీకొట్టింది. కుడికాలుపైకి బస్సు టైర్లు ఎక్కాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

అడ్డంగా పడేస్తే రాకపోకలు ఎలా!

చేనేతకాలనీ నుంచి నెహ్రూనగర్ రామమందిరానికి వెళ్లే రహదారిలో రోడ్డుపై అడ్డంగా చెట్ల కొమ్మలను కుప్పలుగా వేశారు. ఓ పక్క ఇరుకైన రోడ్లతో ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు అడ్డంగా ఆ వ్యర్థాలు వేసి తీయడం లేదని వాహనచోదకులు, పాదచారులు వాపోతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఆ కొమ్మలు తగిలి పడిపోతున్నారని ఆందోళన చెందుతున్నారు. రాత్రిపూట చీకట్లో అవి కనబడక మరింత ప్రమాదకరంగా ఉన్నాయని చెబుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

మురుగుతో బేజారు

ఇంటి ముందు కొద్దిపాటి మురుగునీరు ఉంటేనే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటిది వీధి మొత్తం మురుగునీరు ప్రవహించడంతో ఆ ప్రాంతవాసులు అల్లాడిపోతున్నారు. నెహ్రూనగర్‌లో సైడు కాలువలు, రహదారుల నిర్మాణాల కోసం పాత కాలువలను తొలగించారు. మురుగునీరు ప్రవహించటానికి ప్రత్యామ్నాయ చర్యలు సరిగా చేపట్టకపోవడంతో సమస్యగా మారింది. ఆయా వీధుల్లోని మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో అటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ల ముందు మురుగునీరు, మలినాలు ప్రవహించడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఇళ్ల ముందు కనీసం ముగ్గులు వేసుకునే పరిస్థితి లేకుండాపోయిందని చెబుతున్నారు. ఇళ్లల్లోకి మురుగునీటిలోంచి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, నెహ్రూనగర్

అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఓబులేసు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల అమలుకు చర్యలు తీసుకుంటామని పశ్చిమ ఈఆర్‌వో, జీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం జీఎంసీ అదనపు కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో 12 వందల మందికి మించిన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు అదనంగా అదే ప్రాంతంలో మరో కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల సూచనలు తీసుకున్నామని, నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలు మార్పు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. సమావేశంలో ఏఈఆర్‌వోలు డి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, సూరజ్‌కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మనాభరావు, రాజకీయపార్టీ ప్రతినిధులు రామకృష్ణ (భాజపా), సీహెచ్.వాసు (బీఎస్పీ), బి.సునీల్‌కమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), టి.సేవాకుమార్ (ఆమ్ ఆద్మీపార్టీ), సీహెచ్.రామ వెంకట త్రినాథ్ (జనసేన) పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు సోషల్ మీడియాపై పట్టు అవసరం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: డిగ్రీ స్థాయిలో విద్యార్థులు. . సామాజిక మాధ్యమాలపై అవగాహన, పట్టు సాధించాలని డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా చెప్పారు. గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫిజికల్ సైన్స్, స్టూడెంట్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో 'కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ ఆన్ సోషల్ మీడియా టు ఎన్‌హాన్స్ పబ్లిక్ పర్సెప్షన్ ఆఫ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్' అంశంపై జోన్ 3 పరిధిలోని 26 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమాజ్యోత్స్నకుమారి అధ్యక్షత వహించారు. డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను అనుసరించడం ద్వారా విశ్వజనీన విజ్ఞానం తెలుసుకోవడంతోపాటు తమ ఆలోచనలు, జ్ఞానాన్ని స్నేహితులతో పంచుకోవచ్చని చెప్పారు. అనంతరం అనంతపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు (రిసోర్సుపర్సన్‌లు) సోషల్ మీడియాపై కెపాసిటీ బిల్డింగ్‌కు సంబంధించిన అంశాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ డాక్టర్ పి.కళావతి, కాలేజీ ఎడ్యుకేషన్ అకడమిక్ గైడెన్స్ అధికారి డాక్టర్ తులసి మస్తానమ్మ, ఓఎస్‌డీ డాక్టర్ ఏవీ కవిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా

తాడేపల్లి ట్రాఫిక్ సీఐగా నరేష్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తాడేపల్లి ట్రాఫిక్ సీఐగా నరేష్‌కుమార్‌ను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు ఆయన ఎస్సీ, ఎస్టీ సెల్‌లో ఉన్నారు. రాజధాని ప్రాంతంలో వరుసగా వీవీఐపీల పర్యటన దృష్ట్యా తాడేపల్లి ట్రాఫిక్ సీఐగా (అటాచ్‌మెంట్) అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

వైభవంగా తిరుప్పావడ సేవ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం తిరుప్పావడ సేవ భక్తి ప్రపత్తులతో జరిగింది. తొలుత అర్చకుడు మాధవస్వామి బృందం ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకరణ, అర్చనలు జరిగాయి.

పాత పింఛను విధానం కొనసాగించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మున్సిపల్ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం కొనసాగించాలని నగర కార్యదర్శి మాల్యాద్రి డిమాండ్ చేశారు. గురువారం కొత్తపేటలోని కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. నగర సభ్యులు అంజిబాబు మాట్లాడుతూ 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, కోటేశ్వరరావు, పవన్‌కుమార్, బసవమ్మ, వెంకట్రావు, సద్గుణరావు, రమణమ్మ, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

నాణ్యతలేని ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులకు నాణ్యత లేని ఎరువులు, పురుగుమందులు అమ్మాలని చూస్తే.. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో ఎరువులు, పురుగుమందుల తయారీదారులు, టోకు వర్తకులతో గురువారం సమావేశం నిర్వహించారు. డీఏఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ నెలాఖరుకు పత్తి సాగుపై స్పష్టత వస్తుందని, రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

శ్రీ సాయి పీతాంబరి శారీస్
ప్రదర్శన మరియు అమ్మకం
బెనారస్, కంచి, పట్టు, పాటన్, పెట్టిపాయిట్, గారాపార్శి, బాల్‌చెరి మరియు జార్జెట్స్, టస్సర్స్, హ్యాడ్‌లూమ్స్ ఫ్యాన్సీ వెరైటీస్.
స్థలం: క్యారట్ లేన్ జ్యువలరీ షోరూమ్, 4వ ఫ్లోర్ Opp: స్వాతి షాపింగ్ మాల్, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు
తేదిలు: జులై : 19, 20 & 21 వరకు మాత్రమే
సేల్
రాజా అక్కినేని
ఫోన్: 9100599599

అధికారులు కదలరు.. సమస్యలు తీరవు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పొన్నూరురోడ్డులోని సాయిబాబా కాలనీలో ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కంకరరాళ్లతో దర్శనమిస్తున్న రోడ్లు.. అధ్వానంగా మారిన సైడు కాలువలు.. వెలుగులేని వీధి దీపాలు.. తాగునీటి సమస్యలతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల కాలంలో ఈ ప్రాంతంలో నివాస గృహాలు పెద్దసంఖ్యలో వెలిశాయి. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేదు. సరైన రోడ్లు లేని కారణంగా ఆ ప్రాంతవాసులు నిత్యం ఇటుగా రాకపోకలు చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నా ఇక్కడి సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. రోడ్లు.. సైడు కాలువలు నిర్మించాలని స్థానికులు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం లేకుండాపోతోంది. సాయిబాబాకాలనీలో దాదాపు మూడు వందలకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కొందరు స్థానికులు సొంత ఖర్చులతో చిన్నపాటి సైడు కాలువల్ని ఏర్పాటు చేసుకొని ఇళ్లల్లోంచి వ్యర్థపు నీటిని బయటకు పంపుతున్నారు. వీటిని శుభ్రం చేయించని కారణంగా దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆ ప్రాంతవాసులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సాయిబాబాకాలనీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాయిబాబాకాలనీలో నిలిచిన మురుగు నీరు

వంతెన పైనుంచి రైల్వే ట్రాక్ పైకి దూకి..

గుంటూరు రైల్వే: కంకరగుంట వంతెన పైనుంచి రైల్వే ట్రాక్ పైకి దూకి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో రైళ్లు ఏమీ రాకపోవడంతో తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. రైల్వే రక్షక దళం సభ్యులు క్షతగాత్రుడిని సర్వజనాసుపత్రికి తరలించారు. ఆ యువకుడు ఏమీ మాట్లాడలేకపోతున్నాడు.


తృతీయ వర్ధంతి
మీరు కుటుంబ ఉన్నతికై అహర్నిశలు చేసిన కృషి, మీ సేవానిరతి, కార్యదక్షత, ప్రేమాభిమానాలు, ఆప్యాయత, ఆదరణలు మాకు సదా చిరస్మరణీయం. భగవంతుని సన్నిధికి చేరిన మీ ఆత్మ శాంతికై ప్రార్థిస్తూ...
శ్రీమతి సూరినీడి సావిత్రి గారు
(కీ.శే. సూరినీడి సత్యనారాయణ గారి భార్య)
జననం: 12-06-1934 - మరణం: 21-07-2022
కుమారులు: S.జగదీష్, S.వెంకటరమణ, S.రమేష్, S.రఘునాథ్
కుమార్తెలు: S.సూర్యకుమారి, S.నాగలక్ష్మి

గుంటూరు నగర పాలక సంస్థ
సేవలో ప్రథమం - స్వచ్ఛంధ్రలో ప్రప్రథమం

గుంటూరు నగర పాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'స్వచ్ఛ సర్వేక్షన్-2025' అవార్డును స్వీకరిస్తున్న రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ పి.నారాయణ గారు రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కె.పట్టాభి రామ్ గారు గుంటూరు నగర మేయర్ శ్రీ కోవెలమూడి రవీంద్ర గారు

రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ పి. నారాయణ గారితో గుంటూరు నగర పాలక సంస్థ కమీషనర్ శ్రీ పులి శ్రీనివాసులు IAS గారు
ది. 17-07-2025 ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థకు వచ్చిన "స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీ అవార్డు"ను గౌరవ రాష్ట్రపతి వర్యులు నుండి స్వీకరించిన శుభసందర్భంగా మా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తూ...
గుంటూరు నగర కార్పొరేటర్లు | గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు & సిబ్బంది

(c) eenadu

గుంటూరు పశ్చిమ

రాజకీయాలకతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న మాధవి, మోహనకృష్ణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. 28వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో 'సుపరిపాలన-తొలిఅడుగు' కార్యక్రమం గురువారం నిర్వహిచారు. నల్లకుంట, హెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆమెతో పాటు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాదిలో సాధించిన ప్రగతి, అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రణాళికాబద్ధంగా అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో సమస్యలు తిష్ఠ వేశాయని, అధికారులతో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించామన్నారు. హెచ్‌బీ కాలనీ పార్కులో ఇంతకు ముందు పిచ్చి మొక్కలు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. ప్రహరీ నిర్మించడంతో పాటు పార్కు లోపల శుభ్రం చేయించి పిల్లల కోసం ప్లే ఏరియాను ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దామన్నారు. మోహనకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ లెక్క చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అధిక శాతం నెరవేర్చారన్నారు. చంద్రబాబు చేసే మంచి పనుల వల్ల వచ్చే ఎన్నికల్లో.. వైకాపాకు ఓటమి తప్పదని గ్రహించి వైకాపా అధ్యక్షుడు జగన్ నోటికొచ్చినట్లు అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వర్, తెదేపా నాయకులు సింహాద్రి కనకాచారి, మదమంచి శ్రీనివాసరావు, ఏపీ యాదవ్, నల్లూరి శ్రీను, చల్లా నాంచారయ్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
97042 53525, 80085 74897

? ఏటీ అగ్రహారం 14/2 లైన్లో వీధి దీపం (42క్యు/5) కొన్ని రోజుల నుంచి వెలగడం లేదు. రాత్రి వేళ ఈ మార్గంలో వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. **- స్థానికులు, ఏటీ అగ్రహారం**

✔ వెలగని వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. **- దీప్య, ఏఈ, జీఎంసీ**

? అంకమ్మనగర్ మసీదు రోడ్డులోని కాలువల్లో మురుగు ముందుకు కదలడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు సైతం పెరిగిపోతున్నాయి. **- స్థానికులు, అంకమ్మ నగర్**

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

సోషల్ మీడియాపై పట్టు అవసరం

గుంటూరు విద్య: డిగ్రీ స్థాయిలో విద్యార్థులు.. సామాజిక మాధ్యమాలపై అవగాహన, పట్టు సాధించాలని డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా చెప్పారు. గురువారం ప్రభుత్వ మహిళా కళాశాలలో సోషల్ మీడియా అంశంపై డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు.

త్వరలో అత్యున్నత డిజిటల్ సేవలు

ఏటీ అగ్రహారం న్యూస్‌టుడే: అత్యున్నత డిజిటల్ సేవల కోసం నూతన ఏటీపీ అప్లికేషన్‌ను తీసుకొస్తున్నట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ యలమందయ్య తెలిపారు. అధునాతన డిజిటల్ ప్లాట్‌ఫామ్ సజావుగా, సురక్షితంగా మారడానికి ఈనెల 21న డౌన్ టైం షెడ్యూల్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21న పోస్టాఫీసులో ఎటువంటి పబ్లిక్ లావాదేవీలు నిర్వహించబోమన్నారు. డేటా మైగ్రేషన్, సిస్టం ధ్రువీకరణ, కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త వ్యవస్థ సమర్థంగా పని చేయడానికి ఈ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఇలాగైతే రోగాలు రావా..?

స్థానిక శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులో మూడో లైన్ మలుపు వద్ద తాగునీరు వదిలే వాల్వ్ సంపులో వర్షపు నీరు చేరింది. రోజులుగా నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇలాగే ఉంచి వాల్వ్ తిప్పడంతో రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 31, వంగ 22, బెండ 16, పచ్చిమిర్చి 72, కాకర 30, బీర 24, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండ 24, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 30, దోస 14, సొర 10, పొట్లకాయ 23, అరటి కాయ 7, చామదుంప 28, మునగ 6, బీట్‌రూట్ 30, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికమ్ 84, కొత్తిమీర 12, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 55, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

మన్నికగా.. ఆధునికంగా..

కొనసాగుతున్న ఎన్టీఆర్ స్టేడియం వాకింగ్, రన్నింగ్ ట్రాక్స్ పనులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన క్రీడా ప్రాంగణాలు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి బాట పడుతున్నాయి. గతంలో ఎన్టీఆర్ స్టేడియంలో అధ్వానంగా తయారైన వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌ల అభివృద్ధికి కార్యాచరణ చేపడుతున్నామని ఊదరగొట్టారే తప్ప.. ఆ దిశగా అడుగులు ముందుకు పడలేదు. వ్యాయామశాలల ఏర్పాటు నిమిత్తం భవనాలు నిర్మించాల్సిన అవసరం లేదని, ఉన్న భవనానికి మరమ్మతులు నిర్వహించి వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వాకర్లు, సభ్యులు ఎంత మొత్తుకున్నా ఫలితం లేకుండాపోయింది. పార్కింగ్ ప్రాంతంలో భవనం నిర్మించేందుకే గత ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు పాలకవర్గం కూడా తెదేపా కైవసం చేసుకోవడంతో ఎన్టీఆర్ స్టేడియంలో రన్నింగ్, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి పనులు చేపట్టారు. రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.9 లక్షలు, వాకింగ్ ట్రాక్‌కు రూ.9 లక్షలు, ప్రహరీకి రూ.6 లక్షలు కేటాయించారు. ప్రహరీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం రన్నింగ్, వాకింగ్ ట్రాక్‌ల పనులు కొనసాగుతున్నాయి.

రన్నింగ్ ట్రాక్‌లో కెర్బ్ వాల్ ఏర్పాటు పనులు

వర్షపునీరు నిల్చిపోకుండా...

ఎన్టీఆర్ స్టేడియంలో రన్నింగ్, వాకింగ్‌ట్రాక్‌ల నిర్మాణానికి మొత్తం రూ.18 లక్షలు వెచ్చిస్తున్నారు. 'ఈనాడు'లో గత నెల 26న 'ఇలాగైతే మన్నిక ఎలా..?' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. ఎన్టీఆర్ స్టేడియంలో ట్రాక్‌ల నిర్మాణ పనులు హడావుడిగా చేయడం వల్ల భవిష్యత్తులో మన్నిక అంతంతమాత్రంగానే ఉంటుందని వచ్చిన కథనంతో అధికారుల్లో కదలిక వచ్చింది. ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నారు. కెర్బ్ వాల్ ఏర్పాటు చేయడంతో పాటు వర్షపు నీరు ట్రాక్స్‌లో నిల్చిపోకుండా డ్రెయిన్లలోకి వెళ్లేలా రెయిన్‌బో ఛానల్స్ ఏర్పాటు చేయిస్తున్నారు. గుత్తేదారు నాణ్యత, ప్రమాణాల మేరకు పనులు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గుత్తేదారు క్రమపద్ధతిలో పనులు చేసేలా ఇంజినీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రన్నింగ్ ట్రాక్‌లో కెర్బ్ వాల్ నిర్మాణం పూర్తయ్యాక రెయిన్ బో ఛానల్స్, డ్రెయిన్ నిర్మిస్తారు. వర్షపునీరు చుక్క కూడా ట్రాక్స్‌లో నిల్చిపోకుండా స్టేడియంలో ఏర్పాటు చేసే డ్రెయిన్ల ద్వారా వెలుపలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు.

వర్షపు నీరు పోయేందుకు ఏర్పాటు చేయాల్సిన రెయిన్ బో ఛానల్స్

త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం

స్కేటింగ్ రింక్ వద్ద రెయిన్ బో ఛానల్స్‌తో డ్రెయిన్ నిర్మించి వర్షపునీరు కృష్ణనగర్ గేటు వైపు నుంచి వెలుపలకు వెళ్లేందుకు ప్రత్యేక బ్లాక్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వర్షం పడినా ట్రాక్‌లో నీళ్లు నిల్చిపోకుండా, నాణ్యత, ప్రమాణాల మేరకు రన్నింగ్, వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తున్నాం. పనులు త్వరితగతిన పూర్తి చేసి వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. **- డీఈ రమేష్**

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: టౌన్-2 సబ్ డివిజన్ పరిధిలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ గురవయ్య తెలిపారు. దీనివల్ల శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎస్వీఎన్‌కాలనీ, జేకేసీ కళాశాల రహదారి, తారకరామనగర్, ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు కొబాల్టుపేట, పట్టాభిపురం పోలీసు స్టేషన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నాణ్యతలేని ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులే

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యత లేని ఎరువులు, పురుగుమందులు అమ్మాలని చూస్తే.. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో ఎరువులు, పురుగుమందుల తయారీదారులు, టోకు వర్తకులతో గురువారం సమావేశం నిర్వహించారు. డీఏఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ నెలాఖరుకు పత్తి సాగుపై స్పష్టత వస్తుందని, రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎరువులు, పురుగుమందుల నాణ్యత నిర్ధారణ నమూనాల సేకరణ జరుగుతుందని, కల్తీలను నివారించడమే లక్ష్యమన్నారు. అవసరం లేని వాటిని రైతులకు అమ్మాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఏడీఏ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుప్పావడ సేవ


పూజలలో భక్తులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం తిరుప్పావడసేవ భక్తి ప్రపత్తులతో జరిగింది. తొలుత అర్చకుడు మాధవస్వామి బృందం ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకరణ, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామి దివ్య దృష్టి పడేలా మహామండపంలో పెద్ది శ్రీనివాసరావు, శ్రీలత దంపతులు సమర్పించిన మేల్‌చాట్ వస్త్రంపై చిత్రాన్న రాశిలో జిలేబి, వడ, అప్పాలు, లడ్డూలు, దోశలను దీర్ఘ చతురస్రాకారంగా 18 అంగుళాల ఎత్తున ఏర్పాటు చేశారు. అష్టదిక్కుల ఆరాధనలు జరిపి వివిధ రకాల పూలమాలలతో తిరుప్పావడపై అలంకరించారు. వేదపండితుల ఆధ్వర్యంలో నారాయణం ప్రసాదాచార్యులు వ్యాఖ్యానంతో శ్రీనివాస గద్యను శ్రవణానందంగా పఠించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు, సభ్యులు, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్దనే ఎదురుచూపులు

గుంటూరు వైద్యం: ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న కొందరు బదిలీ కోసం గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్దనే వేచి ఉన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రిక్వెస్ట్ బదిలీలు చేస్తామని డీఎంహెచ్‌వో విజయలక్ష్మి చెప్పినా వారు కదలలేదు. వాళ్లు వెళ్లకపోవడంతో చివరికి రాత్రి 10.30 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభించారు. పరస్పర బదిలీల కోసం వచ్చినవారూ సాయంత్రం వరకు ఉన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్ణయం తీసుకుంటామని వారికి నచ్చజెప్పి పంపించారు. రిక్వెస్ట్ బదిలీలు పూర్తయిన తర్వాత ఏర్పడే ఖాళీల్లో తమకు అవకాశం ఇవ్వాలని మరికొందరు వినతిపత్రాలు అందజేస్తున్నారు. బదిలీల సమయంలో కొన్ని ఖాళీలను సీనియర్లకు ఇవ్వకుండా జూనియర్లకు ఇచ్చారని మరికొందరు ఫిర్యాదు చేయడం గమనార్హం.

బిజినెస్ అసోసియేట్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏటీ అగ్రహారం: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సిమ్ కార్డులు రీఛార్జ్, మొబైల్, ఎఫ్‌టీటీహెచ్ సేవల విస్తరణకు బీఎస్ఎన్ఎల్ బిజినెస్ అసోసియేట్స్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీఎస్ఎన్ఎల్ జీఎం ఎస్.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులైనవారు.. ఆధార్, పాన్ కార్డులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు రెండు, రూ.100 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపరు తీసుకురావాలని కోరారు. వివరాలకు 0863-2248500, 2248532 నంబర్లలోసంప్రదించాలన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

జిల్లాపరిషత్తు: జిల్లాలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ప్రభుత్వం, బ్యాంకర్లు పంపిణీ చేసే రుణాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని డీఆర్‌డీఏ ఏపీడీ కిరణ్‌కుమార్ అన్నారు. డీఆర్‌డీఏ కార్యాలయంలో విభాగాల మేనేజర్లతో కన్వర్జెన్సీ సమావేశం గురువారం నిర్వహించారు. ఏపీఎం పున్నారావు, డీపీఎం అశోక్ పాల్గొన్నారు.

అధ్వానంగా పెదపలకలూరు రోడ్డు

పెదపలకలూరు నుంచి గుజ్జనగుండ్ల వచ్చే మార్గంలో రోడ్డుపై గుంత

గోరంట్ల, న్యూస్‌టుడే: నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగించే గుజ్జనగుండ్ల కూడలి నుంచి పెదపలకలూరు మార్గం అధ్వానంగా తయారైంది. విశాలమైన రోడ్డు ఉన్నప్పటికీ సగం రోడ్డు తారుతో ఉండి రాకపోకలకు ఉపయోగపడుతుండగా.. మిగిలిన రోడ్డు మట్టితో కప్పి గుంతలుగా దర్శనమిస్తోంది. దీంతో ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే డివైడర్ పక్క నుంచి మాత్రమే వెళ్లాల్సి వస్తోంది. నగర శివారు ప్రాంతమైనప్పటికీ నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు, వాహన చోదకులు ఎక్కువే. అటువంటి రోడ్డును అధికారులు పట్టించుకోకపోవడంతో వాహన చోదకులకు కష్టాలు తప్పడం లేదు. రోడ్డు మధ్యలో అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు.. కనీసం వాటికి మరమ్మతులు కూడా చేయకపోవడంతో సాఫీగా వాహనంపై వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు.

● గుజ్జనగుండ్ల కూడలి నుంచి పెదపలకలూరు వెళ్లే మార్గంలో విద్యుత్తు సబ్ స్టేషన్ వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా కూడా ఇదే పరిస్థితి. చిన్నపాటి మరమ్మతులు చేసినా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండదు. కనీస మరమ్మతులు లేకపోవడంతో అడుగడుగునా వాహనాలకు బ్రేకులు వేసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. భారీ వాహనాలు సైతం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గం ఇప్పటికే అధ్వానంగా ఉండగా... భారీ వాహనాల రాకపోకలతో మరింత దారుణంగా మారింది. రహదారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉక్కపోత నుంచి ఉపశమనం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. గురువారం ఉదయం కూడా తీవ్రమైన ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం ఆకాశమంతా మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. చల్లని గాలులు వీయడంతో ప్రజలు ఉక్కపోత నుంచి ఊపిరి పీల్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా మోస్తరుగా వర్షాలు కురిశాయి. ఈ వర్షం విత్తనాలు నాటేందుకు సరిపోదని రైతులు అంటున్నారు.

నగరవాసులకు తంటాలు.. గుంటూరు నగరంలో గురువారం మధ్యాహ్నం కొద్దిసేపు కురిసిన వర్షానికే ప్రధాన వీధుల్లో నీరు నిలిచింది. వర్షం నీటితో మురుగునీరు కలిసి రోడ్డుపైనే ప్రవహించింది. రోడ్లపై వెళ్తుంటే దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. దీనికితోడు రహదారులపై గుంతల్లో నీరు నిలవడంతో వాహనచోదకులు వాహనాలు అదుపుతప్పి పడ్డారు. బ్రాడీపేట నాలుగో లైను 18వ అడ్డరోడ్డు వద్ద మురుగునీరంతా రోడ్డుపైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కలెక్టరేట్ రోడ్డు, కంకరగుంట ఆర్‌యూబీ, పరిసర ప్రాంతాల్లోని రోడ్లపై వర్షపునీరు నిలిచింది.

మంగళగిరిలో 37.4 మి.మీ వర్షపాతం.. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు సగటున 3.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మంగళగిరి 37.4, తాడేపల్లి 11.4, తుళ్లూరు 6.8, కొల్లిపర 4.4, తాడికొండ 4.2, పెదకాకాని 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

20 వేల పేద కుటుంబాల గుర్తింపు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా 20 వేల పేద కుటుంబాలను గుర్తించినట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి వెల్లడించారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆమె కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 2029 నాటికి పేదరికాన్ని దూరం చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్-ప్రైవేటు-పీపుల్-పార్టనర్‌షిప్ (పి-4) గేమ్ ఛేంజర్ కాబోతుందన్నారు. పశ్చిమలో ఉన్న వేలాది పేద కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల్ని గుర్తించి అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ఈ కార్యక్రమానికి పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.

అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల అమలుకు చర్యలు తీసుకుంటామని పశ్చిమ ఈఆర్‌వో, జీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం జీఎంసీ అదనపు కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో 1200 మందికి మించిన ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీ సాయి పీతాంబరి శారీస్
ప్రదర్శన మరియు అమ్మకం
బెనారస్, కంచి, పట్టు, పాటన్, పెట్టిపాయిట్, గారాపార్సి, బాల్‌చెరి మరియు జార్జెట్స్, టస్సర్స్, హ్యాండ్‌లూమ్స్ ఫ్యాన్సీ వెరైటీస్.
స్థలం: క్యారట్ లేన్ జ్యువలరీ షోరూమ్, 4వ ఫ్లోర్ Opp: స్వాతి షాపింగ్ మాల్, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు
తేదిలు: జులై : 19, 20 & 21 వరకు మాత్రమే
సేల్
రాజా అక్కినేని
ఫోన్: 9100599599

గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

ఆరోగ్య కేంద్రంలో పరిశీలిస్తున్న సుందరాచారి తదితరులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేవిధంగా చూస్తున్నట్లు ప్రిన్సిపల్ సుందరాచారి తెలిపారు. తాడికొండలోని ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పరిశీలించిన అనంతరం సుందరాచారి మాట్లాడారు. సర్వజనాసుపత్రిలో అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఇక్కడ కూడా జరిగేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంచుతామన్నారు. మాతాశిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. పిల్లలకు టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. గర్భిణులకు స్కానింగ్ సదుపాయం కల్పించామన్నారు. తొలుత రోజుకు సరాసరి 100 మంది పొరుగు రోగుల విభాగంలో చికిత్స అందించాలన్నది లక్ష్యమన్నారు. అనంతరం ఈ సంఖ్య 500 వరకు పెరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం నుంచి రోగులు గుంటూరు వరకు రావాల్సిన అవసరం లేకుండానే.. ఇక్కడే అన్ని రకాల చికిత్సలు అందేవిధంగా చూస్తామన్నారు. ఆయన వెంట డిప్యూటీ సివిల్ సర్జన్ కృష్ణమూర్తినాయక్, సహాయ ఆచార్యులు శివగోపాల్ తదితరులు ఉన్నారు.

కాలువలో మృతదేహం లభ్యం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ఉంగుటూరు వంతెన వద్ద ఏలూరు కాలువలో గురువారం మృతదేహం లభ్యమైనట్లు చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. వంతెన వద్ద కాలువ తూడులో కుళ్లిపోయిన దశలో మృతదేహం ఇరుక్కుపోయి స్థానికులకు కనిపించింది. చేబ్రోలు పోలీసులు మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతదేహం ప్యాంటు జేబులో లభించిన ఆధార్, వైకల్య ధ్రువపత్రం ఆధారంగా గుంటూరుకు చెందిన గంజి దుర్గా నారాయణ(42)గా గుర్తించారు. మృతదేహాన్ని నిడమర్రు సీఐ ఎన్.రజనీకుమార్ పరిశీలించారు. అనంతరం తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి



ప్రతిభావంతులను అభినందించిన కేవీ సెబాస్టియన్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లోనూ ప్రతిభ కనబర్చాలని మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత సెబాస్టియన్ ఆకాంక్షించారు. ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు. వివిధ కేటగిరిల్లో పలు క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థులు నిత్యం ఆటలు ఆడడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మంజు సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనాలి

జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, సీఈవో జ్యోతిబసుతో సభ్యుల బృంద చిత్రం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని మహిళా జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ మహిళా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం క్రిస్టినా, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసుతో సభ్యులు బృంద చిత్రం దిగారు.

తృతీయ వర్ధంతి
మీరు కుటుంబ ఉన్నతికై అహర్నిశలు చేసిన కృషి, మీ సేవానిరతి, కార్యదక్షత, ప్రేమాభిమానాలు, ఆప్యాయత, ఆదరణలు మాకు సదా చిరస్మరణీయం. భగవంతుని సన్నిధికి చేరిన మీ ఆత్మ శాంతికై ప్రార్థిస్తూ ...
శ్రీమతి సూరినీడి సావిత్రి గారు
(కీ.శే. సూరినీడి సత్యనారాయణ గారి భార్య)
జననం: 12-06-1934 - మరణం: 21-07-2022
కుమారులు: S.జగదీష్, S.వెంకటరమణ S.రమేష్, S.రఘునాథ్
కుమార్తెలు: S.సూర్యకుమారి, S.నాగలక్ష్మి

వంతెన పైనుంచి రైల్వే ట్రాక్ పైకి దూకి..

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: కంకరగుంట వంతెన పైనుంచి రైల్వే ట్రాక్‌పైకి దూకి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో రైళ్లు ఏమీ రాకపోవడంతో ట్రాక్‌పై పడి తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే రక్షక దళం సభ్యులు క్షతగాత్రుడిని సర్వజనాసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలతో ఆ యువకుడు ఏమీ మాట్లాడలేకపోతున్నాడు. దీంతో అతని వివరాలు వెల్లడి కాలేదు.

మెరుగవుతున్న మంచినీటి సరఫరా

రిజర్వాయర్లలో పెరుగుతున్న నీటి మట్టం

లక్ష్మీపురంలోని హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్ వద్ద రీడింగ్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరంలో మంచినీటి సరఫరా క్రమంగా మెరుగవుతోంది. తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లో విధులు నిర్వర్తించే కార్మికులు డిమాండ్ల సాధనకు సమ్మెలోకి వెళ్లి నిరసనబాట పట్టడంతో మూడు రోజుల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. అక్కడి నుంచి పంపింగ్ సక్రమంగా జరగకపోవడంతో రిజర్వాయర్లలోకి నీళ్లు ఎక్కలేదు. కొంత మంది కార్మికులు వచ్చి విధులకు హాజరయ్యారు. బుధవారం ఏడుగురు విధులకు హాజరు కాగా.. గురువారం మరో నలుగురు వచ్చారని అధికారులు తెలిపారు. వారితో పాటు పర్మినెంట్ ఉద్యోగులకు షిఫ్టులు వారీగా కాకుండా సర్దుబాటు చేస్తున్నారు. గురువారం గుంటూరు పశ్చిమలోని లక్ష్మీపురం హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్లు 14 అడుగల మేరకు నిండాయి. స్తంభాలగరువులోని మూడు రిజర్వాయర్లతో పాటు హనుమయ్యనగర్, గుజ్జనగుండ్ల, శ్యామలనగర్, ఏటీ అగ్రహారం, హెచ్‌బీ కాలనీ ప్రాంతాల్లోని రిజర్వాయర్ల నీటి మట్టం చాలా వరకు పెరిగింది. గురువారం చాలా ప్రాంతాలకు మంచినీటి సరఫరా సజావుగా జరిగింది. ఒకటో, రెండో తప్ప చాలా వరకు రిజర్వాయర్లు నిండాయని, శుక్రవారం మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏమీ ఉండవని డీఈ రమేష్ తెలిపారు.

(c) eenadu

కరుణించిన వరుణుడు

మోపిదేవిలో భారీ వర్షం.. రైతుల హర్షం

మోపిదేవిలో నాట్లువేసిన పొలం మునిగిందిలా..

మోపిదేవి, ఘంటసాల, అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వరుణుడు కరుణించాడు. గురువారం మధ్యాహ్నం అవనిగడ్డ నియోజకవర్గంలో ఉరుములు, మెరుపులు, పిడుగులతో గంటన్నర సేపు వర్షం కురిసింది. పంట పొలాల్లో నీరు చేరింది. కొన్నిచోట్ల నాట్లు వేసిన పొలాలు మునిగాయి. ముంచెత్తిన వర్షంతో పంట పొలాలు నిండుకుండలా కనిపించాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనులు ఊపందుకునే అవకాశం ఉంది. కూలీలకు డిమాండ్ రానున్నదని భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంత కూలీలకు దీటుగా బెంగాలీ కూలీలను నాట్లకు తీసుకురావడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత నెలరోజుల నుంచి ఎక్కువ వర్షం కురిసిన దాఖలాలు లేవు. ఆనుకోని వర్షంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిడుగుపడి కొబ్బరి చెట్టుపై మంటలు

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి గాజుల లీలాకృష్ణయ్య ఇంటి వెనుక ఉన్న పెరట్లో కొబ్బరి చెట్టుపై పిడుగుపడి మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న మరో కొబ్బరి చెట్టు ఆకులకు కూడా అంటుకుని మట్టలు మండాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

విజిలెన్స్ బృందం తనిఖీలు

ఎరువుల కర్మాగారంలో తనిఖీ చేస్తున్న అధికారులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం కోడూరుపాడులో ఉన్న ఎన్జీ ఎరువుల కర్మాగారంలో రాష్ట్ర స్థాయి విజిలెన్స్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా ఉండేందుకు ప్రభుత్వం తనిఖీలకు ఆదేశించింది. దీంతో ఏడీఏ ఎం.చంద్రశేఖర రావు, డీవీసీ బంగార్రాజు ఆధ్వర్యంలోని బృందం కర్మాగారంలో ఉన్న నిల్వలను, రికార్డుల్లోని వివరాలను పరిశీలించారు. స్వల్ప తేడాలు ఉండటం, అక్కడక్కడా సంచులు పాడైపోవడాన్ని గమనించారు. రూ.11 లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాలపై తాత్కాలిక నిషేధం విధించారు. తాము సూచించిన విధంగా దిద్దుబాటు చర్యలు చేపట్టే వరకు అవి అమ్మకాలు చేయరాదని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి రంగనాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దందా.. ఆపే దమ్ముందా

నల్లబజార్లో యూరియా, డీఏపీకి అదనపు వసూళ్లు

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, కంకిపాడు

కంకిపాడు: ఎరువుల దుకాణంలో అధికారుల తనిఖీలు

ఉమ్మడి కృష్ణా జిల్లాలో యూరియా, డీఏపీ అమ్మకాల్లో వ్యాపారుల దందా చేస్తున్నారు. కేంద్రం మిశ్రమ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడంతో ఈ రెండింటి సరఫరా తగ్గించారు. దీంతో వ్యాపారులు నల్లబజార్లో అధిక ధరలకు అమ్మేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

లెక్కల్లో ఓకే..నిల్వల్లో నిండుకున్నాయ్: ఎరువులు కొనుగోలుకు రైతులు ఆధార్ కార్డుతో వచ్చి వేలి ముద్ర వేయాలి. 70శాతం రైతులకు ఆధార్, వేలి ముద్ర లేకుండానే ఎరువులు ఇస్తున్నారు. దీంతో డీలర్ల ఎరువులు విక్రయించిన, నిల్వలు లేకున్నా.. అధికారుల లెక్కల్లో మాత్రం ఉన్నట్లు చూపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 50శాతం పీఏసీఎస్‌లలో యూరియా, డీఏపీ లేదు. కంకిపాడు మండలంలో తొమ్మిది సంఘాల్లో ఐదింటిలో నిండుకున్నాయి. నిల్వలు ఉన్నా కొన్నిచోట్ల అదనపు వసూళ్లు మామూలే.

ఇష్టారాజ్యంగా అమ్మకాలు.. ✪ కంకిపాడు మండల పరిధిలో వరి సాగు ముమ్మరంగా సాగుతోంది. అక్కడ 90 శాతం దుకాణాల్లో ఎరువులు అందుబాటులో లేవని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. డీఏపీ బస్తా రూ.1350కి అమ్మాల్సి ఉండగా.. రూ.1500 తీసుకుంటున్నారు. యూరియా రేటు రూ.266 కాగా రూ.350 వరకు అమ్మేస్తున్నారు. గుడివాడ, గుడ్లవల్లేరు తదితర మండలాల్లో ఇదే పరిస్థితి.

✪ నందిగామ పరిధిలో దుకాణాల్లో సైతం ఇదే దందా సాగుతోంది. యూరియా బస్తాపై రూ.70 వరకు అదనంగా తీసుకుంటున్నారు. డీఏపీపై రూ.150 ఎక్కువ వసూలు చేస్తున్నారు. కొన్ని దుకాణాల్లో ఏదైనా మొత్తం అక్కడే ఎరువులు కొనుగోలు చేస్తామన్న రైతులకే ఆ అదనపు ధరకైనా ఇస్తున్నారు.

అధికారులు ఏం చేస్తున్నట్లో.. ఈ తతంగం చాలా రోజులుగా జరుగుతున్నా వ్యవసాయ అధికారులు మాత్రం అరకొర తనిఖీలతో మమ అనిపిస్తున్నారు. నల్లబజారు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొందరు అధికారులైతే అసలు కొరతే లేదని చెప్పుకొస్తున్నారు. ఈ అంశంపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయాధికారులు మనోహర్ రావు, విజయకుమారి మాట్లాడుతూ నల్లబజారు విక్రయాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

నల్లబజారులో కొనాల్సివిందే..

-మద్దాలి సాయిబాబు, రైతు, పునాదిపాడు

యూరియా, డీఏపీ కొరత తీవ్రంగా ఉంది. నిల్వలు ఉన్నాయన్న అధికారులు, వ్యాపారుల ప్రకటనల్లో వాస్తవం లేదు. కొన్ని సొసైటీల్లోనే అదీను కొద్ది పరిమాణంలోనే యూరియా అందుబాటులో ఉంది. లోడు వచ్చిన గంట సమయంలోనే అయిపోతోంది. ఇక డీఏపీ పూర్తిగా మాయమైంది. దీంతో రైతులు నల్లబజార్లో కొనాల్సి వస్తోంది.

మనసు బంగారం.. మురిసే భవితవ్యం

ఉమ్మడి కృష్ణాలో 4,326 మంది మార్గదర్శులు.. ★ ఇప్పటికి పీ-4లో 38,621 కుటుంబాల దత్తత

ఈనాడు, అమరావతి

పీ-4 పథకంపై ఔత్సాహికులతో ఇటీవల జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఎన్టీఆర్ జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించారు. ఇప్పటికి 19,782 బంగారు కుటుంబాలను.. 2,793 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ★ కృష్ణా జిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించారు. ఇప్పటికి 18,839 కుటుంబాలను దత్తత తీసుకోవడానికి 1,533 మంది మార్గదర్శులు ముందుకొచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని. . సమాజంలో అట్టడుగున ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు చేపడుతున్న పీ-4 విధానం సత్ఫలితాలు ఇస్తోంది. ఇప్పటికి ఉమ్మడి జిల్లాలో.. 4,326 మంది పారిశ్రామికవేత్తలు, ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్లు ముందుకొచ్చారు. వీరంతా 38,621 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆ కుటుంబాల ఆర్థిక వృద్ధికి అవసరమైన.. ఉపాధి మార్గాలను చూపిస్తున్నారు. మరో 1,16,725 కుటుంబాలు దాతల కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్గదర్శుల కోసం రెండు జిల్లాల్లోనూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

కృష్ణా జిల్లాలో వివరాలు..

★ బంగారు కుటుంబాలు: 68,948
★ కుటుంబ సభ్యులు: 1,78,810
★ దత్తత కుటుంబాలు: 18,839
★ దత్తత తీసుకోవాల్సినవి: 50,109
★ మార్గదర్శులు: 1,533



ప్రత్యేక కార్యాచరణతో..

కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తూ.. మార్గదర్శులను ముందుకొచ్చేలా చేసేందుకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా విజయవాడ సహా జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రుల యజమానులు, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులతో వరుస సమావేశాలను నిర్వహిస్తూ పీ4పై అవగాహన కల్పిస్తున్నారు. వారిని ముందుకొచ్చి.. ఎంత సాయం చేయగలరో అంత చేయాలని.. కోరుతున్నారు. ఎలా ఆదుకోవచ్చు.. అనేది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి వివరిస్తున్నారు. ఈ ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు చాలామందే సిద్ధంగా ఉన్నారన్నారు. కృష్ణా జిల్లాలోనూ మార్గదర్శుల కోసం కలెక్టర్ డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలు సహా అన్ని వర్గాలకూ ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.

సహృదయానికి వందనం..

✦ **పామర్రు:** అత్యధికంగా 431 మంది మార్గదర్శులు ముందుకొచ్చారు. కానీ వీరు దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలు 3,688 మాత్రమే.
✦ **పెనమలూరు:** అత్యంత తక్కువగా కేవలం 76 మంది మార్గదర్శులే స్పందించారు. వీళ్ల దత్తత తీసుకున్న కుటుంబాలు మాత్రం.. 11,357 కావడం గమనార్హం. ✦ **మచిలీపట్నం:** 205 మంది దాతలు ముందుకు రాగా.. వీరు ఏకంగా 9,100 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.
✦ **అవనిగడ్డ:** 338 మంది మార్గదర్శులు కలిసి. . 7,437 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.
✦ **గన్నవరం:** 69 మంది 4,969 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు.
✦ **గుడివాడ:** 239 మంది మార్గదర్శులు కలిసి 8,129 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.
✦ **పెడన:** 175 మంది దాతలు ముందుకొచ్చి.. 5,429 మందిని ఆదుకునేందుకు సిద్ధమయ్యారు.

ఎక్కలేక ఆయాసం.. దిగలేక నీరసం..

లిఫ్ట్ పనిచేయక అడ్డంగా తాళ్లు కట్టారిలా..

రెండో ప్లాట్‌ఫాం వద్ద పనిచేయని ఎస్కలేటర్

దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ తర్వాత రెండో పెద్ద స్టేషన్‌గా ఉన్న విజయవాడ రైల్వేస్టేషన్లో సమస్యలూ అదే స్థాయిలో ఉన్నాయి. నిత్యం వేల ప్రయాణికులతో రద్దీగా ఉండే విజయవాడ స్టేషన్‌లో వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని వారికి లిఫ్టులు, ఎస్కలేటర్లు ఉన్నా సరిగ్గా పనిచేయవు. కొద్దిసేపు పనిచేస్తాయి. మళ్లీ మొరాయిస్తాయి. దీంతో ప్రయాణికులు వివిధ ప్లాట్‌ఫాంలకు వెళ్లేందుకు మెట్లు ఎక్కలేక, దిగలేక ఇలా ఆపసోపాలు పడుతున్నారు.

-ఈనాడు, అమరావతి

మెట్లు ఎక్కలేని వృద్ధురాలిని వీల్‌ఛైర్‌లో కూర్చోబెట్టి మోసుకెళ్తూ..

మచిలీపట్నంలో 46 ఎకరాల్లో ఏర్పాటు కానున్న పోలీస్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, చిత్రంలో ఎమ్మెల్యేలు రాము, యార్లగడ్డ తదితరులు

-న్యూస్‌టుడే, కోనేరుసెంటర్(మచిలీపట్నం)

ఇగ్నో ప్రవేశాల గడువు పొడిగింపు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇగ్నో జులై-2025 సెషన్‌కు పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ డిప్లమో, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ గడువు జులై 31 వరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ రెండో సంవత్సరం, డిగ్రీ రెండో, మూడో సంవత్సరం చదివే విద్యార్థులు కూడా రీ-రిజిస్ట్రేషన్ రుసుమును ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు 0866-2565253 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరారు.

ఏఎంసీ ఛైర్మన్ల నియామకం

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణాజిల్లాలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌లను నియమించారు. జగ్గయ్యపేట ఏఎంసీ ఛైర్మన్‌గా కొత్తారు సత్యనారాయణప్రసాద్(తెదేపా), నందిగామకు పిట్టల శ్రీదేవి(భాజపా), పామర్రుకు జన్ను శోభన్‌బాబు(తెదేపా)ను ఎంపిక చేశారు. త్వరలో ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనుంది.

నేత వెంటే మేత.. ఊరుకుంటే రోత!

ప్రజాప్రతినిధి పేరుతో ఫోన్లు.. దండిగా వసూళ్లు

ఈనాడు, అమరావతి - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం



జిల్లాలో ఏ పని కావాలన్నా అతని సిఫార్సు లుండాల్సిందే. ఇసుక, మట్టి తవ్వకాల నుంచి ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల వరకూ తెరవెనుక ఉండి చక్రం తిప్పుతున్నారు. మంత్రి పేరు చెప్పి.. అధికారులను హడలెత్తించి పనులు చక్కబెడుతున్నారు. జిల్లాలోని ప్రధాన ప్రజాప్రతినిధికి వ్యక్తిగత సహాయకుడిగా ఉండడంతో ఇతడికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది. జిల్లాలో షాడో మంత్రిగా ప్రస్తుతం ఈయన హవా కొనసాగుతోంది. పనికో ధర నిర్ణయించి కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఇతని వ్యవహారశైలితో జిల్లాలోని ఇతర ప్రజాప్రతినిధులందరికీ తలనొప్పిగా మారినా మంత్రి ఆశీస్సులు ఉండడంతో ఏమీ చేయలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.

మచిలీపట్నం మండల పరిధిలోని వెలుగు కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్(సీసీ)గా పనిచేసిన ఓ మహిళకు సరైన విద్యార్హత లేకున్నా.. అర్హులందరినీ కాదని నేరుగా తీసుకొచ్చి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(ఏపీఎం) కుర్చీలో ప్రస్తుతం కూర్చోబెట్టారు. ఇదే మహిళ గత ప్రభుత్వంలోనూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక షాడో మంత్రి అండతో మళ్లీ ఈమెకు ప్రాధాన్యం పెరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో ఇన్‌ఛార్జిగా పనిచేసిన ఓ అధికారి ఈమెకు సంబంధించిన దస్త్రం సిద్ధం చేయగా కొత్తగా వచ్చిన పీడీ ఆమోద ముద్ర వేశారు. గత ప్రభుత్వంలో నకిలీ గ్రూపులను సృష్టించి రూ.లక్షల రుణాలు కాజేశారనే ఆరోపణలు ఈ ఉద్యోగిపై ఉన్నాయి.

☛ వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా పనిచేసే అధికారిని షాడో మంత్రి, ఈమె కలిసి భయపెట్టి ఇక్కడి నుంచి వెళ్లిపోయేలా చేశారనే విమర్శలున్నాయి. వెంటనే ఆ స్థానంలో సీసీగా పనిచేస్తున్న ఈమెను నియమించారు. దీనికోసం పీఏతో పాటు డీఆర్‌డీఏలోని పలువురు అధికారులకు రూ.లక్షలు ముట్టజెప్పినట్టు తెలుస్తోంది. ఈ డబ్బులు తిరిగి దండుకునేందుకు ఇటీవల ఒక్కో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్(వీఏవో) నుంచి రూ.5వేలు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

పని జరగాలంటే ముడుపు కట్టాల్సిందే..

★ ప్రజాప్రతినిధికి సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చేవారు తొలుత ఈ షాడో మంత్రి దగ్గరికే వెళ్లాలి. అతను అడిగినంత ఇవ్వాలి. ★ మట్టి, ఇసుక సహా ప్రకృతి వనరుల దోపిడీని ఏ అధికారైనా అడ్డుకుంటే క్షణాల్లో పీఏ నుంచి వారికి ఫోన్లు వెళ్తున్నాయి. దీంతో వాళ్లు వెనక్కి తగ్గాల్సి వస్తోందని వాపోతున్నారు. ★ బందరు పోర్టు వద్ద ముడా భూముల్లో ఏడాదిగా ఇసుక తవ్వకాలు రాత్రీపగలు జరుగుతున్నాయి. వీటిలో ఈ షాడో మంత్రి కీలకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ★ ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాల కోసం మార్కెట్ యార్డులో నిల్వ చేసిన రూ.కోట్ల విలువ చేసే ఇసుకను ఇతని కనుసన్నల్లోనే అమ్మేసుకున్నారనే ఆరోపణలున్నాయి. ★ కొంత మంది పోలీసులను గుప్పిట్లో పెట్టుకుని కమీషను ఇచ్చిన వారికి అనుకూలంగా పలు వివాదాల్లో ప్రైవేటు సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా ఓ బృందాన్నే ఏర్పాటు చేశారనే ఆరోపణలున్నాయి.

వాస్తవమైతే ఆరోపణలు నిరూపించు

పేర్నికి సవాలు విసిరిన యార్లగడ్డ

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ వెంకట్రావు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : గన్నవరం నియోజకవర్గ వైకాపా నాయకులపై తాను తప్పుడు కేసులు పెట్టించానంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న ఆరోపణలు అసత్యమని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. మచిలీపట్నంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేర్ని గన్నవరం వచ్చినప్పుడు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా గన్నవరంలో అత్యధికంగా వైకాపా నేతలపై తాను కేసులు పెట్టించానంటూ వ్యాఖ్యలు చేశారన్నారు. తాను వైకాపాలో ఉన్నప్పుడు నకిలీ పట్టాల పంపిణీ, తెదేపా కార్యాలయంపై దాడి వంటి ఘటనలపై వల్లభనేని వంశీ, అతని అనుచరులపై నమోదైన కేసులతో తనకు ఏ సంబంధం ఉందో చెప్పాలన్నారు. ఎవరిపై తాను వ్యక్తిగత వ్యాఖ్యలు చేయనని, పేర్ని గన్నవరం వచ్చి ఒక వ్యక్తి అంటూ పరోక్షంగా తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వాటిని నిరూపించేందుకు పేర్ని చర్చకు వస్తే తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తాను ఏనాడూ దొంగ కేసులు పెట్టించలేదని, దీనిపై బహిరంగ చర్చకు రావాలని పేర్నిని కోరారు. దీని కోసం ఎక్కడికైనా వచ్చేందుకు తాను సిద్ధమే అన్నారు. గతంలో గన్నవరంలో వేల సంఖ్యలో నమోదయ్యే కేసులు ఏడాదిగా గణనీయంగా తగ్గాయన్నారు. వైకాపాలో ఉన్నపుడు చంద్రబాబు, లోకేశ్‌లతో పాటు ఏ ఒక్కరినీ తాను విమర్శించ లేదన్నారు. తెదేపాలోకి వచ్చిన అనంతరం ఏనాడూ జగన్, వైకాపా నేతలను తూలనాడ లేదన్నారు. తాను ఏ ఒక్క తప్పుడు కేసు పెట్టించలేదని.. తెదేపా కార్యాలయంపై దాడి నిజం.. అని పేర్కొంటూ పేర్ని చేసిన ఆరోపణలు నిరూపించాలంటూ సవాల్ చేశారు. పేర్ని గన్నవరంలో చేసిన ఆరోపణలకు బందరులోనే సమాధానం ఇవ్వాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల జాబితాలో ఏసీపీలు

విజయవాడ నేరవార్తలు: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో పని చేస్తున్న ఇద్దరు మహిళా ఏసీపీలను ఉద్యోగోన్నతుల జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీ స్థాయి అధికారులకు అదనపు ఎస్పీ స్థాయి అధికారులుగా పదోన్నతులు కల్పించేందుకు జాబితా సిద్ధం చేశారు. ఇందులో ఎన్టీఆర్ కమిషనరేట్‌కు చెందిన మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ కె.లతాకుమారి, నార్త్ ఏసీపీ కె.స్రవంతిరాయ్‌లు ఉన్నారు.

రారెత్తిస్తున్న.. ధార్ ముఠా!

పోలీసులకు సవాలుగా మారిన చోరీలు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

చోరీ జరిగిన ఇంటి వాష్‌రూమ్ గ్లాసులు తొలగించారిలా..

నగరంలోని గుణదల గేటెడ్ కమ్యూనిటీలో ఈ నెల 5న చోరీకి పాల్పడింది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధార్ ముఠాగా ప్రాథమికంగా తేలింది. సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల్లో వారు చోరీ చేసిన విధానం, శారీరక దారుఢ్యం ఆధారంగా ఈ అంచనాకు వచ్చారు. ముగ్గురు సభ్యుల ముఠా రైళ్లలో ప్రయాణిస్తూ మార్గమధ్యలోని ప్రాంతాలను ఎంచుకుని వరుసగా నేరాలు చేస్తున్నట్లు గుర్తించారు. రెండేళ్ల కిందటా ఇదే ముఠా కమిషనరేట్ పరిధిలో ఒకే రోజు పట్టపగలు మూడు వరుస చోరీలకు పాల్పడింది. పగటి పూటే తాళం వేసి ఉన్న ఫ్లాట్లనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. మూడు ఘటనల్లో దాదాపు 12.98 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేశారు. గుంటుపల్లి, గొల్లపూడి మధ్య రెండు, మూడు అపార్ట్‌మెంట్లలోనూ ఈ దొంగలు చోరీకి ప్రయత్నించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దొంగల ఆనవాళ్లు దొరకలేదు.

బృందాలుగా విడిపోయి..

ఒకే ప్రాంతం నుంచి దాదాపు 30 మంది వరకు రాష్ట్రానికి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు, నలుగురు చొప్పున బృందంగా విడిపోయి తెలంగాణ, ఆంధ్రలో వరుసగా చోరీలకు పాల్పడుతున్నట్లు లభించిన వేలిముద్రల ఆధారంగా పోలీసులు అంచనాకు వచ్చారు. వీరు రైల్వే లైన్ వెంబడి ప్రాంతాలనే ఎంచుకుంటారు. పని ముగిసిన వెంటనే మరో ప్రాంతానికి వెళ్లిపోతారు. ఈ నెల 1 నుంచి వరుసగా రెండు రాష్ట్రాల్లో ఈ ముఠాకు చెందిన వారే చోరీలకు పాల్పడ్డారు. ఇదే రీతిలో మూడు చోరీలు జరిగాయి. ఈ నెల 1న తెలంగాణలోని ఖమ్మం, ఆ తర్వాత భద్రాచలం, ఏపీలోని శ్రీసత్యసాయి హిందూపురంలో జరిగాయి. 5న విజయవాడ నగరంలోని గుణదల, 15న శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో వరుసగా తొమ్మిది ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. అక్కడి నుంచి పొరుగునే ఉన్న కర్ణాటకలోకి ప్రవేశించినట్లుగా భావిస్తున్నారు.

కిటికీ గ్రిల్స్ తొలగించి ప్రవేశిస్తారు..

దొంగలు వంచేసిన కిటికీ ఇనుప గ్రిల్

చోరీలు చేయడంలో ఈ ముఠా సభ్యులది విభిన్న శైలి. ప్రధాన ద్వారం గుండా కాకుండా.. వాష్‌రూమ్స్, హాల్ ఇనుప గ్రిల్స్‌ను వంచేసి తొలగించి ఇళ్లల్లోకి ప్రవేశిస్తారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉండే వీరు శారీరకంగా దృఢంగా ఉంటారు. గుణదలలో నేరం జరిగిన విల్లాతో పాటు మరో ఇంట్లోనూ చోరీకి ప్రయత్నించారు. ఆ ఇంటి కిటికీ గ్రిల్‌ను దాదాపు విరగ్గొట్టారు. 209 గ్రాముల బంగారం, రూ.20వేలు నగదు దోచుకెళ్లారు. ఈ ముఠా చేతులతోనే ఇనుప ఛట్రాలను వంచేస్తుంది.

వేలిముద్రల వడపోత..

గుణదలలో ముగ్గురికి సంబంధించి ఏడు వేలిముద్రలు లభ్యమయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో జరిగిన నేరాల్లో లభ్యమైన వాటితో సరిపోలలేదు. వీటిని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరోకి పంపించారు. ఇతర ప్రాంతాల్లో దొరికిన వేలిముద్రలను సైతం ఎన్‌సీఆర్‌బీకి పంపించారు. వీటికి సంబంధించి కీలక సమాచారం వస్తే ముఠా గుట్టు రట్టు అవుతుందని భావిస్తున్నారు.

పశ్చిమ బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

యువకుడి మృతి, అపస్మారక స్థితిలో యువతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్నేహితురాలిని ఇంటి వద్ద దింపేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన విజయవాడ పశ్చిమ బైపాస్‌లో గన్నవరం మండలం మర్లపాలెం రైల్వేగేట్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంకు చెందిన ఈడే పవన్(25) విజయవాడలో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన గరికపాటి భాగ్యలక్ష్మి స్నేహితురాలు. పని నిమిత్తం బుధవారం రాత్రి గన్నవరం వెళ్లిన పవన్‌కు.. స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి ఫోన్ చేసి ఇంటివద్ద దించాలని కోరింది. అతను ఆమెను తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని పశ్చిమ బైపాస్ మీదుగా బయలుదేరాడు. మార్గమధ్యలో మర్లపాలెం రైల్వేగేట్ దాటగానే ఎదురుగా వెళ్తున్న లేక నిలిపిన వాహనాన్ని వీరి వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో పవన్, భాగ్యలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి వాహనదారులు పోలీసులకు సమాచారం ఇచ్చి స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పవన్ మృతిచెందగా.. భాగ్యలక్ష్మి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

తీర పంట భూముల పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న కేంద్ర అధికారులు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : మచిలీపట్నం మండలంలోని తీర ప్రాంత పంట భూములను కేంద్ర జల సంఘం అధికారులు గురువారం పరిశీలించారు. కోన, పల్లె తుమ్మలపాలెం, కేపీటీ పాలెం, వాడపాలెం, మాలకాయలంక, పొలాటితిప్ప, తుమ్మల చెరువు తదితర గ్రామాల్లోని పొలాలు ఎంత మేరకు నీటి ముంపునకు గురవుతున్నాయో చూశారు. పంట భూముల్లో ఉప్పు, లవణీయత శాతం ఎంత, సముద్రపు నీరు కాలువల ద్వారా పంటలకు ఎంత మేర నష్టం కలిగిస్తున్నాయనే అంశాలను తనిఖీ చేశారు. కేంద్ర జల సంఘం డైరెక్టర్ మన్నూజీ ఉపాధ్యాయ, డిప్యూటీ డైరెక్టర్ కె.శంకర్ రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ మోహనరావు, ఈఈ రవికిరణ్, డీఈ గౌతమ్, జిల్లా వ్యవసాయాధికారి మనోహర్, ఏఈ రామ్ కుమార్, భూగర్భ నీటి వనరుల అధికారి విజయ్‌వర్ధన్, కేపీటీ పాలెం సర్పంచి వడుగు నాగపోతురాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు వినతి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని టిడ్కో కాలనీ, దాని పక్కనున్న ఎన్టీఆర్ కాలనీలో సుమారు 40 వేల మంది జనాభాకు తక్షణం కావాల్సిన పోలీసు స్టేషన్లు నిర్మాణం చేసి శాంతి భద్రతలు కాపాడాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనితను కోరారు. గురువారం మచిలీపట్నంలో జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం భూమి పూజకు వచ్చిన మంత్రి అనితను ఎమ్మెల్యే రాము కలిసి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో కాలనీ, ఎన్టీఆర్ కాలనీలో సుమారు మూడు పోలీసు స్టేషన్‌లకు సరిపడా జనాభా నివాసం ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో ఇక్కడ నేరాలను అదుపు చేయాల్సిన అవసరం ఉందని, అసాంఘిక శక్తులు రాజ్యమేలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ఉన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనితతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పక్కన మంత్రి కొల్లు రవీంద్ర

జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధనకు కృషి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు ఆదేశించారు. ఆయన కార్యాలయంలో గురువారం ఉల్లాస్-02, అక్షర ఆంధ్రపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ మహిళలకు క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత కల్పించాలన్నదే కార్యక్రమ ఉద్దేశమన్నారు. 2025-26 ఏడాదికి సంబంధించి జిల్లాలో 73,237 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో శిక్షణ అనంతరం ఆగస్టు 7న అక్షరాస్యతా కేంద్రాలను ప్రారంభించాలన్నారు. వయోజన విద్య ఉప సంచాలకులు హాజీబేగ్, ఐసీడీఎస్ ఈవో విజయలక్ష్మి, డీఆర్డీఏ ఏపీఎం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్వో చంద్రశేఖరరావు

ఆదమరపే.. ఆపదకు పిలుపై!

ఆకలి రుచి ఎరగదు.. నిద్ర సుఖం ఎరగదు అని పెద్దలు అంటుంటారు.. కానీ ఎక్కడ పడుకున్నామో తెలియకుండా ఉంటే తోటివారికి ఇబ్బందే కదా.. అలాంటిదే విజయవాడ -అవనిగడ్డ కరకట్ట రహదారిలో తోట్లవల్లూరు సమీపంలో ఓ మహిళ ఆదమరచి రోడ్డుపైనే నిద్రపోయింది. వేగంగా దూసుకొచ్చే వాహనాల చోదకులు దగ్గరకు వచ్చే వరకూ అక్కడ మహిళ ఉందని గుర్తించలేదు. క్షణాల్లో గుర్తించి అప్రమత్తమయ్యారు. ఏ మాత్రం వారు గమనించకుంటే మహిళ ప్రాణాలు పోయేవి కాదు.. తప్పు చేయకుండానే వాహనచోదకులు సైతం శిక్ష అనుభవించాల్సి వచ్చేది.

- ఈనాడు, అమరావతి

వైకాపా అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా.. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన గురువారం రాత్రి తోట్లవల్లూరులో బీసీ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంట్లూ వస్తున్నారని అన్నారు. వీటిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు మొదలు పెట్టారని తెలిపారు. అంతే కాకుండా ఏదో ఒక సమస్యను సృష్టించి, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గుడివాడలో బీసీ మహిళపై దాడి చేశారని అసత్య ప్రచారాలు మొదలు పెట్టారని, తెదేపా శ్రేణులు బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు వైకాపాకే శాపాలుగా మారతాయని తెలిపారు. నాయీ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్, తెదేపా నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, రామినేని కుటుంబయ్య, గోపయ్య, వీరంకి పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

మనస్తాపంతో యువకుడి బలవన్మరణం

మోత్కూరు, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పురపాలిక పరిధిలోని ఆరెగూడంలో ఓ యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... ఆరెగూడానికి చెందిన మున్నా (22) ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా గంటసాల మండలం కొడాలి గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న బాలికతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకున్నాడు. నాలుగు నెలల క్రితం ఆ అమ్మాయిని మోత్కూరుకు తీసుకొచ్చాడు. మోత్కూరులోని ఆరెగూడెం రోడ్డుకు ఓ ఆసుపత్రి పైన ఇల్లు అద్దెకు తీసుకుని అందులో ఉంచి సహ జీవనం చేశాడు. మున్నా ఆ అమ్మాయిని డబ్బుల కోసం వేధిస్తూ, కొట్టడంతో ఆమె మార్చి నెల 2న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ విషయంలో కేసు నమోదు కాగా మున్నా మూడు నెలలు జైలుకు వెళ్లి వచ్చాడు. సుమారు నెల రోజులుగా తీవ్ర మనస్తాపం చెందిన మున్నా ఆత్మహత్యకు పాల్పడ్డాడని, తండ్రి మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నిడుమోలు(కూచిపూడి), న్యూస్‌టుడే: విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. పామర్రు మండలం కొరిమెర్లకు చెందిన కొల్లి శ్రీలక్ష్మి (45) తన పొలంలో వరి నాట్లు వేయించి స్కూటీపై ఇంటికి బయలుదేరింది. నిడుమోలులోని భారత్ పెట్రోలు బంకు వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆమె వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మచిలీపట్నం తరలించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

Government of Andhra Pradesh
Government General Hospital, Vijayawada.
Hire Vehicle Tenders
Sealed Quotations are invited from Registered Agencies for Supply of **Innova Crysta or Innova Hycross model 2025** make Hire Vehicle to the Superintendent, Government General Hospital, Vijayawada for **One Year @ Rs.60,000/- per month.** Whoever quotes lowest and fulfills all norms as per G.O.Ms.No.87, Finance (HR,VI-TFR-VA) Dept., Dt.01-06-2017 will be selected. For further details contact **O/o the Superintendent, Government General Hospital, Vijayawada. Quotations should reach this office on or before Dt.28-07-2025 at 5.00PM.**
Sd/- Superintendent/Addl.Director, GGH,VJA.

అతివలకు అండగా.. వెన్నంటే నీడగా..

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి బృందాలు ఆయా ప్రాంతాల్లోని బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, కళాశాలలు తదితర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నాయి. ఎక్కడైనా మహిళల వెంటపడి వేధించినా, కంటిచూపుతో ఇబ్బంది పెట్టినా వారికి బుద్ధి చెప్పి కటకటాల్లోకి నెడుతున్నాయి. ఈ బృందాల్లోని సభ్యులు స్త్రీల భద్రత, రక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు చేపడుతున్నారు. మోటారు వాహనాలపై గస్తీ నిర్వహిస్తూ సమస్యలు ఉంటే చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 20 ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయగా ఒక్కో దానిపై ఇద్దరు మహిళా పోలీసులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. వీరు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యక్రమాలు జరుగుతున్నా, ఆకతాయిలను గుర్తించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పాటు నేర నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు.

శక్తి యాప్ గురించి వివరిస్తున్న బృంద సభ్యులు

స్వీయ రక్షణకు ప్రాధాన్యం

మహిళలకు అండగా ఉన్న వివిధ చట్టాల గురించి కళాశాలలు, పాఠశాలలు, ఇతర ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్త్రీల స్వీయ రక్షణకు పాటించాల్సిన అంశాలను చెబుతున్నారు. ప్రస్తుతం విస్తృతమవుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తున్నారు. నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగం లాంటి అంశాలను తెలుపుతున్నారు.

జిల్లాలో శక్తి బృందాలు	5
నిర్వహించిన అవగాహన సదస్సులు	565
శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారు	5,34,495

చరవాణుల్లో యాప్ ఉండేలా చర్యలు

ప్రతి మహిళ చరవాణిలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. మగువల భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దీన్ని ప్రవేశపెట్టింది. అత్యవసర పరిస్థితుల్లో స్విచ్ నొక్కితే చాలు సమీపంలోని పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేస్తుంది. దీనికి తోడు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, ఇతర సహాయక కేంద్రాల వివరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. స్విచ్ నొక్కే అవకాశం లేకున్నా చరవాణిని మూడు సార్లు షేక్ చేస్తే దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

మహిళల రక్షణకు చర్యలు



మహిళల రక్షణపై జిల్లా పోలీసు శాఖ పరంగా దృష్టి సారించాం. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో శక్తి బృందాలు విస్తృతంగా పర్యటించేలా ఆదేశాలు జారీ చేశాం. ఈ యాప్ అందరి వద్ద ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్ల ద్వారా నిఘా వ్యవస్థను పటిష్ఠ పరుస్తాం.

- ఆర్.గంగాధరరావు, జిల్లా ఎస్పీ

తారస్థాయికి విద్యుత్తు వినియోగం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే

సాధారణంగా మే నెలలో ఎండలు భగభగమంటాయి. జూన్‌లో కొంత తగ్గుతాయి. జులై నెల వచ్చేసరికి మరింత తగ్గి జనం కాస్తంత సేద తీరుతారు. కానీ ఈ ఏడాది జులై వచ్చి.. సగం రోజులు గడిచినా ఎండలు తగ్గలేదు. వానలు తక్కువగా పడడం, భిన్న వాతావరణం నెలకొనడంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. బయటకు రావాలంటేనే జనాలు బెంబేలెత్తిపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో విద్యుత్తు వినియోగం గతంలో ఎన్నడూ లేని విధంగా జులైలో అత్యధికంగా నమోదైంది. ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయింది. ఏసీల వినియోగం వల్ల అత్యధికంగా నమోదైందని అధికారులు అంటున్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్తు అందుబాటులో ఉండడంతో ఎక్కడా కోతలు పెట్టకుండా సరఫరా ఇవ్వగలిగారు.

ఒకటో తేదీ నుంచే.. : ఉమ్మడి కృష్ణా జిల్లాలో జులై మొదటి తేదీ నుంచే వినియోగం పెరిగింది. 1న 1.59 కోట్ల యూనిట్లు వాడగా. . 16వ తేదీకి 2.24 కోట్ల యూనిట్లకు పెరిగింది. మే నెలతో పోటీపడింది.

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కూటమి శ్రేణులు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కూటమి నాయకులు

పేర్నినాని అరెస్టుకు డిమాండ్

నిరసన తెలుపుతున్న తెలుగు మహిళలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: సమాజంలోని కులాలు, వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వైకాపా నేత పేర్ని నానిని అరెస్టు చేయాలంటూ కూటమి పార్టీలకు చెందిన మహిళలు డిమాండ్ చేశారు. మంత్రి కొల్లు రవీంద్రపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. పేర్నినాని దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. మచిలీపట్నం కర్రగ్రహారంలో నిర్మిస్తున్న పోలీస్ శిక్షణ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో కొందరు వైకాపా శ్రేణులు మంత్రి కొల్లు రవీంద్ర ఇంటి వద్దకు వచ్చి గొడవ చేసేందుకు ప్రయత్నం చేశారు. కొంతమంది వైకాపా కార్పొరేటర్లు, కార్యకర్తలను తీసుకుని వచ్చి గొడవకు యత్నించారు. 144 సెక్షన్ అమలులో ఉండగా నిబంధనలు అతిక్రమించి వైకాపా నేతలు దీపుర్లు పట్టుకుని వచ్చి కొల్లు రవీంద్ర ఇంటి వద్ద హంగామా సృష్టించారు. మంత్రి చిత్రపటాలను కాళ్ల కింద వేసి తొక్కుతూ గొడవ చేశారు.

కూటమి నేతల తీవ్ర ఆగ్రహం..

వైకాపా శ్రేణులు గొడవ చేస్తున్న విషయం తెలిసి కర్రగ్రహారం నుంచి కూటమికి చెందిన శ్రేణులు, మహిళా నేతలు పెద్దఎత్తున కొల్లు రవీంద్ర ఇంటి వద్దకు తరలివచ్చారు. అక్కడి నుంచి పేర్ని నాని నివాసం వద్దకు చేరుకుని దిష్టిబొమ్మను దహనం చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. 144 సెక్షన్ అమలులో ఉండగా వైకాపా శ్రేణులు వంద మంది వరకూ ఒక్కచోట గుమిగూడటంపై పోలీసులు ఎందుకు అనుమతి ఇచ్చారంటూ కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్రగ్రహారం కార్యక్రమం కోసం వచ్చిన హోంమంత్రి అనిత వద్దకు వెళ్లి తెలియజేశారు. అనంతరం ఇనకుదురు పేట ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేశారు.

పోలీసుల తీరుపై మంత్రి అనిత అసహనం

వైకాపా శ్రేణులు ఒక్కచోట గుమిగూడి నిబంధనలను మీరి గొడవ చేసేందుకు ప్రయత్నిస్తుంటే పోలీసులు చూస్తూ ఉండడంపై హోంమంత్రి అనిత అసహనం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతుంటే మీరు ఏం చేస్తున్నారంటూ మండిపడినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిబంధనలు ఉల్లంఘించి, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన, ట్రాఫిక్ అంతరాయం కల్పించిన వైకాపా శ్రేణులపై కేసు నమోదు చేశారు.

పథకాల అమలుతీరు పరిశీలన

బొడ్డపాడు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండల పరిధి బొడ్డపాడులో గురువారం కేంద్ర బృందం పర్యటించింది. కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయో లేదో కేంద్ర బృంద సభ్యులు ప్రభాత్ వర్మ, నందు స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం పనితీరు, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పీఎం ఆవాస్ యోజన, సీసీ రోడ్ల నిర్మాణం అమలు తీరుపై రికార్డులను పరిశీలించారు. కొన్ని పథకాల అమలు తీరును పరిశీలించేందుకు అధికారులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, గ్రామ సర్పంచి మాదే శివశంకర్, మండల అభివృద్ధి అధికారి ఏవీ సుబ్బారావు, పంచాయతీ రాజ్ ఏఈ శశిధర్, ఏపీఓ రవికాంత్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

లక్ష్మణ్‌దత్ సేవలు ఎనలేనివి

కానూరు, న్యూస్‌టుడే: విద్యా, పారిశ్రామిక రంగాల్లో కేసీపీ లిమిటెడ్ సంస్థ మాజీ వైస్ ఛైర్మన్ వెలగపూడి లక్ష్మణ్‌దత్ అందించిన సేవలు ఎంతో విలువైనవని కేసీపీ లిమిటెడ్ ఛైర్‌పర్సన్, ఎండీ వీవీఎల్ ఇందిరాదత్ అన్నారు. గురువారం సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్‌టుబీ విశ్వవిద్యాలయంలో వెలగపూడి లక్ష్మణ్‌దత్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజ శ్రేయస్సుకు ఆయన కృషి చేశారన్నారు. కేసీపీ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వి.కవితాదత్ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేసీపీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిట్టూరి రవి, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, అధ్యక్షుడు మలినేని రాజయ్య, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, బి.పాండురంగారావు, రవికాంత్, డి.వెంకటరావు, పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మణ్‌దత్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎండీ వీవీఎల్ ఇందిరాదత్, పాల్గొన్న లక్ష్మణరావు, మలినేని రాజయ్య

కాలువలకు 13,361 క్యూసెక్కుల సాగునీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్: నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు గురువారం 13,361 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,855 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 2,190, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,544 క్యూసెక్కుల చొప్పున నీరు అందిస్తున్నారు.

మూగజీవాలకు సాంత్వన

వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆధునిక వైద్యసేవలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఎంతో ప్రేమగా పెంచుకునే మూగజీవాలకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే పోషకులు అల్లాడిపోతారు. ఎక్కడ వైద్యం చేయించాలో తెలియక ఆందోళనకు గురవుతారు. అలాంటి జంతుప్రేమికుల కోసమే విజయవాడలోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. ఇక్కడ నిత్యం వందలాది మూగ జీవాలకు అత్యాధునిక శస్త్రచికిత్సలు అందిస్తున్నారు.

విజయవాడ ఎంజీరోడ్డులోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో వెటర్నరీ సహాయ సర్జన్లు ఐదుగురు, సహాయ సంచాలకులు ముగ్గురు, సిబ్బంది 30 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు రెండు షిఫ్టులుగా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రాణాంతక వ్యాధులకు శస్త్రచికిత్సలు చేసి యజమానులు, పోషకుల మన్ననలు పొందుతున్నారు. రోజూ ఓపీ 250 నుంచి 300 వరకు ఉంటుందని హాస్పిటల్ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి.ప్రేమ్‌చంద్ తెలిపారు.

శస్త్రచికిత్స చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు

అత్యధిక శస్త్రచికిత్సలతో..

మూగజీవాలకు మూత్రాశయంలో రాళ్లు, వివిధ రకాల క్యాన్సర్లు, సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు, తోక, ఎముకలు, హెర్నియా, చెవి, కంటి సంబంధిత శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు ఇప్పటివరకు 2500కు పైగా శస్త్రచికిత్సలు చేసి 95 శాతం సక్సెస్ రేటు సాధించారు. పశుసంవర్ధక శాఖ నిర్వహించే ఆస్పత్రుల్లో అత్యధిక శస్త్రచికిత్సలు చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. శస్త్రచికిత్సలు చేసినందుకు శ్రీనివాసరావుకు ఇటీవల జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ వెటర్నరీ సర్జన్, ఉత్తమ వెటరినేరియన్ అవార్డులను పశుసంవర్ధకశాఖ సంచాలకుల నుంచి అందుకున్నారు. దీంతోపాటు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే 350 మందికి పైగా పశువైద్యులకు ఇక్కడ శిక్షణ ఇచ్చారు.

ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడానికి ఆసుపత్రిలో అత్యాధునిక ల్యాబ్ ఉంది. ఇక్కడ రక్తం, మూత్రం, మూత్రపిండాలు, కాలేయం తదితర పరీక్షలు చేస్తారు. అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రే, స్కానింగ్ కూడా ఉంది. బయట వేలాది రూపాయలు ఖర్చయ్యే వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా చేస్తున్నారు.

ట్రాఫిక్ సమస్యపై దృష్టేదీ?

అవనిగడ్డ గ్రామీణం, మోపిదేవి, న్యూస్‌టుడే: కృష్ణా, బాపట్ల జిల్లాలను అనుసంధానం చేసే పులిగడ్డ-పెనుమూడి వారధిపై రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతోంది. వారధిపై నిత్యం వాహనాల రాకపోకలతో పాటు ఉదయం, సాయంత్రం సమయాల్లో సందర్శకుల తాకిడి అధికంగా ఉంటోంది. కృష్ణా నదిలో మత్స్య సంపద లభ్యత మెండుగా ఉండడంలో రెండు జిల్లాలకు చెందిన జాలర్లు వాటిని పట్టుకునేందుకు 100 మందికి పైగా వలలతో సంచారం చేస్తుంటారు. వారు పట్టిన చేపలు కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఇక్కడకు ఎగపడడంతో ట్రాఫిక్ రద్దీగా ఎక్కువవుతోంది. సందర్శకులతోను, చేపలు పట్టే జాలర్లతోను, చేపలు కొనుగోలు చేసే వారితో వారిధి నిండి ఉంటోంది. దీంతో ఇక్కడ పలువురు ప్రమాదాలబారిన పడుతున్నారు. వేగ నియంత్రణ లేక పోవడంతో లారీలు, ఆర్టీసీ బస్‌లు సైతం నిలిపిన వాహనాలను ఢీకొడుతున్నాయని వారు పలువురు తెలిపారు. ఈ సమస్యను అటు బాపట్ల జిల్లా పోలీసులు కానీ, ఇటు అవనిగడ్డ పోలీసులు కానీ పట్టించుకోవడం లేదు.

❖ పులిగడ్డలోని హైలెవెల్ బ్రిడ్జి ఆవలి వైపు మోపిదేవి వార్పు వద్ద పెద్ద ఎత్తున వివిధ రకాల పండ్ల దుకాణాలు వెలిశాయి. ఇతర ప్రాంతాల నుంచి వాహనాల్లో పండ్లను దిగుమతి చేసుకోవడం ద్వారా వాహనాలతో ఆ ప్రాంతం కిటకిటలాడుతోంది. జాతీయ రహదారి-216 కావడంతో ట్రాఫిక్ రద్దీగా ఉంటోందని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. అవనిగడ్డ, మోపిదేవి పోలీసులు ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పులిగడ్డ-పెనుమూడి వారధిపై సందర్శకుల తాకిడి

ఏపీకే ఫైల్ తెరిచాడు..

ఖాతాలో నగదు మాయం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : వాట్సాప్‌లో రెండు మూడు సార్లు వచ్చిన మెసేజ్‌లో.. ఈ చలాన్ పీడీఎఫ్ ఏపీకే ఫైల్ ఉంది. ఇది ముఖ్యమైనదేమోనని తెరిచాడు. అంతే.. విడతల వారీగా అతని ఖాతా నుంచి రూ. 70వేలు విత్ డ్రా అయ్యాయి. వివరాల్లోకి వెళితే.. కంకిపాడు గ్రామానికి చెందిన కొల్లిపర రాంబాబు ఎరువుల దుకాణ డీలర్. తోటి డీలర్లతో కూడిన వాట్సాప్ గ్రూప్‌లో ఉన్నారు. ఇందులో ‘ఈ చలాన్ పీడీఎఫ్ ఏపీకే’ అనే మెసేజ్ నాలుగైదు సార్లు వచ్చింది. ఇదేదో ముఖ్యమైనదేమోనని ఈ నెల 16న ఓపెన్ చేశారు. ఆయన వివరాలు నమోదు చేయాలని రావడంతో.. అలానే చేశారు. కంటిన్యూ చేయగా.. అది పనిచేయలేదు. అందులో నుంచి వెనక్కి వచ్చినప్పటి నుంచి మొబైల్ వేడెక్కడం ప్రారంభమైంది. అనుమానం వచ్చి బ్యాంకు ఖాతాలో నగదు సరి చూసుకున్నారు. ఎలాంటి మార్పు లేకపోవడంతో ఊరుకున్నారు. మధ్యాహ్నం ఆయన ఫోనుకు రూ. 49500 నగదు విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. కంగారుపడి.. సదరు బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌కు చెప్పారు. ఆయన.. సదరు ఖాతాను నిలిపివేస్తుండగానే మరో రెండు సార్లుగా రూ. 10వేల చొప్పున విత్‌డ్రా చేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. మేనేజర్ ఖాతాను నిలిపివేసి, పోలీసులకు ఫిర్యాదు చేయమని సూచించారు. బాధితుడు పోలీసు స్టేషనుకు వెళ్లి.. 1930కు ఫిర్యాదు చేశారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్. VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడలోని సత్యనారాయణపురం, మధురానగర్, మొఘల్‌రాజ్‌పురం, గొల్లపూడి ఏరియాలలో 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 94901 98654.

PLOT FOR SALE

బందర్‌రోడ్‌కి అతి చేరువలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో ప్లాట్స్ కలవు. ✆ 99633 28823.

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ||గ||ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు వెయిటర్స్/ స్టీవార్డ్స్ కావలెను. సం|| 9121620696.

మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు (F) ఇన్‌ఛార్జ్ కా||. జీ: 20 వేలు. కంప్యూటర్ నాలెడ్జ్ గల (F) రిసెప్షనిస్ట్ కా||. జీ: 15 వేలు. Any Degree. అశోక్‌నగర్, VJA-7. ✆ 87905 99799.

Wanted Operations Executive (Male) 1 to 2 Yrs. Exp. Age: Below 30 Yrs. Word & Excel Required. Contact: 94415 29355.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయీస్ కావలెను. Age: 30-70 సం||. జీతం: 12,000 To 30,000 + ఎలవెన్సెస్ + ట్రిప్స్ ✆ 83309 54361.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. Min. 1 Year Exp. Qualification: Any Degree, Salary: 15K నుండి 20K. ✆ 80749 62899, 93987 28839.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

విజయవాడ గన్నవరం దగ్గర, ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్ టెక్నీషియన్స్, ప్లంబర్స్, తాపీ మేస్త్రులు, హెల్పర్స్ కావలెను. MSS ✆ 98404 62551.

అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.

విజయ గౌతమ ల్యాండ్ ప్రాపర్టీస్ (రియల్ ఎస్టేట్) విజయవాడ, గాంధీనగర్ ఆఫీసు నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. సంప్ర: 98492 21955.

ACCOUNTING

హాస్పిటాలిటీ రంగంలో Tally Accounts, MS Excel, GST లో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉన్న అకౌంటెంట్ కావాలి. తాడేపల్లి, విజయవాడ. ✆ 9704552999

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అంతా పసుపు.. చిన్నారుల మెరుపు

నగరంలోని బాలాజీ విద్యాలయంలో గురువారం నిర్వహించిన ఎల్లోడే కార్యక్రమానికి చిన్నారులందరూ పసుపు రంగు వస్త్రాలతో హాజరయ్యారు. పసుపు రంగు సూచించే పండ్ల చిత్రాలకు రంగులు వేయడంతో పాటు వాటిని ప్రదర్శించి అలరించారు. విద్యార్థులకు రంగుల ప్రత్యేకతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కొమరగిరి చంద్రశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ధర వరలు

టమాట 33, వంగ 22, బెండ 19, పచ్చిమిర్చి 75, కాకర 30, క్యాబేజీ 22, క్యారెట్ 42, దొండ 26, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుడు 30, దోస 16, సొర 10 అరటికాయ 8/7, చిక్కుళ్లు 40, బీర 20, చామదుంప 30, మునగ 07/06, కంద 54, బీట్‌రూట్ 30, కీరదోస 50, బీన్స్ 90, క్యాప్సికం 90, అలసందలు 25, చిలకదుంప 36, కొత్తిమీర 16/8, పుదీనా 10/5 శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తిని 91823 61295లో సంప్రదించవచ్చు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : కొత్తపల్లిలో ఒకప్పుడు
సిరికృష్ణ : మైబేబి
సిరి వెంకట్ : జూనియర్ - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

◆ బందరులోని చెమ్మనగిరిపేట పాలకుర్తి కల్యాణ మండపం వీధిలోని డ్రెయిన్ పూడిపోయి మురుగు రహదారిపై చేరింది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కమిషనర్ బాపిరాజు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయిన్‌ను శుభ్రం చేయించారు.
◆ నగరంలోని బైపాస్ రోడ్డులో పంబలగూడెం ప్రాంతంలో ఏర్పడిన గుంతతో ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు 'మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. ఎట్టకేలకు స్పందించి దాన్ని పూడ్చించారు. సమస్య పరిష్కరించారు. ◆ గూడూరు మండలంలోని ఆకులమన్నాడులో హైవోల్టేజీ కారణంగా రక్షిత తాగునీటి పథకానికి సంబంధించిన మోటర్ కాలిపోయింది. దీంతో రెండు రోజులు మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని గ్రామస్థులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సర్పంచి మహ్మద్ రఫీకి తెలిపారు. ఆయన స్పందించి విద్యుత్తు నియంత్రికకు మరమ్మతులు చేయించడంతో పాటు కొత్త మోటారును ఏర్పాటు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. - న్యూస్‌టుడే, గూడూరు

? నగరంలోని చెమ్మనగిరిపేట కార్మిక శాఖ కార్యాలయానికి వెళ్లే వీధిలో రోడ్డుపై వ్యర్థాలు పేరుకున్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - స్థానికులు ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను పరిష్కరిస్తాం. - బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

షాదీఖానా కమిటీ బాధ్యతల స్వీకారం

పెడన, న్యూస్‌టుడే : ఇటీవల నియామకం పొందిన పట్టణ ముస్లిం షర్ కమ్ షాదీఖానా కమిటీ గురువారం బాధ్యతలను చేపట్టింది. స్థానిక తహసీల్దార్ కె.అనిల్ కుమార్ నుంచి షాదీఖానాకు సంబంధించి రిజిస్టర్లు, తాళాలను నూతన కమిటీ స్వాధీనం చేసుకుంది. షాదీఖానాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, మాజీ వైస్ ఛైర్మన్లు రెహ్మాన్‌బేగ్, అబ్దుల్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షుడు సగీర్ అహ్మద్, సభ్యులు మహ్మద్ రఫీ, అబ్దుల్ వాహెద్, వజీర్ అహ్మద్(బాబులు) ఉమేసుమయాలను ఎమ్మెల్యే అభినందించారు. షాదీఖానా ఆదాయ వనరులను పెంపొందించి అభివృద్ధి పర్చాలని సూచించారు.

ఏం కొనలేం.. తినలేం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

వాతావరణంలో వచ్చిన మార్పులు వరితో పాటు ఇతర పంటల సాగుపై ప్రభావం చూపుతోంది. దీంతో ఖరీఫ్‌లో రైతులు వాటిని కాపాడుకొనేందుకు అవస్థలు పడుతున్నారు. కూరగాయల సాగుకు అలాగే ఉండటంతో ధరలు పెరుగుతున్నాయి. ఒకటి రెండు కూరగాయల ధరలు గతంతో పోల్చుకుంటే కొంత తగ్గినా ఎక్కువ శాతం గణనీయంగా పెరిగాయి.

ఎండుతున్న తోటలు

బందరుతో పాటు తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు, మోపిదేవి, పెనమలూరు తదితర ప్రాంతాల్లో కూరగాయల తోటలు సాగు చేస్తుంటారు. అయితే కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో తోటలు నీటి ఎద్దడితో ఎండిపోయాయి. ఇక్కడి నుంచే వివిధ ప్రాంతాల రైతుబజారులకు కూరగాయలు సరఫరా అవుతాయి. ప్రస్తుతం డిమాండ్‌కు తగట్టు సరఫరా కాకపోవడంతో ఇతర జిల్లాల నుంచి కూడా దిగుమతి చేస్తున్నారు. దీంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.

ఇష్టారాజ్యంగా వ్యవహారం

ఏప్రిల్‌లో రైతుబజారులో ఉన్న ధరలను ప్రస్తుతం ఉన్న వాటితో పోల్చితే చాలా వరకు పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రజలు కూరగాయలు కొనడానికి బెంబేలెత్తిపోతున్నారు. రైతుబజారుల్లో కొంత పర్వాలేదు కానీ బహిరంగ మార్కెట్లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆకుకూరల తోటలు ఎండిపోవడంతో వాటి ధరలు పెరిగాయి. తోటకూర, గోంగూర మాత్రమే మార్కెట్‌కు వస్తున్నాయి. పాలకూర, మెంతికూర, చుక్కకూర తగ్గిపోయాయి.

కూరగాయలు (కిలో) (రైతుబజారులో)	ఏప్రిల్ నెల	ప్రస్తుతం (జులై)	బహిరంగ మార్కెట్లో..
టమాటా	19	33	40
వంకాయ	22	27	35
బెండ	16	20	30
పచ్చిమిర్చి	22	75	90
బీర	30	26	35
క్యారెట్	30	42	50
దొండ	20	26	35
బంగాళదుంప	27	29	35
దోస	24	16	25
కాకర	24	30	40

బందరు రైతుబజారులో కూరగాయలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

అందుబాటులో కూరగాయలు

బయట బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు ఎక్కువగా ఉండటంతో రైతుబజారుకు వచ్చే వినియోగదారుల సంఖ్య పెరిగింది. దీంతో వారికి అవసరమైన కూరగాయలను అందుబాటులో ఉంచేలా కృషి చేస్తున్నాం. రోజుకు 200 నుంచి 250 క్వింటాళ్ల వరకు విక్రయిస్తున్నాం. - బలి చక్రవర్తి, ఎస్టేట్ అధికారి, మచిలీపట్నం రైతుబజారు

అభివృద్ధి పనుల పరిశీలన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : బంటుమిల్లి బస్టాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు గురువారం పరిశీలించారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో బస్టాండ్‌లోకి రాకపోకలు సాగించడానికి వీలుగా సిమెంటు రోడ్లు, తదితర నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించడంతో పాటు ఇంజినీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యార్థినికి అభినందన

మౌనిక

చినపాండ్రాక (కృత్తివెన్ను), న్యూస్‌టుడే : మండలంలోని చినపాండ్రాక జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి చదివి 567 మార్కులు సాధించిన గరికిముక్కు మౌనిక ఒంగోలులోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు ఎంపికైనట్లు ఎంఈవో ఎస్‌కేడీవీ ప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. గత నెలలో షైనింగ్ స్టార్ కింద రూ.20 వేల నగదు బహుమతిని మౌనిక అందుకున్నట్లు ఎంఈవో చెప్పారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెడన, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధి ముచ్చిలిగుంటలో గురువారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయాన్ని కోరారు. అవినీతి రహిత పాలన అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తెదేపా మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముచ్చిలిగుంటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, పక్కన నాయకులు

పెడన, న్యూస్‌టుడే : మండల పరిధి చేవేంద్రకు చెందిన దివంగత సైనికుడు సాదరబోయిన నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం 300 గజాల స్థలాన్ని మంజూరు చేసింది. దీనికి సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం పెడనలోని తమ కార్యాలయంలో సైనికుడి భార్య మంగాదేవికి అందజేశారు. బందరు మండలం రుద్రవరంలోని హౌసింగ్ లేఔట్‌లో ఈ స్థలాన్ని మంగాదేవి పేరిట కేటాయించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి కల్యాణ వీణ, తహసీల్దార్ అనిల్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు. 2024 జూన్ 29న లద్దాఖ్‌లో జరిగిన పడవ ప్రమాదంలో నాగరాజు మృతి చెందారు.

నాయకత్వ లక్షణాలపై శిక్షణ అవసరం

ప్రసంగిస్తున్న సుహాసిని, పక్కన ఉద్యోగులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : శిక్షణ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పరిశీలకురాలు సుహాసిని అన్నారు. మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను గురువారం ఆమె సందర్శించారు. ఇందులో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ హెచ్‌ఎంలకు నాయకత్వ లక్షణాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలల నిర్వహణలో హెచ్‌ఎంలే కీలకమన్న విషయాన్ని గుర్తించుకోవాలని చెప్పారు. పెడన ఎంఈవో హరనాథ్, సమగ్ర శిక్షా ఏఎంవో శ్యామ్, రిసోర్సుపర్సన్లు తదితరులు ప్రసంగించారు.

'జగన్‌కు మానసిక వ్యాధి ముదిరింది'

మాట్లాడుతున్న గోపిచంద్, నేతలు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : అధికారం కోల్పోయిన జగన్‌రెడ్డికి మానసిక వ్యాధి ముదిరి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్ మండిపడ్డారు. శిడింబి అగ్రహారంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్, ఆయన అనుచర వర్గం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తరచూ జగన్‌రెడ్డి, మాజీ మంత్రి పేర్ని నాని చంద్రబాబు వయసు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జగన్, ఆయన తరహలో రామతీర్థం కొండ, అలిపిరి మెట్లు ఎక్కాలంటే జగన్ మరో జన్మ ఎత్తాలన్నారు. రాష్ట్రంలో అరాచకం సృష్టించాలన్న లక్ష్యంతో జగన్, ఆయన వీరాభిమానులు తీరు మార్చుకోవాలన్నారు. మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి [illegible] పాల్గొన్నారు.

శ్రమదానంతో మేలు

కాలువ గట్లపై పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సత్యనారాయణ, పలువురు రైతులు

ఒన్నూర్ కానూరు(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : మచిలీపట్నం మండలం ఒన్నూర్ కానూరులో తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం కాలువ గట్లపై పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపట్టారు. సార్వా పంటకు కాలువల్లో ప్రవాహానికి అడ్డం లేకుండా రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివి మహేష్, బొలిశెట్టి నాని, గోపు వెంకట రమణ, జొన్నల నాగమల్లేశ్వరరావు, సిద్ధిరెడ్డి పాండు, బొట్ల రాజేష్ తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని పలు ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలరామునిపేట రామాలయంలో విశేష పూజలు, అన్నసమారాధన కార్యక్రమం చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే ప్రతినిధి పిల్లరికోట్ శ్రీ వారాహి తదితరులు పర్యవేక్షించారు. త్రిశక్తి పీఠంలో సువాసినులు సారె సమర్పించి వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు.

త్రిశక్తి పీఠంలో పూజలు చేస్తున్న సువాసినులు

మహాలక్ష్మి, బలుసులమ్మకు ఆషాఢ సారె సమర్పణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల పరిధి నాగేశ్వరరావుపేటలోని మహాలక్ష్మి అమ్మవారికి, మల్లేశ్వరంలో బలుసులమ్మ వారికి ఆయా గ్రామస్థులు ఆషాఢ మాసం సందర్భంగా పలువురు మహిళలు సారె సమర్పించారు. ఆయా దేవాలయాల వద్ద విశేష పూజలు నిర్వహించారు.

నిఘా లోపించి.. యథేచ్ఛగా సంచరించి

పెడన, న్యూస్‌టుడే

మున్సిపల్ రక్షిత తాగునీటి పథకానికి రక్షణ కరవైంది. నిషేధిత ప్రాంతంగా అధికారులు ప్రకటించినప్పటికీ నిఘా లోపించి బయట వ్యక్తులు లోపల యథేచ్ఛగా సంచరిస్తున్నారు. కొంతమంది మద్యం తాగుతుండగా మరికొందరు జూద కేంద్రంగా మార్చేశారు. 1998లో హెడ్ వాటర్ వర్క్స్ పెడనలో ఏర్పాటైంది. దాదాపు అయిదు ఎకరాల్లో విస్తరించిన ఈ మంచినీటి పథకానికి కాలక్రమంలో నిర్వహణ లేక సరిహద్దులు కనుమరుగయ్యాయి. ఈ ప్రాంగణంలో దట్టంగా మొక్కలు పెరగడంతో విషసర్పాల సంచారం పెరిగింది. 35 వేల మంది జనాభాకు దీని నుంచే నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న పథకానికి రక్షణ లేకపోయింది. వాటర్ వర్క్స్ ప్రధాన మార్గానికి ఇప్పటి వరకు గేటు ఏర్పాటు చేయలేదు. సరిహద్దున గతంలో చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ కనుమరుగైంది. ఫలితంగా బయట వ్యక్తులు లోనికి ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

గేటు లేని హెడ్‌వాటర్ వర్క్స్ ప్రవేశ మార్గం

దీర్ఘకాలంగా ఇదే పరిస్థితి

వాటర్ వర్క్స్‌లో దాదాపు పదేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. పట్టణానికి దూరంగా రామరాజుపాలెం కాలువ సరిహద్దున ఉన్న ఈ పథకంలో కాంట్రాక్టు ఉద్యోగులు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తిస్తారు. షిఫ్టుకు ఒకరి వంతున ఇక్కడ ఉంటారు. బయట వ్యక్తుల సంచారంతో సిబ్బంది రాత్రి సమయంలో భయభ్రాంతులకు గురవుతున్నారు. తమకు ప్రాణ భయం కూడా ఉంటోందని వారు వాపోతున్నారు. వాటర్ వర్క్స్‌లో ఫిల్టర్ ప్లాంట్, సెటిల్మెంట్ ట్యాంకులు ఓపెన్‌గా ఉంటాయి. ఈ పరిస్థితులు ఉద్యోగుల్ని మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.

జూద కేంద్రంగా మారినా నియంత్రణ కరవు

ప్రతిపాదనలు సిద్ధం

బయట వ్యక్తుల సంచారంపై ఇప్పటికే పోలీసులకు సమాచారం ఇచ్చాం. వాటర్ వర్క్స్‌కు ఫెన్సింగ్ ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో సమస్య పరిష్కారమవుతుంది. సిబ్బందికి ఇబ్బంది లేకుండా చేస్తాం. - కాగిత సీతారామాంజనేయులు, ఏఈ, పెడన

దమ్ము ట్రాక్టర్లతో రహదారులు ధ్వంసం

ఎమ్మెస్కేలకు సూచనలు ఇస్తున్న అధికారులు

ఖడన, న్యూస్‌టుడే : దమ్ము చక్రాల ట్రాక్టర్లు రక్షణ లేకుండా రహదారులపై తిరిగితే మోటారు వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాధికారి(డీటీవో) పి.మురళీధర్ స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు(ఎమ్మెస్కే), వీఆర్వోలతో ఆయన గురువారం సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పెడన మండలంలో దమ్ము ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తున్నాయని ఫలితంగా ఇటీవల నిర్మించిన రహదారులు సైతం ధ్వంసమవుతున్నట్లు జిల్లా కేంద్రానికి ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై రెవెన్యూ, రవాణా శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారని డీటీవో చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ అనిల్ కుమార్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోండి

శిబిరాన్ని పరిశీలిస్తున్న ఏడుకొండలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం అనేక సేవలు అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని సహిత విద్య ఇన్‌ఛార్జి సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు అన్నారు. గురువారం నగరంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. క్రమం తప్పకుండా చిన్నారులను శిబిరాలకు తీసుకురావడం ద్వారా సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్నారులకు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన ఉపకరణాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్ట్ నాగమల్లేశ్వరరావు, రిసోర్సుపర్సన్లు స్వాతి, రాధ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

గుడివాడ, న్యూస్‌టుడే : ఏజీ బీఎస్సీ చదువుతున్న గుడివాడకు చెందిన జొన్నలగడ్డ చందన చరిష్మాకు కళాశాల ఫీజు నిమిత్తం అవసరమైన రూ.33 వేలు గవిర్నేని ఛారిటబుల్ ట్రస్టు పేరున రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ కౌన్సిలర్ బాబూ శ్రీకర్ గురువారం విద్యార్థి తల్లికి అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు, కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

అంగన్‌వాడీ కేంద్రంలో సభ్యులు, అధికారులు

గూడూరు, న్యూస్‌టుడే : స్వచ్ఛ సర్వేక్షణ్ బృంద సభ్యులు గూడూరులో గురువారం పర్యటించారు. బృంద సభ్యులు కోటేశ్వరరావు, రవివర్మ, సుధీర్ స్థానిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. తాగునీటి వసతి, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకులు కేటాయించే క్రమంలో ఆయా ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. దీంతో పాటు గ్రామంలో పలువురితో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. జిల్లా నీటి, పారిశుద్ధ్య కమిటీ ప్రతినిధులు సీహెచ్ అనిల్, కె.పవన్, సర్పంచి లింగం సులోచనారాణి, ఈవోపీఆర్డీ పి.రాజేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జన్నురేవతి, పంచాయతీ కార్యదర్శి టీవీవీ భాస్కరరావు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

బాధ్యతలు స్వీకరిస్తున్న ఛైర్మన్, ఇతర సభ్యులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని శివగంగ పీఏసీఎస్ ఛైర్మన్ పిప్పళ్ల వెంకట కాంతారావు అన్నారు. గురువారం ఆయనతో పాటు డైరెక్టర్లు వడ్లమూడి వెంకట సుబ్బారావు, హేమశ్రీ బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, పినిశెట్టి ఛాయాదేవి, నాయకులు గొర్రెపాటి గోపిచంద్, ఇలియాస్ పాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, ముద్రగడ్డ నాని, వడ్లమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కమిటీ సభ్యులను సత్కరించి అభినందనలు తెలిపారు.

ప్రకృతి సేద్యం..కాలుష్య రహితం

పెడన, న్యూస్‌టుడే : ప్రకృతి సేద్యాన్ని విస్తరించేందుకు రైతుల్లో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ మచిలీపట్నం ఏడీఏ ఎన్.రమాదేవి సూచించారు. ప్రకృతి సేద్యంపై ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ సంస్థ ఆధ్వర్యంలో పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని వ్యవసాయ సహాయకులకు(వీఏఏ) మూడ్రోజుల శిక్షణ గురువారం ప్రారంభమైంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్లో నిర్వహించిన ఈ శిక్షణలో ప్రకృతి సేద్యం ఆవశ్యతపై వీఏఏలకు అవగాహన కల్పించారు. బందరు డివిజన్ ప్రకృతి సేద్య డీపీఎం మల్లేశ్వరీ, రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె.శ్రీనివాసరావు, మండల ఏవో సజ్జా జెన్నీ, శిక్షకులు పాల్గొన్నారు.

వీఏఏలకు అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోండి

ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘ నాయకులు

బంటుమిల్లి, కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలంలోని మునిపెడ, నీలిపూడి, పెందుర్రు గ్రామాల్లో రైతు సంఘ నాయకులు గురువారం పర్యటించి మాట్లాడారు. ఇప్పటికే రైతులు దాదాపు ఎకరానికి రూ.7 వేలు ఖర్చు చేశారని, సాగునీరు అందక పోవడంతో నారు మళ్లు, వెదజల్లే పంట పొలాలు ఎండుతున్నాయని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సాగునీరు విడుదల చేయాలని కోరారు. అన్నదాతలతో పాటు కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రాష్ట్ర మత్స్య కార్మిక సంఘ కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల రైతు సంఘ కార్యదర్శి లంకదాసుల అజయ్‌ఘోస్ తదితరులు పాల్గొన్నారు

నిందితులపై చర్యలు తీసుకోవాలి

కొవ్వొత్తుల ర్యాలీలో వైకాపా శ్రేణులు

పెడన, న్యూస్‌టుడే : జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై గుడివాడలో దాడి జరిగిందని ఆరోపిస్తూ వైకాపా శ్రేణులు గురువారం రాత్రి పెడనలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇందులో కృత్తివెన్ను జడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి, పెడన ఎంపీపీ రాజులపాటి వాణితో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు. దాడికి పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నియామకం

గూడూరు, న్యూస్‌టుడే : ఏపీటీఎఫ్(257) గూడూరు మండల నూతన కార్యవర్గ నియామక కార్యక్రమాన్ని గురువారం మచిలీపట్నంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సంఘ మండల అధ్యక్షుడిగా కరామత్ అలీ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలిగా వి.అరుణ జ్యోతిలను నియమించారు.

కమిటీల ఏర్పాటులో జాప్యం తగదు

నరసింగరావును సన్మానిస్తున్న పలువురు నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: గ్రామ స్థాయి నుంచి అన్ని కమిటీలూ త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి జలదంకి నరసింగరావు అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులతో నగరంలోని చిత్రకళా సంసద్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. జాప్యం చేయకుండా కమిటీలు పూర్తి చేయాలని, బాధ్యతాయుతంగా పని చేసే వారికి కమిటీల్లో చోటు కల్పించాలని సూచించారు. దీంతో పాటు అన్ని చోట్లా ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి దినేష్‌తో పాటు నాయకులు సిద్దెల జయరాజు, చిట్టూరి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు నరసింగరావును సత్కరించారు.

మలుపు..ప్రమాదాలకు నెలవు

ప్రమాదకరమైన మలుపుల వద్ద, రోడ్డు అంచుల వెంబడి జిల్లేడు, తుమ్మ, ఇతర చెట్లు పెరిగాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కానరాక చోదకులు ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని మల్లేశ్వరం శివారు నుంచి జాతీయ రహదారి 216లోని నాలుగు రోడ్ల కూడలికి చేరుకునే ప్రాంతంలో ఈ సమస్య ఉంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వాటిని తొలగింపజేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బంటుమిల్లి

ఇలాగైతే రాకపోకలు ఎలా?

నగరంలోని కోనేరు సెంటరు నుంచి ఐదు రోడ్ల కూడలికి వెళ్లే దారిలో వాహనాలను రహదారిపై నిలపడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దుకాణాలకు సరకులు తీసుకొచ్చిన లారీలు, వ్యాన్‌లను రోడ్డుపై నిలిపి వాటిని దిగుమతి చేస్తున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఎప్పటి నుంచో ఈ సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మాట్లాడుతున్న రాఘవరావు

ధ్యానం సర్వరోగ నివారిణి

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ధ్యానం సర్వరోగ నివారిణి అని ధ్యాన గురువు జక్కా రాఘవరావు అన్నారు. గురువారం ప్రసాదంపాడులోని సాయిబాబా ఆలయంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో ధ్యాన సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు జక్కా రాఘవరావు ఆధ్యాత్మిక శాస్త్ర జ్ఞానంపై అవగాహన కల్పించారు. నిర్వాహకులు వాణిశ్రీ, కాత్యాయని, భద్రమ్మ, ధ్యానులు పాల్గొన్నారు.

పీ-4 జాబితాలపై గ్రామసభలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పీ-4 లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేసేందుకు వీలుగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. మొత్తం 27 గ్రామ పంచాయతీల్లో మూడ్రోజుల పాటు ఈ సభలు నిర్వహించేలా అధికారులు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా తొలిరోజు 10 గ్రామాల్లో సభలు నిర్వహించారు. జాబితాల్లో నమోదు చూసిన కుటుంబాల్లో కొన్నిచోట్ల అనర్హులు ఉన్నారని, మరికొన్ని చోట్ల అర్హులు ఉన్నా పరిగణనలోకి తీసుకోలేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి తుది జాబితాలు రూపొందిస్తున్నట్లు ఎంపీడీవో జోగేశ్వరరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

◆ కానూరు పిన్నమనేని టీచర్స్ కాలనీలో కొన్ని రోజులుగా డ్రెయినేజీలో మురుగు తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, కానూరు**

యంత్రాలకు తుప్పు.. ప్రజారోగ్యానికి ముప్పు

దోమల బెడదతో ప్రజల ఇబ్బందులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

వర్షాకాలం వచ్చేసింది. ప్రస్తుతానికి అడపాదడపాగానే వానలు పడుతున్నా.. రానున్న రోజుల్లో పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ గ్రామ పంచాయతీల్లో తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే అన్ని చోట్ల దోమల విజృంభణ ఎక్కువైంది. వీటి కారణంగా మలేరియా, డెంగీ, గన్యా, ఇతర విష జ్వరాల వ్యాప్తికి ఆస్కారం ఉంది. గతేడాది గన్యా ప్రభావంతో గ్రామాల్లో వందల సంఖ్యలో ప్రజలు మంచాన పడ్డారు. ఈ క్రమంలో అధికారులు స్పందించి దోమల నివారణకు వీలుగా ఫాగింగ్ ప్రక్రియ తరచూ చేపట్టేలా కార్యాచరణ ప్రారంభించాలి.

బాపులపాడులో నిరుపయోగంగా ఫాగింగ్ యంత్రం

ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ యంత్రాల ద్వారా దోమల నిర్మూలనకు పొగ పెట్టడం అత్యవసరం. మేజర్ పంచాయతీలు గతంలో సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాలను సమకూర్చుకోగా, స్వచ్ఛాంధ్ర మిషన్ ద్వారా ఆ తర్వాత అన్ని పంచాయతీలకు వీటిని సమకూర్చారు. కానీ వీటికి ఇంధన ఖర్చు భారమవ్వడం, నిర్వహించే కూలీల కొరతతో చాలా చోట్ల మూలన పడేయడంతో తుప్పుపట్టి పోతున్నాయి. అత్యధిక జనాభా ఉన్న రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గన్నవరం, కేసరపల్లి, ముస్తాబాద, బుద్ధవరం, ఆత్కూరు, పెద్దఅవుటపల్లి, తేలప్రోలు, మానికొండ, బాపులపాడు, వీరవల్లి, కానుమోలు, వేలేరు, కంకిపాడు, పెనమలూరు, తదితర గ్రామాల్లోనూ ఫాగింగ్ జరగడం లేదు. ప్రతి శుక్రవారం వైద్య, ఆరోగ్య సిబ్బంది వార్డుల్లో పర్యటిస్తూ వీటిపై అవగాహన కల్పిస్తున్నా.. ప్రయోజనం కన్పించడం లేదు.

అవగాహన కల్పిస్తున్నా.. వర్షాకాలం నాలుగు నెలలు

రెండు నియోజకవర్గాల్లో ఇలా..

	గన్నవరం	పెనమలూరు
మండలాలు	4	3
పంచాయతీలు	84	37
వార్డులు	914	444

గ్రామ పంచాయతీలూ శ్రద్ధ వహించాలి..

దోమల వ్యాప్తి నిర్మూలనకు అప్రమత్తమయ్యాం. అవగాహన కార్యక్రమాలతో పాటు మందులను పిచికారీ చేయిస్తున్నాం. గ్రామ పంచాయతీలు కూడా శ్రద్ధ వహించి ఫాగింగ్ నిరంతర ప్రక్రియగా చేపడితే చాలా వరకు విష జ్వరాలు నియంత్రించవచ్చు. దీనిపై పీహెచ్‌సీ వైద్యుల ద్వారా లిఖితపూర్వక సూచనలు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేశాం. **- వెంకట్రాజు, గన్నవరం యూనిట్ అధికారి, మలేరియా విభాగం**

లాకుల రోడ్డులో ట్రాఫిక్ చిక్కులు

కంకిపాడు లాకుల(గొడవర్రు) రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఇక్కడ రెండు ప్రభుత్వ రంగ, మరో రెండు ప్రైవేటు బ్యాంకులు, పంచాయతీ, పీఏసీఎస్ కార్యాలయాలు, సినిమా థియేటర్లు, కూరగాయల మార్కెట్, కిరాణా దుకాణాలు, ఆటోస్టాండ్ విస్తరించడంతో వాహనాలు, పాదచారుల రద్దీ అధికంగా ఉంటుంది. మద్దూరు, రొయ్యూరు, వల్లూరు పాలెం నుంచి ఇసుక వాహనాలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి అంచుల్లో ఆక్రమణలు, వాహనాలను ఇష్టానుసారం నిలపడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. వాహనాలు ఢీకొనడంతో తరచూ చోదకుల మధ్య వాగ్వాదాలు, ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కంకిపాడు**

రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పీఏసీఎస్‌లు పనిచేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. తెన్నేరు పీఏసీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే.. పీఏసీఎస్ అధ్యక్షుడిగా గద్దె నాగేశ్వరరావు, డైరెక్టర్లు సూరపనేని మురళి, కొండవీటి శ్రీనులను అభినందించి వారితో పదవీ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, ఏఎంసీ అధ్యక్షుడు అన్నే ధనయ్య, గొంది శివరామకృష్ణప్రసాద్, తుమ్మలపల్లి హరికృష్ణ, పీతా గోపీచంద్ పాల్గొన్నారు.

పెదఓగిరాల(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెద ఓగిరాల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్‌పర్సన్‌గా మున్నంగి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లుగా ఓదూరి సాంబశివరావు, మార్గాని శివకుమారి గురువారం పదవీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, పెద ఓగిరాల, ఆకునూరు సర్పంచులు టి.లక్ష్మి, గోలి వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నున్న, న్యూస్‌టుడే: నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి సంఘం(పీఏసీఎస్) వ్యాపార లావాదేవీలను రూ.100 కోట్లకు పెంచేలా లక్ష్యం పెట్టుకున్నట్లు సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న సొసైటీ ప్రస్తుతం రూ.77 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని. . దీనిని రూ.100 కోట్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ ఛైర్మన్‌గా కలకోటి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లుగా పామర్తి శ్రీనివాసరావు, గంపా శ్రీనివాస్ యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్, సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి భూక్య శ్రీనివాసరావు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చీఫ్ మేనేజర్ సీవీ శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్నరామారావు తదితరులు పాల్గొని వారిని అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

కానూరు: సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు: మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ వైవీబీ

కానూరు, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలక సంఘ పరిధిలోని అన్ని సర్కిల్స్‌ను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం కానూరు పిన్నమనేని టీచర్స్ కాలనీలో రూ.19.90 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్య క్రమంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. అనంతరం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించి..ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అనుమోలు ప్రభాకరరావు, యార్లగడ్డ సుచిత్ర, దోనేపూడి రవికిరణ్, కంజం వెంకటేశ్వరరావు, తాతపూడి గణేష్ పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు 16వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక హనుమాన్‌నగర్‌లో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

ముదునూరు(ఉయ్యూరు గ్రామీణం): ముదునూరులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. పామర్రు నాగరాజు, మొవ్వ జ్ఞానశేఖర్, మలినేని రంగ ప్రసాద్ పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె

పెనమలూరు నుంచి ఇంద్రకీలాద్రికి తరలివెళుతూ..

కంకిపాడులో సమర్పించిన మహిళలు

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడు డ్యూటీపాక సమీప కోదండ రామాలయంలోని సీతమ్మ వారికి గురువారం రాత్రి ఆషాఢ సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు సారె, చీరలు సమర్పించేందుకు పెనమలూరు కూడలి సమీపంలోని సాలిపేట మహిళలు గురువారం భారీగా తరలివెళ్లారు. ముందుగా వారంతా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు వాయిద్యాలు, కోలాట మేళతాళాల నడుమ, మంగళవాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు.

దుస్తులు, దుప్పట్ల పంపిణీ

పెనమలూరు, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన గంగూరు మాజీ సర్పంచి రిజ్వాన్ పాషా వర్ధంతి కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, దుప్పట్లు, కండువాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిజ్వాన్ పాషా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా కాక ఇక్కట్లు

ఆకునూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఆకునూరులో తాగునీటి సరఫరా చేసే పైపులైన్ల పనులు నిర్వహిస్తున్నారు. సాయంత్రానికి వారిచ్చిన సమాచారం మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది వాటర్ ట్యాంకు నుంచి నీటిని కుళాయిలకు వదులుతారు. గురువారం చేపట్టిన పనులు అసంపూర్తిగా వదిలేయడంతో నీటి సరఫరా చేయలేదు. దీంతో ఇబ్బందులు పడినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఘనంగా కార్మెల్ మాత మహోత్సవాలు

కానూరు, న్యూస్‌టుడే: కానూరు కార్మెల్ మాత మహోత్సవాలు ఫాదర్ సలివేంద్రశౌరి నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. కార్యక్రమంలో ఫాదర్ కెవిన్, ఆంథోని, పెద్ద ఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఫాదర్ కెవిన్, ఆంథోని తదితరులు

పార్కింగ్ సమస్యకు మోక్షం

స్పందనకు వందనం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గన్నవరం రైతు బజారులో సుదీర్ఘ కాలం నుంచి నెలకొన్న పార్కింగ్ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏళ్ల కిందటే రైతు బజారును అందుబాటులోకి తీసుకువచ్చినా.. వినియోగదారులు వాహనాలు నిలిపేందుకు సదుపాయం లేకుండా పోయింది. ప్రాంగణంలో ఖాళీ స్థలం ఉన్నప్పటికీ మెరక చేయకపోవడంతో వాహనాలు నిలిపేందుకు సాధ్యపడలేదు. ఈ విషయాన్ని 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' ద్వారా రైతు బజారు ఈవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, మిగతా నిర్వహణ, వసతుల కల్పనకు వీలుగా రూ.13 లక్షలు కేటాయించారు. గత రెండు రోజులుగా పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

రైతు బజారులో వాహనాలు నిలిపేందుకు వీలుగా చేశారిలా..

రాకపోకలకు విఘాతం.. అదుపు తప్పితే ప్రమాదం!

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

16వ జాతీయ రహదారిపై బొమ్ములూరు టోల్‌ప్లాజా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆరు వరుసలుగా విస్తరించిన తర్వాత ఇక్కడ లారీలు ఆగేందుకు వీలుగా ఎన్‌హెచ్ఏఐ అధికారులు ట్రక్ లే బై సౌకర్యం కల్పించారు. దీంతో హోటళ్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తాత్కాలిక దుకాణాలు లెక్కకు మించి ఏర్పాటయ్యాయి. కానీ ఉన్న చోటుకు మించి అధికంగా లారీలు నిలుపుతుండడంతో రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఆగిఉన్న లారీలు ఒక్కసారిగా కదలడం, కొన్ని వాహనాలు రోడ్డు మీదకు చొచ్చుకువచ్చేలా నిలపడంతో అవి వెళుతున్నాయో, ఆగాయో అర్థం కాక ప్రమాదాలు జరుగుతున్నాయి.

• రెండ్రోజుల కిందట విజయవాడ నుంచి ఏలూరు వైపు వెళుతున్న లారీ టోల్ ప్లాజా సమీపంలో ఆగిఉన్న మరో లారీని ఢీకొట్టడంతో క్యాబిన్ ధ్వంసమైంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకున్నా.. గతంలో ఈ తరహా ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అడ్డదిడ్డంగా భారీ వాహనాలు నిలపడం, హోటళ్లు, ఇతర వ్యాపారాల నిర్వాహకులు రహదారి పైనే కార్యకలాపాలు నిర్వహించడం ప్రయాణికులను గందరగోళానికి గురిచేస్తోంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా హైవే పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండ్రోజుల కిందట ప్రమాదానికి గురైన లారీ

ట్యాంకు నుంచి నీటి సరఫరాకు చర్యలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు పైలెట్ ప్రాజెక్టును అనుసంధానంగా నిర్మించి, రెండు దశాబ్దాలు నుంచి నిరుపయోగంగా ఉంటున్న రక్షిత నీటి ట్యాంకు ఎట్టకేలకు అందుబాటులోకి రాబోతుంది. ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి కృష్ణా జలాలు రావడం అసాధ్యంగా మారిన నేపథ్యంలో రూ.5 కోట్లు వెచ్చించిన పైలెట్ ప్రాజెక్టు మూలన చేరింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం బోరైనా నిర్మిస్తే ట్యాంకును ఉపయోగించుకుని గ్రామంలో నీటి కొరత నివారించవచ్చనే సంకల్పంతో.. పంచాయతీ తరఫున రూ.7 లక్షలతో బోరు నిర్మించారు. బుధవారం దీని ద్వారా ప్రయోగాత్మకంగా నీటి ప్రవాహం పరిశీలించారు. త్వరలోనే ట్యాంకు నుంచి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈవో శేషుపూర్ణేశ్వరి తెలిపారు.

బోరు ద్వారా వస్తున్న జలం

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

కంకిపాడులోని ఓ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

కంకిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు వ్యవసాయాధికారిణి ఉషారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దస్త్రాలు, నిల్వల తదితర వివరాలను సరిపోల్చారని పేర్కొన్నారు. గరిష్ఠ చిల్లర ధర నిబంధనల అమలుపై రైతులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అధికారుల బృందంలో విజిలెన్స్ డీఎస్పీ బంగార్రాజు, ఏడీఏ చంద్రశేఖర్, గన్నవరం డివిజన్ ఏవో లంకా శ్రీనివాస్ ఉన్నట్లు వెల్లడించారు.

వ్యాను ఢీకొని వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: వ్యాను ఢీకొట్టిన ఘటనలో వ్యాపారి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రజాపతినారాయ్(45) బతుకు దెరువు కోసం కొద్ది కాలం కిందట కుటుంబంతో సహా నిడమానూరుకు వలస వచ్చాడు. తోపుడు బండిపై మిఠాయి వ్యాపారం చేస్తుంటాడు. గురువారం పోరంకిలో వ్యాపారం ముగించుకొని బండితో ఇంటికి బయల్దేరాడు. పోరంకి-నిడమానూరు రహదారిలో వెనుక నుంచి అతి వేగంతో వచ్చిన వ్యాను అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రజాపతినారాయ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పిన కారు.. విద్యార్థినులకు స్వల్ప గాయాలు

పటమట: కారు రివర్స్ చేస్తుండగా అదుపుతప్పి ఢీకొట్టడంతో నలుగురు విద్యార్థినులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..న్యూఆర్టీసీ కాలనీకి చెందిన నారాయణరావు తన మనవరాలిని కళాశాల నుంచి తీసుకువచ్చేందుకు గురువారం సాయంత్రం బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారాయణ కళాశాల వద్దకు వచ్చారు. కళాశాల లోపలకు వెళ్తుండగా సెక్యూరిటీ అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. కోపంలో కారును స్పీడ్‌గా రివర్స్ చేస్తుండగా వెనుక ఉన్న విద్యార్థినులు ఆదర్శ, చిన్మయి, నవ్య, మధుప్రియలకు తగలడంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి. పార్కింగ్ చేసిన మరో కారును ఢీకొట్టారు. విద్యార్థినులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

సులభతరంగా రుణాలు

పోరంకి (కానూరు), న్యూస్‌టుడే: పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా గృహ, వాహన, విద్య, తనఖా, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీ రేట్లకే సులభతరంగా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు జనరల్ మేనేజరు వి.నీలిమ తెలిపారు. గురువారం పోరంకిలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన మెగా రిటైల్ రుణమేళా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ఆన్‌లైన్ యాప్ పీఎన్‌బీ ద్వారా కూడా రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీజీఎం పంకజ్‌కుమార్, ఏజీం రామనాథం, భిక్షపతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక రేపు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే కళాశాలలో ఈ నెల 19న సాయంత్రం 5 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎంపీడీవో విగ్గిస్ తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కాటూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: రోటరీ కంటి ఆసుపత్రి, డాక్టర్ జ్యోతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్టు సభ్యులు కె.విశ్వమోహన్, కె.శివనాగేంద్రం, అన్నే సుబ్బారావు తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

కాలువలో దూకి మహిళ ఆత్మహత్య

పెనమలూరు, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో ఓ మహిళ బందరు కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురుకు చెందిన అంబటి కుమారి(57) కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. దీనికి తోడు గుండె జబ్బు కూడా తోడవడంతో తీవ్ర అనారోగ్యం పాలైంది. ఈ నెల 16న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి చేరుకోలేదు. ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అదే రోజు రాత్రి స్థానిక లాకుల వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం తెలియడంతో కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించారు. ఆ మృతదేహం కుమారిదిగా గుర్తించారు. అనారోగ్య తీవ్రత తట్టుకోలేక తన తల్లి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుమార్తె నాగలక్ష్మి గురువారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగికి గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంకిపాడుకు చెందిన కుంభా లక్ష్మీనారాయణ రైల్వేలో పనిచేస్తుంటాడు. ఈ నెల 14న పెదపులిపాకలో బంధువుల ఇంట్లో జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యాడు. అదే రోజు అర్ధరాత్రి తిరిగి ఇంటికి కారులో బయల్దేరాడు. పోరంకిలో ఔషధాలు కొనుగోలు చేయడానికి రహదారి ఆవల ఉన్న దుకాణానికి వెళ్లాడు. తిరిగి కారు వద్దకు వస్తూ బందరు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనదారుడు అదుపు తప్పి అతడిని ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో లక్ష్మీనారాయణకు తీవ్ర గాయాలు కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు-రేపు వికాస్‌లో కార్యశాల

నున్న, న్యూస్‌టుడే: నున్న వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈ నెల 18, 19వ తేదీల్లో 'ఫస్ట్ జెన్ టాలెంట్-హెచ్‌ఆర్ కాంక్లేవ్' అనే అంశంపై కార్యశాల నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డా. పరమేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ప్రతిభను పరిశ్రమలకు పరిచయం చేసేందుకు, పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులకు వివరించేందుకు దేశంలోని అగ్రశ్రేణి సంస్థల హెచ్‌ఆర్‌లను కళాశాలకు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యశాలకు ఇతర కళాశాలల విద్యార్థులు కూడా హాజరు కానున్నారని తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

టు

శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పి. శ్రీనివాసరావు, డోర్ నెం.1-106, మసీదు దగ్గర, యనమలకుదురు, విజయవాడ-520 007, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పి. శ్రీనివాసరావు, డోర్ నెం.74-12-99, వార్డు నెం.32ఎ, మహేశ్వరి రెసిడెన్సి, ఫ్లాట్ నెం.యస్‌యఫ్-4, ఎలక్ట్రిసిటి కాలని, విజయవాడ-520 007, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, శ్రీ పుప్పాల శ్రీనివాసరావు, తండ్రి: పి. వెంకటనారాయణ, డోర్ నెం.1-106, మసీదు దగ్గర, యనమలకుదురు, విజయవాడ-520 007, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పి. శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.15, సమీప డోర్ నెం.6-54, సాయి పద్మజా నిలయం, ఫ్లాట్ నెం. జియఫ్-1, పెనమలూరు, విజయవాడ-520 007, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

అకౌంట్ నెం.39974276916- హోమ్ లోన్, 39989726788- సురక్ష, 39447672692- హోమ్ లోన్, 39449128149- సురక్ష,

సార్ / మేడమ్,

మీరు సత్యనారాయణపురం బ్రాంచి-**09001**, విజయవాడ-**520 011**, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ & స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రైల్వే వేగన్ వర్క్ షాప్ గుంటుపల్లి బ్రాంచి-**06217**, విజయవాడ-**520 011**, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి వివిధ క్రెడిట్ లోన్ ఫెసిలిటీస్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణము **ది.07-07-2025**వ తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.44,65,236.00 (అక్షరాల నలభైనాలుగు లక్షల అరవైఐదువేల రెండువందల ముప్పైఆరు రూపాయిలు మాత్రమే)** మరియు ఒప్పందపరమైన వడ్డీ తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

ప్రోపర్టీ 1

షెడ్యూల్ ఎ::- కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ పటమట సబ్‌రిజిస్ట్రార్ వారి యిలాకా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఎలక్ట్రిసిటి కాలని, పటమట గ్రామ రీ సర్వే నెం.192/5, 6, మునిసిపల్ వార్డు నెం.32ఎ, పాత అసెస్‌మెంట్ నెం.31600/553, కొత్త అసెస్‌మెంట్ నెం.248508, డోర్ నెం.74-12-99, పంచాయితి పరిధి. హద్దులు: తూర్పు: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు-47.0 అడుగులు, దక్షిణం: శ్రీ జక్కుల విజయరాజు గారి ఆస్థి-91.9 అడుగులు, పడమర: జెట్టి దివ్య గారి ఆస్థి-49.0 అడుగులు, ఉత్తరం: నల్లూరి కాశీ విశ్వేశ్వరరావు గారి ఆస్థి-86.6 అడుగులు.

ఈ నాలుగు హద్దుల మధ్య గల విస్తీర్ణం 475.33 చ॥గ॥లు లేక 397.42 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యము మరియు అనిర్దిష్టము భాగము 47.0 చ॥గ॥లు లేక 39.296 చ॥మీ॥ల స్థలం.

షెడ్యూల్ బి:- ఎ షెడ్యూల్ స్థలము లో నిర్మించబడిన మహేశ్వరి రెసిడెన్సి, రెండవ అంతస్థు, ఫ్లాట్ నెం.యస్‌యఫ్-4, అసెస్‌మెంట్ నెం.1073191788, డోర్ నెం.74-12-99, ప్లింత్ ఏరియా 720 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) 80 చ॥అడుగుల కారు పార్కింగ్ శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పుప్పాల శ్రీనివాసరావు గారికి చెందిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.1232/2021, తేది:04-02-2021, పటమట జెయస్‌ఆర్‌ఓ. హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండ, మెట్లు దక్షిణం : ఫ్లాట్ నెం. 3, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

ప్రోపర్టీ 2

షెడ్యూల్ ఎ::- కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ వారి యిలాకా పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామ పంచాయితీ పరిధి, పెనమలూరు గ్రామ రీ సర్వే నెం.231/1, ఫ్లాట్ నెం.15, సమీప డోర్ నెం.6-54. హద్దులు: తూర్పు: కలికినీడు విజయలక్ష్మీ గారి ఆస్థి-33.0 అడుగులు, దక్షిణం: ఫ్లాట్ నెం.14 యొక్క ఆస్థి-60.0 అడుగులు, పడమర: 33.0 అడుగుల రోడ్డు-33.0 అడుగులు, ఉత్తరం: ఫ్లాట్ నెం.16 యొక్క ఆస్థి-60.0 అడుగులు.

ఈ నాలుగు హద్దుల మధ్య గల విస్తీర్ణం 220.0 చ॥గ॥లు లేక 183.94 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యము మరియు అనిర్దిష్టము భాగము 35.0 చ॥గ॥లు లేక 29.26 చ॥మీ॥ల స్థలం.

షెడ్యూల్ బి:- ఎ షెడ్యూల్ స్థలము లో నిర్మించబడిన సాయి పద్మజ నిలయం, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.జియఫ్-1, ప్లింత్ ఏరియా 800 చ॥అడుగులు 100 చ॥అడుగుల కామన్ ఏరియా మరియు 100 చ॥అడుగుల కార్ పార్కింగ్, శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పుప్పాల శ్రీనివాసరావు గారికి చెందిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2298/2020, తేది:29-06-2020, కంకిపాడు జెయస్‌ఆర్‌ఓ. హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై,పడమర : ఉమ్మడి వరండ, ఉత్తరం : ఓపెన్ టు స్కై

శ్రీ పుప్పాల వెంకటేష్, తండ్రి: పి. శ్రీనివాసరావు మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తులను తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **ది.07-07-2025వ తేదీన డిమాండ్ నోటీసును** బ్యాంకుచే మీకు జారీచేయడమైనది. కానీ జారీ చేసిన నోటీసును ఋణగ్రహీత/(లు) స్వీకరించనందున **ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది.** బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం **ది:30-06-2025న** ఎన్.పి.ఎగా (మొండిబకాయి) వర్గీకరించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 17-07-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

తాగునీరు సరఫరా చేయండి

పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ శివారు ముదునూరు రోడ్డులోని ముస్లిం ఏరియాలో గత వారం రోజులుగా కుళాయిల నుంచి తాగునీరు రావడం లేదని మహిళలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. వాటర్ ట్యాంక్ నుంచి ముస్లిం ఏరియాకు నీటిని సరఫరా చేసే పైపులు పగిలిపోయాయని.. పంచాయతీ అధికారులకు చెప్పినా.. తమ గోడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతి పంపులు కూడా లేకపోవడంతో ఇంటి అవసరాల కోసం కిలోమీటరు దూరం వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పన్ను బకాయిల వసూలుపై దృష్టి

గుడివాడ, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని పన్ను బకాయిలను తక్షణం వసూలు చేయాలని గుడివాడ పురపాలక సంఘం కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘ సమావేశ మందిరంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు, వార్డు అడ్మిన్‌లతో ఆయన ఆస్తి, ఖాళీ స్థలం పన్నులతో పాటు నీటి ఛార్జీల వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని అసెస్‌మెంట్లు సర్వే చేసి తక్కువ పన్ను పడుతున్న వాటిని గుర్తించి అవసరమైన మేరకు సవరణ చేయాలన్నారు. పన్ను బకాయిలను గుర్తించి పూర్తి స్థాయిలో వసూలు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. సిబ్బందికి పీ4పై సూచనలు ఇచ్చారు.

బాగుపడేదెప్పుడో?

అధ్వానంగా ఆఫీసర్స్ క్లబ్ రోడ్డు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలోని జగన్నాథపురం ప్రాంతంలో రహదారులు పూర్తిగా ధ్వంసమై ప్రజలు నిత్యనరకం చూస్తున్నారు. పట్టణంలో అత్యంత ప్రధానమైన ఖబ్బు రోడ్డు గుంతలమయమై ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎటు చూసినా రాళ్లు తేలి దారుణంగా ఉండటంతో వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో విద్యాసంస్థలు ఉన్నాయి. రోడ్డు అధ్వానంగా ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నారు. దెబ్బతిన్న రహదారి పూర్తిగా దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను గత వైకాపా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టించుకోలేదని నివాసితులు తెలిపారు. జగన్నాథపురంలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం రహదారి అధ్వానంగా ఉంది. అలాగే ఈ ప్రాంతంలో మిగిలిన రోడ్లు కూడా మరమ్మతులకు గురికావడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కూటమి ప్రభుత్వమైనా పట్టించుకుని వీటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమష్టి కృషితోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము, పక్కన రావి

గుడివాడ, న్యూస్‌టుడే: గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారుల సమష్టి కృషి అవసరమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలో గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో సమ్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందే ప్రతి పథకం గ్రామీణ పేదలకు అందేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, తాహసీల్దారు కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు వాసే మురళీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

పెరిగిన వ్యయం.. మోయలేని భారం

అంగన్‌వాడీ సిబ్బందికి తప్పని అదనపు ఖర్చులు

కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో వాటిని భరించడం కార్యకర్తలకు భారంగా మారింది. అసలే వారి జీతాలు అంతంతమాత్రంగా ఉండగా.. కొన్నిచోట్ల భవనాల అద్దె నెలనెలా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ప్రతినెల అప్పులు చేసి వంట ఖర్చులు భరిస్తున్నారు. కొంతకాలంగా ఇవి మోయలేని భారంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వంలో చాలీచాలని ఖర్చులతో కేంద్రాలను నెట్టుకొచ్చామని, కూటమి ప్రభుత్వం పైనే ఆశలు పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. పాలకులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

పామర్రు నియోజకవర్గంలో..	
అంగన్‌వాడీ కేంద్రాలు	205
కార్యకర్తలు	205
గర్భిణులు	603
బాలింతలు	543
3-6 ఏళ్లలోపు చిన్నారులు	1962

నిధుల కేటాయింపు ఇలా..

ఈ కేంద్రాలకు వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు వండి పెట్టేందుకు కూరగాయలు, ఆకుకూరలు, టమోటాలు రోజువారీ కొనుగోలు చేయాల్సి వస్తోంది. వీటితో పాటు పసుపు, చింతపండు, కారం, పోపు సామాన్లు ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలి. వీటి కొనుగోలుకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు ఏమాత్రం సరిపోవు. కేంద్రంలో ఒక్కో చిన్నారికి బియ్యం 75 గ్రాములు, వంట నూనె 5 గ్రాములు, కందిపప్పు 15 గ్రాములు చొప్పున ఇస్తున్నారు. ఇక కూరగాయలు, పోపుల నిమిత్తం రూ.1.50 చొప్పున కేటాయిస్తున్నారు. ప్రస్తుతం పెరిగిన కూరగాయల ధరలతో వండి పెట్టడం భారంగా మారుతోందని, తమ చేతి నుంచి అదనంగా డబ్బులు పడుతున్నాయని అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్నారికి రోజుకు గ్యాస్‌కు 50 పైసలు చొప్పున చెల్లిస్తున్నారని, గ్యాస్ సిలిండర్ ధర రూ.887 పెట్టుకుని కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు.

● మెనూ ప్రకారం.. సోమవారం దోసకాయ పప్పు, మంగళవారం టమోటా పప్పు, పులిహోర, బుధవారం ఆకుకూర పప్పు, గురువారం కూరగాయలతో సాంబారు, శుక్రవారం బీరకాయ/సొరకాయ పప్పు, శనివారం వెజిటబుల్ బాత్ రైస్ పెట్టాలి.

వారానికి రూ.500

అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న మెనూ 2022 ఫిబ్రవరి ధరలను అనుసరించి అమలు చేస్తున్నారు. ప్రస్తుతం సరకుల ధరలు బాగా పెరిగిపోయాయి. మెనూ అనుసరించి పెరిగిన ధరల ప్రకారం వంట చేసి చిన్నారులకు పెట్టాలంటే తలకుమించిన భారంగా ఉందని సిబ్బంది వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పాత బకాయిలు పూర్తిగా చెల్లించినా. . కొత్త ధరల మేరకు బిల్లులు చెల్లిస్తే ఎటువంటి భారం ఉండదని వారు తెలిపారు. ప్రస్తుత ధరల ప్రకారం ఒక చిన్నారిపై వారానికి రూ.50 చొప్పున కేంద్రంలో 10 మందిపై రూ.500 అదనపు భారం పడుతోంది.

వేలం పాటలో రూ.67,160 ఆదాయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ దేవత లంకమ్మ అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ సమర్పించిన చీరలు, బిందెలను గురువారం ఆలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. చీరలకు రూ.62,160, ఘటాలకు రూ.15,000 వెరశి రూ.67,160 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రక్రియను దేవాదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్ పర్యవేక్షించారు.

మోపిదేవి మండలానికి అగ్రస్థానం

మోపిదేవి, న్యూస్‌టుడే: దివి వ్యవసాయ మార్కెట్ కమిటీలో మోపిదేవి మండలం నుంచి ముగ్గురికి స్థానం కల్పించి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కే దక్కుతుందని తెదేపా నాయకులు కొనియాడారు. మోపిదేవి మండలానికి చెందిన పుప్పాల ఏసు, మాతంగి వెంకటేశ్వరమ్మ, మెరకనపల్లి నరేష్‌లను పార్టీ కార్యాలయం వద్ద సత్కరించారు. ఎంపీపీ రావి దుర్గావాణి, రావి నాగేశ్వరరావు, జనార్దనరావు, బాలకోటేశ్వరరావు, రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డ గ్రామాభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని సర్పంచి దాసరి విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని చెప్పారు. ఏపీఎం శ్రీనివాస్ పాల్గొని చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలను వివరించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

గుడివాడ: ఏజీ బీఎస్సీ చదువుతున్న గుడివాడకు చెందిన జొన్నలగడ్డ చందన చరీష్మాకు కళాశాల ఫీజు నిమిత్తం అవసరమైన రూ.33 వేలు గవిర్నేని ఛారిటబుల్ ట్రస్టు పేరున రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ కౌన్సిలర్ బాబూశ్రీకర్ గురువారం విద్యార్థి తల్లికి అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కిరణ్ బాబు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పామర్రు: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద పామర్రు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి వారి నుంచి రూ.1850 అపరాధ రుసుముగా వసూలు చేశామని తెలిపారు.

కోసూరుపాలెం రుద్రభూమిపై నిర్లక్ష్యం

కోసూరుపాలెం(మోపిదేవి), న్యూస్‌టుడే: కోసూరుపాలెం రుద్రభూమి కళావిహీనంగా మారింది. దీని ఆలనా, పాలనా పంచాయతీ విస్మరించడంతో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి ప్రాంగణాన్ని ఆక్రమించాయి. దహనం చేయడానికి ఏర్పాటు చేసిన ఇనుప కమ్మి వద్దకు చేరే మార్గం కరవైంది. చేతిపంపు పనిచేయడం లేదు. శౌచాలయానికి అమర్చిన తలుపులు పాడై ఊడి వేలాడుతున్నాయి. నిరీక్షణ, కర్మలు చేసే భవనాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నాయని గ్రామస్థులు వాపోయారు. మౌలిక వసతులు మెరుగుపర్చాలని కోరుతున్నారు. అలాగే మోపిదేవి రుద్రభూమికి చేరే రహదారిని ఇరుపైపులా పెరిగిన చెట్లు అక్రమించి దారిని కమ్మేశాయి. రుద్రభూమి అభివృద్ధికి నాయకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నడవడానికీ కష్టమే..

మండలంలో మోదుమూడి ప్రధాన రహదారి కంకర తేలి భారీ గుంతలతో నరకాన్ని తలపిస్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో పాలకులు ఈ రోడ్డు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. తూర్పు కాలువపై నిర్మించిన వంతెన నుంచి మోదుమూడి వరకు రెండు కిలోమీటర్ల పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళ పలువురు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిపాలైన సంఘటనలు ఉన్నాయి. గ్రామానికి చెందిన జనసైనికులు శ్రమదానంతో గుంతలు పూడ్చినా మళ్లీ యథాస్థితికి చేరిందని, కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మోదుమూడి(అవనిగడ్డ గ్రామీణం)

దారిని కమ్మేసిన పిచ్చిమొక్కలు

కోడూరు నుంచి దింటిమెరక మీదుగా పాలకాయతిప్ప వెళ్లే రహదారిని తుమ్మచెట్లు కమ్మేశాయి. ద్విచక్ర వాహనచోదకులు ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే వీటి కొమ్మల ముళ్లు గీసుకుంటున్నాయని వాపోతున్నారు. కోడూరు నుంచి ఈ మార్గంలో అయితే 7 కి.మీ, అదే ఉల్లిపాలెం మీదుగా అయితే 13 కి.మీ ప్రయాణించాల్సి ఉంటుందని పలువురు తెలిపారు. ఎక్కువమంది రాకపోకలు సాగించే కోడూరు నుంచి దింటిమెరక మార్గంలో ఇబ్బందికరంగా మారిన తుమ్మచెట్ల కొమ్మలు తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కోడూరు(అవనిగడ్డ)

గుంతల పూడ్చివేత

పమిడిముక్కల: శ్రీరంగపురం లంకపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్టక ప్రమాదకరంగా మారడంతో, ఆయా గ్రామాల ప్రజల అభ్యర్థనపై స్పందించిన లంకపల్లికి చెందిన ఘంటా సురేష్ 2 కి.మీ. రహదారిని గుంతలు లేకుండా చదును చేయించారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చోరగుడి శ్రీరంగపురం రహదారిని కూడా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి కనీస మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి మురళీధర్

రహదారి నిబంధనలు పాటిస్తే మేలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి పి. మురళీధర్ చెప్పారు. స్థానిక ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో గురువారం రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సూచనలు చేశారు. 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమన్నారు. అతివేగం, ఓవర్‌టేక్ చేసేక్రమంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సిద్ధిక్, కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, బాబూరాజేంద్రప్రసాద్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన శ్రీనివాసరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కె.శ్రీనివాసరావు గురువారం మంత్రి నారా లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి కొద్ది సేపు ముచ్చటించారు. లోకేశ్ యువగళం పాదయాత్ర అనుభవాలతో కూడిన ది వాయిస్ ఆఫ్ పీపుల్ పుస్తకాన్ని శ్రీనివాసరావుకు బహూకరించారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

కూచిపూడి, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలతో, చీడపీడలతో నష్టం లేకుండా రైతు ఆర్థికంగా ఎదిగేందుకు ఆయిల్‌పామ్ సాగు దోహదపడుతోందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.జ్యోతి అన్నారు. కూచిపూడిలో ఘంటసాల వెంకటరత్నానికి చెందిన పొలంలో ఉద్యానశాఖ, 3ఎఫ్ ఆయిల్‌పామ్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పామాయిల్ మొక్కలు నాటారు. పంట సాగుకు అందించే రాయితీలు, సౌకర్యాలను వివరించారు. 3ఎఫ్ ఆయిల్‌పామ్ కంపెనీ ఏజీయం యు.విక్రమ్‌రాజ్, రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ కృష్ణాజిల్లా ప్రాజెక్టు డైరెక్టరు బీఈ రత్నాచార్యులు, ఘంటసాల కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ మంజువాణి, సర్పంచి కొండవీటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ

పొట్లూరి రాజారావుకు అభినందనలు తెలుపుతున్న గ్రామస్థులు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మండలం కొమరవోలు పీఏసీఎస్ నూతన అధ్యక్షుడిగా పొట్లూరి రాజారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడు, డైరెక్టర్లుగా ఎంపికైన కె.రాఘవులు, రంగారావును గ్రామస్థులు అభినందించారు. పీఏసీఎస్ కార్యదర్శి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. స్థానిక లైన్ బజారులో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తోట్లవల్లూరు గ్రామంలోని లైన్ బజారు, బేబి సెంటర్, రజకపేట ప్రాంతాల్లోని లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.25,62,924 నిధులతో మూడు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా సుమారు 800 కుటుంబాలకు లోవోల్టేజ్ సమస్య లేకుండా చేశామన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అవనిగడ్డ: వంతెన కూడలిలో ఆంజనేయస్వామి గుడి వద్ద సారెతో మహిళలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఆర్యవైశ్యులు గురువారం గ్రామ దేవత లంకమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆషాఢ సారె సమర్పించారు. అమ్మవారికి పూజలు చేసి, పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, పట్టు వస్త్రాలు, చలిమిడి, మిఠాయిలు సమర్పించారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం

ఉభయ దేవేరులతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

గణపతికి తొలి పూజ చేస్తున్న ఆలయ డీసీ, వేదపండితులు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోహినీపురంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పట్టు పవిత్రోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు బుద్ధ పవనకుమార్‌శర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, కొమ్మూరి ఫణిశర్మలు ఈ క్రతువు నిర్వహించారు. ఆలయ ఉప కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావు, పర్యవేక్షకుడు అచ్యుత మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడి బయటపడుతున్న ఇనుప చువ్వలు

మెట్లు విరిగిపోయి వేలాడుతూ..

కూలకుండానే కళ్లు తెరవండి

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: స్థానిక మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. పిల్లర్లు, ట్యాంకు కింది భాగంలో పెచ్చులూడి ఇనుప చువ్వలు బయట పడుతున్నాయి. 1.20 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ ట్యాంకును సుమారు 20 ఏళ్ల కిందట కోడూరులో నిర్మించారు. ఇప్పటి వరకు ప్రజల దాహార్తిని తీర్చుతున్న ఈ ట్యాంకుకు అధికారులు కనీస మరమ్మతులు కూడా చేయకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. ట్యాంకు పూర్తిగా దెబ్బతినకముందే మరమ్మతులు చేయిస్తే మరికొంత కాలం ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు ఇప్పటికైనా దీనిని మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నాయకత్వ లక్షణాలపై శిక్షణ అవసరం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : శిక్షణా కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పరిశీలకురాలు సుహాసిని అన్నారు. మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. ఇందులో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ హెచ్‌ఎంలకు నాయకత్వ లక్షణాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలల నిర్వహణలో హెచ్‌ఎంలే కీలకమన్న విషయాన్ని గుర్తించుకోవాలని చెప్పారు. పెడన ఎంఈవో హరనాథ్, సమగ్ర శిక్షా ఏఎంవో శ్యామ్, రిసోర్సుపర్సన్లు తదితరులు ప్రసంగించారు.

కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం

వెంట్రప్రగడలో...

పామర్రు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో ఉత్సాహంగా జరుగుతోంది. గురువారం తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రజల ఇళ్లకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో పేదలందరికీ న్యాయం జరుగుతోందని వారు పేర్కొన్నారు. కోడూరు మండలం జరుగువానిపాలెంలో మండల తెదేపా అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, అవనిగడ్డలో యాసం చిట్టిబాబుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం

కోడూరు: జరుగువానిపాలెంలో ప్రచారం చేస్తున్న శ్రీనివాసరావు తదితరులు

అవనిగడ్డ ఒకటో వార్డులో..

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక, న్యూస్‌టుడే: దివి ఏఎంసీ పాలకవర్గ సంక్షేమానికి, యార్డు అభివృద్ధి కోసం పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తెదేపా నేత కొల్లూరి వెంకటేశ్వరరావు నూతన ఏఎంసీ ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా రాజనాల వీరబాబు, డైరెక్టర్లుగా జరుగు ఆదినారాయణ, కారాని సరస్వతి, కొక్కిలిగడ్డ లక్ష్మీకుమారి, మంగళగిరి శ్రీనివాసరావు, మాతంగి వెంకటేశ్వరమ్మ, పిల్లి మల్లీశ్వరి, పిరాటి శిరీష, పుప్పాల ఏసు, షేక్ పర్వీనా, తలశిల లలిత, మెరకనపల్లి నరేష్‌బాబు, ఉప్పల శివరాఘవ వరప్రసాద్, విశ్వనాథపల్లి సోమేశ్వరరావులతో నాగాయలంక మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా పరిశీలకుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు ఏకపక్షంగా విజయాలు సాధించాలని నేతలకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండల బాలవర్ధిరావు, తుమ్మల చౌదరి బాబు, చిలకపూడి పాపారావు, బొబ్బా గోవర్ధన్, కూటమి నేతలు, కార్యకర్తలు, మార్కెట్ యార్డు ఏడీ ఎల్.దేవానందం, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా శోభన్‌బాబు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా మండలం పరిధి జుఝువరానికి చెందిన తెదేపా సీనియర్ నేత జన్ను శోభన్‌బాబును పార్టీ అధిష్ఠానం గురువారం ప్రకటించింది. శోభన్‌బాబు 1988లో తెదేపాలో చేరగా నాటి నుంచి 2001 వరకు పాలకేంద్రం అధ్యక్షుడిగా పనిచేశారు. 1995 నుంచి 2001 వరకు గ్రామ సర్పంచిగానూ ప్రజలకు సేవలు అందించారు. 2005 నుంచి 2019 వరకు దాదాపు 14 ఏళ్లపాటు పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికై రైతులకు సేవలు అందించగా.. ప్రస్తుతం తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించిన తెదేపా అధిష్ఠానం ప్రస్తుతం ఏఎంసీ ఛైర్మన్‌గా ఎంపికచేసింది.

సంస్మరణ కార్యక్రమంలో మొక్కల పంపిణీ

కార్యక్రమంలో తులసీరత్నం కుటుంబ సభ్యులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించేలా విశ్రాంత ఆర్టీవో నాదెళ్ల శివరామకృష్ణ. కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు పీహెచ్‌సీ స్థలదాత తులసీరత్నం సంస్మరణ కార్యక్రమం గురువారం పురిటిగడ్డలో నిర్వహించారు. మాతృమూర్తి గుర్తుగా శివరామకృష్ణ తన బంధుమిత్రులకు వెయ్యి పూలు, పండ్ల మొక్కలు పంచి పెట్టారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే : తులసీరత్నం సేవాభావం స్ఫూర్తిదాయకమని నిడుమోలు మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య అన్నారు. వితరణశీలి, ఆధ్యాత్మికవేత్త తులసీరత్నం ఇటీవల మరణించగా గురువారం సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి. పురిటిగడ్డ వచ్చిన రామయ్య.. తులసీరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుమారుడు శివరామకృష్ణను పరామర్శించారు.

సేవలు సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం అనేక సేవలు అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని సహిత విద్య ఇన్‌ఛార్జి సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు అన్నారు. గురువారం నగరంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. క్రమం తప్పకుండా చిన్నారులను శిబిరాలకు తీసుకురావడం ద్వారా సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్నారులకు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన ఉపకరణాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్ట్ నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

(c) eenadu

నగరవాసికి ఉపశమనం...

గత 10 రోజులుగా ఎండలు మండిపోవడంతో విపరీతమైన ఉక్కపోతతో జనం అవస్థలు పడ్డారు. గురువారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై దాదాపు అరగంట పాటు కురిసిన వర్షంతో నగరవాసులు వేడి నుంచి ఉపశమనం పొందారు.. ఉదయం ఎండగా ఉండి అనుకోకుండా కురిసిన వర్షంతో కాస్తంత ఇబ్బందులు తప్పలేదు.

– ఈనాడు, అమరావతి

ఆషాఢ సారె.. అందుకోమాయమ్మ..

ఆషాఢ మాసం సందర్భంగా గురువారం ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు రికార్డు స్థాయిలో 72 మహిళా బృందాలు సంప్రదాయ పద్ధతిలో సారె సమర్పించాయి. మల్లికార్జున మహా మండపం మెట్ల మార్గం నుంచి వచ్చి.. ఆరో అంతస్తులోని దుర్గమ్మ ఉత్సవ మూర్తి వద్ద అర్చకులకు సారె అందజేశారు. అనంతరం వారికి వేద పండితులు సామూహిక ఆశీర్వచనం చేశారు.

–న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

రైతుబజార్ల ప్రక్షాళనకు చర్యలు

ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో మొత్తం 15 రైతు బజార్లు ఉన్నాయి, వీటి ప్రక్షాళనకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు జేసీ ఇలక్కియా పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం వహించినా, ఫిర్యాదులు వచ్చినా సహించే ప్రసక్తే లేదన్నారు. ఉదయం 6 గంటల కల్లా ఎస్టేట్ అధికారులు ధరల పట్టికతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యాపారాలు నిర్వహించే రైతులు, స్వయం సహాయ సంఘాల సభ్యులు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతుబజార్ల ఈవోలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులతో దుకాణదారులు స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలన్నారు. దళారులను నిరోధించాలని, నిర్ణయించిన ధరల ప్రకారమే కూరగాయల విక్రయాలు జరగాలన్నారు. క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. రైతుబజారు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఏడీఎం బి.రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దందా.. ఆపే దమ్ముందా

నల్లబజార్లో యూరియా, డీఏపీకి అదనపు వసూళ్లు

ఈనాడు, అమరావతి– న్యూస్‌టుడే, కంకిపాడు

ఉమ్మడి కృష్ణా జిల్లాలో యూరియా, డీఏపీ అమ్మకాల్లో వ్యాపారులు దందా చేస్తున్నారు. కేంద్రం మిశ్రమ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడంతో ఈ రెండింటి సరఫరా తగ్గించారు. దీంతో వ్యాపారులు నల్లబజార్లో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా అన్నదాతలు ఆర్థికంగా చితికిపోతున్నారు.

లెక్కల్లో ఉన్నా..నిల్వల్లో నిండుకున్నాయి: ఎరువుల కొనుగోలుకు రైతులు ఆధార్ కార్డుతో వచ్చి వేలి ముద్ర వేయాలి. 70శాతం రైతులకు ఆధార్, వేలి ముద్ర లేకుండానే ఎరువులు ఇస్తున్నారు. దీంతో డీలర్లు ఎరువులు విక్రయించినా, నిల్వలు లేకున్నా.. అధికారుల లెక్కల్లో మాత్రం ఉన్నట్లు చూపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 50శాతం పీఏసీఎస్‌లలో యూరియా, డీఏపీ లేదు. కంకిపాడు మండలంలో తొమ్మిది సంఘాల్లో ఐదింటిలో నిండుకున్నాయి. నిల్వలు ఉన్నా కొన్నిచోట్ల అదనపు వసూళ్లు మామూలే.

ఇష్టారాజ్యంగా అమ్మకాలు.. ✪ కంకిపాడు మండల పరిధిలో వరి సాగు ముమ్మరంగా సాగుతోంది. అక్కడ 90 శాతం దుకాణాల్లో ఎరువులు అందుబాటులో లేవని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. డీఏపీ బస్తా రూ.1350కి అమ్మాల్సి ఉండగా.. రూ.1500 తీసుకుంటున్నారు. యూరియా రేటు రూ.266 కాగా రూ.350 వరకు అమ్మేస్తున్నారు. గుడివాడ, గుడ్లవల్లేరు తదితర మండలాల్లో ఇదే పరిస్థితి.

✪ నందిగామ పరిధిలో దుకాణాల్లో సైతం ఇదే దందా సాగుతోంది. యూరియా బస్తాపై రూ.70 వరకు అదనంగా తీసుకుంటున్నారు. డీఏపీపై రూ.150 ఎక్కువ వసూలు చేస్తున్నారు. కొన్ని దుకాణాల్లో ఏడాది మొత్తం అక్కడే ఎరువులు కొనుగోలు చేస్తామన్న రైతులకే ఆ అదనపు ధరకైనా విక్రయిస్తున్నారు.

కంకిపాడు: ఎరువుల దుకాణంలో అధికారుల తనిఖీలు

అధికారులు ఏం చేస్తున్నట్టో.. ఈ తతంగం చాలా రోజులుగా జరుగుతున్నా వ్యవసాయ అధికారులు మాత్రం అరకొర తనిఖీలతో మమ అనిపిస్తున్నారు. నల్లబజారు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొందరు అధికారులైతే అసలు కొరతే లేదని చెప్పుకొస్తున్నారు. ఈ అంశంపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయాధికారులు మనోహర రావు, విజయకుమారి మాట్లాడుతూ నల్లబజారు విక్రయాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

నల్లబజారులో కొనాల్సిందే..

–మద్దాలి సాయిబాబు, రైతు, పునాదిపాడు

యూరియా, డీఏపీ కొరత తీవ్రంగా ఉంది. నిల్వలు ఉన్నాయన్న అధికారులు, వ్యాపారుల ప్రకటనల్లో వాస్తవం లేదు. కొన్ని సొసైటీల్లోనే అదీను కొద్ది పరిమాణంలోనే యూరియా అందుబాటులో ఉంది. లోడు వచ్చిన గంట సమయంలోనే అయిపోతోంది. ఇక డీఏపీ పూర్తిగా మాయమైంది. దీంతో రైతులు నల్లబజార్లో కొనాల్సి వస్తోంది.

మనసు బంగారం.. మురిసే భవితవ్యం

ఉమ్మడి కృష్ణాలో 4,326 మంది మార్గదర్శులు.. ★ ఇప్పటికి పీ-4లో 38,621 కుటుంబాల దత్తత

ఈనాడు, అమరావతి

పీ4 పథకంపై మార్గదర్శులకు వివరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించారు. ఇప్పటికి 19,782 బంగారు కుటుంబాలను.. 2,793 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.

★ కృష్ణా జిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించారు. ఇప్పటికి 18,839 కుటుంబాలను దత్తత తీసుకోవడానికి 1,533 మంది మార్గదర్శులు ముందుకొచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని.. సమాజంలో అట్టడుగున ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు చేపడుతున్న పీ-4 విధానం సత్ఫలితాలు ఇస్తోంది. ఇప్పటికి ఉమ్మడి జిల్లాలో.. 4,326 మంది పారిశ్రామికవేత్తలు, ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవాళ్లు ముందుకొచ్చారు. వీరంతా 38,621 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆ కుటుంబాల ఆర్థిక వృద్ధికి అవసరమైన.. ఉపాధి మార్గాలను చూపిస్తున్నారు. మరో 1,16,725 కుటుంబాలు దాతల కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్గదర్శుల కోసం రెండు జిల్లాల్లోనూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో వివరాలు..

★ బంగారు కుటుంబాలు: 86,398
★ కుటుంబ సభ్యులు: 2,45,942
★ దత్తత తీసుకున్నవి: 19,782
★ దత్తత తీసుకోవాల్సినవి: 66,616
★ మార్గదర్శులు: 2,793

ప్రత్యేక కార్యాచరణతో..

కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తూ.. మార్గదర్శులను ముందుకొచ్చేలా చేసేందుకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా విజయవాడ సహా జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రుల యజమానులు, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులతో వరుస సమావేశాలను నిర్వహిస్తూ పీ4పై అవగాహన కల్పిస్తున్నారు. వారిని ముందుకొచ్చి.. ఎంత సాయం చేయగలరో అంత చేయాలని.. కోరుతున్నారు. ఎలా ఆదుకోవచ్చు.. అనేది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి వివరిస్తున్నారు. ఈ ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

సహృదయానికి వందనం..

✦ **విజయవాడ పశ్చిమ:** అత్యధికంగా 1089 మంది మార్గదర్శులు ముందుకొచ్చి.. 7,488 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.
✦ **జగ్గయ్యపేట:** అతి తక్కువగా 57 మంది దాతలే వచ్చారు. వీళ్ల 8,543 కుటుంబాలను దత్తత తీసుకోవడం గమనార్హం. ✦ **మైలవరం:** 180 మంది దాతలు కలిసి.. 5,455 కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చారు.
✦ **నందిగామ:** 79 మంది మార్గదర్శులు ముందుకొచ్చి.. 7,565 కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ✦ **తిరువూరు:** 115 మంది దాతలు వచ్చి.. 9,376 కుటుంబాలకు సాయం అందించేందుకు సిద్ధమయ్యారు. ✦ **విజయవాడ మధ్య:** 497 మంది కలిసి.. అత్యధికంగా 14,088 కుటుంబాలకు తోడ్పాటు అందిస్తామని ముందుకొచ్చారు. ✦ **విజయవాడ తూర్పు:** 764మంది దాతలు.. 11,024కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని వచ్చారు. ✦ **గన్నవరం:** నున్న సహా కొంత ప్రాంతం ఎన్టీఆర్ జిల్లాలో ఉండగా.. ఇక్కడా 12మంది మార్గదర్శులు ముందుకొచ్చి.. 3,077 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.

మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు చాలామందే సిద్ధంగా ఉన్నారన్నారు. కృష్ణా జిల్లాలోనూ మార్గదర్శుల కోసం కలెక్టర్ డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలు సహా అన్ని వర్గాలకూ ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.

ఎక్కలేక ఆయాసం.. దిగలేక నీరసం

లిఫ్ట్ పనిచేయక అడ్డంగా తాళ్లు కట్టారిలా..

రెండో ప్లాట్‌ఫాం వద్ద పనిచేయని ఎస్కలేటర్

దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ తర్వాత రెండో పెద్ద స్టేషన్‌గా ఉన్న విజయవాడ రైల్వేస్టేషన్లో సమస్యలూ అదే స్థాయిలో ఉన్నాయి. నిత్యం వేల ప్రయాణికులతో రద్దీగా ఉండే విజయవాడ స్టేషన్‌లో వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని వారికి లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు ఉన్నా సరిగా పనిచేయవు. కొద్దిసేపు పనిచేస్తాయి. మళ్లీ మొరాయిస్తాయి. దీంతో ప్రయాణికులు వివిధ ప్లాట్‌ఫాంలకు వెళ్లేందుకు మెట్లు ఎక్కలేక, దిగలేక ఇలా ఆపసోపాలు పడుతున్నారు.

–ఈనాడు, అమరావతి

మెట్లు ఎక్కలేని వృద్ధురాలిని వీల్‌ఛైర్‌లో కూర్చోబెట్టి మోసుకొస్తూ..

నడవలేక.. మెట్లు దిగలేక..

కొండపల్లి బొమ్మ.. ఖ్యాతి చూడమ్మ

ప్రత్యేక వసతులతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని దేశ విదేశాల్లో చాటేందుకు ప్రభుత్వం ఆచరణాత్మక వ్యూహం చేస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన కొయ్య బొమ్మ కథను నేటి తరానికి చెప్పేందుకు జిల్లా యంత్రాంగం అడుగు ముందుకేస్తూ శ్రమిస్తోంది. ఆ వారసత్వ సంపద ప్రతి పర్యాటకుడికి అర్థమయ్యేలా చెప్పడంతో పాటు ఆ ఖ్యాతిని దేశమంతా వ్యాపింపజేసేందుకు స్థానికంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడం మినహాయించి అన్ని పనులు పూర్తి అయ్యాయని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ★ కొండపల్లి కొయ్య బొమ్మల కళ, దాని నైపుణ్యత, చారిత్రక ఆధారాలు, కళాకారుల జీవన వైవిధ్యాన్ని తెలిపే మ్యూరల్ పెయింటింగ్స్‌ను అక్కడ ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ గోడలపై చిత్రీకరించారు. రహదారి పక్కనున్న ప్రాంగణంతో పాటు లోపల గదుల్లో వీటిని పూర్తి చేశారు.



బొమ్మల కొనుగోలు కేంద్రానికి వెళ్లే ముఖద్వారం నమూనా

మధురానుభూతి పొందేలా.. ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో బొమ్మల కళ యొక్క తీరు తెన్నులు పర్యాటకులకు తెలియజేయడం ముఖ్య ఉద్దేశం. బొమ్మ రూపొందే ప్రక్రియను ఆద్యంతం చూపిస్తూ పర్యాటకులు మధురానుభూతి పొందేలా చేయడం ప్రథమం. దీంతోపాటు బొమ్మకు అద్దే రంగులు సహజసిద్ధంగా తీసి వాటికి ఏర్పరిచే క్రమంలో చేసే నైపుణ్యత పర్యాటకులకు తెలియజేస్తారు. ఎన్ని రకాల బొమ్మలున్నాయో తెలియజేయడంతో పాటు ఆకృతుల వివరాలు కళాకారులు పర్యాటకులకు వివరిస్తారు. బొమ్మ తయారీకి ఉపయోగించే తెల్ల పొనికి విశిష్టత, అది కొండపల్లిలోనే లభించడానికి గల కారణాలు పర్యాటకులకు సుస్పష్టంగా ఈ సెంటర్ వివరిస్తుంది.



ఆ ప్రాంతమంతా అభివృద్ధి: ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బొమ్మల అమ్మకాలు పెంచేందుకు యంత్రాంగం కృషి చేస్తుంది. ఆ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించి పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి అన్ని పనులను ఈ నెలలో అధికారులు పూర్తి చేయనున్నారు.

కీర్తిని గుర్తుచేసుకునేందుకు కృషి

నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మల కూడలి ఎక్కడ ఉందో పర్యాటకులకు తెలియకపోవడం విచారకరం. అందుకే జాతీయ రహదారి(30) కొండపల్లి ఖిల్లా రోడ్డు వద్ద ముఖద్వారాన్ని అట్టహాసంగా ఏర్పాటు చేస్తున్నాం. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రతి పర్యాటకుడికి మంచి అనుభూతిని కలిగిస్తుంది. కొండపల్లి కోటకు అనుసంధానంగా ఉన్న బొమ్మల ఖ్యాతి అందరూ మరోసారి గుర్తుచేసుకునేలా పనులు జరుగుతున్నాయి. – కలెక్టర్ లక్ష్మీశ

ఇగ్నో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇగ్నో జులై-2025 సెషన్‌కు పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ డిప్లమో, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ గడువు జులై 31 వరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ రెండో సంవత్సరం, డిగ్రీ రెండో, మూడో సంవత్సరం చదివే విద్యార్థులు కూడా రీ-రిజిస్ట్రేషన్ రుసుము ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు 0866-2565253 నంబరులో సంప్రదించాలని కోరారు.

రారెత్తిస్తున్న.. ధార్ ముఠా!

పోలీసులకు సవాలుగా మారిన చోరీలు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

నగరంలోని గుణదల గేటెడ్ కమ్యూనిటీలో ఈ నెల 5న చోరీకి పాల్పడింది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధార్ ముఠాగా ప్రాథమికంగా తేలింది. సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల్లో వారు చోరీ చేసిన విధానం, శారీరక దారుఢ్యం ఆధారంగా ఈ అంచనాకు వచ్చారు. ముగ్గురు సభ్యుల ముఠా రైళ్లలో ప్రయాణిస్తూ మార్గమధ్యలోని ప్రాంతాలను ఎంచుకుని వరుసగా నేరాలు చేస్తున్నట్లు గుర్తించారు. రెండేళ్ల కిందటా ఇదే ముఠా కమిషనరేట్ పరిధిలో ఒకే రోజు పట్టపగలు మూడు వరుస చోరీలకు పాల్పడింది. పగటి పూటే తాళం వేసి ఉన్న ఫ్లాట్లనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. మూడు ఘటనల్లో దాదాపు 12.98 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేశారు. గుంటుపల్లి, గొల్లపూడి మధ్య రెండు, మూడు అపార్ట్‌మెంట్లలోనూ ఈ దొంగలు చోరీకి ప్రయత్నించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దొంగల ఆనవాళ్లు దొరకలేదు.

చోరీ జరిగిన ఇంటి వాష్‌రూమ్ గ్లాస్‌లు తొలగించారిలా..

బృందాలుగా విడిపోయి..

ఒకే ప్రాంతం నుంచి దాదాపు 30 మంది వరకు రాష్ట్రానికి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు, నలుగురు చొప్పున బృందంగా విడిపోయి తెలంగాణ, ఆంధ్రలో వరుసగా చోరీలకు పాల్పడుతున్నట్లు లభించిన వేలిముద్రల ఆధారంగా పోలీసులు అంచనాకు వచ్చారు. వీరు రైల్వే లైన్ వెంబడి ప్రాంతాలనే ఎంచుకుంటారు. పని ముగిసిన వెంటనే మరో ప్రాంతానికి వెళ్లిపోతారు. ఈ నెల 1 నుంచి వరుసగా రెండు రాష్ట్రాల్లో ఈ ముఠాకు చెందిన వారే చోరీలకు పాల్పడ్డారు. ఇదే రీతిలో మూడు చోరీలు జరిగాయి. ఈ నెల 1న తెలంగాణలోని ఖమ్మం, ఆ తర్వాత భద్రాచలం, ఏపీలోని శ్రీసత్యసాయి హిందూపురంలో జరిగాయి. 5న విజయవాడ నగరంలోని గుణదల, 15న శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో వరుసగా తొమ్మిది ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. అక్కడి నుంచి పొరుగునే ఉన్న కర్ణాటకలోకి ప్రవేశించినట్లుగా భావిస్తున్నారు.

కిటికీ గ్రిల్స్ తొలగించి ప్రవేశిస్తారు..

చోరీలు చేయడంలో ఈ ముఠా సభ్యులది విభిన్న శైలి. ప్రధాన ద్వారం గుండా కాకుండా.. వాష్‌రూమ్స్, హాల్ ఇనుప గ్రిల్స్‌ను వంచేసి తొలగించి ఇళ్లల్లోకి ప్రవేశిస్తారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉండే వీరు శారీరకంగా దృఢంగా ఉంటారు. గుణదలలో నేరం జరిగిన విల్లాతో పాటు మరో ఇంట్లోనూ చోరీకి ప్రయత్నించారు. ఆ ఇంటి కిటికీ గ్రిల్‌ను దాదాపు విరగ్గొట్టారు. 209 గ్రాముల బంగారం, రూ.20వేలు నగదు దోచుకెళ్లారు. ఈ ముఠా చేతులతోనే ఇనుప చట్రాలను వంచేస్తుంది.

దొంగలు వంచేసిన కిటికీ ఇనుప గ్రిల్

వేలిముద్రల వడపోత..

గుణదలలో ముగ్గురికి సంబంధించి ఏడు వేలి ముద్రలు లభ్యమయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో జరిగిన నేరాల్లో లభ్యమైన వాటితో సరిపోలలేదు. వీటిని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరోకి పంపించారు. ఇతర ప్రాంతాల్లో దొరికిన వేలిముద్రలను సైతం ఎన్‌సీఆర్‌బీకి పంపించారు. వీటికి సంబంధించి కీలక సమాచారం వస్తే ముఠా గుట్టురట్టు అవుతుందని భావిస్తున్నారు.

ఏఎంసీ ఛైర్మన్ల నియామకం

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణాజిల్లాలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌లను నియమించారు. జగ్గయ్యపేట ఏఎంసీ ఛైర్మన్‌గా కొత్తూరు సత్యనారాయణప్రసాద్(తెదేపా), నందిగామకు పిట్టల శ్రీదేవి(భాజపా), పామర్రుకు జన్ను శోభన్‌బాబు(తెదేపా)ను ఎంపిక చేశారు. త్వరలో ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనుంది.

ఉద్యోగోన్నతుల జాబితాలో ఏసీపీలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో పని చేస్తున్న ఇద్దరు మహిళా ఏసీపీలను ఉద్యోగోన్నతుల జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీ స్థాయి అధికారులకు అదనపు ఎస్పీ స్థాయి అధికారులుగా పదోన్నతులు కల్పించేందుకు జాబితా సిద్ధం చేశారు. ఇందులో ఎన్టీఆర్ కమిషనరేట్‌కు చెందిన మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ కె.లతాకుమారి, నార్త్ ఏసీపీ కె.స్రవంతిరాయ్‌లు ఉన్నారు. సీనియారిటీ ప్రకారం వీరు ఏడీసీపీలుగా పదోన్నతులు పొందుతారు. పదోన్నతులకు అర్హత పొందిన వారిపై ఉన్న శాఖాపరమైన విచారణలు, క్రమశిక్షణా చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర వివరాలను పంపించాలంటూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆయా జిల్లాల సీపీలు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల నుంచి వచ్చిన నివేదికల అనంతరం వారికి పదోన్నతులు కల్పిస్తారు.

స్రవంతిరాయ్ లతాకుమారి

ఆయువు తీసిన అక్రమ తవ్వకాలు

యువకుడిని బలిగొన్న చెరువు గుంత

మైలవరం, న్యూస్‌టుడే: తండ్రికి దూరంగా ఉంటున్న తల్లికి చిన్న వయసులోనే అండగా మారాడు. తల్లితో కలిసి కష్టపడి సంపాదించిన డబ్బుతో సొంతిల్లు కట్టుకున్నారు. చదువుకు దూరమైనా, కష్టార్జితాన్ని నమ్ముకుని పశువులను మేపుతున్న బాలుడిని చెరువులో గుంతలు మింగేశాయి. ఎస్సై కె.సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొర్సుమిల్లికి చెందిన జెట్టి మల్లేశ్వరి తనయుడు శివకృష్ణ (16) పది తర్వాత చదువు మానేసి, తల్లికి చేదోడుగా ఉంటున్నాడు. బుధవారం ఉదయం గ్రామంలోని చెరువు వైపు తమ గేదెలను మేపడానికి తోలుకెళ్లాడు. సాయంత్రానికి అవి ఇంటికి వచ్చినా..కుమారుడు రాకపోవడంతో 7 గంటల వరకు ఎదురు చూసిన తల్లి..ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. విషయాన్ని ఆమె బంధువులకు చెప్పడంతో వారంతా చెరువు వద్దకు వెళ్లి చూడగా గట్టున చెప్పులు చూసి..చెరువులో మునిగి ఉంటాడని భావించి గాలించగా..అర్ధరాత్రికి మృతదేహం దొరికింది. వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

శివకృష్ణ (పాతచిత్రం)

మట్టి తవ్వకాలతో ప్రమాదాలు: చెరువుల్లో మట్టి అమ్మకాల కోసం సుదీర్ఘంగా చేపడుతున్న తవ్వకాలతోనే పెద్ద ఎత్తున గోతులు ఏర్పడుతున్నాయి. మొర్సుమిల్లి చెరువులోనూ గతంలోనే తవ్వకాలు జరగ్గా, బుధవారం చెరువులోకి దిగిన గేదెలు బయటకు రాకపోవడంతో వాటి కోసం లోపలకు వెళ్లి మునిగి ఉంటాడని గుర్తించారు. ఒంటి మీద దుస్తులు, అతని సెల్‌ఫోన్‌ను చెరువు కట్టపై ఉంచిన బాలుడు, చెప్పులను మాత్రం చెరువులో నీటి సమీపం వరకు వేసుకున్నాడు. చెరువులోకి పశువులు దిగే సమయంలో చూసిన స్థానికులు ఆ విషయాన్ని చెప్పగా, గాలింపు చేపట్టేందుకు వచ్చిన వారికి చెరువు కట్టపై దుస్తులు, ఫోన్ దొరకలేదు. అటువైపుగా వచ్చిన వ్యక్తులు దొంగిలించి, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

(c) eenadu

తారస్థాయికి విద్యుత్తు వినియోగం

వేసవిని తలపిస్తున్న ఎండలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సాధారణంగా మే నెలలో ఎండలు భగభగమంటాయి. జూన్‌లో కొంత తగ్గుతాయి. జులై నెల వచ్చేసరికి మరింత తగ్గి జనం కాస్తంత సేద తీరుతారు. కానీ ఈ ఏడాది జులై వచ్చి.. సగం రోజులు గడిచినా ఎండలు తగ్గలేదు. వానలు తక్కువగా పడటం, భిన్న వాతావరణం నెలకొనడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. బయటకు రావాలంటేనే జనాలు బెంబేలెత్తిపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో విద్యుత్తు వినియోగం గతంలో ఎప్పుడూ లేని విధంగా జులైలో అత్యధికంగా నమోదైంది. ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయింది. ఏసీల వినియోగం పెరగడంతో విద్యుత్తు వినియోగం ఎక్కువైందని అధికారులు అంటున్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్తు అందుబాటులో ఉండడంతో ఎక్కడా కోతలు పెట్టకుండా సరఫరా ఇస్తున్నారు.

ఉమ్మడి కృష్ణా జిల్లా వివరాలు..

తేదీ	విద్యుత్తు వాడకం
జులై 1	1.59
2	1.58
10	1.98
11	2.00
12	1.95
13	2.00
14	2.13
15	2.17
16	2.24

(కోట్ల యూనిట్లు)

ఒకటో తేదీ నుంచే..

ఉమ్మడి కృష్ణా జిల్లాలో జులై మొదటి తేదీ నుంచే వినియోగం పెరిగింది. 1న 1.59 కోట్ల యూనిట్లు వాడగా.. 16వ తేదీ 2.24 కోట్ల యూనిట్లకు పెరిగింది. మే నెలలో పోటీపడింది.

అక్షర కోవెలకు.. ఆనంద పయనం

ఈనాడు కథనానికి స్పందన

కేతనకొండ మోడల్ కాలనీ నుంచి నిత్యం 10 కి.మీ దూరం నడుచుకుంటూ కావటరం పాఠశాలకు వెళ్లి వస్తున్న విద్యార్థుల కష్టాలు తీరాయి. చిన్నారులు పడుతున్న సమస్యను 'ఈనాడు'లో బుధవారం అక్షర స్మార్తి.. అవస్థలు ఏపాటి..? శీర్షికన ప్రచురించిన చిత్ర వార్తకు విద్యాశాఖ అధికారులు స్పందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు మండల విద్యాశాఖ అధికారులు పుష్పలత, వీరస్వామిలు మోడల్ కాలనీలో తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం రవాణా భత్యం కింద ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 మేర.. పది నెలలకు రూ.6000 చొప్పున తల్లి ఖాతాకు జమ చేస్తుందని వారికి వివరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రవాణా భత్యం తల్లులే ఆటోకు చెల్లిస్తారని, రోజూ విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లి తిరిగి ఇంటికి తీసుకువచ్చే విధంగా ఆటో డ్రైవర్‌తో ఒప్పందం కుదిర్చి ఆటో ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు ఇర్ఫాన్ పాషాలు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

ఒప్పందం కుదిరిన ఆటోతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 19వ తేదీన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం' ఇతివృత్తంతో కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జి.లక్ష్మీశ వీసీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థల సమిష్టి భాగస్వామ్యంతో ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమాజం నుంచి దూరం చేద్దామని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు, కరపత్రాల పంపిణీ, కళా ప్రదర్శనలు, డిజిటల్ కంటెంట్ తదితరాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గ్లాస్ సీసాలు, వస్త్ర సంచులు, పేపర్ ప్యాకింగ్ వంటి వాటిని ప్రోత్సహించాలని కోరారు. రైతుబజార్లు, ఇతర అన్ని రకాల దుకాణాల్లో పాలిథీన్ సంచులు వినియోగించకుండా పర్యవేక్షించాలని చెప్పారు. డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరులో 25.4 మి.మీ. వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. జి.కొండూరు 25.4 మి.మీ., ఇబ్రహీంపట్నం 20.2, వీరులపాడు, కంచికచర్ల 7.2, విజయవాడ సెంట్రల్, పశ్చిమ 6.4, విజయవాడ తూర్పు 6.2, విజయవాడ ఉత్తరం 6, విజయవాడ గ్రామీణ 5.2, నందిగామలో 0.2 మిల్లీమీటర్ల మేర వర్షం పడింది. జిల్లా సగటు వర్షపాతం 4.52 మి.మీ.గా ఉంది.

మూగజీవాలకు సాంత్వన

వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆధునిక వైద్యసేవలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఎంతో ప్రేమగా పెంచుకునే మూగజీవాలకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే పోషకులు అల్లాడిపోతారు. ఎక్కడ వైద్యం చేయించాలో తెలియక ఆందోళనకు గురవుతారు. అలాంటి జంతుప్రేమికుల కోసమే విజయవాడలోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. ఇక్కడ నిత్యం వందలాది మూగ జీవాలకు అత్యాధునిక శస్త్రచికిత్సలు అందిస్తున్నారు. విజయవాడ ఎంజీరోడ్డులోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో వెటర్నరీ సహాయ సర్జన్లు ఐదుగురు, సహాయ సంచాలకులు ముగ్గురు, సిబ్బంది 30 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు రెండు షిఫ్టులుగా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రాణాంతక వ్యాధులకు శస్త్రచికిత్సలు చేసి యజమానులు, పోషకుల మన్ననలు పొందుతున్నారు. రోజూ ఓపీ 250 నుంచి 300 వరకు ఉంటుందని హాస్పిటల్ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి.ప్రేమ్‌చంద్ తెలిపారు.

శస్త్రచికిత్స చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు

అత్యాధిక శస్త్రచికిత్సలతో..

మూగజీవాలకు మూత్రాశయంలో రాళ్లు, వివిధ రకాల క్యాన్సర్లు, సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు, తోక, ఎముకలు, హెర్నియా, చెవి, కంటి సంబంధిత శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు ఇప్పటివరకు 2500కు పైగా శస్త్రచికిత్సలు చేసి 95 శాతం సక్సెస్ రేటు సాధించారు. శస్త్రచికిత్సలు చేసేందుకు ఆసుపత్రిలో అత్యాధునిక శస్త్రచికిత్సల విభాగాన్ని నిర్మించారు. శస్త్రచికిత్సలు చేసినందుకు శ్రీనివాసరావు ఇటీవల జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పశువైద్య పురస్కారం అందుకున్నారు. దీంతోపాటు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే 350 మందికి పైగా పశువైద్యులకు ఇక్కడ శిక్షణ ఇచ్చారు.

ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడానికి ఆసుపత్రిలో అత్యాధునిక ల్యాబ్ ఉంది. ఇక్కడ రక్తం, మూత్రం, మూత్రపిండాలు, కాలేయం తదితర పరీక్షలు చేస్తారు. అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రే, స్కానింగ్ కూడా ఉంది. బయట వేలాది రూపాయలు ఖర్చయ్యే వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా చేస్తున్నారు.

ఫోన్ చేసి దొరికిపోయాడు!

జంట హత్యల కేసు నిందితుడు అరెస్టు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలో ఇద్దరు హోటల్ కార్మికులను హత్య చేసి పారిపోయిన నిందితుడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. హత్య చేసిన తర్వాత రైలులో సికింద్రాబాద్ పారిపోయాడు. సౌత్ ఏసీపీ పావన్‌కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. అతడి స్నేహితుడికి బుధవారం రాత్రి స్టేషన్ నుంచి ఫోన్ చేశాడు. కిషోర్ ఫోన్ చేస్తే తమ సమాచారం ఇవ్వాలని చెప్పి.. నిఘా ఉంచారు. ఊహించినట్లే నిందితుడు గురువారం ఉదయం తన మిత్రుడికి ఫోన్ చేశాడు. ఆ కాల్‌ను ట్రేస్ చేసిన పోలీసులు.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపం నుంచి ఫోన్ వచ్చినట్లు గుర్తించారు.

ఏపీ, తెలంగాణ పోలీసుల సంయుక్త ఆపరేషన్

విజయవాడ పోలీసులు వెంటనే సికింద్రాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు. డీసీపీ స్థాయి అధికారితో పాటు సికింద్రాబాద్ సీఐకి సమాచారం అందించారు. నిందితుడి లొకేషన్, ఫొటో పంపగా.. అక్కడి పోలీసులు రంగంలోకి దిగారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిసరాలను జల్లెడపట్టారు. దాదాపు మూడు గంటల గాలింపు తర్వాత జమ్ము కిషోర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈలోగా విజయవాడ నుంచి కొత్తపేట కానిస్టేబుల్, నలుగురు గవర్నర్‌పేట పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కూడిన ప్రత్యేక బృందం సికింద్రాబాద్ వెళ్లింది. నిందితుడిని తమ సంరక్షణలోకి తీసుకుని విజయవాడకు తీసుకువచ్చారు.

గొడవలే కారణం: నిందితుడు కిషోర్, రాజు, వెంకట నారాయణలు ఒకే గదిలో ఉంటారు. మద్యం మత్తులో తరచూ గొడవ పడుతుండేవారని.. సుద్వెంతటే నువ్వెంత అనుకునేవారని పోలీసుల విచారణలో తేలింది. ఈ క్రమంలో బుధవారం రాజు(40), వెంకట నారాయణ(40)లు బాషా, మరో యువకుడితో కలిసి గదికి తీసుకువచ్చారు. నలుగురూ కలిసి మద్యం తాగుతుండగా కిషోర్ వచ్చాడు. అందరూ తాగుతుంటే.. నేను ఎక్కడ పడుకోవాలంటూ వారితో గొడవకు దిగాడు. దీంతో బాషా, మరో యువకుడు వెళ్లిపోయారు. గదిలో ఉన్న ముగ్గురి మధ్య మాటామాటా పెరిగింది. కిషోర్ కత్తితో విచక్షణారహితంగా వారిద్దరినీ పొడిచి చంపి పారిపోయాడు. కొద్ది సేపటికి తేరుకొని బాషా.. రక్తపు మడుగులో పడి ఉన్న ఇద్దరిని చూశాడు. వెంటనే గవర్నర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. హత్య విషయం వెలుగులోకి వచ్చింది. రాజు, నగరానికి చెందిన గాడె వెంకట నారాయణ పనుల నిమిత్తం విజయవాడకు వచ్చారు. తాను సంపాదించిన సొమ్ములో ఎక్కువ భాగం తల్లిదండ్రులకు పంపేవాడు. మరో హతుడు రాజుది వై.ఎస్.ఆర్.జక్కంపూడి కాలనీ. భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నాడని, పదేళ్లుగా ఇంటికి రాకుండా విజయవాడలోనే గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడని అతని తమ్ముడు అప్పలనాయుడు తెలిపారు.

రైతులకు అండగా ఉంటాం

గొల్లపూడి, న్యూస్‌టుడే: రైతులకు అండగా ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరిస్తామని విజయవాడ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నర్రా వాసు పేర్కొన్నారు. విజయవాడ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నర్రా వాసు, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం గొల్లపూడిలోని మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారిని పట్టించుకునే వారే లేరన్నారు. రైతులు పండించిన ధాన్యం డబ్బులు సైతం సకాలంలో వచ్చేవి కావని.. ప్రస్తుతం రోజుల వ్యవధిలోనే వారి ఖాతాల్లోకి జమ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మార్కెట్‌యార్డు పరిధిలో రైతులకు ఉపయోగంగా అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. అనంతరం వారికి పలువురు అభినందనలు తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎ.శారదారాణి, తెదేపా నాయకుడు బొమ్మసాని సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో నర్రావాసు, సభ్యులు

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.లలో)

విశాఖ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర 97 లిఫ్టింగ్ ధర 119 లైవ్ స్కిన్ - 173, స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ట్రేడ్ ధర - 106, 114, 125 లైవ్ కిల్ కిలో - 200 స్కిన్ స్కిన్‌లెస్ - 210.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

Government of Andhra Pradesh
Government General Hospital, Vijayawada.

Hire Vehicle Tenders

Sealed Quotations are invited from Registered Agencies for Supply of **Innova Crysta or Innova Hycross model 2025** make Hire Vehicle to the Superintendent, Government General Hospital, Vijayawada for **One Year @ Rs.60,000/- per month.** Whoever quotes lowest and fulfills all norms as per G.O.Ms.No.87, Finance (HR,VI-TFR-VA) Dept., Dt.01-06-2017 will be selected. For further details contact **O/o the Superintendent, Government General Hospital, Vijayawada. Quotations should reach this office on or before Dt.28-07-2025 at 5.00PM.**

Sd/- Superintendent/Addil.Director, GGH,VJA.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ కార్యాలయం, విజయవాడ: 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, D.No. 59A-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.- 520007. ఫోన్: 0866-2431225, ఇ-మెయిల్: zmvijayawada@mahabank.co.in.

(అనుబంధం IV-A) (రూల్ 8(6) నిబంధనను చూడుము)
స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకము ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖ చేయబడిన/ చార్జి చేయబడిన, **అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్** వారిచే స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి/ స్థిరాస్తులు, **(1) M/s. శ్రీ సూర్య ఆక్వా ట్రేడర్స్ (రుణగ్రహీత), భాగస్వాములు: (1) వివిఎస్‌వివిఎస్ వర్మ & (2) శ్రీ లక్ష్మి కుంచె, D.No. 4-1,** పెద్ద అమిరం, కళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 534204, మరియు వద్ద కూడా: **D.No. 40-5/3-1B,** ఫ్లాట్ నెం. **A-2,** మొదటి అంతస్తు, ఎ-బ్లాక్, ల్యాండ్‌మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, పటమట, బెంజ్ సర్కిల్, విజయవాడ, కృష్ణా జిల్లా- 520011. **(2) శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ (రుణగ్రహీత/ తనఖాదారు/ గ్యారంటర్), తండ్రి కృష్ణంరాజు,** ఇ.నం. 259, Ewsh, న్యూ సంతోష్‌నగర్ కాలనీ, వెంకటేశ్వర టెంపుల్ దగ్గర, సైదాబాద్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ- 500059, మరియు వద్ద కూడా: D.No. 27-3-85, నేతాజీ వీధి, శ్రీరాంపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 534202, **(3) శ్రీమతి కుంచె శ్రీలక్ష్మి (రుణగ్రహీత/ గ్యారంటర్), భర్త వీరబ్రహ్మాజీరావు,** డోర్ నం. 1/8, ఏసియాడ్ గేమ్స్ విలేజ్ కాంప్లెక్స్, గౌతంనగర్, సౌత్ ఢిల్లీ, ఢిల్లీ- 110049 మరియు వద్ద కూడా: D.No. 40-5/3-1B, ఫ్లాట్ నెం. A-2, మొదటి అంతస్తు, ఎ-బ్లాక్, ల్యాండ్‌మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, పటమట, బెంజ్ సర్కిల్, విజయవాడ, కృష్ణా జిల్లా- 520011. వారి నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారికి రావల్సిన బకాయి **రూ. 4,96,94,031.84 (నాలుగు కోట్ల తొంభై ఆరు లక్షల తొంభై నాలుగు వేల ముప్పై ఒకటి రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు 29-06-2023 వరకు వర్తించని వడ్డీ **రూ. 18,79,210/- (పద్దెనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే)** మరియు 30-06-2023 నుండి @ 11.80% చొప్పున దీనిపై వడ్డీ (2% పెనల్ వడ్డీ మినహాయించి) మరియు వ్యయాలు మరియు ఏవేని ఇతర ఛార్జీలను రాబట్టుకోవడానికి **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదికన" 04-08-2025న @ Baanknet పోర్టల్ (https://baanknet.com)** ద్వారా విక్రయించబడును.

వేలమునకు ఆస్తి:

ఆస్తుల వివరము: (CERSAIID: 200061972065)

శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ పేరిట గల కృష్ణా జిల్లా- 520010, విజయవాడ, పటమట, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ రోడ్, ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, ల్యాండ్ మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, ఎ-బ్లాక్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. A-2, Asst. No. 1073244253, D.No. 40-5/3-1b, R.S. No.24, వద్ద మూడు బెడ్‌రూమ్‌లు గల నివాస ఫ్లాట్. **సరిహద్దులు: ఉత్తరం వైపు:** వి.పూర్ణిమ ఆస్తి, **తూర్పు వైపు:** 30 అడుగుల వెడల్పు మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ రోడ్, **పడమర వైపు:** నెరెళ్ల వెంకటరుక్మిణి సుజాత ఆస్తి, **దక్షిణం వైపు:** నెరెళ్ల వెంకటరుక్మిణి సుజాత ఆస్తి, నాలుగు సరిహద్దుల మధ్య 2987.48 చ॥గజాల విస్తీర్ణంలో 99.60 చ॥గజాల విస్తీర్ణం అవిభక్త ఉమ్మడి వాటా. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం వైపు:** ఓపెన్ టు స్కై, **తూర్పు వైపు:** కామన్ కారిడార్, **పడమర వైపు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం వైపు:** ఓపెన్ టు స్కై.

నాలుగు సరిహద్దుల మధ్య 2250.31 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 596.47 చ॥అ॥ కామన్ ఏరియా, 256 చ॥అ॥ కారు మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియాతో పాటు అన్ని ఫిక్చర్స్ మరియు ఫర్నీచర్‌తో సహా.

(1) రిజర్వు ధర: రూ. 2,30,00,000/- (రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
(2) ధరావతు: రూ. 23,00,000/- (ఇరవై మూడు లక్షల రూపాయలు మాత్రమే)
(3) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)

ముఖ్యమైన తేదీలు:

- **ఇ-వేలం తేదీ: 04-08-2025 మ॥ గం॥ 1-00 నుండి సా॥ 5-00 గం॥ల** మధ్య చివరి 5 నిమిషాలలో బిడ్ వేసిన పక్షంలో 5 నిమిషాలు ఆటో పొడిగింపుతో.
- **ఆస్తి తనిఖీ: 20.07.2025 నుండి 30.07.2025 ఉ॥ గం॥ 10.00 నుండి సా॥ 5.00 గం॥ల మధ్య.**
- బిడ్‌దరఖాస్తు/ కెవైసి డాక్యుమెంట్లు/ ధరావతు రుజువు మొదలగు దాఖలకు చివరి తేదీ: **baanknet.com**

నిబంధనల ప్రకారం

ఇ- వేలం సర్వీసు ఏర్పాటు దారుడు: పిఎస్‌బి అలియన్స్ (baanknet.com)
పోర్టల్/ వెబ్‌సైట్: https://baanknet.com
సపోర్ట్ కొరకు: ఇ- మెయిల్: support.BAANKNET@psballiance.com ఫోన్ నెం. 8291220220
అమ్మకము యొక్క వివరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంకు వెబ్‌సైట్ **"https://www.bankofmaharashtra.in/propsale.asp"** నందు మరియు **BAANKNET** పోర్టల్ **(https://baanknet.com)** పై పొందుపర్చిన లింక్‌ను చూడండి.

తేదీ: 17-07-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

పరిటాల(కంచికచర్ల): జులై మొదటి వారంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ యు.ఏడుకొండలు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు జహీర్ ఖాన్, బి.శ్రావణి, ఎం.లోకేశ్‌రెడ్డి, పి.వంశీ, నాగపవన్, జగదీష్, బి.సాయి, కె.మనోహర్‌లను కళాశాలలో గురువారం ఛైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్ బాబు అభినందించారు. కళాశాల విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

కాలువలకు 13,361 క్యూసెక్కుల సాగునీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్: నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు గురువారం 13,361 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,855 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 2,190, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,544 క్యూసెక్కుల చొప్పున నీరు అందిస్తున్నారు.

'చంద్రబాబుపై నోరుపారేసుకుంటే రాజకీయ భవిష్యత్తు గల్లంతే'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుపై నోరు పారేసుకుంటే వైకాపా వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హెచ్చరించారు. మల్లికార్జునపేటలోని తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలని చూస్తున్న వారు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. తమ పార్టీ అధినేత కుటుంబం గురించి చెడుగా ఒక్క మాట మాట్లాడినా బుద్ధి చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. జైలుకు వెళ్లి వచ్చిన వంశీ వంటి వారిని చూస్తే ఎంతటి యువకులో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం దోచేసిన పేర్ని నాని వంటి వారు మైకుల వద్ద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్మరన్న విషయం గత ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. రేషన్ బియ్యం స్కామ్‌లో పేర్ని నాని భార్యను అరెస్టు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపారని చెప్పిన నోటితోనే.. ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అతడి నైజాన్ని తెలియజేస్తోందన్నారు.

మాట్లాడుతున్న బుద్దా వెంకన్న

ఆక్వా, పౌల్ట్రీ ప్రదర్శన ప్రారంభం

విజయవాడ సిటీ: లబ్బీపేటలోని ఎస్.ఎస్.కన్వెన్షన్‌లో ఇండియా ఇంటర్నేషనల్ ఆక్వా కల్చర్, పౌల్ట్రీ ఎక్స్‌పో-2025ను గురువారం ప్రారంభించారు. ప్రదర్శనను రాజ్యసభ సభ్యుడు బీద మస్తానరావు ప్రారంభించారు. ప్రదర్శనలో వివిధ దేశాల రొయ్యలను ప్రదర్శించారు. ఆక్వాకల్చర్, పౌల్ట్రీ రైతులకు సాంకేతికత, ఆధునిక పద్ధతుల్లో అందుబాటులో వచ్చిన సేవలు, పరికరాలను ప్రదర్శించారు.

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎంపీ మస్తాన్‌రావు

సార్వత్రిక విద్య వినియోగించుకోండి

విజయవాడ సిటీ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నిర్వహించే ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు సూచించారు. ఎంజీరోడ్డులోని కార్యాలయంలో ఆయన ఇందుకు సంబంధించిన బ్యానర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు పైబడిన వారు, చదువు మధ్యలో మానేసినవారు, అక్షర జ్ఞానం కలిగిన వారు ఓపెన్‌స్కూల్‌లో పదో తరగతి చదువుకోవచ్చన్నారు. 15 సంవత్సరాలు నిండిన వారు దూరవిద్య ద్వారా ఇంటర్ పరీక్షలు రాయొచ్చన్నారు. ఓపెన్ స్కూల్ రాష్ట్ర, జిల్లా సమన్వయకర్తలు శ్రీనివాస్, ఖాజావలి పాల్గొన్నారు.

రణరంగంగా వరకట్న వేధింపుల పంచాయితీ

వైకాపా నేత కుమారుడైన ఎస్సై కుటుంబ వివాదంలో 11 మందికి గాయాలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఎస్సైగా పని చేస్తున్న ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రికి చెందిన చల్లా ప్రవీణ్‌కుమార్‌పై నమోదైన వరకట్న వేధింపుల వివాదం పంచాయితీ రణరంగంగా మారింది. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన 11 మందికి గాయాలయ్యాయి. చిల్లకల్లు ఎస్సై సూర్యశ్రీనివాస్ కథనం ప్రకారం.. వేదాద్రికి చెందిన వైకాపా నాయకుడు చల్లా వైకుంఠరావు, ఆయన సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు దుర్గ పెద్దకుమారుడైన ప్రవీణ్‌కుమార్ బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ ఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఖమ్మం జిల్లా మధిరకు చెందిన చప్పిడి రాజ్యలతతో ఏడాది క్రితం వివాహమైంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ప్రవీణ్ వరకట్నం కోసం వేధిస్తున్నాడని రాజ్యలత తల్లిదండ్రులు గతంలోనే ఫిర్యాదు చేశారు. వివాహ సమయంలో చెప్పిన పొలం, స్థలం, ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేయడమే కాకుండా.. ప్రవీణ్ నుంచి చాలా డబ్బులు కాజేశారని వైకుంఠరావు కుటుంబం అభియోగం. గతంలోనే పలుమార్లు దీనిపై పోలీస్ స్టేషన్లలో జరిగిన పంచాయితీలు కొలిక్కి రాకపోవడంతో గురువారం చిల్లకల్లు పాలకేంద్రం వేదికగా పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవడానికి నిర్ణయించి కలుసుకున్నారు. తొలుత వాగ్వాదంగా మొదలైన చర్చలు ఆర్ఎస్సై సోదరుడు దురుసుగా మాట్లాడడం వల్లే మాటామాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. చేతులు, అందుబాటులో ఉన్న కుర్చీలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు. దీంతో రాజ్యలతతో పాటు ఆమె తల్లిదండ్రులు చప్పిడి వెంకట్రామయ్య, రమాదేవి, సోదరుడు రాజేంద్ర, వదిన ఇంద్రాణి, మేనమామలు సత్యశేఖర్, రత్నశేఖర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రవీణ్‌తో పాటు అతడి తల్లిదండ్రులు చల్లా వైకుంఠరావు, దుర్గ, సోదరుడు నరేంద్రలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇరుపక్షాలను జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి పంపారు. తలకు బలమైన గాయాలైనవారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పంపించారు. ప్రవీణ్ కుటుంబం దురుసు ప్రవర్తన వల్లే ఘర్షణ జరిగిందని రాజ్యలత కుటుంబ సభ్యులు, పంచాయితీకి ఎక్కువ సంఖ్యలో వచ్చిన వెంకట్రామయ్య కుటుంబ సభ్యులే ఘర్షణకు కాలు దువ్వారని ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇరువర్గాల ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశ్చిమ బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

యువకుడి మృతి, అపస్మారక స్థితిలో యువతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్నేహితురాలిని ఇంటి వద్ద దించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన విజయవాడ పశ్చిమ బైపాస్‌లో గన్నవరం మండలం మర్లపాలెం రైల్వేగేట్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంకు చెందిన ఈడే పవన్(25) విజయవాడలో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన గరికపాటి భాగ్యలక్ష్మి స్నేహితురాలు. పని నిమిత్తం బుధవారం రాత్రి గన్నవరం వెళ్లిన పవన్‌కు.. స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి ఫోన్ చేసి ఇంటివద్ద దించాలని కోరింది. అతను ఆమెను తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని పశ్చిమ బైపాస్ మీదుగా బయలుదేరాడు. మార్గమధ్యలో మర్లపాలెం రైల్వేగేట్ దాటగానే ఎదురుగా వెళ్తున్న లేక నిలిపిన వాహనాన్ని వీరి వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో పవన్, భాగ్యలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి వాహనదారులు పోలీసులకు సమాచారం ఇచ్చి స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పవన్ మృతిచెందగా.. భాగ్యలక్ష్మి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈడే పవన్ (పాతచిత్రం)

'ఎండీయూ ఆపరేటర్ల తొలగింపు సరికాదు'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా 9260 మంది ఎండీయూ ఆపరేటర్లను తొలగించడం సరికాదని ఎండీయూ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ అన్నారు. గురువారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఆపరేటర్లనుద్దేశించి రేషన్ మాఫియా జరిగిందనడం దారుణమన్నారు. ఈ వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని వాపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం తమ గురించి తప్పుగా మాట్లాడడం మనోవేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. ఆపరేటర్ల తొలగింపుతో ప్రభుత్వానికి రూ.300 కోట్ల ఆదాయం మిగిలిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ.. యోగాంధ్ర పేరుతో ఒక్క రోజులోనే రూ.350 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని విమర్శించారు. తాము వైకాపా కార్యకర్తలమని.. జగన్ అనుచరులమని పేర్కొనడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వాహనాలను కేంద్రం ప్రభుత్వం ఇచ్చిందని, వాటిని తిరిగి ఇచ్చేయమని చెప్పడం తగదన్నారు. రాయితీ మొత్తం వెనక్కి ఇవ్వాలనడం, ఇంకా 20 నెలల కాలపరిమితి ఉందని ఉండగా.. పర్మినెంటేజీ వాటాదారులైన ఆపరేటర్లను ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తొలగించడం అన్యాయమన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సాంబశివరావు, సతీష్, సుధాకర్‌రెడ్డి, వెంకట్, పురుషోత్తం, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ తదితరులు

91.9FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడలోని సత్యనారాయణపురం, మధురానగర్, మొఘల్‌రాజ్‌పురం, గొల్లపూడి ఏరియాలలో 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 94901 98654.

PLOT FOR SALE

బందర్‌రోడ్‌కి అతి చేరువలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో ప్లాట్స్ కలవు. ✆ 99633 28823.

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డు, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు వెయిటర్స్/ స్టీవార్డ్స్ కావలెను. సం॥ 9121620696.

మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు (F) ఇన్‌ఛార్జ్ కా॥. జీ: 20 వేలు. కంప్యూటర్ నాలెడ్జ్ గల (F) రిసెప్షనిస్ట్ కా॥. జీ: 15 వేలు. Any Degree. అశోక్‌నగర్, VJA-7. ✆ 87905 99799.

Wanted Operations Executive (Male) 1 to 2 Yrs. Exp. Age: Below 30 Yrs. Word & Excel Required. Contact: 94415 29355.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయీస్ కావలెను. Age: 30-70 సం॥. జీతం: 12,000 To 30,000 + ఎలవెన్సెస్ - ట్రిప్స్ ✆ 83309 54361.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు Sales Executives కావలెను. Min. 1 Year Exp. Qualification: Any Degree, Salary: 15K నుండి 20K. ✆ 80749 62899, 93987 28839.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

విజయవాడ గన్నవరం దగ్గర, ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్ టెక్నీషియన్స్, ప్లంబర్స్, తాపీ మేస్త్రులు, హెల్పర్స్ కావలెను. MSS ✆ 98404 62551.

అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.

విజయ గౌతమ ల్యాండ్ ప్రాపర్టీస్ (రియల్ ఎస్టేట్) విజయవాడ, గాంధీనగర్ ఆఫీసు నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. సంప్ర: 98492 21955.

ACCOUNTING

హాస్పిటాలిటీ రంగంలో Tally Accounts, MS Excel, GST లో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉన్న అకౌంటెంట్ కావాలి. తాడేపల్లి, విజయవాడ. ✆ 9704552999

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? జి.కొండూరు శివారు పినపాక రోడ్డులోని కాలువల్లో మురుగునీరు పారక దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నాం. -బి.రాజా, గ్రామస్థుడు ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించి దోమల నివారణకు బ్లీచింగ్ చల్లిస్తాం. -బసవలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, జి.కొండూరు

✦ గడ్డమణుగులో నెల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు పారక దోమలు, దుర్వాసనతో అవస్థలు పడుతున్నామన్న స్థానికుల సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన 10వ తేదీన ఈనాడులో ప్రచురించగా స్పందించిన సర్పంచి, కార్యదర్శి కాలువలు పూడిక తీయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

✦ స్థానిక పంచాయతీలోని పలు ప్రాంతాల్లో మురుగు కాల్వల్లో నీరు పారక ఇబ్బందిగా ఉన్న వైనంపై పలువురు చేసిన ఫిర్యాదులను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. గురువారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది అయ్యప్పనగర్, సూరిబాబుపేట ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తొలగించి, బ్లీచింగ్, సున్నం చల్లారు. -న్యూస్‌టుడే, మైలవరం ✦ పట్టణంలోని 3వ వార్డు పరిధి ఎరుకల కాలనీలో రహదారి పక్కన పిచ్చిమొక్కలు పెరిగి, చెత్తతో అపరిశుభ్రంగా ఉందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు చేసిన ఫిర్యాదును శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. పురపాలక సిబ్బందిని పంపి చెత్త, పిచ్చి మొక్కలు తొలగింపజేసి శుభ్రం చేయించారు. ✦ పట్టణంలోని పీటీ కొత్తూరుకు వెళ్లే దారిలో బోర్లు, నీటి పంపుల వద్ద పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి నీరు పట్టుకునేందుకు ఇబ్బందికరంగా ఉందని స్థానికులు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి స్పందించి కార్మికులతో శుభ్రం చేయించారు. ✦ పట్టణంలోని మదీన రోడ్డులో కాల్వల్లో మురుగునీరు నిలిచి దోమలు వృద్ధి చెంది అవస్థలు పడుతున్నామని చెప్పిన ఫిర్యాదును శానిటరీ అధికారులకు తెలుపగా స్పందించారు. పురపాలక కార్మికులతో డ్రైనేజీలో పూడిక తీయించి దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ✦ పట్టణంలోని 1వ వార్డు పరిధి రాజుపేటలో మురుగునీరు పారుదల లేక ఇబ్బందిగా ఉందన్న స్థానికుల సమస్యపై ప్రత్యేకాధికారి స్పందించారు. కార్మికులతో డ్రైనేజీలో పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, తిరువూరు

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

జి.కొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కుంటముక్కల డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఐఐటీ, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. గురుకుల ప్రాంగణం, తరగతి గదులు, వంటగది, భోజనశాల, సరుకుల గదిని పరిశీలించారు. అనంతరం జేఈఈ, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులతో చర్చించి త్వరలోనే పోటీ పరీక్షలకు శిక్షణ అందించేందుకు సబ్జెక్టు నిపుణులను నియమిస్తామన్నారు. గతేడాది వరదలకు ప్రహరీ పడిపోయిందని, అంతర్గత రహదారులు బాగు చేయించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ సుభాషిణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కంచికచర్ల, న్యూస్‌టుడే: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శి కట్టా నరసింహారావు గురువారం గుండెపోటుతో మరణించారు. స్వగ్రామమైన నక్కలంపేటలో నరసింహారావు మృతదేహానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేదల పక్షాన నిలవాలి

న్యాయవాదుల సన్మాన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మైలవరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం లయన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులకు సన్మానం చేశారు. మైలవరం బార్ అసోసియేషన్‌లో సీనియర్ న్యాయవాదులు ఏడీ ప్రసాద్, వీటీ కిషోర్, బి.వెంకట్రావు, న్యాయవాదులు పి.దినేష్, తనుజ్‌లను సన్మానించారు. న్యాయవాదులు పేదల పక్షాన నిలిచి వృత్తికి పేరు తీసుకురావాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు చనమోలు నాగభూషణం, రామిరెడ్డి, హరీష్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, కిషోర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడిలో.. ఆటపాటల సవ్వడి

ప్రత్యేక పుస్తకాలతో చిన్నారులకు విద్యాబోధన

గంపలగూడెం, న్యూస్‌టుడే

ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టాక బాలల భవిష్యత్తును తీర్చిదిద్దే అంగన్‌వాడీ కేంద్రాల్లో మార్పులకు శ్రీకారం చుట్టింది. పౌష్టికాహారం అందజేత, పర్యవేక్షణ యాప్‌లు ఇప్పటికే కొత్తగా అమలు చేసింది. తాజాగా చిన్నారుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కొత్త పుస్తకాలను సరఫరా చేసింది. బాల్యానికి బలమైన పునాదికి ప్రాధాన్యం కల్పిస్తోంది. చిన్నారులు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదిగేలా కూటమి ప్రభుత్వం కేంద్రాల్లో మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా 'నవ చేతన, ఆధారశిల' అనే పుస్తకాలను (హ్యాండ్ బుక్) రూపొందించి అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి అందజేసింది. వీటిలోని అంశాలను వారు అమలు చేయడంతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

చిత్రాలతో సహా ఇచ్చారు. చిన్నారికి మూడేళ్ల వయసు వచ్చే వరకు ఏం చేస్తే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకరంగా పెరుగుతారో వివరించారు. పిల్లలకు ఏ నెలలో ఎలాంటి అంశాలు నేర్పించాలో కూడా ఈ పుస్తకంలో వివరించారు. ఇందులోని అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్త తమ వద్దకు వచ్చే బాలింతలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. 36 నెలలలోపు వయసు చిన్నారులకు పుస్తకంలో పొందుపరిచిన అంశాలను నేర్పిస్తారు.

ఊటుకూరులో చిన్నారులకు పాఠాలు నేర్పుతున్న అంగన్‌వాడీ కార్యకర్త

నియోజకవర్గంలో కేంద్రాలు, 36 నెలలలోపు, 3-6 సంవత్సరాల మధ్య పిల్లల వివరాలు ఇలా

మండలం	కేంద్రాలు	36 నెలలోపు	3-6 ఏళ్ల మధ్య
గంపలగూడెం	78	1593	855
విస్సన్నపేట	72	1368	673
తిరువూరు	64	1692	790
ఎ.కొండూరు	51	1219	650

అర్థమయ్యేలా..

'నవ చేతన'.. పుస్తకంలో పసిబిడ్డల పెంపకంలో తల్లి, కుటుంబ సభ్యులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారితో ఎలా ప్రవర్తించాలి. చిట్టి బుర్రలకు అర్థమయ్యేలా ఎలా కబుర్లు, కథలు చెప్పాలి అనేది

వినోదాత్మకంగా...

'ఆధార్ శిల'.. పుస్తకంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మూడు నుంచి ఆరేళ్ల పిల్లలకు వినోదాత్మకంగా పాఠాలు ఎలా బోధించాలో వివరించారు. అభ్యాసనం పూర్తిగా ఆటలు ఆడించే ప్రక్రియగానే ఉంటుంది.

• కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం: పి.కృష్ణకుమారి, సీడీపీవో తిరువూరు

నియోజకవర్గంలోని 265 అంగన్‌వాడీ కేంద్రాలకు నవచేతన, ఆధారశిల పుస్తకాలు అందజేశారు. వీటిలోని అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, చిన్నారులకు నేర్పించడంపై అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు శిక్షణ ఇచ్చాం. అమలు తీరును పర్యవేక్షిస్తాం.

బాధ్యతలు స్వీకరించిన సొసైటీ అధ్యక్షులు

శ్రీనివాసరావుతో తెదేపా నాయకులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: జి.కొండూరు సొసైటీ అధ్యక్షుడిగా సీనియర్ తెదేపా నాయకుడు పజ్జూరు శ్రీనివాసరావు, కుంటముక్కల సొసైటీ అధ్యక్షుడిగా సుఖవాసి శ్రీహరి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని సొసైటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంకా రామకృష్ణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉయ్యూరు వెంకటనరసింహారావు, కార్యదర్శి వీ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీ బలాన్ని రెట్టింపు చేయండి

తెదేపా మండల శాఖ అధ్యక్షుడు మానుకొండ రామకృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నాయకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: తెదేపా మండల, అనుబంధ సంఘాలు, 24 గ్రామశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులుగా నియమితులైన నాయకులు గ్రామాల్లో, మండలంలో పార్టీ బలాన్ని రెట్టింపు చేయాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని తోటమూల ఎస్సార్ కల్యాణ మండపంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన మానుకొండ రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీల ప్రతినిధులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఉన్న మానుకొండ రామకృష్ణ పార్టీకి అందించిన సేవలు, కృషి, పనితీరు వల్లే ఈ పదవి వరించిందన్నారు. మండల, గ్రామ శాఖలకు నూతనంగా ఎన్నికైన కమిటీల సభ్యులందరూ ఇక నుంచి ప్రతి రోజు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. తెలుగురైతు జిల్లాధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, ఏఎంసీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీఅనిత, పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఆర్.వీరారెడ్డి, ఇనుగంటి మధుసూధనరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దిరాశాల వెంకటకృష్ణారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు జి.వెంకటేశ్వరరెడ్డి, కె.రజనీకాంత్, పి.రాంబాబు, మాజీ ఎంపీపీ వై.పుల్లయ్యచౌదరి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బి.నారాయణ పాల్గొన్నారు.

పరిశోధనలకు కార్యశాలలతో ప్రయోజనం

మైలవరం, న్యూస్‌టుడే: అధ్యాపకుల పరిశోధనలకు కళాశాలల్లో నిర్వహించే కార్యశాలలు ఎంతగానో దోహదపడతాయని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. గురువారం కళాశాలలో 'అడ్వాన్స్‌మెంటు ఇన్ కెమిస్ట్రీ అండ్ హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ యూజింగ్ కెమ్‌డ్రా' అంశంపై అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులకు రెండ్రోజుల కార్యశాల నిర్వహించారు. ఆయా అంశాల ప్రయోజనాలను రిసోర్స్ పర్సన్లు వివరించారు. కార్యక్రమ కన్వీనర్ సత్యనారాయణ, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పురపాలన సాగాలి

గజమాల స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, ఛైర్మన్ చిట్టిబాబు

కొండపల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా పుర పాలన సాగాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అన్నారు. కొండపల్లి పురపాలిక కౌన్సిల్ తొలి సమావేశం సందర్భంగా ఇబ్రహీంపట్నం రింగు నుంచి బయలుదేరిన కౌన్సిలర్ల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలి సమావేశంలో తీర్మానించిన అంశాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని, పార్టీలకు అతీతంగా పుర అభివృద్ధి ఉండాలని సూచించారు. అనంతరం కొండపల్లిలో ఆధునికీకరించిన కౌన్సిల్ సమావేశ మందిరాన్ని ఛైర్మన్ చిట్టిబాబు ప్రారంభించి తొలి సమావేశాన్ని నిర్వహించారు. రూ.5.92 కోట్లతో కూడిన అభివృద్ధి పనుల తీర్మానాలను సభ్యులకు ఆయన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 2047 విజన్‌తో వెళుతున్నట్లు.. కొండపల్లి పురపాలిక కూడా అదే విధానంలో ముందుకెళుతుందని చెప్పారు. పురపాలికకు మిగిలిన ఉన్న 18 నెలల్లోనే ఐదు సంవత్సరాలకు ఉన్న అభివృద్ధిని చూపించాల్సి ఉందన్నారు. ఎన్టీటీపీఎస్ నుంచి పురపాలికకు రావాల్సిన అన్ని నిధులను రాబట్టడంతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహింపజేసేలా చర్యలు తీసుకోనున్నామని చెప్పారు.

తీర్మానాలపై చర్చ జరగాలి: వైకాపా కౌన్సిలర్లు

మొదటి కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన రూ.5.92 కోట్ల నిధుల పనులపై చర్చ జరగాలని వైకాపాకు చెందిన కౌన్సిలర్లు 7 గురు పట్టుబట్టారు. అయితే అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని, అన్ని డివిజన్లలో అభివృద్ధికి సహకరించాలని ఛైర్మన్ సమాధానమిచ్చారు.

ముగ్గురు మినహాయించి: తొలి సమావేశానికి ముగ్గురు కౌన్సిలర్లు హాజరుకాలేదు. 29 డివిజన్లకు గానూ 7వ డివిజన్ కౌన్సిలర్ గతంలో చనిపోగా మూడు, తొమ్మిదో, 27వ డివిజన్ కౌన్సిలర్లు రాలేదు.

గండ్ల పూడ్చివేతకు తాత్కాలిక చర్యలు

వర్షాకాలం నేపథ్యంలో నీటి నిల్వలు చేసేందుకు మండలంలోని గ్రామాల్లో నాయకులు చెరువులకు పడిన గండ్ల పూడ్చివేతకు తాత్కాలిక చర్యలు చేపట్టారు. మండలంలోని చంద్రాల మంత్రి చెరువుకు పలు చోట్ల భారీగా గండ్లు పడ్డాయి. వేసవిలోనే పూడ్చివేతకు నిర్ణయించినా, పనులు సాగలేదు. తాజాగా చెరువులోని మట్టిని తవ్వి, కట్టకు బలోపేతానికి, గండ్ల పూడ్చివేతకు చర్యలు చేపట్టినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచి లీలాప్రసాద్ తెలిపారు. మండలంలోని గణపవరం తూర్పు చెరువు మరమ్మతులను ఆ గ్రామ నాయకుడు బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. వాస్తవానికి నియోజకవర్గ వ్యాప్తంగా 126 పనులను పాలనామోదం లభించి రెండు నెలలు దాటినా, నేటికీ టెండర్లు కొలిక్కి రాలేదు. దాంతో ఆయా గ్రామాల్లోని నాయకులే తాత్కాలిక చర్యలు చేపట్టారు. –న్యూస్‌టుడే, చంద్రాల(మైలవరం)

అధిక లోడు.. అడిగేవారులేరు

పరిమితికి మించిన లోడుతో రవాణా చేస్తున్న వాహనాల ధాటికి రహదారులు ఛిద్రమవుతున్నాయి. కంకర, ఇసుక, బూడిద, స్టోన్ క్రషర్ల దుమ్ము వరకు వాహన సామర్థ్యానికి మించిన లోడులతో జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై తిరుగుతున్నా రవాణా, పోలీస్ శాఖకు పట్టడంలేదు. ఇటీవల జిల్లాలోని పలు క్వారీల నుంచి ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్లలో 20 టన్నుల సామర్థ్యానికి అనుమతులు తీసుకుని 40 టన్నుల వరకు రవాణా చేస్తున్నారు. మరోవైపు అపరిమిత లోడుతో వెళ్తున్న టిప్పర్ల నుంచి ఎక్కడికక్కడే రహదారులపై కంకర జారిపడుతుంటే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇలా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రయాణాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, మైలవరం

పెచ్చులూడుతున్నాయ్.. దస్త్రాలు తడుస్తున్నాయి

శిథిలావస్థకు చేరిన మూలపాడు పశువైద్యశాల

శిథిలావస్థకు చేరిన మూలపాడు పశువైద్యశాలను పునర్నిర్మించాలని పశుపోషకులు కోరుతున్నారు. దాదాపు 40 ఏళ్ల కిందట గ్రామానికి చెందిన నిమ్మగడ్డ వంశీయులు నదీతీర గ్రామాలకు చెందిన పశుపోషకుల అవసరాల కోసం జాతీయరహదారి పక్కన రెండు గదులతో పశువైద్యశాలను నిర్మించి పశుసంవర్ధకశాఖకు అప్పగించారు. ఆనాటి నుంచి నేటి వరకు అక్కడే నదీతీర ఆరు గ్రామాలకు చెందిన వందలాది పశువులకు, జీవాలకు ఒక వైద్యుడు, సిబ్బంది వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం భవనం పైకప్పు పెచ్చులూడి పడుతోంది. చినుకు పడితే చమ్మ దిగుతోంది. దీంతో పరికరాలు, ఆసుపత్రి దస్త్రాలు తడిచిపోతున్నాయని సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వ ప్రజా భాగస్వామ్యంతో అని వసతులతో కూడిన నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.–న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ కమిషనరేట్ మంగళగిరి కార్యాలయం అధికారి ఏడీఏ ఆర్.శశిధర్‌రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఏలూరు సీఐ సిహెచ్.రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండలంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలు ఆకస్మికంగా గురువారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. 0 ఫామ్స్ లేని రూ.18.77లక్షలు విలువ గల ఎరువులను, ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.1.06 లక్షల విలువైన అమ్మకాలను తాత్కాలికంగా నిలిపేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. తనిఖీల్లో విస్సన్నపేట ఏడీఏ కె.శశికళ, తహసీల్దార్ సుశీలాదేవి, ఏఈవో పవన్‌కుమార్, వీఏలు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

కృత్రిమ కొరత సృష్టించొద్దు

మైలవరం: రైతులకు కావాల్సిన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటికి కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్మి ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారిణి సంధ్యారాణి పేర్కొన్నారు. స్థానిక రైతుసేవాకేంద్రంలో గురువారం మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు వారి దుకాణాల్లో నిల్వలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో పొందుపరచాలని తెలిపారు.

ఇబ్రహీంపట్నం: ఎరువుల అమ్మకాలు, కొనుగోలు క్రమపద్ధతిలోనే జరగాలని వ్యవసాయాధికారిణి యడవల్లి రజని అన్నారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల డీలర్స్, పీఏసీస్ కార్యదర్శుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని..అందుకు సంబంధించిన జాబితాను డీలర్లు పక్కాగా భద్రపరచాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గింపుపై ఉద్దేశించిన పీఎం ప్రణమ పథకం గురించి రైతులకు పీఏసీఎస్ కార్యదర్శులు తెలియజేయాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మునిగిన వీధులు

జలమయమైన రహదారి

తిరువూరు, గంపలగూడెం మండలాల్లో గురువారం సాయంత్రం కుండపోతగా వర్షం కురిసింది. గంపలగూడెం, ఊటుకూరు తదితర గ్రామాల్లో వరద నీరు రహదారిపై ప్రవహించింది. మురుగు కాల్వ నీరు కూడా వరద నీటితో రహదారులపైకి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మరో వైపు పత్తి, వరినారు, మిరపనారుకు ఈ వర్షం జీవం పోసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, తిరువూరు, గంపలగూడెం

వరద నీటిలోనే నడిచి వెళ్తున్న ప్రజలు

పంచాయతీ బిల్‌కలెక్టర్‌కు స్థానచలనం

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న జి.రంగరావును బదిలీ చేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన్ని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామ పంచాయతీకి బదిలీ చేయగా గురువారం అక్కడ జాయిన్ అయ్యారు. గత పదేళ్లుగా గొల్లపూడి గ్రామ పంచాయతీలోనే ఇద్దరు ఉద్యోగులు పని చేస్తున్నారంటూ 'పంచాయతీలో పాతుకుపోయారు..' శీర్షికన ఈనెల 7న 'ఈనాడు'లో కథనం ప్రచురితమవగా అందుకు స్పందించిన డీపీవో..జూనియర్ అసిస్టెంట్ అజయ్‌కుమార్‌ను కొన్ని రోజుల కిందట బదిలీ చేశారు. పంచాయతీ రికార్డులు, పన్నుల వివరాలను తీసుకున్న పిదప బిల్ కలెక్టర్ రంగారావును బదిలీ చేశారు. వాస్తవానికి గత ఏడాది సెప్టెంబరులోనే ఎనికేపాడుకు ఇతడిని బదిలీ చేసినప్పటికీ గొల్లపూడిలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే...ఎనికేపాడులోనే బిల్లు కలెక్టర్‌గా పని చేస్తున్నట్లుగా డీపీవో బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొనడం విశేషం.

మహిళ మృతిపై అనుమానం

పూడ్చిన మృతదేహం వెలికితీసి శవపరీక్ష

చుంచుపల్లి, న్యూస్‌టుడే: మహిళ మృతిపై అనుమానాలున్నాయని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కోర్టు ఆదేశాలతో పూడ్చిన మృతదేహాన్ని అధికారులు బయటకు తీయించి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన గురువారం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలంలో చోటుచేసుకొంది. ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం.. కొత్తగూడెంకు చెందిన ప్రిష్కల్లా కుమారి (66) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరులో మెడికల్ ఆఫీసర్‌గా 2016 నుంచి 2018 వరకు విధులు నిర్వహించారు. అవివాహిత అయిన ఆమె రిటైర్డ్ అనంతరం అక్కడే నివాసం ఉన్నారు. సహోద్యోగి ప్రకాశ్ ఆమె బాగోగులు చూసుకునేవారు. గతేడాది అక్టోబర్ 10న ఆమె ఇంట్లోనే మృతిచెందారని ప్రకాశ్ కొత్తగూడెంలో ఉంటున్న ప్రిష్కల్లా కుమారి కుటుంబసభ్యులకు సమాచారమిచ్చాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని కొత్తగూడెం తరలించి వెంకటేశ్వరకాలనీ క్రిస్టియన్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమెకు రావాల్సిన ఇతర బెనిఫిట్స్ రాకపోవడంతో కుటుంబ సభ్యులు విచారించారు. ప్రకాశ్ వాటిని వాడుకొన్నట్లు గుర్తించారు. దీంతో ఆమె మృతిపై అనుమానం ఉందంటూ తిరువూరు పోలీస్ స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాలతో తిరువూరు పోలీసులు కొత్తగూడెం చేరుకొని చుంచుపల్లి పోలీసులు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు.

స్పందించారు.. నీరందించారు

చెవుటూరు లొద్ది కాలనీలో నీరు పట్టుకుంటున్న స్థానికులు

స్పందనకు వందనం

చెవుటూరు గ్రామంలోని లొద్ది కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికులు బుధవారం ఖాళీ బిందెలు, బక్కెట్లతో నిరసన వ్యక్తం చేశారు. దీనిపై 'కుళాయిలు ఉన్నా నీటి సరఫరాకు ఇబ్బందే' శీర్షికన గురువారం ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక ఇంజినీర్ నవీన్‌కుమార్ యుద్ధప్రాతిపదికన మోటార్లు మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో ఇంటింటికీ లూజ్ వాటర్ మోటార్లు ఉండడంతో నీటి ఇబ్బంది తలెత్తుతోందని తక్షణమే వాటిని తొలగించాలని ఏఈ పంచాయతీ అధికారులకు సూచించారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

80 మందికి కంటి వైద్య పరీక్షలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: శ్రీరాంపురం గ్రామంలో ఎంఆర్‌పీఎస్ ఆర్థిక సహకారంతో అభ్యుదయ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 80 మందికి పరీక్షలు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షుడు సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. 15 మందిని శస్త్రచికిత్సల నిమిత్తం విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వివరించారు.

మహిళలకు వ్యాసరచన పోటీలు

గొల్లపూడి, న్యూస్‌టుడే: జనశిక్షణ సంస్థాన్, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు వ్యాసరచన పోటీలను గొల్లపూడి బొడ్డురాయి సెంటర్ వద్ద ఉన్న శిక్షణ కేంద్రంలో గురువారం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ పూర్ణిమ, మహిళా పోలీసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, దండుగోపాలపురం గ్రామం కాపురస్తుడు శ్రీ సామా శంకరరావు – (భార్య) రమణమ్మ గార్లకు సంతానము లేని కారణముగా NTR జిల్లా కొండపల్లి గ్రామము బైపాస్ రోడ్డు ఏరియా నివాసం కాపురస్తుడు శ్రీ బండి పాపారావు – (భార్య) సావిత్రి రెండవ సంతానం అయిన బండి అపాను సామా శంకరరావు – (భార్య) రమణమ్మకు 2009 సం॥లో దత్తత ఇచ్చినారు. అందువలన నాయొక్క ఇంటిపేరు సామా అణిపాగా దత్తత రిజిస్ట్రేషన్ చేసుకున్నాము. నా ఆధార్ కార్డులో, పాన్ కార్డులో చదువుకున్న ధృవపత్రములలో కరెక్టు పేరు సామా అణిపాగా నమోదుచేసినారు. కావున పేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.

ఇట్లు **సామా అణిపా**

కొనసాగుతున్న సమ్మె



ఇంజినీరింగ్ కార్మికుల నినాదాలు

తిరువూరు: నగర పంచాయతీ ఇంజినీరింగ్ కార్మికులు ఐదో రోజైన గురువారం తమ నిరవధిక సమ్మెను కొనసాగించారు. పురపాలిక కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో తమ సమస్యలు పరిష్కరించాలని.. డిమాండ్లను ఆమోదించాలని నినాదాలు చేశారు. నాయకులు బాజీ, శ్రీనివాసరావు, అబ్దుల్‌రఫీ, వెంకటేశ్వరరావు, పావని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

శ్రీ దాసరి చంద్రశేఖర్, S/o పల్లయ్య, 70 సం., నివాసం ఇంటి నెం. 57-9-10, విఘ్నేష్ టవర్స్, గోగినేని పూర్ణచంద్రరావువీధి, న్యూ పోస్టల్‌కాలనీ, పటమట, విజయవాడ వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు అయిన శ్రీ దాసరి చంద్రశేఖర్‌గారు గొల్లపూడి గ్రామ రీసర్వే నెం. 174రులో గల శ్రీ కంచర్ల రామకృష్ణగారి కుమార్తె అయిన కంచర్ల స్వాతికి చెందిన ప్లాట్ నెం. 39, సమీప డోర్ నెం. 22-10లో గల 220-0 చ.గ. స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ఒక నీలిరంగు ప్లాస్టిక్ సంచిలో పెట్టుకొని ది. 10-07-2025న, సుమారు సాయంత్రం 5.00 గంటల సమయంలో సదరు స్థలమును సందర్శించి, తిరిగి వారి యొక్క స్కూటర్ మీద వచ్చుచుండగా, గొల్లపూడి 1 సెంటర్‌కు వచ్చేసరికి తీసుకువచ్చిన దస్తావేజుల సంచి కనబడలేదు. అందువల్ల ఎవరికైననూ సదరు దస్తావేజులు దొరికిన ఎడల, పైన తెలుపబడిన అడ్రస్‌నందు లేక దిగువ తెలుపబడిన లాయరు గారి అడ్రస్‌నందు తెచ్చి ఇవ్వవలసినదిగా విజ్ఞాపన చేయడమైనది.

రేలా యువరాజు, న్యాయవాది
డోర్ నెం. 14-867, డోలాస్‌నగర్, తాడేపల్లి మండలం,
గుంటూరు జిల్లా-522 501. సెల్: 98493 82387.
Email: relayuvaraju@gmail.com

విద్యార్థుల భాగస్వామ్యంతోనే పర్యావరణ రక్షణ

చిన్నారులతో మొక్కలు నాటిస్తున్న క్లబ్, సొసైటీ సభ్యులు

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేసేందుకు వారితో మొక్కలు నాటించడం మంచి ఫలితాలను ఇస్తుందని గుంటుపల్లి కేంద్రీయ విద్యాలయ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.రమేష్ బాబు అన్నారు. గుంటుపల్లి కేంద్రీయ విద్యాలయంలో గురువారం రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ సంయుక్తంగా విద్యార్థులతో మొక్కలు నాటించారు. ప్రభుత్వం పర్యావరణం పరిరక్షణలో భాగంగా విద్యాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్న పిలుపు మేరకు తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రతినిధులు ఉషా, ప్రవీణ తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ, క్లబ్ సభ్యులు విద్యాలయం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

మధురానగర్: గుణదల 220 కె.వి.ఫీడర్ లైన్లలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎం.కిరణ్ తెలిపారు. ఎన్‌టీటీపీఎస్-గుణదల ఫీడర్‌లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు; గుణదల-నున్న ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సరఫరా నిలిపివేస్తారు. ఆయా ఫీడర్ల పరిధిలోని ఉప కేంద్రాలకు ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా సరఫరా చేస్తారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే మాత్రమే 200 కె.వి. ఉపకేంద్రం పరిధిలో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

45 మందికి జరిమానా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా 2, 4 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 45 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. 12 మందికి రూ.15వేలు, 33 మందికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి లెనిన్‌బాబు తీర్పు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

80085 74652

★ గుణదల మైత్రేయినగర్ ప్రధాన తాగునీటి పైపు లీకవుతోందని స్థానిక నివాసి రాజు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి సమస్య తీసుకెళ్లారు. ఆయన కొత్త వాల్వ్ అమర్చారు. ★ వెటర్నరీ కాలనీ 5వ రోడ్డులో చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలపై పడుతున్నాయని స్థానికులు పి.వి.రావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యను ఏఈ ఫణీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొమ్మలను తొలగింపజేశారు. ★ మూడో డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-9/185 విద్యుత్ స్తంభానికున్న దీపం గత కొంత కాలంగా వెలగడం లేదని స్థానికురాలు అరుణా దేవి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.-న్యూస్‌టుడే, కరెన్సీనగర్

స్పందనకు వందనం

రవాణా రంగానికి ఊరట

హరిత పన్ను భారం తగ్గించడంపై హర్షం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

గత జగన్ సర్కారు రవాణా రంగంపై హరిత పన్నుతో పెను భారం మోపింది. అసలే ఇంధనం, ఇతర నిర్వహణ ఖర్చులు పెరిగి.. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ రంగాన్ని ఆదుకోవాల్సిన సర్కారు మరింత భారం పెంచడంపై మూడేళ్లుగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. భారం తగ్గించమని గత జగన్ సర్కారును కోరినా..పట్టించుకున్న నాథుడే లేడు. తాజాగా కూటమి ప్రభుత్వం హరిత పన్ను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. బుధవారం జీవో విడుదల చేయడంతో వేలాది మంది లారీ యజమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 60 వేలకు పైగా..రవాణా వాహనాలు ఉన్నాయి. వీటిలో ఏడేళ్లు దాటిన పాత వాహనాలు 23 వేలకు పైగా ఉన్నాయి. పన్నెండేళ్లు దాటినవి మరో 10 వేల వరకూ ఉంటాయి. గత ప్రభుత్వం హరిత పన్ను పెంచక ముందు..ఏడేళ్లు దాటిన ట్రక్కులు, లారీలు, బస్సులు, క్యాబ్‌లు లాంటి ప్రజా రవాణా వాహనాలన్నింటికీ ఏడాదికి

రూ.200, పన్నెండేళ్లు దాటిన వాటికి రూ.వెయ్యి వసూలు చేసేవారు. కానీ..జగన్ ప్రభుత్వం 2022 జనవరి 1 నుంచి ఈ పన్నులను అమాంతం పెంచేసింది. 7-10 ఏళ్ల మధ్యలోని వాహనాలకు త్రైమాసిక పన్ను రూ.5 వేలకు పెంచారు. 10-12 ఏళ్ల మధ్యలోని వాహనాలకు త్రైమాసిక పన్ను రూ.15 వేలు చేశారు. 12 ఏళ్లు దాటిన వాహనాలకు రెండు త్రైమాసికాల పన్నును జగన్ సర్కారు రూ.23 వేలు చేసింది.

భారీగా తగ్గనున్న పన్ను పోటు.. హరిత పన్ను భారాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామంటూ ఇచ్చిన హామీని కూటమి నేతలు నెరవేర్చుకున్నారు. కొత్తగా అమలు చేసే పన్ను కేవలం రెండు శ్లాబుల్లోనే ఉంటుంది. 7-12 ఏళ్ల వాహనాలకు ఏడాదికి రూ.1500, 12 ఏళ్లు దాటిన వాహనాలకు రూ.3వేలు హరిత పన్ను వసూలు చేయాలని కూటమి సర్కారు తాజాగా నిర్ణయించింది.

ఆర్థికభారం తగ్గించింది..

హరిత పన్ను పెంచి గత వైకాపా ప్రభుత్వం లారీ యజమానులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపింది. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు కూటమి అధికారంలోకి రాగానే పన్ను తగ్గించింది. ఆర్థిక భారం తగ్గడంతో లారీ యజమానులు ఆనందిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి మేం రుణపడి ఉంటాం. **- నాగుమోతు రాజా, లారీ యజమానుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు**

కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ ఆకుల శేషసాయి, సత్యానంద్, శేషయ్య, బాషా తదితరులు

బీబీఏలో గురుపూజోత్సవం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బెజవాడ బార్ అసోసియేషన్‌లో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది ఆకుల పాండురంగ విఠల్ సౌజన్యంతో గురువులను సన్మానించారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్, 13వ అదనపు జిల్లా జడ్జి డి.శేషయ్య, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.రాధారాణి, 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.ఎల్.శ్రీనివాసరావు, బీబీఏ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు, బార్ కౌన్సెల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్, బీబీఏ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఎంపీ శివనాథ్‌ను కలిసిన విశ్రాంత రైల్వే ఉద్యోగులు

పటమట, న్యూస్‌టుడే: 7వ వేతన సంఘం సిఫార్సులను 2016 జులై నుంచి అమలు చేయాలని ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ శివనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్‌ను 2016 నుంచి కాకుండా 2018 అమలు చేస్తున్నారని, దీనివల్ల చాలా మంది రిటైర్డ్ స్టేషన్ మాస్టర్లకు అన్యాయం జరుగుతుందన్నారు. వారి సమస్యలపై ఎంపీ శివనాథ్ సానుకూలంగా స్పందించారు. అసోసియేషన్(సౌత్ సెంట్రల్) ప్రధాన కార్యదర్శి బైద్యనాథ్, నాయకులు టి.వి.కె.ఎం.చలపతిరావు, ఎ.సాంబిరెడ్డి, కె.వి.ఎస్.ఎస్.శాస్త్రి, ఎస్.శివసాయి తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కక్షిదారుల కోర్టు వ్యవహారాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుందని కృష్ణాజిల్లా మధ్యవర్తిత్వ కేంద్రం సభ్యుడు వేములు హజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. కక్షిదారులను సమావేశపరిచి వారి సమస్యలు విని సయోధ్య కుదిర్చి.. తిరిగి న్యాయస్థానానికి పంపుతామని చెప్పారు. అక్కడ న్యాయమూర్తులు దీనిపై తుది ఉత్తర్వులు ఇస్తారని వివరించారు. గురువారం మధ్యవర్తిత్వ కేంద్రంలో 8 కేసులకు సంబంధించిన కక్షిదారులతో మాట్లాడారు. వారి సమస్యలు విన్నారు. రాజీపడితే ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో వివరించారు. వారు నిర్ణయం తీసుకునేందుకు మరో రోజు రావాలని సూచించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకాల్లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు కొందరు ప్రస్తుతం సమ్మెలో కొనసాగుతుండడంతో పారిశుద్ధ్య నిర్వహణలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రజారోగ్యవిభాగం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నిత్యం 550-610 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, తాత్కాలిక ఒప్పంద కార్మికులు, అద్దె వాహనాలను ఉపయోగించి తొలగిస్తున్నారు. ప్రతి డివిజన్‌కు 10 మంది చొప్పున ఒప్పంద సిబ్బందిని విధుల్లోకి తీసుకుంటున్నారు. వారికి రోజువారీ వేతనం చెల్లించేందుకు అవసరమైన నిధులను శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఖాతాలో ప్రతి టికే జమచేశారు. నగరపాలక సంస్థలో ఆప్కాస్ కింద 3274 మంది కార్మికులు ఉండగా, అత్యధికులు సమ్మెలో కొనసాగుతున్నారు. దీంతో ఒప్పంద కార్మికులతోపాటు సమ్మెకు దూరంగా ఉన్న మరికొందరిని కలుపుకుని 1356 మందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. శాశ్వత కార్మికులు (పీహెచ్ వర్కర్లు) 255 మంది, 9 మంది ఎన్‌ఎమ్మార్ కార్మికులు, 615 మంది ఆప్కాస్ కార్మికులు కూడా విధులకు హాజరవుతున్నారు. ఒప్పంద పద్ధతిన మరో 500 మందిని కొత్తగా విధుల్లోకి తీసుకున్నారు. డ్రైవ్ శానిటేషన్ వర్కర్లు 81 మందిని కూడా పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగిస్తున్నారు.

అదనంగా 40 వాహనాలు.. చెత్తను ఎత్తి తరలించేందుకు నగరపాలక సంస్థకు చెందిన 40 ట్రాక్టర్లు ప్రస్తుతం అందుబాటులో ఉండగా, అదనంగా మరో 40 ట్రాక్టర్లను అద్దెకు తీసుకున్నారు. ప్రతి ట్రాక్టర్‌కు నలుగురు కార్మికులను కేటాయించి ఇంటింటి చెత్తసేకరణ చేస్తున్నారు. పోగైన చెత్తను కాంపాక్టర్ వాహనాల ద్వారా ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. ట్రిప్పుల సంఖ్యను మూడుకు పెంచారు. ముఖ్యమైన బందరు రోడ్డు, ఏలూరు రహదారి, ఇతర ప్రధాన మార్గాల వెంట చెత్త పోగులు, వ్యర్థాలు ఉన్న పక్షంలో గుర్తించి తరలించేలా 3 డ్రోన్లను ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు. వాటి సాయంతో ఫొటోలు తీసి.. అక్కడికి కార్మికులు, వాహనాలను పంపి చెత్త ఎత్తి తరలిస్తున్నారు. శుక్రవారం నుంచి మరింత మంది కార్మికులు విధుల్లో చేరతారని ఆశిస్తున్నట్లు చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తెలిపారు.

'జగన్ మోసాలను ప్రజలకు వివరించాలి'

పటమట, న్యూస్‌టుడే: గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మోసాలు, సీఎం చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మంచిని సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. గురువారం 9వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సూపర్‌సిక్స్‌లోని పథకాలు అందుకుని సంతోషంగా ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాష్ట్ర పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి కాంతిశ్రీ, నాయకులు యలమంచిలి దేవేంద్ర, శివదుర్గాప్రసాద్, వల్లభనేని సుబ్బారావు, చెన్నుపాటి సురేష్ పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అనుచిత పోస్టులను నిరసనగా బెజవాడ బార్ అసోసియేషన్ శుక్రవారం విధుల బహిష్కరణకు పిలుపునిచ్చింది. ఈ మేరకు బీబీఏ కార్యదర్శి కె.వి.రంగారావు ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే బీబీఏ అధ్యక్షుడు ఎం.మోహనరావు, తణుకు బార్ అసోసియేషన్ సభ్యుడు కోపెల్లి అయ్యప్ప, లా విద్యార్థి పేరం కుసుమ భాగ్యశ్రీపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

20న వైఎంకే జాతీయ స్టార్ అవార్డుల ప్రదానం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, చిత్రంలో రూపస్ పాల్, శ్రీనివాస్, గౌస్‌బాషా, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్‌లోని గుజ్జల సరళాదేవి కల్యాణమండపంలో ఈ నెల 20న వైఎంకే జాతీయ స్టార్ అవార్డుల ప్రదానం జరుగుతుందని వైఎంకే అకాడమీ చీఫ్ గళ్లా రూపస్‌పాల్ తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, క్లాసికల్ డాన్స్, యోగా, సంఘసేవ, విశేష ప్రతిభగల వారికి ఈ అవార్డులను సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పలు రాష్ట్రాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారిలో 216 మందిని అవార్డులకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ మధ్య నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు అందజేస్తామన్నారు. అవార్డు కింద జ్ఞాపిక, ప్రశంసాపత్రం, వ్యక్తిగత పతకం బహూకరిస్తామని ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, షేక్ గౌస్ బాషా, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MANASA CHINTALAPATI** (old Name) W/o **PRATAP GOWD KAGITHA,** Resident of Flat 108, Machineni Grandiose Apartment, Sri Kanaka Durganagar Colony, Main raod, Sri Ramachandra Nagar, Vijayawada-520007, AP. I have changed my name as **MANASA CHINTHALAPATI (New Name)** W/o **PRATAP GOWD KAGITHA.** Hereafter my name is known as **MANASA CHINTHALAPATI (NEW Name)** W/o **PRATAP GOWD KAGITHA.**

'విద్వేషాలు రెచ్చగొడుతున్న వైకాపా నేతలు'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువతను మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెచ్చగొడుతూ హత్యా రాజకీయాల వైపు ప్రోత్సహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆరోపించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎంగా పనిచేసిన వ్యక్తి యువత భవిష్యత్తును కోరుకోవాలే తప్ప..వారిని అసాంఘికశక్తులుగా మార్చేందుకు కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. గత ఇరవై రోజులుగా జగన్ అండ్ కో బ్యాచ్ విషప్రచారం చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ పర్యటించినా హడావుడి, బెదిరింపులే తప్ప అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. కొంత మంది వైకాపా నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ విద్వేషాలను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా అయిదేళ్ల పాలన భరించలేకే రాష్ట్ర ప్రజలందరూ వారిని ఛీకొట్టారన్నారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని ప్రచారం చేసుకుంటూ పగటి కలలు కంటున్నారా అని వైకాపా నాయకులను రవినాయుడు ప్రశ్నించారు.

20న జిల్లా టెన్నిస్ సంఘం ఎన్నికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ఈనెల 20న ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ సంఘ సర్వసభ్య సమావేశం, ఎన్నికలు జరుగుతాయని ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.జైదేవ్ తెలిపారు. టెన్నిస్ క్రీడాకారులు, క్లబ్బులు, టెన్నిస్ అకాడమీలు, స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

అదుపుతప్పిన కారు.. విద్యార్థులకు స్వల్పగాయాలు

పటమట, న్యూస్‌టుడే: కారు రివర్స్ చేస్తుండగా అదుపుతప్పి ఢీకొట్టడంతో నలుగురు విద్యార్థినులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..న్యూఆర్టీసీ కాలనీకి చెందిన నారాయణరావు తన మనవరాలిని కళాశాల నుంచి తీసుకుచ్చేందుకు గురువారం సాయంత్రం బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారాయణ కళాశాల వద్దకు వచ్చారు. కళాశాల లోపలకు వెళ్తుండగా సెక్యూరిటీ అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. కోపంలో కారును స్పీడ్‌గా రివర్స్ చేస్తుండగా వెనుక ఉన్న విద్యార్థినులు ఆదర్శ, చిన్మయి, నవ్య, మధుప్రియలకు తగలడంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి. పార్కింగ్ చేసిన మరో కారును ఢీకొట్టారు. విద్యార్థినులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దర్యాప్తు చేస్తున్నట్లు పటమట పోలీసులు తెలిపారు.

అజిత్‌సింగ్ నగర్ ఇన్నర్‌రింగ్‌రోడ్డులో..

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ ఇన్నర్‌రింగ్ రోడ్డులో జరిగిన ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు. తోటవారి వీధి, 6వ లైనుకు చెందిన లంకలపల్లి హేమంత్‌కుమార్ గురువారం కారులో వెళుతున్నారు. ఇన్నర్‌రింగ్ రోడ్డులో యూ టర్న్ తీసుకుంటుండగా.. మరో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. హేమంత్‌కుమార్ తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

విద్యార్థులు ఆటలపై మక్కువ పెంచుకోవాలి



పోటీల ప్రారంభ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రమణ, అంకమ్మచౌదరి, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై మక్కువ పెంచుకోవాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుడు బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే యోనెక్స్-సన్‌రైజ్ కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడ్మింటన్ ద్వారా దేశానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు మెరుగుపరచడమే కాకుండా స్పోర్ట్స్ కిట్ అందించి ఆటలపై ఆసక్తి పెంపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర, జిల్లా బ్యాడ్మింటన్ సంఘాలు, స్మాష్ హబ్.ఇన్, కార్తికేయాస్ బ్యాడ్మింటన్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అండర్-11, 13, 15, 17, 19 బాలబాలికల విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో సుమారు 450 మంది క్రీడాకారులు తలపడుతున్నారు. కార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీత, పీవీ సింధు తండ్రి పీవీ రమణ, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి పి.అంకమ్మచౌదరి, విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్ సింగ్, జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు ఎంఎస్ఎన్ ప్రసాద్, పరసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తొలి రోజైన గురువారం సింగిల్స్ బాలబాలికల విభాగాల్లో తొలి రౌండ్స్ పోటీలు జరిగాయి.

ఆకట్టుకుంటున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ప్రదర్శన

స్టాల్స్ వద్ద సందర్శకులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వివాహాలు, వరలక్ష్మి వ్రతం సందర్భంగా విజయవాడ ఎంజీరోడ్డు బృందావన కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో కొనుగోలుదారులను ఆకట్టుకుంటోంది. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనారస్, ఖాదీ, గద్వాల్, వెంకటగిరి, మంగళగిరి చేనేత వస్త్రాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారన్నారు. సిల్క్ బోర్డు విశ్రాంత సంచాలకులు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిల్క్‌తో తయారుచేసిన ఆధునిక డిజైన్ల చీరలు, డ్రస్ మెటీరియల్, వివిధ రకాల వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రదర్శన ఈనెల 20వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.

తాగునీటి పైపునకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: క్రీస్తురాజపురం రోడ్డు విజయనగర్ కాలనీ రామాలయం వద్ద కొండ ప్రాంతాలకు వెళ్లే తాగునీరు కలుషితమవుతున్న వైనంపై 'మురుగులోనే తాగునీటి పైపులు' శీర్షికన ఈనాడులో గురువారం ప్రచురితమైన కథనానికి సర్కిల్-3 డీఈ రామారావు స్పందించి సిబ్బందితో పైపునకు మరమ్మతులు చేయించారు. మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మురుగు పొంగి.. రోడ్డును ముంచెత్తి..

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గుణదల బెత్లహేంనగర్‌లోని సైడు కాల్వల్లో పూడిక తీయకపోవడంతో చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. ప్రజల రాకపోకలకు కష్టంగా ఉంటోంది. ఇళ్ల నుంచి కాలు బయట పెట్టలేకపోతున్నామని మహిళలు ఆవేదన చెందుతున్నారు. వర్షపునీటిలో సెప్టిక్ వ్యర్థాలు కలిసి దుర్గంధం వ్యాపిస్తోందని వాపోతున్నారు.

'వేతనాలు పెంచకుంటే సమ్మెలోకి దిగుతాం'

విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వచ్చే నెల 1వ తేదీలోపు వేతనాలు పెంచని పక్షంలో సమ్మెలోకి దిగుతామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రంగనాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు వేతనాలు పెంచాలని కోరుతూ వివిధ దశల్లో తాము ఆందోళనలు చేశామన్నారు. మంత్రి నారాయణ, ప్రభుత్వ అధికారుల హామీ మేరకు తాము ఆందోళన విరమించినా, ఇప్పటికీ కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు పార్కులు, ఇంజినీరింగ్, నీటిసరఫరా, భూగర్భ డ్రెయినేజీ, విద్యుత్తు విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

పటమట, న్యూస్‌టుడే: మదర్ థెరిస్సా మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పనగర్‌లోని శ్రీభాస్కర గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బీపీ, మధుమేహం, కంటి, పల్మనాలజీ, డెంటల్, ఆర్థో సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ గోగినేని ధనశేఖర్, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, సభ్యులు అట్లూరి సోమశేఖర్, ఎం.భగత్‌రెడ్డి, పామర్తి చంద్రశేఖర్, వైద్యులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల అందజేత

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వినికిడి సమస్యతో బాధపడుతున్న పేదల బాధను గుర్తించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు.. తన సొంత ఖర్చులతో యంత్రాలు అందజేశారు. గురువారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో.. 25, 30, 62వ డివిజన్లకు చెందిన ముగ్గురు బాధితులకు ఆయన పంపిణీ చేశారు.

దుర్గాఘాట్ సమీపంలో అగ్ని ప్రమాదం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గాఘాట్ సమీపంలో కనకదుర్గ పైవంతెన దిగువన సోమా కంపెనీకి చెందిన కంటైనర్‌లో గురువారం మంటలు చెలరేగాయి. పైవంతెన నిర్మాణ సమయంలో ఆ సంస్థకు చెందిన క్రేన్లు, కంటైనర్లు ఇక్కడకు తీసుకొచ్చారు. పనులు పూర్తయినప్పటికీ వాటిని తొలగించక పోవడంతో గతేడాది వచ్చిన వరదల్లో పూర్తిగా మునిగిపోయాయి. క్రేన్లు కూడా కదలని పరిస్థితి నెలకొంది. కంటైనర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఆకతాయిలు చేసిన పనికి అగ్నిప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు. ఆ ప్రాంతమంతా పొగ వ్యాపించడంతో దుర్గాఘాట్‌లో భక్తులతో పాటు పైవంతెనపై ప్రయాణించే వాహన చోదకులు ఆందోళనకు గురయ్యారు.

The touch of Silk The Grace of Handlooms!

You are Invited to

INDIAN SILK GALLERY EXPO

Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival

ENTRY FREE !!

Dates : 16th to 20th July 2025 (3 Days Only)

Venue : A CONVENTION CENTRE Benz Circle,Vijayawada

Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products

Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks |Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery

Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

తృతీయ వర్ధంతి

జననం 28-11-1954

మరణం 18-07-2022

కీ॥శే॥ వజ్జే సాంబశివరావు గారు

కల్మషం లేని మనస్సు, చెరగని చిరునవ్వుతో
అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి,
ప్రేమ, మంచితనం, ఆప్యాయతానురాగాలకు మారుపేరుగా
మా అందరి అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మీరు
మా నుండి దూరమై నేటికి 3 సంవత్సరాల కాలమైననూ
మీ మధుర స్మృతులనే స్మరిస్తూ..

కుటుంబ సభ్యులు

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

మోటారు మరమ్మతు పూర్తి

నందిగామ గ్రామీణం: వేదాద్రి-కంచల ఎత్తిపోతల మరమ్మతులకు నీటిసంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో 14 రోజులుగా కృషి జరుగుతోంది. గురువారం రైతుసంఘాలు సొంత ఖర్చులతో ఒక మోటారుకు జనరేటర్ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఇంజినీర్లతో మరమ్మతు పూర్తి చేయించారు. పంపుసెట్‌ను బయటకు తీయించి మరమ్మతులు చేస్తున్నారు.

విద్యుత్తు సిబ్బంది తనిఖీలు

చందర్లపాడు: మండలంలోని గ్రామాల్లో విద్యుత్తు శాఖ సిబ్బంది గురువారం తనిఖీలు నిర్వహించారు. 80 మంది అధికారులు 40 బృందాలుగా విడిపోయి 27 గ్రామాల్లో 2970 సర్వీసులు తనిఖీ చేశారు. అధిక లోడు వాడుతున్న 303 సర్వీసులను గుర్తించి రూ.7.30 లక్షల అపరాధ రుసుం, విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఈఈలు ఎం.వసంతరావు, పి.విజయకుమారి తెలిపారు. డీఈఈలు కె.స్టాలిన్‌కుమార్, సుధాకర్, శ్రీనివాస్, గురుకిషోర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వేదాద్రి పావన కృష్ణనది తీరంలో వేంచేసియున్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి దాతలు గురువారం విరాళం అందించారు. హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన తంగెళ్ల ప్రసాద్ రూ.70 వేల విలువగల చెక్కును ఆలయ అర్చకులకు అందించినట్లు ఆలయ ఈవో కానూరి సురేష్‌బాబు తెలియజేశారు. ఆలయ అర్చకులు దాతలకు స్వామి వారి ప్రసాదం అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అర్చకులకు నగదు అందిస్తున్న దాతలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

❖ కంచికచర్ల పెద్ద బజారు సీఐ కార్యాలయం సమీపంలో కాల్వ వ్యర్థాలతో నిండడంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోందని స్థానికుడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదుకు పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం స్పందించారు. సిబ్బందితో కాల్వలో పూడిక తొలగింపజేసి మురుగు పారేలా చర్యలు చేపట్టారు.
❖ చెవిటికల్లు ఎస్సీ కాలనీలో రెండు రోజులుగా చెత్త తీయడం లేదని, దుర్వాసనతోపాటు దోమలు విజృంభిస్తున్నాయని కాలనీకి చెందిన ఎం.కోటేశ్వరరావు చేసిన ఫిర్యాదుకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి నాని బాబు సిబ్బందితో చెత్త తొలగింపజేశారు.
❖ కంచికచర్ల-జుజ్జూరు రహదారిలో ప్రైవేటు పాఠశాల సమీపంలో పైపు లైన్లు పగిలి తాగు నీరు వృధాగా పోతోందని స్థానికుడు రాజేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు స్పందించారు. సిబ్బందితో పైపు లైన్లకు మరమ్మతులు నిర్వహించారు.
❖ గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో వీధి దీపం వెలగడం లేదని గ్రామానికి చెందిన రంగారావు ఫిర్యాదు చేశారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దిబ్బయ్య వీధి దీపాన్ని మార్పించారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

❖ పట్టణంలోని డీవీఆర్ నగర్‌లో వీధిలైట్లు సరిగా వెలగడం లేదని స్థానికులు 'మీమున్నాం మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావుకు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. ❖ పట్టణంలోని కామినేని దంత వైద్యశాల సమీపంలో మున్సిపల్ అధికారులు చెత్తను అక్కడే నిప్పు పెడుతున్నారని స్థానికులు 'మీమున్నాం మీకు తోడుగా' ద్వారా కమిషనర్‌కు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించారు. **- జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే**

పట్టణంలో తాగునీటికి కటకట

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామ పురపాలక సంఘం పరిధిలో తాగునీటికి జనం అల్లాడుతున్నారు. వారం, 10 రోజులకోసారి తాగునీరు ఇస్తున్నారు. వేసవి కాలంలా మండుతున్న ఎండలు, ఉక్కపోతతో జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తాగునీరు సైతం అందుబాటులో లేకపోవడంతో గొంతెండుతోందని జనం మండిపడుతున్నారు. రోజూ ట్యాంకర్లు తిరుగుతున్నా.. అవి ఎక్కడికి వెళ్తున్నాయో కూడా ఎవరికీ అంతుబట్టని విధంగా ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చూసీ చూడనట్టు వదిలేస్తుండడంతో జనానికి అవస్థలు తప్పట్లేదు.

నందిగామకు ఐతవరం వద్ద రక్షిత మంచి నీటి పథకం, నందిగామ వద్ద స్కీము, కాట్రేనిపాడు స్కీం నుంచి కృష్ణానది నీరు సరఫరా అవుతోంది. పురపాలక సంఘం పరిధిలో జనాభా 50 వేలకు పైగా ఉన్నారు. ఇంతకు ముందు మూడు నాలుగు రోజులకు ఒకసారి సరఫరా చేసేవారు. ఇప్పుడు పది రోజులు పైన పడుతుండడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం నందిగామలో 26కు పైగా పైపులైన్ లీకులు ఉన్నాయని, అందువల్లే పూర్తిస్థాయిలో సరఫరా చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఇటీవల మరమ్మతులు చేసినట్లు బిల్లులు పెట్టారు. మళ్లీ పైపులైన్లకు రిపేర్లు వచ్చాయని చెబుతున్నారు.

కుళాయి వద్ద ప్లాస్టిక్ క్యాన్లతో నీరు పట్టుకుంటున్న జనం

డబ్బాలతో పరుగులు.. నందిగామలో గొంతు తడుపుకోవాలంటే ప్లాస్టిక్ డబ్బాలతో రక్షిత మంచి నీటి ట్యాంకుల వద్దకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. ట్యాంకుల వద్ద కుళాయిలో నీరు పట్టుకొని ఇళ్లకు తెచ్చుకోవడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ కుళాయిల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీగా ఉంటుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో వచ్చి డబ్బాల్లో నీరు తీసుకెళ్తున్నారు. కొంతమంది మినరల్ వాటర్ కొనుగోలు చేస్తున్నారు. 20 లీటర్ల డబ్బా మినరల్ వాటర్ రూ.20 కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈ వ్యాపారం జోరుగా జరుగుతోంది.

ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెతో.. మరోవైపు గత అయిదు రోజుల నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యల పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారు. దీనివల్ల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పర్మినెంట్ ఉద్యోగులతో ప్రస్తుతం సరఫరా కొనసాగిస్తున్నారు. తాగునీటి సరఫరా మెరుగుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కరిస్తాం: లోవరాజు, కమిషనర్, నందిగామ

నందిగామలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. కార్మికుల సమ్మెతో ఇబ్బంది అవుతుంది. అదేవిధంగా ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. పైపులైన్లకు పలు చోట్ల లీకులు ఏర్పడడంతో నీరు వృధాగా పోతోంది. మరమ్మత్తులు చేయిస్తాం.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

కరపత్రం పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ 9వ వార్డులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆమె కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి తెలియజేయడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. నందిగామ నియోజకవర్గంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతులు కల్పనకు తాము ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం పూర్తిగా సర్వనాశనమైందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, పార్టీ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, షేక్ ఖాజా, ఏచూరి రామకృష్ణ, లక్ష్మీనారాయణ, దాసరి సత్యం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తెలిపారు. గురువారం పాతకంచల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు రామిరెడ్డి శ్రీనివాసరావు, రామిరెడ్డి సుబ్బారావు, మాదల సురేష్‌బాబు, మందడపు వెంకట్రావు, పెర్నా నాగకృష్ణ, నరసింహారావు, చనమల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

నందిగామ, న్యూస్‌టుడే; నందిగామ నియోజకవర్గంలో వైద్య చికిత్సల కోసం సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.9,88,028 విలువైన అనుమతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తన దగ్గరకు వచ్చిన వారందరికీ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.

మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ల ఎంపిక

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ మార్కెట్టు కమిటీ ఛైర్‌పర్సన్‌గా భాజపా నాయకురాలు పిట్టల శ్రీదేవిని ఖరారు చేశారు. రాష్ట్రస్థాయిలో కూటమి నాయకుల మధ్య సర్దుబాటులో భాగంగా నందిగామ కమిటీ ఛైర్మన్ పదవిని భాజపాకు ఇవ్వాలని నిర్ణయించారు. ఆమేరకు కంచికచర్లకు చెందిన భాజపా జిల్లా కార్యదర్శి, బీసీ మహిళ అయిన శ్రీదేవికి కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పార్టీకి అందించిన సేవలు గుర్తించి పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇందుకు తోడ్పాటు అందించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజా ప్రకటనతో ఈ పదవి ఆశించిన పలువురు నిరుత్సాహానికి గురయ్యారు.

శ్రీదేవి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం తాజాగా ప్రకటించిన వ్యవసాయ మార్కెట్‌యార్డ్ కమిటీల జాబితాలో జగ్గయ్యపేట యార్డ్ ఛైర్మన్‌గా గండ్రాయికి చెందిన కొఠారు సత్యనారాయణ ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం పార్టీ రైతువిభాగం అధికార ప్రతినిధిగా ఉన్న ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడిగా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మండల తెలుగు యువత అధ్యక్షుడిగా, జిల్లా తెలుగు యువత కార్యదర్శిగా, పార్టీ పరిశీలకుడిగా పదవులు నిర్వహించారు. యార్డ్ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎంపీ కేశినేని చిన్ని, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సత్యనారాయణ ప్రసాద్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన కార్మికుల నిరసన ప్రదర్శనను ఆయన గురువారం సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మధ్యంతర భృతి ఇవ్వాలని, పీఆర్సీ కమిటీ వెంటనే నియమించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందంలో భాగంగా గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకుడు డి.నరేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పారా ఎలకమ్మ, కంది రంగమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిల్లకల్లు గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు ఏడు నెలలుగా జీతాలు చెల్లించడంలేదని గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద సమ్మె చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు, డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద శ్రీవాసవీ సేవా సమితి సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు అమరావతి రాజధానిలో 6.8 ఎకరాలు చంద్రబాబు కేటాయించడంతో వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాంలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాకరపర్తి సోమేశ్వరరావు, పేరూరి నరసింహారావు, యన్నాకుల రాంబాబు, పెనుగొండ రామకృష్ణ, కురివెళ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల అమ్మకాలు నిలిపివేత

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై పలు ఆంక్షలు విధించారు. జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని దుకాణాల్లో జరిపిన తనిఖీల్లో కాలపరిమితి తీరిన పత్రాలు గుర్తించి ఎరువుల అమ్మకాలు నిలిపివేశారు. వాటిని పునరుద్ధరించుకునే వరకు జగ్గయ్యపేటలో రూ.15.25 లక్షల విలువైన 60.8 టన్నుల ఎరువులను, వత్సవాయిలో రూ.6.82 లక్షల విలువైన 35.7 టన్నుల ఎరువులు, పెనుగంచిప్రోలులో రూ.లక్ష విలువైన 11.3 టన్నుల ఎరువుల విక్రయాలను నిలుపుదల చేసినట్లు ఏడీఏ సి.భవాని తెలిపారు. స్క్వాడ్ బృందం ఏడీఏ హనుమంతరావు, విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, మూడు మండలాల ఏఓలు వరలక్ష్మి, సత్యనారాయణ, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ధ్రువపత్రం పంపిణీ చేస్తున్న రమేష్‌బాబు తదితరులు

ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు ఎదగొచ్చు

నందిగామ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరొచ్చని స్థానిక చైతన్య విద్యాసంస్థల అధినేత అమరనేని రమేష్‌బాబు తెలిపారు. నందిగామలో సుజనా ఫౌండేషన్‌లో గీత నైపుణ్య శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లను రమేష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్, గీత సమన్వయకర్తలు ఉదయ్‌కిరణ్, వేణు, రామ్ కిషోర్, విరజ, కోమలి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసచివాలయం పరిశీలన

నందిగామ గ్రామీణం: ఐతవరం గ్రామ సచివాలయాన్ని గురువారం డీఎల్‌డీవో జి.జ్యోతి పరిశీలించారు. డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఇక్కడి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆమె భవనాన్ని పరిశీలించారు. భవనం మరమ్మతులు, పరికరాలు ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరు కావడంతో పనులు చేయించాలని పంచాయతీరాజ్ ఏఈ రమేష్‌ను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పణ

ఆలయంలో సారెకు పూజలు చేస్తున్న ఛైర్మన్ శ్రీనివాసరావు, ఈఈ రమాదేవి, అధికారులు, సిబ్బంది

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అధికారులు, సిబ్బంది గురువారం అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. రంగుల మండపం నుంచి సారెతో భారీ ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈఈ రమాదేవి, ఏఈలు రాజు, అరవింద్, సుపరింటెండెంట్ రాజు, ఆలయ పాలకవర్గ సభ్యుడు బెజవాడ శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ కొమరగిరి భరద్వాజ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు గురువారం తిరుపతమ్మకు ఆషాఢ సారె సమర్పించారు.

నందిగామ గ్రామీణం: నందిగామలో గురువారం భగవాన్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పించారు. స్థానిక రైతుపేట సత్యసాయిమందిరంలో ఆషాఢ సారెకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తదితరులు పూజలు చేశారు. స్థానిక సాయిమహాలక్ష్మి, గీతామందిరంలో మహాలక్ష్మి అమ్మవారికి, శివాలయంలో శుకశ్యామలాంబకు, వాసవీకన్యకాపరమేశ్వరిమాతకు, మరిడీమహాలక్ష్మి అమ్మవార్లకు సమర్పించారు. రైతుపేట నుంచి దేవాలయాల వరకు మహిళలు భారీ శోభాయాత్రతో సారె తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను సత్కరించారు. కార్యక్రమంలో భగవాన్ సత్యసాయి సేవాసంస్థల జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్లు హేమ, క్రాంతి, స్థానిక సేవాసమితి కన్వీనర్ యు.వాసుదేవరావు పాల్గొన్నారు.

ఆషాఢ సారెకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

శాకంబరిగా అన్నపూర్ణాదేవి

నందిగామ గ్రామీణం: రుద్రవరం శివాలయంలో గురువారం అన్నపూర్ణాదేవిని అర్చకుడు గోరంట్ల రమేష్ పలు రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. మహిళలు అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. కుంకుమార్చనలు చేశారు. వర్షాలు కురవాలని కాశీవిశ్వేశ్వరస్వామికి పూజలు చేశారు.

పల్లెల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. డయేరియా, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటోంది. అందుకు మండల స్థాయి అధికారులు నిత్యం గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

పల్లెలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే వ్యాధులకు అడ్డుకట్ట పడుతోందని వైద్యులు చెబుతున్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో నూరుశాతం చెత్త సేకరణ, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడం, డ్రెయిన్లు శుభ్రం చేయడం, తాగునీటి పరీక్షలు, క్లోరినేషన్, చేతి పంపులు మరమ్మతులు చేయడం వంటి పనులను మండల స్థాయి అధికారులు రోజూ క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నారు.

అనిగండ్లపాడులో తాగునీటి పరీక్షలు చేస్తున్న ఎంపీడీవో శ్రీను

కలుషిత నీటి సరఫరా అరికట్టడం.. 'నో డయేరియా క్యాంప్' కార్యక్రమం చేపట్టారు. డయేరియాకు కారణమవుతున్న కలుషిత నీటి సరఫరాను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ట్యాంక్ నుంచి కుళాయికి సరఫరా అయ్యే నీటిని రోజూ పంచాయతీలో ఉండే కిట్ల ద్వారా పరీక్షిస్తున్నారు. ట్యాంకుల వద్ద పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నారు.

ఆ గ్రామాలపై దృష్టి.. పారిశుద్ధ్య చర్యల్లో వెనుకబడిన అనిగండ్లపాడు, నవాబుపేట, ముచ్చింతాల, శివాపురం గ్రామాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ముచ్చింతాలలో సరైన డ్రెయిన్లు లేకపోవడంతో పలుచోట్ల మురుగు రోడ్లపైనే పారుతోంది. శివాపురం, అనిగండ్లపాడుల్లో జనాభాకు అనుగుణంగా క్లాప్‌మిత్రలు లేకపోవడంతో నూరుశాతం చెత్త సేకరణ జరగడం లేదు. మునేరు కాలువ చెత్త, వ్యర్థాలు గ్రామం మధ్యలోనే వేయడంతో డంపింగ్ యార్డులా మారింది. పెనుగంచిప్రోలులో నూరుశాతం చెత్త సేకరణ జరుగుతున్నా కొందరు మాంసం, చికెన్ దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను నేరుగా మునేరులో కలిపేస్తున్నారు. ఫంక్షన్‌హాళ్లు, గార్డెన్‌ల యజమానులు ఆహార, ప్లాస్టిక్ వ్యర్థాలను మునేరులోనే పడేస్తున్నారు. దీనివల్ల మునేరు జలాలు కలుషితమవుతున్నాయి.

క్లాప్ మిత్రలకు ఒకటో తేదీనే జీతాలు.. క్లాప్‌మిత్రలకు నెల మొదటి తేదీనే జీతాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు ఆయా పంచాయతీల కార్యదర్శులకు జిల్లా అధికారులు ఆదేశాలిచ్చారు.

నూరు శాతం చెత్త సేకరణకు కృషి

మండలంలోని అన్ని పంచాయతీల్లో నూరుశాతం చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటున్నాం. తడి, పొడి చెత్త వేరు చేసేందుకు మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం.
- జి.శ్రీను, ఎంపీడీవో, పెనుగంచిప్రోలు

భారీ ఈదురు గాలులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్లలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షం మెట్ట పంటలు సాగు చేస్తున్న రైతులకు సంతోషాన్ని కలిగించింది. సాగు ప్రారంభమైనప్పటి నుంచి సరైన వర్షాలు లేకపోవడంతో మెట్ట పంటలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కురిసిన వర్షం తమ పంటలకు ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. భారీ ఈదురు గాలులకు కీసర స్వర్ణ టోల్ ప్లాజా సమీపంలోని జాతీయ రహదారిపై చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. టోల్ ప్లాజా సిబ్బంది కొమ్మలను తొలగించి వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.

కీసర స్వర్ణ టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై విరిగిన చెట్ల కొమ్మలు

విద్యుత్తు తీగలపై కూలిన తాటిచెట్టు.. **నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే :** అడవిరావులపాడు గ్రామం వద్ద గురువారం సాయంత్రం గాలివానకు విద్యుత్తు తీగలపై తాటిచెట్టు విరిగిపడింది. దీంతో అడవిరావులపాడు, లచ్చపాలెం, లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాలకు గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచింది.

పంటలకు జీవం పోసిన వర్షం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ పరిసర గ్రామాల్లో గురువారం సాయంత్రం కురిసిన మోస్తరు వర్షం పంటలకు జీవం పోసింది. కొద్ది రోజులుగా వర్షాల్లేక పత్తి, మొక్కజొన్న తదితర పంటలు బెట్టకువచ్చాయి. ఈ పరిస్థితుల్లో కురిసిన వర్షం పంటలను కొంతమేర ఆదుకుంది. గాలులతో కూడిన వర్షానికి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. 132 కేవీ విద్యుత్తు లైన్ తోపాటు మాగల్లు మునేరు వద్ద టవర్ లైన్‌లో జంపర్ బ్రేక్ వల్ల సరఫరాకు అంతరాయం ఏర్పడిందని రూరల్ ఏఈ పూర్ణచంద్రరావు తెలిపారు. కొద్దిరోజులుగా వేసవిని తలపిస్తున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై అభిమన్యునాయక్ కోరారు. గురువారం నందిగామ చైతన్య డిగ్రీ కళాశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేక్ లింకులు, క్యూఆర్ కోడ్ల ద్వారా మోసగాళ్లు సొమ్ములు కాజేస్తారన్నారు. ఇటువంటి మోసాలకు గురైతే హెల్ప్‌లైన్ నంబరుకు-1930 ఫోన్ చేయాలని సూచించారు. నకిలీ కాల్‌సెంటర్ల ద్వారా బ్యాంకు పేరు చెప్పి ఓటీపీలు అడుగుతారని, రివార్డు గెలిచారని, పాన్‌కార్డు, ఆధార్, కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసాలు చేస్తారని ఇటువంటి వాటి పట్ల జాగ్రత్తపడాలని కోరారు. ఫేస్‌బుక్, వాట్సప్ ఐడీల ద్వారా బ్లాక్‌మెయిల్, అశ్లీల వీడియోలు, ఫొటోలతో బెదిరిస్తుంటారని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే ఆడపిల్లలు ఎమర్జెన్సీ నంబరు 112కు ఫోన్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అమరనేని రమేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న ఎస్సై అభిమన్యునాయక్

సికిల్ సెల్ ఎనీమియా సర్వే పరిశీలన

కంచికచర్ల: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కంచికచర్లలో నిర్వహిస్తున్న పీఎం-జేఏవై సికిల్ సెల్ ఎనీమియా సర్వేను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరు, ప్రజల సందేహాలపై అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసూతి సేవలు నిత్యం అందించాలని సూచించారు. వైద్యులు స్నేహ సమీర, మధురిమ, సిబ్బంది పాల్గొన్నారు.

96 మందికి కంటి పరీక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం: జగ్గయ్యపేట నియోజకవర్గంలోని బండిపాలెం, గోపినేనిపాలెం గ్రామాల్లో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో గత 40 రోజుల క్రితం శుక్లాల ఆపరేషన్ చేసిన 70 మందికి తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అందించారు. వీరితో పాటు 26 మందికి కొత్తగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఫౌండేషన్ సమన్వయకర్త కట్టా వెంకటనరసింహారావు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

కంచికచర్ల: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శి కట్టా నరసింహారావు గురువారం గుండెపోటుతో మరణించారు. స్వగ్రామమైన నక్కలంపేటలో నరసింహారావు మృతదేహానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

దూడ్లవాగుపై శిథిలమైన శ్లాబు కల్వర్టు

మండలంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారులు గోతులమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పెనుగంచిప్రోలు-అనిగండ్లపాడు, అనిగండ్లపాడు- ముచ్చింతాల, పెనుగంచిప్రోలు-మక్కపేట, ముండ్లపాడు- జాతీయ రహదారి మధ్య ఉన్న రహదారులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. గత ఏడాది మునేరు వరదలకు ముచ్చింతాల, అనిగండ్లపాడు, వేమవరం రహదారులు పూర్తిగా కొట్టుకుపోతే తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రస్తుతం ఆ రోడ్లలో గోతులు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు ముండ్లపాడు నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న రహదారి గోతులతో అధ్వానంగా మారింది. అనిగండ్లపాడు వద్ద దూడ్లవాగుపై ఉన్న వంతెన శిథిలం కావడంతో ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ మార్గం తెలంగాణలో మధిర పట్టణానికి అనుసంధానంగా ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను ఆర్‌అండ్‌బీ డీఈ పరశురాముడు దృష్టికి తీసుకురాగా.. నిధులు లభ్యతను బట్టి మరమ్మతులు చేపడతామన్నారు.
- న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు

'హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వం'

నందిగామ, న్యూస్‌టుడే: హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం వైకాపా పట్టణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. దీనిలో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

శనివారం నుంచి అందుబాటులోకి రైతు బజార్

భవానీపురం, న్యూస్‌టుడే: మరమ్మతుల కారణంగా భవానీపురం రైతు బజారును రెండ్రోజులు కిందట మూసివేశారు. దీంతో స్టాళ్ల నిర్వాహకులు రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తున్నారు. శనివారం నుంచి రైతు బజార్ ప్రజలకు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.

ఆషాఢ సారె సమర్పణ

విజయవాడ వన్‌టౌన్: మల్లికార్జునపేట, బ్రాహ్మణవీధి ప్రాంతాలకు చెందిన మహిళలు ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు గురువారం ఆషాఢ సారె సమర్పించారు. మల్లిఖార్జునపేట వాటర్ ట్యాంక్ కూడలి నుంచి మేళతాళాలతో ప్రదర్శనగా తరలివెళ్లారు.

విజయవాడ పశ్చిమ

దుర్గాఘాట్ సమీపంలో అగ్ని ప్రమాదం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గాఘాట్ సమీపంలో కనకదుర్గ పైవంతెన దిగువన సోమా కంపెనీకి చెందిన కంటైనర్‌లో గురువారం మంటలు చెలరేగాయి. పైవంతెన నిర్మాణ సమయంలో ఆ సంస్థకు చెందిన క్రేన్లు, కంటైనర్లను ఇక్కడ ఉంచారు. పనులు పూర్తయినప్పటికీ వాటిని తొలగించక పోవడంతో గతేడాది వచ్చిన వరదల్లో పూర్తిగా మునిగిపోయాయి. క్రేన్లు కూడా కదలని పరిస్థితి నెలకొంది. కంటైనర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఆకతాయిలు చేసిన పనికి అగ్ని ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు. ఆ ప్రాంతంలో పొగ వ్యాపించడంతో దుర్గాఘాట్‌లో భక్తులతో పాటు పైవంతెనపై ప్రయాణించే వాహన చోదకులు ఇబ్బందికి గురయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? టేనర్‌పేట నుంచి బందర్‌పేట వరకు అడ్డరోడ్లలో చెత్త ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. -రవికృష్ణ, టేనర్‌పేట
✔ సమస్య పరిష్కరిస్తాం. -ఆనంద్‌కృష్ణ, శానిటరీ అధికారి
? కేఎల్‌రావునగర్‌లో తాగునీరు రంగుమారి, వాసన వస్తోంది. -వినయ్‌కృష్ణ, కేఎల్‌రావునగర్
✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -ఏఈ శ్రీనివాసరావు -న్యూస్‌టుడే, చిట్టినగర్

పనులు సాగక.. ముంపు బాధలు తొలగక!

భవానీపురం, న్యూస్‌టుడే: డ్రెయినేజీ వ్యవస్థ మెరుగునకు చర్యలు చేపడుతున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు చెప్పే మాటలు అమలుకు నోచుకోవడం లేదు. భవానీపురం ప్రాంతంలో చేపడుతున్న కాలువల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. స్థానిక ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో కొన్ని నెలల కిందట కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. అవి ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారి తరచూ జలమయమవుతోంది.

ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులో పనులు ఇలా..

తవ్వకాలతో రాకపోకలకు ఇబ్బందులు

భవానీపురం 40, 42 డివిజన్ల పరిధిలోని పలు కాలనీల నుంచి వచ్చే మురుగంతా ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని కాలువ నుంచే బయటకు వెళుతుంది. కొన్నేళ్లుగా డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదన ఉంది. ఎట్టకేలకు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా నిర్మాణం కోసం రహదారి పొడవునా తవ్వకాలు చేపట్టారు. అయితే పనులు మాత్రం నెమ్మదిగా సాగుతున్నాయి. ఈ కారణంగా రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ముఖ్యంగా ఆ మార్గంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు అనేకం అడ్డంకిగా ఉన్నాయి. వాటిని పక్కకు జరిపితేనే పనులు ముందుకు సాగే అవకాశం ఉంటుంది. ఊర్మిళానగర్ ప్రధాన రహదారి వెంబడి అవుట్‌ఫాల్ డ్రెయిన్‌ను సిద్ధం కృష్ణారెడ్డి నగరపాలక సంస్థ పాఠశాల వరకు నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. అక్కడి నుంచి కబేళా రోడ్డు వరకు పనులు చేయాల్సి ఉంది. పాత హెచ్‌బీకాలనీ, బాలభాస్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.

రహదారిపైకి చేరిన మురుగు

ప్రమాదకరంగా అవుట్ ఫాల్ డ్రెయిన్

ఈ ప్రాంతంలోని కొన్ని అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రమాదకరంగా మారాయి. కాలువలపై ఎలాంటి చప్టాలు లేకపోవడంతో అనేక మంది అందులో పడిపోతున్నారు. ఇంతియాజ్‌నగర్ వద్ద కూడా అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదన ఉన్నా కార్యరూపం దాల్చడం లేదు. అక్కడి నివాసాలను తొలగిస్తేనే పనులు చేపట్టేందుకు వీలుంటుంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రహదారులు, డ్రెయిన్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మాదురిలావణ్య అన్నారు. బృందావన్ కాలనీలో రూ.16 లక్షలతో చేపట్టిన సీసీ రహదారులు, కాలువల నిర్మాణ పనులను గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం లక్ష్మీనగర్ వాసులు మాదురిలావణ్యను సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మైలవరపు కృష్ణ, చక్రవర్తి, డాక్టర్ రత్నాచారి పాల్గొన్నారు.

వినియోగంలోకి భూగర్భ నడక మార్గం

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో అరైవల్, డిపార్చర్ బ్లాక్‌లలో రాకపోకలు సాగించేందుకు గతంలో భూగర్భ నడక మార్గం ఏర్పాటు చేశారు. మూత్రశాలల నుంచి డ్రెయినేజీ లీకై నీరు చేరడంతో ఇటీవల దాన్ని మూసివేశారు. ఈ సమస్యపై ఈ నెల 13న 'నలుగురు నడిచే బాట.. ముక్కుమూసుకోవాల్సిందేనట' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. మురుగు రాకుండా కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి, నడక మార్గాన్ని పునరుద్ధరించినట్లు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్ తెలిపారు.

స్పందనకు వందనం

గజిబిజి తీగలు.. కాటేసే నాగులు

విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. చాలాచోట్ల స్తంభాలకు వివిధ రకాల కేబుళ్లకు సంబంధించిన తీగలు చుట్టలుగా చుట్టి వేలాడదీస్తున్నారు. గాలులు వీచినప్పుడు షార్ట్ సర్క్యూట్‌తో పాటు ఇతర విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. – ఈనాడు, అమరావతి

బ్రాహ్మణ వీధిలో తీగల చుట్టలు

బ్రాహ్మణ వీధి సెంటర్‌లో భవనాల పక్కనే..

మెగా ఉద్యోగ మేళా సద్వినియోగం చేసుకోండి

చిట్టినగర్, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, ఈ నెల 18న నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు ఆర్.మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ తెలుగు యువత ఆధ్వర్యంలో కొత్తపేట కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్ మేళా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్, ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలల వద్ద విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.గంగాధర్‌రెడ్డి, బి.రవికుమార్, దనేకుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేబీఎన్ కళాశాల వద్ద కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెలుగు యువత నాయకులు

ఆకట్టుకుంటున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ప్రదర్శన

స్టాళ్ళ వద్ద సందర్శకులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: వివాహాలు, వరలక్ష్మి వ్రతం సందర్భంగా విజయవాడ ఎంజీరోడ్డు బృందావన కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో కొనుగోలుదారులను ఆకట్టుకుంటోంది. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనారస్, ఖాదీ, గద్వాల్, వెంకటగిరి, మంగళగిరి చేనేత వస్త్రాలను ఒకే వేదికపై తీసుకొచ్చారన్నారు. సిల్క్ బోర్డు విశ్రాంత సంచాలకుడు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిల్క్‌తో తయారుచేసిన ఆధునిక డిజైన్ల చీరలు, డ్రెస్ మెటీరియల్, వివిధ రకాల వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రదర్శన ఈనెల 20వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.

మహిళకు ఎల్‌ఓసీ అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు వీలుగా ప్రభుత్వం అందించే ఎల్‌ఓసీని లబ్ధిదారుకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్ గురువారం అందజేశారు. గర్భాశయ సంబంధిత సమస్యతో బాధపడుతున్న విద్యాధరపురానికి చెందిన కె.పుష్పకు మంజూరైన రూ.1.80లక్షల ఎల్‌ఓసీని భవానీపురంలో శాసనసభ్యుడు సుజనాచౌదరి కార్యాలయంలో అందజేశారు.

కుక్కతో కరిపించాడని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: ఉద్దేశపూర్వకంగా కుక్కతో మహిళపై దాడి చేయించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురం వెలంపల్లికాలనీలోని ఓ అపార్టుమెంట్‌లో ఫర్హానా అనే మహిళ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటోంది. నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆమెపైకి కుక్కను వదలడంతో అది దాడి చేసింది. దీంతో గాయపడిన ఫర్హానా భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంత పూడ్చండి.. చింత తీర్చండి

పాలప్రాజెక్టు నుంచి కబేళా వెళ్లే సీవీఆర్ వంతెనపై ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారిన గుంత ఇది. రాత్రివేళ కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి గుంత పూడ్చేలా చర్యలు తీసుకోవాలి. –ఈనాడు,అమరావతి

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి

విజయవాడ పాతబస్తీ, న్యూస్‌టుడే: పీ4 సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని సిబ్బందికి సూచించారు. విజయవాడ నగరంలోని పలు యూపీహెచ్‌సీలు, జిల్లాలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుతున్న సర్వే తీరును గురువారం ఆమె పరిశీలించారు. ప్రజలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సిబ్బంది వి.వసుంధర, జీవీ రాఘవేంద్రరావు, శివప్రసాద్, రాణీ రోజా తదితరులు పాల్గొన్నారు.

పీ-4 కార్యక్రమ అమలుపై సమావేశం

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు అందించే విధానంపై భవానీపురంలోని పశ్చిమ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పీ-4 ద్వారా లబ్ధి చేకూర్చాల్సిన కుటుంబాలను గుర్తించాలని పేర్కొన్నారు. పేదరికం నిర్మూలనకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తహసీల్దార్ ఎస్కే ఇంతియాజ్, డిప్యూటీ తహసీల్దార్ ఇస్మాయిల్, కార్పొరేటర్ ఆంజనేయరెడ్డి, మాజీ కార్పొరేటర్ రామయ్య పాల్గొన్నారు.

20న జిల్లా టెన్నిస్ సంఘం ఎన్నికలు

విజయవాడ క్రీడలు: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ఈనెల 20న ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ సంఘ సర్వసభ్య సమావేశం, ఎన్నికలు జరుగుతాయని ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.జైదేవ్ తెలిపారు. టెన్నిస్ క్రీడాకారులు, క్లబ్బులు, టెన్నిస్ అకాడమీలు, స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

విద్యార్థులు ఫొటోగ్రఫీలో రాణించండి

ప్రతిభ చూపిన విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న బీఈడీ కళాశాల కార్యదర్శి సతీష్

చిట్టినగర్, న్యూస్‌టుడే: సాంకేతికతను అందిపుచ్చుకుని ఫొటోగ్రఫీలో రాణించాలని ఎస్ఆర్ఎస్వీ బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల డ్రమెటిక్ అసోసియేషన్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఫొటోగ్రఫీ కార్యశాల గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రఫీలో వివిధ అంశాలపై 130 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రోజువారీ చూసే సన్నివేశాలను విభిన్న కోణాల్లో ఫొటోలు తీయడం, ఎడిటింగ్ తదితర అంశాల్లో తర్ఫీదు ఇచ్చినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, రిసోర్స్‌పర్సన్ ధీనారాజ్, బీఈడీ కళాశాల సహాయ కార్యదర్శి రామకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దారి మూశారు.. అండర్‌పాస్ మరిచారు!

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ పాతబస్తీ నైజాంగేటు సెంటర్ నుంచి కంసాలిపేట, పాతరాజరాజేశ్వరీపేట వైపునకు వెళ్లేందుకు గతంలో రైల్వే ట్రాక్ మీదుగా రహదారి ఉండేది. దాన్ని మూసివేశారు. ఆ మార్గంలో అండర్‌పాస్ లేదా పైవంతెన నిర్మిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానికులకు హామీ ఇచ్చారు. ఇది జరిగి తొమ్మిదేళ్లవుతున్నా.. అమలుకు నోచుకోలేదని ప్రజలు వాపోతున్నారు.

ఎమ్మెల్యే చొరవ చూపితేనే..

తొమ్మిదేళ్ల కిందటి వరకు కంసాలిపేట, పాతరాజరాజేశ్వరీపేట, కొత్త రాజరాజేశ్వరీపేట, సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, నైజాంగేటు, వించిపేట, పంజాసెంటర్‌ల నుంచి కేఆర్ మార్కెట్‌కు నిత్యం ఆయా ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేవారు. కొత్తరాజరాజేశ్వరీపేట నుంచి కేఆర్ మార్కెట్‌కు కంసాలిపేట, నైజాంగేటు మీదుగా అయితే ఐదు కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఆ మార్గాన్ని మూసివేయడంతో అదనంగా మరో నాలుగు కిలోమీటర్లు ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అండర్‌పాస్ నిర్మాణం విషయమై పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవ చూపాలని ప్రజలంతా కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారమైతే కేదారేశ్వరపేట, సింగ్‌నగర్ పైవంతెన, సత్యనారాయణపురం, రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే వారంతా నైజాంగేటు బాట పడతారు.

చెత్త గుట్టలతో ఇబ్బందులు

కామకోటినగర్‌లో..

విద్యాధరపురం: కామకోటినగర్, చెరువు సెంటర్, లేబరు కాలని, రోటరీనగర్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గట్టు వెనుక ప్రాంతంలో ఇంటింటి సేకరణకు సిబ్బంది రాకపోవడంతో ముఖ్య కూడళ్లలోని డంపర్‌బిన్ల చుట్టూ చెత్త పేరుకుపోతోంది. సిబ్బంది సమ్మెలో ఉండటంతో ఈ పరిస్థితి నెలకొందంటున్నారు. ఓ వైపు కుళాయిలకు తాగునీరు సరిగా రాక ఇబ్బందులు పడుతుంటే. . మరో వైపు చెత్త సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా ప్రాంతాల మహిళలు వాపోతున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని 8వ ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ జూనియర్ వారెంట్ అధికారి సూరజ్ అన్నారు. పాతబస్తీ హిందూ హైస్కూల్ ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులకు డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో బి.బ్రహ్మేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీపీటీడీ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని ఆర్టీసీ హౌస్‌లో సంస్థ ఎండీ సీహెచ్ ద్వారకాతిరుమలరావును కలిసి వినతిపత్రం అందించినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీ శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎన్వీరావు, బి.శేఖర్ బాబు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎండీ ద్వారకాతిరుమలరావుకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

'వేతనాలు పెంచకుంటే సమ్మెలోకి దిగుతాం'

విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వచ్చే నెల 1వ తేదీలోపు వేతనాలు పెంచని పక్షంలో సమ్మెలోకి దిగుతామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రంగనాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు వేతనాలు పెంచాలని కోరుతూ వివిధ దశల్లో తాము ఆందోళనలు చేశామన్నారు. మంత్రి నారాయణ, ప్రభుత్వ అధికారుల హామీ మేరకు తాము ఆందోళన విరమించినా, ఇప్పటికీ కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు పార్కులు, ఇంజినీరింగ్, నీటిసరఫరా, భూగర్భ డ్రెయినేజీ, విద్యుత్తు విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య పనులకు ఆటంకాల్లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు కొందరు ప్రస్తుతం సమ్మెలో కొనసాగుతుండడంతో పారిశుద్ధ్య నిర్వహణలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రజారోగ్యవిభాగం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నిత్యం 550-610 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, తాత్కాలిక ఒప్పంద కార్మికులు, అద్దె వాహనాలను ఉపయోగించి తొలగిస్తున్నారు. ప్రతి డివిజన్‌కు 10 మంది చొప్పున ఒప్పంద సిబ్బందిని విధుల్లోకి తీసుకుంటున్నారు. వారికి రోజువారీ వేతనం చెల్లించేందుకు అవసరమైన నిధులను శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఖాతాలో ఇప్పటికే జమచేశారు. నగరపాలక సంస్థలో ఆప్కాస్ కింద 3274 మంది కార్మికులు ఉండగా, అత్యధికులు సమ్మెలో కొనసాగుతున్నారు. దీంతో ఒప్పంద కార్మికులతోపాటు సమ్మెకు దూరంగా ఉన్న మరికొందరిని కలుపుకొని 1356 మందితో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. శాశ్వత కార్మికులు (పీహెచ్ వర్కర్లు) 255 మంది, 9 మంది ఎన్నెమ్మార్ కార్మికులు, 615 మంది ఆప్కాస్ కార్మికులు కూడా విధులకు హాజరవుతున్నారు. ఒప్పంద పద్ధతిన మరో 500 మందిని కొత్తగా విధుల్లోకి తీసుకోనున్నారు. నైట్ శానిటేషన్ వర్కర్లు 81 మందిని కూడా పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగిస్తున్నారు.

అదనంగా 40 వాహనాలు.. చెత్తను ఎత్తి తరలించేందుకు నగరపాలక సంస్థకు చెందిన 40 ట్రాక్టర్లు ప్రస్తుతం అందుబాటులో ఉండగా, అదనంగా మరో 40 ట్రాక్టర్లను అద్దెకు తీసుకున్నారు. ప్రతి ట్రాక్టర్‌కు నలుగురు కార్మికులను కేటాయించి ఇంటింటి చెత్తసేకరణ చేస్తున్నారు. పోగైన చెత్తను కాంపాక్టు వాహనాల ద్వారా ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. ట్రిప్పుల సంఖ్యను మూడుకు పెంచారు. ముఖ్యమైన బందరు రోడ్డు, ఏలూరు రహదారి, ఇతర ప్రధాన మార్గాల వెంట చెత్త పోగులు, వ్యర్థాలు ఉన్న పక్షంలో గుర్తించి తరలించేలా 3 డ్రోన్లను ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు. వాటి సాయంతో ఫొటోలు తీసి.. అక్కడికి కార్మికులు, వాహనాలను పంపి చెత్త ఎత్తి తరలిస్తున్నారు. శుక్రవారం నుంచి మరింత మంది కార్మికులు విధుల్లో చేరతారని ఆశిస్తున్నట్లు చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తెలిపారు.

మోసం కేసులో..నిందితులకు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : వ్యాపారంలో మోసం చేయడంతో పాటు, కులం పేరిట దూషించిన నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు నాలుగేళ్ల చొప్పున జైలుశిక్ష, రూ.10వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ 11వ అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ ఎస్సీ, ఎస్టీ(అత్యాచారాల నిరోధక న్యాయస్థానం) న్యాయమూర్తి పి.శ్రీసత్యదేవి తీర్పు ఇచ్చారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి గురువారం అందించిన కేసు వివరాలివి. విజయవాడకు చెందిన భోగరాజు చైతన్య స్వరూప్, సీహెచ్.ఉదయ్‌కుమార్, తాడేపల్లిగూడేనికి చెందిన జె.సూర్యనారాయణమూర్తి, జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్ రావు కలిసి పళ్లరసాల వ్యాపారంలో భాగస్వాములు. విశాఖలోని మురళీనగర్ ప్రాంతానికి చెందిన లింగంకోటి రవిబాబు, భోగరాజు చైతన్యస్వరూప్ చిన్ననాటి స్నేహితులు. దీంతో 2012లో రవిబాబు వారి వ్యాపారంలో భాగస్వామి అయ్యారు. కొంతకాలం తర్వాత భేదాభిప్రాయాలు రావడంతో.. రవిబాబు తన పెట్టుబడి సొమ్ము వెనక్కి ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో మిగిలిన సభ్యులంతా 2015 ఏప్రిల్ నెలలో రవిబాబు ఇంటికి వెళ్లి గొడవ పడ్డారు. ఆయన కుటుంబీకుల్ని కులం పేరిట దూషించారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదుతో కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా నిందితులు జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్ రావు మరణించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి మిగిలిన నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

మహిళలకు వ్యాసరచన పోటీలు

గొల్లపూడి, న్యూస్‌టుడే: జనశిక్షణ సంస్థాన్, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు వ్యాసరచన పోటీలను గొల్లపూడి బొడ్డురాయి సెంటర్ వద్ద ఉన్న శిక్షణ కేంద్రంలో గురువారం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ పూర్ణిమ, మహిళా పోలీసు వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ లేక.. ఉండలేక..!

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది కోసం వన్‌టౌన్‌లో నిర్మించిన నివాస గృహాలు శిథిలావస్థకు చేరాయి. దశాబ్దాలు గడుస్తున్నా వాటిని పట్టించుకోకపోవడంతో సిబ్బందికి అద్దెలు భారంగా మారాయి. వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో రూ.100 కోట్లు విలువ చేసే స్థలంలో వంద నివాస గృహాలు, ఓడీసెల్, వన్‌టౌన్ ట్రాఫిక్, శాంతి భద్రతల పోలీసుస్టేషన్లు, పశ్చిమ ఏసీపీ కార్యాలయం ఉన్నాయి. క్వార్టర్స్ సమీపంలో ఉంటే అత్యవసర సమయాల్లో విధులకు హాజరవుతారన్న ఆలోచనతో ఆరు దశాబ్దాల కిందట నిర్మించిన గృహాలు, ఓడీ సెల్ కట్టడాలు నిర్వహణ సరిగా లేకపోవడంతో కాలక్రమంలో దెబ్బతిని నిరుపయోగంగా మారాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

నివాస గృహాల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. ప్రస్తుతం ఉన్న వాటిలో ఆరింటిని మాత్రమే సిబ్బంది వినియోగించుకుంటున్నారు. మరమ్మతులు, పునర్నిర్మాణంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇటీవల ఎంపీ కేశినేని శివనాథ్, సీపీ రాజశేఖర్‌బాబులు క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించారు.

-గురుప్రకాష్, సీఐ, వన్‌టౌన్

ప్రకటన ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ విజయవాడ కాపురస్థులు అయిన మౌలా పంజా స్ట్రీట్ కాపురస్థులైన చంద్రశేఖర్ మాజి గారి కుమారుడు అయిన గౌతమ్ మాజి గారు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్, హిమాయత్ నగర్ కాపురస్థులైన గ్రంధి శేఖర్ గారి భార్య అయిన శ్రీమతి గ్రంధి ఆది వెంకట కనక శివజ్యోతి గారినుండి ఒక విక్రయ ఖరారు అగ్రిమెంట్ ను పొంది ఉన్నారు. సదరు శ్రీమతి గ్రంధి ఆది వెంకట కనక శివజ్యోతి గారికి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి వారి తల్లి గారైన మిత్తింటి వెంకటరత్నం గారినుండి ది. 25-11-2015న దస్తావేజు నెంబర్ 11383/2015గా దఖలు దస్తావేజు రీత్యా సంక్రమించింది. సదరు ఈ విషయమై ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు కానీ, క్లయిములు కానీ, చెల్లదగు బాకీలు కానీ ఉన్న యెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రసుకు 10 రోజులలోగా లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను లేని యెడల నా క్లయింట్ ఎవరికినీ ఏ విధమైన ఆక్షేపణలు లేవని భావించి షెడ్యూల్ దాఖలా ఆస్తి విషయమై క్రయ దస్తావేజును ఒకటిగా కానీ, విడివిడిగా కానీ, నా క్లయింట్ పేరున కానీ , నా క్లయింట్ కోరిన వారి పేరున కానీ క్రయ దస్తావేజును రిజిస్టర్ చేయించుకొనెదరు. గడువు తీరిన తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను ఏ విధముగానూ బైండ్ చేయవని ఇందు మూలముగా యావన్మందికి తెలియ చేయడమైనది.
షెడ్యూల్ : ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధిలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ 1టౌన్, శోభనాద్రి స్ట్రీట్, రెవిన్యూ వార్డ్ నెం.6, బ్లాక్ నెం:3, ఎన్.టి.ఎస్. నెం. 289/1 మరియు 304, మున్సిపల్ వార్డ్ నెం.11, పాత అసెస్మెంట్ నెం.7711, కొత్త అసెస్మెంట్ నెం.60196, ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073024510, డోర్ నెం.11-53-6రు దాఖలా చ.గ.50.0లు ఖాళీ నివేశన స్థలమున్నూ, సదరు స్థలములో గల పురాతన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా ఇంటితో సహా గల ఆస్తికి హద్దులు: తూర్పు: వాకం మధు గారి ఆస్తి, దక్షిణం: సాంబ వినాద్ జైన్ గారి ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: యం.వెంకట బాల నాగమణి గారి ఆస్తి.
ఇట్లు: Uppuluri Prakasam, Advocate
Museum Road, Governorpet, Vijayawada -2. ✆ 94403 23149.

The touch of Silk The Grace of Handlooms!
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival

ENTRY FREE !!
ENTRY FREE !!
Dates : 16th to 20th July 2025 (3 Days Only)
Venue : A CONVENTION CENTRE Benz Circle, Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

? రాజీవ్‌నగర్ ఉడా కాలనీ ఎల్ఐజీ-2లోని విద్యుత్తు పోల్ (నం:63/278/21)కు ఉన్న దీపం వెలగడం లేదు. రాత్రిళ్లు బాగా చీకటిగా ఉండడంతో ఇబ్బందిగా ఉంది. **- వై.వెంకటేష్, స్థానికుడు** ✔ పరిశీలించి దీపం ఏర్పాటు చేస్తాం. **- ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఏఈ, వీఎంసీ**
– న్యూస్‌టుడే, సీతారాంపురం

తాగునీటి పైపునకు మరమ్మతులు

సీతారాంపురం, న్యూస్‌టుడే : అరండల్‌పేటలోని మహబూబ్ సుభాని కాలనీలో మంచినీటి పైపు నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. మున్సిపల్ సిబ్బందికి చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దీనిపై 'తాగునీరు వృథా' శీర్షికతో ఈ నెల 17వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఈ దుర్గా భవాని.. సిబ్బందితో మరమ్మతులు చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

పూడిక తీశారు

పాయకాపురం, న్యూస్‌టుడే : పాయకాపురం రైతుబజార్ ప్రధాన రహదారిలోని కాల్వలో మురుగు పేరుకుపోయింది. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 'పూడిక తీయరూ!' శీర్షికతో 'ఈనాడు'లో గురువారం వార్త ప్రచురితమైంది. పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. కాలువలో పూడిక తొలగింపజేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సీతారాంపురం, న్యూస్‌టుడే: స్థానిక 24వ డివిజన్‌లోని కడియాలవారి వీధి, 5వ నంబరు రోడ్డులోని నైస్ బార్ కూడలి వద్ద ఉన్న సైడు కాలువలో చెత్త పేరుకుపోయి మురుగునీరు పారడం లేదని ఈ నెల 9న 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య తనిఖీ అధికారి బాలాజీ చెత్తను తొలగింపజేశారు.

ధర వరలు

వంకాయలు-22, టమాటా-32, బెండ-18, పచ్చిమిర్చి-74, కాకర-30, బీర-24/20, క్యాబేజీ-22, క్యారెట్-30/42, దొండ-24, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-25, గోరుచిక్కుళ్లు-30, దోస-15, సొర-10, పొట్ల-20/25, అరటికాయ-8/7, చామదుంప-30, అల్లం-60, మునగ-7/6, ఆకు కూరలు (కట్ట)-3/8, కంద-54, బీట్ రూట్-30, కీరదోస-50, బీన్స్-90, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-7/14, పుదీనా-5/10 (నిన్నటివి). **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

విద్యార్థినికి చేయూత

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్, కళ్ళే లలిత వీధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న పేద విద్యార్థిని వర్షితకు కళ్ళే లలిత ట్రస్టు చేయూతనిచ్చింది. బుధవారం ట్రస్టు అధ్యక్షుడు నాగేశ్వరరావు బాలికకు సైకిల్ అందజేశారు. సభ్యులు ముప్పూరి హరీష్, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు సాయం

గవర్నర్‌పేట, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ప్రకాశం జిల్లా కొత్తపట్నంకు చెందిన అవనిగడ్డ రామకృష్ణ కుమార్తె శిరీష(7) గుండెకు రంధ్రం పడింది. ప్రస్తుతం ఆంధ్రా హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. అజిత్‌సింగ్‌నగర్ ఎంబీపీ స్టేడియంలో యోగా, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పందించారు. సంఘ డిప్యూటీ గవర్నర్ ప్రసాద్ చేతుల మీదుగా చిన్నారి తండ్రికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

ఒప్పంద అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మాచవరం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేట్, ఓరియంటల్, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల పునరుద్ధీకరణకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐడీ కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 30వ తేదీ నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పని చేసినవారు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు సంబంధిత కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు జిల్లా [illegible] హాజరుకావాలని ఆమె సూచించారు.

ప్రమాదంలో ప్రజారోగ్యం

కార్మికుల సమ్మెతో పెరుగుతున్న వ్యర్థాలు

పైపుల రోడ్డు (అజిత్‌సింగ్‌నగర్), న్యూస్‌టుడే

కృష్ణా హోటల్ సెంటర్‌లో ఇలా..

అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డులో చెత్త నిల్వలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత కార్మిక సంఘాల కేంద్రం (సీఐటీయూ) పిలుపు మేరకు పారిశుద్ధ్య కార్మికులు ఈ నెల 13వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. దీంతో చెత్త సేకరణ నిలిచిపోయింది. సాధారణ రోజుల్లో వారు నిత్యం నగరంలోని రహదారులను శుభ్రం చేస్తుంటారు. ప్రస్తుతం వారు విధులకు రావడం లేదు. ఇలాంటి సందర్భాల్లో నగరపాలక సంస్థ అధికారులు ఒప్పంద కార్మికులతో రహదారులను శుభ్రం చేయించాల్సి ఉంటుంది. కానీ వారు పట్టించుకోకపోవడంతో చెత్త నిల్వలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇళ్ల ముందు కుప్పలు పెరిగి, దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

డివిజన్	జనాభా (సుమారు)	పారిశుద్ధ్య కార్మికులు
57	20 వేలు	44
58	35 వేలు	90
59	25 వేలు	60
60	30 వేలు	48

✦✦రోజులు గడిచేకొద్దీ సమస్య తీవ్రం

ఒకవైపు చెత్త నుంచి వచ్చే దుర్వాసన.. మరోవైపు దోమలు, రోగాల భయంతో ఉన్నాం. పిల్లలతో కలిసి ఇళ్లలో ఉండలేక పోతున్నాం. వ్యర్థాలు తొలగించకపోతే వ్యాధులు ప్రబలుతాయి. ఒప్పంద కార్మికులతోనైనా వాటిని తీయించాలి. రోజులు గడిచే కొద్దీ.. సమస్య తీవ్రత పెరుగుతోంది. అధికారులు దృష్టిసారించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. **- వెంకన్న, పీ అండ్ టీ కాలనీ**

✦✦వ్యాధుల భయం పట్టుకుంది

పారిశుద్ధ్య కార్మికులు రాకపోవడంతో రోడ్లన్నీ చెత్తతో నిండిపోయాయి. కనీసం ఇళ్లల్లో వ్యర్థాలు సేకరించే వారు కూడా లేకపోవడంతో మరింత ఇబ్బందిగా ఉంది. నిల్వలు పెరుగుతున్నాయి. పరిస్థితి అధ్వానంగా మారుతోంది. ఇంటి నిండా దోమలు, ఈగలతో అల్లాడుతున్నాం. చిన్న పిల్లలు ఉన్నారు. వారికి ఎక్కడ జ్వరాలు వస్తాయోనని భయపడుతున్నాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే స్పందిస్తే బాగుంటుంది. **- సుశీల, స్థానికురాలు**

✦✦ప్రయత్నాలు చేస్తున్నాం

పారిశుద్ధ్య కార్మికులు అందుబాటులో లేరు. ప్రస్తుతం సమ్మెలో ఉన్నారు. కాంట్రాక్టు ఇచ్చి నిల్వలు తొలగించాలని ప్రయత్నిస్తున్నాం. కానీ అధిక మొత్తంలో డబ్బు ఆశిస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం. వెంటనే తగు చర్యలు చేపడతాం.
- శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, 58వ డివిజన్

న్యాయవాదుల విధుల బహిష్కరణ నేడు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అనుచిత పోస్టులకు నిరసనగా బెజవాడ బార్ అసోసియేషన్ శుక్రవారం విధుల బహిష్కరణకు పిలుపునిచ్చింది. ఈ మేరకు బీబీఏ కార్యదర్శి కె.వి.రంగారావు ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే బీబీఏ న్యాయవాది ఎం.మోహన్‌రావు, తణుకు బార్ అసోసియేషన్ సభ్యుడు కోటిపల్లి అయ్యప్ప, లా విద్యార్థి పేరం కుసుమ్ భాగ్యశ్రీపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

కరెంట్ ఉండని ప్రాంతాలు

మధురానగర్: గుణదల 220 కె.వి.ఫీడర్ లైన్లలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎం.కిరణ్ తెలిపారు. ఎన్‌టీటీపీఎస్-గుణదల ఫీడర్‌లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు; గుణదల-నున్న ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సరఫరా నిలిపివేస్తారు. ఆయా ఫీడర్ల పరిధిలోని ఉపకేంద్రాలకు ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా సరఫరా చేస్తారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే మాత్రమే 200 కె.వి. ఉపకేంద్రం పరిధిలో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పటమట, న్యూస్‌టుడే: మదర్ థెరిస్సా మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పనగర్‌లోని శ్రీభాస్కర గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బీపీ, మధుమేహం, కంటి, పల్మనాలజీ, డెంటల్, ఆర్థో సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ గోగినేని ధనశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు సోమశేఖర్, భగత్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

బీబీఏలో గురుపూజోత్సవం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బెజవాడ బార్ అసోసియేషన్‌లో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది ఆకుల పాండు రంగ విఠల్ సౌజన్యంతో గురువులను సన్మానించారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్, 13వ అదనపు జిల్లా జడ్జి డి.శేషయ్య, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.రాధారాణి, 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.ఎల్.శ్రీనివాసరావు, బీబీఏ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు, బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్, బీబీఏ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ ఆకుల శేషసాయి, సత్యానంద్, శేషయ్య, బాషా తదితరులు

వినికిడి యంత్రాల అందజేత

పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వినికిడి సమస్యతో బాధపడుతున్న పేదల బాధను గుర్తించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు.. తన సొంత ఖర్చుతో యంత్రాలు అందజేశారు. గురువారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో.. 25, 30, 62వ డివిజన్లకు చెందిన ముగ్గురు బాధితులకు ఆయన పంపిణీ చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉమా.. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కొందరు వినికిడి సమస్యను ఆయనకు వివరించగా ఆయన స్పందించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్, డివిజన్ నాయకులు ఆకుల రాజు శ్రీనివాస్ రాజు, కర్రం వెంకటరమణ, వీరభద్రం, రాజా, పైడి శ్రీను, బత్తుల కొండ, మాచర్ల గోపి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కోర్టు స్పెషల్ పీపీ నియామకం

రాజేశ్వరరావు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ పోక్సో న్యాయస్థానం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గద్దం రాజేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడు సంవత్సరాల పాటు ఈ బాధ్యతలు నిర్వహిస్తారు. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ కింద నమోదైన కేసులను ప్రభుత్వం తరపున ఆయన వాదిస్తారు.

అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంబీపీ స్టేడియంలో నిలిచిన వాన నీరు

వర్షం.. దారులు జలమయం

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలో గురువారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన వర్షానికి అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియం జలమయమైంది. బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో నీళ్లు నిలిచిపోతున్నాయి. వాన పడిన ప్రతిసారీ క్రీడాకారుల సాధనకు అంతరాయం కలుగుతోంది. ఏలూరు రోడ్డు విజయా టాకీస్ కూడలి, వేముల శ్యామలాదేవి రోడ్డులోనూ నీళ్లు నిలిచిపోయాయి.

శ్యామలాదేవి రోడ్డులో ఇలా..

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి గవర్నర్‌పేట, అలీబేగ్ వీధిలో ఒక చెట్టు కూలి కరెంటు తీగలపై పడింది. విద్యుత్తు తీగలు తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. అధికారులు హుటాహుటిన వచ్చి చెట్టును తొలగించి, లైన్లను సరిచేశారు. సరఫరాను పునరుద్ధరించారు. బుధవారం రాత్రి మొగల్రాజపురం ఫార్చ్యూన్ మురళీ పార్కు రోడ్డులో ఒక చెట్టు విరిగింది. అర్ధరాత్రి సమయంలో అధికారులు అక్కడకు చేరుకుని కొమ్మలు తొలగించారు.

గవర్నర్‌పేట అలీబేగ్ వీధిలో కూలిన చెట్టు

భరించలేని దుర్వాసన

స్థానిక సర్కిల్-2 కార్యాలయ సమీప వీధిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని, డంపర్ బిన్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సత్యనారాయణపురం (గాంధీనగర్)

కార్యాలయం ముందే చెట్ల కొమ్మలు

అజిత్‌సింగ్‌నగర్, కృష్ణా హోటల్ సెంటర్ సమీప రహదారిలో చెట్ల కొమ్మలు నరికి అలానే వదిలేశారు. గత వారం రోజులుగా రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్యాలయం ముందు ఇవి ఉండడం గమనార్హం. కార్మికులు సైతం వీటిని తీసుకువెళ్లే ప్రయత్నాలు చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. – న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

ప్రమాదకరంగా వాల్వ్

పాయకాపురం రైతుబజారు పక్క వీధిలో మంచినీటి వాల్వ్ ప్రమాదకరంగా మారింది. అది తగిలి వాహనదారులు గాయపడుతున్నారు. పూడిక తీసే సమయంలోనూ పారిశుద్ధ్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. దానిని సరిచేసేలా అధికారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పాయకాపురం

'ఆపరేషన్ బుడమేరు' అమలు చేయండి

మాట్లాడుతున్న రామకృష్ణ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ నగరం వరదలకు మరోసారి మునిగిపోకుండా కూటమి ప్రభుత్వం చేపడతామన్న 'ఆపరేషన్ బుడమేరు'ను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. స్థానిక గుజ్జల సరళాదేవి కల్యాణ మండపంలో గురువారం సీపీఐ నగర సమితి 24వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. బుడమేరుపై రెండో వంతెన నిర్మాణానికి కృషి చేయాలని, 'ఆపరేషన్ బుడమేరు'ను అమలు చేయాలని తదితర తీర్మానాలు చేసి, ఆమోదించారు. ఆ పార్టీ నగర కార్యదర్శిగా కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావులను నియమించారు. మరో 11 మందిని సభ్యులుగా నియమించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జిల్లా కార్యదర్శి శంకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విప్ బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక 58వ డివిజన్‌లో గురువారం 'సుపరిపాలన - తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రజలు అభిప్రాయాలు సేకరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రేషన్ కార్డుల జారీలో జాప్యం, కొత్త పింఛన్ల మంజూరు, సచివాలయ సేవలు తదితరాలపై ప్రజలు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి పిరియా సోమేశ్వరరావు, అధ్యక్షుడు కూర్మపు దుర్గారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి సర్వేపల్లి అమర్‌నాథ్ గౌడ్, నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 22-08-2024వ తేదీన దస్తావేజు నెం.69902/2024గా పాత రాజరాజేశ్వరిపేట కాపురస్తులైన షేక్ పెంటూ సాహెబ్ గారి కుమారుడైన షేక్ దిలీప్ గారి నుండి క్రయమును పొందియున్నారు. సదరు షేక్ దిలీప్ గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని బోగాది వీరరాఘవయ్య గారి కుమారుడైన బోగాది శివరామ కృష్ణప్రసాద్ గారి నుండి ది. 8-02-2013వ తేదీన దస్తావేజు నెం. 848/2013గా క్రయమును పొందియున్నారు. సదరు బోగాది శివరామ కృష్ణప్రసాద్ గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 31-03-2001వ తేదీన దస్తావేజు నెం. 1756/2001గా శివలెంక మల్లిఖార్జునరావు గారి కుమారుడైన శివలెంక నాగభూషణం గారి నుండి క్రయమును పొందియున్నారు. నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన దస్తావేజులు తీసుకొని పాయకాపురంలోని జిరాక్స్ షాపునకు వెళ్ళగా దస్తావేజు నెం. 1756/2001 పోయినది. ఈ విషయమై నా క్లయింటు సదరు పాయకాపురం పోలీసు వారికి అర్జీ కూడా దాఖలు చేసియున్నారు. కనుక ఇందుమూలముగా అందరికీ తెలియజేయునది ఏమనగా ఎవరికైననూ పైన ఉదహరించిన దస్తావేజు దొరికినచో ఈక్రింది అడ్రసుకు పంపగలరు. మరియు ఈ విషయమై ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు కానీ ఉన్నయెడల 7 రోజులలోగా లిఖితపూర్వకముగా తెలియపరచవలెను.

షెడ్యూలు:- ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ విలేజి పోర్షన్, రాజరాజేశ్వరిపేట, ఆర్.ఎస్.నెం. 89/1A, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం. 8, వార్డు నెం. 49, వి.ఎల్.ఎ.సెస్‌మెంట్ నెం. 1073230415, డోర్ నెం. 19-13/10-6, దాఖలా చ॥గ॥లు 104లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** 12 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** సుంకర ఉషారాణి వగైరాల వలన షేక్ రఫీ క్రయమును పొందిన ఆస్తి, **పడమర:** షేక్ ఆదాము గారి రోడ్డు నిమిత్తం వదలగా ప్రస్తుతం రోడ్డు హద్దు, **ఉత్తరం:** రైల్వే ట్రాక్ హద్దు.

UPPULURI PRAKASAM, B.Sc. B.L.,
Advocate
Museum Road, Governorpet, Vijayawada - 2. Ph: 94403 23149
విజయవాడ, ది. 17-07-2025

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

పాయకాపురం, న్యూస్‌టుడే : భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని మనస్తాపం చెందిన భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం నున్న పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వాంబేకాలనీలోని సలాది నాగమణి కుమారుడైన సురేష్‌కు.. ఉయ్యూరు పట్టణానికి చెందిన ఓ యువతితో 2022లో వివాహమైంది. భర్త బండిపై పండ్లు అమ్ముతూ జీవిస్తుంటారు. వీరికి పిల్లలు లేరు. ఈ విషయమై అతడు బాధపడుతున్నాడు. ఈ క్రమంలో దంపతుల మధ్య మనస్పర్థలు వచ్చాయి. భార్య ఉయ్యూరులోని పుట్టింటికి వెళ్లింది. ఎన్నిసార్లు పిలిచినా కాపురానికి రాలేదు. పంచాయితీలు పెట్టినా ఫలించలేదు. గురువారం ఉదయం తల్లి ఇంటికి వచ్చి చూడగా.. సురేష్ పెళ్లి పంచెతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. చుట్టుపక్కల వారి సాయంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని యువకుడి మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పాత ప్రభుత్వాసుపత్రి రోడ్డులో ఈ నెల 15న అనారోగ్యానికి గురైన ఓ యువకుడు (30) కొత్త ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. అతడి పేరు, వివరాలు తెలియరాలేదు. పాత ఆసుపత్రి వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా.. సెక్యూరిటీ గార్డు గుర్తించి 108కు సమాచారం ఇచ్చారు. వారు అతడిని కొత్త ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

కారు ఢీకొని గాయాలు

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ ఇన్నర్‌రింగ్ రోడ్డులో జరిగిన ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు. తోటవారి వీధి, 6వ లైనుకు చెందిన లంకలపల్లి హేమంత్‌కుమార్ గురువారం కారులో వెళుతున్నారు. ఇన్నర్‌రింగ్ రోడ్డులో యూ టర్న్ తీసుకుంటుండగా.. మరో కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. హేమంత్‌కుమార్ తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

45 మందికి జరిమానా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా 2, 4 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 45 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. 12 మందికి రూ.15వేలు, 33 మందికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి లెనిన్‌బాబు తీర్పు చెప్పారు.

ఆకట్టుకుంటున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ప్రదర్శన

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వివాహాలు, వరలక్ష్మి వ్రతం సందర్భంగా విజయవాడ ఎంజీరోడ్డు బృందావన కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో కొనుగోలుదారులను ఆకట్టుకుంటోంది. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనారస్, ఖాదీ, గద్వాల్, వెంకటగిరి, మంగళగిరి చేనేత వస్త్రాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారన్నారు. సిల్క్ బోర్డు విశ్రాంత సంచాలకులు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిల్క్‌తో తయారుచేసిన ఆధునిక డిజైన్ల చీరలు, డ్రెస్ మెటీరియల్, వివిధ రకాల వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రదర్శన ఈనెల 20వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని, నగర, సమీప ప్రాంతాల ప్రజలు సందర్శించాలని కోరారు.

స్టాల్స్ వద్ద సందర్శకులు

మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కక్షిదారుల కోర్టు వ్యవహారాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుందని కృష్ణాజిల్లా మధ్యవర్తిత్వ కేంద్రం సభ్యుడు వేముల హాజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. కక్షిదారులను సమావేశపరిచి వారి సమస్యలు విని సయోధ్య కుదిర్చి.. తిరిగి న్యాయస్థానానికి పంపుతామని చెప్పారు. అక్కడ న్యాయమూర్తులు దీనిపై తుది ఉత్తర్వులు ఇస్తారని వివరించారు. గురువారం మధ్యవర్తిత్వ కేంద్రంలో 8 కేసులకు సంబంధించిన కక్షిదారులతో మాట్లాడారు. వారి సమస్యలు విన్నారు. రాజీపడితే ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో వివరించారు. వారు నిర్ణయం తీసుకునేందుకు మరో రోజు రావాలని సూచించారు.

కక్షిదారులతో సమావేశమైన హాజరత్తయ్య గుప్తా

'ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించండి'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీవోను రద్దు చేసి.. ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కోరారు. సంక్షేమ రంగాల్లో ఎస్సీ కార్పొరేషన్ నిధులు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కారంచేడు ఘటనలో మాదిగ అమరవీరులకు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో గురువారం నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతిలో మాదిగ సంక్షేమ భవన్ ఏర్పాటు చేయాలని, గుర్రం జాషువా, బాబూ జగ్జీవన్‌రామ్‌ల స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. ఆగస్టు 20న అనంతపురం, 30న నెల్లూరు, సెప్టెంబరు 5న గోపాలపురం, 10న విశాఖపట్నంలో సభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో చలో విజయవాడకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు ఓబులేసు, హరిబాబు, విజయ అంబేడ్కర్, బి.వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

(c) eenadu

అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు

★ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ★ డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్ కోన తాతారావు తెలిపారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి గల యువత, నూతన పారిశ్రామిక వేత్తలకు అతి తక్కువకే రాయితీ రుణాలు ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖతో అనుసంధానమై.. రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఇటీవల విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బ్యాంక్ లక్ష్యాలు, చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికల గురించి ‘ఈనాడు డిజిటల్’తో పంచుకున్నారు. పరిపాలనపరమైన అంశాలను ప్రస్తావిస్తూ.. అందరి సహకారంతో డీసీసీబీ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకెళ్తామని చెప్పారు.

రూ. 1400 కోట్ల లక్ష్యం

అన్నదాతలకు, కొత్తగా చిన్న పరిశ్రమలు పెట్టాలనుకునే ఔత్సాహికులకు విరివిగా రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ. 324 కోట్ల రుణాలు అందించాం. అన్నదాతలకు 50 పైసలకే రుణాలు ఇస్తున్నాం. నేరుగా రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల ద్వారా తీసుకోవచ్చు. వ్యవసాయేతర భూములకు 75 పైసల వడ్డీతో రుణాలు ఇస్తాం.

విద్యార్థుల చదువుకు చేయూత

గత ప్రభుత్వం విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఎలాంటి సాయం అందించలేదు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కోర్సులకు అధిక ప్రాధాన్యం ఉంది. ఎంచుకున్న కోర్సులను బట్టి విద్యార్థులకూ రుణాలు అందిస్తాం. యువకులు.. డెయిరీ, పౌల్ట్రీ, శీతల గిడ్డంగులు, షెడ్లు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నా.. ప్లాన్ చూపిస్తే రుణాలు మంజూరు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలోని ఔత్సాహికులను గుర్తిస్తున్నాం. రుణాలు మంజూరు చేసినప్పుడే బీమా తీసుకునేలా కొత్తగా వెసులుబాటు కల్పిస్తున్నాం. సాధారణ, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రూ. 2 లక్షల వరకు బీమా అందిస్తున్నాం.

మద్దతు ధర కల్పిస్తాం

అల్లూరి జిల్లాలో గిరిజనులు పండించిన పసుపు, మిరియాలు, పోడు పంటలు, కాఫీ గింజలను తక్కువ ధరకు దళారులకు విక్రయిస్తున్నారు. ఒక్కసారి దిగుబడి అధికంగా వస్తుంటుంది. అక్కడ పంట నిల్వ చేసేందుకు వీలు లేకపోవడంతో దళారులు చెప్పిందే ధరగా చెల్లుబాటవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా మన్యంలో శీతల గిడ్డంగులు త్వరలో నిర్మిస్తాం.

అక్రమాల నిగ్గుతేలుస్తాం

వైకాపా పాలనలో సహకార శాఖలో రూ. కోట్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. సహకార సంఘాల నిధులు దారిమళ్లించి.. అధికారులు అందులో వాటాలు తీసుకున్నారు. ఈ అక్రమాల వెలికితీతకు ఓ కమిటీ వేశాం. వీరు ప్రతి సొసైటీకి వెళ్లి నిధులు రికవరీ అవకపోవడానికి కారణాలు, ఖాతాదారులను పిలిపించి విచారిస్తారు. వైకాపా హయాంలో నేతలకు వత్తాసు పలికి.. బినామీ రుణాలు వాడుకున్నవారి వివరాలు త్వరలో బయటపడతాయి.

★ 33 డీసీసీబీల పరిధిలో 98 ఏ కేటగిరీ, 320 బీ కేటగిరీ సొసైటీలున్నాయి. గత ప్రభుత్వంలో వీటి ద్వారా భారీగా నిధులు పక్కదారి పట్టాయి. తాజాగా వాటన్నింటిలో రుణాల స్టేటస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతి రోజూ జరిగిన లావాదేవీలు అంతర్జాలంలో అందుబాటులో ఉంటాయి.

సెజ్ నుంచి ట్రాక్టర్‌లో తరలిస్తున్న కలప

పచ్చదనంపై గొడ్డలివేటు

పచ్చదనాన్ని పెంపొందించే చోట ఉన్న పెద్దపెద్ద చెట్లు నరికేస్తున్నా ఏపీఐఐసీ అధికారులు పట్టించుకోవడం లేదు. గుబురుగా పెరిగాయని, వెలుతురు లేదని కొన్ని, అక్రమంగా మరికొన్ని చెట్లను నరికేసి తరలిస్తున్నారు. విద్యుత్తు తీగలు కింద ఉన్నాయని నెపాన్ని చూపిస్తూ ఏకంగా చెట్లను మొదలంటూ నరికేస్తూ కలపను అమ్ముకుంటున్నారు. ఏపీఐఐసీ కార్యాలయానికి సమీపంలోనే ఈ చెట్ల నరికివేత జరుగుతున్నా అధికారులు అటువైపు చూడకపోవడం విశేషం. – అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సరిగ్గా తినకపోతే ఎలాగమ్మా?

మహిళల్లో పెరుగుతున్న రక్తహీనత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ఇంటికి దీపం ఇల్లాలు. ఆమె ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది. కానీ జిల్లాలోని మహిళల్లో చాలామంది రక్తహీనతతో బాధపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వీరిలోనూ గర్భిణులు, బాలింతలు, బాలికలు ఎక్కువగా ఉంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో గర్భిణులకు చికిత్స అందించే సమయంలో చాలామందికి రక్తం ఎక్కించాల్సి వస్తోంది. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలసంజీవని కిట్ల పేరుతో జొన్నపిండి, బెల్లం, ఎండు ఖర్జూరం, అటుకులతోపాటు నెలలో 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, మూడు కేజీల బియ్యం అందిస్తున్నారు. కానీ దీంతో ఆశించిన స్థాయిలో ప్రయోజనం నెరవేరడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఎలా వాడాలో కొంతమందికి అవగాహన ఉండటం లేదు. గర్భిణులు ఈ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు, వైద్యులు చెబుతున్నారు.

ఏడాది	గర్భిణులు	బాధితులు
2022-23	26,293	11,831
2023-24	24,903	10,497
2024-25	24,208	9,432
2025-26 జూన్ వరకు	5712	2,106

అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన గర్భిణులు

ఎన్నెన్నో సమస్యలు: రక్తహీనత బారినపడిన మహిళల్లో చురుకుదనం లోపిస్తుంది. మెదడు, వెన్నెముక సమస్యలు వస్తాయి. తల్లి బలహీనంగా ఉంటే శిశువులు సైతం అలాగే ఉంటారు. రక్తహీనత బారిన పడిన శిశువుల్లో ఎదుగుదల ఉండదు. ప్రసవం జరిగాక కొన్ని రోజులు ఆసుపత్రిలోనే ఉంచాల్సి వస్తుంది. అందుకే గర్భిణులు మందులు వాడుతూ మంచి పోషకాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గర్భిణులు ఎలాంటి ఆహారం తీసుకోవాలి అన్నదానిపై అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో డైటీషియన్‌తో అవగాహన కల్పిస్తున్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు దీనిపై వివరించి వారితో ప్రచారం చేస్తున్నారు.

సమతుల ఆహారం తప్పనిసరి

మహిళలు సమతుల ఆహారం తీసుకోవాలి. గర్భిణుల ఆహారంలో ఆకుకూరలు, పప్పు తప్పనిసరిగా ఉండాలి. రాగిజావలో బెల్లం కలుపుకొని తాగాలి. కోడిగుడ్డుతోపాటు ఆకుకూరలో పప్పును మిళితం చేసుకుని తినాలి. తగిన రీతిలో పాలు తీసుకోవాలి. – దర్పిత, న్యూట్రీషియన్, అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి

నిర్లక్ష్యం చూపితే ప్రమాదం

రక్తహీనత బారిన పడకుండా ఉండేలా గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వపరంగా పోషకాహారాన్ని అందిస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నెలనెలా సరకులు అందిస్తున్నాం. వీటిని సమృద్ధిగా తింటే మంచిది. కొంతమంది నిర్లక్ష్యం చూపుతూ సరిగా తినడం లేదు. గర్భిణులు బాగా తింటేనే బిడ్డ ఎదుగుదల బాగుంటుంది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నాం.

– సూర్యలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ, అనకాపల్లి

నాతవరంలో జ్వరాలపై అధ్యయనం

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఆరోగ్యశాఖ అధికారి హైమావతి

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరంలో ప్రబలిన జ్వరాలపై సమగ్ర అధ్యయనానికి 34 మందితో బృందాన్ని నియమించామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎం. హైమావతి తెలిపారు. గురువారం మండలవ్యాప్తంగా పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. జ్వరాల తీవ్రతను పసిగట్టడం, దీనికి కారణాలను గుర్తించడం, దోమల లార్వాను పూర్తిగా తొలగించేందుకు ఎలాంటి చర్యలు అవసరమనే విషయమై సమగ్ర నివేదిక ఈ బృందం అందించనుందని పేర్కొన్నారు. సర్వే నిర్వహణకు 9 మందిని నియమించామని.. వీరిని ఆర్‌డీఓ, తహసీల్దారు, ఎంపీడీఓ పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 9 మంది వైద్యులను ఇక్కడ నియమించామని తెలిపారు. వీరితోపాటు 16 మంది ఆరోగ్య పర్యవేక్షకులు, 10 మంది మలేరియా నివారణ సిబ్బంది సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

★ నాతవరం సమీప గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ తెలిపారు. జిల్లాలోని పాయకరావుపేట, చోడవరం, మాడుగుల మండలాల నుంచి 70 మంది... స్థానికంగా 20కి పైగా సిబ్బందితో గ్రామాల్లో చెత్తను తొలగించామన్నారు. కార్యదర్శి రుత్తల శేషు, ఏపీఎం కొండాజీ పాల్గొన్నారు.

స్వచ్ఛతలో కాస్త మెరుగు

నర్సీపట్నానికి ఓడీఎఫ్ ప్లస్!

★ మున్సిపాలిటీ ఏర్పాటైంది: 2011లో
★ ప్రస్తుత జనాభా: 72,000 (అంచనా)
★ పట్టణంలో గృహాలు : 20,030
★ విస్తీర్ణం: 41.95 చదరపు కిలోమీటర్లు
★ వార్డులు 28, సచివాలయాలు 17

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్-2024-25 ఫలితాల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ ఓడీఎఫ్ ప్లస్ దక్కించుకుంది. గురువారం ఈ ర్యాంకులు విడుదలయ్యాయి. యాభై వేల నుంచి మూడు లక్షల జనాభా కలిగిన మున్సిపాలిటీల ర్యాంకుల్లో జాతీయంగా 553, రాష్ట్రంలో 30వ స్థానంలో నిలిచింది. ర్యాంకింగ్‌లో కొంత వెనుకబడినా ఓడీఎఫ్-ప్లస్ రావడంతో అందరిలో ఆనందం వ్యక్తమవుతోంది. స్వచ్ఛతలో మెరుగైన ర్యాంకింగ్ కోసం యంత్రాగం ఆరు నెలలుగా కష్టపడింది. కేంద్ర బృందం దాదాపు 1200 మంది నుంచి అభిప్రాయాలు సేకరించింది. రోడ్లమీద చెత్తకుప్పలు లేకుండా చూడటంలో, నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచడంలో, కాలువల నిర్వహణలో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. తడి, పొడి చెత్త సేకరణకు సంబంధించి 34 శాతం మంది మాత్రమే సంతృప్తి చెందారు. ఇంటింటి చెత్త సేకరణ పట్ల 44 శాతం మంది మాత్రమే సానుకూలంగా స్పందించారు. మరుగుదొడ్ల నిర్వహణ బాగుందని 67 శాతం మంది అభిప్రాయపడ్డారు. వినియోగంలో లేని ప్రజా మరుగుదొడ్లను బాగుచేయించి ఆరు నెలల క్రితమే వినియోగంలోకి తెచ్చారు. పలుచోట్ల పింక్ టాయ్‌లెట్లుగా ఆకర్షణీయంగా అభివృద్ధి చేశారు. బహిరంగ మలవిసర్జన లేని పట్టణంగా సర్వేలో గుర్తింపు పొందింది. గతంలో బహిరంగ మలవిసర్జన లేకుండా చూసిన ప్రాంతాలపై నాలుగేళ్లుగా శ్రద్ధ చూపకపోవడంతో మళ్లీ ఇటీవల మొదలైంది. కొన్ని నెలలుగా మళ్లీ ఆ ప్రాంతాలపై అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకున్నారు. నర్సీపట్నంలో ట్రిపుల్ ఆర్ సెంటర్ ఏర్పాటు చేయడం సర్వే బృందాలను సంతృప్తి పరిచింది. ఈ-వ్యర్థాల సేకరణ కోసం దీన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే.

నర్సీపట్నంలో పింక్ టాయ్‌లెట్

సమష్టిగా కష్టపడ్డాం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు కోసం కొన్ని నెలలుగా యంత్రాంగమంతా సమష్టిగా కష్టపడింది. రాష్ట్రంలో 30వ ర్యాంకు రావడం ఆనందమే. భవిష్యత్తులో పట్టణాన్ని మరింత స్వచ్ఛంగా ఉంచుతాం. కొత్త కాంపాక్టర్, ట్రాక్టర్లు కొనుగోలు చేసి వినియోగిస్తున్నాం. ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కులో గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాలను కొన్ని టన్నుల మేర కాపులుప్పాడ విద్యుత్తు కేంద్రానికి పంపాం. పట్టణంలో సేకరిస్తున్న వ్యర్థాలను కాంపాక్టర్ ద్వారా ప్రస్తుతం పంపిస్తున్నాం. స్వచ్ఛ నర్సీపట్నం సాకారమయ్యేలా పౌరులు సహకరించాలి.

– జంపా సురేంద్ర, మున్సిపల్ కమిషనర్.

వడ్డాది పోస్టాఫీసులో రూ. 8.32 లక్షల స్వాహా

పోలీసులకు తపాలా అధికారుల ఫిర్యాదు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది తపాలా కార్యాలయంలో రూ. 8.32 లక్షలు స్వాహా అయ్యాయి. పోస్టుమాస్టర్‌గా పని చేసిన నాగేశ్వరరావు ఈ సొమ్మును కాజేసినట్లు సంబంధిత అధికారులు గుర్తించారు. సొమ్మును తిరిగి రాబట్టేదిశగా ప్రయత్నాలు చేశారు. ఫలితం లేకపోవడంతో చివరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పోస్టుమాస్టర్ నాగేశ్వరరావు వారం రోజులుగా విధులకు హాజరు కావడం లేదు. ఖాతాదారులు కట్టిన ఆర్‌డీ, ఇతరత్రా పొదుపు సొమ్మును ఎప్పటికప్పుడు నర్సీపట్నం డివిజన్ కార్యాలయంలో జమచేయాల్సి ఉంటుంది. అలా కాకుండా ఎక్కువ మొత్తంలో నగదును తమ దగ్గర ఉంచుకొని జమ చేయకుండా సొంత అవసరాలకు వినియోగించుకునే వారు. ఇటీవల ఆయన కార్యాలయానికి రాకపోవడంతో ఈ మోసం వెలుగుచూసింది. రెండు రోజులపాటు సేవలు పూర్తిగా నిలిచిపోయి ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. కార్యాలయ సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అనకాపల్లి నుంచి మరొకరిని ఇక్కడ నియమించి రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని నర్సీపట్నం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్‌ను ఆదేశించారు. ఆయన వడ్డాది తపాలా కార్యాలయానికి వచ్చి వివరాలన్నీ ఆరా తీశారు. దస్త్రాలు అన్నీ తనిఖీ చేసి సొమ్ము స్వాహా అయినట్లు నిగ్గుతేల్చారు. పోస్టుమాస్టర్‌పై ఫిర్యాదు అందిందని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

ఆయిల్‌పామ్ రైతుకు మరింత ఆసరా

అనకాపల్లి, న్యూస్‌టుడే

చెరకు, మినుము, పెసర, వేరుశనగ, కందులు వంటి పంటలు గిట్టుబాటు కానందున జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెడుతున్నారు. ఇంతవరకు జిల్లాలో ఈ పంట 7,809 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఈ ఏడాది అదనంగా మరో 1,900 హెక్టార్లలో సాగు చేయించాలని ఉద్యాన శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆయిల్‌పామ్ సాగుదారులకు ప్రోత్సాహకంగా కూటమి ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇస్తోంది. ఒక్కో మొక్క ఖరీదు రూ. 133 కాగా, 90 శాతం రాయితీ ఇస్తారు. గతంలో హెక్టారుకు 143 మొక్కలు వేసేవారు. ఇప్పుడు వంద మొక్కలు సరిపోతాయని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. పంట కోతకు రావడానికి అయిదేళ్లు పడుతుంది. అంతవరకు అంతర పంటల సాగుతోపాటు ఎరువుల కోసం ఏడాదికి రూ. 5,250 రాయితీ ఇస్తారు. ఇలా నాలుగేళ్లు అందిస్తారు. వర్మి కంపోస్టు యూనిట్‌కు రూ. 30 వేలు ప్రోత్సాహంగా అందిస్తారు. అంతర పంటలుగా కూరగాయలు, బొప్పాయి, అరటి, పుచ్చ, కోకో, పూల సాగు చేసుకోవచ్చు. పంపుసెట్ ఏర్పాటు చేసుకుంటే రూ. 25 వేలు, గెలలు కోయడానికి అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ. 15 వేలు రాయితీగా అందిస్తారు. పంట ధరలను ప్రతి నెలా నిర్ణయిస్తారు. టన్ను రూ. 18 వేల నుంచి రూ. 20 వేల వరకు ఉంటుంది. ★ ఆయిల్‌పామ్‌కు నీటి సౌకర్యం ఉండాలి. బిందు సేద్యం ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం రాయితీలు అందిస్తుంది. అయిదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచితం. అయిదు నుంచి పది ఎకరాలుంటే ఎవరికైనా 70 శాతం, పది ఎకరాల కంటే ఎక్కువుంటే 50 శాతం రాయితీ లభిస్తుంది.

నీటి వసతి ఉంటేనే..

ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుంది. దీనిని వర్షాధారంగా సాగు చేయరాదు. నీటి వసతి ఉంటేనే సాగు చేపట్టాలి. పంట కొనుగోలు చేసిన 15 రోజుల్లోపు రైతు బ్యాంకు ఖాతాకు ఆయిల్‌పామ్ కంపెనీలు డబ్బు జమ చేస్తాయి. అయిదేళ్ల నుంచి పంట కోతకు వస్తుంది. దాదాపు 20 ఏళ్ల వరకు పెద్దగా పెట్టుబడి లేకుండానే ఆదాయం వస్తుంది.

– ఎం.ఎ.రహీం, ఉద్యానశాఖ జిల్లా అధికారి

ఇన్నాళ్లకు తీరింది కొరత!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లి ఆసుపత్రిలో రోగులకు సేవలందిస్తున్న స్టాఫ్ నర్సులు

అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో ఎంతోకాలంగా వేధిస్తున్న స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీచేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంతో రోగులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. ఆసుపత్రిలో 40 మంది స్టాఫ్‌నర్సులకు 26 మంది మాత్రమే ఉండేవారు. వీరితోనే ఓపీ, ఐపీ సేవలు రోగులకు అందించడం కష్టంగా ఉండేది. రాత్రివేళలో రెండు వార్డులకు ఒక నర్సుతో సేవలు అందించేవారు. పోస్టులు భర్తీ కాకపోవడంతో నర్సింగ్ శిక్షణ పొందడానికి వచ్చిన విద్యార్థినులతో కాలం వెళ్లబుచ్చారు. సిబ్బంది కొరత తీర్చడంపై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఎట్టకేలకు సిబబంది కొరతతో ఎదురవుతున్న సమస్యను వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. ఆసుపత్రికి అవసరమైన 14 మంది స్టాఫ్‌నర్సుల పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 40 మంది స్టాఫ్ నర్సులు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఒకరు, ఆరుగురు హెడ్ నర్సులు సేవలు అందిస్తున్నారు.

వైద్యుల కొరత : జిల్లా ఆసుపత్రిలో 42 మంది వైద్యులు పనిచేస్తున్నారు. వీరితోపాటు 37 మంది పీజీ వైద్యులు రోగులకు సేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆరుగురు వైద్యులు బదిలీ అయ్యారు. వారి స్థానంలో కొత్తవారు రావాల్సి ఉంది. కీలకమైన మత్తుమందు, గైనిక్, జనరల్ సర్జన్, పెథాలజీ, ఫోరెన్సిక్ మెడిసన్, సీఎస్‌ఆర్‌ఎంఓ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. దీంతోపాటు ఆసుపత్రి కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని సైతం భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

మెరుగైన సేవలందుతాయి

అనకాపల్లి ఆసుపత్రికి స్టాఫ్ నర్సుల కొరత తీరింది. 14 మందిని నియమించారు. వీరిలో ఇప్పటికే 10 మంది విధుల్లో చేరారు. మిగిలిన నలుగురు రెండు, మూడు రోజుల్లో చేరుతారు. నర్సుల కొరత తీరడం వల్ల రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి. ఆరు వైద్యుల పోస్టులు ఖాళీ ఉన్నాయి. ముఖ్యంగా ఆసుపత్రి కార్యాలయ సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాం. ఇవి భర్తీ అయితే సమస్య చాలావరకు తీరుతుంది.

– డాక్టర్ కృష్ణారావు, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, అనకాపల్లి

చోడవరంలో జాబ్‌మేళా రేపు

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం చోడవరంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు. ఈ మేళాకు 16 కంపెనీల ప్రతినిధులు హాజరై 1,740 ఉద్యోగాలు భర్తీ చేస్తారని చెప్పారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ చదివిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసున్న యువత అర్హులు. ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు నకళ్లతో శనివారం ఉదయం హాజరుకావాలి. వివరాలకు 9494791935 నంబరులో సంప్రదించాలని గోవిందరావు పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మాధవి

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అల్లం మాధవిని నియమించారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. మార్కెట్ కమిటీని జనసేనకు కేటాయించడంతో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామఅప్పారావు భార్య మాధవిని ఛైర్మన్ పదవి వరించింది. గోవాడకు చెందిన మాధవి గతంలో ఎంపీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. ఈమె భర్త రామ అప్పారావు జనసేనలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

నిబంధనలు పాటించని బస్సులపై కేసులు

ట్రావెల్ బస్సును తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై గురువారం రవాణాశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రికార్డులు పరిశీలించి.. పది బస్సులు, 12 రవాణా వాహనాలపై కేసులు నమోదు చేశారు. బస్సుల్లో ప్రయాణికుల జాబితాలు పరిశీలించి ఒకరి పేరున మరొకరు ప్రయాణిస్తున్నారా అన్నది పరిశీలించారు. లగేజీలను తనిఖీ చేశారు. విధిగా ప్రయాణికుల పేర్ల జాబితా ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పరిమితి వేగంలోనే నడపాలని సూచించారు. రాత్రుళ్లు ప్రయాణించే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. కండిషన్‌లో లేని బస్సులు నడపవద్దని సూచించారు. షేకిళ్లపాలెం, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో తనిఖీ చేశారు. రవాణా శాఖ అధికారులు కాశీవిశ్వనాథం, వాసు పాల్గొన్నారు.

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా

ఆక్రమణకు గురవుతున్న ప్రాథమిక పాఠశాల స్థలం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం దిగువ టి.సిరసపల్లిలో నిరుపేదలకు మంజూరుచేసిన కాలనీలోని మిగులు స్థలాలపై అక్రమాల కన్నుపడింది. ఆ స్థలాలను ఆక్రమించి గ్రావెల్‌తో చదును చేసి రక్షణ గోడలు ఏర్పాటుచేసి లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. సమీపంలో ఉన్న నం. 2 ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం కబ్జాదారులు విడిచిపెట్టలేదు. దానిని సైతం ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తున్నారు. గ్రామంలోని నిరుపేదల కోసం 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం భూమిని కొనుగోలుచేసి 61 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చింది. మిగులు స్థలాలను విడిచిపెట్టారు. కాలనీవాసుల సామాజిక అవసరాలకు కొంతస్థలాన్ని కేటాయించారు. ఇంటి స్థలాలకు అధిక ధరలు పలకడంతో కాలనీలో మిగులు స్థలాలపై కొంతమంది అక్రమార్కుల కన్నుపడింది. వాటిని చదును చేయించి లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల స్థలానికి రక్షణగోడ లేదు. విద్యార్థులు లేకపోవడంతో నాలుగేళ్లగా పాఠశాల మూతపడింది. పాఠశాల స్థలంపై అక్రమార్కుల కన్నుపడింది. ఆ స్థలాన్ని సైతం ఆక్రమించి ఇళ్లస్థలాలుగా మార్చేస్తున్నారు. ఇక్కడి ఆక్రమణలపై కలెక్టరుకు ఫిర్యాదు చేశామని గ్రామానికి చెందిన పి.వెంకటేష్ తెలిపారు.

సమన్వయంతో వ్యాజ్యాల పరిష్కారం

చోడవరం, న్యూస్‌టుడే: న్యాయమూర్తి- న్యాయవాది మధ్య సమన్వయం ఉంటే కోర్టులో వ్యాజ్యాలు పరిష్కారమయ్యేందుకు చక్కని వాతావరణం ఉంటుందని ప్రధాన జిల్లా, సెషన్స్ జడ్జి చిన్నంశెట్టి రాజు అన్నారు. చోడవరం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో గురువారం పాల్గొన్న ఆయనను సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జడ్జి ప్రసంగించారు. తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి కె.నరేష్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వానికి అందరూ సహకరించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ తమ ప్రసంగంలో న్యాయవాదుల డిమాండ్లు, సమస్యలను ప్రస్తావించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరీశంకరరావు, జూనియర్ల జడ్జిలు బి.సూర్యకళ, లావణ్య, రాములు, ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, బార్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్ హాజరయ్యారు.

జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజును సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరావు, సూర్యనారాయణ, సీనియర్ న్యాయవాది రమేష్

(c) eenadu

పల్లె సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

అచ్యుతాపురం, అచ్చిపల్లి వీడీవీ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పల్లె సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణ మూర్తి తెలిపారు. మండలంలోని ఎం.జగన్నాథపురం, మల్లవరం గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. మల్లవరంలో సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పారిశుద్ధ్యం, సంపద కేంద్రాలు, తాగు నీటి సమస్యలపై సర్పంచి పిన్నం రాజు వాసుతో మాట్లాడారు. ఎం. జగన్నాథపురంలో తాగునీటి పథకాన్ని పరిశీలించి ఉన్నత పాఠశాలలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సంపద కేంద్రాల ద్వారా పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. అధికారులు పల్లె సమస్యల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా నిరంతరం పనిచేయాలన్నారు. సర్పంచి కరెడ్ల బుల్లమ్మ, ఎంపీడీఓ చిన్నారావు, ఈఓ పీఆర్డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐవీఆర్ఎస్ సర్వేపై సమీక్ష

పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఐవీఆర్ఎస్ సర్వే, పారిశుద్ధ్యం అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు అనకాపల్లి మండల పరిషత్ సమావేశ మందిరం నుంచి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి, 24 మండలాల ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సర్వేకు సంబంధించిన జిల్లా వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదిగో ఉద్యోగ సాగరం.. అందుకో సమాచారం!!

వరుసగా జాబ్‌మేళాలు.. శిక్షణ కార్యక్రమాలు

నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాసట

ఈనాడు, విశాఖపట్నం: పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్... ఇలా ఏం చదివినా చాలా మంది యువత ఉపాధి అవకాశాలు లభించక నిరుత్సాహానికి గురవుతున్నారు. కొందరికి సరైన నైపుణ్యాలు లేక పోగా.. మరికొందరు ఉద్యోగాన్వేషణకు సరైన వేదిక కనిపించక ముందుకు వెళ్లలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏపీ నైపుణ్యం, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటున్న ఉద్యోగాల సమాచారాన్ని పరిశీలించొచ్చు.

అప్రమత్తత తప్పనిసరి: కేంద్ర కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖతో కలిసి పనిచేస్తున్నట్లు ఎన్‌సీఎస్ లోగోతో సైబర్ నేరగాళ్లు ఫేక్ వెబ్‌సైట్లు నిర్వహిస్తున్నారు. వీటి పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్‌సీఎస్‌లో సేవలన్నీ ఉచితం. ఎలాంటి రుసుము వసూలు చేయదు. సందేహాలుంటే support.ncs@gov.in లేదా 1514 నంబరును సంప్రదించాలి.

వెబ్‌సైట్లు..: ncs.gov.in, naipunyam.ap.gov.in, employment.ap.gov.in

అన్ని సేవలు ఉచితమే

ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో దేశంలోని అన్ని ఉపాధి కార్యాలయాల సమాచారం అందుబాటులో ఉంటుంది. దేశంలోని అన్ని జిల్లాల్లో జరిగే జాబ్ మేళాలు, సెమినార్లు, కెరీర్ టాక్స్ తదితరాల వివరాలుంటాయి. అభ్యర్థుల నైపుణ్యాలను అంచనా వేసుకోవడానికి సైకోమెట్రిక్ టెస్ట్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో అభ్యర్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వెబ్‌సైట్లలో జాబ్ మేళాలు జరిగే తేదీ, శిక్షణ కార్యక్రమాల వివరాలు కనిపిస్తాయి. ఉద్యోగం కోసం నమోదు, నవీకరణ, జాబ్ వెదకడం, తొలగించడం, తదితర అన్ని సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. జాబ్ మేళాలు, శిక్షణ కార్యక్రమాల కోసమే కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది.

● జిల్లా ఉపాధి కార్యాలయం పరిధిలోని మోడల్ కెరీర్ సెంటర్లలో ప్రతి నెల నాలుగు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో బుధవారం నిర్వహిస్తున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్ ఇస్తున్నారు.

ఏయూలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

● ఏయూలోని ఎంసీసీలో ప్రతి నెల 100 నుంచి 150 మంది అభ్యర్థులు నమోదు చేసుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన నాలుగు జాబ్ మేళాలకు 500 మంది హాజరయ్యారు. అందులో 220 మందికి పైగా వివిధ ఉద్యోగాలు లభించాయి.

● మోడల్ కెరీర్ సెంటర్లలో కంప్యూటర్ ఆధారిత, సాఫ్ట్‌వేర్, రిటైల్, ఇన్సూరెన్స్, బీమా తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఏయూలో రిటైల్, ఇన్సూరెన్స్ రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులెవరైనా చేరొచ్చు. కోర్సు ఆధారంగా రెండు నుంచి మూడు నెలలు శిక్షణ ఉంటుంది.

అందుబాటులో ఉద్యోగాలు: ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో 5 లక్షలకు పైగా ఎంప్లాయర్స్ (యజమానులు) నమోదు చేసుకున్నారు. విద్యార్థుల్లో తగినంత నైపుణ్యాలు లేకపోవడం, దూర ప్రాంతాలకు వెళ్లకపోవడం తదితర కారణాలతో చాలా ఉద్యోగాలు మిగిలిపోతున్నాయి. ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు ఆసక్తి చూపితే.. అనేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. కళాశాలల్లో ప్రాంగణ నియామకాల మాదిరిగా ఎన్‌సీఎస్‌లో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి. –శ్యామ్, ఎన్‌సీఎస్ ప్రతినిధి, మోడల్ కెరీర్ సెంటర్, ఏయూ

మాధవ్‌ను కలిసిన భాజపా నాయకులు

మాధవ్‌ను సత్కరిస్తున్న భాజపా నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్రాధ్యక్షుడు మాధవ్‌ను నియోజకవర్గానికి చెందిన భాజపా నాయకులు కోసూరు శ్రీనివాసరావు, మందా గాంధీ తదితరులు గురువారం ఆయన ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను సత్కరించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, కూటమి పాలనలో పార్టీకి లభించిన పదవులను వివరించారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు మాధవ్ సూచించారు.

విశ్రాంత ఉద్యోగికి విద్యుత్తు బిల్లు షాక్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలో రాజానపాలెంకు చెందిన విశ్రాంత ఉద్యోగి రాజాన అప్పలనాయుడు(నానాజీ)కి తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ షాకిచ్చింది. ప్రతి నెల రూ. రెండు వేలు బిల్లు వచ్చే ఇంటికి జులై నెలలో ఏకంగా రూ. 40,581 బిల్లు వచ్చింది. ఈ నెల 29వ తేదీలోగా చెల్లించాలని పేర్కొన్నారు. సూర్యఘర్ పథకంలో సౌరపలకలను ఏర్పాటు చేసుకుంటే తగ్గకపోగా బిల్లు పెరిగిందని నానాజీ విచారంవ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని బిల్లును తగ్గించాలని కోరారు.

మహిళ వీడియోలు చిత్రీకరించారని యువకులకు దేహశుద్ధి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: బాత్‌రూంలో ఉన్న మహిళ వీడియోలు తీశారని నలుగురు యువకులకు స్థానికులు దేహశుద్ధి చేశారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ద్వారకా పోలీస్‌స్టేషన్ పరిధి అశోక్‌నగర్ సమీపంలోని ఓ లాడ్జిలోని బాత్‌రూమ్‌లో యువతి ఉండగా పక్కనే ఉన్న బాయ్స్ హాస్టల్‌లోని యువకులు కిటికీలో నుంచి తమ సెల్‌ఫోన్‌తో చిత్రీకరిస్తున్నారని పెద్దగా కేకలు వేసింది. దీంతో అక్కడున్న ఆమె బంధువులు, కొంతమంది వ్యక్తులు కలిసి యువకులను కనిపెట్టి దేహశుద్ధి చేశారు. అనంతరం ద్వారకా పోలీస్ స్టేషన్ పోలీసులకు అప్పగించారు. తాము అలాంటి పని చేయలేదని కావాలని దాడి చేశారని యువకులు తిరిగి ఫిర్యాదు చేశారు. సెల్‌ఫోన్లను పోలీసులు పరిశీలించి ఎలాంటి వీడియోలు లేవని గుర్తించారు. ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్సై అసిరితాత తెలిపారు.

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

పొక్లెయిన్‌ను అడ్డుకుంటున్న ఆక్రమణ దారులు, రైతులు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కోడూరు వద్ద అదనంగా రహదారి విస్తరణ పనులను గురువారం రైతులు, ఆక్రమణదారులు అడ్డుకున్నారు. ఎంఎస్ఎంఈ పార్కు, ఆటోనగర్‌కు వెళ్లేందుకు వీలుగా కోడూరు, పీతపాలెం, పైడివాడ అగ్రహారం వరకు రహదారి విస్తరణ పనులను రెవెన్యూ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి విస్తరణలో నాలుగు ఎకరాల్లో 23 మంది ఆక్రమణదారులు, రెండు ఎకరాల్లో 13 మంది జిరాయితీ రైతులు భూములు కోల్పోతున్నారు. వీరందరికీ ఎలాంటి పరిహారం చెల్లించలేదు. జిరాయితీ రైతులకు టీడీఆర్ బాండ్లు ఇస్తామని చెప్పినా.. ఇవ్వలేదు. ఇక ఆక్రమణదారులకు పైసా చెల్లించేది లేదని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో పొక్లెయిన్‌తో చేపడుతున్న పనులను అడ్డుకుని న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. పనులు అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆటోనగర్, ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ఏవిధంగా పరిహారం చెల్లించారో అదేవిధంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

సంకరజాతి పశువులకు టీకాలు తప్పనిసరి

కశింకోట, న్యూస్‌టుడే: సంకరజాతి పశువులకు థైలేరియా టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి బి.రామ్మోహనరావు సూచించారు. కశింకోటలో గురువారం నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు నెలలు వయసు దాటిన సంకర జాతి పశువులన్నింటికి ఈ టీకాలు వేయించాలని కోరారు. ఈవ్యాధి సంకరజాతి, విదేశీ జాతి పశువులలో ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరు క్రమం తప్పక టీకాలు వేయించాలని వివరించారు. పశు వైద్యాధికారిణి సీహెచ్ చైతన్య మణి, పశు సంవర్ధక శాఖ సహాయకుడు ఈశ్వరరావు, గోపాలమిత్ర మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంకరజాతి పశువులకు వేస్తున్న టీకాలను పరిశీలిస్తున్న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రామ్మోహనరావు

రైల్వే ప్రయాణికులకు జరిమానాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : రైళ్లలో సరైన టికెట్లు లేకుండా ప్రయాణించిన వారికి, సరకు రవాణా చేసిన వారికి అధికారులు జరిమానాలు విధించారు. గురువారం సింహాచలం రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించిన పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు.. 211 కేసులు నమోదు చేసి, రూ. 1,10,100 జరిమానా వసూలు చేశారని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. * జులై 1 నుంచి 16 వరకు డివిజన్‌లో పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 26,411 మంది ప్రయాణికులు అనధికారికంగా ప్రయాణిస్తున్నట్టు గుర్తించి, వారి వద్ద రూ.1.5 కోట్ల జరిమానా వసూలు చేసినట్టు తెలిపారు.

ఎస్సీలకు రూ. 5 లక్షల రుణాలిచ్చేలా చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న రామచందర్, చిత్రంలో కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీలకు రూ. అయిదు కోట్ల వరకు బ్యాంకులు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలకు రావాల్సిన ఉపాధి అవకాశాలు, రుణాలు, పదోన్నతులు, పరిహారం తదితర అంశాలపై 44 శాఖలతో సమీక్షించారు. పోలీసు కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు రవాణా, పరిశ్రమల ద్వారా రాయితీలు ఆలస్యం కాకుండా త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. రుణాలు తీసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉపాధి కల్పన, ఎంఎస్ఎంఈ పథకాలపై అవగాహన పెంచాలన్నారు. పూచీకత్తు లేని రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. నిరుద్యోగులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అట్రాసిటీ కేసుల విషయంలో బాధితులకు న్యాయం చేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో అయిదు హత్యలు జరిగాయన్నారు.

★ ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నీరుగారుస్తున్నారని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ సభ్యుడు రేబాక మధుబాబు మాట్లాడుతూ జిల్లాలో అంబేడ్కర్ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ రద్దు చేయాలన్నారు. దళితులపై తప్పుడు కేసులు పెడుతున్న డీఎస్పీ శ్రావణిపై చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టరేట్‌లో సమీక్ష

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు పూర్తి స్థాయిలో రామచందర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రామచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు పనికల్పించి జాబ్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. వేధింపులు ఎదుర్కొన్న ఎస్సీలు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి సత్వరమే నిందితులను అరెస్టులు చేయాలని సూచించారు. కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లాలో ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతి, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తదితర విషయాలను ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబ్జి, డీఆర్వో సుబ్బలక్ష్మి, ఆర్డీవో షేక్ ఆయిషా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ బి.రామానందం, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో చొరవ

ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గంజాయి, తీవ్రమైన కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు వెళ్లి అమలు చేసిన సిబ్బందిని ఎస్పీ తుహిన్‌సిన్హా అభినందిచారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలుచేయడానికి ప్రత్యేక బృందాన్ని ఎస్పీ ఏర్పాటుచేశారు. వీరు ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు వెళ్లి వీటిని సమర్థంగా అమలు చేశారని ఎస్పీ పేర్కొన్నారు. అదనపు ఎస్పీ దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన సేవలు: పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తుహిన్‌సిన్హా సూచించారు. జిల్లాలోని 34 పోలీస్‌స్టేషన్లకు ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.0 (ఐసీజేఎస్) కింద 136 కంప్యూటర్లు, 34 వెబ్ కెమెరాలు, 39 ప్రింటర్‌లు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాలను సమన్వయం చేసుకుని డేటా సమాచారాన్ని సులభంగా పంచుకునే విధంగా ఐసీజేఎస్ 2.0 ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు. దీనికోసం కావాల్సిన సాంకేతిక పరికరాలను పోలీస్ స్టేషన్‌లకు ప్రభుత్వం సమకూర్చిందని తెలిపారు. అదనపు ఎస్పీ దేవ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను బండారు గౌరీ ప్రసన్న, D/o వీరభద్రరావు, నివాసం 6-197, కృష్ణదేవిపేట, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా -531087. నేను కృష్ణదేవిపేటలో జెరాక్స్ తీయించుకొని ఇంటికి వెళ్ళి చూడగా మార్గమధ్యలో నాయొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 504/2008 పోయినది. ఎవరికైనా దొరికినయెడల పై చిరునామాకు గానీ లేదా ఫోన్ ద్వారా తెలిపినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. మొబైల్ నెం. 6301654312.

కోరం లేక రెండోరోజూ ఎంపీపీ ఎన్నిక వాయిదా

ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఆర్వో మనోరమ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం ఎంపీపీ ఎన్నిక రెండో రోజూ వాయిదా పడింది. తొలిరోజు సభ్యులెవరరూ రాక వాయిదా పడగా, రెండో రోజు తెదేపా ఎంపీటీసీ సభ్యులు నకరబోయిన వెంకటలక్ష్మి, సియ్యాదుల వరాహాలమ్మ, కుక్కలూరి మంగ హాజరయ్యారు. అయితే ఎన్నిక నిర్వహణకు కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి మనోరమ, ఎంపీడీఓ సత్యనారాయణ ప్రకటించారు. రెండు రోజులపాటు ఎన్నికపై జరిగిన విషయాలను ఉన్నతాధికారులకు పంపుతామని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎన్నిక జరుగుతుందని మనోరమ తెలిపారు.

నేడు విధుల్లో చేరనున్న జేసీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్ జాహ్నవి శుక్రవారం విధుల్లో చేరనున్నారు. అనారోగ్య కారణాలతో నెల రోజులపాటు సెలవులో ఉన్నారు. కోలుకోవడంతో తిరిగి విధుల్లో చేరుతున్నారని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి. కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిసి విధుల్లో చేరుతారని జేసీ పేషీ అధికారులు తెలిపారు.

కార్మికుల భద్రతకు ఏది భరోసా?

ఎల్లయ్య కాలువలో వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికులు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని ఎల్లయ్య కాలువతోపాటు ప్రధాన రహదారులను ఆనుకుని ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్న కార్మికులకు భద్రత, రక్షణ లేకుండా పోయింది. కాలువల్లో వ్యర్థాలు, పూడిక తొలగింపు పనులకు సంబంధించి కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు ప్రైవేట్ రోజువారీ కార్మికులతో పనులు చేయిస్తున్నారు. . కనీసం కార్మికులకు గ్లౌజులు, రక్షణ పరికరాలు ఇవ్వకపోవడంతో ప్రమాదకరంగా కాలువల్లోకి దిగి చేతులతో పూడిక ఎత్తి తీసుకున్నారు. వీరి దుస్థితిని చూసిన పలువురు ఆవేదన చెందారు. కార్మికుల ఆరోగ్య భద్రత నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు కనీస రక్షణ పరికరాలు అందించాలని పలువురు కోరుతున్నారు.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ దరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

RESTAURANT FOR SALE
Excellent Running Hyderabadi Non Veg RESTAURANT (40 seating) for sale. Near Rama talkies, VISAKHAPATNAM
✆ 9573337307

Good Running Restaurant for sale with equipment 60ft Road Jayabheri Road, Nakkavanipalem ✆ 9032861822, 7799657888.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వే స్టేషన్ రోడ్డు, చావుల మదుం జంక్షన్ వద్ద ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు.

REAL ESTATE

GENERAL

మేము 50 మంది 4th క్లాస్ ప్రభుత్వ ఉద్యోగులము. 3 నెలలలోపు గృహప్రవేశం చేసే విధంగా 25 లక్షలలోపు 750 నుండి 900 Sft. గల 2B/R ఫ్లాట్స్ పెందుర్తి, P.M. పాలెం, కొమ్మాది, మధురవాడ సమీప ఏరియాల్లో కావలెను. వాట్సాప్‌లో మీ డీటెయిల్స్ పంపండి. ✆ 9963585556.

ఆర్థిక ఇబ్బందుల వలన కన్‌స్ట్రక్షన్ మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్స్, గ్రూప్‌హౌస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్, కమర్షియల్ కాంప్లెక్స్, స్లాబ్ లెవెల్/ బ్రిక్‌వర్క్స్/ ప్లాస్టరింగ్ కన్‌స్ట్రక్షన్ వర్క్ మొదలుపెట్టినివారు సంప్రదించండి. మీకు పెట్టుబడి ఏర్పాటు చేయగలం/ Out Rates కి తీసుకొనబడును. ✆ 7981279922.

FLAT FOR SALE

MADHURAWADA

2 BHK Flat 800 Sft E/F Located in peaceful residential area @ Madhurawada is for sale. 8897204908.

RUSHIKONDA

2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126804

PLOT FOR SALE

KOTHAVALASA

VUDA అప్రూవ్డ్ ప్లాట్లు కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 1 KM & నేషనల్ హైవేకి 500 మీ॥లో ఊరుని ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునేలా చ॥గ॥ 13,500/- మాత్రమే. 9652635807.

MURALINAGAR

PLOT FOR SALE
MADHAVADHARA VUDA LAYOUT
301 Sq.yds, North facing, opp: fully developed park, Very posh locality
Contact only buyers
✆ 9032989439

EENADU Classifieds

TO LET

WANTED

GENERAL

WANTED Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact : 9490564901

JOBS

Wanted DRA Telecallers & DRA Collection Executives. Salary best in industry. Contact: 9966480177, 8106887088.

Special Recruitment for Retired Persons to Work Marketing Support for Financial Growth, M/F, Part/ Full excellent Package for Suitable Candidates. Call: 9553021026, 7702999763.

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458111.

Wanted Mathematics Faculty (Part Time) for CA Foundation course qualification: M.Sc Maths EAPET/IIT Teaching. Experience is desirable. Salary Negotiable. Working Location: Master Minds College, Vizag. Contact: 92487 33325, 92487 33303.

Wanted Teachers for Primary and High School National English Medium School, Sabbavaram. ✆ 7013795589, 9441058736.

నిరుద్యోగులకు శుభవార్త. వైజాగ్‌లో మా బ్రాంచ్‌లో మార్కెటింగ్ చేయుటకు డిగ్రీ & ఆపైన అర్హత కలిగిన స్త్రీ/పు॥లు కావలెను. గృహిణులకు కూడా అవకాశం కలదు. జీతము + ఇన్సెంటివ్స్ ఇంటర్వ్యూ రోజు చెప్పబడును. ✆ 8883375999.

ద్వారకానగర్ కళ్యాణి మెస్‌లో పనిచేయుటకు *వెజ్ అసిస్టెంట్ కుక్స్ *వెజ్ చైనీస్ అసిస్టెంట్ కుక్స్ * పుల్కా తయారు చేయువారు కావలెను. జీతం+వసతి. Ct: 9912462673.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 9985209038.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Rtd. పర్సన్స్, హౌస్‌వైఫ్‌కి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Fixed Salary + కమీషన్. ✆ 8885866999.

కావలెను ఇంటర్ సైన్స్‌తో పాస్ & Age 18-34 ఆపైన LAB అసిస్టెంట్, ఆరోగ్య కార్యకర్తలు, రిసెప్షనిస్టు పారామెడికల్, ఫార్మసిస్టు, PRO, మెడికల్ బిల్లింగ్ / పేషెంట్ స్టాఫ్, మేము ఉద్యోగాలు అందించే NGO HR స్పెషలిస్టు కాదు ✆ 8074699673, 7036571263.

ప్రముఖ స్వీట్స్ & బేకరీ గాజువాక మల్కాపురంలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. పురుషులు మాత్రమే. భోజనం మరియు వసతి సదుపాయం కలదు. ✆ 9866073366.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Wonworld School, 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

Wanted CBSE Physics & Accountancy teacher for a reputed school in Anandapuram- Vizag. Contact: 9493887644

SECURITY GUARDS

వైజాగ్ సిటీ అన్ని ప్రాంతాల్లో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్. రూమ్, భోజనం. జీతం॥ 20,000/-, 38,000/- ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విశాఖకు స్వచ్ఛ పురస్కారం



అవార్డు అందుకుంటున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్- 2024-25లో మహా విశాఖ నగర పాలక సంస్థకు మంత్రిత్వ శాఖ విభాగంలో 'సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్' పురస్కారం దక్కింది. గురువారం దిల్లీలోని విజ్ఞాన భవనంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, కమిషనర్ కేతన్‌గార్గ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ అవార్డు అందుకున్నారు. సఫాయి మిత్ర సురక్షిత షెహర్ విభాగంలో విశాఖపట్నం జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని సొంతం చేసుకుంది.

నకిలీ పత్రాలతో భూ విక్రయం.. ఇద్దరి అరెస్టు

విశాఖపట్నం: విదేశాల్లో ఉంటూ స్వదేశంపై మక్కువతో విశాఖలో ఇల్లు కట్టుకుని విశ్రాంత జీవనం గడపాలనుకున్న భార్యాభర్తలను ఇద్దరు రియల్ కేటుగాళ్లు మోసగించారు. ఏడాది తర్వాత వెలుగు చూసిన ఈ ఘటనపై ఏసీపీ ఎస్.అప్పలరాజు గురువారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గాజువాక మల్కాపురం ప్రాంతానికి చెందిన వాడుకుల ప్రసాదరావు, మణికుమారి దంపతులు ఉద్యోగరీత్యా అరబ్ దేశం ఖతార్‌లో ఉంటున్నారు. విశాఖలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకోవాలనే ఉద్దేశంతో గతేడాది ఫేస్‌బుక్‌లో ఇక్కడ స్థలాల ధరలు పరిశీలించారు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన పిల్లి అశోక్ ఫేస్‌బుక్ ద్వారా ప్రసాదరావుతో పరిచయం పెంచుకున్నాడు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తానని చెప్పాడు. ఆపై తన స్నేహితుడైన గాజువాక దరి మల్కాపురం ప్రాంతానికి చెందిన ఎజ్జల శ్రీను అలియాస్ దుబాయ్ శ్రీనుని వారికి పరిచయం చేస్తూ ఎం.తేజ్ గ్రూపు అధినేతగా చెప్పుకొచ్చాడు. తామిద్దరం కలిసి విదేశాల్లో ఉన్న విశాఖ వాసులకు స్థలాల క్రయ, విక్రయాలు చేస్తుంటామని నమ్మించారు. ఇదిలా ఉండగా.. మధురవాడ టీచర్స్ లేఅవుట్‌లో విశ్రాంత ప్రొఫెసర్లు కొండేటి రూప్‌కుమార్, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, కొల్లిపర వెంకట దినకర్‌లకు ఒక్కొక్కరికి 300 గజాల చొప్పున 900 గజాల జిరాయితీ భూములు ఉన్నాయి. ఈ ముగ్గురికి తామే వారసులమంటూ పిల్లి అశోక్, దుబాయ్ శ్రీనులు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆపై 150 గజాల చొప్పున ఆరు భాగాలుగా విభజించి విక్రయానికి సిద్ధం చేశారు. ఖతార్‌లో ఉన్న ప్రసాదరావు దంపతులకు టీచర్స్ లేఅవుట్‌లో 150 గజాల స్థలం విక్రయానికి ఉందని, దానికి తామే వారసులమని నమ్మబలికారు. ముందుగా ప్రసాదరావు భార్య వాడాకుల మణికుమారి పేరు మీద మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2024 జులైలో 150 గజాల స్థలం రిజిస్ట్రేషన్ చేశారు. పలు దఫాలుగా దుబాయ్ శ్రీను ఖాతాకు రూ.53.78 లక్షలు జమయ్యాయి. ఇటీవల విదేశం నుంచి ప్రసాదరావు దంపతులు స్థలం వద్దకు వచ్చి పరిశీలించి తాము మోసపోయామని గుర్తించి పీఎంపాలెం స్టేషన్‌లో బాధితులు చేశారు. పోలీసులు పిల్లి అశోక్, దుబాయ్ శ్రీనులు అరెస్టు చేసి గురువారం రిమాండ్ తరలించారు.

వృద్ధురాలి మృతదేహం లభ్యం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: చింతపాక-తురకలపూడి గ్రామాల సరిహద్దు పొలాల్లో గురువారం ఓ వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తురకలపూడి గ్రామానికి చెందిన నూకాలమ్మ(73) మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకి వెళ్లిపోయి తిరిగి వస్తుండేవారు. నాలుగు రోజుల కిందట కూడా ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తిరిగి వస్తుందని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. ఇంతలో కుళ్లిన స్థితిలో ఉన్న ఆమె మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం బాగా పాడైపోవడంతో అక్కడే పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని కార్మికుడి మృతి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం కాలువ పనులు చేపడుతున్న కేసీఎల్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు అదే కంపెనీకి చెందిన లారీ ఢీకొని మృతి చెందాడు. గ్రామీణ ఎస్సై ఉపేంద్ర కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రాజేష్ హేమ్‌రామ్ (21) మూడు నెలల క్రితం ఇక్కడ ఉపాధి కోసం వచ్చాడు. విధులు ముగించుకుని బుధవారం రాత్రి కంపెనీ షెడ్ ముందు కూర్చుని ఉండగా అటువైపుగా వస్తున్న అదే కంపెనీకి చెందిన లారీ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. ఎలమంచిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పశ్చిమ బెంగాల్ నుంచి ఇక్కడకు ఉపాధి కోసం ఇక్కడకు తీసుకొచ్చిన యజమాని తుషార్ బిశ్వాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం : ఇండియన్ ఎయిర్ ఫోర్సులో మెడ్ అసిస్టెంట్/మెడికల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు అగ్నివీర్ నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఆయా పోస్టుల భర్తీకి ఈనెల 31వ తేదీ రాత్రి 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. అగ్నిపథ్ వాయు వెబ్‌పోర్టల్‌లో తాత్కాలిక అడ్మిట్ కార్డు జారీ అయిన రిజిస్టర్డ్ అభ్యర్థులకు మాత్రమే ఎంపిక పరీక్షకు హాజరయ్యే అవకాశమిస్తారన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	85	73
లైవ్	107	93
డ్రెస్డ్	155	156
స్కిన్‌లెస్	177	166

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మైబేబీ,** రామచంద్ర: **3బీహెచ్‌కే** శ్రీసత్య: **ఏమాయ చేశావే,** సత్యనారాయణ స్క్రీన్-1: **జూనియర్,** స్క్రీన్-2: **కన్నప్ప,** వెంకటేశ్వర: **మిస్టర్ రెడ్డి,** పర్తిసాయి: **ఓ భామ అయ్యో రామ** షిర్డిసాయి: **కొత్త పల్లిలో ఒకప్పుడు,** అచ్యుతాపురం: స్క్రీన్-1: **ఓ భామ అయ్యో రామ, సూపర్‌మేన్,** స్క్రీన్-2: **3బీహెచ్‌కే, వర్జిన్ బాయ్స్**

ఆదాయ వనరులుగా సంపద కేంద్రాలు

కశింకోట, న్యూస్‌టుడే: సంపద కేంద్రాలకు పంచాయతీలకు ఆదాయ వనరులని ఎంపీడీవో వంగలపూడి రవికుమార్ అన్నారు. కొత్తపల్లి గ్రామంలో గురువారం పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. తడి, పొడి చెత్త ఇళ్లకు వచ్చే బళ్లకు అప్పగించాలని గ్రామస్థులకు సూచించారు. వీధులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో రక్షిత తాగునీటి పథకాన్ని పరిశీలించారు. సంపద కేంద్రాన్ని పరిశీలించి, తడి పొడి చెత్తను ఎరువు తయారీ దశలవారీగా చేపట్టి విక్రయించాలన్నారు. కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

కోటవురట్ల: చదువుకున్న పాఠశాలకు తన వంతు సాయం అందజేయాలనుకున్నారు రామచంద్రపురానికి చెందిన యు.లక్ష్మి. సీఆర్‌పీఎఫ్ ఉద్యోగిగా పని చేస్తున్న ఈమె, గురువారం సొంత గ్రామానికి వచ్చారు. చదువుకున్న పాఠశాలను సందర్శించి, బ్యాగులు, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు విద్యార్థులకు అందించారు. ప్రధానోపాధ్యాయులు దేవి, శ్రీరామమూర్తి, సత్యనారాయణ, ప్రసాద్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులను అందిస్తున్న లక్ష్మి

ఈఓఆర్డీగా చలపతిరావు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం ఈఓఆర్డీగా **కె. చలపతిరావు** నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన అధికారి కొద్ది నెలల క్రితం బదిలీ కాగా, ప్రస్తుతం వేంపాడు కార్యదర్శి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆనందపురం మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కె.చలపతిరావుకు పదోన్నతి కల్పించిన ప్రభుత్వం ఈఓఆర్డీగా నక్కపల్లికి నియమించింది. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రఘురాం కాలనీ, సత్యమ్మతల్లి ఆర్చి, డైట్ కళాశాల, కొప్పాక వంతెన ప్రాంతం, నూకాలమ్మ ఆలయం, రాణిగారి పూలతోట, ఇండోర్ మైదానం, అగ్గిమర్రిచెట్టు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ పేర్కొన్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని గవరపేట, జానకీరామపురం, చినలింగాపురం, కైలాసపట్నం, కోటవురట్ల గ్రామాలకు వెళ్లే 11 కేవీ లైన్ సరఫరాను శుక్రవారం నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ డీఈ అప్పారావు గురువారం తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, విద్యుత్తు తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులను చేపడతామన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: ఉమ్మలాడ, నాగులాపల్లి, అరబుపాలెం, ఒంపోలు, మునగపాక, తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ తెలిపారు.

కార్మికుల జీతాల బకాయిలు చెల్లించాలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: అయిదు నెలలుగా బకాయిపడిన పారిశుద్ధ్య కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని జీవీఎంసీ కార్మిక సంఘం అధ్యక్షులు గంటా శ్రీరామ్ తెలిపారు. ఈమేరకు గురువారం జోనల్ కమిషనర్ చక్రవర్తికి వినతపత్రం అందజేశారు. శ్రీరామ్ మాట్లాడుతు జోన్ పరిధిలో 15 మంది రోజువారీ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూనియన్ నాయకులు ఏసు, గోవింద, ఓంశివ పాల్గొన్నారు.

బస్ స్టేషన్‌ను అభివృద్ధి చేయరూ..

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణాలను జిల్లా కేంద్రం స్థాయిలో అభివృద్ధి చేయాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం కోరారు. అనకాపల్లి ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఈ మేరకు వినతిపత్రం అందజేసి సమస్యలు వివరించారు. జాతీయ రహదారి మీదుగా వెళ్లిపోతున్న అన్ని బస్సులు అనకాపల్లి బస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లేలా ఏర్పాటు చేయాలన్నారు. విన్నకోట నీలేష్ గుప్తా, పట్నాల కృష్ణ మోహన్, కొత్తూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

కశింకోట, అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కశింకోట, అనకాపల్లి మండలాల తహసీల్దార్లుగా సీహెచ్ తిరుమలరావు, ఎం.భాస్కర అప్పారావు గురువారం వారి కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. వీరిద్దరు అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు ఈ మేరకు సిబ్బంది, వీఆర్వోలు, ఉద్యోగులు తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ పెంపొందుతుందని పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. ఉపమాక చెరువు వెంబడి ఉపాధి పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పలువురు నాయకులతో కలిసి గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అన్నిప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటుతున్నామని పేర్కొన్నారు. సర్పంచి ప్రగడ వీరబాబు, కూటమి నాయకులు తోట అప్పారావు, కె.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో వినూత్న విద్యాబోధన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్లే స్కూళ్లకు దీటుగా విద్యాబోధన చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మూడేళ్లు దాటిన చిన్నారులకు మెరుగైన విద్యాబోధనకు పాఠ్య పుస్తకాలను కేంద్రాలకు సరఫరా చేశారు. ఆంగ్లం, లెక్కలు తెలుగుతో పాటుగా సులభంగా చదువుకునేలా, అర్థమయ్యే రీతిలో పుస్తకాలు రూపొందించారు. ఆటపాటలతో విద్యాబోధన చేయడంపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. వీటిని చదవడానికి చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు. గతంలో ప్రచురించిన పాఠ్యపుస్తకాల్లోలేని ఆసక్తికర విషయాలతోపాటు చిన్నారులకు సులువుగా అర్థమయ్యేలా వేగంగా నేర్చుకునేలా పాఠ్య పుస్తకాలు ప్రచురించి ఉచితంగా అందించారు అనకాపల్లి ప్రాజెక్టు పరిధిలోని 234 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వీటిని అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పుస్తకాల్లోని అంశాలను వివరిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

కార్యకర్తలకు పుస్తకాలు

ఈ ఏడాది తొలిసారిగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆధార్ శిల, నవచేతన పేరిట రెండు పుస్తకాలు అందజేశారు. మూడేళ్ల లోపు వయసున్న చిన్నారుల తల్లులకు కోసం నవచేతన పుస్తకం ప్రచురించారు. పిల్లల ఎదుగుదల, దీనిపై తల్లిదండ్రుల సంరక్షణ వంటి అంశాలను వివరించారు. ఆధార్‌శిలతో మూడేళ్లు దాటిన చిన్నారులకు ఏ రోజు ఏ అంశం వివరించాలో తెలిపారు. ఇలా అంగన్‌వాడీ కార్యకర్తలకు తొలిసారిగా పుస్తకాలను అందజేసి వారితో వినూత్నరీతిలో విద్యాబోధన అందిస్తున్నారు. ఇది చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించేలా చేస్తుంది. ఈ తరహా విద్యాబోధన చిన్నారులను ఆకట్టుకుంటుంది.

ప్రైవేటుకు దీటుగా..: ప్రైవేటు ప్లేస్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబోధన అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది. దీంట్లో భాగంగా ఆధునిక విజ్ఞానంతో నిండిన పుస్తకాలను చిన్నారులకు అందించాం. తొలిసారిగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పుస్తకాలు అందించి విద్యాబోధనపై శిక్షణ ఇచ్చారు. ఆధార్‌శిల, నవచేతన పుస్తకాల్లో విలువైన అంశాలు ఎన్నో ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరే చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. – ప్రభావతి, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి, అనకాపల్లి.

అంబేడ్కర్ పార్కుకు పూర్వవైభవం

రూ.35 లక్షలతో కొత్తరూపు

పిచ్చిమొక్కలతో అంబేడ్కర్ పార్కు కళావిహీనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఒకప్పుడు అంబేడ్కర్ పార్కు పేటకు మకుటాయమానం. నేడు పిచ్చిమొక్కలు, శిథిలమైన నిర్మాణాలతో కళావిహీనం. చంద్రబాబునాయుడు చేపట్టిన జన్మభూమి స్ఫూర్తితో రూపుదిద్దుకున్న నందనవనంలో అందాలు, ప్రకృతి రమణీయ దృశ్యాలు కనుమరుగయ్యాయి. లోపలికి అడుగుపెట్టలేని స్థితికి చేరింది. కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పూర్వవైభవం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి.

విజ్ఞానం.. వినోదం..: జన్మభూమి కార్యక్రమం స్ఫూర్తితో ఉమ్మడి విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేసిన మల్లికార్జునరావు పేటలోని మండల కాంప్లెక్సు వెనుక ఉన్న డంపింగ్‌యార్డును నందనవనంగా రూపుదిద్దారు. సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో చక్కటి పార్కును నెలకొల్పారు. కేవలం రూ.18 లక్షల వ్యయం చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఓపెన్ ఆడిటోరియం, గోడలపై పంచతంత్ర, నీతి కథలు, రైల్వే గ్రంథాలయం, జంగిల్ హట్‌లు, అటవీ ప్రాంతాన్ని తలపించే విధంగా జలపాతాలు, డైనోసార్ల బొమ్మలతో అపురూపంగా తీర్చిదిద్దారు. దీనిని జూన్ 8, 2002న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ప్రారంభించారు. ప్రస్తుతం పిచ్చిమొక్కలతో నిండి చిట్టడవిని తలపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హోంమంత్రి వంగలపూడి అనిత దీనికి కొత్తరూపు తీసుకువచ్చేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా వీఎంఆర్డీఏ అధికారుల బృందం అంబేడ్కర్ పార్కును సందర్శించింది. దీనిపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

నిర్మాణాలు శిథిలం

రూ.35 లక్షలతో అభివృద్ధి...: అంబేడ్కర్ పార్కుకు రూ.35 లక్షలతో కొత్తరూపు తీసుకువస్తాం. దీనికోసం ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తున్నాం. ఆడిటోరియం నిర్మిస్తాం. మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. త్వరలో పనులు అందుబాటులోకి తెస్తాం. – వంగలపూడి అనిత, హోంమంత్రి

పచ్చదనం కరవు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పచ్చదనానికి నిలయంగా ఉండాల్సిన పార్కు బోసిపోయింది. పట్టణంలోని ఇందిరా కాలనీలో పాఠశాల పక్కనే పార్కు ఉంది. గతంలో మొక్కలతో కళకళలాడేది. క్రమేణా నిర్వహణను పంచాయతీ గాలికి వదిలేసింది. దీంతో మొక్కలు కనిపించడం లేదు. ఆహ్లాదం కనుమరుగైంది. పార్కులో ఉండాల్సిన కనీస వసతులు కానరావడం లేదు. పట్టణాల్లో ఉద్యానాల పాత్ర ఎంతో కీలకం. పిల్లలు ఆడుకోవాలన్నా, పెద్దలు, యువత సేద తీరాలంటే ఇదే ఆధారం. పార్కు ఏర్పాటుకు స్థలాల్లేక కొన్నిచోట్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చక్కటి స్థలం ఉండి ప్రయోజనం లేకుండా పోయింది. చుట్టూ ప్రహరీ నిర్మించి కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా వాకింగ్ ట్రాక్, మొక్కల పెంపకం చేపడితే దీనికి పూర్వ వైభవం వచ్చే అవకాశముంది. అధికారులు స్పందించి ఉద్యానానికి కొత్తరూపు తీసుకురావాల్సి ఉంది.

ఇందిరాకాలనీలోని పార్కు

జంగిల్ క్లియరెన్సు చేపట్టరూ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాల్తేరు నుంచి ఈదటం వెళ్లే రోడ్డు ముళ్లకంచెలతో నిండిపోయింది. ముఖ్యంగా కందిపూడి కూడలి దాటిన తర్వాత నుంచి ఈదటం వరకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లకంచెలు పెరిగిపోయాయి. రోడ్డుపైకి కొమ్మలు విస్తరిస్తున్నాయి. తుని నుంచి పాల్మన్‌పేట మీదుగా ఉప్పాడ, కాకినాడ వెళ్లేందుకు ఇదే దగ్గర దారి. నిత్యం పెద్దఎత్తున ఆటోలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముళ్లకంచెల కారణంగా వాహనచోదకులు గాయాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్సు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పాఠశాల ముందు కదలని నీరు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉడ్‌పేట ప్రాథమిక పాఠశాల ముందు చిన్నపాటి వర్షం పడినా నీరు నిలిచిపోతోంది. దీంతో ఈ ప్రాంతంలో అపరిశుభ్రత నెలకొంటుంది. కాలువ నిర్మాణం చేపట్టక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సమస్యను పరిష్కరించేలా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సైకిల్ షెల్టర్ లేక ఇబ్బందులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులను సమస్యలు వెంటాడుతున్నాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యను బోధిస్తారు. కోటవురట్ల, లింగాపురం, జానకీరామపురం, రాజుపేట, గవరపేట, కైలాసపట్నం, రాట్నాలపాలెం గ్రామాలకు చెందిన విద్యార్థినులు సైకిళ్లపై వస్తుంటారు. వీరు తీసుకొచ్చిన సైకిళ్లు నిలపడానికి షెల్టర్ లేకపోవడంతో, ఆరుబయటే ఉంచుతున్నారు. దీంతో ఎండలకు, వర్షాలకు సైకిళ్లు పాడవుతున్నాయని, టైర్లలో గాలిపోతోందని, దీని కారణంగా తిరిగి ఇంటికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని పలువురు విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల ఆవరణలో ఆరుబయట నిలిపిన సైకిళ్లు

జలాశయం మరమ్మతులకు నిధుల మంజూరు

నక్కపల్లి, న్యూస్‌టుడే: చీడిక జలాశయం మరమ్మతుల నిమిత్తం నిధులు విడుదల చేశారు. జలాశయం నుంచి నీరు విడుదలయ్యే గేటు దెబ్బతింది. ఇక్కడి సమస్యపై రైతులు, సాగునీటి సంఘం ప్రతినిధులు ఇటీవల ఎంపీపీ రత్నం, ఉప ఎంపీపీ నానాజీ, ఎంపీడీఓ డి.సీతారామ రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు పరిస్థితిని గుర్తించి అత్యవసరంగా మండల పరిషత్తు ఆమోదంతో ఎంపీడీఓ రూ.1.35 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు ఉత్తర్వులను మండల పరిషత్ కార్యాలయం నుంచి జల వనరుల శాఖకు పంపించారు. అనుమతిపత్రాన్ని ఉప ఎంపీపీ నానాజీ, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ రైతులకు గురువారం అందించారు. అనంతరం జలాశయాన్ని పరిశీలించారు. నూతన తలుపు ఏర్పాటుచేస్తే ఇబ్బందులు తీరి, ఖరీఫ్‌కు నీరందుతుందని రైతులు వెల్లడించారు. కార్యక్రమంలో పొడగట్ల పాపారావు, కరణం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు పత్రంతో నీటి సంఘం ప్రతినిధులు

పాఠశాలల్లో పండ్ల మొక్కలు నాటించాలి

ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి/గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా పండ్ల మొక్కలను నాటించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఎలమంచిలిలో ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు మంచి పోషకాహారం అందే పండ్ల మొక్కలను పాఠశాలలకు సరఫరా చేసి నాటించాలన్నారు. విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. కూటమి నాయకులు ఊటకోటి రమేష్ నాయుడు, లంకా ఉదయ్‌కుమార్ బొద్దపు శ్రీన ఉద్యాన వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

అత్యుత్తమ విద్య అందించడం ద్వారా పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించి నియోజకవర్గానికి మంచిపేరు తెచ్చేందుకు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. నాలుగు మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యనభ్యసించేటట్లు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అసెంబ్లీలో మొదటిసారిగా ఆటిజం పిల్లలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కోరగా మంజూరు చేశారన్నారు. ఎంఈవోలు అరుణ్‌కుమార్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఆటిజం కేంద్రాల కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల పండగలు

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం మండలం హరిపాలెంలోని మరిడిమాంబ, ఎం.జగన్నాథపురంలో మహాలక్ష్మి, తిమ్మరాజుపేటలో పసలమారమ్మ పండగలు గురువారం ఘనంగా జరిగాయి. ఘటాలతో వెళ్లి మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. హరిపాలెంలో పెద్దపండగ కావడంతో బంధుమిత్రులతో కళకళలాడింది. రాంబిల్లి మండలం వై.లోవలో మరిడిమాంబ, రాజారాయుడుపాలెంలో నూకాంబిక ఉత్సవాలను నిర్వహించారు. వై.లోవలో మేజర్‌శారదానది ఆవలి ఒడ్డున ఉన్న మరిడమ్మతల్లి దర్శనానికి భక్తులు పుట్టీలపై వెళ్లారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గ్రామంలో మరిడిమాంబ పాదాలను దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వీధుల్లో రహదార్లు, ఆలయాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. జనసేన మండల అధ్యక్షుడు పప్పల నూకన్నదొర, సర్పంచి బద్ది నారాయణరావు, మురకాడ ఉపసర్పంచి బొద్దపు అప్పన్నదొర, యువకులు, పెద్దలు అమ్మవార్లను దర్శించుకున్నారు. పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు జరిగాయి.

వై.లోవలో నూకాంబిక

ఎం.జగన్నాథపురంలో మహాలక్ష్మి

పేదలకు అండగా సీఎం సహాయ నిధి: పీలా

చెక్కును అందిస్తున్న పీలా

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, సీఎం సహాయ నిధి ద్వారా ఎంతో మంది లబ్ధిపొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ తెలిపారు. తెదేపా కార్యాలయంలో గురువారం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను అందజేశారు. బాధితులు కె.నాగేశ్వరరావు, శరగడం పార్వతమ్మ మరో ముగ్గురుకి రూ.4.80లక్షల విలువైన చెక్కులు అందజేశారు. వార్డు ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలిబాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు సబ్బవరపు గణేష్ పాల్గొన్నారు. గవరపాలెం సంతోషిమాత కోవెల ప్రాంతంలో గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ నాయకులు దాడి వాసు, పీలా శ్రీనివాసరావు, పెట్ల శ్రీను పాల్గొన్నారు. స్థానిక కర్రివారివీధి, పిళ్లావారి వీధి, వేపచెట్టు ప్రాంతాలలో సత్యనారాయణ దేవస్థానం ఛైర్మన్ బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో తెదేపా నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా పిక్కి గంగరాజు, మైలపల్లి ప్రసాద్ తదితరులు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి తదితర అంశాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు.

పూడిమడకలో ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా మత్స్యకార నాయకులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారులకు మంచి చేయడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వాలు పనిచేశాయని మత్స్యకార విభాగానికి చెందిన తెదేపా నాయకులు తెలిపారు. పూడిమడకలో గురువారం మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంలో నిర్వహించారు. గత ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను మత్స్యకారులకు వివరించారు. నాయకులు మేరుగు వెంకటరావు, జపాన్ అప్పారావు, కాసుబాబు, పోలయ్య, పిల్లగోడు బుడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షులకు సత్కారం

నక్కపల్లి: మండలంలో పలు పీఏసీఎస్‌లకు నూతనంగా నియమించిన అధ్యక్షులను తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం సత్కరించారు. నక్కపల్లి, వేంపాడు, గొడిచెర్ల అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, డైరెక్టర్లు కోసూరు శ్రీనివాసరావు, మనబాల కొండబాబు, దారబాల అప్పలనరసింహమూర్తి, అడపా గణేశ్వరరావు, అప్పారావులను సన్మానించారు.

ఎస్.రాయవరం: ఎస్.రాయవరం పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా తుంపాల నాగేశ్వరరావు, డైరెక్టర్లుగా కాలపురెడ్డి రమణ, గారా చిన అప్పారావు బాధ్యతలు స్వీకరించారు. తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కందుల వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

నక్కపల్లిలో అధ్యక్షులను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

'ఎమ్మెల్యే సోదరులపై తప్పుడు ప్రచారం తగదు'

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, సతీష్‌కుమార్‌పై తప్పుడు ప్రచారం తగదని కూటమి నాయకులు కోరుపోలు చిన్నారావు, జనపరెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తిమ్మరాజుపేట అంగన్‌వాడీ కార్యకర్త ఎంపికకు రూ.నాలుగు లక్షలు లంచం తీసుకుని ఎంపిక చేశారనే ఆరోపణలు చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. కులాంతర వివాహం చేసుకున్న దళిత యువతను ఆదర్శంగా అంగన్‌వాడీ కార్యకర్తగా ఎంపికచేస్తే అదే కులానికి చెందిన వారు అభినందించాల్సిందిపోయి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నాయకులు ద్వారపురెడ్డి బాబ్జీ, పిన్నంరాజు వాసు, డీఎస్ఎన్.రాజు, రాజాన విజయ్, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



23వ వర్ధంతి

మహోన్నత వ్యక్తిత్వంతో అందరి హృదయాలలో మంచి వ్యక్తిగా సుస్థిరస్థానం సంపాదించుకొని, ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన మీ లోటు తీర్చలేనిది. మీరు మా నుంచి దూరమై నేటికి 23 ఏళ్ళు గడిచినప్పటికీ మీ మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

జననం 5-5-1950 మరణం 18-07-2002

కీ॥శే॥ శ్రీ అమరపల్లి నరేన్

తమ్ముడు: అమరపల్లి శ్రీహరి (బాబు) Ex వైస్ ప్రెసిడెంట్, నక్కపల్లి

చెల్లి: పాశర్ల రాధిక Retired C.H.O W/o. Dr. పాశర్ల రవిప్రసాద్ (Late)

కొడుకులు: అమరపల్లి జగన్ Director, Sreemitra Townships Pvt Ltd.

కిషోర్ రాఘవేంద్రరావు సాయి దుర్గాప్రసాద్ మణికంఠ

దిగజారిన పారిశుద్ధ్యం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారేడిపూడిలో పారిశుద్ధ్యం దిగజారింది. కాలువల్లో వ్యర్థాలు తొలగించకపోవడంతో చెత్తాచెదారం, ప్లాస్టిక్‌తో నిండిపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో భరించరాని దుర్గంధం వెదజల్లుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని, తక్షణమే అధికారులు స్పందించి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలో ఆట స్థలం పక్కగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆట స్థలం ఆక్రమణలకు గురయ్యే అవకాశముంది. – **కె.రాంబాబు,** స్థానికుడు, ✓: దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు జరుగకుండా చూస్తాం. – **లవరాజు, ఈవో**

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పేట పట్టణంలోని కొంతమంది అల్లరి మూకద్విచక్రవాహనాలపై వెళుతూ భారీ శబ్దాలు చేస్తున్నారు. దీంతోపాటు వాదనలకు దిగుతున్నారు. – **సూరిబాబు,** పేట వాసి, ✓: తక్షణం నిఘా పెంచి ఆకతాయిలపై కేసులు నమోదు చేస్తాం. – **అప్పన్న సీఐ**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెంలో మురుగునీటి కాలవల నిర్వహణ అధ్వానంగా ఉంది. దుర్గంధం వ్యాపిస్తోంది – **సోమేశ్వరరావు,** ✓: మురుగు కాలవలు బాగుచేయించడానికి చర్యలు తీసుకుంటాం. –**వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి.**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శారదా కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయడంలేదు. సమస్యను పరిష్కరించగలరు. – **వెంకట అప్పారావు, శారదాకాలనీ**✓: సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి.**

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని శారదా నది సమీపంలోని శాంతి ఉద్యానవనంలో మొక్కలు చనిపోతున్నాయి. నిర్వహణ సరిగ్గాలేదు. – **కె.రామమోహనరావు, అనకాపల్లి,** ✓: ఉద్యానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. – **చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి**

కుండీ నిండుగా నీరు

స్పందనకు వందన

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మూగ జీవాలకు దాహార్తి తీర్చేందుకు మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పథకం నిధులతో నిర్మించిన సిమెంట్ కుండీలు నిరుపయోగంగా మారాయి. దీనిపై ఈనెల 13న 'నీళ్ల కుండీల నిర్వహణ ఇలాగేనా' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. సమస్యపై స్పందించిన ఉపాధి హామీ పథకం ఏపీవో నానిబాబు కుండీలను నీటితో నింపేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి రోజు కుండీలను నీటితో నింపి ఉంచాలని వీఆర్‌లకు సూచించారు. మూగజీవాలకు దాహార్తి సమస్య తీరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



25వ వర్ధంతి

కీ॥శే॥ శ్రీ యల్లపు కాశీవిశ్వేశ్వరరావు గారు
మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, యలమంచిలి
జననం: 23-10-1948 మరణం: 24-07-2000

మా నాన్నగారు మానుండి దూరమై నేటికి 25 వసంతాలు పూర్తి అయిననూ మీరు పంచిన అభిమానం, ఆప్యాయతలు, మీతో గడిపిన మధుర స్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...



భార్య: యల్లపు దేవి

కుమారుడు - కోడలు: యల్లపు వెంకట మోహన్ - జయరమణి

పిల్లలు: వెంకట వర్షిత, వెంకట ఆశ్రిత, వెంకట కాశీపవన్

కుమార్తెలు - అల్లుళ్ళు - పిల్లలు

బుద్ద సుజాత - వెంకట సత్యనారాయణ - కాశీవిశ్వేశ్వర కార్తికేయ

ఆడారి మాలతి వరలక్ష్మి - ఆనంద్‌కుమార్

పిల్లలు: జయరక్షిత, యువరాజ్, హిమకర్, దేవయాని

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకన్య ఆడి1: కొత్తపల్లిలో ఒకప్పుడు, ఐ నో వాట్ యు డిడ్ లాస్ట్ సమ్మర్, ఆడి2: ఏ మాయ చేసావో, సూర్య సన్ ఆఫ్ కృష్ణ, ఆడి3: జూనియర్, సూపర్ మ్యాన్, ఆడి4: SMURFS, జురాసిక్ వరల్డ్, సూపర్‌మెన్, బంగార్రాజు: మై బేబీ, రాజు: జూనియర్, చోడవరం: శ్రీసాయిలక్ష్మి: జూనియర్, సాయిలక్ష్మి: మై బేబీ, పూర్ణ: 3బిహెచ్‌కె

దేవరాపల్లి ఎస్ఐ ఆకస్మిక బదిలీ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి ఎస్ఐ టి. మల్లేశ్వరరావు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పరవాడ ఎస్ఐ సత్యనారాయణను శుక్రవారం విధుల్లో చేరే అవకాశముంది. ఈ మేరకు ఎస్పీ తుహిన్‌సిన్హా నుంచి స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చాయి. ఏడాది కిందటే బదిలీపై వచ్చిన ఎస్సై మల్లేశ్వరరావును అర్ధాంతరంగా బదిలీ చెయ్యడానికి గల కారణాలు తెలియాల్సిఉంది.

మధ్యవర్తులు లేకుండా చూడాలి: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్: రైతులకు నేరుగా రుణాలు ఇవ్వాలని నర్సీపట్నం పీఏసీఎస్ ఛైర్మన్ రుత్తల కృష్ణకు శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. ఇటీవల ఛైర్మన్‌గా నియమితుడైన కృష్ణ నాయకులతో కలిసి గురువారం అయ్యన్నను కలిశారు. రుణాల మంజూరులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూడాలని అయ్యన్న ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలని, యువరైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని పేర్కొన్నారు.

అయ్యన్నను కలిసిన పీఏసీఎస్ ఛైర్మన్ కృష్ణ తదితరులు

అ వీ ఇ వీ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మాకవరపాలెం: గిడుతూరు, లచ్చన్నపాలెం ఫీడర్లలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు పనుల్లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా ప్రతిపాదించిన కింతలి సబ్‌స్టేషన్ లైన్ పనుల కారణంగా కింతలి వల్లాపురం, ఔరువాడ, ఎం.కోడూరు సాగరం, శంకరం తాటిపర్తి పంచాయతీల్లో ఉండదని తెలిపారు.

చీడికాడ: చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

25 మంది శస్త్రచికిత్సలకు ఎంపిక

చోడవరం: గౌరీపట్నం గ్రామంలో గురువారం ఎల్‌.వి. ప్రసాద్ నేత్ర వైద్య శాల సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 120 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. వీరిలో 20 మందికి కళ్లద్దాలు సిఫార్సు చేశారు. శిబిరానికి వచ్చిన వారిలో 25 మందికి కంటి శస్త్ర చికిత్స నిమిత్తం గుర్తించారు.

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వీఎస్‌ఆర్ ఛారిటీబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గుండె, కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. విశాఖ ఎస్‌ఆర్ ఆసుపత్రి నుంచి డాక్టర్లు, శిబిరంలో రోగులకు వైద్యసేవలు అందించారు. పలువురిని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించారు.

దాడిపై కేసు నమోదు

నాతవరం, న్యూస్‌టుడే: మండలంలో యర్రవరపాలెం గ్రామంలో వైకాపాకు చెందిన వ్యక్తి దుంగ నరసింహమూర్తిపై దాడి చేసిన తానా దాసుపై కేసు నమోదు చేశామని ఎస్సై భీమరాజు తెలిపారు. ఇరువురి మధ్య తగాదాకు సంబంధించి దాసు ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేశామన్నారు.

పారిశుద్ధ్యం పనుల పరిశీలన

మాడుగుల, న్యూస్‌టుడే: జంపెన, జాలంపల్లి, శంకరం పంచాయతీల్లో ఎంపీడీవో కొంకు అప్పారావు పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. సంపద కేంద్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం పంచాయతీల నిర్వహణపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

సాగునీటి కాలువకు మోక్షం

చీడికాడ, న్యూస్‌టుడే: తునివలసలో ఊరచెరువు సాగునీటి కాలువకు మోక్షం లభించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. కాలువలో పేరుకుపోయిన పూడిక తొలగింపు పనులు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం శ్రామికులతో పాటు కోనాం జలాశయం సాగునీటి కమిటీ వైస్ ఛైర్మన్ కొట్యాడ చిన్నంనాయుడు, డైరెక్టర్ గూటాల అప్పలనాయుడు పూడిక తొలగింపులో స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.

సచివాలయ ఉద్యోగులకు వీడ్కోలు

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని తట్టబంద గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగులను గ్రామస్థులు గురువారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఇక్కడి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా వై.వి.సత్యశేఖర్, షేక్ చిన్నా సాహెబ్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్‌ఎం ఆసరి సునీత, కోన దివ్య సర్వేయరు, హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీగౌరీ పనిచేస్తూ వేరే ప్రాంతాలకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్లిన వారికి శాలువాలు కప్పి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పిల్లా శేషుబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులను సత్కరిస్తున్న నాయకులు, గ్రామస్థులు

శరవేగంగా విత్తనశుద్ధి కేంద్రం నిర్మాణం

చోడవరం, న్యూస్‌టుడే: గంధవరంలో నిర్మాణ దశలో ఉన్న విత్తన శుద్ధి కేంద్రం పనులు ఆగస్టు నాటికి పూర్తి చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఇక్కడ సిద్ధమయ్యే గిడ్డంగి నుంచి ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే 59 వేల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు సరఫరా అయ్యేలా సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం రాయితీ పై ఇచ్చే అన్ని రకాల విత్తనాలను అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల రైతులకు చేరవేయనున్నారు.

తుది దశకు చేరుకున్న కేంద్రం నిర్మాణ పనులు

ఆగస్టునాటికి పూర్తి చేసేందుకు సన్నాహాలు

లభ్యమయ్యే విత్తనాలు: వరి, వేరుశెనగ, రాగులు, కొర్రలు, శెనగ, మినుములు, రాజ్మా, జీలుగు, జనుము, పిల్లి పెసర.

గ్రేడింగ్ యంత్రాలు, విత్తనాల నిల్వ నిమిత్తం గిడ్డంగి నిర్మాణం పనులు రూ.4.70 కోట్లతో జరుగుతున్నాయి. ఈ మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే రెండో దశలో ఉద్యోగుల వసతి గృహాలు ఉమ్మడి విశాఖ జిల్లా విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయం పనులు చేపడతారు. గంధవరంలో ఏర్పాటు చేసిన విత్తనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.13 కోట్లు. ఇందుకోసం గ్రామంలో అయిదెకరాల స్థలాన్ని వ్యవసాయ శాఖకు బదలాయించారు.

✦ చోడవరం నుంచి అనకాపల్లి వెళ్లే రహదారిలో గంధవరంలో విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయం భవనం, గిడ్డంగిని నిర్మిస్తున్నారు. 2017-18 ఆనాటి తెదేపా హయాంలో ఈ సంస్థ మంజూరైంది. స్థల సేకరణలో జాప్యం నెలకొనడంతో ప్రభుత్వం మారిపోయింది. 2020 సెప్టెంబరులో అప్పటి వైకాపా ప్రభుత్వంలో ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు సారథ్యంలో రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వైకాపా పాలన అయిదేళ్లలో అక్కడ స్థలంలో బోరును మాత్రమే తవ్వి, గిడ్డంగి నిర్మాణం కోసం పునాదులు నిర్మించారు. బిల్లులు రాలేదంటూ గుత్తేదారు పనులను నిలిపి వేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాకతో తెదేపా ఎమ్మెల్యే కె.ఎస్‌.ఎన్‌.ఎస్‌.రాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్మాణ పనులు పట్టాలెక్కేలా చేశారు. ప్రస్తుతం రూ.4.70 కోట్లతో 25 వేల చదరపు అడుగుల పొడవునా చేపట్టిన గిడ్డంగి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. గిడ్డంగిలో రెండున్నర కోట్ల విలువ చేసే విత్తనాలను శుద్ధి చేసి గ్రేడింగ్ చేసే యంత్రాలేర్పాటు చేసే పనులు జరుగుతాయి. గోదాం ఎగువన ఉద్యోగులకు వసతి గృహాలు, సంస్థ జిల్లా కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని వీరనారాయణం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అదే గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుని ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా వరహాలనాయుడు, డైరక్టర్లు చిన్నోడు, కనక అప్పారావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, కార్యదర్శి ఉండూరు దేముడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

చీడికాడ, న్యూస్‌టుడే: మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన జాజిమొగ్గల వెంకట సత్యప్రసాద్ గురువారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని గురువారం కలిసి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి, ఆయన్ని సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, ఎంపీటీసీ సభ్యుడు పెంటకోట అమ్మతల్లినాయుడు, మండల నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, పోతల రమణమ్మ, దాలినాయుడు, పేరపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: పీఏసీఎస్ పరపతిని పెంచుతామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి భరోసా ఇచ్చారు. ములకలాపల్లి సంఘ ఛైర్మన్‌గా చామంతుల సన్యాసిరావు, బోకం సోమేశ్వరరావు, రొంగలి గోవిందరావు, ఎం.అలమండ సొసైటీ ఛైర్మన్‌గా గొర్లె గోవింద, సంఘ సభ్యులుగా బొడ్డు వెంకటరావు, యాళ్ల అప్పలనాయుడు పదవీ బాధ్యతలు చేపట్టారు. కమిటీని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రసాద్, నాయకులు

పాఠశాల భవనం లేదు.. చెట్టు కిందే చదువులు

మైదాన ప్రాంత గిరిజన పంచాయతీ చీమలపాడు శివారు పిడింపాలెంలో చెట్టు కిందనే విద్యాబోధన జరుగుతోంది. ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ పక్కా భవనం లేదు. పాఠశాల భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఏకోపాధ్యాయ పాఠశాలగా సత్యసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆ షెడ్డు కూడా శిథిలావస్థకు చేరి వర్షం కురిస్తే కారిపోతోంది. దీనికితోడు కరెంట్ ఎర్త్ అవుతుండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పిడింపాలెం సందర్శనకు వచ్చిన డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామి ఈ పాఠశాలను పరిశీలించారు. ఆ సమయంలో చెట్టు కింద బోధన సాగిస్తుండటంపై ఉపాధ్యాయుడు నాగు ద్వారా వివరాలు తెలుసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని డిప్యూటీ ఎంపీడీవో సీతారామ స్వామి గిరిజనులకు తెలిపారు. - న్యూస్‌టుడే, రావికమతం

చెట్టు కింద బోధన పరిశీలిస్తున్న సీతారామస్వామి

రైవాడలో సమృద్ధిగా నీటి నిల్వలు

దేవరాపల్లి: ఖరీఫ్ సాగుకి ఈ నెల 29న రైవాడ నీటిని విడుదల చేయనున్నట్లు జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన దేవరాపల్లి, కె.కోటపాడు, చోడవరం మండలాలకు చెందిన నీటి సంఘాల అధ్యక్షులు, జలవనరులశాఖ అధికారుల సమావేశం గురువారం జరిగింది. జలాశయంలో నీటినిల్వ సమృద్ధిగా ఉన్నట్లు రైవాడ డీఈఈ ఎ.సత్యంనాయుడు సభా ముఖంగా వివరించారు. ప్రస్తుతం నీటిమట్టం 111.30 మీటర్లు ఉందన్నారు. అనంతరం ఛైర్మన్ పాత్రునాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జలవనరులశాఖ డీఈఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు

రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

కృష్ణదేవిపేట: ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణం చేయడం ద్వారా రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్ కోరారు. గురువారం ఇక్కడి మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో సర్పంచి లోచల సుజాత ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ధీరజ్ మాట్లాడుతూ నర్సీపట్నం-కృష్ణదేవిపేట మార్గంలో ఆర్టీసీ సర్వీసులు ద్వారా అధిక ఆదాయం వస్తోందన్నారు. కల్పించే రాయితీలపై వివరించారు. సర్పంచి సుజాత తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మెరుగ్గా ఆసుపత్రి నిర్వహణ: పద్మావతి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో మరుగుదొడ్లు అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని అభివృద్ధి కమిటీ సభ్యురాలు, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కోరారు. రోగుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు గురువారం ఆమె ఆసుపత్రిని సందర్శించారు. నిర్ణీత సమయాల్లో వాటిని శుభ్రపరుస్తూ ఉండాలని, ప్రతిచోట మగ్గు, బకెట్ ఉంచాలని, పారిశుద్ధ్య సిబ్బంది వార్డులోనే అందుబాటులో ఉండాలని సూచించారు. మళ్లీ ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. నిర్దేశించిన చోట సెక్యూరిటీ గార్డులు ఉండాలని స్పష్టం చేశారు.

నర్సీపట్నం: ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు సేవలు అభినందనీయమని మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కొనియాడారు. మున్సిపాలిటీలో పదవీ విరమణ చేసిన పారిశుద్ధ్య కార్మికులను ఆమె సత్కరించారు. వీరి కుటుంబాల సంక్షేమం కోసం పాలక వర్గం అన్ని విధాల సహకరిస్తుందన్నారు.

గర్భిణులతో మాట్లాడుతున్న పద్మావతి

దళితులకు న్యాయం చేయండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: జి.కోడూరు రెవెన్యూలో నల్లరాయి క్వారీ తవ్వకాలకు ప్రభుత్వం ఇచ్చిన లీజులు రద్దు చేసి దళితులకు న్యాయం చేయాలని గురువారం పలు సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఏఐబీఎస్ఎఫ్, సీపీఎం నాయకులు బొట్టా నాగరాజు, ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ క్వారీ ప్రాంతంలో ఉన్న దళితుల భూములు సర్వే చేయించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన నర్సీపట్నం ఆర్డీవో రమణ తూతూమంత్రంగా కిందిస్థాయి అధికారులతో సర్వే నిర్వహించి దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులతో సర్వే చేయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. క్వారీ లారీలను అడ్డుకున్నారు.

క్వారీ వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు, దళితులు

రోడ్డు నిర్మాణ పనులపై వివాదం

✦ కలెక్టర్‌పై మాజీ ఎమ్మెల్యే గణేష్ ఫిర్యాదు

మాకవరపాలెం: రాచపల్లి శివారు యరకన్నపాలెం నుంచి ఎలమంచిలికి అటవీ భూముల్లో రహదారి నిర్మిస్తున్నారని... ఏ శాఖ నిధులతో ఈ పనులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ప్రశ్నించారు. పార్టీ నాయకులతో గురువారం యరకన్నపాలెం గ్రామంలో రోడ్డు పనులు పరిశీలించారు. రెవెన్యూ భూమి అయితే రాత్రి సమయంలో పనులు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మిస్తున్నారంటూ అటవీ శాఖాధికారులు ఇప్పటికే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారి నిర్మిస్తున్నారని తెలిసినా చర్యలు తీసుకోవడంలో కలెక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ తీరుపై పార్టీ నాయకులతో కలిసి మాకవరపాలెంలో ఎస్సై దామోదరనాయుడుకు ఫిర్యాదు చేశారు.

అవి రెవెన్యూ భూములే

మాజీ ఎమ్మెల్యే గణేష్ నిజాలు తెలుసుకుని మాట్లాడాలని శెట్టిపాలెం సర్పంచి అల్లు రామునాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రహదారి అటవీ ప్రాంతంలో లేదని.. 1967 నుంచే రెవెన్యూ భూమిగా రికార్డుల్లో ఉందని తెలిపారు. ఎప్పటి నుంచో ఈ ప్రాంత రైతులు ఎలమంచిలితోపాటు ఇతర ప్రాంతాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఈ మార్గంలోనే తరలించేవారని చెప్పారు. ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందికరంగా మారినప్పుడు రైతులు శ్రమదానంతో బాగు చేసుకునేవారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అయి ఉండి ప్రజలకు ఉపయోగపడే పనులు అడ్డుకోవడం తగదని పేర్కొన్నారు.

రహదారి మ్యాప్ చూపిస్తున్న తెదేపా నాయకులు

రావికమతం తెదేపా అధ్యక్షుడిగా శంకరరావు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండల తెదేపా అధ్యక్షుడిగా కోమటి శంకరరావు ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం రావికమతం గెంజి వారి రామాలయంలో పార్టీ పరిశీలకుడు చిటిమరెడ్డి సూర్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో నాయకులంతా శంకరరావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈనెల 8న మండల పార్టీ అధ్యక్షురాలిగా మాజీ జడ్పీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణిని ఎన్నుకున్నారు. ఈమె మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు భార్య కావడంతో అభ్యంతరాలు వ్యక్తమవడంతో మరోమారు ఎన్నిక నిర్వహించారు.

అందుబాటులోకి విశ్రాంతి షెడ్డు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట కేంద్రంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోష్ మిషన్ సంస్థ ధర్మవరం - చలిసింగం రహదారి మార్గంలో ప్రయాణికులు, రైతులు అవసరాలకు ఉపయోగపడేలా రూ.లక్ష నిధులతో విశ్రాంతి షెడ్డును నిర్మించింది. ఈ మార్గంలో గిరిజన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బుచ్చెయ్యపేట: ఆర్.శివరాంపురం గ్రామానికి చెందిన దేవర చిలుకునాయుడు కుటుంబానికి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో రూ. 25 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చిలుకు నాయుడు తీవ్రంగా గాయపడగా ఆయన భార్య నాగమణి మృతిచెందారు. ఈ కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లా యాదవ సంఘం నాయకులు ముందుకు వచ్చారు.

దేవరాపల్లి: చెత్తకుప్పల మధ్య నివాసం ఉంటున్న అనాథలకు సత్యసాయి సేవకులు ఆసరాగా నిలిచారు. ఎక్కడి నుంచో వలస వచ్చిన రెండు నిరుపేద కుటుంబాలు దేవరాపల్లి శారదానది ఒడ్డున చెత్తకుప్పల మధ్య తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. ఇది గమనించిన జిల్లా సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు నిత్యావసర సరకులు అందించారు.

మాజీ సర్పంచి మృతి

దేవరాపల్లి: తెదేపా నేత వెంకటరాజపురం మాజీ సర్పంచి లెక్కల దాలిబాబు గురువారం మృతి చెందారు. మూడు రోజుల కిందట అనారోగ్యంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. కూటమి నాయకులు సంతాపం తెలిపారు.

పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత భవిష్యత్తు

మాకవరపాలెం: పాలిటెక్నిక్ విద్యలో సృజనాత్మకత, నైపుణ్యం కలిగి ఉన్న విద్యార్థులు త్వరితగతిన ఉద్యోగాలు సాధించి ఉన్నత భవిష్యత్తును అందుకోవచ్చని అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహనరావు అన్నారు. కళాశాలలో పాలిటెక్నిక్‌లో చేరిన నూతన విద్యార్థులకు గురువారం తరగతులు ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ?: ఇక్కడి 8, 9 వార్డుల్లో కుక్కలు బెడద అధికంగా ఉంది. ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. వీటి సంచారంతో జనం భయాందోళన చెందుతున్నారు. - ఆర్.చినరామ్మూర్తి, నర్సీపట్నం, ✔: ఇప్పటికే చాలా వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేశాం. మిగతావి పూర్తి చేస్తాం. - చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నర్సీపట్నం, ?: బొడ్డేపల్లిలోని బ్రాహ్మణ వీధిలో కల్వర్టుపై సిమెంటు పలకలు ఎత్తు పల్లాలుగా ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - కె. జోగేంద్రరావు, బొడ్డేపల్లి, ✔: కల్వర్టుపై పలకలు సరిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. - ఎం.రవి, మున్సిపల్ ఏఈ, నర్సీపట్నం

?: చోద్యంలో చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఊరిలో ఊడ్చిన చెత్తంతా ప్రధాన రహదారిపై పోస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. - అప్పలనాయుడు, స్థానికుడు, ✔: చెత్త సంపద కేంద్రం వినియోగంలోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. చెత్తను రోడ్లపై వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశిస్తాం. - అప్పారావు, కార్యదర్శి

కుళాయి ఏర్పాటు చేశారు

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేటలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉండే నివాస గృహాలకు తాగునీటి ఇక్కట్లు నెలకొన్నాయి. ఇక్కడ కుళాయి ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిపై ఈ నెల 14న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో స్పందించి పంచాయతీ సిబ్బంది కొళాయి ఏర్పాటు చేశారు.

రైతులకు మేలు చేసేలా సేవలు

నర్సీపట్నం గ్రామీణం, నాతవరం, న్యూస్‌టుడే: సొసైటీ ద్వారా రైతులకు మేలు జరిగేలా సేవలు అందిస్తామని చెట్టుపల్లి సహకార సొసైటీ ఛైర్‌పర్సన్ అప్పికొండ రాజారావు పేర్కొన్నారు. గురువారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాన రహదారిని ఆనుకుని వాణిజ్య సముదాయం నిర్మించాలని యోచిస్తున్నామన్నారు. సభ్యులు ఊడి వెంకట గణేష్, కలిమి సత్తిబాబు, కూటమి నాయకులు గజాల సూరిబాబు, ఊడి చక్రవర్తి, రెల్లిహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు. నాతవరం, శృంగవరం సహకార సంఘాల బాధ్యులుగా మహలక్ష్మి, శింగంపల్లి సన్యాసిదేముడు ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం నిర్వహించారు. డీసీసీబీ అధికారులు విచ్చేసి వీరికి బాధ్యతలు అప్పగించారు. తాండవ ఛైర్మెన్ కరక సత్యనారాయణ, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఎన్.వి.రమణ పాల్గొన్నారు.

మండల జనసేన కమిటీ ఎన్నికకు సమావేశం

చీడికాడ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ మండల, గ్రామ కమిటీ ఎన్నికకు శుక్రవారం చీడికాడ శివాలయం వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ చెప్పారు. ఉదయం తొమ్మిది గంటలకు జరుగనున్న సమావేశానికి జనసేన పార్టీ శ్రేణులు అందరూ హాజరుకావాలని కోరారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం తురువోలులో గురువారం పసలమ్మతల్లి పండగ ఘనంగా నిర్వహించారు. చాలాఏళ్ల తర్వాత పండగ నిర్వహించడంతో ప్రజలు భారీ సంఖ్యలో అమ్మవారి పుట్టవద్దకు ఊరేగింపుగా వెళ్లారు. సర్పంచి మట్టా అప్పారావు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో గురువారం మరిడిమాంబ పండగ ఘనంగా జరిగింది. భక్తులంతా ఘటాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు, కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.



అమ్మవారి పుట్టవద్దకు భారీగా వెళ్తున్న గ్రామపెద్దలు



(c) eenadu

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **జూనియర్**

స్క్రీన్-2 - **మై బేబీ**

పెందుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా జ్యోతి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా జీవీఎంసీ 97వ వార్డు పులగవానిపాలెంకు చెందిన నిరుజోగి జ్యోతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అప్పగించిన బాధ్యతలకు వన్నె తెచ్చేలా పని చేస్తానని పేర్కొన్నారు. విశాఖ పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు అవగడ్డ అప్పలనాయుడు తన భార్య జ్యోతికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు.

పెందుర్తి

ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకులు 2025-26లో కొనసాగేందుకు దరఖాస్తులను ఈనెల 19 తేదీ సాయంత్రం 5 గంటల లోపల కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేయాలని ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఆ దరఖాస్తులను జిల్లా నోడల్ కళాశాల ప్రిన్సిపల్‌కు పంపిస్తారు. 21 నుంచి 23 వరకు సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, తగరపువలస, డాక్టర్ వీఎస్ కృష్ణా, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 20 తేదీకి వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం కేజీబీవీ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు వర్షాలకు తడిచి కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలను తరలించాలని కోరుతున్నాం - కె. అచ్చింనాయుడు గొర్లెవానిపాలెం. ✓: వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - చైతన్య ఈవోపీఆర్‌డీ, సబ్బవరం.

?: సబ్బవరం మండలం గొట్టివాడ కాలనీలో వ్యర్థాలను రోడ్డుమీద పారబోస్తున్నారు. రోడ్డు మీద పారవేసిన వ్యర్థాలను సంపద తయారీ తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలి. - వై అప్పలనాయుడు, గొట్టివాడ కాలనీ.
✓: వ్యర్థాలను సంపద తయారీ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపడతాం. - సాలాపు మీన గ్రామ సర్పంచి, గొట్టివాడ.

వేపగుంట, న్యూస్‌టుడే: ?: భరత్‌నగర్ రహదారిలో సాయిబాబాగుడి ఎదురుగా 59ఎ/1 వీధిదీపం నెలరోజులుగా వెలగడం లేదు. - వినోద్, భరత్‌నగర్ ✓: మరమ్మతులు చేపట్టి వీధి దీపం వెలిగేలా చర్యలు చేపడతాం. - హరిబహదూర్, జోన్-8 వీధిదీపాల నిర్వహణ అధికారి.

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండలకేంద్రం పరవాడలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాహనదారులను, పాదచారులను వెంబడించి దాడి చేస్తున్నాయి. - నాగేశ్, పరవాడ
✓: కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతాం - ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ

బహిరంగ ధూమపానం.. తప్పదు మూల్యం

నిబంధనలు పాటించకుంటే కోట్పా చట్టం ప్రయోగం

పెందుర్తి, న్యూస్‌టుడే: పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని తెలిసినా ధూమపానం చేసే వారు మానుకోలేకపోతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగే వారితో చుట్టుపక్కల ఉన్న వారు ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు యువత, విద్యార్థులు ప్రభావితమై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'సిగరెట్స్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ యాక్ట్-2023' (కోట్పా) ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నారు. దీనికోసం పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గత మూడు నెలలుగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు.

కోట్పా నిబంధనలు ఇవీ..

★ బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగిన వారిపై చట్టం ప్రకారం రూ. 200 జరిమానా విధించవచ్చు. బార్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, సినిమా థియేటర్లు, వినోద ప్రాంతాలు, మరుగుదొడ్లు, విశ్రాంతి మందిరాలు, దుకాణాలు, బస్టాపులు, ప్రజారవాణా వాహనాలు, తదితర ప్రాంతాల వద్ద ధూమపానం చేయకూడదు.

★ 18 ఏళ్లలోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదు. ★ పాఠశాలలకు వంద గజాల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, సేవించం విరుద్ధం. పాఠశాల ప్రహరీ గోడపై పొగాకు రహిత విద్యాసంస్థగా బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

★ నిబంధనలు అతిక్రమించి పదేపదే చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలకు కోట్పా చట్టం సిఫార్సు చేస్తుంది.

దుకాణంలో పరిశీలిస్తున్న పెందుర్తి పోలీసులు

పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు వివరాలు..

ఏప్రిల్	138
మే	133
జూన్	9
జులై (ఇప్పటి వరకు)	46
మొత్తం	326

వసూలు చేసిన జరిమానా రూ.65,200

సమాచారం అందించండి..

బహిరంగ ప్రదేశాలు, విద్యాలయాల సమీపంలో నిబంధనలను అతిక్రమించి ఎవరైనా పొగతాగితే పెందుర్తి పోలీస్‌స్టేషన్ నంబర్ 9676797314కు సమాచారం అందించాలి. రోడ్లపై ధూమపానం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై చర్యలు తప్పవు. ప్రజలు సామాజిక బాధ్యతతో మెలగాలి.

- కె.వి.సతీశ్‌కుమార్, సీఐ, పెందుర్తి



అభివృద్ధి పనులకు అధికారులు సహకరించకపోతే ఎలా..?

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేసేందుకు జోన్-6 అధికారులు సహకరించడం లేదని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అసహనం వ్యక్తం చేశారు. సుజాతనగర్, రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జోన్-6 అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. జోన్-6(గాజువాక) పరిధిలో ఉన్న 77, 79, 88 వార్డుల్లో అభివృద్ధి పనుల జాప్యం జరుగుతోందన్నారు. నిధులు మంజూరైన పనులపై దృష్టిసారించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి విషయంలో అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. సమావేశంలో జోన్-6 కమిషనర్ శేషాద్రి, ఈఈ అప్పారావు, ఇంజినీరింగ్ అధికారులు, 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి, నాయకులు పాల్గొన్నారు.

జోన్-6 అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

నేడు టిడ్కో గృహాల పరిశీలన

రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ శుక్రవారం పెందుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ యూసీడీ విభాగం పీడీ సత్యవేణి, జోన్-8 కమిషనర్ హేమవతి, ఏపీడీ చిరంజీవి, టిడ్కో డీఈ రాజేశ్, ఏఈలు రవి, అనూషతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అప్పికొండ, నడుపూరు, చీమలాపల్లి ప్రాంతాల్లోని టిడ్కో గృహాల పురోగతి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ★ వెస్ట్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కోట సురేశ్ గురువారం పెందుర్తి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

సుపరిపాలన ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరికి సుపరిపాలన ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం త్వరలో అమలు కాబోతుందన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, మాజీ జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, నాయకులు గండి వంశీ, అర్జిల్లి దేవి, కుంద్రపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బోదువలస గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గండి బాబ్జీ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు, ఎల్లాజీ, జి.నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కారమవుతున్నాయని 93వ వార్డు శ్రీనివాసనగర్ రజక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పాలనపై మహిళల అభిప్రాయాన్ని కోరగా ఈ విధంగా స్పందించారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబు, ఆర్గనైజింగ్ కమిటీ మహిళా కార్యదర్శి మంగతాయారు, కార్పొరేటరు రాపర్తి కన్నా పాల్గొన్నారు.



జీవీఎంసీ 93వ వార్డు శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న గండి బాబ్జీ, కోరాడ రాజబాబు తదితరులు

బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తే చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: మద్యందుకాణాల యజమానులు కచ్చితంగా నిబంధనలను పాటించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మద్యం దుకాణాల యజమానులతో గురువారం సమావేశమయ్యారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ దుకాణాలు వద్ద కేవలం విక్రయాలు మాత్రమే జరపాలని మద్యం తాగేందుకు దుకాణాలు ఏర్పాట్లు చేస్తే చర్యలు తప్పవన్నారు. దుకాణాలవద్ద నిబంధనలను అమలుచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

వేపగుంటలో సమావేశం నిర్వహించాలని డిమాండ్

వేపగుంట, న్యూస్‌టుడే: వివాదాస్పద 144 ఎకరాల వుడా భూ సమస్య పరిష్కారానికి సంబంధించిన సమావేశాన్ని వేపగుంటలో నిర్వహిస్తామని చెప్పిన జిల్లా అధికారులు నగరంలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఏర్పాటు చేయడమేంటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. అకస్మాత్తుగా అధికారులు నగరంలో ఏర్పాటు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులందరికీ ఆమోదయోగ్యమైన ప్యాకేజీని ప్రకటిస్తేనే ఈ భూమిని ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వస్తామని లేకుంటే తాము అంగీకరించేది లేదని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పరిశ్రమల్లో భద్రతపై దృష్టి సారించాలి

పరవాడ, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో భద్రతపై దృష్టి సారించాలని సైంటిస్ట్స్ ఫర్ పీపుల్స్ కె. బాబూరావు, డి.రాంబాబు, మానవహక్కుల వేదిక రోహిత్ గుత్తా కార్మికశాఖ కార్యదర్శికి లేఖ రాసినట్టు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రమాదకరమైన పరిశ్రమల్లో భద్రతా అధికారులను నియమించాలంటూ ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. కార్మికులు నివారించదగిన ప్రమాదాలకు గురవుతూనే ఉంటారన్నారు. జీవోలోని ముఖ్యమైన లక్ష్యాలను సాధించేలా తక్షణ చర్యలతో పాటు అవసరమైన సవరణలు చేపట్టాలని లేఖలో కోరారు.

బోరు నిర్మాణానికి భూమి పూజ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెంలో మండల పరిషత్ నిధులు రూ. 1.50 లక్షలతో బోరు నిర్మాణానికి సబ్బవరం ఎంపీటీసీ-4 గొర్లె కృష్ణ చైతన్య గురువారం భూమిపూజ చేశారు. తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గండి దేముడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'భూ ఆక్రమణలపై బహిరంగ చర్చకు సిద్ధం'

ఇప్పిలివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతగట్ల, ఇప్పిలివానిపాలెం ప్రాంతల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలపై తామంతా బహిరంగ చర్చకు సిద్ధమని స్థానిక జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను జనసేన నాయకులు ఆక్రమించేస్తున్నారంటూ సర్పంచి భర్త గనిశెట్టి కనకారావు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ మేరకు భూకబ్జాకు గురవుతున్న సర్వే నంబర్లు 81-2లో 5ఎకరాలు, 15/5, 16లో ఉన్న ఖాళీ స్థలం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలంటూ నినాదాలు చేశారు. జనసేన నాయకులు కబ్జా చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇప్పిలి చిన్నారావు, మాడిస హరీశ్, దాసరి రమణ, చీపురుపల్లి నర్సింగరావు, దమ్ము రమేశ్, వార్డు సభ్యులు చిన్నారావు, బొట్టా మాధవరావు వీరితోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఇప్పిలివానిపాలెంలో ధర్నా చేస్తున్న జనసేన నాయకులు

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 1250 మంది విద్యార్థులకు గురువారం అక్షర భారతి ట్రస్ట్ పెందుర్తి అధ్యక్షుడు నెల్లూరు ప్రసాద్ గురువారం రాత పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. గత పదిహేనేళ్లుగా ట్రస్ట్ తరఫున ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సరిపల్లి జెడ్పీ పాఠశాలలో పదో తరగతిలో మొదటి అయిదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆగస్టు 15న నగదు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ట్రస్ట్ సభ్యుడు సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, సామగ్రి అందిస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు నెల్లూరు ప్రసాద్, తదితరులు

పటిష్ఠ ప్రణాళికతోనే కార్పొరేట్ స్థాయికి

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదివితేనే క్యాంపస్ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదుగుతారని ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ ప్రాంతీయ మేనేజర్ జగదీశ్‌కుమార్ పేర్కొన్నారు. పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్యాన్ని సాధించడానికి కచ్చితమైన ప్రణాళికలు ఉండాలన్నారు. సమస్యలను చూసి భయపడకుండా పరిష్కారం దిశగా ఆలోచన చేయాలన్నారు. నిరంతరం నైపుణ్యాలు పెంచుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చునన్నారు. సదస్సులో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జగదీశ్‌కుమార్

తుప్పుపట్టిన బోరుకు మరమ్మతులు

స్పందనకు వందనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో తుప్పపట్టిన చేతిబోరుకు మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ చేతిబోరు గొట్టాం తుప్పపట్టి రంధ్రం ఏర్పడటంతో దుమ్ముధూళి బోరు లోపలికి వెళ్లి కలుషిత నీరు వస్తుండేది. ఇక్కడి పరిస్థితిపై ఈనాడులో కథనం ప్రచురితమవగా తుప్పుపట్టిన గొట్టాంతో పాటు చేతిపంపును పూర్తిగా తొలగించి ఆ స్థానంలో కొత్తగొట్టాం ఏర్పాటుచేసి చుట్టూ నూతన సిమెంట్ ప్లాట్‌ఫారాన్ని నిర్మించారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: దోచుకోవడం, దాచుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆరోపించారు. సబ్బవరం మండలం గొల్లలపాలెం రాయపురాజు చెరువులో తవ్విన క్వారీని గురువారం ఆ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. 205 ఎకరాల విస్తీర్ణం ఉన్న రాయపురాజు చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.

పరవాడ తహసీల్దార్‌గా బి.నాగరాజు

తహసీల్దార్‌కు మొక్క అందజేస్తున్న డీటీ, వీఆర్వోలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ తహసీల్దార్‌గా బి.నాగరాజు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఏఎస్ఆర్ జిల్లాలో తహసీల్దార్‌గా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ అరుణ్‌కుమార్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

పొంచి ఉన్న ప్రమాదం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: 97వ వార్డు పరిధిలోని చినముషిడివాడ నుంచి సప్తగిరినగర్‌కు వెళ్లే రహదారి గెడ్డపై ఉన్న కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. ఎత్తుగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో రోడ్డు కనిపించక గెడ్డలోకి జారిపోయే ప్రమాదం ఉంది. చీకట్లో వాహన చోదకులు, పాదచారులు వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారు. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిచ్చి మొక్కలతో ఇలా..

పైపులు ఇలా.. పొలాలకు నీరొచ్చేదెలా..

ఫోకస్

సబ్బవరం, న్యూస్‌టుడే: రైవాడ కాలువను 45 ఏళ్ల క్రితం నిర్మించారు. కాలువకు ఎగువ భాగంలో చెరువులు దిగువన పంట పొలాలు ఉండిపోవడంతో అప్పట్లో రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించారు. అప్పటి ఇంజినీరింగ్ అధికారులు దీనికి ప్రత్యామ్నాయంగా కాలువకు దిగువన ఉన్న పొలాలకు నీరు అందించేందుకు కాలువపై నుంచి పైపులైన్లు ఏర్పాటు చేశారు. అవి మరమ్మతులుకు గురై ఏళ్లు గడుస్తున్నాయి. దీంతో పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

30 చోట్ల పైపులైన్ ఏర్పాటు: సబ్బవరం మండలంలో రావులమ్మపాలెం, ఒమ్మివానిపాలెం వంగలి టెక్కలిపాలెం, గొట్టివాడ, గొర్లెవానిపాలెం, సబ్బవరం, అమృతపురం, గొల్లలపాలెం, అసకపల్లి తదితర ప్రాంతాల్లో సుమారు 30 చోట్ల గొట్టాలు అమర్చారు. చాలాకాలం కావడంతో కొన్ని చోట్ల వేసిన గొట్టాలు విరిగి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయాయి. ఎగువన చెరువుల్లో ఉన్న నీరు పంట పొలాలకు అందక దిగువన ఉన్న భూములు ఏటా బీడుగా మారుతున్నాయి. కొంత మంది రైతులు మాగాణి భూముల్లో నీలగిరి, సరుగుడు తోటలు పెంచుకునే పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయానికి అనుకూలమైన భూములు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా ఈ సమస్యను తమను వెంటాడుతున్నా పట్టించుకునేవారే లేరని రైతులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రైవాడ కాలువపై ఆయా గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన గొట్టాలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రైవాడ కాలువ మీద అమర్చిన గొట్టాలు

రాయపుర అగ్రహారం సమీపంలో..

భూగర్భడ్రైనేజీ లీకుతో ఇక్కట్లు

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే : ప్రహ్లాదపురందరి శ్రీనివాసనగర్‌లోని ఓ కాలనీలో భూగర్భడ్రైనేజీ పంప్ లీకవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు రహదారిపై చేరడంతో వాహనదారులపై బురదపడి అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు ఈ సమస్యను పరిస్కరించి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పంప్‌లీకుతో రోడ్డుపైకి వచ్చిన మురుగు

సివిల్ ఇంజినీరింగ్‌లో జియో మ్యాటిక్స్ పాత్రపై సదస్సు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: సివిల్ ఇంజినీరింగ్‌లో జియో మ్యాటిక్స్ పోషిస్తున్న పాత్ర అనే అంశంపై విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి గాయత్రి విద్యా పరిషత్ కళాశాల అధ్యాపకులు సీహెచ్ రమేశ్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జియోమ్యాటిక్స్ అనేది భూమి ఉపరితలం సమాచార సేకరణ, విశ్లేషణ సంబంధించి విషయాలను తెలియజేస్తుందన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ సదస్సు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. కళాశాల ఛైర్మన్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ పి. ప్రసాద్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సీహెచ్ కన్నంనాయుడు, సదస్సు కన్వీనర్లు వై. ప్రియాంక, సీహెచ్ సాయికిరణ్, టి.రోహిణి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు

శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన ముత్యమాంబ

వేపగుంట, న్యూస్‌టుడే : ముత్యమాంబ అమ్మవారు శాకంబరీదేవిగా భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. కూరగాయలతో అలంకరించిన అమ్మవారిని ఆషాడమాసంలో దర్శించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ కూరగాయలతో శివలింగాకారాన్ని ఏర్పాటుచేయడం భక్తులను ఆకట్టుకుంది. వీటిని శుక్రవారం ఉదయం అమ్మవారి ప్రసాదంగా భక్తులకు అందజేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రిశర్మ తెలిపారు.

కూరగాయలతో ఏర్పాటుచేసిన శివలింగాకారం

21, 22న ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఉపకేంద్రం పరిధిలోని మూడవ నంబర్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఈ నెల 21, 22 తేదీల్లో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు మెయింటెనన్స్ డీఈఈ టి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనులు జరుగుతాయన్నారు. ఈ సమయంలో విద్యుత్తు సరఫరా యథావిధిగా ఉంటుందని, ఓవర్ లోడ్ వస్తే 33కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని సబ్బవరం-1ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఈ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కశింకోట సబ్‌డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. సబ్బవరం జోడుగుళ్ల జంక్షన్, పెదనాయుడుపాలెం, గొల్లలపాలెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం గ్రామాల్లో విద్యుత్తు నిలుపుదల ఉంటుందని వెల్లడించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలంలోని పలు గ్రామాల్లో ఈ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశపాత్రునిపాలెం, జాజులవానిపాలెం, పి.భోనంగి, తిక్కవానిపాలెం గ్రామాలకు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

కత్తితో దాడి చేసిన నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం రెండో పట్టణ సీఐ ఎర్రన్నాయుడు తెలిపిన వివరాలివి. ఈనెల 14న అర్ధరాత్రి ఎల్లమ్మతోట ప్రాంతానికి చెందిన శెట్టి ఎల్లాజీ(20)పై కత్తితో దాడి జరిగింది. ఆ ఘటనలో ప్రధాన నిందితుడు సాలిపేటకు చెందిన అయ్యప్ప(27)ను, అతడికి సహకరించిన మహారాణిపేటకు చెందిన దుర్గాప్రసాద్(25), పృథ్వీ(26), ఆరిలోవకు చెందిన సాయిమణికంఠ(21) అరెస్టు చేశామన్నారు.

మరో కేసుకు సంబంధించి... అల్లిపురంలోని ఓ లాడ్జిలో గంజాయి విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన అత్తర్(27), చంద్ర(27)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలో ఉపాధి హామీ పథకంపై ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు గురువారం అవగాహన కల్పించారు. గ్రామ మ్యాప్‌ను చిత్రించి ఉపాధి హామీ పనులను ఎక్కడ నిర్వహిస్తారన్నది గ్రామస్థులకు వివరించారు. ప్రస్తుతం రోజుకు రూ. 307 కూలీ చెల్లిస్తున్నట్లు ఏపీవో వసంతకుమార్ వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కర్రి నర్సింగరావు, ఉపసర్పంచి కరణం సురేష్, ఎంపీటీసీ కర్రి అప్పారావు, ఎంపీడీవో పద్మజ, ఈఓపీఆర్‌డీ చైతన్య, గ్రామ కార్యదర్శి లావణ్య, వీఆర్వో ఈశ్వరావు, డీఆర్‌పీలు దాసు, గోవింద్, రమేష్, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసకపల్లి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్ S/o నూరిబాబు R/o సున్నంబట్టీలు గ్రామం, అసకపల్లి పంచాయతీ, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా. నాకు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ పబ్లిక్ నోటీస్ జారీ చేయడమైనది.

నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్‌కు మరియు అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం, గొర్లివానిపాలెం గ్రామకాపురస్తుడైన బాదిరెడ్డి లక్ష్మణ S/o దేముడుకు జరిగిన భూమి విక్రయము నందు జరిగిన లావాదేవీల నిమిత్తము సదరు బాదిరెడ్డి లక్ష్మణ గారు నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్‌కు కెనరా బ్యాంకు సబ్బవరం బ్రాంచ్‌కు చెందిన నాలుగు చెక్కులు అనగా చెక్కు నెంబర్లు 622038, 622039, 622040 మరియు 622041లను ఇచ్చియున్నారు. సదరు చెక్కులను నా క్లయింట్ లెదర్ బ్యాగ్ నందు పెట్టుకొని తేది. 10-7-2025న విశాఖపట్నం నుండి సబ్బవరం వచ్చుటకు 300C RTC బస్సులో బయలుదేరి సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు బస్సు దిగి చూసుకొనగా సదరు పైన తెలిపిన చెక్కులతో ఉన్న బ్యాగు కనిపించడం లేదు. సదరు చెక్కులతో ఉన్న బ్యాగు నా క్లయింట్ రోజూ వెతుకుచున్నారు. కావున సదరు చెక్కులతో కూడిన బ్యాగు ఎవరికైనా దొరికినచో తిరిగి నా క్లయింట్‌కు గాని, నాకు గాని ఇవ్వవలసినదిగా కోరుచూ సదరు చెక్కులతో ఉన్న బ్యాగును తిరిగి ఇచ్చినవారికి మంచి పారితోషకం ఇప్పించగలను.

నోట్: సదరు చెక్కులు నెంబర్లు : **622038, 622039, 622040 మరియు 622041** కెనరా బ్యాంకు సబ్బవరం **బ్రాంచ్** చెక్కులను ఎవరైనా ఉపయోగించుటకు ప్రయత్నించిన యెడల చెల్లనేరవని తెలియపరుస్తూ మరియు చట్టరీత్యా శిక్షించబడుదురని తెలియజేయుచున్నాము.

BETINA SRINIVAS, B.A.,B.L.
D.S.R. RAJESWARI, B.A.,B.L.
GORLE RAJESH, B.A.,LLB
Advocates,
Sabbavaram. Anakapalli Dist- 531035
Cell: 9949 475672, 91334 34741

చదువుల గుడికి రూపు తెచ్చారు!

నాడు అసంపూర్తిగా.., నేడు సకల హంగులతో భవనం

ఉరవకొండ, న్యూస్‌టుడే : ఉరవకొండ మండలం బూదగవిలో జడ్పీ ఉన్నత పాఠశాలకు దశతిరిగింది. గత తెదేపా ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ కింద ఆరు అదనపు గదుల నిర్మాణాన్ని దాదాపు రూ.60 లక్షలతో చేపట్టింది. 2019 ఎన్నికల సమయానికి సగానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఆ తరువాత ఏర్పాటైన వైకాపా ప్రభుత్వం వాటి నిర్మాణాలను ఆపేసింది. ఐదేళ్లు వాటిని పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విషయాన్ని స్థానికులు మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకు పోయారు. అక్కడి విద్యార్థుల కష్టాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం మరో రూ.30 లక్షలు మంజూరు చేసి, ఆ భవన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయించింది. దాదాపు 120 మంది విద్యార్థులకు గదుల సమస్య లేకుండా పాఠాలు బోధిస్తున్నారు.

'ఆధార్' అక్రమాలపై క్రిమినల్ కేసులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఆధార్ నమోదు, చేర్పు మార్పుల వ్యవహారంలో ఏవైనా అక్రమాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఇన్‌ఛార్జి జేసీ, డీఆర్‌ఓ మాలోల పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఆధార్ నమోదు అత్యంత పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో మొత్తం 229 ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. ఐదేళ్ల నుంచి 17 ఏళ్ల దాకా వేలిముద్రల నవీకరణ తప్పనిసరి. ఇప్పటిదాకా 94.44 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. సెప్టెంబరు ఆఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా అక్రమాలు చేస్తే మాత్రం సహించేది లేదన్నారు. జనన ధ్రువీకరణ పత్రాల జారీలోనూ జాగ్రత్తలు పాటించాలని, వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్ కార్డులు జారీ చేయాలన్నారు.

అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

జిల్లాలో పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని ఇన్‌ఛార్జి జేసీ మాలోల ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో వాచ్ డాగ్ కమిటీ సమావేశం జరిగింది. నీటి వనరుల ప్రాంతాల్లో, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువుల భూములు ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే తొలగించాలి. వారికి సత్వరమే నోటీసులు జారీ చేయాలన్నారు.

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వారంలో రెండు ఎంఎస్ఎంఈ పార్కులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రానున్న వారం రోజుల్లోపు ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ పై విషయాన్ని తెలిపారు. సదరు ప్రాంతాల్లో కనీసం 20 ఎకరాల విస్తీర్ణంలో పార్కులను నెలకొల్పుతామని కలెక్టర్ అన్నారు. ఇందుకు అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఆ పార్కులను ప్రారంభిస్తామన్నారు. సీఐఐ భాగస్వామ్యంతో అనంత పాలిటెక్నిక్ కళాశాలలో ఆదర్శ కెరీర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వీసీలో డీఆర్ఓ మాలోల, సీపీఓ అశోక్‌కుమార్, డీపీఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, డీఐసీ శ్రీనివాస్ యాదవ్, ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ డీఎం రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగుకు డ్రోన్ దన్ను

- 80 శాతం రాయితీతో పంపిణీ
- ఉత్సాహంగా ముందుకొస్తున్న ఔత్సాహికులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో రైతులకు అండగా నిలుస్తోంది. రాయితీపై విత్తనాలు, పరికరాలను అందిస్తోంది. సాగులో సాంకేతికత వినియోగానికి సంబంధించి.. గత ప్రభుత్వ కాలంలో మూలన పడిన కిసాన్ డ్రోన్ల పథకం నిబంధనలు సడలించింది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు పురుగు మందులు పిచికారీ చేసేలా డ్రోన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. వాటికోసం రైతులు ఆసక్తి చూపుతూ ముందుకొస్తున్నారు.

నిబంధనల సడలింపు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మండలానికి 3 చొప్పున 189 డ్రోన్లను రైతులకు ఇవ్వాలని 2023లో వైకాపా ప్రభుత్వం నిర్ణయించింది. ఎవరూ ముందుకు రాకపోవడంతో మండలానికి ఒకటి మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ల తరహాలో రైతు గ్రూపులను ఏర్పాటు చేసి అందించాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో డిప్లొమా, బీటెక్ వ్యవసాయ (బీఎస్సీ) విద్యార్హతతో పాటు పాస్‌పోర్టు విధిగా ఉంటేనే డ్రోన్ ఇస్తామని నిబంధన విధించారు. దీంతో ఎవరూ ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం తాజాగా నిబంధనలను సడలించింది. విద్యార్హత ఇంటర్ ఉంటే చాలు.

రాయితీ ఇలా..

- మొత్తం కిసాన్ డ్రోన్లు: 70
- ఒక్కో దాని విలువ : రూ.9.80 లక్షలు
- రైతువాటా : రూ.4.90 లక్షలు
- బ్యాంకు రుణం : రూ.4.90 లక్షలు
- డ్రోన్ అందించిన తర్వాత రూ.2 లక్షలు రైతు వాటా పోను, మిగిలిన రూ.7.80 లక్షలు ప్రభుత్వం రైతు (గ్రూపు) ఖాతాలకు జమ చేయనుంది.



డ్రోన్ మంజూరు అయ్యేలోపు పాస్‌పోర్టు తెచ్చుకునే వెసులుబాటు కల్పించారు. గ్రూపులో ఐదుగురు సభ్యుల కంటే ఎక్కువమంది ఉండాలి. వారిలో ఒకరు ఇంటర్ చదివి, పట్టాదారు పాసుపుస్తకం ఉంటే పైలెట్‌గా తీసుకుంటారు. ఈ నెలాఖరు వరకు గడువు ఉంది. తొలుత రైతు గ్రూపు సభ్యులు, నిరుద్యోగ యువతను ఎంపిక చేస్తారు. ఆ జాబితాను జిల్లా వ్యవసాయ శాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు పంపుతారు. ఆ తర్వాత గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులు డ్రోన్లపై ఉచిత శిక్షణ ఇస్తారు. ఎంపికైన వారికి సాంకేతిక పరిజ్ఞానం, మెడికల్ సర్టిఫికెట్ పరిగణనలోకి తీసుకుంటారు.

సమయం, డబ్బు ఆదా

- ఉమామహేశ్వరమ్మ, అనంతపురం జిల్లా వ్యవసాయాధికారి

ఉమ్మడి జిల్లాలో రైతులు పంటలకు తరచూ పురుగుమందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. అందుకు ఎక్కువ సంఖ్యలో కూలీలు అవసరం. తద్వారా సమయం, డబ్బు అధికంగా ఖర్చయ్యేది. డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. రైతులు మందులు పిచికారీ, ఇతరులకు అద్దెకు ఇవ్వచ్చు. ఆదాయం వస్తుంది, సమయం ఆదా అవుతోంది.

హమ్మయ్యా.. స్టాంపుల సమస్య తీరింది!

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మూడు నెలల నుంచి పట్టిపీడిస్తున్న స్టాంపుల కొరత ఎట్టకేలకు కొంతమేరకు తీరింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంతో నాసిక్ నుంచి సరఫరా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు నెలల నుంచి స్టాంపుల కొరత తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని 'ఈనాడు'లో ప్రచురితమైన తర్వాత అధికారులు స్పందించారు. ప్రభుత్వానికి ప్రతిపాదించి ఎట్టకేలకు స్టాంపులు తెప్పించారు. నాన్ జ్యుడీషియల్ స్టాంపుల్లో రూ.10, 20 విలువైన స్టాంపులు తప్ప అన్ని రకాల స్టాంపులు జిల్లా కేంద్రానికి చేరాయి. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు కలిపి మొత్తం రూ.6.44 కోట్ల విలువైన స్టాంపులు సరఫరా చేశారు. నాన్ జ్యుడీషియల్ స్టాంపులు, ప్రత్యేకంగా అతికించే స్టాంపులు, కోర్టు ఫీ స్టాంపులు, నోటరీ, రెవెన్యూ స్టాంపులు సరఫరా చేశారు. నాన్ జ్యుడీషియల్ స్టాంపుల్లో రూ.50, 100 విలువైన స్టాంపులు మాత్రమే సరఫరా చేశారు. త్వరలో రూ.10, 20ల విలువైన స్టాంపులు కూడా తెప్పించడానికి అధికారులు సిద్ధమయ్యారు. రైతుల రుణాలకు, ఒప్పంద పత్రాలు రాసుకోవడానికి నాన్ జ్యుడీషియల్ స్టాంపులు చాలా అవసరం. వీటి కొరత తీవ్రం కావడంతో అందరూ ఈ-స్టాంపింగ్ కాగితాలు కొనుగోలు చేశారు. ఈ-స్టాంపులు రెట్టింపు ధరలకు విక్రయించడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితి అర్థం చేసుకున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్టాంపులు తెప్పించారు. ఉమ్మడి జిల్లాలోని 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపిస్తున్నారు.

నేడు హెచ్చెల్సీకి నీటి విడుదల

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ ద్వారా వచ్చి ఆంధ్రా సరిహద్దులో ఆగిన నీటిని శుక్రవారం విడుదల చేయనున్నట్లు డీఈఈ దివాకర్‌రెడ్డి, ఏఈఈ అల్తాఫ్ తెలిపారు. ఈనెల 10న తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే హెచ్ఎల్ఎంసీ ప్రధాన కాలువకు రూ.28.5 కోట్లతో జరుగుతున్న లైనింగ్, వంతెనలు, యూటీ, రెగ్యులేటర్ల మరమ్మతు పనుల్లో జాప్యం వల్ల తుంగభద్రమ్మ సరిహద్దులోకి వచ్చి ఆగింది. తుంగభద్ర జలాశయం అధికారులకు ఇచ్చిన ఇండెంట్ ప్రకారం సరిహద్దులో 500 క్యూసెక్కులు ఇచ్చి, క్రమంగా నీటిమట్టాన్ని 1,500 క్యూసెక్కులకు పెంచుతున్నట్లు తుంగభద్ర బోర్డు ఎస్ఈ నారాయణనాయక్ తెలిపారు.

డీపీఓపై జేసీ ప్రభాకర్‌రెడ్డి పరుష పదజాలం

డీపీఓను హెచ్చరిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును నానా దుర్భాషలాడారు. జడ్పీ ఆవరణలోని డీపీఆర్‌సీ భవనం వద్ద జేసీ తిట్ల దండకం మొదలెట్టారు. గురువారం మధ్యాహ్నం డీపీఓ డీపీఆర్‌సీలో ఉన్నారని తెలుసుకున్న జేసీ నేరుగా అక్కడికి వెళ్లారు. డీపీఓను ఒక గదిలోకి రమ్మని పిలిచారు. ఆ గదిలోకి ఎవరినీ అనుమతించలేదు. అక్రమ లేఅవుట్లపై సంయుక్త కలెక్టర్ చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోలేదు. వారితో డబ్బులు తీసుకున్నావా? అంటూ ప్రశ్నించారు. ఆ తర్వాత జేసీ నానా దుర్భాషలాడగా మధ్యలోనే డీపీఓ బయటకు వచ్చారు. జేసీ కూడా ఆయనతోపాటు వచ్చి బూతులు తిట్టారు. నువ్వు అహంకారి అని నీ కథ చూస్తా.. నాకు అంతా తెలుసు.. జాగ్రత్త.. అంటూ పదేపదే హెచ్చరించారు. వీడి ప్రతి వ్యవహారంలో అవినీతి జరిగింది. వీడికి (డీపీఓ) భాగం ఉంది. డబ్బులు తీసుకున్నాడు. ఏప్రిల్ నుంచి ఫోన్ చేస్తున్నా స్పందించలేదు. ఏమని అనుకుంటున్నాడు వీడు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, జేసీ అందరూ అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోమని ఆదేశించినా అతను ఖాతరు చేయలేదన్నారు.

- అక్రమ లేఅవుట్లకు సంబంధించి చర్యలు తీసుకుంటామని జేసీ ప్రభాకర్‌రెడ్డికి అనేక మార్లు చెప్పానని డీపీఓ నాగరాజునాయుడు వివరించారు. బదిలీల కారణంగా తాఖీదులు ఇవ్వడం కొంత ఆలస్యమైంది. ఒక జిల్లా అధికారిని పట్టుకుని ఏరా, వాడు వీడు.. అంటూ దుర్భాషలాడటం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. జేసీ మాట్లాడిన తీరుపై కేసు కూడా నమోదు చేయవచ్చని, అధికారులపై ఆయన నోరు పారేసుకోవడం మంచిది కాదన్నారు.

ఆరుబయట చదువులు ఇంకెన్నాళ్లు ?

రుద్రంపేట పంచాయతీ పరిధి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆరుబయట చదువులు తప్పడం లేదు. 400కు పైగా విద్యార్థులున్న ఈ పాఠశాలలో రమారమి 100కు పైగా విద్యార్థులకు గదుల్లో కూర్చునేందుకు చోటు లేకపోవడంతో బయట నేలపైనే కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేకనే ఇలా పాఠాలు బోధించాల్సిన దుస్థితి ఉందని పాఠశాల ఉపాధ్యాయులు వెల్లడించారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme®
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

ఎట్టకేలకు బయోమైనింగ్

నేడు ప్రారంభించనున్న పురపాలకశాఖ మంత్రి నారాయణ

ఈనాడు కథనాలకు స్పందన

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే విషం చిమ్మే డంపింగ్ యార్డులో పొగలకు కొంత ఉపశమనం కల్గించబోతున్నారు. నగరం శివారులోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డులో చెత్తను తొలగించకపోవడంతో ఈనాడులో పలు వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. తాజాగా ఈనెల 10న 'అయోమయంగా బయోమైనింగ్!', ఈనెల 16న 'కాలుష్యం చిమ్ముతున్న డంపింగ్ యార్డు' శీర్షికలతో కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. మొత్తం 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను బయోమైనింగ్ ద్వారా ప్రాసెస్ చేయనున్నారు. పురపాలకశాఖ మంత్రి నారాయణ శుక్రవారం నగరానికి రానున్నారు. ఉదయం 9.30 గంటలకు అనంతపురం నగరం గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డులో చెత్త ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే డంపింగ్ యార్డులోని చెత్తను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టబోతుండటంతోపాటు సెప్టెంబరులోపు ప్రక్రియ అంతా పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కార్యక్రమం అనంతరం మహాత్మాగాంధీ కాలనీలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు.

మట్టి మింగేస్తున్నారు!

నిత్యం ట్రాక్టర్లతో ఇటుకలబట్టీలకు తరలింపు

ట్రాక్టరులోకి మట్టి నింపుతున్న పొక్లెయిన్

పరిగి, న్యూస్‌టుడే: పరిగి చెరువులో మట్టిని కొందరు జోరుగా తవ్వి, తరలిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన పెద్దల అండ ఉందంటూ నిత్యం కొల్లగొడుతున్నారు. జిల్లాలోనే పెద్ద చెరువులలో ఒకటిగా గుర్తింపు పొందిన పరిగి చెరువు కింద 2,800 ఎకరాలకుపైగా సాగుభూమి ఉంది. చెరువు అంతర్భాగంలో 1500 ఎకరాల పైబడి భూమి ఉంది. ప్రస్తుతం చెరువులో రెండు నెలలకు సరిపడా నీరు ఉంది. ముంపునకు గురైన ప్రాంతంలో నీరు లేకపోవడంతో బీడు భూములు దర్శనమిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు మట్టిని దోపిడీ చేస్తున్నారు. ప్రతి రోజూ ఐదు పొక్లెయిన్‌లతో 50 ట్రాక్టర్ల ద్వారా మట్టి తవ్వి ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారు. ఇందుకు ఒక్కో ట్రాక్టరుకు రూ.600 చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన లక్షలు వెనకేసుకుంటున్నారు. ఈ విషయమై పెనుకొండ ఇరిగేషన్ డీఈఈ లక్ష్మీనారాయణ వివరణ కోరగా చెరువులో మట్టి తవ్వకాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మట్టి తరలించే ట్రాక్టర్లు, పొక్లెయిన్‌లను జప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఏఎంసీ ఛైర్మన్ల నియామకంపై ఉత్తర్వులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల ఛైర్మన్లను నియమించారు. ఈ మేరకు గురువారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో అనంతపురం ఒకటి, శ్రీసత్యసాయి జిల్లాలో ఐదు ఏఎంసీలకు ఛైర్మన్లను నియమించారు. అందులో మొత్తం ఆరు స్థానాల్లో నాలుగు తెదేపాకు, రెండు జనసేనకు కేటాయించారు. అందులో గుత్తి ఏఎంసీ ఛైర్మన్‌గా గుర్రాల సూర్యప్రతాప్ (తెదేపా), గోరంట్లకు శైలజా వెంకటేశ్ (తెదేపా), కదిరి ఎం.అనుసూయ (జనసేన), తనకల్లు భూక్య చంద్రకళ (తెదేపా), పెనుకొండ రామకృష్ణ చౌదరి (తెదేపా), పుట్టపర్తి ఏఎంసీగా ఛైర్మన్‌గా పూలశివప్రసాద్ (జనసేన) నియమించారు.

హర్షితను అభినందిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

వేతనం.. 'హర్షిత'ం

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థిని ఎస్.హర్షిత రూ.21 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించింది. ఈ సంవత్సరంలో అత్యధిక వార్షిక వేతనం సాధించిన విద్యార్థిని హర్షిత ఉద్యోగం సాధించడం విశేషం. అమెజాన్ ఈ- కామర్స్ సంస్థలో ఉద్యోగం దక్కించుకుంది. జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్డీ దేవన్న, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి ఆ విద్యార్థిని అభినందించారు. వీసీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదవడంతోపాటు, నైపుణ్యంతో ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి కృషి చేయాలన్నారు.

- న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ

హంద్రీనీవాలో కృష్ణమ్మ పరవళ్లు

- 21న జిల్లా సరిహద్దుకు చేరిక
- ముందస్తు నీటి విడుదలపై హర్షం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లా ప్రజలు.. రైతులకు తీపి కబురు ఇది. హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)కి ఎన్నడూ లేనివిధంగా ముందస్తు జలాలను విడుదల చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంప్‌హౌస్ వద్ద గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా నీటిని విడుదల చేశారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుకుంటూ అనంత జిల్లా సరిహద్దులోని 144 కి.మీ. వద్దకు ఈనెల 21 రాత్రి లేదా 22న ఉదయం చేరే అవకాశం ఉందని హంద్రీనీవా ఎస్ఈ అన్నవరం స్వరూప్‌కుమార్ తెలిపారు. గతేడాది ఆగస్టు 1న జలాలు విడుదల అయ్యాయి. ఈదఫా రెండు వారాలు ముందుగానే నీటిని పంపింగ్ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాన కాలువలో 3,850 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగేలా వెడల్పు, లైనింగ్ పనులు చేపట్టారు. తొలిరోజు మూడు పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నారు. క్రమంగా ఈనెల 19వ తేదీ నాటికి గరిష్ఠంగా 12 పంపుల ద్వారా నిర్దేశిత ప్రవాహాన్ని కొనసాగించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

24న జీడిపల్లికి చేరిక

జిల్లా సరిహద్దు సమీపంలో ఉన్న రాగులపాడు పంప్‌హౌస్‌కు జలాలు చేరగానే నీటిని ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి 216 కి.మీ. వద్ద ఉన్న జీడిపల్లి జలాశయానికి ఈనెల 24న చేరే అవకాశం ఉంది. ఈ జలాశయం సామర్థ్యం 1.681 టీఎంసీలు కాగా.. ఇప్పటికే ఒక టీఎంసీకిపైగా నీరు నిల్వ ఉంది. ఇక్కడికి కృష్ణమ్మ చేరగానే ఒకట్రెండు రోజుల తర్వాత నేరుగా పీఏబీఆర్ జలాశయానికి సరఫరా చేయాలని నిర్ణయించారు. ప్రధాన కాలువ తొలి, మలి దశల్లో ఇప్పటికీ లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. అందుకే కనీసం రెండు వారాలపాటు పీఏబీఆర్‌కు పంపిస్తారు. ఈ జలాశయం కుడి కాలువ కింద ఉన్న అనంత, శింగనమల, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపాలని భావిస్తున్నారు. నీటిని విడుదల చేసిన నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువను గురువారం ఎస్ఈ స్వరూప్‌కుమార్ సారథ్యంలో అధికారులు పరిశీలించారు. కాలువ వెడల్పు పనులు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు.

ఉమ్మడి జిల్లా పరిధిలోని జలాశయాల నీటి సామర్థ్యం.. నిల్వ వివరాలు

జలాశయం	పూర్తి సామర్థ్యం	ప్రస్తుత నిల్వ (టీఎంసీలు)
జీడిపల్లి	1.691	1.010
గొల్లపల్లి	1.913	0.690
చెర్లోపల్లి	1.608	1.230
మారాల	0.483	0.220

తొలి దశ ప్రధాన కాలువను పరిశీలిస్తున్న ఎస్ఈ స్వరూప్, ఇతర ఇంజినీర్లు

(c) eenadu

ఇన్‌ఛార్జి పశుసంవర్ధకశాఖ జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు

డాక్టర్ శ్రీలక్ష్మి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా పశుసంవర్ధక శాఖ ఇన్‌ఛార్జి జేడీగా సీప్ ఏడీహెచ్ డాక్టర్ శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ దామోదర్‌నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గత జూన్‌లో జేడీగా హెచ్ వెంకటస్వామి పదవీ విరమణ పొందారు. పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) డాక్టర్ సుధాకర్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీగా నియమించారు. ఆయనను పశుగణాభివృద్ధి సంస్థకు ఈవోగా ఐదేళ్లుగా పనిచేశారు. ఈనెల 14 నాటికి ఆ గడువు ముగిసింది. దీంతో మళ్లీ పశుసంవర్ధకశాఖలో ఆయనకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. అయితే ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. చేసేదిలేక డాక్టర్ సుధాకర్ సెలవులో వెళ్లిపోవడంతో ఇన్‌ఛార్జి జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించాల్సి వచ్చిందని ఆ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. పశుగణాభివృద్ధి సంస్థ ఈవోగా ఎవరినీ నియమించలేదు. అదే కార్యాలయంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినట్లు అధికారవర్గాల సమాచారం.

రోల్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని గొట్లూరు నైరా ఎడ్యుటెక్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రోల్‌బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాల కరస్పాండెంట్ శ్వేత, కోచ్ భార్గవ్ మాట్లాడుతూ.. ఈనెల 19 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలో జరిగే రోల్‌బాల్ పోటీలకు అండర్-11 విభాగంలో చార్విక్‌దేవ్, గగన్‌దీప, అండర్-14 విభాగంలో ఫణిబాబు, నందకిశోర్, అండర్-17 విభాగంలో లోచన్ రాష్ట్రం తరఫునా ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ వెంకటేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

పట్టాలెక్కని సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ!

● రూ.290 కోట్లతో అంచనా ● కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

గుంతకల్లు, గుత్తి, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద గుంతకల్లు మున్సిపాలిటీలో సమగ్ర మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు కార్యరూపం దాల్చడం లేదు. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.30 లక్షల వరకు ఖర్చు చేసి సర్వే చేశారు. ఇంజినీర్లు రూపొందించిన ఆ సర్వే నివేదికను అటకెక్కించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల్లో ఆశలు చిగురించాయి.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

గుంతకల్లులో 330 కి.మీ.లు పొడవైన, అధ్వానంగా ఉన్న మురుగు కాలువల స్థానంలో కొత్తవి నిర్మించడానికి ఇంజినీర్లు సర్వే చేసి పనులను చేయడానికి రూ.290 కోట్లు అవసరమని ప్రణాళికను రూపొందించారు. దీన్ని మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించి నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేయాలని కోరుతూ ప్రభుత్వానికి మున్సిపాలిటీ నివేదించింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నివేదిక గురించి పట్టించుకోలేదు.

గుంతకల్లులోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డులో రైల్వే మోరీ వద్ద కాలువ దుస్థితి

క్షేత్రస్థాయిలో ఇబ్బందులెన్నో?

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలు ధ్వంసమై వర్షాలు వస్తే పరిసరాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రధానంగా సత్యనారాయణపేట రైల్వే మోరీగుండా వెళ్లే రోడ్డు, అంబమ్మగుడి కాలనీ సమీపంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డుపైకి పెద్దఎత్తున మురుగు చేరుతోంది. ఆ సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

● పాతబస్టాండ్ గుండా వెళ్లే మురుగు కాలువలో వర్షంనీరు ప్రవహించే వీలులేక ప్రధాన రహదారి మీదకు చేరుతోంది. ఏ కాలనీకి వెళ్లినా ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

● బీఎస్ఎస్ కాలనీలోని ఇళ్లలోకి మురుగు నీరు వెళ్తోందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

● గుత్తి మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి. నాసిరకంగా కాలువలు నిర్మించడంతో అవి దెబ్బతిన్నాయి. దాదాపు 100 కి.మీ.ల పొడవైన మురుగు కాలువలున్నా అన్నీ పాడైపోయాయి. ఈమధ్యనే సమగ్ర మురుగు కాలువలను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ఎమ్మెల్యే జయరాం అధికారులను ఆదేశించారు.

ప్రణాళిక తయారు చేస్తున్నాం

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలను నిర్మించడానికి సంబంధించి సమగ్ర నివేదికను తయారు చేస్తున్నాం. నివేదికను రూపొందించే పనులు పూర్తయితేనే ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. గతంలోని సర్వే నివేదిక లేదు. కొత్తగా సర్వే చేపట్టి డీపీఆర్‌ను తయారు చేస్తున్నాం.

- ఇంతియాజ్, మున్సిపల్ ఈఈ

22 నుంచి సెల్‌ఫోన్‌లో తపాలా సేవలు

హిందూపురం, న్యూస్‌టుడే: టెక్నాలజీ 2.0తో అనేక రకాల తపాలా సేవలు ఇక అతి సులువుగా సెల్‌ఫోన్‌లో పొందే సౌలభ్యాన్ని ఈనెల 22 నుంచి హిందూపురం డివిజన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్థానిక తపాలా డివిజన్ సూపరింటెండెంట్ విజయకుమార్ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ టెక్నాలజీని డివిజన్ పరిధిలోని 472 తపాలా కార్యాలయాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 21న డివిజన్ వ్యాప్తంగా తపాలా కార్యాలయాల్లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుని, సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరోజు ట్రయల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా తపాలాశాఖలో కూడా వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించేందుకు 'డాక్‌సేవా' యాప్ అందుబాటులో ఉందన్నారు.

'ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది'

ఎస్కేయూ, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత పేర్కొన్నారు. ఎస్కేయూ దూరవిద్య కేంద్రంలో బీఈడీ పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ కలయిక పులే భవన్‌లో జరిగింది. దూరవిద్య సంచాలకులు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. 15 సంవత్సరాల్లో 5 వేల మందికి పైగా ఉపాధ్యాయులు దూరవిద్య ద్వారా బీఈడీ పూర్తి చేశారన్నారు. ఇక్కడ పొందిన జ్ఞానం పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలన్నారు. సరైన బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు అందించే విజ్ఞానమే విద్యార్థులు సమాజం, దేశాభివృద్ధికి పాటుపడతారన్నారు.

తెదేపా నాయకుల నిరసన కేసు విచారణ

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై తెదేపా నాయకులు బైఠాయించిన కేసును గురువారం 2వ నంబరు ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ సాగింది. 2021లో మంగళగిరిలో తెదేపా కేంద్ర కార్యాలయంపై వైకాపా దాడికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన తెలియజేస్తూ రహదారిపై వాహనాల రాకపోకలను ఆటంక పరిచినందుకు నాలుగో పట్టణ పోలీసులు తెదేపా నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ప్రస్తుత రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతోపాటు అప్పటి తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరితో పాటు 20 మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇద్దరు సాక్షులను విచారించారు. ఈ ఇద్దరు కూడా అప్పట్లో పెట్రోలు బంకులో సిబ్బందిగా పని చేసేవారు. ప్రస్తుతం ప్రైవేటు బస్సు డ్రైవర్, క్లీనర్లుగా పని చేస్తున్నారు. వీరిని డిఫెన్స్ న్యాయవాదులు తిరుపతినాయుడు, బెడేన్‌సాబ్‌లు విచారించారు. సాక్షులు తమకు కేసు వివరాలు తెలియవని చెప్పారు. ఈ కేసు విచారణ ఈనెల 31కు వాయిదా పడింది.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా


వేదవతి నదిలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

బెళుగుప్ప, న్యూస్‌టుడే : మండలంలోని గుండ్లపల్లి సమీపంలోని వేదవతి హగరి నది నుంచి అక్రమార్కులు యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. రాయదుర్గం, కణేకల్లు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ప్రభావంతో నదీపరీవాహక గ్రామాలు గుండ్లపల్లి, నరసాపురం, రమణేపల్లి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వంతెనకు దగ్గర్లో ఇసుకను తవ్వుతుండటంతో బ్రిడ్జికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెళుగుప్ప, రాయదుర్గం మండలాల అధికారుల ఉదాసీన వైఖరి వల్లే నిర్వాకం విచ్చలవిడిగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

ఎరువుల నిల్వ రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో రాష్ట్ర ప్రత్యేక తనిఖీ బృందం గురువారం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. హనుమాన్, సంకల్ప ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ ఏడీ సాలురెడ్డి, ఎస్ఐ నరంద్రభూపతి, డీఈవో కార్యాలయ సాంకేతిక ఏవో రాకేశ్‌నాయక్ తనిఖీలు చేపట్టారు. అక్కడి నిల్వలు, రికార్డులను పరిశీలించారు. సంకల్ప ఎరువుల దుకాణంలో పలు వివరాలు సరిగా లేకపోవడంతో రూ.77వేలు విలువైన ఎరువుల అమ్మకాన్ని నిలుపుదలకు ఆదేశాలిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు గానీ, మందులు గానీ విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తనిఖీల్లో బహిర్గతమైన అక్రమాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. వ్యవసాయ ఏడీ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్న హుండీ ఆదాయం రూ. 15 లక్షలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : నేమకల్లు ఆంజనేయస్వామి హుండీ కానుకలు గురువారం ఈవో విజయకుమార్, ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. కానుకల ద్వారా రూ. 15,14,896 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గతేడాది రూ. 15,37,990 లక్షలు రాగా ఈసారి రూ.23,094 ఆదాయం తగ్గిందన్నారు. ఈవో దాస్, ఎంపీటీసీ చిక్కన్న, అన్నదాన కమిటీ ఛైర్మన్ తిప్పేస్వామి, మాజీ సర్పంచి హనుమంత రెడ్డి, గ్రామస్థులు చంద్రప్ప, గౌడ, రమేశ్, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓబన్న, జితేంద్ర పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీని అధిగమించడానికి గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలును నడుపుతున్నట్లు డివిజన్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు చర్లపల్లి నుంచి గుత్తి మీదుగా తిరుపతికి వెళుతుందని అధికారులు చెప్పారు. తిరుపతిలో రైలు (07481) ఆగస్టు 3 నుంచి 24 వరకు, చెర్లపల్లిలో రైలు (07482) ఆగస్టు 4 నుంచి 25 వరకు ప్రయాణించనుంది. రైళ్లు కడప, తాడిపత్రి, గుత్తి, డోన్, కర్నూలు మీదుగా వెళ్లనుంది. ఈ రైలులో అన్ని మూడో తరగతి ఏసీ బోగీలుంటాయని అధికారులు వివరించారు.

సామూహిక అత్యాచారానికి గురైన బాలిక ప్రసవం

రామగిరి, న్యూస్‌టుడే : రామగిరి మండలంలో ఇటీవల వెలుగు చూసిన సామూహిక అత్యాచార ఘటనలో.. బాధిత బాలిక బుధవారం రాత్రి అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలిపారు. జిల్లాలో సంచలనంగా మారిన బాలిక సామూహిక అత్యాచార ఘటనలో నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి బాధిత బాలిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి నొప్పులు రావడంతో సిజేరియన్ చేసి శిశువును బయటకు తీసినట్లు తెలిపారు. మగబిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నట్లు వారు వివరించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని బొల్లనగుడ్డంలో వన్నూరుస్వామి (45)అనే వ్యక్తి గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు ఎస్సై నబీరసూల్ వివరాలు వెల్లడించారు. గత మూడు రోజుల నుంచి విచ్చలవిడిగా మద్యం తాగాడని తెలిపారు. అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలియజేశారు. భార్య నింగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బుక్కపట్నం చెరువులో అడుగంటిన జలం

అన్నదాతల ఆందోళన

కొత్తచెరువు ప్రధాన మరువ దగ్గర తగ్గిన నీరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: బుక్కపట్నం చెరువులో జలం అడుగంటడంతో పరిసర ప్రాంతాల రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువుకు కృష్ణా జలాలను విడుదల చేశారు. అప్పటి నుంచి చెరువులో నీటిమట్టం ఏమాత్రం తగ్గడం లేదు. బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల మధ్యలో విశాలమైన చెరువు ఉండటంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగాయి. గత ఏడెనిమిదేళ్లలో రెండు, మూడు సార్లు చిత్రావతి సాగడంతో బుక్కపట్నం చెరువులో జలకళ తగ్గిన దాఖలాల్లేవు. కాలువ వెంబడి మెట్ట పొలాల్లో కూడా రైతులు బోర్లు తవ్వడంతో సమృద్ధిగా నీటి లభ్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో హంద్రీనీవా కాలువకు ఇరువైపులా, చెరువులు, కుంటల పరిసరాల్లో ఇరుగారు పంటల సాగు చేపట్టారు. దీంతో సీజన్‌తో నిమిత్తం లేకుండా మెట్ట పొలాల్లో వివిధ రకాలైన ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులు అధిక దిగుబడులతో మెరుగైన జీవనోపాధి పొందుతున్నారు. అయితే ఈసారి కాలువ లైనింగ్ పనులు చేపట్టడంతో నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేదు. దీంతో భూగర్భజలం పెరిగే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. గతంలో వాగులు, వంకలకు కూడా హంద్రీనీవా కాలువ నీటిని విడుదల చేయడంతో పరిసరాల్లోని వందలాది ఎకరాల్లో పంటలు సాగయ్యేవి. ప్రస్తుతం మండల పరిధిలోని చెరువులకు నీటి విడుదలకు అవసరమైన తూముల ఏర్పాటు లేదు. దీంతో గతంలో మాదిరి చిన్న చెరువులు, కుంటలకు నీటి విడుదల చేస్తారా లేదా అన్న అనుమానాలు రైతుల్లో నెలకొన్నాయి.

ఆఫ్‌టెక్ నిర్మాణం లేకుండానే లైనింగ్ పనులు

మండల పరిధిలో తలమర్ల రామస్ చెరువు, రాచెరువు, పెద్ద చెరువు, మరకుంటపల్లి, లోచర్ల, బుక్కపట్నం చెరువులకు నీటి విడుదలకు అవసరమైన ఆఫ్‌టెక్‌ల నిర్మాణం లేకుండా లైనింగ్ పనులు పూర్తి చేశారు. హంద్రీనీవా కాలువకు కృష్ణాజలాలను విడుదల చేయనున్న నేపథ్యంలో స్థానిక జలవనరులకు నీరు అందుతుందా లేదా అన్న సంశయం రైతులను పట్టిపీడిస్తోంది. ప్రస్తుతం ఖరీఫ్‌లో నీటి విడుదల లేకపోగా కనీసం రబీకైనా చెరువు నింపి నీరు విడుదల చేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. దీనిపై హంద్రీనీవా ఏఈ ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా ఐదు ప్రదేశాల్లో ఆఫ్‌టెక్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాము. మంజూరైన వెంటనే నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

ఇంటి స్థలం అమ్మబడును: ATP హౌసింగ్ బోర్డ్ కాలనీపార్క్ వెనుక హమాలీకాలనీలో సర్వే నెం.322, ప్లాట్ నెం.326, కార్నర్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9885763347.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఉరితీసే వారినైనా చివరి కోరిక అడుగుతారు

నోటీస్ ఇవ్వకుండానే తొలగించారంటున్న నవీన్ నిశ్చల్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నేరస్థుడిని ఉరి తీసే ముందు చివరి కోరిక ఏంటని అడుగుతారు.. నాకు కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా పార్టీ నుంచి తొలగించారు.. కుటుంబానికి సైతం సమయం ఇవ్వకుండా పని చేస్తే పార్టీ నాకు పెద్ద బహుమతి ఇచ్చింది. అయినా వేరే పార్టీలో చేరను.. అధినేత జగన్‌కు విధేయుడిగా ఉంటానని, వైకాపా నుంచి తొలగింపునకు గురైన ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తొలగించడంతో తనకు ఎలాంటి నష్టం లేదని, పార్టీకే నష్టమని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు. తాను పార్టీకి వ్యతిరేకం కాదని, తొలగించడానికి కుట్రలు పన్నిన కుట్రదారులకు మాత్రమే వ్యతిరేకమని వివరించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ లాంటి బలమైన నేతను ఎదుర్కోవాలంటే స్థిరమైన, బలమైన స్థానిక నాయకుడికి టిక్కెట్ ఇవ్వకుండా, హిందూపురానికి ఎలాంటి సంబంధం లేని వారికి రెండు సార్లు ఇవ్వడమే ఓటమికి కారణమని, ఇదే విషయాన్ని పార్టీ అధినేత జగన్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక నుంచి తన తండ్రి ప్రొఫెసర్ సాయిప్రసాద్ స్మారక ట్రస్ట్ తరఫున కార్యక్రమాలను నిర్వహిస్తానని, పార్టీనే తన తప్పును తెలుసుకొంటుందని, 2029 ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే వైకాపా తరఫున పోటీ చేస్తానని, ఇవ్వకపోయినా పోటీ చేయడం ఖాయమని ప్రకటించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తానని ఓ విశ్రాంత పోలీసు అధికారి మోసానికి పాల్పడ్డాడు. ఈ ఘటన అనంతపురం గ్రామీణంలో చోటు చేసుకుంది. సీఐ శేఖర్ తెలిపిన వివరాల మేరకు.. ద్వారకా విల్లాస్‌కు చెందిన మధుసూదన్ పోలీసుశాఖలో ఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. ఇతడు తనకు పరిచయమున్న చాకలి రామకృష్ణ కుమారులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. అందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సమకూర్చాలని కోరాడు. కుమారులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన బాధితుడు పలు దఫాలుగా రూ.13 లక్షలు మధుసూదన్‌కు అప్పజెప్పాడు. డబ్బు తీసుకున్నప్పటికీ ఉద్యోగాలు ఇప్పించకపోగా, అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశాడు. డబ్బులు అడిగితే బెదిరింపు ధోరణిలో మాట్లాడేవాడు. మోసపోయామని గ్రహించిన బాధితుడు రూరల్ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్అండ్‌బీ ప్రహరీ కూల్చివేత.. కేసు నమోదు

ప్రహరీ కూల్చిన స్థలం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పంచాయతీ బస్టాండ్‌కు సమీపంలో అంబేడ్కర్ విగ్రహానికి వెనుకవైపు ఉన్న ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన ప్రహరీని అధికార పార్టీకి చెందిన కొంతమంది గురువారం ఉదయం దౌర్జన్యంగా కూల్చివేశారు. ఆశాఖ ఏఈ శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు. ఫిర్యాదు మేరకు వివరాలిలా.. చిత్రావతి నదిపై నూతన వంతెన నిర్మాణం సందర్భంగా రోడ్డు విస్తరణ చేశారు. ఇందులో ఆర్అండ్‌బీ శాఖకు చెందిన అతిథి భవనాన్ని, మూడువైపులా ప్రహరీని తొలగించి ఓ వైపు వదిలేశారు. ఈ క్రమంలో ప్రహరీ లేకుండా చేస్తే అటువైపు ఉన్న స్థలానికి నేరుగా ప్రధాన రహదారి ఉంటుందన్న అభిప్రాయంతో ఎలాంటి అనుమతులు, అధికారులకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారు. మరోవైపు అర్అండ్‌బీ ఆస్థలాన్ని ప్రైవేటు వాహనాలు నిలుపుకోవడానికి వినియోగించుకుంటుండటంతో వారు కూడా ఆందోళన చేశారు. ఈ తొలగింపుపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. యువశేఖర్, వృషభదేవుడు, జయ, మోహన్, నరేష్, కట్టానారాయణ, జయకృష్ణ, ప్రకాష్‌ఆచారి, విఠలాచారి, మహేష్, మన్సూర్, గంగాధర్, ఆదినారాయణ, జేసీబీ డ్రైవర్ రాము, స్థల యజమానులు దినేష్, ప్రసాద్‌లపై ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

దొంగలను గుర్తించాం: డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ శివనారాయణస్వామి, పక్కన శిక్షణ డీఎస్పీ, సీఐ, ఎస్సై

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో వరుసగా జరుగుతున్న చోరీలకు కారణమైన దొంగలను గుర్తించినట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. గురువారం కదిరి అర్బన్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణంలో వైశ్యా బ్యాంకు కాలనీ, నిజాంవలి కాలనీ, గాండ్లపెంట ప్రాంతాల్లో జరిగిన చోరీల్లో మధ్యప్రదేశ్‌లోని శివపురానికి చెందిన దొంగల గ్యాంగ్‌గా గుర్తించినట్లు తెలిపారు. గాండ్లపెంటలో జరిగిన చోరీలో బండిఆత్మకూరుకు చెందిన అంకన్నగా గుర్తించామన్నారు. దొంగల ఫొటోలు, వివరాలను విడుదల చేశారు. ప్రజలు వీరిని గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. గ్రామం వదిలి బయటకు వెళ్లే సమయంలో బంధువులు, పక్కఇంటి వారికి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటికి సమీపంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసుకోవడం, సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గుర్తించిన దొంగల ముఠాను త్వరలోనే పట్టుకుంటామన్నారు. చోరీలను నివారించేందుకు గస్తీని పెంచుతామని తెలిపారు. సమావేశంలో శిక్షణ డీఎస్పీ ఉదయపావని, సీఐ నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్జాన్ పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన దొంగ

నంద్యాల ప్రాంతానికి చెందిన దొంగలు

అక్రమంగా విద్యుత్తు సామగ్రి రవాణా

వాహనంలో గుజిరీ వస్తువుల కింద ఉన్న విద్యుత్తు తీగల కట్టలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: విద్యుత్తు సామగ్రిని గుజిరీ వస్తువుల కింద వేసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వాహనాన్ని విద్యుత్తు అధికారులు గుర్తించి పట్టుకున్నారు. తాడిపత్రి ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న ఓ గుజిరీ దుకాణానికి ఇతర ప్రాంతాల నుంచి విద్యుత్తు తీగల కట్టలు తీసుకొచ్చారని, ఇక్కడి నుంచి మరో ప్రాంతానికి వాహనంలో తరలిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 1.30 టన్నుల విద్యుత్తు తీగల కట్టలు స్వాధీనం చేసుకుని విద్యుత్తు విజిలెన్స్ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మోటార్ల వద్ద దొంగిలించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా? లేక ఇంకా ఏవైనా కారణాలు ఉన్నాయా? అని గుజిరీ యజమాని జిలాన్‌ను విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం


రామకృష్ణ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపల్లికి చెందిన రామకృష్ణ(64) బుధవారం రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుత్తి : గుత్తిలోని కర్నూలు రోడ్డులో లక్ష్మీదేవి(65) బుధవారం రాత్రి రోడ్డుదాటుతుండగా ఓ బాలుడు ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. కిందపడిపోయిన ఆమె తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబీకులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గోరంట్ల: గోరంట్ల-పుట్టపర్తి రహదారిపై నిషా గార్మెంట్స్ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుంతపల్లికి చెందిన దివ్యాంగుడు, అవివాహితుడు నరసింహారెడ్డి(50) దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలనికి చేరుకుని విలపించారు.

GUNTAKAL MUNICIPALITY

e procurement Tender Notice

S.No	e-Tender Notice No	No of works	Estimate Cost in lakhs
1	02/2025-26/GENERAL FUNDS/E3 dated : 17.07.2025 short tender	5	Rs.94.43
2	03/2025-26/ GENERAL FUNDS /E3 dated : 17.07.2025	9	Rs.111.70
3	04/2025-26/ 15th FCG /E1 dated : 17.07.2025	9	Rs.138.98
4	26/2024-25/15th 23-24/E1 dated : 17.07.2025 2nd call	1	Rs. 42.00

Further details can been seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Guntakal Municipality

బంగారు గొలుసు చోరీ

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో హనుమేశ్ నగరలో మల్లేశ్వరి అనే మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును దుండగుడు చోరీ చేశాడు. గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వచ్చి లాక్కెళ్లాడు. సీఐ మనోహర్ తెలిపిన వివరాల మేరకు హనుమేశ్ నగరలో నివాసం ఉంటున్న బాధితురాలు అదే కాలనీలో ఉంటున్న తన అక్క ఇంటికి 8.15 గంటల సమయంలో నడుచుకుంటూ బయలుదేరింది. ఆసమయంలో హెల్మెట్ ధరించిన దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. చోరీ జరిగిన ప్రదేశంలో సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని సీఐ తెలిపారు.

నీటిగుంతలో పడి పశువుల కాపరి మృత్యువాత

చెన్నమ్మ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన చెన్నమ్మ(48) అనే మహిళా పశువులు మేపుతూ జీవనం సాగిస్తోంది. బుధవారం పశువులకు నీళ్లు తాపడం కోసం ఓ వంకవద్ద గుంతలోకి తీసుకెళ్లి ప్రమాదవశాత్తు అందులోకి జారిపడి మృతిచెందింది. సాయంత్రం పశువులు ఇంటికి వచ్చినా, కాపరి రాకపోవడంతో కుటుంబసభ్యులు గ్రామశివారులో గాలించి, తోటి కాపరులతో విచారించారు. గురువారం ఉదయాన్నే గ్రామశివారులోని చెరువు సమీపంలోగల వంక వద్ద చెన్నమ్మ మృతదేహం తేలుతూ కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరాతీశారు. ఆమె భర్త కిష్టప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన పార్వతి(29) గురువారం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతి గత రెండేళ్లుగా మతిస్థిమితం కోల్పోయింది. చికిత్స చేయించినా నయం కాలేదు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త గోవిందు, పది నెలల చిన్నారి ఉన్నారు. ఎస్ఐ ఈశ్వరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

ఇన్‌ఛార్జి పశుసంవర్ధకశాఖ జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు

డాక్టర్ శ్రీలక్ష్మి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీగా సీఫ్ ఏడీఏహెచ్ డాక్టర్ శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ దామోదర్‌నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గత జూన్‌లో జేడీఏహెచ్ వెంకటస్వామి పదవీ విరమణ పొందారు. పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) డాక్టర్ సుధాకర్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీగా నియమించారు. ఈయనను పశుగణాభివృద్ధి సంస్థకు ఈవోగా ఐదేళ్లుగా పనిచేశారు. ఈనెల 14 నాటికి ఆ గడువు ముగిసింది. దీంతో మళ్లీ పశుసంవర్ధకశాఖలో ఆయనకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. అయితే ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. చేసేదిలేక డాక్టర్ సుధాకర్ సెలవులో వెళ్లిపోవడంతో ఇన్‌ఛార్జి జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించాల్సి వచ్చిందని ఆ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. పశుగణాభివృద్ధి సంస్థ ఈవోగా ఎవరినీ నియమించలేదు. అదే కార్యాలయంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినట్లు అధికారవర్గాల సమాచారం.

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు అవకాశం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం చేరబోయే విద్యార్థులకు నేరుగా ప్రవేశాలకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపల్ తిప్పేస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, ఒకేషనల్, బ్రిడ్జి కోర్సులు పూర్తి చేసిన వారు ఇందుకు అర్హులన్నారు. పాలిటెక్నిక్‌లో సివిల్, ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ కోర్సుల్లో రెండో సంవత్సరం నేరుగా చేరవచ్చునని తెలిపారు. 19న అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రవేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాజరయ్యే వారు బయోడేటాతో పాటు విద్యార్హత ఒర్జినల్ ధ్రువపత్రాలు, మూడు సెట్ల జిరాక్స్, పాస్ ఫొటోలతో హాజరు కావాలన్నారు. వీరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని, ప్రవేశ సమయంలోనే పూర్తి రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టాలెక్కని సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ!

● రూ.290 కోట్లతో అంచనా ● కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

గుంతకల్లు, గుత్తి, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద గుంతకల్లు మున్సిపాలిటీలో సమగ్ర మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు కార్యరూపం దాల్చడం లేదు. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 30 లక్షల వరకు ఖర్చు చేసి సర్వే చేశారు. ఇంజినీర్లు రూపొందించిన ఆ సర్వే నివేదికను అటకెక్కించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల్లో ఆశలు చిగురించాయి.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

గుంతకల్లులో 330 కి.మీ.లు పొడవైన, అధ్వానంగా ఉన్న మురుగు కాలువల స్థానంలో కొత్తవి నిర్మించడానికి ఇంజినీర్లు సర్వే చేసి పనులను చేయడానికి రూ. 290 కోట్లు అవసరమని ప్రణాళికను రూపొందించారు. దీన్ని మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించి నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేయాలని కోరుతూ ప్రభుత్వానికి మున్సిపాలిటీ నివేదించింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నివేదిక గురించి పట్టించుకోలేదు.

గుంతకల్లులోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డులో రైల్వే మోరీ వద్ద కాలువ దుస్థితి

క్షేత్రస్థాయిలో ఇబ్బందులెన్నో?

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలు ధ్వంసమై వర్షాలు వస్తే పరిసరాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రధానంగా సత్యనారాయణపేట రైల్వే మోరీగుండా వెళ్లే రోడ్డు, అంబమ్మగుడి కాలనీ సమీపంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డుపైకి పెద్దఎత్తున మురుగు చేరుతోంది. ఆ సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

● పాతబస్టాండ్ గుండా వెళ్లే మురుగు కాలువలో వర్షంనీరు ప్రవహించే వీలులేక ప్రధాన రహదారి మీదకు చేరుతోంది. ఏ కాలనీకి వెళ్లినా ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

● బీఎస్ఎస్ కాలనీలోని ఇళ్లలోకి మురుగు నీరు వెళ్తోందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

● గుత్తి మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి. నాసిరకంగా కాలువలు నిర్మించడంతో అవి దెబ్బతిన్నాయి. దాదాపు 100 కి.మీ.ల పొడవైన మురుగు కాలువలున్నా అన్నీ పాడైపోయాయి. ఈమధ్యనే సమగ్ర మురుగు కాలువలను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ఎమ్మెల్యే జయరాం అధికారులను ఆదేశించారు.

ప్రణాళిక తయారు చేస్తున్నాం

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలను నిర్మించడానికి సంబంధించి సమగ్ర నివేదికను తయారు చేస్తున్నాం. నివేదికను రూపొందించే పనులు పూర్తయితేనే ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. గతంలోని సర్వే నివేదిక లేదు. కొత్తగా సర్వే చేపట్టి డీపీఆర్‌ను తయారు చేస్తున్నాం.

- ఇంతియాజ్, మున్సిపల్ ఈఈ

22 నుంచి సెల్‌ఫోన్‌లో తపాలా సేవలు

హిందూపురం, న్యూస్‌టుడే: టెక్నాలజీ 2.0తో అనేక రకాల తపాలా సేవలు ఇక ఇంటి నుంచి సెల్‌ఫోన్‌లో పొందే సౌలభ్యాన్ని ఈనెల 22 నుంచి హిందూపురం డివిజన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్థానిక తపాలా డివిజన్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ టెక్నాలజీని డివిజన్ పరిధిలోని 472 తపాలా కార్యాలయాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 21న డివిజన్ వ్యాప్తంగా తపాలా కార్యాలయాల్లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సజావుగా, సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరోజు ట్రయల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా తపాలాశాఖలో కూడా వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించేందుకు 'డాక్‌సేవా' యాప్ అందుబాటులో ఉందన్నారు.

'ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది'

ఎస్కేయూ, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిల్ పేర్కొన్నారు. ఎస్కేయూ దూరవిద్య కేంద్రంలో బీఈడీ పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ కలయిక ఫులే భవన్‌లో జరిగింది. దూరవిద్య సంచాలకులు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. 15 సంవత్సరాల్లో 5 వేల మందికి పైగా ఉపాధ్యాయులు దూరవిద్య ద్వారా బీఈడీ పూర్తి చేశారన్నారు. ఇక్కడ పొందిన జ్ఞానం పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలన్నారు. సరైన బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు అందించే విజ్ఞానమే విద్యార్థులు సమాజం, దేశాభివృద్ధికి పాటుపడతారన్నారు.

తెదేపా నాయకుల నిరసన కేసు విచారణ

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై తెదేపా నాయకులు చేపట్టిన నిరసన కేసును గురువారం 2వ నంబరు ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ సాగింది. 2021లో మంగళగిరిలో తెదేపా కేంద్ర కార్యాలయంపై వైకాపా దాడికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన తెలియజేస్తూ రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంక పరిచినందుకు నాల్గో పట్టణ పోలీసులు తెదేపా నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ప్రస్తుత రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతోపాటు అప్పటి తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరితో పాటు 20 మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇద్దరు సాక్షులను విచారించారు. ఈ ఇద్దరు కూడా అప్పట్లో పెట్రోలు బంకులో సిబ్బందిగా పని చేసేవారు. ప్రస్తుతం ప్రైవేటు బస్సు డ్రైవర్, క్లీనర్లుగా పని చేస్తున్నారు. వీరిని డిఫెన్స్ న్యాయవాదులు తిరుపతినాయుడు, బెడేన్‌సాబ్‌లు విచారించారు. సాక్షులు తమకు కేసు వివరాలు తెలియవని చెప్పారు. ఈ కేసు విచారణ ఈనెల 31కు వాయిదా పడింది.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా


వేదవతి నదిలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

బెళుగుప్ప, న్యూస్‌టుడే : మండలంలోని గుండ్లపల్లి సమీపంలోని వేదవతి హగరి నది నుంచి అక్రమార్కులు యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. రాయదుర్గం, కణేకల్లు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ప్రభావంతో నదీపరీవాహక గ్రామాలు గుండ్లపల్లి, నరసాపురం, రమణేపల్లి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వంతెనకు దగ్గర్లో ఇసుకను తవ్వుతుండటంతో బ్రిడ్జికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెళుగుప్ప, రాయదుర్గం మండలాల అధికారుల ఉదాసీన వైఖరి వల్లే నిర్వాకం విచ్చలవిడిగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

ఎరువుల నిల్వ రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో రాష్ట్ర ప్రత్యేక తనిఖీ బృందం గురువారం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. హనుమాన్, సంకల్ప ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ ఏడీ సాలురెడ్డి, ఏవో నరసప్రభాపతి, డీఈవో కార్యాలయ సాంకేతిక ఏవో రాకేశ్‌నాయక్ తనిఖీలు చేపట్టారు. అక్కడి నిల్వలు, రికార్డులను పరిశీలించారు. సంకల్ప ఎరువుల దుకాణంలో పలు వివరాలు సరిగా లేకపోవడంతో రూ.77వేలు విలువైన ఎరువుల అమ్మకాన్ని నిలుపుదలకు ఆదేశాలిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు గానీ, మందులు గానీ విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తనిఖీల్లో బహిర్గతమైన అక్రమాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. వ్యవసాయ ఏడీ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్న హుండీ ఆదాయం రూ. 15 లక్షలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : నేమకల్లు ఆంజనేయస్వామి హుండీ కానుకలు గురువారం ఈవో విజయకుమార్, ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. కానుకల ద్వారా రూ. 15,14,896 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గతేడాది రూ. 15,37,990 లక్షలు రాగా ఈసారి రూ. 23,094 ఆదాయం తగ్గిందన్నారు. ఈవో దాస్, ఎంపీటీసీ చిక్కన్న, అన్నదాన కమిటీ ఛైర్మన్ తిప్పేస్వామి, మాజీ సర్పంచి హనుమంత రెడ్డి, గ్రామస్థులు చంద్రప్ప, గౌడ, రమేశ్, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓబన్న, జితేంద్ర పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని అధిగమించడానికి గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలును నడుపుతున్నట్లు డివిజన్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు చర్లపల్లి నుంచి గుత్తి మీదుగా తిరుపతికి వెళుతుందని అధికారులు చెప్పారు. తిరుపతి రైలు (07481) ఆగస్టు 3 నుంచి 24 వరకు, చెర్లపల్లి రైలు (07482) ఆగస్టు 4 నుంచి 25 వరకు ప్రయాణించనుంది. రైళ్లు కడప, తాడిపత్రి, గుత్తి, డోన్, కర్నూలు మీదుగా వెళ్లనుంది. ఈ రైలులో అన్ని మూడో తరగతి ఏసీ బోగీలుంటాయని తెలిపారు.

సామూహిక అత్యాచారానికి గురైన బాలిక ప్రసవం

రామగిరి, న్యూస్‌టుడే : రామగిరి మండలంలో ఇటీవల వెలుగు చూసిన సామూహిక అత్యాచార ఘటనలో.. బాధిత బాలిక బుధవారం రాత్రి అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఏడాది క్రితం సంచలనంగా మారిన బాలిక సామూహిక అత్యాచార ఘటనలో నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి బాధిత బాలిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి నొప్పులు రావడంతో సిజేరియన్ చేసి శిశువును బయటకు తీసినట్లు వైద్యులు తెలిపారు. మగబిడ్డ జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నట్లు వారు వివరించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని బొల్లనగుడ్డంలో వన్నూరుస్వామి (45)అనే వ్యక్తి గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు ఎస్సై నబీరసూల్ వివరాలు వెల్లడించారు. గత మూడు రోజుల నుంచి విచ్చలవిడిగా మద్యం తాగాడని తెలిపారు. అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలియజేశారు. భార్య నింగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోలే కీలకం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోల కీలక పాత్రధారులని ఆర్డీవో వసంత బాబు తెలిపారు. ఎస్వీవీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎల్‌వోలకు ఇస్తున్న శిక్షణ గురువారం ముగిసింది. ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సక్రమంగా నమోదు చేయాలన్నారు. పారదర్శకంగా ఓటరు జాబితా సవరణలు చేయాలని అధికారులకు సూచించారు. శిక్షకుడు మహేంద్ర, ఎన్నికల ఉప తహసీల్దార్ ఆంజనేయప్రసాద్, రవిశంకర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

బీఎల్‌వోలతో ఆర్డీవో వసంతబాబు, రెవెన్యూ అధికారులు

మండల ప్రభుత్వ ఖాజీ నియామకం

కణేకల్లు: మండల ప్రభుత్వ ఖాజీగా సయ్యద్ మహమ్మద్ ఖాజిం సాహెబ్ ఖాద్రి నియమితులయ్యారు. గురువారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ తెదేపా నాయకులు, మాజీ ఎంపీపీ దంపతులు ఫాతిమా ఫక్రుద్దీన్, ఎంసీ సర్మాస్ ఖాజీకి అభినందనలు తెలిపారు.

ఉచిత బస్సు పథకాన్ని విజయవంతం చేయండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు15 నుంచి ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని డిపో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆర్టీసీ సీనియర్ పర్యవేక్షణాధికారి కె. హరి సూచించారు. గురువారం రాయదుర్గం ఆర్టీసీ డిపోను తనిఖీ చేసి డిపో ఉద్యోగులు, పర్యవేక్షకులతో మాట్లాడారు. ఆర్టీసీ డిపో మేనేజరు శ్రీనివాసరావు, గ్యారేజీ ఇన్‌ఛార్జి శిరీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

ఇంటింటికీ తెదేపా శ్రేణులు

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని జంబుగుంపల గ్రామంలో మండల తెదేపా కన్వీనర్ దసనయ్య ఆధ్వర్యంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. మండల ఎస్సీ సెల్ కన్వీనర్ హనుమంతరాయుడు, ఎస్ఎంసీ ఛైర్మన్ బొమ్మలింగ, బూత్ కన్వీనర్ విజయ్, నాయకులు చంద్రాయుడు, ప్రతాప్, పాలాక్ష, సికిందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: హెచ్.సిద్ధాపురంలో రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనరు పాటిల్ మోహన్ రెడ్డి గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కర పత్రాలను పంచారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, తెదేపా గ్రామ సీనియర్ నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

ఇంటి స్థలం అమ్మ బడును: ATP హౌసింగ్ బోర్డ్ కాలనీపార్క్ వెనుక హమాలీకాలనీలో సర్వే నెం.322, ప్లాట్ నెం.326, కార్నర్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9885763347.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఉరితీసే వారినైనా చివరి కోరిక అడుగుతారు

నోటీస్ ఇవ్వకుండానే తొలగించారంటున్న నవీన్ నిశ్చల్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నేరస్థుడిని ఉరి తీసే ముందు చివరి కోరిక ఏంటని అడుగుతారు.. నాకు కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా పార్టీ నుంచి తొలగించారు.. కుటుంబానికి సైతం సమయం ఇవ్వకుండా పని చేస్తే పార్టీ నాకు పెద్ద బహుమతి ఇచ్చింది. అయినా వేరే పార్టీలో చేరను.. అధినేత జగన్‌కు విధేయుడిగా ఉంటానని, వైకాపా నుంచి తొలగింపునకు గురైన ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తొలగించడంతో తనకు ఎలాంటి నష్టం లేదని, పార్టీకే నష్టమని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు. తాను పార్టీకి వ్యతిరేకం కాదని, తొలగించడానికి కుట్రలు పన్నిన కుట్రదారులకు మాత్రమే వ్యతిరేకమని వివరించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ లాంటి బలమైన నేతను ఎదుర్కోవాలంటే స్థిరమైన, బలమైన స్థానిక నాయకుడికి టిక్కెట్ ఇవ్వకుండా, హిందూపురానికి ఎలాంటి సంబంధం లేని వారికి రెండు సార్లు ఇవ్వడమే ఓటమికి కారణమని, ఇదే విషయాన్ని పార్టీ అధినేత జగన్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక నుంచి తన తండ్రి ప్రొఫెసర్ సాయిప్రసాద్ స్మారక ట్రస్ట్ తరపున కార్యక్రమాలను నిర్వహిస్తానని, పార్టీనే తన తప్పును తెలుసుకొంటుందని, 2029 ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే వైకాపా తరపున పోటీ చేస్తానని, ఇవ్వకపోయినా పోటీ చేయడం ఖాయమని ప్రకటించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తానని ఓ విశ్రాంత పోలీసు అధికారి మోసానికి పాల్పడ్డాడు. ఈ ఘటన అనంతపురం గ్రామీణంలో చోటు చేసుకుంది. సీఐ శేఖర్ తెలిపిన వివరాల మేరకు.. ద్వారకా విల్లాస్‌కు చెందిన మధుసూదన్ పోలీసుశాఖలో ఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. ఇతడు తనకు పరిచయమున్న చాకలి రామకృష్ణ కుమారులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. అందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సమకూర్చాలని కోరాడు. కుమారులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన బాధితుడు పలు దఫాలుగా రూ.13 లక్షలు మధుసూదన్‌కు అప్పజెప్పాడు. డబ్బు తీసుకున్నప్పటికీ ఉద్యోగాలు ఇప్పించకపోగా, అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశాడు. డబ్బులు అడిగితే బెదిరింపు ధోరణిలో మాట్లాడేవాడు. మోసపోయామని గ్రహించిన బాధితుడు రూరల్ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

పయ్యావుల రాధాకృష్ణ

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్‌కు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు, బళ్లారి చైతన్య కళాశాలల వ్యవస్థాపకులు పయ్యావుల రాధాకృష్ణ (63) అనారోగ్యంతో గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందారు. ఈయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. రాధాకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఇళ్లు నిర్మించుకోకపోతే పట్టాలు రద్దు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు మంజూరై నిర్మించుకోని లబ్ధిదారులతో గురువారం తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో 1136 ఇళ్లు అసంపూర్తిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లబ్ధిదారులు రెండు నెలల్లోగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. లేని పక్షంలో కేటాయించిన పట్టాలను రద్దు చేసి, అర్హులకు పంపిణీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

కణేకల్లు, న్యూస్‌టుడే : మండలంలో ఓ యువతి(19) అదృశ్యమైంది. గురువారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఏఎస్సై శంకరరెడ్డి తెలిపారు. బాధితులు బంధువులను విచారించినా అచూకీ లభ్యం కాలేదన్నారు. ఈ మేరకు యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై వివరించారు.

దొంగలను గుర్తించాం: డీఎస్పీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో వరుసగా జరుగుతున్న చోరీలకు కారణమైన దొంగలను గుర్తించినట్లు కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి తెలిపారు. గురువారం కదిరి అర్బన్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణంలో వైశ్యా బ్యాంకు కాలనీ, నిజాంవలి కాలనీ, గాండ్లపెంట ప్రాంతాల్లో జరిగిన చోరీల్లో మధ్యప్రదేశ్‌లోని శివపురానికి చెందిన దొంగల గ్యాంగ్‌గా గుర్తించినట్లు తెలిపారు. గాండ్లపెంటలో జరిగిన చోరీలో బండిఆత్మకూరుకు చెందిన అంకన్నగా గుర్తించామన్నారు. దొంగల ఫొటోలు, వివరాలను విడుదల చేశారు. ప్రజలు వీరిని గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. గ్రామం వదిలి బయటకు వెళ్లే సమయంలో బంధువులు, పక్కఇంటి వారికి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటికి సమీపంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసుకోవడం, సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గుర్తించిన దొంగల ముఠాను త్వరలోనే పట్టుకుంటామన్నారు. చోరీలను నివారించేందుకు గస్తీని పెంచుతామని తెలిపారు. సమావేశంలో శిక్షణ డీఎస్పీ ఉదయపావని, సీఐ నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్జాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ శివనారాయణస్వామి, పక్కన శిక్షణ డీఎస్పీ, సీఐ, ఎస్సై

మధ్యప్రదేశ్‌కు చెందిన దొంగ

నంద్యాల ప్రాంతానికి చెందిన దొంగలు

అక్రమంగా విద్యుత్తు సామగ్రి రవాణా

వాహనంలో గుజిరీ వస్తువుల కింద ఉన్న విద్యుత్తు తీగల కట్టలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: విద్యుత్తు సామగ్రిని గుజిరీ వస్తువుల కింద వేసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వాహనాన్ని విద్యుత్తు అధికారులు గుర్తించి పట్టుకున్నారు. తాడిపత్రి ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న ఓ గుజిరీ దుకాణానికి ఇతర ప్రాంతాల నుంచి విద్యుత్తు తీగల కట్టలు తీసుకొచ్చారని, ఇక్కడి నుంచి మరో ప్రాంతానికి వాహనంలో తరలిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 1.30 టన్నుల విద్యుత్తు తీగల కట్టలు స్వాధీనం చేసుకుని విద్యుత్తు విజిలెన్స్ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మోటార్ల వద్ద దొంగిలించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా? లేక ఇంకా ఏవైనా కారణాలు ఉన్నాయా? అని గుజిరీ యజమాని జిలాన్‌ను విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం


రామకృష్ణ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపల్లికి చెందిన రామకృష్ణ(64) బుధవారం రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుత్తి : గుత్తిలోని కర్నూలు రోడ్డులో లక్ష్మీదేవి(65) బుధవారం రాత్రి రోడ్డుదాటుతుండగా ఓ బాలుడు ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. కిందపడిపోయిన ఆమె తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబీకులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గోరంట్ల: గోరంట్ల-పుట్టపర్తి రహదారిపై నిషా గార్మెంట్స్ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుంతపల్లికి చెందిన దివ్యాంగుడు, అవివాహితుడు నరసింహారెడ్డి(50) దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలనికి చేరుకుని విలపించారు.

GUNTAKAL MUNICIPALITY
e procurement Tender Notice

S.No	e-Tender Notice No	No of works	Estimate Cost in lakhs
1	02/2025-26/GENERAL FUNDS/E3 dated : 17.07.2025 short tender	5	Rs.94.43
2	03/2025-26/ GENERAL FUNDS /E3 dated : 17.07.2025	9	Rs.111.70
3	04/2025-26/ 15th FCG /E1 dated : 17.07.2025	9	Rs.138.98
4	26/2024-25/15th 23-24/E1 dated : 17.07.2025 2nd call	1	Rs. 42.00

Further details can been seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Guntakal Municipality

బంగారు గొలుసు చోరీ

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో హనుమేశ్ నగర్‌లో మల్లేశ్వరి అనే మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును దుండగుడు చోరీ చేశాడు. గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వచ్చి లాక్కెళ్లాడు. సీఐ మనోహర్ తెలిపిన వివరాల మేరకు హనుమేశ్ నగర్‌లో నివాసం ఉంటున్న బాధితురాలు అదే కాలనీలో ఉంటున్న తన అక్క ఇంటికి 8.15 గంటల సమయంలో నడుచుకుంటూ బయలుదేరింది. ఆసమయంలో హెల్మెట్ ధరించిన దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. చోరీ జరిగిన ప్రదేశంలో సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని సీఐ తెలిపారు.

నీటిగుంతలో పడి పశువుల కాపరి మృత్యువాత

చెన్నమ్మ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన చెన్నమ్మ(48) అనే మహిళా పశువులు మేపుతూ జీవనం సాగిస్తోంది. బుధవారం పశువులకు నీళ్లు తాపడం కోసం ఓ వంకవద్ద గుంతలోకి తీసుకెళ్లి ప్రమాదవశాత్తు అందులోకి జారిపడి మృతిచెందింది. సాయంత్రం పశువులు ఇంటికి వచ్చినా, కాపరి రాకపోవడంతో కుటుంబసభ్యులు గ్రామశివారులో గాలించి, తోటి కాపరులతో విచారించారు. గురువారం ఉదయాన్నే గ్రామశివారులోని చెరువు సమీపంలోగల వంక వద్ద చెన్నమ్మ మృతదేహం తేలుతూ కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరాతీశారు. ఆమె భర్త కిష్టప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన పార్వతి(29) గురువారం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతి గత రెండేళ్లుగా మతిస్థిమితం కోల్పోయింది. చికిత్స చేయించినా నయం కాలేదు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త గోవిందు, పది నెలల చిన్నారి ఉన్నారు. ఎస్ఐ ఈశ్వరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

రాయదుర్గం
•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : హరేసముద్రం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అవుతున్న ఉపాధ్యాయులు వాసు, బాషా సేవలు అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మాజీ సర్పంచి తిప్పేస్వామి, తెదేపా నాయకులు నటరాజు, రామకృష్ణ వారిని పూలమాల, శాలువాతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు శరత్ రెడ్డి, శ్రీనివాసులు గ్రామస్థులు విజయ్, గవెప్ప పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సర్పంచి, గ్రామస్థులు

కూటమి ప్రభుత్వంతో రహదారులకు మోక్షం

బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం గ్రామీణం: గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారాయని, వాటికి కూటమి ప్రభుత్వం మోక్షం కల్పిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గురువారం బ్రహ్మసముద్రం, పోలేపల్లి, గుండిగానిపల్లి గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. రూ.1.20 కోట్లతో వేపులపర్తి - పోలేపల్లి 3.5 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు.

✦ దేశ సరిహద్దులో విధులు నిర్వహించేందుకు వెళ్తూ రైలు ప్రమాదంలో మృతి చెందిన బ్రహ్మసముద్రానికి చెందిన లక్ష్మన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరామర్శించారు. బాధితకుటుంబానికి రూ.50వేలు అందజేశారు.

రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

పశు వైద్యశాలల్లో ఇన్‌ఛార్జిలే దిక్కు!

● బదిలీలతో స్థానాలు ఖాళీ

● మూగజీవాలకు వైద్యం దయనీయం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పశువైద్యశాలల్లో బదిలీలు జరగడంతో చాలా చోట్ల ఆయా స్థానాలు ఖాళీలుగా ఉండగా, ఇన్‌ఛార్జిలే దిక్కుగా మారారు. కొత్త వారిని నియమించక పోవడంతో సమస్య నెలకొంది. చాలా చోట్ల పూర్తిస్థాయిలో వైద్యులు లేరు. సమీపంలోని ఉద్యోగులు, సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయా ఆస్పత్రులు దాదాపు 20-50 కిలోమీటర్ల దూరం ఉండడంతో వారు వెళ్లి వచ్చేందుకే సమయం సరిపడటం లేదు. ఇక విధుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారగా పశువులకు వైద్య సేవలు దయనీయంగా మారాయి.

● పశు ఆస్పత్రులకు ఇన్‌ఛార్జి వైద్యులు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి. కాంపౌండర్లు, అటెండర్లు ఉన్నచోట్ల మాత్రమే అరకొరగా వైద్యం అందుతోంది. పోస్టులు ఖాళీ ఉన్న చోట్ల పరిస్థితి దయనీయంగా మారింది. మూగజీవాలకు వ్యాధులు సోకి ఆస్పత్రుల వద్దకు తీసుకెళ్తే పడిగాపులు కాయాల్సి వస్తోంది. వైద్యులు, సిబ్బంది లేనిచోట్ల జీవాలకు వైద్యం అందక మృత్యువాత పడాల్సిందేనని పశుపోషకులు వాపోతున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఖాళీ స్థానాలను భర్తీ చేసి పశువులకు వైద్యం అందే విధంగా చూడాలని పాడిరైతులు కోరుతున్నారు.

త్వరలోనే ఖాళీలు భర్తీ చేసే అవకాశం

ఇటీవలే బదిలీలు కావడంతోనే వైద్యులు, సిబ్బంది కొరత ఏర్పడింది. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం ఇతర ఆస్పత్రుల్లో ఉన్న వారితో సర్దుబాటు చేస్తున్నాం. త్వరలోనే ఖాళీ స్థానాలు భర్తీ చేసే అవకాశం ఉంది.

- చంద్రశేఖర్, పశు సంవర్ధక శాఖ ఇన్‌ఛార్జి ఉపసంచాలకులు

వైద్యులు, సిబ్బంది లేక మూతపడిన బెళుగుప్ప పశువైద్యశాల

పశువైద్య డివిజన్ :	వైద్యులు : 28 మందికి	సిబ్బంది : 33 మందికి	ప్రాంతీయ	పశు వైద్యశాలలు:	గ్రామీణ	గోపాలమిత్రలు :	ఆవులు :	గేదెలు :	మేకలు, గొర్రెలు :
ఉరవకొండ	15 మంది ఉన్నారు	18 మంది ఉన్నారు	వైద్యశాలలు : 8	28	పశువైద్యశాలలు : 10	57	1,34,374	82,212	1,42,43,466

విద్యార్థినులకు బాసటగా ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం గ్రామీణం : తూర్పుకోడిపల్లికి చెందిన కిష్టయ్య మృతి చెందగా ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి, పిల్లలను చదివిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట ఇచ్చారు. గురువారం వర్షను అనంతపురంలోనీ కేపీకే బీఎస్సీ నర్సింగ్‌లో, వనితను పీవీకేకే కళాశాలలో బీటెక్‌లో చేర్పించి, హాస్టల్ వసతి కల్పించారు. నాలుగేళ్ల పాటు ఫీజులు, పుస్తకాలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయించారు.

రోడ్డు విస్తరణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జాతీయ రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించాలన్న విషయంపై గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి ఆర్డీవో వసంతబాబు స్థలం పరిశీలించారు. తహసీల్దారు శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు సురేశ్‌బాబు, ఆర్ఐ సాయివంశీ, మండల సర్వేయర్ రవితేజ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సాగునీటి పథకాల గణన పక్కాగా చేపట్టాలి

కణేకల్లు: చిన్నతరహా సాగునీటి పథకాల గణనలో భాగంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ బోర్ల పరిశీలన పక్కాగా చేపట్టాలని తహసీల్దారు బ్రహ్మయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం కణేకల్లులో బోర్ల గణనపై డిప్యూటీ సర్వే అధికారి సాంబశివుడు, సహాయ గణాంక అధికారి హేమావతి వీఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం భూగర్భ జలాల అభివృద్ధికి చర్యలు తీసుకొనేలా చెరువులు, కుంటల్లో పూడిక తీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వీఆర్వోలు, పవన్‌కుమార్, రుద్రప్ప, భీమప్ప, ఫర్వీన్‌భాను పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి కొండపై వెలసిన దొణతిమ్మరాయస్వామి ఆలయ ధర్మకర్త మండలి నూతన కార్యవర్గ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారి విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే చరవాణి : 99666 79690 అనే చరవాణి నంబరుకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

అనుమతి పత్రాలు లేని వాహనాలు సీజ్

కణేకల్లు, న్యూస్‌టుడే : సరైన అనుమతి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆర్టీఓ విశ్వనాథరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం కణేకల్లులో వాహన తనిఖీ చేపట్టారు. ఆయా వాహనాలకు రూ.42వేలు జరిమానా విధించినట్లు వివరించారు.

కారంచేడు మృతులకు నివాళి

ఉరవకొండ, న్యూస్‌టుడే: కుల అహంకారంతోనే కారంచేడులో దళితులను ఊచకోత కోశారని, నలభై ఏళ్లయినా ఆ ఘటన మానని గాయంగానే మిగిలి పోయిందని ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి పేర్కొన్నారు. ఆ ఘటన జరిగిన రోజు సందర్భంగా మృతులకు గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు నివాళులు అర్పించాయి. సర్పంచి జగదీశ్, నాయకులు చెన్నరాయుడు, సోము, రాజశేఖర్, ఓబన్న, ఆనంద్‌రాజు, సురేశ్‌బాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

19న సర్వసభ్య సమావేశం

కుందుర్పి, న్యూస్‌టుడే: ఈ నెల 19న శనివారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీశంకర్ తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనాలన్నారు.

హైకోర్టు ఆదేశాలతో భూసర్వే

శెట్టూరు, న్యూస్‌టుడే : మండలంలోని అయ్యగార్లపల్లిలో రైతు రాధాకృష్ణకు సంబంధించిన భూమిని హైకోర్టు ఆదేశాలతో పోలీసుల బందోబస్తుతో గురువారం సర్వే నిర్వహించారు. గత ప్రభుత్వంలో వైకాపా నాయకులకు, రైతు రాధాకృష్ణకు సంబంధించిన భూమిపై వివాదం నెలకొంది. అన్ని ఆధారాలు ఉన్నా, భూమిని కాజేయడానికి అప్పట్లో కొందరు వైకాపా నాయకులు బెదిరించారని బాధిత రైతు ఆరోపించారు. దీంతో అన్ని ఆధారాలతో హైకోర్టుకు వెళ్లగా కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాలతోనే మా భూమిని సర్వే చేయించేందుకు ఎఫ్‌లైన్ సర్వేకు దరఖాస్తు చేశామని తెలిపారు. పోలీసుల బందోబస్తు నడుమ సర్వేనెంబరు 285. విస్తీర్ణం 28.27 ఎకరాలు సర్వే చేయించి ఆ భూమికి హద్దులు చూపించినట్లు తహసీల్దారు ఈశ్వరమ్మ, ఉప తహసీల్దారు అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. కళ్యాణదుర్గం టౌన్ సీఐ యువరాజ్, స్థానిక ఎస్సై రామ్‌భూపాల్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పోలీసుల సమక్షంలో సర్వే చేస్తున్న సర్వేయర్లు

పోలింగ్ కేంద్రాల విభజన

మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తిప్పేనాయక్

ఉరవకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల విభజనకు చర్యలు చేపట్టినట్లు ప్రత్యేక ఉప కలెక్టర్, నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తిప్పేనాయక్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 20 పోలింగ్ కేంద్రాల్లో 1200 పైగా ఓటర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రతి కేంద్రంలో 1200 ఓటర్లు ఉండేలా చూస్తూ, నూతన కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ఆయా పార్టీల ప్రతినిధులు సమ్మతించారు. సమావేశంలో తహసీల్దార్లు మహబూబ్‌బాషా, నరేశ్, ఈడీటీ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఆర్‌ఏపై అమిత్‌షాకు విద్యార్థినుల వినతి

ఉరవకొండ, న్యూస్‌టుడే: పేదలకు సేవలందిస్తోన్న ఆర్డీటీకీ ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించాలని కోరుతూ విద్యార్థినులు కేంద్ర మంత్రి అమిత్‌షాకు పోస్టుకార్డులను పంపారు. దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఉరవకొండలో 600 మంది విద్యార్థినులు ఆర్డీటీ సేవలను ప్రస్తావిస్తూ పోస్టుకార్డులు రాశారు. ఎఫ్‌సీఆర్‌ఏ సేవలు స్తంభించడంతో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాము రాసిన పోస్టుకార్డులను చూపుతున్న విద్యార్థినులు



కీ॥శే॥ సూరే శంకరప్ప గారు
రిటైర్డ్ హెడ్‌మాస్టర్, రాయదుర్గం.
స్వకుళశాలి సమాజపు మాజీ ప్రధాన కార్యదర్శి,
విద్యావర్తక సంఘం అధ్యక్షులు, రాయదుర్గం.

అంత్యక్రియలు

శ్రీ సూరే శంకరప్ప గారు మరణించారని తెలుపుటకు చింతిస్తూ.. ఆయన కళ్ళేమరం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, పైతోట ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా తన సేవలందించి, ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన శ్రీ సూరే శంకరప్ప గారి మరణం మాకు తీరనిలోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..

భార్య: సూరే గంగాబాయ్
కుటుంబ సభ్యులు

అంత్యక్రియలు: ఈరోజు మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి రాయదుర్గంలోని శాంతినగర్, రుద్రభూమిలో అంత్యక్రియలు జరుగును.

केनरा बैंक కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736: ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	నింబగల్	అనంతపురం	1500 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేది 08.08.2025 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది : 18.07.2025
ప్రదేశం : తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తిరుపతి సర్కిల్

అంతిమయాత్ర

జాతస్య హి ధ్రువోమృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ !
తస్మాత్ అపరిహార్యే ర్థేన త్వం శోచితుమర్హసి !!

కరిగే కాలంలో.. తరగని జ్ఞాపకం మీరు..
కదిలే ఆలోచనలో.. చెరగని స్మృతి మీరు.. మీకు లేదు మరణం...
మా హృదయాలలో మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం...
మంచికి, సేవాతత్పరతకు మారుపేరుగా నిలిచి, ఎంతోమందికి ఉపాధి మార్గం చూపించి, మరెందరికో ఆదర్శప్రాయులుగా నిలిచి, అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి, అజరామరమైన కీర్తి ప్రతిష్టలను సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. మీ ఆశయ సాధనలో .. ఎల్లవేళలా మీ అడుగు జాడల్లో నడుస్తూ.. మీ..

భార్య: పయ్యావుల రాధిక

కుమారులు - కోడళ్లు
పయ్యావుల విష్ణు - పయ్యావుల నలంద
పయ్యావుల సంజయ్ - పయ్యావుల పల్లవి

మరియు స్టాఫ్ & మేనేజ్‌మెంట్
శ్రీ చైతన్య విద్యాసంస్థలు,
బళ్ళారి. సెల్: 7815077777

కీ॥శే॥ డా॥ శ్రీ పయ్యావుల రాధాకృష్ణ గారు
ఛైర్మన్: శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు, బళ్ళారి
జననం: 10-06-1960, మరణం: 17-7-2025

అంతిమయాత్ర తేది: 18-7-2025 శుక్రవారం మధ్యాహ్నం 1.00 గం॥లకు మా స్వగృహం బళ్ళారి, సూర్య కాలనీ నుండి బయలుదేరి రూపనగుడి రోడ్డు నందుగల హరిశ్చంద్రఘాట్ నందు జరుగును.

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

స్వచ్ఛతే ఆరోగ్యానికి రక్ష

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : అందరి ఆరోగ్యాలు బాగుండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ప్రధానమని స్థానిక ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య అన్నారు. కళాశాలలో గురువారం అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అందరూ కలిసి కళాశాల గదుల్లో, పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్‌ను ఏరివేశారు. వైస్‌ప్రిన్సిపల్ రవిశంకర్‌రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ అధికారి నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గరిడి స్వామి ఉరుసు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని క్రిష్టిపాడులో రెండురోజుల పాటు జరుగనున్న చిన్న, పెద్ద గరిడి మౌలాలి ఉరుసు గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఏళ్లచరిత్ర ఉన్న చిన్నగరిడి, పెద్దగరిడి స్వాముల ఉరుసును ఇక్కడి ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉరుసులో భాగంగా ఎలాంటి ఘటనలు జరుగకుండా సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు పోలీసు బందోబస్తు నిర్వహించారు.

గ్రామ వీధుల్లో చిన్నపెద్దమౌలాలి స్వాములు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

శింగనమల, న్యూస్‌టుడే : ? శింగనమల ఎస్సీ కాలనీ, ఎస్టీఆర్ కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొంది. - శ్రీనివాసులు, శింగనమల
? నిదనవాడ గ్రామంలో మురుగు సమస్య పరిష్కారం కావడం లేదు. - సూర్యప్రతాప్‌రెడ్డి
✓ పైరెండు సమస్యలకు పరిష్కారం చూపుతాం. - బ్యాళ్ల, ఎంపీడీవో

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ? రేగడి కొత్తూరు గ్రామం నుంచి గోవిందపల్లి, భద్రంపల్లి, కొట్టాలపల్లి గ్రామాల మీదుగా బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి వెళ్లే 10 కిలోమీటర్ల ప్రధాన రహదారి గుంతలతో దర్శనమిస్తోంది. - లక్ష్మిరెడ్డి, గోవిందపల్లి
✓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - మద్దిలేటి, మండల ఇంజనీరు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : ? చైతన్య థియేటర్ రోడ్డు ప్రాంతంలో తాగునీరు రాక వారం రోజులైంది. - రామాంజినేయులు
✓ కుళాయిలకు తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. - సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: ? పాతకొత్తచెరువులోని శ్మశానవాటికకు వెళ్లే దారిలో పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలో మురుగు చేరుకుపోయింది. - రాముడు (గ్రామస్థుడు).
✓ మురుగు తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. - ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి

ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు

స్పందనకు వందనం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులోని మండల తహసీల్దారు కార్యాలయ ప్రహరీ కూలిపోవడంతో 'ప్రహరీ కూలినా పట్టించుకోరా' అనే శీర్షిక బుధవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో తహసీల్దారు స్పందించి ప్రహరీ నిర్మాణంతోపాటు కార్యాలయంలోని అన్ని విభాగాల్లోని గదుల్లో మరమ్మతుల నిమిత్తం ప్రతిపాదనలు పంపినట్లు తహసీల్దారు ఉషారాణి తెలిపారు. కార్యాలయంలో మరమ్మతులు చేసేందుకు రూ. 74.42 లక్షలకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఇందులో ప్రహరీ నిర్మాణానికి రూ. 24.5లక్షలు ప్రతిపాదన పెట్టామని, నిధులు వచ్చాక పనులు ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.

రిజర్వుడు స్థలాల పరిరక్షణకు నిధులు

● 110 వరకు గుర్తింపు ● కొన్ని పనులు పూర్తి

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు మున్సిపాలిటీలోని రిజర్వుడు స్థలాలను ఆక్రమణలకు గురికాకుండా కాపాడడానికి ఎమ్మెల్యే జయరాం చొరవతో అధికారులు నిధులు కేటాయించారు. పనులను గుత్తేదారులకు అప్పగించడంతో వారు పనులు చేపట్టారు. ఆయా పనులను మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, సహాయ సిటీ ప్లానర్ శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు.

మున్సిపాలిటీలో 110కి పైన రిజర్వుడు స్థలాలుంటే ఇందులో కొన్నింటికి అధికారులు గతంలో ప్రహరీలు నిర్మించారు. ఇప్పుడు రూ. 1.27 కోట్లతో 28 స్థలాల రక్షణకు పనులను ప్రారంభించామని సహాయ సిటీ ప్లానర్ చెప్పారు. స్థలాల రక్షణకోసం ఇంత పెద్దపెత్తున నిధులను కేటాయించడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు. పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

స్థలాలు కొన్నవారి గుండెల్లో గుబులు

పట్టణంలోని కొందరు మున్సిపల్ రిజర్వుడు స్థలాల్లో కొన్నింటిని కొందరు కొన్నట్లు సమాచారం. అధికారులు స్థలాల రక్షణకు చర్యలు చేపట్టడంతో స్థలాలు కొన్నవారు కొందరు మున్సిపల్ అధికారుల వద్ద తమ గోడును వెళ్లబోసుకుంటున్నట్లు తెలిసింది. అధికారులు చేపట్టిన పనుల కారణంగా మున్సిపల్ స్థలాలను అమ్మి, కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

మాజీ సైనికుల కాలనీ వద్ద ఉన్న స్థలానికి అధికారులు వేసిన కంచె

మన ఊరు.. మనదే బాధ్యత

తాడిపత్రి, న్యూస్‌టుడే: మన ఊరు.. మనదే బాధ్యతగా తీసుకుని శుభ్రంగా ఉంచుకుందామని తెదేపా కౌన్సిలర్లు, అధికారులు కాలనీల్లో తిరుగుతూ చెత్త సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్లు మాట్లాడుతూ గత నాలుగు రోజులు క్రితం మున్సిపల్ పాలక వర్గ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. దీంతో కాలనీల్లో చెత్త, మురుగు పడకేసి పేరుకుపోకూడదని ప్రైవేట్ కార్మికులను తీసుకుని పనులు చేయించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తలారి అరుణ, పేట్రావలి కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి చెత్త సేకరణ నిర్వహించి వాహనాలకు అందించారు. పట్టణ ప్రజలు బాధ్యతగా ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయకుండా వాహనాలకు మాత్రమే ఇవ్వాలని కోరారు. ఎక్కడైనా వీధి దీపాలు, మురుగు, తాగునీటి సమస్య ఉంటే సంబంధిత సచివాలయం వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తను వాహనంలో వేస్తున్న కౌన్సిలర్లు, కమిషనర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : అర్హత ఉంటే చాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. గురువారం వడియంపేట గ్రామంలో ఆమె సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలిపి కరపత్రాలు పంచారు. ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని వైకాపా నాయకులు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణ అనే వృద్ధుడికి కాలు బాగాలేక నడవలేక పోతుండటంతో ఆయన్ను పరామర్శించి వైద్య సిబ్బందిని పిలిచి అనంతపురం వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఎంపీపీ సునీత, ఎంపీడీవో సాల్మన్‌రాజు, సర్పంచు నాగార్జున, తెదేపా నాయకులు శ్రీరామిరెడ్డి, పెద్దప్పయ్య, రవీంద్ర, ఓబుళపతి పాల్గొన్నారు.

గాయంతో బాధపడుతున్న వృద్ధుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పాండు, నాయకులు శ్రీరాములు, అంజి, రాము, రమణ, వెంకటరాముడు, పుల్లన్న, జయరాం, చల్లా నాగరాజు, రామంజి, శ్రీనివాసులు, గుత్తాహరి, మధు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై జేసీ ఆరా

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని పురపాలక ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఏ సమస్యలపై ఆందోళన చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కార్మికులకు కేవలం రూ. 13వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని, ప్రస్తుతం భారీగా ధరలు పెరిగాయని చాలీచాలని వేతనంతో కుటుంబాలను పోషించలేక పోతున్నామని కార్మిక సంఘ నాయకులు తెలిపారు. ఇంకా పలు సమస్యలను తెలుసుకుని అక్కడ నుంచి ఆయన వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ, కార్మికుల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

ఉత్తమ సేవకులకు సత్కారం

రెవెన్యూ ఉద్యోగులను సత్కరిస్తున్న తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి

యాడికి, న్యూస్‌టుడే: యాడికి రెవెన్యూ కార్యాలయం పరిధిలో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన 17 మంది సిబ్బందికి తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. సీఎస్‌డీటీ సూర్యనారాయణ, నలుగురు వీఆర్‌వోలు, 12 మంది గ్రామ సర్వేయర్లు యాడికి నుంచి బదిలీపై వెళ్లగా స్థానిక సమావేశపు భవనంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. అనంతరం శాలువాలు కప్పి సత్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప, వీఆర్‌వోలు రమేశ్, దామోదర్ నాయుడు, గంగన్న, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

'చంద్రన్న మేలును రైతులు మర్చిపోరు'

నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు, న్యూస్‌టుడే : కృష్ణాజలాలను రైతులకు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవను అనంతపురం జిల్లా రైతులు మర్చిపోరని ఎమ్మెల్యే జయరాం అన్నారు. ముఖ్యమంత్రి హంద్రీనీవా కాలువకు గురువారం మల్యాల వద్ద నీటిని విడుదల చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. కాలువను ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపదికన విస్తరించి సకాలంలో నీటిని విడుదల చేసినందుకు తనకు చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు సకాలంలో ఎస్ఎస్ ట్యాంకులను కృష్ణా జలాలతో నింపాలని కోరారు.

రైతు సహకార సొసైటీ అధ్యక్షుడిగా మస్తానప్ప

గుంతకల్లు : గుంతకల్లు రైతు సహకార సొసైటీ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తెదేపా నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మస్తానప్పను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. ఎమ్మెల్యే జయరాం, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామిని మస్తానప్ప గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ సభ్యులుగా సుబ్బయ్య, శివశంకర్‌రెడ్డి నియమితులయ్యారు.



ప్రభుత్వ పాఠశాలలను శుభ్రంగా ఉంచాలి

నార్పల, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ కేంద్ర బృంద సభ్యులు రామచంద్ర తెలిపారు. గురువారం గూగూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యటించి, పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి కుళాయిల వద్ద పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం గ్రామంలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మమత, ఈవోఆర్డీ శైలజ, ఇంజినీరు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

యాడికి సింగిల్‌విండో అధ్యక్షుడిగా చలమారెడ్డి

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండల వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా గురువారం చలమారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఏడీసీసీ బ్యాంకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు చలమారెడ్డి, డైరెక్టర్లుగా ఆర్.మనోహర్ చౌదరి, పి.ఓబులేసును సంఘం కార్యదర్శి కులశేఖర్ ప్రమాణం చేయించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, అధ్యక్షుడిగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో చవ్వా గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రుద్రమ నాయుడు, పరిమి చరణ్, పేరం రవి, శ్రీహరి, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న తెదేపా నాయకులు

తిరుమలకు భక్తుల పాదయాత్ర

పామిడి, న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానానికి భావసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆరోసారి పాదయాత్ర చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం 5గంటలకు వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో పురవీధుల గుండా ప్రదర్శన చేశారు. 200 మందికి పైగా సభ్యుల బృందంతో 12 రోజులుగా సాగే పాదయాత్రకు బయలు దేరారు. ఈ యాత్రలో భావసార క్షత్రియ భజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా వెళ్తున్న భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు

వినాయక ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

గుంతకల్లు: గణేశ్ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేసే వినాయక ఘాట్‌ను నాయకులు, మున్సిపల్ అధికారులు గురువారం సాయంత్రం పరిశీలించారు. కృష్ణాజలాలు ప్రవహించే గుత్తి ఉపకాలువ, పాతగుంతకల్లులో ఘాట్‌ను నిర్మించారు. తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, నగర ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి, మున్సిపల్ ఇంజినీరు ఇంతియాజ్, తహసీల్దారు రమాదేవి, (నగర ఉత్సవ సమితి కోశాధికారి ఇల్లూరు లక్ష్మీనారాయణ, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు గుణశేఖర్, రామన్న చౌదరి పాల్గొన్నారు.

అవసరం లేని చోట వేగనిరోధకాలా?

తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వేగనిరోధకాలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాస్తవానికి వీటిని వాహనాల వేగాన్ని కట్టడి చేయడానికి ఏర్పాటు చేశారు. అయితే ఇళ్ల వద్ద అడుగడుగునా ఏర్పాటు చేయడం వల్ల వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అవసరం అనుకున్న చోటే ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రామకృష్ణను వివరణ కోరగా కాలనీలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, తాడిపత్రి

గ్రామ సింహాల బెడద తప్పించండి

పట్టణంలో కుక్కల బెడద రోజురోజుకూ అధికమవుతోంది. రాత్రిళ్లు కుక్కలు వాహనాలకు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నెలలో కనీసం పది మంది కుక్కకాట్లకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. వీటిని నియంత్రించడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడానికి కాంట్రాకు ఇచ్చామని మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్ వెల్లడించారు.

- న్యూస్‌టుడే, గుంతకల్లు

ఇసుక టిప్పర్ జప్తు

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమల మండలం తరిమెల గ్రామం నుంచి ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను జప్తు చేసినట్లు సీఐ కౌలుట్లయ్య తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా వాహనాన్ని పట్టుకొన్నట్లు వివరించారు. తరిమెల పెన్నా నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు కేసి జప్తు చేశామన్నారు.

రెండు వాహనాల ఢీ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి-గుత్తిఆర్.ఎస్. మధ్య గురువారం టిప్పర్‌ను కంటైనర్ ఢీకొంది. పత్తికొండరోడ్డులో గుత్తినుంచి గుత్తిఆర్.ఎస్. వైపు వెళుతున్న టిప్పర్‌ను కంటైనర్ వేగంగా వచ్చి ఢీకొంది. ఈఘటనలో టిప్పర్ ముందు భాగం దెబ్బతినింది. డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆర్ఐ బాధ్యతల స్వీకరణ

పెద్దవడుగూరు: పెద్దవడుగూరు మండల ఆర్ఐగా సయ్యద్ హుమీరానాజ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్ఐ లహరిక బదిలీపై కలెక్టరేట్‌కు వెళ్లగా అక్కడ పని చేస్తున్న సయ్యద్ హుమీరానాజ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆమె రెవెన్యూ గ్రామాలు, పంచాయతీలు ఎన్ని ఉన్నాయి. భూములు తదితర అంశాలపై తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ మండల ఇంజినీరుగా లక్ష్మీదేవి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఇంజినీరు వరప్రసాద్ యాడికి మండలానికి బదిలీపై వెళ్లారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహం

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదిలో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హసీనా 507 మార్కులు సాధించారు. ఈమెకు రూ.5వేలు, 481 మార్కులు సాధించిన ఆసిఫ్‌కు రూ.3వేలు, 464 మార్కులు సాధించిన వారికి రూ.2వేలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ నగదు బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. పలువురు సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

వివాహిత మృతి వివాదాస్పదం

కర్నూలు నేరవిభాగం, వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పరిధిలోని కల్లూరు పోలీసు కాలనీకి చెందిన వడ్ల అనిత (20) మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. మృతురాలి భర్త పోలీసు ఫిర్యాదులో పేర్కొన్న అంశాల మేరకు.. అనంతపురం జిల్లా పామిడికి చెందిన పోతులూరయ్య, శారదమ్మ దంపతుల కుమార్తె అనిత. ఈమెకు 12న జ్వరం రావడంతో తెలిసిన జ్వరం నివారణ మాత్రలు వాడారు. తగ్గకపోవడంతో విరేచనాలయ్యాయి. 15న సాయంత్రం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యులు చికిత్స చేసి మందులు రాసిచ్చి మరుసటిరోజు కూడా వాడమని చెప్పి పంపారు. బుధవారం సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న ఓ క్లినిక్‌లో ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు వెళ్లి సెలైన్ పెట్టించి, ఇంజెక్షన్ వేయించుకున్నారు. రాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె వణికిపోతూ అచేతనంగా పడిపోయారు. రాత్రి మళ్లీ ఇది వరకు వెళ్లిన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనిత కుటుంబసభ్యులు ఆసుపత్రి వైద్యులు సరైన చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు ఆసుపత్రిపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. డీఎస్పీ బాబూప్రసాద్‌తో పాటు ఏడుగురు సీఐలు, ఎస్సైలు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ఆందోళనను అదుపు చేశారు. భర్త నాగేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నెట్టికంటయ్యకు ఇత్తడి గజవాహనం

గుంతకల్లు గ్రామీణం : కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయానికి గజ వాహనాన్ని బళ్లారికి చెందిన జె.రామకృష్ణ అందజేసినట్లు ఆలయ ఈవో వాణి తెలిపారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, గజ వాహనానికి సంప్రోక్షణ నిర్వహించారు. ఆలయ అర్చకులు దాతల పేరిట ప్రత్యేక అర్చనలు చేశారు. వేద పండితుడు రామకృష్ణ అవధాని, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీనాథ్‌గౌడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గజవాహనానికి సంప్రోక్షణ నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు, వేద పండితులు

కార్మికుల సమస్యలపై పోరాడుదాం

గార్లదిన్నె, న్యూస్‌టుడే : కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు ఇండ్ల ప్రభాకరరెడ్డి, అఖిల భారత నాయకుడు నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ తెలిపారు. గార్లదిన్నెలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆటోస్టాండ్ జిల్లా కమిటీ సభ్యుడు చెన్నప్ప, డ్యాంరోడ్డులో ఆటోస్టాండ్‌ను ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం గార్లదిన్నె బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు.

ప్రసంగిస్తున్న సీపీఐ నాయకుడు ప్రభాకరరెడ్డి

మోకాళ్లపై నిలబడి నిరసన

గాంధీచౌక్ వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని పురపాలిక ఇంజినీరింగ్ కార్మికులు గురువారం మోకాళ్లపై నిరసన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండు చేస్తూ ఐదురోజులుగా ఆందోళన సాగిస్తున్నారు. పురపాలిక కార్యాలయం నుంచి పట్టణంలోని గాంధీ,చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నాయకులు రాజ, మురళి, ఆది, నరసింహ, సీపీఎం మండల కార్యదర్శి నిర్మల, నాయకులు మల్లేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకులకు పూర్తిస్థాయిలో నీటిని నింపుతాం

గుంతకల్లు, న్యూస్‌టుడే : వేసవిలో పట్టణ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రెండు ఎస్ఎస్ ట్యాంకులను పూర్తి స్థాయిలో కృష్ణాజలాలను నింపుతామని మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, మున్సిపల్ కార్యనిర్వాహక ఇంజినీరు ఇంతియాజ్ అన్నారు. గురువారం నీటిని శుభ్రంచేసే ప్లాంట్లతో పాటు నీటిని పంపింగ్ చేసే గదులు, విద్యుత్తు మోటార్లు, ఎస్ఎస్ ట్యాంకులను పరిశీలించారు. ఇక నుంచి పట్టణ ప్రజలకు రెండు రోజులకోసారి తాగునీటిని కుళాయిలకు సరఫరా చేస్తామని వివరించారు.

ప్లాంట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, ఎంఈ ఇంతియాజ్

వీధులు.. దుర్గంధ జాడలు

● పట్టణాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

తాడిపత్రిలోని యల్లనూరు రోడ్డు నుంచి హరిజనవాడకు వెళ్లే వీధిలో భారీగా మురుగు రహదారి మీదకు చేరుతోంది. ప్రధాన మురుగు కాలువ నుంచి నిత్యం మురుగు బయటకు వచ్చి అక్కడే ఉన్న ఇళ్లముందుకు, రహదారులపై నిల్వ ఉంటోంది. దోమలు, దుర్వాసన ఎక్కువగా వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ నాగేంద్రను వివరణ కోరగా వెంటనే కాలనీలో పరిశీలించి మురుగు సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఆశా ఆసుపత్రి పక్కవీధిలో ఇలా..

వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు పడుతున్నాయి. దీనికి తోడు మురుగు తోడు కావడంతో వీధులు కంపుకొడుతున్నాయి. ఇళ్ల ముందే మురుగు ప్రవాహం కారణంగా పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా అన్నీ పారిశుద్ధ్య చర్యలు పడకేశాయి.

-న్యూస్‌టుడే, తాడిపత్రి, గుత్తి గ్రామీణం

గుత్తిలోని ఉప్పర కాలనీలో మురుగునీటితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రోడ్డుపై మురుగు పారుతున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని కాలనీవాసులు చెబుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గుత్తిలోని ఉప్పర కాలనీలో ..

(c) eenadu

అనంతపురం

●అనంతపురం ●రాప్తాడు

నేడు లలిత కళాపరిషత్‌లో శకుని నాటకం

అనంత సాంస్కృతికం: నగరంలోని లలిత కళా పరిషత్‌లో ఈనెల 18న 'శకుని' పౌరాణిక నాటకం ప్రదర్శన జరుగుతుందని సంస్థ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది గాజుల పద్మజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో త్వరలో జరగనున్న నంది నాటకోత్సవాల్లో అనంత జిల్లా తరఫున పాల్గొననున్న ఈ నాటకానికి సంబంధించి టీజర్ ప్రదర్శన ఉంటుందని. శుక్రవారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం, అనంతపురం, రాప్తాడు, రాయదుర్గం ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర, దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, అహుడా ఛైర్మన్ వరుణ్‌బాబు పాల్గొననున్నారు.

జిల్లా రగ్బీ సంఘం నూతన కార్యదర్శి నియామకం

కె.శంకర్

అనంతపురం క్రీడలు: జిల్లా రగ్బీ సంఘం నూతన కార్యదర్శిగా కె.శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఆయన ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆర్డీటీ దివ్యాంగుల పాఠశాలలో పీఈటీ పనిచేస్తున్న శంకర్ ప్రత్యేక ఒలింపిక్స్‌ను ఎంతోమంది తీర్చిదిద్దారు. పలు దేశాల్లో జరిగిన ప్రత్యేక ఒలింపిక్స్ పోటీలకు ఆర్డీటీ దివ్యాంగుల జట్టుకు శిక్షకుడిగా వ్యవహరించారు. గత ఏడాది జిల్లాలో రగ్బీ క్రీడను పరిచయం చేయడానికి కృషి చేశారు. అనంతపురం జిల్లా రగ్బీ కార్యదర్శిగా ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో రగ్బీ క్రీడను ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరిస్తామన్నారు.

సోములదొడ్డిలో సుపరిపాలనలో తొలి అడుగు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ మండలం సోములదొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ పాములు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు, తల్లికి వందనం పథకాలను ఇంటింటా వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలను ముద్రించిన కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు అందుకుందని తెలిపారు.

చెక్కులు అందుకున్న బాధితులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆరుగురు బాధితులకు మొత్తం రూ.10,06,316 చెక్కులు మంజూరు చేశారు. గురువారం అనంతపురం కార్యాలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. వనజ, జయమ్మ, మహమ్మద్‌గౌస్, మకికరణ్, నారాయణరెడ్డి, మమత ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. వారందరికీ సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీతో పాటు బాధితులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

‘డంపింగ్‌యార్డు తరలింపునకు వైకాపా నాయకులే అడ్డంకి’

మాట్లాడుతున్న పరమేశ్వర్, సుధాకర్ యాదవ్, లక్ష్మీనరసింహ తదితరులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం నగర సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు తరలిస్తే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందో అని భావించి వైకాపా నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. డంపింగ్ యార్డు తరలింపునకు వేగంగా అడుగులు పడుతున్న సమయంలో ఈనెల 16న వైకాపా నాయకులు గ్రామస్థుల ముసుగులో ఆందోళనలు చేశారన్నారు. ఎన్నికల ముందు డంపింగ్ యార్డు తరలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణను అనేక సార్లు కలిసి విజ్ఞప్తులు అందజేశారన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ డంపింగ్ యార్డు తరలిస్తామన్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, నగర మేయర్ వసీం ఇతర వైకాపా నాయకులు ప్రజలను రెచ్చగొట్టి ఆందోళనలు చేయించడం సిగ్గుచేటన్నారు.

వేగానికి కళ్లెం వేసేదెవరు?

ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్న ద్విచక్ర వాహనాలు

- రద్దీలోనూ వాహనదారుల ఇష్టారాజ్యం
- నగరంలో నెల వ్యవధిలో ఇద్దరి దుర్మరణం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో నానాటికీ వాహనాల రద్దీ అధికమవుతోంది. ట్రాఫిక్ ఉన్న సమయంలో ద్విచక్ర వాహన చోదకులు ఇష్టారాజ్యంగా దూసుకెళ్తున్నారు. జాతీయ రహదారిని విస్తరించడంతో వాహనదారులు వేగంగా నడపడం అలవాటైంది. కొందరు పక్కవారిని పట్టించుకోకుండా ఎలా పడితే అలా వెళ్తున్నారు. కాలినడకన వెళ్లేవారు, రోడ్డు దాటుకునేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. అధిక శబ్దాలు వెదజల్లే బుల్లెట్ వాహనాలు నగరంలో గంటకు 50 కి.మీలకు మించి దూసుకెళ్తున్నాయి. మహిళలు, వృద్ధులు, తక్కువ వేగంతో నడిపేవారు బెంబేలెత్తుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడం వల్లే సంభవించాయి.

● తొమ్మిది రోజుల క్రితం కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు కూడలిలో మద్యం దుకాణం వద్ద ధర్మవరానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా, ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తున్న యువకుడు ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయాలతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

● 12 రోజుల క్రితం రఘువీరా టవర్స్ సమీపంలో ఓ వృద్ధుడు, యువతి ద్విచక్ర వాహనంపై మందుల దుకాణానికి వెళ్తుండగా, వేగంగా దూసుకెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడు మృతి చెందాడు.

నియంత్రించే వ్యవస్థలెక్కడ?

రద్దీ ప్రాంతాల్లో వేగంగా వెళ్లే వాహనాలను కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి వాటిని అదుపులోకి తీసుకుని, చోదకులకు జరిమానాలు విధిస్తుంటారు. స్పీడ్‌గన్ల ద్వారా వేగాన్ని కొలిచే అవకాశం ఉంది. అనంతపురంలో అలాంటి సదుపాయాలు లేవు. కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వేగ నియంత్రణకు ఉపయోగపడటం లేదు. గడియారస్తంభం నుంచి సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం నుంచి ఆర్ట్స్ కళాశాల, కళ్యాణదుర్గం బైపాస్, బళ్లారి బైపాస్, రుద్రంపేట బైపాస్ కూడళ్ల ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలు పరిమితి వేగాన్ని దాటి దూసుకెళ్తున్నాయి.

ప్రత్యేక దృష్టి

ఎస్పీ జగదీష్ ఆదేశాలతో అధిక వేగం, అధిక శబ్దాలు వెదజల్లుతున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రజారోగ్యానికి హాని కల్గిస్తున్న బుల్లెట్ వాహనాలు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని స్టేషనుకు తరలించి, చోదకులకు పెద్ద ఎత్తున జరిమానాలు విధిస్తున్నాం. పట్టుబడిన వాహనాలకు అమర్చిన సైలెన్సర్లను, హారన్లను తొలగిస్తున్నాం. ప్రధాన కూడళ్లలో ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై జరిమానాలు విధిస్తున్నాం. ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్ నాయక్, ట్రాఫిక్ సీఐ

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవిందనగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: ఎన్టీఆర్ మార్గ్‌లో పెద్ద లైట్లు ఒక్కటి వెలగకపోవడంతో చీకటిగా ఉంది. - మురళి
సమాధానం: కార్మికులను సమ్మెలో ఉన్నందువల్ల ఆలస్యం అయింది. వెంటనే వెలిగేలా చేస్తాం.
సమస్య: రాంనగర్ మున్సిపల్ ఆర్చీ ఎదురుగా అడ్డ రోడ్డులో చెత్త అంతా రోడ్డు మీద పడి ఉంది. - ప్రతాప్
సమాధానం: వెంటనే చెత్తను తరలించే ఏర్పాటు చేస్తాం.
(పై ప్రశ్నలకు నగరపాలక డీఈ దాక్షాయిణి, ఎంహెచ్‌ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

21న ఉద్యోగ మేళా

రుద్రంపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కోర్టు రోడ్డు సమీపంలో ఉన్న ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈనెల 21న ఎం.ఎన్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాల కొరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పల్లవి తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాలు వయసు గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సార్వత్రికవిద్య ప్రవేశాలు పెంచండి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్య కేంద్రాల్లో ప్రవేశాలు పెంచడానికి ఎంఈవోలు కృషి చేయాలని పరీక్షల విభాగం సహాయ సంచాలకులు గోవిందనాయక్ పేర్కొన్నారు. స్థానిక సైన్స్ సెంటర్‌లో మండల విద్యాశాఖాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ నెల 30 వరకూ అపరాధ రుసుం లేకుండా ప్రవేశాలకు గడువుందన్నారు. ఈ సంవత్సరం కనీసం 3 వేలు అడ్మిషన్లు చేయాలన్నారు. కోఆర్డినేటర్లు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

ఏడాదిలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది: సునీత

గంగంపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గురువారం రామగిరి మండలం గంగంపల్లిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆరా తీశారు. ప్రతి కుటుంబం నుంచి సంతృప్తి వ్యక్తమైందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, దుర్గమ్మ ఆలయానికి వెళ్లే దారిలో రూ.ఒక కోటితో సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలపారు. నసనకోట పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

● రామగిరి మండలంలో మెజార్టీ ఎంపీటీసీ సభ్యులున్నా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి అని పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికల జరిగిన ప్రతిసారి బలవంతంగా ఎంపీటీసీలను క్యాంపులకు తరలించి, తర్వాత తాము ఏదో చేసినట్లు ప్రకాశ్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. మెజార్టీ సభ్యులు మీ వైపు ఉన్నప్పుడు.. వారిపై నీకు నమ్మకం ఉంటే ఎందుకు ఎంపీపీ ఎన్నికకు హాజరు కాలేదని నిలదీశారు.

● పేదలు కష్టాల్లో ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గం తెదేపా సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి, గరిమేకలపల్లి తదితర గ్రామాలకు చెందిన బాధితులకు గురువారం వెంకటాపురంలోని నివాసంలో రూ.1.50 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

చలో విద్యుత్తు సాధను విజయవంతం చేయండి

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, గ్రేడ్-2 జేఎల్ఎంలు, బిల్ రీడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 21న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్‌గౌడ్, రాజారెడ్డి తెలిపారు. ఉద్యోగ, కార్మికుల సమస్యల సాధనకోసం చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని కోరుతూ ముద్రించిన గోడ, కర పత్రాలను గురువారం అనంతపురంలోని పాతూరు విద్యుత్తు కార్యాలయం ఆవరణలో నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నగర కార్యదర్శి కృష్ణుడు, కోశాధికారి శివకృష్ణ, రమాదేవి, కిరణ్‌కుమార్, రాము, దస్తగిరి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బుద్ధ నాటకం

కుమారుడు రాహుల్‌తో బౌద్ధ స్వీకరణ చేస్తున్న సిద్ధార్థుడు

అనంత సాంస్కృతికం: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో గురువారం రాత్రి నగరంలోని శ్రీకృష్ణ కళామందిరంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి 'బుద్ధునితో నా ప్రయాణం' తెలుగు నాటకం ప్రదర్శన ఆకట్టుకుంది. అంబేడ్కర్ పునర్జీవనం నేపథ్యంలో ప్రదర్శించిన ఈ నాటకంలో జీవితం పట్ల నూతన దృక్పథం, ఆచరణ ఎలా తీర్చిదిద్దాలో వివరించిన సన్నివేశం, బుద్ధుని జీవిత విశేషాలతోపాటు భారతదేశాన్ని మాత్రమే కాక విశ్వవ్యాపితం అయ్యేందుకు దారి తీసిన పరిస్థితులు సన్నివేశాలు ఈ నాటకంలో మన కళ్లముందు ఆవిష్కరించారు. అంబేడ్కర్ బాబాసాహెబ్ తన ఆలోచన సాధనకు బుద్ధుడితో చర్చించిన సన్నివేశం నటుల సృజనాత్మకతకు ప్రతిబింబాలుగా ప్రేక్షకుల మనసులను దోచింది. నాటకం ప్రారంభానికి మునుపు డీఆర్వో మాలోల, ఐద్వా సావిత్రమ్మ.. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు.

రూ.4.5 కోట్లతో శివాలయ పునఃనిర్మాణం

అనంత సాంస్కృతికం: నగరంలో మొదటి రోడ్డు శివాలయం జీర్ణోద్ధరణకు రూ.4.50 కోట్లు అవసరమని అంచనాలు కర్నూలు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ద్వారా విజయవాడ దేవాదాయశాఖ కమిషనర్‌కు పంపినట్లు స్థానిక ఈవో నాగేంద్రుడు తెలిపారు. పురాతన ఆలయం అయినందున చిన్నపాటి వర్షానికి సైతం ఆలయం కారుతోందని ఆలయం పునఃనిర్మాణానికి కామన్ గుడ్‌ఫండ్ ద్వారా నిధులు సేకరించి నిర్మాణం చేసేందుకు సంకల్పించినట్లు తెలిపారు. ఆ మేరకు పునఃనిర్మాణం ప్లాన్స్, రూ.4.5 కోట్ల అంచనాలు పంపారు.

తపాలా సేవలకు అంతరాయం

అరవిందనగర్: తపాలా సేవలను మరింత మెరుగుపరచేందుకు తపాలా శాఖలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ 2.0 కు మార్పు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ ఆదినారాయణ తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు అన్ని రకాల తపాలా సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. సాంకేతికత అభివృద్ధిని మెరుగుపరచే క్రమంలో తపాలా శాఖకు సహకరించాలని ఆయన వినియోగదారులను కోరారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా తపాలా శాఖలో పలు రకాల సేవలను అందించడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. ఈనెల 22 అన్ని తపాలా సేవలు అందుతాయని డివిజన్ ఎస్పీ తెలిపారు.

విద్యుత్ ఉపకేంద్రాలు, నియంత్రికలు మంజూరు చేయండి

సీఎండీ సంతోష్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ కోరారు. గురువారం తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ కార్యాలయంలో సీఎండీ సంతోష్‌రావును కలిసిన ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. నగరంలో కొత్తగా నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్లు అవసరముందన్నారు. స్థలసేకరణకు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే వివరించారు. అనంతపురం అర్బన్, 4 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 70 విద్యుత్తు నియంత్రికలు అవసరం ఉందన్నారు. అందులో కొత్తగా 35 విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, మరో 35 నియంత్రికలు లోవోల్టేజ్ సమస్య అధికంగా ఉందని వివరించారు.

‘దళితుల కేసుల్లో పోలీసుల నిర్లక్ష్యం’

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితుల కేసుల విషయంలో పోలీసులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జైభీమ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం నాయకులతో కలిసి ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గం చెట్టూరు మండలం మాకోడి గ్రామంలో గంగాధర్ అనే దళిత యువకుడిని మొహర్రంలో కొంతమంది దారుణంగా దాడి చేశారన్నారు. ఈ దాడిలో గాయపడిన గంగాధర్ విషయంలో పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు.

మంచి-చెడు స్పర్శలపై అవగాహన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థినుల పట్ల ఇతరులు అనుచితంగా వ్యవహరిస్తే చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయసేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం స్థానిక శ్రీసత్యసాయి ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శల తేడాలు గమనించాలన్నారు. 1098 ఛైల్డ్‌హెల్ప్ లైన్ గురించి గురించి లఘు చిత్రాలు ప్రదర్శించారు

మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు

సమస్యలు తీర్చితేనే సమ్మె విరమిస్తాం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లు తీర్చితేనే సమ్మె విరమిస్తామని నేతలు హెచ్చరించారు. నగరపాలక కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారానికి ఐదో రోజుకు చేరుకుంది. కార్మికులు మోకాళ్ల మీద నిలబడ్డారు. చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, బండారి స్వామి, రవి కిరణ్, నాగేంద్ర పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ పరిధిలోని నందమూరి నగర్‌కు చెందిన మేనక (42) అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య చేసుకుంది. మేనక కొంతకాలంగా గుండె, ఉబ్బసం వ్యాధులతో బాధపడుతుండేది. పలుచోట్ల చికిత్స చేయించుకున్నా తగ్గుముఖం పట్టక తీవ్ర మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెందింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంట్లో వాళ్లు నిద్రించిన తర్వాత ఉరి బిగించుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కమలానగర్ కాలువల్లో అంతా చెత్తే

జనసంచారం అధికంగా ఉన్న కమలానగర్‌లో సమస్యలపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. నగరంలోని కాలనీల్లో కమలానగర్‌కు ఓ ప్రత్యేకత ఉంది. వ్యాపార సముదాయం, గృహోపకరణాలు, తదితర వస్తువులతో పాటు మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన ఫోన్ కమలానగర్‌లో దొరుకుతుందన్న ప్రత్యేకత ఉంది. ఆ ప్రాంతంలో ప్రజలకు మాత్రం.. తీవ్ర దుర్వాసనలు వెదజల్లుతూ అధ్వానంగా మురుగు కాలువలు స్వాగతం పలుకుతున్నాయి.


కమలానగర్‌లో పోలీసు కాంప్లెక్స్‌కు వెళ్లే దారిలో మురుగు కాలువల్లో కాలువలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో మురుగు స్తంభించిపోయింది.

డీసీఎంస్ రోడ్డుకు వెళ్లే దారిలో ఉన్న మురుగు కాలువ మరమ్మతుకు చేరి మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రాత్రిళ్లు ఇళ్లల్లోకి విషపురుగులు వస్తున్నాయని కాలనీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అనంతపురం (కమలానగర్)

2003 డీఎస్సీ ఉపాధ్యాయుల నిరసన నేడు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: 57 నంబరు ఉత్తర్వులు అమలు చేసి, పాతపెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్లు మధుప్రసాద్, ఎంఎంవీ ప్రసాద్, నాగభూషణ, శ్రీనివాసులు, సాయినాథ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 16 రాష్ట్రాల్లో పాతపెన్షన్ విధానం పునరుద్ధరించారు. మన రాష్ట్రంలో కూడా ఈ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తెరపై ఈనాడు

కమలానగర్: గంగా : మార్గన్, పోలీసు వారి హెచ్చరిక, **గౌరి :** జురాసిక్ వరల్డ్, **గాయత్రి :** ఐనో వాట్ యూ డిడ్ లాస్ట్ సమ్మర్, **గౌతమి :** కొత్తపల్లిలో ఒకప్పుడు, **త్రివేణి :** జూనియర్, **నీలిమ :** ఏ మాయ చేసావె, సూపర్ మ్యాన్, **తరంగిణి :** ఎక్క, **ఎస్వీ సినిమా :** ఓ భామ అయ్యో రామ, **శాంతి :** మై బేబి, **సుధా :** కుబేర.

జిన్ ఇమాం చోటా ఖాసీం మకాన్ పీర్లు


అశ్వవాహనంపై తరలుతున్న పీర్లు

జలధికి తరలిన పీర్లు

అనంత సాంస్కృతికం: మొహర్రం పురస్కరించుకుని నగరంలో పలు ప్రాంతాల్లో నెలకొల్పిన చిన్నపీర్లు గురువారం జలధికి తరలాయి. ప్రతి చోట ఏర్పాటైన అగ్నిగుండంలో పీర్లను దించిన అనంతరం పలురకాల పుష్పాలు, ఖరీదైన నగలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. నవోదయ కాలనీ 11వ క్రాస్ అల్లావలి మకాన్‌లోని అంగార్‌వలి, అల్లావలి పేరిట ఏర్పాటైన పీర్లను (గోడా) అశ్వవాహనంపై కొలువు దీర్చి పురవీధుల్లో ఊరేగించి జలధికి తరలించారు. 80ఫీట్ రోడ్డులోని మౌలాలి మకాన్‌లో బీబీ ఫాతిమా, హజరత్ సయ్యద్ మౌలాలి పేరిట ఏర్పాటైన పీర్లకు పెద్ద సరిగెత్తు నిర్వహించారు.

చెట్లను బతికించే మార్గం చూడాలి..

అభివృద్ధి పేరిట చెట్లను కొడుతూ పచ్చదనాన్ని హరిస్తున్నారు. చెట్లను కొట్టాల్సి వస్తే ప్రత్యామ్నాయ పనులు చేయాలని ఉన్నతాధికారులు నిత్యం వాపోతున్నారు. మండలంలోని ముట్టాల, గౌరిదిండ్ల గ్రామాల్లో విద్యుత్తు లైన్ల పనుల్లో భాగంగా పెద్దపెద్ద చెట్లను నరికేస్తున్నారు. విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు చెట్లను కొట్టకుండా మరో మార్గాన్ని వెతికితే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారవుతారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఉద్యోగం పేరిట మోసం.. కేసు నమోదు

అమీర్‌పేట: ఉద్యోగం పేరిట ఓ మహిళను మోసగించి నగదు తీసుకున్న ఓ సంస్థకు చెందిన సిబ్బందిపై ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లాకు చెందిన ఎం.ముత్యాలమ్మ విద్యాభ్యాసం పూర్తి చేసిన తరువాత ఉద్యోగాన్వేషణలో భాగంగా నగరానికి వచ్చి ఎస్సార్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నారు. ఉద్యోగం కోసం తన వివరాలను జాబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. అనంతరం లాన్స్ స్టాఫ్ ఇండియా అనే సంస్థ పేరిట ఆన్‌లైన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని మెయిల్ రావడంతో ఆమె పాల్గొన్నారు. సంస్థ హెచ్‌ఆర్‌గా పేర్కొన్న సత్య అనే యువతి ఫోన్ చేసి ధ్రువీకరణ పత్రాలు పంపాలని ఆమెను కోరారు. అనంతరం జయ అనే మరో వ్యక్తి ఫోన్ చేసి కొత్త ఉద్యోగం కోసం ఖాతా తెరవాలని, ఇందుకు కొంత డబ్బు కావాలని సూచించారు. ఇలా మొత్తం రూ.69,500 వసూలు చేశారు. తిరిగి బీమా కోసం డబ్బు పంపాలని అడగడంతో అనుమానం వచ్చిన బాధితురాలు నగదు పంపలేదు. ఈ క్రమంలో వారు ఆమెకు ఉద్యోగ తిరస్కరణ లేఖను పంపారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సదరం పరీక్షలకు వచ్చి.. అదృశ్యం

అనంత నేరవార్తలు: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన సదరం ధ్రువీకరణ పత్రం పునఃపరిశీలన, పరీక్షలకు వచ్చిన కమ్మగార్ల రామకృష్ణ అదృశ్యమయ్యాడు. ఇతడు తాడిపత్రి మండలం చిన్న పొలమడ గ్రామానికి చెందినవాడు. పుట్టుకతోనే మాటలు రావు. సర్టిఫికెట్ ఉన్నప్పటికీ పునఃపరిశీలనకు అధికారులు పిలవడంతో ఆసుపత్రికి వచ్చాడు. అక్కడ నుంచి కనబడకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు టూటౌన్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు మెండుగా ఉండాలి

పట్టాభిషేకం చేసిన విద్యార్థినితో అతిథులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని ఏఎస్పీ ఎ.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలున్న వారు గొప్ప మేధావులుగా ఎదిగారని ఆయన గుర్తుచేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ నాయకులుగా ఎదగాలని ఆయన సూచించారు. గురువారం అనంతలక్ష్మి అంతర్జాతీయ పాఠశాలలో విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారికి పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతోమంది మేధావులు, శాస్త్రవేత్తలుగా ఎదిగిన వారిని పరిశీలిస్తే నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్నవారే అత్యున్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారు భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

CHANGE OF NAME

I, **KUTASULA THATHAIAH** (Old Name), (as per SSC, INTERMEDIATE, CIVIL ENGINEERING And etc.,), Residing at. D.No.4/559, Dharmabiksha Colony, Kalyanadurgam Road, Anantapuramu-515004, AP. Hereby declare that I have changed my name as **KUTASULA ARJUN** (New Name), S/o K.S.Ramu for all purposes.

(c) eenadu

యంత్రుడు.. అక్కరకు రాడు

దిష్టిబొమ్మల్లా కియోస్క్‌లు

లక్కిరెడ్డిపల్లెలో నిరుపయోగంగా దర్శనమిస్తున్న యంత్రం

లక్కిరెడ్డిపల్లె, రామాపురం, న్యూస్‌టుడే: రైతులకు స్థానికంగానే సేవలు అందించేందుకు గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. విత్తనాలు, ఎరువులు తదితరాలను ప్రభుత్వానికి ప్రతిపాదించేందుకు వీలుగా కియోస్క్ యంత్రాలను నెలకొల్పింది. ఒక్కో యంత్రం విలువ సుమారు రూ. 65 వేలు. ఇంత విలువైన వాటి నిర్వహణను ఆ తర్వాత గాలికి వదిలేశారు. దీంతో అవి ఇప్పుడు మూలకు చేరి రూ. కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా మారింది.

● వినియోగంలోకి తెస్తే మేలు: రైతులు పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు వంటివి పొందేందుకు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తుంటారు. కియోస్క్ యంత్రాలు వినియోగంలోకి వస్తే వారితో సంబంధం లేకుండా రైతులు నేరుగా తమకు కావాల్సినవి నమోదు చేసి పొందే అవకాశం ఉంటుంది. రైతు సేవాకేంద్రాల పరిధి వివిధ పంట ఉత్పత్తుల ధరలు, వాతావరణ వివరాలు తెలుసుకునే వీలుండేది. చాలా చోట్ల సంబంధిత అధికారులు వీటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించలేదు. దీంతో వినియోగించుకునే వారు లేక నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వం స్పందించి యంత్రాలను వినియోగంలోకి తెస్తే మేలని అన్నదాతలు కోరుకుంటున్నారు.

జిల్లాలో యంత్రాల ఏర్పాటు ఇలా...

డివిజన్	మండలాలు	ఏర్పాటు చేసినవి
మదనపల్లి	08	109
రైల్వేకోడూరు	04	62
రాజంపేట	03	44
రాయచోటి	04	49
వాల్మీకిపురం	05	59
పీలేరు	02	15
లక్కిరెడ్డిపల్లె	04	51
మొత్తం	30	389

సదరం.. గందరగోళం

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: సదరం ధ్రువపత్రాల తనిఖీ ప్రక్రియ మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో గందరగోళంగా మారింది. గతంలో సదరం ధ్రువపత్రం పొందిన వారికి ఇక్కడే మళ్లీ పరీక్షలు చేస్తున్నారు. వికలత్వం వివరాలు నమోదు చేస్తున్నారు. దీంతో ఆర్థో విభాగం వద్దకు దివ్యాంగులు, సహాయకులు పెద్ద సంఖ్యలో వచ్చారు. రోజుకు 50 మందికి మాత్రమే పరీక్షలు చేస్తారనే ప్రచారంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆందోళన చెందారు. పరీక్ష చేయించుకునేందుకు పోటీ పడ్డారు. ఈ క్రమంలో ఒకరినొకరు తోసుకున్నారు. ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది వారించినా ఫలితం లేకపోయింది. దీంతో ఈ ప్రక్రియ గందరగోళంగా మారింది. దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఆసుపత్రిలోని సంబంధిత వైద్యులు మాట్లాడుతూ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతమంది వస్తే అంతమందికి పరీక్షలు చేస్తామన్నారు. సంఖ్యాపరంగా ఎలాంటి నిబంధన లేదని తెలిపారు.

ధ్రువపత్రాల పరిశీలన వద్ద గుమికూడిన బాధితులు, సహాయకులు

ప్రమాదాల పెరుగుదల ఆందోళనకరం

రాయచోటి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రహదారులపై గుర్తించిన బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రమాద రహిత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. 2024 ఏడాదితో పోలిస్తే 2025లో ప్రమాదాలు, మరణాలు, క్షతగాత్రుల సంఖ్య పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల మధ్య ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేలా పోలీసు, రెవెన్యూ, మోటారు వాహనాల తనిఖీ, రోడ్లు భవనాల శాఖ, ఎన్‌హెచ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

జన హంతక రహదారులు

◆ జాతీయ మార్గాల్లో నిత్యం మృత్యు ఘోష
◆ బ్లాక్ స్పాట్స్ గుర్తించినా కొరవడిన పర్యవేక్షణ

రాయచోటి, న్యూస్‌టుడే: రాకపోకలను సులభం చేసేందుకు రహదారులు దోహద పడతాయి. వృత్తి వ్యాపారాల వృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. తద్వారా సంపదను సృష్టించి జనం బతుకులను బాగుపరుస్తాయి. అలాంటి మార్గాల్లో ఇప్పుడు నిత్యం మృత్యు ఘోష వినిపిస్తోంది. కనీస రక్షణ చర్యలు కొరవడటంతో వాటిపై ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవాల్సిన దుస్థితి తలెత్తింది. పర్యవేక్షణ కొరవడిన మార్గాల్లో మరణ మృత్యువు తాండవం చేస్తోంది. ఎందరో ఆడపడుచుల పసుపు కుంకుమలను తుడిచేస్తున్నాయి. కుటుంబాలకు పెద్ద దిక్కులను లేకుండా చేస్తున్నాయి. పిల్లల జీవితాలు మోడువారిపోయేలా మారుస్తున్నాయి. కడప- తిరుపతి ప్రధాన మార్గం అధ్వానంగా మారింది. తరచూ ప్రమాదాలతో మృత్యుఘోష వినిపిస్తోంది. గత ఏడు నెలల వ్యవధిలో 30 మందికి పైగా మృత్యువాత పడగా.. వందల మంది క్షతగాత్రులుగా మిగిలారు.

రెడ్డిపల్లె చెరువు కట్ట వద్ద ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదంలో తొమ్మిది మంది కూలీలు మృతిచెందారు

కీలక మార్గాలపై ఉపేక్ష ఏల!

ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలను కలుపుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లే మార్గాలు జిల్లా నడి బొడ్డున ఉన్నాయి. ఇవన్నీ కడప- చెన్నై, చిత్తూరు- కర్నూలు, కడప- బెంగళూరు, అనంతపురం- తిరుపతి ప్రధాన రహదారులన్నీ జాతీయ రహదారులు. తిరుమల పుణ్యక్షేత్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఈ మార్గాల్లో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంతటి కీలక జాతీయ రహదారులపై రాత్రి వేళ గస్తీ లేకపోయింది. వాహనాల వేగంపై అదుపు కానరావడం లేదు. కొన్నిచోట్ల గుంతలకు తక్షణ మరమ్మతులు చేయడం లేదు. ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు హడావుడి చేసి ఆ తర్వాత చేతులు దులిపేసుకుంటున్నారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించినా అక్కడ ప్రమాదాల నియంత్రణకు ఎలాంటి చర్యలు ఉండడం లేదు. రెడ్డిపల్లి చెరువుకట్ట అర కిలో మీటరు మేర ఉన్నప్పటికి ఇరువైపులా రక్షణ గోడలు లేవు. కట్ట మలుపు వద్ద ఏటా పదుల సంఖ్యలో యాత్రికులు, ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.

ఆ ప్రదేశాల్లో బహు పరాక్

ప్రమాదాలు ఎక్కువగా కొన్ని ప్రదేశాల్లోనే చోటు చేసుకుంటున్నాయి. ఇవీ ఆ ప్రదేశాలు...

● కడప- చిత్తూరు జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్ రోడ్డు, రామాపురంలోని మదేరపల్లి, చిట్లూరు, గంగనేరు క్రాస్, సంబేపల్లి మండలంలోని దేవపట్ల మిట్ట, కలకడ క్రాస్, కలకడ, పీలేరు సరిహద్దు ప్రాంతం కల్లూరు.

● అనంతపురం- తిరుపతి మార్గంలోని వాల్మీకిపురం, కలికిరి ప్రదేశాలు
● కడప- బెంగళూరు రహదారిలోని రాయచోటి ఏజీగార్డెన్, వండాడిక్రాస్, కేశాపురం, అంగళ్లు, మదనపల్లె రాష్ట్ర సరిహద్దు ప్రదేశాలు.

● కడప- తిరుపతి మార్గంలోని బాకరాపేట, ఒంటిమిట్ట, కనుమలోపల్లి, నందలూరు చెక్‌పోస్టు, రాజంపేట మండల ఊటుకూరు మలుపు, రెడ్డిపల్లిచెరువు కట్ట, ఓబులవారిపల్లి క్రాస్, మంగంపేట, మాధవరంపోడు, బాలుపల్లి, కుక్కలదిడ్డి.

మార్గాలకు ఇక మహర్దశ

◆ మరమ్మతులు, నిర్మాణానికి నిధులు

మదనపల్లె పట్టణం, గ్రామీణ, నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహణను గాలికొదిలేసింది. మోకాలి లోతు గోతులు ఏర్పడినా తట్ట మట్టి పోసింది లేదు. గుంతల దారుల్లో రాకపోకలు సాగించేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్య పరిష్కారంపై దృష్టిసారించారు. రహదారులపై ఉన్న గుంతలు పూడ్చి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా నిధులూ మంజూరు చేయిస్తున్నారు. దీంతో మదనపల్లె ర.భ. శాఖ ఈఈ పరిధిలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

వశిష్ట పాఠశాల సమీపంలో గుంతలు పడిన నిమ్మనపల్లె రహదారి.. ఇటువంటి వాటికి త్వరలో మరమ్మతులు చేపట్టనున్నారు..

● 12 కల్వర్టులు.. రూ. 112 కోట్లు: కల్వర్టులు నిర్మించడానికి కూడా ర.భ. శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. మూడు నియోజకవర్గాల్లోని 12 దెబ్బతిన్నాయని.. నిర్మించేందుకు రూ. 112 కోట్లు అవసరమని నివేదించారు. నిమ్మనపల్లె మండలం కేంద్రం నుంచి వాల్మీకిపురం వెళ్లే రహదారిలో బాహుదా నదిపై ఉన్న కల్వర్టు దెబ్బతింది. నిర్మాణానికి రూ. 12 కోట్లు అవసరమని అందులో పేర్కొన్నారు. ఈ విషయమై ర.భ. శాఖ ఈఈ అరవింద దేవి మాట్లాడుతూ.. ఇప్పటికే మంజూరైన రూ. 21.50 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేయించడానికి టెండర్లు పిలుస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

● మొత్తం 1,264 కి.మీ.లు: మదనపల్లె రోడ్లు భవనాల శాఖ పరిధిలో మొత్తం 1,264 కి.మీ. మేర తారు రోడ్లు ఉన్నాయి. ఇందులో 700 కి.మీ ఇరవై సంవత్సరాలు పైబడినవి. ఇలాంటివి పటిష్ఠతను కోల్పోయి వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉండవు. మరో 400 కి.మీ వరకు రోడ్లు దెబ్బతిన్నాయి. వీటి మరమ్మతులకు నాబార్డ్ కింద రూ.11.50 కోట్లు, ఎంపీహెచ్ ప్లాన్ కింద రూ. 10 కోట్లు మంజూరయ్యాయి. ఎంపీహెచ్ నిధులను వినియోగించి మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం నారిగానిపల్లె రోడ్డు, తంబళ్లపల్లె నియోజకవర్గంలో హార్సిలీహిల్స్‌కు వెళ్లే రోడ్డు, పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం నగిరిపల్లె రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మదనపల్లె- రామసముద్రం, మదనపల్లె- నిమ్మనపల్లె రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు.

తిరుపతి- చర్లపల్లెకు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తిరుపతి- చర్లపల్లె మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలు(07481)ను ఆగస్టు మాసంలో నడపనున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఆగస్టు 3, 10, 17, 24 తేదీల్లో ఉంటుందని పేర్కొన్నారు. తిరుపతిలో రాత్రి 9.10 గంటలకు బయలుదేరి రాజంపేటకు రాత్రి 10.45, కడప 11.30 గంటలకు, ఎర్రగుంట్లకు అర్ధరాత్రి 12.20కి చేరుకుని తాడిపత్రి, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల్, వనపర్తి రోడ్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, ఉందానగర్, కాచిగూడ మీదుగా చెర్లపల్లెకు మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుందని వివరించారు. తిరుగు ప్రయాణంలో ప్రత్యేక రైలు(07482) ఆగస్టు 4, 11, 18, 25 తేదీల్లో చర్లపల్లె నుంచి తిరుపతికి వెళ్లనుందని తెలిపారు. చర్లపల్లెలో రాత్రి 7.20 బయలుదేరి ఎర్రగుంట్లకు తెల్లవారుజామున 4.40, కడప 5.25కు, రాజంపేట 6.30 గంటలకు చేరుకుని తిరుపతి మంగళవారం ఉదయం 9.30 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో కోరారు.

రోగులతో దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు

ములకలచెరువు, కురబలకోట, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రోగులు, ప్రజలతో వైద్యాధికారులు మానవతా దృక్పథంతో మెలగాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచించారు. కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. దస్త్రాలు తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. రోజూ ఆసుపత్రికి ఎంతమంది చికిత్సకు వస్తున్నారు.. అందిస్తున్న చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతున్నది లేనిదీ ఆరా తీశారు. పనితీరు, సేవలపై ప్రజల నుంచి ముఖ్యమంత్రి కార్యాలయం అభిప్రాయాలు సేకరిస్తోందని, దురుసు ప్రవర్తనపై ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీహెచ్‌సీని నెలకోసారి తహసీల్దార్, ఎంపీడీవోలు పరిశీలించాలని సూచించారు. అనంతరం కురబలకోటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ ధనుంజయులు, డాక్టర్ చక్రపాణి సిబ్బంది ఉన్నారు.

ఆసుపత్రిలో దస్త్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

ఇదేం పని నాయనా!

● భూములు బొక్కిన ఎమ్మెల్సీ తమ్ముడు
● స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

నాయనపల్లె వద్ద భూముల చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్ తదితరులు

ఈనాడు, కడప: జగన్ రాజ్యంలో ఊరికొక భూబకాసురుడు తయారయ్యాడు. అధినేత ఆశీస్సులతో జనం భూములను లెక్కపెట్టలేనంతగా మింగేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వందల ఎకరాల్లో పాగా వేశారు. ఈ విషయంలో కొందరు ప్రజాప్రతినిధులు ఇంకొన్ని ఆకులు ఎక్కువ చదివారు. ప్రజా ప్రయోజనాన్ని గాలికొది స్వార్థానికి పెద్దపీట వేసుకున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆక్రమిత భూముల్లో ఏకంగా ఎస్టేట్‌లు నిర్మించుకున్నారు. ఈ తరహా వ్యవహారంలో వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సోదరుడు, కాశినాయన జడ్పీటీసీ సభ్యుడు డి.సత్యనారాయణరెడ్డికి ఇప్పుడు భంగపాటు ఎదురైంది. అధికారంలో ఉండగా బొక్కిన భూములను రెవెన్యూ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు.

● విద్యుత్తు సర్వీసులు.. అరటి తోటలు: కాశినాయన మండలం నాయనపల్లె వద్ద సర్వే నంబరు 130, 129/1, 217 సర్వే నంబర్లలో 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూముల్ని జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, మరికొందరు ఆక్రమించుకుని ఎస్టేట్ నిర్మించుకున్నారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ అధికారులు గత ఏప్రిల్‌లో సర్వే నిర్వహించారు. దాదాపు 316.5 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు గుర్తించారు. అతనితో పాటు బినామీల ఆధీనంలో దాదాపు 500 ఎకరాల వరకు ఉన్నట్లు గుర్తించారు. ఆక్రమిత భూముల్లో అరటి తోటల సాగు చేపట్టారు. జలకళ కింద బోర్లు ఏర్పాటు చేయించుకున్నారు. ఎస్పీడీసీఎల్ నుంచి విద్యుత్తు సర్వీసులు కూడా అక్రమంగా తీసుకున్నారు. సర్వేలో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్‌కు బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ నివేదించారు.

● హెచ్చరిక బోర్డుల ఏర్పాటు: వైకాపా నేత భూదందాను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించారు. భూముల్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఆర్డీవోతో పాటు తహసీల్దార్ తదితర రెవెన్యూ బృందం భూముల్లోకి గురువారం ప్రవేశించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసింది. వ్యవసాయ విద్యుత్తు సర్వీసులను తొలగించడంతో పాటు ఇకపై భూముల్లోకి ప్రవేశించే పక్షంలో పోలీసు కేసు పెట్టాలని సిబ్బందిని ఆర్డీవో ఆదేశించారు. యంత్రాలు భూముల్లోకి వచ్చే పక్షంలో సీజ్ చేయాలని, పంటల సాగుకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో ఎస్టేట్‌కు రెవెన్యూ యంత్రాంగం తాళం వేసినట్లైంది.

నమ్మించి నట్టేట ముంచారు

◆ బోర్డు తిప్పేసిన బెంగళూరు సంస్థపై ఫిర్యాదు
◆ నిర్వాహకుడితో పాటు పలువురిపై కేసు
◆ కార్యాలయ సిబ్బందిలో మాజీ వాలంటీరు

బాధితులతో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: బెంగళూరుకు చెందిన ఓ సంస్థ పత్రాల్లో సక్రమంగా అంకెలు నింపి ఇస్తే సొమ్ములంటూ ప్రచారం చేసింది. అంగళ్లతో పాటు, మరికొన్నిచోట్ల కార్యాలయాలను ఏర్పాటు చేసుకుని.. సిబ్బందిని నియమించుకుంది. సభ్యులుగా చేరడంతో పాటు.. చేర్పించిన వారికీ డబ్బులిస్తామంటూ పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడింది. తీరా నగదు ఇవ్వకుండా సాకులు చెబుతుండటంతో తాము మోసపోయామంటూ గుర్తించారు. న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై పోలీసులు కదిలారు. మదనపల్లె గ్రామీణ సీఐ సత్యనారాయణ, ఎస్సై దిలీప్ కుమార్‌లు గురువారం కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

● వేల సంఖ్యలో బాధితులు: కురబలకోట మండలం అంగళ్లలో ఎలైట్ క్రూస్ డేటా సొల్యూషన్ పేరుతో ఏర్పాటు చేసిన సంస్థలో మదనపల్లె, కురబలకోట, ములకలచెరువు, వాల్మీకిపురం, పీలేరు, గుర్రంకొండ, రాయచోటితో పాటు చిత్తూరు జిల్లా పుంగనూరు, చౌడేపల్లె, సదుం, సోమల, పెద్దపంజాణి మండలాలకు చెందిన మహిళలు, విద్యార్థులను సభ్యులుగా చేర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ప్రాంతం నుంచి కూడా కొందరిని చేర్చుకున్నారు. ప్రస్తుతం సదరు సంస్థ చేతిలో మోసపోయిన బాధితుల సంఖ్య సుమారు మూడు వేల వరకు ఉంటుందని అంచనా. వీరి నుంచి దాదాపు రూ.కోటి వరకు వసూళ్ల చేసినట్లు తెలుస్తోంది.



న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు

● ప్రత్యేక బృందం ఏర్పాటు: సదరు సంస్థలో అంగళ్లకు చెందిన మాజీ వాలంటీర్ అమానుల్లా, అతని కుటుంబ సభ్యులు సిబ్బందిగా పని చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు బెంగళూరుకు చెందిన వేర్‌హౌస్ మెటీరియల్ స్టాక్ ప్రైవేట్ లిమిటెడ్ ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకుడు పి.వినోద్ కుమార్‌తో పాటు కురబలకోట మండలం పగడాలవారిపల్లెకు చెందిన సుగుణ మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం అంగళ్లలో ఆ సంస్థ అద్దెకు తీసుకున్న గదులను పరిశీలించారు. బాధితుల నుంచి రసీదులు, చరవాణి ద్వారా పంపిన డబ్బుకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఈ విషయమై సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. సంస్థలో పనిచేస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు చెప్పారు. బెంగళూరుకు చెందిన వినోద్‌కుమార్ బ్యాంకు ఖాతాలు, ఏమైనా స్థలాలు, సంస్థలు కొనుగోలు చేశారా అనే విషయమై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు ఓ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.

వంటకు ఉండదు బిల్లుల తంటా

◆ అంగన్‌వాడీలకు త్వరలో ఇండక్షన్ స్టవ్‌లు
◆ ప్రతిపాదనలు పంపిన జిల్లా అధికారులు

తిమ్మాపురం అంగన్‌వాడీ కేంద్రంలో వంట చేస్తున్న సహాయకురాలు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం గ్యాస్ పొయ్యిలపై వంట సిద్ధం చేస్తున్నారు. కొన్నిచోట్ల సదరు బిల్లులు సకాలంలో అందక కట్టెలను ఆశ్రయిస్తున్నారు. కొందరు అప్పులు చేసి సిలిండర్లు తెచ్చుకుంటున్నారు. ఈ సమస్యను తీర్చడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వంట తయారీకి విద్యుత్తు ఆధారంగా పనిచేసే ఇండక్షన్ స్టవ్‌లు అందించేందుకు నిర్ణయించింది.

వంట సామగ్రి సైతం: విద్యుత్తు స్టవ్ ఉపయోగించడానికి అవసరమైన వంట పాత్రల పంపిణీకి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్తు స్టవ్‌ల వినియోగంతో సిబ్బందికి పనిభారం కూడా తగ్గుతుంది. ఈ విషయమై ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి మాట్లాడుతూ.. ఇండక్షన్ స్టవ్‌ల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు.

● జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల సమాచారం...
● ప్రధాన కేంద్రాలు: 1,858 ● మినీ కేంద్రాలు: 417
● గర్భిణులు: 9,287 మంది ● బాలింతలు: 7,653
● 3 - 4 సంవత్సరాల్లోపు పిల్లలు 44,811
● 4 - 6 ఏళ్లలోపు చిన్నారులు 51,842

మన కడప.. స్వచ్ఛ గడప



కడప నగరపాలక, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో కడప నగర పాలక సంస్థకు మెరుగైన ర్యాంకులు దక్కాయి. జాతీయ స్థాయిలో 31వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో విశాఖపట్టణం, రాజమహేంద్రవరం తర్వాత మూడో స్థానాన్ని దక్కించుకుంది. 3- 10 లక్షల్లోపు జనాభా గల పెద్ద నగరాల్లో చేపట్టిన సర్వేలో ఈ ర్యాంకులు లభించాయి. ఇంటింట చెత్త సేకరణలో 100 శాతం, చెత్త సేకరణ దశలోనే తడి చెత్త, పొడి చెత్తగా(సెగ్రిగేషన్) వేరు చేసే అంశంలో 48 శాతం పనితీరును కనబరిచింది. గార్బేజ్ రహిత నగరాలకు(జీఎఫ్‌సీ) ఇచ్చే రేటింగ్‌లో సింగిల్ స్టార్‌ను, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన(ఓఎఫ్‌డీ) అంశంలో డబుల్ స్టార్ రేటింగులను సాధించింది. రాష్ట్ర స్థాయిలో కడప మూడో స్థానంలో నిలవడంపై కమిషనర్ మనోజ్‌రెడ్డి, వైద్యాధికారి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలోనూ మెరుగైన ర్యాంకును సాధించడానికి ఇప్పటి నుంచి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాలోని కొన్ని పురపాలకాలు మెరుగైన ఫలితాలు సాధించగా.. మరికొన్ని వెనుకబడి ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలోని నగర, పురపాలక సంస్థలు.. ర్యాంకులు...

నగర, పురపాలక సంస్థ	జాతీయ స్థాయి ర్యాంకు	రాష్ట్ర ర్యాంకు	ఇంటింట చెత్త సేకరణ (శాతం)	సెగ్రిగేషన్	జీఎఫ్‌సీ	ఓడీఎఫ్ స్టార్లు
కడప	31	03	100	48	01	02
పులివెందుల	368	12	68	32	–	02
రాయచోటి	518	25	60	22	–	01
ప్రొద్దుటూరు	626	43	70	11	–	ఓడీఎఫ్
మదనపల్లి	708	70	75	29	–	ఓడీఎఫ్
యర్రగుంట్ల	1,314	72	76	09	–	ఓడీఎఫ్
బద్వేల్	722	75	70	35	–	ఓడీఎఫ్
రాజంపేట	1,428	95	78	01	–	01
జమ్మలమడుగు	1,460	102	74	30	–	01
మైదుకూరు	1,462	104	57	21	–	01
కమలాపురం	1,508	117	77	24	–	ఓడీఎఫ్

పచ్చి మిర్చి.. కొనబోతే కళ్లు తేలేసి

పక్షం రోజుల్లో కిలో రూ.100కి చేరిన ధర

లింగాల, న్యూస్‌టుడే: పచ్చి మిర్చి ధర ఘాటెక్కింది. బహిరంగ విపణిలో కిలో పక్షం రోజుల కిందట రూ.20 పలికింది. ప్రస్తుతం రూ.100కు చేరింది. కొనబోతే వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. నిన్నటి వరకు అంతగా ధరలు లేకపోవడంతో పలువురు రైతులు తోటలను తొలగించారు. ఇప్పుడు అనూహ్యంగా పైకి ఎగబాకడంతో దిగుబడులు సాధించిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వేముల, వేంపల్లె, సింహాద్రిపురం, తొండూరు మండలాలతో పాటు నల్లపురెడ్డిపల్లె, అంబకపల్లె, నల్లగొండువారిపల్లె, మురారిచింతల, లింగాల, ఇప్పట్ల, యరమరెడ్డిపల్లె, ఎగువపల్లె, దిగువపల్లె, కోమన్నూతల గ్రామాల్లో పచ్చి సాగు ఎక్కువ. ఎకరా పచ్చి మిర్చి సాగుకు సేద్యం, నారు, కలుపుతీత, మందుల పిచికారీ, సేంద్రియ ఎరువులు, సస్యరక్షణ మందులకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. 150 నుంచి 200 బస్తాల దిగుబడులు వస్తాయి. ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచి దిగుబడులు రాగా వ్యాపారులు 53 కిలోల బస్తా రూ.500 కొనుగోలు చేశారు. తరుగు, సంచి పేరుతో 300 గ్రాముల వరకు ఉచితంగా వారికి రైతులు ఇవ్వాల్సి వస్తోంది. జులై మొదటి వారం నుంచి మొదటి కోతలో నాణ్యమైన ఉత్పత్తులు ఉండటంతో బస్తా రూ.3 వేలు పలకగా.. రెండో కోతలో రూ.2,500 పలుకుతోంది.

మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసిన పచ్చిమిర్చి దిగుబడులు

(c) eenadu

ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోలు కీలకం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోలు కీలకమని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ చెప్పారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గంలోని బీఎల్‌వోలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. అలాగే జాబితాలో ఓటర్ల తొలగింపు ప్రక్రియ ఎన్నికల నిబంధనల మేరకు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి, విద్యుత్తు సౌకర్యాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ రాఘవేంద్ర, మాస్టర్ ట్రైనర్ హరికుమార్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో డ్రై వరి సాగు ఎంతో మేలని, దీంతో పాటు మిశ్రమ పంటల సాగు చేపట్టి మంచి దిగుబడులు పొంది అధిక ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ అన్నారు. వాల్మీకిపురం మండలం అయ్యావారిపల్లెలో గురువారం మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య పర్యవేక్షణలో ప్రయోగాత్మకంగా 20 సెంట్ల భూమిలో వరి, టమాట, మిరప, ఉల్లి, బంతిపూలు, మొక్కజొన్న, ఆముదం, ముల్లంగి, బీరకాయ, కాకరకాయ, కీర, సొరకాయ, పాలకూర, క్యారెట్, బెండకాయ, గోరు చిక్కుడు, మెంతులు, తదితర 21 రకాల పంటలను మిశ్రమ సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇన్‌ఛార్జి స్వాతి మిశ్రమ సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రెడ్డయ్య, సాహితి, రైతులు పాల్గొన్నారు.

సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పోలీసుల సమక్షంలో ప్రేమ జంటకు వివాహం

కంభంవారిపల్లె, రొంపిచెర్ల, న్యూస్‌టుడే: ప్రేమ జంటకు పోలీసులు వివాహం చేసిన ఘటన చిత్తూరు జిల్లా రొంపిచెర్ల పోలీస్‌స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. కంభంవారిపల్లె మండలం మహల్‌రాజుపల్లెకు చెందిన వంశీ, నందిని కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల తిరుపతిలో పెళ్లి చేసుకున్నారు. కులాంతర వివాహం కావడంతో అమ్మాయి కుటుంబసభ్యులు వ్యతిరేకించారు. దీంతో గ్రామం వదిలి తిరుపతి వెళ్తుండగా బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న రొంపిచెర్ల పోలీసులకు చిక్కారు. వారిని విచారించడంతో తమకు రక్షణ కల్పించాలని ప్రేమికులు.. సీఐ సూర్య నారాయణ, ఎస్సై సుబ్బారెడ్డిని వేడుకున్నారు. విచారణకు ఇద్దరి తరఫున కుటుంబసభ్యులను గురువారం స్టేషన్‌కు పిలిపించి పోలీసుల సమక్షంలో పూలమాలలు మార్పించారు. రక్షణ కోసం కేవీ పల్లె పోలీసులకు సమాచారం అందించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

కలకడ, న్యూస్‌టుడే : తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలకడ మండలంలోని దండుబీడు ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ నాయకులతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు స్పందించి స్థానిక పంచాయతీ కార్యదర్శితో దేవేంద్రతో మాట్లాడి ట్యాంకరును ఏర్పాటు చేసి ప్రజలకు నీటి వసతి కల్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాంబశివ, వెంకటేష్, నరసింహులు, ప్రజలు పాల్గొన్నారు.

కలకడ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న సీపీఐ నాయకులు, ప్రజలు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tractor for Sale 1) AP39UR4337 - New Holand 3230 Model-2023. 2) AP40BR8927 - TAFE MF 6028 Model-2023 ఎక్కడ ఎలా ఉన్న కండిషన్‌లో అమ్మకమునకు కలదు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, కడప Cell: 8500667209, 9440909832.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

FACULTY/ TEACHERS

శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయ, తిరుపతి CBSE సంస్థలో పనిచేయుటకు మహిళా వైస్ ప్రిన్సిపాల్ (CBSE పాఠశాల అనుభవం అవసరం) హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ రెసిడెన్షియల్ మహిళా వార్డెన్ జీతం అనుభవానికి అనుగుణంగా ఉంటుంది. ✆ 7997555530, 7997557999, 9000256532.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అలంకారప్రాయంగా సౌర తాగునీటి పథకాలు

సాంకేతిక లోపాలు, మరమ్మతుల్లో జాప్యం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపాలని దశాబ్దం కిందట అప్పటి తెదేపా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సౌర జలధార పథకాలను ఏర్పాటు చేయాలని ముందుకొచ్చారు. గుత్తేదారుతో చేసుకున్న నిర్వహణ ఒప్పందం ముగిసింది. మరోవైపు సాంకేతిక లోపాలతో చాలాచోట్ల తాగునీటి పథకాలు పనిచేయడం లేదు. పల్లెసీమల్లో అలంకారప్రాయంగా ఉంటున్నాయి. కాసుల కటకటతో మరమ్మతులకు నోచుకోలేదు.

★ ఉమ్మడి కడప జిల్లాలో తాగేందుకు గుక్కెడు నీరు లభించని మారుమూల గ్రామాల్లో సౌర విద్యుత్తును అనుసంధానం చేసి రక్షిత జలాలను సరఫరా చేయాలని గత తెదేపా ప్రభుత్వం సంకల్పించింది. జాతీయ గ్రామీణ తాగునీటి కార్యక్రమం (ఎన్ఆర్‌డీడబ్ల్యూపీ)లో పనులు చేపట్టాలని అనుమతిచ్చారు. ఈ మేరకు 2015 జులై 16న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారుల పర్యవేక్షణలో ఎంపిక చేసిన గ్రామాల్లో పనులు చేపట్టాలని పచ్చజెండా ఊపారు. త్రీ ఫేస్ విద్యుత్తు అందుబాటులో లేని ఎస్సీ, ఎస్టీ ఆవాస ప్రాంతాలు, నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న, నిల్వ చేయడానికి ట్యాంకుల్లేని పల్లెల్లో శ్రీకారం చుట్టారు. ఇందుకోసం రూ.2.45 కోట్లు ఖర్చు చేయాలని ఆమోదం లభించింది. ఒక్కో యూనిట్ విలువ రూ.4.90 లక్షలు. తొలి విడతలో ఒంటిమిట్ట, సిద్దవటం, అట్లూరు, బద్వేలు, బి.కోడూరు, బ్రహ్మంగారిమఠం, మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పుల్లంపేట, చిట్వేలి, నందలూరు, ఓబులవారిపల్లె, పెనగలూరు, వీరబల్లి, సుండుపల్లి, రాయచోటి, చిన్నమండెం, రామాపురం మండలాలను ఎంపిక చేశారు. మొదటి విడతలో 50 గ్రామాల్లో గొట్టపు బావి తవ్వించారు. భూగర్భం నుంచి నీటిని తోడేందుకు మోటార్లను అమర్చారు. గొట్టాలను వేశారు. ఆయా గ్రామాల్లో నివాసం ఉంటున్న జనాభాను పరిగణనలోకి తీసుకొని 500, వెయ్యి, రెండు వేల లీటర్ల నీరు నిల్వ సామర్థ్యం ఉన్న సింటెక్స్ ట్యాంకులను పెట్టారు. సౌర విద్యుత్తును అనుసంధానం చేశారు. కొన్ని నెలల పాటు ప్రజలకు నీరందించాయి. వాస్తవంగా పనులను దక్కించుకొన్న గుత్తేదారుకు అయిదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఈ ఒప్పందం ముగిసింది. ఆ తర్వాత అధికారులు పర్యవేక్షణ మాటను మరిచారు. సాంకేతిక లోపాలతో చాలాచోట్ల పనిచేయడం లేదు. మోటార్లు దెబ్బతిన్నాయి. బాగు చేయడానికి నిధుల కొరత వెంటాడుతోంది. సౌర ఫలకాలు, ట్యాంకుల చుట్టూ కంప చెట్లు, ముళ్ల పొదలు, ఆకు జాతి తీగెలు అల్లుకున్నాయి. చాలాచోట్ల వినియోగంలో లేవు. బాగు చేస్తారని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. ఒంటిమిట్ట మండలం నందనగర్ గిరిజన కాలనీ, రాచగుడిపల్లె ఎస్టీ కాలనీ, సిద్దవటం మండలం మాధవరం-1, ఎస్‌కేఆర్ నగర్ ఎస్సీ కాలనీ, మాధవరం 123 వార్డుల్లో నిరుపయోగంగా ఉన్నాయి. ఇక్కడే కాకుండా మిగతా ప్రాంతాల్లోనూ ఇలాంటి వాడకంలో లేవు. మరమ్మతులు చేయించాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి కదలిక లేదని స్థానికులు వాపోతున్నారు. కొన్నిచోట్ల నేరుగా ఇస్తున్నారు. విద్యుత్తు ఉంటేనే జలధార అందుతోంది. లేదంటే కన్నీళ్లు తప్పడం లేదని గ్రామీణులు ఆక్రోశిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

నందనగర్ ఎస్టీ కాలనీలో నిరుపయోగంగా తాగునీటి పథకం

ఎంఎస్ఎం పార్కుల ఏర్పాటుకు చర్యలు

రాయచోటి, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎం పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్, జేసీ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పీ-4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తయారు చేసేందుకు ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణానికి భూ కేటాయింపులు పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రేషన్ పంపిణీ, దీపం-2, ఏపీఎస్ఆర్టీసీపై ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకుని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్, కాలుష్యాన్ని అంతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉందన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థుల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత విద్యా సంవత్సరంలో పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని జిల్లా ఐడీ కళాశాలల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 21వ తేదీలోపు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందించాలన్నారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ల నియామకం

మాసాపేట (రాయచోటి), లక్కిరెడ్డిపల్లి, మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం గురువారం ఛైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 66 ఏఎంసీలకు ఛైర్మన్లను ప్రభుత్వం నియమించింది. అందులో భాగంగా జిల్లాలోని రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. రాయచోటి ఏఎంసీ ఛైర్మన్‌గా బోడిరెడ్డి రాంప్రసాద్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఏఎంసీ ఛైర్మన్‌గా ఎస్ఎండీ షఫీ నాయక్, మదనపల్లె ఏఎంసీ ఛైర్మన్‌గా జంగాల శివరాంలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో కమిటీలో 15 మందిని డైరెక్టర్లుగా నియమించనున్నారు. పార్టీకి వారు అందించిన సేవలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం బాధ్యతలు అప్పగించనుంది. వారిలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు డైరెక్టర్లుగా ఉంటారు.

రాంప్రసాద్‌రెడ్డి

షఫీనాయక్

శివరాం

ఉచిత న్యాయాన్ని సద్వినియోగం చేసుకోండి

రాయచోటి, న్యూస్‌టుడే : ఉచిత న్యాయ సహాయాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా పక్రుద్దీన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సబ్‌జైల్‌లో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను ఆయన పరిశీలించారు. లీగల్ ఎయిడ్ క్లీనిక్ ప్రాధాన్యతను ఆయన తెలియజేశారు. జైల్ లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు. ఖైదీల ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా రాయచోటి మండల న్యాయ సేవా సమితి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్ జైల్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా పక్రుద్దీన్

బాధ్యతలు చేపట్టకుండానే వెనుతిరిగిన ఏసీ

రాయచోటి, న్యూస్‌టుడే : రాయచోటిలో వెలిసిన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ)గా కస్తూరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం బాధ్యతలు చేపట్టేందుకు ఆమె ఆలయ ఆవరణంలోని పరిపాలన భవనానికి చేరుకున్నారు. కాగా కస్తూరికి బాధ్యతలు అప్పగించాల్సిన స్థానిక ఈఓ అందుబాటులో లేకపోవడంతో ఆమె వెనుతిరగాల్సి వచ్చింది. గతంలోనూ ఏసీని నియమించగా ఆమె బాధ్యతలు చేపట్టకుండానే రాజకీయ కారణాలతో విధుల్లో చేరలేకపోయారు. కాగా తాజాగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి విషయంలోనూ రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. సీనియర్ అధికారి వచ్చినప్పుడు సహకరించాల్సిన జూనియర్ అధికారులు ఇలా చేయడం మంచి పద్ధతి కాదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వాలు మారినా ప్రయోజనం శూన్యం

రాజంపేట, న్యూస్‌టుడే : ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా.. ఎంత మంది అధికారులొచ్చినా కార్మికుల తలరాత మాత్రం మారడం లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక కార్మికుల సమ్మెలో భాగంగా రెండో రోజు గురువారం స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిల్చొని కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుంచి చెత్తను సేకరిస్తూ.. కాలువల్లో మురుగును తొలగిస్తూ వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి పనులు చేస్తున్నా వారి సమస్యల పరిష్కారంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో ఎందుకింత జాప్యం చేస్తోందో అర్థం కావడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పుర కార్మిక సంఘం నాయకులు పి.వి.రమణ, సాలమ్మ, లక్ష్మీదేవి, ప్రసాద్, ప్రమీల, వెంకటరమణ, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న పురపాలక కార్మికులు

బుద్ధుని విగ్రహం ధ్వంసంపై నివేదిక ఇవ్వండి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : బుద్ధుని విగ్రహం ధ్వంసం ఘటనపై పోలీసులు సమగ్రమైన విచారణ చేపట్టి నెల రోజుల్లో నివేదికను ఇవ్వాలని జాతీయ ఎస్సీ కమిషన్ జిల్లా ఎస్పీకి నోటీసు జారీ చేసింది. మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని కొండపై ఉన్న బుద్ధుని విగ్రహం తల నరికి ధ్వంసం చేసిన ఘటనపై భారతీయ అంబేడ్కర్‌సేన (బాస్), సమతా సైనిక్‌దళ్ జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఈ ఘటనపై విచారణ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించింది. జాతీయ ఎస్సీ కమిషనర్ స్పందించినందుకు బాస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే విద్యుత్తు అదాలత్

పీలేరు, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విద్యుత్తు అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అదాలత్ ఛైర్‌పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయ మూర్తి అన్నారు. స్థానిక తిరుపతి మార్గంలోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం విద్యుత్తు అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదాలత్‌కు వచ్చిన సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో రాయచోటి ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఆర్.చంద్రశేఖరరెడ్డి, ఆర్థిక, సాంకేతిక సభ్యులు జి.మధుకుమార్, సభ్యులు విజయమ్మ, పీలేరు ఈఈ ఎస్.చంద్రశేఖరరెడ్డి, ఏడీఈలు శివయ్య, అమీర్‌బాషా, ఏఈలు ఖాదర్‌ఇలాహీ, వరప్రసాద్, రామ్మూర్తి వినియోగదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయ మూర్తి చిత్రంలో అధికారులు

పీలేరు బస్టాండు జలమయం

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరులో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో వాననీరు చేరింది. పీలేరు బస్టాండు ప్రాంగణం జలమయంగా మారింది. బస్టాండులోని క్యాంటీన్‌లోకి నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వర్షంతో పీలేరులో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

బస్టాండు క్యాంటీన్‌లోకి చేరిన వర్షపునీరు

స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలకు భారం : కాంగ్రెస్

రాజంపేట, న్యూస్‌టుడే : స్మార్ట్ మీటర్లను బిగిస్తే ప్రజలపై గుదిబండ మోపినట్లేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. గురువారం రాజంపేట ర.భ.శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్మార్ట్ మీటర్లను బిగిస్తే వాటిని పగులగొట్టండని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు, జనసేన నాయకులు చెప్పారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారే వాటిని బిగించమని చెప్పడం దారుణమన్నారు. రసాయనిక ఎరువుల ధరలను కేంద్ర ప్రభుత్వం దారుణంగా పెంచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికారణంగా రైతులపై భారం పడిందని, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రైతుల పరిస్థితి ఉందన్నారు. ఇటీవల రాజంపేట పట్టణంలో అగ్ని ప్రమాదానికి టింబర్ డిపో కాలిపోయి సుమారు రూ.2 కోట్లు నష్టపోతే ఇంత వరకు దానికి కారకులైన నిందితులను పట్టుకోలేదన్నారు. బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కడప - రేణిగుంట జాతీయ రహదారిని విస్తరించాలని, గతంలో ఈ మార్గం అభివృద్ధికి రూ.2,254 కోట్లు నిధులు రాగా పనులు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి పూలభాస్కర్, పార్టీ నాయకులు నరేశ్, గురువయ్య, మహదేవయ్య, విజయకుమారి, నాగరాజు, వెంకటేశ్, శివయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఏపీఎం సస్పెన్షన్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళా సమాఖ్య ఏపీఎం సుబ్రహ్మణ్యం సస్పెన్షన్‌కు గురైనట్లు గురువారం డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ పేర్కొన్నారు. మదనపల్లె ఏపీఎంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం రూ.75 లక్షల సీఐఎఫ్ నిధులు బయోమెట్రిక్ తీసుకోకుండా గ్రామ సమాఖ్య సంఘాలకు నగదు ఇచ్చారన్నారు. దీనిపై విచారణ పూర్తయ్యే వరకు జిల్లా కేంద్రలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రిపోర్టు చేసుకోకుండా నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ములకలచెరువు, బి.కొత్తకోట, న్యూస్‌టుడే : ఎరువుల విక్రయాల్లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్, ఏడీఏ ఎల్లప్ప హెచ్చరించారు. ఈ మేరకు ములకలచెరువు, కురబలకోట, బి.కొత్తకోట మండలాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అధికారులు వస్తున్నట్లు ముందస్తుగా సమాచారం రావడంతో పలు దుకాణాలు మూతపడ్డాయి. పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి దస్త్రాలు పరిశీలించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలన్నారు. బి.కొత్తకోటలో ఎరువులు, మందుల దుకాణాల్లో అక్రమంగా నిల్వ చేసిన రూ.1.10 లక్షల విలువైన ఎరువులు, విత్తనాల విక్రయాలను నిలుపుదల చేశారు. సరైన పత్రాలను అందజేసి తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు అమ్మకాలు చేయవద్దని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తలదాచుకోవడానికెళ్తే ప్రాణాలు పోయాయి

గడ్డివాము కూలి ఇద్దరి మృతి

రామసముద్రం, న్యూస్‌టుడే: గడ్డివాము కూలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన రామసముద్రం మండలం నారిగానిపల్లె గ్రామపంచాయతీలోని ఆల్చేపల్లె గ్రామం సమీపంలోని కర్ణాటక రాష్ట్ర భూభాగంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామంలో సాయంత్రం భారీ వర్షం కురవడంతో పొలాల వద్ద పనులు చేసుకుంటున్న నారిగానిపల్లెకు చెందిన రైతు శ్రీరాములురెడ్డి (70), ఆల్చేపల్లెకు చెందిన రైతు శంకర్‌రెడ్డి (55), దిగువలంబంవారిపల్లెకు చెందిన శ్రీనివాసులుగౌడు, కర్ణాటక రాష్ట్రంలోని గంగాపురానికి చెందిన రవి, బలిజపల్లెకు చెందిన ఆనంద్‌లు తల దాచుకునేందుకు గడ్డివాము కిందకు వెళ్లారు. నాటిన దూలాలు పక్కకుపోవడంతో గడ్డివాము వీరిపై కూలిపోయింది. శ్రీరాములురెడ్డి, శంకర్‌రెడ్డి మృతిచెందగా.. తీవ్రంగా గాయపడిన ఆనంద్, శ్రీనివాసగౌడు, రవి మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

శ్రీరాములురెడ్డి



శంకర్‌రెడ్డి

(పాత చిత్రాలు)

విద్యుదాఘాతంతో వృద్ధుడు...

నందలూరు : మండలంలోని పాటూరు పంచాయతీ ఎగువ కుమ్మరపల్లిలో గురువారం సాయంత్రం వృద్ధుడు మారం సుబ్రహ్మణ్యం (64) విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. అతని కుమారుడు శంకరయ్య తెలిపిన వివరాల మేరకు.. సాయంత్రం 6 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లిన సుబ్రహ్మణ్యం నీటి కోసం జడ్పీటీసీ మాజీ సభ్యుడు శివకృష్ణంరాజు పొలంలోని నీటి తొట్టి వద్దకు చేరుకున్నాడు. అక్కడ విద్యుత్తు తీగ తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.



సుబ్రహ్మణ్యం (పాత చిత్రం)

వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

చిన్నమండెం, న్యూస్‌టుడే : మండలంలోని కేశాపురం గ్రామం దేవళంపేటలో దేరంగుల వైష్ణవి (23) వరకట్న వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన అశోక్, వైష్ణవి భార్యాభర్తలు. వీరికి ఏడాదిన్నర వయసున్న పాప ఉంది. భార్యాభర్తల మధ్య ఏం జరిగిందో కానీ బుధవారం సాయంత్రం ఇంట్లోని వాస్మాయిల్ ద్రావణాన్ని వైష్ణవి తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తన కుమార్తెను అదనపు కట్నం కోసం భర్త అశోక్, భర్త మేనమామ సుబ్బరాయుడు, అత్త కుమారి వేధిస్తున్నారని వైష్ణవి తల్లి లక్ష్మీదేవి ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేధింపులు తాళలేకనే ఆత్మహత్యకు పాల్పడిందని విలపించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వైష్ణవి (పాత చిత్రం)

విషద్రావణం తాగి యువకుడు...

పెద్దమండ్యం : మనస్తాపంతో ఓ యువకుడు విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి (35) ఖర్చుల కోసం తల్లిదండ్రులను డబ్బులు అడిగాడు. వారు ఇవ్వకపోవడంతో మనస్తాపం చెంది విషద్రావణం తాగాడు. రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కడపకు తరలించగా అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నాడు కనికట్టు.. నేడు పక్కాగా పనులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువ మట్టి పనులు పూర్తయిన తర్వాత 2018 సంవత్సరంలో శ్రీశైలం నుంచి కృష్ణాజలాలను కాలువ ద్వారా తీసుకొచ్చారు. అయితే అప్పట్లో కాలువ అక్కడక్కడ లీకేజీలు, వర్షాకాలంలో కాలువ గట్టు తెగిపోవడం వంటివి జరిగాయి. మదనపల్లె మండలం పుంగనూరు రోడ్డు మాదినికొండ (పాత ఎంవీఐ కార్యాలయం) పక్కన కాలువ వెళ్తుంది. ఇక్కడ నుంచి నాయనివారిపల్లె వరకు మూడు కిలో మీటర్ల వరకు కాలువ లీకేజీలు ఎక్కువగా ఉండేవి. ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా నీరు నిలిచేది. పాత ఎంవీఐ కార్యాలయం సమీపంలో లీకేజీలను అరికట్టేందుకు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు టార్పాలిన్, ఇసుక సంచులను కాలువ గట్టుకు పెట్టి లీకేజీలను అరికట్టడానికి తాత్కాలిక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అదే ప్రదేశంలో సిమెంటు లైనింగ్ పనులు పూర్తి చేయించారు. పుంగనూరు రోడ్డు పక్కన ఉన్న నక్కల కుంట లీకేజీ నీటితోనే నిండిపోయేది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం హంద్రీనీవా కాలువ పనులను పూర్తిగా పక్కనపెట్టింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాలువపనులు ప్రారంభమయ్యాయి. తాజాగా చేపట్టిన సిమెంటు లైనింగ్ పనులతో కాలువలో లీకేజీలు అయ్యే అవకాశం లేదు.

పాత ఎంవీఐ కార్యాలయం సమీపంలో హంద్రీ-నీవా కాలువలో లీకేజీలను అరికట్టేందుకు టార్పాలిన్, ఇసుక సంచులను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది (పాతచిత్రం)

సిమెంటు లైనింగ్ పనులు తర్వాత కాలువ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మహాసభలు విజయవంతం చేయండి

ములకలచెరువు, న్యూస్‌టుడే: సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 25న ములకలచెరువులో మండల మహాసభ, ఆగస్టు 3న బి.కొత్తకోటలో నియోజకవర్గ స్థాయి మహాసభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజన్న, నాయకులు నిజాముద్దీన్, వేమనారాయణ, సుబ్బన్న, యల్లప్ప, శంకరప్ప ఉన్నారు.

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

దారి సమస్యపై తహసీల్దారు విచారణ

పీలేరు, న్యూస్‌టుడే: మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారి పీలేరు మండలం మేకలవారిపల్లె వద్ద రోడ్డు ఏర్పాటుకు స్థలాలు ఇచ్చిన యజమానుల సమస్యపై పీలేరు తహసీల్దారు శివకుమార్ గురువారం క్షేత్రస్థాయిలో విచారించారు. ఈ సందర్భంగా భూమిలిచ్చిన యజమానులు వారి పొలాలకు, గృహాలకు వెళ్లేందుకు దారి వదలాల్సి ఉంది. అయితే ఎన్‌హెచ్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా పిట్టగోడ నిర్మిస్తుండటంతో తాము వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసీల్దారు ఎన్‌హెచ్ గుత్తేదారు ఇంజినీరు కిశోర్‌కుమార్‌తో మాట్లాడారు.

తహసీల్దారుతో మాట్లాడుతున్న భూయజమానులు

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

సమావేశమైన జనసేనపార్టీ నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో కమిటీ ఎన్నిక చేపట్టనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాందాస్‌చౌదరి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు సంస్థాగత ఎన్నిక నిర్వహించనున్నట్లు చెప్పారు. కష్టపడేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి శివారం, నిమ్మనపల్లె, మదనపల్లె మండలాల అధ్యక్షులు ప్రదీప్, గ్రానైట్ బాబు, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సనావుల్లా, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సదరం ధ్రువపత్రాల పరిశీలన

ములకలచెరువు, న్యూస్‌టుడే : పింఛనుదారుల సదరం ధ్రువపత్రాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నట్లు వైద్యుడు జ్ఞానేశ్వర్ తెలిపారు. తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రిలో గురువారం సదరం ధ్రువపత్రాల పునఃపరిశీలన చేశారు. 50 మంది పింఛనుదారుల పత్రాలను తనిఖీ చేశామని నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు.

వివరాలు వెల్లడిస్తే.. సైబర్ వలలో చిక్కినట్లే..!

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

మాట్లాడుతున్న సీఐ మోహన్‌కుమార్

సదస్సుకు హాజరైన విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : వ్యక్తిగత వివరాలు ఆన్‌లైన్‌లో వెల్లడిస్తే సైబర్ నేరగాళ్లకు చిక్కినట్లేనని మదనపల్లె సీఐ మోహన్‌కుమార్ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఐ మాట్లాడుతూ.. సీబీఐ, ఈడీ సంస్థల నుంచి మాట్లాడుతున్నామని మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దన్నారు. ఓటీపీ మోసాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా రుణాలు తీసుకుంటే మన వివరాలు వారి చేతుల్లోకి వెళ్తాయని, మనల్ని ఇబ్బందులు, బెదిరింపులకు గురి చేస్తారన్నారు. మన దగ్గరి వ్యక్తుల పేర్లతో వెక్కిరించే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే ఫొటోలు, వీడియోలను సైబర్ నేరగాళ్లు తీసుకుని వేరే వ్యక్తుల శరీరానికి మన తలను తగిలించి బెదిరింపులకు పాల్పడుతారని వివరించారు. దీంతో కుటుంబాలు మొత్తం ఇబ్బందుల పడుతున్నారని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బయట వ్యక్తులు ఎవరు అడిగినా వ్యక్తిగత విషయాలు వెల్లడించవద్దని సూచించారు. అలాగే ఉద్యోగాల పేరుతో మోసాలు పెరిగిపోయాయని, ఇంటి వద్దనే ఉండి డబ్బు సంపాదించవచ్చని చెప్పే సంస్థలను నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు లేదా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాల గురించి తెలుసుకుని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు, కుటుంబసభ్యులకు, స్నేహితులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైఆర్‌సీ సమన్వయకర్త గురుమూర్తి, రీజనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామ్మూర్తి, జాతీయ సేవా పథకం సమన్వయకర్త జ్యోతి, మోహనపల్లి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

అప్రమత్తంగా ఉంటాం

కళాశాలలో తెలుసుకున్న సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి అవగాహన కల్పిస్తాం. అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకున్నాం. ఇకపై జాగ్రత్తగా ఉంటాం. **- హేమావతి**

మంచి విషయాలు తెలుసుకున్నాం

పలు రకాల సైబర్ నేరాల గురించి సీఐ చెప్పిన విషయాలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటాం. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తాం. **- నాని**

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ పత్రం అందజేస్తున్న తెదేపా తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరమని తెదేపా తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల లబ్ధిదారులకు మంజూరైన రూ.20 లక్షల విలువైన చెక్కులను గురువారం ములకలచెరువు తెదేపా కార్యాలయంలో ఆయన అందజేశారు. ఇప్పటి వరకు 340 సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చామన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గత వైకాపా పాలనలో తంబళ్లపల్లెను దోచుకున్నారని.. కక్కిస్తామన్నారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి వలసల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, తెదేపా నాయకులు మూగి రవిచంద్ర, కట్టా హరినాథ్, సిద్దవరం ప్రసాద్, యుగంధర్, మస్తాన్‌రెడ్డి, శీనా, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

కలకడ, న్యూస్‌టుడే : గ్రామ కార్యదర్శుల మండల అధ్యక్షుడిగా దేవేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలకడలో గురువారం పంచాయతీల కార్యదర్శులతో సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జగన్నాధరెడ్డి, ఉపాధ్యక్షులుగా నందిని, సుబ్రహ్మణ్యం, ఆర్థిక కార్యదర్శిగా శైలజ, మీడియా ప్రతినిధిగా రెడ్డిరాణి, తదితర సభ్యులు ఎంపికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు రామచంద్ర, రాజు కార్మికులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిరవధిక సమ్మె చేపట్టారు. పురపాలక సంఘం కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణప్ప, చిన్నరెడ్డెప్ప, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

వసతిగృహాల్లో సౌకర్యాలు కల్పించండి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : బాలికల బీసీ వసతి గృహంలో సౌకర్యాలు కల్పించాలని మదనపల్లె బీసీ కళాశాల బాలికల వసతి గృహం విద్యార్థులు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌కు విన్నవించారు. ఈ మేరకు మదనపల్లె ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, శుద్ధినీటి యంత్రం ఏర్పాటు, తదితర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఎక్సైజు సీఐ భీమలింగ, వార్డెన్ హేమవతి, తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని గురువారం ఎంపీడీవో కృష్ణవేణి తనిఖీ చేశారు. భోజన నాణ్యతను పరిశీలించారు. పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. పాత భవనాలు పెచ్చులూడుతుండటంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించారు ఎంఈవో-1 ఆర్.రెడ్డిశేఖర్, ప్రిన్సిపల్ వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ అమ్మవారికి జలాభిషేకం

మట్టికుండల్లో జలాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : స్థానిక బోయకొండ అమ్మవారికి గురువారం తోటవీధి మహిళలు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం మహిళలు 101 మట్టికుండల్లో జలాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నడివీధి గంగమ్మతో పాటు బోయకొండ అమ్మవారికి జలాభిషేకం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు కురవాలని మహిళలు ప్రత్యేక పూజలు చేపట్టారు.

వైభవంగా సత్యసాయి రథయాత్ర

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రేమ ప్రవాహిని రథయాత్ర గురువారం వాల్మీకిపురం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పూజలు చేశారు. కార్యక్రమంలో వాల్మీకిపురం సత్యసాయి సేవా సమితి సభ్యులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

ఆడికృత్తిక మహోత్సవాలు 20న

వాల్మీకిపురం పట్టణ పొలిమేర్లలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయంలో ఈ నెల 20న ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. అనంతరం వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణం నిర్వహిస్తామన్నారు.

కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

నగర పంచాయతీ కార్మికుల సమ్మె

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట నగర పంచాయతీ కార్మికులు గురువారం నుంచి సమ్మెలోకి దిగారు. ఏపీ పురపాలక కార్మికులు,ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు 40 మంది కార్మికులు విధులకు గైర్హాజరయ్యారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, యూటీఎఫ్ మండల కార్యదర్శి నీలేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కొండపై భద్రతకు కంచె ఏర్పాటు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: విగ్రహాల భద్రతకు కొండ చుట్టూ ఇనుప కంచె ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ కిశోర్‌కుమార్ చెప్పారు. అంకిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలో బుద్ధుడి విగ్రహం ధ్వంసం ఘటన నేపథ్యంలో ఇప్పటికే దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రెవెన్యూ, సర్వే అధికారులు కొండను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాల భద్రతకు చుట్టూ కంచె ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, వీఆర్వో నారాయణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కురబలకోట మండలం మట్లివారిపల్లెకు చెందిన రెడ్డిశేఖర్, ఇతని భార్య వాణి, కుమారుడు మోక్షిత్‌లు గురువారం ద్విచక్రవాహనంపై తరిగొండకు వెళ్లి తిరిగివస్తుండగా ఎర్రమద్దివారిపల్లె సమీపంలో కుక్క అడ్డుగా రావడంతో అదుపుతప్పి పడ్డారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

❖ చిత్తూరు జిల్లా చౌడేపల్లెకు చెందిన పార్వతమ్మ తన కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై వాల్మీకిపురానికి వస్తుండగా బోయకొండ సమీపంలో వాహనానికి కోతి అడ్డుగా వచ్చింది. దీంతో ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక కూర్చొన్న ఆమె కింద పడి తీవ్రంగా గాయపడింది. మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

డబ్బు తిరిగివ్వలేదని దాడి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: అప్పుగా ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వలేదని ఓ వ్యక్తిపై దాడిచేసిన ఘటన నిమ్మనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె పంచాయతీ బాలేవాండ్లపల్లెకు చెందిన హరిబాబుకు అదే గ్రామానికి చెందిన ఈశ్వర రూ.4వేలు అప్పుగా ఇచ్చాడు. సదరు నగదును తిరిగి ఇవ్వాలని ఈశ్వర హరిబాబును కోరాడు. తన దగ్గర డబ్బులేదని తరువాత ఇస్తానని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో హరిబాబును ఈశ్వర కర్రతో కొట్టాడు. గాయపడిన అతడిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

వాహనాల వేలంలో రూ.10.35 లక్షల ఆదాయం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె ఎక్సైజు స్టేషన్ పరిధిలో గురువారం నిర్వహించిన వాహనాల వేలంలో రూ.10.35 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఎక్సైజు సూపరింటెండెంట్ మధుసూదన్, మదనపల్లె సీఐ భీమలింగ తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన 67 వాహనాలకు వేలం నిర్వహించగా ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నగదును ప్రభుత్వ ఖజానాలో జమచేసినట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పీలేరు, న్యూస్‌టుడే: మామిడికాయల లారీ ప్రమాద ఘటనలో గాయపడిన కల్లూరుకు చెందిన కూలీ షేక్ అబ్దుల్లాకి పీలేరు మానవత సంస్థ సభ్యులు గురువారం రూ.ఐదు వేల ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో మానవత ఛైర్మన్ రామచంద్రయ్య, సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సుపరిపాలనపై ప్రజలకు అవగాహన

కలికిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. కలికిరి మండలం మేడికుర్తి గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్‌రెడ్డి, హరిస్వామి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

మేడికుర్తిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

పీలేరులో ర్యాలీ చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కారంచేడు మృతులకు నివాళి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రకాశం జిల్లాలో దళితులకు, అగ్ర వర్ణాల వర్గాలకు మధ్య చోటుచేసుకున్న వివాదం దళితుల ఊచకోతకు దారి తీసిందని ప్రజా సంఘాల నేతలు అన్నారు. 1885 జులై 17న జరిగిన ఊచకోత మృతులకు గురువారం పీలేరులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించి ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ధరణికుమార్, పాలకుంట శ్రీనివాసులు, గండికోట వెంకటేష్, ఎద్దుల మహేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పశువుల నీటితొట్టె నిరుపయోగం

పశువులకు దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద పశువుల నీటితొట్టెల నిర్మాణం చేపట్టింది. ఇందులో భాగంగా నిమ్మనపల్లె మండలం ముష్తూరు ప్రాథమిక పశువైద్యశాల ప్రహరీ వద్ద నిర్మించిన నీటి తొట్టె నిరుపయోగంగా మారింది. ఇప్పటి వరకు తాగునీటి పైపు కనెక్షన్ ఇవ్వలేదు. తొట్టెకు కనీసం పథకం పేరు, వివరాలు నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.

- న్యూస్‌టుడే, నిమ్మనపల్లె (మదనపల్లెగ్రామీణ)

'బుద్ధునితో నా ప్రయాణం' నాటిక ప్రదర్శన నేడు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న బాస్ నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : భారతీయ అంబేడ్కర్‌సేన (బాస్) ఆధ్వర్యంలో నేడు 'బుద్ధునితో నా ప్రయాణం.. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్' నాటికను ప్రదర్శిస్తున్నట్లు బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ తెలిపారు. స్థానిక మిషన్ కాంపౌండ్‌లోని జేసీఎం కమ్యూనిటీ హాల్లో రాత్రి 7 గంటలకు ఈ నాటికను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రాలను గురువారం బాస్ నాయకులు ఆవిష్కరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ నృత్య, గేయనాటికలో బుద్ధుని తాత్వికతను చక్కగా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాస్ నాయకులు ఎన్.రమణ, పీర్‌బాషా, సి.బయన్న, రవిశంకర్, రెడ్డెప్ప, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో పంచాయతీల అభివృద్ధి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి అన్నిశాఖల అధికారులు గ్రామాల్లో పనిచేయాలని డీఎల్‌పీవో అమర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్‌మస్రూర్ వ్యవసాయాధికారి నవీన్, అధికారులు పాల్గొన్నారు.

పీలేరు, న్యూస్‌టుడే : అధికారుల భాగస్వామ్యంతోనే పంచాయతీల పురోగతి సాధ్యమవుతుందని మదనపల్లె ఉప విద్యాధికారి లోకేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీల పురోగతికి ఏడాది కార్యాచరణ పథకంపై మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమంలో డీవైఈవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజేశ్వరమ్మ, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాజమ్మ, ఏఈ ఇరగన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మదనపల్లెలో మాట్లాడుతున్న డీఎల్‌డీవో అమర్‌నాథ్, చిత్రంలో ఎంపీడీవో తాజ్‌మస్రూర్

ఆక్రమణదారులకు నోటీసులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కేటాయించిన ఇంటి స్థలం కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేస్తున్నామని తహసీల్దారు కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువుమిట్టలో కొందరు వారికి ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలం కంటే అదనంగా నిర్మించుకున్నారనే ఆరోపణలపై గ్రామ రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. ఆక్రమణదారులను గుర్తించి నోటీసులు జారీచేశామన్నారు. అలాగే తట్టివారిపల్లెలో వంకను పూడ్చేయడంతో పాటు, ఆక్రమణలకు గురైనట్లు వచ్చిన ఫిర్యాదులతో క్షేత్రస్థాయిలో విచారించామన్నారు.

హామీలు నెరవేర్చాలని డిమాండ్

రామసముద్రం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైకాపా మదనపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిస్సార్‌అహ్మద్ డిమాండు చేశారు. రామసముద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

21వ వర్ధంతి
మీరు మాకు భౌతికంగా దూరమై 21వ సం॥ అయిననూ మిమ్మల్ని అనుసరిస్తూనేవున్నాం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
కీ॥శే॥ దిగళా శ్రీనివాసరాజు గారు
Retd. A.S.I of Police
ఇందిరానగర్, పీలేరు.
ఇట్లు :
భార్య : దిగళా హేమావతమ్మ
కుమారులు : కోడళ్లు :
రవిశంకర్‌రాజు - లక్ష్మీరాధ
మోహన్‌రాజు - జ్యోతిర్మయి
బాలాజీరాజు - శిరీషారాణి
మనుమళ్లు & మనుమరాండ్రు :
డియోల్ చాణక్యవర్మ - ప్రవలిక, సోనీ ప్రియాంక - హరి భూషణం
అక్షితా రాజ్, కావ్యాంజలి, తేయాన్షవర్మ.

మదనపల్లె మార్కెట్‌లో అడుగేయలేం

కుళ్లిన టమాటాలతో దుర్వాసన

మార్కెట్ కాలువలో పేరుకుపోయిన టమాట

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో పారిశుద్ధ్యం లోపించింది. అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఎక్కడ చూసినా కుళ్లిన టమాటాలే దర్శనమిస్తున్నాయి. మార్కెట్‌కు గత నెల రోజులుగా 1000 టన్నుల నుంచి 1600 టన్నుల వరకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 800 టన్నుల నుంచి 900 టన్నుల టమాటాను రైతులు తెస్తున్నారు. మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాయలను ఎగుమతి కోసం కూలీలతో గ్రేడింగ్ చేయిస్తున్నారు. గ్రేడింగ్‌లో ఎగుమతికి పనికిరాని టమాటాలను మార్కెట్‌లో ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. దీంతో కాలువల్లో కాయలు కుళ్లి దుర్వాసన వస్తోంది. దీంతో రైతులతో పాటు వ్యాపారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే మార్కెట్‌లో అడుగుతీసి వేసేందుకు వీల్లేకుండా పోయింది. ద్విచక్రవాహనదారులు బురదతో అదుపు తప్పి కిందపడుతున్నారు.

పూడిపోయిన కాలువ

మార్కెట్‌లో దుకాణాల సముదాయాల వద్ద నిర్మించిన మురుగు కాలువలు పూడిపోయాయి. వర్షం కురిస్తే నీరు ప్రవహించేందుకు వీల్లేదు. టమాటాలను ఈ కాలువల్లో వేయడంతో పాటు, చెత్తాచెదారంతో నిండిపోయింది. ఇక్కడ పనిచేస్తున్న కూలీలు కుళ్లిపోయిన వ్యర్థాలతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్‌లో పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య లేకుండా చూడాల్సి ఉంది.

బురదమయంగా మారిన మార్కెట్

పారిశుద్ధ్య పనులు చేయిస్తాం

గ్రేడింగ్ సమయంలో పక్కన పడేస్తున్న టమాటాలను ప్రత్యేక ప్రాంతంలో వేసేలా చర్యలు తీసుకుంటాం. కాలువల్లో పూడికలు తీసి మురుగు, వర్షపునీరు వెళ్లే విధంగా చూస్తాం.

- జగదీష్, వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి, మదనపల్లె

దహనక్రియలు
జన్మజన్మలకు మరపురాని మహోన్నత వ్యక్తిత్వంతో మా జీవిత గమ్యాలకు మార్గదర్శకులుగా, మా అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి వెలుగు శ్రీమతి రాటకొండ సంగీత లక్ష్మి గారు 17.07.2025 గురువారం ఉ॥ 5.00 గం॥లకు స్వర్గస్తులైనారు. తదుపరి వీరి అంత్యక్రియలు 19.07.2025 శనివారం ఉ॥ 10.30 గం॥లకు మదనపల్లి టౌన్, లచ్చన్నవీధి, అర్జున్‌రామ్ టవర్స్ నుండి అంతిమయాత్రగా బయలుదేరునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...
శ్రీమతి రాటకొండ సంగీతలక్ష్మి
లచ్చన్న వీధి, మదనపల్లి.
జననం : 15.05.1958 మరణం : 17.07.2025
భర్త : రాటకొండ మల్లికార్జున నాయుడు
కుమారులు : రాటకొండ గురుచరణ్, రాటకొండ రాహుల్
మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

వెంగమరాజుగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న డీఈఓ సుబ్రహ్మణ్యం

సుండుపల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని డీఈఓ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని వెంగమరాజుగారిపల్లి, దిగువపల్లావాండ్లపల్లి, సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉందని, మెనూ అమలు చేస్తున్నారా..? విద్యార్థుల హాజరు, విద్యాప్రమాణాలు, పఠనం, తల్లికి వందనం అందరికీ అందాయా..? అన్న విషయాలపై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓలు వెంకటేశ్వర్‌నాయక్, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

కాలువల శుభ్రతకు చర్యలు

రైల్వేకోడూరు: పట్టణంలోని కడప రోడ్డులో ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న మురుగు కాలువలపై బండలు పగిలిపోయి, మురుగు దుకాణాలు, ఇళ్ల ముందు పారుతున్న సమస్యపై బుధవారం 'ఈనాడు'లో 'మురుగు.. పడేదెలా అడుగు' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన సర్పంచి బుడిగి శివయ్య గురువారం పొక్లెయిన్‌తో వాహనం, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయించి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. పగిలిన బండల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించే పనులు చేపట్టారు.

కాలువను పొక్లెయిన్‌తో శుభ్రం చేయిస్తున్న అధికారులు

ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిన్న సమస్యలను తక్షణం పరిష్కారం చూపడం తోపాటు మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు.

బోధనా రుసుము చెల్లించాలని డిమాండ్

నిరసన వ్యక్తం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ (బకాయిలు), ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాజంపేటలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నం.77 కారణంగా ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేకుండా చేశారన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఇంత వరకు చేపట్టలేదన్నారు. చాలా పాలిటెక్నిక్ కళాశాలల్లో సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పీడీఎస్‌యూ నాయకులు చందు, శ్రీను, సుధీర్, హరినాథ్, కల్యాణ్‌రామ్, ఎస్ఎఫ్ఐ నాయకులు దామోదర్, అభిరామ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

స్తంభిస్తున్న సేవలు.. పౌరులకు అవస్థలు

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రభావం

మున్సిపాలిటీ : రాయచోటి
మొత్తం జనాభా : 1.30 లక్షలు
నివాసాలు : 30 వేలు
అవసరమైన తాగునీరు : 15 ఎంఎల్‌డీ
సరఫరా చేస్తున్నది : 9.35 ఎంఎల్‌డీ
మొత్తం కుళాయిలు : 16,800
అనధికారిక కుళాయిలు : 8500
వీధి దీపాలు : 3000
ఐమాస్ట్ : 7
ఎల్ఈడీలు : 3000

రాయచోటి, రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పురపాలక సంఘం కార్యాలయంలో పని చేస్తున్న ఇంజినీరింగ్ విభాగం కార్మికులు చేపట్టిన సమ్మె పట్టణ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. శనివారం అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సమ్మెలో భాగంగా 80 మంది ఇంజినీరింగ్ విభాగం కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో పట్టణ పౌరులకు సేవలందక తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

నీటి సరఫరాకు తిప్పలు

పట్టణానికి ప్రధాన నీటి వనరు వెలిగల్లు జలాశయం. ఇక్కడ ఇంటెక్ వెల్ వద్ద కొందరు కార్మికులు కావాలనే సాంకేతిక సమస్యలు సృష్టిస్తున్నారని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఫలితంగా పట్టణానికి నీటి సరఫరా గందరగోళంగా తయారైంది. పంపింగ్ కేంద్రాల నుంచి పట్టణంలోని ఉపరితల ట్యాంకులను నీటితో నింపినా.. ఇక్కడి నుంచి కుళాయిలకు నీరు సరఫరా చేయడం సవాలుగా మారింది. గేట్ వాల్వ్ తిప్పి కుళాయిలకు నీరు సరఫరా చేసే బాధ్యతలను సచివాలయాల సెక్రటరీలు, అదనపు సిబ్బందికి అప్పగించారు. గేట్‌వాల్వ్‌లు ఎక్కడున్నాయనేది తెలియకపోవడంతో నీటిని వీధులకు మళ్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సమ్మె చేస్తున్న కార్మికులు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరాను వివిధ రూపాల్లో అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దడానికి అధికారులు 20 మంది సిబ్బందిని నియమించుకున్నారు. 8 ట్యాంకర్లను అద్దెకు తీసుకుని రోజూ 60 ట్రిప్పులకు పైగా కాలనీల్లో నీరు సరఫరా చేస్తున్నారు.

కె.రామాపురం వీధిలో ట్యాంకుల ద్వారా నీటిని పట్టుకుంటున్న పుర ప్రజలు

జనావాసాల్లో అలుముకున్న చీకటి

డిష్ రెడ్డెన్న వీధిలో వెలగని వీధి దీపాలు

సమ్మె కారణంగా వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా మారింది. కార్మికులు సమ్మె చేపట్టిన రెండు రోజులు పట్టణంలో దీపాలే వెలగలేదు. తరువాత రోజుల్లో అధికారులు ఇతర సిబ్బందితో దీపాలు ఆన్ చేయిస్తున్నా కొందరు కార్మికుల కావాలనే సీసీఎంబీ బాక్సులు ఆఫ్ చేయడం, కనెక్షన్లు తొలగించడం చేస్తుండటంతో పట్టణంలో అంధకారం నెలకొంటోందని మున్సిపల్ అధికారులు ఆరోపిస్తున్నారు. రాయచోటి పురపాలకలో 34 వార్డులు ఉన్నాయి. ప్రధాన రహదారులతో పాటు చిన్న వీధులు సుమారు 280కి పైగా ఉన్నాయి. ఈ వీధుల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడంలేదు.

సేవలు పునరుద్ధరణకు కాల్ సెంటర్

రాయచోటి మున్సిపాలిటీ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారంతో త్వరలోనే అన్ని సేవలు పునరుద్ధరిస్తాం. మీ వీధుల్లో నీరు, వీధి దీపాల సమస్యలు ఉంటే.. కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తెలపవచ్చు. నీటి సరఫరాకు చరవాణి నం: 81791 25035, వీధి దీపాలకు నం:70139 75922కు ఫోన్ చేస్తే సమస్య తెలిపితే వెంటనే పరిష్కరిస్తాం.

- వాసుబాబు, మున్సిపల్ కమిషనర్, రాయచోటి

ఉపాధ్యాయురాలి నగలు లాక్కొని పరారీ

మంటంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: ఉపాధ్యాయురాలి మెడలోని నగలను దుండగుడు లాక్కొని వెళ్లిన సంఘటన మంటంపల్లె శివారులో గురువారం చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా నందలూరులో మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల పాఠశాలలో వింజల రాజ్యలక్ష్మి తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. విధులు ముగించుకొని గురువారం ద్విచక్రవాహనంపై మంటంపల్లెలోని ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి ద్విచక్రవాహనంపై అమెను అనుసరిస్తున్న దుండగుడు ఒక్కసారిగా అడ్డగించారు. ఆమె మెడలోని రెండు బంగారు నగలను లాక్కెళ్లడంతో రాజ్యలక్ష్మి కిందపడ్డారు. ఒక చేతితో ఆభరణాలను పట్టుకున్నారు. గట్టిగా కేకలు వేసినా వదల్లేదు. ఆభరణాలను లాక్కొని దుండగుడు పరారయ్యాడు. ద్విచక్ర వాహనం పై నుంచి కిందపడటంతో రాజ్యలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న దిశ పోలీస్‌స్టేషన్ సీఐ ఈదుర్‌బాషా

సిద్దవటం, న్యూస్‌టుడే: పోక్సో చట్టం పట్ల విద్యార్థులకు అవగాహన అవసరమని పెండ్లిమర్రి జిల్లా దిశ పోలీస్‌స్టేషన్ సీఐ ఈదుర్‌బాషా పేర్కొన్నారు. సిద్దవటంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు ర్యాగింగ్, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, చరవాణి వినియోగం, బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల, పాఠశాల అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన వైకాపా నాయకులు

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి

రాజంపేట, న్యూస్‌టుడే: పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పెట్టే పత్రికా సమావేశాల హడావుడికి కూటమి ప్రభుత్వం భయపడదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రాజంపేటలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కుంభకోణాలు తప్ప అభివృద్ధి ఎక్కడా జరగలేదన్నారు. మద్యం కుంభకోణంలో త్వరలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ కాబోతున్నారన్నారు. రూ. లక్షల కుంభకోణాలతో వైకాపా నాయకులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నా తనకు భద్రత లేదని ఆయన నిందలు మోపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నాడు 30 యాక్ట్‌ను అమల్లోకి తెచ్చి అరాచకాలు సృష్టించిన విషయం జగన్‌కు గుర్తుకు రాకపోవడం విచిత్రంగా ఉందన్నారు. నేటి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో అక్రమాలకు పాల్పడినవారిపై మాత్రమే చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచి సూర్యనారాయణ, నాయకులు నరసయ్య, వెంకటనరసయ్య, ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపాక అభివృద్ధి పట్టని పాలకులు

శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం తాళ్లపాక అన్నమాచార్యుల స్వగ్రామం తాళ్లపాక గ్రామ పరిధిలోని చెరువులో అధికారులు విస్తరణ పనులు చేస్తున్న సమయంలో పురాతన శివలింగం బయట పడటంతో ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, రాజంపేట కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పూల భాస్కర్ గురువారం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అన్నమయ్య స్వగ్రామాభివృద్ధికి పనులు చేశామన్నారు. స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు. అన్నమాచార్యులు శ్రీవారి ఆలయంలో హుండీని ఏర్పాటు చేసి ఆదాయం వచ్చేలా చేశారని, ఆయన స్వగ్రామానికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, మహాదేవయ్య, గురవయ్య, విజయకుమారి, శ్రీనాథ్, శివయ్య, వెంకటేశ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న డైట్ అధ్యాపకుడు నరసింహారెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని డైట్ అధ్యాపకుడు మడితాటి నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అర్చన విద్యా సంస్థల్లో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్య అందించడానికి మోడల్ ప్రాథమిక పాఠశాలలు తోడ్పడుతాయన్నారు. నూతనంగా ఏర్పడిన మోడల్ ప్రాథమిక పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల వృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పి.మదన్‌మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ఏఎంఓ షమీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు, శిక్షకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్దాం'

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఎన్నికల్లో అలవి కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. గురువారం సండుపల్లిలో వైకాపా ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట వైకాపా పరిశీలకులు అనిషారెడ్డి, నాయకులు ఎం.రామస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి: మండలంలోని సంగంవారిపల్లి వద్ద ఉన్న చందనవ్యాలీలో గురువారం వైకాపా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివరాంగౌడ్, నాయకులు వీరనాగిరెడ్డిలు పాల్గొన్నారు.

హిందీలో విద్యార్థిని ప్రతిభ

ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ నుంచి హిందీ విద్వాన్ పట్టా అందుకుంటున్న విద్యార్థిని దివ్య

పుల్లంపేట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థిని దివ్య హిందీలో విద్వాన్ పూర్తి చేయడంపై ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, చంద్రకుమార్ అభినందించారు. ఆరో తరగతి నుంచి హిందీ భాషపై మక్కువ పెంచుకున్న విద్యార్థి ప్రాథమిక నుంచి ప్రారంభించి విద్వాన్ పూర్తి చేసింది. గురువారం స్థానిక పాఠశాలలో దివ్యకు విద్వాన్ ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. విద్యార్థిని 18 ఏళ్లు పూర్తయితే ఉపాధ్యాయ శిక్షణ పొందొచ్చన్నారు. విద్యార్థిని మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు అందించిన ప్రోత్సాహంతోనే తాను ఈ ఘనత సాధించానన్నారు.

తప్పిన విద్యుత్తు ప్రమాదం

గాలివీడు గేటువద్ద కాలుతున్న విద్యుత్తు నియంత్రిక

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు నాలుగు రోడ్ల కూడలి(గేటు) నిత్యం రద్దీతో ఉంటోంది. గురువారం ఉదయం నూలివీడు రోడ్డులో విద్యుత్తు నియంత్రికలో మంటలు చెలరేగాయి. అక్కడ ఉన్న వారు భయంతో పరుగులు తీశారు. విద్యుత్తు శాఖ సిబ్బంది రామచంద్రారెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన స్పందించి సరఫరా నిలిపివేయించారు. అక్కడికి చేరుకుని నియంత్రికకు మరమ్మతులు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

తెదేపాతోనే సుపరిపాలన

సుద్దమల్లలో కరపత్రాలు చూపుతున్న ప్రజలు, నాయకులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండలంలోని దిగువగొట్టివీడు గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామలక్ష్మణ, రాజేంద్రనాయుడు, నాగేశ్వరరావు, ప్రతాప్‌నాయుడు, దేవగోపాల్‌నాయుడు, నాగేశ్వర, హనుమంతనాయుడు తదితరులు పాల్గొన్నారు

రామాపురం: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారులకు మేలు జరుగుతోందని ఐటీడీపీ నాయకులు నాగభూషణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుద్దమల్ల పంచాయతీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, సహదేవరెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వీరబల్లి: మండలంలో పలు గ్రామాల్లో గురువారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు, సర్పంచి నాగార్జునాచారి, నాయకులు భూషయ్యనాయుడు, ఎం.సుధాకర్, భాస్కర్‌రాజు, రామాంజనేయులు, చలపతి, రాంప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

రాజంపేట గ్రామీణ (పెనగలూరు), న్యూస్‌టుడే: పెనగలూరులోని మోడల్ పాఠశాలను గురువారం ఎంపీడీవో విజయరావు తనిఖీ చేసి.. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, శౌచాలయాలు, వంటశాల శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

రైల్వేకోడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దారు అమర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలను ఎంఈవో సుందర్‌బాబు, ఆర్ఐ లక్ష్మీదేవితో కలిసి తహసీల్దారు తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

బదిలీ అయిన గురువులకు సత్కారం

పుల్లంపేట: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినప్పుడే సమాజంలో గుర్తింపు పొందుతారని ఎంఈఓ చక్రధర్‌రాజు పేర్కొన్నారు. గురువారం పుల్లంపేట మండలంలోని పీవీజీపల్లె పంచాయతీ కొండంపల్లె పాఠశాలలో 8 ఏళ్లు పని చేసి బదిలీపై వెళ్లిన సిద్ధయ్య, శ్రీదేవిలను విద్యార్థులు, గ్రామ పెద్దలు, అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, వైద్యాధికారి మనోజ్ చంద్ర, సీహెచ్ఓ రాజా, సీఆర్పీ లీలాకృష్ణయ్య, ఎంఐఎస్ శివప్రసాద్, ఉపాధ్యాయులు భవిత, బాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Passport పోయినది

Passport No : V3756347, నాగడి షారుక్ ఖాన్, తండ్రి ఎస్.షాహరుల్లా ఖాన్, అరబ్‌వీధి, చిన్నమండెం గ్రామం మరియు మండలం, అన్నమయ్య జిల్లా, A.P., INDIA అను నేను 13-07-2025వ తేదీన చిన్నమండెం బసాండు నందు బెంగుళూరు వెళ్లుటకు బస్సు కోసం వేచివుండగా నా Passport పోయినది. కావున ఎవ్వరికైననూ దొరికి ఉన్నచో క్రింద తెలిపిన సెల్ నెంబర్‌కు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.

ఇట్లు : నాగడి షారుక్ ఖాన్

Cell : 7703880552

మూతపడిన తాగునీటి శుద్ధి కేంద్రం

రాచగుడిపల్లెలో నిరుపయోగంగా ఆర్వో కేంద్రం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని రాచగుడిపల్లెలో ప్రజలకు తాగునీరు అందించాలని ఏర్పాటు చేసిన కేంద్రం మున్నాళ్లకే మూతపడింది. ప్రాథమిక పాఠశాలకు సమీపంలో ఆర్వో కేంద్రాన్ని గత సార్వత్రిక ఎన్నికలకు ముందు వైకాపా నాయకులు హడావిడిగా పనులు చేపట్టారు. 2024 మార్చి 15న అప్పటి ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ప్రారంభించారు. తొలుత కొన్నిరోజుల పాటు ప్రజలకు నీరందించారు. ఆ తర్వాత మూతపడింది. దీంతో శుద్ధిజలం కోసం స్థానికులు రాచపల్లె, సాలాబాదుకు వెళ్లి తెచ్చుకొంటున్నారు. అధికారులు చర్యలు తీసుకుని నీటిశుద్ధి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు విరాళం

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్ఓ ప్లాంటు ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు టి.రామజగదీశ్ రూ. 5,116, టి.అనూరాధ రూ.5 వేలు చొప్పున ప్రధానోపాధ్యాయిని షాకీరబేగంకు గురువారం అందజేశారు. ప్లాంటు ఏర్పాటుకు రూ.2.50 లక్షల వరకు అవుతుంది. పూర్వ విద్యార్థులందరూ చేయూత అందిస్తే ఆర్ఓ ప్లాంటు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

రామాపురం, న్యూస్‌టుడే: పంచాయతీ అభివృద్ధికి కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ జాషువా అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీ పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పారిశుద్ధ్యం, పంచాయతీ అభివృద్ధికి వనరులు, మౌలిక సదుపాయాల కల్పన, సంపద కేంద్రాల పరిస్థితి అనేక అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణుడు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ బజారు.. ట్రాఫిక్‌తో బేజారు

రద్దీతో నిలిచిన వాహనాలు

రాయచోటి గ్రామీణ (గాంధీ బజారు), న్యూస్‌టుడే: రాయచోటిలోని గాంధీ బజారు నిత్యం రద్దీతో ఉంటోంది. వాహనాలు, పాదచారులతో ప్రధాన రహదారి కిటకిటలాడుతోంది. ఈ ప్రాంతం ముఖ్య వ్యాపార సముదాయాలకు నిలయం. దీంతో ఎక్కడెక్కడో ఉన్న వారంతా వివిధ వస్తువుల కొనుగోలుకు ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ రద్దీగా ఉంటుండటంతో ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో రోడ్డు పైనే వాహనాలను రోజుకో వైపున నిలిపేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే.. వాహనదారులు దాన్ని అనుసరించడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా తమ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అంతేగాక రద్దీ సమయాల్లో దుకాణ యజమానులు తమ ఉత్పత్తుల లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియను వాహనాలను రోడ్డుపై ఉంచి చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీనికి తోడు తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వారు తమ బండ్లను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ అడ్డుగా పెట్టి వ్యాపారం సాగిస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు మరింత అంతరాయం ఏర్పడుతోంది. వాహనాల రాకపోకలు ఆగిపోతున్నాయి. పాదచారులు అడుగుతీసి అడుగేయాలంటే కష్టంగా ఉంటోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా పట్టించుకోవడం లేదు. రద్దీ ప్రాంతాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను రాత్రి సమయాల్లో చేపట్టేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

(c) eenadu

డ్వామాలో అవినీతి జలగలు!

న్యూస్‌టుడే, బాపట్ల

డ్వామా కార్యాలయం

❖ బోగస్ మస్తర్లతో రూ.లక్షలు స్వాహా
❖ సిబ్బంది నుంచి బలవంతపు వసూళ్లు

జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో కింది నుంచి పైస్థాయి వరకు అవినీతి రాజ్యమేలుతోంది. క్షేత్రస్థాయిలో నకిలీ కూలీలతో దొంగ మస్తర్లు వేసి రూ.లక్షలు స్వాహా చేస్తున్నారు. గత వైకాపా పాలనలో రోడ్లు వేయకుండానే నిర్మించినట్లు చూపి నిధులు దిగమింగారు. స్వాహా చేసిన నిధుల రికవరీ సక్రమంగా జరగడం లేదు. సిబ్బంది బదిలీలు, పోస్టింగుల్లో పెద్దఎత్తున నగదు చేతులు మారుతోంది. ప్లాంటేషన్ విభాగంలో మామూళ్ల దందా సాగుతోంది. ఏకంగా జిల్లా అధికారి పేరు చెప్పి మండలాల నుంచి రూ.వేలల్లో బలవంతపు వసూళ్లకు దిగారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డ్వామా ఆధ్వర్యంలో ఏటా రూ.వందల కోట్ల పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కొందరు అధికారులు కమీషన్లు దండుకుంటున్నారు. రేపల్లె నియోజకవర్గంలోని నగరం మండలంలో వైకాపా ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పనుల్లో భారీగా అవినీతి జరిగింది. గత మార్చిలో సామాజిక తనిఖీ నిర్వహించగా నాలుగు పంచాయతీల్లో పనులు చేయకుండానే చేసినట్లు చూపి రూ.17 లక్షల మేర స్వాహా చేశారు. దీనికి సంబంధించి ఏపీవో, సీవో, ఈసీ, టీఏలను సస్పెండ్ చేశారు. ఏపీవోకు నెల రోజుల్లోనే తిరిగి పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం. సీవోను ఇటీవల విధుల్లోకి తీసుకున్నారు.

చినగంజాం మండలంలో ఉపాధి పనుల్లో అవినీతి చోటుచేసుకుంది. పనులు ఓచోట అయితే మరోచోట చేయించారు. క్షేత్ర సహాయకుడిపై ఉన్నతాధికారులు వేటు వేశారు. అతనికి తిరిగి 20 రోజుల్లో పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం. ఇదే మండలం కడవకుదురులో బినామీ కూలీలతో బోగస్ మస్తర్లు వేయించి రూ.26 లక్షలు స్వాహా చేశారని ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు అందింది. మార్టూరు, బల్లికురవ, జే.పంగులూరు మండలాల్లోనూ అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది.

❖ ఉపాధి హామీ పనులపై గత ఏడాది 12 సామాజిక తనిఖీలు నిర్వహించారు. అందులో నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు. ఏ ఒక్క తనిఖీకి సంబంధించి తుది ఆర్డర్ ఇవ్వకపోవడం గమనార్హం. డ్వామా అధికారి రూ.లక్షల్లో ముడుపులు పుచ్చుకుని అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఏటా రైతుల భూముల్లో ఉపాధి పథకం కింద వేలల్లో పండ్ల మొక్కలు నాటిస్తున్నారు. నర్సరీల నుంచి మొక్కల కొనుగోలులోనూ వాటా డిమాండ్ చేస్తున్నారు. మండల స్థాయి సిబ్బంది నుంచి మామూళ్ల వసూలు చేశారు. ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి తనకు వాటాలు ఇవ్వలేదని సిబ్బందిపై ఓ అధికారి మండిపడ్డారు. ఉద్యాన అధికారులు వచ్చి తనను కలవాలని హుకుం జారీ చేశారు. జిల్లా ఉన్నతాధికారి పేరు చెప్పి సదరు అధికారి వసూళ్లకు ప్రయత్నించారు.

విచారణ జరిపిస్తాం: వెంకటమురళి, కలెక్టర్

డ్వామా చేపడుతున్న ఉపాధి పనుల్లో అక్రమాలు, అధికారి వసూళ్లకు పాల్పడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిస్తాం. అధికారి, ఉద్యోగులు, సిబ్బంది సహా బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో గతంలో చేపట్టిన పనుల్లో జరిగిన అక్రమాలకు సంబంధించి సామాజిక తనిఖీల విచారణ తుది నివేదిక ఇచ్చేలా ఆదేశిస్తాం.

పెసర్లంక పంచాయతీ కార్యాలయంలో తరగతి గది

కూలిన పాఠశాల గోడ

పంచాయతీ కార్యాలయమే పాఠశాల

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని పెసర్లంక పల్లెపాలెంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో భవనం గోడ కూలింది. ప్రస్తుతం విద్యార్థులకు పంచాయతీ కార్యాలయంలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యాలయంలో తరగతి గదులు జరుగుతుంటే ప్రజలతోపాటు విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పంచాయతీ అధికారులు చిన్నపాటి గదిలో కూర్చుని విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో నీలం దేవరాజ్ మాట్లాడుతూ నూతన భవనానికి అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపామన్నారు. నిధులు మంజూరైతే భవనం నిర్మిస్తామని తెలిపారు.

19 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 19 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. బాపట్ల పురపాలక డంపింగ్ యార్డులో రెండు వేల మందితో శనివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల నుంచి 1800 మంది విద్యార్థులు, 200 మంది అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు. వ్యాపారులు, దుకాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. విక్రయించినా, కొనుగోలు చేసినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత సంచులు, వస్తువులు వినియోగించాలని సూచించారు. అరటి, జనపనార, బాదం ఆకులు, వస్త్ర సంచుల వాడకాన్ని ప్రోత్సహిస్తామన్నారు. పొదుపు సంఘాల మహిళలతో వీటిని తయారు చేయిస్తామన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

చుండూరు, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరు చెబితే జనానికి గంజాయి, గొడ్డలి వేటు, కోడికత్తి గుర్తుకొస్తాయని హోంమంత్రి అనిత ఎద్దేవా చేశారు. చుండూరు మండలం పెనుకుదురుపాడు, వేటపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు చెబితే పోలవరం, అమరావతి రాజధాని, క్వాంటమ్‌వ్యాలీ గుర్తుకొస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.3 వేలు ఉన్న పింఛను రూ.4 వేలకు పెంచిందని, ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రయత్నాలు చేస్తున్నారని.. ఆ దిశగానే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టారని వివరించారు. జగన్‌కు మరోమారు అవకాశం ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులకు చెల్లించాల్సిన రూ.500 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లించారని గుర్తు చేశారు. రైతులు, అన్ని వర్గాల ప్రజలకు తెదేపా పాలనలోనే మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు.


పెనుకుదురుపాడులో స్థానికులతో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

అపూర్వ స్వాగతం.. హోం మంత్రి అనిత, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు చుండూరు తెదేపా శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. అంగలకుదురు అడ్డరోడ్డు నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పెనుకుదురుపాడులో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. వేటపాలెం ప్రధాన కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెదేపా నాయకులు విజయబాబు, శివారెడ్డి, మురళీకృష్ణ, యల్లారెడ్డి, ఎన్ఆర్ఐ బాబు, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ పూర్ణకుమారి పాల్గొన్నారు.

అనువైన రకాలతో అధిక దిగుబడులు

ఫోన్‌ఇన్‌లో శాస్త్రవేత్తల సూచన

ఈనాడు మీతోడు

న్యూస్‌టుడే, బాపట్ల

అన్నదాతలు భూములకు అనువైన పంట రకాలు ఎంపిక చేసుకుని సాగులో సమగ్ర పోషక, సస్యరక్షణ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించి ఆదాయం పెంచుకోవాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బాలమురళీధర్ నాయక్, శాస్త్రవేత్త ఉష సూచించారు. సాగులో సందేహాలపై 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో గురువారం నిర్వహించిన ఫోన్‌ఇన్‌కు మంచి స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి రైతులు ఫోన్లు చేసి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ప్రశ్న: వరి సాగులో 140 రోజుల్లో పంట దిగుబడి బాగా వచ్చే రకాలు ఏవీ? బీపీటీ-5204కు ప్రత్యామ్నాయ రకాలు సూచించండి.
– సత్యనారాయణ, కుంకులమర్రు, ప్రభాకరరావు, స్వర్ణ, సుబ్బారావు, నల్లూరిపాలెం, రేపల్లె

శాస్త్రవేత్తలు: ఎంటీయూ-1224, ఎంటీయూ-1271, బీపీటీ-2846, బీపీటీ-2782 రకాలు సాగు చేస్తే 140 రోజుల్లో పంట చేతికొస్తుంది. దిగుబడి 40 బస్తాలపైగా సాధించొచ్చు. సాంబా మసూరికి ప్రత్యామ్నాయంగా బీపీటీ-2595 సాగు చేస్తున్నారు. ఈ రకం కూడా మంచి దిగుబడులు ఇస్తుంది. పంట కాలం 150 రోజులు.

? వెద పద్ధతిలో విత్తనాలు నాటాం. బెట్ట పరిస్థితులతో మొలకలు ఎండుముఖం పట్టాయి. కలుపు సమస్య అధికంగా ఉంది. నివారణ ఎలా?
– శ్రీనివాసరావు, జమ్ములపాలెం, అమర్‌నాథ్, అప్పికట్ల, రవీంద్ర, పెదగొల్లపాలెం, రవి, జంపని, బాలకృష్ణ, కర్లపాలెం, వెంకటేశ్వరరావు బొబ్బర్లంక, చిన్నా, నల్లూరిపాలెం

✔: బెట్టను తట్టుకోవడానికి రెండు శాతం యూరియా ద్రావణం మొక్కలపై పిచికారీ చేయాలి. కలుపు నివారణకు మూడు నుంచి ఐదు రోజుల్లో ఎకరాకు 80 గ్రాముల ఆక్సాడయాజిల్(సాథి) ఇసుకలో కలిపి చల్లాలి. భూమిలో తేమ ఉంటేనే కలుపు నివారణ మందులు పనిచేస్తాయి. కలుపు ఉంటే పైరు 15-20 రోజుల మధ్య నామినీగోల్డ్ ఎకరాకు 100 నుంచి 120 మి.లీ., 25 రోజుల తర్వాత ఎనిమిది గ్రాములు ఆల్‌మిక్స్ పిచికారీ చేయాలి. మంచి దిగుబడులు సాధించడానికి యూరియా, డీఏపీతోపాటు పొటాష్ వేయాలి. పైరు ప్రారంభ, అంకుర దశలో 20 కిలోల చొప్పున ఎకరాకు 40 కిలోలు చల్లితే పంటకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది.

రైతులకు ఫోన్లో సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు బాలమురళీధర్ నాయక్, ఉష

? బీపీటీ, ఎంటీయూ కాకుండా ఇతర వరి రకాలు ఏమున్నాయి.
- సుబ్బారావు, రమేష్, బాపట్ల

✔ డీఆర్ఆర్ ధాన్, కేఎన్ఎం 1638 రకాలను రైతులు కొత్తగా సాగు చేస్తున్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. కొందరు విత్తనాలు తెచ్చి ప్రయోగాత్మకంగా సాగు చేశారు. నలభై నుంచి నలభై ఐదు బస్తాలకు పైగా దిగుబడి వచ్చింది.

? అర ఎకరాలో డ్రాగన్ పంట సాగు చేస్తున్నా. కొమ్మలు కుళ్లుతున్నాయి. తొడిమెలు, కాండానికి మచ్చలు వచ్చి పక్వానికి రాక ముందే పండ్లు రాలిపోతున్నాయి. – సత్యనారాయణ, ఇంకొల్లు

✔ ఆకు కుళ్లు, తెగుళ్ల వల్లే ఇలా జరుగుతోంది. ముందు కుళ్లిన కొమ్మలు తొలగించాలి. నివారణకు టబుకోనోజోల్ లీటరు నీటికి 1.5 మి.లీ. కలిపి పిచికారీ చేయాలి.

? వెద పద్ధతిలో వరి సాగు చేయాలనుకుంటున్నా. భూమిలో విత్తనాలు నాటడానికి రాయితీపై డ్రమ్‌సీడర్ పరికరం కావాలి. చిరుధాన్యాలు సాగు చేయాలని ఉంది. రాయితీపై విత్తనాలు ఎక్కడ లభిస్తాయి.
–శ్రీనివాసరెడ్డి, చినగంజాం, శ్రీనివాసరావు, వేటపాలెం

✔ రాయితీపై డ్రమ్‌సీడర్ పరికరం కోసం స్థానిక వ్యవసాయాధికారిని సంప్రదించాలి. రాయితీపై చిరుధాన్యాల కిట్లను ఏవోలు అందజేస్తున్నారు. కిట్లు అందుబాటులో లేకపోతే బయట కొని సాగు చేయండి.

వీధులు శుభ్రంగా ఉన్నాయా?

బాపట్ల, నరసరావుపేట, న్యూస్‌టుడే

గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఆరా

మీ గ్రామంలో వీధులు శుభ్రంగా ఉన్నాయా? ఇంటింటికి హరిత రాయబారులు వచ్చి చెత్త, వ్యర్థాలు తీసుకెళ్తున్నారా? ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వాడుకలో ఉందా? మురుగు కాలువలు శుభ్రంగా ఉన్నాయా..? అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రజలకు ఫోన్లు వస్తున్నాయి. పారిశుద్ధ్యంతో పాటు తాగునీటి సరఫరా తీరుపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఆరా తీస్తున్నారు. మీ ఊరిలో రక్షిత నీటి పథకం ఉందా? తాగునీటి ట్యాంకులు శుభ్రం చేస్తున్నారా? పరిశుభ్రమైన నీటిని అందిస్తున్నారా? అని తెలుసుకుంటున్నారు. ప్రజల అభిప్రాయాలను విశ్లేషించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా బాగోలేని చోటకు వెళ్లాలని జిల్లాస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు. అధికారుల పల్లెబాట పడుతుండటం.. పారిశుద్ధ్య నిర్వహణ బాగుందని ప్రజలు చెప్పాల్సి ఉండటంతో క్షేత్ర స్థాయి సిబ్బంది స్వచ్ఛతపై శ్రద్ధ వహిస్తున్నారు.

❖ బాపట్ల జిల్లా 12 మండలాల పరిధిలోని 88 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై ప్రజాభిప్రాయం సేకరించారు. నిజాంపట్నం మండలం దిండిలో 76 శాతం మంది, అమృతలూరులో 72, నిజాంపట్నం మండలం గురువుపాలెంలో 67, భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో 63, చెరుకుపల్లి మండలం గుళ్లపల్లె, చుండూరు మండలం ఆలపాడు, వేమూరు మండలం బలిజేపల్లి గ్రామాల్లో 63 శాతం మంది పారిశుద్ధ్యం బాగా లేదని చెప్పారు. ఏ గ్రామంలోనూ వంద శాతం బాగుందని చెప్పలేదు.

జంగంగుంట్లపాలెంలో మురుగు కాలువ అధ్వానంగా ఉండటంపై పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న జడ్పీ సీఈవో

❖ పల్నాడు జిల్లాలో 526 పంచాయతీలు ఉండగా.. జులైలో 153 గ్రామాల ప్రజలను ఐవీఆర్ఎస్ ద్వారా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం పలకరించింది. పారిశుద్ధ్య నిర్వహణపై పలు ప్రశ్నలు సంధించి అభిప్రాయాలను రాబట్టింది. పారిశుద్ధ్యం బాగా లేదని ఎక్కువ శాతం మంది చెప్పడంతో ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

అధికారుల ప్రత్యేక దృష్టి.. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపరంగా మెరుగైన సేవల ద్వారా 75 శాతం ప్రజల సంతృప్తితో రాష్ట్ర స్థాయిలో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. 68 శాతం సంతృప్తితో పల్నాడు జిల్లా నాలుగు, 66 శాతం సంతృప్తితో బాపట్ల జిల్లా ఆరో స్థానాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జడ్పీ సీఈవో పర్యవేక్షణలో ఎంపీడీవోలు, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాపరంగా ప్రజలు మెచ్చేలా సేవలు ఉండేందుకు కృషి చేస్తున్నారు.

పచ్చదనం.. ప్రవాహానికి ఆటంకం

ఈ చిత్రంలోనిది ముసలమ్మ మురుగు కాలువ. వేటపాలెం - సంతరావూరు రోడ్డులో ఉంది. స్వర్ణ అవుట్ కాలువ నుంచి రొంపేరు వరకు ఐదు కిలోమీటర్ల పొడవున విస్తరించింది. పొలాల నుంచి మురుగు వెళ్లడానికి దీన్ని ఏర్పాటు చేశారు. పూడికతీతలు చేపట్టి ఏళ్లు గడుస్తోంది. దీనికితోడు గుర్రపుడెక్క, చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. ఖరీఫ్ ముంచుకొస్తున్నందున బాగు చేయించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై డ్రెయినేజి శాఖ ఏఈ దానియేల్ మాట్లాడుతూ కాలువలో పెరిగిన చిల్లచెట్లు, జమ్ము తొలగింపునకు రూ.6.94 లక్షలు మంజూరయ్యాయని, ఇప్పటికే రసాయనాలు చల్లించామన్నారు. త్వరలో కూలీలతో తొలగించి, నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, వేటపాలెం

చీరాల మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా సుబ్బయ్య

చీరాల, న్యూస్‌టుడే: చీరాల పురపాలక సంఘం వైస్ ఛైర్మన్‌గా 18వ వార్డు కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య ఎన్నికయ్యారు. గురువారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో వైస్ ఛైర్మన్ ఎన్నికను జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ ఆధ్వర్యంలో ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు నిర్వహించారు. సుబ్బయ్య పేరును 16వ వార్డు కౌన్సిలర్ ప్రభాకరరావు ప్రతిపాదించగా 12వ వార్డు కౌన్సిలర్ రాములు బలపరిచారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా ఎమ్మెల్యే సహా మొత్తం 27 మంది చేతులెత్తి తమ మద్దతు ప్రకటించడంతో సుబ్బయ్య ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సుబ్బయ్యతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 33 మంది కౌన్సిలర్లకు 29 మంది హాజరయ్యారు.

ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లతో కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొండయ్య

అందరం కలిసి అభివృద్ధి చేద్దాం.. రాజకీయాల్లో భావోద్వేగాలు ఉంటాయని, ఆ సమయంలో మాట్లాడిన మాటలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య అన్నారు. ఎన్నిక సందర్భంగా ఏర్పడిన పోటీ వాతావరణాన్ని వదిలి అందరం కలిసి పట్టణాన్ని అభివృద్ధిపథంలో నడుపుదామన్నారు. పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలు పాటించామని తెలిపారు.

560.70 అడుగులకు పెరిగిన సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 560.70 అడుగులకు పెరిగింది. ఇది 234.0796 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 29,522 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 46,936 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

గుంటూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్ మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు, తిరుపతి మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఆగస్టు 16వ తేదీ నుంచి అక్టోబరు 11వ తేదీ వరకు ప్రతి శనివారం ఈ రైలు(07193) హైదరాబాద్‌లో 23.10 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ 23.30,

నడికుడి 02.59, పిడుగురాళ్ల 03.43, సత్తెనపల్లి 04.33, గుంటూరు 05.30, తెనాలి 06.45, బాపట్ల 07.43, తిరుపతి 14.00, కొల్లాం సోమవారం 07.10 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07194) ఆగస్టు 18 నుంచి అక్టోబరు 13వ తేదీ వరకు ప్రతి సోమవారం కొల్లాంలో 10.45 గంటలకు ప్రారంభమై తిరుపతి 02.55, బాపట్ల 09.18, తెనాలి 09.48, గుంటూరు 10.40, సత్తెనపల్లి 11.33, పిడుగురాళ్ల 11.53, నడికుడి 12.19, సికింద్రాబాద్ 15.55, హైదారబాద్ 17.30 గంటలకు చేరుతుంది.

ఆక్వా జోన్ పరిధిలోకి 6,428 ఎకరాలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా ఆక్వా జోన్ పరిధిలోకి 6,428 ఎకరాలు తీసుకురావడానికి నోటిఫై చేసి ఆమోదించినట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్లో మత్స్య శాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో స్థిరమైన ఆక్వా సాగు ప్రోత్సహించడానికి, విస్తీర్ణం పెంచడానికి ఆమోదం తెలిపామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 17,603 ఎకరాల్లో ఆక్వా సాగు అధికారికంగా జరుగుతోందన్నారు. నాన్ ఆక్వా జోన్‌లోని ప్రాంతాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆక్వా జోన్‌లో చేర్చడానికి 3,067 ఎకరాలు అనుకూలంగా ఉన్నట్లు మత్స్య శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భవిష్యత్తులో ఆక్వాసాగు విస్తరణకు మరో 3,361 ఎకరాలు అనువుగా ఉందని తెలిపారు. ఇవన్నీ పట్టా భూములుగా గుర్తించామన్నారు. మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాసనాయక్, ఉప సంచాలకులు గాలిదేవుడు, ఏడీలు కృష్ణకిషోర్, సైదానాయక్, ఎఫ్‌డీవో కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు

అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే: అద్దంకి, మార్టూరులోని విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్, వ్యవసాయ శాఖాధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. శింగరకొండ రోడ్డులోని నందిని సీడ్స్, బస్టాండ్ ప్రాంతంలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను అధికారుల బృందం తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేసింది. బృందంలో కృష్ణా జిల్లా మైలవరం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ కె.చంద్రశేఖర్, బాపట్ల జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏవో మోహనరెడ్డి, అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎఫ్రాయిం పాల్గొన్నారు.

❖ మార్టూరులోని కోస్టల్ హైబ్రీడ్ సీడ్స్, కోలలపూడి వీఎస్ఆర్ సీడ్స్‌లో విజిలెన్స్, వ్యవసాయాధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. వీఎస్ఆర్ సీడ్స్‌లో రూ.41,041 విలువైన యూరియాకు సరైన పత్రాలు లేకపోవడంతో అమ్మకాలు నిలుపుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కోస్టల్స్ సీడ్స్‌లో మూడు కంపెనీల మిరప విత్తనాల నమూనాలు సేకరించి, ప్రయోగశాలకు పంపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఏవో ఆర్.లావణ్య పాల్గొన్నారు.

అద్దంకిలో తనిఖీ చేస్తున్న అధికారులు

చీరాల తీరం.. దృష్టి సారిస్తే పర్యాటక హారం

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే

అనువైన ప్రాంతం.. అభివృద్ధికి కలిసొచ్చే అంశం

చీరాల తీరం.. వంపుగా ఉండటంతో పాటు అలల ఉద్ధృతి తక్కువ.. పర్యాటకులు స్నానాలు ఆచరించేందుకు అనువుగా ఉంటుంది. ఇదే తీరం అభివృద్ధికి కలిసొచ్చే అంశం. దీనిపై పర్యాటక శాఖ దృష్టి సారిస్తే... మినీ గోవాగా రూపాంతరం చెందే అవకాశముంది. ఇదే విషయాన్ని పలువురు సందర్శకులు 'ఈనాడు- ఈటీవీ'కి తమ అభిప్రాయాలు వెల్లడించారు.

తీరంలో పదుల సంఖ్యలో రిసార్టులు వెలిశాయి. వాడరేవు, రామాపురం, కఠారిపాలెం ప్రాంతాల్లో దాదాపు 600 గదులు పర్యాటకులకు అందుబాటులోకి వచ్చాయి. ఇవికాకుండా పట్టణంలోని లాడ్జీల్లో సందర్శకులు దిగి తీరానికి చేరుకుంటుంటారు. వారాంతపు రోజులు, సెలవుల్లో అయిదు వేల మందికి పైబడి వస్తుంటారని అంచనా. దీనికితోడు ఆర్థిక స్థితిమంతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, అధికారులు తమ కుటుంబాల్లో జరిగే శుభ కార్యక్రమాలను ఇక్కడ నిర్వహించడానికి ముందుకొస్తున్నారు. ప్రధానంగా తెలంగాణతో పాటు విజయవాడ, గుంటూరు, ఒంగోలు, తెనాలి, చిలకలూరిపేట పట్టణాల నుంచి పర్యాటకులు వస్తున్నారు.

మౌలిక వసతులు కల్పిస్తే.. తీరంలో ప్రస్తుతమున్న వసతులన్నీ ప్రైవేటు రంగానికి చెందినవే. పర్యాటక శాఖ దీనిపై దృష్టి సారించి మౌలిక వసతులు కల్పిస్తే సందర్శకుల సంఖ్య రెట్టింపయ్యే అవకాశముంది. మూడు నెలల కిందట తీరంలో నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలో ఈ ప్రాంత అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయిస్తున్నట్లు కలెక్టరు వెంకటమురళి ప్రకటించారు. పర్యాటకులు సేద తీరడానికి వీలుగా గొడుగులు, రీలాక్స్ కుర్చీలు, బయో మరుగుదొడ్లు, స్నానాలు చేయడానికి వీలుగా గదులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి తోడు రామాపురాన్ని బ్లూఫ్లాగ్ కింద గుర్తించి సర్వే చేశారు. దీనివల్ల మరిన్ని వసతులు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రభుత్వ నిధులతో రామాపురంలో ఉద్యానవనం నిర్మించాలని, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

మినీ గోవా అవుతుంది.. 'మాది రాజస్థాన్. ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నా. చాలా మంది ఈ ప్రాంతం గురించి చెబుతుంటే విన్నా. చూసేందుకు ఈ రోజు వచ్చా. ఎంతో ఆహ్లాదంగా ఉంది. అన్ని రిసార్ట్స్ ప్రైవేటువే ఉన్నాయి. ప్రభుత్వపరంగా ఒక్కటీ లేదు. పర్యాటక శాఖ కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తే మినీ గోవాగా మారుతుంది' అని గోవిందరాజ్ పుత్ అన్నారు.

స్నానాల గదుల్లేవు.. 'మా బంధువులు గుంటూరులో ఉంటారు. వారు చెబితే వచ్చాం. రైల్వే స్టేషన్ వద్ద లాడ్జిలో దిగాం. అక్కడి నుంచి ఆటోల్లో తీరానికి చేరుకున్నాం. ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. తీరం వెంట స్నానాల గదులు, మరుగుదొడ్లు లేకపోవడం ఇబ్బందిగా ఉంది. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి వసతుల్లేవు. వీటిని తక్షణమే ఏర్పాటు చేస్తే పర్యాటకులు మరింత పెరుగుతారు' అని తెలంగాణలోని మేడ్చల్‌కు చెందిన సీహెచ్.రాధ పేర్కొన్నారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

(c) eenadu

అదనపు లోడ్‌తో రూ.6.29 కోట్లు

స్వచ్ఛందంగా చెల్లించిన వినియోగదారులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: గృహాల్లో విద్యుత్తు వినియోగం సాధారణ స్థాయి కంటే అధికంగా వాడితే బిల్లుల మోత పెరుగుతోంది. దీనివల్ల వివిధ అభివృద్ధి ఛార్జీల పేరుతో అదనపు భారం పడుతోంది. దీనిపై చాలామంది వినియోగదారులకు అవగాహన లేక బిల్లులు చూసి ఆందోళన చెందుతున్నారు. దీని నుంచి ఉపశమనం పొందడానికి మూడునెలల పాటు అంటే ఏప్రిల్, మే, జూన్ వరకు అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని విద్యుత్తు శాఖ కల్పించింది. అంతేకాకుండా ఈ సమయంలో 50 శాతం రాయితీ ఇచ్చింది. దీంతో వినియోగదారులు స్వచ్ఛందంగా చెల్లించడానికి ముందుకొచ్చారు. జిల్లాలో 31854 మంది వినియోగదారులు 52,160 కిలోవాట్స్ క్రమబద్ధీకరించుకోవడంతో రూ. 6.29 కోట్ల ఆదాయం ఆ శాఖకు వచ్చింది. దీనివల్ల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అంతరాయం కలగకుండా సరఫరా చేయడానికి కావాల్సిన అదనపు నియంత్రికలు, లైన్లు మార్పు చేయడానికి అవకాశం ఏర్పడిందని జిల్లా విద్యుత్తు ఎస్ఈ జి.ఆంజనేయులు తెలిపారు. అత్యధికంగా చీరాల డివిజన్‌లో ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందన్నారు.



వివరాలు ఇలా..

డివిజన్	వినియోగదారులు	క్రమబద్ధీకరణ చేసుకున్న లోడ్	మొత్తం (రూ.లక్షల్లో)
అద్దంకి	5853	9250.99	111.58
బాపట్ల	10236	15701.00	189.80
చీరాల	15765	27208.09	327.64

మినీ గోకులం.. పాడి రైతులకు వరం

రెండో విడతలో జిల్లాకు 625 మంజూరు

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పాడిరైతుల సౌకర్యార్థం మినీ గోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. రెండో విడతలో జిల్లాకు 625 గోకులాలు మంజూరు చేసింది. పాడి పశువులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా మినీ గోకులాలు ఉపయుక్తంగా ఉంటాయి. ఆసక్తి ఉన్న రైతులు రాయితీపై నిర్మించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. గతేడాది పలువురు రైతులు మినీ గోకులాలు నిర్మించుకున్నారు. ప్రస్తుతం వారికి బిల్లులు కూడా ఖాతాలకు జమవుతున్నాయి. రెండో విడతలో ఔత్సాహిక సన్న, చిన్నకారు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మండలానికి 25 గోకులాల యూనిట్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నారు. గతేడాది ఖరారు చేసిన ధరలనే ప్రస్తుతం అమలు చేయనున్నారు. అయితే నిర్మాణంలో స్వల్ప మార్పులు చేశారు. గతంలో పశువులకు మేత వేయడానికి ఒకవైపు గాడి నిర్మించుకునేలా అనుమతి ఉంది. ఇకపై మధ్యలో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. దీంతో రెండువైపులా పశువులు ఉండి మేత తీనే అవకాశం ఉంటుంది. షెడ్లో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దోమకాటుకు గురికాకుండా చుట్టూ నెట్ కట్టుకునే అవకాశం ఉంటుంది. ❖ జిల్లాలో 25 మండలాల్లో మినీ గోకులాలు అవసరమైన పాడిరైతులు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యం ఇస్తారు. రెండు పశువులుంటే యూనిట్ విలువ రూ.1.15 లక్షలు, నాలుగు ఉంటే రూ. 1.85 లక్షలు, ఆరు పశువులుంటే రూ. 2.30 లక్షలు వ్యయంగా నిర్ణయించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం రాయితీ ఇస్తుండగా 10 శాతం నిధులు మాత్రమే లబ్ధిదారులు వెచ్చించాల్సి ఉంటుంది.

మినీ గోకులం షెడ్డు (పాత చిత్రం)

అర్హులకు మంజూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలానికి 25 యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. గ్రామాల్లో పాడిరైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఉపాధి హామీ క్షేత్రసహాయకులను ఆదేశించాం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తాం. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– విజయలక్ష్మి, డ్వామా పీడీ, బాపట్ల జిల్లా

బండ్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ నగదు లెక్కిస్తున్న భక్తులు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: చందోలు శ్రీబండ్లమ్మ దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు దేవాదాయశాఖ బాపట్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ గోపి చెప్పారు. బండ్లమ్మ ఆలయ ఆదాయం ఆరునెలలకు గాను రూ.6,09,886 వచ్చిందని, గతంలో కన్నా పెరిగిందన్నారు. ఈ ఆరునెలల్లో అమ్మవారి తిరునాళ్ల, అమావాస్య హోమం, వివిధ కార్యక్రమాలు నిర్వహించటంతో భక్తులు పెద్దసంఖ్యలో రావటంతో ఆదాయం పెరిగిందన్నారు. లెక్కింపు ప్రక్రియలో ఆలయ ఈవో నరసింహమూర్తి, ఎస్సై శివకుమార్, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై కలెక్టరేట్‌లో అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహాల్లోని విద్యార్థులను అధికారులు సొంత బిడ్డలుగా భావించి బాగోగులు చూసుకోవాలన్నారు. బాగా చదవుకునేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత అధికారులదేనన్నారు. వారంలో మూడు వసతిగృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో 1474, ఎస్టీలకు చెందిన 10 హాస్టళ్లలో 779, 27 బీసీ వసతి గృహాల్లో 827 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ వివరాలు రోజూ కలెక్టరేట్‌కు పంపించాలన్నారు. ప్రవేశాలు పెరిగేలా గ్రామాల్లో వారం రోజులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేసి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలన్నారు. వసతి గృహాల పరిసరాల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పంపించ వద్దని స్పష్టం చేశారు. పోలీసు పెట్రోలింగ్ ఉండాలన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమాధికారులు రాజా దిబోరా, శివలీల, ప్రకాష్‌రావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త పాల్గొన్నారు.

చౌకబారు కుట్రలకు పాల్పడితే ఉపేక్షించం: ఏలూరి

పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: బర్లీ పొగాకు రైతులకు అండగా నిలవాలనే తలంపుతో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళుతుంటే వైకాపా నేతలు తెరవెనుక ఉండి కుట్రలు చేయటం దుర్మార్గమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి, మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోళ్లు చేస్తుంటే వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా రాతలు రాయటంపై మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు సాహసోపేత నిర్ణయం తీసుకుని చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేపట్టారన్నారు. రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ సజావుగా సాగుతుంటే ఇష్టం లేని కొందరు వైకాపా నేతలు ఎవరో ఒకరిద్దరిని అడ్డంపెట్టుకుని మొత్తం రైతులపై కక్షగట్టి దుర్మార్గపు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ స్వార్థంతో తప్పుడు కథనాలు వండివార్చడం తగదన్నారు. నిజాలను వక్రీకరించి రైతులను భయభ్రాంతులకు గురిచేయటం బాధ్యతాయుత పాత్రికేయ ధోరణి కాదన్నారు. రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ★ ఎమ్మెల్యే ఏలూరి ఆదేశంతో నూతలపాడు గ్రామ రైతు గుడిబండ సుబ్బారెడ్డికి మండల వ్యవసాయ శాఖ అధికారి కె.బాబ్జిరావు కలిసి వివరాలు సేకరించారు. రైతు వద్ద 410 క్వింటాళ్ల పొగాకు ఉండగా, పాడైన పొగాకును బయటపడేయడం ఇష్టం లేక రైతు ట్రాక్టర్‌తో తొక్కించి, పొలానికి ఎరువుగా ఉపయోగించుకునేలా చేశారని ఏవో తెలిపారు. మంచిగా ఉన్న పొగాకును అమ్ముకునేందుకు రైతు బేళ్లను తయారు చేసుకున్నారని చెప్పారు. చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని ఆయన సూచించారు.

తోకపల్లి- పందిళ్లపల్లి రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించండి

అద్దంకి-దర్శి మార్గం

అద్దంకి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ రహదారిగా ఉన్న తోకపల్లి-పందిళ్లపల్లి రోడ్డు జాతీయ రహదారిగా మార్పు చేయాలంటూ రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రతిపాదనలు అందించారు. ఆయన ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం సిఫార్సు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి ప్రణాళిక లేకుండా జిల్లాల విభజన జరిగిందని, బాపట్ల జిల్లాలో గ్రామాలు ఎక్కువగా ఉన్నాయని, వ్యవసాయాధారిత ప్రాంతాలు ఉన్నందున ప్రజానీకానికి జాతీయ రహదారి సదుపాయం ఉంటే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా చేసుకునేందుకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కర్నూలు జిల్లా తోకపల్లి నుంచి మార్కాపురం సమీపంలోని రుద్రసముద్రం, దొనకొండ, వెంకటాచలంపల్లి, దర్శి, అద్దంకి, కొనికి, ఇంకొల్లు మీదుగా పందిళ్లపల్లి వరకు సుమారు 130.34 కి.మీ పొడవున ఈ రోడ్డు విస్తరించి ఉందన్నారు. రాష్ట్రీయ రహదారి అయినందున అభివృద్ధి పనులకు నిధుల సమస్యగా మారిందని, జాతీయ రహదారిగా మారితే నిధుల కొరత లేకుండా అభివృద్ధికి వీలు కలుగుతుందని మంత్రి వెల్లడించారు. త్వరలో దిల్లీ పర్యటనలో దీన్ని సాకారం చేసేందుకు ప్రయత్నించనున్నట్లు చెప్పారు.

పారిశుద్ధ్యంలో బాపట్లకు అగ్రస్థానం

బాపట్ల: పారిశుద్ధ్యంపై ప్రణాళిక, కార్యాచరణ నివేదికలో 79 శాతం మార్కులతో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని సీఎస్ విజయానంద్ వెల్లడించారని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అమరావతి నుంచి సీఎస్ నిర్వహించిన వీసీలో కలెక్టరేట్ నుంచి ఆయన గురువారం పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రజల సమష్టి కృషి, గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే సాధ్యమైనట్లు చెప్పారు. అధికారులను అభినందించారు. ఇప్పటి నుంచి పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలని, నూరు శాతం స్వచ్ఛ జిల్లాగా మార్చటానికి అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. జిల్లాలో చెత్త సేకరణ, తడి, పొడి వ్యర్థాలుగా విడగొట్టడం, మురుగునీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోందన్నారు.

మంచినీటి సరఫరా మోటార్ల తీగలు కత్తిరింపు

అద్దంకి: పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్ల తీగలను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించారు. ఓవైపు ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు ఆకతాయిలు మోటార్ల తీగలను కత్తిరించడంతో గురువారం ఉదయం పురపాలక అధికారులు అయోమయానికి గురయ్యారు. అనంతరం సమస్య తెలుసుకుని సరిచేశారు. దీనిపై అద్దంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

SBI యస్.యమ్.ఇ. బ్రాంచి గుంటూరు-06830

సవరణ

ది.13-07-2025న 'ఈనాడు' దినపత్రికలో ప్రచురితమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ బ్రాంచి వారి మెస్సర్స్ ఆర్.వి.ఎస్ జ్యువెల్లరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఇ-వేలము ద్వారా అమ్మకం ప్రకటనలో
వేలం తేది : 08-08-2025 కి
బదులుగా **వేలం తేది : 21-08-2025,**
అని చదువుకొనవలెను.
మిగిలిన నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.
ప్రదేశం: గుంటూరు, తేది: 17-07-2025
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ బ్రాంచ్ గుంటూరు, గుంటూరు

జంపనిలో ఇంటి గోడపై పడిన పిడుగు

వేమూరు, న్యూస్‌టుడే: మండలంలోని జంపనిలో గురువారం మధ్యాహ్నం కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి ముస్లిం కాలనీలోని ఇమామ్ సాహెబ్ ఇంటిగోడపై పిడుగు పడడంతో పాక్షికంగా ధ్వంసమైంది. ఇటుకలు చెల్లాచెదురుగా కిందపడ్డాయి. ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

పిడుగు పడటంతో దెబ్బతిన్న గోడ

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

పర్చూరు, న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి వై. రామకృష్ణ సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డులో పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, ఇంకొల్లు మండలాల్లోని వీఏఏలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు పొగాకు చెక్కులు తీసుకొచ్చే రైతులకు ముందుగానే తేమ 20 శాతానికి మించకుండా, పై ఆకు, మధ్య, అడుగు ఆకులను వేర్వేరు బేళ్లుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చూడాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కర్షకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అందుబాటులో ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల పేర్లను త్వరితగతిన నమోదు చేయాలని సూచించారు. అర్హత పొందిన ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డులు అందిస్తామని తెలిపారు. ఏడీఏ జీబీపీ ప్రవీణ, ఏవోలు భాస్కరరావు, నాగరాజు, కుమారి, మేరమ్మ పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ

సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం అవసరం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి లక్ష్యాన్ని సాధించేందుకు సిబ్బంది కృషిచేయాలని విద్యుత్తు ఎస్ఈ జి. ఆంజనేయులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 11041 యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 1371 మాత్రమే బిగించినట్లు చెప్పారు. అందులో చీరాలలో 485 వరకు ఉన్నాయన్నారు. స్థానిక ఈఈ కార్యాలయంలో గురువారం ఏఈలతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. బిల్లులు సకాలంలో వసూలు చేయాలని, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ఆదేశించారు. దీనిపై ఫిర్యాదులు వస్తే సహించే ప్రసక్తిలేదన్నారు. కార్యక్రమంలో చీరాల ఈఈ జాన్ థామస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ ఆంజనేయులు, పక్కన ఈఈ థామస్

లారీని అధిగమిస్తుండగా ప్రమాదం.. నలుగురికి గాయాలు

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: కారులో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై గురువారం ఉదయం ఇది చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. మద్దిపాడు మండలం తెల్లబాడుకు చెందిన చీకటి ఆంజనేయులు కుటుంబం సికింద్రాబాద్ సుచిత్ర కాలనీలో నివసిస్తోంది. తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లిన వీరు తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ బయల్దేరారు. వీరి కారు సాధునగర్ వద్దకు రాగా, ముందు వెళుతున్న లారీని అధిగమించే క్రమంలో దానిని ఢీకొనడంతో రోడ్డు మార్జిన్‌లోకి కారు దూసుకెళ్లింది. ఆ సమయంలో కారులో యజమాని ఆంజనేయులు, ఆయన భార్య వనజ, కుమార్తె దివ్యశ్రీ, కుమారుడు నిఖిల్ ఉన్నారు. స్వల్ప గాయాలు కావటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. 108 సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అనంతరం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తీసుకెళ్లారు.

దెబ్బతిన్న కారు

పిడుగుపాటుకు ఇద్దరి మృతి

బాపట్ల, సంతమాగులూరు, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. పొలంలో పనులు చేస్తూ రైతు, ఓ కూలీ పిడుగులు పడటంతో మృత్యువాత పడ్డారు. భట్టిప్రోలు మండలం ఓలేరులో పొలానికి వెళ్లిన రైతు లోదు మరియన్న(71), సంతమాగులూరు మండలం ఏల్చూరులో గేదెలు మేపటానికి వెళ్లిన మహిళా కూలీ అమలగిరి పద్మ(48) మృతి చెందారు. పద్మకు ముగ్గురు పిల్లలు. గతంలో భర్త మృతిచెందడంతో పాడి గేదెలు మేపుతూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఘటనా స్థలాన్ని ఆర్ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రభుత్వ పరంగా సాయం అందించాలని కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడ్డ మహిళ..

బల్లికురవ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం పై నుంచి జారిపడ్డ మహిళ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. మంగళవారం నాగులవరం గ్రామం నుంచి మార్టూరు వైపు చెన్నుపల్లి మీదుగా తన కుమారుడి ద్విచక్ర వాహనం పై వెళుతున్న మహిళ గుంటకల గోవిందమ్మ(56) చెన్నుపల్లి వాణిజ్య కూడలిలో లోబీపీ కారణంగా కళ్లు తిరిగి, వాహనంపై నుంచి జారిపడింది. క్షతగాత్రురాలిని 108 వాహనంలో గుంటుపల్లి పీహెచ్‌సీకి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు చిలకలూరిపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గోవిందమ్మ గురువారం ఉదయం మరణించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

తాళం పగులగొట్టి చోరీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఇంటికి వేసిన తాళం పగలగొట్టి చోరీ చేశారు. ఈ ఘటన పట్టణంలో గురువారం వెలుగు చూసింది. హెడ్ కానిస్టేబుల్ జి.వీరబ్రహ్మం తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక బాలికోన్నత పాఠశాల సమీపంలో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఇంట్లోనే కంటి అద్దాల షాపు నిర్వహిస్తున్నారు. పదిరోజుల క్రితం దుకాణానికి తాళం వేసి ఒంగోలులో ఉన్న కుమారుడు వద్దకు భార్యాభర్తలు వెళ్లారు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చి వెళ్లారు. గురువారం ఉదయం ఇంటి తాళం తీసి ఉండడాన్ని గమనించిన చుట్టుపక్కల వారు అతనికి సమాచారం ఇవ్వడంతో వచ్చి పరిశీలించగా ఐదు సవర్ల బంగారు వస్తువులు, నాలుగు గ్రాముల రెండు ఉంగరాలు, రూ. 25 వేల నగదు, ఇత్తడి సామగ్రి, రెండు గ్యాస్ సిలిండర్లు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొత్తం 1.70 లక్షల విలువైన వస్తువులు అపహరణకు గురైనట్లు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ చెప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 104, 112, 123 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

'అక్రమ కేసులతో వేధించడం తగదు'

బాపట్ల, న్యూస్‌టుడే: వైకాపాలో క్రియాశీలంగా ఉన్న నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించటం తగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడీని వైకాపా నేతలు గురువారం కలిశారు. వైకాపా నేతలపై తెదేపా నాయకులు చేసిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేసిన తర్వాతే కేసు నమోదు చేయాలన్నారు. నాగార్జున మాట్లాడుతూ రేపల్లెలో వైకాపా నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. వాటిపై పునఃపరిశీలన చేయాలని ఎస్పీని కోరామన్నారు. తెదేపా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినట్లు ఏకపక్షంగా వ్యవహరించరాదన్నారు. ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ అక్రమ కేసులను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఎత్తివేయాలని కోరామన్నారు. వైకాపా అధికారంలో ఉండగా ఎవరిపైన తప్పుడు కేసులు పెట్టలేదన్నారు. రేపల్లె, వేమూరు పార్టీ బాధ్యులు ఈవూరి గణేష్, వరికూటి అశోక్‌బాబు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఈర్ల గంగమ్మ తల్లి ఆలయం

బల్లికురవ, న్యూస్‌టుడే: గ్రానైట్ క్వారీల నిర్వాకంతో దేవాలయాలకు ప్రమాదం పొంచి వుంది. స్థానిక గ్రానైట్ క్వారీల నడుమ ప్రసిద్ధిగాంచిన, భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఈర్ల గంగమ్మ తల్లి ఆలయం పై భాగంలో క్వారీ నిర్వహిస్తున్నారు. మునుపెన్నడు లేని విధంగా గుడిపై ఈ పనులు చేస్తున్నారు. దీనివల్ల ఆలయం పైకి గ్రానైట్ ముడిరాయి వ్యర్థాలు జారి పడుతున్నాయి. ఇలానే కొనసాగితే గుడి ప్రాంగణానికి ముప్పు వాటిల్లుతుందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం పూజలు అందుకుంటూ ఏటా మహోత్సవాలు వైభవంగా జరుపుకొంటున్న అమ్మవారి ఆలయ అభివృద్ధికి భక్తులతో పాటు గ్రానైట్ క్వారీల యజమానులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. కానీ ప్రస్తుతం తవ్వకాలతో గుడి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు, క్వారీ యాజమాన్యం స్పందించి ఇటువంటి చర్యలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొండ పైనుంచి దేవాలయం పైకి జారుతున్న గ్రానైట్ వ్యర్థాలు

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం వ్యాపారులకో/ ... Ph: 81422 92071.

బంగారం కొనబడును ... సంప్రదించండి: 87907 41166.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. Ⓒ 96189 48457/ 90140 36760.

FINANCIAL SERVICES

SHARES

... Ⓒ 98654 66566.

LEASE/ SALE

GENERAL

... 13,000 Sft. Ready to occupy ... Ⓒ 95531 55743, 90590 66880.

PEOPLE CARE

OLD AGE HOME

... Ⓒ 99590 21122, 99590 31122.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur-4. 94408 84154.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA ... Ⓒ 96038 42233, 97054 72223.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6:30 PM : 83310 29015.

... Ⓒ 99635 21122, 99631 01122.

... Ⓒ 63022 43437.

... Ⓒ 99856 66606.

... Ⓒ 81065 22261, 08644 228103 (9am to 9pm)

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

... Ⓒ 92814 52827, 92814 52838.

గుంటూరులో ప్రముఖ జోర్ కర్టన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable Ⓒ: 7019326579, 9392182210.

... Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం 15,000/- Ph: 78931 36195.

MEDICAL

Wanted Lab Technician for Sample Collection & Training cum Job with Food and Accommodation. 9440843857, 9440666949.

గమనిక

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

గుడారంకమ్మకు ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న దంపతులు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: కోనూరివారిపాలెంలో గుడారంకమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ నర్రా నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి చీర సారె, పసుపు, కుంకుమలు సమర్పించారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని సూర్యలంక రోడ్డు ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. వ్యాపారి నాగభూషణం, నాగమల్లేశ్వరి దంపతులు రూ.1,01,116, చావల సుబ్రహ్మణ్యం, సీతా ప్రవీణ దంపతులు రూ.25,116, ఎం.శేషుకృష్ణ దంపతులు రూ.25,116, మరో ఐదుగురు భక్తులు రూ.10,116 చొప్పున విరాళాలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చిన్నా, వీరబ్రహ్మానికి గురువారం అందించారు.

భక్తుడికి రసీదు అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

వేమూరు, న్యూస్‌టుడే: ? వేమూరు నుంచి వరహాపురం వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి అంచులో చెత్త వేస్తున్నారు. **- స్థానికుడు, వరహాపురం.** ✔ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి చెత్త అక్కడ వేయకుండా చూస్తా. **- శేఖర్, ఈవోపీఆర్‌డీ** **నగరం, న్యూస్‌టుడే:** ? ధూళిపూడి శివారు బండలవారిపాలెంలోని ప్రధాన వీధిలో నాలుగైదు వీధి దీపాలు వెలగడం లేదు. **-రాఘవ, స్థానికుడు.** ✔ కాలిపోయిన వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయిస్తా. **-దోనేంద్ర, కార్యదర్శి, ధూళిపూడి** **గుడివాడ, (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే:** ? గూడవల్లి గుంటూరివారి బజారు నుంచి ఎస్టీకాలనీకి వెళ్లే మార్గంలో కొందరు ఇంటి ముందు మురుగునీరు రోడ్డుపై పోస్తున్నారు. **-శ్రీనివాస్, గూడవల్లి.** ✔ మురుగునీరు రోడ్డుపై పోయకుండా చర్యలు తీసుకుంటాం. కాలువ ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరిస్తాం. **-కె.సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, గూడవల్లి.** **రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** ? రేపల్లె 11వ వార్డు కాలువలో మురుగు కదలడం లేదు. **-సాంబశివరావు, స్థానికుడు** ✔ వెంటనే మురుగు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **-రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, రేపల్లె**

మురుగు పూడికతీత

స్పందనకు వందనం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: గ్రామంలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానం దగ్గర మురుగు నిలిచిందని 'మేమున్నాం.. మీకు తోడుగా'.. శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించారు.

తీరంలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు

న్యూస్‌టుడే, కర్లపాలెం

తీరప్రాంత గ్రామాల్లో ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. జేసీబీలు, పొక్లెయిన్లతో వ్యవసాయ భూముల్లో అడ్డగోలుగా తవ్వకాలు సాగిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బుసక, మట్టి తవ్వి తరలిస్తున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో కొందరు ఇసుక తరలింపును లాభసాటి వ్యాపారంగా మార్చుకుని రూ.లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

ప్రభుత్వ అనుమతులు లేకుండా.. ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం నిషేధం విధించినా కర్లపాలెంలో మాత్రం అమలు కావడం లేదు. మండలంలోని పేరలి, తుమ్మలపల్లి, బుద్ధాం, యాజలి గ్రామాల్లోని పంట పొలాల్లో బుసక, మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో రాత్రింబవళ్లు బుసక, మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ బుసక రూ.2 వేల నుంచి రూ.3 వేలు, మట్టికి రూ.1500 నుంచి 2 వేల వరకు దూరాన్ని బట్టి విక్రయిస్తున్నారు. బుసక, ఇసుక అక్రమ తవ్వకాలపై తహసీల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ కర్లపాలెం మండల పరిధిలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టవద్దన్నారు. ఇసుక తవ్వకాలు చేపడుతున్న పొలాలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వ్యవసాయ భూమిలో ఇసుక తవ్వుతున్న యంత్రం

పేరలిలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

కాలువల్లో అడ్డు.. నీరు వెళ్లేదెలా!

న్యూస్‌టుడే, వేమూరు

పెదరావూరు నుంచి వెల్లటూరు వెళ్లే రోడ్డు పక్కన కొందరు అనుమతులు లేకుండా ఎడాపెడా సాగు, మురుగు నీటి కాలువలపై తూములు వేస్తున్నారు. అలాగే జంపని శివారులో ఓ పెట్రోలు బంకు వద్ద పంటకాలువపై తూములతో కూడిన కల్వర్టు నిర్మించారు. దీంతో సాగు, మురుగునీటి నిర్వహణలో ఇబ్బందులు ఉంటాయని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. తూములను తొలగించి చిన్న వంతెనలు నిర్మించాలని సూచించారు. తూములు వేసిన వారు మొన్నటి వరకు చేసి, కాలువలకు నీరు వదిలిన తర్వాత తూములు తొలగించారు. వాటి స్థానంలో సింగిల్ లైన్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టారు. అయితే నిర్మాణ పనులు చేస్తున్న వారు కాలువకు అడ్డంగా మట్టి వేశారు. దీంతో జంపని, యడవూరు గ్రామాల సంబంధించి 300 ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. వేసవిలో చేయాల్సిన పనులను కాలువలకు నీరు వదిలిన తరవాత చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అలా చేయడం వల్ల వెదపద్ధతి ద్వారా విత్తిన వరి విత్తనాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ నాయక్‌ను వివరణ కోరగా సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, రైతులకు సాగు నీటి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

జంపని శివారులో కాలువ ఇలా..

తీరంలో భారీవర్షం

భట్టిప్రోలు, కొల్లూరు, నగరం, న్యూస్‌టుడే: తీరం గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతం నుంచి కురిసిన భారీ వర్షం ప్రజలకు ఊరటనిచ్చింది. వారం పది రోజులుగా మండే ఎండలకు ఉక్కిరిబిక్కిరయ్యారు. సుమారు రెండు గంటలపాటు కుండపోత కురిసింది. లోతట్టు ప్రాంతాలతో పాటు అక్కడక్కడ నివాసాల్లోకి వర్షపు నీరు చేరింది. భట్టిప్రోలులోని మార్కెట్టు రోడ్డు, జెండా చెట్టు ప్రాంతం, ప్రధాన రహదారి, వోగేశ్వరపేట ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రయాణికులు నీటిలోనే నడవాల్సి వచ్చింది. వెదసాగు చేసిన రైతులకు వర్షం ఊరటనిచ్చింది. ఎండుతున్న నాట్లు, పంటలకు వర్షం ప్రాణం పోసిందని రైతులు చెబుతున్నారు. కొల్లూరు మండలంలోని పొలాల్లో విత్తిన వరి మొలకలు రాకపోవడంతో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ దశలో వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కొల్లూరులో వర్షానికి తడిసిన వెద పద్ధతిలో సాగు చేస్తున్న వరి పొలం

వర్షంతో వెదపైరుకు మేలు

కనగాల (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా ఎండ వాతావరణంతో రైతులు, ప్రజలు అల్లాడిపోతున్నారు. ఖరీఫ్ మొదలై నెల దాటినా వర్షాలు లేకపోవడంతో వెద పైరు పెట్టి కొన్నాళ్లు చూస్తున్నారు. దీంతో రైతులు వెద పెట్టడానికి, వరినారు పోసుకోవడానికి ముందుకు రావడం లేదు. గురువారం మధ్యాహ్నం నుంచి మండల వ్యాప్తంగా వర్షం పడడంతో వాతావరణం చల్లబడింది. రెండు దుక్కుల వాన పడటంతో కనగాల వద్ద వరినారు మడుల్లో నీరు నిలిచింది. ఈ వాన వెద పైరుకు మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు. విద్యుత్తు సరఫరా గంటల కొద్దీ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

కనగాల వద్ద నారుమడిలో వర్షపు నీరు

సహకార సంఘాలకు అధ్యక్షుల నియామకం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలంలోని మూడు ప్రాథమిక సహకార సంఘాలకు అధ్యక్షులు, డైరెక్టర్లను నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. కోమలి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడిగా వుయ్యూరి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లుగా జక్కయ్య, క్షత్ర వందనం, అల్లూరు సహకార సంఘానికి అధ్యక్షుడిగా పి.వెంకటసత్యనారాయణరాజు, డైరెక్టర్లుగా కాకి పూర్ణ శామ్యూల్, యల్లాపు బాలకృష్ణమ్మ, మంతెనవారిపాలెం సహకార సంఘానికి అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా పందరబోయిన శ్రీనివాసరావు, బోయినగ సురేష్‌ను నియమించారు.

నగరం అధ్యక్షునిగా సుబ్బారావు

బెల్లంవారిపాలెం (నగరం), న్యూస్‌టుడే: నగరం సహకార సంఘ అధ్యక్షునిగా చింతల సుబ్బారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక సహకార సంఘ కార్యాలయంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సంఘం పరిధిలోని రైతులు సకాలంలో రుణాలు చెల్లించి ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. రైతులకు దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలతో పాటు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి రూ.17.50 లక్షల వ్యయం

పెదపూడి (అమృతలూరు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పెదపూడి గ్రామాభివృద్ధికి రూ.17.50 లక్షలు ఖర్చుపెట్టినట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. రూ.15 లక్షలతో నిర్మించిన రహదారి, రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన చేతిపంపులను ఆయన ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి పథకాలను వివరించారు. పెదపూడి సహకార సంఘానికి నూతనంగా నియమించబడిన ఛైర్మన్ కొసరాజు దేవకుమార్, సభ్యులు వీరయ్య, శివపార్వతులను ఆయన అభినందించారు. వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లపోతి పూర్ణశమారి, తెదేపా మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ఆధునిక కంప్యూటింగ్‌లో గణాంకాలు కీలకం

బాపట్ల: ఆధునిక కంప్యూటింగ్ పద్ధతుల సాయంతో గణాంకాలను ఉపయోగించి ప్రజల జీవితాన్ని మార్చే పరిష్కారాలను రూపొందించవచ్చని ప్రముఖ గణాంక శాస్త్రవేత్త వెంకట్ ఇక్కుర్తి అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 'అధునాతన కంప్యూటింగ్‌లో గణాంకాల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గురువారం మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సమయ నిర్వహణ, జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల సంతులిత అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, పాలకవర్గ సభ్యులు నాగరాజు, భావనారాయణ చౌదరి పాల్గొన్నారు.

శాస్త్రవేత్త వెంకట్‌ను సత్కరిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

రేపల్లె అర్బన్, నగరం, న్యూస్‌టుడే: రేపల్లె ఎమ్మెల్యే, మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాసంలో గురువారం తెదేపా నేత శివప్రసాద్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1,87,368 చెక్కులు అందించారు. నగరం మండలం ధూళిపూడి గ్రామానికి చెందిన మోర్ల శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,24,385 చెక్కును అనగాని శివప్రసాద్ గురువారం అందించారు. అనారోగ్య బాధితులు ఉంటే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చెక్కు అందజేస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్

మురుగులోనే కొళాయిలు

పంచాయతీకి సంబంధించిన పబ్లిక్ తాగునీటి కొళాయిలు కొన్నిప్రాంతాల్లో మురుగునీటిలో ఉన్నాయి. నిత్యం మహిళలు ఆ నీటిలోనే దిగి తాగునీటిని పట్టుకుంటున్నారు. పైపులైన్లు సైతం డ్రైనేజీల వెంబడి రావడంతో నీరు కలుషితమవుతోందని చెబుతున్నారు. కొత్తపేట, చావలి సెంటరు ప్రాంతాలు, అద్దేపల్లి మద్దులవారివీధుల్లో మంచినీటిలో మసి వస్తోందని, రెండుమూడు బిందెలు పట్టిన తర్వాతే నీటిని పట్టుకుంటున్నామని తెలిపారు. అధికారులు స్పందించి తాగునీరు కలుషితం కాకుండా సరఫరా చేయాలని కోరుతున్నారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి నాయక్ మాట్లాడుతూ మురుగు వెంబడి ఉన్న కొళాయిలను పరిశీలించి మెరక ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. **-న్యూస్‌టుడే,భట్టిప్రోలు**

కొళాయి చుట్టూ చేరిన మురుగు

అసంపూర్తి నిర్మాణాలు.. వంటకు తంటాలు

మండలంలోని ఖాజీపాలెం ప్రాథమిక పాఠశాలలో వంట గది పనులు చివరి దశలో ఆపేశారు. కింద గచ్చు, గోడలకు రంగులు వేయాల్సి ఉంది. మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రస్తుతం పాఠశాలకు ఎదురుగా చెట్టు కింద వంట చేస్తున్నారు. వర్షం పడినప్పుడు బడి వరండాలో వండుతున్నారు. సమస్యపై ఎంఈవో రాజారత్నం మాట్లాడుతూ పరిశీలించి వంట గది పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం)

వంట గది ఇలా..

ఆదమరిస్తే ఆసుపత్రికే

రేపల్లె మండలం నల్లూరుపాలెం నుంచి తుమ్మల వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. పలుచోట్ల పెద్ద గుంతలు ఏర్పడిన రోడ్డు కంకరతేలింది. రాత్రివేళల్లో రాకపోకలు చేసేందుకు చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలో విశ్వేశ్వరం, సింగుపాలెం, తుమ్మల, పోటుమెరక, మోళ్లగుంట తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తారు. అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

గుంతపడి కోతకు గురైన రోడ్డు

రోడ్డుపైకి మురుగు

చావలి నుంచి పెరవలిపాలెం వెళ్లే మార్గంలో పెరవలి వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాలువల్లో పూడిక సరిగా తీయడం లేదు. దీంతో ఇళ్లలో వాడిన నీరు రోడ్డుపైకి చేరుతోంది. అంచుల్లో నీరు నిలబడి ఉంటుంది. సమస్యను పంచాయతీ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్‌డీ శేఖర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుడా చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

పెరవలిలో రోడ్డుపైకి చేరుతున్న మురుగు

నల్లచుక్క చేపలకు భలే గిరాకీ

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుతం చేపల వేటకు వెళుతున్న జాలర్లకు నల్ల చుక్కల చేపలు అధికంగా పడుతున్నాయి. వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. కిలో ధర రూ.800 వరకు పలుకుతోంది. వ్యాపారులు వీటిని కొనుగోలు చేసి కేరళ, చెన్నై, ముంబయి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ రకం చేపలు రోజుకు టన్ను వరకు ఎగుమతి చేస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు.

మత్స్యకారులకు చిక్కిన నల్ల చుక్కలు

కొనసాగుతున్న సమ్మె

రేపల్లె అర్బన్: రేపల్లె పురపాలక సంఘ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం నాలుగోరోజుకు చేరింది. వేతనం రూ.24,500కు పెంచాలని, సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె విరమించేదిలేదని హెచ్చరించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకరరావు, రవి, శివ, శ్రీను, రాఘవేంద్రరావు, వాసు, సుధాకర్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం

బాపట్ల: స్మార్ట్ మీటర్లతో సామాన్య ప్రజలపై భారం పడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. సీపీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలపై ట్రూఅప్, స్థిర ఛార్జీల పేరుతో విపరీతమైన భారం వేసిన గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. కరెంటు బిల్లుల భారానికి వ్యతిరేకంగా ఈ నెల 23 నుంచి 29 వరకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి సంతకాలు సేకరిస్తామన్నారు. నాయకులు విజయ్‌కుమార్, కృష్ణమోహన్, శరత్, సుభాషిణి, స్పందన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగయ్య

ప్లాస్టిక్ నిషేధిద్దాం

రేపల్లె అర్బన్: పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే ప్లాసిక్ వాడకాన్ని నిషేధించడం అందరి బాధ్యత అని ప్రిన్సిపల్ టీసీ రవిచంద్రకుమార్ అన్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్లాస్టిక్ వాడకం, నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్లాస్టిక్ సంచులు వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. అధ్యాపకులు కోటేశ్వరరావు, దాసు, బుజ్జిబాబు, బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం

బాపట్ల, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో బాబూరావు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో మార్గదర్శులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని సాయం చేయాలన్నారు. ఇద్దరి మధ్య అనుసంధానకర్తలా అధికారులు పని చేస్తారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో బాబూరావు

డిప్యూటీ ఎంపీడీవోగా రామకృష్ణ

మండల ప్రజా పరిషత్తు డిప్యూటీ ఎంపీడీవోగా **జి.రామకృష్ణ** నియమితులయ్యారు. ఒంగోలు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆయన డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొంది బాపట్లకు బదిలీపై వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ ఎంపీడీవోకు ఎంపీడీవో బాబూరావు, పాలనాధికారి చక్రధరరావు స్వాగతం పలికారు.

టౌన్‌హాల్ చారిత్రక సంపద

బాపట్ల, న్యూస్‌టుడే: చారిత్రక సంపదైన టౌన్‌హాల్‌ను కాపాడుకుందామని ఆర్డీవో పి.గ్లోరియా అన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బాపట్ల టౌన్‌హాలు 120వ వార్షికోత్సవంలో ఆమె మాట్లాడారు. 1905 జులై 17న టౌన్‌హాలును ప్రారంభించారన్నారు. 1913 మే 26న ప్రథమాంధ్ర మహాసభలకు వేదికగా నిలిచిందన్నారు. ఎందరో కవులు, కళాకారులకు ఆలంబనగా నిలిచిన ఘనచరిత్ర ఉందన్నారు. తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఫోరం కార్యదర్శి సాయిబాబు, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణారావు, పూర్వ ప్రిన్సిపల్ కృష్ణంరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా

సోదరుడిపై కత్తితో దాడి

బాపట్ల, న్యూస్‌టుడే: బకాయి నగదు రూ.పది వేలు చెల్లించమని అడిగినందుకు పట్టణంలోని కొత్తబజారులో అన్న మేడా నాగరాజుపై సోదరుడు పాలపర్తి కిరణ్ కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటన గురువారం జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని టీనగర్‌కు చెందిన గాయత్రి నాగ సుబ్బలక్ష్మి అనే మహిళ భర్త వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్త విజయేంద్ర అచ్యుత్ భార్గవ్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

నిర్వహణ లేక.. నిర్లక్ష్యం వీడక..

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్, చెరుకుపల్లి గ్రామీణ

చెత్త నిర్వహణలో లోపాలు ప్రజలపాలిట శాపాలుగా మారుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యం పల్లెల్లో పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరించి ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు తరలిస్తున్నారు. అక్కడ చెత్త నిర్వహణ మాత్రం జరగడం లేదు. కుళ్లే స్వభావం ఉన్న వాటిని వేరుచేసి ఘనవ్యర్థ కేంద్రంలోని నాడప్ తొట్టెల్లో వేసి వర్మీకంపోస్టు తయారు చేయాల్సి ఉంది. అయితే ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు చేరుతున్న చెత్తను వేరు చేసేందుకు కార్మికులు లేరు. ఉన్న వారు ఉదయం చెత్త సేకరించి తరలించడానికే సరిపోతున్నారు. పైగా వీరికే జీతాలు సరిగా చెల్లించడం లేదు.

☛ తీరంలో ఏ ఒక్క పంచాయతీలోనూ ఘనవ్యర్థ కేంద్రాలు పని చేయడం లేదు. చెత్త నిల్వలు పేరుకుపోతుండటంతో పారిశుద్ధ్య కార్మికులే చెత్త నిల్వలకు నిప్పు పెడుతున్నారు. పొగతో పరిసర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల కాలువలు, డ్రెయిన్ల వద్ద చెత్త పారబోయడంతో సాగునీరు విడుదల చేసిన సమయంలో కొట్టుకుపోతోంది. ఈ విధంగా చేయడంతో పంటపొలాలకు చేరుతోందని రైతులు వాపోతున్నారు. వ్యర్థాలకు నిప్పు పెట్టడం, కాలువల్లో పారబోత వల్ల పర్యావరణం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై రేపల్లె డీఎల్‌డీవో పద్మ మాట్లాడుతూ ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాల్లో సంపద సృష్టికి సన్నాహాలు చేస్తున్నాం. ఎక్కడైనా చెత్తకు నిప్పుపెట్టినట్లు తెలిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. అన్ని డంపింగ్ యార్డుల్లోనూ చెత్త నిర్వహణ చేపడుతున్నాం. ఎక్కడైనా ఈ పనులు చేయకుంటే చర్యలు ఉంటాయన్నారు.

మోర్తోటలో ఘన వ్యర్థ కేంద్రం వద్ద చెత్తకు నిప్పు

గూడవల్లి ఆర్ఎం డ్రెయిన్ ఒడ్డున పేరుకుపోయిన చెత్త

ప్రజలకు మెరుగైన సేవలు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణవాసులకు మెరుగైన సేవలు అందిస్తామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 18, 31 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని ఆయన గురువారం నిర్వహించారు. ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. వేగేశన మాట్లాడుతూ నీరు, రోడ్లు, విద్యుత్, మురుగు కాల్వల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు సాయం చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి పనిచేస్తున్నట్లు చెప్పారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, పట్టణాధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నేతలు యక్కలదేవి నాగరాజు, వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

రైతు సేవ చేయాలి

బాపట్ల: పీఏసీఎస్‌ల అధ్యక్షులుగా నియమితులైన వారు రైతుసేవ చేసి తెదేపాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన నేతలను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షులు బుల్లియ్య, వెంకటేశ్వరరావు, కిషోర్, విజయ్ తదితరులు ఉన్నారు.


చింతాయపాలెం సొసైటీ అధ్యక్షుడు బుల్లియ్యకు సత్కారం

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? నామ్‌రహదారిపై భవానీకూడలి మలుపు వద్ద వీధిదీపాలు నాలుగురోజులుగా వెలగడం లేదు. తక్షణం వెలిగేలా చూడగలరు - **టి.రవిచంద్ర, భవానీకూడలి**
✔ ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మెలో ఉన్నందున వెలగలేదు. వెంటనే వెలిగేలా చర్యలు తీసుకుంటాం - **జి.లోకేష్, ఏఈ, అద్దంకి పురపాలక సంఘం.** - న్యూస్‌టుడే, అద్దంకి

? కొమ్మమూరు కాలువ ఎడమ గట్టుపై చెత్తాచెదారం పడ స్తున్నారు. నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. - **స్థానికుడు, కారంచేడు** ✔ చెత్తాచెదారం తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **వి.రామ్మోహనరావు, డిప్యూటీ ఎంపీడీవో, కారంచేడు,** -న్యూస్‌టుడే, కారంచేడు

? వాసవీ కాన్వెంట్ ఎదురుగా నాలుగు రోజులకొకసారి చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది సేకరిస్తున్నారు. దీనివల్ల దుర్వాసన వస్తోంది. దీంతో ఇబ్బందిగా ఉంది. - **రాజు**
✔ వెంటనే సిబ్బందిని పంపి బాగుచేయిస్తా. - **బాలిగ సురేంద్ర, కార్యదర్శి, వేటపాలెం** - న్యూస్‌టుడే, వేటపాలెం

స్పందనకు వందనం

✦ పమిడిపాడులో రోడ్డుపై ఇసుక నిల్వలు ఉండటంతో ఇబ్బంది పడుతున్నట్లు గత మంగళవారం 'మేమున్నాం..మీకు తోడుగా' లో ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో ఆ ఇసుకను అక్కడి నుంచి తొలగించారు. సమస్యకు పరిష్కారం లభించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ✦ మేదరమెట్లలో వీధి దీపాల బోర్డు కిందకు ఉండి ప్రమాదరకంగా ఉన్నట్లు 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ అధికారులు స్విచ్ బోర్డును సరిచేశారు. ✦ మేదరరమెట్లలోని తమ్మవరం రోడ్డులో సాగునీరు సరఫరా చేసే పైపులు పగిలి నీరు వృథాగా పోతుంది. ఈ సమస్యపై 'మేమున్నాం ..మీకు తోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ సిబ్బంది సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, మేదరమెట్ల

తపాలా సేవలు తాత్కాలికంగా నిలిపివేత

ఇంకొల్లు, న్యూస్‌టుడే: సాంకేతిక మార్పులతో ఇంకొల్లు పోస్టాఫీసులో ఈనెల 19వ తేదీ నుంచి 21 వరకు సేవలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇంకొల్లు సబ్‌పోస్టు మాస్టర్ జి.భార్గవ కిరణ్ తెలిపారు. ప్రకాశం డివిజన్‌లోని అన్ని కార్యాలయాల్లో నూతన సాఫ్ట్‌వేర్ మార్పు కారణంగా సేవలు అందుబాటులో ఉండవన్నారు.

కార్యాలయం మార్పు: ప్రస్తుతం పర్చూరు రోడ్డులో బీవోఐ బ్యాంకు ఎదురు గల్లీలో నిర్వహిస్తున్న తపాలా కార్యాలయాన్ని ఈనెల 19 నుంచి హనుమోజిపాలెం రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వెనుక వైపునకు మారుతుందని భార్గవ కిరణ్ తెలిపారు.

సాగునీటి కాలువల పరిశీలన

కావూరివారిపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం కావూరివారిపాలెంలో కొన్నేళ్లుగా మూసుకుపోయిన టీపీ స్కీం సాగు నీటి కాలువలను సాగునీటి శాఖాధికారులు గురువారం పరిశీలించారు. రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారుల బృందం గ్రామంలో పర్యటించి, రెండు కాలువలను పరిశీలించింది. ఈసందర్భంగా రైతు ప్రతినిధులు దేగల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కోటయ్య, బాబు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రెండేళ్లుగా సాగు నీరు రాకపోవడంతో భూగర్భ జల మట్టం తగ్గడంతో పాటు ఉప్పునీటి శాతం పెరుగుతోందని వివరించారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. సాగునీటి ఎస్‌ఈ వెంకటరత్నం, డీఈ ప్రసాద్, డ్రైనేజీ ఈఈ మురళీకృష్ణ, ఏఈలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చినగంజాంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

చినగంజాం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని, సర్కారును దీవించాలని 276 బూత్ కన్వీనర్ మోటుమర్రి రామసుబ్బారావు, తెదేపా జిల్లా నాయకుడు సంధు శ్రీనివాసరావు అన్నారు. చినగంజాంలో గురువారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

కరపత్రాన్ని అందిస్తున్న తెదేపా నాయకులు

ఆట స్థలమేదీ?

ఉన్నత పాఠశాలల్లో కనిపించని క్రీడా మైదానాలు

అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే

విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంచేందుకు క్రీడా మైదానాలు, క్రీడోపాధ్యాయులు అవసరం. ప్రత్యేకించి ఉన్నత పాఠశాలల్లో ఇవి లేకపోవటంతో పిల్లలు ఆడుకునేందుకు సరైన ప్రదేశం లేకుండా పోయింది. క్రీడలపై ఆసక్తి ఉన్న వారు అందుబాటులోని మైదానాల్లో ఆడుకుని ఇళ్లకు చేరుతున్నారు. బాపట్ల జిల్లాలో 170 ప్రభుత్వ/ఎయిడెడ్, జడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో 100 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పీఈటీ/పీడీ లు పని చేస్తున్నారు. మిగిలిన చోట్ల క్రీడోపాధ్యాయుల పోస్టులు ఖాళీ. వీటిలో 25 ఎయిడెడ్, పది పురపాలక ఉన్నత పాఠశాలలున్నాయి.

విద్యార్థి దశలోనే ఆటలపై విద్యార్థులను ఆకర్షింపజేయాలి. మూడో తరగతి నుంచి తొమ్మిది వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడోపాధ్యాయులు విద్యార్థికి ఆటలపై శిక్షణ ఇస్తారు. పదో తరగతిలో చేరిన తరువాత నుంచి క్రీడలకు అడ్డు పడినట్లే. వార్షిక పరీక్షల పేరుతో పది, ఇంటర్, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆటలకు ఆస్కారం లేకుండా పోతుంది. దీంతో విద్యార్థి క్రీడాజీవితం తొమ్మిదో తరగతికే పరిమితం అవుతుంది. శారీరక దారుఢ్యం పెంచేందుకు అవసరమైన విధానానికి గండి పడుతుంది. పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు తీసుకురావటంలో పెట్టిన శ్రద్ధ క్రీడలపై లేకుండా పోతుంది. ఇవన్నీ తీసుకురావాలంటే పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు, శిక్షకులు ఉండాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక సబ్జెక్టు, ప్రణాళిక ఉండాలి. పదో తరగతి మార్కుల జాబితాలో క్రీడలకు ఒక సబ్జెక్టు కేటాయించాల్సిన అవసరం ఉంది. తమిళనాడు, కేరళలో ఈ విధానం అమల్లో ఉంది.

అద్దంకి పట్టణం గొరకాయపాలెం ఉన్నత పాఠశాల

వీటిల్లో లేవు

అద్దంకి: - చక్రాయపాలెం, గొరకాయపాలెం, బొమ్మనంపాడు, ధేనువకొండ, శంఖవరప్పాడు, ధర్మవరం, **కొరిశపాడు** - ద్రైవాలరావూరు, **జె.పంగులూరు** - అలవలపాడు, రేణంగివరం, **బల్లికురవ** - వి.కొప్పెరపాడు, కొమ్మినేనివారిపాలెం, అంబడిపూడి, కొణిదెన, కూకట్లపల్లి, **సంతమాగులూరు** - మిన్నెకల్లు, సజ్జాపురం, **ఇంకొల్లు** - గంగవరం, పావులూరు, **మార్టూరు** - కోనంకి, ఇసుకదర్శి, ద్రోణాదుల , **యద్దనపూడి** - యద్దనపూడి, గన్నవరం, **కారంచేడు** - కుంకలమర్రు, స్వర్ణ, **పర్చూరు** - పర్చూరు, అన్నంబొట్లవారిపాలెం, వీరన్నపాలెం, చెరుకూరు, **చినగంజాం** - సంతరావూరు, రాజుబంగారుపాలెం, **చీరాల** - వాడరేవు, పురపాలక ఉన్నత పాఠశాల, కొత్తపేట, గవినివారిపాలెం, **వేటపాలెం** - వేటపాలెం(బాలికలు), దేశాయిపేట.

కరుణశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని వినతి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీఎల్ మోహన్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మోహన్‌గౌడ్ ఇంకొల్లు మండల భాజపా నాయకులు ఎన్.కృష్ణయ్య, వి.వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ ఎండీ కరుణశ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతుల దగ్గర పొగాకు నిల్వలు పేరుకుపోయాయి. కొనుగోళ్లు మందగించటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

రీడింగ్ రూంకు మహర్దశ

రూ.3.30 కోట్లతో నిర్మాణానికి సిద్ధం

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని రీడింగ్ రూం ఆధునికంగా నిర్మించడానికి రంగం సిద్ధమవుతుంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనలను అనుసరించి సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ కంపెనీ ప్రతినిధులు నిర్మాణానికి ముందుకు వచ్చారు. రూ.3.30 కోట్ల అంచనాతో భారీ టౌన్‌హాల్ నిర్మాణం చేపట్టనున్నారు. గతంలో ఈ ప్రదేశంలో రంగస్థల కళాకారులు నాటకాలు ప్రదర్శించేవారు. వారం రోజుల్లోనే సంబంధిత కంపెనీ ప్రతినిధులు ఈ స్థలాన్ని పరిశీలించేందుకు రానున్నట్లు పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. మొత్తం 19 సెంట్ల విస్తీర్ణంలో టౌన్‌హాల్ నిర్మించనున్నట్లు వెల్లడించారు.

స్థలం వద్ద శుభ్రం చేస్తున్న పురపాలక సిబ్బంది

గ్రామస్థులతో మాట్లాడుతున్న విదేశీ ప్రతినిధులు, అసిస్ట్ సంస్థ సభ్యులు

గ్రామాల్లో స్వచ్ఛతకు కృషి

యద్దనపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛ కల్పన అసిస్ట్ సంస్థ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం యద్దనపూడి మండలం అనంతవరంలో యూకేకు చెందిన ఫిష్‌షేన్ లిమిటెడ్, మలేషియాకు చెందిన లియాంగ్ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. గ్రామంలోని మహిళలతో మాట్లాడి మరుగుదొడ్ల నిర్మాణాల ఆవశ్యకతను వివరించారు. బహిరంగ మలవిసర్జన ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, మహిళల ఆత్మగౌరవానికి మరుగుదొడ్లు ఎంతగానో దోహదపడతాయని విదేశీ ప్రతినిధులు తెలియజేశారు. వారి వెంట అసిస్ట్ ప్రతినిధులు మూర్తి, యూఎల్‌టీసీ సభ్యులు భరత్‌రెడ్డి, పి.రవిబాబు, తారక్‌రామ్ ఉన్నారు.

అందరి సహకారంతో పట్టణాభివృద్ధి

చీరాల, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే మాలకొండయ్య సూచనలు, సలహాలు తీసుకుంటూ అందరిని కలుపుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని పురపాలక సంఘ ఛైర్మన్ మించాల సాంబశివరావు పేర్కొన్నారు. నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన ఆయన గురువారం పురపాలక సంఘంలోని ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని మురికివాడల్లో పారిశుద్ధ్యం మెరుగుదల, రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, అన్ని ప్రాంతాలకు మంచినీరు అందజేయటం తన ప్రాధాన్యతాంశాలన్నారు. కౌన్సిలర్లు అందరిని కలుపుకొని ముందుకెళతానన్నారు. అధికార ప్రతినిధి మహేంద్రనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావును కమిషనర్ రషీద్, సిబ్బంది కలిసి అభినందించారు. తెదేపా నాయకులు పెద్దసంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఛైర్మన్‌ను అభినందిస్తున్న కమిషనర్, సిబ్బంది

మాట్లాడుతున్న వైద్యుడు హృదయనాథ్

సొసైటీకి గత వైభవం తీసుకొస్తాం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు పదవీ స్వీకారం కార్యక్రమం గురువారం చేపట్టారు. సొసైటీ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి కొరిసాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. నూతన ఛైర్మన్ పునాటి వెంకట్రావు, సభ్యులు చేబ్రోలు నాగేశ్వరరావు, నాదెండ్ల తిరుపతిరావు మాట్లాడుతూ.. సొసైటీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. వైద్యులు ఇడ్పుగంటి హృదయనాథ్, తెదేపా మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ, ఎం.వెంకట్రావు, ఎ.కస్తూరి, గురుబాబు, లక్ష్మీనారాయణ, మస్తాన్‌రావు, ఆర్.చెంచురామయ్య, ఏవో రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా విజయ బాధ్యతల స్వీకరణ

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం నూతన ఎంపీడీవో ఎస్.విజయ గురువారం బాధ్యతలు గురువారం స్వీకరించారు. ప్రకాశం జిల్లా దోర్నాల మండలం నుంచి బదిలీపై ఆమె వచ్చారు. ఎంపీడీవోగా ఉన్న ఎ.శ్రీనివాసమూర్తి మే 31 ఉద్యోగ విరమణ చేశారు. జూన్ 11వ తేదీ నుంచి ఇన్‌ఛార్జిగా ఇంకొల్లు ఎంపీడీవో శ్రీనివాసరావు బాధ్యతలు నిర్వహించారు.

అద్దంకి ఎస్సైగా నరసింహా

అద్దంకి: అద్దంకి ఎస్సైగా వి.నరసింహా గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల నుంచి బదిలీపై వచ్చిన ఆయన అద్దంకి సీఐ సుబ్బరాజును కలిసి బాధ్యతలు స్వీకరించారు.

విజయవాడ తరలిన ఇంజినీరింగ్ సిబ్బంది

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్ సిబ్బంది చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరింది. గురువారం అద్దంకి ఇంజినీరింగ్ సిబ్బంది విజయవాడలో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లారు. నేతలు ఉసురుపాటి శామ్యూల్, వి.జాన్, మారుతి, మార్కు, కోటయ్య, కోటేశ్వరరావు, వెంకట్రావు, గోవిందరాజులు తదితరులు ఉన్నారు.

రోడ్డుపైనే మురుగు

తిమ్మనపాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం తిమ్మనపాలెంలోని నాగులుప్పలపాడు రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. ద్విచక్రవాహనం, నడిచే వెళ్లే వారిపై మురుగు నీరు పడకుండా ఆ దారిలో వెళ్లడం దాదాపు అసాధ్యంగా మారింది. రోడ్డు పక్కన మురుగు కాలువను కొంత మంది ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో కాలువలోని నీరు ముందుకు కదలక రోడ్డుపై పారుతుంది. సమస్యను గతంలో అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తరువాత ఈ రోడ్డుకు రద్దీ పెరిగింది. నిత్యం వాహనాలు తిరిగే రోడ్డుపై మురుగునీరు పారడం చోదకులకు ఇబ్బందిగా మారింది. సమస్యపై స్థానిక పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. ఇప్పటికే ఆక్రమణలు తొలగించాలని దుకాణం యజమానులకు నోటీసులు అందించామని, రెండు రోజుల్లో ఉన్నతాధికారుల పోలీసుశాఖ సహకారంతో తొలగింపు ప్రక్రియ చేపట్టి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

తిమ్మనపాలెంలో ఇదీ పరిస్థితి

భద్రంగా ఉప్పు కుప్పలు

చినగంజాం, న్యూస్‌టుడే

ఈ ఏడాది సాగు సీజన్‌లో ఎక్కువ శాతం ఉప్పు దిగుబడులు రాకుండా వర్షాలు ఇబ్బంది పెట్టాయి. దీంతో పంట దిగుబడి తగ్గింది. ధరలు బాగా పెరిగాయి. పండించిన ఉప్పును రైతులు భద్రంగా చూసుకుంటూ కాపలా కాస్తున్నారు. ప్రస్తుతం తెల్లటి ఉప్పు క్వింటా ధర రూ.500 నుంచి రూ.550 ఉంది. నల్లటి ఉప్పు రూ.400 నుంచి రూ.450 వరకు ఉంది. మధ్యలో కురుస్తున్న కొద్దిపాటి వర్షాలను అధిగమించి కాస్తోన్న తీవ్రమైన ఎండలకు అరకొరగా ఉప్పు తీతలు తీస్తున్నారు. మూడు నాలుగు రోజులకొకసారి (గాలి నాబులు) తీత ద్వారా వచ్చే కొద్దిపాటి ఉప్పును గట్లపై పెట్టి, వాటికి ప్లాస్టిక్ పట్టలు కట్టి తాళ్లతో బిగిస్తున్నారు. ఉప్పు కల్లు పోకుండా జాగ్రత్తగా చూసుకుంటున్నారు. దీంతో ఈ సమయానికి గతంలో 500 నుంచి 1000 క్వింటాళ్ల కుప్పలు ఉండాల్సిన గట్లపై ఇప్పుడు 20 నుంచి 50 క్వింటాళ్ల కుప్పలు దర్శనమివ్వడం గమనార్హం.

కుప్పలకు ప్లాస్టిక్ పట్టలు కట్టిన రైతులు

ప్రమాదకరంగా గుండ్లకమ్మ వంతెన

అద్దంకి, న్యూస్‌టుడే:

అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ వంతెన ప్రమాదకరంగా మారింది. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా భారీ వాహనాలు తిరిగిన సమయంలో ఉపరితలం దెబ్బతినడంతో గుంతలు ఏర్పడ్డాయి. 1978-82లో నిర్మించిన ఈవంతెన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కీలకంగా పని చేసింది. కొంత కాలం కిందట వంతెన ఖానాలు కుంగినప్పటికీ మరమ్మతుల అనంతరం వినియోగంలోకి తెచ్చారు. గ్రానైట్, ఇటుకబట్టీల మట్టి తరలించే టిప్పర్‌లు తరచూ ఈ వంతెనపై నుంచి వెళుతుండటంతో అధిక బరువు తట్టుకోలేని వంతెనపై గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు ఇటుకబట్టీలకు తరలించే బంకమట్టి కుప్పలు జారిపడి వంతెనపై నుంచి వర్షపునీరు దిగువకు వెళ్లనీయడం లేదు. వంతెనపై వర్షపు నీరు నిలిచి ఉండటంతో త్వరగా మరమ్మతులకు గురైంది. ఈ విషయమై ర.భ.శాఖ ఏఈ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ భారీ వాహనాలు ప్రయాణించకుండా బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

వంతెనపై ఏర్పడిన గుంతలు

ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలి

చినగంజాం: బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని తహసీల్దార్ జె.ప్రభాకరరావు సూచించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు తదితర వాటికి సంబంధించిన సంసిద్ధతపై మండల పరిషత్ సమావేశ భవనంలో చినగంజాం, ఇంకొల్లు మండలాలకు చెందిన 50 మంది బీఎల్వోలకు గురువారం శిక్షణ నిర్వహించారు. పర్చూరు ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, ఏఎస్‌వో శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే ఉజ్వల భవిత

వేటపాలెం, న్యూస్‌టుడే: ఇష్టంతో చదివితే ఉజ్వల భవిత సొంతం అవుతుందని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, అక్రిడిటేషన్ డైరెక్టరు డాక్టరు సీవీఎస్‌రావు, మొదటి సంవత్సర బాధ్యుడు డాక్టరు అమర్‌నాథ్‌బాబు, ఉపాధి అధికారి ఎన్.పూర్ణచంద్రరావు ఉన్నారు.

ఆత్మీయ సత్కారం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన బదిలీలలో కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి కొండమూరు పాఠశాలకు బదిలీపై వెళ్లిన తోట శ్రీహరిబాబుకు గురువారం వీడ్కోలు సభ జరిగింది. హెచ్‌ఎం వేణుబాబు, ఉపాధ్యాయ బృందం సన్మానించింది.

'హామీలు అమలు చేయడం లేదు'

వేటపాలెం: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలేదని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్ ఆరోపించారు. రామన్నపేటలో గురువారం బాబు ష్యూరిటీ...గ్యారంటీ మోసం అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్పంచి రమణ, బీరక సురేంద్ర, గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, కర్న లక్ష్మారావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల గుర్తింపులో తాత్సారం తగదు

మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్

అద్దంకి, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి సూర్యఘర్ లబ్ధిదారుల ఎంపికలో గ్రామైక్య సంఘం నేతలు నిర్లక్ష్యం విడనాడాలని ఏపీఎం జ్యోతి ప్రసాద్ అన్నారు. మండల సమాఖ్య సమావేశం గురువారం వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. సభకు మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ కరీమూన్ అధ్యక్షత వహించారు.

కొత్త సభ్యుల చేరికతో పూర్వవైభవం

మొక్క నాటుతున్న క్లబ్ సభ్యులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొలు ఆఫీసర్స్ క్లబ్‌లో వన మహోత్సవం నిర్వహించారు. గురువారం క్లబ్ ఆవరణలో నీడను, ఆరోగ్యాన్ని అందజేసే కదంబ మొక్కలను సభ్యులు నాటారు. క్లబ్ అధ్యక్షుడు కరి అమ్మయ్య చౌదరి మాట్లాడుతూ కొంతకాలంగా క్లబ్ సేవా కార్యక్రమాలకు దూరంగా ఉందన్నారు. నూతన సభ్యుల చేరికతో తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యదర్శి రవి సభ్యులు కె.పున్నయ్య చౌదరి, హనుమయ్య, వెంకయ్య, మొహిద్దీన్ బాషా, వాసు, ఉస్మాన్‌ఆలీ, కొండలు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

48 మందికి హెపటైటిస్ బీ, సీ టీకాలు

చినగంజాం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో చినగంజాంలోని 48 మందికి హెపటైటిస్ బీ, సీ ఇంజెక్షన్లు వేసినట్లు చీరాల మహిళ మండలి ప్రాజెక్ట్ నిర్వాహకుడు వెంకట్రావు తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవీతో పాటు ఇతర వ్యాధులను అరికట్టేందుకు ఈ టీకాలు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. వెంకట్రావు, సీయోనుకుమారి పాల్గొన్నారు.

పొలిమేర సమస్యకు పరిష్కారం

జె.పంగులూరు: చందలూరు-కొణికి గ్రామాల మధ్య పొలిమేర వద్ద చందలూరు నీరు దిగువకు వెళ్లకుండా మట్టి దిబ్బలు తోలిన విషయం తెలిసిందే. గురువారం తహసీల్దారు శింగారావు, ఎస్సై వినోద్‌బాబుతో కలిసి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. జేసీబీతో మట్టి దిబ్బలు చదును చేయించి, చందలూరు గ్రామ రైతుల పొలాల్లో నీరు దిగువకు వెళ్లేలా చర్యలు తీసుకోవడంతో చందలూరు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో ప్రైవేటు వ్యక్తులుంటే చర్యలు

జె.పంగులూరు: ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు కేంద్రాల్లో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పోపూరి శింగారావు అన్నారు. పంగులూరులోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దారు పరిశీలించారు. కేంద్రంలో ఏరోజుకారోజు పేర్లున్న రైతులు మాత్రమే ఉండాలని, పేర్లు లేని ప్రైవేటు వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా మానవీయ కోణంలో ఆలోచించి చెక్కులు పాసింగ్ చేయాలని బయ్యర్లకు సూచించారు.

కారంచేడు మృత వీరులకు నివాళి

చీరాల గ్రామీణం: కారంచేడు మృతవీరుల 40వ సంస్మరణ సభ గురువారం విజయనగర్ కాలనీలో నిర్వహించారు. దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, లక్ష్మీప్రసాద్, దేవదానం మాట్లాడుతూ.. నాడు మృతిచెందిన వీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు విజయవంతంగా సాగాయన్నారు. లక్ష్మీనరసయ్య, ప్రసాద్, ఏసుపాదం, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ, పలు సంస్థల నేతలు పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నేత మృతికి నివాళి

మోటుపల్లి (చినగంజాం), న్యూస్‌టుడే: మోటుపల్లి పరిధిలోని రుద్రమాంబపురం గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు కొండూరి భద్రయ్య (59) గురువారం మృతిచెందారు. మృతదేహాన్ని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలామ్ అజాద్, నాయకులు రామసుబ్బారావు, విష్ణు, తిరుపతిరావు, రామాంజనేయులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నల్లచుక్క చేపలకు భలే గిరాకీ

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుతం చేపల వేటకు వెళుతున్న జాలర్లకు నల్ల చుక్కల చేపలు అధికంగా పడుతున్నాయి. వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. కిలో ధర రూ.800 వరకు పలుకుతోంది. వ్యాపారులు వీటిని కొనుగోలు చేసి కేరళ, చెన్నై, ముంబయి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

64 మంది సచివాలయ ఉద్యోగుల బదిలీ

అద్దంకి, న్యూస్‌టుడే : మండలంలోని 17 సచివాలయాల్లో పనిచేస్తున్న 64 మంది సిబ్బంది వేర్వేరు చోట్లకు బదిలీ అయ్యారు. పంచాయతీ కార్యదర్శులు-6, వెల్ఫేర్/విద్యాసహాయకులు-9, డిజిటల్ సహాయకులు-14, పశుసంవర్ధక శాఖ సహాయకులు-7, ఇంజినీరింగ్ సహాయకులు -12, వ్యవసాయ సహాయకులు-13, ఉద్యానశాఖ సహాయకులు-1, మత్స్యశాఖ సహాయకులు-2 బదిలీ అయ్యారని ఎంపీడీవో బి.సింగయ్య తెలిపారు.

న్యాయవాది మృతికి పలువురు సంతాపం

అద్దంకి, న్యూస్‌టుడే: సీనియర్ న్యాయవాది ఐ.వెంకట్రావు(65) గురువారం సాయంత్రం ఇంటి వద్ద కన్నుమూశారు. మండలంలోని పేరాయపాలెం గ్రామానికి చెందిన ఈయన కొంతకాలం అద్దంకి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఏపీపీగా పని చేశారు. భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఆయన మృతికి విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యంపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కి చెందిన సజ్జల సామ్రాజ్యం (72) మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి, అప్పటి నుంచి కనిపించడంలేదు. బంధువుల వద్ద వెతికినా ఆచూకి కనిపించక కుమార్తె ఒకటో పట్టణ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొండమంజులూరులో నేత్రదానం

కొండమంజులూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్‌ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. కొండమంజులూరుకు చెందిన రావుల కోటేశ్వరరావు(70) గురువారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ నేత్ర, అవయవదాన సలహా కేంద్రం ప్రతినిధులు ఎస్.రామమోహనరావు, జెట్టి స్వామిలు పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బందిని పిలిపించి మృతుని కార్నియాలను సేకరించారు. దాత కుటుంబ సభ్యులు అనిల్‌బాబు, రవిబాబు, వినోద్ బాబు, జ్యోతిలను రోటరీ ప్రతినిధులు కోటేశ్వరరావు, సత్యనారాయణ అభినందించారు.

కోటేశ్వరరావు (పాత చిత్రం)

పాకాలలో అమానుషం

పాకాల మండలంలో దారుణం చోటుచేసుకుంది. ఓ భర్త ఇల్లాలితోపాటు ముక్కుపచ్చలారని ఇద్దరి బిడ్డలను పొట్టనపెట్టుకున్నాడు. నమ్మి వెంటవచ్చిన వారిని బావిలోకి తేసేయడంతో ముగ్గురూ ప్రాణాలు వదిలారు. పిల్లలను మంచిగా చూసుకుంటాడని అన్నీ భరిస్తూ వచ్చినా చివరకు ఇలా చేశాడంటూ బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. - న్యూస్‌టుడే, పాకాల

ఐవోసీఎల్‌తో తితిదే ఒప్పందం

ఎల్పీజీ సరఫరాకు ఐవోసీఎల్ సంస్థతో తితిదే ఒప్పందం కుదుర్చుకుంది. తిరుమలలోని ఔటర్‌రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్రం నిర్మాణానికి గురువారం ఐవోసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్‌తో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు భూమిపూజ నిర్వహించారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, తిరుమల

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎటువంటి టికెట్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగురోడ్డులోని శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. వీరికి 16 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. క్యూలైన్‌లోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. బుధవారం శ్రీవారిని 75,104 మంది దర్శించుకోగా రూ.3.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

చిత్తూరు కార్పొరేషన్ భూమికే ఎసరు!

◆ 1.50 ఎకరాల డంపింగ్ యార్డు స్థల ఆక్రమణకు యత్నం
◆ కలెక్టర్ ఆదేశాలతో అడ్డుకున్న యంత్రాంగం

ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఈనాడు- చిత్తూరు: ఆక్రమణలతో చిత్తూరు నగర పాలక సంస్థకు చెందిన భూములు మాయం కాగా.. ఇప్పుడు కొందరు అక్రమార్కులు డంపింగ్ యార్డు స్థలానికే ఎసరు పెట్టారు. మంగసముద్రం రెవెన్యూ లెనిన్‌నగర్ సర్వే నంబరు 113లో నగర పాలక సంస్థకు 1.50 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం దీని విలువ రూ.6 కోట్లు. దశాబ్దాలుగా అడంగల్‌లో డంపింగ్ యార్డు స్థలంగా చూపుతోంది. తాజాగా కొందరు ఆ భూమి చుట్టూ రాతి కూసాలు నాటి వెంచర్ వేసేందుకు ప్రయత్నించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి కబ్జా వ్యవహారం వెళ్లడంతో ఆయన ఆఘమేఘాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులను అక్కడకు పంపారు. కమిషనర్ నరసింహ ప్రసాద్. సిబ్బందితో స్తంభాలు తొలగింపజేశారు. కొందరు తమకు గతంలో పట్టాలు ఇచ్చారని చెప్పగా అభ్యంతరం ఉంటే రెవెన్యూ యంత్రాంగంతో మాట్లాడాలని సూచించారు. స్థానిక వీఆర్వోకు కబ్జా గురించి తెలిసినా అక్రమార్కులకు సహకరించారనే ఆరోపణలున్నాయి. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది ప్రమేయం ఉందని కలెక్టరేట్ వర్గాలు భావిస్తున్నాయి.

సహకరిస్తే కఠినచర్యలు తప్పవన్న కలెక్టర్

కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది.. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ సీరియస్‌గా తీసుకున్నారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని గురువారం తహసీల్దార్లను హెచ్చరించారు. డిజిటల్ కీలు దుర్వినియోగం చేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ఆఖరి ఘట్టానికీ అగచాట్లే!

◆ ఆక్రమణలు, దారి లేక శ్మశాన వాటికల్లో సమస్యలు ◆ అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లోనే

ఏర్పేడు మండలం ఎండీ పుత్తూరులో అంత్యక్రియలకు ఇబ్బందులు (పాతచిత్రం)

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: మనిషి మరణించిన తర్వాత చివరి ఘట్టం గౌరవ ప్రదంగా జరగాలని మృతుల కుటుంబసభ్యులు, బంధువులు కోరుకుంటారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని శ్మశాన వాటికలకు వెళ్లడానికి దారి సక్రమంగా లేకపోవడం, అన్యాక్రాంతం కావడం వంటి కారణాలతో అంత్యక్రియలకు అగచాట్లు తప్పడం లేదు. కొన్ని గ్రామాలకు మరుభూములే లేనందున మృతదేహాన్ని తీసుకుని కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో జిల్లా యంత్రాంగం ప్రయత్నం చేసినా అవి మధ్యలోనే ఆగిపోయాయి. ఇప్పుడైనా ప్రాధాన్య పనుల జాబితాలో చేర్చి నిర్దిష్ట ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తవు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సిద్ధార్థ జైన్.. కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శ్మశాన వాటిక ఉండేలా కొంతవరకు కసరత్తు చేశారు. భూసేకరణలో ఇబ్బందులు తలెత్తడం, పలువురు దారి ఇవ్వడానికి నిరాసక్తత వ్యక్తం చేయడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు.

1,639 ఆవాసాల్లో కష్టాలు

జిల్లా విభజనకు ముందు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన హరినారాయణన్.. ఏయే గ్రామాల్లోని ప్రజలు అవస్థలు పడుతున్నారో గుర్తించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ యంత్రాంగం ప్రతి గ్రామంలో కనీసం అర ఎకరా మరుభూమికి స్థలం గుర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అప్పట్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,639 ఆవాసాల్లో ఇబ్బందులు ఉన్నాయని నిర్ధారించారు. అప్పుడు కూడా భూసేకరణ సాగలేదు.

తరచూ ధర్నాలు, ఆందోళనలు

శ్మశాన వాటికల ఆక్రమణలపై చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తరచూ ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల రామకుప్పం మండలం 89.పెద్దూరులో వృద్ధురాలి అంత్యక్రియలకు స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశాయి. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లెలో ఓ వీఆర్వో శ్మశాన వాటికను ఆక్రమించారని.. మృతదేహాన్ని తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉంచి గ్రామస్థులు నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా కేవీబీపురం, నాగలాపురం, నారాయణవనం, ఏర్పేడు, పుత్తూరు, తదితర మండలాల్లో మరుభూమికి సరైన దారి సౌకర్యం లేదు. దీంతో వర్షాకాలంలో వాగులు, వంకల్లో నడుము లోతు ప్రవాహాన్ని దాటుకుని అంత్యక్రియలు జరపాల్సి వస్తోంది.

ఇప్పటికైనా దృష్టి పెడితేనే

శ్మశాన వాటికల సమస్య ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లోనే ఉంది. ఇప్పటికే ఎక్కడెక్కడ సమస్యలున్నాయో అధికార యంత్రాంగానికి తెలిసినందున భూసేకరణపై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ నిధులతో మరుభూములను శుభ్రం చేయిస్తోంది. తద్వారా గతంతో పోలిస్తే ఇప్పుడు ఇక్కట్లు తప్పాయి. మిగతాచోట్ల కూడా ఇదేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఒకట్రెండు సంవత్సరాల్లో శ్మశాన వాటికల్లో సమస్యలు తలెత్తవు. రెండు జిల్లాల కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తున్న నేపథ్యంలో ఇప్పుడైనా వీటన్నింటినీ కొలిక్కి తేవాలి.

తల్లికి వందనం

రూ.36.62 కోట్లు జమ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒకొక్కరికి రూ.13 వేలు చొప్పున రూ36.62 కోట్లు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. మిగిలిన రూ.2 వేలు పాఠశాల, కళాశాలల నిర్వహణకు వినియోగించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే పిల్లల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమకావడంతో వారిలో ఆనందం వెల్లివెరిసింది. జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో 70, ప్రైవేటు యాజమాన్యం పరిధిలో 60 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. యాజమాన్యాల వారీగా చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం నిధులు జమ వివరాలు ఇలా ఉన్నాయి.

యాజమాన్యం పేరు	మొదటి సంవత్సరం	ద్వితీయ సంవత్సరం	నగదు (రూ.కోట్లు)
ప్రభుత్వ	3,118	4,093	9.37
ఆదర్శ పాఠశాలలు	381	462	1.09
హైస్కూల్ ప్లస్	303	302	0.79
కేజీబీవీలు	291	291	0.75
జ్యోతిబా పూలే	61	61	0.16
సాంఘిక సంక్షేమ	121	237	0.46
ప్రైవేటు	8,389	10,056	24

ఆహారశుద్ధి కేంద్రాలతో రైతులకు అండ

ఐఐటీలో కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్

జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవేశ్ దేవల్. చిత్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆహారశుద్ధి కేంద్రాలతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం సాకారం చేసుకోవచ్చని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్ పేర్కొన్నారు. తిరుపతి ఐఐటీ, మోఫీ ఆధ్వర్యంలో రూ.3.95 కోట్లతో నిర్మించిన కామన్ ఇంక్యుబేషన్ సెంటర్ (సీఐసీ)ని మంత్రి వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించారు. ముందుగా ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ మామిడి, టమాటా రైతులకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌తో ఆర్థిక ప్రగతి, గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇంకా మెరుగైన వసతులకు రూ.60 లక్షలు అవసరమని, ఆ నిధులకు ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. పుత్తూరుకు చెందిన బేవరేజ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు కిరణ్, ఐఐటీ కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థి గుప్తాతో మంత్రి ముఖాముఖి మాట్లాడారు. స్వస్థ బ్రాండ్‌ను ఆవిష్కరిచారు. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి దేవేశ్ దేవల్, చిరంజీవి చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, సీఈవో శేఖర్ బాబు, రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛత.. పుంగనూరు ఘనత

ప్రజలకు అవగాహన కల్పించడానికి చేపట్టిన మానవహారం

పుంగనూరు, పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాలు, నగరాలను స్వచ్ఛంగా మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాయి. స్వచ్ఛ సర్వేక్షణ్-2024-25 ఏడాదికి గాను రాష్ట్రస్థాయి పోటీల్లో ర్యాంకులను గురువారం పురపాలక మంత్రి నారాయణ విడుదల చేశారు. బృందాలు బహిరంగ మలమూత్ర విసర్జన, చెత్త రహిత పట్టణంపై సర్వే నిర్వహించారు. దిల్లీ నుంచి వచ్చిన బృందాలు ఇంటింటా చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువల నిర్వహణ, ట్విన్‌బిన్స్ సేవల వినియోగం, చెత్తనుంచి ఎరువు తయారీ ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించాయి. ప్రజల అభిప్రాయాలు సేకరించి మార్కులు కేటాయించడంతో పుంగనూరు పురపాలిక రాష్ట్రస్థాయిలో ఏడో ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచింది. పోటీల్లో 12,500 మార్కులకు 7,697 మార్కులు పుంగనూరు పురపాలిక సాధించింది. పట్టణ ప్రజలకు ఫోన్ చేసి పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు, డంపర్‌బిన్స్, పుష్‌కార్టుల వినియోగంపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

రాష్ట్రస్థాయిలో ర్యాంకులిలా..

ప్రాంతం	మార్కులు	ర్యాంకు
పుంగనూరు	7,697	7
చిత్తూరు	7,693	8
పలమనేరు	7,084	13
పుత్తూరు	6,274	24
నగరి	5,123	50
కుప్పం	3,714	108

సమష్టి కృషితో

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు పురపాలక అధికారులు, ప్రజలు, కార్మికుల సమష్టి సహకారంతో సాధించాం. ప్రజలు, దుకాణదారుల సహకారం అవసరం.

- మధుసూదనరెడ్డి, కమిషనరు, పుంగనూరు

రుణం కొండంత.. రికవరీ గోరంత

◗ వైకాపా హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నా ఎస్సీలు అంటూ ఊరూరా ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి రాగానే వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. తెదేపా హయాంలో అమలు చేసిన పదుల సంఖ్యలో పథకాలు రద్దు చేసి ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. ఐదేళ్లలో కనీసం ఒక్క పథకం అమలు చేయలేదు. 2021-22లో ఉమ్మడి జిల్లాలో రూ.28.77 లక్షలతో ఏడు యూనిట్లు మాత్రమే మంజూరు చేశారు. ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించారు. రుణాలు మంజూరు చేయకపోగా, పాతవాటిని రికవరీ చేయలేదు.

● తెదేపా ప్రభుత్వ హయాంలో 2015-18 మధ్య ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 736 మందికి నేషనల్ షెడ్యూల్డు కులాల ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్ఎఫ్‌డీసీ) పథకం కింద స్వయం ఉపాధి, వాహనాల కొనుగోలు, ఆటో, కార్లు, భూకొనుగోలుకు రూ.23.50 కోట్లు రుణం మంజూరు చేశారు. ఇందులో రూ.5.57 కోట్లు రికవరీ చేయగా, మిగిలిన రుణం వడ్డీతో కలిపి రూ.19.90 కోట్లు బకాయిలు ఉన్నాయి. నేషనల్ సఫాయి కర్మచారీ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌కేఎఫ్‌డీసీ) పథకం కింద 396 మందికి రూ.6.50 కోట్లు మంజూరు చేశారు. అందులో రూ.52.10 లక్షలే రికవరీ చేయగా, ఇంకా వడ్డీతో కలిపి రూ.6.44 కోట్లు బకాయిలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వంలో ఏడుగురికి రూ.27.93 లక్షలు రుణమిచ్చి, రూ.95 వేలు రికవరీ చేశారు. వడ్డీతో కలిపి రూ.28.77 లక్షలు బకాయిలు ఉన్నాయి. మొత్తంగా రూ.23.63 కోట్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయగా, రూ.6 కోట్లు మాత్రమే రికవరీ చేశారు. ఇంకా 20.52 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది.

బకాయిదారులకు తాఖీదులు..

వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్‌ను గాలికి వదిలేయడంతో కొత్త రుణాలు ఇవ్వకపోగా, అంతకు ముందు ఇచ్చిన రుణాలను రికవరీ చేయడంలోనూ విఫలమైంది. దీంతో రుణం తీసుకున్న వారిలో పలువురు యూనిట్లను మూసేయగా, వాహనాలు విక్రయించేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో రుణాలు చెల్లించలేదు. దీంతో కొత్త వారికి అవకాశం లేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేస్తోంది. మొండి బకాయిల రికవరీకి చర్యలు చేపట్టింది. రుణాలు తీసుకున్న వారితో పాటు, వారికి జామీను ఇచ్చిన వారికీ తాఖీదులు సిద్ధం చేసింది. పాతవి రికవరీ అయితే కొత్త వారికి రుణాలు అందనున్నాయి.

ఉమ్మడి జిల్లాలో రుణాలు ఇలా..

లబ్ధిదారులు	మంజూరు చేసిన రుణం	రికవరీ	బకాయిలు
1,139	రూ.26,63,29,212	రూ.6,10,92,920	రూ.20,52,36,292

రికవరీకి చర్యలు చేపడుతున్నాం..

ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ రుణాలు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయి. రుణం తీసుకున్న వారితో పాటు, జామీనుదారులకు తాఖీదులు ఇస్తున్నాం. త్వరలో బకాయిలు రాబట్టి, మరింత మంది ఎస్సీ నిరుద్యోగులకు రుణం మంజూరయ్యేలా కృషి చేస్తాం. - శ్రీదేవి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్

శరవేగంగా అమృత్ 2.0 పనులు

పుర దాహార్తి తీర్చేందుకు చొరవ

దళవాయికొత్తపల్లె పార్కులో ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే:

కుప్పం పురపాలిక పరిధిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పురపాలిక పరిధిలోని 25 వార్డుల్లో సుమారు 53 వేలకు పైగా జనాభా ఉన్నారు. ప్రజా అవసరాల్లో భాగంగా ప్రతిరోజూ 10-ఎల్ఎండీ నీరు అవసరం ఉండగా.. ప్రస్తుతం 3-ఎల్ఎండీ నీటిని మాత్రమే అందిస్తున్నారు. దీని కారణంగా పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ అమృత్ 2.0 పథకానికి ఎంపిక చేసి, రూ.9.21 కోట్లు మంజూరు చేశారు. పురపాలిక పరిధిలో మేజర్ చెరువులైన దళవాయికొత్తపల్లె, వీరప్పనాయని చెరువును అనుసంధానించారు. చెరువులో నీటిని తీసి దళవాయికొత్తపల్లె చెరువులో నిర్మిస్తున్న వాటర్ బెడ్ సిస్టమ్‌కు తరలించి, అక్కడ శుద్ధి చేసి ట్యాంకులకు పంపి తర్వాత కుళాయిలకు సరఫరా చేస్తారు.

రోజూ 5 ఎల్ఎండీ నీరు శుద్ధి..

కుప్పం దళవాయికొత్తపల్లె చెరువులో నిర్మిస్తున్న వాటర్ బెడ్ సిస్టమ్‌లో రోజూ 5 ఎల్ఎండీ నీటిని శుద్ధి చేసి సరఫరా చేయనున్నారు. దీంతో పాటు వీరప్పనాయని చెరువులో భారీ బావిని తవ్వి అందులో శుద్ధి చేసిన నీటిని నిల్వ చేయనున్నారు. ఇప్పటికే చెరువులను అనుసంధానిస్తూ, పైపుల అమరిక పనులు జరుగుతున్నాయి. వాటర్ బెడ్ సిస్టమ్ పనులు పూర్తయితే కుప్పం ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తీరతాయి.

నీటి సమస్య లేకుండా చర్యలు

కుప్పం పురపాలికలో నీటి సమస్య లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అమృత్ 2.0 పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులు పూర్తైన వెంటనే నీరు ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం పురపాలిక

ఝాన్సీరాణి, సెమీపతి, సుజాత, కృష్ణమనాయుడు

నాలుగు మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

చిత్తూరు(వ్యవసాయం): జిల్లాలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చిత్తూరు కమిటీ ఛైర్మన్‌గా ఝాన్సీరాణి(తెదేపా), పెనుమూరుకు ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు(తెదేపా), పుంగనూరుకు సెమీపతి(తెదేపా), రొంపిచెర్లకు సుజాత(భాజపా)ను నియమించారు.

26న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

చిత్తూరు జడ్పీ: జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈ నెల 26న నిర్వహించనున్నామని సీఈవో రవికుమార్‌నాయుడు తెలిపారు. ఆయా సమావేశాలకు జడ్పీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

పోటీ పరీక్షల పుస్తకాలకు ప్రత్యేక విభాగం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని జేసీ విద్యాధరి ఆదేశించారు. గ్రంథాలయ సంస్థపై గురువారం జేసీ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రంథాలయాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, నూతన భవన నిర్మాణ పనుల్ని త్వరగా పూర్తిచేయాలన్నారు. వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూపొందించిన 2025-26 వార్షిక బడ్జెట్ ఆమోదించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ, డీపీఆర్వో వేలాయుధం, వయోజన విద్య డీడీ అజాద్‌అహ్మద్ పాల్గొన్నారు.

బదిలీలకు ఒత్తిడి చేస్తే చర్యలు

చిత్తూరు కలెక్టరేట్: రెవెన్యూ శాఖ ఉద్యోగులు తమ బదిలీలు, పోస్టింగుల కోసం ఉన్నతాధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తెస్తే చర్యలు తప్పవని డీఆర్వో మోహన్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు రెవెన్యూ ఉద్యోగులకు సర్క్యులర్ జారీచేశారు. వీఆర్వో నుంచి తహసీల్దార్ స్థాయి వరకూ బదిలీలు జరిగాయి. అయినా ఉద్యోగులు నిబంధనలు అతిక్రమించి పోస్టింగులు, బదిలీల కోసం అధికారులపై ఒత్తిళ్లు తీసుకొస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రత్యామ్నాయమే దిక్కు

◆ ఇతర పంటల సాగుపై దృష్టి
◆ విత్తనాలకు ప్రతిపాదనలు

న్యూస్‌టుడే, చిత్తూరు(వ్యవసాయం)

జిల్లాలో ఖరీఫ్ సాగు నిరాశజనకంగా ఉంది.. తీవ్ర వర్షాభావంతో సాగు ముందుకు సాగలేదు.. వర్షాధార పంట వేరుసెనగ సాధారణ సాగు 35వేల హెక్టార్లు కాగా.. ఇప్పటి వరకు కేవలం 1,090 హెక్టార్లకే పరిమితమైంది.. దీంతో వేరుసెనగ సాగుకు నోచుకోని పొలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

వేరుసెనగ సాగుకు నోచుకోని పొలాల్లో ప్రత్యామ్నాయ పంటగా 19,446 హెక్టార్లలో ఉలవ సాగు విస్తరణకు దృష్టి సారించి 4,843 క్వింటాళ్ల విత్తు సరఫరాకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని జేడీఏ మురళీకృష్ణ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే ఉలవ విత్తు పంపిణీ ప్రారంభిస్తామన్నారు. వేరుసెనగ సాగుకు నోచుకోని పొలాల్లో వంద శాతం సాగుకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో ఖరీఫ్ సాగు(హెక్టార్లలో)

- సాధారణ సాగు విస్తీర్ణం: 71,305
- ఇప్పటి వరకు సాగైంది: 4,668
- వేరుసెనగ సాధారణ సాగు: 35,238
- ఇప్పటికి సాగైంది: 1,090

వర్షాలతో ఉక్కపోత నుంచి ఉపశమనం

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: నైరుతి రుతుపవనాల ప్రభావంతో బుధవారం రాత్రి జిల్లాలోని 27 మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వేసవిని తలపించేలా తీవ్రమైన ఎండ వేడిమితో ప్రజలు అల్లాడుతున్న సమయంలో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ఉక్కపోత నుంచి జిల్లా ప్రజలకు ఉపశమనం లభించింది. అత్యధికంగా రొంపిచెర్ల మండలంలో 10.46 సెం.మీ. వర్షపాతం కురవగా.. అత్యల్పంగా శాంతిపురం మండలంలో 2 మి.మీ. వర్షపాతం నమోదైంది. చిత్తూరు రూరల్ 98.4 మి.మీ., పులిచెర్ల 89.2, గంగవరం 68.6, పూతలపట్టు 66.6, చిత్తూరు అర్బన్ 63.4, గంగాధరనెల్లూరు 60.4, తవణంపల్లె 60.2, యాదమరి 56.2, నగరి 55.8, ఐరాల 52.4, బైరెడ్డిపల్లె 48.2, ఎస్ఆర్‌పురం, పెద్దపంజాణి 42.2, పుంగనూరు 38.6, పలమనేరు 34.6, బంగారుపాళ్యం 24.2, గుడిపాల, సోమల 22.4, కార్వేటినగరం 21.4, పెనుమూరు, సదుం 19.2, వెదురుకుప్పం 18.2, పాలసముద్రం 17.2, విజయపురం 8.2, వి.కోట 7.8, రామకుప్పం 4.2 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది.

పరుగు సాధన చేస్తూ కుప్పకూలిన యువకుడు

గుండెపోటుతో మృతి

భాస్కర్ (పాతచిత్రం)

నాగలాపురం, న్యూస్‌టుడే: పోలీసు ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పరుగు సాధన చేస్తున్న ఆ యువకుడు.. లక్ష్యం చేరకుండానే అనంత లోకాలకు తరలివెళ్లారు. పరుగు సాధన చేస్తూ కుప్పకూలి మృతి చెందిన విషాద ఘటన తిరుపతి జిల్లా నాగలాపురం మండలం సురుటుపల్లిలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. సురుటుపల్లికి చెందిన భాస్కర్ (21) డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. పోలీసు కావాలన్న లక్ష్యంతో ఇప్పటి నుంచే పరుగు సాధన చేస్తున్నారు. స్నేహితులతో కలిసి ఉదయం కారణి గ్రామం వైపు పరుగు సాధన ప్రారంభించారు. ఈ క్రమంలో కారణేశ్వరాలయం వద్ద కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో మిత్రులు ఊత్తుకోట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే అతను చనిపోయినట్లు తెలిపారు.

మార్గదర్శులను గుర్తించాలి: కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: పీ4 కార్యక్రమంలో భాగంగా పేదల్ని దత్తత తీసుకునేందుకు ఆసక్తి ఉన్న మార్గదర్శులను గుర్తించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి గురువారం నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లతో నిర్వహించిన వీసీలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం నినాదంతో పనిచేయాలన్నారు.

◆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. 'పీ4 కార్యక్రమంలో భాగంగా పేదల్ని గుర్తించాం. నగరి, కుప్పం, జీడీనెల్లూరులో ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. పీఎం ఆదర్శ్ గ్రామ యోజనలో భాగంగా గ్రామాల్లో సౌకర్యాలపై ప్రతిపాదనలు రూపొందించామని' కలెక్టర్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ ప్రమాణాలతో కుప్పం ఎన్టీఆర్ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.22 కోట్లు మంజూరు చేయించారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ చేశారు. యువ క్రీడాకారుల అభ్యున్నతికి ఆంధ్ర క్రీడా అసోసియేషన్ ద్వారా రూ.4 కోట్లు, ఖేలో భారత్ ద్వారా క్రీడాకారులకు వసతిగృహం, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, పుర ఛైర్మన్ సెల్వరాజ్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, నాయకులు రాజ్‌కుమార్, డా.సుధీర్, బాబునాయుడు పాల్గొన్నారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి



ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

చెక్‌పోస్టుల బలోపేతంతోనే కమిటీలకు ఆదాయం: జేడీ

కార్యదర్శులతో సమీక్షిస్తున్న జేడీ రామాంజనేయులు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: చెక్‌పోస్టుల బలోపేతంతోనే మార్కెట్ కమిటీలకు ఆదాయం సమకూరుతుందని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమీక్షించారు. జేడీ మాట్లాడుతూ మార్కెట్ కమిటీల ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, కమిటీల నిర్దేశిత ఆదాయ లక్ష్యాలు సాధించాలన్నారు. ఆదాయ లక్ష్యాలు సాధించని కమిటీలపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెక్‌పోస్టుల్లో అక్రమాల అడ్డుకట్టకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. కడప జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సురేశ్‌కుమార్ సమాచార హక్కు చట్టంపై వివరించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల ఏడీలు పరమేశ్వరన్, సురేంద్రబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ద్రవిడ.. సాంకేతిక తోవ..!

- ఈ విద్యాసంవత్సరం నుంచే ఇంజినీరింగ్ కోర్సులు
- ఏపీఈఏపీ సెట్ ద్వారా అడ్మిషన్లు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ విశ్వవిద్యాలయం.. సంప్రదాయ కోర్సులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్య వైపు అడుగులేస్తోంది. కాలానుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. తొలి అడుగులోనే కూటమి ప్రభుత్వం ద్రవిడ విశ్వవిద్యాలయానికి సీఎస్ఈ, సీఎస్ఎం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) రెండు కోర్సులకు అనుమతి ఇచ్చింది. ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు వర్సిటీ అధికారులు ప్రకటించడంతో ఇంజినీరింగ్ చదవాలనే ఎంతో మంది నిరుపేదలకు వరంలా మారింది.

సీఎస్ఈ విభాగంలో.. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, డేటా బేస్ మేనేజ్‌మెంట్, నెట్ వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సు చదువుకున్నవారికి సాఫ్ట్‌వేర్ డెవలపర్, వెబ్ డిజైనర్, సిస్టమ్ ఎనలిస్ట్, నెట్‌వర్క్ ఇంజినీర్, సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్టులుగా కార్పొరేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగావకాశాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది.

సీఎస్ఎంలో.. ఈ కోర్సులో డీప్ లెర్నింగ్, డేటా సైన్స్, న్యూరల్ నెట్‌వర్క్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సు చదువు పూర్తి చేసిన వారికి ఏఐ ఇంజినీర్, డేటా సైంటిస్ట్, మెషిన్ లెర్నింగ్ డెవలపర్, బిగ్ డేటా ఎనలిస్ట్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

కార్పొరేట్‌కు దీటుగా బోధన

ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ద్రవిడ విశ్వవిద్యాలయానికి ఇంజినీరింగ్ కోర్సులను మంజూరు చేసింది. ప్రస్తుతం ఏపీఈఏపీ సెట్ ద్వారా అడ్మిషన్లను స్వీకరిస్తున్నాం. రెండు కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కో కోర్సులో 60 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తాం. ద్రవిడలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంజినీరింగ్ విద్యార్థులకు విద్యాబోధన చేపడతాం. **- ఆచార్య దొరస్వామి, ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం**

జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్ల బదిలీ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో పులిచెర్ల-ప్రవీణ్‌కుమార్, సదుం-కిషోర్, సోమల-మాధవి, ఐరాల-దిలీప్‌కుమార్, విజయపురం-అషాక్ అలీషా, జీడీనెల్లూరు-మహేష్, యాదమరి-జయంతి, వెదురుకుప్పం-ఈశ్వర్, పాలసముద్రం-రవివర్మ, కార్వేటినగరం-లోకేష్, చిత్తూరు అర్బన్-తులసీరామ్, గుడిపాల-వెంకటరమణ, పెనుమూరు-నరేష్‌కుమార్, పలమనేరు-అనిల్‌కుమార్, గంగవరం-షహనా, పెద్దపంజాణి-రమేష్‌బాబు, బైరెడ్డిపల్లి-ప్రసన్నకుమార్, శాంతిపురం-శివకుమార్, రామకుప్పం-బాలాజీ ఉన్నారు. **రీసర్వే డీటీలుగా ఇలా...:** సోమల-మధుసూదన్, చౌడేపల్లి-భరద్వాజ్, పెద్దపంజాణి-నిలవేణి, నగరి-మేఘవర్ణం, జీడీనెల్లూరు-శోభ, ఎస్ఆర్‌పురం-త్యాగరాజ్, వెదురుకుప్పం-చంద్రశేఖర్, చిత్తూరు-జోసెఫ్, తవణంపల్లె-లక్ష్మి, యాదమరి-చంద్రశేఖర్, నరసింహ్మ-గంగాధరం, పెద్దపంజాణి-యోగేష్, శాంతిపురం-నందినీదేవి, పాలసముద్రం-అశోక్‌కుమార్. **ఎన్నికల డీటీలు..:** జీడీనెల్లూరు-మహేశ్వరి, పూతలపట్టు-మోహన్‌రాజా, కుప్పం ఆర్డీవో కార్యాలయంలో డీటీలుగా ప్రకాష్‌బాబు, శివకుమార్, రామమూర్తి నియమితులయ్యారు. కలెక్టరేట్‌లో ఇనాం డీటీగా హరిప్రసాద్, ప్రొటోకాల్ డీటీగా రాజశేఖర్, భూ విభాగం డీటీగా రేఖ, డీఎస్‌ఓ కార్యాలయ కోర్టు కేసుల పనులు అప్పగించారు. ఏపీ హైకోర్టు లైజన్ ఆఫీసర్‌గా బాజావలి, కలెక్టరేట్‌లో ఎన్నికల విభాగం డీటీగా పన్నీర్‌సెల్వంను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకం.. అధికారుల నిర్లక్ష్యం

ప్రజలకు కనిపించకుండా మూలన

కార్యాలయంలో వృథా సామగ్రి వద్ద బోర్డులు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దేశంలో మొదటిసారిగా ప్రజల చేతిలో ప్రభుత్వం అంటూ 'వాట్సప్ గవర్నెన్స్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకు ప్రభుత్వం ఫోన్ నంబరు.. 95523 00009ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈ నంబరుకు వాట్సప్‌లో హాయ్ అనే సందేశాన్ని పంపగా 300 సేవలు అందనున్నాయి. దీనివల్ల ఇటు ప్రజలకు, అటు అధికారులకు శ్రమ తగ్గడమే కాక త్వరగా సేవలు పొందవచ్చు. దీన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు కనిపించేలా ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చిత్తూరులోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రెండు బోర్డులను వృథా సామగ్రి వద్ద పడేశారు. ఐదు మూలకు చేర్చడంతో ప్రజలు దీన్ని ఉపయోగించుకునే వీలు లేకుండా పోయింది. దీంతోపాటు ఆర్డీవో కార్యాలయం, చిత్తూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ఎక్కడా ఈ బోర్డులు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. **- ఈనాడు, చిత్తూరు**

కిటికీలెన్నో.. ఏసీలన్నీ..!

రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో తిరునగరిలో జీవనం కష్టంగా మారుతోంది. వేసవిలో సామాన్యులు నుంచి సంపన్నుల వరకు ఇంట్లో ఏసీ, కూలర్లు ఆన్‌లో ఉండడం పరిపాటి. తిరుపతి-తిరుచానూరు మార్గం ఫ్లైఓవర్ పక్కనున్న పద్మశాలి భవన్‌లోని గదులన్నింటికీ ఇలా వరుస క్రమంలో ఏసీలు ఏర్పాటు చేశారు. ఈ ఏసీలను దూరం నుంచి చూస్తే సౌండు బాక్సులను తలపిస్తున్నాయి. **- ఈనాడు, తిరుపతి**

సంకల్ప బలం.. కళల సాకారం

నృత్యంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: చిత్తశుద్ధి, అంకితభావం కలిగుంటే సంకల్పానికి రూపకల్పన చేయొచ్చు. అప్పుడే కష్టాలెన్ని ఎదురైనా విజయ శిఖరాలు చేరవచ్చంటున్నారు ఈ విద్యార్థినులు. ఊహ తెలియని వయసులో తల్లిదండ్రుల్ని కోల్పోయినా ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు ప్రవల్లిక, రేవతి, దీపిక. కటిక పేదరికంతో తల్లిదండ్రులు తమను చదివించలేక శరణాలయంలో చేర్పించినా.. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ పీజీ విద్యనభ్యసిస్తున్నారు జ్యోత్స్న, త్రివేణి. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ సంగీతం, నృత్యం, కళల విభాగంలో ఎంఏ భరతనాట్యం కోర్సు చదువుతున్న వీరి జీవితంలో ఎన్ని అడ్డంకులెదురైనా నృత్యకారిణులుగా రాణించాలనే సంకల్పంతో సాగుతున్నారు. హైదరాబాదులోని శ్రీసత్యసాయి 'సేవాసంఘ్' సహకారంతో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన పీజీ స్థాయికి ఎదిగారు. 'న్యూస్‌టుడే'తో వారు తమ అనుభవాలు పంచుకున్నారు.

మొలకెత్తని విత్తనంగా ఉండకూడదు : దీపిక

మనలో మనం గమనించని ఎన్నో అద్భుత శక్తులున్నాయి. వాటిని వెలికితీసే ప్రయత్నం చేయనంతకాలం మొలకెత్తని విత్తనంగా ఉండిపోతాం. అలా ఉండటం నాకు ఇష్టం లేదు. తొమ్మిదేళ్ల వయసులో అమ్మ, 13 ఏళ్ల వయసులో నాన్న చనిపోయారు. ఉన్నత స్థానానికి వెళ్లాలంటే గట్టి ప్రయత్నం చేయాలని చదువుపై దృష్టి పెట్టా. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎన్నో ప్రదర్శనలిచ్చా. భవిష్యత్తులో దేశం గర్వించే నృత్యకారిణి కావాలనేదే నా లక్ష్యం.

తల్లిదండ్రుల ప్రేమ తెలియదు : రేవతి

మాది మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు. నాలుగేళ్ల వయసులోనే తల్లిదండ్రులు చనిపోయారు. ప్రాథమిక విద్యనుంచి పీజీ వరకు సత్యసాయి సేవా సంస్థ సహకారంతోనే చదువుతున్నా. కళాపై ఉన్న ఆసక్తితో ఎంఏ భరతనాట్యం కోర్సులో చేరా. అనేక ప్రదర్శనలిచ్చా. కొంచెం ఆసక్తి ఉంటే కళల్లో రాణించవచ్చు.

అబ్దుల్ కలాం స్ఫూర్తితో: ప్రవల్లిక

నాకు రెండేళ్లు ఉండగా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులు చనిపోయారు. మేనత్త సహకారంతో సత్యసాయి సేవాసంఘ్‌లో చేరా. సిద్ధిపేటలో ఇంటర్, గుల్బర్గాలో డిగ్రీ భరతనాట్యం కోర్సు చేశా. మహిళా వర్సిటీలో ఎంఏ భరతనాట్యం కోర్సు చదువుతున్నా. సంకల్పబలంతో ప్రపంచ ఖ్యాతి సాధించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం నాకు స్ఫూర్తి.

పేదరికం అడ్డు కాకూడదని : జ్యోత్స్న

మాది శ్రీకాకుళం. అమ్మ గృహిణి. నాన్న చిన్న ప్రైవేటు ఉద్యోగం చేస్తారు. పేద కుటుంబం కావడంతో మమ్మల్ని చదివించలేని పరిస్థితిలో తల్లిదండ్రులు శ్రీసత్యసాయి సేవాసంఘ్‌లో చేర్పించారు. ఆసక్తి కొద్ది నృత్యం కోర్సులో చేరా. కళలు అంటే క్రమశిక్షణ. మనిషి తన జీవితాన్ని ఎలా గడపాలో కళలు మనకు నేర్పిస్తాయి. హైదరాబాదు, తిరుపతిలో భరతనాట్య ప్రదర్శనలిచ్చా.

ఆశయాన్ని బలపరచుకోవాలి: త్రివేణి

మాది శ్రీకాకుళం జిల్లా. అమ్మ గృహిణి, నాన్న ప్రైవేటు ఉద్యోగి. మేం ముగ్గురు సంతానం. పేదరికం కారణంగా నాన్న నన్ను సత్యసాయి సంస్థలో చేర్పించారు. కష్టాలు వస్తుంటాయి పోతుంటాయి. వాటిని తలచుకుని బాధపడితే ఏదీ సాధించలేం. భవిష్యత్తులో గొప్ప నృత్యకళాకారిణి కావాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నా. చదువుతోపాటు యోగా, కరాటేలో శిక్షణ తీసుకుంటున్నా.

ఉపాధి హామీ ఉద్యోగుల జిల్లా సంఘం ఏర్పాటు

సుబ్రహ్మణ్యం, గుణశేఖర్, శ్రీనివాసులు, కిరణ్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటైంది. గురువారం చిత్తూరులో నిర్వహించిన ఉద్యోగుల సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం (క్లస్టర్ ఏపీడీ), ఛైర్మన్‌గా గుణశేఖర్(పెనుమూరు ఏపీవో), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు(గుడిపాల ఏపీవో), కోశాధికారిగా కిరణ్(సీవో)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఛైర్మన్‌లుగా గణేష్(ఈసీ), మధుసూదన్(జేఈ), మహేంద్ర(టీఏ), ధనంజయ(సీవో) కార్యనిర్వాహక కార్యదర్శులుగా సంధ్యారాణి(ఏపీవో), విశ్వనాధన్(టీఏ)లు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా వెంకటరమణారెడ్డి(టీఏ), పరమశివ(జేఈ), కిరణ్(సీవో), రామమూర్తి (టీఏ)ని ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా రాకేష్, మనోహర్, పరదేసి, మురళీకృష్ణ, మహేశ్వరి, డ్వామా నుంచి చంద్రమోహన్, వాటర్ షెడ్ నుంచి వెంకటముని, ఎంటీసీ, ప్లాంటేషన్ విభాగం నుంచి కవిత, డ్రైవర్స్, అటెండర్స్ నుంచి రాఘవులును ఎన్నుకున్నారు. ఉపాధి హామీ ఉద్యోగులకు గ్రాట్యూటీ కల్పించాలని, అలవెన్సులన్నీ బేసిక్‌లతో కలిపి గత పీఆర్సీ ప్రకారం 23 శాతం జీతాలు పెంచాలని, అన్ని కేడర్ల ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, నగదు రహిత ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'రూ.30 లక్షలు ఇస్తామని ఆశచూపారు'

డీఎస్పీ నరసింహమూర్తికి విన్నవిస్తున్న రాయుడు సోదరి కీర్తిప్రియ దంపతులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య తర్వాత తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ అతని సోదరి కీర్తిప్రియ ఆమె భర్త ప్రవీణ్‌తో కలిసి శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తన సోదరుడికి అక్రమ సంబంధాలు అంటగట్టి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడం తగదన్నారు. హత్య బయటకు రాగానే కోటా వినుత దంపతులు తమను తప్పుబట్టారని, రూ.30 లక్షలు ఇచ్చి ప్రలోభాలకు గురిచేసినట్లు వివరించారు. మాకు డబ్బులు వద్దని, అన్యాయం జరిగిందని, దానిపై న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. పోలీసులపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. చిన్నచిన్న అంశాలపై స్పందించే జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ విషయంపై నోరుమెదపకపోవడం శోచనీయమన్నారు. ఆయనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హత్య వెలుగుచూశాక కొన్ని సామాజిక మాధ్యమాల్లో తమకు తోచిన విధంగా ప్రసారం చేస్తున్నారని, ఆధారాలు లేకుండా ప్రసారం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రమేయంపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని భావిస్తున్నామన్నారు. డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ.. వారు ఫిర్యాదు చేశారని, అందుకు తగ్గ ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామన్నారు.

తెదేపాలో చేరిన సర్పంచి, సభ్యులు



తెదేపా కండువా కప్పుకొన్న గట్రాళ్ల మిట్ట సర్పంచి గుణవతి తదితరులు

గుడిపాల: తెలుగుదేశం పార్టీ ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చూసి తెదేపాలో చేరుతున్నామని గట్రాళ్లమిట్ట సర్పంచి గుణవతి, వార్డు సభ్యులు పేర్కొన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు, మండల పార్టీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలాజీ, మాజీ ఎంపీపీ నాగరాజయాదవ్, ఎంపీటీసీ హరిప్రసాద్, సర్పంచి గురప్పనాయుడు సమక్షంలో వారు గురువారం తెదేపా కండువాలు కప్పుకొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన నేతల సమక్షంలో పార్టీలో చేరారు.

సన్నిధానం హోటల్ బకాయిలపై హైకోర్టులో వ్యాజ్యం

తిరుపతి (తితిదే): తిరుమలలో సన్నిధానం హోటల్ బకాయిలు సరైన సమయానికి చెల్లించకపోవడం, కొంత భూభాగాన్ని ఆక్రమించి చెట్లు నరికి వేసి భవనాలు నిర్మించడంపై నీలకంతం అనే భక్తుడు ఈనెల 11న హైకోర్టులో కేసు దాఖలు చేశారు. గురువారం నంబరు కేటాయించగా సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము — **సీల్డు టెండరు ప్రకటన**

దిగువపల్లి గ్రామము, చౌడేపల్లి మండలము, చిత్తూరు జిల్లా

ఆర్.సి.నెం: D2/146/2025 తేది: 17-07-2025

దేవస్థానమునకు సంబంధించి 01-09-2025 నుండి 31-08-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలపరిమితికి 1) గోశాలలోని గోవుల నిర్వహణ (ధరావత్తు - రూ.50,000/-), 2) శ్రీ అమ్మవారికి అలంకరించిన పూలు, పూల మాలలు సేకరించుకొని అగర బత్తీలు తయారు చేసి దేవస్థానము నందు విక్రయించుకొనుట (ధరావత్తు - రూ.20,000/-) అను హక్కులకు సీల్డు టెండరు ద్వారా ఆసక్తి కలిగిన వారు 18-07-2025 నుండి 05-08-2025 లోపల దాఖలు చేసుకొనవచ్చును. షెడ్యూలు పొందు కాలము 06-08-2025 (ఉదయము 10 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు) సీల్డు టెండర్లు 07-08-2025 వ తేదీన తెరువబడును. సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు రూ.2,000 + GST రూ.360 = రూ.2,360/-. ఇతర వివరములకు ఫోన్ నెం: 94910 00741, 95503 90908, 99665 57293, 70135 34222 ద్వారా సంప్రదించవచ్చును.

ఇట్లు: J.ఏకాంబరం, B.A., ఉప కమిషనరు & కార్యనిర్వహణాధికారి

వాటాల్లో తేడాలొచ్చే అరెస్టుల పర్వం

- నగరి ఎమ్మెల్యేపై మాజీ మంత్రి రోజా ఆరోపణ

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: రెండు వేలు ఇస్తే ఏ పనైనా చేసి.. రెండు వేల కోట్లు సంపాదించినట్లు తనని ఉద్దేశించి నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడారని.. మహిళ అని చూడకుండా తనను, తన కుటుంబ గౌరవాన్ని మంటగలుపుతున్న ఆయనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి ఆర్.కె.రోజా గురువారం నగరి సీఐ విక్రమ్‌కు ఫిర్యాదు చేశారు. ఒక మహిళ అని చూడకుండా నీచమైన వ్యాఖ్యలు చేశారన్నారు. ఫిర్యాదు స్వీకరించి, రసీదు ఇచ్చి 15 రోజుల్లో విచారిస్తామని సీఐ తెలిపారు. అంతకుముందు రోజా పుత్తూరులో సబ్‌కోర్టు ఎదుట మీడియాతో మాట్లాడారు. నగరిలో గెలిచిన నాటి నుంచి ఎమ్మెల్యే భానుప్రకాష్ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. ఇసుక అక్రమ రవాణాలో అరెస్టు అయినవారు ఆయన అనుచరులేనని, వాటాల్లో తేడాలొచ్చి వారిని అరెస్టు చేయించారన్నారు. ఇప్పుడు వైకాపా కౌన్సిలర్లను అరెస్టు చేయించడం దారుణమన్నారు. వైకాపా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిపై నగరి సీఐ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పోలీసులు కేసులు పెట్టి హింసిస్తున్నారన్నారు. నగరిలో బియ్యం మాఫియా నడిపిస్తున్న అమృతరాజ్ నాడార్ ఎవరి అనుచరుడో అందరికీ తెలుసన్నారు.

కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం: ఎమ్మెల్యే భానుప్రకాష్

దొంగే దొంగ అన్నట్లుగా మాజీ మంత్రి రోజా వ్యవహరిస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సవాలు విసిరారు. తిరుపతిలో ఆయన నివాసంలో మాట్లాడుతూ గడిచిన ఏడాదిగా రాజంపేటలోని చెయ్యేరు కాలువ నుంచి సాగుతున్న ఇసుక అక్రమ రవాణాలో వైకాపా కౌన్సిలర్లు ఉన్నారని తనకు సమాచారం వచ్చిందన్నారు. తన ఆదేశాలతోనే వారిని, రాజంపేట నుంచి తరలుతున్న ఏడు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారని వివరించారు. వైకాపా హయాం నుంచి ఈ దందా సాగుతోందన్నారు. ఇసుక అక్రమ రవాణాలో మాజీ మంత్రి, ఆమె భర్త, ఆమె అన్నల ప్రమేయం ఉందని ఆరోపించారు. బియ్యం స్మగ్లింగ్‌లోనూ వారి పాత్ర ఉందని, దీనిపై ఆ మె కాణిపాకంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా.. తనకు సంబంధం లేదని చెప్పడానికి ప్రమాణం చేయడానికి తాను సి ద్ధంగా ఉన్నానన్నారు. ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనిపించలేదా అని ప్రశ్నించారు. వైకాపా నాయకులను ప్రజలు బంగాళాఖాతంలో కలిపినా ఇంకా బుద్ధి రాలేదన్నారు.

సెలవుపై పెద్దపంజాణి తహసీల్దార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెద్దపంజాణి తహసీల్దార్ హనుమంతు వ్యక్తిగత పనుల నిమిత్తం ఆగస్టు 9వ తేదీ వరకు సెలవుపై వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌బాబుకు తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతల్ని అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

వీఆర్వో శశికుమార్ సస్పెన్షన్

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మంగసముద్రం రెవెన్యూ సర్వే సంఖ్య 113 లెనిన్‌నగర్‌లో రెండెకరాల ప్రభుత్వ భూమిని ఓ కూటమి నేత ఆక్రమణకు పాల్పడిన ఘటనపై వీఆర్వో శశికుమార్ నిర్లక్ష్యం, తహసీల్దారు కులశేఖర్ స్పందించక పోవడంపై గురువారం కలెక్టరు సుమిత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వీఆర్వో శశికుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి తహసీల్దారుకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు అధికార వర్గాల సమాచారం.

గణనాథుడి సేవలో కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

జస్టిస్ కామేశ్వరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో పెంచల కిషోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కామేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి, కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను ఈవో అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, ఏఈవో రవీంద్రబాబు, చిత్తూరు పశ్చిమ సీఐ శ్రీధర్‌నాయుడు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఐరాల డీటీ కె.మహేష్, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది ఉన్నారు.

ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు పరిహారం



రైతులతో ఎమ్మెల్యే మురళీమోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ): ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే మురళీమోహన్ నష్ట పరిహారాన్ని అందజేశారు. గురువారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో యాదమరి, బంగారుపాళ్యం మండలాలకు చెందిన పలువురికి పరిహార చెక్కులు పంపిణీ చేశారు. యాదమరి మండలం మాదిరెడ్డిపల్లికి చెందిన బాలభాస్కర్‌కు రూ.7 వేలు, రామిరెడ్డికి రూ.6,500, రాజేశ్వరికి రూ.8 వేలు, రాజారెడ్డికి రూ.6 వేలు, బంగారుపాళ్యం మండలానికి చెందిన కొరివారిపల్లికి చెందిన వరదరాజులుకు రూ.3 వేలు, వెలుతురుచేనుకు చెందిన చిన్నబ్బకు రూ.6 వేలు, టేకుమందకు చెందిన కోమలకు రూ.4 వేలు, కుమార్‌రాజ్‌కు రూ.5 వేలు, బాలాజీకి రూ.7 వేలు, బోయపల్లికి గ్రామానికి చెందిన రాజారెడ్డికి రూ.14 వేలు, మొత్తం రూ.66,500 విలువైన చెక్కులు అందజేశారు. మండలాల తెదేపా అధ్యక్షులు మూర్జీయాదవ్, ధరణీనాయుడు, దొరబాబుచౌదరి, వెంకటేశ్వరచౌదరి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: పొట్ట కూటి కోసం భర్త పొరుగు దేశానికి వలస వెళ్లగా.. భార్య ఇంట్లో ఉరేసుకుని మృతి చెందిన ఘటన కుప్పం మండలం డి.అగ్రహారంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పెరుమాల్ మూడు నెలల కిందట ఉపాధి నిమిత్తం కత్తార్ దేశానికి వలస వెళ్లారు. భార్య ఇంద్రజ అత్తమామలతో కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో ఏం జరిగిందో ఏమో గానీ ఆ వివాహిత గురువారం ఉదయం ఇంట్లో ఉరేసుకుని మృతి చెందారు. మృతదేహానికి సాయంత్రం దహన సంస్కారాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తుండగా.. మృతురాలి చరవాణిని పరిశీలించిన వారి బంధువు ఒకరు అసలు విషయాలను బయట పెట్టడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న కుప్పం పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు కుప్పం పోలీసులు పేర్కొన్నారు. మృతురాలి చరవాణిలో అసలు ఏ విషయాలు ఉన్నాయో.? పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ఇద్దరు వైకాపా కౌన్సిలర్ల అరెస్టు

నగరి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా రాజంపేట నుంచి ఇసుకను చిత్తూరు నగరి మీదుగా తమిళనాడుకు అక్రమంగా తరలించిన కేసులో నగరి పురపాలికకు చెందిన ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు బిలాల్, బీడీ భాస్కర్‌ను గురువారం అరెస్టు చేశామని సీఐ విక్రమ్ తెలిపారు. ఇప్పటికే ఏడుగురు డ్రైవర్లు, సూత్రధారి తమిళనాడుకు చెందిన భరత్‌ను అరెస్టు చేశామని చెప్పారు. తమ విచారణలో భరత్ తెలిపిన సమాచారంతో స్థానికంగా ఉన్నవారి సహకారంపై కేసు నమోదు చేశామని, నిందితులను పుత్తూరు కోర్టులో హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించారని సీఐ చెప్పారు. ఈ కేసులో మరికొందరి పాత్ర ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, త్వరలో వారినీ అరెస్టు చేస్తామని సీఐ పేర్కొన్నారు.

ఏపీపీ నియామకం

శరవణ కుమార్

చిత్తూరు (న్యాయ విభాగం), న్యూస్‌టుడే: చిత్తూరులోని తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా ఎన్.శరవణకుమార్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారు. ఆయన నియామకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. పుంగనూరులోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా ఎం.ఎస్.హరినాథ్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయనా ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు.

నగరి ఏడీఏగా కవిత.. చిత్తూరు(వ్యవసాయం): వ్యవసాయ శాఖ నగరి ఏడీఏగా కవిత నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న ఆమెను ఇక్కడకు బదిలీ చేశారు. ఇక్కడున్న సౌభాగ్యలక్ష్మిని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని విత్తన నాణ్యత ప్రయోగశాలకు బదిలీ చేశారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

Building for sale: 33 ankanams G+1, Near Hero Honda showroom, Renigunta Road, Tirupathi. Ph.no.95388 63401, 89195 18253.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాన్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణములు సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

LEASE/ RENT

GENERAL

RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ✆ 90523 98044.

PROPERTY FOR SALE

GENERAL

For Sale 1*TUDA Plot MIG near mangalam bus depo. 2*2BHK flat near M.R.palli panchayati office Tirupati. ✆ 9949298159.

JOBS

WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.

CORE-NGO, Hiv Prevention Program పీలేరులో పని చేయుటకు ORW & M&E Cum Accountant గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. Qua: Inter & B.Com, Salary : 12000 & 16000. Cont: 9110397179.

FACULTY/ TEACHERS

శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయ, తిరుపతి CBSE సంస్థలో పనిచేయుటకు మహిళా వైస్ ప్రిన్సిపాల్ (CBSE పాఠశాల అనుభవం అవసరం) హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ రెసిడెన్షియల్ మహిళా వార్డెన్ జీతం అనుభవానికి అనుగుణంగా ఉంటుంది. ✆ 7997555530, 7997557999, 9000256532.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలో 220కేవీ ఉప-కేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా నిలిపేయనున్నామని గిరింపేట, మిట్టూరు, రామనగర్‌కాలనీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాలు, తుమ్మిందపాళ్యం, యాదమరిలో సరఫరా ఉండదన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సంతపేట, పైపల్లె, చెర్లోపల్లె, వెంగనపల్లి, ఎస్వీసెట్, సీతమ్స్ అపోలో కళాశాలలు, పరిసర ప్రాంతాలు, అరగొండ, కొంగారెడ్డిపల్లె, మోర్ధానపల్లె, బుడితిరెడ్డిపల్లె, బీఎస్ఆర్ పేట, రెడ్డిగుంట పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇంటింటి సర్వే

నింద్ర: నెట్టేరి ఎస్టీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి మండల అధికారులు హౌస్‌హోల్డ్ సర్వే చేశారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లు ఉన్నాయా అని గుర్తించారు. పీ-4 సర్వేలో గుర్తించిన అంశాల అమలుపై చర్చించారు. తహసీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో శివప్రసాద్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, పాలసముద్రం.. సమస్య: తిరుమలరాజుపురం పంచాయతీ పరిధి గ్రామ బీసీ కాలనీలోని వీధులు గుంతలమయమై రాళ్లు తేలాయి. **- వేలు, గ్రామస్థుడు**

సమాధానం: ఇప్పటికే సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతానికి గ్రావెల్ తోలి సరిచేయిస్తాం. **-సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం.. సమస్య: తేనెబండలోని డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-స్థానికులు**

సమాధానం: కాలువలో పూడిక తొలగింపజేస్తాం. **-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

న్యూస్‌టుడే, నగరి.. సమస్య: వీకేఎస్ లేఅవుట్‌లోని నాలుగు వీధుల్లో దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. **-గోవిందస్వామి**

సమాధానం: పరిశీలించి వెంటనే వెలిగిస్తాం. **-నవీన్, ఏఈ**

వీరభద్రకాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

పారిశుద్ధ్య పనులు వేగవంతం: కమిషనర్

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య పనుల్ని వేగవంతం చేయాలని కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశించారు. తేనెబండ రోడ్డు, వీరభద్రకాలనీ, నీవానది పరివాహక ప్రాంతాల్లో ఆయన గురువారం పారిశుద్ధ్య పనుల్ని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజల్ని అప్రమత్తం చేయాలని, కాలువల్లో పూడికతీత పనుల్ని వేగవంతం చేయాలన్నారు. గంగాకాలనీలో ఈఎల్ఎస్ఆర్‌ను పరిశీలించారు. ట్యాంకు క్లోరినేషన్ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక ఆరోగ్యాధికారి లోకేష్, డీఈఈ శ్రావణి పాల్గొన్నారు.

ఘనంగా గంజి మాధవయ్య పుట్టినరోజు వేడుకలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య జన్మదిన వేడుకలు గురువారం పుత్తూరులో ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. ఆయన్ను ఘనంగా సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షుడు బాలాజీ, తడుకు సర్పంచి బొబ్బిలియాదవ్, తడుకు సింగిల్ విండో అధ్యక్షుడు కరుణాయాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోహన్‌రాజు, మగేష్, పల్లింటి బాబునాయుడు తదితరులు ఉన్నారు.

డైరెక్టర్ మాధవయ్యను సత్కరిస్తున్న నాయకులు

కలెక్టర్ చెబితే వినాలా..?

- ఇష్టారాజ్యంగా కాలువ, చెక్‌డ్యామ్‌ల ధ్వంసం
- ఎక్స్‌ప్రెస్ వే అధికారుల నిర్లక్ష్య ధోరణి
- అవస్థల్లో రైతులు

పెద్ద వంకపై చెక్‌డ్యామ్‌ను తొలగించిన ప్రాంతం

కొత్త చెరువు కాలువ పూడ్చేసి నిర్మించిన సిమెంట్ గోడ

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

కలెక్టర్ ఆదేశాలంటే అసలు వారికి లెక్కేలేదు.. అంతా మా ఇష్టం.. సహజవనరులు, జల వనరులతో తమకేం పని.. రహదారి నిర్మాణమే తమకు ముఖ్యమనేలా ఉంది చిత్తూరు-తచ్చూరు ఆరు వరసల రహదారి నిర్మాణ పనుల పర్యవేక్షణ అధికారుల తీరు.. చిత్తూరు నగర పరిధిలో ఎల్‌బీపురం, బండపల్లె సమీపంలో ఈ రహదారి వెళ్తోంది.. నిర్మాణ పనుల్లో భాగంగా ఇష్టానుసారంగా కాలువలు, చెక్‌డ్యామ్‌లు ధ్వంసం చేశారు.. రైతుల వినతి మేరకు కాలువలు, చెక్‌డ్యామ్‌లు పునరుద్ధరించాలని జాతీయ రహదారి అధికారులను కలెక్టర్ ఆదేశించినా లెక్కచేయక కాలువ పూర్తిగా పూడ్చేసి దానిపై ఏకంగా గోడ నిర్మించారు.

పట్టించుకునే నాథుడే కరవు..

చిత్తూరు-తచ్చూరు రహదారి ఎల్‌బీపురం కొత్త చెరువు మీదుగానే వెళ్తుంది. నరిగపల్లె సమీపంలో పెద్ద వంక నుంచ వరద నీరు నిల్వకు చెక్‌డ్యామ్ ఉండేది. ఆ చెక్‌డ్యామ్ పూర్తిగా నిండగానే.. వరద నీరు కాలువ మార్గంలో కొత్త చెరువుకు చేరుతుంది. చెరువు 25-40 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా.. 400-550 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువులో నీరు నిల్వ ఉంటే ఆరు గ్రామాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. ఇంత ప్రాముఖ్యం ఉన్న చెరువు కాలువ, మొరవ కాలువ, చెక్‌డ్యామ్‌ను రహదారి నిర్మాణ అధికారులు ధ్వంసం చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎల్‌బీపురం పాత చెరువు మొరవ నీరు వెళ్లే కాలువపై ఉన్న చెక్‌డ్యామ్ ధ్వంసం చేశారు.

ఆదేశాలు కాగితాల్లోనే..

చెరువు కాలువలు, చెక్‌డ్యామ్‌లు పునరుద్ధరించాలని ఆరు నెలల క్రితం ఆయకట్టు రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ స్పందించి వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి జలవనరులను పునరుద్ధరించాలని జలవనరుల శాఖ, జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. దీనిపై రెండు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెక్‌డ్యామ్‌లు, కాలువలను పూర్తిస్థాయిలో నిర్మిస్తామని రహదారి నిర్మాణ అధికారులు.. జలవనరుల శాఖ అధికారులకు హామీ ఇచ్చారు. అయితే నేటికి ఒక్క అడుగు ముందుకు పడలేదు. దీనికితోడు చెరువు కాలువను సైతం పూర్తిగా పూడ్చేసి కాలువ పైనే కాంక్రీట్‌తో సిమెంట్ గోడ నిర్మించారు. ఇది చాలు ఎక్స్‌ప్రెస్ వే అధికారుల పనితీరు ఎలాంటిదని చెప్పేందుకు. ఎవరు చెబితే మాకేంటి.. మా పని మాదే.. అన్నట్లు వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి కాలువలు, చెక్‌డ్యామ్‌లను పునరుద్ధరించాలని ఆ ప్రాంత రైతులు, ప్రజలు కోరుతున్నారు.

జలవనరులు పునరుద్ధరిస్తాం..

కాలువలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. ఎక్స్‌ప్రెస్ వే పనుల పర్యవేక్షణ అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా నిర్మాణాలు చేపడతాం.
-మురళీకుమార్‌రాజు, ఈఈ, జలవనరుల శాఖ

డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనం

పుత్తూరు: విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని ఎక్సైజ్ ఎస్సై అహ్మద్‌బాషా పేర్కొన్నారు. పిళ్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించి ఆపై ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ అధికారులు కిశోర్‌కుమార్, వేలాయుధాచారి, 8 మంది విద్యార్థులను నియమించారు. ప్రిన్సిపల్ ఎస్కే కుమార్, మోహన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

20న ముగింపు పోటీలు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: ప్రజాహిత సేవా సంస్థ, మాదిరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిత్తూరులోని రెవెన్యూ భవనంలో జరుగుతున్న ధారావాహిక శాస్త్రీయ నృత్యం ముగింపు పోటీలు ఈ నెల 20న జరుగనున్నాయి. ఈ విషయాన్ని నిర్వాహకులు రాజరత్నంరెడ్డి, విజయసింహారెడ్డి గురువారం తెలిపారు.

చేనేత ఉత్పత్తులకు ఆదరణ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: చేనేత ఉత్పత్తులకు ఆదరణ కల్పించాలని డీఆర్డీఏ మైక్రోఫైనాన్స్ కార్తి హేమలత అన్నారు. స్థానిక కట్టమంచిలోని సూర్యప్రకాష్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రాయల్ చేనేత ఉత్పత్తుల మేళాను గురువారం ఆమె ప్రారంభించారు. తెదేపా నాయకులు కంద, దేగల రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదమా.. జరిగాక చూద్దాంలే..

అధికారులు నిత్యం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు.. కళ్లెదుటే ప్రమాదం పొంచిఉన్నా పట్టించుకోరు.. వడమాలపేట మండలం చీమలవారివంక వద్ద ప్రమాదభరితంగా రోడ్డు పక్కనే చెట్టు ఎండిపోయి ఉంది. గాలులకు ఇది కూలితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరగక ముందే అధికారులు ఎండిపోయిన ఈ చెట్టు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుత్తూరు

మీరు పడిపోతే మాకేంటి..?

చిత్తూరులోని ఆర్డీవో కార్యాలయంలోకి వెళ్లే మార్గంలో బండరాళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంగణంలో చిత్తూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయం సైతం ఉంది. ఈ కార్యాలయాలకు పలు పనుల నిమిత్తం నిత్యం ప్రజలు వచ్చి వెళ్తుంటారు. వీరితోపాటు అధికారులు, సిబ్బంది రాకపోకలు సాగిస్తారు. ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా కాలువలో పడి ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. అయినా ఇక్కడ పడిపోయే వారు కదా పడిపోయేది.. మనం కాదుగా అన్నట్లుంది అధికారుల వ్యవహార శైలి. కొద్దిగా దెబ్బతిన్నచోట మరమ్మతులు కనీసం పట్టించుకోలేదంటే ఆశ్చర్యం కలగక మానదు. - ఈనాడు, చిత్తూరు

ఆసుపత్రిలో రోగులకు వితరణ

నగరి, న్యూస్‌టుడే: ఓంశక్తి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు దిండ్లు, రెండు చక్రాల చైర్లు గురువారం వితరణ చేశారు. ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు గంగాధర్ హాజరయ్యారు. రోగులకు అవసరమైన 108 దిండ్లు, పండ్లు, బ్రెడ్, బిస్కట్లు పంపిణీ చేశారు. ఓంశక్తి భక్తుల కమిటీ జిల్లా కార్యదర్శి సభ్యుడు సుబ్రహ్మణ్యం, డాక్టర్లు మంజుల, కార్తికేయన్, జరీనా, లోకేష్, దీప్తి, శ్రీనాథ్, మహేష్, మౌనిక, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగుల పాఠశాలలో 54 మంది విద్యార్థులకు దుప్పట్లు, దిండ్లు అందజేశారు.

అశేష జనవాహిని నడుమ పుష్పపల్లకిలో సేవ

పుష్పపల్లకిలో కొలువు తీరిన శ్రీరాముడు

పుష్పపల్లకిలో శ్రీరాముడి రాజసం

భారీగా తరలివచ్చిన భక్తులు

టి.పుత్తూరు శ్రీకోదండ రామాలయంలో ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సీతారామ లక్ష్మణులు పుష్పపల్లకిలో మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరించారు. ఉత్సవర్లకు తిరుమంజనం, క్షీరాభిషేకం, ఊంజల్‌సేవ చేశారు. రాత్రి పాటకచ్చేరి నిర్వహిస్తూ భారీగా బాణసంచా పేల్చుతూ స్వామివారిని ఊరేగించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వరరెడ్డి, గ్రామపెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, తవణంపల్లె

ఏడాది పాలనలో దశాబ్దాల సమస్యలు పరిష్కారం

తవణంపల్లె: పల్లెచెరువు వద్ద తారురోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది మాత్రమే పూర్తయినా.. కానీ దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరించామని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. సుపరిపాలన-తొలి అడుగులో భాగంగా బాపినాయుడుపల్లె గ్రామ సమీపంలో సీసీరోడ్డు, అరగొండ-చిత్తూరు రహదారి నుంచి పల్లెచెరువు వరకు బీటీరోడ్డు, ఎన్ఆర్ఈజీఎస్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచి పెట్టారు. తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి, బంగారుపాళ్యం ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జులు మోహన్‌నాయుడు, సునీల్‌కుమార్ చౌదరి, దిలీప్‌నాయుడు, అమరేంద్రనాయుడు, అరగొండ సింగిల్ విండో చైర్మన్ రంజిత్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీ ప్రవీణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. **వడమాలపేట:** మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. అప్పలాయగుంటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న మట్టి రోడ్లపై నిధులు వెచ్చించని వారు సైతం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అప్పలాయగుంట నుంచి కమ్మపల్లి వెళ్లే రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి, నాయకులు ధనంజయులునాయుడు, హేమవతి, సుబ్బరాయుడు, ఉమాపతి పాల్గొన్నారు. **గుడిపాల:** మండల తెదేపా నాయకులు.. గుణ్ణంపల్లి, నంగమంగళం, మండిక్కప్పాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. నంగమంగళం నుంచి వేలూరులబ్బిల్లి ఎస్టీకాలనీకి వెళ్లే బీటీరోడ్డు ప్రారంభించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు, మండల పార్టీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలాజీ, మాజీ ఎంపీపీ నాగరాజయాదవ్, ఎంపీటీసీ హరిప్రసాద్, సర్పంచి గుర్రప్పనాయుడు పాల్గొన్నారు.

వడమాలపేట: మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

మాట్లాడుతున్న డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్

శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి పెట్టాలి

నగరి, న్యూస్‌టుడే: జిల్లా సరిహద్దు మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి పెట్టాలని డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ ఆదేశించారు. నగరిలో గురువారం డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో అంతర్రాష్ట్ర నేరాల తాకిడి అధికంగా ఉందని, అప్రమత్తంగా వ్యవహరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. నగరి, నిండ్ర, విజయపురం, కార్వేటినగరం, పాలసముద్రం, ఎస్.ఆర్.పురం, వెదురుకుప్పం స్టేషన్ల రికార్డులు పరిశీలించారు. సీఐలు విక్రమ్, గ్రామీణ భాస్కర్, కార్వేటినగరం హనుమంతప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

చిత్తూరు క్రైమ్, న్యూస్‌టుడే: నగరంలోని పాత ప్రశాంత్ నగర్ కాలనీలో నివసిస్తున్న రవికుమార్ (39) స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అటెండర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మద్యానికి బానిసైన అతడు కుటుంబ సమస్యల నేపథ్యంలో తాళలేక గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో మెడకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టుటౌన్ సీఐ నెట్టికంఠయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెత్త సేకరణతో సరి.. కంపోస్టు యార్డు లేదు మరి

నగరి, న్యూస్‌టుడే: పట్టణం చుట్టుపక్కల గ్రామాలు విలీనమై.. పురపాలిక ఏర్పడి ఇప్పటికి 20 ఏళ్లు గడిచింది. మరి పట్టణంలో చెత్త సేకరించి ఊరు బయటకు చేర్చడానికి కంపోస్టు యార్డు లేదు. 2005 మే నెలలో 11 గ్రామాలు విలీనం చేసి నగరి మున్సిపాలిటీగా ప్రకటించారు. నాటి నుంచి నేటి వరకు ఇక్కడ కంపోస్టు యార్డు ఏర్పాటులో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. పట్టణానికి దూరంగా 10 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ శాఖ కంపోస్టుయార్డు కోసం కేటాయిస్తే, గత వైకాపా ప్రభుత్వం కొంత స్థలాన్ని జగనన్న కాలనీ పేరుతో పట్టాలు పంపిణీ చేసింది. ప్రస్తుతం యార్డుకు కేటాయించిన స్థలంలో ఆరెకరాలే మిగిలింది. గతంలో పలుమార్లు నిధులు మంజూరై అవసరమైన స్థలం లేక నిధులు మురిగిపోయిన పరిస్థితి. ఇప్పటికీ పట్టణంలోని చెత్త సేకరించి ఊరి వెలుపల డంప్ చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో వేరే చెప్పనక్కర్లేదు.

నెత్తంకండ్రిగ సమీపంలో డంప్ చేస్తున్న విండ్రో కంపోస్టు

సాధారణంగా ప్రతి 500 మందికి ఒకరు అవసరం. పట్టణ జనాభా 72 వేలు. ఈ లెక్కన 144 మంది కార్మికులు అవసరం. ఇప్పుడున్న వారిలో రెగ్యులర్ కార్మికులు ముగ్గురే. మిగిలిన వారందరూ ఒప్పంద కార్మికులే ఉన్నారు. కార్మికులపై అధిక పని భారం పడుతుంది. కార్మికులను పెంచాల్సిన అవసరం ఉంది.

రోజూ 16 టన్నుల చెత్త..

పట్టణంలో ఒక రోజులో 16.5 టన్నుల చెత్త సేకరిస్తున్నారు. రెండు కాంపాక్టర్లు, నాలుగు ట్రాక్టర్లు, మూడు ఆటోలు, తొమ్మిది ఈ-ఆటోల ద్వారా నిత్యం చెత్త సేకరించి ఊరి వెలుపలకు తరలిస్తున్నారు. తడి చెత్తను నెత్తం కండ్రిగ సమీపంలో విండ్రో కంపోస్టు పేరుతో డంప్ చేస్తున్నారు. మిగిలిన చెత్తను నాగరాజుకుప్పం రోడ్డు మార్గంలో వేస్తున్నారు.

అరకొరగా కార్మికులు..

పట్టణంలో మొత్తం 29 వార్డులు ఉంటే చాలీచాలక కేవలం 90 మంది కార్మికులతోనే చెత్త సేకరిస్తున్నారు.

ప్రతిపాదనలు దాటని ఐఎస్‌డబ్ల్యూఎం..

చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ఐఎస్‌డబ్ల్యూఎం(సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం) ఏర్పాటుకు నేటి వరకు స్థల నిర్ధారణ జరగలేదు. గత ప్రభుత్వంలో మంజూరైన ఈ పథకం పాలకవర్గ నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడలేదు. ఇప్పటికీ చెత్త నుంచి సంపద సృష్టి కరవే. కంపోస్టు యార్డు ఏర్పాటులో శ్రద్ధ చూపకపోగా, ప్రైవేటు కంపెనీకి లెగసీ వేస్ట్ పేరుతో టెండర్ల ప్రక్రియ ముగిసి నగరిలో ఇంకా అందుబాటులోకి రాలేదు.

అభివృద్ధి చేయాలి

పూతలపట్టు: ఉమ్మడి జిల్లాలో దేవాలయాలు అధికంగా ఉన్నాయని ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(శరద్‌పవార్) అధికార ప్రతినిధి, యువభారత్ ఛైర్మన్ వైద్య ప్రవీణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్నారు. వినాయక చవితి నేపథ్యంలో కాణిపాకంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఈవో పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్‌బాబుతో చర్చించినట్లు చెప్పారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
E.P. NO. 14 OF 2025
O.S. NO. 02 OF 2022
Between:
G.Ekambram Achari. ...Decree-Holder
1. K.Pandurangiah Chetty
2. M.C. Praveen
3. M.Geetharani...Judgment-Debtors
NOTICE / SUMMONS TO JUDGMENT-DEBTORS
To,
1.K.Pandurangaiah Chetty, S/o K.Venkatesh perumal Chetty,
2. M.C.Praveen, S/o Late M.Chandrasekar Chetty,
3. M.Geetha Rani, W/o M.Chandrasekar Chetty,
All are Residing at D.No. 1-34, Bazar street, Penumuru Village, Post & Mandal, Chittoor District. A.P.
Sir, Please take Notice/summons that the above named Decree-Holder/ Plaintiff filed the above E.P. for recovery of amount due under the suit promissory note as against you.The above matter is posted to **19-08- 2025**. Please be present either in person or through an advocate on the said date at about **10.30 a.m** before the said court and to raise objection if any, failing which the matter will be decided exparte in your absence.
Sd/-**P.ASHOK ANAND**
Advocate for Decree Holder
Place:Chittoor, Date: 17-07-2025

సాగు.. అరకొర

- ప్రశ్నార్థకంగా వేరుసెనగ పంట
- అయోమయంలో రైతులు

ఈచనేరి సమీపంలో దుక్కులకే పరిమితమైన పొలాలు

న్యూస్‌టుడే, పూతలపట్టు, తవణంపల్లె

పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని తవణంపల్లె, ఐరాల, పూతలపట్టు, బంగారుపాళ్యం, యాదమరి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో వేలాది మంది రైతులు ఏటా 7,592 హెక్టార్లలో వేరుసెనగ సాగు చేస్తున్నారు.. ఖరీఫ్‌లో వేరుసెనగ సహా అంతర పంటలుగా కంది, అలసంద, అనప, పెసలు, ఉద్ది, ఉలవ మొదలైన పంటలు సాగు చేస్తారు.. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా అరకొరగా సాగవుతున్నాయి.

వర్షాలు లేక అవస్థలు..

ఖరీఫ్‌లో వేరుసెనగ వర్షాలపై ఆధారపడి సాగు చేస్తారు. ప్రస్తుతం సకాలంలో వర్షాలు కురవక రైతులు అవస్థలు పడుతున్నారు. గతేడాది సకాలంలో వర్షాలు కురిశాయి. ఈ ఏడాది పొలాల్లో ఎరువులు చల్లి దుక్కులు చేసి సాగుకు సిద్ధంగా ఉంచారు. వర్షాలు ఆశాజనకంగా లేక రైతులు అయోమయంలో పడ్డారు.

ఖరీఫ్‌లో వేరుసెనగ సాగు(హెక్టార్లలో)

మండలం	సాధారణ విస్తీర్ణం	ప్రస్తుతం
తవణంపల్లె	1,714	50
ఐరాల	1,568	30
పూతలపట్టు	1,521	97
బంగారుపాళ్యం	1,730	25
యాదమరి	1,059	134
మొత్తం	7,592	336

అరకొరగా..

వేరుసెనగ సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. పాడి పశువుల పోషణ నేపథ్యంలో వేసవిలో పశుదాణా కోసం అవస్థలు పడుతున్నారు. వేరుసెనగ తీగలు ఒబ్బిడిచేసి పెడితే పశుదాణాగా వినియోగిస్తారు. వంటకు వినియోగించే నూనె ధర అమాంతం పెరగడంతో దీని సాగుపై ఎక్కువ మంది ఆసక్తి చూపేవారు. ప్రస్తుతం అరకొరగా మారడంతో తిప్పలు తప్పడం లేదు.

దాటిపోయిన అదును..

ఖరీఫ్‌లో వేరుసెనగ సాగుపై రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అధికారులు ఇచ్చారు. సాధారణంగా వేరుసెనగ సాగుకు జూన్ 15 నుంచి జులై 15 వరకు అదును ఉంటుంది. ఈ ఏడాది అదికాస్తా దాటిపోయింది. దుక్కులు సిద్ధం చేసిన రైతులు సాగుపై సందిగ్ధంలో ఉన్నారు.

జులై ఆఖరి వరకు సాగు చేయవచ్చు..



వేరుసెనగ జులై ఆఖరి వరకు సాగు చేయవచ్చు. దుక్కులు సిద్ధం చేసిన రైతులు వర్షాలు కురవగానే పొలాల్లో విత్తొచ్చు. ప్రత్యామ్నాయంగా కంది, అలసంద, ఉద్దులు, ఉలవ, జొన్న, రాగి సాగు వల్ల మంచి దిగుబడి పొందొచ్చు. వీటిలో కొన్ని రకాల విత్తనాలు ప్రభుత్వం అందిస్తుంది. - ప్రవీణ్, ఏవో

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చిత్తూరుకు మెరుగైన ఫలితాలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ): స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో చిత్తూరు నగరపాలక సంస్థ మెరుగైన ఫలితాలు సాధించిందని ఎమ్మెల్యే జగన్మోహన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో 3 లక్షల లోపు జనాభా కలిగిన నగరాల పరిధిలో రాష్ట్ర స్థాయిలో 67 నగరాలతో పోటీ పడుతూ 8వ ర్యాంకును, జాతీయ స్థాయిలో 824 నగరాలతో పోటీ పడుతూ 273వ ర్యాంకు సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొదటిసారి గార్బేజ్ ఫ్రీసిటీ విభాగంలో స్టార్ రేటింగ్ అర్హత సాధించడంపై నగరపాలక అధికారులను, పారిశుధ్య విభాగం కార్మికులను ఆయన అభినందించారు. మరిన్ని మౌలిక సదుపాయాలను మెరుగు పరుచుకుని వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితం సాధించేలా అధికారులు కృషి చేయాలని, ప్రజల భాగస్వామ్యం పెరగాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ-ఆటో బోల్తా: కార్మికుడికి తీవ్రగాయాలు

పాలసముద్రం: చెత్త తరలించే ఈ-ఆటో బోల్తా పడి పారిశుధ్య కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన పాలసముద్రం మండలంలో గురువారం చోటుచేసుకుంది. క్రిష్ణజిమ్మాపురం పంచాయతీ పరిధిలోని చెత్తను నిత్యం ఈ-ఆటోలతో సేకరించేవారు. గురువారం సేకరించిన వ్యర్థాలను ఆటోలో వేసుకుని చెత్తసేకరణ కేంద్రానికి తెచ్చే సమయంలో అదికాస్తా బోల్తా పడింది. ఆటో నడుపుతున్న బలిజకండ్రిగకు చెందిన పారిశుధ్య కార్మికుడు మునస్వామికి తీవ్రగాయాలవడంతో సర్పంచి భానుప్రియ అతడిని తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

సెల్ ఫోన్ల చోరుడికి దేహశుద్ధి

పెనుమూరు, న్యూస్‌టుడే: వారపు సంతలో సెల్‌ఫోన్లు చోరీ చేస్తూ ఓ బాలుడు గురువారం కలవకుంటలో దొరికిపోయాడు. గ్రామంలో వారపు సంతలో ఓ 13 ఏళ్ల బాలుడు మహిళ నుంచి సెల్‌ఫోన్ దొంగిలిస్తూ పట్టుబడ్డాడు. అతడిది చిత్తూరు సమీపంలోని ఓబనపల్లి గ్రామమని తెలిసింది. స్థానికులు ఆ బాలుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అతడితో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను
ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.
అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.
ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.
ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.
CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, డోర్ నెం: 20-152, మొదటి అంతస్తు, జైల్‌ఖానా వీధి, మిట్టూరు, చిత్తూరు.
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

సార్వత్రిక విద్యపై అవగాహన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహిస్తున్న దూర విద్యకు సంబంధించి ప్రజల్లో అవగాహన కోసం ప్రదర్శన నిర్వహించారు. గురువారం ఉదయం విద్యార్థులు పాఠశాల నుంచి ప్రధాన గుడియాత్తం రహదారి వరకు నినాదాలు వినిపిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఈవోలు లీలారాణి, బాలసుందరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

రొంపిచెర్ల: వాహనం నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని కల్లూరు సీఐ సూర్యనారాయణ అన్నారు. మైనర్లు, అవగాహన లేనివారు వాహనాలు నడపడంతో రోడ్డుప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: లక్ష్మీపురం వినాయకపురం కాలనీలో తాగునీటి పైపు లైను పగిలిపోవడంతో నీటి సరఫరా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- తరుణ్, కుప్పం**

సమాధానం: మరమ్మతు చేయించి, సమస్య పరిష్కార చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: మున్సిపల్ పరిధిలోని షికారీ కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువలు శుభ్రం చేయాల్సిన అవసరం ఉంది. **- సుబాను**

సమాధానం: సిబ్బందిని పంపి పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: మున్సిపల్ పరిధిలో రహ్మత్‌నగర్, ఆజీదుల్లా కాంపౌండ్ ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. **- నజీర్, పోలీస్‌లైన్**

సమాధానం: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- మధుసూదనరెడ్డి, కమిషనరు**

సమస్యల పరిష్కారానికి చర్యలు

వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ హనుమంతు, అధికారులు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: యానాదుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పెద్దపంజాణి తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలస్థాయి అధికారులు, సిబ్బంది గురువారం యానాదుల కుటుంబసభ్యుల వివరాలు సేకరించారు. వివరాల సేకరణ కార్యక్రమాన్ని తహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు చెప్పారు. కోగిలేరు సర్పంచి రమేష్ బాబు, ఏపీవో మురుగేష్, వెలుగు సీసీ బాలునాయక్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల్లో వైరస్ విజృంభణ

✦ పాడి రైతులకు భారంగా వైద్యం
✦ మందులు దుకాణాల్లో కొనాల్సిందే

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పశువులకు సంక్రమించే జబ్బులను నయం చేయడానికి పాడి రైతులకు భారంగా మారుతోంది. ప్రతి సీజనులో పశువులకు ఏదో ఒక వ్యాధి సోకుతూ రైతులను ఆర్థికంగా కంగదీస్తోంది. గాలికుంటు, పొదుగువాపు వ్యాధులు తరచూ వస్తుంటాయి. గతేడాది కొత్తగా వచ్చిన ముద్ద చర్మ వ్యాధి పశువుల ఆరోగ్యాన్ని క్షీణింపజేసి మృత్యువాత పడేలా చేసింది. పాడి రైతులకు కోలుకోని నష్టం ఏర్పడింది. ప్రస్తుతం ఈ వైరస్ సోకిన పశువుల ఆరోగ్యం తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి. వైరస్ నుంచి పశువులను కాపాడుకోవడానికి రైతులు రూ. వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. పశువైద్య కేంద్రాల్లో వైరస్ నియంత్రణకు అవసరమైన మందులు లేకపోవడంతో ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేసి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పాడి రైతుల్లో ఆందోళన

పలమనేరు నియోజకవర్గ పరిధిలో వైరస్ ఉద్ధృతి కారణంగా పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వైరస్ సోకిన పశువుల చెవుల్లో చీము రావడంతో వ్యాధి మొదలవుతోంది. ఆరంభంలో గుర్తించి వైద్యం చేయిస్తే త్వరగా కోలుకుంటాయి. వైరస్‌ను గుర్తించడంలో ఆలస్యం చేస్తే చెవి పూర్తిగా దెబ్బతినే ప్రమాదముంది. వైరస్ సోకిన పశువుకు చికిత్స అందించడానికి దాదాపు రూ. 1500-2000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో పశువులు వైరస్ బారిన పడటంతో వైద్య ఖర్చులు రైతులకు భారంగా మారాయి.

శెట్టిపల్లెలో వైరస్ సోకిన ఆవుకు చికిత్స కోసం తీసుకెళ్తున్న రైతు బాబయ్య

బైరెడ్డిపల్లె మండలం శెట్టిపల్లెకు చెందిన రైతు బాబయ్య పాడి ఆవులను పెంచుతున్నారు. రెండు పశువులకు వైరస్ సోకడంతో వారం రోజులుగా చికిత్స అందిస్తున్నారు. రోజుకు రూ.300 చొప్పున వారం రోజులుగా రూ. వేలకు పైగా ఖర్చు చేశానని చెబుతున్నారు. పశువైద్యానికి అవసరమైన మందులను ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేసి చికిత్స చేయించుకుంటున్నట్లు వాపోయారు.

ఔషధాలు బయటే..

పాడి ఆవులకు సంక్రమించే జబ్బుల నివారణకు మందులను రైతులు ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. పశువైద్య కేంద్రాలకు ప్రభుత్వం మందులు సరఫరా చేస్తున్నప్పటికీ కొన్ని మందులు లేకపోవడంతో ఈ పరిస్థితి ఉంటోంది.

సకాలంలో సరైన వైద్యం

పశువులకు జబ్బు చేస్తే పాడి రైతులు వెంటనే పశు వైద్యులను సంప్రదించి సకాలంలో వైద్యం చేయించుకోవాలి. ఆవు చెవులకు సోకే కారె వైరస్ నివారణ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఇది అంటువ్యాధి కావున్నా జబ్బు నయం కావడానికి పది రోజులు పడ్తాయి. జబ్బు పూర్తిగా నయమయ్యే వరకూ చికిత్స అందించాలి. **- శ్రీనివాసులు, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు, వి.కోట**

పరిష్కరించారు..!

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్తలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

స్పందనకు వందనం

✦ పుంగనూరు మండలం నల్లగుట్లపల్లెలో సీసీ రోడ్డు మరమ్మతుకు ప్రతిపాదనలు పంపాం. త్వరలో పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. చూపిన్చెని తెలిపారు. ✦ ఈ నెల 7న 'మేమున్నాం... మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు చంద్రమాకుల పల్లిలో మురుగు కాలువలు శుభ్రం చేశారు. ✦ వనమలదిన్నెలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో వీధుల్లోని చెత్తకుప్పలు, కాలువల్లోని మురుగును తొలగించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు మెసర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, పలమనేరు బ్రాంచ్ మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి P. Rubi Sulthana, D/o. P. Akhil residing at Door No. 25-325, Gandhi Nagar Road, Palamaner Town, Post and Mandal, Chittoor District, A.P. గారికి చెందిన ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు P. Rubi Sulthana, D/o. P. Akhil గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తులపై ఎటువంటి ఋణాలు, ఛార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7 దినములలోగా క్రింది కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTY

Chittoor District, Palamaner Sub-District Chittoor ZP, Gangavaram Mandal and Mandal Parishath, Keelapatla Grampanchayath, (Keelapatla Group) Mogilepalli Revenue Village, Nallasanipalli Village, bearing Survey No.408/5, as per ROR 408/5A extent Ac.0.70 cents out of this bearing Plot No.5. **measuring:**

East-West on North: 60 feet or 18.288 meters, East-West on South: 59 feet or 17.983 meters, North-South: 35 feet or 10.668 meters. Total 2082.5 sq.feet or 231.38 sq.meters.

Situates within the following boundaries:
East - Nallasanipalli Road,West - Road, North - Plot No.6, South- Plot No.4.

కె.లక్ష్మీపతి, బికాం., ఎల్.ఎల్.బి.,
అడ్వొకేటు, పలమనేరు
సెల్: 9440559356

అభివృద్ధే లక్ష్యం

ఆర్థిక సాయం అందజేస్తున్న తెదేపా నేతలు

రామకుప్పం, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బందార్లపల్లె పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కరపత్రాలు అందజేశారు. నాయకులు చంద్రశేఖరరెడ్డి, పెరుమాళ్, రామచంద్రప్ప, విజయ్ పాల్గొన్నారు.

వర్షం కురవాలని పూజలు

అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని వెంగళపల్లె పంచాయతీ గాజులవారిపల్లె గ్రామస్థులు వర్షం కోసం పూజలు చేస్తున్నారు. మూడో రోజైన గురువారం గ్రామంలోని బోయకొండ గంగమ్మకు మహిళలు 101 బిందెలు నీరు పోసి అమ్మవారికి కుంభాభిషేకం నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షలతో ఊరేగింపుగా ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు. అర్చకులు జయప్ప శక్తి స్వరూపిణికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకారం చేశారు. గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు.

అర్హులందరికీ దీపం గ్యాస్ కనెక్షన్లు

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కుమార్

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులందరికీ దీపం వంట గ్యాస్ కనెక్షన్లు ఇప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. సొన్నేగానిపల్లె పంచాయతీలోని నాయనపల్లె కాలనీలో ఆయన గురువారం ఆయన పర్యటించారు. గ్రామ సభల నిర్వహణ ద్వారా ఇప్పటివరకు 160 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరుకు ఎంపిక చేశామన్నారు. అర్హత కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సర్పంచి పుష్ప, నేతలు మంజునాథరెడ్డి, మునేగౌడ పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యం

సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి అన్ని విధాలా ప్రాధాన్యం ఇస్తున్నారని తెదేపా వన్నెకుల క్షత్రియ విభాగం మండల అధ్యక్షుడు జీసీ గోవిందరాజులు, మాజీ సర్పంచి జయప్ప, నాయకులు హరినాథరెడ్డి, అర్జునప్ప పేర్కొన్నారు. ఎస్.గొల్లపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గురువారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలు అందించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

వీధిదీపాల ఏర్పాటు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని రాగానిపల్లె రోడ్డు, శాంతినగర్‌లో డీతఈ మహేష్ గురువారం వీధిదీపాలు ఏర్పాటు చేశారు.

కాలనీల్లో శుభ్రత పనులు

పలమనేరు: పట్టణంలోని దండపల్లెరోడ్డు, షాదీమహల్ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పరిసరాల అధ్వానంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. అధికారులు ఆ మేరకు స్పందించి కాలనీల్లో శుభ్రత పనులు చేపట్టారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లి. పలమనేరు బ్రాంచ్ మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి Sri.R. Muthu @R.Muthu Kumar, S/o. S.R.Raju, residing at Door No. 12/307, MCR Nagar, Palamaner Town, Post and Mandal, Chittoor District, A.P. సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని సదరు Sri.R.Muthu @R.Muthu Kumar, S/o. S.R.Raju గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి ఋణాలు, ఛార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7 దినములు లోగా క్రింద కనిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTY

Chittoor District, Palamaner Sub-District - Chittoor ZP, Palamaner Mandal and Mandal Parishath, Palamaner Municipality, Palamaner Town, New Pet, 12th Ward, Madanapalli Road, Palamaner revenue Village, Sy.No.481 out Ac. 0.90 cents RCC house Ground Floor, 1st Floor and 2nd Floor bearing Door No. 12/342.

Site measuring:
East - West : 30 feet or 9.143 Mtrs and North - South : 20 feet or 6.095 Mtrs. Total 600 Sq. ft or 66.66 Sq.yards in this RCC house Ground Floor.

Ground Floor Measuring:
East - West : 28 feet and North - South: 20 feet. Total 560 Sq.ft.

1st Floor Measuring:
East - West : 28 feet and North - South : 20 feet. Total 560 Sq.ft.

2nd Floor Measuring:
East-West 10 feet and North -South 20. Total 300 Sq.ft.

Situates within the following boundaries:
East-House of Babu, West-15 ft width Road, North- House of Ramesh Babu, South- House of Govindachary.

కె. లక్ష్మీపతి, బి.కాం., యల్.యల్.బి.,
అడ్వకేటు, పలమనేరు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ కమిటీ ఛైర్మన్ నాగరాజనాయుడు, సభ్యులు దివాకర్‌రెడ్డి, విశ్వనాథ్

బైరెడ్డిపల్లె: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని నూతనంగా నియమితులైన పీఏసీఎస్ కమిటీ ఛైర్మన్ నాగరాజనాయుడు అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఛైర్మన్, నూతన కమిటీ సభ్యులను పర్సన్ ఇన్‌ఛార్జి ఆనంద్, సీఈవో జ్యోతిరాం, సిబ్బంది మోహన్ ఘనంగా సత్కరించారు. సంఘం పరిధిలో రైతులకు అవసరమైన అన్ని రకాల రుణాలను మంజూరు చేసి ఆదుకుంటామని చెప్పారు.

దుర్గసముద్రం పొలాల్లో చిరుత సంచారం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని దుర్గసముద్రం సమీపంలోని బండమీదపల్లె వెళ్లే మార్గంలోని పొలంలో చిరుత, రెండు పిల్లలు సంచరిస్తున్నట్లు మాజీ సర్పంచి వెంకటరమణ పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పర్యటన విజయవంతం చేయండి

పలమనేరు, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లాలో ఆగస్టు 19న చేపట్టే మండకృష్ణమాదిగ పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు హరికృష్ణమాదిగ పిలుపునిచ్చారు. గంటావూరు కాలనీలో ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి మండలం నుంచి నాయకులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని సూచించారు. నాయకులు జగన్నాథం, మల్లికార్జున, కిషోర్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఆ చోటు.. ప్రాణాలకు చేటు..!

లారీపై అత్యంత ఎత్తులో కూలీలు కూర్చుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఈ దృశ్యం చెన్నై-ముంబై జాతీయ రహదారి పుంగనూరులో కనిపించింది. రోడ్డు పొడవునా విద్యుత్తు తీగలు వేలాడుతున్నా.. అలాగే ప్రయాణించారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

ఆ కాస్త పనులు చేయండయ్యా..!

అసంపూర్తిగా కనిపిస్తున్న భవనం ముత్యంకూరు పంచాయతీ కేంద్రంలోని సచివాలయ భవనం. వైకాపా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా సచివాలయ పనులు ప్రారంభించి పూర్తి చేయించడంలో వైఫల్యం చెందింది. ఫలితంగా సచివాలయం 80 శాతం పనులు పూర్తయి ఇలా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ఇప్పుడే సింగిల్ విండో భవనంలో సచివాలయం కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న సచివాలయానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

సూచిక.. ప్రమాదం తప్పదిక..!

కుప్పం ప్రధాన రహదారి పాతపేట డివైడర్ వద్ద ఉన్న సూచిక ప్రమాదకరంగా మారింది. సూచిక బోర్డు ఉన్న దిమ్మను తొలగించి, విభాగిని వద్ద ఉంచారు. అయితే ప్రమాదాన్ని సూచించాల్సిన డివైడర్ వాహనాలు రాకపోకల సమయంలో కిందపడిపోతే ప్రమాదం తప్పదని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్ అండ్ బీ డీఈ దర్పనాథ్‌ను వివరణ కోరగా.. తొలగించి, నూతనంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

తవ్వారు సరే.. సరి చేసేదెప్పుడు..?

కమ్మనపల్లె-కీలతాటి రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా ఇటీవల తారు నిర్మాణం చేపట్టారు. గోపాలపురం చెరువు కట్ట వద్ద మొరవలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రోడ్డును అడుగు మేర తవ్వారు. రోడ్డు నిర్మాణ పనులు చేయడంలో జాప్యం కారణంగా చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు తవ్వేసిన ప్రాంతంలో ఎలాంటి సూచిక బోర్డు లేకపోవడంతో ఈ మార్గంలో కొత్తగా వచ్చే వాహన చోదకులు కిందపడి ఉన్నతి పాలవుతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

సారా కేసులో 16 మంది బైండోవర్.. కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: సింగారపురం, మోట్లచేను, కొత్తచేను, బిక్కిలి గట్టు, గుండ్లమడుగు, చిన్నబంగారునూరు గ్రామాలకు చెందిన 16 మంది పాత నేరస్థులను బైండోవర్ చేసి కుప్పం తహసీల్దార్ చిట్టిబాబు ఎదుట హాజరుపరిచినట్లు సీఐ నాగరాజు, ఎస్సై మోహన్‌బాబు గురువారం తెలిపారు. గ్రామాల్లో నాటుసారా నిర్మూలనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని.. ఎవరైనా నాటుసారా తయారుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మైదుకూరు

O.S.No. 189/2022

Konreddy Narayana Reddy, S/o Pulla Reddy, Vedururu Village, Chapadu Mandal, Kadapa (Dt.) ...వాది

Vs

T.Veera Kumar, S/o T.C.Gurrappa, W/as Junior Assistant, Boyakonda Gangamma Temple, Diguvapalli Village, Chowdepalli Mandal, Chittoor Dist. ... ప్రతివాది

నోటీసు

ఈ నెంబరు దావా యందలి వాది ప్రోనోట్ బాకీ నిమిత్తమై ప్రతివాది అయిన నీపైన దావా దాఖలు చేయడమైనది. సదరు దావా రాజశ్రీ మైదుకూరు కోర్టులో **23.07.2025**వ తేదీన ప్రతివాది అయిన నీవు హాజరు అగుటకు గాను వాయిదా ఉంటున్నది. ఆ దినం నీవు గానీ లేదా నీ తరపు వకీలు గానీ రాజశ్రీ మైదుకూరు కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలియజేయవలసినది. లేనంతట మీ పరోక్షమున సదరు దావాను ఎక్స్‌పార్టీగా తీర్మానించడమగును అని తెలియజేయునది.

ఇట్లు:
రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
పి.వి.నారాయణరెడ్డి
వాది తరఫు వకీలు, మైదుకూరు.

చింతలవంకకు చేరుకున్న ఏనుగులు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలో పాతం, పాతపేట, కల్లూరు, చల్లావారిపల్లె పంచాయతీల్లో సంచరిస్తున్న 16 ఏనుగుల గుంపు గురువారం మధ్యాహ్నం పాళెం పంచాయతీ చింతలవంకకు చేరుకున్నాయి. ఏనుగుల గుంపు పంటలతో పాటు గ్రామాల్లోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాళెం గ్రామానికి చెందిన రాజన్న, జూపల్లివారి పల్లెకు చెందిన శంకర పొలంలో మామిడి చెట్లను నాశనం చేశాయి. మరికొందరి రైతులకు నష్టం కలిగించాయి.

క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అభిరామి

కుప్పం, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటాలని పీఈఎస్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అభిరామి, వైస్ ప్రిన్సిపల్ డానియల్ అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మైదానంలో కళాశాల వార్షిక క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం సొంతమవుతుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలని తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి తీసుకెళ్తున్న సీసీ ఫుటేజీ దృశ్యం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీటీ రోడ్డులో ఇండియన్ బ్యాంక్ వద్ద నిలిపిన ద్విచక్ర వాహనం చోరీకి గురైందని బాధితుడు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. శాంతిపురం మండలం వెంకటాపురానికి చెందిన రవిచంద్ర తన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ముగ్గురు యువకులు చోరీ చేసి వాహనాన్ని తీసుకెళ్తున్న దృశ్యం సీసీ ఫుటేజీలో నిక్షిప్తమైంది.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మోహన్‌బాబు (పాతచిత్రం)

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధుడిని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వ్యక్తి గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దగొట్టిగల్లులో జరిగింది. పోలీసుల మేరకు... పెద్దగొట్టిగల్లుకు చెందిన మోహన్‌బాబు(61) బుధవారం రాత్రి రొంపిచెర్ల నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా నగరిమడుగువారిపల్లెకు చెందిన సూరకుమార్ ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో మోహన్‌బాబు తలకు తీవ్రగాయం కావడంతో తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు.

నాగపాళ్యం దర్గాలో..

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు పట్టణంలోని నాగపాళ్యంలో ఓ దర్గాలో హుండీలోని నగదు చోరీకి గురైంది. హుండీలోని రూ. 80 వేలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి చోరీ ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, డోర్ నెం: 20-152, మొదటి అంతస్తు, జైల్‌ఖానా వీధి, మిట్టూరు, చిత్తూరు.
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

కొండలా విద్యుత్తు బకాయిలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ రంగ సంస్థలైన కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు గ్రామ పంచాయతీలు విద్యుత్తును వినియోగిస్తున్నాయి.

పుంగనూరు సబ్‌స్టేషన్

వివరాలిలా..

మండలం	పంచాయతీలు	సర్వీసులు	బకాయిలు కోట్లలో..
పుంగనూరు	25	505	22.75
చౌడేపల్లె	20	371	14.79
సోమల	14	379	14.00
సదుం	17	365	10.60
పులిచెర్ల	24	388	09.16
రొంపిచెర్ల	12	374	14.75

అయితే ఏళ్ల గడుస్తున్నా విద్యుత్తు బకాయిలు సక్రమంగా చెల్లించడం లేదు. పుంగనూరు నియోజకవర్గం లోనే రూ. కోట్లలో విద్యుత్తు బకాయిలు పేరుకుపోయాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ శాఖల్లో విద్యుత్తును అవసరానికి మించి వినియోగించడం.. మరోవైపు వీధిదీపాలు రాత్రింబవళ్లు వెలుగుతూనే ఉండటంతో విద్యుత్తు ఛార్జీలు తడిసి మోపెడవుతున్నాయి.

చెల్లింపులకు చర్యలు..

విద్యుత్తు బకాయి చెల్లింపులపై దృష్టి సారిస్తాం. ఉన్నతాధికారులకు నివేదిక పంపాం. మంజూరైన వెంటనే విద్యుత్తు బకాయిలు చెల్లింపులకు చర్యలు చేపడుతుంటాం. **- లీలామాధవి, ఎంపీడీవో, పుంగనూరు**

ప్రేమ జంటకు పెళ్లి చేసిన పోలీసులు

ప్రేమజంటతో సీఐ సూర్యనారాయణ, ఎస్సై సుబ్బారెడ్డి

రొంపిచెర్ల: ప్రేమ జంటకు పోలీసులు వివాహం చేసిన ఘటన రొంపిచెర్ల పోలీస్‌స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా కేవీపల్లె మండలం మహల్‌రాజుపల్లెకు చెందిన వంశీ(24) నందిని(19) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల తిరుపతిలో పెళ్లి చేసుకున్నారు. కులాంతర వివాహం కావడంతో అమ్మాయి కుటుంబసభ్యులు వ్యతిరేకించారు. దీంతో ప్రేమజంట తిరుపతి నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న రొంపిచెర్ల పోలీసులకు చిక్కారు. వారిని విచారించడంతో తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. విచారణకు ఇద్దరి తరఫు కుటుంబసభ్యులను గురువారం స్టేషన్‌కు పిలిపించి పోలీసుల సమక్షంలో పూలమాలలు మార్పించారు. రక్షణ కోసం కేవీపల్లె పోలీసులకు సమాచారం అందించారు.

వివాహిత అదృశ్యం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని లద్దిగం గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. గ్రామానికి చెందిన నాగలక్ష్మి(28) పుంగనూరులోని ఓ కాల్ సెంటర్‌లో పని చేస్తోంది. ఈ నెల 14వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగుల భవిష్యనిధిలోనూ కిరికిరి..?

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపులో గుత్తేదారు మోసానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. సిబ్బంది ఖాతాల్లో ఈపీఎఫ్ జమకాలేదనే ఫిర్యాదుతో విషయం బయటకొచ్చింది.

అసలేం జరిగిందంటే..: పారిశుద్ధ్య సేవలకు మార్చి 1 నుంచి గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా 349 మంది సిబ్బందిని తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. నెలకు రూ.52 లక్షలు దేవస్థానం చెల్లిస్తుంది. గుత్తేదారు 16.25 శాతం ఈపీఎఫ్‌గా సిబ్బంది పేరు మీద జమచేయాలి. గుత్తేదారు మే వరకు చలానాలు అందించి దేవస్థానం నుంచి రూ.1.60 కోట్ల బిల్లు మొత్తాన్ని పొందారు. ఈవోకు సిబ్బంది నుంచి ఫిర్యాదు అందడంతో చలానాలు సరైనవి కావని తేలింది. ఆడిటింగ్ వ్యవస్థ సరిగా లేదు. ఈవో సుబ్బారావు మాట్లాడుతూ.. "చలానాలు, కార్మికుల ఖాతాలు పరిశీలిస్తున్నాం. ఈపీఎఫ్, కార్మిక శాఖ అధికారులు పరిశీలన చేయాలని కోరాం" అని తెలిపారు. తాము ఎటువంటి మోసానికి పాల్పడలేదని కనకదుర్గ సర్వీసెస్ యాజమాన్యం తెలిపారు.

ఆరు ఏఎంసీలకు ఛైర్మన్ల భర్తీ

ఇప్పటివరకు 20 స్థానాలకు నియామకం

ఈనాడు, అమలాపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులను విడతల వారీగా భర్తీ చేస్తోంది. పార్టీకి విధేయులుగా ఉంటూ దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 20 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు (ఏఎంసీ) ఛైర్మన్లను నియమించారు. గురువారం మరో ఆరు కమిటీలకు అధ్యక్షుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో అయిదు తెదేపా, ఒకటి జనసేనకు కేటాయించారు. తాజా జాబితాలో తెదేపాకు అమలాపురం-అధికారి జయవెంకటలక్ష్మి, నిడదవోలు-గాలింకి జిన్నాబాబు, రామచంద్రపురం-ఆకళ్ల రిష్వంత్ రాయ్ (రిషి), రాజానగరం-తనకాల వెంకటరమణమ్మ, సామర్లకోట-అండుగుల మణికుమారికి కేటాయించారు. ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్‌గా జనసేనకు చెదిన ఓ.భాగ్యశ్రీని ఎంపికచేశారు. ఇప్పటివరకు ప్రకటించిన 20 కమిటీల్లో తెదేపాకు 16, జనసేనకు 4 దక్కాయి. ఇప్పటికే కొందరు ప్రమాణ స్వీకారం చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో అనపర్తి, కోనసీమలో రాజోలు, కొత్తపేట (రావులపాలెం) ఏఎంసీలకు ఛైర్మన్లను నియమించాల్సి ఉంది.

వరద తగ్గింది.. దందా మొదలైంది

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

గోదావరి నదికి పదిహేను రోజుల క్రితం వరదనీరు రావడంతో ఇసుక అక్రమ తవ్వకాలకు వీలు లేకుండాపోయింది. ప్రస్తుతం వరద తగ్గి ఇసుకతిన్నెలు బయటపడటంతో అక్రమార్కులు మళ్లీ రంగంలోకి దిగారు. లంకలగన్నవరం వద్ద వశిష్ఠ నది పాయలోంచి గురువారం పడవల్లో ఎగుమతి చేసి రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వాస్తవానికి వరదల సీజన్‌కు ముందే ఈ అక్రమ ర్యాంపు నుంచి విచ్చలవిడిగా ఇసుక తవ్వి రవాణా చేయాలని చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. కొంతమంది నాయకుల మధ్య ఈ వ్యవహారంలో సయోధ్య ఏర్పడటంతో మళ్లీవారు రంగంలోకి దిగారు. ఇక్కడ పడవల ద్వారా ఇసుక తీయడం మొదలు పెట్టారు. వరద ఎక్కువగా వచ్చేవరకు తీయాలని కార్యాచరణ చేసుకున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తమకు అనుమతులు ఇచ్చారంటూ సమాధానం చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్టోబరు వరకు నదీపాయల్లో ఇసుక తీయకూడదని ఇటీవల జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఎవరైనా తీస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించిప్పటికీ అక్రమార్కులు బేఖాతరు చేస్తున్నారు.

కేసులు పెడతాం..

లంకలగన్నవరం వద్ద ఇసుక తీస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఆర్.ఐ, సిబ్బందిని అక్కడికి పంపించాం. తవ్వకాలను నియంత్రించాం. అక్టోబరు మాసాంతం వరకు గోదావరిలో ఎవరూ ఇసుక తీయకూడదు. ఎలాంటి అనుమతులు లేవు. అక్రమంగా పాల్పడితే కేసులు పెడతాం. **-పి.శ్రీపల్లవి, తహసీల్దార్, పి.గన్నవరం**

లంకలగన్నవరంలో పడవలో ఇసుక రవాణా

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు

ప్రభుత్వానికి నివేదిక అందజేత

న్యూస్‌టుడే, అల్లవరం

చేనేత కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఉచిత విద్యుత్తు అందించేందుకు కసరత్తు ప్రారంభమైంది. జిల్లా అధికారులు అర్హులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఆగస్టు 7 నుంచి అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయడం పట్ల చేనేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

జిల్లాలో ఇలా..

జిల్లాలో విలసవిల్లి, బండారులంక, అంగర, అనసపాడు, కె.జగన్నాథపురం, శివల, మసలపూడి, అల్లూరి, ఏడిద, మోరి గ్రామాల్లో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఆ శాఖ అధికారులు ఈ గ్రామాల్లో పర్యటించి విద్యుత్తు బిల్లులు పరిశీలించి అర్హుల జాబితా గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు.

నిధుల విడుదలకు మార్గం సుగమం

చేనేత కార్మికులకు ఆర్థిక భరోసానిచ్చేందుకు ఏర్పాటు చేసిన థ్రిఫ్ట్ ఫండ్ విడుదలకు మార్గం సుగమమైంది. వైకాపా పాలనలో దీనిని పూర్తిగా పక్కన పెట్టేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో జిల్లాలో 1580 మందికి రూ.1.05 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. చేనేత సంఘాల్లో సభ్యులుగా నమోదై, దినసరి కూలీలుగా పనిచేసే వారి వేతనం నుంచి రోజుకు రూ.8 చొప్పున తీసుకుని దానికి ప్రభుత్వం మరో రూ.16 చేర్చి థ్రిఫ్ట్ ఫండ్ ఖాతాలో జమచేస్తుంది. కొన్నేళ్లుగా ఈ నిధుల విడుదల నిలిచిపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బండారు లంకలో చేనేత పనిలో మహిళ

రూ.12.45 కోట్లతో రుణ ప్రణాళిక

చేనేత సహకార సంఘాల్లో సభ్యులుగా నమోదైన వారికి బ్యాంకుల ద్వారా రుణాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 23 సంఘాల పరిధిలో 4,280 మంది నమోదై ఉన్నారు. వీరికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక రూ.12.45 కోట్లతో రూపొందించారు. ఈ రుణాల ద్వారా చేనేత సామగ్రి, నూలు, ఇతర పరికరాలు, ముడి సరకు కొనుగోలు చేసుకునేందుకు వీలు కలగనుంది.

జిల్లా వివరాలు	
చేనేత మగ్గాలు:	3,610
మరమగ్గాలు:	16
కార్మికులు:	7 వేల మంది

మార్గదర్శకాల ప్రకారం సర్వే

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వే చేసి ఉచిత విద్యుత్తుకు అర్హుల జాబితాను ప్రభుత్వానికి అందజేశాం. థ్రిఫ్ట్‌ఫండ్ బకాయి బిల్లులను ట్రెజరీకి పంపాం. వీరికి త్వరలోనే నిధులు జమకానున్నాయి. **-పెద్దిరాజు, ఏడీ, చేనేత, జౌళి శాఖ**

క్రీడలతో మానసిక ఆరోగ్యం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఉపయోగపడతాయని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. అమలాపురం పోలీస్ క్వార్టర్స్ పక్కన ఏర్పాటు చేసిన టెన్నిస్‌కోర్టును కలెక్టర్ మహేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు టెన్నిస్ ఆడారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఏవీఎస్ ప్రసాద్, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, సీఐ వీరబాబు, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్‌కోర్టు వద్ద కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు, పోలీస్ అధికారులు

ఆత్రేయపురంలో కేంద్ర బృందం పర్యటన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా గురువారం కేంద్ర బృందం అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు గురువారం ఆత్రేయపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించారు. మరుగుదొడ్లు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. బండారు కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో గల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సదుపాయాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో సర్పంచి గెడ్డం సుధ, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో వదిలేశారు!

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల దుస్థితి

ఈనాడు, అమలాపురం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 16, 216ఏలపై ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నా నియంత్రణకు అడుగులు పడడం లేదు. మూడు నెలలకోసారి రహదారి భద్రత సమావేశాలు నిర్వహిస్తున్నా ఆ నిర్ణయాలు అమలవడంలేదు. అధిక శాతం ప్రమాదాలు రాత్రివేళల్లోనే.. హైవేలపై కనీసం దీపాలు వేయలేని పరిస్థితి. మలుపులు, కూడళ్ల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. మొత్తంగా 104 ప్రమాదకర ప్రదేశాలున్నాయి.

532 సౌర దీపాలు ఏమయ్యాయి?

తూర్పుగోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో సుమారు 377 కి.మీ మేర (రాజమహేంద్రవరం ఎన్‌హెచ్ పీడీ పరిధి) జాతీయ రహదారులు ఉన్నాయి. వాటిపై 64 ప్రమాద ప్రదేశాలు, 40 బ్లాక్‌స్పాట్లు కనిపిస్తాయి. ఆయా చోట్ల రూ.13 కోట్లతో 532 సౌర దీపాల ఏర్పాటుకు జనవరిలోనే నిర్ణయించినా నేటికీ టెండర్ల దశ దాటలేదు. మూడునెలల క్రితం రాజమహేంద్రవరంలో నిర్వహించిన రహదారి భద్రత సమావేశంలోనూ చర్చకు వచ్చినా చర్యలు లేవు.

దేవరపల్లి మండలం కృష్ణంపాలెం వద్ద హైవేపై చీకటి

ఎన్‌హెచ్ 16లో ఇవీ ప్రమాదకర ప్రదేశాలు

జాతీయ రహదారి 16పై అనకాపల్లి నుంచి అన్నవరం మధ్యలో 27 ప్రమాద ప్రదేశాలున్నాయి. అన్నవరం డిగ్రీ కళాశాల, మండపం సెంటర్ నుంచి గుడి వరకు 100 మీటర్ల పరిధి.. టి.తిమ్మాపురం, అన్నవరం ఆర్చ్ వద్ద ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ● అన్నవరం-దివాన్‌చెరువు మధ్యలో 19 ప్రదేశాలు ఉన్నాయి. అవి: వెన్నుపూడి కూడలి, ధర్మవరం శివారు, రాచపల్లి క్రాస్ రోడ్డు, ప్రత్తిపాడు సంతోషిమాత ఆలయం.. చిన్నింపేట, ఎర్రవరం, కృష్ణవరం, తాళ్లూరు దాబా, కత్తిపూడి పెట్రోల్‌బంక్, గండేపల్లి, నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంతాలు. ● కొవ్వూరు- దేవరపల్లి- గుండుగొలను సెక్షన్‌లో పుల్లలపాడు పెట్రోలు బంక్, కప్పలగుంట వేబ్రిడ్జి, గున్నంపల్లి, బుట్టాయిగూడెం, సీతంపేట, డైమండ్ జంక్షన్ ఉన్నాయి. ● దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద 14 దీపాలు ఉంటే ఆరు వెలగడం లేదు. కొత్తగూడెం దిగువ ప్రాంతం, గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి యాదవోలు వరకు అంధకారమే.

216ఏలో ఎక్కడెక్కడంటే..

దివాన్‌చెరువు-సిద్ధాంతం, బుర్రిలంక, కడియపులంక, పొట్టిలంక సెంటర్, చొప్పెళ్ల, జొన్నాడ ఆంజనేయస్వామి గుడి, దివాన్‌చెరువు పండ్ల మార్కెట్, ఆటోనగర్, హౌసింగ్ బోర్డు కూడలి, బొమ్మూరు, ఆలమూరు, రావులపాడు

● ఎన్‌హెచ్ 216లో కత్తిపూడి - కాకినాడ బైపాస్ పరిధిలో విరవాడ వద్ద ఎక్కువ ఘటనలు జరుగుతున్నాయి. ● కోనసీమ జిల్లా పరిధిలో 216 రహదారిపై ఎక్కడా దీపాలు లేవు.

31న టెండర్లు తెరుస్తాం..

జాతీయ రహదారులపై సౌర దీపాల ఏర్పాటుకు టెండర్ల గడువు ఈనెల 30తో ముగుస్తుంది. 31న తెరిచిన తరువాత ఏజెన్సీని ఖరారు చేసి ఒప్పందం చేసుకోవాల్సి ఉంది. అక్టోబరు నాటికి పనులు ప్రారంభిస్తాం.
-రోహిత్‌కుమార్, ఎన్‌హెచ్ పీడీ (ఎఫ్‌ఏసీ), రాజమహేంద్రవరం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ముఖాముఖి

జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి. రాఘవకుమార్ తెలిపారు. ఆర్టీసీకి రోజువారీ లభించే ఆదాయంతోపాటు అదనపు, ప్రత్యేక సర్వీసుల ద్వారా ఆర్థిక పరిపుష్టికి కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ డిపోల్లో ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఆయన 'న్యూస్‌టుడే ముఖాముఖిలో వివరించారు.

అదనపు ఆదాయ మార్గాలపై దృష్టి

జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవకుమార్

రద్దీ సమయాల్లో సర్వీసుల పెంపు

జిల్లాలోని అమలాపురం, రాజోలు, రామచంద్రపురం, రావులపాలెం ఆర్టీసీ డిపోలున్నాయి. వీటన్నింటిలో కలిపి 300 బస్సులున్నాయి. రోజువారీగా 1.23 లక్షల కిలోమీటర్లు తిరుగుతుండగా 70వేల మంది వరకు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాం. రోజువారీగా నాలుగు డిపోల్లో కలిపి రూ.47 లక్షల వరకు ఆదాయం వస్తుంది. రద్దీ వేళల్లో అదనపు, ప్రత్యేక సర్వీసులు నడపడం ద్వారా అదనపు ఆదాయాన్ని అర్జిస్తున్నాం.

రాష్ట్రేతర ప్రాంతాలకూ..

జిల్లా నుంచి వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి ప్రతి శనివారం నాలుగు డిపోల నుంచి 25 బస్సులు నడపుతున్నాం. గత జూన్‌లో 72 బస్సులు నడపడం ద్వారా రూ.15 లక్షలు, అరుణాచలం సర్వీసు ద్వారా 2023-24లో 23 బస్సులు తిప్పడంతో రూ.30 లక్షల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రెండు బస్సులు మాత్రమే నడిపాం. గడిచిన సరస్వతీ నదీ పుష్కరాలకు 13 బస్సులు వేస్తే రూ.11.50 లక్షలు ఆదాయం సమకూరింది.

సదుపాయాల కల్పనకు కృషి

బస్టాండ్లలో ఎప్పటికప్పుడు తనిఖీ చేసి లోపాలను సరిదిద్దుతున్నాం. తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో చూస్తున్నాం. ఇటీవల కొత్త ఫ్యాన్లు ఏర్పాటు చేశాం.

నిబంధనలు అతిక్రమిస్తే నోటీసులు

ప్రతి బస్టాండ్‌లో తినుబండారాల దుకాణాల వద్ద ఎమ్మార్పీ ధరల పట్టికలు ఏర్పాటు చేయిస్తున్నాం. అదనపు ధరలకు విక్రయిస్తే నోటీసులు జారీ చేయడంతోపాటు జరిమానా విధిస్తాం. సైకిల్ స్టాండ్ల వద్ద ధరల పట్టికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సంబంధిత వ్యక్తులకు సూచించాం.

అందుబాటులోకి 50 బస్సులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలోని నాలుగు డిపోలకు 50 బస్సులు అందజేశారు. వాటిని దూరప్రాంతాలకు వినియోగిస్తున్నాం. అమలాపురంలో నాలుగు, రామచంద్రపురంలో రెండు ఒడి బస్సులు నడుపుతున్నాం. బస్‌పాసుల జారీ ప్రక్రియ ప్రస్తుతం నడుస్తోంది.

తపాలా శాఖలో సమూల మార్పులకు శ్రీకారం

కేంద్ర మంత్రి పెమ్మసాని

రాజోలు, న్యూస్‌టుడే: ఇంటి నుంచే తపాలాశాఖ ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాజోలులో రూ.2.27 కోట్లతో నిర్మించిన ప్రధాన తపాలా కార్యాలయ భవనాన్ని రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం శివకోటిలోని మంగెన గంగయ్య తెలగా కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తపాలా శాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం సాంకేతికంగా కొంత వెనకబడిందని, దీన్ని అధిగమించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. మనకు ఇద్దరు పీఎంలు ఉన్నారని, వీరిలో ఒకరు దేశానికి ప్రధానమంత్రి అయితే మరొకరు పోస్ట్‌మేన్ అన్నారు. కోనసీమ వాసుల మనసు కొబ్బరి నీళ్లలా స్వచ్ఛమైందన్నారు. చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి మాట్లాడుతూ వ్యాపారులు తమ ఎగుమతులను దేశంలో ఎక్కడికైనా పంపేలా తపాలా శాఖ విస్తృత సేవలందిస్తోందన్నారు. వస్తువులకు బీమా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, బొమ్మి ఇజ్రాయేలు, కుడుపూడి సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమా, తపాలాశాఖ అధికారులు పాల్గొన్నారు.

రాజోలులో ప్రధాన పోస్టాఫీస్ నూతన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పెమ్మసాని, చిత్రంలో మంత్రి బాలవీరాంజనేయస్వామి, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

సంపన్నులు చొరవ చూపాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదలను ఆదుకునేందుకు జిల్లాలోని సంపన్న కుటుంబాలు ముందుకు రావాలని కలెక్టర్ మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మార్గదర్శులుగా మారి పి-4 కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గురువారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. సమాజంలోని అసమానతలు తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మహోన్నత నిర్ణయానికి ధనిక వర్గానికి చెందిన ప్రజలు సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 64వేల బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. వారు అభివృద్ధి వైపుగా అడుగులు వేసేలా మార్గదర్శులు పాటుపడాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చేసే విధంగా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటివల్ల స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పీఎం ఆదర్శ గ్రామ యోజన పథకంలో 25 పల్లెల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

పిల్లలకు ఉచితంగా కంటి చికిత్సలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కంటి సమస్యలతో బాధపడుతున్న 19 ఏళ్లలోపు పిల్లలకు జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఉచితంగా చికిత్స చేస్తామని డాక్టర్ యుఎల్ దేవకుమార్ తెలిపారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలోని డీఈఐసీ కేంద్రంలో దేవకుమార్ గురువారం మాట్లాడారు. కంటి శుక్లాలు, మెల్లకన్ను, ఆర్‌వోపీ, కంటి రెప్ప జారడం వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి చికిత్స చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

వసతిగృహాల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలు, వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే అదనపు సామగ్రితో కిట్లు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. నెలవారీ సరిపోయే విధంగా ఉత్తమమైన బ్రాండ్లతో కూడిన కొబ్బరి నూనె, సబ్బులు, ఇతర సామగ్రితో కూడిన కిట్లు అందిస్తామన్నారు. బార్బర్ ఛార్జీలు కూడా చెల్లిస్తామన్నారు. గురువారం నరేంద్రపురంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలు, గురుకుల పాఠశాలలకు నూతన భవన నిర్మాణాలు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతులకు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం రూ.463 కోట్లు కేటాయించిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి అమ్మఒడి ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేసి ఈ వంకతో గురుకుల, ఇతర వసతిగృహాల్లో చదుకునే విద్యార్థులకు కాస్మెటిక్స్ ఛార్జీలు ఇవ్వకుండా ఎగ్గొట్టారన్నారు.

అసౌకర్యం కలగకూడదు

నరేంద్రపురం గురుకుల పాఠశాలను మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి పరిశీలించారు. మరుగుదొడ్లు, బాత్‌రూములకు సంబంధించి కొన్నింటికి తలుపులు లేకపోవడం, కిటికీలకు దోమలు రాకుండా మెస్‌లు లేకపోవడాన్ని గుర్తించి ప్రిన్సిపల్ పి.వేణును పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మమేకమయ్యారు. క్రీడామైదానాన్ని అభివృద్ధి చేసేందుకు, పక్కా డ్రెయిన్ నిర్మించేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి నిధులు కావాలని ప్రిన్సిపల్ వేణు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, నియోజకవర్గ తెదేపా కన్వీనర్ నామన రాంబాబు, సాంఘిక సంక్షేమశాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.శైలజ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి. చిత్రంలో ఎంపీ హరీష్‌మాధుర్, రాంబాబు

సన్మానం పొందిన మాస్టర్ ఫెసిలిటేటర్లతో డీఈవో

సమష్టి కృషితో విద్యాభివృద్ధి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని డీఈవో షేక్ సలీంబాషా పేర్కొన్నారు. సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్)లో భాగంగా చెయ్యేరులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో 260 మంది ప్రధానోపాధ్యాయులకు నాలుగు రోజులపాటు నిర్వహించిన నాయకత్వ శిక్షణ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల చేరికకు ప్రతి ప్రధానోపాధ్యాయుడు సహ ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయాలన్నారు. శిక్షణ కోర్డినేటర్ పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో 22 మండలాల నుంచి ప్రతి ప్రధానోపాధ్యాయుడికి శిక్షణ ఇస్తున్నామన్నారు. సమగ్రశిక్ష ఏపీసీ జి.మమ్మి, బీవీవీ సుబ్రహ్మణ్యం, డి.రమేష్‌బాబు, ఎంఏకే భీమారావు, రామచంద్రరావు, ఎస్.ఎస్.శ్రీధర్ కృష్ణ, సత్యకృష్ణ పాల్గొన్నారు.

దారి మూసేస్తే ఎలా..

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తమ కార్యాలయం పరిధిలోని రహదారిని మూసేసి ఇబ్బందులు పెడుతున్నారంటూ అమలాపురం మండలం రంగాపురంలోని జలవనరులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు(ఈఈ) కార్యాలయ సిబ్బంది గురువారం నిరసన తెలిపారు. గతంలో ప్రధాన రహదారి నుంచి నేరుగా కార్యాలయానికి వెళ్లేందుకు మార్గం ఉండేది. ఇటీవల దానిని సమీపంలోని జేసీ బంగ్లా వరకు సిమెంటు రోడ్డుగా మార్చారు. అప్పటి నుంచి దాని మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. గురువారం ఈఈ కార్యాలయానికి ఆనుకుని ఆ రోడ్డు వెంబడి ఇనుప రేకులతో ప్రహరీ ఏర్పాటు చేశారు. దీంతో ఆ ఉద్యోగులు వెళ్లేందుకు మార్గం లేకుండా పోయింది. వారంతా ఆవరణలోని తుప్పలు, పిచ్చిమొక్కల మధ్య నుంచి వెళ్తున్నారు. ఈ సమస్యను జలవనరులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా మార్గం మూసివేయడంపై ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. జాయింట్ కలెక్టర్‌కు పరిస్థితిని వివరిస్తామని తెలిపారు.

కార్యాలయంలోకి ప్రవేశించే మార్గాన్ని మూసివేసిన వైనం

పిచ్చి మొక్కల మధ్యలోంచి కార్యాలయానికి వెళుతున్న ఉద్యోగులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

ఆలయ ప్రాంగణంలో సప్తసప్తాహం

19న సీతారామచంద్రస్వామి దివ్యకల్యాణం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన ప్రసన్నాంజనేయస్వామి వద్ద నిర్వహిస్తున్న సప్తసప్తాహ మహోత్సవం ఆరు వారాలు పూర్తి చేసుకొని చివరివారానికి చేరింది. ఈ నెల 19 తేదీన ఉదయం ఆలయంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యకల్యాణాన్ని నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలం నుంచి కల్యాణరథం శుక్రవారం సాయంత్రం 4గంటలకు ద్రాక్షారామకు చేరనుంది. రథానికి గున్నయ్యతూము నుంచి ఆలయం వరకు మేళతాళాలతో భారీగా స్వాగతం పలకనున్నారు. శనివారం ఉదయం 8గంటలకు స్వామి వారి కల్యాణాన్ని మంచం ఆంజనేయమూర్తి దంపతులు భద్రాచలం ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో వైభవంగా జరిపించనున్నారు. 21వ తేదీన సప్తసప్తాహమహోత్సవ పూర్ణాహుతి, సీతారాముల శాంతికల్యాణం, సామ్రాజ్య పట్టాభిషేకంతో ముగించనున్నట్టు బాలభక్తసమాజం అధ్యక్షుడు బోణం శ్రీనివాసు తెలిపారు.

● సఖినేటిపల్లి మండలం గొంది గ్రామానికి చెందిన ఓ తల్లి తన కుమారుడిని దిండి-చించినాడ వశిష్ఠ వారధి పైనుంచి గోదావరిలోకి విసిరేసి తాను కూడా దూకే ప్రయత్నం చేసింది. అక్కడ ఉన్నవారు వెంటనే అప్రమత్తమై ఆ మహిళను కాపాడారు. కుమారుడు మాత్రం మృతి చెందాడు.

● దుద్దుకూరుకు చెందిన చిలకపల్లి నాగమణి ఈ నెల 14న అర్ధరాత్రి రోడ్డు-రైలు వంతెనపై నుంచి దూకేసింది. ఆమె దూకడానికి ముందు వంతెన ట్రాక్ గడ్డర్‌పై సుమారు ఏడుగంటలపాటు కూర్చున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై కాకినాడ నుంచి ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని రప్పించి, స్థానిక మత్స్యకారుల సహాయంతో రక్షించారు.

గస్తీ పెరగాలి.. ప్రాణం నిలవాలి

దిండి-చించినాడ వశిష్ఠ వారధి వద్ద..

మలికిపురం: దిండి-చించినాడ వశిష్ఠ వారధిపై నుంచి దూకి సంవత్సరానికి ఎనిమిది మందికి పైగానే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారధికి సమీపంలో ఉన్న దిండి రిసార్ట్స్‌కు చెందిన బోటింగ్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో కాపాడగలుగుతున్నారు. పూర్తిస్థాయిలో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులు, మానసిక, శారీరక సమస్యలు, ప్రేమలో వైఫల్యం తదితర కారణాలతో గోదావరిలో దూకి పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో పలు వంతెనల వద్ద ఈ ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఆయా చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీసు గస్తీ, వంతెనలకు ఇరువైపులా ఇనుప మెష్‌లు ఏర్పాటు చేస్తే ప్రాణాలు కాపాడవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రెండున్నర దశాబ్దాల్లో 80 మంది..

యానాం: కోనసీమ నుంచి కాకినాడ జిల్లాకు వెళ్లేందుకు ప్రధాన రవాణా మార్గంగా ఉన్న జీఎంసీ బాలయోగి వారధి వద్ద సముద్రం ఆటుపోట్ల కారణంగా ఎప్పుడూ నీరు పుష్కలంగా ఉంటుంది. రెండున్నర దశాబ్దాల కాలంలో ఈ వంతెన పైనుంచి నదిలో దూకి 80 మందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని అంచనా. ఇందులో కొంతమందిని పుదుచ్చేరి పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ బోటు హౌస్ డ్రైవర్లు కాపాడగలిగారు. నేషనల్ హైవే అథారిటీ సంస్థ వారితో మాట్లాడి ఈ వంతెనకు ఇరువైపులా ఇనుప మెష్ నిర్మింపజేసేలా చర్యలు తీసుకుంటామని యానాం పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి తెలిపారు.

జీఎంసీ బాలయోగి వంతెన

మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

'ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీలు విఫలం'

రావులపాలెం పట్టణం: రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు రాజ్యమేలుతున్నాయని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ అన్నారు. రావులపాలెం సీఆర్సీ సేవా సంస్థలో గురువారం మట్టా వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పార్టీలు రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నాయన్నారు. ముడుపుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు జపం చేస్తున్నారన్నారు. ఎంతోమంది బీసీలపై దాడుల జరుగుతున్నాయని, హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన వైకాపా అధినేత జగన్ సినిమా డైలాగులు చెబుతూ తిరుగుతున్నారన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆయా పార్టీలు విఫలమయ్యాయన్నారు.

జంతువులకూ హక్కులుంటాయి

● మూగ జీవాల సంరక్షణకు సొసైటీల ఏర్పాటుకు సూచన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జంతువుల సంరక్షణకు ప్రతి జిల్లాలో సొసైటీలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవల సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎస్పీసీఏ (జంతువులపై హింస నివారణకు సొసైటీల ఏర్పాటు, నియంత్రణ) నిబంధనలపై ఉమ్మడి జిల్లాలోని అధికారులతో రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో సొసైటీలు, షెల్టర్లు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని.. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వీటి ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. వీటికోసం భూమి, నిధుల కేటాయింపు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాయనున్నట్లు చెప్పారు. సొసైటీల వివరాలు, వాటి ద్వారా సంరక్షిస్తున్న జంతువుల సంఖ్య తదితర అంశాలను ప్రతి నెలా డీఎల్ఎస్ఏకు పంపాలని సూచించారు. జంతు సంరక్షణ, వాటిపై హింస నివారణకు సంబంధించి హైకోర్టు ఆదేశాలు తప్పక పాటించాలని.. ఉదాసీనత ప్రదర్శిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవల్సి ఉంటుందని హెచ్చరించారు. జంతువులకు సైతం హక్కులుంటాయన్నారు. వాహనాల్లో కనీసం కదిలే అవకాశం కూడా లేకుండా జంతువులను తరలించడం క్రూరత్వం కిందకు వస్తుందన్నారు. జంతువుల అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి, అనిశా కోర్టు జడ్జి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాతోపాటు రంపచోడవరం రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

అన్నదాతల శ్రేయస్సుకు పనిచేస్తాం

● అంబాజీపేట ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న చిట్టూరి శ్రీనివాస్, చిత్రంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అన్నదాతల శ్రేయస్సు కోసం పాలకవర్గం నిరంతరం శ్రమించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ అన్నారు. అంబాజీపేట ఏఎంసీ ఛైర్మన్‌గా చిట్టూరి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్‌గా కొర్లపాటి వెంకటేశ్వరరావుతో పాటు ఇతర సభ్యులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబాజీపేట, నగరం ఏఎంసీల పాలకవర్గాలు తెదేపా, జనసేన పార్టీలకు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయా నాయకుల సూచనల మేరకు పాలకవర్గాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, రైతు పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు మాట్లాడుతూ కర్షక సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, రాష్ట్ర తెదేపా కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాయకులు కొర్లపాటి గోపి, అరిగెల సూరిబాబు, పితాని వెంకటేశ్వరరావు, గూడాల పణి, రవణం రామం, సయ్యపురాజు సత్తిబాబురాజు, ఏఎంసీ కార్యదర్శి ఐ.రమేష్, గ్రేడ్-2 కార్యదర్శి వి.రామకృష్ణ, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT - P.W.D., YANAM

No. 264 /PW/EE/DB/YNM/2025-26 Dated 16-07-2025

PRESS NOTICE FOR e-Tender

On behalf of the President of India, tenders are invited through e-Tendering by the Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam for the following works from the eligible contractors/firms. Contractors other than those registered with P.W.D., Puducherry should produce documentary evidence in support of their having satisfactorily completed three similar works each of 40% of estimate cost put to tender or two works each of 60% of estimate cost put to tender or one work of 80% of estimate cost put to tender in the last seven years ending previous day of last date of submission of tenders. (Similar work means execution of "Civil Works"). The value of executed works shall be brought to current costing level by enhancing the actual value of work at simple rate of 7% per annum; calculated from the date of completion to last date of receipt of applications for tenders. The contractor after purchasing the valid key and Digital signature Certificate can only be able to download the Press Notice, Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from www.pudutenders.gov.in

Sl. No	Tender No	Name of Work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of contractors	Time allowed	Cost of Tender Schedule (₹)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	40/EEY/ 2025-26	Providing urgent amenities such as screen walls, Guard room, E-Court room etc. to the Municipal Kalyanamandapam for newly shifting Sub Court at Yanam (Ground floor).	24,26,851/- (inclusive of GST)	48,537/-	Class IV and above	2 (Two Months)	500 + (5% GST)

(i)	Availability of NIT in website.	From	4.00 P.M	on	17-07-2025
(ii)	Closing date & time for Sale of tender / download and submission of Tenders online		4.00 P.M	on	22-07-2025
(iii)	Date & Time of opening of tenders		10.00 A.M	on	23-07-2025

Note: 1) The intending bidder must read the terms and conditions of FORM-6 carefully. He should only submit his bid if he considers himself eligible and he is in possession of all the documents required.

2) Information and Instructions for bidders posted on website shall form part of bid document.

3) The bid document consisting of plans, specifications, the schedule of quantities of various types of items to be executed and the set of terms and conditions of the contract to be complied with and other necessary documents can be seen and downloaded from website www.pudutenders.gov.in at free of cost.

4) Tenders shall be accompanied with e-tender processing fee & Earnest money which shall be payable using payment e-gateway of ICICI Bank through internet banking or DIRECT DEBIT/RTGS/NEFT/RTGS mode through online drawn in favour of the Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam for which necessary challan will be available in the website.

List of Documents to be scanned and uploaded within the period of bid submission: MANDATORY DOCUMENTS

1) The e-tender processing fee & EMD should be deposited only through NEFT/ RTGS/Direct Debit mode available in the website. The e-tender processing fee & EMD should be drawn in favour of the *Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam.*

2) *All contractors should upload* PWD/ CPWD/ MES/ Railways/ TWAD/ Any State PWD **Registration Certificate / Enlistment Order of the appropriate class.**

3) Certificate of Registration for GST, and **Acknowledgement of up to date filed return of GST,** if already obtained by the bidder.

4) If the bidder has not obtained GST registration as applicable, then he shall scan and upload following undertaking along with the bid document "If work is awarded to me, I/we shall obtain GST registration certificate, as applicable, within one month from date of receipt of award letter or before release of any payment whichever is earlier, failing which I/we shall be responsible for delay in payments which will be due towards me/us on account of the work executed and/or for any action taken by PWD or GST department in this regard."

5) Contractors / Firms other than those registered with PWD, Puducherry shall upload the **Form "C"** that the statement of detail of completed works as per the eligibility criteria specified in the NIT. **Necessary Attested copies of the Work Order, final completion certificate from the client for the said work(s) in Form "C" have to be attached.**

6) In respect of collection of affidavit for **"Form 'J'** for blacklisting, the affidavit may be collected on only from the contractors who have not enlisted in PWD, Puducherry on Non-Judicial Stamp Paper of Rs.100/- duly signed by the authorized person of agency/firm vide Corrigendum No.2805/PW/CE/EE(P)-3/F.Tech-Cir/Vol.V/2024-25 dated 06-01-2025.

7) In respect of collection of affidavit for **'Form 'G'** for no back to back execution of work, the affidavit may be collected from the **L1 contractor** before issue of work order on Non-Judicial Stamp Paper of Rs.100/- duly signed by the authorized person of agency/firm vide Corrigendum No.2805/PW/CE/EE(P)-3/F.Tech-Cir/Vol.V/2024-25 dated 06-01-2025.

8) Declaration about site inspection.

9) All contractors should upload the scanned of

Note:-

All the above documents must be clearly displayed and seen by the tender opening authority before opening the actual bid.

All the bidders should submit the original documents uploaded for the above work after opening of the tender on the Same/Next day for verification.

Document to be submitted after acceptance:-

i) Licenses / Registrations or proof of applying for Labour licenses, registration withEPFO, ESIC & BOCW welfare Board.

ii) Willingness certificate from concerned competent electrical contractor if required.

Availability of Form 7/8 in PWD website

The General Conditions of Contract for PWD Works 2014 (Form 7/8) is available on the website https://pwd.py.gov.in/general-conditions-contract-pwd-works-2023 and the same can be viewed online by the intending contractors.

On the scheduled Time & date of opening, the Executive Engineer authorizes the opening on the notified time. Contractor can access the particulars, after opening of tender in the web site. The department will not liable for any delay in submission of tender.

The time allowed for carrying out the work as mentioned in column (7) which including monsoon period from the date of start as defined in schedule 'F' or from the first date of handing over of the site, whichever is later, in accordance with the phasing, if any, indicated in the tender documents.

Prescribed format for submission of EMD

The Earnest Money and e-tender processing fee should be deposited **only through Direct Debit / NEFT / RTGS mode only. Necessary challans are available in the website.** The Earnest money and e-tender processing fee should be drawn in favour of the Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam.

For e-payment assistance please contact ICICI Bank for e-payment help desk guidance in Phone No. 89398 31491.

Please contact e-Procurement cell, 3rd floor, Chief Secretariat, e-tender help desk for guidance in Phone No.0413-2220225 & 1800 3070 2232 (Toll Free) mail id: support-eproc.py@supportgov.in

WEB SITE: https://pudutenders.gov.in

Sd/-
EXECUTIVE ENGINEER
YANAM DIVISION
P.W.D., YANAM

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న పాఠశాల బస్సు

రాజోలు, న్యూస్‌టుడే: మలికిపల్లి కాలువ గట్టును ఆనుకుని ఉన్న రోడ్డుపై గురువారం ఉదయం ఓ పాఠశాల బస్సు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం రెండు ముక్కలైంది. బస్సులో ఒక్క విద్యార్థి మాత్రమే ఉన్నారు. ఈ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మితిమీరిన వేగంతో నడపడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. అనంతరం విద్యుత్తుశాఖ సిబ్బంది వచ్చి స్తంభానికి మరమ్మతులు చేపట్టారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి బాలవీరాంజనేయస్వామి



రాజోలులో పర్యటిస్తున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపీ హరీష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం తదితరులు

రాజోలు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు పొట్టుపొర్తి రమణ ఆధ్వర్యంలో గురువారం రాజోలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత పాలకులు పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాట పట్టిందన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాథుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జిల్లా తెదేపా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ● రాష్ట్ర సుస్థిర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వానికి వరుసగా విజయాలు అందించాలని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి కోరారు. మొండెపులంకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నారన్నారు. ఎంపీ హరీష్‌మాథుర్ మాట్లాడుతూ కోనసీమలో నదీకోత నివారణకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.వెయ్యికోట్ల నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ తెదేపా కన్వీనర్ నామన రాంబాబు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు మోకా ఆనందసాగర్, బొంతు పెదబాబు, సయ్యపురాజు సత్తిబాబురాజు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జగన్నాథం పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ వంశీయుడు మృతి

సత్యకామేశ్వరరావు (పాత చిత్రం)

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఆంధ్రుల అన్నపూర్ణగా కీర్తి గడించిన డొక్కా సీతమ్మ వంశీయుడు డొక్కా భీమవెంకటసత్యకామేశ్వరరావు(భీముడు 59) అనారోగ్యంతో బుధవారం రాత్రి కాకినాడలో మృతిచెందారు. సీతమ్మ వంశవృక్షంలో అయిదో తరానికి చెందిన గోపాలకృష్ణమూర్తి, వెంకటలక్ష్మి దంపతులకు ఈయన ఆరో సంతానం. 2014-16 మధ్య పి.గన్నవరం మండలం లంకలగన్నవరంలోని సీతమ్మ నివాసాన్ని వాస్తవ రూపం చెదిరిపోకుండా ఆమె వంశీయులు రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించారు. లంకలగన్నవరంలో ఉంటున్న భీముడు సీతమ్మ నివాసాన్ని జాగ్రత్తగా చూస్తూ దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి ఆ ఇంటిని, ఆమె వాడిన సామగ్రి, ఇతర విశేషాల గురించి వివరించేవారు. స్థానిక బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సీతమ్మ ఇంట్లోనే కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్య లక్ష్మీప్రభ, కుమారులు సత్యగోపాల్, ఉదయశ్రీనివాస్ ఉన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. బాల్యమిత్రుడు భీముడి మృతిపట్ల ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్.పి. నక్కా సూర్యచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణదళం కమాండెంట్ డాక్టర్ కొండా నర్సింహారావు తదితరులు సంతాపం తెలిపారు. గురువారం పి.గన్నవరంలో అంత్యక్రియలు పూర్తిచేశారు.

పలు సత్కారాలు..: కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన సందర్భంగా నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లంకలగన్నవరంలో సీతమ్మ నివాసాన్ని సందర్శించి భీముడిని సత్కరించారు. రాష్ట్రంలోని పలు సంస్థలు సీతమ్మ వారసుడిగా ఆయనను ఆహ్వానించి ఘనంగా సత్కరించాయి. ఆయన మృతిపట్ల మాజీ సర్పంచులు డొక్కా ప్రభాకరమూర్తి, కొపనాతి సీతారామస్వామి, ముంగండ సుబ్బారావు, చెక్కా బాబ్జీ, బొరుసు చంద్రశేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రాజోలు ఎంపీపీ ఎన్నిక రద్దు

● రెండో రోజూ గైర్హాజరైన కూటమి సభ్యులు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ఎంపీపీ ఎన్నిక రెండో రోజు కూడా కోరం లేకపోవడంతో నిలిచిపోయింది. మొదటి రోజు మాదిరిగానే తెదేపా, జనసేన ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైకాపాకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అవసరమైన సభ్యులు రాకపోవడంతో ఎన్నిక నిర్వహించలేదని పరిశీలకురాలు, డీఆర్వో రాజకుమారి అన్నారు.

ఆ ఇద్దరిలో ఎవరికి దక్కేనో?

మండల పరిషత్‌లో ప్రస్తుతం ఇద్దరు ఉప ఎంపీపీలు ఉన్నారు. ఒకరు జనసేన నుంచి గెలిచిన ఇంటిపల్లి ఆనందరాజు కాగా మరొకరు తెదేపా నుంచి గెలిచిన పొలమూరి శ్యాంబాబు. వీరిలో ఎవరు అధ్యక్ష పీఠాన్ని దక్కించుకుంటారోనన్న అంశం స్థానికంగా ఉత్కంఠ రేపుతోంది. సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకుంటే ఆనందరాజుకే దక్కే అవకాశం ఉంది. అలాకాకుండా గత ఎంపీపీ తెదేపా నుంచి ప్రాతినిధ్యం వహించినందున ఆ పార్టీకే మళ్లీ అవకాశం కల్పించాల్సి వస్తే మాత్రం శ్యాంబాబుకు దక్కుతుందని చెబుతున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

వివాహిత దారుణ హత్య

● వ్యభిచారానికి ఒప్పుకోలేదని ప్రియుడి ఘాతుకం

రాజోలు, న్యూస్‌టుడే: కోనసీమ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తనతో సహజీవనం చేస్తున్న వివాహితను ప్రియుడు కత్తితో పొడిచి చంపేశాడు. వ్యభిచారం చేయడానికి ఒప్పుకోకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలను రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంకకు చెందిన పుష్ప(26)కు అయిదేళ్ల క్రితం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన ఓ వ్యక్తితో వివాహమైంది. కొంతకాలానికి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. ఈమెకు నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. తల్లి అంగాని గంగ, కుమారుడు, సోదరుడితో కలిసి రాజోలు మండలం బి.సావరంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పుష్ప రెండేళ్ల నుంచి రాజోలుకు చెందిన ఏసీ మెకానిక్ షేక్‌షమ్మతో సహజీవనం చేస్తోంది. వీరిమధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన షేక్‌సమ్మ కత్తితో పుష్ప ఛాతీపై బలంగా పొడవడంతో అక్కడికక్కడే మృతిచెందారు. అడ్డు వచ్చిన తల్లి గంగ, సోదరుడు వినోద్‌పైన దాడిచేసి గాయపరిచాడు. మద్యానికి బానిసై డబ్బు కోసం తన కుమార్తెను వ్యభిచారం చేయాలని శారీరకంగా హింసిస్తున్నాడని మృతురాలి తల్లి విలపిస్తోంది. ఘటనా స్థలిని కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, సీఐ నరేష్‌కుమార్ పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఉద్యోగాలకు 51 మంది ఎంపిక

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 146 మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ కె.పి.రాజు తెలిపారు. వీరిలో 51 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. 29 మంది తదుపరి ప్రక్రియకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బ్యాంకులో నకిలీ బంగారం తాకట్టు

● పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు

మండపేట, న్యూస్‌టుడే: బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టేందుకు ప్రయత్నించగా నకిలీదిగా గుర్తించిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మండపేట పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ దారం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన చినబాబు వద్ద ఏడాది క్రితం ఓ వ్యక్తి 30 గ్రాముల బంగారం తాకట్టు పెట్టాడు. ఎంతకీ తీసుకోకపోవడంతో చినబాబు సోమవారం మండపేటలోని జాతీయ బ్యాంకులో తనఖా పెట్టి నగదు తీసుకోవాలని అనుకున్నారు. బంగారాన్ని తనిఖీ చేసిన బ్యాంకు అధికారులు నకిలీదిగా గుర్తించి తాకట్టు పెట్టడానికి వచ్చిన వ్యక్తికి చెప్పారు. దీనిపై పట్టణ పోలీస్‌స్టేషనులో బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేశారు. చినబాబు నుంచి వివరాలు తీసుకుని గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F పర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

JOBS

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact: 92487 33373, 80081 38811.

Aftermarket Engineer for industrial compressors & spares degree / ITI / Diploma (Technical) Age below 35 yrs. Whats App resume to 9348754999. Email: kk@classique.co.in

Wanted Teachers: Teachers with B.Ed./Any Graduation wanted. Please Contact: D.No: 3-19-6, Behind Mother Theresa statue Road, Kannayyakapunagar, Kakinada-533003

Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.

హోండా టూవీలర్ టెక్నీషియన్‌గా పనిచేయుటకు ట్రైనింగ్ ఇవ్వబడును. జీతం: రూ. 15,000/- నుండి రూ. 20,000/- వరకు + ఇన్సెంటివ్. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

హైదరాబాద్‌లో హాస్టల్ పని చేయుటకు వంట మనుషులు (స్త్రీలు / పురుషులు) అర్జెంట్‌గా కావలెను. రూమ్ సౌకర్యం కలదు. 97031 58192.

FACULTY/ TEACHERS

Wanted Teacher's for Pre-Primary, Primary & Secondary classes for a reputed school opp JNTU, kkd. cnt: 9848535502

SECURITY GUARDS

కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Contact: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-00 పైగా
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

మధ్య డెల్టాకు 2600 క్యూసెక్కులు

ఆత్రేయపురం: గోదావరి ప్రధాన విభాగపు అధికారులు గురువారం మధ్యడెల్టాకు 2,600 క్యూసెక్కులు విడుదల చేశారు. ఈ నీటిని లొల్లలాకుల వద్ద నుంచి బ్యాంక్ కెనాల్(ముక్తేశ్వరం)కు 1050, అమలాపురం 950, గన్నవరం కాలువకు 580 క్యూసెక్కులు మళ్లించారు. మిగిలి ఉన్న 20 క్యూసెక్కులు లాకులు ఎగువన ఉన్న పేరవరం, వసంతవాడ ఎత్తిపోతల పథకం, ఆత్రేయపురం పంట కాలువకు కేటాయించారు.

యువకుల శ్రమదానం

అంబాజీపేట: పుల్లేటికుర్రు కూడలి నుంచి శ్రీరాంపురం రహదారిలోని నల్లావారిపేట మలుపులో రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగిపోయాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ తరుణంలో నల్లావారిపేటకు చెందిన నూకపెయ్యి కుమార్ ఆధ్వర్యంలో యువకులు తుప్పలను శ్రమదానంతో గురువారం తొలగించారు.

పారిశుద్ధ్య ఇబ్బందుల్లేకుండా చర్యలు

ఆత్రేయపురం: గ్రామాల్లో ఎక్కడా పారిశుద్ధ్య ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్టీవీ రాజేశ్వరరావు ఆదేశించారు. ఆయన గురువారం తాడిపూడిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను ఇళ్లనుంచి వేర్వేరుగా సేకరిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో వెంకటరామన్, పంచాయతీ కార్యదర్శి వై. కృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మలికిపురం, అయినవిల్లి, రావులపాలెం పట్టణం, కొత్తపేట, ఆలమూరు, న్యూస్‌టుడే: మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు మండలాల్లోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.రాంబాబు, ఏఈ బి.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

● అయినవిల్లి మండలం కె.జగన్నాథపురం, విలస, సిరిపల్లి, మాగం, రావులపాలెంలోని ఆదిలక్ష్మీనగర్, భద్రకాళమ్మ గుడి, మార్కెట్ ఏరియా, ఎంప్లాయీస్, ఇందిరా కాలనీ, వానపల్లి, బిళ్లకుర్రు, ఖండ్రిగ, కొత్తపాలెం, పులుసుగంటివారిపేట, అవిడి, నక్కావారిపేట, పుల్లెలవారిపేట, డ్యాం సెంటర్, ఆలమూరు, కొత్తూరు, చింతలూరు, పెదపళ్ల, సంధిపూడి, గుమ్మిలేరు, మోదుకూరు, నర్సిపూడి, మూలస్థానం, జొన్నాడ తదితర గ్రామాలకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ఈఈ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు పందనం

వెలిగిన ఎల్‌ఈడీ దీపాలు

మామిడికుదురు: పాశర్లపూడిలంక గ్రామ పరిధిలోని కాలనీలో వీధి దీపాలు కొన్ని వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, కార్యదర్శి డి.సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ, గుత్తులవారివీధిలో కొత్తగా ఎల్‌ఈడీ దీపాలు వేయడంతో సమస్య పరిష్కారమైంది.

చెత్తాచెదారం తొలగింపు

ఆత్రేయపురం: నార్కెడుమిల్లిలో పలుచోట్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి పాలా నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా స్పందించారు. సిబ్బందితో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించారు.

మురుగు సమస్యకు పరిష్కారం

రావులపాలెం గ్రామీణం: దేవరపల్లి శివారు మట్లదొడ్డి డ్రెయిన్లలో పూడిక పేరుకుపోవడంతో మురుగునీరు సక్రమంగా పారక దుర్వాసన వస్తోంది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకుని వెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి పూడిక తీయించారు.

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం: రావులపాలెం కొత్తకాలనీలో డ్రెయినేజీ పూడిపోవడంతో మురుగునీరు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

లోతట్టు ప్రాంతాలు.. ముంపుతో ఇక్కట్లు

వర్షం నీటితో పొదలాడలోని ఓ కాలనీ

– న్యూస్‌టుడే, మలికిపురం, రాజోలు

లోతట్టు కాలనీలు, ప్రాంతాలు ఏళ్లతరబడి సమస్యలతో సతమతం అవుతున్నాయి. ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకోవడం, వారు హామీలు ఇవ్వడం, ప్రణాళికలు రూపొందించడం మినహా అవి కార్యాచరణకు నోచుకోవడం లేదు. ప్రధానంగా ఏటా వర్షాకాలంలో ముంపుబారిన పడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు లోతట్టు ప్రాంతాల్లో ఉండటంతో మట్టితో మెరక చేసుకోలేక ఇళ్లు నిర్మించుకోవడంతో చిన్నపాటి వర్షాలకే ముంపునకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజోలు నియోజకవర్గంలో సుమారు 75 లోతట్టు కాలనీలు ఉన్నట్లు అధికారిక అంచనా.

ఏ గ్రామంలో చూసినా..

● మలికిపురంలోని బిస్మిల్లా గ్రూపు, లక్కవరంలోని ఎన్టీఆర్, బట్టేలంకలోని ఇందిరమ్మ, గూడపల్లిలోని అల్లూరు కృష్ణంరాజు, మేడిచర్లపాలెంలోని ఏవీఎస్, గుడిమెళ్లంకలోని బలహీనవర్గాల కాలనీ, తూర్పుపాలెంలోని ముత్యాలవారి కాలనీ, శంకరగుప్తం, చింతలమోరి, పడమటిపాలెం, రామరాజులంక తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ● సఖినేటిపల్లి మండలంలోని వీవీమెరక చేనేతకాలనీ, మోరి శంకర్ కాలనీల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ● అంతర్వేది దేవస్థానం, పల్లిపాలెం, కేశవదాసుపాలెం తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి ఉంది. ● రాజోలు మండలం శివకోటిలో 18 ఎకరాల కాలనీ, సోంపల్లి ఇందిర, పొదలాడ, తాటిపాక, ములికిపల్లి, మెరకపాలెం, చెన్నడం గ్రామాల కాలనీల్లో ముంపుతో ఇబ్బందులు పడుతున్నారు. ● మామిడికుదురు మండలం అప్పనపల్లి, పాశర్లపూడి, మామిడికుదురు, ఆదుర్రు, ఈదరాడ, పాశర్లపూడిలంక గ్రామాల్లోనూ అవస్థలు పడుతున్నారు.

దోమలు పెరిగి రోగాలు

ఇళ్లచుట్టూ ముంపునీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండడంతో దోమలు పెరిగి రోగాలకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. తూర్పుపాలెంలో ఇటీవల ముంపు నీటిని ఇంజన్లతో తోడించారు. సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలను మెరక చేయడం, ముంపును మళ్లించడానికి డ్రెయినేజీ వ్యవస్థను సరిదిద్దడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉంది.

నివారణ చర్యలు చేపడతాం

వర్షాలకు ముంపునకు గురయ్యే కాలనీలు, లోతట్టు ప్రాంతాలను గుర్తించాం. అక్కడ ముంపునీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపడతాం.

- కె.వెంకటేశ్వరరావు, జి.మల్లికార్జునరావు, రాజోలు, మలికిపురం ఎంపీడీవోలు

ఆక్వా రైతులకు అవగాహన సదస్సు

మలికిపురం, న్యూస్‌టుడే: ఎంపెడా(మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో ఎన్‌ఏసీఎస్‌ఏ(నేషనల్ కల్చర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్) సహకారంతో శంకరగుప్తం గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆక్వా రైతుల శిక్షణ గురువారం ముగిసింది. ఆక్వా సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు, ఏవోసీ(ఆక్వా ఒన్‌సెంటర్) గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో శంకరగుప్తం సర్పంచి రాపాక ఆనందకుమార్, ఎంపెడా జేటీవో బంగారమ్మ, ఫీల్డ్ మేనేజరు పి.సునీల్‌కుమార్, ఎఫ్‌టీవో నుకేశ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్, బాలయోగి విగ్రహాలకు నివాళి

మలికిపురం, న్యూస్‌టుడే: దిండి వై-జంక్షన్‌లోని ఎన్టీఆర్, జీఎంసీ బాలయోగి విగ్రహాలకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజోలులో ప్రధాన తపాలా కార్యాలయం నూతన భవన ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్‌లు దిండిలోని రిసార్ట్స్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడానికి విచ్చేశారు. మార్గమధ్యలో వై-జంక్షన్ వద్ద ఉన్న విగ్రహాలకు పెమ్మసాని నివాళి అర్పించారు. ఎన్టీఆర్ తెదేపాను స్థాపించి తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూలలా చాటితే బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. స్థానిక సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కనేటి శ్రీధర్, గోనిపాటి రాజు, బొక్కా పుల్లి తదితరులు పాల్గొన్నారు.

దిండిలోని విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

కనకదుర్గమ్మకు ఆషాఢం సారె

అమ్మవారు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం పంచాయతీ రోడ్డులో కొలువైన వైష్ణవి కనకదుర్గమ్మకు స్థానిక మహిళలు గురువారం ఆషాఢం సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సారె తీసుకెళుతున్న మహిళలు

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుందాం

ఆత్రేయపురం: వాడపల్లి, లొల్ల, మెర్లపాలెం, ర్యాలి, ఆత్రేయపురం ఆయకట్టు పొలాల ముంపు సమస్య సమన్వయంతో పరిష్కరించుకోవడానికి జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు అన్నారు. గురువారం లొల్ల కొత్త వంతెన వద్ద డ్రెయిన్స్ అధికారులు, రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. వందలాది ఎకరాలు తరచూ ముంపుబారిన పడటానికి ముఖ్యకారణం కాలువ వెంబడి ఆక్రమణలేనన్నారు. గ్రామంలోని చెత్తాచెదారం కాలువలో వేయడం వల్ల ఎప్పటికప్పుడు కుచించుకుపోయి శివారు భూములకు సాగునీరు అందకపోగా, డెల్టా ముగదలలో ఉన్న రైతుల పొలాలు ముంపుబారిన పడుతున్నాయన్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామన్నారు. రూ.2.37 కోట్లతో నిర్మించిన సైఫన్లు కూడా వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. పలువురు రైతులు తమ సమస్యలు ఏకరువు పెట్టారు. లొల్ల, మెర్లపాలెం ఆయకట్టులో వందలాది ఎకరాలు బ్యాంక్ కెనాల్ నీటిమట్టం పెరగడంతో ముంపుబారిన పడ్డాయన్నారు. దీనిపై ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ నరసింహారావు, డ్రెయిన్స్ డీఈ నాగార్జున, ఏఈ వి.జయలక్ష్మిలు ఆయా రైతులకు నచ్చచెప్పారు. అనంతరం రైతుల సమక్షంలో పూజలు నిర్వహించి మెర్లపాలెం సైఫన్ ట్రైల్ రన్ నిర్వహించారు. నీటిసంఘం అధ్యక్షులు పుత్రసాయిరాం, బందెల శ్రీనివాస్, లొల్ల మాజీ సర్పంచి ముక్కువిల్లి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ నరసింహారావు

సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న ఘనత ప్రభుత్వానిదే

మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి

రాజోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలకులు పింఛన్లను రూ.2 వేల నుంచి 3 వేలకు పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకోగా కూటమి ప్రభుత్వం రాగానే ఎన్టీఆర్ భరోసా పేరుతో రూ.వెయ్యి పెంచి రూ.4 వేలు ఇస్తున్నామన్నారు. దివ్యాంగుల పింఛను కూడా రూ.6 వేలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చిన్నారులుంటే అంతమందికి డబ్బులు వేస్తున్నామన్నారు. కొన్నిచోట్ల రూ.65 వేలు, రూ.75 వేలు వచ్చిన కుటుంబాలు కూడా ఉన్నాయన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలో రైతుల ఖాతాల్లో రూ.7 వేలు వేయనున్నామన్నారు. త్వరలో 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. అధ్వాన రోడ్లను ఆధునికీకరించామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్ల అదనపు భారం పడుతోందన్నారు. అయినప్పటికీ రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, నేతలు బోళ్ల వెంకటరమణ, పామర్తి రమణ, బోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి, చిత్రంలో ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల తదితరులు

నిరుపయోగమైనా.. చర్యలు కరవే

గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించేందుకు గతంలో ఇచ్చిన రిక్షాలకు మరమ్మతులు లేకపోవడంతో మూలకు చేరి క్రమేణా తుప్పుపట్టి పాడవుతున్నాయి. మామిడికుదురు, అప్పనపల్లి, ఈదరాడ, లూటుకుర్రు, పెదపట్నంలంక తదితర చోట్ల ఈ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయి. వీటిని బాగు చేసేందుకు చర్యలు చేపడితే ఉపయోగంలోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ ఎ.శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

బీచ్ రోడ్డు.. రాళ్లుతేలి..

శంకరగుప్తం సముద్ర తీరానికి వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కంకరతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం గుంతలు పడింది. దీనిపై ప్రయాణం కష్టంగా ఉందని స్థానిక రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా నిత్యం పర్యాటకులు ఇక్కడి బీచ్‌కు వస్తుంటారు. ఎమ్మెల్యే సహకారంతో చర్యలు తీసుకుంటామని స్థానిక సర్పంచి రాపాక ఆనందకుమార్ చెప్పారు. – న్యూస్‌టుడే, మలికిపురం

ప్రభుత్వాలు మారుతున్నా అభివృద్ధి ఏదీ?

మామిడికుదురు, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా ఆశించిన అభివృద్ధి జరగడం లేదని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా మార్పు రావాలని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ అన్నారు. అప్పనపల్లిలో యశోదకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పరిస్థితి మారడం లేదని, మహిళలకు భద్రత కరవైందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దళితులు, బీసీలను అణచివేసే కార్యక్రమమే జరుగుతోందని విమర్శించారు. స్థానికంగా శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి సహకారాన్ని అందిస్తానని చెప్పారు. తొలుత ఆయనకు సంఘ నాయకులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.

అప్పనపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

అన్నప్రసాద ట్రస్టుకు రూ.2.11 లక్షల విరాళం

అప్పనపల్లి బాలబాలాజీస్వామిని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ దర్శించుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనం పలికి స్వామివారి చిత్రపటం అందజేశారు. అన్నప్రసాద ట్రస్టుకు ఆయన రూ.2,11,999 విరాళాన్ని సమర్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న సాయి వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు.

● కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామిని బోడె రామచంద్రయాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అంబాజీపేట బ్రాంచ్, అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అంబాజీపేట బ్రాంచ్, అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి ఉప్పుడి నూకర్నం,** భర్త: రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. **శ్రీ ఉప్పుడి జయరామ్,** తండ్రి : రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. శ్రీమతి పసుపులేటి శైలజ, భర్త: పి. వీరబాబు, బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్1, ఇందిరమ్మ ఎపిటిఐఎస్, ఎస్. అచ్యుతాపురం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా **(HTL Accounts No 39541873255, Topup 40440689635, 43276785165, Cash Credit No.43625954471)** నకు **తేది.05-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,58,625/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-05-2025న** డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 &9 ప్రకారము **తేది.17-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోపడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.05-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,58,625/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (తదుపరి మీరు ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును)

చర మరియు స్థిరాస్తుల వివరములు

శ్రీమతి ఉప్పుడి నూకరత్నం, భర్త: రాధాకృష్ణ, ఉప్పుడి జయరామ్, తండ్రి : రాధాకృష్ణ, ఉప్పుడి శైలజ, తండ్రి : రాధాకృష్ణ వారికి చెందిన ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రీ, అమలాపురం మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నెం.431/7 లోని 97.5 చ॥గ॥ల జిరాయితీ డ్రై విస్తీర్ణంలో డి.నెం.3-2-87తో గల ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు :** సానబోయిన ప్రసాదరావు గారి స్థలం - 48 అ॥లు, **దక్షిణం:** దారి - 18.3 అ॥లు, **పడమర:** ముంగండ రమేష్ గారి స్థలం - 48 అ॥లు, **ఉత్తరం:** సి. మార్క్ షేరర్ గారి స్థలం - 18.3 అ॥లు.,

తేది : 17-07-2025
ప్రదేశం : అంబాజీపేట

సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్థిక సంఘం నిధులు వస్తేనే పనులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే విడుదలయ్యేలా చూడాలని మండల సర్పంచుల సమావేశం తీర్మానించింది. సమాఖ్య మండల శాఖ అధ్యక్షురాలు జాలెం రమణకుమారి అధ్యక్షతన పాశర్లపూడి పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్య నిర్వహణ, వేతనాలకు నిధులు కరవై పనులు నిలిచిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. సమాఖ్య పి.గన్నవరం నియోజకవర్గం అధ్యక్షుడు అడబాల తాతకాపు, కార్యదర్శి బళ్ల శ్రీనివాసరావు, సర్పంచి కొనుకు ప్రేమజ్యోతి, సర్పంచులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేది సొసైటీలే

కొత్తపేట, ఆత్రేయపురం, ఆలమూరు: రైతులకు మేలు చేయడంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలది కీలకపాత్రని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం కొత్తపేట సొసైటీ అధ్యక్షుడిగా కంఠంశెట్టి చంటి, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు హాజరయ్యారు. తొలుత బోడిపాలెం వంతెన వద్దగల ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా సొసైటీకి చేరుకుని ప్రమాణ స్వీకారం చేశారు. భూసి జయలక్ష్మి, ముత్యాల బాబ్జి, విళ్లా మారుతి పాల్గొన్నారు. ● రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందజేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని లొల్ల సహకార సంఘానికి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ఛైర్మన్ మేడిద సత్తిబాబు, డైరెక్టర్లు అడ్డగర్ల వరప్రసాద్, కడలి సుబ్బారావు అన్నారు. సర్పంచి కాయల జగన్నాథం, మాజీ సర్పంచి ఎం.రామం పాల్గొన్నారు.

● ఆలమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా వంటిపల్లి సతీష్‌కుమార్, సభ్యులుగా రామానుజుల సూర్యప్రకాశ్, జి నాగ వెంకట్రావు బాధ్యతలు స్వీకరించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు.

కొత్తపేటలో చంటిని అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు

లొల్ల త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ఆలమూరులో బాధ్యతలు స్వీకరిస్తూ...

కారంచేడు మృతులకు నివాళి

రాజోలు, న్యూస్‌టుడే: నలభై ఏళ్ల క్రితం కారంచేడులో జరిగిన మారణహోమంలో అసువులు బాసిన మృతులకు దళితచైతన్య వేదిక నాయకులు నివాళి అర్పించారు. రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో మట్టా సురేష్ అధ్యక్షతన గురువారం మృతవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, చింతా శ్రీనివాస్, మందపాటి మధు, బొడ్డపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం వద్దిపర్రు కాలువరేవు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. మద్దూరుకు చెందిన తేజ, మరో ఇద్దరు తాపీ పనులు ముగించుకుని వస్తుండగా కాలువరేవు వద్ద ఎదురుగా వస్తున్న కారు వీరి వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు రాజమహేంద్రవరంలోని ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాలకొల్లు మార్కెట్: రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన యలమంచిలి మండలం కాజలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మామిడికుదురు మండలం నగరానికి చెందిన కొల్లాబత్తుల సాల్మన్‌రాజు(60) ద్విచక్రవాహనంపై ఈ నెల 13న పనినిమిత్తం పాలకొల్లు బయలుదేరాడు. కాజ పెట్రోల్‌బంకు సమీపంలోకి వచ్చేసరికి పొక్లెయిన్ చోదకుడు నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న సాల్మన్‌రాజును ఢీకొట్టాడు. దీంతో అతనికి బలమైన గాయాలు కావడంతో అమలాపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు హెచ్‌సీ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుకాసురుల రంగప్రవేశం

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

గోదావరి తగ్గుముఖం పట్టగానే అప్పుడే ఇసుకాసురులు రంగప్రవేశం చేసేశారు. ఇసుకతిన్నెలు బయట పడటంతో కొంత మంది వ్యక్తులు ఇసుక, బొండుమట్టి తరలించడానికి ఏర్పాట్లు చకాచకా చేసేస్తున్నారు. నిర్వాహకులను ఇదేమిటని ప్రశ్నిస్తుంటే అనుమతులు ఉన్నాయంటూ దబాయిస్తున్నారు. జూన్ 1 నుంచే ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇసుక, బొండు మట్టి తరలించేందుకు ర్యాంపులు తవ్వి వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దుకుంటున్నారు. గురువారం సాయంత్రం ఆత్రేయపురం చిన్నపేట వద్ద గౌతమి కుడిగట్టుకు ఆనుకొని ఉన్న ప్రాంతంలో దీనికి సంబంధించి పొక్లెయిన్‌తో బాట చదును చేసి కొబ్బరి ఆకులు తీసుకొచ్చి బాటలు వేస్తున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు వద్ద ప్రస్తావించగా తవ్వకాలకు ఎవరికీ అనుమతులు లేవన్నారు. బాట వేస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆత్రేయపురం చిన్నపేట వద్ద గోదావరిలో వేస్తున్న బాటలు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజమండ్రి బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా పై తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి మెయిన్ రోడ్, డోర్ నెం 8-120 నివాసితులు, శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ శ్రీ సుంకర సూర్య చంద్రరావు & ఆకుల శ్రీనివాసరావులకు క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టి రుణం మంజూరు చేయాలనుకుంటున్నారని సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము. సదరు ఆస్తి 27-01-2025 తేదీన డాక్యుమెంట్ నెం 216/2025ని కొత్తపేట SROలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా దానిని కొనుగోలు చేశారు. ఇది కొత్తపేట SROలో రిజిస్టర్ చేయబడింది. తదుపరి, 07-07-2025న, శ్రీ సుంకర సూర్య చంద్రరావు, P.గన్నవరం పోలీస్‌స్టేషన్ నందు SHO వారికి షెడ్యూల్ లో పేర్కొన్న ఆస్తికి సంబంధించిన తన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లను అయినటువంటి 1) 30-04-1988 తేదీ నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్, డాక్యుమెంట్ నంబర్ 955/1988 మరియు డాక్యుమెంట్ నంబర్ 1764/2015 తేదీ నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్, కొత్తపేట ఎస్.ఆర్.ఓ ముందు అమలు చేయబడి, పోగొట్టుకొన్నట్లు P.గన్నవరం పోలీస్‌స్టేషన్ SHO వారికి ఫిర్యాదు చేసియున్నారు. తదుపరి పోగొట్టుకున్న డాక్యుమెంట్ల గురించి విచారణ చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని, భవిష్యత్తులో పైన పేర్కొన్న ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లను కనుగొనే అవకాశం లేదని గన్నవరం పి.ఎస్.హెచ్.ఓ.14-07-2025న దరఖాస్తు నంబర్ MLDO12500540977 ద్వారా, గన్నవరం పి.ఎస్.హెచ్.ఓ గ్రామ-వార్డ్ సచివాలయం ద్వారా సర్టిఫికేట్ జారీ చేశారు. అందువల్ల పైన పేర్కొన్న రెండు పోగొట్టుకున్న/ కనిపించకుండా పోయిన అమ్మకపు పత్రాలు లేనందున, అంటే (I. కొత్తపేట SRO ముందు అమలు చేయబడిన డాక్యుమెంట్ నంబర్ 955/1988 కలిగిన 30-04-1988 నాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ మరియు డాక్యుమెంట్ నంబర్ 1764/2015 కలిగిన 31-10-2015 నాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్) లేకుండనే నా క్లయింట్ షెడ్యూల్ ఆస్తికి సంబంధించి వ్యవహారం నందు ముందుకు కొనసాగవలెనని భావిస్తున్నారు. అందువల్ల ఎవరైనా వ్యక్తికి ఏదైనా హక్కు, టైటిల్ లేదా ఆసక్తి లేదా ఛార్జ్ లేదా దానిపై అభ్యంతరం, లేదా కోర్టు ఆదేశాలు లేదా ఏదైనా కోర్టు అటాచ్‌మెంట్‌లు ఉన్నట్లయిన వారు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజులలోపు సంబంధిత డాక్యుమెంటరీ రుజువుతో కింద సంతకం చేసిన వ్యక్తిని అడ్రస్ నందు సంప్రదించవచ్చు, లేనియెడల పైన పేర్కొన్న ఆస్తిపై, అలాగే పోగొట్టుకున్న పత్రాలపై ఎటువంటి అభ్యంతరాలు లేవని పరిగణించబడుతుంది మరియు నా క్లయింట్ తదుపరి అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటిని పరిగణనలోకి తీసుకోబోరు అనియు మరియు షెడ్యూల్ ఆస్తి/చెప్పబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లపై తదుపరి వచ్చు అభ్యంతరాలు నా క్లయింట్‌ని బందింపజాలవు అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట SRO, అవిడి గ్రామ పంచాయతీ, అవిడి గ్రామం, జిరాయతి మాగాణి రివిజన్ సర్వే నం. 305-1, మొత్తం 3.43 సెంట్లు విస్తీర్ణంలో తూర్పువైపున గల 1.00 సెంట్లు, లేదా 0.403 హెక్టార్లు. రీ సర్వే LP నం. 1951 (Ac.0.99.800 సెంట్లుగా పేర్కొనబడింది) అన్ని ఈజిమెంటరీ హక్కులతో హద్దులు: తూర్పు: గుబ్బల సౌజన్య భూమి LPM నంబర్ 1878, చొప్పెర్ల నాగ లక్ష్మి LPM నంబర్ 1880 & మానేపల్లి భూలక్ష్మి LPM నంబర్ 1881; పశ్చిమ: జంపన రామకృష్ణం రాజు LPM నంబర్ 1950; దక్షిణం: చిటికెన వెంకటరమణ భూమి LPM నంబర్ 4101; ఉత్తరం: రోడ్డు LPM నంబర్ 2012

(పైన పేర్కొన్న సరిహద్దుల కింద ఉన్న ఆస్తి Ac. 1.00 సెంట్లు విస్తీర్ణంలో ఉంది. & LPM నంబర్ 1951 ప్రకారం, ఇది Ac.0.99.800 సెంట్లు లేదా 0.403 హెక్టార్లు).

K.V.S.G.Sharma, అడ్వకేట్
18-111, A.K.P. రోడ్, పెందుర్తి, విశాఖపట్నం, PH : 9849124622

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

20న పుస్తకావిష్కరణ సభ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: భీమకవి పోడగరి చంద్రరావు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఉద్యమంపై దిశానిర్దేశం చేసేవారని, కవిగా, వక్తగా, గాయకుడిగా సేవలందించారని సంస్థ కార్యదర్శి డీబీ లోక్ పేర్కొన్నారు. అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో వైద్యన్ నాగాబత్తుల ప్రసాదరావు ఆధ్వర్యంలో సభ్యులు చంద్రరావు పుస్తకావిష్కరణ కరపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ స్థానిక త్రిరత్న బుద్ధవిహార్‌లో ఈ నెల 20న చంద్రరావు సమగ్ర కవిత్వ పుస్తకావిష్కరణ సభ జరుగుతుందన్నారు. కవులు, రచయితలు హాజరవుతారని, అంబేడ్కరీయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కనకదుర్గమ్మకు ఆషాఢ సారె

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడ కనకదుర్గ దర్శనానికి అమలాపురం పట్టణానికి చెందిన జై భవానీ సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులు గురువారం తరలి వెళ్లారు. పసుపు చీరలు, గాజులు, బిందెలతో పలువిధ పానకం, వివిధ రకాల పిండి వంటలతో ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

విజయవాడ కనకదుర్గమ్మకు నైవేద్యం సమర్పణ

చంద్రబాబుతోనే సమగ్ర ప్రగతి : మంత్రి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. పేరూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు మండా పణి, మెయిలి శేషు, దేవ రపల్లి వీరేష్‌కుమార్, ఎమ్.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

★ అమలాపురం మండలం సాకుర్రులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మండల అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబా, పోలిమూరి దర్మపాల్, బోళ్ల సతీష్, చింతా శంకరమూర్తి, అధికారి బాబ్జీ, మండ గెద్దయ్య, ముత్యాబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి వీరాంజనేయస్వామి, ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే ఆనందరావు, ఎమ్మెల్సీ రాజశేఖరం

అభివృద్ధికి ప్రజలు అండగా ఉండాలి

కాట్రేనికోన: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని తెదేపా మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు కోరారు. కాట్రేనికోన, చెయ్యేరు, పల్లంకుర్రు, కొప్పిగుంట, కందికుప్ప తదితరచోట్ల గురువారం స్థానిక నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి కరపత్రాలు అందించారు. పీఎస్ఎన్ రాజు, వెంట్రు సుధీర్, బండారు ఏసు, జంగా శ్రీను, బుజ్జి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

ప్రజారోగ్యానికే ప్రాధాన్యం: మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్

ముఖాముఖి

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురం పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించిందన్నారు. రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి మోటార్లు, వార్డు అభివృద్ధి తదితర 67 పనులకు టెండర్లు పిలిచామన్నారు. పట్టణంలోని సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన వివరించారు.

న్యూస్‌టుడే: పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటోంది. ఎలా మెరుగుపరుస్తారు..?

కమిషనర్: కాలువల్లో మురుగు తొలగించేందుకు రూ.39 లక్షలతో పనులు జరుగుతున్నాయి. డోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు చేయించాం. చెరువులు, ఖాళీ స్థలాలు, కుంటలు, పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చేస్తాం. ఏఎన్ఎంలు, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో ఇంటింటి సర్వే నిర్వహిస్తాం.

న్యూ: వీధుల్లో అంధకారం అలుముకుంటోంది. విధిదీపాలు వెలగడం లేదు.

క: ఈ సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. సిబ్బందితో మరమ్మతులు చేయిస్తున్నాం. డివైడర్ మధ్యలో దీపాలు వెలిగిలే చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్తు దీపాల నిర్వహణ కాంట్రాక్టును ఆరు నెలలకు రూ.32 లక్షలతో ఓ సంస్థకు అప్పగించాం. పనులు ప్రారంభించారు.

న్యూ: పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందని పరిస్థితి ఉంది.

క: పట్టణానికి 6.5 ఎంఎల్‌డీ నీరు అవసరం కాగా, 5.5 ఎంఎల్‌డీ సరఫరా చేస్తున్నాం. మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నాయి. మరో మూడు ఓహెచ్ఆర్‌లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాం. నీటి సరఫరా కేంద్రంలో రూ.15 లక్షలతో కొత్త యంత్రాల కొనుగోలుతోపాటు మరమ్మతులు నిర్వహిస్తున్నాం. పలు ప్రాంతాలకు నీటి ట్యాంకర్లను పంపిస్తున్నాం.

న్యూ: చంద్రబాబు పార్కు అధ్వానంగా ఉంది.. మెరుగుకు ఏం చేస్తారు..?

క: 2022లో చంద్రబాబునాయుడు ఉద్యానంలో గుత్తేదారు జిమ్, నడకదారి, యోగా ప్లాట్‌ఫామ్, జంగిల్ క్లియరెన్సు తదితర పనులకు రూ.22.90 లక్షలతో టెండర్ దక్కించుకుని చేయలేదు. మరో గుత్తేదారు పిల్లల ఆట పరికరాల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ ఇద్దరిని పిలిపి మాట్లాడాం. త్వరలో పనులు చేసేలా చర్యలు తీసుకుంటాం.

న్యూ: పట్టణంలో అక్రమ కట్టడాలు, ఆక్రమణలపై ఏం చర్యలు తీసుకుంటున్నారు?

క: పట్టణంలో 221 అక్రమ కట్టడాలు గుర్తించాం. వీరిలో 118 మంది రూ.9.70 కోట్లు పన్ను చెల్లించాల్సి ఉంది. వారికి నోటీసులు పంపించాం. స్పందించకుంటే కోర్టుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటాం. స్పెషల్‌డ్రైవ్ చేపట్టి ఆక్రమణలు తొలగిస్తాం. కౌన్సిల్ ఆమోదిస్తే మురుగు కాలువల మీద నిర్మాణాలు తొలగిస్తాం.

న్యూ: పారిశుద్ధ్య సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

క: పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు వచ్చాయి. నేను, డీఈ, ఏఈలు కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటున్నాం. డంపింగ్‌యార్డు సమస్యను త్వరలోనే పరిష్కరించేలా చూస్తాం.

న్యూ: వీధికుక్కలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. నియంత్రించలేరా..?

క: ఈ సమస్యపై పట్టణ ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రహదారులపై ఆవులు సంచరిస్తే యజమానులకు జరిమానా విధిస్తాం. ఈ నెల 20న స్నాప్ ఏజెన్సీ ద్వారా కుక్కలకు యానిమల్ బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. సేవల విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పురపాలక కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు.

రమణయ్య సేవలు స్ఫూర్తిదాయకం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే బీవీ రమణయ్య సేవలు ప్రశంసనీయమని ఆర్పీఐ జాతీయ కార్యదర్శి డీబీ లోక్ పేర్కొన్నారు. అమలాపురం గడియారస్తంభం ప్రాంగణంలో భారత రిపబ్లిక్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బీవీ రమణయ్య జయంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. పి.చిట్టిబాబు, రవిబాబు, ఉండ్రు శ్యామ్ రావు, వెంకట్రావు, బాలరవి తదితరులు పాల్గొన్నారు.

★ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోని హాస్టల్స్‌ను ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలుగా మార్చాలని అసెంబ్లీలో నిరంతరాయంగా పోరాడి సాధించిన మహా యోధుడు భారత రిపబ్లిక్ పార్టీ జాతీయ నాయకుడు బీవీ రమణయ్య అని ఆర్పీఐ జిల్లా అధ్యక్షుడు గిడ్డి జ్ఞానప్రకాష్ పేర్కొన్నారు. అమలాపురం సావరంలో ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం రుషి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బీవీ రమణయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు.

నివాళి అర్పిస్తున్న ఆర్పీఐ నాయకులు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. అమలాపురం వెత్సావారి అగ్రహారం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వాడితే కలిగే నష్టాలు, సమస్యలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం గణ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాస్

త్రుటిలో తప్పిన ప్రమాదం

కాట్రేనికోనలో రహదారిపై వెళ్తుండగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు నుంచి ట్రక్కు వేరైంది. రెండింటి మధ్య పిన్ను విరిగి పోవడంతో ఇలా జరిగింది. దీంతో ట్రక్కులోని ఇసుక రహదారిపై పడింది. ఆ సమయంలో అక్కడ వాహనదారులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. జేసీబీ సాయంతో ఇసుక, ట్రక్కును తొలగించారు. ఇసుక వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై రెవెన్యూ, పోలీసు అధికారులు దృష్టిసారించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

చీకట్లో రాకపోకలు ఎలా?

అమలాపురం పట్టణ ప్రధాన రహదారుల్లో కొన్ని వీధి దీపాలు వెలగక అంధకారం నెలకొంటోంది. చీకట్లో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కుక్కల సమస్య ఎక్కువగా ఉండటంతో చీకటి ప్రాంతాల్లో వాహనచోదకులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను పురపాలక ఏఈ కృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వీధిదీపాల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, త్వరలో బాగు చేస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

పునాదిలోనే భవనం.. ఇరుకు గదిలో వైద్యం

సమనసలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ కేంద్రం భవన నిర్మాణం పునాది దశలోనే నిలిచిపోయింది. గ్రామంలోని ఓ సామాజిక భవనంలోని ఇరుకు గదిలో విధులు నిర్వహిస్తున్నారు. వైద్య పరికరాలు పెట్టుకునేందుకు సరైన వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రహదారి మధ్యలో స్తంభం

విలసవిల్లిలోని వీవర్స్ కాలనీలో రహదారి మధ్యలో విద్యుత్తుస్తంభం తొలగించక స్థానికులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. రెండేళ్లుగా విద్యుత్తు సిబ్బంది దానిని అలాగే వదిలేశారు. దీంతో నాలుగు చక్రాల వాహనాలు వెళ్లే వీలు లేకుండా పోయింది. అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

యువతికి ఆర్థిక సాయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థికస్థోమతలేని విద్యార్థులకు ప్రభుత్వం సహాయం అందించాలని వశిష్ఠ లయన్స్‌క్లబ్ సభ్యురాలు మాకిరెడ్డి పూర్ణిమ కోరారు. గురువారం పేరూరి ప్రవల్లికకు రూ.75వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగ సుధకొండ మాట్లాడుతూ ముమ్మిడివరానికి చెందిన పేరూరి ప్రవల్లిక రాజమహేంద్రవరం కళాశాలలో డిగ్రీ మూడో ఏడాది చదువుతుందన్నారు. ఆమె సివిల్స్ శిక్షణ కోసం నగదు అందజేశామన్నారు. కార్యక్రమంలో పప్పు కామేశ్వరిదేవి, దేశరాజు పద్మ, దాసరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై స్పందించారు

కాట్రేనికోన: కాట్రేనికోన బస్టాండ్‌లో ఆక్రమణలను తొలగించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలన్న ఫిర్యాదుపై ఆర్టీసీ అధికారులు స్పందించారు. బస్టాండ్‌లో వ్యాపారాలతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని కాట్రేనికోనకు చెందిన ఎం.రవీంద్రనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అమలాపురం ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో బస్సుల రాకపోకల సమయాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేశారు. వ్యాపారులు టెండరు నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఆవరణను శుభ్రంగా ఉంచాలని సూచించారు.

మాయం చేశారు.. మళ్లీ పెట్టేశారు

యానాం: యానాంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం రాజీవ్ రివర్‌బీచ్‌లోని మౌంట్ ఆఫ్ మెర్సీ జీసస్ విగ్రహం కింద హుండీ కానుకల లెక్కింపు సందర్భంగా నగదు గల్లంతుకావడం చర్చనీయాంశమైంది. పురపాలక సంఘ పర్యవేక్షణలో ఉన్న జీసస్ విగ్రహం హుండీని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.జోతి వెంకటేశ్వరరావు సమక్షంలో మంగళవారం తెరిచి నగదు లెక్కించారు. చాలా నోట్లు తుప్పుపట్టి పాడైపోవడం, కొన్ని చిరిగిపోవడంతో వాటిని విభజించే పని ఒక్క రోజులో పూర్తికాలేదు. దీంతో తర్వాత రోజు లెక్కింపు కొనసాగించాలని నిర్ణయించి పురపాలక కార్యాలయంలో భద్రపరిచారు. బుధవారం నోట్లకట్టలు కనిపించకపోవడంతో మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్‌కు తెలియజేశారు. తాళాలు వేసినవి వేసినట్టే ఉండగా డబ్బు ఎలా మాయమైందో అంతుపట్టని పరిస్థితి నెలకొంది. దీనిపై కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై పునీత్‌రాజ్ కొందరు ఉద్యోగుల్ని పిలిచి బుధవారం రాత్రి వరకు విచారించినా స్పష్టత రాలేదు. ఇంతలో గురువారం కార్యాలయంలోనే పాలిథిన్ కవర్లో నగదు లభించింది. నిందితులెవరో గుర్తించాలని పోలీసులను కోరినట్లు కమిషనర్ తెలిపారు. కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అల్లవరం, న్యూస్‌టుడే: కోడూరుపాడులో జరిగిన రహదారి ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోడిలంకకు చెందిన అంబటి రాజేష్(22) బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బోడసకుర్రులోని సోదరి ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా కోడూరుపాడు పంచాయతీ పరిధిలో ఆకులవారి వీధి వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించ బోయి ప్రమాదానికి గురయ్యాడు. రహదారి పక్కన ఉన్న ఇటుకల గుట్టను బలంగా ఢీ కొనడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. తల్లి ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉండగా, తండ్రి హైదరాబాద్‌లో ఉంటున్నారు. అతడు అల్లవరం పంచాయతీ పరిధి వీరన్న మెరకలో మేనమామ వద్ద ఉంటున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్‌కు నిప్పుపెట్టిన దుండగులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అయినాపురంలోని ఓ కొబ్బరితోటలో ఉన్న ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి నిప్పుపెట్టడంతో దగ్ధమైంది. కాట్రేనికోన మండలం చెయ్యేరుకు చెందిన చవటపల్లి సత్యనారాయణకు ముమ్మిడివరం మండలం అయినాపురంలో కొబ్బరితోట ఉంది. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్వాలాసాగర్ తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

ముమ్మిడివరం: క్రాపచింతలపూడికి చెందిన పాయసం సత్యప్రసాద్ ద్విచక్ర వాహనం బుధవారం రాత్రి చోరీకి గురైంది. ఇంటి ఆవరణలో పెట్టగా ఓ వ్యక్తి వచ్చి అపహరించుకుపోయిన దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. సత్యప్రసాద్ ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్వాలా సాగర్ తెలిపారు.

విద్యార్థులకు తాగునీటి తిప్పలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన శివారు తీర గ్రామాల్లో తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయకపోవడంతో తాగేందుకు నీరు ఉండటం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన నాడు-నేడు పనులు సక్రమంగా పూర్తికాకపోవడంతో ఇబ్బంది నెలకొంది. కొన్ని పాఠశాలలకు సరఫరా చేసిన ఆర్వోప్లాంట్లను వినియోగంలోకి తేలేదు. గచ్చకాయలపోర జడ్పీఉన్నత పాఠశాలలో 146 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ నాడు-నేడు రెండో విడతలో విద్యుత్తు, గ్రిల్స్ వంటి పనులు చేపట్టారు. ఆర్వోప్లాంటు మంజూరు కాలేదు. కొళాయి ద్వారా వచ్చే కొద్ది నీటిని వంట చేసేందుకు ఉపయోగించుకుంటున్నారు. మరుగుదొడ్లలోనూ నీరు ఉండటం లేదని విద్యార్థులు చెబుతున్నారు. 74 మంది విద్యార్థులున్న ఇక్కడి ప్రాథమిక పాఠశాలలోనూ ఇదే పరిస్థితి ఉంది. రాజానగరం, నాగాపట్టణం ప్రాథమిక పాఠశాలలకు ఆర్వోప్లాంటును మంజూరుచేసి ఏర్పాటు చేయకుండా వదిలేశారు. పిల్లలు ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు.

గచ్చకాయపోరలో తాగునీటి సీసాలు తెచ్చుకున్న విద్యార్థులు

రాజానగరంలో నీరు రాని ట్యాంకు

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రవేశ ఉత్సవాలు

యానాం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26లో కొత్తగా చేరిన ఈసీఈ, సీఎస్ఈ, సివిల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రవేశ ఉత్సవాల్లో భాగంగా నైపుణ్యాభివృద్ధిపై గురువారం కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టీఏ బాలరాజు స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉన్నతి ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ స్కిల్‌హబ్ వక్త వి.చంద్రశేఖర్ వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సాఫ్ట్ స్కిల్స్ అంశంపై 40 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొన్న 30 మంది సీనియర్ విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. మరో ఐదు రోజులు పాటు ప్రవేశ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ బాలరాజు తెలిపారు. కార్యక్రమంలో ప్రథమ సంవత్సరం విభాగాధిపతి వీవీఎల్‌పీ రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ, శ్రీ వీరేశ్వర స్వామివారి దేవస్థానం
మురమళ్ళ గ్రామం, ఐ.పోలవరం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, మురమళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరేశ్వర స్వామి వారి దేవస్థానమునందు ది.01-08-2025 నుండి 31-03-2026 వరకు జరుగు నిత్య కళ్యాణము మరియు ఇతర పూజలకు అవసరమగు కొబ్బరికాయలు సరఫరా లైసెన్సు హక్కునకు e-procurement నిర్వహించబడును. ఆసక్తి గల టెండరుదార్లు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పాల్గొనవచ్చును. ఈ-ప్రొక్యూర్‌మెంట్ షెడ్యూలు www.eprocurement.gov.in (or) https://tender.Apeprocurement.gov.in నందలి apendowments marketing సైట్ నందు ది.18-07-2025 ఉదయం 10.00 గంటల నుండి లభించును.

మురమళ్ళ, సం/- వి.సత్యనారాయణ
తేది: 17-07-2025 సహాయ కమిషనర్/ కార్యనిర్వహణాధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అంబాజీపేట బ్రాంచ్, అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అంబాజీపేట బ్రాంచ్, అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి ఉప్పుడి నూకర్నం,** భర్త: రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్సు హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. **శ్రీ ఉప్పుడి జయరామ్,** తండ్రి : రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్సు హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. శ్రీమతి పసుపులేటి శైలజ, భర్త: పి. వీరబాబు, బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్1, ఇంధిరమ్మ ఎపిటిఐఎస్, ఎస్. అచ్యుతాపురం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా **(HTL Accounts No 39541873255, Topup 40440689635, 43276785165, Cash Credit No.43625954471)** నకు **తేది.05-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,58,625/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-05-2025న డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 &9 ప్రకారము **తేది.17-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.05-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,58,625/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (తదుపరి మీరు ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును)

చర మరియు స్థిరాస్థుల వివరములు

శ్రీమతి ఉప్పుడి నూకరత్నం, భర్త: రాధాకృష్ణ, ఉప్పుడి జయరామ్, తండ్రి : రాధాకృష్ణ, ఉప్పుడి శైలజ, తండ్రి : రాధాకృష్ణ వారికి చెందిన ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రీ, అమలాపురం మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నెం.431/7 లోని 97.5 చ॥గ॥ల జిరాయితీ డ్రై విస్తీర్ణంలో డి.నెం.3-2-87తో గల ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు :** సానబోయిన ప్రసాదరావు గారి స్థలం – 48 అ॥లు, **దక్షిణం:** దారి – 18.3 అ॥లు, **పడమర:** ముంగండ రమేష్ గారి స్థలం – 48 అ॥లు, **ఉత్తరం:** సి. మార్క్ షేరర్ గారి స్థలం – 18.3 అ॥లు.,

తేది : 17-07-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : అంబాజీపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతులకు మెరుగైన సేవలందించండి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనాలకు సహకార సంఘాల నూతన కమిటీలు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచించారు. ఐ.పోలవరం మండలం తిళ్లకుప్ప, కొమరగిరి సహకార సంఘాల నూతన కమిటీలు గురువారం బాధ్యతలు చేపట్టాయి. అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కడియం వెంకటేశ్వరావు, పెనుమత్స వెంకట్రాజులను ఆయన అభినందించారు. సహకార సంఘాలను మరింత పటిష్ఠం చేసి రైతులకు మెరుగైన సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, రాయపురెడ్డి నీలకంఠేశ్వరావు, సాగిరాజు సూరిబాబు, కడియం తమ్మయ్య, చిలువూరి సుబ్బరాజు, దాట్ల పృధ్వీరాజు, సాకా సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొమరగిరి సహకార సంఘ అధ్యక్షుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే దాట్ల

బాధ్యతల స్వీకరణ

ముమ్మిడివరం: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. కొమానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా పొద్దోకు నారాయణరావు, సభ్యులుగా కేశాప్రగడ సూర్యనారాయణమూర్తి, గుద్దటి పట్టాభిరామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుచ్చిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, సాగిరాజు సూరిబాబురాజు, దాట్ల పృధ్వీరాజ్, కాశి రామకృష్ణ, గుద్దటి జమ్మి, దూడల స్వామి, కుంచనపల్లి వెంకన్నబాబు, షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న నారాయణరావు

ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా భాగ్యశ్రీ

కాట్రేనికోన: ముమ్మిడివరం మార్కెట్ కమిటీ(ఏఎంసీ) ఛైర్‌పర్సన్‌గా కాట్రేనికోనకు చెందిన జనసేన వీరమహిళ ఓగూరి భాగ్యశ్రీ ఎంపికయ్యారు. జనసేన ఆవిర్భవం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆమె మాజీ మంత్రి దివంగత మోకా శ్రీవిష్ణుప్రసాదరావు కుమార్తె. గత ఎన్నికల్లో కాట్రేనికోన-2 ఎంపీటీసీ సభ్యురాలిగా పోటీచేసి ఓటమి చెందారు. కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

అమలాపురానికి జయవెంకటలక్ష్మి

అమలాపురం పట్టణం: అమలాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అధికారి జయ వెంకటలక్ష్మిని నియమించారు. నడిపూడికి చెందిన ఆమె జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అమలాపురం నియోజకవర్గం క్లస్టర్ -2 ఇంఛార్జిగా ఉన్నారు. 2014-19 వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం జడ్పీటీసీ సభ్యురాలిగా పనిచేశారు.

చెత్త తొలగించక అవస్థలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని కొన్ని వీధులు, రహదారుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఖాళీ స్థలాలు చెత్త కుప్పలుగా మారుతున్నాయి. ప్రధానంగా నారాయణపేట, కె.అగ్రహారం, మంచినీటి చెరువు రోడ్డు, గొల్లగూడెంబైపాస్‌రోడ్డు, విత్తనాల కాలువగట్టు నుంచి అబ్బిరెడ్డివారి వీధికు వెళ్లే రహదారి, సావరం, కాలేజీరోడ్డు, మార్కెట్, సినిమారోడ్డు, విద్యుత్తునగర్, మున్సిపల్ సర్క్యులర్‌బజార్ తదితర ప్రాంతాలు నిత్యం అపరిశుభ్రంగా ఉంటున్నాయి. పారిశుద్ధ్యకార్మికులు వీటిని తొలగించకపోవడంతో స్థానికులు, అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలు, పందులు, ఆవులు చిందరవందర చేయడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. ఈ సమస్యను సంబంధిత సచివాలయ కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో శుభ్రం చేయిస్తామన్నారు.

విత్తనాల కాలువగట్టు నుంచి అబ్బిరెడ్డివారి వీధి మార్గంలో ఇలా..

(c) eenadu

ఆక్వా రైతులకు అవగాహన సదస్సు

మలికిపురం: ఎంపెడా(మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో ఎన్ఏసీఎస్ఏ(నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ ఆక్వాకల్చర్) సహకారంతో శంకరగుప్తం గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆక్వా రైతుల శిక్షణ గురువారం ముగిసింది. ఆక్వా సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు, ఎన్ఏసీఎస్ఏ(ఆక్వా ఒన్‌సెంటర్) గురించి రైతులకు వివరించారు.

20న పుస్తకావిష్కరణ సభ

అమలాపురం పట్టణం: భీమకవి బోదగిరి చంద్రరావు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఉద్యమంపై దిశానిర్దేశం చేసేవారని, కవిగా, వక్తగా, గాయకుడిగా సేవలందించారని సంస్థ కార్యదర్శి టీవీ లోకేశ్ పేర్కొన్నారు. అమలాపురం బ్రిల్యంట్ బుద్ధవిహార్‌లో చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు ఆధ్వర్యంలో సభ్యులు చంద్రరావు పుస్తకావిష్కరణ కరపత్రికలను గురువారం ఆవిష్కరించారు.

మండపేట

• మండపేట • రామచంద్రపురం

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుందాం

ఆత్రేయపురం: వాడపల్లి, లొల్ల, మెర్లపాలెం, ర్యాలి, ఆత్రేయపురం ఆయకట్టు పొలాలు ముంపు సమస్య సమన్వయంతో పరిష్కరించుకుందామని జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు అన్నారు. గురువారం లొల్ల కొత్తవంతెన వద్ద డ్రెయిన్స్ అధికారులు, రైతులతో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటపొలాలు తరచూ ముంపుబారిన పడటానికి ముఖ్యకారణం కాలువల వెంబడి ఆక్రమణలేనన్నారు. గ్రామంలోని వెల్లాదేవరం కాలువలో వేసేయడం వల్ల ఎక్కడికక్కడ కుంచించుకుపోయి శివారు భూములకు సాగునీరు అందకపోగా, డెల్టా మొగదలలో ఉన్న రైతుల పొలాలు ముంపుబారిన పడుతున్నాయన్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామన్నారు. రూ.2.37 కోట్లతో నిర్మించిన సైఫన్లు కూడా వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు — మండపేట: 80085 74183, రామచంద్రపురం: 80085 74191 (ఉ. 10 - మ. 1)

విద్యుత్తు లైట్లు వెలిగాయి..

రాయవరం: రాయవరం మండలం లొల్ల ఎస్సీ పేటలో లైట్లు వెలగడం లేదు. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సర్పంచి చాట్రాతి జానకీ రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచి స్పందించి పంచాయతీ సిబ్బందితో వీధిలైట్లు మరమ్మతు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

తుప్పలు తొలగించారు

ద్వారపూడి: మండపేట మండలం ద్వారపూడి కూరగాయల మార్కెట్ వద్ద డ్రెయినేజీలో తుప్పలు పెరిగిపోయి విషసర్పాలు ఆవాసాలుగా మారింది. ఈవిషయాన్ని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి తుప్పలు తొలగింపజేశారు.

ఆదమరిస్తే ప్రమాదమే..

ద్వారపూడి: మండపేట మండలం ద్వారపూడి గ్రామ పంచాయతీ పరిధి వేములపల్లి శివారు ప్రధాన రహదారి పక్కన డ్రెయినేజీపై స్లాబ్‌పై మూత లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలు గుంతలో పడి చోదకులు గాయాలపాలవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆపద్బాంధవులు.. నిస్వార్థ సేవకులు

మండపేట, రాయవరం, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని పలువురు యువకులు వివిధ రకాలుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కొన్ని కార్యక్రమాలు సమాజంలో మార్పుకోరుతూ చేస్తే, మరికొన్ని అన్నార్తులు, రోగులకు అండగా నిలవడానికి చేస్తున్నారు. ఈ క్రమంలో రక్తదానం, అన్నదానం, విద్యాదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మండపేట పట్టణంలో పండ్ల వ్యాపారి బత్తన నాగు అతని మిత్రబృందం వల్లూరి సత్యనారాయణ, వంక రాంబాబు, వల్లూరి చిన్నారావు తదితరుల సహాయంతో స్థానిక 15వ వార్డులో సంతాన గణపతి ఆలయం వద్ద ప్రతి బుధవారం 170 నుంచి 180 మంది పేదలకు అన్నదానం చేస్తున్నారు. విద్యార్థుల్లో భగవద్గీత పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, ప్రతి ఒక్కరూ ఆ గ్రంథాన్ని చదవాలనే ఉద్దేశంతో ఆసక్తి ఉన్న వారు నేర్చుకునేందుకు 'శ్రీకృష్ణ ప్రస్థాన ఉచిత భగవద్గీత' పాఠశాల గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. అక్కడికి వచ్చిన వారికి భగవద్గీత గ్రంథాన్ని ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జయంతులు, త్రివిధ దళాల దినోత్సవాలు జరిగినప్పుడు అతిథుల చేతులమీదుగా పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న నాగు తదితరులు

ఆపన్నులకు అండగా..

రామచంద్రపురం మండలం ద్రాక్షారామానికి చెందిన సమయమంతుల సాయిగణేష్ పాలిటెక్నిక్ డిప్లొమా చదువుకున్నారు. ఐటీలో ఉద్యోగం చేసుకుంటూ తండ్రి అనారోగ్యం బారిన పడి చనిపోవడంతో తనకు ఎదురైన అనేక సంఘటనలు అతని కలచివేశాయి. చిన్నప్పటి నుంచి తను చూసిన నిరుపేదలు, అనాథలు, అంధులకు ఏదో ఒక సాయం చేయాలనే తపన తరువాత అతణ్ని వెంటాడేది. దీంతో 2018 జనవరిలో 'లవ్ టు సర్వ్ ఫౌండేషన్' ను తన స్నేహితులతో కలిసి ప్రారంభించారు. సుమారు 200 మంది తమను సంప్రదించుకున్న దానిలో కొంత అన్నార్తులకు తోడుగా అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన సేవ కార్యక్రమాలను స్థానికంగానే కాకుండా కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లోనూ చేపడుతున్నారు. అనాథాశ్రమాల్లోని చిన్నారులకు దుస్తులు, కిరాణా సామగ్రి, నిరుపేద విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ కిట్స్, అత్యవసర సమయాల్లో శస్త్రచికిత్సలు, రక్తదానం చేయడం వంటి విషయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కరోనా సమయంలో మాస్కుల పంపిణీ, చిన్నారుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా చేతిరాత, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నారు.

అన్నార్తులకు భోజనం అందిస్తున్న లవ్ టు సర్వ్ సభ్యులు

వృద్ధులను ఆదుకోవాలన్న సంకల్పంతో..

నిరుపేదలకు తోడై ఉండాలన్న సంకల్పంతో రాయవరం మండలం పసలపూడికి చెందిన చిన్నం వెంకట పుల్లేశ్వరరావు 2016లో 'హెల్పింగ్ హ్యాండ్ మినిస్ట్రీస్' సేవా సంస్థను ప్రారంభించారు. 50 మంది సభ్యులతో గ్రామంలోని ఆసరాలేని 50 మంది వృద్ధులకు ప్రతినెలా బియ్యం, నిత్యావసర వస్తువులను అందిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కనీసం చిన్నపాటి పనులు చేసుకోలేక, సంపాదన లేక ఆకలితో అలమటిస్తున్న వృద్ధులను ఆదుకోవాలన్న సంకల్పంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, దీనికి సంస్థ సభ్యులతో పాటు దాతల సహకారం మరువలేనిదంటున్నారు పుల్లేశ్వరరావు.

పసలపూడిలో నిరుపేదలకు బియ్యం పంచిపెడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ మినిస్ట్రీస్ సంస్థ సభ్యులు

శరవేగంగా నీటి ట్యాంకు నిర్మాణం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట బురుగుంట చెరువు వద్దగల నీటి ట్యాంకు కూలిపోయి నెలరోజులు దాటిపోవడంతో మరమ్మతు పనులు వేగం చేశారు. సిమెంటు డూమ్ పూర్తిగా పడగొట్టి దానిపై తేలిక పాటి పోలీ కార్బన్ గొట్టాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ట్యాంకు పైభాగంలో సాలి గూడు ఆకారంలో డూము తయారు చేస్తున్నారు. వెల్డింగ్ పెయింటింగ్ పనులు పూర్తయిన తరువాత దానిపై రేకులు ఏర్పాటు చేయనున్నారు. ఈ నెలాఖరులోగా ట్యాంకు పనులు పూర్తి కానున్నట్లు డీఈ కె.శ్రీనివాస్ తెలిపారు.

వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికులు

ద్రాక్షారామ ఆరోగ్యకేంద్రం ఆవరణలో...

ద్రాక్షారామ: ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకు నిర్మాణపనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం గ్రామసర్పంచి కొత్తపల్లి అరుణ వచ్చి పనులను పరిశీలించారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా దాదాపు రెండేళ్లక్రితం ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతుండటంతో మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు విన్నవించగా సంబంధిత కాంట్రాక్టరును మార్పించి నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా సహకరించారని ఆమె వివరించారు. లక్షలీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంకు నిర్మాణం పూర్తయితే చాలా వరకు రక్షిత మంచినీటి కొరత తీరిపోతుందని ఆమె తెలిపారు. మరో నెలరోజుల్లో పనులు తుదిదశకు చేరుకుంటాయన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కార్యక్రమంలో ఎంపీ బోస్, గాదంశెట్టి శ్రీధర్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి సూర్యప్రకాష్ తదితరులు పేర్కొన్నారు. రామచంద్రపురం వైకాపా కార్యాలయంలో పట్టణ వైకాపా అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీధర్ అధ్యక్షతన 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమం జరిగింది. బోస్, సూర్యప్రకాష్ మాట్లాడారు. వార్డులు, గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కుడుపూడి శ్రీనివాస్‌రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ లేక అగచాట్లు

రామచంద్రపురం పట్టణంలోని రాజగోపాల్ సెంటర్‌లో సాయంత్రం సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అటు ద్రాక్షారామ, ఇటు కాకినాడ, మరో పక్క మండపేట ప్రాంతాలకు వెళ్లే మూడు రోడ్లు కలయిక కావడంతో వాహనాలు రద్దీ విపరీతంగా ఉంటుంది. అటువంటి ప్రాంతంలో మధ్యాహ్న సమయంలో లేకపోయినా కనీసం సాయంత్రమైనా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు. దీనిపై ఎస్.ఐ నాగేశ్వరరావును వివరణ కోరగా రాజగోపాల్ సెంటర్లో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఉంచుతామని సమాధానమిచ్చారు.

– న్యూస్‌టుడే, రామచంద్రపురం

ఉపాధ్యాయులకు సన్మానం

ద్రాక్షారామ: కాపవరం ఉన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లు ఉపాధ్యాయురాలిగా పనిచేసి వెంకటాయపాలెం ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన నండూరి నాగలక్ష్మిని, మరో ఉపాధ్యాయుడు పోతంశెట్టి మధుమోహన్‌లను కాపవరం గ్రామ ప్రజలు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సర్పంచి యనమదల మంగాదేవి, ఎంపీటీసీ సభ్యుడు రెడ్నం సతీష్, విద్యాకమిటీ ఛైర్మన్ గీసాల వీరవెంకట రామ్‌ప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రిషి

రామచంద్రపురం, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కల రిష్వంత్‌రాయ్ పేరు ఖరారు చేస్తూ పార్టీ నాయకత్వం గురువారం లేఖ విడుదల చేసింది. ఈ వారంలోనే రిషిని మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రకటిస్తూ అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేయనుందని సమాచారం.

రిష్వంత్‌రాయ్(రిషి)

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

మండపేట, న్యూస్‌టుడే: అమరావతిలో పొట్టిశ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు 6.8 ఎకరాల స్థలం కేటాయించడంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతులమీదుగా భూమి కేటాయింపు పత్రాలను అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు డూండి రాకేష్‌కు అందజేశారు. ట్రస్టు ద్వారా పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పెదకాలువ వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లా అధ్యక్షుడు వాకచర్ల వీరవెంకట సత్యనారాయణగుప్తా, ఉపాధ్యక్షుడు కంచర్ల వీరవెంకట ప్రసాద్, పీఆర్వో నాళం కిట్టు, కాళ్లకూరి శ్రీనివాస్, కేశవరపు శ్రీనివాసరావు, మద్దుల సుబ్బారావు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

గోగులాంబకు సారె సమర్పణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఓదూరు గ్రామదేవత గోగులాంబ అమ్మవారికి ఆషాఢం పురస్కరించుకొని గురువారం గ్రామస్థులు సారె సమర్పించారు. మహిళలు మేళ తాళాలతో పెద్ద సంఖ్యలో బయలుదేరి ఆలయానికి చేరుకున్నారు. పసుపు, కుంకుమ, స్వీట్లు, పండ్లు అమ్మవారికి సమర్పించారు. మాజీ సర్పంచి కొండేపూడి జానకిరామయ్య, తెదేపా నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, వింజమళ్ల శ్రీనివాస్, బుంగ అప్పారావు పాల్గొన్నారు.

ఆలయానికి సారె తీసుకొచ్చిన మహిళలు

వైభవంగా అమ్మవారి వేడుక

కాజులూరు: కాజులూరు మండలం శలపాక శివారు డేగలపేటలో గ్రామదేవతగా కొలువైన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి సారె వేడుక గురువారం గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకంబరిగా అలంకరించారు. మేళతాళాలతో సలివిడి పానకాలు, పిండి వంటలు, చీరలు, రవికలతో గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. అనంతరం సలాది వీరభద్రరావు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

శాకంబరిగా మహాలక్ష్మీ

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశ ఉత్సవాలు

యానాం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26లో కొత్తగా చేరిన ఈసీఈ, సీఎస్ఈ, సివిల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రవేశ ఉత్సవాల్లో భాగంగా నైపుణ్యాభివృద్ధిపై గురువారం కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టీపీ బాలరాజుస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉన్నతి ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ స్కిల్‌హబ్ వక్త వి.చంద్రశేఖర్ వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సాఫ్ట్ స్కిల్స్ అంశంపై 40 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొన్న 30 మంది సీనియర్ విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. మరో ఐదు రోజులు పాటు ప్రవేశ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

ఇమాం హుస్సేన్ బలిదానమే ఇస్లాం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఇమాం హుస్సేన్ వారి పరివారము 72 మంది బలిదాన ఫలితమే ఇస్లాం మతమని, వారి వీరమరణం ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం మతం వ్యాప్తి చెందిందని లక్‌నవూ నుంచి వచ్చిన మత గురువు మౌలానా మొహమ్మద్ షంసీ సాహెబ్ వివరించారు. గురువారం ఇమాం హుస్సేన్ దహాం(10వ రోజుదినం) కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యంత విషాదంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం అంటే ప్రాణ త్యాగానికి నిర్వచనమని అమాయకులు ప్రాణాలు బలితీసుకోవడం కాదని అన్నారు. సాయంత్రం 6గంటలకు ఆగావారి వీధిలో ఉన్న అబ్బాస్ పీర్లను మౌలా పంజీషా వరకు ఊరేగించి ముస్లిం యువకులు, వృద్ధులు, పిల్లలు మాతంతో రక్తతర్పణం చేశారు.

ద్రాక్షారామలో ఊరేగిస్తున్న పీర్లు

ఆరోగ్యకర బాల్యానికి ప్రభుత్వ భరోసా

✦ విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు, చికిత్సకు కార్యాచరణ

రాయవరం, న్యూస్‌టుడే: ఆట, పాటలతో ఆరోగ్యకరంగా ఎదగాల్సిన బాల్యం అనారోగ్యం బారిన పడుతోంది. ముఖ్యంగా పాఠశాలలో తరగతులు పూర్తయిన అనంతరం ఆటలకు దూరంగా ఉండటం, అతిగా చరవాణుల వినియోగం, ఆహారం సక్రమంగా తీసుకోకపోవడంతో విద్యార్థులు పలు రకాల రుగ్మతలకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యాన్ని అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష కార్యక్రమానికి సంయుక్తంగా శ్రీకారం చుట్టాయి. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించనున్నాయి. అత్యవసర వైద్యసేవలు అవసరమైతే ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా మందులు, శస్త్రచికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇలా

మండలం	ఫౌండేషన్	బేసిక్	ప్రాథమిక	యూపీ	ఉన్నత	హైస్కూల్ ప్లస్	ప్రభుత్వ కళాశాలలు
మండపేట	15	26	14	1	12	1	1
కపిలేశ్వరపురం	8	22	8	4	7	2	–
రాయవరం	7	21	7	2	7	1	1
రామచంద్రపురం	6	41	18	5	14	1	2
కె.గంగవరం	4	48	11	1	11	1	1

సత్వరమే గుర్తించి చికిత్సలు..

చిన్నారులకు పుట్టుకతో సంక్రమించే ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి వాటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం చాలా మంది విద్యార్థులకు కంటి చూపు లోపం, తలనొప్పి, రక్తహీనత, ఆయాసం, చర్మ సంబంధిత వ్యాధులు, పోషకాహార లోపంతో ఇబ్బందులు పడుతున్నారు. వీటి తీవ్రత పెరిగే వరకు సమస్య తెలియకపోవడం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. బాలల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమం మండలాల వారీగా అన్ని పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి.

ఏర్పాట్లు చేశాం..

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లోని కె.గంగవరం, రామచంద్రపురం, రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట గ్రామీణ మండలాల్లో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు సీహెచ్‌సీ, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక ప్రాంతీయ వైద్యశాలలు ఉన్నాయి. వీటిలో పని చేస్తున్న వైద్య సిబ్బందికి అధికారులు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. అవసరం మేరకు పీహెచ్‌సీ, జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తారు. పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లు చేశాం.

– వి.అనిరూద్, రాయవరం పీహెచ్‌సీ వైద్యాధికారి

సహకార సంఘాలకు పునరుజ్జీవం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: సహకార సంఘాల వ్యవస్థకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పునరుజ్జీవనం లభించిందని తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలోని చోడవరం, ఉండూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల త్రిసభ్యకమిటీలు ప్రమాణస్వీకార మహోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉండూరు పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా మేడిశెట్టి రాధాకృష్ణమూర్తి, సభ్యులుగా చోడిశెట్టి వీరభద్రరావు, రాయుడు లోవప్రసాద్‌లు ప్రమాణస్వీకారం చేశారు. చోడవరం పీఏసీఎస్ త్రిసభ్యకమిటీ ఛైర్మన్‌గా నూనె లక్ష్మయ్య, సభ్యులుగా రెడ్డి వీరరాఘవులు, చాటికల రామదాసు ప్రమాణస్వీకారం చేశారు. వీరికి సత్యం నియామయపత్రాలు అందజేసి అభినందించారు. కొత్తపల్లి శ్రీనుబాబు, చింతపల్లి వీరభద్రరావు పాల్గొన్నారు.



చోడవరంలో ఛైర్‌పర్సన్‌కు నియామకపత్రం అందజేస్తున్న సత్యం

కె.గంగవరం అధ్యక్షుడిగా సత్యనారాయణ..

పామర్రు: కె.గంగవరంలో సొసైటీ అధ్యక్షుడిగా నేమాని సత్యనారాయణ (పిండికొట్టు సత్తిబాబు) నియమితులై గురువారం ప్రమాణస్వీకారం చేశారు. వాసంశెట్టి సత్యం, జనసేన మండలాధ్యక్షుడు చిర్రా రాజకుమార్, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎన్.సత్యనారాయణమూర్తి, గంగాపాత్రుల బాబు, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు. * కుడుపూరు సొసైటీ అధ్యక్షుడిగా పత్తి సూర్యనారాయణ నియమితులయ్యారు. సభ్యులుగా మేడిశెట్టి శ్రీనివాసరావు, మాకినీడి సత్యనారాయణ చౌదరిలు ఎంపికయ్యారు. పప్పుల శ్రీనుబాబు, చిక్కాల దొరబాబు, నందికోళ్ల నాగేంద్ర, నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొని కార్యవర్గాన్ని అభినందించారు.

మాట్లాడుతున్న నేమాని సత్యనారాయణ

రామచంద్రపురం ఎల్ఎస్‌సీఎస్ సొసైటీ ఛైర్మన్‌గా ఫణి

రామచంద్రపురం: రామచంద్రపురం పిల్లా సూర్యారావు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పిల్లా సత్యనారాయణ ఫణి, సభ్యులుగా ముమ్మారెడ్డి పద్మశ్రీ, పోలిశెట్టి వెంకటరమణలు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. వాసంశెట్టి సత్యం, గరిగిపాటి సూర్యనారాయణ తదితరుల సమక్షంలో ఈ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వుండవిల్లి శివ, చింతపల్లి అర్జున్, ప్రముఖ న్యాయవాది పిల్లా సూర్యప్రకాష్‌రావు, జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, గన్నమని చక్రవర్తి, చెలికాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

వెదురుపాక సహకార సంఘ అధ్యక్షుడిగా గణేష్

రాయవరం: మండలంలోని వెదురుపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా వి.సావరం గ్రామానికి చెందిన పిల్లి గణేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం గణేశ్వరరావు మాట్లాడుతూ సంఘ అధ్యక్షుడిగా తనతో పాటు సభ్యులుగా రాయవరానికి చెందిన నల్లమిల్లి రాజేష్‌రెడ్డి, నదురుబాదకు చెందిన తేగల గోపిని ఎంపిక చేశారన్నారు.

పిల్లి గణేశ్వరరావు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలం పరిధిలోని కేశవరం, తాపేశ్వరం, ద్వారపూడి సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఏఈ కె.రత్నాలరావు తెలిపారు. సాధారణ మరమ్మతులు, చెట్టు కొమ్మల తొలగింపులో భాగంగా కేశవరం, తాపేశ్వరం పరిధి వెలగతోడు, మెర్నిపాడు, పాలతోడు, ఇప్పనపాడు, ద్వారపూడి గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

ద్వారపూడి, న్యూస్‌టుడే: బూత్ లెవల్ అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండపేట నియోజకవర్గానికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు నమోదు అధికారి పి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షకుడు నాగం నాగశివ ఎన్నికల విధులు, బాధ్యతలు, ఫారములపై మాట్లాడారు. బూత్ లెవల్ అధికారులు ఎన్నికల విధుల్లో అలసత్వం వహించరాదని, చట్టాలు, సెక్షన్లపై అవగాహన కలిగి ఉండాలని ఓటరు నమోదు అధికారి అన్నారు. అనంతరం బీఎల్వోలతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ పి.తేజేశ్వరరావు, మెహెర్‌బాబా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఓటరు నమోదు అధికారి పి.కృష్ణమూర్తి

రైతుబజారు ఉండగా.. రోడ్డుపై దుకాణాలా?

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలో గత నెలలోనే రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెంకన్నబాబు ఆలయం వద్ద రైతుబజారుని ప్రారంభించారు. రైతులంతా కూరగాయలు అమ్ముకోవచ్చుని షాపులు కేటాయించారు. అయితే బుధవారం రామచంద్రపురం పట్టణంలోని పాతబస్టాండ్ ఎదురుగా సూర్యాసినీమ్యాక్స్ పక్కనే శీలంవారి సావరం ప్రాంతానికి చెందిన రైతు రోడ్డుపక్కనే కూరగాయలు విక్రయించే షాపును ఏర్పాటు చేశారు. ఈ విషయమై పలువురు ప్రశ్నించగా రైతుబజారులో కూరల చోరీ జరుగుతుందని తనకు ఇప్పటివరకు రూ.25వేలు నష్టం జరిగిందన్నారు. చేసేది లేక అక్కడ ఖాళీ చేసి తిరిగి రోడ్డుపక్కకు షాపు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజును వివరణ కోరగా రైతుబజారులో వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసేలా ఆశాఖాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు.

పాత బస్టాండ్ సమీపంలో రోడ్డుపై వ్యాపారం చేస్తున్న రైతు

ప్రమాదకరంగా ఫ్యూజు బాక్సు

మండపేట మెయిన్‌రోడ్డు పరిధి టీచర్స్ వీధిలో లైట్లకు సంబంధించిన ఫ్యూజు బాక్సు చేతికి తగిలే ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. నడిచి వెళ్లేవారు పొరపాటున దానిపై చేయి వేసినా ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. అది కూడా ఇనుప స్తంభంపై ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో షార్ట్‌సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు తెలిపారు.

– న్యూస్‌టుడే, మండపేట

నేడు వైకాపా ఆధ్వర్యంలో సమావేశం

మండపేట: స్థానిక సూర్యకన్వెన్షన్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయం ద్వారా తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొంటారన్నారు.

(c) eenadu

ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు: జేసీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఈ నెల 21న ప్రారంభించనున్నట్లు జేసీ చిన్నరాముడు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజమహేంద్రవరం గ్రామీణంలోని ధవళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 21న వర్చువల్ విధానంలో లేదా ప్రత్యక్షంగా హాజరై ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇన్నోవేషన్ హబ్ భవనం వద్ద ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. గ్రీన్‌కో నేతృత్వంలో నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. సీఎం నేరుగా హాజరైతే దానికనుగుణంగా అన్ని శాఖలను సన్నద్ధం చేస్తున్నామన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భవిష్యనిధిలోనూ కిరికిరి..?

అన్నవరం: అన్నవరం ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపులో గుత్తేదారు మోసానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. సిబ్బంది ఖాతాల్లో ఈపీఎఫ్ జమకాలేదనే ఫిర్యాదుతో విషయం బయటకొచ్చింది. **అసలేం జరిగిందంటే..:** పారిశుద్ధ్య సేవలకు మార్చి 1 నుంచి గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా 349 మంది సిబ్బందిని తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. నెలకు రూ.52 లక్షలు దేవస్థానం చెల్లిస్తుంది. గుత్తేదారు 16.25 శాతం ఈపీఎఫ్‌గా సిబ్బంది పేరుమీద జమ చేయాలి. గుత్తేదారు మే వరకు చలానాలు అందించి దేవస్థానం నుంచి రూ.1.60 కోట్ల బిల్లు మొత్తాన్ని పొందారు. ఈవోకు సిబ్బంది నుంచి ఫిర్యాదు అందడంతో చలానాలు సరైనవి కావని తేలింది. ఆడిటింగ్ వ్యవస్థ సరిగా లేదు. ఈవో సుబ్బారావు మాట్లాడుతూ.. చలానాలు, కార్మికుల ఖాతాలు పరిశీలిస్తున్నాం. ఈపీఎఫ్, కార్మిక శాఖ అధికారులు పరిశీలన చేయాలని కోరాం. తాము ఎటువంటి మోసానికి పాల్పడలేదని కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్ యాజమాన్యం 'న్యూస్‌టుడే'కు ఫోన్‌లో తెలిపారు.

స్వచ్ఛతతో మెరిసి.. ర్యాంకుతో మురిసి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో 19, రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : స్వచ్ఛ భారత్ లక్ష్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత ర్యాంకులను విడుదల చేసింది. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో 19వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించింది. మూడు లక్షల నుంచి పది లక్షల లోపు జనాభా కలిగిన నగరాల్లో రాష్ట్రంలో మొదటి 20 లోపు ర్యాంకు సాధించిన వాటిల్లో రాజమహేంద్రవరం ఉన్నత స్థానం సంపాదించింది. మొత్తం రెండువేలకు పైగా నగరాలు స్వచ్ఛత ర్యాంకులకు పోటీ పడ్డాయి. 12,500 మార్కులకు గాను 2024 ఏడాదిలో స్వచ్ఛ మార్కులు లక్ష్యంగా నిర్దేశించగా, 10,017 మార్కులు సాధించగలిగింది.

శుభ్రం చేస్తున్న సిబ్బంది (పాత చిత్రం)

అర్బన్ పరిధిలో

గృహాలు	1,12,780
ప్రతి రోజు సేకరించే చెత్త	160 మెట్రిక్ టన్నులు
సచివాలయాలు	96
పారిశుద్ధ్య సిబ్బంది	1400

చెత్త నిర్వహణలో ప్రత్యేకత

ముఖ్యంగా ఇంటింటా చెత్త సేకరణకు 800, బహిరంగ మల మూత్ర విసర్జన నిషేధం అమలుకు 1000 చొప్పున మార్కులు వచ్చాయి. ఇక నగరంలో స్వచ్ఛత నిర్వహణ, చెత్త సేకరణ, రీసైక్లింగ్, సేంద్రియ ఎరువు తయారీ వంటి అంశాలకు 8217 మార్కులు వచ్చాయి. ఇటీవల స్వచ్ఛత అవార్డుల్లో భాగంగా రాజమహేంద్రవరానికి ప్రత్యేక మినిస్టీరియల్ అవార్డు ప్రకటించిన విషయం విదితమే. కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ (ఎఫ్ఏసి) ప్రశాంతి, మున్సిపల్ ఆరోగ్యాధికారిణి వినూత్న తదితరులు గురువారం దిల్లీలో అవార్డు అందుకున్నారు. ఇక్కడ జరిగిన వేదికపైనే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటించారు.

దిల్లీలో అవార్డు తీసుకొంటున్న కలెక్టర్ ప్రశాంతి, మున్సిపల్ ఆరోగ్యాధికారిణి వినూత్న తదితరులు

మరింత ముందుకు

గతంలో వచ్చినవి పరిశీలిస్తే ఈ సారి నగరం మరింత మెరుగైన ర్యాంకు సాధించింది. 2020లో స్వచ్ఛత ర్యాంకు 51 కాగా, 21లో 41, 22లో 97, 23లో 59 చొప్పున వచ్చాయి. ఈ సారి మొదటి 30లోపు ర్యాంకు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించగా 20 లోపు సాధించడం విశేషం.

నగర జనాభా నాలుగున్నర లక్షలపైనే ఉన్నారు. 23 మురికివాడ ప్రాంతాలు ఉన్నాయి. మురికినీరు నేరుగా గోదావరిలో కలుస్తుంది. కాలువల్లో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త చెదారం అంతా నదిలో కలుస్తుంది. ఈ నేపథ్యంలో నదీ తీర ప్రాంతంలో ప్లాస్టిక్

ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం

నిషేధం అమలు చేయడంతో నగరంలో చాలా వరకూ చెత్త భారం తగ్గింది. నదిలో కలిసే మురికినీటిని శుద్ధి చేసి చెత్త వేరుచేస్తున్నారు. ఇక ఇంటింటా చెత్త సేకరణలో వచ్చే తడి చెత్తను రీ-సైక్లింగ్ చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేస్తున్నారు. అలాంటివి నగరంలో ఎనిమిది యూనిట్లు ఉన్నాయి. విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్ తరహాలో రాత్రి పూట పారిశుద్ధ్య పనులు చేపట్టడం వల్ల నగర పరిశుభ్రత సాధ్యమైంది.

అంధకారంలో వదిలేశారు!

ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల దుస్థితి

ఈనాడు, రాజమహేంద్రవరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 16, 216ఏలపై ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నా నియంత్రణకు అడుగులు పడడంలేదు. మూడు నెలలకోసారి రహదారి భద్రత సమావేశాలు నిర్వహిస్తున్నా ఆ నిర్ణయాలు అమలవడంలేదు. అధిక శాతం ప్రమాదాలు రాత్రివేళల్లోనే.. హైవేలపై కనీసం దీపాలు వేయలేని పరిస్థితి. మలుపులు, కూడళ్ల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. మొత్తంగా 104 ప్రమాదకర ప్రదేశాలున్నాయి.

532 సౌర దీపాలు ఏమయ్యాయి?

తూర్పుగోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో సుమారు 377 కి.మీ మేర (రాజమహేంద్రవరం ఎన్‌హెచ్ పీడీ పరిధి) జాతీయ రహదారులు ఉన్నాయి. వాటిపై 64 ప్రమాద ప్రదేశాలు, 40 బ్లాక్‌స్పాట్లు కనిపిస్తాయి. ఆయాచోట్ల రూ.13 కోట్లతో 532 సౌర దీపాల ఏర్పాటుకు జనవరిలోనే నిర్ణయించినా నేటికీ టెండర్ల దశ దాటలేదు. మూడునెలల క్రితం రాజమహేంద్రవరంలో నిర్వహించిన రహదారి భద్రత సమావేశంలోనూ చర్చకు వచ్చినా చర్యలు లేవు.

దేవరపల్లి మండలం కృష్ణంపాలెం వద్ద హైవేపై చీకటి

పరిశీలన

ఎన్‌హెచ్ 16లో ఇవీ ప్రమాదకర ప్రదేశాలు

జాతీయ రహదారి 16పై అనకాపల్లి నుంచి అన్నవరం మధ్యలో 27 ప్రమాద ప్రదేశాలున్నాయి. అన్నవరం డిగ్రీ కళాశాల, మండపం సెంటర్ నుంచి గుడి వరకు 100 మీటర్ల పరిధి.. టి.తిమ్మాపురం, అన్నవరం ఆర్చ్ వద్ద ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. • అన్నవరం-దివాన్‌చెరువు మధ్యలో 19 ప్రదేశాలు ఉన్నాయి. అవి: వెన్నుపూడి కూడలి, ధర్మవరం శివారు, రాచపల్లి క్రాస్ రోడ్డు, ప్రత్తిపాడు సంతోషిమాత ఆలయం..చిన్నింపేట, ఎర్రవరం, కృష్ణవరం, తాళ్లూరు దాబా, కత్తిపూడి పెట్రోల్‌బంక్, గండేపల్లి, నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంతాలు. • కొవ్వూరు- దేవరపల్లి- గుండుగొలను సెక్షన్‌లో పుల్లలపాడు పెట్రోలు బంక్, కప్పలగుంట వే‌బ్రిడ్జి, గున్నంపల్లి, బుట్టాయిగూడెం, సీతంపేట, డైమండ్ జంక్షన్ ఉన్నాయి. • దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద 14 దీపాలు ఉంటే ఆరు వెలగడం లేదు. కొత్తగూడెం దిగువ ప్రాంతం, గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి యాదవోలు వరకు అంధకారమే.

216ఏలో ఎక్కడెక్కడంటే..

దివాన్‌చెరువు-సిద్ధాంతం, బుర్రిలంక, కడియపులంక, పొట్టిలంక సెంటర్, చొప్పెళ్ల, జొన్నాడ ఆంజనేయస్వామి గుడి, దివాన్‌చెరువు పండ్ల మార్కెట్, ఆటోనగర్, హౌసింగ్‌బోర్డు కూడలి, బొమ్మూరు, ఆలమూరు, రావులపాడు

• ఎన్‌హెచ్ 216లో కత్తిపూడి - కాకినాడ బైపాస్ పరిధిలో విరివాడ వద్ద ఎక్కువ ఘటనలు జరుగుతున్నాయి. • కోనసీమ జిల్లా పరిధిలో 216 రహదారిపై ఎక్కడా దీపాలు లేవు.

31న టెండర్లు తెరుస్తాం..

జాతీయ రహదారులపై సౌర దీపాల ఏర్పాటుకు టెండర్ల గడువు ఈనెల 30తో ముగుస్తుంది. 31న తెరిచిన తరువాత ఏజెన్సీని ఖరారు చేసి ఒప్పందం చేసుకోవాల్సి ఉంది. అక్టోబరు నాటికి పనులు ప్రారంభిస్తాం.

-రోహిత్‌కుమార్, ఎన్‌హెచ్ పీడీ (ఎఫ్ఏసీ), రాజమహేంద్రవరం

కార్పొరేట్‌కు దీటుగా.. జీజీహెచ్

అందుబాటులో ఆధునిక వైద్యం

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

వైద్యం.. ప్రస్తుతం అత్యంత ఖరీదుగా మారిపోయింది. కార్పొరేట్ ఆస్పత్రుల్లోనే మెరుగైన చికిత్స అందుతుందన్న ఆలోచనలతో చాలా మంది వాటిని ఆశ్రయించి ఆర్థికంగా కుదేలవుతున్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఇక్కడ కార్పొరేట్ ఆస్పత్రుల మాదిరి స్పెషాలిటీ వైద్య చికిత్స అందిస్తున్నారు. రోగులకు అవగాహన లేక వీటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. వీటికి సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరుతున్నారు.

ఊబకాయం నుంచి క్యాన్సర్ వరకు చికిత్స

జీజీహెచ్‌లో విభాగాలుగా ప్రారంభించి సేవలందిస్తున్నారు. మరికొన్నింటిని ఓపీ ప్రాతిపదికన చూస్తున్నారు. గతేడాది జీజీహెచ్‌లో న్యూరాలజీ, న్యూరో సర్జరీ, ఆంకాలజీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. వాటితో పాటు జీవన విధానంలో మార్పుల కారణంగా వచ్చే ఊబకాయం, బీపీ, మధుమేహం, పోషకాహార లోపం వంటి వ్యాధులకు చికిత్స, అవగాహన కల్పించడానికి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభించారు. స్క్రీనింగ్ చేసి ముందే క్యాన్సర్‌ను గుర్తిస్తున్నారు. చికిత్సకు ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం యూరాలజీ సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు కూడా అందిస్తున్నారు. కొత్తగా ఇద్దరు వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు.

రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

ఏ సేవలు.. ఎప్పుడు.. ఎక్కడ..

• ఉదర సంబంధిత వ్యాధులకు ఇద్దరు యూరాలజిస్టులు ఉన్నారు. బుధ, శుక్రవారాల్లో జీజీహెచ్ మొదటి అంతస్తులోని 45వ నంబరు గదిలో ఓపీ సేవలకు అందుబాటులో ఉంటారు. మిగిలిన రోజుల్లో ఉంటున్నా వారిని ప్రత్యేకంగా విభాగం కేటాయించకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురవుతోంది.

• ఊబకాయం, పోషకాహార లోపం, బీపీ, మధుమేహం వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులతో బాధ పడేవారు ఓపీ గది నంబరు 222లో సంప్రదించవచ్చు. సోమ, బుధవారాల్లో ఈ సేవలందుతాయి.

• క్యాన్సర్ మహమ్మారిని ముందస్తుగా గుర్తించడానికి ప్రివెంటివ్ ఆంకాలజీ పేరిట జీజీహెచ్‌లో ఓపీ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఎన్‌సీడీ సర్వేలో వ్యాధి లక్షణాలున్న అనుమానితులను వైద్య సిబ్బంది ఇక్కడకు పంపితే ప్రాథమిక వైద్య పరీక్షలు చేస్తున్నారు. జీజీహెచ్ దిగువ అంతస్తులోని ఓపీ గది నంబరు 222లో మంగళ, గురువారాల్లో ఈ సేవలందుతాయి.

• సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలైన న్యూరో, న్యూరో సర్జరీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ వైద్య విభాగాలు గతేడాదే ప్రారంభించారు. మంగళ, గురు, శనివారాల్లో న్యూరాలజీ సేవలు మొదటి అంతస్తు 45 ఏ గదిలో అందుబాటులో ఉంటాయి. సోమ, బుధ, శుక్రవారాలు న్యూరో సర్జరీ సేవలు 45 బి గదిలో, మంగళ, గురు, శనివారాల్లో సర్జికల్ ఆంకాలజీ 45 డి, సోమ, బుధ, శుక్రవారాల్లో ఆంకాలజీ సేవలు 45 సి ఓపీ గదుల్లో అందిస్తున్నారు.

గంజాయి కేసులను వేగంగా దర్యాప్తు చేయండి : ఎస్పీ

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): గంజాయి కేసులను నిందితులపై ఉక్కుపాదం మోపేందుకు జిల్లా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. కేసుల నమోదు, విచారణ, అరెస్టులు, ఛార్జిషీట్ దాఖలు తదితర అంశాలపై జిల్లాలోని పోలీసు అధికారులకు ఎస్పీ నరసింహకిశోర్ దిశానిర్దేశం చేశారు. నిందితుల అరెస్టు, కోర్టులో హాజరుపర్చడంలో జాప్యం తగదని.. అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. గంజాయి కేసుల పురోగతిపై జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న నరసింహకిశోర్

క్రీడల అభివృద్ధికి కృషి: ఎంపీ

సర్పవరం జంక్షన్(కరప), న్యూస్‌టుడే: ఖేలో ఇండియా కింద కాకినాడలో క్రీడల అభివృద్ధికి సహకరించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబునాయుడుతోపాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులతో కలిసి క్రీడల మంత్రి మాండవీయను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో క్రీడల అభివృద్ధిపై చర్చించినట్లు ఎంపీ పేర్కొన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా 'ఖేలో ఇండియా' కింద జిల్లా కేంద్రం కాకినాడలోని మైదానంలో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు.

సిబ్బందిని బదిలీ చేయాల్సిందే..

కమిషనర్‌కు మెమో జారీ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలిక, గొల్లప్రోలు నగర పంచాయతీలో ఉద్యోగులకు బదిలీ చేయడంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడ చేరేందుకు వచ్చినవారిని చేర్చుకోవాల్సి ఉండగా.. కమిషనర్ కనకారావు నిరాకరించారు. జూన్‌లో సాధారణ బదిలీల్లో భాగంగా పురపాలికల్లో బదిలీల ప్రక్రియ జరిగింది. కమిషనర్ నిరాకరణతో అప్పటినుంచి దాదాపు 14 మంది విధుల్లో చేరకుండా ఉండిపోయారు. వారిని చేర్చుకోవాలని ఆర్డీ సూచించినా కమిషనర్ పట్టించుకోలేదు. వారికి జీతాలు చెల్లించకపోవడంతో ఇబ్బందిపడుతూ ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. దీనిపై సీడీఎంఏ నుంచి వారిని విధుల్లో చేర్చుకోవాలని, బదిలీకి అనుమతి ఇవ్వడంతోపాటు, ఇప్పటివరకు ఎందుకిలా చేశారో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని మెమో జారీ చేశారు. ఈ విషయాన్ని కమిషనర్ కనకారావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

నరసన్న ఆలయం.. సమస్యలే ఆసాంతం

కోరుకొండ, న్యూస్‌టుడే: ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి క్షేత్రం సమస్యల వలయంలో ఉంది. ఇక్కడ స్వామి స్వయంభూ కావడం, ఎత్తైన కొండపై వెలియడంతో దర్శనం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కోరుకొండ వస్తున్నారు. ఈ క్రమంలో కొండెక్కాలంటే భక్తులు భయాందోళన చెందుతున్నారు. తాగునీరు సక్రమంగా అందట్లేదన్న విమర్శలు ఉన్నాయి. కింద నుంచి పైకి వెళ్లే క్రమంలో కొన్ని సందర్భాల్లో భక్తులపై కోతులు దాడులు చేస్తున్నాయి. వారి వస్తువులు, సంచులు, కొబ్బరి కాయలు, అరటి పండ్లు వంటివి లాక్కుని పోతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఆలయంలో ఏర్పాట్లపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న వారికి కనీసం ప్రసాదం కూడా అందివ్వలేని దుస్థితిపై భక్తుల్లో అసహనం నెలకొంది. అన్నదానం విషయంలో కొత్తగా షెడ్డు నిర్మాణం చేపట్టినా భక్తుల రద్దీ దృష్ట్యా మరింత విస్తరించాల్సి ఉంది. భోజనాల సమయంలో షెడ్డులో కిక్కిరిసిపోతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి ప్రత్యేక రవాణా సౌకర్యం అందుబాటులో లేదు. యాత్రికులు బస చేసేందుకు తగిన వసతి ఏర్పాట్లు కల్పించలేదు. క్షేత్రానికి ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం లేదు. పెద్ద వాహనాలు అయితే ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు స్థలంలో పెట్టుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలను రహదారికి ఆనుకుని ఉంచడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతోంది.


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం

ఇబ్బందులపై దృష్టి సారిస్తాం..

ఆలయంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తాం. పార్కింగ్, అన్నదానం విషయాల్లో శ్రద్ధ వహిస్తాం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా చర్యలు చేపడతాం.

- రాంజీ, దేవస్థానం ఇన్‌ఛార్జి, కోరుకొండ

అప్పుడు భర్త.. ఇప్పుడు భార్య

రాజానగరం ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా వెంకటరమణమ్మ

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజానగరం మార్కెట్ యార్డు కమిటీ(ఏఎంసీ) ఛైర్పర్సన్ పదవి కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన తనకాల వెంకటరమణమ్మను వరించింది. ఆమె గృహిణి. ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. ఈమె భర్త తనకాల నాగేశ్వరరావు సీనియర్ తెదేపా నాయకుడు. జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రాజమహేంద్రవరం ఏఎంసీ ఛైర్మన్‌గా చేశారు. మరోసారి అదే కుటుంబానికి చెందిన వ్యక్తికే ఏఎంసీ ఛైర్మన్ పదవి దక్కడం విశేషం. అప్పుడు భర్త ఏఎంసీ ఛైర్మన్‌గా వ్యవహరించగా, ఇప్పుడు భార్య వ్యవహరించనున్నారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS

1.GUNTUR	4.KADAPA
2.E.GODAVRI	5.NELLORE
3.W.GODAVRI	6.ANANTAPUR

CONTACT
Supreme®
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

ఆరు ఏఎంసీలకు ఛైర్మన్ల భర్తీ

ఇప్పటివరకు 20 స్థానాలకు నియామకం

ఈనాడు, రాజమహేంద్రవరం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులను విడతలవారీగా భర్తీ చేస్తోంది. పార్టీకి విధేయులుగా ఉంటూ దీర్ఘకాలంగా సేవలందిస్తున్నవారికి ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 20 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు (ఏఎంసీ) ఛైర్మన్లను నియమించారు. గురువారం మరో ఆరు కమిటీలకు అధ్యక్షుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో అయిదు తెదేపా, ఒకటి జనసేనకు కేటాయించారు. తాజా జాబితాలో తెదేపాకు అమలాపురం-అధికారి జయవెంకటలక్ష్మి, నిడదవోలు-గాలింకి జిన్నాబాబు, రామచంద్రపురం-ఆకళ్ల రిష్వంత్ రాయ్ (రిషి), రాజానగరం-తనకాల వెంకటరమణమ్మ, సామర్లకోట-అండుగుల మణికుమారికి కేటాయించారు. ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన ఓ.భాగ్యశ్రీని ఎంపికచేశారు. ఇప్పటివరకు ప్రకటించిన 20 కమిటీల్లో తెదేపాకు 16, జనసేనకు 4 దక్కాయి. ఇప్పటికే కొందరు ప్రమాణ స్వీకారం చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో అనపర్తి, కోనసీమలో రాజోలు, కొత్తపేట (రావులపాలెం) ఏఎంసీలకు ఛైర్మన్లను నియమించాల్సి ఉంది.

ఎండుతున్న నారుమళ్లు.. రైతుల కంట కన్నీళ్లు..!

గోదావరి జలాలకు ఎదురుచూపులు

రాజానగరం, న్యూస్‌టుడే : చాగల్నాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన కాలువ ద్వారా గోదావరి జలాలు విడుదలవ్వక నారుమళ్లు ఎండిపోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎంతో ఆశతో నారుమళ్లు వేశారు. తీరా కాలువ ద్వారా నీళ్లు రాక ఆందోళనకు గురవుతున్నారు. 20 ఏళ్ల కిందట ప్రారంభించిన ఈ పథకం ద్వారా రాజమహేంద్రవరం గ్రామీణం, కోరుకొండ, రాజానగరం, రంగంపేట, బిక్కవోలు, అనపర్తి మండలాల్లోని సుమారు 35 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది లక్ష్యం. కానీ ఎప్పుడూ ఈ లక్ష్యాన్ని చేరుకోలేదు. ఇప్పటివరకు ప్రతి సీజన్‌లో సుమారుగా 10 వేల ఎకరాలకు మాత్రమే అందుతోంది.

నరేంద్రపురంలో బీటలు తీస్తున్న నారుమడి

మూడు లిఫ్టులు ఉన్నా..

గోదావరి ఒడ్డున కాతేరు వద్ద ఒక లిఫ్టు, కోలమూరు వద్ద రెండోది, పాలచర్ల వద్ద మూడో లిఫ్టు నిర్మించారు. ఒక్కో లిఫ్టులో మూడు పంపులు ఉన్నాయి. ఇవన్నీ ఒకేసారి పనిచేయక ఆశయం నెరవేరట్లేదు. మూడింట్లో ఏదో ఒకటి తరచూ మరమ్మతులకు గురవుతోంది. వీటిని పూర్తిస్థాయిలో బాగుచేయాలి.

రూ.కోటితో పూడికతీత..

గత అయిదేళ్లలో చాగల్నాడు కాలువ పూడికతీతకు నోచుకోకపోవడంతో కాలువ పొడవునా తూటుకాడ, పిచ్చిగడ్డి, మొక్కలు విపరీతంగా పెరిగాయి. దీంతో కాలువ పూడిపోయింది. ఇటీవల రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చొరవతో పూడికతీతకు రూ.కోటి మంజూరైంది. వీటితో పనులు చేపట్టారు. ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. సాధారణంగా జులైలో చాగల్నాడు ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేస్తారు. గత నెలలో కురిసిన వర్షాలకు చాగల్నాడు నుంచి నీరు వస్తుందనే నమ్మకంతో నారుమళ్లు వేశారు. తీరా రాకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. 'కాలువను నమ్ముకుని వేసుకున్న నారుమళ్లు ఎండిపోతున్నాయి. చాగల్నాడు కాలువకు గోదావరి జలాలను వెంటనే విడుదల చేయాలి. లేకపోతే రైతులు నష్టపోతారు.' అని నరేంద్రపురానికి చెందిన రైతు గట్టిం ఏసుబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

అయిదు రోజుల్లో విడుదల..

కాలువకు చెందిన పంప్‌హౌస్‌లో ఓ మోటారు పాడైంది. యుద్ధ ప్రాతిపదికన బాగు చేయిస్తున్నాం. నాలుగైదు రోజుల్లో సిద్ధం చేసి, నీరు విడుదల చేస్తాం.

- పురుషోత్తం దొర, డీఈఈ, చాగల్నాడు ఎత్తిపోతల పథకం

జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా జిల్లా మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు గురువారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి వచ్చే 15 వరకు ఎర్నాకులం-పాట్నా(06085) ప్రత్యేక రైలు నాలుగు సర్వీసులు, ఈ నెల 28 నుంచి వచ్చేనెల 18 వరకు పాట్నా-ఎర్నాకులం(06086) ప్రత్యేక రైలు నాలుగు సర్వీసులుగా నడుస్తుందని తెలిపారు. ఇవి రాజమహేంద్రవరం, సామర్లకోట రైల్వేస్టేషన్లలో ఆగుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ

మోహన తల్లిదండ్రులను పరామర్శిస్తున్న ఎంపీ పురందేశ్వరి, రుడా ఛైర్మన్ వెంకటరమణ చౌదరి

కడియం: చికిత్స పొందుతూ చిన్నారి డొక్కా మోహన మృతిచెందడం ఎంతగానో కలచివేసిందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కడియం మండలం మాధవరాయుడుపాలెం చైతన్యనగర్‌కు చెందిన డొక్కా ఈశ్వర్, ప్రవీణ దంపతులను రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి గురువారం ఆమె పరామర్శించారు. మోహన వైద్యానికి అవసరమైన రూ.16 కోట్ల ఇంజక్షన్ కోసం ప్రయత్నిస్తున్నామని, ఇంతలో ఇలా జరిగిందన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నియోజకవర్గ కన్వీనర్ ఆదిరెడ్డి శ్రీధర్, మండల అధ్యక్షుడు బోరుసు సుబ్రహ్మణ్యం, ముత్యం, దుర్గాప్రసాద్, దిగమంటి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని వినతి..

రాజానగరం: దివాన్‌చెరువులో ఇటీవల పడి నాలుగున్నరేళ్ల బాలుడు శ్రీను ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబాన్ని ఎంపీ పురందేశ్వరి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పరామర్శించారు. బాలుడి పేరు నిలిపేలా కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు. 20 ఏళ్లుగా సౌకర్యాలు లేకుండా పూరిగుడిసెల్లో నివసిస్తున్నామని, వర్షాకాలంలో ఇళ్లు మునిగిపోతున్నాయని స్థానికులు వాపోయారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని కోరారు. నాయకులు ఏ.పి.ఆర్.చౌదరి, కోనేరు గణపతిరావు, శివనాగరాజు, గంగిశెట్టి చంటిబాబు, మల్లిబాబు, బాబు రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

700 క్యూసెక్కుల నీరు విడుదల

గోదావరి నదికి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు తగ్గుముఖం పట్టింది. పోలవరం స్పిల్‌వే వద్ద 27.250 మీటర్లకు నీటి మట్టం చేరింది. దీంతో 1,15,362 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో గోదావరి ఎడమగట్టున సీతానగరం మండలంలో ఎత్తిపోతల పథకం వద్ద సాధారణ స్థాయి నీటిమట్టం చేరుతున్నాయి. గురువారం సాయంత్రం 5 గంటలకు పురుషోత్తపట్నం ప్రాజెక్టు వద్ద 16.78 మీటర్లు నీటిమట్టం చేరింది. కొన్ని రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతలతో సాగునీటి అవసరాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో 700 క్యూసెక్కుల నీటిని పుష్కర కాలువలకు మళ్లిస్తున్నారు. 80వ కిలోమీటరు కత్తిపూడి వరకు సాగునీరు చేరింది. ఒకటి, రెండు రోజుల్లో పుష్కరకాలువలకు నీరు చేర్చేలా జలవనరుల శాఖ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. మెట్టలోని 18 మండలాలకు సుమారు 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు పది టీఎంసీల సాగునీరు చేరుస్తామని జలవనరులశాఖ డీఈ సీహెచ్.కోటేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న సమయంలో పుష్కర కాలువలకు పూర్తిగా నీరు ఉంటుందని, 95వ కిలోమీటరు తుని వరకు సాగునీరు చేరిన తర్వాత మరో రెండు మోటార్లతో సాగునీటి విడుదల పెంచుతామన్నారు. - **న్యూస్‌టుడే, సీతానగరం**

గస్తీ పెరగాలి.. ప్రాణం నిలవాలి

● దేవరపల్లికి చెందిన పింజల నాగేశ్వరరావు పాదరక్షల వ్యాపారంలో నష్టాలు వచ్చాయని ఈ ఏడాది ఫిబ్రవరి 8న రాజమహేంద్రవరం సినిమాకు వచ్చి తిరిగి వెళ్తూ కొవ్వూరు రోడ్డు-రైలు వంతెనపై నుంచి గోదావరిలో దూకి గల్లంతయ్యారు. మత్స్యకారులు ఎంత ప్రయత్నించినా అతన్ని కాపాడలేకపోయారు.

● దుద్దుకూరుకు చెందిన చిలకపల్లి నాగమణి ఈ నెల 14న అర్ధరాత్రి రోడ్డు-రైలు వంతెనపై నుంచి దూకేసింది. ఆమె దూకడానికి ముందు వంతెన ట్రాక్ గడ్డర్‌పై సుమారు ఏడుగంటలపాటు కూర్చున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై కాకినాడ నుంచి ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించి, స్థానిక మత్స్యకారుల సహాయంతో రక్షించారు.

ఆర్థిక ఇబ్బందులు, మానసిక, శారీరక సమస్యలు, ప్రేమలో వైఫల్యం తదితర కారణాలతో గోదావరిలో దూకి పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో పలు వంతెనల వద్ద ఈ ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఆయా చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీసు గస్తీ, వంతెనలకు ఇరువైపులా ఇనుప మెష్‌లు ఏర్పాటు చేస్తే ప్రాణాలు కాపాడవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

దిండి-చించినాడ వశిష్ఠ వారధి వద్ద..

మలికిపురం: దిండి-చించినాడ వశిష్ఠ వారధిపై నుంచి దూకి సంవత్సరానికి ఎనిమిది మందికి పైగానే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారధికి సమీపంలో ఉన్న దిండి రిసార్ట్స్‌కు చెందిన బోటింగ్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో కాపాడగలుగుతున్నారు. పూర్తిస్థాయిలో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

రాజమహేంద్రవరం-కొవ్వూరు మధ్య..

కొవ్వూరు పట్టణం: రాజమహేంద్రవరం-కొవ్వూరు మధ్య నిర్మించిన రోడ్డు-రైలు, గామన్ వంతెనల వద్ద ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉంది. వీటిని నియంత్రించే సంకల్పంతో రెండేళ్ల క్రితం పోలీసు, అగ్నిమాపక, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో గస్తీ ప్రక్రియ ప్రారంభమైనా పెద్దగా మార్పు కనిపించడం లేదు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ మాట్లాడుతూ పటిష్ఠ గస్తీ బృందాల ఏర్పాటు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన వారిని కాపాడి కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు.

నాగమణిని కాపాడి బయటకు తీసుకొస్తున్న పోలీసులు

అమ్మవారికి భక్తి సారె..

బిక్కవోలులోని గ్రామదేవతలకు గురువారం భక్తులు సారె సమర్పించారు. శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుంచి గ్రామస్థులు ఊరేగింపు నిర్వహించారు. మదుగులమ్మకు 1,400 కిలోల స్వీట్లతో సారె సమర్పించారు. కొత్తపేట ఆలయం నుంచి ఊరేగింపుగా వచ్చి నూకాలమ్మకు 600 కిలోల స్వీట్లతో సారె సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, బిక్కవోలు**

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

జంతువులకూ హక్కులుంటాయి

● మూగ జీవాల సంరక్షణకు సొసైటీల ఏర్పాటుకు సూచన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జంతువుల సంరక్షణకు ప్రతి జిల్లాలో సొసైటీలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవల సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎస్పీసీఏ (జంతువులపై హింస నివారణకు సొసైటీల ఏర్పాటు, నియంత్రణ) నిబంధనలపై ఉమ్మడి జిల్లాలోని అధికారులతో రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో సొసైటీలు, షెల్టర్లు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని.. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వీటి ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. వీటికోసం భూమి, నిధుల కేటాయింపు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాయనున్నట్లు చెప్పారు. సొసైటీల వివరాలు, వాటి ద్వారా సంరక్షిస్తున్న జంతువుల సంఖ్య తదితర అంశాలను ప్రతి నెలా డీఎల్ఎస్ఏకు పంపాలని సూచించారు. జంతు సంరక్షణ, వాటిపై హింస నివారణకు సంబంధించి హైకోర్టు ఆదేశాలు తప్పక పాటించాలని.. ఉదాసీనత ప్రదర్శిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవల్సి ఉంటుందని హెచ్చరించారు. జంతువులకు సైతం హక్కులుంటాయన్నారు. వాహనాల్లో కనీసం కదిలే అవకాశం కూడా లేకుండా జంతువులను తరలించడం క్రూరత్వం కిందకు వస్తుందన్నారు. జంతువుల అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి, అనిశా కోర్టు జడ్జి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాతోపాటు రంపచోడవరం రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

కూటమి నాయకులు నిక్షయ్ మిత్రలుగా చేరాలి

పోషకాహార కిట్టు అందిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు నిక్షయ్ మిత్రలుగా చేరి, క్షయ రోగులను దత్తత తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన పోషకాహార కిట్లను 35మందికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. వైకాపా అయిదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాను లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో మునిగిపోవడంతో అభివృద్ధి, సంక్షేమం అమలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దీనికోసం పీ4 విధానంలో పేదలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

బలభద్రపురంలో క్యాన్సర్‌పై స్పష్టత రావాలి

అనపర్తి గ్రామీణం: బలభద్రపురంలో క్యాన్సర్‌పై స్పష్టత రావాల్సి ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల గుర్తించిన క్యాన్సర్ వ్యాధి గురించి అసెంబ్లీలో తాను మాట్లాడితే కొంతమంది వైద్యాధికారులు తప్పుదోవ పట్టించారన్నారు. ఇటీవల కాలుష్య నియంత్రణ బోర్డు ఛైర్మన్ కృష్ణయ్య వచ్చి పరిశ్రమలను పరిశీలించారన్నారు. కాలుష్యంపై నివేదిక కోరామన్నారు. గ్రామంలో క్యాన్సర్‌పై స్పష్టత కోసం బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులతో మాట్లాడామన్నారు. ఆగస్టు మొదటివారంలో ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందన్నారు. గ్రాసిమ్ పరిశ్రమతో కాలుష్యం వస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, దాన్ని నివృత్తి చేసుకోవాల్సిన బాధ్యత పరిశ్రమపై ఉందన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌వో వసుంధర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామగురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో దుర్మార్గపు పరిపాలన

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

సభలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కమీషన్లకు కక్కుర్తి పడి కల్తీ మద్యం అమ్మకాలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గపు, అవినీతి పరిపాలన జగన్ హయాంలో సాగిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. మద్యం అమ్మకాల్లో నల్లధనమంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని ఆరోపించారు. ద్వారకాతిరుమలలో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి గ్రామంలో పర్యటించి గత ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకు, పలు దుకాణదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాలన బాగుందన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఉండేవని, ఆ గుంతల్లో పడి చనిపోతే పట్టించుకొనేవారే లేని పరిస్థితి ఉండేదని అన్నారు. విచ్చలవిడిగా గంజాయిని పెంచి, పిల్లల్ని బానిసలను చేయడంతోపాటు చదువులకు దూరం చేసి వారి భవిష్యత్తును కాలరాసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ తమది రైతులు, కార్మికులు, కర్షకులు ఎక్కువగా ఉండే నియోజకవర్గమని, అభివృద్ధికి సహకారం కావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, లంకా సత్యనారాయణ, మొగతడకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళారంగానికి సేవలు అభినందనీయం

కర్రి భామిరెడ్డికి సీతారామరాజు విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారాన్ని అందజేస్తున్న అతిథులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కళారంగ పూర్వ వైభవానికి అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ కృషి అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. కళాపరిషత్ రజతోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు గురువారం సాయంత్రం సూర్యకళామందిరంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. పి.చిరంజీవినికుమారి స్మారక కళాప్రాంగణంలో కళాపరిషత్ అధ్యక్షుడు కర్రి అచ్యుత రామారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా వ్యాపారవేత్త మట్టే సత్యప్రసాద్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు అడ్డూరి రామకృష్ణ, కాకినాడ సీపోర్ట్సు లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మెర్ల మురళీధర్, వాడ్రేవు సుందరరావు, బుర్రా పద్మనాభం, సిఎస్.మూర్తి, డాక్టర్ స్టాలిన్, జోగి జగన్నాథ రాజులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సీతారామరాజు కళావేదిక గౌరవాధ్యక్షుడు కర్రి భామిరెడ్డికి విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం చిన్నారులు ఏకపాత్రాభినయాలతో ఆకట్టుకున్నారు. రాష్ట్రస్థాయి నాటికల పోటీల్లో భాగంగా తొలిరోజు యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్, విజయవాడ ఆధ్వర్యంలో 27 మైలురాయి, అనంతరం శ్రీసాయి ఆర్ట్స్, కొలుకలూరి వారి జనరల్ బోగీలు నాటికలను ప్రదర్శించారు.

డొక్కా సీతమ్మ వంశీయుడు మృతి

సత్యకామేశ్వరరావు (పాత చిత్రం)

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఆంధ్రుల అన్నపూర్ణగా కీర్తి గడించిన డొక్కా సీతమ్మ వంశీయుడు డొక్కా భీమవెంకటసత్యకామేశ్వరరావు(భీముడు 59) అనారోగ్యంతో బుధవారం రాత్రి కాకినాడలో మృతిచెందారు. సీతమ్మ వంశవృక్షంలో అయిదో తరానికి చెందిన గోపాలకృష్ణమూర్తి, వెంకటలక్ష్మి దంపతులకు ఈయన ఆరో సంతానం. 2014-16 మధ్య పి.గన్నవరం మండలం లంకలగన్నవరంలోని సీతమ్మ నివాసాన్ని వాస్తవ రూపం చెదిరిపోకుండా ఆమె వంశీయులు రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించారు. లంకలగన్నవరంలో ఉంటున్న భీముడు సీతమ్మ నివాసాన్ని జాగ్రత్తగా చూస్తూ దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి ఆ ఇంటిని, ఆమె వాడిన సామగ్రి, ఇతర విశేషాల గురించి వివరించేవారు. స్థానిక బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సీతమ్మ ఇంట్లోనే కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్య లక్ష్మీప్రభ, కుమారులు సత్యగోపాల్, ఉదయశ్రీనివాస్ ఉన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. బాల్యమిత్రుడు భీముడి మృతిపట్ల ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్.పి. నక్కా సూర్యచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణదళం కమాండెంట్ డాక్టర్ కొండా నర్సింహారావు తదితరులు సంతాపం తెలిపారు. గురువారం పి.గన్నవరంలో అంత్యక్రియలు పూర్తిచేశారు.

పలు సత్కారాలు..: కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన సందర్భంగా నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లంకలగన్నవరంలో సీతమ్మ నివాసాన్ని సందర్శించి భీముడిని సత్కరించారు. రాష్ట్రంలోని పలు సంస్థలు సీతమ్మ వారసుడిగా ఆయనను ఆహ్వానించి ఘనంగా సత్కరించాయి. ఆయన మృతిపట్ల మాజీ సర్పంచులు డొక్కా ప్రభాకరమూర్తి, కొపనాతి సీతారామస్వామి, ముంగండ సుబ్బారావు, చెక్కా బాబ్జీ, బొరుసు చంద్రశేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

యాప్‌లో వివరాల నమోదు తప్పనిసరి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ లక్ష్మి

బొమ్మూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల్లో ఉపయోగించే పోషణ్ వాటిక, బాల సంజీవనీ యాప్‌ల్లో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు లక్ష్మి సూచించారు. స్థానిక పీడీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజన్‌లోని సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సరకులు ఇచ్చేటపుడు లబ్ధిదారుల చిత్రాలను తప్పకుండా అప్‌లోడ్ చేయాలన్నారు. సేవలు సక్రమంగా అందించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

EENADU Classifieds

హైదరాబాద్‌లో హాస్టల్ పని చేయుటకు వంట మనుషులు (స్త్రీలు / పురుషులు) అర్జంట్‌గా కావలెను. రూమ్ సౌకర్యం కలదు. 97031 58192.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

Wanted Teachers: Teachers with B.Ed./Any Graduation wanted. Please Contact: D.No: 3-19-6, Behind Mother Theresa statue Road, Kannayyakapunagar, Kakinada-533003

Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.

FACULTY/ TEACHERS

Wanted Teacher's for Pre-Primary, Primary & Secondary classes for a reputed school opp JNTU, kkd. cnt: 9848535502

SECURITY GUARDS

కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Contact: 98665 94189, 85004 98115.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F పర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

JOBS

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact: 92487 33373, 80081 38811.

Aftermarket Engineer for industrial compressors & spares degree / ITI / Diploma (Technical) Age below 35 yrs. Whats App resume to 9348754999. Email: kk@classique.co.in

హోండా టూవీలర్ టెక్నీషియన్‌గా పనిచేయుటకు ట్రైనింగ్ ఇవ్వబడును. జీతం: రూ. 15,000/- నుండి రూ. 20,000/- వరకు + ఇన్సెంటివ్. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వివాహిత దారుణ హత్య

● వ్యభిచారానికి ఒప్పుకోలేదని ప్రియుడి ఘాతుకం

రాజోలు, న్యూస్‌టుడే: కోనసీమ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తనతో సహజీవనం చేస్తున్న వివాహితను ప్రియుడు కత్తితో పొడిచి చంపేశాడు. వ్యభిచారం చేయడానికి ఒప్పుకోకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలను రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంకకు చెందిన పుష్ప(26)కు అయిదేళ్ల క్రితం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన ఓ వ్యక్తితో వివాహమైంది. కొంతకాలానికి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. ఈమెకు నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. తల్లి అంగాని గంగ, కుమారుడు, సోదరుడితో కలిసి రాజోలు మండలం బి.సావరంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పుష్ప రెండేళ్ల నుంచి రాజోలుకు చెందిన ఏసీ మెకానిక్ షేక్ షమ్మతో సహజీవనం చేస్తోంది. వీరిమధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన షేక్ సమ్మ కత్తితో పుష్ప ఛాతీపై బలంగా పొడవడంతో అక్కడికక్కడే మృతిచెందారు. అడ్డు వచ్చిన తల్లి గంగ, సోదరుడు వినోద్‌పైన దాడి చేసి గాయపరిచాడు. మద్యానికి బానిసై డబ్బు కోసం తన కుమార్తెను వ్యభిచారం చేయాలని శారీరకంగా హింసిస్తున్నాడని మృతురాలి తల్లి విలపిస్తోంది. ఘటనా స్థలిని కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, సీఐ నరేష్‌కుమార్ పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

బ్యాంకులో నకిలీ బంగారం తాకట్టు

● పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు

మండపేట, న్యూస్‌టుడే: బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టేందుకు ప్రయత్నించగా నకిలీదిగా గుర్తించిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మండపేట పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ దారం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన చినబాబు వద్ద ఏడాది క్రితం ఓ వ్యక్తి 30 గ్రాముల బంగారం తాకట్టు పెట్టాడు. ఎంతకీ తీసుకోకపోవడంతో చినబాబు సోమవారం మండపేటలోని జాతీయ బ్యాంకులో తనఖా పెట్టి నగదు తీసుకోవాలని అనుకున్నారు. బంగారాన్ని తనిఖీ చేసిన బ్యాంకు అధికారులు నకిలీదిగా గుర్తించి తాకట్టు పెట్టడానికి వచ్చిన వ్యక్తికి చెప్పారు. దీనిపై పట్టణ పోలీస్‌స్టేషనులో బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేశారు. చినబాబు నుంచి వివరాలు తీసుకుని గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పగలంతా రెక్కీ.. రాత్రయితే చోరీ

● 14 కేసుల్లో నిందితులను పట్టుకున్న పోలీసులు

నిందితులతో డీఎస్పీ శ్రీకాంత్, సీఐ సత్యకిషోర్, ఎస్సై తదితరులు

సీతానగరం, న్యూస్‌టుడే: పగలంతా రెక్కీ నిర్వహిస్తారు. రాత్రికి ఇంట్లో విలువైన వస్తువులు, ద్విచక్ర వాహనాలు మాయం చేస్తారు. వాటిని అమ్మగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తారు. జిల్లాలో ఇప్పటికే వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో 14 కేసుల్లో ఉన్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నార్త్‌జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్, సీఐ వై.సత్యకిషోర్ గురువారం తెలిపిన వివరాల మేరకు.. సీతానగరం మండలం రఘుదేవపురానికి చెందిన సువరపు మణికంఠ ఇంటికి తాళం వేసుకుని నిడదవోలులోని సోదరి ఇంటికెళ్లారు. ఈనెల 12న ఇంటికి తిరిగొచ్చారు. బీరువాలో నాలుగు కాసుల బంగారు ఆభరణాలు, 70 తులాలు వెండి వస్తువులు, రూ.1.50 లక్షలు చోరీకి గురైనట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం రవీంద్రనగర్ కాలనీకి చెందిన నీలంశెట్టి వెంకటవాసు(24), రాజానగరానికి చెందిన గొడ్డు భానుశివశంకర్ (23) చోరీ చేసినట్లు గుర్తించారు. జల్సాలకు అలవాటు పడి స్నేహితులుగా మారి, వారు చోరీల బాట పట్టారన్నారు. గతంలో జైలుకు వెళ్లి వచ్చినా దొంగతనాలు మానలేదన్నారు. వీరిపై నిఘా ఉంచగా ముగ్గళ్ల వద్ద అనుమానాస్పదంగా గురువారం తిరుగుతుండగా పట్టుకున్నామన్నారు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని రాజమహేంద్రవరం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్సై డి.రామ్‌కుమార్ తెలిపారు. కేసు ఛేదించిన హెచ్‌సీ వాసంశెట్టి శ్రీను, కానిస్టేబుల్స్ కుమార్, రమేష్‌ను అభినందించారు.

అల్లుడి దాడిలో గాయపడిన అత్త మృతి

మసీదు సెంటర్ (కాకినాడ): అల్లుడి దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కాకినాడ నూకాలమ్మమాన్యానికి చెందిన కొండవిల్లి నాగమణి(47) గురువారం మృతిచెందారు. ఆమె కుమార్తెకు, అల్లుడికి గొడవలు జరుగుతుండడంతో, మాట్లాడడానికి ఈ నెల 13న అల్లుడు రాము ఇంటికి వెళ్లారు. అక్కడ అల్లుడు, అతని అన్నయ్యలు ఆమెతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో నాగమణి తలపై రాము సుత్తితో బలంగా కొట్టాడు. ఆమె తీవ్రంగా గాయపడడంతో ఈ నెల 14న జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. దీనిపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

రాజమహేంద్రవరం

సైబర్ నేరాలపై అప్రమత్తం

రాజానగరం: ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని అనేక మంది తీవ్రంగా నష్టపోతున్నారని రాజానగరం సీఐ వీరయ్యగౌడ్ అన్నారు. అటువంటి వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజానగరం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏటీఎం కార్డులకు సంబంధించి ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పకూడదన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. బెట్టింగ్‌లు, మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు.

ప్రధానోపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని మల్లంపూడిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. నాయకత్వ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 174 మందికి 9 మంది ఫెసిలిటేటర్లు శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిక్ష ఏఎంవో గౌరీ శంకరరావు, కైవల్య ప్రతినిధి శైలజ, అనపర్తి ఎంఈవో సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై సంతృప్తికరంగా ఉన్నారా..?

ఈనాడు ఆధ్వర్యంలో డీఎంతో రేపు 'ఫోన్ ఇన్'

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: మీ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు సమయానికి వస్తున్నాయా? సర్వీసులపరంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? ప్రయాణాల్లో ఏదైనా అసౌకర్యానికి గురవుతున్నారా? డిపో పరిధిలోని ఆయా బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా? ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపో పరిధిలో ఏ సమస్య ఉన్నా సరే నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈ నెల 19న 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలపై ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు సూచనలు, సలహాలు అందించవచ్చు.

సమయం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబరు : 99592 25535

జారిపోతున్న ప్రాణాలు..!

రైలు పట్టాలపై మృతదేహాలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రైలు ప్రయాణాల్లో అజాగ్రత్త.. నిర్లక్ష్య ధోరణి కారణంగా అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. కదిలే రైలు ఎక్కే ప్రయత్నంలో జారి కొందరు... బోగీల్లో ద్వారాల వద్ద ఫుట్‌బోర్డులపై కూర్చొని ప్రయాణిస్తూ పట్టుతప్పి ఇంకొందరు... రైలు వచ్చే ముందు హడావిడిగా పట్టాలు దాటుతూ మరికొందరు మృత్యువాత పడుతున్నారు. ముక్కలైన శరీర భాగాలతో రైలు పట్టాలపై విగత జీవులవుతున్నారు. ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయి క్షతగాత్రులవుతున్నారు. ఇంకొందరు క్షణికావేశంలో పట్టాలపై రైళ్లకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మృతుల్లో చాలా మంది అయినవారి కడచూపునకు కూడా నోచుకోని పరిస్థితి.

మృతుడు ఎవరు? ఎక్కడివారు? అతడి బంధువులు ఎవరో కూడా తెలియకపోవడంతో చివరకు జీఆర్పీ సిబ్బందే అంత్యక్రియలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం గవర్నమెంట్ రైల్వేపోలీసు (జీఆర్పీ) స్టేషన్ పరిధిలో నమోదైన ప్రమాద కేసుల వివరాలు పరిశీలిస్తే ఏటేటా మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తరచూ పట్టాలపై మృతదేహాలు లభ్యమవుతూనే ఉన్నాయి. ఈ స్టేషన్ పరిధిలోని ఇటు రోడ్డు కం రైలు వంతెన నుంచి అటు ద్వారపూడి రైల్వేస్టేషన్ వరకు సుమారు 25 కి.మీ లోపులోనే తరచూ ప్రమాద సంఘటనలు చోటు చేసుకుంటుండగా వీటిలో రైలు నుంచి జారిపడి, పట్టాలు దాటుతూ మృతి చెందినవారి సంఖ్యే అధికంగా ఉంది. రైలు ప్రయాణాల్లో అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ మంది ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నట్లు జీఆర్పీ అధికారులు చెబుతున్నారు.

2020 నుంచి ఈ నెల 16 వరకు పరిశీలిస్తే మొత్తం మృతులు 315



గోదావరి రైల్వేస్టేషన్ సమీపంలో ఈ నెల 13న రైలు నుంచి జారిపడిన వ్యక్తి మృతదేహాన్ని తీసుకొస్తున్న సిబ్బంది

★ ప్రయాణాల్లో అజాగ్రత్త వల్లే ఎక్కువమంది ప్రమాదాలకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, దీనిపై అవగాహన కల్పించడంతోపాటు ఎప్పటికప్పుడు ప్రయాణికులను అప్రమత్తం చేస్తూనే ఉంటున్నామని జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్ చెబుతున్నారు. కదిలే రైలును పరిగెత్తుకుంటూ వెళ్లి ఎక్కే ప్రయత్నం చేయడం, బోగీల్లో ఫుట్‌బోర్డులపై కూర్చుని ప్రయాణించడం, నిర్లక్ష్యంగా పట్టాలు దాటడం వంటివి చేయవద్దని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

రాజమహేంద్రవరం జీఆర్పీ స్టేషన్ పరిధిలో మృతుల వివరాలు

సంవత్సరం	మృతులు
2020	40
2021	43
2022	62
2023	58
2024	74
2025	38

(జులై 16వరకు)

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : విద్యుత్తు కొత్త లైన్ నిర్మాణ పనుల నిమిత్తం (18-07-2025) శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ నక్కపల్లి శ్యామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు. సరఫరా ఉండని ప్రాంతాలు. వేంకటేశ్వర నగర్, స్వరూప్ నగర్, విద్యుత్తు కాలనీ, ఆర్‌టీసీ కాలనీ, చెరుకూరి ఫంక్షన్ హాల్ రోడ్డు, గోలి రామారావు గారి వీధి, వాకర్స్ పార్క్ రోడ్డు, సత్యవతి హోటల్ రోడ్డు, మహాలక్ష్మీ టెంపుల్ స్ట్రీట్స్, కోదండ రామాలయం టెంపుల్ ఏరియా, వాకర్స్ రోడ్, జె.ఎన్ రోడ్, సుక్షేత్ర అపార్ట్మెంట్స్ ఏరియా, ఏవీఏ రోడ్డు, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ ఏరియా, బాలాజీ స్ట్రీట్, అద్దేపల్లి కాలనీ, శీలా నగర్, శ్రీనివాసా గార్డెన్స్, శ్రీనివాస నగర్, కోకా భాస్కర్‌నగర్, జయశ్రీ గార్డెన్ 5 వీధులు, పిల్లి వారి వీధి, మంతెన గార్డెన్స్, షిర్డీసాయి మార్గ్, తోటరాములు నగర్, సాయితేజ టవర్స్, శారదా నగర్, గోపాల్‌నగర్ పుంత పరిసర ప్రాంతాలు.

ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తులు

దేవీచౌక్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పందం ప్రాతిపదికన పని చేస్తున్న అధ్యాపకులను రెన్యువల్ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పీవీ కృష్ణాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-1 పరిధిలో 139, జోన్-2 పరిధిలో 178 పోస్టులకు రెన్యువల్ చేస్తారన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పని చేసినవారు అర్హులన్నారు. జూన్ ఒకటో తేదీ నాటికి 60 సంవత్సరాల వయస్సు నిండినవారు రెన్యువల్‌కు అర్హులు కాదని తెలిపారు. అర్హులైన ఒప్పంద అధ్యాపకులు 19వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ఒప్పంద అధ్యాపకులకు ఈ నెల 21 నుంచి 23 వరకు జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజ

కోరుకొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉంటుందని తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షుడు పల్ల రాజారావు అన్నారు. స్థానిక పీఆర్‌టీయూ భవనంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను సంఘ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంకండి

మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి

దేవీచౌక్: రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు, డిసెంబరు నెలల్లో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి ఇంటికి చేరువ చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్టిన్ లూథర్, అరిగెల అరుణకుమారి, అమర్‌జహా బేగం, వడయార్ శ్రీనివాస్, సత్తి బుల్లిరెడ్డి, జేటీ రామారావు, షఫీఉల్లా బేగ్, మోతా శారద, డాక్టర్ వడయార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: **83282 39927, 80089 02897**

సమస్య: స్థానిక మెయిన్‌రోడ్డు పప్పులవారివీధిలో ప్రవీణ్ మెడికల్స్ భవనం సమీపంలోని వీధిదీపం మూడు వారాలుగా వెలగడంలేదు. ఇక్కడ నుంచి మోచీవీధిలోకి వెళ్లే మార్గంలోని వీధిదీపం కూడా వెలగడం లేదు. దీంతో రాత్రివేళ అంధకారంగా ఉంటోంది. – గవర్రాజు

సమాధానం: సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – విమల, ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్ఎంసీ – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

స్పందనకు వందనం

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : నగరంలో నిత్యం రద్దీగా ఉండే అన్నపూర్ణమ్మపేట రైల్వేగేటు సమీపంలో వీధి మలుపులో పాదచారులకు, వాహనదారులకు పలకల రూపంలో ప్రమాదం పొంచి ఉందని గతంలో 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత అధికారుల స్పందించి సమస్య పరిష్కరించారు.

కొంతమూరులో ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

కంబాలచెరువు(కొంతమూరు), న్యూస్‌టుడే: సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని.. ప్రజలు మెచ్చేలా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలోని కొంతమూరులో తెదేపా గ్రామశాఖ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోలమూరు పంచాయతీ పరిధిలో రూ.కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, కూటమి నాయకులు మజ్జి పద్మావతి, వాసిరెడ్డి రాంబాబు, యామన నారాయణగౌడ్, ఉండవల్లి బంగార్రాజు, తాడేపల్లి నాగరాజు, అడ్డాల శ్రీను, నున్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను ఇబ్బంది పెడితే చర్యలు: ఎమ్మెల్యే

పథకాలు వివరిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్

టి.నగర్: అమ్మాయిలను ఇబ్బంది పెట్టే ఆకతాయిలను వదిలే ప్రసక్తి లేదని.. తక్షణం చర్యలు తీసుకుంటామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం 10, 49, 50 డివిజన్లలో పర్యటించారు. కాగా మల్లిఖార్జున నగర్‌లోని ఇంటికి వెళ్లినప్పుడు అమ్మాయి ధైర్యంగా ఆకతాయి ఇబ్బంది పెడుతున్నాడని చెప్పిందని, ప్రస్తుతం అతని బైక్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో పెట్టించినట్లు తెలిపారు. అబ్బాయి తల్లిదండ్రులతో పోలీసులు మాట్లాడుతున్నారన్నారు. విద్యా సంస్థల వద్ద విద్యార్థినులను ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాజమహేంద్రవర నగరానికి మంచి ర్యాంకు రావడంపై పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పారిశుద్ధ్యంపైనే దృష్టి సారించినట్లు చెప్పారు.

వచ్చే నెల 21న రాజమహేంద్రవరం సమ్మిట్ 2025

టి.నగర్: యువతే మన భవిత, వారికి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో వచ్చే నెల 21న రాజమహేంద్రవరం ఎంట్రప్రెన్యూర్ సమ్మిట్ 2025ను నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా గోడ పత్రిక ఆవిష్కరించారు. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన యువతకు అనుకూలంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా ఐడియా పిచ్ కాంపిటీషన్స్ నిర్వహించి మంచి ఆలోచనలతో ముందుకొచ్చిన ముగ్గురికి నగదు బహుమతి అందిస్తామన్నారు. ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, పార్టీ నాయకులు సత్యనారాయణ, దొండపాటి సత్యంబాబు, వర్రే శ్రీనివాసరావు, కాశీ నవీన్, నక్కా చిట్టిబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, దాస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

సంఘీభావం తెలుపుతున్న పూర్ణిమరాజు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : వేతన బకాయిలకు పురుషోత్తపట్నం సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికుల నిరవధిక సమ్మె గురువారం పదో రోజుకు చేరుకుంది. స్థానిక లాలాచెరువులోని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు, సీతానగరం మండలం చీపురుపల్లి పంచాయతీ మాజీ సర్పంచి ములగ చినబాబు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పూర్ణిమరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే కార్మికులకు 19 నెలలుగా వేతనాలు చెల్లించకపోగా కనీసం కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వేతన బకాయిలు, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ పదిరోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా అటు అధికారులు, ఇటు సంబంధిత గుత్తేదారుడుగానీ స్పందించడంలేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 14న పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందించడంతో ఎట్టకేలకు జడ్పీ నుంచి అధికారులు ఫోన్లో మాట్లాడి రూ.28 కోట్ల బిల్లులు పెట్టామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే వేతనాలు చెల్లిస్తామని చెబుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి ఇసాక్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నగరం.. జల దిగ్బంధం..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: చినుకు పడితే చిత్తడే అన్నట్లు నగరంలో వీధులన్నీ ముంపు బారిన పడుతున్నాయి. కాస్త వర్షానికే నగరం ముంపు సమస్య ఎదుర్కొంటోంది. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా.. పట్టించుకోకపోవడంతో వర్షాకాలంలో సమస్య తీవ్రమవుతోంది. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గురువారం కురిసిన చిన్నపాటి వర్షానికి నగరం జలమయమైంది. తుమ్మలావ, హైటెక్ బస్టాండ్, ఆర్యాపురం, కోటిపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్, వీఎల్‌పురం, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, డీలక్స్ సెంటర్ ప్రాంతాలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి మురికినీరు దిగువకు చేరకపోవడంతో గంటల తరబడి నీళ్లు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

ఫ్రీడం పార్కు వద్ద మురుగు

పుష్కరాల రేవు వంతెన వద్ద

పట్టాలెక్కని పనులు

నగరంలో భూగర్భ కాలువల వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నా.. పనులు పట్టాలెక్కలేదు. గత పుష్కరాలకు జాతీయ కాలుష్య నియంత్రణ మండలి పరిశీలించి, గోదావరి కాలుష్య నియంత్రణలో భాగంగా భూగర్భకాలువ ఏర్పాటు చేయాలని నివేదిక అందించింది. అప్పట్లోనే సుమారు రూ.600 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించారు. కాగా గతంలో అమృత్ ఫేజ్-1లో ముంపు నివారణకు ప్రధాన కాలువలను విస్తరించాలని నిర్ణయించారు. కరోనా నేపథ్యంలో నిధులు రాకపోవడంతో ఆ పనులు చేయలేకపోయారు. అప్పట్లో కొన్ని పనులు ప్రతిపాదనలు చేయగా, ఆ తర్వాత పట్టించుకోలేదు. ప్రస్తుత ఫేజ్-2లో ముంపు సమస్య పరిష్కారానికి ప్రయత్నించినా కార్యరూపం మాత్రం దాల్చడం లేదు. కోటిపల్లి బస్టాండ్ నుంచి ఆల్కాటుగార్డెన్స్, రైల్వే స్టేషన్ మీదుగా ధవళేశ్వరం రోడ్డులో సుమారు రూ. 7 కోట్లతో కాలువ విస్తరణ, రోడ్ల నిర్మాణ పనులు ప్రతిపాదించారు. అయితే ఆ రోడ్డు ఆనుకొని ఉన్న స్థలం రైల్వే శాఖ కావడంతో ఇరువైపులా పది అడుగుల మేర రైల్వే శాఖ నుంచి స్థల సేకరణకు గతంలోనే అనుమతి లభించినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.

అర్ధాంతరంగా నిలిపేయడంతో..

మెయిన్ రోడ్డు మీదుగా రూ. 2 కోట్లతో అంతర్గత కాలువ నిర్మాణం తలపెట్టగా అక్కడ రాజకీయ కారణాలతో పక్కన పెట్టారు. పేపరుమిల్లు నుంచి సీతంపేట, ఆర్యాపురం వైపు ప్రధాన కాలువలకు అనుసంధానంగా కాలువల విస్తరణ చేపట్టినప్పటికీ పనులు ముందుకెళ్లలేదు. కోరుకొండ రోడ్డు విస్తరణ చేసి, చుట్టూ ప్రధాన కాలువల నిర్మాణం చేపట్టేందుకు రూ 6 కోట్లతో పనులు చేపట్టారు. అక్కడక్కడ పనులు ఆరంభించినా పరిస్థితి మళ్లీ మొదటికొచ్చినట్లైంది. ఆర్టీసీ కాంప్లెక్స్, వీఎల్‌పురం , ఆవ ప్రాంతంలో ఇంకా కొన్ని చోట్ల కాలువల విస్తరణ పనులు పూర్తి చేయలేదు. కరోనాకు ముందు ప్రారంభించిన పనులు మధ్యలోనే నిలిపేశారు. ఎన్‌ఆర్‌జీసీ ప్లాంటు నుంచి నీరు జాంపేట, గోరక్షణ పేట మీదుగా ఆవ ప్రాంతానికి ఎస్‌టీపీ ప్లాంటుకు పంపించేందుకు అంతర్గత పైపులైన్ పనులు చేపట్టినప్పటికీ ఇంకా పనులు కొనసాగుతున్నాయి.

శ్యామల సెంటరులో

కేంద్ర బృందాల పర్యటన

సీతానగరం: గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులతోపాటు ఇతరత్రా పనులను పర్యవేక్షించేందుకు నేషనల్ లెవెల్ మానిటర్ (ఎన్ఎల్ఎం) కేంద్ర బృందాలు పర్యటించనున్నాయి. ఈ నెల 18 నుంచి 22 వరకు పంచాయతీల్లో పర్యటిస్తారని సీతానగరం ఇన్‌ఛార్జి ఎంపీడీవో కేవీఎస్ఎస్ మూర్తి గురువారం తెలిపారు. 18, 19 తేదీల్లో కడియం మండలం దామిరెడ్డిపల్లి, దుళ్ల, 20న సీతానగరం మండలం నల్గొండ, 21న రఘుదేవపురం, 22న సీతానగరం పంచాయతీల్లో బృందం పర్యటిస్తుందన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు చేయూత

సీతానగరం: పురుషోత్తపట్నం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అవసరమైన సామగ్రిని సాధన మహిళా మండలి అధ్యక్షురాలు పసలపూడి సుజ్ఞానకుమారి గురువారం అందజేశారు. ప్లేట్లు, స్నాక్స్ బాక్సులు, తాగునీటి సీసాలు, స్వీట్లు అందజేశారు. పిల్లల అవసరాన్ని గుర్తించి, తన తండ్రి సుందరరావు జయంతి సందర్భంగా ఇస్తున్నట్లు చెప్పారు. కార్యకర్త పుట్టా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంటు మరమ్మతులకు సాయం

రంగంపేట: రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంటు మరమ్మతులకు స్థానికుడు కారి దాసు రూ.30 వేలు సమకూర్చారు. వారి కుమారుడు నాగేంద్ర గురువారం ఆ మొత్తాన్ని ప్రిన్సిపల్ హేమకు అందించారు.

పత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి

గోకవరం: విద్యార్థి దశ నుంచే వార్తా పత్రికలు చదవడం అలవర్చుకోవాలని తహసీల్దారు రామకృష్ణ సూచించారు. గోకవరం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని గురువారం ఆయన పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారో లేదో ఆరా తీశారు. భోజనం నాణ్యత పరిశీలించారు. లోకజ్ఞానం పెంచుకోడానికి రోజూ పత్రికలు చదవాలన్నారు.

డ్రోన్‌ల ద్వారా పిచికారీతో ప్రయోజనం

హుకుంపేట సొసైటీ సభ్యులతో మాట్లాడుతున్న సభ్యులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: హుకుంపేట ది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని కేంద్ర బృందం గురువారం పరిశీలించింది. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ అధికారి సచిన్, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి రావత్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజన్, సహాయ వ్యవసాయ సంచాలకుడు రైతులతో మాట్లాడారు. వారికిచ్చే రుణాలు, ఎరువుల గురించి తెలుసుకున్నారు. డ్రోన్ల ద్వారా పిచికారీతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఎకరానికి కేవలం రూ.300 చెల్లించి సదుపాయం పొందవచ్చన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు రైతులకు సకాలంలో అందేలా సొసైటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. అనంతరం రాజవోలులో రైతుసేవా కేంద్రాన్ని పరిశీలించారు. పీఎంకేఎస్‌కే ద్వారా సొసైటీకి కుర్చీలు, టీవీలు తదితరాలు ఇచ్చామని రాష్ట్ర మేనేజర్ బి.ఎల్.రాజు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బొప్పన శ్రీనివాస్, సీఈవో బి.రాంబాబు, త్రిసభ్య కమిటీ సభ్యుడు సోము వినాయక్, తెదేపా గ్రామ అధ్యక్షుడు దుద్దిపూడి రమేష్, ఏడీఏ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై శిక్షణ

బొమ్మూరు, న్యూస్‌టుడే: హుకుంపేట స్త్రీశక్తి భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ఆధ్వర్యంలో గ్రామ సమష్టి పథక ప్రణాళికలపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ డిజిటల్ మోడల్ యాప్ ద్వారా డేటా నమోదు చేయాలని మహిళా సంఘాలకు సూచించారు. గ్రామ వాస్తవ పరిస్థితులకు ఆధారంగా అవసరాలు గుర్తించి డేటా సేకరించాలన్నారు. డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సమగ్ర సమాచార సేకరణ అంశంపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్థిరత్వం, గ్రామాభివృద్ధికి తోడ్పడేలా ప్రణాళికలపై లోతైన అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు.

పరిశీలిస్తున్న ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి

పాండవుల మెట్ట అభివృద్ధికి కృషి

కోరుకొండ, న్యూస్‌టుడే: పాండవుల మెట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కోరుకొండ మండలం కాపవరం పాండవుల మెట్టను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. మెట్ట వివరాలను పురావస్తు శాఖ అధికారులతో చర్చించారు. బుద్ధుని వారసత్వ ప్రదేశంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎంపీని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఈ ప్రాంతాన్ని సందర్శకులకు అనువుగా తగిన మౌలిక సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై ఆమె సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడారు.

సొంత గూడు.. ఎప్పటికి చేకూరు..?

వేమగిరిలో లబ్ధిదారులకు కేటాయించిన స్థలం

కడియం, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఇళ్లు అంటూ గత సర్కారు ఆశ పెట్టింది. దీంతో వెల్లువలా దరఖాస్తులు వచ్చాయి. లబ్ధిదారులకు స్థలాల పట్టాలు ఇచ్చారు. దీంతో కొందరికి మంజూరైన పట్టాలతో ఇళ్లు నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తరపున అందించే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో నమోదు చేసి రూ.1.80లక్షలతో నిర్మాణం చేపట్టారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తిగాక కొందరు రుణాల ఊబిలో చిక్కుకున్నారు. కడియం మండలం వేమగిరిలో కడియపుసావరం, వేమగిరి గ్రామాలకు సంబంధించి సుమారు 826 మందిని లబ్ధిదారులుగా గత పాలకులు గుర్తించారు. ఇందుకు జిల్లా పరిషత్‌కు చెందిన 19 ఎకరాల గ్రావెల్ కొండను కేటాయించారు. ఈమేరకు పట్టాలిచ్చి ఐదేళ్లయినా స్థలాలు చూపలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థలాల కోసం వీరంతా పలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా ఏ ఒక్కరూ స్పందించడంలేదని వాపోతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా తమ ఆశను నెరవేరుస్తోందని వారంతా ఎదురుచూస్తున్నారు. దీనిపై తహసీల్దారు సునీల్‌కుమార్‌ను సంప్రదించగా కడియపుసావరం, వేమగిరి గ్రామాల్లోని సుమారు 826 మందికి కేటాయించిన ఇళ్ల స్థలం ప్రస్తుతం స్వల్ప వివాదంతో కోర్టు పరిధిలో ఉందన్నారు. న్యాయస్థానంలో స్టే ఎత్తివేతకు గానూ కౌంటర్ వేయడం జరిగిందన్నారు. త్వరలో తుది తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ప్లాట్లుగా విభజించి అందిస్తామన్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

సైబర్ నేరాలపై అప్రమత్తం

రాజానగరం, న్యూస్‌టుడే: ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని అనేక మంది తీవ్రంగా నష్టపోతున్నారని రాజానగరం సీఐ ఎస్.పి.వీరయ్యగౌడ్ అన్నారు. అటువంటి వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజానగరంలోని స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏటీఎం కార్డులకు సంబంధించి ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పకూడదన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. బెట్టింగ్‌లు, మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడి తరహా నేరాలను అరికట్టడంలో యువత అప్రమత్తంగా ఉండాలన్నారు.

పథకాల ప్రణాళికపై శిక్షణ

బొమ్మూరు, న్యూస్‌టుడే: హుకుంపేట స్త్రీశక్తి భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ఆధ్వర్యంలో గ్రామ సమష్టి పథక ప్రణాళికలపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ డిజిటల్ మోడల్ యాప్ ద్వారా డేటా నమోదు చేయాలని మహిళా సంఘాలకు సూచించారు. గ్రామ వాస్తవ పరిస్థితులకు ఆధారంగా అవసరాలు గుర్తించి డేటా సేకరించాలన్నారు. డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సమగ్ర సమాచార సేకరణ అంశంపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్థిరత్వం, గ్రామాభివృద్ధికి తోడ్పడేలా ప్రణాళికలపై లోతైన అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు.

పాండవుల మెట్ట అభివృద్ధికి కృషి



పరిశీలిస్తున్న ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి

కోరుకొండ, న్యూస్‌టుడే: పాండవుల మెట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కోరుకొండ మండలం కాపవరం పాండవుల మెట్టను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. మెట్ట వివరాలపై పురావస్తు శాఖ అధికారులతో చర్చించారు. బుద్ధుని వారసత్వ ప్రదేశంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎంపీని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఈ ప్రాంతాన్ని సందర్శకులకు అనువుగా తగిన మౌలిక సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై ఆమె సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడారు.

కుతుకులూరులో ఉచిత పశువైద్యశిబిరం

అనపర్తి గ్రామీణం: మండలంలోని కుతుకులూరులో గురువారం ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. సర్పంచి గొలు హేమతులసి, డీసీ ఛైర్మన్ పీసీసుబ్బారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర పశువైద్య శిక్షణ కేంద్రం నుంచి వచ్చిన నిపుణులు 40 గేదెలకు, 15 ఆవులకు వివిధ పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డీఏహెచ్‌వో డా.మక్కెన వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారులు డా.వై.శ్రీనివాసరావు, డా.మనోజ్‌కుమార్ కూటమి నాయకులు తిరుమలరెడ్డి, తమలంపూడి సురిరెడ్డి, కొవ్వూరి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబం.. ప్రోత్సహిస్తే భవిత ప్రకాశం

సర్వే నివేదికలు పరిశీలిస్తున్న సచివాలయ ఉద్యోగులు

సీతానగరం(కొంతమూరు), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పీ-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దీని అమలులో భాగంగా రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని 147 గ్రామపంచాయతీల్లోనూ ఈ ఏడాది ఫిబ్రవరి 20 నుంచి మార్చి 5 వరకు సచివాలయ ఉద్యోగులు ఇంటింటా సర్వే చేపట్టారు. ఈ వివరాల ఆధారంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించారు. వీరి జీవన ప్రమాణాల మెరుగుకు అండగా నిలిచేలా ఆర్థికంగా బాగున్న కుటుంబాల కోసం అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

నియోజకవర్గం	సచివాలయాలు	కుటుంబాలు
అనపర్తి	59	7,273
రా. గ్రామీణం	52	10,205
రాజానగరం	78	11,699

గ్రామసభల్లో పునఃపరిశీలన..

పీ-4 సర్వే ఆధారంగా జిల్లాలో 6 శాతం కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో 29,177 కుటుంబాలు ఉన్నాయి. ఈ వివరాలను సచివాలయాలకు పంపించి గ్రామసభల ద్వారా పునఃపరిశీలించారు. వీరికి 'బంగారు కుటుంబం'గా నామకరణం చేశారు. ఈ కుటుంబాలన్నీ ఆర్థిక, ఉపాధి తదితర రంగాల్లో సహకారం అందించేలా స్థోమత కలిగిన కుటుంబాలను గుర్తిస్తున్నారు. వీరిని దత్తత స్వీకరణకు ముందుకొచ్చిన వారందరికీ 'మార్గదర్శి'గా పిలుస్తున్నారు. ఆగస్టు 15 నుంచి పీ-4 కార్యక్రమం అమలుచేయనున్న నేపథ్యంలో ఈలోగా మొత్తం ప్రక్రియ పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

ముందుకొస్తున్న మార్గదర్శకులు..

పేదరికంలో ఉన్నవారికి అవసరమైన సాయం అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ఇస్తున్న పిలుపుతో మార్గదర్శకులు ముందుకొస్తున్నారు. అనపర్తిలో అత్యధికంగా 429 మంది మార్గదర్శకులుగా నమోదు చేయించుకున్నారు. తమకు పరిసరాల్లో నివాసాలు ఉంటున్న కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడంలో తమ వంతు సహకారం, భాగస్వామ్యం వహించడం తమ అదృష్టంగా పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే మండలాల స్థాయిలో ఎమ్మెల్యేలు పీ-4పై ప్రజా భాగస్వామ్యం ఉండేలా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాగా బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను నియామకం పూర్తిచేసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాజానగరం ప్రత్యేకాధికారి, డ్వామా ఏపీడీ బి.రామ్‌ప్రసాద్ తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బిక్కవోలు: బిక్కవోలు, రంగాపురం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని 11 కేవీ. 33 కేవీ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం సరఫరాలో అంతరాయం కలుగుతుందని రాజమహేంద్రవరం గ్రామీణం ఇన్‌ఛార్జి ఈఈ జేపీబీ నటరాజన్ తెలిపారు. బిక్కవోలు, ఊలపల్లి, ఇల్లపల్లి, తుమ్మలపల్లి, గ్రామాలతో పాటు, ఊలపల్లి, మర్రిపూడి, తుమ్మలపల్లి పరిధిలోని వ్యవసాయ బోర్లకు సరఫరా ఉండదన్నారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

కేంద్ర బృందాల పర్యటన

సీతానగరం: గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులతోపాటు ఇతరత్రా పనులను పర్యవేక్షించేందుకు నేషనల్ లెవెల్ మానిటర్ (ఎన్ఎల్ఎం) కేంద్ర బృందాలు పర్యటించనున్నాయి. ఈనెల 18 నుంచి 22 వరకు పంచాయతీల్లో పర్యటిస్తారని సీతానగరం ఇన్‌ఛార్జి ఎంపీడీవో కేవీఎస్ఎస్ మూర్తి గురువారం తెలిపారు. 18, 19 తేదీల్లో కడియం మండలం దామిరెడ్డిపల్లి, దుళ్ల, 20న సీతానగరం మండలం నల్గొండ, 21న రఘుదేవపురం, 22న సీతానగరం పంచాయతీల్లో బృందం పర్యటిస్తుందన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు చేయూత

సీతానగరం: పురుషోత్తపట్నం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అవసరమైన సామగ్రిని సాధన మహిళా మండలి ఆధ్వర్యంలో పసుపులేటి సుబ్బారావు గురువారం అందించారు. ప్లేట్లు, స్నాక్స్ బాక్సులు, తాగునీటి సీసాలు, స్కూలు బ్యాగులు అందజేశారు. పిల్లల అవసరాన్ని గుర్తించి, తన తండ్రి సుందరరావు జయంతి సందర్భంగా ఇస్తున్నట్లు చెప్పారు. కార్యకర్త పుట్టా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోప్లాంటు మరమ్మతులకు సాయం

రంగంపేట: రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంటు మరమ్మతులకు స్థానిక దాత రూ.30 వేలు సమకూర్చారు. వారి కుమారుడు నాగేంద్ర గురువారం ఆ మొత్తాన్ని ప్రిన్సిపల్ హేమకు అందించారు.

పత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి

గోకవరం: విద్యార్థి దశ నుంచే వార్తా పత్రికలు చదవడం అలవర్చుకోవాలని తహసీల్దారు రామకృష్ణ సూచించారు. గోకవరం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని గురువారం ఆయన పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారో లేదో ఆరా తీశారు. భోజనం నాణ్యత పరిశీలించారు. లోకజ్ఞానం పెంచుకోడానికి రోజూ పత్రికలు చదవాలన్నారు.

కొంతమూరులో కరపత్రాలు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కూటమి పాలనలో సులభంగా సేవలు

కడియం, బొమ్మూరు: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కొంతమూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కోలమూరులో రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. అర్హులు అందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌తో పాలన సులభతరం చేశామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, మజ్జి పద్మ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, యాదల నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కామేశ్వరి

అనపర్తి గ్రామీణం: గ్రామీణ తపాల ఉద్యోగుల మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా అనపర్తి మండలం దుప్పలపూడి బ్రాంచ్ పోస్టుమాస్టర్ వై. కామేశ్వరి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆమె తెలిపారు. నంద్యాలలో జరిగిన తపాల ఉద్యోగుల సదస్సులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారన్నారు. అందులో భాగంగా తనను ఎన్నుకున్నట్లు తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

ఎల్ఎస్‌సీఎస్ ఛైర్మన్‌గా నియమితులైన సత్తిబాబును అభినందిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గోకవరం, న్యూస్‌టుడే: నూతనంగా నియమితులైన కమిటీలు సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం గోకవరంలో ఎల్ఎస్‌సీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. కమిటీ ఛైర్మన్‌గా గాజింగం సత్తిబాబు, సభ్యులుగా కొత్తల వీరలక్ష్మారావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సూర్యచంద్ర హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు రుణాలను మంజూరు చేయడంతో పాటు అవసరమైన ఎరువులు, విత్తనాలు వంటివి సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కామరాజుపేట పీఏసీఎస్ ఛైర్మన్‌గా పిర్ల వెంకటేశ్వరరావు, సభ్యులుగా ఈదిబిల్లి కొండబాబు, గంటా వీరబాబు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు.

పథకాలు వివరించి.. సమస్యలు ఆలకించి

రంగంపేట: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం రంగంపేట మండలం సింగంపల్లిలో నిర్వహించారు. తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు వివరించారు. వాటికి సంబంధించిన కరపత్రాలను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందుతో కలిసి పంచారు. స్థానికులు పలు సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మండల అధ్యక్షుడు ఎలుబండి సత్తిబాబు, కొమ్మన రాంబాబు, యానాల కొండయ్య, పెంకే సుబ్బారావు, పి.రాజు పాల్గొన్నారు.

అనపర్తి గ్రామీణం: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. దుప్పలపూడిలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఊలపల్లిలో రూ.10కోట్లతో అభివృద్ధి

బిక్కవోలు: ఊలపల్లిలో కూటమి ప్రభుత్వ పాలన ఏడాదిలో రూ.10.06 కోట్లతో అభివృద్ధి జరిగిందని తెదేపా నేత సురేష్‌కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జరిగిన అభివృద్ధిని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637
ఉ. 10 - మ. 1

విరిగిన కొళాయి

సమస్య: బొమ్మూరు చేపల మార్కెట్ వద్ద వీధి కొళాయి మూతి విరిగిపోయి నీరు వృథాగా పోతుంది. పైపులైను నుంచి నీరు పోతుంది. - కిరణ్, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి వృథాకు అడ్డుకట్ట వేస్తాం. - కాశీ, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

వ్యర్థాల తొలగింపు..

కోరుకొండలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. 'వ్యర్థాల నిల్వలతో ఇబ్బందులు' శీర్షికన మంగళవారం ఈనాడులో ప్రచురితమైన వార్తకు గ్రామ కార్యదర్శి రమేష్‌బాబు స్పందించారు. రెండు రోజులు కార్మికులతో శుభ్రం చేయించారు. బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

ఇసుక లారీలతో ఇక్కట్లు

బొమ్మూరు, బాలాజీపేట, జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ఇసుక లారీలతో ఇక్కట్లు తప్పడం లేదు. లారీలు లోడుపై టార్పల్ కట్టడం లేదు. దీంతో ఇసుక రోడ్డుపై వెళ్లే వాహనచోదకుల కంటిలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

ముకుందవరం కాలువకు మోక్షం

రంగంపేట మండలం ముకుందవరంలో రెండు చెరువుల మధ్య కాలువ పూడుకుపోయింది. అధిక వర్షాల సమయంలో పంటలు, ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఇటీవల సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో స్థానికులు తెదేపా నాయకులు మనోజ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ పాలకవర్గంతో చర్చించి, గురువారం పూడికతీత పనులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, రంగంపేట

అసంపూర్ణం.. అవస్థలమయం

రాజవోలు అభ్యుదయ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం 2021 నుంచి అసంపూర్తి పనులతో నిలిచిపోయింది. వైకాపా హయాంలో అంచెలంచెలుగా నిర్మాణం చేపట్టినా పూర్తి చేయలేకపోయారు. కేవలం గోడల వరకే పనులు పూర్తవ్వడంతో నిర్వాహకులు అద్దె భవనంలో 4 ఏళ్ల నుంచి ఉండాల్సి వస్తుంది. అరకొర సౌకర్యాలతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదా అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు లక్ష్మి స్పందిస్తూ అసంపూర్తి కేంద్రాలపై దృష్టి పెట్టామని, నిధులు రాగానే పనులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు.

–న్యూస్‌టుడే, బొమ్మూరు

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

రావిపాటి త్యాగనిరతి ఆదర్శం

కోరుకొండ: విశ్రాంత ప్రభుత్వ ఉన్నతోద్యోగి రావిపాటి శ్రీనివాసరావు త్యాగనిరతి ఆదర్శనీయమని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్య మురళి పేర్కొన్నారు. కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన 11వ రావిపాటి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాల్య వివాహాలు, మూఢాచారాలు, ప్రకృతిని ధ్వంసం చేయడంతో కలిగే నష్టాలు, మద్యపానంతో కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. పాఠశాలలోని 15 మంది విద్యార్థులకు రూ.2,600 చొప్పున నగదు బహుమతి, మెమెంటో, ధ్రువపత్రాలు అందజేశారు. రేఖపల్లి విక్రమ్ సహకారంతో ఉత్తమ క్రీడాకారులుగా అయిదుగురిని ఎంపిక చేసి రూ.1,000 చొప్పున బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో టి.కుశలవదొర, రావిపాటి శ్రీనివాసరావు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రావిపాటి సత్యవతి, కోలా సత్యనారాయణ, కొడవటి సూర్యనారాయణ, కొడవటి మధుబాబు, పాఠశాల కమిటీ ఛైర్మన్ తెలగంశెట్టి శివ, ప్రధానోపాధ్యాయుడు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఆరా

మహిళా శక్తి సంఘాలతో మాట్లాడుతున్న కేంద్ర బృందం

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేలో గ్రామంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా, 22ఏ లోకి జిరాయితీ భూములు వెళ్లాయా అని కేంద్ర బృందం ఆరా తీసింది. సభ్యులు నాగరాజు, వినోద్ గురువారం ఆరికిరేవులలో పర్యటించారు. కేంద్ర నిధులతో జరిగిన వివిధ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనులు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి అక్కడ పరిస్థితులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని కూలీలు కోరారు. ఆరికిరేవుల పంచాయతీ దస్త్రాలను పరిశీలించి ఆదాయంపై ఆరా తీశారు. సర్పంచి రెడ్డి నాగవేణి కుమారి మాట్లాడుతూ మరో రక్షిత మంచినీటి పథకం కావాలని కోరారు. ఎంపీడీవో శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ ఏఈ వనమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజ

సత్కార వేడుకలో ఉపాధ్యాయులు

కోరుకొండ: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉంటుందని తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షుడు పల్ల రాజారావు అన్నారు. స్థానిక పీఆర్‌టీయూ భవనంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను సంఘ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వై.ఆగ్నేశ్, బి.సాంబశివరావు, షేక్ రహీమా బేగం, సింగారపు వెంకటేశ్వరరావు, ఎన్.లక్ష్మీనారాయణ, అర్జునరావు, సాదే రాజు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the General Public hereby informed on behalf of our client Mr. Sarikoppala Prasad, S/o Satyanarayana, R/o. Rayavaram Village and Mandal, Dr. B. R. Ambedkar Konaseema District, A.P., some of his creditors by using criminal force obtained blank signed cheques bearing No. 000001 to 000011 drawn on Bank of Baroda, Komari palem Branch and cheque bearing No. 282576 to 282581 and cheque bearing No. 206876 to 296879 drawn on Andhra Bank, Kannapuram Branch and also obtained the signatures on non-judicial stamp papers and blank papers etc. they are trying to misuse the same by converting into valuable security in the name of their associates, in this regard a Legal Notice Dated: 24-06-2025 sent through WhatsApp to one Mr. Srinivas Reddy and 13 others.

Therefore, we hereby informed that, anybody misuses the aforesaid cheques, non-judicial stamp papers and blank papers, our client shall constrain to initiate appropriate legal steps against such persons, in which event they shall be held responsible for the cost and consequences ensuing thereof.

K.V.RAMA RAJU AND ASSOCIATES, ADVOCATES
Flat No.201, Second Floor, Krishna Apartments, Road No.1 KPHB Colony, Hyderabad-500072.
Phone Nos. 9848051546, 9398191176.

డ్రోన్ల పిచికారీతో ప్రయోజనం

బొమ్మూరు, న్యూస్‌టుడే: హుకుంపేట ది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని కేంద్ర బృందం గురువారం పరిశీలించింది. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ అధికారి సచిన్, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి రావత్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజన్, సహాయ వ్యవసాయ సంచాలకుడు రైతులతో మాట్లాడారు. వారికిచ్చే రుణాలు, ఎరువుల గురించి తెలుసుకున్నారు. డ్రోన్ల ద్వారా పిచికారీతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఎకరానికి కేవలం రూ.300 చెల్లించి సదుపాయం పొందవచ్చన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు రైతులకు సకాలంలో అందేలా సొసైటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. అనంతరం రాజవోలులో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పీఎం కేఎస్‌కే ద్వారా సొసైటీకి కుర్చీలు, టీవీలు తదితరాలు ఇచ్చామని రాష్ట్ర మేనేజర్ బి.ఎల్.రాజు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బొప్పన శ్రీనివాస్, సీఈవో బి.రాంబాబు, త్రిసభ్య కమిటీ సభ్యుడు సోము వినాయక్, తెదేపా గ్రామ అధ్యక్షుడు దుద్దిపూడి రమేష్, ఏడీఏ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని మల్లంపూడిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. నాయకత్వ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 174 మందికి 9 మంది ఫెసిలిటేటర్లు శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిక్ష ఏఎంవో గౌరీశంకరరావు, కైవల్య ప్రతినిధి శైలజ, అనపర్తి ఎంఈవో సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల అనుభవ పాఠాలు

బోధిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, భాస్కరరావు

వారిద్దరూ విశ్రాంత ఉపాధ్యాయులు. బోధనపై అమితమైన ఆసక్తితో పాఠశాలలకు వెళ్లి నైతిక విలువల పాఠాలు, కథలు తదితరాలు బోధిస్తున్నారు. పిల్లలు సత్ప్రవర్తనతో మెలిగేలా తమ వంతు సహకారం అందిస్తున్నారు. సీతానగరంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఆరేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేసిన ఎం.మల్లికార్జునరావు, బి.భాస్కరరావు వారానికి రెండుసార్లు పాఠశాలలకు వెళ్లి చక్కటి విషయాలను వివరిస్తున్నారు. చినకొండేపూడి పాఠశాలలో పిల్లలకు గురువారం కథల పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా బోధనతో పిల్లలతో ముడిపడిన బంధంతో ఈ పనులు చేస్తున్నామన్నారు.

– న్యూస్‌టుడే, సీతానగరం

సొంతింటి కలలు.. నెరవేరేనా ఆశలు..!

వేమగిరిలో లబ్ధిదారులకు కేటాయించిన స్థలం

కడియం, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఇళ్లు అంటూ గత సర్కారు ఆశ పెట్టింది. దీంతో వెల్లువలా దరఖాస్తులు వచ్చాయి. లబ్ధిదారులకు స్థలాల పట్టాలు ఇచ్చారు. మంజూరైన పట్టాలతో కొందరు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తరపున అందించే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో నమోదు చేసి రూ.1.80లక్షలతో నిర్మాణం చేపట్టారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తిగాక కొందరు రుణాల ఊబిలో చిక్కుకున్నారు. కడియం మండలం వేమగిరిలో కడియపుసావరం, వేమగిరి గ్రామాలకు సంబంధించి సుమారు 826 మందిని లబ్ధిదారులుగా గత పాలకులు గుర్తించారు. ఇందుకు జిల్లా పరిషత్‌కు చెందిన 19 ఎకరాల గ్రావెల్ కొండను కేటాయించారు. ఈమేరకు పట్టాలిచ్చి అయిదేళ్లయినా స్థలాలు చూపలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థలాల కోసం వీరంతా పలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా ఏ ఒక్కరూ స్పందించడంలేదని వాపోతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా తమ ఆశను నెరవేరుస్తోందని వారంతా ఎదురుచూస్తున్నారు. దీనిపై తహసీల్దారు సునీల్‌కుమార్‌ను సంప్రదించగా కడియపుసావరం, వేమగిరి గ్రామాల్లోని సుమారు 826 మందికి కేటాయించిన ఇళ్ల స్థలం ప్రస్తుతం స్వల్ప వివాదంతో కోర్టు పరిధిలో ఉందన్నారు. న్యాయస్థానంలో స్టే ఎత్తివేతకు గానూ కౌంటర్ వేయడం జరిగిందన్నారు. త్వరలో తుది తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ప్లాట్లుగా విభజించి అందిస్తామన్నారు.

(c) eenadu

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

అన్ని హంగులతో బుద్ధవిహార్

ఆరాధనలో అనాలయో, ఆంజనేయరెడ్డి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండల కేంద్ర మైన ఉండ్రాజవరంలో రాష్ట్రంలోనే ఆద ర్శంగా అన్ని హంగులతో బుద్ధవిహార్ నిర్మి స్తున్నట్లు బౌద్ధపీఠాధిపతి అనాలయో అన్నారు. నిర్మాణంలో ఉన్న బుద్ధవిహార్‌ను పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత డీఐజీ చెన్నూర్రి ఆంజనేయరెడ్డి దర్శించుకున్నారు. నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు.

సోమేశ్వరస్వామికి సంప్రోక్షణ పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని తాడి పర్రులో ఇటీవల ప్రారంభోత్సవం చేసిన పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్య క్రమాన్ని గురువారం చేపట్టారు. వేదమంత్రాలతో హోమాలు నిర్వహించారు. స్వామివారికి 9 రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. భక్తులు విచ్చేసి స్వామివార్లను దర్శించుకున్నారు.

శాకంబరిగా అమ్మవారు

నిడదవోలు: ఆషాఢ మాసం సందర్భంగా నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో వేంచేసిన పుంతలో ముసలమ్మ వారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పూజలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

పిచ్చిమొక్కలు తొలగించాలి

సమస్య: తాళ్లపూడిలోని కుకునూరు శివా లయం వీధిలో మురుగుకాలువకు ఇరువై పులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. మురుగు ప్రవహించడానికి వీలు లేకుండా వ్యర్థాలు పేరుకుపోయాయి. - స్థానికులు

సమాధానం: వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - వీరన్న, పంచాయతీ కార్యదర్శి, తాళ్లపూడి - న్యూస్‌టుడే, తాళ్లపూడి

నిడదవోలు ఏఎంసీ ఛైర్మన్‌గా జిన్నాబాబు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉండ్రాజవరం మండలం చివటం గ్రామానికి చెందిన **గాలింకి జిన్నాబాబు**ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపాలో కార్యకర్తగా సేవాభావం ఉండ డంతో ఆయనకు ఈ పదవి దక్కిందని పలువురు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవిని అప్పగించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్ర ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తాళ్లపాలెంలో మహిళల నిరసన

నిడదవోలు: ఇప్పటికే విద్యుత్తు భారాలు మోయలేకపోతున్నాం.. అదానీ కంపెనీకి లాభాలు చేకూర్చడానికి స్మార్ట్ మీటర్లు బిగిస్తారా? మాకు స్మార్ట్ మీటర్లు వద్దు.. అంటూ నిడదవోలు మండలం తాళ్లపాలెంలో గురువారం మహి ళలు నిరసన తెలిపారు. సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించి రాష్ట్రానికి చీకటి రోజులు తెవొద్దన్నారు. చిట్టా బేబీ, దిడ్ల శాంతి, ఎం.గొంతెమ్మ, కాంగమ్మ, జి.చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

21న 'చలో విజయవాడ'కు పిలుపు

నిడదవోలు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ ఈనెల 21న నిర్వహించనున్న చలో విజయవాడ విద్యుత్తు సౌద గోడపత్రికను నిడదవోలు డివిజన్ ఈఈ కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కేవీఎన్ రాజు మాట్లా డుతూ ఏఐటీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 21న విజయవాడ రామపాడు జంక్షన్ నుంచి విద్యుత్తు సౌద వరకు నిర్వ హించే ప్రదర్శనలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నినాదాలు చేశారు. నాయకులు బీవీవీ సత్యనారాయణ, ఎన్.త్రిమూర్తులు, కె. భరత్‌కిరణ్‌కుమార్, వినోద్, కరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికులు

క్రమబద్ధీకరణకు అడుగులు... ఆదాయానికి పరుగులు

విద్యుత్తు శాఖకు రూ.78 లక్షల రాబడి

మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

చాగల్లు, న్యూస్‌టుడే: పరిమితికి మించి విద్యుత్తును అదనంగా వాడుతూ అపరాధ రుసుములకు గురవుతున్న వినియోగదారుల కోసం ఆ శాఖ క్రమబద్ధీకరణ లక్ష్యం పేరుతో కొత్త అవకాశాన్ని తీసుకువచ్చింది. దీంతో ఒక వైపు నాణ్యమైన విద్యుత్తు అందించే అవకాశం ఉండగా, మరోవైపు విద్యుత్తుశాఖకు లక్షల్లో ఆదాయం సమకూరింది. మార్చి ఒకటో తేదీ నుంచి జూన్ 30వరకు 50 శాతం రాయితీ సౌకర్యం కల్పించింది.

పెరిగిన వినియోగానికి అనుగుణంగా

కొన్నేళ్లుగా ఏసీలు, ఫ్రిజ్‌లు, టీవీ తదితర విద్యుత్తు పరికరాల వినియోగం పెరుగుతూ వస్తోంది. ఎవరి ఇంట్లో ఎంత వినియోగం జరుగుతుందో విద్యుత్తుశాఖకు నిర్దిష్ట సమాచారం లేక సరైన పరివర్తకాలను ఏర్పాటు చేయలేకపోతున్నారు. దీంతో తరచూ లోవోల్టేజీ, హైవోల్టేజీ సమస్యలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దాన్ని క్రమబద్ధీకరించడంతో పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించాలన్న లక్ష్యంతో ఆ శాఖ 50శాతం రాయితీ సౌకర్యం కల్పించింది. దీని ప్రకారం ఒక్క కిలోవాట్‌కు రూ.1,250 చొప్పున వసూలు చేశారు. దీంతో సంస్థకు నగదు సమకూరడంతో పాటు అవసరమైన చోట విద్యుత్తు పరివర్తకాల ఏర్పాటు వేగవంతం కానుంది. మొత్తం 4,294 సర్వీసుల క్రమబద్ధీకరణలో అదనపు లోడు 6,947.23 కిలోవాట్లను గుర్తించగా, రూ.78.21లక్షల ఆదాయం ఆ శాఖకు సమకూరింది.

మరిన్ని సేవలు అందించేందుకు కృషి

అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవడం వల్ల వినియోగదారులకు అపరాధ రుసుముల భారం తప్పడంతో పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవకాశం ఉంటుంది. పట్టణాల్లోనే కాక, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మంచి స్పందన వచ్చింది. విద్యుత్తుశాఖ సేవలు మరింత విస్తృతపరిచేందుకు కృషి చేస్తాం.

- ఎం.కృష్ణ నాయక్, ఏడీఈ, కొవ్వూరు

నిడదవోలు డివిజన్ పరిధిలో..

సెక్షన్లు	సర్వీసులు	ఆదాయం (లక్షల్లో)
కొవ్వూరు	544	11
దొమ్మేరు	447	8.21
చాగల్లు	288	5.59
తాళ్లపూడి	189	3.36
దేవరపల్లి	244	4.93
గోపాలపురం	564	9.5
యర్నగూడెం	136	2.48
అనంతపల్లి	115	2.26
నల్లజర్ల	123	2.35
కాటకోటేశ్వరం	118	2.11
నిడదవోలు	221	4.20
పెరవలి	710	11.04
పురుషోత్తపల్లి	118	2.24
ఉండ్రాజవరం	477	8.95

క్రిస్టియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

కొవ్వూరు పట్టణం: దైవారాధన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలో క్రైస్తవ సంస్థలు ముందుండాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్‌సీసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెవరెండ్ మనోజ్ బాబు, పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రైన్ హాహమ్ పేర్కొన్నారు. నియోజకవర్గ ఎన్‌సీసీ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక పరిధి లోని చర్చిలో గురువారం నిర్వహించారు. నియోజకవర్గ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలు చర్చిల పాస్టర్లు, రాజకీయ విభాగం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు అమరులకు నివాళి

నిడదవోలు: కారంచేడు దళితులపై మారణ హోమానికి 40 ఏళ్లు నిండాయని, ఇది దళితుల ఆత్మ గౌరవ పోరాటానికి నాంది కేవీపీఎస్ నాయకుడు జువ్వల రాంబాబు అన్నారు. నిడద వోలు చర్చిపేటలో గురువారం కారంచేడు అమ రులకు నివాళి అర్పించారు.

గండి పోశమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం



ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పవిత్ర గోదావరి తీరాన వెలసిన గండి పోశమ్మను మహిమాన్విత శక్తిగా భక్తజనం పూజిస్తారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కుమారదేవం శ్రీగండి పోశమ్మ ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన ఛైర్మన్‌గా సుంకవల్లి వెంకటేశ్వరరావు (పట్టెన్న), 8 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఛైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బీఎల్ నరసింహారావు, ఈవో సీహెచ్ వెంకటలక్ష్మి, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, రామకృష్ణ, చిన్ని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాంతీయ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు సీహెచ్‌సీని డీసీహెచ్‌ఎస్ ఎం.పద్మ, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సూరపనేని చిన్ని, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంతమణి రామకృష్ణ, సూర్యదేవర రంజిత్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ● చాగల్లు మండలం నందిగంపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవరపల్లి, గోపాలపురం, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలంలోని రామన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం 11కేవీ ఫీడర్ శుక్ర, శనివారాలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణంపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని కృష్ణంపాలెం, దుమంతునిగూడెం, సంగాయిగూడెం, కొత్తగూడెం, సుబ్బరాయపురానికి ఉదయం 7 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ●మండలంలోని సగ్గొండ, చిట్యాల, ఎల్ఎన్‌డిపేట, గోపాలపురం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు వినియోగదారులకు నేడు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు.

వేలాడుతున్న తీగలు తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

తాళ్లపూడి: తాళ్లపూడిలోరి బజారు కూడలి రహదారిలో వేలాడుతున్న విద్యుత్తు తీగలను సిబ్బంది తొలగించారు. ఈనెల 5న 'ఈనాడు'లో 'వేలాడుతున్న తీగలు' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత ఏఈ శ్రీనివాసు స్పందించి ఈ పనులు చేపట్టారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వేలాడుతున్న తీగలను సరిచేయించి అటుగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

భవిత కేంద్రానికి బెంచీ, కుర్చీలు బహూకరణ

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్లలోని భవిత కేంద్రానికి ఆ గ్రామ విశ్రాంత ఉపాధ్యాయుడు నెక్కలపూడి ప్రతాప్ రూ.30 వేలు విలువైన రౌండు బెంచీలతో పాటు కుర్చీలను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎస్.కనకబాబు, మండల విద్యాశాఖాధికారులు వై.సత్యనారాయణ, బగదలేడీ, కంచిపు సూర్యనారాయణ, భవిత ఉపాధ్యాయులు రామచంద్ర, రష్మిత తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికుల నిరసన

పురపాలక కార్మికుల నిరవధిక దీక్ష

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆప్కాస్ సంస్థను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలను ప్రోత్సహించాలన్న నిర్ణయాలను సమంజసం కాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు అన్నారు. పురపాలక కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు రెండో రోజు గురువారం నిరవధిక దీక్షను కొనసాగించారు. సుందర బాబు, జేఏసీ నాయకుడు రాజాన అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా గతంలో సమ్మె చేసిన కాలంలో చేసుకున్న ఒప్పందాలను ఉత్తర్వులుగా ఇవ్వలేదన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలను ఇవ్వడం లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదన్నారు. అధ్యక్షుడు భూపతి రవీంద్ర, వాసు, రాజేష్ పాల్గొన్నారు.

చిడిపి శివాలయ భూమి వేలంపై విచారణ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు మండలం చిడిపి హరకేశ్వర స్వామి (శివాలయం) ఆలయానికి చెందిన భూమిని కౌలుకు ఇచ్చిన అంశంపై దేవాదాయ శాఖ అధికారులు గురువారం ఆలయానికి వచ్చారు. బహిరంగ వేలం నిర్వహించాలంటూ ఆ గ్రామ సర్పంచి పాలడుగుల లక్ష్మణరావు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన నేపథ్యంలో దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ బీఎల్ నరసింహారావు, ఈవో బాలకృష్ణ విచారణ చేపట్టారు. స్థానిక రైతులతో చర్చించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ శివాలయానికి ఉన్న 4.81 ఎకరాలకు లీజు గడువు ఏప్రిల్‌లో పూర్తయ్యిందని, ఆ నెలలో 18న వేలం పెట్టాల్సి ఉన్నా ఆ ప్రక్రియ చేపట్టలేదన్నారు. బహిరంగ వేలం పెట్టి ఆలయానికి ఆదాయం పెంచాల్సింది పోయి తక్కువకు పాట ఎందుకు పెట్టారన్నారు. ఈవో మాట్లాడుతూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు 33 శాతం పెంచి కౌలు గడువును పొడిగించామన్నారు. ఆ విషయాన్ని ఫిర్యాదుదారు, రైతులకు చెప్పేందుకు తాము వచ్చామన్నారు. కాకర్ల సత్యనారాయణ, చాపర్ల శ్రీను, పాలడుగుల బంగారం తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

నిడదవోలు, న్యూస్‌టుడే: అట్లపాడు గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు గురువారం తెలిపారు. ఈనెల 15న ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిందన్నారు. అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. దీనిపై ఆమె తల్లి చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం వద్దుపర్రు కాలువరేవు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా మద్దూరుకు చెందిన తేజ, మరో ఇద్దరు తాపీ పనులు ముగించుకుని ఆత్రేయపురం వైపు నుంచి వస్తుండగా వద్దుపర్రు కాలువరేవు వద్ద ఎదురుగా వస్తున్న కారు వీరి వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలి మండలం ఖండవల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నిరోధించడానికి ఉపయోగించిన డ్రమ్ములే ఒక డ్రైవర్ ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. గురువారం జరిగిన ఈ రోడ్డుప్రమాదంలో ట్రాక్టర్‌ను నడుపుతున్న వ్యక్తి నార్కిమిల్లి వెంకటేశ్వరరావు(42) అదే ట్రాక్టర్ ట్రక్కు చక్రాల కింద పడి మృతి చెందారు. అతనిది పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం వల్లూరు గ్రామంగా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. డ్రైవర్ వెంకటేశ్వరరావు మెటల్ తీసుకురావడానికి ట్రాక్టర్‌తో వల్లూరు నుంచి పంగిడి వెళుతుండగా ఖండవల్లిలో ప్రమాదానికి గురయ్యారు. జాతీయ రహదారిపై ఖండవల్లి వద్ద వాహనాల వేగాన్ని నిరోధించడానికి డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఆ డ్రమ్ములను తప్పించే సమయంలో అదుపుతప్పి రోడ్డుపై అతను పడిపోయారు. దీంతో ట్రాక్టర్‌కు వెనుక ఉన్న ట్రక్కు అతనిపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై పెరవలి ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా..

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగోపవరం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కొప్పర్తి మార్రాజు(47) అక్కడికక్కడే మృతి చెందినట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మార్రాజు గ్రామంలోనే కుల వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. సాయంత్రం గ్రామంలో ఉన్న దుకాణం మూసివేసి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా గ్రామంలోని కనక దుర్గమ్మ గుడి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. దీనిపై కుటుంబసభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాఠశాలలకు నిధుల శోభ

తాళ్లపూడిలో విద్యార్థులు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల చేసింది. 1 నుంచి 30 మందికి రూ. 10వేలు, 31 నుంచి 100మందికి రూ. 25వేలు, 101 నుంచి 250మందికి రూ. 50వేలు, 251 నుంచి వెయ్యిమందికి రూ. 75 వేలు, ఇంకా ఎక్కువ మంది ఉంటే రూ.లక్ష వరకు కేటాయిస్తారు. గత వైకాపా హయాంలో పాఠశాల నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో చిన్న చిన్న అవసరాలను తీర్చలేక అవస్థలు పడేవారమని పలువురు ఉపాధ్యాయులు వాపోయారు. ఈ ఏడాదిలో రెండు విడతలుగా నిర్వహణ నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొదటి విడత నిధులు పాఠశాలలకు జమ అవుతున్నాయి.

నియోజకవర్గం	పాఠశాలలు	విద్యార్థులు
కొవ్వూరు	123	10,175
గోపాలపురం	153	13,410
నిడదవోలు	157	10,819

తీరనున్న అవస్థలు

గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో ఏ చిన్న అవసరానికైనా ప్రధానోపాధ్యాయులే సొంతంగా ఖర్చు చేసిన సందర్భాలున్నాయి. నాడు-నేడు పేరుతో నిర్మించిన భవనాలు అసంపూర్తిగా వదిలేశారు. నిర్వహణ నిధులు జమకావడంతో పాఠశాలల్లో పలు ఇబ్బందులు తీరుతాయని ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. పాఠశాలల్లో కిటికీలు, తలుపులు, విద్యుత్తుకు సంబంధించి మరమ్మతులు చేసేందుకు వీటిని ఉపయోగిస్తారు. సుద్దముక్కలు, బ్లాక్‌బోర్డులు, డస్టర్లు తదితర వాటిని కొనుగోలు చేసేందుకు వినియోగిస్తారు.

మొదటి విడత పాఠశాల అవసరాలకే..

పాఠశాలలు మరమ్మతులు చేసుకోవడానికి ప్రధానోపాధ్యాయులు ఈ నిధులు ఉపయోగించాలి. ఈ ఏడాదిలో రెండు విడతలుగా విడుదలయ్యే నిధులు ఆయా పాఠశాలల ఖాతాలకు జమవుతాయి. మొదటి విడతగా వచ్చిన వాటిని పాఠశాల అవసరాలకే వినియోగించాలి.

- ఎంఈవోలు నెహ్రూ, బాలామణి

తెదేపాకు పలువురి నాయకుల రాజీనామా

నిడదవోలు: తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిడదవోలు మండలం సింగవరానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు గురువారం పార్టీకి రాజీనామా చేశారు. గ్రామ తెదేపా అధ్యక్ష పదవికి, పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పెన్మెత్స సత్యనారాయణరాజు, నిడదవోలు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు పెన్మెత్స ఆంజనేయరాజు, పెన్మెత్స ప్రవీణ్ వర్మ నీటి సంఘ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. యువతకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో తాము రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

ఉండ్రాజవరం: మనిషికి టీకా లాగే పంటకు విత్తన శుద్ధి తప్పనిసరని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు అన్నారు. మోర్తలో పొలం బడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో వరి పొలంలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించి ప్రదర్శన చేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ నేడు

తాళ్లపూడి: మండలంలోని ఆయా గ్రామాల్లో జేజేఎం కింద మంజూరైన నిధులతో తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహిస్తారని, దీనికి ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఇతర ప్రముఖులు హాజరవుతారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్జాన్ తెలిపారు. వేగేశ్వరపురం, తాళ్లపూడి, అన్నదేవరపేట గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతుందన్నారు.

శ్రీ వేంకటేశ్వర గురుకుల విద్యాలయం

(గౌరీపట్నం, దేవరపల్లి మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా)
ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల

అర్హత కలిగిన ఉపాధ్యాయులు కావలెను

1. హిందీ 2. సోషల్ 3. ఇంగ్లీష్ 4. సంస్కృతం 5. హాస్టల్ వార్డెన్ (Male) (హైస్కూల్ 6th,to 10th క్లాసెస్ బోధించుటకు కావలెను)

జీతం: అనుభవం మరియు ప్రతిభ ఆధారంగా నిర్ణయించబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 93987 45258, 94407 73030

IN THE DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Gr. & 1st Floor, Sri Narayan Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh

Case No.OA.No.26/2025

Summons under Sub Section 4 of section 19 of the Act, read with sub rule 2 of rule 5 of RDBI Rules, 1993.

Between :
State Bank of India, Tanuku Branch, West Godavari District,
Rep by its Chief Manager ... **Applicant Bank**
AND
Smt. Mandru Kusuma ... **Defendant**

To
Def. Smt. Mandru Kusuma, D/o. M.George, H.No.9-224, Opp.Panchayathi Devarapalli (M), Yernagudem Village, East Godavari District-534313

SUMMONS TO THE DEFENDANT BY THE WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA -26/2025** filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on **24/07/2025.**

WHEREAS, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, OA-26/2025 filed against you for recovery of debts of **Rs.88,31,481/- ps** (Application and copies of document enclosed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **24/07/2025 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this date : 09-07-2025

Signature of the Officer
Authorized to issue Paper Publications

ఇంగ్లీష్ డిఫాల్టర్ అంటూ విద్యార్థులకు బ్యాడ్జిలు

విద్యార్థికి పెట్టిన బ్యాడ్జి

నిడదవోలు,న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలోని ఓ పాఠశాలలో గత రెండు రోజులుగా 6, 7వ తరగతుల్లో ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ సరిగా మాట్లాడలేని పలువురు విద్యార్థుల ఏకరూప దుస్తులకు ఇంగ్లీష్ డిఫాల్టర్ అంటూ బ్యాడ్జీలు తగిలించారు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. వారు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా ప్రధానోపాధ్యాయురాలు వాటిని తొలగించాలని ఉపాధ్యాయురాలికి చెప్పినా మళ్లీ పలువురు విద్యార్థులకు ఆమె బ్యాడ్జీలు పెట్టారు. విషయం తెలుసుకున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నాయకులు పాఠశాల వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. దీనిపై కరస్పాండెంట్ దృష్టికి తీసుకెళ్లగా బ్యాడ్జీలు పెట్టడం వాస్తవమేనని తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని తీసివేశామన్నారు. ఆ ఉపాధ్యాయురాలుపై చర్యలు తీసుకుంటామన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం వికాస్ కళాశాలలో గురువారం మహిళా రక్షణ, శక్తి యాప్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కొవ్వూరు జోన్ శక్తి టీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి వైకాపా కార్యకర్త కృషి చేయాలని ఉప ఎంపీపీ అచ్యుత శివాజీ పేర్కొన్నారు. గురువారం ఆవపాడులో ఆయన నివాసం వద్ద కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వైకాపా గ్రామశాఖ అధ్యక్షుడిగా అచ్యుత వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వసతి గృహాల్లో పరుపులు అందజేత

నిడదవోలు, న్యూస్‌టుడే: పేదలను దృష్టిలో పెట్టుకుని నిడదవోలు రోటరీ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని నిడదవోలు పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు రోటరీ క్లబ్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలురు, బాలికల బీసీ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు గురువారం ఆదినారాయణ, పురపాలక సంఘ కమిషనర్ తోట కృష్ణవేణి పరుపులు అందజేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు శివరామకృష్ణ హరిప్రసాద్, కార్యదర్శి శ్రీరామ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పరుపులు అందిస్తున్న భూపతి ఆదినారాయణ, రోటరీ సభ్యులు

ఆశ్రమానికి వాషింగ్ మిషన్, బియ్యం వితరణ

దేవరపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తాజాగా అమలుచేస్తున్న పీ4 పథకం ద్వారా దాతలు ముందుకు వచ్చి పేదలకు చేయూతనివ్వాలని మాజీ ఏఎంసీ ఛైర్మన్ గడ మురళీ అజిత్ కుమార్ అన్నారు. మండలంలోని గొల్లగూడెంలో లగడపాటి రామలక్ష్మమ్మ-రామానాయుడు దివ్యాంగుల, వృద్ధుల ఆశ్రమానికి ఆయన మనుమడు గడ అజిత్ నంద మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం వాషింగ్ మిషన్, 10 బస్తాల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మాజీ ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి సుబ్బారావు, తల్లిదండ్రులు గడ శ్రీవాత్సవ, వాగ్దేవి, తదితరులు పాల్గొన్నారు.

సామగ్రిని అందజేస్తున్న అజిత్‌కుమార్, కుటుంబ సభ్యులు

అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తం

కొవ్వూరు పట్టణం: క్రమశిక్షణ గల జీవన విధానంతో అసంక్రమిత వ్యాధుల నియంత్రణ సాధ్యమని వైద్యులు పేర్కొన్నారు. దొమ్మేరు పీహెచ్‌సీ పరిధిలో గతంలో చేపట్టిన ఎన్‌సీడీ 3.0 సర్వేలో నాణ్యతను తనిఖీ చేసేందుకు రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం (వైద్యులు, సిబ్బంది) గ్రామంలో పర్యటించారు. సచివాలయం-1 పరిధిలో ఉన్న ఇళ్లకు వెళ్లి సర్వే జరిగిందా లేదా అన్న విషయమై తనిఖీ చేశారు. అసంక్రమిత వ్యాధుల ప్రభావం, వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ బి.శ్రీనివాస్‌నాయక్, ప్రొఫెసర్లు, సిబ్బంది, దొమ్మేరు పీహెచ్‌సీ వైద్యాధికారి సాంబశివరావు, సీహెచ్‌ఓ బీవీ లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు: కలెక్టర్

సమావేశంలో పాల్గొన్న వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో దూర, దృశ్య సమావేశం నిర్వహించారు. పీ4 అమలు, పీఎం ఆదర్శ్ గ్రామ యోజన తదితరాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జేసీ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో రవీంద్ర తదితరులు హాజరయ్యారు. వెట్రిసెల్వి మాట్లాడుతూ.. పీఎం ఆదర్శ్ గ్రామ యోజనలో భాగంగా గ్రామాల్లో స్థానిక అవసరాలు గుర్తించి, వాటి నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు.

రెండో విడత కౌన్సెలింగ్‌కు 573 మంది

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్‌ఐటీలో గురువారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్‌కు 573 మంది హాజరయ్యారని రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. 803 మందికి కాల్ లెటర్లు పంపామన్నారు. మిగిలిన సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

హాజరైన విద్యార్థులు

మారుతున్న చట్టాలపై అవగాహన అవసరం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మారుతున్న చట్టాలపై ప్యానల్ న్యాయవాదులు మరింత అవగాహన పెంచుకోవాలని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ సూచించారు. స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ప్యానల్ న్యాయవాదులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రత్నప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా వాదించే కేసులకు సంబంధించి న్యాయవాదులు వృత్తి నైపుణ్యం మరింత పెంచుకోవాలన్నారు. ఉచిత కేసులను త్వరితం పూర్తి చేసి కక్షిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

➡ భీమడోలు మండలం గుండుగొలనులోని ఎస్సీ బాలికల వసతి గృహం ఆరేళ్ల కిందట శిథిలమై కూలిపోయింది. అప్పట్నుంచి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని రెండు గదుల్లో 65 మంది బాలికలు వసతి పొందుతున్నారు. పాత భవనం ఆవరణలోని అధ్వాన మరుగుదొడ్లే వినియోగిస్తున్నారు.

➡ ఉంగుటూరు మండలం కైకరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. ఎక్కడికక్కడ శ్లాబు పెచ్చులూడుతోంది. కిటికీలకు తలుపులు, దోమ తెరల్లేవు.

➡ ముసునూరు బీసీ బాలుర వసతి గృహం భవనం శ్లాబు పెచ్చులూడుతోంది. చిన్నపాటి వర్షానికే చెమ్మ గిల్లుతోంది.

పేరు సంక్షేమం.. తీరు సంక్షామం !

ఉంగుటూరు, ఏలూరు టూటౌన్, భీమడోలు, జంగారెడ్డిగూడెం, నూజివీడు- న్యూస్‌టుడే

✪ వసతి గృహాల్లో వెన్నాడుతున్న సమస్యలు

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు సమస్యల ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా చోట్ల భవనాలు శిథిలావస్థకు చేరాయి. పెచ్చులూడి ప్రమాదకరంగా మారాయి. మరుగుదొడ్లకు తలుపుల్లేవు. కిటికీలకు దోమ తెరల్లేవు. వర్షాకాలంలో దోమలు విజృంభిస్తే.. విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదముంది. కొన్నిచోట్ల అరకొరగా దుప్పట్లు ఇవ్వగా.. మరికొన్నిచోట్ల అసలు ఇవ్వలేదు. అద్దె భవనాల్లో సరైన వసతుల్లేక పిల్లలు అల్లాడిపోతున్నారు.

➡ జంగారెడ్డిగూడెం బీసీ బాలుర వసతి గృహంలో పరుపులు, దోమ తెరలు చిరిగిపోయాయి. చేతి పంపు పని చేయడం లేదు.

❯ కూటమి పాలనలో ఉపశమనం..

వైకాపా సర్కారు నిర్లక్ష్యం కారణంగా సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీసికట్టుగా మారింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 13 బీసీ బాలుర వసతి గృహాలకు ఒక్కోదానికి రూ.1.50 లక్షలు చొప్పున కేటాయించింది. 52 ఎస్సీ వసతి గృహాలకు 5.75 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో అధికారులు సదుపాయాలు మెరుగుపరుస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు విశ్వమోహన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నాగరాణి తెలిపారు.

జిల్లాలో వసతి గృహాల వివరాలిలా..

స్థాయి	ఎస్సీ	బీసీ
పాఠశాల	43	19
కళాశాల	15	16
విద్యార్థులు	4,200	2,600

స్థలమిచ్చారు.. చివరకు సెలవిచ్చారు

✦ ఏటీఎస్ ఏర్పాటులో అలసత్వం
✦ అనుమతులు రద్దు చేసిన ప్రభుత్వం

జానంపేటలోని డ్రైవింగ్, ఫిట్‌నెస్‌ల పరీక్ష కేంద్రం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రవాణా శాఖ సేవలను మరింత పారదర్శకంగా అందించాలన్న ఉద్దేశంతో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ కేంద్రాల(ఏటీఎస్ సెంటర్లు) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోనూ కేంద్రం ఏర్పాటుకు అనుమతినిస్తూ గతేడాది ఉత్తర్వులు జారీ అయ్యాయి. అధికారులు టెండర్లు ఆహ్వానించగా.. ఓ గుత్తేదారు దక్కించుకున్నారు. ఏలూరు శివారు వెంకటాపురం చాటపర్రు వద్ద 2.44 ఎకరాల్లో ఆటోమెటెడ్ ఫిట్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు స్థలం పరిశీలించారు. ఏడాది పూర్తయినా, ఇప్పటి వరకు కేంద్రం ప్రారంభించలేదు. గడువులోపు ఏర్పాటు చేయకపోవడంతో.. గుత్తేదారు అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.

అన్నీ సవ్యంగా ఉంటేనే.. జిల్లాలో రోజూ సుమారు 40 వాహనాలు ఎఫ్‌సీకి వస్తుంటాయి. ఫిట్‌నెస్ ధ్రువపత్రాలకొచ్చే వాహనాలను ఎంవీఐలు పరిశీలిస్తారు. వారికి సాయంగా కొందరు కానిస్టేబుళ్లు, హోంగార్డులుంటారు. తొలుత వాహనాల నంబరు సరిచూడటం, ఆపై ఛాసిస్ సంఖ్య, పెయింట్స్, హెడ్ లైట్లు, ఇండికేటర్, వైపర్, హ్యాండ్ బ్రేక్, ఇంజిన్ స్థితిని పరిశీలించి.. అన్నీ సవ్యంగా ఉంటేనే ఎఫ్‌సీ జారీ చేస్తారు. ఇందుకు కనీసం నలుగురు అవసరం. ఏటీఎస్ కేంద్రం అందుబాటులోకి వస్తే సిబ్బందితో సంబంధం లేకుండా పనులు వేగిరమై.. అధికారులపై ఒత్తిడి తగ్గుతుంది. వాహన సామర్థ్య పరీక్షలన్నీ సవ్యంగా సాగే అవకాశాలుంటాయి.

అడ్డదారులకు అడ్డుకట్ట: ఫిట్‌నెస్ ధ్రువపత్రం పొందడానికి చాలా మంది అడ్డదారులు తొక్కడం తెలిసిందే. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే బడి బస్సులు, వ్యాన్‌లు, ఆటోలు ఎఫ్‌సీలకు రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లి.. అక్కడ తూతూమంత్రంగా తనిఖీలు చేసి ధ్రువపత్రాలు పొందుతుంటాయి. ఇందుకు కొందరు సిబ్బంది సహకరించి సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇన్‌ఛార్జి డీటీసీ కృష్ణారావును వివరణ కోరగా.. ఏటీఎస్ కేంద్రం ఏర్పాటుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, వచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆరు ఏఎంసీలకు ఛైర్మన్ల నియామకం

ఏలూరు ఆర్‌ఆర్ పేట, న్యూస్‌టుడే: నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఆరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో ఐదు తెదేపా, ఒకటి భాజపా కైవసం చేసుకున్నాయి. నూజివీడు ఏఎంసీ ఛైర్మన్ పదవికి తెదేపా, జనసేన నాయకులు పోటీ పడటంతో భాజపాకు కేటాయించారు. నూజివీడుతో పాటు భీమవరం ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించారు.

ఏఎంసీ	ఛైర్‌పర్సన్	పార్టీ
నూజివీడు	కంపాటి అరుణ	భాజపా
కైకలూరు	పెనుమత్స త్రినాథరాజు	తెదేపా
పోలవరం	పొట్టా రామారావు	తెదేపా
భీమవరం	కలిదిండి సుజాత	తెదేపా
పెనుగొండ	బడేటి వీరబ్రహ్మం	తెదేపా
నరసాపురం	జక్కం శ్రీమన్నారాయణ	తెదేపా

గత ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

కరపత్రం అందజేస్తున్న చంద్రశేఖర్, పక్కన ఎమ్మెల్యే వెంకటరాజు తదితరులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కమీషన్లకు కక్కుర్తి పడి కల్తీ మద్యం అమ్మకాలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గపు, అవినీతి పరిపాలన జగన్ హయాంలో సాగిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. మద్యం అమ్మకాల్లో నల్లధనమంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని ఆరోపించారు. ద్వారకాతిరుమలలో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి గ్రామంలో పర్యటించి గత ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకు, పలు దుకాణదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాలన బేషుగ్గా ఉందని కితాబునిచ్చారు. గత ప్రభుత్వంలో విచ్చల విడిగా గంజాయిని పెంచి, పిల్లల్ని బానిసలను చేయడంతోపాటు చదువులకు దూరం చేసి వారి భవిష్యత్తును కాలరాసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ తమది రైతులు, కార్మికులు, కర్షకులు ఎక్కువగా ఉండే నియోజకవర్గమని, దాని అభివృద్ధికి మీ సహకారం కావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, లంకా సత్యనారాయణ, మొగతడకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలగా మిగిలింది.. కథగా సాగుతోంది !

☛ బయనేరు వ్యవహారం..రోజుకో తీరు
☛ తాజాగా లోలెవల్ కాజ్‌వే నిర్మాణానికి యోచన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలో బయనేరుపై వంతెన కూలిన ప్రదేశంలో కొత్త వారధి నిర్మాణం అంశం ఆరేళ్లుగా సా..గుతోంది. ప్రతిపాదనల దశలోనే రోజుకో మలుపు తిరుగుతోంది. చివరకు వినూత్నంగా స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులు కష్టమైన భావనకు వచ్చారు. ఈ పనుల కోసం మంజూరై సిద్ధంగా ఉన్న రూ.3.50 కోట్ల సీఆర్‌ఎఫ్ నిధులతో వంతెన బదులుగా లోలెవల్ కాజ్‌వే నిర్మాణం చేస్తే బాగుంటుందన్న ఆలోచనకు వచ్చారు. ఈ మేరకు పాత ప్రతిపాదనలు పక్కన పెట్టి తాజాగా లోలెవల్ కాజ్‌వే కోసం ప్రతిపాదించేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు జరుగుతోంది. పట్టిసపాలెం వద్ద కూడా జల్లేరు వాగుపై వంతెన ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో రూ.కోటి వెచ్చించి కాజ్‌వే కట్టారు. దీని వల్ల దాదాపు 8 ఏళ్లుగా ఉన్న రహదారి సమస్య పరిష్కారమైంది. దీని తరహాలోనే బయనేరు పైనా లోలెవల్ కాజ్‌వే నిర్మించాలని భావిస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ పేర్కొన్నారు.

బయనేరుపై కూలిన వంతెన

గుత్తేదారులు ముందుకు రాకనే..

ఇప్పటి వరకు సీఆర్‌ఎఫ్ నిధులు రూ.3.50 కోట్లతో వారధి కట్టాలని టెండర్లు పిలుస్తూ వచ్చారు. ఇది గిట్టుబాటు కాదని గుత్తేదారులు గడచిన ఆరేళ్లలో ఒక్కరూ ముందుకు రాలేదు. ఇటీవల మళ్లీ ఈ వంతెన అంచనాలు పెంచి రూ.6 కోట్లతో తాజాగా ప్రతిపాదించారు. ఇది కూడా ప్రాథమిక దశలోనే ఉంది. తాజా ప్రతిపాదన ప్రకారం వంతెన కట్టాలంటే అందుబాటులో ఉన్న రూ.3.50 కోట్ల సీఆర్‌ఎఫ్ నిధులకు అదనంగా మరో రూ.2.50 అవసరం. ఇవి మంజూరై టెండరు పిలిచేనాటికి మరో ఏడాది దాటినా ఆశ్చర్య పోనవసరం లేదు. ఇప్పటికే ఆర్‌అండ్‌బీ సీఈ కార్యాలయానికి వెళ్తున్న ప్రతిపాదనలు బుట్టదాఖలవుతున్నాయి. పైగా దస్త్రాలు మాయమవుతుండటం గమనార్హం. ఇందుకు బయనేరు వారధి నిర్మాణానికి పంపిన ప్రతిపాదనలే నిదర్శనం. ఇప్పటికే మూడు పర్యాయాలు సీఈ కార్యాలయానికి దస్త్రాలు పంపారు. అయినా అతీగతీ లేదు. ఈ తరుణంలోనే లోలెవల్ కాజ్‌వే అంశం తెరపైకి వచ్చింది.

సమస్యలు తెలుసుకొని పరిష్కరించండి: ఎస్పీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్‌కొచ్చే మహిళలు, వృద్ధులతో మర్యాదగా మసులుకుంటూ.. వారి సమస్యలు తెలుసుకోవాలని, ఆపై వాటిని పరిష్కరించాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో 'మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మానసిక వికాసం, విధి నిర్వహణలో సవాళ్లపై గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మనస్తత్వ నిపుణులు కొరపాటి సునీతారాకేశ్ ప్రధాన వక్తగా వ్యవహరించి మాట్లాడారు. ఎస్పీ ప్రసంగిస్తూ.. ఉద్యోగినులు విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలంటే, తొలుత ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమర్థంగా విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. భయానికి దూరంగా ఉంటూ ధైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, సీఐలు మల్లేశ్వరరావు, సుబ్బారావు, హబీబ్ బాషా, మహిళా ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ప్రమాదాలకు స్వాగతం

రహదారి అధ్వానం.. కనిపించని సూచికలు

ద్వారకాతిరుమలలో గుంతలమయంగా రహదారి

పంగిడిగూడెం వద్ద సూచిక ఇలా

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది భక్తులు ప్రయాణం చేసే రహదారి ప్రమాదాలకు స్వాగతం పలుకుతోంది. ప్రమాద సూచిక బోర్డులు పూర్తిగా పాడైపోయి ఎక్కడా కనిపించని పరిస్థితి. గతంలో ఉండేవి అన్నట్లు ఎక్కడో కొన్ని ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయి. పలు చోట్ల భారీ గుంతలు పడ్డాయి.

ద్వారకాతిరుమలకు వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిగా వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా భీమడోలు -ద్వారకాతిరుమల రహదారిని గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్లతో 16.2కిలో మీటర్లు మేర నాలుగు వరుసలుగా విస్తరించారు. డివైడర్‌కు ఉన్న ఖాళీల వద్ద రెండు వైపులా త్రికోణం ఆకృతిలో ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లతో కూడిన ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇవెక్కడా కనిపించడం లేదు. ప్రమాదకర మలుపుల వద్ద కూడా హెచ్చరిక బోర్డులు పలు చోట్ల లేవు. 'రోడ్డు నిర్వహణకు నాలుగేళ్ల నుంచి నిధులు రాలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది నిర్వహణకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. టెండర్ ప్రక్రియ పూర్తవగానే రోడ్డుకు అన్ని విధాలా మరమ్మతులు చేపడతాం' అని ర.భ. శాఖ డీఈ గోవింద్ మోహన్ తెలిపారు.

20 వరకు రైల్వే గేటు మూత కొనసాగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక నిమ్మకాయల మార్కెట్ యార్డు సమీప రైల్వే గేటు మరమ్మతులు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 20 వరకు గేటు మూసివేత కొనసాగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీరు ఎస్.లోకేశ్ తెలిపారు. దీన్ని ప్రజలు గమనించి సహకరించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు.

స్పిల్‌వే వద్ద 27.15 మీటర్లకు తగ్గిన వరద

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరికి వచ్చిన వరద రోజు రోజుకు తగ్గుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద గురువారం సాయంత్రానికి నీటి మట్టం 27.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 1.15 లక్షల క్యూసెక్కులు గోదావరిలోకి వెళ్తున్నట్లు జలవనరులశాఖధికారులు పేర్కొన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా కుడి కాలువలోకి 7,700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షణ డీఈ సురేశ్ చెప్పారు.

ఊళ్లను చీల్చి.. కన్నీటిని మిగిల్చి

▼ గత ప్రభుత్వ నిర్వాకంతో విడిపోయిన గ్రామాలు ▼ పునరావాసానికి దూరమైన నిర్వాసితులు

యర్రబోరు గ్రామస్థులు

ఈనాడు ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కథనం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల నిర్వాసితులకు ఏళ్ల తరబడి అన్యాయమే జరుగుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పులు వేలేరుపాడు మండలంలోని 8 గ్రామాల ప్రజలకు గుండెకోత మిగిల్చాయి. ముంపు గ్రామాలను రెండుగా చీల్చి కాంటూరు లెక్కలతో విడగొట్టారు. ఈ గ్రామాలు ముందుగానే వరదలకు మునుగుతున్నా.. 45 కాంటూరు లెవల్‌లో ముంపునకు గురవుతాయని తప్పుడు అంచనా వేసి పరిహారం నుంచి పక్కకు నెట్టారు. నడిమిగొమ్ము, యర్రబోరు, తాట్కూరుగొమ్ము కాలనీ గ్రామాలను రోడ్డుకు ఒక పక్క కొన్ని కుటుంబాలను 41 కాంటూరులో కలిపి మరో పక్క కుటుంబాలను 45 కాంటూరులో కలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు కొందరు పునరావాస కాలనీకి వెళ్లగా మరికొందరు అక్కడే మిగిలిపోయారు. దీంతో వరదలకు ఎటు తలదాచుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి చివరకు నిరాశ చెందారు. ఉన్నతాధికారులకు ఎన్నో సార్లు గోడు వెళ్లబుచ్చినా ఫలితం లేదని వాపోతున్నారు. మిగిలిన మద్దిగట్ల, పాత పూచిరాల, సుద్దగుంపు, చాగరపల్లి, కొర్రాజులగూడెం గ్రామాల పరిస్థితి అయోమయంగానే తయారైంది. మొదటి ప్రమాద హెచ్చరికకు రహదారులు, ఇళ్లు నీట మునిగే ఈ గ్రామాలను వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రేడర్ సర్వేలో తప్పుడు నివేదికలను చేకూర్చారు. ముందుగానే నీట మునిగే గ్రామాలను ముంపులో కలపకుండా.. ముంపులో లేని గ్రామాలకు ముందుగానే పరిహారం చెల్లించారు. ఇలా అనేక రకాలుగా గత ప్రభుత్వం నిర్వాసితుల జీవితాలతో ఆటలాడింది.

కాంటూరు లెక్కతో అన్యాయం

ముఖ్యమంత్రి చంద్రబాబు కాంటూరుతో సంబంధం లేకుండా మునిగిన ఇళ్లకు పరిహారం ఇవ్వాలని గతంలోనే చెప్పారు. అయితే వైకాపా కాంటూరు లెక్కలు తెచ్చి మాకు అన్యాయం చేసింది. రోడ్డుకు అవతలి వైపునున్న మా యర్రబోరు గ్రామానికి పరిహారం చెల్లించి. మమ్మల్ని 41 కాంటూరు జాబితాలో లేకుండా చేశారు. **- శివరాం, యర్రబోరు గ్రామం.**

మా 26 కుటుంబాలు ఏమవ్వాలి

మా నడిమిగొమ్ము గ్రామంలో మొత్తం 84 కుటుంబాలు. దీంట్లో 58 కుటుంబాలకు పరిహారం చెల్లించి పునరావాస కాలనీలకు పంపారు. దీంతో గ్రామంలో 26 కుటుంబాలు మిగిలాం. ఉన్నతాధికారుల దగ్గరకు నెలకు రెండు సార్లు వెళ్లి మొరపెట్టుకున్నా ఎవరూ స్పందించటం లేదు.
- బుడిపిటి గంగమ్మ, నడిమిగొమ్ము.

ఆటిజం చిన్నారుల భవితకు భరోసా

బాధితుల కోసం ప్రత్యేక కేంద్రాలు

ఆటిజం పిల్లలకు శిక్షణ ఇస్తూ..

కైకలూరు, న్యూస్‌టుడే: ఆటిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారుల సంఖ్య ఇటీవల కాలంలో అధికమైంది. ఈ సమస్య ఉన్న పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి భిన్నంగా ప్రవర్తిస్తుంటారు. సాధారణ పిల్లల్లా తమ బిడ్డలు ఉండక పోవడంతో వారిలో మార్పు తీసుకువచ్చేందుకు తల్లిదండ్రులు యాతన పడుతున్నారు. ఇటువంటి చిన్నారుల సంక్షేమంతో పాటు విద్యా నైపుణ్యాలను పెంపొందించి భవితకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఆటిజం బాధితులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టి నిధులు అందించింది. ● ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ఆటిజం చికిత్స అందుబాటులో ఉంది. అయితే ఇకపై ఈసేవలను రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందించనుంది. ఒక్కో కేంద్రానికి రూ.27.75 లక్షలు చొప్పున మంజూరు చేసింది. ముందుగా ప్రతి మున్సిపాలిటీకి ఒక కేంద్రం అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా భవిత పాఠశాలల్లో 286 మంది పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడిలో ఆటిజం కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. పీఎంశ్రీ పథకంలో ఎంపికైన పాఠశాలల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

మానసిక స్థితి మెరుగు

ఆటిజం సమస్యలున్న పిల్లలు ప్రత్యేకంగా కనబడతారు. వయసుకు తగ్గ మానసిక ఎదుగుదల లోపించడం తోటివారితో కలివిడిగా లేకపోవడం ప్రధాన లక్షణాలు. ఎదుట వారి కళ్లలోకి చూసి మాట్లాడలేరు. చెప్పిన విషయాన్ని పదేపదే చెప్తూ ప్రమాదాలను ఏమాత్రం గుర్తించలేరు. పేరుతో పిలిచినా పలకకుండా చేసిన పనినే మళ్లీమళ్లీ చేస్తారు. కారణం లేకుండా నవ్వడం అదే సమయంలో ఏడవడం వంటివి చేస్తుంటారు. ఇటువంటి పిల్లల మానసిక స్థితి మెరుగునకు ఈ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. స్పీచ్ లాంగ్వేజ్, వ్యక్తిగత ప్రవర్తన, ఆక్యుపేషనల్, మ్యూజిక్ థెరపీపై ప్రత్యేక ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వనున్నారు.

త్వరలో నాలుగు చోట్ల అందుబాటులోకి : ఈ విద్యా సంవత్సరం నుంచే జిల్లాలో 4 ఆటిజం కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తాం. పీఎంశ్రీకి ఎంపికైన పాఠశాలల్లో పూర్తి వసతులు ఉండే ప్రత్యేక గదుల నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నాం. పిల్లల్లో మానసిక వైకల్యానికి చికిత్సనిస్తూ నైపుణ్యాభివృద్ధి పెంపొందించేలా శిక్షణ ఇస్తాం. **- కురేళ్ల పంకజ్ కుమార్, జిల్లా సమగ్రశిక్షా ఏపీసీ**

శ్రీవారి హుండీల ఆదాయం రూ.2.82 కోట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామికి హుండీల ద్వారా అధిక మొత్తంలో ఆదాయం లభించింది. దేవస్థానం కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు గురువారం హుండీలు తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 30 రోజులకు నగదు రూ.2,82,31,619, బంగారం 202 గ్రాములు, వెండి 5.546 కిలోలు లభించినట్లు ఆలయ ఈవో ఎన్‌వి ఎస్ఎన్ మూర్తి తెలిపారు. చెల్లని పాత నోట్లతో పాటు పలు దేశాల కరెన్సీ కూడా సమకూరిందని ఆయన పేర్కొన్నారు.

ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

వాసవీ మాతకు ఆషాఢ సారె

పెనుగొండ, న్యూస్‌టుడే: ఆషాఢం సందర్భంగా వాసవీ క్లబ్స్ అంతర్జాతీయ 32 జిల్లాలకు చెందిన వాసవీయన్లు స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 32 రకాల ఆషాఢ సారెను సమర్పించారు. ఉదయం నుంచి పెనుగొండలో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

వసతి గృహం పునఃప్రారంభించండి

జేసీ ధాత్రిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అమరవరం వసతిగృహం పూర్వ విద్యార్థులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఎందరో ఉన్నతికి తోడ్పడిన అమరవరం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలని పూర్వ విద్యార్థులు గురువారం ఏలూరులోని జేసీ ధాత్రిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. 1967లో ప్రారంభించిన ఈ వసతిగృహం వందల మంది ఉన్నతాధికారులను తయారు చేసిందన్నారు. సింగరేణి మాజీ జీఎం ఎస్.వెంకటేశ్వర్లు, పాల్వంచ విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రెంటాల వెంకట్, విజయవాడలో బీఎస్ఎన్ఎల్ ఇంజినీర్ చిట్టిబాబు, పీడీ చింతమళ్ల కాంతారావు, పదవీ విరమణ చేసిన వారు జేసీని కలిశారు. 2014 వరకూ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన ఈ వసతి గృహాన్ని ఏపీలో విలీనమయ్యాక ఎత్తేశారని తెలిపారు.

పరిమితికి మించి.. ప్రమాదం పొంచి!

జిల్లా వ్యాప్తంగా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా.. క్షతగాత్రులవుతున్నా.. ప్రజల ఆలోచన ధోరణి మారడం లేదు. కొందరు వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. దీనిపై నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి, పరిమితికి మించి ప్రయాణంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

అత్యాశ వద్దు.. మోసపోవద్దు!

సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో వక్తలు

మాట్లాడుతున్న ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఏలూరు అర్బన్, టూటౌన్, వన్‌టౌన్- న్యూస్‌టుడే: విద్యార్థులు అత్యాశకెళ్లి.. మోసపోవద్దని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో 'సైబర్ మోసాలు- జాగ్రత్తలు'పై 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఫోన్‌తో ఎన్ని ఉపయోగాలున్నాయో, దాన్ని సరిగా వినియోగించకుంటే అన్నే ప్రమాదాలున్నాయన్నారు. అవసరం మేరకే అంతర్జాలం వాడాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దని సూచించారు. సైబర్ సెల్ విభాగం ప్రతినిధులు, మహిళా పోలీసుస్టేషన్ అధికారులు పాల్గొని పలు అంశాలను కూలంకషంగా విశదీకరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కళాశాల ప్రధానాచార్యుడు వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు

చట్టాలపై అవగాహన అవసరం

సైబర్ నేరాలు రెండు రకాలు. ఒకటి నగదు, రెండోది మానసిక పరిస్థితికి సంబంధించినవి. ఈ విషయం ఫోన్లు వాడే ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. సామాజిక మాధ్యమాల వినియోగాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిది. సైబర్ మోసాలకు గురితే, ఎలా స్పందించాలి.. పరిహారం ఎలా పొందవచ్చన్న విషయాలపై అవగాహన ఉండాలి. చట్టాలపైనా పూర్తిగా విషయ పరిజ్ఞానం అవసరం. అత్యాశకు పోవద్దు. సులభంగా సొమ్ము ఆర్జించాలన్న భావన విడనాడాలి. - ఎం.సుబ్బారావు, మహిళా పోలీసుస్టేషన్ సీఐ, ఏలూరు

అనవసర లింక్‌లు తెరవొద్దు

ఫోన్‌కొచ్చే అనవసర లింక్‌లు తెరవొద్దు. ప్రభుత్వ పథకాల సొమ్ములు, వ్యక్తిగత రుణం, ఉద్యోగం పొందడానికి లింక్ క్లిక్ చేయండంటూ పలు రకాల యాప్‌ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో సంక్షిప్త సందేశాలు, లింక్‌లు వస్తుంటాయి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నొక్కొద్దు. ఎవరైనా ఫోన్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటే బెదిరిపోవద్దు. చట్టంలో అలాంటివి ఏవీ లేవు. ఆన్‌లైన్ ఆఫర్లు స్వీకరించవద్దు. ఎలాంటి స్క్రాచ్ కార్డులు తెరవద్దు. - జి.దాసు, సైబర్ సెల్ సీఐ

సమాచారం ఇవ్వండి

సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబరుకు ఫోను చేసి తెలపండి. ఏపీకే ఫైళ్లు తెరవకండి. డార్క్‌వెబ్ జోలికి వెళ్లొద్దు. ఫోన్లో అనవసర యాప్‌లు తొలగించండి. ఫోన్ అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా వెంటనే సిమ్‌ను బ్లాక్ చేయించుకోండి. బ్యాంకు ఖాతాను సైతం బ్లాక్ చేయించుకోవడం మంచిది. మరిన్ని వివరాలకు https://ybercrime.gov.in వెబ్‌సైట్ చూడండి. - ఎస్.వల్లీపద్మ, సైబర్ సెల్ ఎస్సై

చంద్రశేఖర్‌కు శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

చిన వేంకన్న సేవలో కేంద్ర సహాయ మంత్రి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం సందర్శించారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి మనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు.

తథాగతుని చెంత రంగుల హరివిల్లు!

పగలంతా భానుడి భగభగలతో అల్లాడిన ఏలూరువాసులు సాయంత్రం వేళ దట్టమైన మబ్బులు కమ్ముకొని చల్లని గాలులు వీయడంతో ఉపశమనం పొందారు. సత్యనారాయణ థియేటరు రోడ్డులోని పార్కులో గౌతమ బుద్ధుని విగ్రహం చెంత హరివిల్లును పోలినట్టుగా మబ్బులు సప్తవర్ణాలను పులుముకొని కనువిందు చేశాయి. - ఈనాడు, ఏలూరు

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు: రఘురామ

ఉప సభాపతిని సత్కరిస్తున్న విద్యుత్తు ఐకాస నాయకులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. భీమవరంలో విడిది కార్యాలయంలో ఆయన్ను ఉమ్మడి జిల్లా విద్యుత్తు ఉద్యోగుల జీపీఎఫ్ సాధన సమితి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఏఈలకు ఏడీఈలుగా ఉద్యోగోన్నతి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పని చేస్తున్న పలువురు ఏఈలకు ఏడీఈలుగా ఉద్యోగోన్నతి కల్పించి పోస్టింగిచ్చారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు కన్‌స్ట్రక్షన్ విభాగం ఏఈ యువరాజుకు ఏడీఈగా ఉద్యోగోన్నతి కల్పించి జంగారెడ్డిగూడెనికి, ఏలూరు కమర్షియల్ విభాగం ఏఈ భీమేశ్వరరావును ఉంగుటూరు, ఉంగుటూరు ఏడీఈ శ్రీనివాస్‌ను అమలాపురం, పోలవరం ఏడీఈ గోపాలకృష్ణను రంపచోడవరానికి బదిలీ చేశారు.

పల్లెల్లో మ్యాజిక్ డ్రెయిన్లు

- మురుగు సమస్యకు మోక్షం
- భూగర్భ జలాల వృద్ధితో కటాక్షం

పాలకొల్లు, న్యూస్‌టుడే

పాలకొల్లు మండలం లంకలకోడేరు పరిధిలోని వెదుళ్లపాలెం, యలమంచిలి మండలం మేడపాడులో సీసీ డ్రెయిన్ల నిర్మాణం, కచ్చా డ్రెయిన్ల ఏర్పాటు జరగలేదు. దీంతో ఏ పక్కకు వెళ్లినా రహదారులపై మురుగే దర్శనమిస్తోంది. గ్రామం అంతటా డ్రెయిన్లు నిర్మించాలంటే రూ.కోట్లలో నిధులు అవసరం. పల్లెల్లో ఇటువంటి మురుగు సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఇప్పుడు మ్యాజిక్ డ్రెయిన్లు అందుబాటులోకి వచ్చాయి. జాతీయ ఉపాధి హామీ నిధులు వినియోగించుకుని జిల్లాలో మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేయడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు.

వెదుళ్లపాలెం ప్రధాన రహదారిలో రోడ్డుపై ఇలా...

పైలట్‌గా కుంచనపల్లి.. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామాన్ని జిల్లాలో నమూనా గ్రామంగా ఎంపిక చేశారు. 6 వేల జనాభా గల గ్రామంలో 1650 వరకు ఇళ్లు ఉన్నాయి. 4.42 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉన్న కుంచనపల్లిలో మురుగునీరు బహిరంగంగా ప్రవహిస్తుంటుంది. కొన్ని ప్రాంతాల్లో జలవనరుల్లో మురుగునీరు కలిసి జల కాలుష్యం జరుగుతోంది. చెత్త సేకరించే పంచాయతీ సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఇక్కడ మురుగు సమస్యకు పరిష్కారం చూపేందుకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని సంకల్పించారు.

అసలు ఇది ఎక్కడ మొదలైంది.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరంలో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించింది. అక్కడ ఆశించిన ఫలితాలు రావడంతో ప్రతి జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇంకుడు గుంతల నమూనాలో నిర్మించే కచ్చా డ్రెయిన్లనే మ్యాజిక్ డ్రెయిన్లుగా పిలుస్తున్నారు. వీటిని ఏర్పాటు చేస్తే ఎప్పటి మురుగు అప్పుడే భూమిలోకి ఇంకిపోతుంది. నిత్యం నిర్వహణ చూడాల్సిన అవసరం ఉండదు. అన్ని ప్రాంతాల్లోనూ భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి. ఈ విషయమై డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు మాట్లాడుతూ.. కుంచనపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు.

స్ఫూర్తిమంతులు.. పల్లె ప్రదాతలు

గ్రామానికి ప్రవాసాంధ్రుడి చేయూత

కలిదిండి, న్యూస్‌టుడే: 'అమెరికా వెళ్తున్నావ్. సొంతూరికి కొంత సేవ చెయ్యి' అని అమ్మ చెప్పిన మాట కోరుకొల్లులోని బొబ్బులిగూడేనికి చెందిన ప్రవాసాంధ్రుడు వర్రే వెంకట సత్యనారాయణకు వేదవాక్కయ్యింది. తండ్రి వర్రే జగన్నాథం పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి స్వగ్రామంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భార్య నీరజతో 15 ఏళ్లలో రూ.1.50 కోట్లు గ్రామ అభివృద్ధికి వెచ్చించి స్ఫూర్తిగా నిలిచారు. వారి సేవలు 'ఈనాడు-ఈటీవీ' ఎదుట పలువురు గ్రామస్థులు వివరించారు.

బహుముఖ సేవలు.. బొబ్బులిగూడెం రోడ్డు నిర్మాణంలో తొలిసారి భాగస్వామిగా మారిన సత్యనారాయణ దేవాలయాలు, చర్చిల అభివృద్ధికి రూ.65 లక్షలు వెచ్చించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో కళా వేదిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రహరీ నిర్మాణంతో 900 మంది విద్యార్థులకు ఉపయుక్తంగా మారింది. తామరకొల్లులో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమ భవనం ఎందరో పేదలకు ఆశ్రయమిస్తోంది.

ఊరంతా మంచి.. సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో రూ.18 లక్షలతో నిర్మించిన కల్యాణ వేదిక ఊరందరికీ ఉపయోగపడుతోంది. గ్రామాభివృద్ధితో పాటు నిరుపేద కుటుంబాలకూ సత్యనారాయణ దంపతులు అండగా నిలిచారు. పేద విద్యార్థుల చదువు, చిన్నారుల క్యాన్సర్ చికిత్సకు ఆర్థికంగా చేయూతనిచ్చారని ట్రస్టు కార్యదర్శి చన్నంశెట్టి కృష్ణ వివరించారు.

శ్మశాన వాటిక అభివృద్ధి చేయించండి.. సేవగా కాకుండా బాధ్యతగా భావించి రూ.1.50 కోట్ల మేర అభివృద్ధి పనులు చేయించా. అయినా.. నాకొక అసంతృప్తి ఉంది. శ్మశాన వాటిక అభివృద్ధికి నేనిచ్చిన రూ.3 లక్షలతో కలిపి రూ.14.21 లక్షల ఉపాధి నిధులు మంజూరయ్యాయి. వర్క్ ఆర్డర్ కూడా ఇచ్చారు. ఆరేళ్ల నుంచి ఆ పనులు ప్రారంభించలేదు. శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని పాలకులు, అధికారులను కోరుతున్నా' అని చరవాణి ద్వారా తమ మనోభావాన్ని వ్యక్తం చేశారు వర్రే వెంకట సత్యనారాయణ.

జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన కళా వేదిక

వర్రే వెంకట సత్యనారాయణ, నీరజ దంపతులు

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న బంగార్రాజు

పదిహేనేళ్లుగా పింఛను అందజేత

పుట్టిన ఊరికి సేవ చేయాలంటే డబ్బు ఉంటే సరిపోదు. సంకల్ప బలం ఉండాలి. కుటుంబం తోడుగా నిలవాలి. ఉప్పుటేరు తీరాన ఉన్న ఆ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తనవంతుగా నడుం బిగించాడా యువకుడు. పదిహేనేళ్లుగా రూ.70 లక్షలు వెచ్చించి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. కలిదిండి మండలం తాడినాడ గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకట బంగ్రారాజు. ఆక్వా సాగులో రాణిస్తున్న ఆయన తన రాబడిలో కొంత ఊరికి కేటాయిస్తున్నారు. తాడినాడ, చినతాడినాడలోని పలు పాఠశాలల్లో వసతుల కల్పనకు రూ.20 లక్షలు వెచ్చించారు. 15 మంది ఒంటరి మహిళలకు నెలకు రూ.200 చొప్పున పదిహేనేళ్లుగా పింఛను అందిస్తున్నారు. గ్రామంలో రహదారి మరమ్మతులకు దఫదఫాలుగా రూ.10లక్షలు వెచ్చించారు. ఆలయాల అభివృద్ధికి రూ.25 లక్షలు ఖర్చు చేశారు. ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకున్నప్పుడు ప్రభుత్వాలకు వితరణగా లక్షలాది రూపాయలు అందిస్తున్నారు. 'సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. భగవంతుని ఆశీస్సులతో మున్ముందు గ్రామానికి మరింత చేదోడుగా నిలుస్తానని' బంగార్రాజు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అపస్మారక స్థితిలో యువతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్నేహితురాలిని ఇంటి వద్ద దించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన విజయవాడ పశ్చిమ బైపాస్‌లో గన్నవరం మండలం మర్లపాలెం రైల్వేగేట్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడేనికి చెందిన ఈడే పవన్(25) విజయవాడలో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన గరికపాటి భాగ్యలక్ష్మి స్నేహితురాలు. పని నిమిత్తం బుధవారం రాత్రి గన్నవరం వెళ్లిన పవన్‌కు.. స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి ఫోన్ చేసి ఇంటివద్ద దించాలని కోరింది. అతను ఆమెను ఎక్కించుకొని పశ్చిమ బైపాస్ మీదుగా బయలుదేరాడు. మార్గమధ్యలో మర్లపాలెం రైల్వేగేట్ దాటగానే ఎదురుగా వెళ్తున్న నిలిపిన వాహనాన్ని వీరి వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో పవన్, భాగ్యలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి వాహనదారులు పోలీసులకు సమాచారం ఇచ్చి స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పవన్ మృతి చెందగా.. భాగ్యలక్ష్మి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొట్టి వ్యక్తి..

కలిదిండి, న్యూస్‌టుడే: లారీ ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కాళ్ల మండలం ఏలూరుపాడుకు చెందిన అరువుగొట్టి సత్తిబాబు (45) గురువారం ఉదయం కలిదిండి మండలంలోని గుర్వాయిపాలెం సైకిల్‌పై పని మీద వచ్చారు. తిరిగి ఏలూరుపాడు వెళ్తుండగా.. గుర్వాయిపాలెంలోని రామిరెడ్డినగర్ అడ్డరోడ్డు వద్దకు వెళ్లేసరికి వెనుక నుంచి బియ్యం బస్తాల లోడుతో వస్తున్న లారీ సత్తిబాబు సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో అధిక రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కైకలూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై వివరించారు.

కాలువలో మృతదేహం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉంగుటూరు వంతెన వద్ద ఏలూరు కాలువలో గురువారం మృతదేహం లభ్యమైనట్లు చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. వంతెన వద్ద కాలువ తూడులో కుళ్లిపోయిన దశలో మృతదేహం ఇరుక్కుపోయి స్థానికులకు కనిపించింది. వారిచ్చిన సమాచారంతో చేబ్రోలు పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతదేహం ప్యాంటు జేబులో లభించిన ఆధార్, వైకల్య ధ్రువపత్రం ఆధారంగా గుంటూరుకు చెందిన గంజి దుర్గా నారాయణ(42)గా గుర్తించారు. మృతదేహాన్ని నిడమర్రు సీఐ ఎన్.రజనీకుమార్ పరిశీలించారు. అనంతరం తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము, కలెక్టరేట్ కాంపౌండ్
ఏలూరు, ఫోన్: 08812-230448, 77020 03584
రీ టెండర్ ప్రకటన
రెండవ దశ రవాణా (స్టేజ్-2)
టెండర్ నోటీసు నెం. PDS/28/Stage-II/2025-2027/CSC తేది: 17-07-2025
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, ఏలూరు జిల్లాలో బియ్యము, పంచదార, కందిపప్పు, పామ్ ఆయిల్, రాగి / జొన్నల పిండి మరియు ప్రభుత్వము వారు నిర్ణయించినట్టి ఇతర నిత్య అవసర వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం మరియు సంక్షేమ హాస్టల్స్‌కు వివిధ మండల స్థాయి గోదాములైన కైకలూరు మరియు నూజివీడు నుండి లేదా బఫర్ గోదాముల నుండి అనుసంధానించబడిన మండలములోని చౌక ధర దుకాణములకు లేదా గ్రామ / వార్డు సచివాలయములకు / సంక్షేమ సంస్థలకు / హాస్టల్స్ మరియు ప్రభుత్వము వారు సూచించిన ఏదేని ఇతర ప్రదేశములకు 2025-27 సంవత్సరమునకు (నియామకము తేదీ నుండి 31-03-2027 వరకు) రెండవ దశ రవాణా (స్టేజ్-2) చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ మరియు వివరాలు ఈ లింకు https://eluru.ap.gov.in/notice_category/tenders/ నందు పొందగలరు.
సం/- సంయుక్త కలెక్టర్ మరియు ఎక్స్ అఫిషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, ఏలూరు జిల్లా

పంట పొలంలోకి బడి బస్సు బోల్తా

తప్పిన పెను ప్రమాదం

ఆసుపత్రిలో విద్యార్థిని పరామర్శిస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి పంట పొలంలో బోల్తా కొట్టిన ఘటన గురువారం ఇరగవరం మండలం రేలంగి శివారు గమళ్లపాడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో తణుకు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. తణుకులోని ఒక విద్యాసంస్థ బస్సు ఉదయం పెనుమంట్ర నుంచి బయల్దేరి విద్యార్థులను ఎక్కించుకుంటూ గమళ్లపాడు శివారు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి రోడ్డు అంచుకు దిగడంతో చక్రాలు జారి వరిచేలలో బోల్తా కొట్టింది. అక్కడే వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు బస్సు అద్దాలు పగులగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. బస్సులో 23 మంది విద్యార్థులు ఉండగా.. వీరిలో పల్లవి, కీర్తిశ్రీ, అశోక్, రేష్మలకు స్వల్పగాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బస్సు నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్సై జానా సతీష్ తెలిపారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో తణుకు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈమె వెంట ఇరగవరం తహసీల్దార్ సుందరరాజు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ.. బస్సు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బస్సుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించే యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు బస్సు డ్రైవర్లు చరవాణి మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆశ్రమ పాఠశాలల తనిఖీ

కుక్కునూరు, న్యూస్‌టుడే: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో బోధన, వసతులు, విద్యార్థులకు అందుతున్న ఉపకరణాలపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం మాధారం బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ తనిఖీలు జరిగాయి. ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీవిద్య, సీఎంవో శ్రీనివాస్‌లు ఈ తనిఖీల్లో పాల్గొని పరిశీలించారు. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న బోధన, విద్యా కిట్ల పంపిణీ వంటి అంశాలపై ఆరా తీశారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. మరుగుదొడ్లు, ఇతర వసతులు ఎలా ఉన్నది చూసి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలో విద్యార్థులకు జరుగుతున్న బోధనను పరిశీలించారు. వీరి వెంట ఐటీడీఏకు చెందిన డీవైఈవో కేఆర్పీ కుమార్, అకడమిక్ మోనిటరింగ్ అధికారి శిరమయ్య, జీసీడీవో రాజేశ్వరి ఉన్నారు.

ప్రాణం తీసిన బైక్ అపహరణ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని తస్కరించిన ఓ బాలుడు.. అక్కణ్నుంచి పరారయ్యేందుకు వాహనాన్ని వేగంగా నడుపుతూ వృద్ధుడిని ఢీకొన్నాడు. ఈ ఘటనలో ఆర్ఆర్‌పేటకు చెందిన మెండాల చిన్నా(60) మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. చిన్నా చెత్త కాగితాలు ఏరుకుని అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 10 అర్ధరాత్రి తోపుడు బండి తోసుకుంటూ వెళ్తున్నారు. రైల్వేస్టేషన్ సమీపంలో పదహారేళ్ల బాలుడు ద్విచక్ర వాహనం చోరీ చేసి, వేగంగా వెళ్లే క్రమంలో వృద్ధుడిని ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం విజయవాడ తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు గురువారం మృతి చెందారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చోరీ కేసుల్లో నలుగురికి జైలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో నేరం రుజువు కావడంతో నలుగురు వ్యక్తులకు తాడేపల్లిగూడెం న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన మంగర సాయిసాగర్.. మేకల నాగలక్ష్మికి చెందిన ద్విచక్ర వాహనాన్ని గత ఏడాది చోరీ చేశారు. నేరం రుజువు కావడంతో జడ్జి కె.లలిత నిందితుడికి ఐదు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. అలాగే పెడనకు చెందిన నామన శ్రీనివాసరావు, తాడేరుకు చెందిన మోకా దుర్గారావు పట్టణంలోని ఎరుబండి వీర వెంకట ఆంజనేయులు ఇంటి ముందు ఉన్న వాహనాన్ని దొంగిలించారు. నేరం రుజువు కావడంతో వీరిద్దరికీ ఎనిమిది నెలల జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. ఇంటి దొంగతనం, ద్విచక్ర వాహనం చోరీ కేసుల్లో గుంటూరుకు చెందిన తిరువీధుల మహేశ్‌కు ఒక్కొక్క కేసులో ఎనిమిది నెలల జైలు, రూ.2 వేల జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.

గంజాయి స్వాధీనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలోని గునుపూడి రైల్వే అండర్ పాస్ వద్ద మంచినీటి సర్వీసు రిజర్వాయరు సమీపంలో రూ.60 వేలు విలువైన 2.862 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కరుణాకర్, దుర్గాప్రసాద్, ప్రభుకుమార్, నాగార్జునను అదుపులోకి తీసుకున్నారు. సీఐ ఎం.నాగరాజు పర్యవేక్షణలో ఎస్సై కృష్ణాజీ దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారిలో కరుణాకర్ స్వస్థలం ఒడిశాలో రాయగడ. అక్కడి నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకొచ్చి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలు అవసరం

హీల్ ప్రతినిధులకు నమూనా చెక్కును అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో హీల్ పాఠశాలలో నాయకత్వ అభివృద్ధి లక్షణాలపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆఖరి రోజు గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అంకిత భావంతో అందించాలని సూచించారు. పీఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు చేయాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు వితరణగా ఇచ్చిన రూ.1,14,700 నమూనా చెక్కును హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈవో కె.అజయ్‌కుమార్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కె.ఆనంద్ కుమార్, సమగ్ర శిక్షా ఏఎంవో రెడ్డి రామారావు పాల్గొన్నారు

20న బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా నగరపాలకోన్నత పాఠశాలలో ఈ నెల 20న ఉమ్మడి జిల్లా బాలికల బాస్కెట్‌బాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసరావు తెలిపారు. 2007 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికయ్యే క్రీడాకారులు ఆగస్టు 14 నుంచి పిఠాపురంలో నిర్వహించనున్న జూనియర్ బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

JOBS

ప్రముఖ స్మాల్ బ్యాంకు నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, క్లస్టర్ హెడ్స్, B.M., B.D.M., B.D.O., B.D.E., J.O., క్యాషియర్ కావలెను. బ్యాంకింగ్ / NBFC వారికి ప్రాధాన్యత, జీతం + ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. Cont: 99120 88777.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

SML ISUZU జయలక్ష్మి మోటార్స్ ఏలూరు నందు మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్, తాడేపల్లి గూడెంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94405 80868, 90598 55445.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.00 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

నానో టెక్నాలజీ కీలక పాత్ర

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో నానో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని గౌహతి ఐఐటీ ప్రతినిధి ఆచార్యుడు డి.పాప్ అన్నారు. స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సింథసిస్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ నానో మెటీరియల్స్ అనువర్తనాలపై గురువారం అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నానో మెటీరియల్‌లోని మార్పులు తెలుసుకోవడం ద్వారా భవిత బాగుంటుందని పేర్కొన్నారు.

గొయ్యి పూడ్చివేత

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలనులో సినిమా హాలు సమీప రహదారి పక్కన ఏర్పడిన గొయ్యిని ఎట్టకేలకు పూడ్చారు. 'గొయ్యి.. ప్రమాదమేనోయ్' శీర్షికన గత నెల 30న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. గొయ్యి పూడ్చి, అక్కడ సిమెంట్ స్తంభం ఏర్పాటు చేశారు.

రక్తదాన శిబిరానికి స్పందన

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, లయన్స్, రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. వారిని విద్యా సంస్థల కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్, కరస్పాండెంట్లు విష్ణుమోహన్, శ్రీనివాసరావు, ప్రధానాచార్యుడు రామరాజు తదితరులు అభినందించారు.

స్థానికుల విజ్ఞప్తిని ఆలకిస్తున్న ధర్మరాజు

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెద్దపీట

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. 'పల్లెపైకి పత్సమట్ల'లో భాగంగా నీలాద్రిపురం, నాచుగుంట, ఉంగుటూరు, రావులపర్రు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. వైకాపా పాలనలో పడకేసిన పల్లెల ప్రగతికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బాటలు వేస్తున్నారన్నారు. అనంతరం స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నాచుగుంట- కొత్తగూడెం రోడ్డు నిర్మించాలని, ఉంగుటూరులో ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు, శ్మశానాలు అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం కరవై.. సమస్యల నెలవై!

• వసతి గృహాల్లో కానరాని సదుపాయాలు • ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

◉ ఉంగుటూరు మండలం చేబ్రోలులోని ఎస్సీ బాలికల వసతి గృహం పైకప్పు పెచ్చులూడిన దృశ్యమిది. 70 మంది విద్యార్థినులు వసతి పొందుతున్నారు. భవనం శిథిలావస్థకు చేరడంతో.. గతేడాది మరమ్మతులకు రూ.7 లక్షలు మంజూరైంది. దానికి మరమ్మతులు చేసినా, ఫలితం ఉండదన్న భావనతో పనులు చేయలేదు. మరుగుదొడ్లకు తలుపులు, కిటికీలకు దోమ తెరల్లేవు.

◉ భీమడోలు ఎస్సీ బాలుర వసతి గృహంలో మరుగుదొడ్ల తలుపులు దెబ్బతిన్న చిత్రమిది. ఇక్కడ 83 మంది వసతి పొందుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో తడికలు అడ్డు పెట్టి ఒంటికి, రెంటికి వెళ్తున్నారు.

ఉంగుటూరు, భీమడోలు, గణపవరం, పెదపాడు- న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల పిల్లలందరికీ.. సంక్షేమ వసతి గృహాలు సమస్యల లోగిళ్లలో చిక్కుకున్నాయి. అసౌకర్యాల మధ్య రేపటి పౌరులు కాలం వెళ్లదీస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణను విస్మరించింది. అయిదేళ్లలో ఒక్క రూపాయి విదల్చలేదు. 'నాడు- నేడు' పేరుతో ఆర్భాటం చేసినప్పటికీ.. కనీసం సున్నం వేసిన దాఖలాల్లేవు. ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో ఏదొక సమస్య వేధిస్తోంది.

◉ గణపవరం బీసీ బాలికల వసతి గృహంలో 52 మంది విద్యార్థినులు ఉంటున్నారు. చిన్నపాటి వర్షానికే భవనం ఉరుస్తోంది. భోజనశాల లేకపోవడంతో.. వానకొస్తే నిద్రించే గదుల్లోనే భోజనం చేస్తున్నారు. వసతి గృహంలో సీట్లున్నా, గదుల కొరతతో ప్రవేశాలు నిలిపేశారు.

'పెదపాడు ఎస్సీ బాలికల వసతిగృహం భవనం శిథిలావస్థకు చేరింది. గతేడాది స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపుగదులలోకి మార్చారు. ఈ ఏడాది ఒక్కరూ చేరలేదు. గతంలో 70 మంది విద్యార్థినులు వసతి పొందేవారు.'

పరిశీలన

భవనాలు శిథిలమై.. భవనాలు శిథిలావస్థకు చేరడంతో.. పైకప్పు పెచ్చులూడి వర్షపు నీరు లోపలికి వస్తోంది. మరుగుదొడ్లకు తలుపుల్లేవు. కిటికీలకు తలుపులు, దోమ తెరల్లేవు. కొన్ని చోట్ల దుప్పట్లు, చాపలు సరఫరా చేయాల్సి ఉంది. స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. కూటమి ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాల కల్పన, మరమ్మతులకు ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లోని 20 ఎస్సీ వసతి గృహాలకు రూ. 151.09 లక్షలు మంజూరు చేసింది. గణపవరం మండలం పిప్పరలో విలీనం చేయడంతో నిధులు రాలేదు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు విశ్వమోహన్ రెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	దెందులూరు:	80085 74535
భీమడోలు:	80085 74527	గణపవరం:	70939 81613

ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: ? సత్రంపాడు యాదవ నగర్‌లో శివారున రోడ్డు సగం మేర సీసీ రహదారిగా అభివృద్ధి చేసి వదిలేశారు. వర్షం కురిస్తే రోడ్డంతా బురదమయంగా మారుతోంది. **- పద్మ**

✔ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. సీసీ రోడ్డు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- రజాక్, నగరపాలక సంస్థ ఏఈ**

? శాంతినగర్ నాలుగో రోడ్డులో వాయు కాలుష్యం, పారిశుద్ధ్య లోపంతో అవస్థలు ఎదుర్కొంటున్నాం. **- లక్ష్మీ, స్థానికురాలు**

✔ ఆయా సమస్యలు నా దృష్టికి రాలేదు. వాటి పరిష్కారానికి చొరవ చూపుతాం. **- చంద్రయ్య, అదనపు కమిషనర్**

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు- అలుగులగూడెం మార్గంలో డ్రెయిన్ సౌకర్యం సరిగా లేదు. మురుగు ముందుకెళ్లక నిలిచిపోతోంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- నాగ వెంకట్**

✔ సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం. మురుగు నిల్వకుండా చూస్తాం. **- స్వాతిబాబు, పంచాయతీ కార్యదర్శి**

? గోపన్నపాలెంలో ఓవర్‌హెడ్ ట్యాంకు శుభ్రం చేయడం లేదు. రంగుమారిన తాగునీరు సరఫరా అవుతోంది. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. **- వెంకటరావు**

✔ ట్యాంకు శుభ్రం చేయిస్తాం. డ్రెయిన్‌లో పూడిక తీయిస్తాం. **- స్వాతిబాబు, పంచాయతీ కార్యదర్శి, గోపన్నపాలెం**

రైతుల ఉన్నతికి సహకారం: చింతమనేని

జలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం, ఉన్నతికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరులో రూ.77 లక్షలతో సీతంపేట కాలువకు నిర్మించిన సైఫన్, స్లూయిజ్‌లను గురువారం ఆయన ప్రారంభించారు. గోదావరి జలాలకు పసుపు, కుంకుమలు సమర్పించి జలహారతి ఇచ్చారు. చింతమనేని మాట్లాడుతూ.. వైకాపా హయాంలో కాలువలు, స్లూయిజ్‌లకు కనీస మరమ్మతులు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల అభ్యున్నతికి బాటలేస్తోందని ఆయన పేర్కొన్నారు. నాయకులు రంగారావు, కొండయ్యచౌదరి పాల్గొన్నారు.

కొల్లేరు వాసులకు అండ.. ఏలూరు గ్రామీణ: కొల్లేరు ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా గుడివాకలంక, ప్రత్తికోళ్ల లంక, పైడిచింతపాడు, కొక్కిరాయిలంక గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలు పంచిపెట్టారు.

చట్టాలపై అవగాహన అవసరం

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పెదపాడు సీఐ సీహెచ్ రాజశేఖర్ అన్నారు. కలపర్రులో గురువారం రాత్రి చట్టాలపై సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. చట్టాలను తెలుసుకోవడం ద్వారా నేరాలకు దూరంగా ఉండొచ్చన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు చొరవ చూపాలన్నారు. అత్యవసర పోలీసు సేవలకు డయల్ 112, మాదక ద్రవ్యాల నివారణకు టోల్‌ఫ్రీ నంబర్ 1972, సైబర్ నేరాలు జరిగితే 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్సై కట్టా శారద సతీశ్, వీఆర్వో వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి నూకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నగరాన్ని శుభ్రంగా మారుద్దాం: బడేటి

విద్యార్థికి ఏకరూప దుస్తులు ఇస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరాన్ని శుభ్రంగా మార్చడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక వెహికల్ షెడ్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.46 లక్షలతో కొనుగోలు చేసిన పొక్లెయిన్‌ను గురువారం మేయర్ నూర్జహాన్, కమిషనర్ భానుప్రతాప్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.3 కోట్లు వెచ్చించి 9 ట్రాక్టర్లు, మినీ కంపాక్టర్లు, డంపర్ బిన్స్ కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి.. ఏలూరు విద్యా విభాగం: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే చంటి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సొంత నిధులతో గురువారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు వెంకటరత్నం, పెదబాబు, ప్రధానాచార్యుడు ఎ.రాజ్‌కృష్ణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న గిరిధర్

బాదంపూడి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: బాదంపూడిలో పునర్నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలిచ్చారు. గ్రామానికి చెందిన మూకల సత్యనారాయణ, సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం ఆయన బావమరిది సీహెచ్ వెంకటరావు రూ.3 లక్షలు, తనవంతుగా మరో రూ.50,116, బాదంపూడి పంచాయతీ కార్యదర్శి కాకర్ల గిరిధర్ రూ.1,15,115, తునికి చెందిన ప్రకాశ్ విద్యాసంస్థల అధినేత చిట్టూరి నరసింహారావు రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. వారిని ఆలయ కమిటీ అధ్యక్షుడు వంకిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుల్లిపల్లి నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

ఆర్యవైశ్య అన్నదానం ట్రస్టుకు.. ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపం ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన సూరే శ్రీచంద్రశేఖర సాయి అండ్ బ్రదర్స్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1.01 లక్షల విరాళమిచ్చారు.

వేలంతో రూ.1.30 లక్షల ఆదాయం.. కంసాలిగుంట(ఉంగుటూరు): కంసాలిగుంటలోని విశ్వేశ్వరస్వామి ఆలయ భూమిని ఏడాది సాగు చేసుకునేందుకు ఈవో రవిశంకర్ ఆధ్వర్యంలో గురువారం వేలం నిర్వహించారు. ఎకరా భూమికి రూ.1.30 లక్షలు ఆదాయం సమకూరింది. ఇన్‌స్పెక్టర్‌గా ఏలూరు జనార్దనస్వామి ఆలయ ఈవో సీహెచ్‌వీ నాగమునేశ్వరరావు వ్యవహరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉంగుటూరు, నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమం నిర్వహించారు. బాలల హక్కుల న్యాయవాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాజాత చేపట్టారు. జిల్లా సమన్వయకర్త ఎస్.రవిబాబు, సభ్యురాలు రేఖ, ప్రధానోపాధ్యాయులు రాజారవీంద్ర, పోతురాజు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల సంరక్షణకు ప్రాధాన్యం

భీమడోలు, న్యూస్‌టుడే: తల్లీబిడ్డ ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని పూళ్ల పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మణరావు అన్నారు. కురెళ్లగూడెంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గురువారం పర్యటించారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమం

నిరసన తెలుపుతున్న కార్మికులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి సన్నద్ధమవుతున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యు.వెంకటేశ్వరరావు, బద్దా వెంకట్రావు తెలిపారు. కారంచేడు నరమేధానికి 40 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. ఒకటో పట్టణంలో గురువారం ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. నాయకులు వెంకటరమణ, వీరభద్రం, అప్పారావు, లోవరాజు, శ్రీను, రామయ్య, అప్పారావు సాయి, రాజు, రాంబాబు పాల్గొన్నారు.

డీవైఈఈగా భీమేశ్వరరావు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురంలో కార్యాలయంలో ఉంగుటూరు సబ్ డివిజన్ డీవైఈఈగా భీమేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఏలూరు డివిజన్ కార్యాలయంలో కమర్షియల్ అండ్ టెక్నికల్ ఏఈగా పని చేస్తూ ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన్ను ఏఈలు, సిబ్బంది అభినందించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జూనియర్
బాలాజీ	ఓ భామ అయ్యో రామ
సత్యనారాయణ స్క్రీన్ 1	కొత్తపల్లిలో ఒకప్పుడు
సత్యనారాయణ స్క్రీన్ 2	దేవరకొండ పోలీస్‌స్టేషన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	పోలీస్ వారి హెచ్చరిక
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	మై బేబి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	జూనియర్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తమ్ముడు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

వాల్టా.. ఉల్టా!

• యథేచ్ఛగా చెట్ల నరికివేత • తరిగిపోతున్న పచ్చదనం

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి మండలంలో చెట్ల నరికివేత యథేచ్ఛగా సాగుతోంది. కొందరు అక్రమార్కులు అధికారుల అండతో రహదారుల పక్కన, అడవులు, తోటలు, ఇతర ప్రాంతాల్లోని చెట్లు నరికి.. ముక్కలుగా కోసి ట్రాక్టర్లలో బయటకు తరలిస్తున్నారు. విజయరాయి, రాయన్నపాలెం, రామసింగవరం, వంగూరు, కవ్వకుంట, పెదవేగి, రాట్నాలకుంట, న్యాయంపల్లి, కొండలరావుపాలెం తదితర గ్రామాల్లో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో చెట్ల నరికివేత దృశ్యాలు కనిపిస్తుంటాయి.

నిబంధనలివీ.. పెదవేగి మండలంలోని కూచింపూడి, రామసింగవరం, రాయన్నపాలెం పరిధిలో 3 వేల హెక్టార్లలో అటవీ ప్రాంతముంది. వాల్టా చట్టం ప్రకారం రైతు పొలం, రహదారులు, కొండల్లోని చెట్లు తొలగించాలంటే సర్వే నంబరుతో సహా దరఖాస్తు చేసుకోవాలి. తహసీల్దారు అనుమతి తీసుకోవాలి. రెవెన్యూ అధికారులు పరిశీలించి అటవీ శాఖాధికారులకు నివేదిక పంపాలి. వారి అనుమతి కోసం ట్రాక్టర్‌కు రూ.500 చొప్పున చలానా చెల్లించాలి. రెండు శాఖల ఆమోదం తర్వాతే చెట్లు నరికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి.

రాయన్నపాలెంలో రోడ్డుపైనే నిల్వ ఉంచిన కలప

పర్యావరణానికి ముప్పు.. శాఖల మధ్య సమన్వయ లోపం అక్రమార్కులకు వరంగా మారింది. అటవీ సమీప ప్రాంతాలు, తోటల్లో భారీ వృక్షాలు నేలమట్టం అవుతున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, చెట్ల నరికివేతపై కఠినంగా వ్యవహరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. 'అటవీ ప్రాంతంలో చెట్లు నరికితే కఠిన చర్యలు తప్పవు. సొంత చెట్లు తొలగించాలన్నా.. అనుమతి తప్పనిసరి. వృక్షాల నరికివేతకు సంబంధించి ఇప్పటి వరకు ఎవరూ దరఖాస్తు చేయలేదు. కలప అక్రమంగా తరలుతున్న విషయం నా దృష్టికి రాలేదు. తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం' అని అటవీ శాఖ బీట్ అధికారి శ్రీను తెలిపారు.

సర్వసభ్య సమావేశం..దెందులూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. ఎంపీపీ సుమలత అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు.

నేడు..

విద్యుత్తు సరఫరా నిలిపివేత.. భీమడోలు: కేవీ సూరప్పగూడెం విద్యుత్తు ఉపకేంద్రంలో బ్రేకర్లు మార్పు చేస్తున్నందున.. శుక్రవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. గుండుగొలను, భీమడోలు పారిశ్రామికవాడ, నాగుహనుమాన్, సూరప్పగూడెం, పోలసానిపల్లి, భీమడోలు, అర్జావారిగూడెం, పాతూరు, దిగుడుపాటిదిబ్బ ప్రాంతాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పెదవేగి: జాపంపేట విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు.

గణపవరం: పిప్పర విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని అగ్రహార గోపవరం, పిప్పర, కోమట్లపాలెం, వెంకట్రాజపురం, మొయ్యేరు, డి.కుముదవల్లి, కోమర్రు, ముప్పర్తిపాడు, కేశవరం, అప్పన్నపేట, జల్లికాకినాడ గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తాడేపల్లిగూడెం ఈఈ నరసింహమూర్తి తెలిపారు.

ఏలూరు టూటౌన్: గుడివాకలంక ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ అంబేడ్కర్ తెలిపారు. గుడివాకలంక, మొండికోడు, ప్రత్తికోళ్లలంక, పైడిచింతపాడు, కొక్కిరాయిలంక, కోమటిలంక, పెదయాగిరిమిల్లి, చినయాగిరిమిల్లి ప్రాంతాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ★ తంగెళ్లమూడి ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు. బాపూజీ నగర్, వీవీ నగర్, ఎమ్మార్సీ కాలనీ, ఎస్ఎంఆర్ నగర్, మావయ్యగారి తోట, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆదివారపుపేట, లక్ష్మవారపుపేట, చంద్రగుప్త కాలనీ, రాజరాజేశ్వరినగర్, పెన్షన్ లైను, స్టేడియం సెంటర్, గన్‌బజార్, కండ్రికగూడెం, తాపీమేస్త్రి కాలనీ, టైటాస్ నగర్, ద్వారకానగర్, లంకపేట, తంగెళ్లమూడి సెంటర్, దాదాపలాప్ సెంటర్, శివగోపాలపురం ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన.. నిడమర్రు: పత్తేపురంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటిస్తుందని ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. గ్రామంలో మరుగుదొడ్లు, చెత్త సేకరణ, సంపద కేంద్రాలు తదితరాలను పరిశీలిస్తారన్నారు. స్థానికులు, అధికారులు బృంద సభ్యులకు సహకరించాలని కోరారు.

గ్రహణం మొర్రి వైద్య శిబిరం: ఆగిరిపల్లి: ఏలూరు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో శుక్రవారం గ్రహణం మొర్రి లోపాలున్న వారికి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం అధికారి నరేంద్ర కృష్ణ తెలిపారు.

11 గ్రామాల్లో రీ సర్వే

దెందులూరు, న్యూస్‌టుడే: మూడో విడతలో 11 గ్రామాలకు సంబంధించి రీ సర్వే చేయనున్నట్లు తహసీల్దార్ బి.సుమతి తెలిపారు. రామారావుగూడెం సచివాలయంలో గ్రామ సర్వేయర్లతో గురువారం సమావేశమై మాట్లాడారు. రెండో విడతలోని రామారావుగూడెం, ముప్పవరంలో చేపడుతున్న రీ సర్వే పనుల పర్యవేక్షణ, మూడో విడతలో ప్రారంభించాల్సిన రీ సర్వేలో అవలంబించాల్సిన విధానాలపై సూచనలు చేశారు. ప్రతి రైతు నుంచి ముందస్తుగా వివరాలు సేకరించాలన్నారు. వివాద రహిత భూముల జాబితా తయారీకి రీ సర్వేకు రైతులు వీఆర్వోలు, సర్వేయర్లు సహకరించాలని ఆమె కోరారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక బాలయ్య చెరువు కూడలిలోని కంచి కామాక్షి, కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం ఆషాఢ సారె మహోత్సవం నిర్వహించారు. మహిళలు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో సారె తీసుకొచ్చి అర్చకులకు అందజేశారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కామాక్షి, కనకదుర్గమ్మను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

గంగానమ్మకు జలాభిషేకం

నైవేద్యం సమర్పిస్తున్న మహిళలు

దెందులూరు: గాలాయిగూడెంలోని గంగానమ్మకు మహిళలు శాస్త్రోక్తంగా ఆషాఢ సారె సమర్పించారు. అంతకుముందు కలశాలతో జలాలు తీసుకొచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఆపై పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించారు. పండ్లు, మధుర పదార్థాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు.

ఒంటికి.. రెంటికి.. ఇంటికి!

కానరాని ప్రజా మరుగుదొడ్లు

గణపవరం బండ్ల రేవు వద్ద అపరిశుభ్రత

గణపవరం, న్యూస్‌టుడే: గణపవరం నగర పంచాయతీ ఏర్పాటు దిశగా అడుగులేస్తోంది. కానీ, పూర్తిస్థాయి వసతులు లేకపోవడం ప్రజలకు గ్రహపాటుగా మారుతోంది. పట్టణంలో ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర సమయాల్లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు.

30 గ్రామాల ప్రజలు వస్తున్నా.. గణపవరానికి 30 గ్రామాల నుంచి నిత్యం సుమారు 5 వేల మందికి పైగా ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. పట్టణంలో 250, సరిపల్లెలో 50, బువ్వనపల్లిలో 150 పైగా వ్యాపార దుకాణాలున్నాయి. వీటికి అనుబంధంగా తోపుడు బండ్లు, పాదచారులు నడిచే వంతెనలపై మరో 70 వరకు నిర్వహిస్తున్నారు. ప్రజల రద్దీకి అనుగుణంగా బస్టాండు, ప్రజా ప్రాంగణాలు, సంత మార్కెట్లు, ఇతరత్రా కూడళ్లలో ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో.. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు యాతన అనుభవిస్తున్నారు.

అవకాశమున్నా.. గణపవరంలో వెంకయ్య వయ్యేరు కాలువ గట్టుతో పాటు పలు ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో శౌచాలయాల ఏర్పాటుకు అవకాశముంది. ఆ దిశగా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. 'గణపవరం, చినరామచంద్రపురం కాలనీల్లోని సచివాలయాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాం. వీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం. రద్దీ ప్రాంతాల్లోని స్థలాలపై న్యాయస్థానాల్లో వివాదాలు నడుస్తున్నాయి. కాలువ గట్లను పరిశీలించి ప్రజా మరుగుదొడ్ల ఏర్పాట్లపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తాం' అని ఈవో డీఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు.

వివాదాస్పద ఫ్లెక్సీల ఏర్పాటుపై కేసు

పెదవేగి, న్యూస్‌టుడే: ప్రజల మధ్య విభేదాలు సృష్టించి.. వారిని రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన నలుగురిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం రాత్రి గార్లమడుగు హరిజనపేట కొత్తకాలనీలో పర్యటించారు. ఆ సమయంలో సర్పంచి జుజ్జువరపు నాగరాజు ప్రోద్బలంతో జుజ్జువరపు ఐజి, పోతురాజు సంజీవరావు, జుజ్జువరపు జశ్వంత్ వివాదాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి సందీప్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తాటాకిల్లు ధ్వంసం.. చేబ్రోలు(ఉంగుటూరు): చేబ్రోలుకు చెందిన గాలి లక్ష్మి స్థానిక టౌన్‌హాల్ వద్ద రోడ్డు పక్కన కొన్నేళ్ల క్రితం తాటాకిల్లు నిర్మించుకున్నారు. ఆమె ఇంట్లో లేని సమయంలో కొందరు పైకప్పు తొలగించి, వస్తువులు ధ్వంసం చేశారు. అధికారులు, నాయకులు స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: ఏలూరు నేరవార్తలు: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు హెచ్చరించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. దస్త్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి అపరాధ రుసుము విధించారు.

శ్వాస నిర్ధారణ పరీక్షలు.. ఏలూరు నేరవార్తలు: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం పోలీసులు చోదకులకు శ్వాస నిర్ధారణ పరీక్షలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు.

కార్మికుల ఆరోగ్య భద్రతే ధ్యేయం

సామగ్రి అందజేస్తున్న మేయర్, కమిషనర్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: కార్మికుల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని మేయర్ నూర్జహాన్ అన్నారు. స్థానిక నగర పాలక సంస్థలో అండర్ గ్రౌండ్ పనులు చేస్తున్న కార్మికులకు గురువారం మేయర్ ఛాంబర్‌లో ఆరోగ్య, భద్రత సామగ్రి అందజేశారు. కమిషనర్ భానుప్రతాప్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని డ్రైవర్ మృతి

దెందులూరు, న్యూస్‌టుడే: ఏలూరు కొత్తపేటకు చెందిన గొన్నబత్తుల శ్రీరామనాగ గణేశ్(38) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు పదిహేనేళ్ల క్రితం పెళ్లయింది. సంతానం లేకపోవడంతో ఎనిమిదేళ్ల కిందట భార్య నుంచి విడాకులు తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితం ఏలూరు ఆంధ్రా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమె కొన్నాళ్లుగా గణేశ్‌తో మాట్లాడటం మానేశారు. బుధవారం రాత్రి సదరు మహిళ ఇంటికెళ్లి గొడవ చేయడంతో.. ఆమె కుటుంబ సభ్యులు అతడిని కొట్టి స్తంభానికి కట్టేశారు. పెద్దలు సర్దిచెప్పడంతో వదిలేశారు. మనస్తాపానికి గురైన గణేశ్ గురువారం ఉదయం సోమవరప్పాడు జాతీయ రహదారి వద్ద లారీ క్యాబిన్‌లో ఉరేసుకున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అన్నదాతల అభ్యున్నతికి తోడ్పాటు

కొండయ్య చౌదరిని సన్మానిస్తున్న శ్రేణులు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు, గంగన్నగూడెం విశాల సహకార పరపతి సంఘాల త్రిసభ్య కమిటీ ఛైర్మన్లుగా గారపాటి కొండయ్య చౌదరి, కూచిపూడి వెంకట కిశోర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధి, అన్నదాతల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తామని తెలిపారు. వారిని దెందులూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, సీతంపేట, పోతునూరు, జోగన్నపాలెం సహకార సంఘాల అధ్యక్షులు శ్రీను, మోహన్, మధు, నాయకులు నాని తదితరులు అభినందించారు.

మొయ్యేరు(గణపవరం): గణపవరం, మొయ్యేరు సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు, సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గణపవరం ఛైర్మన్ కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు, సభ్యులు గొర్లి వెంకట శ్రీనివాస్, కన్నాజి శ్రీనివాసరావు; మొయ్యేరు సొసైటీ అధ్యక్షుడు కానుమిల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు గంటా రామకృష్ణ, గుత్తుల దానయ్యను రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కూనసాని నాగేశ్వరరావు, చంద్రమోహనరావు, శ్రీను తదితరులు అభినందించారు.

వెంకట కిశోర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం
గుండుగొలను గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా
చేపల చెరువు లైసెన్సు హక్కునకు టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, గుండుగొలను గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానమునకు చెందిన ఈ దిగువ తెలిపిన చేపల చెరువులలో చేపల పెంపకము చేసుకొను హక్కునకు అప్పగించిన తేది నుండి 3 సంవత్సరముల కాలమునకు గాను దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున ది. 25-07-2025వ తేదీన ఉదయం గం. 10-00లకు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానము, గుండుగొలను గ్రామం వద్ద టెండర్ కమ్ బహిరంగ వేలం పాట జరుపబడును. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

వ. నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.సెం.	ధరావతు సొమ్ము రూ.	బహిరంగ వేలం తేది & సమయం	లీజు కాలపరిమితి
1	గుండుగొలను చేపల చెరువు	650/2	7-50	35,000/-	25-07-2025 ఉ. 10.00 గం.లకు స్వామి వారి దేవస్థానం వద్ద	అప్పగించిన తేదీ నుండి 3 సం||లు 05-08-2025 నుండి 04-08-2028 వరకు
2	గుండుగొలను చేపల చెరువు	752/2	2-00	10,000/-	-ఓటో-	అప్పగించిన తేదీ నుండి 3 సం||లు 06-08-2025 నుండి 05-08-2028 వరకు
3	గుండుగొలను చేపల చెరువు	702/1 703/3 704/3 705/1	0-72 1-08 1-43 0-41 3-64	15,000/-	-ఓటో-	అప్పగించిన తేదీ నుండి 3 సం.లు 06-07-2025 నుండి 05-07-2028 వరకు

పాట షరతులు: 1. ఈ వేలం జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 426, రెవిన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంట్, తేది: 09-11-2015, జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 379 రెవిన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంట్, తేది: 11-09-2008 మరియు జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 425 రెవిన్యూ (ఎండోమెంట్స్-1) డిపార్టుమెంట్, తేది: 09-11-2015 అనుసరించి దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 అనుసరించి అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి కార్యనిర్వహణాధికారి వారిచే జరుపబడును. దేవదాయ ధర్మదాయ శాఖ హిందూ సంస్థ అయినందున హిందువుల మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు. 2. ఇతర వివరములకు మరియు మిగిలిన నియమ నిబంధనలు కార్యాలయము పనిచేయు వేళలలో ఈ క్రింది అడ్రస్ వారిని సంప్రదించి తెలుసుకోగలరు.

గుండుగొలను, ది. 15-07-2025. | కె.గంగరాజు కుమార్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్. | కె.యమ్. వంశీ, కార్యనిర్వహణాధికారి

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం, గ్రామీణ, కామవరపుకోట, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు, నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం, శ్రీనివాసపురం, పుట్లగూడెం గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని రాజులకాలనీ, రామచంద్రపురంలో ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. తడికలపూడి, ఆడమిల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: శంకుచక్రపురం, వెంగలపల్లి సబ్‌స్టేషన్లు, పట్టాయిగూడెం, సీతానగరం ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ తెలిపారు. చింతలపూడి టౌన్‌లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

బుట్టాయగూడెం, పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సగ్గొండ, బుట్టాయగూడెం, రామారావుపేట విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, పరింపూడి, గవరవరం, అంకాలగూడెం, బోడిగూడెం, మంగపతిదేవిపేట, శ్రీరంగపట్నం, అచ్యుతాపురం గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ వెల్లడించారు.

మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి

కామవరపుకోట, న్యూస్‌టుడే: అక్రమ మట్టి తవ్వకాలు జరిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై వెన్నారావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బైక్ రేసులు నిర్వహించినా, పాఠశాల సమీపంలోని దుకాణాల్లో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు విక్రయించినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

పోలవరం

•పోలవరం •చింతలపూడి

ఉడకని అన్నం పెడతారా..?

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఉడకని అన్నం సరఫరా చేశారు. దీంతో విద్యార్థులు తమ ప్లేట్లలో ఉడకని అన్నాన్ని తీసుకెళ్లి ప్రధానోపాధ్యాయుడు పట్నాల సోమశేఖర్‌కు చూపించారు. దీంతో చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. వసతి గృహాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే తినాలి. వీరంతా అర్ధాకలితోనే ఉన్నారు. ఈ పరిస్థితిపై ఎస్‌ఎంసీ కమిటీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్ మాట్లాడుతూ అన్నంలో కొంచెం పలుకు వచ్చిందన్నారు. ఇక నుంచి అలా జరగకుండా చూడాలని నిర్వాహకులను హెచ్చరించినట్లు చెప్పారు. ఒక పక్క ప్రభుత్వం పిల్లలకు ఆహారం బాగుండాలని సన్నబియ్యం ఇస్తుంటే ఉడకని అన్నం పెట్టడం ఏమిటన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అప్రమత్తతతోనే సైబర్ మోసాల నుంచి రక్ష

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అప్రమత్తత, అవగాహనతోనే సైబర్ మోసాల బారి నుంచి తప్పించుకోగలమని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక సైబర్ నేరాలు పెరిగాయి. ఆకర్షణీయ ప్రకటనలకు మోసపోవద్దు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటే నమ్మవద్దు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి. మోసగాళ్లు నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తున్నారు. ఇటువంటి వారి బారిన పడొద్దు. సంబంధం లేకుండా ఎవరి పేరునైనా కొరియర్ వచ్చినా, ఒక వేళ అనుకోని పరిస్థితుల్లో ఇరుక్కున్నా ధైర్యంతో ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలు పలు రకాలుగా ఉన్నాయి. స్టాక్ ఎక్ఛేంజ్ పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ వ్యాపారం, పార్ట్ టైమ్, ఆన్‌లైన్ ఉద్యోగాలు, ఫెడెక్స్, కేవైసీ, కస్టమర్ కేర్, ఓఎల్ఎక్స్, పెళ్లి ప్రకటనలు, మెయిల్స్, ఫేస్‌బుక్, ఏపీకే ఫైల్స్, దరఖాస్తులో వచ్చే లింకుల ద్వారా సైబర్ మోసాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్‌లో డబ్బులు మోసపోతే 1930 టోల్ ఫ్రీ నంబరుకు వెంటనే ఫిర్యాదు చేయాలి. మాల్స్‌కు వెళ్లిన సందర్భాల్లో బహుమతుల వంటి వాటి కోసం ఆశపడి పూర్తి వివరాలు ఇవ్వొద్దు.' అని డీఎస్పీ వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఎంత ఉపయోగం ఉందో అంత ఇబ్బంది ఉందన్నారు. మరో ముఖ్యఅతిథి జంగారెడ్డిగూడెం సీఐ ఎం.వి.సుభాష్ తెలిపారు. డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు సదస్సుకు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు మట్టా మధు, ఆచార్యులు, రాజా శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు.

సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ రవిచంద్ర, చిత్రంలో సీఐ సుభాష్, ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ● హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

కుటుంబ సభ్యులకు తెలియజేస్తా..

సైబర్ సమస్యలలో చిక్కుకోకుండా ఎటువంటి జాగ్రత్తలతో వ్యవహరించాలో అర్థమైంది. మేము మా కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలు తెలియజేయగలిగిన పరిజ్ఞానం వచ్చింది. - **జి.ఎం.వినయ్**

చాలా విషయాలు తెలుసుకున్నాం..

అవగాహన సదస్సుతో చాలా విషయాలు తెలిశాయి. మా చుట్టు పక్కల వారికి కూడా ఈ విషయాలు తెలియజేసి అప్రమత్తం చేస్తా. - **తులసి లక్ష్మి, బీఎస్సీ విద్యార్థిని**

పన్నాగానికి గురికాకుండా..

సైబర్ నేరగాళ్లు చేసే పన్నాగాలు చాలా తెలుసుకున్నాం. నిత్యం ఆన్‌లైన్‌లో ఉండే కంటే అవసరమైన సమయాల్లో మాత్రమే నెట్‌లో ఉండటం మంచిది. - **ఎన్.సాయిసంధ్య, బీఏ విద్యార్థిని**

10 AM to 1 PM
మేమున్నాం..
మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ? పట్టణంలోని 16వ వార్డు పరిధిలోని అమ్మ, నాన్న ఆశ్రమం వీధి, ప్రతిభ వీధులలో దీపాలు వెలగడం లేదు. - **అత్యం సత్యలక్ష్మి, జంగారెడ్డిగూడెం**
✔ మరమ్మతులు జరుగుతున్నాయి. అన్ని దీపాలు వెలిగిస్తాం. - **కేవీ రమణ, పురపాలక కమిషనర్**
? మండలంలోని కలరాయనగూడెం గ్రామంలో సేకరించిన చెత్త రహదారి పక్కనే డంపింగ్ చేస్తున్నారు. - **పి.వెంకటేశ్వరరావు స్థానికుడు.**
✔ పరిశీలించి చెత్తను సేకరణ కేంద్రానికి తరలించే చర్యలు తీసుకుంటాం. - **ఎ.సుందరి, డిప్యూటీ ఎంపీడీవో**
? ఉప్పలమెట్ట గురుకుల రోడ్డుతోపాటు పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - **కిరణ్, జంగారెడ్డిగూడెం**
✔ అన్ని దీపాలు వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం. - **కేవీ రమణ, కమిషనర్, జంగారెడ్డిగూడెం**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం భట్టువారిగూడెం వెళ్లే రహదారి మొత్తం పెద్ద గుంతలతో ప్రయాణానికి అసౌకర్యంగా మారింది. - **ఆనంద్‌కుమార్, స్థానికుడు.**
✔ భట్టువారిగూడెం రహదారి మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తాం. - **రాంబాబు, కమిషనర్.**

లింగపాలెం, న్యూస్‌టుడే: ? కొత్తపల్లి గ్రామంలోని రామాలయం సమీపంలో డ్రెయినేజీ పూడిక తీయకపోవడంతో మురుగు కదలక దుర్వాసన వెదజల్లుతోంది. - **సత్యనారాయణ, స్థానికుడు**
✔ పరిశీలించి, శుభ్రం చేయిస్తాం. - **పాపయ్య, పంచాయతీ కార్యదర్శి**

బొర్రంపాలెంలో పారిశుద్ధ్య నిర్వహణ

'డీఎల్పీవోతో ఫోన్ ఇన్'లో వచ్చిన సమస్యలకు పరిష్కారం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని జంగారెడ్డిగూడెం డీఎల్పీవో ఎం.రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలోని పలు వీధుల్లోని డ్రెయిన్లలో గ్రామ కార్యదర్శి పగడం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూడిక తొలగింపు పనులు చేశారని, వీధులు, డ్రెయిన్లలో బ్లీచింగ్ చల్లారని తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు చెప్పారు.

బొర్రంపాలెంలో డ్రెయిన్‌లో పూడిక తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

కాల్వలో పూడికతీత ప్రారంభం

లింగపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మాజీగూడెం పాలవాగు కాల్వ పూడిక పనులను ఆ కాల్వ సాగునీటి సంఘం అధ్యక్షుడు మోరంపూడి ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ నెల 16న 'గతమెంతో ఘనం.. ప్రస్తుతం కనం' శీర్షికతో 'ఈనాడు' లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సాగునీటి సంఘం అధ్యక్షుడు స్వచ్ఛందంగా పూడిక తీత పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.

కమిటీల నియామకం త్వరగా పూర్తి చేయండి

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో తెదేపా బూత్, క్లస్టర్, యూనిట్, వార్డు కమిటీలు ఆదివారం లోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సూచించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల పరిశీలకులతో ఎమ్మెల్యే గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయం మేరకు కమిటీలను ఎంపిక చేయాలన్నారు. సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, కొడాలి వినోద్, బ్రహ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మోటార్‌ను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గురువారం ప్రారంభించారు. పాఠశాలలో చదివే చిన్నారులు నిత్యం వినియోగించేందుకు నీరు సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే బోర్ వేయించి మోటార్ ఏర్పాటు చేయించారు.

ప్రజలకు అందుబాటులో మంచినీటి ట్యాంకులు

పోలవరం, న్యూస్‌టుడే: ప్రజలకు నీరు అందుబాటులో ఉండే విధంగా ట్యాంకుల నిర్మాణం జరుగుతుందని ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని నూతనగూడెం, కమ్మరగూడెం, ఇటుకలకోట గ్రామాల్లో జలజీవన్ మెషిన్ పథకంలో భాగంగా రూ.65.10 లక్షలతో నిర్మించే ట్యాంకుల నిర్మాణానికి గురువారం బొరగం శంకుస్థాపన చేశారు. 20 వేలు, 30 వేలు సామర్థ్యం కలిగిన ట్యాంకులు నిర్మిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు చెప్పారు. సర్పంచి పొడుం పుష్ప కూటమి నాయకులు పాల్గొన్నారు.

నూతనగూడెం: శంకుస్థాపనలో పాల్గొన్న బొరగం శ్రీనివాసులు

సుపరిపాలనలో తొలి అడుగు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని దిప్పకాయలపాడులో గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామస్థులను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కర పత్రాలు పంపిణీ చేశారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దొరమామిడి పంచాయతీ గుర్రప్పగూడెంలో గురువారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెదేపా నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

పోలవరం ఏఎంసీ ఛైర్మన్‌గా పొట్టా రామారావు

కొయ్యలగూడెం గ్రామీణ, టి.నరసాపురం, న్యూస్‌టుడే: పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి తొలిసారి టి.నరసాపురం మండలానికి దక్కింది. ఇదే సమయంలో నియోజకవర్గంలో మొదటి సారిగా ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించారు. మండలంలోని మర్రిగూడేనికి చెందిన పొట్టా రామారావును ఏఎంసీ అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని బండివారిగూడెం ఎంపీటీసీ సభ్యుడిగా పని చేసిన రామారావు గతంలో చింతలపూడి ఏఎంసీ డైరెక్టరుగా వ్యవహరించారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. అంకితభావంతో పని చేసే కార్యకర్తగా తనను గుర్తించి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలు రైతులకు మరింత చేరువ అయ్యేలా సేవలు అందిస్తానని ఆయన చెప్పారు.

నాలుగు రోజుల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

డీఈవో హామీతో దీక్షల విరమణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నాలుగు రోజుల్లో భర్తీ చేస్తామని డీఈవో హామీ ఇచ్చారు. రెండు రోజులుగా వివిధ రాజకీయ పక్షాలు, విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో కుక్కునూరులో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. గురువారం డీఈవో, ఏఎంవో శ్రీనివాసరావును పంపించి, నిరసనకారులతో చరవాణి ద్వారా మాట్లాడారు. నాలుగు రోజుల్లోగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తామని, ఇప్పటికే డిప్యూటేషన్ ప్రక్రియ ప్రారంభించామని, ఇంకా మిగిలిన పోస్టులను విద్యా వాలంటీర్ల నియామకంతో పూర్తిచేస్తామని వివరించారు. దీనికి ఆందోళనకారులు సంతృప్తి చెందటంతో ఏఎంవో శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేయించారు.

దీక్ష విరమింపజేస్తున్న శ్రీనివాసరావు

హెచ్చరికలు సరే.. గొయ్యి పూడ్చేదెప్పుడో..

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఇక్కడ గొయ్యి ఉంది జాగ్రత్త అని తెలిపే హెచ్చరికలు ఏర్పాటు చేశారు. మరి గొయ్యి పూడ్చేదెప్పటికని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కామవరపుకోట పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక వైద్యశాల, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లే రహదారికి ఆనుకుని గొయ్యి పడింది. నిత్యం అధికారులు ఈ దారి వెంట ప్రయాణిస్తుంటారు. అయినా దానిని పూడ్పించేందుకు పట్టించుకోకపోవటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కలగా మిగిలిన క్రీడా వికాస కేంద్రం

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణంలో చేపట్టిన క్రీడా వికాస కేంద్రం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక యువత, క్రీడాకారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. 2018లో తెదేపా ప్రభుత్వం సుమారు రూ.40 లక్షల అంచనాలతో ఈ పనులు చేపట్టి 20 శాతం పైగా పూర్తి చేసింది. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. రూ.లక్షలు ఖర్చు పెట్టి శ్లాబ్ స్థాయికి పూర్తి చేసిన పనులు తర్వాత ఆగిపోవడంతో క్రీడా వికాస కేంద్రం క్రీడాకారులకు కలగానే మిగిలిపోయింది. ఇండోర్, అవుట్ డోర్ క్రీడలకు అనుకూలంగా దీని నిర్మాణం చేపట్టారు. ఈ పనులు ఆగిపోవడంతో బాలుర ఉన్నత పాఠశాల మైదానంలోనే పట్టణవాసులు నడక, క్రికెట్, షటిల్, కబడ్డీ తదితర క్రీడలు ఆడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వీలైనంత త్వరగా క్రీడా వికాస కేంద్రం పనులు పూర్తి చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఇలా..

మురుగు కాలువలో మంచి నీటి పైపులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: స్థానిక జోగడిగూడెం బాలికల వసతి గృహం సమీపంలో సరైన డ్రెయినేజీ సదుపాయం లేదు. ఇళ్లలోని వాడకం నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. మంచినీటి పైపులు లైన్ మురుగు బోదెలో ఉండటంతో లీకులు, వాల్వుల కారణంగా తాగునీరు కలుషితం అవుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు సత్వరం మంచినీటి పైపులకు రక్షణ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పేదలకు పట్టాలు ఇప్పించాలని వినతి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ఎర్రకాలువ మిగులు భూముల్లో సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు వెంకట్రావు కోరారు. ఈ మేరకు టి.నరసాపురం తహసీల్దార్ సాయిబాబాకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని గిరిజన నిరుపేదలు ఎర్రకాలువ మిగులు భూముల్లో సాగుచేసుకుని జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. వారిపై ఇరిగేషన్ అధికారులు కేసులు పెట్టడం దారుణమన్నారు. వెంటనే పరిశీలించి వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

'నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం'

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరి వరదకు ముందుగానే ముంపునకు గురయ్యే గ్రామాలను 41 కాంటూరులో కలపాలని అఖిల పక్షం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యర్రబోరు గ్రామస్థులతో వారు సమావేశమయ్యారు. నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు.

పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం పశు వైద్యశాలను పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకుడు జి.రమేష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పశువైద్యానికి సంబంధించిన మందుల నిల్వలను, దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించినట్లు చెప్పారు. పశుపోషకులకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలపై వారికి అవగాహన కల్పించాలని ఉద్యోగులకు సూచించారు. కొయ్యలగూడెం పశువైద్యాధికారి శ్రీనివాసన్ పాల్గొన్నారు.

మందులను పరిశీలిస్తున్న ఉపసంచాలకుడు రమేష్

మందుల దుకాణంలో చోరీ

పోలవరం, న్యూస్‌టుడే: ప్రగడపల్లి గ్రామంలో మందుల దుకాణంలో రూ.12 వేలు నగదు తలుపు చెక్క పగల కొట్టి ఎత్తుకు పోయినట్లు దుకాణ యజమాని అల్లాడి సాయిసంతోష్ బుధవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 15 రాత్రి దుకాణం మూసివేసే క్రమంలో ముందు భాగంలోని షెట్టర్ తాళం వేసి పైభాగంలో అద్దెకు ఉంటున్న ఇంటికి వెళ్లే మార్గంలో తలుపు తాళం వేసి వెళ్లాడు. తెల్లవారి దిగి వచ్చి చూస్తే తలుపు చెక్క పగలగొట్టి ఉండటంతోపాటు దుకాణంలో ఉంచిన నగదు ఎత్తుకుపోయినట్లు గుర్తించి గ్రామానికి చెందిన పొన్నాడ దుర్గారావుపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు. అనుమానితుడిని స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ టి.నరసాపురం మండలం మధ్యాహ్నపువారిగూడెంలో విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల యూనియన్ నాయకులు గురువారం గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలిన సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 21న విజయవాడలో జరగనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సచివాలయం సిబ్బందిని సన్మానిస్తున్న నాయకులు

సిబ్బందికి వీడ్కోలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు సచివాలయం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన సిబ్బందికి వీడ్కోలు సభ గురువారం జరిగింది. ఇందులో భాగంగా వెల్ఫేర్ అసిస్టెంట్ వాసు, డిజిటల్ అసిస్టెంట్ అంకిత, హార్టికల్చర్ అసిస్టెంట్ మహేష్, మహిళా సంరక్షణ కార్యదర్శి కమల, ఏఎన్ఎం సునీత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సోనీలకు తెదేపా నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఎక్కడ పనిచేసినా ప్రజలకు మంచి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అల్లాడ హరే రామకృష్ణ, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దిపాటి రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై వివరణ కోరుతూ ఆదేశాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం మాజీ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి 15 రోజుల్లో రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు వెలువరించింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఈ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ తరుణంలోనే ఆయన సమాధానం కోసం తాజా ఉత్తర్వులు వెలువరించారు. ఆరోపణల్లో అంగీకరించని అంశాలు ఉంటే వాటిపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. వీటి ఆధారంగా ఆయనపై తదుపరి చర్యలను ప్రభుత్వం తీసుకోనుంది.

కన్నాపురం పంచాయతీ కార్యదర్శి బదిలీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కన్నాపురం పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్ పోలవరం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు గురువారం ఆయన తెలిపారు. జిల్లాలో తనతోపాటు ఏడుగురు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు దక్కాయన్నారు.

ఉన్నత చదువులతో ఉత్తమ భవిత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ముస్లిం సోదరులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, ఉత్తమ భవిత సాధకులుగా తీర్చిదిద్దాలని ముస్లిం ఐకాస జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ సభ్యుడు షేక్ ముస్తఫా కోరారు. బుట్టాయగూడెంలో మసీదులో గురువారం రాత్రి ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. మసీద్ కమిటీ ప్రతినిధులు ఇమాం, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో భారీ వర్షం

బుట్టాయగూడెం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా ఎండ తీవ్రత, ఉక్కబోతగా ఉన్న వాతావరణం గురువారం రాత్రి చల్లబడింది. మన్యంలోని బుట్టాయగూడెం మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. విద్యుత్తు సరఫరాకు పలు చోట్ల అంతరాయం ఏర్పడింది. కొయ్యలగూడెంలో కూడా భారీ వర్షం కురిసింది. వర్షాధార సాగు భూముల్లో నారుమడులు పోసిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా ఎండల తీవ్రతకు అల్లాడుతున్న జనం వాతావరణం చల్లబడటంతో ఊరట చెందారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వర్షాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధుల నివారణకు టీకాలు అందజేతలో తగిన శ్రద్ధ వహించాలని పశుసంవర్ధక శాఖ నూజివీడు డీడీ జి.రమేష్ సూచించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతీయ పశు వైద్యశాలను డీడీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జంగారెడ్డిగూడెం ఏడీ పీఎన్‌వీఎస్ దొరతోపాటు పలువురు పశు వైద్యాధికారులతో టీకాల విషయంపై సమీక్షించారు. దస్త్రాలు పరిశీలించారు.

చోదకుల జాగ్రత్తలతోనే విద్యార్థులకు భద్రత: సీఐ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల విద్యార్థులను తరలించే వాహనాలు నడిపే చోదకులు జాగ్రత్తలు పాటించాలని సీఐ ఎంవీ సుభాశ్ అన్నారు. గురువారం స్థానిక అశ్వారావుపేట రోడ్డులో విద్యాసంస్థల వాహనాల చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యానులు, ఆటోల చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా యాజమాన్యాలు సత్ప్రవర్తన కలిగిన చోదకులను నియమించుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై జబీర్, సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పట్టణంలో పాఠశాల బస్సు చోదకుడికి శ్వాస పరీక్ష చేస్తున్న సీఐ

'ప్రశ్నిస్తే అక్రమ కేసులా?'

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో టై, బెల్ట్, షూ, పుస్తకాలు అమ్ముతున్నారని ప్రశ్నిస్తే, అక్రమ కేసులు బనాయించడం దారుణమని ఏఐఎస్‌ఏ జిల్లా కార్యదర్శి గరికె అఖిల్ తెలిపారు. పట్టణంలోని హయగ్రీవ పాఠశాల ప్రిన్సిపల్ సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిది మంది యువకులపై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ చింతలపూడిలో ఏఐఎస్ఏ, పీఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ శాంతియుతంగా పాఠశాలలో ధర్నా చేస్తే డబ్బులు డిమాండ్ చేశామని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కేసులు పెట్టి ఏఐఎస్ఏ నాయకులను బెదిరించాలని చూస్తే భయపడేది లేదని, తాము న్యాయం కోసం ఎంత దూరమైనా వెళ్తామని చెప్పారు.

మాట్లాడుతున్న అఖిల్

వృద్ధుడు అనుమానాస్పద మృతి

లింగపాలెం, న్యూస్‌టుడే: మండల కేంద్రం లింగపాలెం చెరువు సమీపంలో ఓ వృద్ధుడు (65) మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం రాత్రి ఓ గుర్తు తెలియని వృద్ధుడు సీతమ్మ చెరువు సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించిన స్థానికులు ధర్మాజీగూడెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో అతడిని చింతలపూడి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడు చింతలపూడి మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన కె.రాజుగా గుర్తించి, బంధువులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ధర్మాజీగూడెం ఎస్సై కె.వెంకన్న అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నరకయాతన

చింతలపూడి, న్యూస్‌టుడే: మండలంలో మేజర్ పంచాయతీ ప్రగడవరంలో ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతనగా మారుతోంది. ప్రధాన రహదారి ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే దాదాపు 15 నిమిషాలు ట్రాఫిక్ ఆగిపోతుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో పాఠశాల, ఆర్టీసీ బస్సులు ఎదురుపడినప్పుడు అవి పక్క నుంచి వెళ్లాలంటే పడే ఇబ్బంది అంతా ఇంతా కాదు. భారీ లోడుతో ఆయిల్‌పాం గెలల లారీలు వచ్చినప్పుడు వాహనదారులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ద్విచక్ర వాహనదారులు, కార్లు భారీ వాహనాల వెనుక చాలాసేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ మార్గాన్ని విస్తరించాలని ఎప్పటి నుంచో స్థానికులు వేడుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

ప్రగడవరం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా నిలిచిపోయిన వాహనాలు

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, మహిళల వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగంతో యువత ఉజ్వల భవిత నాశనం అవుతుందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. హనీ ట్రాప్, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్స్, అభయ, డయల్ 1930, డయల్ 112 గురించి అవగాహన కల్పించారు.

నేడు గ్రహణం మొర్రికి ప్రత్యేక వైద్య శిబిరం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ఆసుపత్రిలోని జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి గ్రహణం మొర్రి (పెదవి చీలిక, అంగిలి చీలిక) లోపాల వారికి ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కె.నరేంద్ర కృష్ణ తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి మిషన్ స్మైల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారన్నారు. వివరాలకు చరవాణి 9176153063, 9492224545 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

వాలీబాల్ కిట్‌ను అందిస్తున్న వినోద్

జూదాల జోలికి వెళ్లకుండా క్రీడలకు ప్రాధాన్యం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: యువత జూదాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వంటి వాటి జోలికి పోకుండా, శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడే ఆటలను ఆదరించాలని పర్యాటకాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొరాలి వినోద్ అన్నారు. కొమర్ర యువకులకు గురువారం ఆయన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్‌లను పంపిణీ చేశారు. జనసేన నాయకులు మోటేపల్లి హనుమ, మణికంఠ, పట్టపు దుర్గారావు, దండబోయిన చలపతిరావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో మంచి భవిష్యత్తు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య నైపుణ్య శిక్షణను అందించి వారికి మంచి భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడుకు చెందిన విద్యార్థి యలమర్తి జాన్ ఐఐటీ వారణాసిలో సీటు సాధించారు. ఆ విద్యార్థి చదువుకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. గురువారం ఆ విద్యార్థికి ప్రోత్సాహకంగా మంత్రి రూ.25వేలు అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు, పురుగు మందులు

'ఈనాడు'-ఫోన్ ఇన్‌లో ఏడీఏ చాముండేశ్వరి

❓ ప్రశ్న సాగర్ డ్యాంలో నీరు ఉన్నా వేంపాడు కాలువలో నీరు కనిపించడం లేదు. వరి, మామిడి, పొగాకు, మిర్చి రైతులకు మద్దతు ధర ప్రకటించేలా చూడాలి. **- రాయంకుల లక్ష్మణరావు, గుడిపాడు, ముసునూరు మండలం**

➡ **ఏడీఏ:** కాలువలో నీటి సరఫరా విషయం ఎన్నెస్పీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం. మిర్చి, మామిడి రైతులు రైతు సంఘాలుగా ఏర్పడితే గిట్టుబాటు ధర లభిస్తుంది.

❓ భూసార పరీక్షలు చేయకపోవడం లేదు. పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. **-కంచర్ల రాంబాబు, ముసునూరు**

➡ నియోజకవర్గంలో 6 వేల మట్టి నమూనాలను సేకరించాం. ముసునూరులో 1200 మట్టి నమూనాలను తీసుకున్నాం. త్వరలోనే ఫలితాలు అందిస్తాం. రైతులు నమూనా పరీక్షల కోసం మట్టిని తీసుకుని వస్తే పరీక్షించి ఫలితం అందిస్తాం.

❓ సీడ్ మొక్కజొన్న దిగుబడులు రావడం లేదు. కంపెనీలు రైతులను మోసగిస్తున్నాయి. **-ఎన్.నరసింహ, గొల్లపల్లి.**

➡ రైతులు కంపెనీల నుంచి ఒప్పందం పొందిన తరువాతే సీడ్ మొక్కజొన్న వేయాలి.

❓ వర్షం లేక వరి పంట ఎండిపోతోంది. ఏమి చేయమంటారు. **- జె.రాంబాబు, పిన్నమరెడ్డిపల్లి.**

➡ మల్టీకే 13045ను 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. వారం రోజుల పాటు ఉపయోగ పడుతుంది.

❓ మూడు నెలల నుంచి మట్టి నమూనాల రిపోర్టులను అందించడం లేదు. సమయం దాటిన తరువాత అందిస్తే ప్రయోజనం ఏమి ఉంటుంది. **-రాజా, పోతురెడ్డిపల్లి.**

➡ భూసార పరీక్ష కేంద్రం సిద్ధం అవుతోంది. త్వరలోనే అందిస్తాం.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర పొందాలంటే సంఘాలుగా ఏర్పడాలని నూజివీడు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎ.చాముండేశ్వరి తెలిపారు. గురువారం నూజివీడు కార్యాలయంలో 'ఈనాడు' -ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచామన్నారు. కౌలు రైతులు విధిగా కార్డులు పొందాలని కోరారు.

❓ పాత రావిచర్ల, బోర్వంచ గ్రామాల పరిధిలో భూముల వివరాలు ఆన్‌లైన్‌లో కన్పించడం లేదు. రైతు భరోసాకు మేము అర్హులం కాదా.. **- బి.సామ్రాజ్యం, రావిచర్ల.**

➡ రెవెన్యూ అధికారుల దృష్టిలో ఈ సమస్యను పెట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

❓ 2019లో పామాయిల్ మొక్కలు వేశాం. నేటికీ ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదు. **- యార్లగడ్డ ఆంజనేయులు, తుక్కులూరు**

➡ ఉద్యానాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

❓ పొలం పిలుస్తోంది కార్యక్రమం సమాచారం రైతులకు అందడం లేదు. **- వి.వెంకటేశ్వరరావు, పోలవరం**

➡ ఏవోలతో మాట్లాడి సమాచారం అందరికి అందించేలా చూస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	కైకలూరు	:73060 88555
ముసునూరు	:93983 81268	కలిదిండి	:90594 84862

చాట్రాయి, న్యూస్‌టుడే: ? చనుబండ హరిజనవాడ రహదారిలో చేతి పంపు పని చేయడం లేదు. **- మరియదాసు, చనుబండ**

✔ మరమ్మతులను నిర్వహిస్తాం. **-విజయలక్ష్మి, ఎంపీడీవో**

స్పందనకు వందనం

తొలగిన చెత్త.. కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు కాపుల వీధిలో చెత్త సేకరణ చేయకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. సమస్యను స్థానికులు 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుగా ద్వారా తెలియజేశారు. ఈ నెల 15 ప్రచురితమైన సమస్యకు పంచాయతీ ఈవో వై.ప్రసాద్ స్పందించి చెత్త వ్యర్థాలను తొలగించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులు స్పందించారు.. గుంతలు పూడ్చించారు!

మూలలంక, పెదలంక (కలిదిండి), న్యూస్‌టుడే : ఉప్పుటేరు తీరంలో అధ్వానంగా ఉన్న రోడ్లపై 'పదేళ్లుగా కష్టాలే' శీర్షికతో 'ఈనాడు'లో ఈ నెల 8న ప్రచురితమైన కథనానికి లంక గ్రామాల రైతులు స్పందించారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి.. సొంత ఖర్చులతో మూలలంక-పెదలంక మార్గంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను మంగళవారం సాయంత్రం పూడ్చించారు. రైతు సంఘాల నేతలు ముద్దం భోగేశ్వరరావు, సారిక వెంకటేశ్వరరావు, రెడ్డి శ్రీనివాస చక్రవర్తి తదితరులు మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందని ఆర్ అండ్ బీ అధికారులు చెబుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు భారీ వాహనాలు గుంతల్లో దిగబడకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేసినట్లు వివరించారు. దీనిపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈనాడు కథనాలకు స్పందన

పొదులు తొలగించారు.. ముసునూరు, న్యూస్‌టుడే: తరచూ విద్యుత్తు ప్రమాదాలు జరుగుతున్నా.. సిబ్బందికి కనువిప్పు కలగడం లేదు. స్తంభాలు, తీగల నిర్వహణపై అధికారులు దృష్టి సారించడం లేదు. ముసునూరు సినిమా థియేటర్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వైపు వెళ్లే రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక చుట్టూ కంప చెట్లు, తీగజాతి పొదులు అల్లుకోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో 'అల్లుకున్న నిర్లక్ష్యం.. సరఫరాకు తరచూ అంతరాయం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. లైన్‌మేన్ రమేశ్ స్పందించి నియంత్రికకు అల్లుకున్న తీగజాతి పొదులను తొలగించారు.

ఎట్టకేలకు వెలిగిన వీధి దీపాలు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి శివారు అన్నవరం కాలనీలో వారం రోజులుగా వీధి దీపాలు వెలగక ప్రజలు పడుతున్న అవస్థలపై 'ఈనాడు'లో ఈనెల 15న 'అన్నవరంలో అంధకారం' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు గురువారం మరమ్మతులు చేయించారు. సుమారు 50 కొత్త లైట్లు కొనుగోలు చేసి ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జి.రమేశ్ తెలిపారు. వీధి దీపాలు వెలగడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పది విద్యుత్తు మీటర్లతో ఆధార్ అనుసంధానం
తల్లికి వందనానికి దూరం

చాట్రాయి, న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్యం అర్హులను సంక్షేమ పథకాలకు దూరం చేస్తోంది. చనుబండకు చెందిన గజవెల్లి సత్యనారాయణకు సొంతంగా కరెంటు మీటరు లేకున్నా పది మీటర్లతో ఆధార్ నం.5508-2333-5251 అనుసంధానం చేసినట్లు 'ఆన్‌లైన్‌'లో చూపుతూ 670 యూనిట్లు కరెంటు వినియోగంగా ఉంది. భార్య విజయకుమారి పాఠశాలలో ఆయాగా పని చేస్తుండగా కుమార్తె తొమ్మిది, కుమారుడు ఏడు చదువుతున్నారు. ఇరువురికి తల్లికి వందనం రాలేదు. తండ్రి కోటేశ్వరరావు ఇంటిలో నివసిస్తుండగా.. మీటరు తండ్రి పేరుతోనే ఉంది. చింతలపూడి సచివాలయానికి వెళ్లి పది మీటర్లను డిలిట్ చేసి రసీదు పొందారు. కానీ చనుబండ సచివాలయంలో బీఎం-పోర్టల్‌లో ఇంకా తొలగలేదు. విజయవాడలో ఫిర్యాదు చేస్తే తొలగిస్తామన్నారు. మంత్రి పార్థసారథికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు చేస్తున్న వెంకట్రామిరెడ్డి

విధులకు దూరంగా ఉంటే ఇంటికి వెళ్లిపోవచ్చు: కమిషనర్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు ఎవరైనా సరే విధులకు దూరంగా ఉంటే.. వారు ఇంటికి వెళ్లిపోవచ్చని మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం హాజరు పట్టీని ఆయనే స్వయంగా పరిశీలించారు. పలువురు విధులకు దూరంగా ఉండటం, మరికొందరు వారి స్థానంలో వేరే వారిని నియమించడం తదితరాలన్నింటిని ఆయన గమనించారు. ఎవరెక్కడ విధులు నిర్వర్తిస్తున్నారో తానే వార్డులో తిరిగి పర్యవేక్షణ చేస్తానన్నారు. సచివాలయ ఉద్యోగులు పని తీరు మెరుగు పర్చుకోవాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లో లేకపోతే మీ బాధ్యతారాహిత్యంగా గుర్తించి క్రమశిక్షణ చర్యలు చేపడతానని హెచ్చరించారు. ఎన్ని ట్రాక్టర్లు పని చేస్తున్నాయి.. ఎంత మంది పుష్‌కార్టులకు వెళ్తున్నారు.. పారిశుద్ధ్య సిబ్బందికి అవసరమైన చీపుర్లు, పారలు ఎన్ని ఉన్నాయి.. తదితరాలన్నింటిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిత్యం పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతుండటంతో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టరును ఈ విధుల నుంచి తప్పించి వారం నుంచి కమిషనరే ఆ విధులను నిర్వహిస్తుండటం గమనార్హం.

ప్రతి ఇంటి ప్రగతి, సంక్షేమమే ధ్యేయం: మంత్రి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సుపరిపాలనతో ఏడాదిలో ఎన్నో విజయాలు సాధించామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం రాత్రి ఆగిరిపల్లి మండలం ఈదరలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి.. రాష్ట్రాన్ని దేశంలోనే ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పమని అన్నారు. రాష్ట్రంలోని పేదరికాన్ని పారదోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఇద్దరు కార్యకర్తల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు.

ఈదరలో చిన్నారులతో మాట్లాడుతున్న పార్థసారథి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. వడాలిలోని 82, 83, 84 బూత్‌ల పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించారు. అల్లూరులో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన పనుల్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. ఆగిరిపల్లి మండలం శోభనాపురంలో గురువారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు.

పట్టుదలతో చదివితే ఉన్నత స్థానం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు పట్టుదలతో చదివితేనే జీవితంలో ఉన్నత స్థానం లభిస్తుందని ప్రధానోపాధ్యాయుడు జె.జ్ఞానసుందరం తెలిపారు. ఆగిరిపల్లి మండలం సర్నాల గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విజయవాడకు చెందిన అనంతలక్ష్మీ సేవా సమితి, రామకృష్ణ సమితిల గౌరవ అధ్యక్షుడు గోకరాజు గంగరాజు వితరణ అందించిన రాత పుస్తకాలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని వి.విజయశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాత పుస్తకాలు చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నుంచి బయల్దేరిన మహిళలు

అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పణ

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు ప్రాంత ప్రజల ఇలవేల్పు శ్యామలాంబ అమ్మవారు, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు, మాతా గోవిందమాంబకు కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థాన కమిటీ మహిళల ఆధ్వర్యంలో గురువారం ఆషాఢ సారెను అందజేశారు. బ్రహ్మంగారి గుడి నుంచి మహిళలు భారీగా మంగళ వాయిద్యాలతో ఆలయాలకు చేరుకుని పలు రకాల తీపి వంటకాలు, పసుపు, కుంకుమ, గాజులు, పట్టువస్త్రాలు, సారె కావిడలను సమర్పించారు. ఈవో వీఎన్‌కే శేఖర్ పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

జలదుర్గమ్మకు.. గోపాలపురం (కలిదిండి), న్యూస్‌టుడే : గోపాలపురంలోని జలదుర్గమ్మవారికి గురువారం భక్తులు ఆషాఢ సారె సమర్పించారు. మేళ తాళాలు, బాజా భజంత్రీలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి విశేష పూజలు చేశారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని రావిచర్లలో గురువారం గ్రామ మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా గంగానమ్మకు, రామాలయంలోని సీతమ్మకు సారెను సమర్పించారు. వర్షాలు కురవాలని పంటలు సమృద్ధిగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సారెతో పాటు మిఠాయి, పండ్లు, పూలు తదితరాలను అమ్మవార్లకు సమర్పించారు. అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి అన్నారు. బాల్య వివాహాల నిరోధంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఏఎంసీ అధ్యక్షులు వీరే

నూజివీడు భాజపా.. కైకలూరు తెదేపాకు కేటాయింపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నూజివీడు మండలంలోని గొల్లపల్లికి చెందిన కుంపటి అరుణ(భాజపా) నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ అధికారులు జాబితా ప్రకటించారు. గతంలో ఈమె భాజపా తరఫున గొల్లపల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. డైరెక్టర్లు ఎవరు అనేది ఇంకా నిర్ణయించలేదు. మంత్రి కొలుసు పార్థసారథి ఆగిరిపల్లి మండలంలోని ఈదరకు చెందిన ఒక మహిళ పేరు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ పేరు ఏ విధంగా తెరపైకి వచ్చిందనే విషయం తెదేపా నాయకులకు అవగతం కావడం లేదు. భాజపా మాజీ మండల అధ్యక్షుడు, గొల్లపల్లి మాజీ సర్పంచి గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు తదితరులు కుంపటి అరుణకు అభినందనలు తెలిపారు.

కుంపటి అరుణ

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మండల తెదేపా అధ్యక్షుడు పెన్మత్స త్రినాథరాజు నియమితులయ్యారు. ఎంతో ప్రతిష్ఠాత్మక కైకలూరు ఏఎంసీకి పలువురు నాయకులు పోటీ పడగా గురువారం రాత్రి విడుదల చేసిన జాబితాలో త్రినాథరాజుకు చోటు దక్కింది. కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన ఈయన పార్టీ ఆవిర్భావం నుంచి తెదేపా విధేయుడిగా ఉన్నారు. ఈ క్రమంలో గతంలో ఏ నాయకుడు చేయని విధంగా తెదేపా మండలాధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పని చేశారు. వైకాపా నాయకులు పలుమార్లు అనేక ఒత్తిళ్లు తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేసిన చంద్రబాబు నాయుడి మాటే శిరోధార్యంగా వ్యవహరించి పార్టీ కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు ఇటీవల ఏఎంసీ ఛైర్మన్ ఎంపికపై నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో అధికశాతం మంది త్రినాథరాజుకు మద్దతు పలకడంతో పార్టీ అధిష్ఠానం ఆయన పేరు ఖరారు చేసినట్లు సమాచారం.

పెన్మత్స త్రినాథరాజు

అంగన్‌వాడీ హెల్పర్స్ మహా సభ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుందరయ్య భవన్‌లో గురువారం అంగన్‌వాడీ మహాసభను నిర్వహించారు. ఏలూరు జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా నాయకులు మాణిక్యంలు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు తీవ్ర ప్రతిబంధకంగా ఉన్న యాప్స్‌ను నిలిపివేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు చెప్పారు. మహా సభల సందర్భంగా 21 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ద్విచక్ర వాహన ప్రమాదంలో మరొకరి మృతి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెలిక సూరజ్(38) గురువారం విజయవాడ ఆస్పత్రిలో మృతి చెందాడు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంగతి తెలిసిందే. సంఘటన స్థలం నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారు. ఈ సంఘటనలో ఎస్టీ కాలనీకి చెందిన మెలిక సూరజ్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. గురువారం మృతి చెందినట్లు పట్టణ పోలీసులకు సమాచారం అందింది. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వృద్ధ దంపతులకు గాయాలు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని ఎంఎన్ పాలెం నుంచి పుట్రేలకు టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తున్న వృద్ధ దంపతులను వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీ కొట్టింది. విసన్నపేట మండలంలోని కొండపర్వ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రామయ్య, శివ పార్వతిలు కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

సిమెంట్ రోడ్లపై మురుగు పరుగు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం ఉనికిలి ఎస్సీ కాలనీలో మురుగునీరు సిమెంట్ రోడ్లు ఎక్కి ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న చేపల చెరువుల యజమానులు నీరు చెరువుల్లో నుంచి బయటకు తీసిన ప్రతిసారి ఉనికిలి ఎస్సీ కాలనీ మునిగిపోవాల్సిందే. మోకాలు లోతు నీటిలో రోజుల తరబడి ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. చెరువుల్లో నీటితో డ్రెయిన్లు కలిసిపోవడంతో చిన్నారులతో పాటు చుట్టూ ఉన్న ఇళ్లలోని ప్రజలు నిత్యం పాములు, దోమలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు. దీనిపై ఎంపీడీవో నాగలింగాచారిని వివరణ కోరగా కార్యదర్శితో మాట్లాడి నీరు వెళ్లిపోయే మార్గం చూస్తామన్నారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ వర్తింపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకంలో ఇంకా ఎవరైనా రైతుల పేర్లు నమోదు కానట్లయితే.. వారందరూ ఆయా రైతు సేవా కేంద్రాల్లో వివరాలను అందిస్తే గ్రీవెన్స్ షెడ్యూల్‌లో నమోదు చేసి అర్హులందరికి అందేలా చూస్తామని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు. గురువారం నూజివీడులోని నిర్మాణ పనులు జరుగుతున్న భూసార పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల ఏవోలకు పలు సూచనలు సలహాలను అందించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆర్ఎస్కే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హబీబ్ బాషా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంట బీమా (పీఎంఎఫ్‌బీవై) నమోదు చేయించాలని సూచించారు. ఏలూరు జిల్లా పరిధిలో ఎకరాకి రూ.840లు ప్రీమియం చెల్లించిస్తే రూ.42 వేలు బీమా వర్తిస్తుందన్నారు. మినుము పంటకు ఎకరాకు రూ.300 చెల్లిస్తే రూ. 20వేలు బీమా ఉంటుందన్నారు. కౌలు రైతులు విధిగా కార్డులను పొందాలన్నారు. నాలుగు మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా

సకాలంలో రుణాలు అందించండి.. మండవల్లి, న్యూస్‌టుడే: రైతులకు సకాలంలో పంటరుణాలు అందించేందుకు బ్యాంక్‌లు పాటుపడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ బాషా ఆదేశించారు. మండవల్లిలోని పలు బ్యాంకులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పంటల బీమాకు సంబంధించిన ప్రీమియమ్‌ను తప్పక బ్యాంక్‌లు కట్టించుకోవాలని కోరారు. రైతులకు అందించాల్సిన సహకారంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇన్‌పుట్ రాయితీలు, కౌలు కార్డుల జారీ, కౌలుదారులకు బ్యాంక్ రుణాలు అందించేందుకు అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం మండవల్లి, కైకలూరు సబ్‌డివిజన్లలో పని చేస్తున్న ఏవోలు, వీఏఏలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ప్రస్తుతం సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అందించాల్సిన సేవలపై అవగాహన కల్పించారు. ఇందులో ఏడీఏ వెంకటమణి, ఏవో శ్రీనివాసరావు, పెద్దఎత్తున అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశు సంచారంతో చోదకులకు ఇక్కట్లు

కలిదిండి, న్యూస్‌టుడే : రోడ్లపై పశువుల సంచారం అన్న మాట వినడానికి సాధారణంగా ఉంటుంది. కానీ.. అనుభవంలో అది చాలా పెద్ద సమస్య. మండల కేంద్రమైన కలిదిండితో పాటు సానారుద్రవరం, కోరుకొల్లు, పడమటిపాలెం, ఎస్ఆర్పీ అగ్రహారం, గుర్వాయిపాలెం, మద్వానిగూడెం గ్రామాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. ఒక్కోసారి ఆకస్మికంగా పోట్లాడుకుంటూ వాహన చోదకులపైకి దూకుతున్నాయి. పండ్ల దుకాణాల్లోకి చొరబడి సరకు ధ్వంసం చేస్తున్నాయి. వీటి వల్ల కలిదిండి ప్రధాన కూడలి, బస్టాండు ఏరియా, మిలటరీపేట, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీనిపై ఈవోపీఆర్డీ బండి రమేశ్ స్పందిస్తూ.. పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసే విధంగా ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వక ఆదేశాలిస్తామన్నారు. నియంత్రణకు నిర్ణీత సమయమిస్తామన్నారు. ఆ తరవాత రోడ్లపైకి వచ్చిన పశువులను గోశాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మార్కెట్ యార్డు వద్ద ప్రధాన రహదారిపై పశువులు

పీఏసీఎస్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రైతులకు అందుబాటులో పీఏసీఎస్ కమిటీ సభ్యులుండాలని కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలోని పోతురెడ్డిపల్లిలో పీఏసీఎస్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఛైర్‌పర్సన్‌గా అక్కినేని బెనర్జీ, కమిటీ సభ్యులుగా మందపాటి తిరుపతయ్య, జుజ్జవరపు రాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అక్కినేని చందు, సుంకర బాబ్జీ, అక్కినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

★ మండలంలోని తుక్కులూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా గోగినేని రామకృష్ణ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులుగా సాంబశివరావు, బడిపాటి ఆరోగ్యం బాధ్యతలను చేపట్టారు.

పాఠశాల వాహనాల డ్రైవర్లకు పరీక్షలు.. చాట్రాయి, న్యూస్‌టుడే: పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాల డ్రైవర్లకు గురువారం ఎస్ఐ డి.రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులతో ప్రయాణ సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎలాంటి నష్టాలు జరగకుండా వాహనాలు నడపాలని, అతి వేగంతో వెళ్తే చర్యలు తీసుకుంటామని, ఇకపై నిరంతరం తనిఖీలు చేస్తామని ఆయన తెలిపారు. ఎఎస్ఐ మాధవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండ, పోలవరం, తుమ్మగూడెం, నరసింహరావుపాలెం సహకార సంఘాల అధ్యక్షులుగా మోరంపూడి శ్రీనివాసరావు, యర్రా ప్రసాదరావు, దామెర వెంకట సత్య రామ్‌కుమార్(చిట్టిబాబు), కట్టా నాగ దుర్గారావులు గురువారం సంఘాల్లో బాధ్యతలను స్వీకరించారు. సభ్యులుగా కంచు మల్లయ్య, నందిపాము ప్రభాకరరావు, తాణంకి దేవరాజు, యర్రోజు పద్మావతి, మాదల చిట్టిబాబు, త్రివేది ఆదిమ్మ, తుమ్మూరు నరేశ్‌రెడ్డి, నక్కా ఝాన్సీరాణిలు ప్రమాణ స్వీకారం చేశారు. మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శి ఇజ్జగాని వెంకటేశ్వరరావు, సర్పంచి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నూజివీడు పురపాలక కార్యాలయం వద్ద నాలుగో రోజు సమ్మెను కొనసాగించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ కార్మికులకు ఏడు సంవత్సరాలుగా జీతాలను పెంచకపోవడం దారుణమన్నారు. రంగారావు, అప్పారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛను విధానాన్ని అమలు చేయాలి: ఎస్టీయూ.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: 2004 సెప్టెంబర్ ఒకటో తేదీకి ముందు ఉపాధ్యాయులుగా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెంబర్ 57 ప్రకారం కాంట్రిబ్యూటరీ పింఛను విధానం నుంచి పాత పింఛన్ పరిధిలోకి తీసుకురావాలని ఎస్టీయూ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఎం.శామ్యూల్ డిమాండ్ చేశారు. ఆయన ఆగిరిపల్లిలో గురువారం మాట్లాడుతూ.. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు శుక్రవారం కలెక్టరేట్ల వద్ద తలపెట్టిన నిరసన దీక్షకు ఎస్టీయూ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. 50 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, పెండింగ్ డీఏ, పీఆర్సీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రతిభకు ప్రోత్సాహం.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి జీవితంలో విద్య ఎంతో కీలకమని పూర్వ విద్యార్థి బత్తుల సాంబిరెడ్డి తెలిపారు. ఆగిరిపల్లి మండలం ఈదర జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని వీరమల్ల సంజనకు పాఠశాల 1980-81 బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం తరఫున గురువారం విద్యార్థినికి ప్రోత్సాహకంగా బత్తుల సాంబిరెడ్డి రూ. 22,222 అందజేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, దొండపాటి ఏసుపాదం, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శారద పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థి సాంబిరెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు

రెండు గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెదగొన్నూరు, పెనుమల్లిలోని గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 కేంద్ర బృందం పర్యటించింది. అకాడమీ ఆఫ్ మేనేజిమెంట్ స్టడీస్(ఏఎంఎస్) బృంద సభ్యులు కె.శివకుమారి, ఇ.సత్యబాబులు చెత్త నుంచి సంపద కేంద్రాలను, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లు, డ్రెయినేజీ సౌకర్యాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యదర్శులు గిరిజ, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఆటుపోటు.. అదిరే బోటు..

కాకినాడ జిల్లా య.కొత్తపల్లి మండలం కోనపాపపేట తీరంలో గురువారం ఉదయం వేళ బోట్లన్నీ సముద్రంలో ఒకే ప్రాంతంలో ఇలా కనిపించడం ఆకట్టుకుంది. వేటకు వెళ్లిన తర్వాత మత్స్యకారులు వాటిని లంగరు వేసి వదిలేశారు. అన్నీ ఒకే చోట ఉండటంతో కెరటాల తాకిడికి అటు ఇటు ఊగుతూ ఉండగా.. పలువురు ఫొటోలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

ఆరు ఏఎంసీలకు ఛైర్మన్ల భర్తీ

ఇప్పటివరకు 20 స్థానాలకు నియామకం

ఈనాడు, రాజమహేంద్రవరం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులను విడతలవారీగా భర్తీ చేస్తోంది. పార్టీకి విధేయులుగా ఉంటూ దీర్ఘకాలంగా సేవలందిస్తున్నవారికి ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 20 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు (ఏఎంసీ) ఛైర్మన్లను నియమించారు. బుధవారం ఆరు కమిటీలకు అధ్యక్షుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో అయిదు తెదేపా, ఒకటి జనసేనకు కేటాయించారు. తాజా జాబితాలో తెదేపా అమలాపురం-అదికారి జయవెంకటలక్ష్మి, నిడదవోలు-గాలికి జిన్నాబాబు, రామచంద్రపురం-ఆళ్ల రత్నంరాజ్ రాయ్ (రిషి), రాజానగరం-తనకాల వెంకటరమణమ్మ, సామర్లకోట-అంగురుల మణికుమారికి కేటాయించారు. ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన ఒ.భాగ్యశ్రీని ఎంపికచేశారు. ఇప్పటివరకు ప్రకటించిన 20 కమిటీల్లో తెదేపాకు 16, జనసేనకు 4 దక్కాయి. ఇప్పటికే కొందరు ప్రమాణ స్వీకారం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో అనపర్తి, కోనసీమలో రాజోలు, కొత్తపేట (రావులపాలెం) ఏఎంసీలకు ఛైర్మన్లను నియమించాల్సి ఉంది.

అంధకారంలో వదిలేశారు!

ఉమ్మడి జిల్లాలో జాతీయరహదారుల దుస్థితి

పరిశీలన

ఈనాడు, రాజమహేంద్రవరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని జాతీయ రహదారి 16, 216పైనా ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నా నియంత్రణకు అడుగులు పడడంలేదు. మూడు నెలలకోసారి రహదారి భద్రత సమావేశాలు నిర్వహిస్తున్నా ఆ నిర్ణయాలు అమలవడం లేదు. అధిక శాతం ప్రమాదాలు రాత్రివేళల్లోనే.. హైవేలపై కనీసం దీపాలు వేయలేని పరిస్థితి. మలుపులు, కూడళ్ల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. మొత్తంగా 104 ప్రమాదకర ప్రదేశాలున్నాయి.

దేవరపల్లి మండలం కృష్ణంపాలెం వద్ద హైవేపై చీకటి

532 సౌర దీపాలు ఏమయ్యాయి?

తూర్పుగోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో సుమారు 377 కి.మీ మేర (రాజమహేంద్రవరం ఎన్‌హెచ్ పీడీ పరిధి) జాతీయ రహదారులు ఉన్నాయి. వాటిపై 64 ప్రమాద ప్రదేశాలు, 40 బ్లాక్‌స్పాట్లు కనిపిస్తాయి. ఆయాచోట్ల రూ.13 కోట్లతో 532 సౌర దీపాల ఏర్పాటుకు జనవరిలోనే నిర్ణయించినా నేటికీ టెండర్ల దశ దాటలేదు. మూడు నెలల క్రితం రాజమహేంద్రవరంలో నిర్వహించిన రహదారి భద్రత సమావేశంలోనూ చర్చకు వచ్చినా చర్యలు లేవు.

ఎన్‌హెచ్ 16లో ఇవీ ప్రమాదకర ప్రదేశాలు

జాతీయ రహదారి 16పై అనకాపల్లి నుంచి అన్నవరం మధ్యలో 27 ప్రమాద ప్రదేశాలున్నాయి. అన్నవరం డిగ్రీ కళాశాల, ముండయం సెంటర్ నుంచి గుడి వరకు 100 మీటర్ల పరిధి. ● తిమ్మాపురం, అన్నవరం ఆర్వో వద్ద ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ● అన్నవరం-దివాన్‌చెరువు మధ్యలో 19 ప్రదేశాలు ఉన్నాయి. అవి. వెన్నెపూడి కూడలి, ధర్మవరం శివారు, రావుపల్లి క్రాస్ రోడ్డు, ప్రత్తిపాడు సంతోషీమాత ఆలయం..చిన్నంపేట, ఎర్రవరం, కృష్ణవరం, తాళ్లూరు దాబా, కత్తిపూడి పెట్రోల్‌బంక్, గండేపల్లి, నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంతాలు. ● కొవ్వూరు- దేవరపల్లి- గుండుగొలను సెక్షన్‌లో పుల్లలపాడు పెట్రోలు బంక్, కప్పలగుంట వేబ్రిడ్జి, గున్నంపల్లి, బుట్టాయిగూడెం, సీతంపేట, డైమండ్ జంక్షన్ ఉన్నాయి. ● దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద 14 దీపాలు ఉంటే ఆరు వెలగడం లేదు. కొత్తగూడెం దిగువ ప్రాంతం, గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి యాదవోలు వరకు అంధకారమే.

216పైలో ఎక్కడెక్కడంటే..

దివాన్‌చెరువు-సిద్ధాంతం, బుర్రిలంక, కడియపులంక, పొట్టిలంక సెంటర్, చొప్పెళ్ల, జొన్నాడ ఆంజనేయస్వామి గుడి, దివాన్‌చెరువు పండ్ల మార్కెట్, ఆటోనగర్, హౌసింగ్ బోర్డు కూడలి, బొమ్మూరు, ఆలమూరు, రావులపాలెం ● ఎన్‌హెచ్ 216లో కత్తిపూడి - కాకినాడ బైపాస్ పరిధిలో వివాదం వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ● కోనసీమ జిల్లా పరిధిలో 216 రహదారిపై ఎక్కడా దీపాలు లేవు.

31న టెండర్లు తెరుస్తాం..

జాతీయ రహదారులపై సౌర దీపాల ఏర్పాటుకు టెండర్ల గడువు ఈనెల 30తో ముగుస్తుంది. 31న తెరిచిన తరువాత ఏజెన్సీని ఖరారు చేసి ఒప్పందం చేసుకోవాల్సి ఉంది. అక్టోబరు నాటికి పనులు ప్రారంభిస్తాం.

-రోహిత్‌కుమార్, ఎన్‌హెచ్ పీడీ (ఎఫ్ఏసీ), రాజమహేంద్రవరం

విద్యావ్యవస్థ బలోపేతంతోనే వికసిత్‌భారత్

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ప్రసాద్, ఓక్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఉదయభాస్కర్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సమాజానికి పట్టభద్రులతో పాటు, పరిపూర్ణమైన వ్యక్తులను అందించాలనే లక్ష్యంతో నూతన విద్యా విధానాన్ని రూపొందించారని సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కె.కె.అగర్వాల్ అన్నారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఓక్ ఉత్సవాల సందర్భంగా రెండు రోజులపాటు జరిగే రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఇన్ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్- 2047 అంశాలపై సదస్సును గురువారం వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తొలుత ఎన్‌బీఏ, న్యాక్ ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్దే ఆన్‌లైన్ ద్వారా సభికులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకునేలా ఇంజినీరింగ్ పాఠ్య ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. వికసిత్ భారత్-2047 సాకారానికి విద్యావ్యవస్థ పటిష్ఠం కావాలని, కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు.

ఇంజినీరింగ్, మెడికల్ కలిస్తే..

సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కెకె.అగర్వాల్ మాట్లాడుతూ ఇంజినీరింగ్, మెడికల్ రంగాలు కలిసి అన్వేషణపై దృష్టి సారిస్తే దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందన్నారు. పరీక్షల విధానంలోనూ మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. సుందర్ పిచాయ్‌ను ప్రస్తావిస్తూ ఎక్కడ చదివామన్నది కాదు.. ఎలా చదివామన్నది ముఖ్యమని చెప్పారు. యూజీసీ మాజీ ఛైర్మన్ వేద్ ప్రకాష్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌ను బోధించడమే కాకుండా సోషల్ సైన్సెస్‌కు ప్రాముఖ్యం ఇవ్వాలని కోరారు. ఉన్నత విద్యలో లింగ వివక్షతను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్, దూరవిద్యకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్, జేఎన్‌టీయూ పూర్వవిద్యార్థి జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు కళలు, క్రీడలు, పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలన్నారు. ఏఐతో ఉద్యోగాలు పోవని, విద్యార్థులు దీంతో కలిగే బహుళ ప్రయోజనాలను అనుసరించాలన్నారు. అనంతరం జేఎన్‌టీయూకే పూర్వ విద్యార్థి పి.వి.రావు అధ్యక్షతన జరిగిన చర్చాగోష్ఠిలో డా.సరోజ అగర్వాల్, డా.సిమ్లా, వి.టి.చంద్రశేఖర్, డా.దాసరి రామకృష్ణ, కేవీఆర్ఎస్ మూర్తి, పి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, మాజీ కేంద్రమంత్రి ఎం.ఎం.పళ్లంరాజు, రెక్టార్ వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డీ కోటేశ్వరరావు, ఓక్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్, వైస్ ఛైర్మన్ ఎస్.శ్రీనివాసకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.పద్మరాజు, డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాళ్లు, పరిశ్రమల ప్రతినిధులు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిబ్బందిని బదిలీ చేయాల్సిందే..

కమిషనర్‌కు మెమో జారీ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలిక, గొల్లప్రోలు నగర పంచాయతీలో ఉద్యోగులకు బదిలీ చేయడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడ చేరేందుకు వచ్చినవారిని చేర్చుకోవాల్సి ఉండగా.. కమిషనర్ కనకారావు నిరాకరించారు. జూన్‌లో సాధారణ బదిలీల్లో భాగంగా పురపాలికల్లో బదిలీల ప్రక్రియ జరిగింది. కమిషనర్ నిరాకరణతో అప్పటినుంచి దాదాపు 14 మంది విధుల్లో చేరకుండా ఉండిపోయారు. వారిని చేర్చుకోవాలని ఆర్డీ సూచించినా కమిషనర్ పట్టించుకోలేదు. వారికి జీతాలు చెల్లింకపోవడంతో ఇబ్బందిపడుతూ ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. దీనిపై సీడీఎంఏ నుంచి వారిని విధుల్లో చేర్చుకోవాలని, బదిలీకి అనుమతి ఇవ్వడంతోపాటు, ఇప్పటివరకు ఎందుకిలా చేశారో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని మెమో జారీ చేశారు. ఈ విషయాన్ని కమిషనర్ కనకారావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఉద్యోగుల భవిష్యనిధిలోనూ కిరికిరి?

నకిలీ చలానాలు చూపుతూ బిల్లు కైంకర్యం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపులో గుత్తేదారు మోసానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. భవిష్యనిధికి ప్రతి నెల చెల్లింపులు చేస్తున్నట్లు చెల్లుబాటు కాని చలానాలు సమర్పించి దేవస్థానం నుంచి బిల్లు మొత్తం పొందినట్లు తెలుస్తోంది. సిబ్బంది ఖాతాల్లో ఈపీఎఫ్ జమకాలేదనే ఫిర్యాదుతో విషయం బయటకొచ్చింది.

అసలేం జరిగిందంటే..

రెండేళ్లుగా పారిశుద్ధ్య నిర్వహణను కెఎల్‌టీఎస్ సంస్థ చూసింది. ఈ సంస్థ ఇటీవల దీని నిర్వహణ నుంచి తప్పుకొంది. కేంద్రీకృత టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు మార్చి 1 నుంచి పారిశుద్ధ్య సేవలను గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా 349 మంది సిబ్బందిని తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. దీనికోసం నెలకు రూ.52 లక్షలు దేవస్థానం చెల్లిస్తుంది. సిబ్బందికి గుత్తేదారు కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లిస్తారు. దేవస్థానం చెల్లించిన మొత్తంలో గుత్తేదారు 16.25 శాతం ఈపీఎఫ్‌గా సిబ్బంది పేరుమీద జమచేయాలి. ఇలా ముందుగానే జమచేసిన తర్వాతే ఆ నెల మొత్తాన్ని దేవస్థానం చెల్లిస్తుంది. గుత్తేదారు మార్చి నుంచి మే వరకు ఈపీఎఫ్ చెల్లించిన చలానాలు అందించి దేవస్థానం నుంచి సుమారు రూ.1.60 కోట్లకు పైగా బిల్లు మొత్తాన్ని పొందారు. కార్మికుల ఖాతాల్లో ఈపీఎఫ్ జమ కాకపోవడంతో ఈవోకు ఫిర్యాదు అందింది. చలానాలు పరిశీలించగా సరైనవి కావని తేలింది. విషయం బయటకు రావడంతో గుత్తేదారు మూడు నెలల పీఎఫ్ మొత్తాన్ని ఈ నెలలో మూడు తేదీల్లో చెల్లించి రసీదులు అందించారని దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టెండర్లు పిలవకుండా నామినేషన్ పద్ధతిపైనే గుత్తేదారుకు అవకాశమిచ్చారు. ఆడిటింగ్ వ్యవస్థ సరిగా లేదు. సిబ్బంది హాజరుకు సంబంధించి (ముఖ గుర్తింపు వ్యవస్థ) ఎఫ్ఆర్ఎస్‌లో కూడా మోసం జరుగుతున్నట్లు సమాచారం.

పరిశీలన చేస్తున్నాం

ఈపీఎఫ్ చెల్లింపునకు సంబంధించి చలానాలు పరిశీలిస్తున్నాం. కార్మికుల ఖాతాలు పరిశీలించి జమ అయ్యిందా లేదా అన్నది చూస్తున్నాం. ఈపీఎఫ్, కార్మిక శాఖ అధికారులు కూడా వచ్చి పరిశీలన చేయాలని కోరాం. వారు వచ్చి మరింత క్షుణ్నంగా పరిశీలిస్తారు. దీనికి అనుగుణంగా గుత్తేదారుపై చర్యలు ఉంటాయి.

- సుబ్బారావు, ఈవో, అన్నవరం.

బిల్లులు ఇచ్చాక కట్టాం..

తాము ఎటువంటి మోసానికి పాల్పడలేదని కనకదుర్గ సర్వీసెస్ యాజమాన్యం తెలిపారు. 'న్యూస్‌టుడే'తో మాట్లాడిన వారు ఈపీఎఫ్ చలానా చేశామని ఇంకా సొమ్ము కట్టలేదని మాత్రమే ఇచ్చామన్నారు. పూర్తిస్థాయి బిల్లు ఇచ్చిన తర్వాతే ఈపీఎఫ్ కడతామని తాము తేల్చిచెప్పామన్నారు. బిల్లు ఇవ్వడంతోనే మూడు నెలలకు ఒకేసారి ఈ నెలలో చలానా కట్టామని చెబుతున్నారు.

జిల్లాలో 173 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జిల్లాలో 360 కిలోమీటర్ల పొడవున సీసీ రోడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 173 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి తెలిపారు. గొల్లప్రోలు మండలం చెందుర్తిలో గురువారం అధికారులతో కలిసి పర్యటించారు. ఉపాధి పథకంలో నిర్మించిన గోకులం షెడ్లు, సిమెంటు రోడ్లు, నీటి తొట్టెలు, ఇంకుడుగుంతలు, వర్మీకంపోస్ట్ యూనిట్లు పరిశీలించారు. పట్టు పురుగులు పెంచేందుకు కొత్తగా మల్బరీతోటల సాగు, షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఏపీడీ వసంతమాధవి, ఏపీవో గంగాభవానీ పాల్గొన్నారు.

కాకినాడలో క్రీడల అభివృద్ధికి కృషి

ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

సర్పవరం జంక్షన్(కరప), న్యూస్‌టుడే: ఖేలో ఇండియా కింద కాకినాడలో క్రీడల అభివృద్ధికి సహకరించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబునాయుడుతోపాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులతో కలిసి క్రీడల మంత్రి మాండవీయను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో క్రీడల అభివృద్ధిపై చర్చించినట్లు ఎంపీ పేర్కొన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా 'ఖేలో ఇండియా' కింద జిల్లా కేంద్రం కాకినాడలోని మైదానంలో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు.

అందరికీ అందించలేరా?

జిల్లాలో 90 శాతం కార్డులకే రేషన్ పంపిణీ

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రతి పేద కుటుంబానికి రేషన్ సరకులు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రోజూ 8 గంటల పాటు చౌక దుకాణాల వద్దే సరకులు పంపిణీ చర్యలు చేపట్టింది. కాకినాడ జిల్లాలో గత రెండు నెలలుగా 90 శాతం కార్డులకు సరకులు అందుతున్నాయి. మిగిలిన వారికి అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

నెల	మొత్తం కార్డులు	సరకులు అందినవి	శాతం
జూన్	6,43,874	5,82,707	90.50
జులై	6,43,855	5,85,104	90.88

అటు అయిపోయి.. ఇటు మిగిలి

జులైకు సంబంధించి దివ్యాంగులు, వృద్ధులకు సరకుల పంపిణీని ముందుగానే గత నెల 26 నుంచి 30 వరకు చేపట్టారు. జిల్లాలోని 71,750 మందికి సరకులు ఇవ్వాల్సి ఉండగా, చాలా వరకు అందలేదు. గతంలో ఎండీయూ వాహనాలకు మూడు, నాలుగు చౌక దుకాణాల పరిధిలో కార్డులను మ్యాపింగ్ చేశారు. ఇప్పుడది గుదిబండగా మారింది. దివ్యాంగులు, వృద్ధుల చిరునామాలు లేక డీలర్లు వీరికి పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేకపోతున్నారు. ఇది కూడా ప్రతిబంధకంగా మారుతోంది. పోర్టబిలిటీ విధానంలో ఎక్కడినుంచైనా రేషన్ తీసుకునే అవకాశం ఇచ్చారు. దీంతో కొన్ని దుకాణాల్లో సరకులు మిగిలిపోతున్నాయి. మరోవైపు కార్డుదారులు అయిపోయిన దుకాణాలకు వెళ్లి వెనుదిరుగుతున్నారు. ఈ విషయంలో డీలర్లు సమన్వయంతో వ్యవహరించి, సరకులు ఉన్నచోటుకు పంపిస్తే మరింత శాతం పంపిణీ పెరిగే అవకాశం ఉంటుంది.

వృద్ధురాలికి ఇంటి వద్ద రేషన్ ఇస్తున్న డీలర్

గడువే గుదిబండ

ఎండీయూ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రతి నెలా 1 నుంచి 17 తేదీ వరకు సరకుల పంపిణీ జరిగేది. మందగించిన కొన్ని నెలల్లో 20వ తేదీ వరకు పెంచేవారు. ప్రస్తుతం ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకే ఇస్తున్నారు. కాకినాడ అర్బన్‌లోని ఒక చౌక దుకాణానికి ఈ నెల 16వ తేదీన సరకుల కోసం 50 మంది వరకు కార్డుదారులు వచ్చి, వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది. ఇలా చాలాచోట్ల ఉంది. ఈ నెలలో 90.88 శాతమే పంపిణీ జరిగిన నేపథ్యంలో కొన్ని రోజులు గడువు పెంచితే మరింత మంది పేదలకు సరకులు అందే అవకాశముంది. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

'అక్షరాంధ్ర.. అక్షరాస్యత'లో మొదటిస్థానమే లక్ష్యం

సమన్వయ అధికారులతో కలెక్టర్ సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి అక్షరాంధ్ర. అక్షరాస్యత కార్యక్రమానికి కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన సమన్వయశాఖల అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2023లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కుల గణన సర్వే నిర్వహించారని, దీనిలో జిల్లాకు సంబంధించి 15-59 ఏళ్ల వయసున్న 3,39,963 మంది నిరక్షరాస్యులను గుర్తించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తొలి విడతగా 2025-26లో 1,03,081 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. ఇందులో కాకినాడ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి అనిశెట్టి వెంకటరావురెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి మండలాల్లో వాలంటరీ టీచర్స్‌ను గుర్తించి, ఒక్కొక్కరికి పది మంది నిరక్షరాస్యులను మ్యాపింగ్ చేస్తామన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డీపీవో రవికుమార్, డ్వామా పీడీ వెంకటలక్ష్మి, మెప్మా పీడీ ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో సమూల మార్పులకు శ్రీకారం

కేంద్ర మంత్రి పెమ్మసాని

రాజోలులో ప్రధాన పోస్టాఫీస్ నూతన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పెమ్మసాని, చిత్రంలో మంత్రి బాలవీరాంజనేయస్వామి, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు, న్యూస్‌టుడే: ఇంటి నుంచే తపాలాశాఖ ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాజోలులో రూ.2.27 కోట్లతో నిర్మించిన ప్రధాన తపాలా కార్యాలయ భవనాన్ని రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం శివకోటిలోని కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తపాలా శాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం సాంకేతికంగా కొంత వెనకబడిందని, దీన్ని అధిగమించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి మాట్లాడుతూ వ్యాపారులు తమ ఎగుమతులను దేశంలో ఎక్కడికైనా పంపేలా తపాలా శాఖ విస్తృత సేవలందిస్తోందన్నారు. వస్తువులకు బీమా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, బొమ్మి ఇజ్రాయేలు, కుడుపూడి సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమా, తపాలాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఏడుగురు విద్యార్థినులకు అస్వస్థత

తరగతి గదుల్లో గాలి, వెలుతురు లేక ప్రతికూల వాతావరణంతో ఘటన

చికిత్స పొందుతున్న విద్యార్థితో మాట్లాడుతున్న తహసీల్దార్ రమేష్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలంలోని కాండ్రేగుల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ఏడుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఇక్కడ 165మంది విద్యార్థులకు గాను గురువారం 135 మంది హాజరయ్యారు. 7, 8, 10 తరగతులకు చెందిన నాగమణి, మేరీ, దుర్గాభవాని, దివ్య, పావని, గనికలక్ష్మి, నిహారిక అనే విద్యార్థులు ఉదయం 9.30గంటల సమయంలో కాళ్లు, చేతులు నొప్పులతో ఒక్కసారిగా పడిపోయారు. దీంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాకమిటీ ఛైర్మన్ హుటాహుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురు బాలికలను, ప్రైవేటు ఆసుపత్రుల్లో నలుగురు విద్యార్థినులను చేర్చారు. అనంతరం పాఠశాలలోని మిగిలిన విద్యార్థినులను ఇంటికి పంపించేశారు. ఈ ఘటనపై ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావును వివరణ కోరగా.. ఉదయం విద్యార్థినులు యథావిధిగా పాఠశాలకు వచ్చారన్నారు. ఎండ ఎక్కువగా ఉండడం, తరగతి గదుల్లో వెలుతురు, గాలి సరిపడినంత లేకపోవడంతో ఈ ఇబ్బంది ఏర్పడిందన్నారు. విషయం తెలుసుకున్న ఎంఈవో స్వామి, తహసీల్దార్ రమేష్ ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీఅయ్యాయి. నాలుగు రోజులుగా ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడం, ఉదయం వర్షం పడిన వెంటనే ఎండ పెరగడంతో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురైనట్లు అధికారులు తెలిపారు. ఇన్‌ఛార్జి డీఎంఅండ్‌హెచ్‌వో ప్రశాంతి.. చికిత్స పొందుతున్న విద్యార్థులు, వైద్యులతో మాట్లాడారు. రిపోర్టుల్లో ఏ లక్షణాలు లేవని తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూపరింటెండెంట్ ప్రణీత్ పేర్కొన్నారు. ఎండతీవ్రత దృష్ట్యా బలమైన ఆహారం అందించాలని సూచించారు. గురువారం సాయంత్రం విద్యార్థినులు కోలుకోగానే డిశ్చార్జి చేశారు. మాజీ మంత్రి తోట నరసింహం, జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్‌లు బాలికలను పరామర్శించిన వారిలో ఉన్నారు.

వ్యవసాయ శాఖలో తొలగిన ప్రతిష్టంభన

జేడీఏగా విజయ్‌కుమార్ కొనసాగింపు



విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న వ్యవసాయ విస్తరణాధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖలో కీలక అధికారుల బదిలీ ఉత్తర్వులపై ఎట్టకేలకు ప్రతిష్టంభన తొలగింది. శాఖలో సంయుక్త సంచాలకుడి హోదాలో ఉన్న ఎన్.విజయ్‌కుమార్‌ను జిల్లా వ్యవసాయ అధికారిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనను విజయనగరం జిల్లాకు బదిలీ చేస్తూ గతనెల 9న ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అక్కడ డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న వీటీ రామారావును కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారిగా నియమించారు. విజయ్‌కుమార్ ఉద్యోగ విరమణకు ఇంకా 13 నెలలు మాత్రమే ఉండటంతో ఆయన బదిలీపై తర్జనభర్జన కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జేడీఏ, డీడీఏ, ఏడీఏ పోస్టుల విషయంలోనూ గందరగోళం నెలకొనడంతో ఎక్కడి అధికారులు అక్కడే ఉండాలని, రిలీవ్ కావొద్దని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు మౌఖికంగా సూచించారు. ఎట్టకేలకు గురువారం మళ్లీ బదిలీలపై ఉత్తర్వులిచ్చారు. విజయ్‌కుమార్‌ను కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారిగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ నియమించిన వీటీ రామారావును విజయనగరం జిల్లాలోనే కొనసాగించారు. ఇదిలా ఉంటే సామర్లకోటలోని భూసార పరీక్ష కేంద్రంలో ఏడీఏగా పనిచేస్తున్న ఈఎస్ భాస్కరరావును పశ్చిమగోదావరి జిల్లా నరసాపురానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో పెద్దాపురం రైతు శిక్షణా కేంద్రంలో పనిచేస్తున్న ఏడీఏ మాధవిని నియమించారు. గురువారం సాయంత్రం కాకినాడలో జేడీఏ విజయ్‌కుమార్‌ను వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వేణుమాధవరావు ఆధ్వర్యంలో సత్కరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అపాయమని తెలిసీ అలుసా?

ఏనాడు కాలంగా ప్రమాదం పొంచి ఉంటుందని కనిపిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులకు పట్టడం లేదు. దీంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గండేపల్లి నుంచి రంగంపేట వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాలు వరుసగా ఒరిగిపోయి పడే దుస్థితిలో ఉన్నాయి. ఈ మార్గంలో రంగంపేట, వడిశలేరు, యల్లమిల్లి, నాయకంపల్లి, సూరంపాలెం గ్రామాలకు చెందిన రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ స్తంభాలు ఎప్పుడు కూలుతాయోనని ఆందోళన చెందుతున్నారు. సమస్య గుత్తేదారు దృష్టికి తీసుకెళ్లామని లైన్‌మెన్ అర్జున్ తెలిపారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కొత్తమార్గాల్లో బస్సులు నడిపేందుకు చర్యలు

● డీపీటీవోతో 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు మంచి స్పందన

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రయాణికుల సంఖ్య పెరిగితే ఆయా మార్గాల్లో కొత్తగా బస్సులు నడపడానికి చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీవో) ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డీపీటీవోతో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభించింది. కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల పరిధిలో గల ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు తెలియజేశారు.

ఈనాడు మీ తోడు

? ప్రశ్న: జోగారం నుంచి రాయవరం, రాపర్తి మీదుగా పిఠాపురం వరకు గతంలో నడిచే బస్సు సర్వీసును నిలిపివేశారు. దీనిని పునరుద్ధరిస్తే విద్యార్థులు, స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుంది. - సిహెచ్.కృష్ణారావు, భోగాపురం, పిఠాపురం మండలం

✓ డీపీటీవో: కాకినాడ డీఎంతో మాట్లాడతాం. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

? కాకినాడలో ఆటోలకు అధికంగా మామూలు చేస్తున్నారు. బస్టాండులోకి ర్యాపిడోలను అనుమతించాలి. దీంతోపాటు, రాత్రి సమయాల్లో బొటిక్లోప్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలి. - ఎం.కృష్ణమూర్తి, కాకినాడ బ్యాంక్ కాలనీ

✓ దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? కరప మండలం నడకుదురు రాధాస్వామి సత్సంగ్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలి. - సత్తిబాబు, నడకుదురు

✓ ఏర్పాటు చేయడానికి పరిశీలన చేస్తాం.

? పిఠాపురం బస్టాండు, గొల్లప్రోలు బస్‌షెల్టర్ అపరిశుభ్రంగా ఉన్నాయి. సామర్లకోట నుంచి పిఠాపురానికి అదనపు బస్సులు, తుని నుంచి రాజమహేంద్రవరం వయా పిఠాపురం, సామర్లకోట మీదుగా సర్వీసులు నడపాలి. ఉప్పాడ వద్ద ఎలాంటి బస్‌షెల్టర్ లేదు. - బి.సతీష్, గొల్లప్రోలు

✓ ప్రయాణికుల సంఖ్య లేకపోవడంతో ఆయా రూట్లలో బస్సును నడపడం లేదు. అయినా ఒకసారి పరిశీలిస్తాం. పిఠాపురం, గొల్లప్రోలు బస్టాండుల పరిశుభ్రతపై దృష్టిసారిస్తాం.

? అమలాపురం నుంచి కాకినాడకు బస్సులు వరుసగా ఒకేసారి వస్తున్నాయి. తర్వాత గంట వరకు ఉండటం లేదు. అదేవిధంగా కోరంగి కనకదుర్గ గుడి వద్ద స్టాప్ ఏర్పాటు చేయాలి. - ఆర్.వాసు, కోరంగి

✓ బస్సులు సమయం పాటించేలా దృష్టిసారిస్తాం.

? తిమ్మాపురం వద్ద బస్సులు ఆపకుండా అచ్చంపేట కూడలి వద్ద ఆపుతున్నారు. రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోంది. - శ్రీనివాసరావు, తిమ్మాపురం

✓ డిపో మేనేజర్‌ మాట్లాడి బస్సులు నిలుపుదల చేసేలా చర్యలు చేపడతాం.

? ఏవీ నగరం నుంచి కాకినాడకు వయా పెదమళ్లపురం, కత్తిపూడి మీదుగా సర్వీసు నడపాలి. - కె.శ్రీనివాస్

? పల్లిపాలెం నుంచి కాకినాడకు గతంలో ఉన్న బస్సును నిలుపుదల చేయడం వల్ల విద్యార్థులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - బి.వెంకటకృష్ణంరాజు, కాకినాడ

? పిఠాపురం నుంచి ఏలేశ్వరం వయా దివిలి, చినవాడ, రాజుపాలెం మీదుగా బస్సు ఏర్పాటుచేస్తే అందరికీ ఉపయోగం. - సూర్యనారాయణ, పిఠాపురం

? ద్రాక్షారామ, అద్దంపల్లి, అంగర, చేదువాడలను కలుపుతూ కాకినాడకు బస్సు నడపాలి. - పరసురామన్న

? కాకినాడ నుంచి జి.మామిడాడకు బస్సు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఆ రూట్‌లో వయా పెదపూడి మీదుగా నడపాలి. ఇలా చేస్తే ప్రయాణికుల ఇక్కట్లు తగ్గుతాయి. - డీఎస్ఎన్ రెడ్డి, జి.మామిడాడ

? పిఠాపురం నుంచి రాజమహేంద్రవరానికి సర్వీసులు ఏర్పాటుచేయండి - పీరూసాహెబ్, పిఠాపురం

✓ సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆయా మార్గాల్లో బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటాం.

అధికారులకు సూచనలిస్తున్న జేసీ రాహుల్‌మీనా

ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు ఏర్పాట్లు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా మైదానంలో వచ్చేనెల నుంచి నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ మహిళా హాకీ టోర్నీలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం జేసీ రాహుల్ మీనా పరిశీలించారు. రెవెన్యూ, పురపాలక శాఖ, ఇతర శాఖల అధికారులతో కలిసి చర్చించారు. డీఆర్వో వెంకటరావు, ఆర్డీవో మల్లిబాబు, కాకినాడ అదనపు కమిషనర్ సుధాకర్ ఆయనకు ఆయా అంశాలపై వివరించారు. ఆర్మీ ర్యాలీకి రోజుకు 800 నుంచి 1000 మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, హాకీ టోర్నీకి 700 మంది వరకు అన్ని రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు వస్తారని, వీరికి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రెండు కార్యక్రమాలు ఒకేసారి జరుగుతున్నందున ప్రత్యేక దృష్టిసారించి, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

జంతువులకూ హక్కులుంటాయి

మూగ జీవాల సంరక్షణకు సొసైటీల ఏర్పాటుకు సూచన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జంతువుల సంరక్షణకు ప్రతి జిల్లాలో సొసైటీలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవల సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎస్పీసీఏ (జంతువులపై హింస నివారణ సొసైటీ) ఏర్పాటు, నియంత్రణ నిబంధనలపై ఉమ్మడి జిల్లాలోని అధికారులతో రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో సొసైటీలు, షెల్టర్లు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని.. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వీటి ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. వీటికోసం భూమి, నిధుల కేటాయింపు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాయనున్నట్లు చెప్పారు. సొసైటీల వివరాలు, వాటి ద్వారా సంరక్షిస్తున్న జంతువుల సంఖ్య తదితర అంశాలను ప్రతి నెలా డీఎల్ఎస్ఏకు పంపాలని సూచించారు. జంతు సంరక్షణ, వాటిపై హింస నివారణకు సంబంధించిన హైకోర్టు ఆదేశాలు తప్పక పాటించాలని.. ఉదాసీనత ప్రదర్శిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జంతువులకూ సైతం హక్కులుంటాయన్నారు. వాహనాల్లో జీవాలను కదిలే అవకాశం కూడా లేకుండా జంతువులను తరలించడం ప్రమాదకరమన్నారు. జంతువుల అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయాలని సూచించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి, అనిశా కోర్టు జడ్జి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాతోపాటు రంపచోడవరం రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ వంశీయుడు మృతి

సత్యనాగేశ్వరరావు (పాత చిత్రం)

పి.గన్నవరం, న్యూస్‌టుడే: అపర అన్నపూర్ణగా కీర్తి గడించిన డొక్కా సీతమ్మ మునిమనవడు డొక్కా భీమ వెంకటసత్యనాగేశ్వరరావు(భీముడు 59) అనారోగ్యంతో బుధవారం రాత్రి కాకినాడలో మృతిచెందారు. సీతమ్మ వంశవృక్షంలో ఆయన తరానికి చెందిన గోపాలకృష్ణమూర్తి, వెంకటలక్ష్మి దంపతులకు ఈయన ఆరో సంతానం. 2014-16 మధ్య పి.గన్నవరం మండలం లంకలగన్నవరంలోని సీతమ్మ నివాసాన్ని వాస్తవ రూపం చెదిరిపోకుండా ఆమె వంశీయులు రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించారు. లంకలగన్నవరంలోని భీముడు సీతమ్మ నివాసాన్ని జాగ్రత్తగా చూస్తూ దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి ఆ ఇంటిని, ఆమె వాడిన సామాగ్రి, ఇతర విశేషాల గురించి వివరించేవారు. స్థానిక బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సీతమ్మ ఇంట్లోనే కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్య లక్ష్మీభాయి, కుమారులు సత్యగోపాల్, ఉదయ శ్రీనివాస్ ఉన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. బాల్యమిత్రుడు భీముడి మృతిపట్ల ఏలూరు జిల్లా అధికారి పి.వి. నక్కా సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షకదళం కమాండెంట్ డాక్టర్ కొండ నర్సింహారావు తదితరులు సంతాపం తెలిపారు. గురువారం పి.గన్నవరంలో అంత్యక్రియలు పూర్తిచేశారు.

పలు సత్కారాలు..: కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన సందర్భంగా నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లంకలగన్నవరంలో సీతమ్మ నివాసాన్ని సందర్శించి భీముడిని సత్కరించారు. రాష్ట్రంలోని పలు సంస్థలు సీతమ్మ వారసుడిగా ఆయనను ఆహ్వానించి ఘనంగా సత్కరించాయి. ఆయన మృతిపట్ల మాజీ సర్పంచులు డొక్కా ప్రభాకరమూర్తి, కొపనాతి సీతారామస్వామి, ముంగండ సుబ్బారావు, చెక్కా బాబ్జీ, బొరుసు చంద్రశేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

పోస్టాఫీసు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప, ఎమ్మెల్సీ పద్మశ్రీ

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కల్పించాం

పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గంలో 2014 నుంచి 2019 వరకు తాను ఉప ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు నియోజకవర్గంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కల్పించానని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలోని తితిదే కల్యాణ మండపం సమీపంలో రూ.1.78 కోట్లతో నిర్మించిన సబ్ పోస్టాఫీసు భవన సముదాయాన్ని గురువారం ఎమ్మెల్సీ పద్మశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చినరాజప్ప మాట్లాడుతూ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకు ముందు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్‌గా దీనిని ప్రారంభించారు. పురపాలిక అధ్యక్షురాలు తులసీమంగతాయారు, కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఉమానాగేశ్వరరెడ్డి, పట్టణ తెదేపా కార్యదర్శి రాజు, కృష్ణమూర్తి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కళారంగానికి సేవలు అభినందనీయం

గాంధీనగర్, న్యూస్‌టుడే: కళారంగ పూర్వ వైభవానికి అల్లూరి సీతారామరాజు నాటక కళా పరిషత్ కృషి అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. కళాపరిషత్ రజతోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు గురువారం సాయంత్రం సూర్యకళామందిరంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. పి.చిరంజీవినికుమారి స్మారక కళాప్రాంగణంలో కళాపరిషత్ అధ్యక్షుడు కర్రి అచ్యుత రామారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా వ్యాపారవేత్త మట్టే సత్యప్రసాద్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు అడ్డూరి రామకృష్ణ, కాకినాడ సీపోర్ట్సు లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మెర్ల మురళీధర్, వాడ్రేవు సుందరరావు, బుర్రా పద్మనాభం, సిఎస్.మూర్తి, డాక్టర్ స్టాలిన్, జోగి జగన్నాధరాజులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సీతారామరాజు కళావేదిక గౌరవాధ్యక్షుడు కర్రి భామిరెడ్డికి విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం చిన్నారులు ఏకపాత్రాభినయాలతో ఆకట్టుకున్నారు. రాష్ట్రస్థాయి నాటికల పోటీల్లో భాగంగా తొలిరోజు యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్, విజయవాడ ఆధ్వర్యంలో 27 మైలురాయి, అనంతరం శ్రీసాయి ఆర్ట్స్, కొలుకలూరి వారి జనరల్ బోగీలు నాటికలను ప్రదర్శించారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానంద బాబు, ఎస్వీవీఎస్ఎన్.మూర్తి, బాలప్రకాష్, రెడ్డి, లక్ష్మీనారాయణ, పేరయ్యశాస్త్రి, రామ సత్యనారాయణ, కెర్ల పుల్లారావు, మూర్ని జానకిరామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కర్రి భామిరెడ్డికి సీతారామరాజు విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారాన్ని అందజేస్తున్న అతిథులు

27వ మైలురాయి నాటికలోని సన్నివేశం

ఎరువుల వినియోగంపై రైతులు దృష్టిసారించాలి

కరపలోని రైతుసేవా కేంద్రం వద్ద మాట్లాడుతున్న విజయ్‌కుమార్

కరప, న్యూస్‌టుడే: పంటల సాగులో రైతులు అవసరానికి మించి ఎరువులు వాడితే పెట్టుబడి పెరగడంతోపాటు భూసారం దెబ్బతింటుందని జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ అన్నారు. కరపలో వెదసాగు చేపట్టిన పొలాలను గురువారం ఆయన పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. అనంతరం రైతుసేవా కేంద్రం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 9 వేల హెక్టార్లలో వరి నాట్లు, 6 వేల హెక్టార్లలో వెదసాగు చేపట్టడం జరిగిందన్నారు. రైతులందరూ స్వర్ణ, 1318 రకాలను వేస్తున్నారన్నారు. పురుగు మందుల పిచికారీ, ఎరువులు చల్లేందుకు డ్రోన్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 80 శాతం రాయితీపై డ్రోన్‌లు ఇస్తోందని, జిల్లాలో ఇప్పటివరకు 42 అందించామన్నారు. కౌలురైతులకు ఇచ్చే సీసీఆర్ కార్డులపై రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. కరప సబ్‌డివిజన్ ఏడీఏ బాబూరావు, కాకినాడ గ్రామీణ ఏడీఏ దుర్గాలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం మంజు, ఏఈవోలు ప్రశాంత్‌కుమార్, శ్రీరామ్ వెంట ఉన్నారు.

పెదపూడి: ఖరీఫ్‌కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పెదపూడి ప్రాథమిక సహకార సంఘాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మండలాలకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. అవసరం మేరకే రసాయన ఎరువులు వాడాలన్నారు. అనవసరంగా నిల్వ చేయకూడదన్నారు. సంఘంలోని దస్త్రాలు, కేంద్రాన్ని పరిశీలించారు. ఏడీఏ దుర్గాలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం మంజు, వ్యవసాయాధికారి సత్యప్రసాద్, పుట్టా గంగాధర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తుశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

కాకినాడ కలెక్టరేట్: విద్యుత్తు శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. గురువారం స్థానిక శాంతిభవన్‌లో సంఘ జిల్లా అధ్యక్షుడు పీఎస్ఎస్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. జేఎల్ఎం(గ్రేడ్-2) కార్మికులకు శాఖాపరమైన నిబంధనలు వర్తింపజేయాలని, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పనిభారానికి అనుగుణంగా అదనపు పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని తీర్మానించారు. దీనికి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం సంఘ ప్రతినిధులను సభ్యులు సత్కరించారు. ఎ.రాజారత్నం, ఎస్కే బషీర్, సీహెచ్.వెంకటరావు, సరెళ్ల సత్యనారాయణ, దమ్ము సత్తిబాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ ప్రతినిధులను సత్కరిస్తున్న సభ్యులు

700 క్యూసెక్కుల నీరు విడుదల

గోదావరి నదికి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు తగ్గుముఖం పట్టింది. పోలవరం స్పిల్‌వే వద్ద 27.250 మీటర్లకు నీటిమట్టం చేరింది. దీంతో 1,15,362 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో గోదావరి ఎడమగట్టున సీతానగరం మండలంలో ఎత్తిపోతల పథకాల వద్ద సాధారణ స్థాయికి నీటిమట్టాలు చేరుతున్నాయి. గురువారం సాయంత్రం 5 గంటలకు పురుషోత్తపట్నం ప్రాజెక్టు వద్ద 16.78 మీటర్లకు నీటిమట్టం చేరింది. కొన్ని రోజులగా పెరిగిన ఉష్ణోగ్రతలతో సాగునీటి అవసరాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో 700 క్యూసెక్కుల నీటిని పుష్కర కాలువలకు మళ్లిస్తున్నారు. 80వ కిలోమీటరు కత్తిపూడి వరకు సాగునీరు చేరిందన్నారు. ఒకటి, రెండు రోజుల్లో పుష్కరకాలువలకు నీరు చేర్చేలా జలవనరులశాఖ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. మెట్టలోని 18 మండలాలకు సుమారు 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు పది టీఎంసీల సాగునీటి చేరుస్తామని జలవనరుల శాఖ డీఈ సీహెచ్.కోటేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న సమయంలో పుష్కర కాలువలకు పూర్తిగా నీరు ఉంటుందని, 95వ కిలోమీటరు తుని వరకు సాగునీరు చేరిన తర్వాత మరో రెండు మోటార్లతో సాగునీటి విడుదల పెంచుతామన్నారు.

– న్యూస్‌టుడే, సీతానగరం

వివాహిత దారుణ హత్య

● వ్యభిచారానికి ఒప్పుకోలేదని ప్రియుడి ఘాతుకం

రాజోలు, న్యూస్‌టుడే: కోనసీమ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తనతో సహజీవనం చేస్తున్న వివాహితను ప్రియుడు కత్తితో పొడిచి చంపేశాడు. వ్యభిచారం చేయడానికి ఒప్పుకోకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలను రాజోలు ఎస్సై బి.రాజేష్‌కుమార్ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంకకు చెందిన పుష్ప(26)కు అయిదేళ్ల క్రితం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన ఓ వ్యక్తితో వివాహమైంది. కొంతకాలానికి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. ఈమెకు నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. తల్లి అంగాని గంగ, కుమారుడు, సోదరుడితో కలిసి రాజోలు మండలం బి.సావరంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పుష్ప రెండేళ్ల నుంచి రాజోలుకు చెందిన ఏసీ మెకానిక్ షేక్‌షమ్మతో సహజీవనం చేస్తోంది. వీరిమధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన షేక్ సమ్మ కత్తితో పుష్ప ఛాతీపై బలంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అడ్డు వచ్చిన తల్లి గంగ, సోదరుడు వినోద్‌పైన దాడిచేసి గాయపరిచాడు. మద్యానికి బానిసై డబ్బు కోసం తన కుమార్తెను వ్యభిచారం చేయాలని శారీరకంగా హింసిస్తున్నాడని మృతురాలి తల్లి విలపిస్తోంది. ఘటనా స్థలిని కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, సీఐ నరేష్‌కుమార్ పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

అనారోగ్య సమస్యలతో మనస్తాపం

ఆసుపత్రి ఆవరణలో వృద్ధుడి ఆత్మహత్య

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి ఆసుపత్రి ఆవరణలో ఒక వృద్ధుడు ఉరివేసుకుని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రౌతులపూడికి చెందిన లోకారపు చిన్న అప్పలనాయుడు (79) గత కొన్నేళ్లుగా ఆయాసం, కడుపునొప్పి, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. ఆయాసంగా ఉందని చెప్పడంతో ఆయన సోదరుడి కుమారుడు దేవుడు రౌతులపూడి సామాజిక ఆసుపత్రిలో 14వ తేదీన చేర్పించారు. ఆసుపత్రి ఆవరణలో గురువారం వేకువజామున అప్పలనాయుడు మామిడి చెట్టుకు ఉరి వేసుకుని కింద పడి మృతి చెందినట్టు సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. భార్య ఆయనకు దూరంగా ఉన్నారు. అనారోగ్య, ఇతర సమస్యలతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షకు పంపించామని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

అల్లుడి దాడిలో గాయపడిన అత్త మృతి

మసీదు సెంటర్ (కాకినాడ): అల్లుడి దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కాకినాడ నూకాలమ్మమాన్యానికి చెందిన కొండవిల్లి నాగమణి(47) గురువారం మృతిచెందారు. ఆమె కుమార్తెకు, అల్లుడికి గొడవలు జరుగుతుండడంతో, మాట్లాడడానికి ఈ నెల 13న అల్లుడు రాము ఇంటికి వెళ్లారు. అక్కడ అల్లుడు, అతని అన్నయ్యలు ఆమెతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో నాగమణి తలపై రాము సుత్తితో బలంగా కొట్టాడు. ఆమె తీవ్రంగా గాయపడడంతో ఈ నెల 14న జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. దీనిపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటుచేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలతో వాటిల్లే అనర్థాలపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని, జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈగల్ క్లబ్‌లో 8 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, వీటిని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం, అమ్మకం, రవాణా వంటి కేసుల్లో దోషులుగా ఉన్న వారిపై ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన విషయాలు తెలిస్తే టోల్‌ఫ్రీ నంబరు-1972కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

వివాహమైన నెలరోజులకే మృత్యువాతతో విషాదం

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట మండలం హుస్సేన్‌పురానికి చెందిన తాపీమేస్త్రి ప్రభువరప్రసాద్ పిఠాపురంలో పని ముగించుకుని గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి తిరిగొస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. రోడ్డుపై పడిపోవడంతో వాహనం కుడిచేయిపై నుంచి వెళ్లింది. అతన్ని 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందాడని బంధువులు తెలిపారు. ప్రభువరప్రసాద్‌కు నెల కిందటే వివాహమైంది. ఆ సంతోషంలో ఉన్న కుటుంబ సభ్యులను అతని మృత్యువాత తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. ఘటనపై సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

46 కిలోల గంజాయి స్వాధీనం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ట్యాంక్‌బండ్ రోడ్డులో 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం వివరాలను వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పడాల్‌పూటు గ్రామానికి చెందిన చందక శ్రీను, హుకుంపేట మండలం సిమిలిగడ పంచాయతీకి చెందిన అన్నదమ్ములు చొంపి దివాకర్, సన్యాసిరావు, కల్యాణ్, డుంబ్రిగుడ మండలం కొర్రా గ్రామ వాసి టి.కిరణ్‌కుమార్, కాకినాడ జిల్లా శంఖవరం మండలం గౌరంపేట గ్రామానికి చెందిన పి.శివ, పరమలయ్యపేట గ్రామానికి చెందిన పి.కమలాకర్ ఒడిశా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా ఒకటో పట్టణ పోలీసులకు పట్టుబడ్డారు. కాకినాడకు చేర్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రణాళిక వేశారని ఎస్పీ చెప్పారు. పోలీసుల కంట పడకుండా హెచ్చరించేందుకు చందక శ్రీను ముందు ద్విచక్ర వాహనంపై బయలు దేరాడన్నారు. ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని, సరకుతో పాటు ఆటో, బైక్, అయిదు చరవాణులు, రూ.8 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

JOBS

Wanted Reasoning faculty (Hourly) for CA Foundation Course Qualification: Any Degree/P.G competitive coaching experience. Salary negotiable working location: Master Minds College, Rajamundry. Contact: 92487 33373, 80081 38811.

Aftermarket Engineer for industrial compressors & spares degree / ITI / Diploma (Technical) Age below 35 yrs. Whats App resume to 9348754999. Email: kk@classique.co.in

Wanted Teachers: Teachers with B.Ed./Any Graduation wanted. Please Contact: D.No: 3-19-6, Behind Mother Theresa statue Road, Kannayyakapunagar, Kakinada-533003

Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

హోండా టూవీలర్ టెక్నీషియన్‌గా పనిచేయుటకు ట్రైనింగ్ ఇవ్వబడును. జీతం: రూ. 15,000/- నుండి రూ. 20,000/- వరకు + ఇన్సెంటివ్. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

హైదరాబాద్‌లో హాస్టల్ పని చేయుటకు వంట మనుషులు (స్త్రీలు / పురుషులు) అర్జంట్‌గా కావలెను. రూమ్ సౌకర్యం కలదు. 97031 58192.

FACULTY/ TEACHERS

Wanted Teacher's for Pre-Primary, Primary & Secondary classes for a reputed school opp JNTU, kkd. cnt: 9848535502

SECURITY GUARDS

కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Contact: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్లో నిన్నటి కూరగాయల ధరలు (కిలోకు)

గాంధీనగర్: టమాట- 18, 20, 20, 23, ఉల్లి- 23, 29, గోరుచిక్కుడు- 36, ఒకటి బొప్పాయి వంకాయలు- 40, 44, బెండకాయలు- 40, దోసకాయలు- 14, ఆనపకాయ- 15, 20, పొట్లకాయలు- 24, పచ్చిమిర్చి- 76, 80, చిక్కుళ్లు- 54, చేమదుంపలు- 40, 20, 25, అరటికాయ- 7, 8, 9, కాకరకాయ- 40, బీర- 25, 30, బీట్‌రూట్- 36, కీరదోస- 40, బీన్స్, మునగకాడ- 6, 7, మామిడి క్యాబేజీ- 30, క్యారెట్- 36, దొండ- 100, అల్లం- 48, కాయ- 6, 8, నిమ్మకాయలు- 30, బంగాళాదుంపలు- క్యాప్సికం- 90, బొబ్బర్లు- 20, చిలకడ యలు(డజన్) - 24, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4ప్లెక్స్- జూనియర్, కొత్తపల్లిలో ఒకప్పుడు, మైబేబీ, కుబేర, ఓ భామ అయ్యో రామ, దేవి మల్టీప్లెక్స్ 4ప్లెక్స్- జూనియర్, కొత్తపల్లిలో ఒకప్పుడు, ఓ భామ అయ్యో రామ, మార్గన్, లక్ష్మీ- జూనియర్, సత్యగౌరి - పోలీస్ వారి హెచ్చరిక, తిరుమల - కొత్తపల్లిలో ఒకప్పుడు, సిటీసెంటర్ 1- మైబేబీ, సిటీసెంటర్ 2- కుబేర(ఉ.రా), ఏంమాయ చేసావె(మ.సా), శ్రీప్రియ - 3బీహెచ్‌కే, పద్మప్రియ - ఏంమాయ చేసావె (ఉ.రా), సూర్య సన్ ఆఫ్ కృష్ణన్(మ.సా), సూర్య1(వాకలపూడి) - మైబేబీ, సూర్య 2 - సూపర్‌మ్యాన్

ఆకట్టుకుంటూ... ఆలోచింపజేస్తూ

ఏదైనా సమస్య ఉంటే దానిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం సాధారణం. వాటిని అధికారులు పట్టించుకోకపోవడంతో దానిపై వ్యంగ్యంగా వీడియో తీసి అందరిని ఆలోచింపజేస్తున్నారు అవర్ కాకినాడ సిటీ బృంద సభ్యులు. నగరంలో రోడ్లపై పశువుల సంచారం విపరీతంగా ఉంది. వాటి వల్ల పడుతున్న ఇబ్బందులను కొందరు సభ్యులు నటిస్తూ చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో ఆకట్టుకుంటోంది. ఈ సమస్య పరిష్కారానికి ఇకనైనా అధికారులు శ్రద్ధ చూపాలని నగర వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గాంధీనగర్

బాల్యానికి బంగారు బాట!

అంగన్‌వాడీలకు ప్రత్యేక పుస్తకాలు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాపరంగా సంస్కరణలు తీసుకొచ్చింది. ప్రభుత్వ శాఖలను, పాఠశాలల్లో మెరుగైన ఫలితాలకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా... అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బాల్యానికి బంగారు బాటలు వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందుకోసం నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలు రూపొందించింది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వీటిని పంపిణీ చేశారు. పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్ల లోపు చిన్నారుల శారీరక, మానసికంగా ఎదగడానికి సూచనలతో ప్రణాళికలతో సిలబస్‌ను రూపొందించారు. చిట్టి కథలు, హావభావాలతో వివరణతో పాటు, ఆసక్తికరమైన బొమ్మలు ప్రచురించారు.



నవచేతన

నవ చేతన పుస్తకంలో..

పసిబిడ్డలు పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి సంరక్షణ చేపట్టాలి తదితర అంశాలు, బిడ్డ కదులుతో ఉన్నప్పటి నుంచి గర్భిణి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. నెలలు, ఏడాది పిల్లలతో కుటుంబసభ్యులు ఏవిధంగా ప్రవర్తించాలో ఇందులో ఉన్నాయి. చరవాణి ఉప యోగించకుండా ఆటపాటలతో వారిని ఆడించడం, రంగులు, చిన్న కథలను తల్లులు ఎలా చెప్పాలో కేంద్రాలకు వచ్చే తల్లులు, బాలింతలకు కార్యకర్తలు అవగాహన కల్పిస్తారు. తల్లితోపాటు బిడ్డ ఎదుగుదల వివరంగా జరుగుతోంది, రోజువారీ దినచర్య, తీసుకోవాల్సిన పోషకాహార వివరాలు అందించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ఆధార్ శిల..

మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ఎలాంటి బోధన అందించాలి వంటి వాటిని ఇందులో పొందుపరిచారు. వారంలో రెండు రోజులు కథలు, అంకెలు, మంచి అలవాట్లు వివరిస్తారు. ఆటపాటలతో విషయాలు గ్రహించేలా కృత్యాలు బోధిస్తారు. భాషా నైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించే కథలుంటాయి. ఆదివిధంగా స్టోరీ అండ్ రైమ్స్ పుస్తకంలో పిల్లలకు సంబంధించిన కథలు, అభినయ గీతాలు ఇచ్చారు. ఇవి చిన్నారుల వికాసానికి, తల్లి పిల్లల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.



మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ నగరం: 80085 74157, సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210, గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

మురుగు పారడం లేదు..

సమస్య: పేర్రాజుపేట ఆర్టీసీ బస్సెండు ఎదురుగా గుడి సమీపంలో కాలువను శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. -స్థానికులు, పేర్రాజుపేట

సమాధానం: సిబ్బందిని పంపి కాలువను శుభ్రం చేయిస్తాం. -నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వీధుల్లో అంధకారం

సమస్య: శాంతినగర్ పెద్దిరెడ్డివారి వీధి సమీపంలో నగరపాలక సంస్థ గ్రీనరీ పార్కు వద్ద వీధి దీపం వెలగడం లేదు. రాత్రి వేళల కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. -రాజు, శాంతినగర్

సమాధానం: సిబ్బందిని పంపి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -అర్జున్, ఏఈ, నగరపాలకసంస్థ

కాలువ శుభ్రం చేశారు..

స్పందన

సురేష్‌నగర్ బైపాస్ రహదారిలో అర్బన్‌నగర్ మలుపు వద్ద కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు పారడం లేదని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నగరపాలక అధికారులు స్పందించారు. సిబ్బందితో కాలువ శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు. -న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వెలిగిన వీధిదీపం..

కాకినాడ గొడారిగుంట రాజ్యలక్ష్మీనగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తుదీపం వెలగకపోవడంతో చీకట్లు అలుముకున్నాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వీధిదీపం వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ఆషాఢ దేవతాదర్శిని యాత్రకు ప్రత్యేక బస్సు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢ దేవతాదర్శిని పేరుతో ప్రత్యేక బస్సు గురువారం కాకినాడ నుంచి బయలుదేరినట్లు డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎంయువీ మనోహర్ తెలిపారు. ఈ బస్సు పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ, చిన్న తిరుపతి శృంగార వల్లభస్వామి, బి.శాటిపర్తి అవధూతేంద్ర, పి.మల్లవరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పిఠాపురం పురోహితిక అమ్మవారు, మట్లపాలెం మహాలక్ష్మమ్మ గుడి దర్శనం అనంతరం రాత్రి 9 గంటలకు నగరానికి చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర చేయడానికి ఆసక్తి గల భక్తులు 73829 10869 నంబరులో సంప్రదించాలని సూచించారు.

లేఖలు చూపుతున్న యంగ్‌మెన్స్ వైశ్య సంఘ నాయకులు

పొట్టి శ్రీరాములు సంస్మరణ పార్కుకు స్థల కేటాయింపుపై హర్షం

కాకినాడ నగరం: ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగాన్ని గుర్తిస్తూ, అమరావతిలో ఆయన పేరిట సంస్మరణ పార్కు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించడంపై 'ద యంగ్‌మెన్స్ వైశ్య అసోసియేషన్' హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ వైశ్య సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులకు కృతజ్ఞతలు తెలుపుతూ కాకినాడ పట్టణ ఆర్య వైశ్య సంఘానికి లేఖలు రాశారు. ఈ విషయాన్ని గురువారం కాకినాడలో జరిగిన ఆర్యవైశ్య యువజన సంఘ సమావేశంలో అధ్యక్షుడు చెక్కా ప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కిరణ్ వివరించారు. ఐప్పు కామయ్య, వీవన్ సీల్, తాళ్లూరి రాజేష్, అడ్డేపల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన కృష్ణమోహన్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, ఉమ్మడి జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు బోళ్ల కృష్ణమోహన్ గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అమరావతిలో పార్టీ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై మాట్లాడారు.

పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్‌కు అభినందన

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్, కాకినాడ నగర జనసేన పార్టీ అధ్యక్షుడు తోట సుధీర్ పుట్టినరోజు వేడుకను గురువారం ఆయన నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి సందడి చేశారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, తెదేపా నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకులు ఆకుల వెంకటరమణ, అట్ల సత్యనారాయణ, తెదేపా నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సున్నా దొరబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు తదితరులు సుధీర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్డీవోకు ఐక్యవేదిక నాయకుల సత్కారం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: దంత ఆర్డీవో ఎస్.మల్లిబాబు స్పందించి నర్సింగ్ కళాశాల యాజమాన్యం ఒక విద్యార్థినికి హాల్ టిక్కెట్ నిలిపివేయ ఆమె పరీక్ష రాయడానికి ఇబ్బంది లేకుండా చూశారని దళిత, గిరిజన, బీసీ, ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డీవోను ఐక్యవేదిక అధ్యక్షుడు దోమలపల్లి భద్రం ఆధ్వర్యంలో సత్కరించారు. సంఘ ప్రతినిధులు సాపే సుధాకర్, నందిక వీరబాబు, బోనగిరి బాలభద్రరావు, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

ఆర్డీవో మల్లిబాబును అభినందిస్తున్న సంఘ ప్రతినిధులు

అంగన్‌వాడీ పిల్లలకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

కాకినాడ నగరం: కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయని ఆయన గుర్తుచేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గురువారం 16, 29వ డివిజన్లలో కొండబాబు పర్యటించారు. గత వైకాపా పాలనలో అరాచకాలు చెలరేగిపోయి దందాలు, దౌర్జన్యాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు... గంజాయి, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారని చెప్పారు. ఆయా డివిజన్ల నాయకులు గదుల సాయిబాబు, చింతపల్లి రవి, అమలకంటి బలరామ్, మల్లాడి చిన్న, కొవిడ ప్రకాష్, పినిశెట్టి చిన్న, అయినాల రమణ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి ఉత్సవాలకు ముస్తాబు

గాంధీనగర్: నగరంలో పురాతన, ప్రసిద్ధి చెందిన దేవాలయం వీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సుమారు పది టన్నుల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ఆలయాన్ని అలంకరించారు. ఆలయ ఈవో రాపర్తి రాజేశ్వరరావు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక రామారావుపేటలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో గురువారం యువశక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు లంకె పకీరురాజు 3, 4 తరగతుల విద్యార్థులకు విద్యా సామగ్రి కిట్లు పంపిణీ చేశారు. పి.దుర్గాభవానీ, మురమళ్ల సత్యవతి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

19న రాజ్యాంగంపై సదస్సు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆరీవీఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కచేరిపేటలోని యూటీఎఫ్ హాలులో ఈనెల 19న సాయంత్రం 6గంటలకు భారత రాజ్యాంగం-సెక్యులరిజం, సోషలిజంపై సదస్సు నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఎన్.గోవిందరాజులు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ ముఖ్య వక్తగా పాల్గొంటారని, సదస్సుకు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

పోక్సో కోర్టు ప్రత్యేక పీపీగా శ్రీదేవి

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది పెంకే శ్రీదేవిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమెకు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కా వీరభద్రరావు(చంటి), న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నోడల్ కళాశాల పరిధిలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల రెన్యువల్ చేసేందుకు దరఖాస్తుల కోరుతున్నట్లు నోడల్ కళాశాల ఛైర్మన్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో పనిచేసిన వారు మాత్రమే అర్హులని చెప్పారు. రెన్యువల్‌కు ఈ నెల 19న సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు అందజేయాలని, 21 నుంచి 23 వరకు కౌన్సెలింగ్ జరుగుతుందని చెప్పారు.

అధ్వానంగా నడకదారి..

కాకినాడ భానుగుడి ఆనంద్‌కాంప్లెక్స్ ఎదురుగా నడకదారి అధ్వానంగా ఉంది. ఫుట్‌పాత్‌పై పలు చోట్ల స్లాబురాళ్లు లేక, కొన్ని ఒరిగిపోయి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గతకొన్ని నెలలుగా ఇదేపరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఫుట్‌పాత్ కావడంపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

కొమ్మలు కొట్టి.. ఇక్కట్లు పెట్టి..

విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయని ఇటీవల వార్ఫురోడ్డులో చెట్టు కొమ్మలను కొట్టారు. వాటిని అలాగే వదిలేయడంతో గురువారం సాయంత్రం సమయంలో ఒక కొమ్మ రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో ఈరోడ్డులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇకనైనా మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు సమన్వయంతో తొలగించిన చెట్టు కొమ్మలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

మురుగు పారక ముప్పుతిప్పలు

నగరంలోని 43వ డివిజన్ ప్రతాప్‌నగర్‌లోని చిరంజీవినికు మారి వీధిలో కాలువను శుభ్రం చేయక పోవడంతో మురుగుతో నిండిపోయి, రోడ్డుపై పారుతోంది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దోమల విజృంభనతో స్థానికులు రోగాలపాలవుతున్నారు. నగరపాలిక అధికారులు స్పందించి, మురుగుకాల్వను శుభ్రం చేయాలని వారు వేడుకుంటున్నారు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

నడిరోడ్డుపై ఇలా వదిలేస్తే ఎలా?

కాకినాడ గొడారిగుంట మూడుగుళ్ల సమీపంలోని బైపాస్ రహదారిలో డస్ట్‌బిన్ రోడ్డుకు అడ్డుగా ఉంటోంది. దీని కింద భాగం శిథిలమై అందులోంచి వ్యర్థాలు రోడ్డుపై పడి దుర్వాసన వస్తోంది. రాకపోకలు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న డస్ట్‌బిన్‌ను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

18 మందికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన 18 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా ఒకరికి 4 రోజుల జైలు, ఇద్దరికి 3 రోజుల జైలు, నలుగురికి 2 రోజులు, ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష, 9 మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ నాలుగో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి షరీన్ గురువారం తీర్పు చెప్పారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సూచించారు. రామారావుపేట నారాయణ ఇ టెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాలలో గురువారం ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ(పెట్టుబడి వేడుక) వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ మెంబర్స్‌గా ఎన్నికైన విద్యార్థులకు ఎమ్మెల్సీతో పాటు ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ షర్మిల బ్యాడ్జీలతో సత్కరించారు. కోఆర్డినేటర్ సుంకర మూర్తి, రాధాకృష్ణ, ప్రవీణ్‌కుమార్, డీన్ రమణరావు, వైస్ ప్రిన్సిపల్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 27 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: వచ్చేనెల 27 నుంచి సెప్టెంబర్ 4 వరకూ గణపతి నవరాత్రి ఉత్సవాలను, సెప్టెంబర్ 7, 8 తేదీల్లో నిమజ్జనం నిర్వహించాలని నగర గణేశ ఉత్సవ సమితి నిర్ణయించింది. సంఘ 37వ ఆహ్వాన కమిటీ సమావేశాన్ని గురువారం స్వయంభూ భోగి గణపతి పీఠం సమావేశ మందిరంలో అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాల కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు కాకినాడ సిటీలో నాలుగు జోన్లు, రూరల్‌లో ప్రతి గ్రామానికి పదాధికారులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సమితి నిర్వహణ ఏర్పాటుకు ఉపకరిస్తుందని చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, బి.రామకృష్ణ, పి.సత్యనారాయణ, పద్మజ, కె.ధనరాజు, సుబ్బారావు, ఎం.సురేష్, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై సమావేశమైన సమితి ప్రతినిధులు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సాంబమూర్తినగర్, మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ నగరం కల్పన కూడలి వద్ద గురువారం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు, పాదచారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ 1 ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్, త్రీటౌన్ లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ కేవీవీ సత్యనారాయణ, ఎస్ఐలు మాట్లాడుతూ శిరస్త్రాణం తప్పనిసరిగా వాడాలని, బైక్ స్టంట్స్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.

వాహనదారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ అధికారులు

మహారాజశ్రీ 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ

I.P.No. 15/2025

Between :

1.పినపోతు నటరాజ్, S/o. మాతయ్య, వయస్సు 62 సం॥లు, డో.నెం. 1-13/5, వలసపాకల, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా.

2.పినపోతు వీరకుమార్, S/o. నటరాజ్, వయస్సు 41 సం॥లు, డో.నెం. 1-13/5, వలసపాకల, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా. ...పిటీషనర్స్

మరియు

తిబిరిశెట్టి రామకృష్ణ, S/o. సూర్యారావు, వయస్సు 63 సం॥లు, డో.నెం. 31-7-22, రాజాజీ వీధి, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా ...రెస్పాండెంటు

పైన తెలిపిన పిటీషనర్స్ తమను ఇన్‌సాల్వెంట్స్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై నెంబర్ కేసును పైన తెలిపిన రెస్పాండెంటుపై దాఖలు చేసియున్నారు. సదరు కేసులో ఎవరికైనా ఆక్షేపణలు కాని, క్లెయిములు కాని, అభ్యంతరములు కాని వున్న యెడల ది. 18-08-2025 తేదీన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల తమ పరోక్షమున పైన తెలిపిన కేసు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వంగీపురం పావని, అడ్వకేట్

#70-10-9, సత్యాలావాహిని, NFCL రోడ్, కాకినాడ. Cell: 8247645798

ఉద్యానం.. దయనీయం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

కాకినాడలో ఉద్యానాల పరిస్థితి అధ్వానంగా ఉంది. నగరంలో మొత్తం 50 డివిజన్లు ఉండగా.. ఒక్కో దానిలో ఒకటి, రెండు చొప్పున 80కు పైగా ఉద్యానాలు ఉన్నాయి. వీటిలో చాలావరకు నిర్వహణకు నోచుకోక దయనీయస్థితిలో దర్శనమిస్తున్నాయి. సందర్శకులు అందులో అడుగుపెడితే సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడని ఆయా ప్రాంతాల వాసులు వాపోతున్నారు. ఏడో డివిజన్ పరిధిలోని రేచర్లపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రమాబాయి, గౌతమ బుద్ధ నగరపాలక ఉద్యానాలు ఉన్నాయి. రమాబాయి ఉద్యానాన్ని మూడేళ్ల కిందట వైకాపా ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి గ్రావెల్, మట్టితో చదును చేసి వదిలేశారు. అందులో పిల్లలు ఆడుకునేందుకు ఎలాంటి ఆట పరికరాలు ఏర్పాటు చేయలేదు. ఏళ్ల కిందట నాటి ఊయలు, జారుడుబల్ల వంటివి శిథిలమయ్యాయి. నడకదారి కూడా అధ్వానంగా ఉంది. ముందుభాగాన ఇనుప గేటు శిథిలమైంది. రాత్రయితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఇక గౌతమబుద్ధ ఉద్యానం పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎప్పుడూ చూసినా మూసే ఉంటుంది. నిర్వహణ లేక పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులను అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

ఊయల ఊడిపోయి.. మిగిలిన స్తంభాలు

పట్టించుకున్న నాథుడే లేరు..

పెద్ద ఉద్యానాలను అభివృద్ధి చేస్తున్నారే గాని కాలనీల్లో ఉన్న వాటిని పట్టించుకోవడం లేదు. వాచ్‌మెన్ కూడా లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోంది. సందర్శకుల సంఖ్య కూడా తగ్గిపోయారు. నాలుగువేలకు వేలకుపైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఉద్యానాలు అందుబాటులో లేకపోవడం శోచనీయం. - సతీష్, స్థానికుడు

కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలు

అర్జీదారులకు సౌకర్యాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు(పీజీఆర్ఎస్) వందల సంఖ్యలో అర్జీదారులు వస్తున్నారు. వీరు వేచి ఉండటానికి కుర్చీలు వేసినా, సరిపోక చాలామంది నుంచునే ఉంటున్నారు. దీంతో కలెక్టర్ కలెక్టర్ షాన్‌మోహన్ చొరవ చూపి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ద్వారా పీజీఆర్ఎస్ మందిరం వెలుపల 30 సిమెంటు బల్లలు ఏర్పాటు చేయించారు. జీజీహెచ్‌లో కూడా 15 సిమెంట్ బల్లలు వేశారు. వీటిపై ఎస్‌బీఐ పథకాలు, వాటి ప్రయోజనాలను ముద్రించి అవగాహన కల్పిస్తున్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ ఆడుతున్న విద్యార్థినులు

కొనసాగుతున్న క్రీడాపోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడా మైదానంలో కళాశాల వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 12 నుంచి నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం జరిగిన పోటీల్లో ఎంబీబీఎస్ విద్యార్థులు, పీజీలు, హౌస్‌సర్జన్లు బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడల్లో తలపడ్డారు. కళాశాల పీడీ లక్ష్మణరావు, స్టూడెంట్ కమిటీ ప్రతినిధి తోట హరికృష్ణప్రసాద్, వైద్యవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

WANTED

1997లో స్థాపించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాలలో 334 బ్రాంచ్‌లతో విస్తరించియున్న ప్రముఖ AKR ఎక్స్‌ప్రెస్ పార్శిల్ సర్వీస్ సంస్థకు రాష్ట్రంలో త్వరలో ప్రారంభమయ్యే ఈ దిగువ తెలిపిన సెంటర్లకు

ఏజెంట్లు, సేల్స్ ఆఫీసర్స్, డ్రైవర్లు మరియు కాంట్రాక్టు వెహికల్స్ కావలెను

ఏజెంట్లు	కాంట్రాక్ట్ వాహనాలు (కంటైనర్ బాడీ)	డ్రైవర్లు
★ కాకినాడ ★ తాడేపల్లిగూడెం ★ ఏలూరు	మోడల్స్ : TATA 407, 709, 909 & Eicher 1050, 1095	హెవీ వెహికల్స్, అనుభవం కలిగిన వారు

WALK IN INTERVIEW: Today & Tomorrow
HOTEL SITARA ELITE, Suryaraopeta Post Office Back side, KAKINADA

Apply to .. AKR EXPRESS (P) LTD.,
సైట్ నెం: 21/21, నున్న మ్యాంగో మార్కెట్ కాంపౌండ్, విజయవాడ - నూజివీడు రోడ్, నున్న (విజయవాడ), కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 520 007.

e-mail: marketing@akrexpress.com ✆ 94433 00819 web: www.akrexpress.com

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంచుతున్న దాతలు

సమాజ సేవకు కృషిచేయాలి

సర్పవరం జంక్షన్(కరప): శుభకార్యాలకు అనవసర ఆర్భాటాలకు పోకుండా ఆ సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని రోటరీక్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఓల్డ్ ఏజ్ హోమ్ చైర్మన్ డా.సతీష్ కోరారు. రమణయ్యపేటలోని రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమంలో గురువారం నల్లమిల్లి ఈశ్వర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని దుప్పట్లు తదితరాలు పంచారు. వీర్రెడ్డి, వెంకన్న, సాయిబాబు పాల్గొన్నారు.

సామర్లకోట ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా మణికుమారి

సామర్లకోట: సామర్లకోట ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా అందుగుల మణికుమారిని నియమిస్తూ ప్రభుత్వం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. భర్త జార్జిచక్రవర్తి సుదీర్ఘకాలంగా తెదేపాలో కొనసాగుతూ సేవలందిస్తుండడంతో మణికుమారికి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా అవకాశం దక్కింది. జార్జిచక్రవర్తి దంపతులు ఎమ్మెల్యే చినరాజప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

దుగ్గుదూరు సహకార సంఘం అధ్యక్షుడిగా తనిబాబు

కాజులూరు: మండలంలోని దుగ్గుదూరు సహకార సంఘం అధ్యక్షుడిగా యర్ర తనిబాబు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా దేవు పట్టాభి, మేడిశెట్టి తమ్మారావులను నియమించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త శంకరనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న, సర్పంచి పోతు వెంకటలక్ష్మి, కొప్పిశెట్టి తాతాలు పాల్గొన్నారు.

ఆలయంలో రుద్రసహిత నవగ్రహ యాగం

హోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

సామర్లకోట: సామర్లకోట అయిదుతూముల వద్ద హరిహర క్షేత్రమైన అన్నపూర్ణ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం వార్షిక రుద్రసహిత నవగ్రహ యాగం నిర్వహించారు. ఈ నెల 13 నుంచి 23 వరకు వార్షిక రుద్రసహిత నవగ్రహ యాగం కార్యక్రమంలో భాగంగా గురువారం నవగ్రహ యాగం, చండీ హోమం జరిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి సారె వేడుక

శాకంబరిగా మహాలక్ష్మి

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండలం శలపాక శివారు దేగలపేటలో గ్రామదేవతగా కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సారె వేడుక గురువారం గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకంబరిగా అలంకరించారు. మేళతాళాలతో సలిబిడి పానకాలు, పిండివంటలు, చీరలు, రవికలతో గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. అనంతరం సలాది వీరభద్రరావు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

భవనాల సర్వే.. పక్కాగా సాగేనా..?

– న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ఆదాయం పెంచేందుకు నాలుగేళ్లకోసారి భారీ భవనాల రీ అసెస్‌మెంట్ సర్వే నిర్వహిస్తుంటుంది. భవనాల విస్తీర్ణం రీసర్వే చేసి ఏటా 10 శాతం పన్నులు పెంచడం, గత రీ సర్వేలో లోపాలు ఉంటే సరిచేస్తుంది. కొన్నేళ్లుగా రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల అలసత్వం తదితరాల కారణంగా భవనాల సర్వే నిబంధనల ప్రకారం జరగడం లేదనే ఆరోపణలున్నాయి.

క్షేత్రస్థాయిలో పరిశీలించి..

సుమారు 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణం దాటిన బహుళ అంతస్తుల వాణిజ్య, వ్యాపార, విద్యా సముదాయాలకు నాలుగేళ్లకోసారి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భవన విస్తీర్ణం, నిర్మాణాలను పరిశీలించి రీ సర్వే చేసి నిబంధనల మేరకు మార్కెట్ విలువ ప్రకారం పన్నులు పెంపుదల చేసి పంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పక్షం రోజులుగా కాకినాడ గ్రామీణ మండలంలో అధికారులు భవనాల రీ సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో భవనాలకు తీసుకున్న అనుమతులకు, నిర్మించిన అంతస్తులకు పొంతన ఉండడం లేదు. అధికారులు అనుమతులున్న వాటికి మాత్రమే పన్ను పెంచి.. మిగతావి వదిలేస్తున్నారు. దాంతో పంచాయతీలకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. బహుళ అంతస్తు భవనాల క్రమబద్ధీకరణ చాలా ఏళ్లుగా నిబంధనల ప్రకారం జరగడం లేదు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా బడా బాబుల వాణిజ్య భవనాల జోలికి వెళ్లకుండా పన్నులు నామమాత్రంగా పెంచుతున్నారనే ఆరోపణలున్నాయి. కాకినాడ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కాకినాడ గ్రామీణ మండలంలోని రమణయ్యపేట, వలసపాకల, తిమ్మాపురం, ఇంద్రపాలెం, తూరంగి, వాకలపూడి, సర్పవరం తదితర గ్రామాల్లో భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. మామూళ్ల ఎరచూపుతూ కొందరు పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తెచ్చి రీ సర్వే సక్రమంగా జరక్కుండా అడ్డుపడుతున్నట్లు పలువురు చెబుతున్నారు. గ్రామాల్లో ఇళ్లకు పన్ను పెంపుదల చేస్తున్న పంచాయతీ అధికారులు పెద్ద భవనాల జోలికి వెళ్లడం లేదని బాహాటంగానే కొందరు ఆరోపిస్తున్నారు.

కాకినాడ గ్రామీణంలోని బహుళ అంతస్తుల భవనం

నిబంధనల ప్రకారం రీ సర్వే

కాకినాడ గ్రామీణ మండలంలో పక్షం రోజులుగా భవనాల రీ సర్వే నిర్వహిస్తున్నాం. 60 భారీ బహుళ అంతస్తుల భవనాలు ఉన్నట్లుగా గుర్తించాం. గతంలో రీ సర్వేలో లోపాలు సవరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్నులు పెంచుతాం.

- ఎంఎస్ఆర్ ఆంజనేయులు, డిప్యూటీ ఎంపీడీవో

గోదాములు సద్వినియోగం చేసుకోండి

కరప: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదాములను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ప్రోగ్రాం డైరెక్టర్ శ్యామ్‌కుమార్ సూచించారు. పెనుగుదురు పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం ఆయన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి సూచనలు చేశారు. జనసేన నాయకుడు మురళీ, పీఏసీఎస్ సీఈవో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల వాడకం తగ్గిద్దాం

సామర్లకోట: రైతులు పంటల సాగులో ఎరువుల వాడకం తగ్గించి భూసారం పెంచాలని జేడీఏ విజయకుమార్ అన్నారు. గురువారం సామర్లకోట మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అధికారులు మంజుల, దుర్గాలక్ష్మి, మురళీధర్, రూప, వీరబాబు, న్నారాయణ, స్నేహ, సాంబశివరావు పాల్గొన్నారు.

గొల్లప్రోలు: తాటిపర్తిలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సీతారామశర్మ, డాక్టర్ రామభద్రరాజు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పి.స్వాతి పత్రి, ముఖ్యజిన్న పంటలను సాగుదారులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఏవో సత్యనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మరిడమ్మ దర్శనానికి భక్తుల బారులు

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మ జాతరలో భాగంగా గురువారం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అధికారులు వారికి సౌకర్యాలు కల్పించారు. ఏసీ విజయలక్ష్మి, పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాదశర్మ, ఆసాదుల నాని, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

శతచండీ హోమంలో పాల్గొనండి

మాట్లాడుతున్న దత్త విజయానంద తీర్థ స్వామీజీ

పిఠాపురం: లోక కల్యాణం కోసం నిర్వహించే శతచండీ హోమంలో ప్రజలంతా పాల్గొనాలని పీఠాధిపతి విజయానందతీర్థ స్వామీజీ తెలిపారు. గురువారం పిఠాపురం అనఘా దత్త క్షేత్రంలో హోమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆలయంలో 22న చాతుర్మాస్య మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. భక్తులకోసం ప్రతిరోజూ వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఆనందం

సామర్లకోట, పిఠాపురం: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ప్రజలు ఆనందంగా ఉన్నారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక అమ్మన్నమ్మ గృహకల్ప సముదాయంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి పూలమాలలతో స్వాగతం పలికారు. బదుగు శ్రీకాంత్, కుమారస్వామి, జగదీష్‌మోహన్, రవిచంద్రప్రసాద్, శ్రీనివాసు, దొరబాబు, సత్యనారాయణ, సర్వయ్య పాల్గొన్నారు. ✦ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. గురువారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో వర్మ సమావేశం నిర్వహించారు. అప్పారావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో కరపత్రాలు పంచుతున్న వెంకట ప్రభాకర్

ఎమ్మెల్యే చినరాజప్పకు హారతి పడుతున్న మహిళలు

నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న వర్మ

కరప: తెదేపా కాకినాడ గ్రామీణ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ గొల్లప్రోలులో గురువారం ఇంటింటా సంక్షేమ పథకాలపై కరపత్రాలు అందజేశారు. ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఆంజి, ముత్యాలరావు, బాప్పిరాజు పాల్గొన్నారు.

తాళ్లరేవు: అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు పెదబొడ్డు వెంకటాయపాలెంలో చంటి, ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చొల్లంగిలో త్రిమూర్తులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: **80085 74325**
పెద్దాపురం: **80085 74198**, పిఠాపురం: **80085 65544**

సమస్య: ఉప్పాడ పంచాయతీ మార్కెట్ సెంటర్‌లో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. **- వ్యాపారులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురంలోని సీతయ్యగారితోట, విద్యుత్తునగర్‌లోని మురుగు కాలువల్లో వ్యర్థాలతో నీరు పారడం లేదు. **- శ్రీను**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ సిబ్బందితో ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: గొల్లప్రోలు గాంధీనగర్ శివారు రోడ్డుపై చెత్త పేరుకుపోయి సమీపంలోనివారు ఇబ్బందిపడుతున్నారు. **- స్థానికులు**

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్త ఎత్తించారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: కూరాడ బీసీపేటలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతోంది. **- పవన్**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి చక్రధర్ చెప్పగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, కరప

సమస్య: స్థానిక బొక్కావారివీధిలో మురుగు కాలువల పరిస్థితి బాగాలేదు. శుభ్రం చేయించాలి. **- భాస్కరరావు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణ కార్మికులను పంపి శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

నేత్రదానం

తాళ్లరేవు: తాళ్లరేవుకు చెందిన కాటాడి నరసింహారావు(74) గుండెపోటుతో మృతి చెందారు. కార్నియాల దానంపై కుటుంబ సభ్యులకు సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బంది కార్నియాలను గురువారం సేకరించారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఎన్నికల బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలని తహసీల్దారు పితాని త్రినాథరావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎన్నికల విధులపై బూత్ స్థాయి అధికారులకు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. 78 మంది బూత్ స్థాయి అధికారులకు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ కాద మల్లి, వీఆర్వో కె.బాలాజీ రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వీఆర్వోలు, మహిళా పోలీసులకు తహసీల్దారు ధ్రువ పత్రాలను అందించారు. డిప్యూటీ తహసీల్దారు సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, ఏఎస్‌వో సీహెచ్. రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రెగ్యులేటర్‌కు మరమ్మతులు

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం మల్లవరం ఆర్ఆర్‌బీ చెరువు ప్రధాన రెగ్యులేటర్‌కు మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 8న 'ఈనాడు'లో నీరు నిండేదెలా.. పైరు పండేదెలా.. శీర్షికతో ప్రచురితమైన కథనానికి జలవనరులశాఖ జిల్లా అధికారులు స్పందించారు. మల్లవరం ఆర్ఆర్‌బీ చెరువు ప్రధాన రెగ్యులేటర్ శిథిలం కాగా కాంక్రీటుతో పటిష్టపరిచే పనులు, షట్టర్ల మరమ్మతులు, కొత్తగా ఏర్పాటు పనులను ప్రారంభించారు. పంట కాలువల కళింగలాల షట్టర్లకూ మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. జలవనరులశాఖ ఈఈ శేషగిరిరావు ఆదేశాలతో ఏఈ పద్మజ పనులను పర్యవేక్షించారు.

ఈనాడు కథనానికి స్పందన

రంగప్పచెరువు గట్టుపై చెత్త తొలగింపు

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని రంగప్పచెరువు గర్భం, గట్టుపై చెత్తను తొలగించే పనులను పారిశుద్ధ్య సిబ్బంది చేపట్టారు. గురువారం 'ఈనాడు'లో చెత్తతో చెరువును పూడ్చేస్తున్నారు.. శీర్షికతో ప్రచురితమైన చిత్ర కథనానికి నగర పంచాయతీ అధికారులు స్పందించారు. చెరువు గర్భంలో, గట్టుపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. పనులను ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య రఘుప్రసాద్ పర్యవేక్షించారు.

ప్రమాదం జరిగితేకాని పట్టించుకోరా..?

యు.కొత్తపల్లి మండలం మూలపేట జడ్పీ పాఠశాలలో ప్రహరీ బీటలువారి ప్రమాదకరంగా మారింది. ఏ సమయంలో కూలిపోతుందో తెలియని పరిస్థితి. విరామ సమయంలో విద్యార్థులు ఆ ప్రాంతానికి వచ్చి ఆడుకుంటున్నారు. ప్రమాదం జరక్కముందే దానిని మార్చాలి. ఎంఈవో వేణుగోపాల్ చర్యలు తీసుకుంటామన్నారు. **– న్యూస్‌టుడే, కొత్తపల్లి**

మంచినీటి వృథా అరికట్టాలి

పిఠాపురం పురపాలిక కార్యాలయం ఎదుట, చేపల మార్కెట్‌లోకి వెళ్లే మార్గం వద్ద పైపులైన్ లీకేజీ అవుతోంది. నాలుగు రోజులుగా నీరు వృథాగాపోతోంది. ఆ ప్రాంతం వద్ద మురుగు కాలువ ఉంది. అది కలిస్తే కలుషిత నీరు ఇళ్లకు సరఫరా అయ్యే ప్రమాదం ఉంది. పర్యవేక్షణాధికారి జనార్దన్‌తో చెప్పగా పైపులైన్‌కు మరమ్మతులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

రహదారి ఛిద్రం.. ప్రయాణమెలా భద్రం

మన చైతన్యం.. జనసాకర్యం

కరప మండలం గురజానాపల్లి నుంచి గొర్రిపూడికి వెళ్లే రహదారి గుంతలు పడి అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వర్షాలు పడే సమయంలో ఏ గుంత ఎక్కడుందో తెలియక ప్రమాదాల బారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ శ్రీనివాస్‌కు చెప్పగా రహదారి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేయించి, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని తెలిపారు. **– న్యూస్‌టుడే, కరప**

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

సర్పవరం జంక్షన్(కరప): రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. తిమ్మాపురంలో గురువారం ఆయన పర్యటించి కాలువలో పూడిక తీత పనులను పరిశీలించి సూచనలు చేశారు. గ్రామంలో సుమారు 240 ఎకరాల ఆవ భూమిలోని మురుగు దిగువకు వెళ్లక రైతులు ఇబ్బందిపడుతుండటంతో కాలువలో పూడిక తీత పనులను చేపడుతున్నామన్నారు. ఏలేరు నుంచి సాగునీరు ఇంకా రాకపోవడంతో ఖరీఫ్ పనులకు ఇబ్బందిపడుతున్నామని రైతులు ఎమ్మెల్యేకు తెలిపారు.

పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలి

పెదపూడి: శివారు గ్రామాల రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని అనపర్తి తెదేపా నేత నల్లమిల్లి మనోజ్ పేర్కొన్నారు. మండలంలోని కైకవోలు, పెదపూడి, కరకుదురు గ్రామాల్లో పొలాలు గురువారం పరిశీలించారు. జలవనరుల శాఖ సబ్‌డివిజన్ డీఈ ఆనంద కుమార్, తొస్సిపూడి జలవనరుల శాఖ ఏఈ నాగేశ్వరరావులతో కలిసి రైతులతో మాట్లాడారు. శివారు గ్రామాలకు సాగునీరు అందక నాట్లు వేయక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన వెంట నీటి సంఘం డీసీ సానా శ్రీను, జుత్తుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

ప్రతిఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ తదితరులు

సర్పవరం జంక్షన్(కరప): చట్టం సమాజం రక్షణ కవచమని, ప్రతిఒక్కరూ దానిని గౌరవించాలని సీనియర్ న్యాయవాది డా.వై.వసంత అన్నారు. కాకినాడ గ్రామీణంలోని నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ అధ్యక్షతన గురువారం ప్రపంచ న్యాయ దినోత్సవం నిర్వహించారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, న్యాయ వ్యవస్థ తదితరాల గురించి విద్యార్థులకు వివరించారు. న్యాయ నిబంధనలు గౌరవించాలని ప్రతిజ్ఞ చేశారు. డా.మధుకుమార్, డా.హరిబాబు, డా.హారిక, డా.స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి

కరప: గ్రామాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం వహించాలని, ఇంటింటా తడి, పొడి చెత్తను విడివిడిగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా ప్రజలు సహకరించాలని జడ్పీ సీఈవో లక్ష్మణరావు సూచించారు. కరప మండలం పెద్దాపురప్పాడులో గురువారం ఆయన పర్యటించారు. తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి మహిళలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శి వీరభద్రరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల తనిఖీ

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం చెందుర్తి, దుర్గాడలలో జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) రవికుమార్ గురువారం పర్యటించారు. ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలు పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ తీరు, గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి వివరించారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీవో కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం: గీత

పిఠాపురం: ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి వంగా గీత అన్నారు. గురువారం పిఠాపురంలో రావుల మాధవరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలన్నారు. సుజాత, బాబీ, భూషణం, జ్యోతి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు రోడ్డుపై నిలపొద్దు

పిఠాపురం: పిఠాపురంలోని ఉప్పాడ బస్టాండు సెంటర్, బంగారమ్మ రావిచెట్టు సెంటర్‌లలో ఎక్కువ సేపు ఆటోలు పార్కింగ్ చేయొద్దని ఎస్సై మణికుమార్ హెచ్చరించారు. గురువారం ఆయా ప్రాంతాల్లో ఆటోలను తనిఖీ చేసి, డ్రైవర్లకు సూచనలిచ్చారు. ఖాకీ దుస్తులు ధరించాలని చెప్పారు. ప్రయాణికులను సురక్షితంగా తరలించాలని, అసభ్యకరంగా మాట్లాడితే కేసులు తప్పవన్నారు. ధ్రువపత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువతను హెచ్చరించారు.

జూదరుల స్థావరంపై దాడి

పెద్దాపురం: దివిలిలో గురువారం జూదరుల స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నామని పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు. వారి నుంచి రూ.10,050 స్వాధీనం చేసుకున్నామన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందిద్దాం

గొల్లప్రోలు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సత్వరం మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్(డీపీఎంవో) డాక్టర్ జి.లక్ష్మి తెలిపారు. గొల్లప్రోలులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిపై స్థానికులు కొందరు చేసిన ఫిర్యాదుపై జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం విచారణ నిర్వహించారు. యూపీహెచ్‌సీ వైద్యుడు అమృతరావు, సిబ్బందిని ప్రశ్నించారు. ఫిర్యాదుదారులు, స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలలో సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించి అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. ప్రసాద్, రాజా, బాలరాజు, సాల్మన్‌రాజు, బాబూరావు పాల్గొన్నారు.

చిన్నారుల్లో రక్తహీనత నివారణకు చర్యలు

గొల్లప్రోలు: చిన్నారుల్లో రక్తహీనత నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వైద్యారోగ్యశాఖ పర్యవేక్షకులు అహ్మద్‌బాషా తెలిపారు. తాటిపర్తిలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులతో ఐరన్ మాత్రలు మింగించారు. చేతులు శుభ్రపరుచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. వన్నెపూడిలో ఫీవర్ సర్వే లెన్స్ తీరును పరిశీలించారు. హెచ్‌వీ రజనీ, నాగేశ్వరరావు, లక్ష్మి పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: రోజుల తరబడి పని చేస్తున్న ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, కూలీలు పస్తులతో పనికెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అన్నారు. కోరింగ పంచాయతీ సీతారామపురం సచివాలయ వద్ద బకాయి వేతనాలు చెల్లించాలంటూ ఉపాధి కూలీలు గురువారం ధర్నా చేశారు.

కళాజాతతో అవగాహన

పెద్దాపురం: స్థానిక పాత బస్టాండు ప్రాంతంలో కళాకారులు గురువారం చట్టాలపై కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీర్నాల కృష్ణ కళాకారుల బృందం పాల్గొంది.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 1వ అ॥ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P. 16/2023 in O.S. 64/2005

Between:

1.నర్ల మంగలక్ష్మి, W/o.వీరవెంకట సత్యనారాయణ, డోర్.నెం.6-117/B కరకుదురు విలేజ్, పెదపూడి మండలం.

2.నర్ల కనక దుర్గ, D/o.వీరవెంకట సత్యనారాయణ, గృహిణి, డోర్.నెం.6-117/A, కరకుదురు విలేజ్, పెదపూడి మండలం.

3.నర్ల రామ ప్రీతి, D/o.వీరవెంకట సత్యనారాయణ, స్టూడెంట్, డోర్.నెం.6-117/B, కరకుదురు విలేజ్, పెదపూడి మండలం. ...DHrs

మరియు

1.నర్ల వీరవెంకట సత్యనారాయణ, S/o. వీరరాఘవులు, టీచర్, చింతపల్లి విలేజ్, పెదపూడి మండలం.

2.నర్ల వీరరాఘవులు, S/o.బ్రహ్మాజీ, ల్యాండ్ లార్డ్, వేంద్ర విలేజ్, పెదపూడి మండలం.

3.నర్ల సత్యనారాయణమ్మ, W/o.వీరరాఘవులు, గృహిణి, వేంద్ర విలేజ్, పెదపూడి మండలం.

4.నర్ల సత్తిరాజు, S/o.వీరరాఘవులు, టీచర్, వేంద్ర విలేజ్, పెదపూడి మండలం. ...JDrs

పై నెంబరు అమలు గ్రంథములో ఈ క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు **ది. 07-08-2025 న॥ తేదీన** వేలం పాట నిర్వహించెదరు కావున సదరు వేలంలో పాల్గొనదలచిన వారు మరిన్నీ వివరముల కొరకు క్రింది DHr తరపు ప్లీడరు గార్ని గానీ, కోర్టులోని నాజరు గారి ఆఫీసులో గానీ సంప్రదించవలెను. యిస్తీహార్లు షరతులకు లోబడి వేలం పాట నిర్వహించెదరు.

SCHEDULE:

Item No. V: East Godavari District, Kakinada Sub-Registry, Pedapudi Mandal, Vendra Village, **S.No. 80/4 an extent of Ac. 0-39 Cents (0.158 Hectares) bounded by: East:** Land of Narla Rama Swamy and Others; **West:** Land of Adapa Narasimha Murthy; **South:** Land of Adapa Narasimha Murthy; **North:** Land of Peruri Rama Krishna.

DHr Value : Rs. 2,75,000/-
Amins Value : Rs. 7,09,000/-
JDr Value : Not Given

D.S.S. SANKAR, Advocate
#8-4-8, Tirumalarao St., Gandhi Nagar, KAKINADA. Cell: 90103 26816

కర్షకుడిని ఆవరించిన కష్టాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వర్షాకాలంలో ఎండలు మండుతున్నాయి. జులై మూడో వారంలోకి ప్రవేశించినా పంటల సాగు చేపట్టే అవకాశం లేక, వేసిన వరి నారుమళ్లు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 15 రోజులుగా వర్షాలు కురవకపోవడంతో నారుమళ్లు బీటలువారి ఎండిపోయే స్థితికి వచ్చాయి. ఏలేరు రిజర్వాయర్‌కు శివారున ఉన్న పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, పిఠాపురం మండలాల్లో పంటల సాగు చేపట్టక పొలాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. ముందుగా సార్వా వరి సాగు చేపడితే తుపానుల సమయంలో పంట నష్టపోకుండా ఉండడంతో పాటు దాళ్వా సాగు సైతం ముందస్తుగా వేసుకునేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నా.. వాతావరణం అనుకూలించక సాగు ప్రారంభం కాలేదు. సార్వా వరి సాగుకు పొలాలు దున్ని సిద్ధం చేసినా వర్షాలు కురవని పరిస్థితులతో నారుమళ్లు వేయలేదు. కొద్దిపాటి విస్తీర్ణంలో వేసిన నారుమళ్లు నీరు లేక ఎండుతున్నాయి. ఏలేరు నీరు శివారు ఆయకట్టు పొలాలకు అందక నారుమళ్లు బీటలు వారాయి. ఇదే పరిస్థితులు మరికొద్ది రోజులు కొనసాగితే నారుమళ్లు వేసే అవకాశం ఉండదని, నేరుగా విత్తనాలు వెదజల్లే విధానంలో సార్వా సాగు చేపట్టాల్సిఉంటుందని భావిస్తున్నారు. ఏలేరు రిజర్వాయర్ నుంచి 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని, శివారు ఆయకట్టు కావడంతో ఇంత వరకు పొలాలకు సాగునీరు అందలేదని జలవనరులశాఖ ఏఈ పద్మజ తెలిపారు.

చెందుర్తి రోడ్డులో సాగు చేపట్టక ఖాళీగా పొలాలు

గొల్లప్రోలులో ఎండుతున్న వరి నారుమడి

(c) eenadu

కొనసాగుతున్న శ్రీసంస్థాన్ భూముల వేలం

తొండంగి, న్యూస్‌టుడే: పిఠాపురం శ్రీసంస్థాన్ ఈవో శ్రీరాములు ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం కౌలువేలం కొనసాగాయి. ఆ శాఖ ఈవోలు ఫణీంద్రకుమార్, వీరభద్రరావు, సూర్యరమణి, ఎస్.రామచంద్రరావు, వి.శ్రీనివాసరావులు పరిశీలకులుగా హాజరయ్యారు. 65.62 ఎకరాలకు వేలం నిర్వహించగా 30 మంది రైతులు రూ.6,02,550కు దక్కించుకున్నారు.

బీఎల్వోలకు శిక్షణ

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ ఎస్వీ నరేష్ ఆధ్వర్యంలో బీఎల్వోలకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ఏఎస్‌వో అలీ, ఎన్నికల సీనియర్ సహాయకులు వర్మ సూచనలు చేశారు. బీఎల్వోలకు శిక్షణానంతరం పరీక్ష నిర్వహించి ధ్రువపత్రాలు అందించారు.

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పీఠర్ల పరిధిలో విద్యుత్తు లైన్ల వెంబడి చెట్టు కొమ్మలను తొలగిస్తున్నారు. దీని దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. జి.రాయవరం, ఏలూరు, వెంకటనగరం, యూజేపురం, వాకపల్లి, పోతులూరు, యర్రవరం, తిరుమాలి, సిరిపురం, చిన్నిపేట, పేదవరం గ్రామాలకు సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

జగ్గంపేట గ్రామీణం: పీఠర్ల పరిధిలో విద్యుత్తు లైన్ల వెంబడి చెట్టు కొమ్మలను తొలగిస్తున్నారు. దీని దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జగ్గంపేట గ్రామీణంలోని కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదు. రైతుల పొలాల్లో బోర్లకు సరఫరా ఉండదని తెలిపారు.

అత్యాశకు పోవద్దు.. అశ్రద్ధ చూపొద్దు

సైబర్ నేరాలపై ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన

రౌతులపూడి: విలువైన సంపద, సమాచారం నష్టపోవడానికి, మోసపోవడానికి ప్రధాన కారణాలు అత్యాశ, అశ్రద్ధ ప్రధాన కారణాలని ప్రిన్సిపల్ రఘు రామకృష్ణ అన్నారు. రౌతులపూడి శ్రీసూర్య డిగ్రీ కళాశాలలో గురువారం ఈనాడు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన విద్యార్థులకు ఈ కింది సూచనలు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ● అత్యాశ, అశ్రద్ధతో మోసగాళ్ల మాయమాటలు నిజమని నమ్మి మోసపోవద్దు. ● స్టాక్ మార్కెట్ నకిలీ వెబ్‌సైట్, యాప్‌లను తయారుచేసి పెట్టుబడి పెట్టమని ఆశ చూపి మోసం చేస్తారన్నారు. ● సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయవద్దు. ● విలువైన వస్తువులు తక్కువ ధరకు వస్తున్నాయని ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో చూసి డబ్బులు చెల్లించి మోసపోవద్దు. ● వీడియోలు షేర్ చేయడం, రివ్యూలు ఇవ్వడం ద్వారా డబ్బులు సంపాదించవచ్చని ఆశ చూపుతారని అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ● అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఆధార్, పాన్, ఓటీపీలను పంచుకోవద్దన్నారు. సమావేశంలో అధ్యాపకులు సతీష్, రాణి, శైలజ, రాజేశ్వరి, దివ్య, దేవి తదితరులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు, అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ రఘు రామకృష్ణ, వేదికపై లెక్చరర్లు శైలజ, రాణి

తూము కట్టాలి.. నీరు మళ్లాలి

✦ ధర్మవరం పేర్రాజు చెరువు పరిధిలో ఎదురుచూపులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

మండలంలోని ధర్మవరం పేర్రాజు చెరువు ఆయకట్టుకు నీరు చేరేలా పోలవరం కాలువకు అనువైన ప్రదేశంలో తూము (ఆఫ్‌టేక్ స్లూయిస్) నిర్మించాలని హైకోర్టు ఆదేశించి ఏడాదిన్నర అయింది. పోలవరం పనులు అంతటా జరుగుతుండడంతో చెరువు ఆయకట్టు రైతులు ఆశగా చూస్తున్నారు. మెట్టలో పోలవరం, పుష్కర కాలువలు సమాంతరంగా వెళ్తుండగా ధర్మవరంలో పేర్రాజు చెరువు గర్భంలోంచి ఆయకట్టు రైతులు తమ సాగునీటి అవాంతరాన్ని వివరిస్తూ 2010 ఆగస్టులో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇందిరా సాగర్ ఎడమ ప్రధాన కాలువకు పేర్రాజు చెరువు సమీపంలోని అనువైన ప్రదేశంలో ఆఫ్‌టేక్ స్లూయిస్‌ను నిర్మించి పూర్వపు ఆయకట్టుకు నీరందించాలని పోలవరం కాలువ ఈఈను హైకోర్టు 2022 ఆగస్టులో ఆదేశించింది. ఆరు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తికావాలని అప్పట్లో గడువు విధించినా తూము నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని కోర్టుకు వివరణ ఇచ్చారు. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రంలో పోలవరం పనులు చకచకా జరుగుతుండడంతో తమ చెరువుకు పూర్వ వైభవం వస్తుందనే ఆశతో ఉన్నామని రైతులు సిద్ధా అప్పలరాజు, జువ్వల దొరబాబు తదితరులు పేర్కొన్నారు.

ధర్మవరం పేర్రాజు చెరువు దుస్థితి..

దిగువ చెరువులకూ మేలు

ధర్మవరం గ్రామంలో సాగునీటి వనరుల్లో రామభద్రరాజు చెరువు తర్వాత పేర్రాజు చెరువు కీలకం. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉండే పేర్రాజు చెరువులోంచే పుష్కర, పోలవరం కాలువలు తవ్వారు. దీంలో తూములు, పొర్లుగోడతో పక్కాగా ఉండే సాగునీటి వనరు పేర్రాజు చెరువు ఉనికి కోల్పోయింది. దిగువన 300 ఎకరాలకు ఆయకట్టు వర్షాధారంగానే పండుతోంది. దిగువ ఉన్న చెరువులకు నీరు అందడం లేదు. ఈచెరువు ద్వారా సాగవ్వాల్సిన ఆయకట్టు పండితే పంట. లేదంటే తుప్పలు డొంకలతో ఉండిపోతోంది. పోలవరం నుంచి నీరు మళ్లేలా తూము నిర్మిస్తే దిగువన ఉన్న రామభద్రరాజు చెరువు, ఇంటివారి చెరువు, తమ్మయ్య, ముసలిమాను, వెంకటపతిరాజు చెరువులకు గొలుసుకట్టు నిలుస్తుంది.

మంజూరు చేసిన వెంటనే..

పేర్రాజు చెరువుకు నీరిచ్చే తూము నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక ప్రక్రియలన్నీ పూర్తవుతున్నాయని పోలవరం ఈఈ శ్రీనివాస్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌లో స్లూయిస్ ఉందని, సీడబ్ల్యూసీ మంజూరు చేసిన వెంటనే పనులు చేపడతామన్నారు.

కొళాయిలకు కలుషిత నీరు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో రక్షిత తాగునీటి కొళాయిలకు కలుషిత నీరు సరఫరా అయ్యింది. రంగుమారి, దుర్వాసనతో ఉండటంతో గత మూడు రోజులుగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. తరచూ ఇదే పరిస్థితి ఉంటోందని, పలుమార్లు పురపాలక సంఘ అధికారులు, కౌన్సిలర్లకు చెప్పినా ఫలితం ఉండటం లేదని అంటున్నారు. దీనిపై ట్యాప్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పోలవరం ప్రాజెక్టు పనుల్లో కత్రాళ్లకొండ వద్ద ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు. పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేశామని కొళాయిలకు మంచినీరే సరఫరా అవుతుందన్నారు.

నిబంధనల ప్రకారం నంబరు ప్లేట్లు ఉండాలి

తుని గ్రామీణం(కోటనందూరు), న్యూస్‌టుడే: వాహనాల నంబరుప్లేట్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని లేని పక్షంతో వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. రవాణాశాఖ నిబంధనల ప్రకారం నంబరుప్లేట్లు సైజు, అక్షరాల తీరును ఆయన పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తొలగించారు.

రైతు సంక్షేమంపై దృష్టిసారించాలి: యనమల

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన పీఏసీఎస్ ఛైర్మన్లు రైతు సంక్షేమంపై దృష్టిసారించాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. ఎస్.అన్నవరం పీఏసీఎస్ ఛైర్మన్‌గా నియమితులైన పోలిశెట్టి రామలింగేశ్వరరావు, ఎస్.అన్నవరానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు తేటగుంట పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ఉన్నతికి కృషిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని యనమల అన్నారు. వల్లూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు తేటగుంట పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో పార్టీలో చేరారు. వారికి యనమల రాజేష్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

యనమలతో పీఏసీఎస్ ఛైర్మన్ రామలింగేశ్వరరావు, పార్టీ నాయకులు

సుపరిపాలన కొనసాగుతుంది: ఎమ్మెల్యే దివ్య

తుని గ్రామీణం, తుని పట్టణం, న్యూస్‌టుడే: సుపరిపాలన కొనసాగుతూనే ఉంటుందని ఎమ్మెల్యే దివ్య తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా బొద్దవరం, తుని పట్టణంలోని 13,18, 26 వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె ఇంటింటా కరపత్రాలు పంచుతూ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమాల్లో నాయకులు గాడి రాజబాబు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బొద్దవరంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

సొసైటీలకు పూర్వవైభవం తేవాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: అవినీతికి తావులేకుండా సొసైటీలు, రైతుకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. గండేపల్లి సొసైటీ అధ్యక్షుడిగా గురువారం కంటిపూడి సత్యనారాయణ ప్రమాణస్వీకారానికి నవీన్‌కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 12 సొసైటీలు ఉంటే ఒక్క గండేపల్లిలోనే ఆరు ఉన్నాయన్నారు. సొసైటీల్లో రూ.100కి 70 పైసలు మాత్రమే వడ్డీ ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శులు కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, నాయకులు పోతుల మోహనరావు, సాయితేజ, సొసైటీ డైరెక్టర్లు కంటిపూడి రామారావు, గొల్లవిల్లి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న సత్యనారాయణ, చిత్రంలో జ్యోతుల నవీన్ తదితరులు

శక్తి యాప్‌పై అవగాహన

జగ్గంపేట,న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బీసీ బాలికల వసతి గృహాల వద్ద గురువారం మహిళలు, బాలికల రక్షణ, భద్రత, శక్తి యాప్ డౌన్లోడ్ గురించి స్థానిక సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపులు, దాడులు, నేరాలు, మోసాల గురించి వివరించారు. శక్తి యాప్ డౌన్లోడ్ గురించి తెలిపి యాప్ మహిళల చేతిలో పాశుపతాస్త్రం వంటిదని అవగాహన కల్పించారు. మహిళా, బాలిక రక్షణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకున్నట్లు తెలిపారు.

గిరిజన గ్రామాలకు బస్సు నడపాలని వినతి

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని గిరిజన గ్రామాలకు బస్సు సర్వీసు పునఃప్రారంభించాలని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ జిల్లా రవాణాశాఖాధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. గతంలో కాకినాడ నుంచి శంఖవరం, జి.కొత్తపల్లి మీదుగా గిరిజన గ్రామాలైన వేళంగి, పెదమల్లాపురం ప్రాంతాలకు బస్సు సర్వీసు ఉండేదని రహదారి ఛిద్రం అవ్వడంతో అధికారులు బస్సును నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రహదారి నిర్మించడంతో సౌకర్యవంతంగా ఉందని సర్వీసు ప్రారంభించాలని ఆయా ప్రాంతవాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

చెరువు నుంచి నీరు విడుదల

ఏలేశ్వరం: ఖరీఫ్‌లో రైతులకు ఏవిధమైన ఇబ్బందుల్లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారు. లింగంపర్తిలో తిమ్మరాజుచెరువు నుంచి సాగుకు గురువారం ఆమె నీటిని విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ.. పంట చేతికొచ్చేంతవరకు అన్నదాతకు అండగా ఉండాలని సూచించారు. కౌన్సిలర్లు అలమండ చలమయ్య, నాయకులు పెదబాబు పాల్గొన్నారు. ● ఏలేశ్వరం 19వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'ని ఎమ్మెల్యే సత్యప్రభ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయిస్తామన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, ప్రజాప్రతినిధులు

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై కార్యశాల

గండేపల్లి: సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటింగ్ ఫర్ డేటా ఇంటెన్సివ్ అప్లికేషన్స్‌పై కార్యశాల నిర్వహించినట్లు బ్రెయినోవిజన్ టెక్నికల్ హెడ్ సాయిపవన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ వర్క్‌షాపు దోహదపడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ హరినాథబాబు, వైస్ ఛైర్మన్ సతీష్, ప్రిన్సిపల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని గృహనిర్మాణశాఖ కార్యాలయం

తొండంగి గృహ నిర్మాణశాఖ కార్యాలయం గురువారం మధ్యాహ్నం ఒంటిగంట దాటినా తాళాలు వేసి ఉండడం గమనార్హం. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు తాళం వేసి ఉండడంతో నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు. కొన్ని రోజులుగా కార్యాలయం సమయానికి తెరచుకోవడం లేదని, అధికారులు ఎవరూ ఉండడం లేదని అక్కడికి వచ్చేవారు చెబుతున్నారు. దీనిపై గృహనిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావును వివరణ కోరగా క్షేత్రస్థాయికి వెళ్తున్నామని వివరించారు. – న్యూస్‌టుడే, తొండంగి

ఉత్తరకంచి-పెద్దిపాలెం రోడ్డుకు మహర్దశ

ప్రత్తిపాడు: ఉత్తరకంచి-పెద్దిపాలెం రోడ్డు నిర్మాణంతో చాన్నాళ్లుగా ప్రజలు పడుతున్న కష్టాలకు తెరపడనుంది. ఉత్తరకంచి పొదురుపాక కూడలి నుంచి పెద్దిపాలెంలోని సీహెచ్‌సీ వరకూ 2.1కి.మీ మేర రూ.1.5 కోట్లతో రహదారిని నిర్మిస్తున్నారు. మండలంలోని కీలకమైన ఈ రహదారి ఏళ్ల తరబడి రాకపోకలకు సవాలుగా మారింది. ఉపప్రణాళిక మన్యంలోని గ్రామాలతో సహా 30 వేల మంది అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారికష్టాలు గట్టెక్కుతున్నాయని సర్పంచి మంతిన వెంకటరమణ తెలిపారు. ఉత్తరకంచి గ్రామంలో ఆక్రమణలను తొలగించి 24 అడుగుల సిమెంటు రోడ్డును వేస్తున్నారు.

ప్రధాన రహదారి నిర్మాణానికి ఆక్రమణల తొలగింపు

పనులు సత్వరం పూర్తిచేయాలి

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇసకలపేట వద్ద ఉన్న హిందూ శ్మశానవాటికలో రూ.70 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి సూచించారు. కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ చల్లకొండ నాగ సతీష్, కౌన్సిలర్ కోలా శ్రీనుతో కలిసి ప్రాంగణాన్ని గురువారం పరిశీలించారు. ప్రహరీ, షెడ్లు, నీటి వసతి ఇతర పనులు పూర్తి చేసి అంత్యక్రియలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

శ్మశానవాటిక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్

రైతులు రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యాన రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారిణి విజయలక్ష్మీ తెలిపారు. మండలంలోని డి.పోలవరం, కొలిమేరు గ్రామాల్లో పామాయిల్ నర్సరీని ఆమె పరిశీలించారు. జిల్లాలో పామాయిల్ పంటల విస్తారణపై సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. ఎకరాకు రూ. 50 వేలు వరకు రాయితీ కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. తేటగుంట నర్సరీలో కొబ్బరి, జీడిమామిడి మొక్కలు మరో నెలరోజుల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల ఉద్యానశాఖ అధికారి సుజాత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇక్కడంతే.. పట్టించుకోరంతే..!

తుని పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి, మార్కెట్‌యార్డు రహదారి అధ్వానంగా ఉంది. మార్కెట్ యార్డుకు ఆనుకుని డంపింగ్ యార్డు మాదిరిగా ఉంది. పరిసర ప్రాంతాల్లో సేకరించిన చెత్తను సిబ్బంది ఉదయం సమయంలో ఇక్కడకు చెత్త సేకరణ ఆటోల్లో తెచ్చి వేస్తున్నారు. ఆ తర్వాత రోజుల తరబడి తరలించడం లేదు. ఈ రహదారిలో వెళ్లే వందలాది మంది దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నారు. పక్కనే ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వ్యర్థాలు కూడా ఇక్కడే వేస్తున్నారు. ప్రధాన ప్రదేశంలో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో స్థానికులు అనేక ఫిర్యాదులు చేశారు. అయినా పట్టించుకోవడం లేదు. ఈ సమస్యపై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పురమిత్ర యాప్‌లో ఓ వ్యక్తి ఫొటోతో సహా పొందుపర్చి వివరాలతో అప్‌లోడ్ చేసినా అధికారులు కనీసం పట్టించుకోలేదు. ఈనెల 10న సమస్యను యాప్ ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశారు. 17న సాయంత్రానికి కూడా సమస్యను పరిష్కరించలేదు. చెత్త పేరుకుపోయి ఈ మార్గం గుండా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాప్‌లో సమస్య ఇంకా ఇన్‌ప్రోగ్రెస్ అని చూపిస్తుండటం విశేషం. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూపొందించిన యాప్ పర్యవేక్షణ, పరిష్కారంపై స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తోంది.



ఈనెల 10న పురమిత్ర యాప్‌లో చెత్తను తొలగించాలని పంపిన విజ్ఞప్తి

17న సాయంత్రం ఇదీ పరిస్థితి

శంఖవరం భాజపా అధ్యక్షుడిగా వరహాలబాబు

శంఖవరం: భాజపా శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడిగా నెల్లిపూడి గ్రామానికి చెందిన అదప్రా వరహాలబాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

వరహాలబాబును అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

సమాజ సేవకు కృషి చేయాలి

సర్పవరం జంక్షన్(కరప): ఇంట్లో జరిగే శుభకార్యాలకు అనవసర ఆర్భాటాలకు పోకుండా ఆ సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని రోటరీక్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఓల్డ్ ఏజ్ హోమ్ ఛైర్మన్ డా.సతీష్ కోరారు. రమణయ్యపేటలోని రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమంలో గురువారం నల్లమిల్లి ఈశ్వర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు భోజన వసతి కల్పించి దుప్పట్లు తదితరాలు పంచారు.

చట్టాలపై అవగాహన

పెద్దాపురం: స్థానిక పాత బస్టాండు ప్రాంతంలో కళాకారులు గురువారం చట్టాలపై కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీర్నాల కృష్ణ కళాకారుల బృందం పాల్గొంది.

ఇరుకు గదుల్లో బోధన ఇంకెన్నాళ్లు..!

ఏళ్లుగా పునాదికే పరిమితమైన అదనపు గదులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే:

ప్రభుత్వ పాఠశాలలో అరకొర వసతులు, వెలుతురులేమి, ఇరుకుగదులతో విద్యార్థులకు రోజూ అవస్థలే. జగ్గంపేట మండలం కాండ్రేగుల ప్రభుత్వ పాఠశాల ఉన్నత పాఠశాల నుంచి హైస్కూల్‌గా ఉన్నతీకరణ చెందినా, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దానికనుగుణంగా తరగతి గదులు పెరగలేదు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకేచోట విద్యాబోధన చేస్తున్న పరిస్థితి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు లేకపోవడంతో వరండా, రేకుల షెడ్డు, చెట్ల కింద బోధన కొనసాగుతోంది. ఎండలు, వర్షాలు కురుస్తున్న సమయంలో వీరు ఉన్న గదుల్లోనే సర్దుకోవాల్సిన పరిస్థితి.

వరండాల్లో బోధన

2018లో ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ చెందింది. అప్పటివరకు 7వ తరగతి వరకు పరిమితమైన పాఠశాలలో పది వరకు బోధన జరగడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. స్థాయి పెరగడంతో సుమారు 400 మంది విద్యార్థుల వరకు ఇక్కడ ఉండేవారు. గదుల కొరతతో ఏటా సంఖ్య తగ్గుతూ వస్తుంది. ప్రస్తుతం ప్రాథమిక 1నుంచి 5వరకు 52 మంది విద్యార్థులు ఉండగా ఉన్నత పాఠశాల 6 నుంచి 10వ తరగతి వరకు 165 మంది వెరసి 217 మంది ఉన్నారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక 13 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. గదుల కొరత దృష్ట్యా ఉన్నతపాఠశాల విద్యార్థులకు 2 వరండాలు, 3 తరగతి గదులు, ప్రాథమిక 2 వరండాలు, 2 గదుల్లో బోధన కొనసాగుతోంది.

మూడేళ్లుగా పునాది దశలోనే..

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గత ప్రభుత్వం 'నాడు-నేడు'లో ఏడు అదనపు గదులు నిర్మించేందుకు రూ.84 లక్షలతో అంచనా వేశారు. రూ.23 లక్షలు మాత్రమే విడుదల కావడంతో పునాది దశ దగ్గర పనులు ఆగిపోయాయి. గుత్తేదారుల జాప్యం, నిధులలేమితో పనులు నిలిచాయి.

అసంపూర్తిగా అదనపు గదుల నిర్మాణం

కాండ్రేగుల హైస్కూల్‌లో వెలుతురులేని గదిలో విద్యార్థులు

పరిస్థితిని వివరించాం

పాఠశాలలో గదుల కొరత విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించాం. ఇటీవల విద్యాకమిటీ ఛైర్మన్, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు కలిసి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు సమస్యను వివరించగా ఎస్ఎస్ఏ ప్రాజెక్టు ఆఫీసర్‌తో మాట్లాడారు. గదుల కొరత, విద్యార్థుల ఇబ్బందులను వివరించాం. త్వరలోనే నిధులు విడుదల చేస్తామన్నారు.

- మారిశెట్టి నాగేశ్వరరావు, హెచ్ఎం, కాండ్రేగుల

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తీయించరూ..!

సమస్య: మండలంలోని శృంగవృక్షం పాత పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న మురుగు కాలువలు పూడికతో నిండి ఉన్నాయి. పూడిక తీయించాలి. - ప్రసాద్, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువల్లో పూడిక తీయిస్తాం. - ప్రేమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తొండంగి

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యతోనే ఉన్నత అవకాశాలు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య కళాశాలల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అన్నారు. సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నూతన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శేషారెడ్డి

ఎలక్ట్రిక్ వాహనం దగ్ధం

తుని పట్టణం, న్యూస్‌టుడే: గవరపేటలోని ఓ ఇంటి వరండాలో ఉంచిన ఎలక్ట్రిక్ బైక్ గురువారం రాత్రి దగ్ధమైంది. ఛార్జింగ్‌కు ఉంచిన బైక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆందోళనకు గురయ్యారు. తక్షణం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారి రాముడు, సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. రూ.57 వేలు పెట్టి మూడేళ్ల కిందట ఈ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసినట్లు బాధితుడు లక్ష్మణరావు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న ఆయిల్ స్వాధీనం

శంఖవరం, న్యూస్‌టుడే: కత్తిపూడి జాతీయ రహదారి శివారున గురువారం ప్రత్యేక పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుని అన్నవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై అన్నవరం ఎస్సై శ్రీహరిబాబుని వివరణ కోరగా ప్రత్యేక బృందాలు తనిఖీల్లో సుమారు 9 వేల లీటర్ల ఆయిల్ స్వాధీనం చేసుకున్నారని పరిశీలించిన తరువాత పూర్తి వివరాలు శుక్రవారం వెల్లడిస్తామన్నారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

తుని, న్యూస్‌టుడే: భర్త తనను వేధిస్తున్నాడని ఓ వివాహిత ఫిర్యాదు చేసినట్లు ఎస్సై జె.విజయబాబు తెలిపారు. వీరవరపుపేటకు చెందిన డి.కుమారికి నాగేశ్వరరావుతో 12 ఏళ్ల కిందట వివాహం కాగా, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. అయితే తరచూ భర్త తనను హింసిస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

కాకినాడ జిల్లా, తుని మండలం, తుని పట్టణం, తుని మున్సిపాల్టీ, తేనెవారి వీధి వాస్తవ్యులు కర్రి శివ, S/o రాఘవులు గార్కి చెందిన అదే గ్రామం డో.నెం. 1-66-12, సర్వే నెం. 152 నందుగల 70.77 చ॥గ॥ స్థలంలో గల ఇంటికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 734/2005, ది. 2-7-2025న ఇల్లు మారుతుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

కర్రి శివ
తుని, Cell: 94923 33353

త్రిముఖ చర్చలు: డీకే శివకుమార్, సుర్జేవాలాతో సిద్ధు

రగడ.. టీకప్పులో తుపానేనా!

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారనే అంచనాలు నిజమేనా? మరోవైపు సంక్షేమం, అభివృద్ధి పనులను కొనసాగిస్తున్న సిద్ధును ఎందుకు మార్చాలని ఆయన వర్గానికి చెందిన నేతలు ప్రశ్నిస్తున్నారు. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు నవంబరు నాటికి తప్పవని ఆశావహులు ఉవ్విళ్లూరుతున్నారు. 'ఐదేళ్లూ నేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతా'నని సిద్ధు చేసిన వ్యాఖ్యల అనంతరం 'నా ప్రార్థనలు ఫలించాయి.. ఫలితం కోసం వేచి చూస్తున్నా' అని శివుడు ప్రకటించి ఇటీవలే వరుసగా ఆలయాలను చుట్టి వచ్చారు. భాషా ప్రాతిపదికన కర్ణాటక రాష్ట్రం అవతరించిన అనంతరం ఎక్కువ రోజులు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన రికార్డు దేవరాజు అరసు పేరిట ఉంది. ఆయన కన్నా కనీసం ఒక రోజు అధికంగా పాలన కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధు కోరారని డీకే వర్గానికి చెందిన నేతలు తాజాగా ప్రచారం చేస్తున్నారు. పాలన గాడితప్పకుండా 'మార్పు'విషయాన్ని రహస్యంగా ఉంచుతున్నారని కీలక నేతలు భావిస్తున్నారు. పార్టీలో పరిస్థితి నానాటికీ అదుపు తప్పుతుందని భావించిన పార్టీ అధిష్ఠానం కర్ణాటక వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సింగ్ సుర్జేవాలాను బెంగళూరుకు పంపించింది. వరుసగా మంత్రులు, ఎమ్మెల్యేలతో దశల వారీగా ఆయన సమావేశమయ్యారు. అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు మళ్లీ 'ఆపరేషన్ కమల'ను తెరపైకి తీసుకువచ్చారని విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ యత్నాళ్ బాంబు పేల్చారు. కాంగ్రెస్ నుంచి 55 మంది ఎమ్మెల్యేలకు వల వేసే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలోనే ప్రభుత్వం పతనం అవుతుందని వ్యాఖ్యలు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో వరుస సమావేశాల అనంతరం సిద్ధు, శివునితో సింగ్ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీలో నేతల మధ్య పొరపొచ్చాలు లేకుండా సంయమనంతో వ్యవహరించాలని వారికి సూచించడంతో ప్రస్తుతం అంతా ప్రశాంతమనే భావిస్తున్నారు.

మహానగరిలో పంచతంత్రం!

● మంత్రి మండలి కీలక నిర్ణయం ● ఆర్‌సీబీపై కేసు నమోదుకు చర్య

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బెంగళూరు మహానగర పాలికెను ఐదు విభాగాలుగా విభజించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పలికింది. పాలికె ఎన్నికలకు సమయం ముంచుకొస్తున్న వేళ ఈ నిర్ణయం కొత్త చర్చకు ఊతమిచ్చింది. రాజధానిని ఐదు పాలికెలుగా విభజించడం ద్వారా మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఇటీవల చిన్నస్వామి క్రికెట్ మైదానం వద్ద తొక్కిసలాట ఘటనకు బెంగళూరు రాయల్ చాలెంజర్స్‌ను బాధ్యునిగా చేస్తూ క్రిమినల్ కేసు నమోదు చేయాలన్న అంశంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో జరిగిన సమావేశంలో చర్చించారు. ఆర్‌సీబీ జట్టు యాజమాన్యం పోలీసులను తమ సేవకులుగా భావించి పలు సొంత నిర్ణయాలు తీసుకోవడంతోనే ఆనాడు తొక్కిసలాట జరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు. జస్టిస్ జాన్ మైఖేల్ కున్హా ఇచ్చిన నివేదికపై మంత్రులతో కలిసి సీఎం చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి హెచ్‌కే పాటిల్ విలేకరులకు వివరాలు వెల్లడించారు.

రాజధానిపై రాజకీయమేఘాలు కమ్ముకున్నాయా.. అన్నట్లు గురువారం ఆకాశం మేఘావృతం

బెంగళూరు పాలికె ప్రధాన కార్యాలయం

● బెంగళూరు నగరంలో సంస్కరించిన వ్యర్థ జలాలను కోలారు, చిక్కబళ్లాపుర జిల్లాల పరిధిలో చింతామణికి సమీపంలోని 126 చెరువులను నింపేందుకు, ఐదేళ్ల పాటు నిర్వహణకు రూ.128 కోట్లను విడుదల చేసేందుకు మంత్రివర్గం ఆమోదం పలికిందన్నారు. కిత్తూరులో థీమ్ పార్కు నిర్మాణానికి రూ.30 కోట్లు, చిక్కబళ్లాపుర జిల్లాలో మండికల్లు సమీపంలోని యరమారేనహళ్లి గ్రామంలో 5.23 ఎకరాల భూమిని 'అక్షయ పాత్ర' వంటగది నిర్మాణానికి కేటాయింపు, దొడ్డబళ్లాపుర తాలూకా వీరభద్రన పాళ్యలో 15 గుంటల పోరంబోకు భూమిని కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి, గ్రేటర్ బెంగళూరు పరిధిలో నివేశనాలకు ఏ ఖాతా, బీ ఖాతాలను కేటాయించే అంశానికి ఆమోదం లభించింది. చట్టవ్యతిరేకంగా, నిబంధనలు అతిక్రమించి ఇళ్లను, భవంతులను నిర్మించకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పాటిల్ చెప్పారు. భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానించామన్నారు.

● రాయచూరు తాలూకాలో కొత్తగా జౌళి పార్కు ఏర్పాటు, అభివృద్ధికి రూ.24.50 కోట్లు విడుదల చేసేందుకు మంత్రివర్గం సమ్మతించింది. జిల్లా ఖనిజ ట్రస్టు చట్టం సవరణ నియమాలపై సమగ్రంగా చర్చించామని పాటిల్ తెలిపారు. సాంకేతిక అంశాలపై వివరాలు పూర్తిగా అందుబాటులోకి రాకపోవడంతో మరోసారి దీన్ని చర్చిస్తామన్నారు. అణు విద్యుత్తు ఉత్పాదన కేంద్రాల ఏర్పాటుకు సూచనప్రాయంగా ఆమోదం పలికామన్నారు. ఎన్‌టీపీసీ గుర్తించిన స్థలాలను మొదట పరిశీలిస్తామని తెలిపారు. అధ్యయనం అనంతరమే వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ఎన్‌టీపీసీ కొప్పళ, రాయచూరు, విజయపుర జిల్లాల్లో కొన్ని స్థలాలను చూపించిందన్నారు. ఆయుశ్, ఆయుర్వేదం, సిద్ధ, యునాని ఔషధాలను మరింత ఎక్కువగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పరీక్ష ప్రయోగాలయాలు, ఆహార సురక్షత, ఔషధ పాలన విభాగాలను విలీనం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ కళాశాలల్లో సహాయక ఆచార్యుల నియామకంలో వెనుకబడిన వర్గాల కోటాను మొదట పరిగణనలోకి తీసుకుంటూనే, ఉర్దూ బోధకుల నియామకాలను పూర్తి చేస్తామన్నారు. న్యాయ విజ్ఞాన ప్రయోగశాలల 32 డైరెక్టరేట్లకు అవసరమైన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాలను కొనుగోలు చేసి అందించేందుకు మంత్రివర్గం ఆమోదం పలికిందని వివరించారు. క్రిమినల్ చట్టాల సవరణను ఉపసంహరించుకోవడం, హానగల్ తాలూకా యళవట్టి గ్రామంలో 28.3 ఎకరాల విస్తీర్ణంలో మామిడి, ఇతర ఉద్యాన పంటల ఉత్పత్తుల నిర్వహణ, సేకరణతో ప్రైవేటు సంస్థల సహకారంతో రూ. 23.5 కోట్ల ఖర్చుతో ఫుడ్ పార్కు పార్కు ఏర్పాటు చేస్తామన్నారు.

విజయేంద్ర కుర్చీకే ఎసరు: సిద్ధు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : 'మల్లికార్జున ఖర్గేను ప్రధాని చేయాలి..' అంటూ తనకు సలహా ఇచ్చిన భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర తీరును ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తూర్పారబట్టారు. 'నీ కుర్చీ నాలుగు కాళ్లను సురక్షితంగా ఉంచుకోలేకపోతున్నావ్. కాంగ్రెస్‌లో ఎవరు ప్రధాని అభ్యర్థో సలహాలు ఇవ్వడం నీ అజ్ఞానానికి నిదర్శనం. ఆత్మవంచన, దురహంకారాన్ని నీ మాటలు సూచిస్తున్నాయి' అంటూ మాటల తూటాలు పేల్చారు. విజయేంద్రకు చదివే అలవాటు ఉంటే.. ఈ దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితులు, అల్పసంఖ్యాకులతో భాజపా ఏ సమయంలో ఎలా వ్యవహరించిందో చరిత్ర చదివి తెలుసుకోవాలని హితవు పలికారు. బండారు లక్ష్మణ్ అనే దళిత నాయకుడ్ని జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన అనంతరం ఆయనపై అవినీతి ఆరోపణలు చేసి కారాగారానికి పంపించడం, అదే వేదనతో ఆయన మరణించేలా చేసింది మీ పార్టీ నేతలే అని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేశామని మురిసిపోతున్న మీరు ఆమెకు ప్రధానిగా అవకాశం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేయడమే తమ సాధన అని చెప్పుకొంటున్న మీ పార్టీ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క ముస్లిం నాయకుడికైనా ఎందుకు అవకాశం ఇవ్వలేదో మీ పార్టీ పెద్దలను అడిగి చెప్పాలని సవాల్ చేశారు. వెనుకబడిన వర్గాలకు చెందిన నాయకులతో మీ అధిష్ఠానం ఎలా వ్యవహరిస్తుందో మాజీ ముఖ్యమంత్రి ఎస్.బంగారప్ప సన్నిహితులు ఎవరిని అడిగినా తెలుస్తుందన్నారు. బంగారప్ప రాజకీయ జీవితాన్ని మీ తండ్రి యడియూరప్ప అంతం చేస్తే.. కుమార బంగారప్ప రాజకీయ జీవితాన్ని మీరు పాడు చేస్తున్నారని విమర్శించారు. కుమార బంగారప్ప మీపై చేస్తున్న ఆరోపణలకు ఇప్పటి వరకు బదులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బంగారప్ప అయినా, నరేంద్ర మోదీ అయినా కుల వ్యవస్థ ఆధారిత హిందుత్వపు అజెండాకు తలొగ్గి ఉంటేనే మనుగడ ఉన్నట్లుగా గుర్తించాలన్నారు. ఈ విషయం మోదీకీ తెలిసే ఉంటుందని అన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలపై అంత అక్కర, బాధ్యత ఉంటే మీ అధ్యక్షుడి స్థానాన్ని ఒక దళిత నాయకుడికి వదిలిపెట్టాలని సవాల్ విసిరారు. అలా చెప్పేందుకు మీకు నోట మాట రాకపోతే, మీ స్థానంలో, మీకు ఆత్మీయుడు గోవింద కారజోళకు అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించారు. గోవింద కారజోళ ఉత్తమ వ్యక్తి అని, పాలన సామర్థ్యం చక్కగా ఉందని తనకు తెలుసన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే కారజోళ ముఖ్యమంత్రి అభ్యర్థి అని ముందుగా ప్రకటిస్తారా అని సవాలు విసిరారు.

సిద్ధరామయ్య

కొవిడ్ అక్రమాలపై దర్యాప్తునకు ఆదేశం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కొవిడ్ సమయంలో ఔషధాలు, వైద్య పరికరాల కొనుగోలులో నిబంధనలు ఉల్లంఘించిన 28 మంది బెంగళూరు పాలికె అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని జస్టిస్ కున్హా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిలో అధికారులు, వైద్యులు, అకౌంటెంట్ విభాగాలకు చెందిన సిబ్బంది ఉన్నారు. న్యాయమూర్తి సిఫార్సుతో వారికి నోటీసులు జారీ చేశామని మంత్రి శరణు ప్రకాశ్ పాటిల్ తెలిపారు. వారి నుంచి వివరణ వచ్చిన అనంతరం శాఖాపరమైన దర్యాప్తు ఉంటుందన్నారు. కొవిడ్ సమయంలో ఔషధాలు, పరికరాలు సరఫరా చేసిన 15 సంస్థలకు అదనంగా రూ.13 కోట్లు చెల్లించినట్లు గుర్తించామన్నారు. ఆ నగదును వెనక్కు తిరిగి ఇవ్వాలని నోటీసులు ఇచ్చామని ఆయన వివరించారు.

దర్శన్ కేసు విచారణ వాయిదా

నటుడు దర్శన్

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి (33) హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రా గౌడతో కలిసి ఏడుగురికి ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన బెయిలు రద్దు చేయాలని నగర పోలీసులు సర్వోన్నత న్యాయస్థానంలో వేసుకున్న అర్జీ విచారణ 22వ తేదీకి వాయిదా పడింది. హత్య కేసులో 17 మంది నిందితులు కారాగారంలో ఆరు నెలలకు పైగా ఉన్నారు. దశల వారీగా వారికి బెయిలు లభించింది. వారిలో ప్రధాన నిందితులకు ఇచ్చిన బెయిలు రద్దు చేయాలని కోరుతూ పోలీసులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇప్పటి నిర్వహించిన విచారణ, దర్యాప్తు తదితర వివరాలను తదుపరి వాయిదా సమయంలో దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. బెయిలుపై బయటకు వచ్చిన అనంతరం దర్శన్ తన 'డెవిల్' సినిమా చిత్రీకరణలో పాల్గొన్నారు. మిగిలిన 20 శాతం చిత్రీకరణకు ఐరోపా దేశాలకు వెళ్లేందుకు అనుమతి లభించకపోవడంతో థాయిల్యాండ్‌కు వెళ్లారు. ఈ నెల చివరి వారం వరకు విదేశాల్లో చిత్రీకరణకు వెళ్లేందుకు దిగువ న్యాయస్థానం ఇప్పటికే అనుమతించింది.

కుమారస్వామికి ఊరట

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బిడది సమీపంలోని కేతగానహళ్లిలో తన వ్యవసాయ క్షేత్రం కోసం 14 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామిపై నమోదైన కేసు విచారణకు సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. కేసు విచారణ కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు దళాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తనను వేధించేందుకు ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నట్లు ఆరోపిస్తూ కుమారస్వామి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తదుపరి ఆదేశాల వరకు విచారణపై స్టే ఇవ్వడంతో పాటు దర్యాప్తునకు సంబంధించి అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం, సమాజ పరివర్తన సముదాయానికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ప్రసన్న బి.వర్లె పీఠం ముందు కుమారస్వామి తరఫున సీనియరు న్యాయవాది సీఏ సుందరం, సమాజ పరివర్తన సముదాయం తరఫున ప్రశాంత్ భూషణ్ కేసు వాదించారు.



తీరం.. అతలాకుతలం

భారీ వర్షాలకు ఇక్కట్లు

హారంగి జలాశయం నుంచి ఉరకలు పరుగులు పెడుతున్న కావేరి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తీర ప్రాంత జిల్లాలతో పాటు కొడగు, చిక్కమగళూరు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. పొలాలు, వాగులు ఏకమయ్యాయి. పలు నదులు జోరుగా ప్రవహిస్తుండడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న వారిని జిల్లాల యంత్రాంగం సురక్షిత ప్రాంతానికి తరలించింది. మంగళూరు- బెంగళూరు జాతీయ రహదారి కడబ సమీప నెల్యాది వద్ద గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడ్డాయి. రెండు వైపులా రాకపోకలకు అవకాశం లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలకు వాహన సంచారాన్ని మళ్లించారు. జాతీయ రహదారి- 75పై కొక్రాడి సమీపాన కొండ చరియలు విరిగి పడ్డాయి. పనులు చేస్తున్న సమయంలో కొండ చరియలు జారి పడకుండా జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రతిసారీ ఈ తరహా సమస్య ఎదురవుతున్నట్లు స్థానికులు తప్పుబట్టారు. దక్షిణ కన్నడ జిల్లాలోని అంగన్‌వాడీలు, అన్ని విద్యాసంస్థలకు జిల్లాధికారి దర్శన్ గురువారం సెలవు ప్రకటించారు. కొడగు, చిక్కమగళూరు జిల్లాల్లోని కొన్ని తాలూకాల్లోనూ విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, ఉడుపి జిల్లాల అధికారులు నిఘా వహించారు. పర్యాటకులు బీచ్‌లు, నదీ తీరాలు, వాగుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరికలు చేశారు. ప్రతి తాలూకాల్లో సహాయవాణి, గంజి కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం వరకు అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు ప్రకటించారు. మంగళూరులో ఆర్యసమాజ రోడ్డు, బట్టగుడ్డె, పంప్‌వెల్, మాలెమార్, కావూరు, ఉల్లాసనగర, కొట్టార చౌకీ తదితర ప్రదేశాల్లో వర్షంతో జరిగిన విపత్తును అధికారులతో కలిసి జిల్లాధికారి దర్శన్ పరిశీలించారు. ఉత్తర కన్నడ జిల్లాలో బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన వర్షం గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. పలు తాలూకాల్లో విద్యా సంస్థలకు జిల్లాధికారి లక్ష్మీ ప్రియ సెలవు ప్రకటించారు. జలాశయాలు అన్నీ జలకళను సంతరించుకున్నాయి. ఇన్‌ఫ్లోకు అనుగుణంగా ఆయా జలాశాయాల గేట్లు తెరచి నీటిని బయటకు విడుదల చేస్తున్నామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

బెంగళూరు- మంగళూరు జాతీయ రహదారిపై కడబ సమీపాన విరిగిపడిన కొండ చరియలు

కార్వార సమీపంలో కురుస్తున్న భారీ వర్షంలో వెళుతున్న వాహనాలు

దక్షిణ కన్నడ జిల్లా పడుబిద్రె సమీప పాదగట్టెలో నీటిపాలైన 24 కుటుంబాల వారికి రక్ష

బసవరాజ్‌కు తాఖీదులు

భైరతి బసవరాజ్

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో బిక్లు శివ అలియాస్ శివప్రకాశ్ అనే రౌడీషీటర్ హత్య కేసులో విచారణకు హాజరు కావాలని కేఆర్‌పురం ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌కు భారతీనగర ఠాణా పోలీసులు గురువారం తాఖీదులు జారీ చేశారు. హత్య కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు ఠాణాలో లొంగిపోయారు. మీరు కూడా విచారణకు హాజరు కావాలని భైరతికి నోటీసులు జారీ చేశామని పోలీసులు తెలిపారు. కేసు రద్దు చేయాలని ఉన్నత న్యాయస్థానంలో ఆయన అర్జీ వేసుకున్నారు. న్యాయవాదితో కలిసి త్వరలో విచారణకు హాజరవుతానని బసవరాజ్ తెలిపారు. ఇప్పటి వరకు తనపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవని, ఇప్పుడు కేసు నమోదు కావడం వెనుక కుట్ర ఉందని అనుమానిస్తున్నానని చెప్పారు.

ఫోన్ చూడొద్దంటే.. ఆత్మహత్య

కార్వార, న్యూస్‌టుడే : చరవాణితో కాలక్షేపం చేయకుండా చదువుకోవాలని తల్లిదండ్రులు చెప్పడంతో వ్యధకు గురైన ఓంకదం (13) అనే ఏడో తరగతి విద్యార్థి గురువారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. హళియాళ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాలుడికి తండ్రి మనోహర్ చెప్పిన హితవచనాలు రుచించలేదు. ఇదే విషయంలో తల్లిదండ్రులు మందలించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. హళియాళ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విద్యుత్తు దీపాల వెలుగులో మైసూరు రాజమందిరం

స్వచ్ఛ రాజసం!

మైసూరు, న్యూస్‌టుడే : భారతదేశంలో అత్యంత పరిశుభ్రమైన నగరిగా మైసూరు మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, చత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్ నిలిచాయి. మూడు నుంచి పది లక్షల జనాభా ఉన్న నగరాల విభాగంలో మైసూరు మూడో స్థానం దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం 2024-25వ ఏడాదికి స్వచ్ఛ సర్వేక్షణ పురస్కారాల జాబితాను తాజాగా విడుదల చేసింది. ఇండోర్ వరుసగా ఎనిమిదో సారి దేశంలోని అత్యంత స్వచ్ఛ నగరంగా ఎంపికైంది. సరిగ్గా దశాబ్దం కిందట ఈ సర్వేక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తొలి ఏడాది మైసూరు తొలి స్థానాన్ని దక్కించుకోవడం ప్రస్తావనార్హం. మళ్లీ ఆ ఘనత సాధన దిశగా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

రన్యారావుకు కష్టకాలం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : దుబాయ్ నుంచి అక్రమంగా బంగారాన్ని తీసుకువస్తూ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు దొరికిపోయిన కన్నడ నటి రన్యారావుకు బెయిలు ఇవ్వడం సాధ్యం కాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆమెపై 'కన్సర్వేషన్ ఆఫ్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ స్మగ్లింగ్ యాక్టివిటీస్ యాక్ట్' (కొఫెపోసా) కింద కేసు నమోదైన నేపథ్యంలో దిగువ న్యాయస్థానం ఇచ్చిన బెయిలును రద్దు చేయాలని డీఆర్‌ఐఏ అధికారులు కోరగా, ఉన్నత న్యాయస్థానం ఇప్పటికే అనుమతించింది. ఆ చట్టం కింద ఆమె కారాగారంలో ఉందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి 2న రాత్రి దుబాయ్ నుంచి వచ్చిన ఆమె నుంచి రూ.12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని అధికారులు జప్తు చేసుకున్న విషయం తెలిసిందే.

భార్యను హత్య చేసిన భర్త

మంగళూరు, న్యూస్‌టుడే : చిన్న విషయానికే భార్యపై కత్తితో దాడి చేసి హత్య చేసిన రఫీక్ (42) అనే వ్యక్తిని ఉప్పినంగడి ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. భర్త చేతిలో హతమైన గృహిణిని జీనత్ (40)గా గుర్తించారు. తెక్కారు గ్రామంలోని బాజారు అనే ప్రాంతంలో గత 18 ఏళ్ల నుంచి ఈ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. గురువారం ఉదయం భార్యతో గొడవ పెట్టుకుని కత్తితో పొడిచాడు. బాధితురాలిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గం మధ్యలో మరణించారు.

చాముండి.. కనకరథ సంబరం!

రథం లాగుతున్న యదువీర్, ప్రమోదా దేవి, జీటీ దేవగౌడ

మైసూరు, న్యూస్‌టుడే : చాముండేశ్వరి అమ్మవారి ప్రత్యేక పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని బంగారు రథంలో ఉంచి రాజవంశస్థుడు యదువీర్, రాజమాత ప్రమోదా దేవి, మాజీ మంత్రి జీటీ దేవేగౌడ, చాముండి బెట్ట ప్రాధికార కార్యదర్శి రూప కొంత దూరం లాగారు. అనంతరం పల్లకీలో ఉంచి బెట్టపై వీధుల్లో ప్రధాన అర్చకుడు శశిధర్ దీక్షిత్ నేతృత్వంలో ఊరేగించారు. జైదుర్గ, జై చాముండేశ్వరి అని నినాదాలు చేస్తూ భక్తులు అడుగులు వేశారు. నేడు (శుక్ర) ఆషాఢ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని ఎక్కువ మంది భక్తులు కొండకు తరలి వస్తారని అంచనా వేశారు. రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని చాముండి బెట్ట అభివృద్ధి ప్రాధికార ప్రతినిధులు తెలిపారు.

అమ్మవారి ఉత్సవమూర్తికి పూజ చేస్తున్న ప్రధాన అర్చకుడు

జంబూసవారీలో పాల్గొనే ఏనుగుల గుంపు

జంబూసవారీ ఏనుగులకు పరీక్ష

మైసూరు, న్యూస్‌టుడే : జంబూ సవారీలో పాల్గొనేందుకు 30 ఏనుగులను పరిశీలించి, వైద్య పరీక్షలను చేయించే ప్రక్రియ చురుకుగా కొనసాగిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మత్తిగోడు, దుబారె, బళ్లె, రాంపుర ఏనుగుల శిబిరంలోని ఆడ ఏనుగులు గర్భం ధరించాయా లేదా అనే వైద్య పరీక్షలు, మగ ఏనుగులకు ఆరోగ్య పరీక్షలు, పటుత్వంపై పరీక్షలు చేయిస్తున్నారు. జంబూసవారీకి వచ్చిన లక్ష్మి అనే ఆడ ఏనుగు 2022లో ఒక మగ ఏనుగుకు జన్మనిచ్చింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా గర్భధారణ పరీక్షలు చేయిస్తున్నామని వన్యప్రాణుల విభాగం డీసీఎఫ్ డాక్టర్ ఐబీ ప్రభుగౌడ తెలిపారు. ఏనుగుల మూత్రం, లద్దెను సీసీఎంబీ ప్రయోగశాలకు పంపించామన్నారు. నివేదిక వచ్చిన వెంటనే వాటిలో 14 ఏనుగులను మావటీల సాయంతో రాచనగరికి పంపిస్తామని వెల్లడించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

సుర్జేవాలా ఓ నియంత

● మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరాములు

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అనేది ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యుడు సుర్జేవాలా ముఖ్యమంత్రిలా, నియంతలాగా మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్నారని మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. గురువారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోమాలో ఉంది.. సీఎం సిద్ధరామయ్య ఐసీయూలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బీఎంసీఆర్‌సీ ఆసుపత్రిగా మారింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చేతిలో కీలుబొమ్మగా మారారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి స్వరం తగ్గించారు. ప్రభుత్వం బతికే ఉందా? లేదా? అనే అనుమానం వస్తోందన్నారు.

రెడ్డితో శత్రుత్వం లేదు: గాలి జనార్దన్‌రెడ్డితో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు. రాజకీయంగా కార్యక్రమాలు జరిగినంత కాలంలో మేమిద్దరం ఒకే వేదికపై కనిపిస్తామన్నారు. మా ఇద్దరి మధ్య శత్రుత్వం ఉంటే పార్టీ అధిష్ఠానం పిలిపించి మాట్లాడుతుందన్నారు. బళ్లారితో పాటు కల్యాణ కర్ణాటకలో ఇష్టారాజ్యంగా పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్ ఆడిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయి. పోలీస్ శాఖ పూర్తిగా విఫలమైంది. బళ్లారి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ముగింపు పనులకు ప్రభుత్వం రూ.40 కోట్లు విడుదల చేయడం లేదన్నారు. జిల్లా అభివృద్ధిపై జిల్లా బాధ్య మంత్రి జమీర్ పట్టించుకోవడం లేదన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు బెంగళూరుకే పరిమితమయ్యారని ఆరోపించారు. బళ్లారి నగర నడిబొడ్డున ఉన్న గడిగి చెన్నప్ప కూడలికి ప్రత్యేక చరిత్ర ఉంది. దీనికి సువర్ణ అని నామకరణం చేశారని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

జీతాలు అందడం లేదు: వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి జీతాలు అందడం లేదు. గుత్తేదారులకు నిధులు విడుదల చేయడం లేదు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన శక్తిని నిరూపించుకోవడానికి మైసూరులో కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. బిహార్‌లో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓబీసీ ఓటు బ్యాంకు కోసం సిద్ధరామయ్యను ఓబీసీ నేతగా కాంగ్రెస్ పార్టీ వాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. బిహార్ ఎన్నికల తర్వాత సిద్ధరామయ్య ఓబీసీ నేత, ముఖ్యమంత్రి పీఠం ఊడిపోతుందన్నారు.

తల్లులూ ఆరోగ్యం జాగ్రత్త

మొక్కకు నీరుపోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రసూతి నిపుణుడు డాక్టర్ చంద్రమోహన్

హొసపేటె, న్యూస్‌టుడే: పిల్లల పెంపకంలో తల్లులది గురుతరమైన బాధ్యత అని మాతా శిశు ఆసుపత్రి ప్రసూతి నిపుణుడు డాక్టర్ చంద్ర మోహన్ పేర్కొన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సాధికారత శాఖ, స్థానిక సాధ్య ట్రస్టు, వైద్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జయప్రకాశ్ భవన్‌లో పిల్లల పెంపకంపై తల్లుల కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గర్భం దాల్చిన మహిళ అప్పటి నుంచి తన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. పూటకి సరిగ్గా పౌష్టికాహారం తినాలని సూచించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, ఆ ప్రభావం కడుపులోని బిడ్డపైన పడుతుందని హెచ్చరించారు. నెలకోసారి రక్త పోటు, బిడ్డ ఆరోగ్యాన్ని పరీక్షలు చేయించుకోవాలన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటే పండంటి బిడ్డ పుడుతుందని పేర్కొన్నారు. మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పలు లోపాలతో పిల్లలు దివ్యాంగులుగా, బుద్ధిమాంద్యులుగా పుడతారన్నారు. సాధ్యట్రస్టు నిర్వాహకురాలు ఆరతి, దివ్యాంగులు, వృద్ధుల సాధికారత శాఖ అధికారి రామాంజనేయులు, సరస్వతి, హులిగెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూలి పసికందు మృతి

● నలుగురికి గాయాలు

హెబ్బాళలో కూలిన ఇల్లు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా గంగావతి తాలూకా ఢణాపుర గ్రామ పంచాయతీ పరిధి హెబ్బాళ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఇల్లు కూలి 18 నెలల పసికందు మృతి చెందింది. బుధవారం మధ్యాహ్నం, రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని దళిత కాలనీలోని దురుగమ్మ ఇల్లు కూలింది. ఈ ఘటనలో దురుగమ్మ మనవరాలు ప్రశాంతి మృతి చెందగా దురుగమ్మ, హనుమంతి, హుసేనప్ప, భీమప్పలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం గంగావతి ఆసుపత్రికి తరలించారు. సింధనూరు తాలూకా అమరాపుర గ్రామంలో ఉండే హనుమంతి మొహర్రంకు 18 నెలల కుమార్తె ప్రశాంతితో పాటు హెబ్బాళలోని తల్లి ఇంటికి వచ్చింది. విషయం తెలిసి ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాల అనుష్ఠాన సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీసు అధికారులు గురువారం ఉదయం గ్రామానికి చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి పరిహారం అందించే ఏర్పాటు చేస్తామని రెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

బాధితులను పరామర్శిస్తున్న రెడ్డి శ్రీనివాస్, అధికారులు

పాలనాధికారి పొలం బాట

మెతగల్ గ్రామంలో ఉద్యానపంటలు పరిశీలిస్తున్న పాలనాధికారి సురేశ్ ఇట్నాళ

గంగావతి, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా పాలనాధికారి సురేశ్ ఇట్నాళ గురువారం పొలంబాట పట్టారు. పండ్లతోటలు, శుద్ధీకరణ కేంద్రాలను పరిశీలించారు. మెతగల్ గ్రామంలో నబార్డ్ పథకం కింద నిర్మిస్తున్న పండ్ల శుద్ధీకరణ కేంద్రం పనులను వీక్షించారు. యలబుర్గా తాలూకా మాటలదిన్నిలో ఉపాధి హామీ, రైతువికాస్, కృషి హొండ పథకాల అమలుపై రైతుల నుంచి సమాచారం సేకరించారు. సేంద్రియ రైతు బసయ్య హిరేమఠకు చెందిన మునగాకు శుద్ధీకరణ కేంద్రం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుష్టగి తాలూకా బ్యాళిహాళలో పకృతి వ్యవసాయం చేస్తున్న రైతు దేవేంద్రప్ప బళూటగి అనుభవాలు పంచుకున్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు టీఎస్ రుద్రేశప్ప, ఉప సంచాలకుడు ఎల్ సిద్దేశ్వర, మత్స్యశాఖ ఉప సంచాలకుడు శ్రీనివాస్ కులకర్ణి, వ్యవసాయ సాంకేతికత సంస్థ ఉపాధ్యక్షుడు వీరణ్ణ కమతర్, ఉద్యావనశాఖ ఉపసంచాలకుడు కృష్ణ ముక్కంద ఉన్నారు.

బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పిద్దాం

మాట్లాడుతున్న పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం డీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమితి సమావేశాన్ని డీసీ ప్రారంభించి మాట్లాడారు. పోలీసు అధికారులు గ్రామ సమావేశాల్లో అవగాహన కల్పించాలి. విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవీ పూర్వ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి. పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమశాఖ, వెనుకబడిన వర్గాల సంక్షేమ, అల్పసంఖ్యాకశాఖ, ఇతర హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై వివరించాలని ఆదేశించారు. జిల్లాలో బేటీ బచావో-బేటీ పడావో పథకాన్ని మరింత సమర్థమంతంగా అమలు చేయడానికి లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న తాలూకాలు, గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో పెరుగుదల మందగించడం, బరువు తక్కువగా ఉండటం, పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణ కోసం మహిళ-శిశు అభివృద్ధిశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో అనాథలు, నిరాశ్రయులైన మహిళలు, పోలీస్ కస్టడీలో నమోదు చేసుకున్న మహిళలు ఆశ్రయం పొందేందుకు రాష్ట్ర మహిళ గృహం ప్రారంభించారన్నారు. అక్కడ వసతులు కల్పించాలని సూచించారు. నగర డీఎస్పీ చంద్రకాంత నందారెడ్డి, అధికారులు రామకృష్ణ, నాగప్ప, వివిధశాఖాధికారులు పాల్గొన్నారు.

ఈడీ అధికారుల దాడులు

బెంగళూరు (రామమూర్తినగర): శుశ్రుతి సౌహార్ధ సహకార బ్యాంకులో రూ.వందల కోట్ల వంచన కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు రాజధాని నగరంలో గురువారం పది చోట్ల దాడులు నిర్వహించారు. బ్యాంకు శాఖలు, బ్యాంకు అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, ఇతర బోర్డు సభ్యుల నివాసాలు, కార్యాలయాలపై అధికారులు దాడిచేసి, సోదాలు నిర్వహించారు. అధిక వడ్డీ ఇస్తామని, ఎఫ్‌డీలపై సాలీనా 8 శాతం వడ్డీ ఇస్తామని పలువురితో పెద్ద మొత్తాల్లో మదుపు చేయించారు. అవధి మీరిన అనంతరమూ మదుపుదారులకు నగదు ఇవ్వకపోవడం, వడ్డీ ధరను ఒకేసారి 4 శాతానికి తగ్గించడంతో ఖాతాదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నగదు ఉపసంహరించుకునేందుకు వచ్చిన వారిని బోర్డు సభ్యులు బెదిరించిన ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు శ్రీనివాసమూర్తిని అరెస్టు చేయగా, ఆయన బెయిలుపై బయటకు వచ్చారు. కేసు దర్యాప్తును ప్రభుత్వం సీసీబీకి అప్పగించింది.

విద్యార్థులకు ఉపకార వేతనాల వితరణ

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: బెంగళూరు విజయనగర లయన్స్ క్లబ్ ప్రతినిధి వడ్డె గంగాధర రావు కోటయ్య క్యాంపులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 200 మంది విద్యార్థులకు గురువారం రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి తలా రూ.వెయ్యి ప్రోత్సాహకంగా అందించారు. మరళి బసవణ్ణ క్యాంపులోని బొబ్బా రామచంద్రరావు ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులకు రాత పుస్తకాలు అందించారు. 8, 9, 10 తరగతుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురికి వరుసగా రూ.2500, రూ.1500, రూ100 ఇచ్చారు. ప్రథమ, ద్వితీయ పీయూసీలో ఆర్ట్స్, కామర్స్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు తలా రూ.2500, రూ.1500, రూ.1000 అందించారు. క్యాంపులోని అంగన్‌వాడీ కేంద్రంలోని 35 మంది పిల్లలకు పలకలు ఇచ్చారు. క్లబ్ ప్రతినిధులు లింగయ్య, జి.అన్నపూర్ణ, భైరేగౌడ తమ వంతుగా సాయం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సతీశ్ ఆదిత్య, కార్యదర్శి ఆనంద్, కోశాధికారి సుధేశ్ కుమార్, విజయ కుమార్, బొబ్బా సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ భట్ తదితరులు పాల్గొన్నారు.

కోటయ్యక్యాంపు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

మరళి బసవణ్ణ క్యాంపు పాఠశాలలో ఉపకార వేతనాలు, రాత పుస్తకాల పంపిణీ

వీధి కుక్కలను నియంత్రించాలని వినతి

మాన్వి: పట్టణంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకీ పెరిగిపోతోందని తక్షణ వీటిని నియంత్రించే చర్యలకు ఉపక్రమించాలని పునీత్‌రాజ్ కుమార్ అభిమానుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్ దేవమానెకు వినతిపత్రం అందించారు. వివిధ వార్డుల్లో విచ్చలవిడిగా సంచరిస్తూ చిన్నారులు, వృద్ధులపై దాడి చేస్తున్నాయన్నారు. ప్రజల రోడ్డుపై నడిచి వెళ్లాలంటేనే ప్రాణాలు గుప్పిట పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వీధి కుక్కల నియంత్రణకు తక్షణం కార్యాచరణను ప్రారంభించాలని కోరారు. పునీత్‌రాజ్ అభిమానుల సంఘం తాలూకా అధ్యక్షుడు రేణుకారాజ్, గౌరవాధ్యక్షుడు సాజీద్‌పాషా, వీరేశ్, వీరేశ్‌నాయక్, దుర్గప్ప, విశ్వనాథ్, వెంకటేశ్, కొండయ్య, గణేశ్, రంగనాథ్, బసవ, హనుమంత పాల్గొన్నారు.

పురపాలక సంఘం ముఖ్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న అభిమానులు

నిండా నీళ్లున్నా.. రైతులకు చుక్క నీరు అందదే

రామయ్యకు అధ్యక్ష పట్టా అందిస్తున్న శరణప్ప మరళి

సింధనూరు, న్యూస్‌టుడే: తుంగభద్రా జలాశయంలో నిండుగా నీళ్లు ఉన్నా..ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీటి గేజ్‌ను అందించకపోతే రైతుల పరిస్థితి ఏం కావాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శరణప్ప మరళి అధికారులను ప్రశ్నించారు. శరణప్ప మరళి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టగా ఖాళీ అయిన రాయచూరు జిల్లా రైతు సంఘం అధ్యక్ష స్థానానికి సింధనూరు జవళగేరి ప్రముఖ రైతు రామయ్యను ఎంపిక చేశారు. గురువారం దానికి సంబంధించిన ప్రతిని శరణప్ప రామయ్యకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం భద్రంగా లేదంటూ పూర్తిస్థాయిలో నింపడం సాధ్యం కాదని ముందుగానే కాలువలకు నీటి సరఫరా ఆరంభించినా..అవి రైతులకు సజావుగా దక్కకపోతే ఏం లాభమని అన్నారు. నాలుగు రోజుల్లో అన్ని ఉపకాలువలకు నీటి గేజ్ అందని పక్షంలో పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. రైతుకు మేలు చేసే స్వామినాథన్ నివేదిక జారీ చేయని ఈ ప్రభుత్వాలన్నీ రైతు విరోధులే అని విమర్శించారు. 2019లో రైతుకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన వ్యవసాయ చట్టాలను వివిధ రాష్ట్రాలు తొలగించినా కర్ణాటకలో అలానే అంటిపెట్టుకుని ఉండటం శోచనీయం..ఈ అంశంలో భాజపా యడియూరప్ప, కాంగ్రెస్ సీఎం సిద్ధరామయ్య దొందూ దొందేనని విమర్శించారు.

సృజనాత్మకతకు పెద్దపీట

మాన్వి,న్యూస్‌టుడే: కొత్తదనం, సృజనాత్మకతకు పుష్కలంగా అవకాశాలున్నాయని, ఈ దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని జిల్లా యోజన వ్యవస్థాపకుడు నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక బసవ ఐటీఐ తర్ఫీదు కేంద్రంలో స్కిల్‌పోనిక్ సంస్థ తరఫున బజాజ్ మ్యానుఫ్యాక్చరింగ్ సిస్టమ్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి ద్వారా నిర్వహించిన ధ్రువ పత్రాల వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు, తర్ఫీదు కేంద్రాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు జపాన్ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో తర్ఫీదునిచ్చి ఉత్తమ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. బసవ ఐటీఐ ప్రిన్సిపల్ తిప్పణ్ణ హొసమని, రాజశేఖర్ స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంచార సముదాయం ప్రజలకు రక్షణేదీ?

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సంచార సముదాయం ప్రజలు

హొసపేటె, న్యూస్‌టుడే: పొట్టపోసుకోవడం కోసం ఊరూరా తిరుగుతూ ఉపాధి కల్పించుకుంటున్న సంచార సముదాయం ప్రజలకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని ఆ సముదాయం ప్రముఖులు అంజలి బెళగల్లు, సణ్ణమారెప్ప డిమాండ్ చేశారు. బెంగళూరులో ఇటీవల జరిగిన సంచారక సముదాయం బాలిక హత్యాచారం ఘటనను ఖండిస్తూ గురువారం డీసీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకు నేతృత్వం వహించినవారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సంచారక సముదాయం ప్రజలకు గూడు, నీడ కరవయ్యాయి, దీంతో ఉపాధి కోసం ఊరూరా తిరుగుతున్నారు. ఈ క్రమంలో కొప్పళ జిల్లా బండిహర్లాపురకు చెందిన సంచారక సముదాయం దంపతులు కుమార్తె (14)పై బెంగళూరులో హత్యాచారం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులకు శిక్ష విధించాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిద్ధు బెళగల్లు, శేఖప్ప కిన్నూరి, పక్కీరప్ప బాదగి తదితరులు పాల్గొని డీసీ కార్యాలయం అధికారికి వినతిపత్రం సమర్పించారు.

విద్యార్థులూ.. సమయపాలనే కీలకం

సింధనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులూ..సమయం చాలా విలువైంది, చదువుకునే సమయాన్ని అస్సలు వృథా చేసుకోవద్దు..కాలం మించిపోయిన తరువాత ఎంత బాధ పడినా వెనక్కి తీసుకురాలేమని సింధనూరు డీఎస్పీ బీఎస్.తళవార్ కళాశాల విద్యార్థులకు హితవు పలికారు. శ్రీసత్యా గార్డెన్స్‌లో గురువారం స్థానిక వీసీబీ జూనియర్ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నూతన విద్యార్థుల స్వాగతం, అంతిమ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన డీఎస్పీ తళవార్ మాట్లాడుతూ మీరంతా యువకులు లోకజ్ఞానం తెలిసిన వారు, మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఇంతవరకూ చదివించారు. వారి ఆశలు నీరుగార్చకుండా మీరంతా ఉత్తమ పౌరులుగా, అత్యుత్తమ విద్యార్థులుగా ఎదగాలి అన్నారు. మీ సహవాసాలు మంచివై ఉండాలి..తప్పుడు దోవకు లాగే వాళ్లకు దూరంగా ఉండండి, మంచి వాళ్లతో స్నేహం పెంచుకోండని సలహా ఇచ్చారు. బెళగానూరు ఎస్సై యరియప్ప, పాటిల్ కళాశాల అధ్యక్షుడు ఆర్.సి.పాటిల్, ప్రభుత్వ కళాశాల ప్రాచార్యులు డా.ఎస్.శివరాజ్, సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్ బెన్నూరు, చంద్రశేఖర్ బెన్నూరు, నేషనల్ కళాశాల ప్రాచార్యుడు నాగరాజ్ పత్తార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన విద్యార్థులు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ బీఎస్.తళవార్

సమస్యలపై పోరాటం చేయాలి

మాట్లాడుతున్న జనవాది మహిళ సంఘటన రాష్ట్ర కార్యదర్శి చంద్రకుమారి

బళ్లారి, న్యూస్‌టుడే: మహిళలు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి ఐకమత్యంగా ముందుకు రావాలని జనవాది మహిళ సంఘటన రాష్ట్ర కార్యదర్శి చంద్రకుమారి పేర్కొన్నారు. బళ్లారి తాలూకా సమీపంలోని కె.కె.హాళ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళ సంఘటన గ్రామీణ స్థాయిలో కూడా ప్రారంభించి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. సంఘటన అధ్యక్షురాలు భారతి, కార్యదర్శి సుంకమ్మ, కోశాధికారి రేణుకమ్మ, తదితర సభ్యులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

నగరసభ కమిషనర్‌గా ఎరగుడి శివకుమార్

నగరసభ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అధికారి శివకుమార్

హొసపేటె, న్యూస్‌టుడే: నగరసభ కమిషనర్‌గా హడగలి పురసభ ముఖ్యాధికారి ఎరగుడి శివకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న సి.చంద్రప్ప బదిలీపై వెళ్లారు. గత నెల సి.చంద్రప్ప బదిలీ కాగా, ఆయన కర్ణాటక పరిపాలనా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించి స్టే తీసుకొచ్చారు. స్టే వ్యవధి ముగియడంతో కొత్త కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించారు. జనాభాపరంగా నానాటికి పెరుగుతున్న హొసపేటె పట్టణాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, మధ్యవర్తులకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటానని కొత్త కమిషనర్ హామీ ఇచ్చారు.

దారి దోపిడీ యత్నం భగ్నం

నిందితులు శివమొగ్గ జిల్లాకు చెందిన కార్తీక్, మదన్, హరీశ్

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: వక్కల వ్యాపారిని దోచుకోవడానికి రహదారి పక్కన వేచి ఉన్న ముగ్గురు నిందితులను అలగవాడి గ్రామం వద్ద అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు..బుధవారం సాయంత్రం తాలూకాలోని అలగవాడి శివార్లలో వాగు వద్ద కొంత మంది యువకులు అనుమానాస్పదంగా సంచరించడాన్ని గుర్తించిన సిరిగెరకు చెందిన లోహిత్‌కుమార్ అనే వ్యక్తి భరమసాగర పోలీసులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని కార్తీక్, మదన్, హరీశ్ అనే యువకులను అదుపులోనికి తీసుకొని ప్రశ్నించారు. నిందితులు శివమొగ్గ జిల్లాకు చెందిన వారని గుర్తించారు. వక్కల వ్యాపారి డబ్బుతో అటు వైపు వస్తారనే సమాచారం రావడంతో అతన్ని దోచుకోవడానికి వేచి ఉన్నట్లు అంగీకరించారన్నారు. నిందితుల వద్ద నుంచి కత్తి, మూడు వేట కొడవళ్లు, మిరప పొడి పొట్లం, చరవాణులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో అయిదుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

చోరీ కేసులో నిందితుడికి జైలుశిక్ష

శిక్షపడ్డ నిందితుడు సయద్ ఫజల్

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: ఓ ఇంట్లో చోరీ చేసిన కేసులో నిందితుడు హొసదుర్గానికి చెందిన సయ్యద్ ఫజల్‌కు హొళల్కెర కోర్టు రెండున్నరేళ్ల సాధారణ కారాగార శిక్షను విధిస్తూ తీర్పు చెప్పినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కులకర్ణి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం..2024 సంవత్సరం సెప్టెంబరు 23వ తేదీ రాత్రి సయద్ ఫజల్ హొళల్కెర పట్టణం సిద్ధరామనగర్‌లో నివాసముంటున్న సంజీవప్ప ఇంట్లో చోరీ చేశాడు. రూ..80 వేల నగదు, రూ.1.50 లక్షల విలువైన బంగారు, వెండి నగలను ఎత్తుకెళ్లాడు. నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు అతనిపై అభియోగపత్రాన్ని కోర్టుకు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి రఘురాం నిందితునికి జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ఎర్రిస్వామి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం రాణితోటకు చెందిన ఎర్రిస్వామి(50) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఎర్రిస్వామి తిరిగి రాలేదు. పలు చోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నవజాత శిశువు మృతి

బళ్లారి, న్యూస్‌టుడే: గుర్తుతెలియని నవజాత శిశువు బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతుడి సంబంధీకులు ఉంటే బళ్లారి గ్రామీణ పోలీసులను సంప్రదించాలన్నారు. బళ్లారి నగర శివారు ప్రాంతమైన అల్లీపురం గ్రామం సమీపంలోని హొసపేటె - బెంగళూరు బైపాస్ సర్వీస్ రహదారిలో గుర్తుతెలియని ఆడశిశువును ముళ్ల పొదల మధ్యలో పడేసి వెళ్లారు. స్థానికులు గుర్తించి బీఎంసీఆర్‌సీకి తరలించారు. శిశువు చికిత్స పొందుతూ మృతిచెందిందని పోలీసులు పేర్కొన్నారు.

గ్రామలెక్కాధికారిని నియమించాలని వినతి

తహసీల్దార్ అశోక్ పవార్‌కు వినతిపత్రం అందిస్తున్న మరాఠ గ్రామస్థులు

సిరివార(మాన్వి): తాలూకాలోని నవలకల్ గ్రామం పంచాయతీకి గ్రామలెక్కాధికారిని నియమించాలని నవలకల్, మరాఠ గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. గురువారం ఉభయ గ్రామాలకు చెందిన ప్రముఖులు తహసీల్దార్ అశోక్ పవార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇక్కడ గ్రామలెక్కాధికారిగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్రను మల్లట ఎన్ హొసూరుకు బదిలీ చేయటంతో రైతులు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నవలకల్‌కి వెంటనే వీఏని నియమించాలని కోరారు. ప్రముఖులు అమరేగౌడ, శివరాజ్, రంగనాథ్, మృత్యుంజయ, చన్నప్ప, యల్లప్పనాయక్, సోమణ్ణ, భీమేష్, మల్లప్పనాయక్ పాల్గొన్నారు.

కంప్లిలో చిన్న మొహర్రం

మసీదులో ధార్మిక కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం ధర్మ గురువు తదితరులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి అయిదో వార్డు ఇందిరానగర్‌లోని ఇమామ్ ఖాసిం మసీదులో చోటా మొహర్రం వేడుకలు జరుగుతున్నాయి. 10న కవడి పీర్లను ప్రతిష్ఠించారు. ఎనిమిదో రోజు గురువారం జియారత్ కార్యక్రమం జరిగింది. అన్న సంతర్పణ ఏర్పాటుచేశారు. ధర్మ గురువు సయ్యద్‌షా గౌసుదరాజ్ ఖాద్రి, బి.శేక్షావలీ, రాజా వలీ, మహమ్మద్, వీరేశ్, గణేశ్, శికారి రాము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హరపనహళ్లి ఎమ్మెల్యే కార్యాలయంలో చోరీ

హొసపేటె, న్యూస్‌టుడే: హరపనహళ్లిలో ఎమ్మెల్యే లతామల్లికార్జునకు చెందిన కార్యాలయంలో చోరీ జరిగిన ఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయం తలుపు తాళాలను బద్దలు కొట్టిన చోరులు రూ.2.5 లక్షల నగదు, రూ.10.80 లక్షల విలువైన బంగారు నగలను దొంగిలించారు. బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. కార్యాలయం ఉద్యోగి మాగనహళ్లి మల్లికార్జున ఉదయం వచ్చి చూడగా చోరీ ఘటన వెలుగు చూసింది. విషయం తెలిసిన వెంటనే హరపనహళ్లి ఎస్సై శంభులింగ సిబ్బందితో వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

17-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1611.07
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	30,779	49,522
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	38,523	212
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	39.718

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

శ్రద్ధాంజలి

జననం 1932

మరణం 8.7.2025

కీ॥శే॥ శ్రీ నందిన సాత్యకిరావు (సాక్షి) గారు

గాంధీనగర్

పెద్దమనసు చాటుతూ అందరికీ ఆప్తులయ్యారు. ఆప్యాయతలు పంచుతూ కుటుంబ ఉన్నతికి శ్రమించారు. మా స్మృతి పథంలో మీ స్థానం సుస్థిరం, మా అందరి హృదయాల్లో మీరు పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాము.

భార్య: నందిన సీతామహాలక్ష్మి

పెద్ద కుమారుడు: నందిన వెంకటేశ్వరరావు, కోడలు: భాను

చిన్న కుమారుడు: నందిన మురళీకృష్ణ, కోడలు: హిమాదేవి

కుమార్తె: రమాదేవి, అల్లుడు: కొఠారి చక్రధర సత్యనారాయణ

మనుమలు, మనుమరాండ్రు

నందిన వంశీకృష్ణ - ఉష
దీప్తి - బలుసు ప్రశాంత్
కొఠారి అఖిల్ - సౌమ్య

నందిన అమితా చౌదరి,
నందిన సిరి సాక్షి, కొఠారి సిరివెన్నెల
మరియు సమస్త కుటుంబ సభ్యులు

పెద్దకార్యం: ది. 19.7.2025 స్థిరవారం, ఉదయం 11 గంటల నుండి సింధనూరు తాలూకా, రాయచూరు జిల్లా, గాంధీనగర్‌లోని మా స్వగృహము నందు జరుపబడును గాన తెలియజేయడమైనది.

Ph: 9448335625/9448021143

గనుల ప్రభావిత ప్రాంతాల్లో తోటల పెంపకం

హొసపేటె: హొసపేటె తాలూకాలో ఉన్న గనుల ప్రభావిత ప్రాంతాల్లో తోటల పెంపకానికి ఆసక్తిగల ఉద్యానవన రైతుల నుంచి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు ఆ శాఖ ఉప సంచాలకుడు పి.జి.చిదానందప్ప ఒక ప్రకటనలో తెలిపారు. తాలూకాలోని 58 గ్రామాల్లో ఉల్లి నిల్వ కేంద్రాలు, డ్రాగన్ పండ్లు, దానిమ్మ, మామిడి, నిమ్మ పండ్ల పెంపకానికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. హొసపేటె ఉద్యానవన శాఖ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకుని, వాటిని భర్తీచేసి సమర్పించాలని ఆయన సూచించారు.

నేడు మినీ ఉద్యోగ మేళా

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా ఉద్యోగ వినిమయ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాత తాలూకా కార్యాలయ ఆవరణలో మినీ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు అధికారి హట్టప్ప తెలిపారు. మేళాలో వివిధ కంపెనీలు పాల్గొంటాయని, పీయూసీ, ఐటీఐ, డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఉద్యోగమేళాలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సహాయధనం కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఉద్యానవనశాఖ జేడీ సంతోష్ సప్పండి

బళ్లారి, న్యూస్‌టుడే: ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పండ్ల తోటలు సాగు కోసం 2025-26 ఏడాదికి వివిధ పథకాల కింద సహాయధనం కోసం అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారి సంతోష్ సప్పండి తెలిపారు. నరేగా కింద అరటి, దానిమ్మ, మునగ, జామ, బొప్పాయి, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, సపోటా, మామిడి, సీతాఫలం, కరివేపాకు, గులాబీ పంటలు సాగు చేయడం, నీటి కుంటలు, బోరుబావుల రీఛార్జి కోసం సహాయధనం అందజేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రీయ ఉద్యానవన మిషన్

కొత్త ప్రదేశంలో పండ్ల తోటల సాగు చేసే రైతులు, నీటి కుంట (21×21×3) విస్తీర్ణంలో, ఉల్లి సేకరణ ఘటకాలు, షేడ్‌నెట్, ట్రాక్టర్, రసాయన ఔషధాలు పిచికారీ చేసే యంత్రాలు తదితర వాటికి అన్ని వర్గాల ప్రజలకు 50 శాతం, సహాయధనాన్ని అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస పథకం కింద బిందుసేద్యం చేసే అర్హులైన రైతులకు సహాయధనం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగా బిందు సేద్యం పద్ధతిని ఉపయోగించే సామాన్య వర్గం, దళిత, గిరిజన వర్గాల రైతులకు 90 శాతం సహాయధనం అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఉద్యానవనశాఖాధికారులను సంప్రదించాలన్నారు.

బళ్లారి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ పయ్యావుల రాధాకృష్ణ ఇకలేరు

డా.పయ్యావుల రాధాకృష్ణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి శ్రీ చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ డా. పయ్యావుల రాధాకృష్ణ(65) ఇక లేరు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్‌లో జన్మించారు. పి.ఆర్.కె.ట్రస్ట్‌ను స్థాపించి బళ్లారి శ్రీ చైతన్య విద్యా సంస్థను మొదలుపెట్టారు. నగరంలోనే నాలుగు పీయూసీ కళాశాలలు, పి.ఆర్.కె.డిగ్రీ కళాశాలను నెలకొల్పారు. హొసపేటె, చెళ్లకెర, విజయపుర, ఇళకల్లు, కొప్పళలో విద్యాసంస్థలను ప్రారంభించి, వేల మంది విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1000 మందికి పైగా ఉద్యోగాలు కల్పించారు.

21న తాలూకా కేడీపీ ప్రగతి పరిశీలన సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా పంచాయతీ త్రైమాసిక పరిశీలన సమావేశం (కె.డి.పి.) ఈ నెల 21న ఉదయం 10 గంటలకు తాలూకా పంచాయతీ సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి గ్రామీణ శాసనసభ్యుడు బి.నాగేంద్ర అధ్యక్షత వహిస్తారన్నారు. సంబంధిత అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లాలో ముంగారులో రైతులకు కావాల్సినంత ఎరువును నిల్వ చేసుకున్నామని జిల్లా పాలనాధికారి ఎం.ఎస్.దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముంగారు పంటలకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలోని 18 ఫిర్కాల్లో ఆశాదాయకంగా వర్షాలు పడ్డాయి. ఈ ఫిర్కాల్లో రైతులు మొక్కజొన్న పండిస్తున్నారు. ఏటా 1.98 లక్షల హెక్టార్ల మొక్కజొన్న సాగు లక్ష్యం ఉండగా, ఈసారి 2.18 లక్షల హెక్టార్లలో విత్తనం వేశారని వివరించారు. జిల్లాలో మొత్తం 26,293 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రాబోయే రోజుల్లో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ నెక్కంటి అనంతలక్ష్మి గారు

హొసకెరక్యాంపు - గంగావతి (తా॥)

మరణం: 05-07-2025

మాతృమూర్తిగా, ఆదర్శగృహిణిగా, ప్రేమ ఆప్యాయతలతో మా అందరిని అలరించి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాట వేసిన మీరు భౌతికంగా మా నుండి దూరమవడం మాకు తీరనిలోటు, మీరులేనిలోటు తీర్చలేనిది. భగవంతుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో..

భర్త: నెక్కంటి సత్యనారాయణ

కుమారులు - కోడళ్లు
నెక్కంటి శ్రీనివాస్ - భవాని
నెక్కంటి మోహన్‌రావు - లక్ష్మి
నెక్కంటి రాము - గీతామాధురి

మనుమలు: నెక్కంటి శ్రీ అశ్వథ్,
నెక్కంటి భువన్‌సాకేత్, నెక్కంటి కేతన్
మనుమరాలు: నెక్కంటి సహన

మరియు నెక్కంటి వారి కుటుంబ సభ్యులు, కానుమల్లి వారి కుటుంబ సభ్యులు.

Mobile: 9448757900, 9945525512

పెద్దకర్మ: 19-07-2025 శనివారము హొసకెర క్యాంపు, గంగావతి (తా॥) మా స్వగృహము నందు జరుపబడును.

కీ॥శే॥ డా॥ శ్రీ పయ్యావుల రాధాకృష్ణ గారు

ఛైర్మన్: శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు, బళ్ళారి

జననం: 10-06-1960, మరణం: 17-7-2025

అంతిమయాత్ర

జాతస్య హి ధ్రువోమృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ !
తస్మాత్ అపరిహార్యే ర్థేన త్వం శోచితుమర్హసి !!

కరిగే కాలంలో.. తరగని జ్ఞాపకం మీరు..
కదిలే ఆలోచనలో.. చెరగని స్మృతి మీరు.. మీకు లేదు మరణం...
మా హృదయాలలో మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం...
మంచికి, సేవాతత్పరతకు మారుపేరుగా నిలిచి, ఎంతోమందికి ఉపాధి మార్గం చూపించి, మరెందరికో ఆదర్శప్రాయులుగా నిలిచి, అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి, అజరామరమైన కీర్తి ప్రతిష్టలను సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. మీ ఆశయ సాధనలో .. ఎల్లవేళలా మీ అడుగు జాడల్లో నడుస్తూ.. మీ..

భార్య: పయ్యావుల రాధిక

కుమారులు - కోడళ్లు
పయ్యావుల విష్ణు - పయ్యావుల నలంద
పయ్యావుల సంజయ్ - పయ్యావుల పల్లవి

మరియు స్టాఫ్ & మేనేజ్‌మెంట్
శ్రీ చైతన్య విద్యాసంస్థలు,
బళ్ళారి. సెల్: 7815077777

అంతిమయాత్ర తేది: 18-7-2025 శుక్రవారం మధ్యాహ్నం 1.00 గం॥లకు మా స్వగృహం బళ్ళారి, సూర్య కాలనీ నుండి బయలుదేరి రూపనగుడి రోడ్డు నందుగల హరిశ్చంద్రఘాట్ నందు జరుగును.

(c) eenadu

మెజిస్టిక్ మహా విస్తరణ

బెంగళూరు సెంట్రల్‌లో విస్తరించిన 'మెజిస్టిక్'

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉద్యాననగరి బెంగళూరుకు ప్రయాణం.. అంటూనే ఎవరి స్మృతిపథంలోనైనా వెంటనే స్ఫురణకు వచ్చేది మెజిస్టిక్! ఒక్క విమానం తప్ప.. ఇతర ఏ మార్గంలోనైనా నగరంలోకి అడుగుపెడితే ఆగాల్సిందే అక్కడే. ఆర్టీసీ, బీఎంటీసీ బస్సులు, రైలు, మెట్రో.. ఏదైనా గమ్యస్థానం ఆ మహా ప్రయాణ ప్రాంగణమే. ఓ వైపు మెట్రో.. మరోవైపు రైలు.. మధ్యలో ఆర్టీసీ, బీఎంటీసీ ప్రయాణ ప్రాంగణాలతో విస్తరించిన మెజిస్టిక్ రోజులో అన్ని వేళలా కిటకిటలాడుతుంటుంది. ఈ ప్రాంత రూపురేఖలు అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. తాజా ప్రతిపాదనలు అమలులోకి వస్తే దేశ, విదేశీ ప్రయాణికులను ఈ ప్రాంతం మరింతగా ఆకట్టుకునే రోజులు ఇంకెంతో దూరంలో లేనట్లే. విస్తరణ పనుల కోసం రవాణా శాఖ కార్యాచరణ పథకానికి రూపునిచ్చే ప్రయత్నాలు మొదలుపెట్టింది. బస్టాండు పునరుద్ధరణ, రవాణా హబ్, వాణిజ్య కాంప్లెక్స్ నిర్మించే ప్రాజెక్ట్ మెజిస్టిక్ పథకాన్ని అమలు చేసేందుకు నిపుణులతో కూడిన సమితిని ఏర్పాటు చేయనున్నారు. వారి నుంచి సలహా, సూచనలు సేకరించి కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేసి టెండర్ల ప్రక్రియ చేపడతారు. ప్రభుత్వ- ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో నిర్మాణాలు పూర్తి చేస్తారు. నగర రవాణా, సెంట్రల్ ట్రాఫిక్, మెట్రోరైలు, సబర్బన్ రైలు, సిటీ రైల్వేస్టేషన్ మధ్య సంచారం కల్పించే హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఆర్టీసీకి ఇక్కడ 40 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా.. నమ్మ మెట్రోకు ఐదు ఎకరాలు కేటాయించారు. మిగతా భూమిలో కె.ఎస్.ఆర్టీసీ, బీఎంటీసీ, కె.ఎస్.ఆర్టీసీ డిపోలను నిర్మిస్తారు. నిత్యం మూడువేల ఆర్టీసీ బస్సులు మెజిస్టిక్ నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, ఇతర రాష్ట్రాలకూ పయనమవుతున్నాయి. బీఎంటీసీ బస్టాండు నుంచి నిత్యం పదివేల బస్సులు పరుగులు తీస్తున్న విషయం తెలిసిందే. నిజానికి ప్రస్తుత అవసరాలకు ఇపుడున్న ప్రాంగణం సరిపోదు. పక్కనే ఉన్న మెట్రో ప్రాంగణంలోకి సులువుగా చేరుకునే వ్యవస్థ కరవైంది. ఆర్టీసీ, బీఎంటీసీ, సిటీ రైల్వేస్టేషన్, మెట్రో విభాగాలకు ప్రయాణికులు సులువుగా చేరుకునే నూతన మార్గాలను అభివృద్ధి చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుత బస్టాండును 50 ఏళ్ల కిందట నిర్మించడం ప్రస్తావనార్హం.

నిత్యం ఆర్టీసీ ప్రయాణప్రాంగణంలో జనం కిటకిట

తెరపైకి సొరంగ మార్గాల టెండర్లు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగర సంచార రద్దీ నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సొరంగ మార్గం నిర్మాణ పనులకు టెండర్ల ప్రక్రియను చేపట్టారు. హెబ్బాళ కూడలి నుంచి సిల్క్‌బోర్డు కూడలి వరకు (ఉత్తర-దక్షిణ కారిడార్) మూడు మార్గాల సొరంగ నిర్మాణానికి రూ.17,698 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ప్రజలకు చక్కని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పడిన బెంగళూరు స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ (బి.స్మైల్) ద్వారా రెండు ప్యాకేజీల్లో నిర్మాణం, నిర్వహణ, కార్యాచరణ తరహాలో టెండర్లను ఆహ్వానించారు. జంట సొరంగ మార్గాల్లో ప్రజలు సంచరించేందుకు ప్రత్యేక ర్యాంప్‌లను నిర్మిస్తారు. నిర్వహణ బాధ్యతలను ఆయా సంస్థలకు అప్పగిస్తారు. సెప్టెంబరు 3న టెండర్లకు చివరి రోజు. నిబంధనలు అంగీకరించిన గుత్తేదారులు టెండర్లలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. 16.745 కిలోమీటర్ల ఉత్తర-దక్షిణ కారిడార్ సొరంగ మార్గంలో ప్యాకేజీ-1లో 8.748 కిలోమీటర్ల హెబ్బాళ్ కూడలి సమీపంలోని ఎస్టీమ్ మాల్ నుంచి శేషాద్రి రోడ్డు రేస్‌కోర్స్ కూడలి వరకు రూ.8770 కోట్లు వ్యయం చేస్తారు. ప్యాకేజీ-2 సొరంగ మార్గం 7.997 కిలోమీటర్ల పొడవునా శేషాద్రి రోడ్డు రేస్‌కోర్స్ కూడలి నుంచి సిల్క్‌బోర్డు కూడలి వరకు రూ.8928 కోట్ల అంచనాలతో టెండర్లను ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు. వాహనాలు సంచరించే ప్రధాన జంట సొరంగ మార్గాలతో పాటు పాదచారులు సంచరించేందుకు ప్రత్యేక మార్గాన్ని నిర్మిస్తారు.



రాజధాని నగరంలో నిర్మించే సొరంగ మార్గ ఊహాచిత్రం

సొరంగంతో పనేంటి?

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బెంగళూరులో సొరంగ మార్గం అవసరమే లేదని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఎంపీ తేజస్వి సూర్య పేర్కొన్నారు. దీని నిర్మాణం, నిర్వహణ ప్రభుత్వానికి తెల్ల ఏనుగుగా మారుతుందని అభివర్ణించారు. ఈ పథకాన్ని రాజకీయాలకు అతీతంగా చూడవలసిన అవసరం ఉందన్నారు. సొరంగం బదులుగా ఆయా కూడళ్లలో చిన్న వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం, మెట్రో, ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిస్తే వాహన రద్దీ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. దీనిపై తాను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు చేస్తూ ట్వీట్ చేశారు.

మోసపోయాననే బాధ.. ఊపిరి ఆగేలా చేసింది

రామనగర, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్ల చేతిలో వంచనకు గురయ్యానన్న బాధతో కె.కుమార్ (48) అనే వ్యక్తి తన తోటలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. చెన్నపట్టణ తాలూకా కెలగెరె గ్రామానికి చెందిన ఆయన బెంగళూరు హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లో ఉంటూ, బెస్కాంలో ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్నారు. విక్రం గోస్వామి పేరిట అపరిచితుడు ఫోన్ చేసి తాను సీబీఐ అధికారిని అని చెబుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. నీ ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగాయని, నగదు ఇస్తే కేసు మాఫీ చేస్తామని బెదిరించి దశల వారీగా రూ.11 లక్షల నగదు వేయించుకున్నాడు. అప్పటికీ వేధింపులు ఆగకపోవడంతో తన స్నేహితుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. మోసపోయావని స్నేహితులు చెప్పి, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే బాధతో లేఖ రాసి పెట్టి తన తోటలో ఆత్మహత్య చేసుకున్నారు. ఎంకే దొడ్డి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈడీ అధికారుల దాడులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : శుశ్రుతి సౌహార్ద్ర సహకార బ్యాంకులో రూ.వందల కోట్ల వంచన కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు రాజధాని నగరంలో గురువారం పది చోట్ల దాడులు నిర్వహించారు. బ్యాంకు శాఖలు, బ్యాంకు అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, ఇతర బోర్డు సభ్యుల నివాసాలు, కార్యాలయాలపై అధికారులు దాడిచేసి, సోదాలు నిర్వహించారు. అధిక వడ్డీ ఇస్తామని, ఎఫ్‌డీలపై సాలీనా 8 శాతం వడ్డీ ఇస్తామని పలువురితో పెద్ద మొత్తాల్లో మదుపు చేయించారు. అవధి మీరిన అనంతరమూ మదుపుదారులకు నగదు ఇవ్వకపోవడం, వడ్డీ ధరను ఒకేసారి 4 శాతానికి తగ్గించడంతో ఖాతాదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నగదు ఉపసంహరించుకునేందుకు వచ్చిన వారిని బోర్డు సభ్యులు బెదిరించిన ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు శ్రీనివాసమూర్తిని అరెస్టు చేయగా, ఆయన బెయిలుపై బయటకు వచ్చారు. ఈ కేసు దర్యాప్తును ప్రభుత్వం సీసీబీకి అప్పగించింది. ఈడీ అధికారులు గురువారం దాడులు నిర్వహించి పలు దస్త్రాలను జప్తు చేసుకున్నారు.

భరమనికి పదోన్నతి

బెళగావి, న్యూస్‌టుడే : ధార్వాడ ఏసీపీ నారాయణ భరమనికి న్యాయ సేవల విభాగం డీసీపీగా పదోన్నతి కల్పించారు. ఈ ఏడాది ఏప్రిల్ 28న బెళగావిలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రసంగిస్తున్న సమయంలో భాజపా కార్యకర్తలు మోదీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సమయంలో నారాయణ భరమనిని దగ్గరకు పిలిచి ముఖ్యమంత్రి కొట్టబోయారు. దీంతో ఆవేదనకు గురై ముందస్తు పదవీ విరమణకు ఆయన అర్జీ వేసుకున్నారు. ముఖ్యమంత్రి ఫోన్ చేసి ఆయనకు సాంత్వన పలకడం, అర్జీని వెనక్కు తీసుకుని విధులకు హాజరు కావాలని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ సూచించడంతో భరమని వెనక్కితగ్గారు. ఇప్పుడు బెళగావి న్యాయసేవలు, శాంతిభద్రతల విభాగానికి అదనపు డీసీపీగా నియమిస్తూ హోం శాఖ అధీన కార్యదర్శి ఎం.ధనుంజయ ఆదేశాలు జారీ చేశారు.

హెబ్బగోడికి 'బయోకాన్' సొబగులు

హెబ్బగూడి మెట్రోస్టేషన్ పరిశీలించిన డాక్టర్ కిరణ్ మజుందార్‌షా తదితరులు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో పరిధిలోని ఆర్‌వీరోడ్డు- బొమ్మనహళ్లి మార్గంలో నిర్మించిన హెబ్బగూడి ప్రయాణ ప్రాంగణాన్ని బయోకాన్ సంస్థ సీఎండీ డాక్టర్ కిరణ్‌మజుందార్‌షా గురువారం పరిశీలించారు. ఐటీ, బీటీ ప్రాంతాలను కలుపుతూ 19 కిలోమీటర్ల పొడవునా 'పసుపు పచ్చ మెట్రో మార్గం' సిద్ధమైన విషయం తెలిసిందే. అందులో హెబ్బగోడి ప్రాంగణాన్ని బయోకాన్ దత్తతతీసుకుని నిర్మాణానికి ఊతమిచ్చింది. ఇదే మార్గంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ కొనప్పనఅగ్రహార ప్రాంగణాన్ని నిర్మించడం తెలిసిందే. హెబ్బగూడిని 35 సంవత్సరాల పాటు నిర్వహించడానికి బయోకాన్ ఒప్పందం చేసుకుంది. ఈ దిశగా డ్రైవర్ రహిత రైలు ప్రయోగాత్మకంగా సంచరిస్తోంది. బీఎంఆర్‌సీఎల్ అధికారులతో కలిసి కిరణ్‌మజుందర్‌షా ఈ ప్రాంగణాన్ని పరిశీలించి.. అక్కడి ఉపరితల వంతెన మార్గం, సిగ్నల్ వ్యవస్థ వివరాలు తెలుసుకున్నారు.

పాఠశాల బాలలతో చాకిరీ

విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు

యాదగిరి, న్యూస్‌టుడే : అరకెరెలోని ప్రభుత్వ కస్తూర్‌బా గాంధీ బాలికల హాస్టల్‌లోని విద్యార్థినులతో మరుగుదొడ్లను శుభ్రం చేయించిన వీడియో వైరల్‌గా మారింది. చేతులకు ఎటువంటి గ్లౌజులు లేకుండానే చేతులతోనే మరుగుదొడ్లను రుద్దించారని విద్యార్థినుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. బక్కెట్లలో నీటిని తీసుకువెళ్లి చీపుర్లతో కొందరు శుభ్రం చేయగా, మరికొందరు చేతులతోనే శుభ్రం చేసినట్లు కనిపించడంతో హాస్టల్ వార్డెన్, ఇతర సిబ్బందితో విద్యార్థినుల తల్లిదండ్రులు ఇప్పటికే వాగ్వాదానికి దిగారు.

ధర్మరక్షణకు విన్నపాలు

సిద్ధరామయ్యతో మాట్లాడుతున్న న్యాయవాదులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ధర్మస్థలలో వరుస హత్యలు చోటుచేసుకున్నాయని, మృతదేహాలను తనే గత రెండు దశాబ్దాలుగా పూడ్చుతూ వచ్చానని చెప్పిన వ్యక్తి ఆచూకీ తమకు లభించలేదని దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారని చెప్పారు. దీనిపై చర్యలు తీసుకోవాలని, సాక్షికి రక్షణ విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను గురువారం కలిసి విన్నవించారు. సాక్ష్యం చెప్పేందుకు ముందుకు వచ్చిన వ్యక్తికి ప్రాణహాని జరగకుండా కాపాడాలని సీఎంకు వినతిపత్రాన్ని అందించారు. సీనియరు న్యాయవాదులు బాలన్, సీఎస్ ద్వారకానాథ్ నేతృత్వంలోని ప్రతినిధులు ముఖ్యమంత్రితో ఇదే విషయమై సుదీర్ఘంగా చర్చించారు.

సిట్‌ను ఏర్పాటే ఉత్తమం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ప్రముఖ ధార్మిక కేంద్రం ధర్మస్థలలో రెండు దశాబ్దాలుగా పలు అత్యాచారాలు, హత్యలు జరిగాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు దళాన్ని ఏర్పాటు చేయాలని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ప్రభుత్వానికి సూచించారు. పలు హత్యలు, అత్యాచారాలకు తాను సాక్షి అని చెబుతున్న వ్యక్తికి ప్రభుత్వం రక్షణ కల్పించవలసిన బాధ్యత ఉందన్నారు. ఆయన గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తానే అన్ని నేరాలకూ సాక్షిగా ఉన్నానని జిల్లా ఎస్పీకి లేఖ రాసి మెజిస్ట్రేట్ న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చిన తరవాత కూడా భద్రత కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. న్యాయస్థానంలో ఇచ్చిన వాంగ్మూలంలోని అంశాలు బయటకు పొక్కిన విషయంలోనూ విచారణ అవసరం అన్నారు. సిట్ ఏర్పాటుతో నిరపరాధులకు ఆరోపణల నుంచి విముక్తి, నేరగాళ్లకు శిక్ష పడేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ అంశంలో జాప్యం లేకుండా విచారణకు ఆదేశించాలని ప్రభుత్వానికి సూచించారు. కేసు విచారణకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో ఉంచవలసిన అవసరం ఉందన్నారు.

ఎవరినీ రక్షించం..

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ధర్మస్థలలో హత్యలు, అత్యాచారాలు జరిగాయని వస్తున్న ఆరోపణల అనంతరం ఎవరినీ రక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం లేదని దక్షిణ కన్నడ జిల్లా వ్యవహారాల మంత్రి దినేశ్ గుండూరావు పేర్కొన్నారు. నేరగాళ్లను కాపాడేందుకు ఏ ప్రభుత్వమూ ప్రయత్నించదని స్పష్టం చేశారు. రెండు దశాబ్దాల్లో ధర్మస్థల పరిధిలో హత్యలు, అత్యాచారాలు జరిగాయని వచ్చిన ఆరోపణల్లో వాస్తవాలను దర్యాప్తులో అధికారులు గుర్తించవలసి ఉంటుందన్నారు. ఒక విశ్రాంత ఉద్యోగి చేసిన ఆరోపణల్లో ఆధారాలు, వాస్తవాలను గుర్తించకుండా, వారే నేరగాళ్లని ఒక తీర్మానానికి రావడం సరికాదన్నారు. నేరాలకు సంబంధించి ఒక్క ఆధారం దొరికినా పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు పూర్తి చేసి నేరగాళ్లను న్యాయస్థానం ముందు నిలబెడతారన్న నమ్మకం తనకు ఉందన్నారు. హత్యకు గురైన ఒక వ్యక్తి ఎముకలు ఇవే నంటూ ఆ సాక్షి న్యాయస్థానం ముందు ఈ నెల 11న దాఖలు చేసిన అంశానికి సంబంధించిన వివరాలు తనకు తెలియవన్నారు. 'కొందరు పెద్దలు' హత్యలు, నేరాలు చేశారని చీకట్లో బాణాలు వేయడం కూడా సరైన పద్ధతి కాదన్నారు. ఆ కొందరు న్యాయమూర్తికి, ఎస్పీకి చెబితే, దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

సుర్జేవాలా ఓ నియంత

మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం

మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అనేది ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యుడు సుర్జేవాలా ముఖ్యమంత్రిలా, నియంతలాగా మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్నారని మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. గురువారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోమాలో ఉంది.. సీఎం సిద్ధరామయ్య ఐసీయూలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బీఎంసీఆర్‌సీ ఆసుపత్రిగా మారింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చేతిలో కీలుబొమ్మగా మారారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి స్వరం తగ్గించారు. ప్రభుత్వం బతికే ఉందా? లేదా? అనుమానం వస్తోందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి జీతాలు అందడం లేదు. గుత్తేదారులకు నిధులు విడుదల చేయడం లేదు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన శక్తిని నిరూపించుకోవడానికి మైసూరులో కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. గాలి జనార్దన్‌రెడ్డితో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు. రాజకీయంగా కార్యక్రమాలు జరిగినంత కాలంలో మేమిద్దరం ఒకే వేదికపై కనిపిస్తామన్నారు. మా ఇద్దరి మధ్య శత్రుత్వం ఉంటే పార్టీ అధిష్ఠానం పిలిపించి మాట్లాడుతుందన్నారు. బళ్లారితో పాటు కల్యాణ కర్ణాటకలో జిల్లాలో ఇష్టారాజ్యంగా పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్ ఇష్టారాజ్యంగా ఆడిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయి. పోలీస్ శాఖ పూర్తిగా విఫలమైంది. బళ్లారి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ముగింపు పనులకు ప్రభుత్వం రూ.40 కోట్లు విడుదల చేయడం లేదన్నారు.

మీటర్లతో 'నాజూకు' దోపిడీ

మంత్రి జార్జిపై బొమ్మై ఆగ్రహం

హావేరి, న్యూస్‌టుడే : వినియోగదారుల నుంచి నగదు కొట్టేసేందుకు ప్రభుత్వం 'స్మార్ట్ మీటర్ల'ను తెరపైకి తెచ్చిందని మాజీ ముఖ్యమంత్రి, హావేరి ఎంపీ బసవరాజ బొమ్మై ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను హడావిడిగా ఏర్పాటు చేయకుండా ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు విక్రయించిన స్మార్ట్ మీటర్లను కర్ణాటక ప్రభుత్వం ఎక్కువ ధరకు ఎందుకు కొనుగోలు చేసిందని ప్రశ్నించారు. ఈ కేసులో ఇంధనశాఖ మంత్రి కేజే జార్జ్, అధికారులపై లోకాయుక్త కార్యాలయంలో ఇప్పటికే భాజపా ఫిర్యాదు చేసిందన్నారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా విద్యుత్తు మీటర్లు పెట్టించుకుంటున్న వారికే స్మార్ట్ మీటర్లను అమర్చుతున్నామని, ఎక్కువ ధర తీసుకోవడం లేదని ఉన్నత న్యాయస్థానానికి బెస్కాం అందించిన ప్రమాణ పత్రంలో అబద్ధాలున్నటున్న తప్పుబట్టారు. హావేరిలో ఇప్పటికే పూర్తయిన వైద్య కళాశాలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రిని ఆహ్వానించాలని ఇప్పటికే వైద్య విద్య మంత్రికి తాను వినతిపత్రాన్ని ఇచ్చానని తెలిపారు.

రక్తపోటు పడిపోయి రక్షకభటురాలి మృతి

బీదర్, న్యూస్‌టుడే : వారం కిందటే మగబిడ్డకు జన్మనిచ్చిన సరిత (28) అనే మహిళా కానిస్టేబుల్ బుధవారం రాత్రి రక్తపోటు పడిపోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స కోసం ఆమెను ఆసుపత్రికి తరలించేలోగా మరణించారు. కలబురగి జిల్లా కొంచవరం గ్రామానికి చెందిన బీదర్ సబ్ అర్బన్ ఠాణాలో కానిస్టేబుల్‌గా పని చేస్తుండగా, ఆమె భర్త బీదర్ న్యూటౌన్ ఠాణాలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	90
బీరకాయలు-	45
క్యాబేజి-	30
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
పచ్చి మిరపకాయలు-	130
కాకర కాయలు-	65
టమాటా(నాటు)-	25
టమాటా-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి (సాధారణ)-	25
వెల్లుల్లి-	170
సాంబారు ఉల్లి-	180
బీట్‌రూట్-	45
వంకాయలు-	55
బెండకాయలు-	45
ముల్లంగి-	45
నిమ్మకాయ-	270

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	215
బత్తాయి-	85

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ముడా దాఖలాల సమర్పణకు లోకాయుక్తకు ఆదేశాలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా)లో అక్రమాలకు సంబంధించి ఇప్పటి వరకు నిర్వహించిన దర్యాప్తునకు సంబంధించిన వివరాలు, దాఖలాలను తనకు అందించాలని లోకాయుక్త అధికారులను చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం ఆదేశించింది. ముఖ్యమంత్రి, ఆయన భార్య, బావమరిదిపై లోకాయుక్త సిబ్బంది బి-రిపోర్టు దాఖలు చేయడాన్ని ప్రశ్నిస్తూ సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ వేసుకున్న అర్జీని విచారణకు తీసుకున్న న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఈ ఆదేశాలు ఇచ్చారు.

మోదీ.. ఓ శ్రమజీవి

ఇన్ఫోసిస్ మూర్తి కితాబు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారానికి వంద గంటలు పని చేస్తున్నారని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి వ్యాఖ్యానించారు. విమానంలో బెంగళూరు దక్షిణ లోక్‌సభ సభ్యుడు తేజస్వి సూర్యతో కలిసి ఆయన ఇటీవల ప్రయాణించారు. ఆ సమయంలో వారిద్దరూ పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. ఆ వీడియోను సూర్య తన సామాజిక మాధ్యమంలో పోస్టు చేయడం తాజా చర్చకు కారణమైంది. ప్రతి ఒక్కరూ వారంలో 70 గంటలు పని చేయాలని గతంలో నారాయణ మూర్తి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఒక్కరే వంద గంటలు పని చేసే నేత అన్నారు. నారాయణ మూర్తి మాటలను స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా వంద గంటలు పని చేయాలని నిర్ణయించుకున్నానని తేజస్వి తన సామాజిక మాధ్యమంలో రాసుకున్నారు.

23 నుంచి దుకాణదారుల ఆందోళనబాట

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే: బేకరీలు, కాండిమెంట్స్, టీ స్టాళ్లు, బడ్డీ కొట్లను ఈ నెల 23 నుంచి 25 వరకు మూసివేయాలని వాటి యజమానులు నిర్ణయించారు. వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను శాఖల నుంచి వస్తున్న నోటీసులు, అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని చిన్న వ్యాపారుల సంఘం ప్రతినిధులు ఆక్రోశించారు. డిజిటల్ చెల్లింపులు ఎక్కువ కావడంతో నగదు నేరుగా ఖాతాకు జమ కావడంతో పన్ను చెల్లించాలని నోటీసులు రావడంతో దుకాణదారులు కంగుతిన్నారు. తమకు డిజిటల్ చెల్లింపుల బదులుగా చిన్న మొత్తాలను నగదు రూపంలోనే ఇవ్వాలని పలు ప్రాంతాల్లోని వినియోగదారులను కోరుతున్నారు. వివిధ రకాల పన్నులు చెల్లించి తాము కొనుగోలు చేస్తున్న సరకులకు అవుతున్న ఖర్చు, సిబ్బంది వేతనాలను పరిగణనలోకి తీసుకోకుండా, డిజిటల్ రూపంలో స్వీకరించిన మొత్తాలకు పన్నులు చెల్లించమని నోటీసులు ఇవ్వడం పట్ల నగరంలోని చిరువ్యాపారులు ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు.

పౌరరక్షణకు 'జనస్నేహి' పథకం

డాక్టర్ పరమేశ్వర్

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : పౌరుల సురక్షతను దృష్టిలో ఉంచుకుని 'జనస్నేహి పోలీసు' అనే పథకాన్ని అమలులోకి తీసుకువస్తున్నామని హోం శాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా ఇంటింటికీ పోలీసు అనే కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని ప్రకటించారు. పోలీసులు ఇంటింటికీ వెళ్లి వారి ఫిర్యాదులు, శాంతిభద్రతలకు సంబంధించి స్థానికంగా ఉన్న సమస్యలు, గృహహింసకు సంబంధించిన వినతులు స్వీకరిస్తారని చెప్పారు. మహిళలు, బాలల సురక్షతను దృష్టిలో ఉంచుకుని 'ఇంటింటికీ పోలీసు' సేవలను రూపొందించామని వివరించారు. గృహహింసకు గురవుతున్న వారికి న్యాయసేవలు, కౌన్సెలింగ్‌తో పాటు పోలీసులు అండగా నిలుస్తారని చెప్పారు. పోలీసులు, ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉంటే, నేరాలు, మాదక ద్రవ్యాల విక్రయాలను పూర్తిగా అడ్డుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఠాణా పరిధిలో సబ్-బీటు వ్యవస్థను రూపొందించి, ఈ కార్యక్రమాన్ని దశల వారీగా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డీజీపీ డాక్టర్ ఎంఏ సలీం, కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్‌తో కలిసి ప్రారంభించే కార్యక్రమాన్ని దశల వారీగా ఇతర జిల్లాలకు విస్తరించనున్నారు. బెంగళూరులో ఉదయం, సాయంత్రాలు పోలీసులు తమ ఠాణాల పరిధిలో ఎటువంటి వాహనాలను వినియోగించకుండా, నడుస్తూనే గస్తీ తిరగాలని కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ ఇటీవల ఆదేశించారు. దీనికి ఇప్పటికే ప్రజల నుంచి చక్కని స్పందన లభించింది. తమ వీధుల్లో నడుస్తూ వస్తున్న పోలీసులతో మాట కలిపేందుకు, ధైర్యంగా ఫిర్యాదులు చేసేందుకు పౌరులు ముందుకు వస్తున్నారని అధికారులు తెలిపారు.

కన్నుమూసిన యువ డ్రైవరు

హావేరి, న్యూస్‌టుడే : సవణూరులో విద్యార్థులను పాఠశాల నుంచి ఇంటికి తీసుకువస్తూ ఫకీరేశ ఉమేశ మల్లేశణ్ణనవర (25) అనే యువ డ్రైవర్ గుండెపోటుకు గురయ్యారు. హొసళ్లి-కళలకొండ మార్గంలో 45 మంది బాలలను తీసుకువస్తూ, 27 మందిని వారి నివాసాల వద్ద దించారు. మిగిలిన విద్యార్థులతో వెళుతున్న సమయంలో ఛాతీలో నొప్పి ఎక్కువ కావడంతో బస్సును రహదారి పక్కన నిలిపారు. నీరు తాగుతున్న సమయంలో వాంతులయ్యాయి. స్థానికులు అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించారు.

గణనాథుడి సేవలో జస్టిస్ కామేశ్వరరావు

జస్టిస్ కామేశ్వరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో పెంచల కిశోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కామేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిశోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి, కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను ఈవో అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, ఏఈవో రవీంద్రబాబు, చిత్తూరు పశ్చిమ సీఐ శ్రీధర్‌నాయుడు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఐరాల డీటీ కె.మహేష్, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది ఉన్నారు.

విచారణ సమితిలో నిపుణులేరీ?

చామరాజనగర, న్యూస్‌టుడే : మలెమాదప్పన బెట్ట సానువుల్లో ఐదు పులు మరణానికి సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమితిలో ఒక్కరు కూడా వన్యప్రాణుల నిపుణులు లేరన్న ఆరోపణలు వచ్చాయి. హనూరు తాలూకా మీణ్యం సమీపంలోని అడవిలో జూన్ 26న తల్లిపులి, దాని నాలుగు పిల్లలు మరణించాయి. వాటి కళేబరాలకు సమీపంలో ఒక ఆవు కూడా కనిపించింది. తమ ఆవును చంపినందుకు ప్రతీకారంగా గ్రామానికి చెందిన ముగ్గురు దాని శరీరంపై కీటకనాశిని వేశారు. ఆ మాంసాన్ని తినే ఆ పులులు మరణించాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. నిందితులను ముగ్గురిని అరెస్టు చేసి, ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశారు. సమగ్ర దర్యాప్తునకు అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే ఒక సమితిని ఏర్పాటు చేశారు. ఇందులో వన్యప్రాణి, పర్యావరణ ప్రేమికులు లేరని, నిపుణులు కూడా లేరని, నిజాయతీపరులైన అటవీశాఖ అధికారులను పరిగణనలోకి తీసుకోలేదని వన్యప్రాణుల ప్రేమికులు ఆరోపించారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

ఇల్లు కూలి పసికందు మృతి

నలుగురికి గాయాలు

హెబ్బాళలో కూలిన ఇల్లు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా గంగావతి తాలూకా ఢణాపుర గ్రామ పంచాయతీ పరిధి హెబ్బాళ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఇల్లు కూలి 18 నెలల పసికందు మృతి చెందింది. బుధవారం మధ్యాహ్నం, రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని దళిత కాలనీలోని దురుగమ్మ ఇల్లు కూలింది. ఈ ఘటనలో దురుగమ్మ మనవరాలు ప్రశాంతి మృతి చెందగా దురుగమ్మ, హనుమంతి, హుసేనప్ప, భీమప్పలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం గంగావతి ఆసుపత్రికి తరలించారు. సింధనూరు తాలూకా అమరాపుర గ్రామంలో ఉండే హనుమంతి మొహర్రంకు 18 నెలల కుమార్తె ప్రశాంతితో పాటు హెబ్బాళలోని తల్లి ఇంటికి వచ్చింది. విషయం తెలిసి ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాల అనుష్ఠాన సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీసు అధికారులు గురువారం ఉదయం గ్రామానికి చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి పరిహారం అందించే ఏర్పాటు చేస్తామని రెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

నగర రహదారులపై ఆటోమేటిక్ కారు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: నగరంలోని జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా నుంచి విలాసవంతమైన ఆటోమేటిక్ కారు విడుదలైంది. ఇక్కడి ఎలక్ట్రానిక్ సిటీ, అశోక్‌నగర ప్రాంతాల్లోని సంస్థ ఎండీ అనురాగ్ మల్హోత్రా గురువారం కారును ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ కారు కోసం యువత ఎదురు చూస్తున్నారని తెలిపారు. బెంగళూరు నగరంతో పాటు దేశంలోని 13 నగరాల్లో షోరూమ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు.

మల్లేశ్వరం పూల మార్కెట్ పరిశీలన

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: మల్లేశ్వరం పూల మార్కెట్‌ను గురువారం పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. పాదచారి మార్గంపై వ్యాపారం చేస్తున్న పూల వ్యాపారులను, ఇబ్బందులు పడుతున్న పాదచారులను గమనించారు. అక్కడ చేపట్టిన మార్కెట్ భవన్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. అది పూర్తయితే వీధి వ్యాపారులను అక్కడికి పంపిస్తే పాదచారి మార్గానికి విముక్తి కలుగుతుందన్నారు. అనంతరం 17వ క్రాస్ వరకు కాలినడకన వెళ్లి చెత్తకుప్పలను గమనించి శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అమెరికా లోని ఇల్లినాయిస్ రాష్ట్రము నేపరవిల్లి నెం : 3149, నగనాస్‌కీ లైన్ కాపురస్థురాలు అయిన తాడికొండ సతీష్ కుమార్ గారి భార్య సున్నా (తాటికొండ) రాజ్యలక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా.....

నా క్లయింటు బెంగుళూరు సిటీ లోని ఇందిరా నగర్ (పోస్టు) లాల్ బహదూర్‌శాస్త్రి నగర్,రెండవ క్రాస్ అల్సూరు గ్రామ పరిధిలోని ఇంటినెం: 8 (పాత నెం:13) , డివిజన్ నెం:15, సర్వే నెం: 24/3 అండ్ 35/2గా గల సుమారు 120 చదరపు గజాల స్థలం అందు గల మేడను ది.03-06-2006వ తేదిన శ్రీ ఎ.ఆర్ రామయ్య గారి కుమారుడు శ్రీ ఎ.ఆర్ రవీంద్రన్ గారి నుండి క్రయమును పొంది బెంగుళూరు శివాజి నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు డి.నెం: 972/2006 గా రిజిస్ట్రేషన్ పొంది యున్నారు. తదాది నుండి నేటి వరకు నా క్లయింటు సర్వ హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించు చున్నది. సదరు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజులు నా క్లయింటు క్రయమును పొందిన దస్తావేజులు, నా క్లయింటు యొక్క స్వాధీనములో ఉన్నవని తెలియ జేయడమైనది. నా క్లయింటు పైన పేర్కొన్న స్థిరాస్తి కి ఇంతవరకు ఎవరిని తన తరుపున ప్రతినిధి (జి.పి.ఎ) గా నియమించలేదని తెలియ జేయడమైనది.

ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఎవరైన సదరు ఆస్తికి కల్పిత పత్రములు సృష్టించి అమ్మడానికి ప్రయత్నించిన ఎవరైన కొనుగోలు చేసిన, తాకట్టు పెట్టుకొనిన, ఎటువంటి బదిలీలకు పాలు పంచుకున్నా నా క్లయింటుకు ఎటువంటి సంబంధము లేదని మరియు నా క్లయింటు యొక్క వ్రాత పూర్వకంగా అనుమతి పొందకుండా పైన పేర్కొన్న స్థిరాస్తి లావాదేవిలలో పాల్గొన్న అది చట్ట విరుద్ధమైన చర్యగా పరిగణించి నా క్లయింటు తీసుకొనే సివిల్, క్రిమినల్ చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురని తెలియజేయడమైనది.

సదరు స్థిరాస్తి పై ఏవిధమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని, క్లయిములు గాని, మరి ఇతర హక్కులు గాని యున్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలో తగిన ఆధారముతో ఈదిగువ తెలిపిన చిరునామా కు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

ఇట్లు:- బోను జయమ్మ న్యాయవాది,
డోర్ నెం. 9-42-105,
త్రేలపోలు రాజా ఫైనాన్సులు ఎదుట,కొత్తపేట,
విజయవాడ-520001, ఆంధ్రప్రదేశ్
సెల్‌ఫోన్: 98663 75523

Vijayawada,
Dt.17-07-2025.

హో సూ రు క బు ర్లు

సాగుకు 'కెలవరపల్లి' నీరు విడుదల

మీటనొక్కి నీటిని విడుదల చేస్తున్న కలెక్టరు దినేశ్‌కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్ తదితరులు

హోసూరు,న్యూస్‌టుడే: హోసూరు సమీపంలోని కెలవరపల్లి డ్యామ్ నుంచి వ్యవసాయానికి గురువారం కలెక్టరు దినేశ్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే వై. ప్రకాష్, సబ్-కలెక్టరు ప్రియాంక తదితరులు నీరు వదిలారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్యామ్ కుడి కాలువ ద్వారా 5,918, ఎడమ కాలువతో 2,082 ఎకరాల భూములకు సాగు నీరందుతుంది. ఆయకట్టు కింద 22 గ్రామాలకు చెందిన ఆరువేల ఎకరాలు పండుతుందన్నారు. సాగుకు 120 రోజుల వరకు కాలువల నీటిని వినియోగించుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 44.28 అడుగులు కాగా ప్రస్తుతం 40.67 అడుగులు నిల్వ ఉంది. కార్యక్రమంలో డీఎంకే కార్యకర్తలు, జిల్లా అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సిందే

ధర్నా చేస్తున్న పీఎస్ఐ అభ్యర్థులు, కన్నడ సంఘాల కార్యకర్తలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పరీక్షలు జరిపి ఎంపిక చేసిన 402 మంది ఎస్సై అభ్యర్థులకు వెంటనే ఉద్యోగ నియామకాల పత్రాలు ఇవ్వాల్సిందేనంటూ గురువారం ఇక్కడి స్వాతంత్ర్య ఉద్యానవనంలో కన్నడ సంఘాల ప్రతినిధులతో కలిసి అభ్యర్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీఎస్ నగర అధ్యక్షుడు రమేష్‌గౌడ మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులకు ఇప్పటివరకు నియామకాల పత్రాలు అందించకపోవడం బాధకరమన్నారు. తక్షణం ప్రభుత్వం వారి కోరికను తీర్చాలని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్ల చుట్టూ తిరిగి సమస్యను తెలిపినా పట్టించుకోకపోవడంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందని అభ్యర్థులు వాపోయారు.

వాణిజ్య గోదాముల మూసివేత

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే: సరైన అనుమతి పత్రాలు లేని వాణిజ్య గోదాములను పాలికె అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారు. వాణిజ్య లైసెన్స్‌లు లేకుండా, పాలికె నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్న ఆరు గోదాములను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. పాలికెకు రావల్సిన ఆదాయానికి గండికొడుతున్న వ్యాపారులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఇక్కడ కొణనకుంటె ప్రాంతంలోని పలు గోదాములను తనిఖీ చేశామన్నారు. వాణిజ్య గోదాములు, దుకాణాల తనిఖీలు ప్రారంభించామని, లైసెన్సులు లేకపోయినా, లోపాలు కనబడిని కఠినచర్యలు తప్పవని వారు స్పష్టం చేశారు.

నగరంలో వానొస్తే దడదడే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలు మునిగాయి. బుధవారం రాత్రి 7 గంటలకు మొదలైన వాన అర్ధరాత్రి వరకు వదల్లేదు. తిరిగి గురువారం మధ్యాహ్నం 2 నుంచి మూడు గంటల వరకు భారీ వర్షం కురిసింది. రింగ్‌రోడ్డు, హెబ్బాళ్ కూడలి, బీఈఎల్ కింది వంతెన, సుమనహళ్లి కూడలి జలమయంగా మారాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హెబ్బాళ్ మార్గం వాగులా మారడంతో సంచార రద్దీ నెలకొంది. పోలీసులు చాలా సేపు శ్రమించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. బాణసవాడి, యలహంక, భద్రప్పలేఔట్, ఎంఎస్‌రోడ్డు, యశ్వంతపుర ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. ఒక్కలిపుర, కోడిగేహళ్లి, సదా శివనగర, శేషాద్రిపురం ప్రాంతాల్లోని కింద వంతెనల్లో మోకాలు లోతు నీరు నిలబడింది. నీటిని బయటకు పంపించేందుకు పాలికె సిబ్బంది శ్రమించారు. సమస్యలపై స్పందించేందుకు పహార బృందాన్ని సిద్ధంగా ఉంచినట్లు పాలికె అధికారులు తెలిపారు.

వంతెన కింద పరిస్థితి ఇలా..

వాగులా మారిన రహదారిపై రాకపోకలు

బెంగళూరు (యడియూరు), న్యూస్‌టుడే: నగరంలోని నాగవారలో ప్రధాన రహదారి వాగును తలపించింది. అటు వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రోడ్డుపై ఎక్కడ గుంతలున్నాయో, ఎలాంటి ప్రమాదాలకు గురవుతామోనని ద్విచక్ర వాహన చోదకులు భయం భయంగా వెళ్లడం కనిపించింది. అనుకోని వర్షంతో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తడిచిపోయారు. రెండు రోజులుగా సాయంత్రపు వేళల్లో కురుస్తున్న వానతో వ్యాపారాలు జరగడం లేదని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పావగడ భగీరథుడు సిద్ధరామయ్య

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ, న్యూస్‌టుడే: పావగడ తాలూకా ప్రజలు కొన్ని దశాబ్దాలుగా కలుషిత నీటిని తాగుతూ వివిధ వ్యాధులకు గురవుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప పోరాటంతో తుంగభద్ర నీరివ్వడానికి అంగీకరించి నిధులు విడుదల చేసిన సీఎం సిద్ధరామయ్య భగీరథుడుగా మారాడని తుముల్ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్ అన్నారు. ఆయన గురువారం పట్టణంలోని ఎస్సీఎస్టీ సముదాయ భవనంలో 21న సీఎం పావగడలో పర్యటించి చేపట్టనున్న అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై తాలూకాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముందస్తు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీఎం చేతుల మీదుగా దాదాపు రూ.16 వేలకోట్ల విలువైన పనులు పావగడలో జరుగుతాయని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదేశ్‌బాబు, గ్యారంటీ పథకాల అనుష్ఠాన సమితి అధ్యక్షుడు కె.ఎస్.పాపణ్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంజేగౌడ ఆస్తులను జప్తు చేసిన ఈడీ

కోలారు, న్యూస్‌టుడే: మాలూరు ఎమ్మెల్యే కేవై నంజేగౌడ (కాంగ్రెస్), ఆయన కుటుంబ సభ్యులకు చెందిన రూ.1.32 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు జప్తు చేసుకున్నారు. కోలారు, చిక్కబళ్లాపుర పాల సమాఖ్య కోముల్‌లో 2023లో జరిగిన నియామక ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారని, పెద్ద మొత్తంలో ఆయన నగదు అక్రమ లావాదేవీలకు పాల్పడ్డారని ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. పలు దస్త్రాలను స్వాధీనం చేసుకుని, కార్యాలయాల నుంచి జప్తు చేసుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేకు చెందిన ఆస్తులను స్వాధీనపరచుకున్నామని ఈడీ ప్రకటించింది.

సంచార రద్దీ నియంత్రణకు చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నగరంలో నానాటికీ పెరుగుతున్న వాహన సంచార రద్దీ నియంత్రణకు తక్షణ, దీర్ఘకాలిక చర్యలు చేపడతామని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ అన్నారు. ఆయన గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సంచార రద్దీని అదుపులోకి తేవడానికి ఇతర శాఖలతో చర్చించి దీర్ఘకాలిక పథకాలను చేపట్టి అమలు చేస్తామన్నారు. నగరంలో బేసిక్ పోలీసింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు ముప్పు కలిగించినా, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రోడ్లపై పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భార్యపై హత్యాయత్నం: భర్త అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నిద్రిస్తున్న భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు రామ్‌నరేశ్‌ను ఆర్‌ఆర్‌నగర పోలీసులు అరెస్టు చేశారు. పరాయి పురుషులతో తన భార్యకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఈనెల 13న రాత్రి నిద్రిస్తున్న ఆమెను గొంతు నులిమి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. ఆమె స్పృహ కోల్పోవడంతో చనిపోయిందని భావించి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఓ ప్రైవేటు కంపెనీలో కాపలదారుడిగా పని చేస్తున్న నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడని, 15 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఆర్‌ఆర్‌నగర కృష్ణప్ప లేఅవుట్‌లో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నట్లు పోలీసులు చెప్పారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: రౌడీషీటర్ శివప్రకాశ్ హత్యకు సంబంధించి కిరణ్, విమల్, అనిల్ అనే నిందితులను భారతీనగర పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు జగదీశ్ పరారీలో ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కేసులో ఐదో నిందితుడిగా కె.ఆర్.పురం ఎమ్మెల్యే భైరతి బసవరాజును చేర్చిన విషయం తెలిసిందే.

దోషులకు నాలుగేళ్ల కఠినశిక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల నుంచి గంజాయి తెచ్చి తీర్థహళ్లి దాని చుట్టుపక్కల విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను దోషులుగా నిర్ధారించి, తలా నాలుగేళ్ల కఠిన శిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన అలోక్, శ్రీవాస్ సర్కార్, అమిత్‌మండల్, శంకర్ బ్యాపారి, హరదన్ మండల్‌ను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. వీరంతా భవన నిర్మాణ, సెంట్రింగ్ పనుల కోసం వచ్చి, తీర్థహళ్లిలో నిర్మాణంలోని భవంతి నుంచే గంజాయి అమ్ముతూ దొరికి పోయారని పోలీసులు చెప్పారు.

విద్యార్థుల వసతిగృహాల ఆకస్మిక తనిఖీ

సిబ్బంది హాజరు పుస్తకాన్ని తనిఖీ చేస్తున్న జిల్లాధికారి శుభాకల్యాణ్

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు నగరంలోని వీరసాగర వద్దనున్న ప్రభుత్వ మెట్రిక్ బాలుర వసతిగృహాన్ని గురువారం జిల్లాధికారి శుభాకల్యాణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు ఎలాగున్నాయని ప్రశ్నించారు. హాస్టల్ అధికారులు, సిబ్బంది హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. శౌచాలయాల పరిశుభ్రత, విద్యార్థుల ఆహార మెనూ, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. వసతిగృహంలో సీసీ కెమెరాలు అమర్చాలని, శుభ్రతకు పెద్దపీట వేయాలని, విద్యార్థులకు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించాలని అధికారులకు సూచించారు. అక్కడి నుంచి ఆమె నగరంలోని పీఎంశ్రీ పాఠశాలకు వెళ్లారు. విద్యా బోధన నాణ్యతను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆకాంక్షలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సాంఘిక సంక్షేమ శాఖ జేడీ కృష్ణప్ప, వసతిగృహం సూపర్‌వైజర్ కుమార్, ముఖ్యోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

ఉద్యోగులపై ఫిర్యాదులొస్తే చర్యలే

ముళబాగిలు, న్యూస్‌టుడే: ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ అన్నారు. ఆయన నగరంలోని తాలూకా పంచాయతీ సభాంగణంలో నిర్వహించిన త్రైమాసిక ప్రగతి సమీక్షా సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. పేదలు, వసతిగృహాల విద్యార్థుల నుంచి సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. వెనుకబడిన వర్గాల వసతి నిలయాల్లో నాణ్యమైన భోజనం, వేడి నీరు ఉండటం లేదని తనకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఆహార పంపిణీలో తేడాలు జరిగితే సంబంధిత అధికారి, గుత్తేదారుపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఎం.ఎల్.అనిల్‌కుమార్, ఉప విభాగాధికారి మైత్రి, తాపం ఈఓ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుకు చేయూత

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని భాజపా ఆర్‌ఆర్ నగర నియోజకవర్గ అధ్యక్షుడు గోవిందరాజు అన్నారు. ఆయన గురువారం లగ్గెరిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన సొంత నగదు రూ.2లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన రాతపుస్తకాలు, పెన్నులు, పుస్తకాల సంచులు అందజేసి మాట్లాడారు. దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి తల్లిదండ్రులు, గురువులకు పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భాజపా నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, బెంగళూరు (యడియూరు)**

నగరంలో బాలివుడ్ నటి సందడి

కుశాల్ ఫ్యాషన్స్ జ్యువెలరీ కోరమంగలలో ఏర్పాటు చేసిన నూరవ స్టోర్‌ను బాలీవుడ్ నటి నుస్రత్ భరూచా గురువారం ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా ఫ్యాషన్ జ్యువెలరీ, వెండి ఆభరణాలను అందిస్తున్న తాము ఈ ఆర్థిక ఏడాది చివరికి 150 స్టోర్లు, వచ్చే మూడేళ్లలో ఆ సంఖ్యను 300కు పెంచుతామని సంస్థ సహ వ్యవస్థాపకుడు మనీశ్ గులేచ్చా తెలిపారు. బంగారు ఆభరణాలతో పోల్చితే ఫ్యాషన్, వెండి ఆభరణాలు ధరించేందుకు నేటి యువత ఆసక్తి చూపిస్తున్నట్లు వివిధ అధ్యయనాల్లో తేలిందని ఆయన అన్నారు.

-న్యూస్‌టుడే, బెంగళూరు (మల్లేశ్వరం)

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

శ్రద్ధాంజలి

జననం 1932

మరణం 8.7.2025

కీ॥శే॥ శ్రీ నందిన సాత్యకిరావు (సాక్షి) గారు

గాంధీనగర్

పెద్దమనసు చాటుతూ అందరికీ ఆప్తులయ్యారు. ఆప్యాయతలు పంచుతూ కుటుంబ ఉన్నతికి శ్రమించారు. మా స్మృతి పథంలో మీ స్థానం సుస్థిరం, మా అందరి హృదయాల్లో మీరు పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాము.

భార్య: నందిన సీతామహాలక్ష్మి

పెద్ద కుమారుడు: నందిన వెంకటేశ్వరరావు, కోడలు: భాను

చిన్న కుమారుడు: నందిన మురళీకృష్ణ, కోడలు: హిమాదేవి

కుమార్తె: రమాదేవి, అల్లుడు: కొఠారి చక్రధర సత్యనారాయణ

మనుమలు, మనుమరాండ్రు

నందిన వంశీకృష్ణ - ఉష
దీప్తి - బలుసు ప్రశాంత్
కొఠారి అఖిల్ - సౌమ్య

నందిన అమితా చౌదరి,
నందిన సిరి సాక్షి, కొఠారి సిరివెన్నెల
మరియు సమస్త కుటుంబ సభ్యులు

పెద్దకార్యం: ది. 19.7.2025 స్థిరవారం, ఉదయం 11 గంటల నుండి సింధనూరు తాలూకా, రాయచూరు జిల్లా, గాంధీనగర్‌లోని మా స్వగృహము నందు జరుపబడును గాన తెలియజేయడమైనది.

Ph: 9448335625/9448021143

నవోదయ ఆసుపత్రిలో మామోగ్రఫీ సేవలు

రాయచూరు: మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను నిర్ధారించే మామోగ్రఫీ యంత్రాన్ని నవోదయ ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చారు. ఎక్స్‌రే విభాగంలో అమర్చిన ఈ యంత్రం సేవలను నవోదయ విద్యా సంస్థల అధ్యక్షుడు ఎస్. రాజేంద్ర రెడ్డి గురువారం ప్రారంభించి మాట్లాడారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలో రొమ్ము క్యాన్సర్ రోగుల సంఖ్య ఎక్కువ అవుతున్న నేపథ్యంలో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రైవేటు ప్రయోగశాలలు, ఆసుపత్రులతో పోలిస్తే పరీక్ష రుసుం తక్కువ ఉంటుందని చెప్పారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా యక్లాసపూరు గ్రామానికి చెందిన 46 ఏళ్ల మహిళ అదృశ్యంపై గ్రామీణ పోలీస్ ఠాణాకు ఫిర్యాదందింది. ఈ నెల 13న ఉదయం 9.30 గంటలకు చేతి సంచితో బస్టాండు వైపు వెళ్లిన తన భార్య తిరిగి రాలేదని ఫిర్యాదులో భర్త పేర్కొన్నారు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు.

థర్మల్ కేంద్రాల్లో పెరిగిన ఉత్పాదన

కాంతులీనుతున్న రాయచూరు కేంద్రం

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి తిరిగి పుంజుకుంది. ఇదే నెల తొలి వారంలో ఉత్పాదన పతనమైన విషయం తెలిసిందే. రాయచూరు, ఉడుపి, జిందాల్‌లోని మొత్తం యూనిట్లు స్తంభించడంతో ఉత్పత్తిపై ప్రభావం చూపడంతో అనధీకృత విద్యుత్తు కోతలు విధించారు. గురువారం రాత్రి 7.45 గంటల వరకు అందిన వివరాల మేరకు.. రాయచూరులో ఒకటి, ఏడు యూనిట్లు పడకేశాయి. మిగిలిన ఆరింటిలో (మొత్తం సామర్థ్యం 1720 మెగావాట్లు) 1,135 మెగావాట్ల ఉత్పాదన జరుగుతోంది. బళ్లారిలోని మూడు యూనిట్ల ద్వారా 1362 మెగావాట్లు వెలువడుతోంది. యరమాస్‌లోని రెండింటిలో రెండోది ఆగిపోయింది. 1600 మెగావాట్లకుగాను 534 మెగావాట్లు తీస్తున్నారు. జిందాల్‌లో 1460 మెగావాట్లకు బదులు 122, ఉడుపిలోని రెండు యూనిట్లలో ఒకదాని నుంచి 555 మెగావాట్లు ఉత్పత్తి అవుతోంది. రెండోది స్తంభించింది. ఐదు కేంద్రాల్లో రోజూ 7,680 మెగావాట్ల ఉత్పాదన లక్ష్యానికిగాను 3,708 మెగావాట్లే ఉత్పత్తి అవుతోంది. అన్ని యూనిట్లు పనిచేయని కారణంగా కర్ణాటక విద్యుత్తు నిగమ 3972 మెగావాట్లను కోల్పోయింది.

జల కేంద్రాల్లో ప్రగతి: నాగజిహరి 689 మెగావాట్లు, వారాహి 461, శరావతి 459, ఆలమట్టి 256, గేరుసుప్పా 189, కాద్రా 145, కొడసల్లి 111, సూపా 100, మునీరాబాద్ 33, ఘటకప్రభ 32, శివసముద్రం 17, ఎల్‌పీహెచ్ 14, బాద్రా 12, షింషా 10, మణి డ్యామ్‌లో 4 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోంది.

పంటల బీమా పథకంలో చేరండి

రాయచూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు ప్రకాష్ చవ్హాణ్ రైతాంగానికి సూచించారు. కర్ణాటక రైతు సురక్షా, పీఎం ఫసల్ యోజనపై అవగాహన కల్పించేందుకు ఆయన ప్రచార వాహనాన్ని ప్రారంభించి గోడ ప్రతులు విడుదల చేసి మాట్లాడారు. పత్తి, కంది, వేరుసెనగ, సజ్జ (నీటిపారుదల, మెట్ట ప్రాంతం), సూర్యకాంతి, వరి, నువ్వులు, పెసల (మెట్ట సాగు)కు బీమాను ఈ నెల 31లోపు చేయించాలని రైతులకు సూచించారు. వరి, జొన్న, ఉల్లిపాయ, సూర్యకాంతి (నీటిపారుదల) పంటలకు బీమాను ఆగస్టు 16లోపు చేయించాలని, ఏమైనా అనుమానాలుంటే అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ నెక్కంటి అనంతలక్ష్మి గారు

హొసకెరక్యాంపు - గంగావతి (తా॥)

మరణం: 05-07-2025

మాతృమూర్తిగా, ఆదర్శగృహిణిగా, ప్రేమ ఆప్యాయతలతో మా అందరిని అలరించి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాట వేసిన మీరు భౌతికంగా మా నుండి దూరమవడం మాకు తీరనిలోటు, మీరులేనిలోటు తీర్చలేనిది. భగవంతుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

భర్త: నెక్కంటి సత్యనారాయణ

కుమారులు - కోడళ్లు
నెక్కంటి శ్రీనివాస్ - భవాని
నెక్కంటి మోహన్‌రావు - లక్ష్మి
నెక్కంటి రాము - గీతామాధురి

మనుమలు: నెక్కంటి శ్రీ అశ్వథ్, నెక్కంటి భువన్‌సాకేత్, నెక్కంటి కేతన్
మనుమరాలు: నెక్కంటి సహన

మరియు నెక్కంటి వారి కుటుంబ సభ్యులు, కానుమల్లి వారి కుటుంబ సభ్యులు.

Mobile: 9448757900, 9945525512

పెద్దకర్మ: 19-07-2025 శనివారము హొసకెర క్యాంపు, గంగావతి (తా॥) మా స్వగృహము నందు జరుపబడును.

కృష్ణాలో పుంజుకున్న ప్రవాహం

రాయచూరు: కృష్ణా నదిలో ఒక్కసారిగా ప్రవాహ ఉద్ధృతి పెరిగింది. నిన్నటితో పోల్చితే ఎంతో మెరుగుపడింది. ఎగువన నదీ పరివాహక ప్రాంతంలో జోరు వానలతో వరద నీరు జలాశయాల్లోకి ఇబ్బడిముబ్బడిగా వస్తోంది. గురువారం సాయంత్రం 6 గంటలకు ఆలమట్టి ఇన్‌ఫ్లో 90,055 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 90 వేలు, నారాయణపుర ఇన్‌ఫ్లో 90వేలు, అవుట్‌ఫ్లో 90,750 క్యూసెక్కులు ఉంది. ఆలమట్టిలో 98.729 శతకోటి ఘనపుటడుగులు, నారాయణపురలో 29.531 టీఎంసీల నీటి మట్టం నమోదైంది.

18నుంచి అయోధ్య కళాకృతి ప్రదర్శన

రాయచూరు, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరం మాదిరి రూపొందించిన కళాకృతి(సెట్) ప్రదర్శనను 18 నుంచి 24 వరకు స్థానిక నగరేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసినట్లు ఆలయ సమితి అధ్యక్షుడు సావిత్రి పురుషోత్తం తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ 18వ తేదీ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు వీక్షించవచ్చన్నారు. తుమకూరు జిల్లా గుబ్బి తాలూకా బిదరి గ్రామ కళాకారుడు వినయరావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 108 చోట్ల కళాకృతులను ఉంచాలన్న తన పిలుపునకు స్పందించి 14 జిల్లాల్లో 85 చోట్ల ప్రదర్శించినట్లు ఆయన వెల్లడించారు.

అంతిమయాత్ర

జాతస్య హి ధ్రువోమృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ !
తస్మాత్ అపరిహార్యే ర్థేన త్వం శోచితుమర్హసి !!

కరిగే కాలంలో.. తరగని జ్ఞాపకం మీరు..
కదిలే ఆలోచనలో.. చెరగని స్మృతి మీరు.. మీకు లేదు మరణం...
మా హృదయాలలో మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం...
మంచికి, సేవాతత్పరతకు మారుపేరుగా నిలిచి, ఎంతోమందికి ఉపాధి మార్గం చూపించి, మరెందరికో ఆదర్శప్రాయులుగా నిలిచి, అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి, అజరామరమైన కీర్తి ప్రతిష్టలను సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. మీ ఆశయ సాధనలో .. ఎల్లవేళలా మీ అడుగు జాడల్లో నడుస్తూ.. మీ..

భార్య: పయ్యావుల రాధిక

కుమారులు - కోడళ్లు
పయ్యావుల విష్ణు - పయ్యావుల నలంద
పయ్యావుల సంజయ్ - పయ్యావుల పల్లవి

మరియు స్టాఫ్ & మేనేజ్‌మెంట్
శ్రీ చైతన్య విద్యాసంస్థలు,
బళ్ళారి. సెల్: 7815077777

అంతిమయాత్ర తేది: 18-7-2025 శుక్రవారం మధ్యాహ్నం 1.00 గం॥లకు మా స్వగృహం బళ్ళారి, సూర్య కాలనీ నుండి బయలుదేరి రూపనగుడి రోడ్డు నందుగల హరిశ్చంద్రఘాట్ నందు జరుగును.

కీ॥శే॥ డా॥ శ్రీ పయ్యావుల రాధాకృష్ణ గారు

చైర్మన్: శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు, బళ్ళారి

జననం: 10-06-1960, మరణం: 17-7-2025

ఈనాడు కర్నూలు

చంద్రన్న వరాల జల్లు

- మిడుతూరు ఎత్తిపోతలకు రూ.60 కోట్లు
- గోరుకల్లు, అలగనూరును బాగు చేస్తాం
- అల్లూరు సభలో ముఖ్యమంత్రి హామీ

మల్యాల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఈనాడు, కర్నూలు, నందికొట్కూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే : గోరుకల్లు జలాశయం మరమ్మతులకు రూ.96 కోట్లు ఇస్తాం.. అలగనూరు కట్టను బాగు చేసేందుకు రూ.36 కోట్లు కేటాయిస్తాం.. మిడుతూరు ఎత్తిపోతల పథకానికి రూ.60 కోట్లు మంజూరు చేసి వెంటనే పనులు మొదలు పెడతాం. . పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మల్యాలలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాల్వకు నీటిని విడుదల చేసేందుకు వచ్చిన ఆయన ఉమ్మడి జిల్లాకు పలు వరాలు కురిపించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్ల తర్వాత తెదేపా అభ్యర్థి జయసూర్యను గెలిపించారు.. పార్టీని ఆదరించిన ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి ఎప్పటి నుంచో కోరుతున్న మిడుతూరు ఎత్తిపోతలను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా తెదేపా నేతలు పలువురి ఇళ్లకు వెళ్లి కలుస్తున్నారు.. వారిని ఆశీర్వదించాలని కోరారు.

సభకు హాజరైన రైతులు, రైతు సంఘం ప్రతినిధులు తదితరులు

స్వచ్ఛందంగా తరలొచ్చిన కర్షకులు

అల్లూరు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుంచి రైతులు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలొచ్చారు. ఆరు మండలాలకు చెందిన అన్నదాతలు ఆకుపచ్చ కండువాలతో హాజరయ్యారు. మిడుతూరు ఎత్తిపోతలకు రూ.60 కోట్లు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించడంతో సంతోషంతో కేరింతలు పెట్టారు.

మాట నిలబెట్టుకున్నామా ? లేదా ?

- తల్లికి వందనం నగదును ఎంతమంది పిల్లలుంటే అంత మందికి ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకున్నామా? లేదా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నిలబెట్టుకున్నామని భావిస్తే చేతులెత్తాలని అల్లూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి కోరగా సభకు హాజరైనవారు చేతులెత్తారు.
- వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకుంటున్నవారు చేతులు ఎత్తాలని సీఎం కోరగా తక్కువమంది చేతులెత్తారు. ఇంటి నుంచే వాట్సప్‌లో దరఖాస్తు చేసుకుని ఎన్నో సేవలు పొందవచ్చని, దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి..

- మల్యాల పంపింగ్ స్టేషన్‌లో తొమ్మిదో నంబరు పంపు మీటనొక్కి సీఎం నీటిని వదిలారు. ఆ తర్వాత ఎనిమిది, ఏడు నంబరు పంపుల నుంచి నీరు వదిలారు.
- మల్యాల పంపింగ్ స్టేషన్‌కు వచ్చిన సీఎంకు అధికారులు స్వాగతం పలికారు. పూజల అనంతరం సీఎం నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు.

మంత్రులు, అధికారులతో భేటీ

ముఖ్యమంత్రి తిరిగి వెళ్లే సమయంలో హెలిప్యాడ్ దగ్గర బస్సులో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, కలెక్టర్ రాజకుమారి, జలవనరుల శాఖకు చెందిన ఇంజినీర్లతో భేటీ అయ్యారు. సీమలో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందాలంటే ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశంపై వివరాలు అడిగారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అత్యధిక మంది సూచనలు చేశారు.

సీమకు జీవనాడి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

రాయలసీమ ప్రాంతాలకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం జీవనాడి అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పథకం నీటి విడుదల, జలహారతికి హాజరైన మంత్రి మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారకరామారావు పథకానికి శంకుస్థాపన చేస్తే.. ఆ పనులను పూర్తి చేసి రాయలసీమ జిల్లాలకు నీరందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని చెప్పారు. 2020లో విస్తరణ పనులు పూర్తి చేస్తామని అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రగల్భాలు పలకడమే తప్ప ఐదేళ్ల పాలనలో ఒక తట్ట మట్టి తీయడం, బస్తా సిమెంట్ వేయడం కూడా చేయలేదన్నారు. 12 పంపుల ద్వారా నీటిని విడుదల చేయాలన్న లక్ష్యంతో 110 రోజుల్లో పనులు పూర్తి చేయించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.

తాగు, సాగు నీటికి ఇబ్బందులు పడుతున్నాం

నందికొట్కూరు నియోజకవర్గం చుట్టూ నీరున్నా తాగు, సాగు నీటి కష్టాలు పడుతున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిడుతూరు మండలానికి హంద్రీనీవా సుజల స్రవంతి 19వ కి.మీ. వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే 6 వేల ఎకరాలకు నీరందుతుందన్నారు. నందికొట్కూరులోని 30 పడకల సీహెచ్‌సీని 100 పడకలుగా చేయాలని కోరారు. శ్రీశైలం నీటి ముంపు నిర్వాసితుల్లో ఉద్యోగాలు రాని 1,000 మందికి ఉద్యోగాలివ్వాలన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నీటి పథకాలు పూర్తి చేయండి

మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

వైకాపా పాలనలో అలగనూరు జలాశయం దెబ్బతిందని.. నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. విద్యుత్తు నియంత్రికలు పనిచేయక ఎత్తిపోతల పథకాలు పనిచేయడం లేదని, సిద్ధేశ్వరం రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని కోరారు.

అతివలకు ఆరు.. పురుషులకు రెండు

■ 8 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

అజ్మతీబీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో కర్నూలు, ఆదోని, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, గూడూరు, కోడుమూరు, కోవెలకుంట్ల, మంత్రాలయం మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల కిందట కొన్ని మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించగా తాజాగా 8 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. ఇందులో ఆళ్లగడ్డ మార్కెట్ కమిటీని జనసేన పార్టీకి, మిగతా ఏడింటిని తెదేపాకు కేటాయించారు. ఎనిమిది మంది మార్కెట్ కమిటీ ఛైర్మన్లలో ఆరుగురు మహిళలకు, ఇద్దరు పురుషులకు స్థానం కల్పించారు. ఈమేరకు జీవో రావాల్సి ఉంది. ★ కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా తెదేపా మైనారిటీ విభాగం నగర అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ సతీమణి అజ్మతీబీని ఎంపిక చేశారు. మంత్రి టి.జి.భరత్‌కు అబ్దుల్‌హమీద్ ప్రధాన అనుచరుడిగా ఉంటున్నారు.

అల్లూరు సమీపంలో హంద్రీనీవా కాల్వపై పెరిగిన కంపచెట్లు

లైనింగ్ చేపట్టడంతో వేగంగా ముందుకెళ్తున్న నీరు

వేగంగా హంద్రీ

హంద్రీనీవా సుజల స్రవంతి రాయలసీమ జీవనాడి.. 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని 554 కి.మీ. పొడవు కాల్వ తవ్వారు. కృష్ణానది ఒడ్డున నందికొట్కూరు మండలం మల్యాల వద్ద 12 మోటార్లతో కూడిన ఎత్తిపోతల నిర్మించారు.. కాల్వ సామర్థ్యం సరిగా లేక ఆరు మోటార్లనే నడిపిస్తూ వచ్చారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.696 కోట్లు వెచ్చించి కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు చేపట్టారు. కేవలం వంద రోజుల్లో 93 శాతం పనులు పూర్తి చేశారు. కాల్వలో 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా మార్గం సుగమం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం మూడు మోటార్లను ప్రారంభించారు.. కృష్ణమ్మ సీమ వైపు బిరబిరా పరుగులు పెడుతోంది. దశలవారీగా ఆగస్టు 19వ తేదీ నాటికి 12 పంపులు నడిపించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

కరగని మేఘం.. తడవని పొలం

■ 13 రోజులుగా చినుకుజాడ కరవు ■ పశ్చిమాన వాడిపోతున్న పంటలు

గత 13 రోజులుగా చినుకు లేకపోవడంతో పశ్చిమ ప్రాంతంలో పంటలు వాడిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 47 రోజులైంది. సాధారణ సాగు 4.20 లక్షల హెక్టార్లు. ఇప్పటి వరకు 1,64,550 హెక్టార్లలో (41 శాతం) పంటలు వేశారు. ఈ సీజన్‌లో సాధారణ వర్షపాతం 183.1 మి.మీ. కాగా ఇప్పటి వరకు 115.7 మి.మీ. పడింది. జిల్లా సగటున 2.5 మి.మీ. కురిస్తే ఒక రెయినీ డే (వర్షం కురిసిన రోజు)గా పరిగణిస్తారు. జులైలో 90.7 మి.మీ. సాధారణ వర్షపాతం కాగా గడిచిన 17 రోజులకు 39.2 మి.మీ. నమోదైంది. జిల్లాలో రెండు వారాలుగా చినుకు జాడ లేకపోవడంతో పంటలన్నీ వాడుముఖం పడుతున్నాయి. పత్తికొండ ప్రాంతంలో అత్యధికంగా పత్తి, టమాటా, టమాటా, మిరప, ఉల్లి సాగు చేశారు. వాటిని కాపాడుకోవడానికి రైతులు ట్యాంకర్లలో నీటిని తెప్పించుకొంటున్నారు. ఒక్కో ట్యాంకరుకు రూ.1,500 నుంచి రూ.2 వేల వరకు వెచ్చిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం, గోనెగండ్ల, కర్నూలు వ్యవసాయం

డీజిల్ ఇంజిన్‌ను సిద్ధం చేసుకొంటున్న రైతు పేరు నాగరాజు.. పత్తికొండ మండలం పెద్దహుల్తిలో రెండెకరాల్లో మిరప సాగు చేశారు. హంద్రీ వాగు నుంచి నీటిని తీసుకెళ్లేందుకు 110 వరకు పైపులు వేసుకొన్నారు. నిత్యం డీజిల్ కోసం రూ.వెయ్యికి పైగా వెచ్చిస్తున్నారు.

గోనెగండ్ల మండలం పిల్లిగుండ్లకు చెందిన అంజినయ్య రెండెకరాల్లో పత్తి, మరో ఎకరా పొలంలో ఉల్లి సాగు చేశారు. గాజులదిన్నె జలాశయం సమీపంలో పొలం ఉండటంతో రూ.10 వేలు వెచ్చించి 10 అడుగుల లోతున కుంట తవ్వుకున్నారు. అందులోంచి నీటిని డీజిల్ ఇంజిన్ సాయంతో పొలానికి పారిస్తున్నారు. ఇందుకు నిత్యం డీజిల్ కోసమే రూ.500 వరకు వెచ్చించాల్సి వస్తోందని అంజినయ్య వాపోయారు.

నరాల బాధితులకు నరకం

■ పెద్దాసుపత్రిలో శస్త్రచికిత్సలకు గ్రహణం
■ నత్తనడకన ఆపరేషన్ థియేటర్ల మరమ్మతులు

మూతపడిన న్యూరో విభాగం ఆపరేషన్ థియేటర్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలోని న్యూరో సర్జరీ, యూరాలజీ విభాగాల్లో శస్త్రచికిత్సలు సకాలంలో జరగక రోగులు అల్లాడిపోతున్నారు. గత్యంతరం లేక కొందరు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. సర్వజన వైద్యశాలలో న్యూరో సర్జరీ, యూరాలజీ విభాగాలకు 2017లో ప్రత్యేకంగా మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. అప్పట్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పాడయ్యాయి. వీటికి మరమ్మతులు చేపడుతున్నారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు ఎంతకూ పూర్తి చేయకపోవడంతో.. ఈ రెండు విభాగాలకు వచ్చే రోగులకు ఇతర విభాగాల ఆపరేషన్ థియేటర్లలో శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తోంది. అక్కడా ఎక్కువ కేసులు ఉండటంతో వీరి వంతు వచ్చే వరకు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. ఫలితంగా రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు.

తీరని వేదన

- వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన వనజాక్షి వయసు 15 ఏళ్లు. రెండు వారాల కిందట బహుళ అంతస్తుల భవనంపై ఆడుకొంటూ ప్రమాదవశాత్తు కింద పడటంతో నడుము విరిగింది. ఈనెల 4న న్యూరోసర్జరీ వార్డులో చేర్చారు. వెన్నెముకకు శస్త్రచికిత్స చేయాల్సి ఉంది. ఈ కేసు సీరియస్‌గా ఉన్నా ఆపరేషన్ చేయలేని పరిస్థితి.
- ప్రొద్దుటూరుకు చెందిన హుస్సేనమ్మకు 55 ఏళ్లు. ప్రమాదంలో వెన్నెముక విరిగింది. గతనెల 30న సర్వజన వైద్యశాల న్యూరో సర్జరీ వార్డులో చేర్చారు. ఈమెకు పదిరోజులుగా శస్త్రచికిత్స చేస్తామని చెబుతున్నారు. కానీ చేయడం లేదు.
- కల్లూరు మండలం చెట్లమల్లాపురానికి చెందిన లక్ష్మీదేవికి మూత్రపిండాల్లో రాళ్లు ఉండటంతో శస్త్రచికిత్స చేయాలని ఈనెల 4న యూరాలజీ విభాగంలో చేర్చుకున్నారు. ఈ విభాగానికీ ఆపరేషన్ థియేటర్ అందుబాటులో లేకపోవడంతో ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది.

నాలుగు నెలలుగా నత్తనడకే

జీజీహెచ్‌లోని సూపర్ స్పెషాలిటీ విభాగంతో పాటు మాడ్యులర్ ఓటీలకు రూ.3 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. న్యూరో, యూరాలజీ విభాగాల ఓటీల మరమ్మతు పనులు నారాయణరెడ్డి అనే గుత్తేదారు రూ.55 లక్షలకు దక్కించుకున్నారు. ఆయన ఉప గుత్తేదారు మహేశ్‌నాయుడికి అప్పగించారు. పనులు మొదలుపెట్టి నాలుగు నెలలు పూర్తవుతున్నా నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ఈ రెండు విభాగాలకు ఓటీలు లేక ప్రత్యామ్నాయ ఓటీల్లో శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తోంది. ఆయా విభాగాల్లో శస్త్రచికిత్స కేసులు ఎక్కువగా ఉండటంతో ఏమాత్రం ఖాళీ దొరకడం లేదు. దీంతో శస్త్రచికిత్సల కోసం వారాల తరబడి బాధితులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నెల	న్యూరోసర్జరీ	యూరాలజీ
జనవరి	85	135
ఫిబ్రవరి	54	100
మార్చి	60	145
ఏప్రిల్	53	135
మే	69	150
జూన్	53	125

రోజురోజుకు సేవలు తీసికట్టు

- గతంలో న్యూరో సర్జరీ విభాగంలో నెలకు 85 నుంచి 100 వరకు శస్త్రచికిత్సలు చేసేవారు. యూరాలజీ విభాగంలో ప్రతినెలా 135 నుంచి 175 మందికి ఆపరేషన్లు చేసేవారు. ఈ రెండు విభాగాల్లో అధికశాతం శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ కింద జరిగేవి.
- గతంలో న్యూరో సర్జరీ విభాగంలో వారంలో రెండు రోజులు ఓపీలు మిగతా 4 రోజులు శస్త్రచికిత్సలు చేసేవారు. ప్రస్తుతం వారంలో రెండు రోజులు మాత్రమే పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో ఆపరేషన్లు చేస్తున్నారు. అది కూడా ఖాళీ ఉంటేనే. దీంతో నెలనెలా శస్త్రచికిత్సల సంఖ్య తగ్గిపోతోంది. గతంలో న్యూరో సర్జరీ విభాగంలో నెలకు 100 వరకు శస్త్రచికిత్సలు చేసేవారు. ప్రస్తుతం 50 నుంచి 60 వరకు మాత్రమే చేస్తున్నారు. "యుద్ధప్రాతిపదికన పూర్తిచేయించి రోగుల ఇబ్బందుల్లేకుండా శస్త్రచికిత్సలు చేస్తామని" **ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ, చిరంజీవులు** పేర్కొన్నారు.

ఉద్యోగాలకని వెళ్తే నిలువునా దోచేశారు

కర్నూలు, న్యూస్‌టుడే : డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు జనవరి మొదటి వారంలో తిరుపతిలో జరిగిన ఉద్యోగ ఎంపికలకు హాజరయ్యారు. అక్కడికి చేరుకున్న ఐదుగురు విద్యార్థులపై కొందరు దాడిచేసి చరవాణులతో పాటు రూ.35 వేల నగదు లాక్కున్నట్లు సమాచారం. జరిగిన ఘటను అదేరోజు బాధితులు తమను ఉద్యోగ ఎంపికకు పంపిన అధ్యాపకుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. చోరీ, దాడి జరిగిన విషయం ఎవరికీ చెప్పకుండా తిరుపతి నుంచి డోన్‌కు వచ్చేయండని ఆ అధ్యాపకుడు చెప్పడంతో చేసేది లేక విద్యార్థులు వెనక్కి వచ్చారు. కళాశాలలో స్నేహితులు, ఇతర అధ్యాపకులతో కూడా ఈ విషయం చర్చించవద్దని సదరు అధ్యాపకుడు చెప్పినట్లు తెలుస్తోంది. గతంలో ఉద్యోగాల ఎంపికల నిమిత్తం తిరుపతికి వెళ్లిన కర్నూలు నగరానికి చెందిన నలుగురు విద్యార్థులకు కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. వారి ద్వారానే జనవరిలో జరిగిన ఘటన ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' విద్యార్థులతో మాట్లాడగా.. తమను కొట్టి సెల్‌ఫోన్లు, నగదు తీసుకెళ్లారని చెప్పారు. ఈ విషయం గురించి ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారతి మాట్లాడుతూ.. జనవరిలో తమ కళాశాలలో న్యాక్ బృందం పర్యటించిందని, ఆ సమయంలో ఉద్యోగ ఎంపికకు విద్యార్థులను పంపలేదని సమాధానం ఇచ్చారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని నిరుద్యోగ యువత కోరుతోంది.

పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బి.తాండ్రపాడులో ఉన్న ప్రభుత్వ మైనారిటీ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. ఇంటర్ ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9912342098 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

రెన్యువల్ చేసుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులకు 2025- 26 విద్యా ఏడాదికి రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలని కేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. 19వ తేదీలోపు ఆయా కళాశాలల్లో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. అనంతరం కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

ఎరువుల బండి.. ఆదోని చేరెనండి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారులు భరోసా ఇస్తున్నారు. ఆదోని రైల్వే గూడ్స్ రేక్ పాయింట్‌కు గురువారం 3001 మెట్రిక్‌టన్నుల క్రిభ్కో యూరియా బస్తాలు వచ్చినట్లు ఆదోని మండల వ్యవసాయాధికారి సుధాకర్ తెలిపారు. మండలంలోని కేడీసీఎంఎస్ గోదాం, చిన్నపెండేకల్లు, అరేకల్, కపటి, సంతేకూడ్లూరు, బసాపురం రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీలర్లు ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయించినా.. యూరియాతో ఇతర మందులు కొనుగోలు చేయాలని షరతులు పెట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఆదోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం 246 మంది రైతులకు యూరియా పర్మిట్లు జారీ చేయగా.. 810 బస్తాలు కేడీసీఎంఎస్ గోదాం, 1200 బస్తాలు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేశామన్నారు.

శ్రమయేవ స్వయం వృద్ధి

■ సాంకేతిక యూనిట్ల ఏర్పాటుకు ఉత్తర్వులు

■ ఎస్సీ యువతకు ప్రభుత్వం తోడ్పాటు



నంద్యాల పట్టణం, కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ఎస్సీ కార్పొరేషన్‌ను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అర్హులైనవారికి రుణాలిచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానించింది. సంప్రదాయ యూనిట్లకు భిన్నంగా సాంకేతికత జోడించి కొత్త యూనిట్లు ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. రుణాల పంపిణీకి సంబంధించి మూడుగా విభజించారు. మొదటి విభాగం రూ.3 లక్షల లోపు, రెండో విభాగం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల లోపు, మూడో విభాగంలో రూ.10 లక్షల లోపు యూనిట్లు ఉంటాయి.

ఎంపిక చేయాల్సిన లబ్ధిదారులు : 973
మొత్తం రుణ ప్రణాళిక : రూ.40.73 కోట్లు
లభించే రాయితీ : రూ.16.11 కోట్లు
బ్యాంకులు ఇచ్చేవి : రూ.22.59 కోట్లు
లబ్ధిదారుల వాటా : రూ.2.03 కోట్లు

బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పెద్దఎత్తున రుణాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం.. ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల కింద గతంలో రుణాలిచ్చింది. వీటితో చాలామంది ఇన్నోవా వాహనాలతోపాటు వ్యవసాయ యంత్రాలు తదితరాలు కొనుగోలు చేశారు. 2015 నుంచి 2018 వరకు ఈ రుణాలు తీసుకుని పలువురు ఆర్థికంగా స్థిరపడ్డారు. కానీ చాలామంది లబ్ధిదారులు బ్యాంకులకు రుణాలు చెల్లించలేదు. సుమారు రూ.50 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. వీటిని వసూలు చేసేందుకు ప్రత్యేకంగా రికవరీ అధికారులను నియమిస్తున్నారు. వీరి ద్వారా బకాయిలు త్వరగా వసూలు చేయాలని ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

సృజనాత్మకత జోడించేలా..

- సంప్రదాయ పద్ధతుల్లో కాక సాంకేతికత, సృజనాత్మక జోడించి వ్యాపారం చేసేలా ప్రభుత్వం ఎస్సీ యువతను ప్రోత్సహిస్తోంది. పూల బొకేల వ్యాపారం, వర్మీ కంపోస్టు, ఐటీ సేవలు, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఎల్ఈడీ బల్బుల తయారీ, నీళ్ల సీసాల రీఫిల్లింగ్, వాటర్ రీసైక్లింగ్ యూనిట్లు తదితరాలు మొదటి విభాగంలో ఉన్నాయి.
- చరవాణుల మరమ్మతులు, సబ్బుల తయారీ, మొబైల్ కార్‌వాష్, అడ్వెంచర్ టూరిజం, పట్టు పరిశ్రమ, వెడ్డింగ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్, జూట్ బ్యాగ్, సౌరశక్తి పరికరాల అమరిక, సోలార్ ప్యానెళ్లు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్, హెర్బల్ స్టోర్, బ్యూటీపార్లర్, మెడికల్ ల్యాబ్, బేకరీ, బ్రిక్ ఫ్లైయాష్, ఈవీ బ్యాటరీ తయారీ విభాగాలు రెండో విభాగంలో ఉన్నాయి.
- ప్యాసింజర్ కారు, ఆటో, రవాణా రంగంలో వాహనాలు, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం తదితరాలు మూడో విభాగంలో ఉన్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడేలా యువతకు అవకాశం కల్పించనున్నారు.

(c) eenadu

ఎర్రజెండా.. ప్రమాద హెచ్చరిక

ఆలూరు పట్టణంలోని గుంతకల్లు వెళ్లే కూడలి వద్ద గుంత ప్రమాదకరంగా మారింది. రాకపోకలు సాగించే వారికి ప్రమాద హెచ్చరికగా ఎర్ర జెండాను ఏర్పాటు చేశారు. కూడలిలోని కల్వర్టుపై రెండు నెలల కిందట గుంత పడింది. ప్రమాదకరంగా ఉన్నా.. అధికారులు పట్టించుకోలేకపోతున్నారు. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏమాత్రం గమనించకపోయినా.. గోతిలో పడాల్సిందే. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాగూ స్పందించడం లేదని, బండరాయి అడ్డుగా ఉంచి ఎర్ర జెండా ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా స్పందించి గుంతను పూడ్చి వేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఆలూరు

బండి లాగినా.. ప్రమాదకరమేనండీ!

భవన నిర్మాణ కూలీలు రోజూ పనులు చేసుకొని తిరిగొచ్చే సమయంలో ట్రాక్టర్ ట్రాలీలో శ్లాబ్ పరికరాలు, ఈ నిర్మాణ సామగ్రి వేసుకొని.. వాటిపై కట్టిన కట్టెలను పట్టుకొని ఇలా ప్రమాదకరంగా కూర్చుంటున్నారు. దీనితోపాటు ట్రాలీ వెనుక సిమెంటును కలిపే యంత్రాన్ని కూడా కట్టి తీసుకెళ్తున్నారు. వీరితోపాటు రోడ్డుపై ఇతర వాహనాలకూ ముప్పు పొంచి ఉంది. దారిలో గుంతలు, వేగ నియంత్రికలు, మలుపుల వద్ద ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదం.

- న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

రోడ్డుపై తీగ.. ప్రయాణికుల ఆందోళన

గడివేముల-నంద్యాల రహదారిలో పులిమద్ది గ్రామ సమీపంలో 220కేవీ విద్యుత్తు లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి తీగ రహదారిపై పడటంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. తీగకు కరెంటు సరఫరా ఉందని అక్కడి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వెళ్లి విద్యుత్తు సరఫరా లేదని నిర్ధారించిన తర్వాత రాకపోకలు సాగాయి. సిబ్బంది నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నారని, తీగ ప్రయాణికులపై పడుంటే ప్రమాదం జరిగేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, గడివేముల

పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం ఓ మోస్తరు వర్షం కురిసింది. పత్తికొండలో 26.5 మి.మీ., దేవనకొండ 16.0, ఆదోని మండలం బురుజుల 14.5, కోడుమూరు మండలం ప్యాలకుర్తిలో 5.5, తుగ్గలి మండలం చెన్నంపల్లి 4.5, సి.బెళగల్ మండలం గుండ్రేవుల 4.25, కర్నూలు నగరంలో వర్షం కురిసింది. నగరంలో అరగంటకు పైగా కురిసిన వర్షానికి ప్రధాన రహదారుల్లో జలమయమయ్యాయి.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం బైచిగేరి గ్రామ సమీపంలో భరత్‌నగర్‌కు చెందిన ఉషారాణి అనే మహిళను పట్టణానికి చెందిన తండ్రి కుమారుడు సిద్ధమూర్తి, అమర్ కులం పేరుతో దూషించారని ఉషారాణి ఫిర్యాదు చేసినట్లు తాలూకా పోలీసులు తెలిపారు. సిద్ధమూర్తికి చెందిన జిన్నింగ్ పరిశ్రమలో ఉషారాణి కూలి పనులకు వెళ్లేవారు. బకాయి కూలీ డబ్బులు అడిగినందుకు కులం పేరుతో దూషించారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిరువురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇంట్లోనే చదువుకోవచ్చు

☛ దూరవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో రెగ్యులర్‌గా చదువుకునే అవకాశం లేని పిల్లలు, వయోజనులు, చదువుకు దూరమైన వారు, బడి మధ్యలో మానేసిన వారు, పది, ఇంటర్‌లో అనుత్తీర్ణులైన వారు, ఔత్సాహిక అభ్యాసకులు, ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు పొందేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వరంగా మారింది. వారు తిరిగి చదువుకునేందుకు ప్రభుత్వం సార్వత్రిక విద్య ద్వారా అవకాశాన్ని కల్పిస్తోంది. ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ 2025-26 విద్యా సంవత్సరానికి గాను పది, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తోంది.

విద్యార్హతలు ఇవే..

● **పదో తరగతి:** అభ్యర్థి ఏదైనా పాఠశాలలో చదివిన టీసీ గానీ, రికార్డ్ షీట్ గానీ, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. ఏ పాఠశాలలోనూ ప్రవేశం పొందకపోయినా, ఎటువంటి విద్యార్హత లేకపోయినా పదోతరగతి చదివే సామర్థ్యం ఉంటే ప్రవేశం పొందవచ్చు. 2025 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు.

● **ఇంటర్మీడియట్:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదోతరగతి ఉత్తీర్ణులవ్వాలి. మార్కుల జాబితా, టీసీ ఇవ్వాలి. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో ఒకదాన్ని ఎంపిక చేసుకోవచ్చు. వయోపరిమితి 2025 ఆగస్టు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. ఎంపీసీ, ఎంబైపీసీ, బైపీసీ, ఎంఈసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయి.

● **ప్రవేశ కాలపరిమితి:** ఓపెన్ స్కూల్‌లో ఏ కోర్సులో నైనా రిజిస్ట్రేషన్ పొందిన నాటి నుంచి ఐదేళ్ల వరకు అడ్మిషన్ చెల్లుబాటు అవుతుంది.

● **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 2025 జులై 31.

● **రూ.200 అలస్య రుసుముతో గడువు:** 2025 ఆగస్టు 15.

దరఖాస్తు విధానం: పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం ఏపీ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌లో ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసిన వారు ఎంచుకున్న ఓపెన్ స్కూల్ కేంద్రంలో ఇవ్వాలి.

గత ఐదేళ్లలో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు

సంవత్సరం	పదో తరగతి	ఇంటర్మీడియట్
2020-21	3,559	3,681
2021-22	2,748	2,980
2022-23	1,578	2,746
2023-24	2,402	3,232
2024-25	1,267	1,586

ఓపెన్ స్కూల్‌లో అభ్యర్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ఉమ్మడి జిల్లాలో 60 కేంద్రాలు

నంద్యాల జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్ కలిపి 25 కేంద్రాలు, కర్నూలు జిల్లాలో 35 కేంద్రాలు ఉన్నాయి. అభ్యర్థులకు రెండో శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో తరగతులను నిర్వహిస్తారు. ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను బోధన చేస్తున్నారు. అభ్యర్థులు 30 తరగతులకు హాజరు కావాలి.

జగన్‌కు టీఎంసీకి క్యూసెక్కులకు తేడా తెలియదు

- మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియకుండా జగన్ ఐదేళ్లు సీఎంగా ఎలా పనిచేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. వరద జలాలు, నికర జలాలపై ఏమాత్రం అవగాహన లేకుండా ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మల్లాల పర్యటనకు వచ్చిన మంత్రి కర్నూలు అతిథిగృహంలో గురువారం పాత్రికేయులతో మాట్లాడారు. 1975 నుంచి 2025 వరకు 50 ఏళ్లలో 1,53,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రం పాలైనట్లు భారత ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని మంత్రి చెప్పారు. ఏటా 3150 టీఎంసీలు చొప్పున సముద్రం పాలయ్యే వరద నీటిని నిబంధనల మేరకు రాయలసీమకు మళ్లించేందుకు పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తుంటే.. జగన్ అడ్డుచెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాయలసీమ అభివృద్ధికి వైకాపా ఐదేళ్లలో ఏం చేసిందో చెప్పాలన్నారు. కీలకమైన హంద్రీనీవాను గాలికొదిలేశారని విమర్శించారు. సీమ అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతున్నారని, అందువల్లే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని చురకలంటించారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై ఇరురాష్ట్రాల సీఎంలు చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని పందికోన జలాశయం కింద 55 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.210 కోట్లతో అధికారులు పంపిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్రంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

పంచ్ కొడితే పతకాలే

☛ బాక్సింగ్‌లో రాణిస్తున్న మోహనకృష్ణసాయి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తాచాటుతున్నాడు ఆత్మకూరు పట్టణంలోని అప్పలరావువీధికి చెందిన మోహనకృష్ణసాయి. ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామం డీపాల్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతూ.. బాక్సింగ్ విభాగంలో దినదినాభివృద్ధి చెందుతూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాల పంట పండిస్తున్నాడు.

నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయి వరకు..

మోహనకృష్ణసాయి 47, 48 కిలోల విభాగంలో తలపడుతున్నాడు. 2024 అక్టోబరులో ఆత్మకూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో నియోజకవర్గం స్థాయిలో, అక్కడి ఎంపికై జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. నవంబరులో నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబరులో మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచాడు. ఈ నెల 8న కోవెలకుంట్లలో జరిగిన నంద్యాల సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించి.. మరోసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 13న విశాఖపట్నంలోని రైల్వే స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. నిత్య సాధన, కోచ్ ఉపేంద్ర, తల్లిదండ్రుల సహకారంతో జాతీయజట్టులో స్థానం సంపాదించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే ధ్యేయమని చెబుతున్నాడు మోహనకృష్ణసాయి.

సబ్ జూనియర్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మోహనకృష్ణసాయి

నలుగురికి పునర్జన్మనిచ్చిన తరుణ్

☛ జీవన్మృతుడి అవయవాలు దానం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రహదారి ప్రమాదంలో గాయపడి.. ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాల దానంతో నలుగురి ప్రాణాలకు రక్షణ కలిగింది. నంద్యాల జిల్లా పాములపాడు మండలం కొత్త బనకచర్లకు చెందిన ఎం.రాజు, ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు ఎం.తరుణ్(21) ఈనెల 9న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. 10న కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. 14న మెడికవర్ హాస్పటల్‌లో చేర్చారు. 16న బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు చెప్పారు. ఆసుపత్రి యాజమాన్యం జీవన్‌దాన్ గురించి యువకుడి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఒప్పించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ సాయిసుధీర్ నేతృత్వంలో మెడికవర్ యూరాలజిస్టు డా.అబ్దుల్ సమద్, నెఫ్రాలజిస్టు డా.సిద్ధార్థ హేరూర్, డా.ప్రవీణ్ గురువారం తరుణ్ అవయవాలు సేకరించారు. ఊపిరితిత్తులను గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. కర్నూలు సర్వజన వైద్యశాల, కిమ్స్ ఆసుపత్రికి మూత్రపిండాలు, కాలేయాన్ని పంపించారు. తరుణ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

బెట్టింగ్ అప్పు.. ఖాతాకు ముప్పు

☛ మైనస్‌లోకి వెళ్తున్న బ్యాంకు ఖాతాలు

● ఓ వ్యక్తి బెట్టింగ్ ఆడేవాడు. వచ్చిన నగదును అతను అప్పుదారులకు చెల్లించేవాడు. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వ్యక్తి ఖాతా ఫ్రీజ్‌లోకి వెళ్లిపోయింది. ఆ వ్యక్తికి వచ్చింది కేవలం రూ.50 వేలు కాగా.. అతని ఖాతాలో రూ.1.40 లక్షలు ఫ్రీజ్ కావడంతో దిక్కుతోచక సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

● ఒక వ్యక్తి జూదం ఆడేవాడు. ఈ క్రమంలో తన మిత్రుడి వద్ద రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. జూదం ద్వారా నగదు రాగా వెంటనే తన మిత్రుడికి రూ.లక్ష చెల్లించాడు. ఆ తర్వాత అతని బ్యాంకు ఖాతాలో రూ.2 లక్షలు ఫ్రీజ్ చేశారు. బ్యాంకుకు వెళితే మీ ఖాతా ఫ్రీజ్ చేయాలంటూ కోర్టు నుంచి నోటీసు వచ్చినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : ఎవరో చేసిన నేరాన్ని ఆసరాగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు అమాయకుల ఖాతాలను బ్లాక్ చేసి వారికి తెలియకుండానే బ్యాంకు ఖాతాలో డబ్బులు మైనస్‌లోకి వెళ్లేలా చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రతి నెలా 20కిపైగా ఫిర్యాదులు వస్తున్నాయి. తమ నగదు కోసం బాధితులు బ్యాంకులు, సైబర్ పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఈ ఏడాది జూన్ వరకు 10 కేసులకు సంబంధించి రూ.1.79 కోట్లను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. అందులో 7 కేసులకు సంబంధించి రూ.35.37 లక్షలను ఫ్రీజ్ చేశారు. రెండు కేసులకు సంబంధించి రూ.15.15 లక్షలను బాధితుల ఖాతాలో జమ చేశారు.

జరిగిన కొన్ని ఘటనలు

● నంద్యాల ఎస్బీఐ కాలనీకి చెందిన ఓ ఒప్పంద ఉద్యోగి తన క్రెడిట్ కార్డుల ఆధారంగా ఓ ఫైనాన్స్ సంస్థ పరిధిలో (నెలవారీ కంతులు చెల్లించనివారు) మొత్తాన్ని ఇతను చెల్లించి వారు ఇచ్చే కమీషన్‌కు ఆశపడి తీసుకునేవాడు. ఈ క్రమంలో ఈనెల ప్రారంభంలో ఆయన బ్యాంకు ఖాతాలో సుమారు రూ.81 వేలను సైబర్ క్రైమ్ అధికారులు ఫ్రీజ్ చేశారు. అతను బ్యాంకు అధికారులతో మాట్లాడగా గుజరాత్ రాష్ట్ర పరిధిలో సైబర్‌క్రైమ్ కేసు నమోదైందని చెప్పారు. ఓ వ్యాపారి ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటడం, అతని సన్నిహితులు ఆడటం.. ప్రధాన బాధితుడు లేయర్ 1లో ఉండగా నంద్యాలకు చెందిన ఓ వ్యక్తి లేయర్ 2గా ఉన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

- వంశీధర్, సైబర్ క్రైమ్ సీఐ

నేడు చాలా నకిలీ వెబ్‌సైట్లు పుట్టుకొస్తున్నాయి. వాటిని క్లిక్ చేయడం ద్వారా ఖాతాల్లో డబ్బులు మాయమవుతున్నాయి. మరోవైపు ఇతరులకు డబ్బులు బదిలీ చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మనకు ఎవరైనా యూపీఐ ద్వారా డబ్బులు పంపుతున్నారంటే.. ముందుగా ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలి. సైబర్ బాధితులు వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేస్తే 24 గంటల్లో వారికి డబ్బులు జమయ్యే అవకాశముంది.

వివాహిత మృతి.. ఆసుపత్రిపై కుటుంబ సభ్యుల దాడి

కర్నూలు నేరవిభాగం, వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పరిధిలోని కల్లూరు పోలీసు కాలనీకి చెందిన వడ్ల అనిత (20) మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. మృతురాలి భర్త పోలీసు ఫిర్యాదులో పేర్కొన్న అంశాల మేరకు.. అనంతపురం జిల్లా పామిడికి చెందిన పోతులూరయ్య, శారదమ్మ దంపతుల కుమార్తె అనితకు స్థానిక కల్లూరు ఎస్టేట్ పోలీసు కాలనీకి చెందిన స్థిరాస్తి వ్యాపారి నాగేంద్రప్రసాద్‌తో 2023 సెప్టెంబరు 2న వివాహం జరిగింది. ఈనెల 12న అనితకు జ్వరం రావడంతో డోలో650 మాత్రలు వేసుకున్నారు. జ్వరం తగ్గకపోగా విరేచనాలు కూడా అవడంతో 15వ తేదీన సాయంత్రం సమీపంలోని శ్రీచక్ర ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు చికిత్స చేసి ఐవీ మందులు రాసిచ్చి మరుసటిరోజు కూడా వాడమని చెప్పి పంపారు. బుధవారం సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న శ్రీసాయి క్లినిక్‌లో ఆర్ఎంపీ వైద్యుడు పరమేశ్వరరెడ్డి వద్దకు వెళ్లి సెలైన్ పెట్టించుకుని, ఐవీ ఇంజెక్షన్ చేయించుకున్నారు. ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె వణికిపోతూ అచేతనంగా పడిపోయారు. రాత్రి 10.30 గంటలు దాటిన సమయంలో కుటుంబ సభ్యులు హుటాహుటిన మళ్లీ శ్రీచక్ర ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో అనిత కుటుంబసభ్యులు ఆసుపత్రి వైద్యులు సరైన చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఈనెల 15న శ్రీచక్ర ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన మందులు వాడటం వల్లే అనిత మృతి చెందినట్లు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు ఆసుపత్రిపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. తన భార్య అనిత మృతిపై అనుమానం ఉంటూ నాగేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ విక్రమ్‌సింహా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించిన తర్వాత ఫోరెన్సిక్ వైద్యులు పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆసుపత్రి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వడ్ల అనిత (పాతచిత్రం)

వైద్యులకు సంబంధం లేదు

అనిత మృతితో శ్రీచక్ర హాస్పిటల్ వైద్యులకు ఎలాంటి సంబంధం లేదని ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. వారు ఈనెల 15న ఆసుపత్రిలో వైద్యం తీసుకున్నారని తెలిపారు. బుధవారం రాత్రి మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకొచ్చారని, ఇందులో వైద్యుల పాత్ర ఏమీ లేదన్నారు. శ్రీచక్ర హాస్పిటల్‌లో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామచంద్రనాయుడు, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, ఆప్నా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాహుల్, డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ శాంతిరాజ్‌తో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైద్యులకు సంబంధం లేకున్నా ఆసుపత్రిపై దాడులు చేసి నష్టం కలిగించడం సమంజసం కాదన్నారు.

బాధితుల దాడిలో పగిలిన అద్దాలు

దాడిపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : శ్రీచక్ర ఆసుపత్రిపై దాడి ఘటనపై డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనిత కుటుంబ సభ్యులైన ఈరన్న, చంద్ర మరికొందరు దాడికి పాల్పడినట్లు గుర్తించామని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు పోలీసులు వివిధ చట్టాల కింద వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బీసీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లకు ఆహ్వానం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాలోని మహాత్మాజ్యోతిబాపులే గురుకుల పాఠశాల(6,7,8,9 తరగతులు)ల్లో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాలల కన్వీనర్, ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని 9 పాఠశాలల్లో దరఖాస్తు ఫారాలు పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పాణ్యం నెరవాడ వద్ద ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 22నుంచి 23వ తేదీలోపు అందజేసి హాల్‌టికెట్ తీసుకోవాలన్నారు. 25న ఉదయం 10.30నుంచి 12.30గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.

జొన్నగిరిలో వజ్రం లభ్యం

తుగ్గలి, న్యూస్‌టుడే: జొన్నగిరి గ్రామంలో పొలానికి వెళ్లిన రైతుకు వజ్రం దొరికినట్లు తెలిసింది. దాన్ని అనంతపురం నగరానికి చెందిన వ్యాపారి రూ.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం. జొన్నగిరి, పగిడిరాయి, తుగ్గలి పొలాల్లో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

గర్భవిచ్ఛిత్తిపై వైద్యాధికారుల విచారణ

అమరచింత, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ గర్భిణి లింగ నిర్ధారణ పరీక్ష చేసుకున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు గురువారం వైద్యాధికారులు విచారణ చేశారు. ఆడశిశువు ఉందని తేలడంతో ఈమె కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భవిచ్ఛిత్తి చేసుకున్నట్లు కేంద్ర వైద్య మంత్రిత్వశాఖకు ఫిర్యాదు అందింది. ఈమేరకు గురువారం కర్నూలు జిల్లా ఉప వైద్యాధికారి వై.నాగప్రసాద్‌బాబు, లీగల్ అడ్వయిజర్ ఎస్.సుమలత, డెమో అధికారి శ్రీనివాసులు స్థానిక డీఎంఆర్ఎం పీహెచ్‌సీ మండల వైద్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో మాట్లాడారు. సదరు మహిళతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT & RECOVERIES FOR OUR KURNOOL BRANCH

Business Development & Recoveries Assistants:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in the relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in Chit Fund/ Financial Institutions will be given preference.

Please attend **WALK-IN-INTERVIEW ON EITHER 19th JULY, 2025 (SATURDAY) OR 20th JULY, 2025 (SUNDAY) AT OUR KURNOOL BRANCH from 10.30 A.M. to 4.00 P.M.** alongwith latest Resume, xerox copies of educational certificates, recent colour passport size photographs and copy of PAN Card, Aadhaar Card & Bank passbook first page at the following address.

The Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
 # 40/383, Bhupal Complex, Park Road,
KURNOOL - 518001. A.P.
☎ Ph. No. 08518 - 220939/ 227785

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు డీఎస్పీ బంగ్లా ప్రధాన రహదారిపై ఉన్న ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద రైతు అంజనేయులు(79) గురువారం బలవన్మరణానికి పాల్పడ్డారు. రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామానికి చెందిన రైతు అంజనేయులు దంపతులకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అంజనేయులు తనకున్న నాలుగు ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారు. కొన్నేళ్లుగా పంటలు సరిగా పండక చేసిన అప్పులు ఎలా తీర్చాలో మనస్తాపం చెందారు. దీనికితోడు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడన్నారు. బుధవారం ఆదోని పట్టణంలోని ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన రైతు గువ్వల రంగస్వామి(46) ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన రంగస్వామికి మూడు ఎకరాల పొలం ఉంది. మూడేళ్లుగా సరైన పంటలు పండక రూ.8లక్షల వరకు అప్పులు చేశారు. అప్పులు తీర్చేందుకు కుటుంబ సభ్యులతో ఏడాది కిందట హైదరాబాద్‌కు వలస వెళ్లారు. బుధవారం రంగస్వామి గుడిమిరాళ్ల గ్రామానికి వచ్చారు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్రమనస్తాపంతో ఇంట్లో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ సమయంలో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉన్నారు. మృతుడికి భార్య హనుమంతమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గువ్వల రంగస్వామి (పాతచిత్రం)

దాడి ఘటనలో.. కర్ణాటక వాసి మృతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: దుండగుడి దాడిలో ఓ కర్ణాటకవాసి ప్రాణాలు కోల్పోయిన ఘటన మంత్రాలయం బస్టాండ్ వద్ద గురువారం రాత్రి జరిగింది. మర్మాంగంపై బలంగా తన్నడంతో అచేతనంగా పడిపోయిన అతణ్ని నిర్దయగా రోడ్డు పక్కకు ఈడ్చేసి దుండగుడు దర్జాగా వెళ్లిపోయిన దృశ్యం నిఘా నేత్రాలకు చిక్కింది. ఎస్సై శివాంజల్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎదురుగా ఉన్న ప్రయివేటు వసతి గృహం నిఘా నేత్రాలను పరిశీలించారు. మృతుడు కర్ణాటక రాష్ట్రం, ఎరిగేరి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన బోయ దుళ్లయ్య(38)గా గుర్తించారు. ఇక్కడ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పనులు లేనప్పుడు స్థానిక హోటళ్లలో పనిచేస్తుండేవాడు. బస్టాండు లోపలి నుంచి బయటకు వస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు అటుగా వెళ్తున్న దుళ్లయ్యపై దాడి చేసినట్లు కనిపించింది. అంబులెన్స్ సిబ్బంది దుళ్లయ్యను పరిశీలించగా, చనిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు. మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి..

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల నుంచి ఆర్ఎస్ రంగాపురం వెళ్లే రైల్వే పట్టాలపైన గుర్తు తెలియని వ్యక్తి బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు డోన్ రైల్వే పోలీసులు గురువారం తెలిపారు. మృతుడి వయసు 25 నుంచి 30 ఏళ్ల ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ మధుసుధాకర్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వెల్లడించారు.

గుర్తుతెలియని యువకుడి దుర్మరణం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదోని- ఇస్వీ రైల్వేస్టేషన్ల మధ్య 497/13-15 కి.మీ. వద్ద గుర్తుతెలియని యువకుడు రైలు నుంచి కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు దొరకలేదన్నారు. మృతుడి ఎడమ చేతిపై గుజరాతీ భాషలో అక్షరాలు, పిల్లనగ్రోవి పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : శ్రీచక్ర ఆసుపత్రిపై దాడి ఘటనపై డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 15న అనారోగ్యంతో బాధపడుతున్న అనితను కుటుంబ సభ్యులు తన ఆసుపత్రికి తీసుకొచ్చారని, ఆసుపత్రిలో చేర్పించాలని సూచించినా వినకుండా ఇంటికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. మళ్లీ 16న రాత్రి తీసుకొచ్చారని, వైద్యుడు డాక్టర్ షేక్ సాదిక్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. దీంతో వారు ఆవేశంతో వైద్యునిపైనా, ఆసుపత్రి సిబ్బందిపైనా దాడి చేసి గాయపరిచారన్నారు. తర్వాత ఆసుపత్రిపై దాడిచేసి అద్దాలు, సామగ్రి ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అనిత కుటుంబ సభ్యులైన ఈరన్న, చంద్ర మరికొందరు దాడికి పాల్పడినట్లు గుర్తించామని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు పోలీసులు వివిధ చట్టాల కింద వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

JOBS

మీరు ఉన్న ప్రదేశంలో PRO గా వర్క్ చేయుటకు ప్రముఖ ఎడ్యుకేషనల్ సంస్థకు స్త్రీ/పు అభ్యర్థులు వెంటనే కావలెను. జీ+ క: 50 వేలు. Q: ఇంటర్/ డిగ్రీ. అనుభవం ఉన్నా/ లేకున్నా ✆ 8008013594, 8019442233.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగాలి

ఆలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగి ఎక్కడ పని చేసినా.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఎంపీడీవో మద్దిలేటి స్వామి అన్నారు. ఆలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేస్తూ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై వెళ్లిన ప్రభాకర్‌కు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రభాకర్‌ను సత్కరిస్తున్న ఎంపీడీవో, సచివాలయ ఉద్యోగులు

పాఠ్యపుస్తకాలు అందజేయాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని కళాశాల ఏఐఎస్ఎఫ్ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు బాబు, రంగస్వామి అన్నారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థి సమాఖ్య సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు మనోహర్, కృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ?: పెద్దహోతూరు బీసీ కాలనీలో మురుగు దారిపైకి చేరుతోంది. సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి. **- నాగరాజు, పెద్దహోతూరు**

✔: కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. మంజూరైన వెంటనే నిర్మిస్తాం. **- మద్దిలేటిస్వామి, ఎంపీడీఓ**

హొళగుంద, న్యూస్‌టుడే: ?: వందవాగిలి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలోని కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేయించాలి. **- వందవాగిలి గ్రామస్థులు**

✔: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషిచేస్తాం. **- పంచాయతీ అధికారులు**

ఆలూరు గ్రామీణ: ?: హుళేబీడు గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. నీటి సరఫరా సక్రమంగా చేపట్టాలి. **- చంద్ర, హుళేబీడు**

✔: బాపురం జలాశయంలో నీరు అడుగంటడంతో కొన్ని రోజులుగా నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం కాల్వకు నీరు వచ్చింది సక్రమంగా పంపిణీ చేపడతాం.

- రాంలీలా, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోతిరాళ్ల అంగన్వాడీ కేంద్రం వద్ద మురుగు కాల్వలో తాగునీటి పైపు లీకేజీ అవుతోంది. లీకేజీని అరికట్టి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి. **- గ్రామస్థులు, కోతిరాళ్ల**

✔: పైపులకు మరమ్మతులు చేపట్టి నీరు కలుషితం కాకుండా చర్యలు చేపడతాం.

- అంజనయ్య, గ్రామ సర్పంచి

ఆస్పరి: ?: బిల్లేకల్లు గ్రామంలో చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేశారు. అపరిశుభ్రత నెలకొంది.

- రాజు, రంగన్న, బిల్లేకల్లు

✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయిస్తాం.

- వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, బిల్లేకల్లు

క్షయ నివారణపై అవగాహన అవసరం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 60 ఏళ్లు పైబడిన వారికి ఉచితంగా మధుమేహం, రక్తపోటు, గళ్లపరీక్షలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యాధి నివారణకు తీవ్రస్థాయిలో కృషి జరుగుతోందని వైద్యాధికారిణి త్రివేణి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది బాబు రాజు, సీతరాముడు, సుబ్బమ్మబాయి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

చేతి పంపునకు మరమ్మతు

స్పందనకు వందనం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని గోకర్‌జెండా ప్రాంతంలోని కారిబోడి ప్రాంతంలోని చేతి పంపును పురపాలక నీటి విభాగం సిబ్బంది గురువారం మరమ్మతు చేశారు. ఈ ప్రాంతంలో బోరు పనిచేయకపోవడంతో నీటి ఇబ్బందులున్నాయని కాలనీవాసులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో స్పందించిన పురపాలక కమిషనర్ కృష్ణ నీటి విభాగం సిబ్బందికి సూచించి మరమ్మతు చేయించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

మజరా ముంగిట.. సమస్యల కుంపటి

☛ అధ్వానంగా పల్లె దారులు ☛ మౌలిక వసతులకు దూరం

"ఆలూరు నియోజకవర్గంలో 108 గ్రామ పంచాయతీలు ఉండగా.. వాటి పరిధిలో 53 మజరా గ్రామాలు ఉన్నాయి. జనాభా 3.36లక్షలు. సీసీ రహదారులు, మురుగు కాల్వల సమస్యలతో సతమతమవుతున్నారు. వచ్చిన అరకొర నిధులతో ప్రధాన పంచాయతీల్లోనే పనులు చేపడుతున్నారు. మౌలిక వసతుల ఊసే లేదని పలు సమావేశాల్లోనూ ప్రస్తావనకు వచ్చినా.. పట్టించుకునేవారే కరవయ్యారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."

మద్దికెర, ఆలూరు గ్రామీణం, పత్తికొండ గ్రామీణం, చిప్పగిరి న్యూస్‌టుడే: మజరా గ్రామాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్కువ జనాభా అధికంగా ఉన్న పల్లెలకు అభివృద్ధిలో ప్రాధాన్యం ఇవ్వడంలేదని, కావాల్సిన పనులను తీర్మానం కూడా చేయటం లేదని సభ్యులు చెబుతున్నారు. రహదారుల్లో ప్రయాణించే పరిస్థితి లేదు. ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.

ఇదీ పరిస్థితి..

● చిప్పగిరి మండలంలోని సంగాల, తిమ్మాపురం, కొట్టాల గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. రహదారులపైనే మురుగు నిలుస్తోంది.

● దౌల్తాపురం-సంగాల రహదారి కంకర తేలిక ప్రమాణికులు అవస్థలు పడుతున్నారు. నేమకల్లు మజరా గ్రామమైన సంగాలకు పదేళ్ల కిందట సీసీ రహదారి మంజూరైంది. నిధుల కొరత వల్ల కొంత దూరం వేసి వదిలేశారు. ప్రజలు అవస్థలు పడుతున్నారు.

చిప్పగిరి మండలం రామదుర్గం రహదారి దుస్థితి

పత్తికొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 87 గ్రామ పంచాయతీలకు గాను 82 మజరా గ్రామాలు ఉన్నాయి. అత్యధికంగా తుగ్గలి మండలంలో 23 పంచాయతీలు ఉండగా.. 28 మజరా గ్రామాలున్నాయి.

కంకర దారిపైనే ప్రమాణం - సుంకయ్య, సంగాల

కంకర తేలిన రహదారిపై ప్రయాణం నరకంగా మారింది. పెద్దపెద్ద గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నేమకల్లు నుంచి కేవలం కి.మీ. దూరం ఉన్న సంగాలకు రహదారి వేస్తే అభివృద్ధిలో దూసుకెళ్తుంది. దారి వేసి ప్రజల కష్టాలు తొలగించాలి.

తాగునీటికి తంటాలు

● పత్తికొండ మండలంలోని నలకదొడ్డి, దేవనబండ, చక్కరాళ్ల, పత్తికొండ పట్టణంలోని కొన్ని కాలనీలకు నేటికీ మూడు నాలుగు రోజులకోసారి నీటి సరఫరా సాగుతోంది.

● తుగ్గలి మండలంలోని ఎద్దులదొడ్డి, పగిడిరాయి బీసీ కాలనీ, పి.కొత్తూరు, శభాష్‌పురం, ముక్కెళ్ల గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటోంది.

● మద్దికెర మండలంలోని బురుజుల, అగ్రహారం గ్రామాల్లో తరచూ తాగునీటి సమస్య తలెత్తుతోంది. వారానికోసారి సరఫరా చేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు.

గోతుల్లో ప్రయాణం.. వీడని ప్రమాదం

ఆదోని పట్టణ శివారు బసాపురం గ్రామ ప్రధాన రహదారి ఇది. ఎస్ఎస్ ట్యాంకుకు వెళ్లే కూడలి వద్ద తారు చెదిరి, గుంతలు పడ్డాయి. వాహన చోదకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. రాత్రివేళలో ఈ గుంత కనిపించక వాహన చోదకులకు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై పడిన గుంతను పూడ్చివేయించి, ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

అసంపూర్తి నిర్మాణం.. ఆటంకాల పాఠం

మద్దికెర మండలంలోని బురుజుల గ్రామంలో పాఠశాల అదనపు గది ఏళ్ల తరబడి అసంపూర్తిగానే ఉంది. గత వైకాపా సర్కారు నాడు- నేడు కార్యక్రమం చేపట్టినా.. పనులు పూర్తిచేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. స్థానిక ప్రాథమిక పాఠశాల నిర్వహణలో భాగంగా గతంలో విద్యార్థుల సంఖ్యను బట్టి అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు లేవు. ఉన్న వారు సైతం ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయే పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బురుజుల (మద్దికెర)

కోతిరాళ్ల.. చేరేదెలా

పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామంలోని పాత పాఠశాల సమీపంలో కల్వర్టు నిర్మించకపోవటంతో గ్రామంలో నుంచి వచ్చే మురుగంతా ఇలా రహదారిలో నిలుస్తోంది. వాహనదారులు ఇలా మురుగు దాటి వెళ్లే సమయంలో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నిల్వ ఉండకుండా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, దీనివల్ల ప్రమాదాలు తప్పుతాయని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

చెదిరిన దారులు.. మునిగిన పంటలు

తుగ్గలి మండలంలో గురువారం కుండ పోత వర్షంతో దారులు చెదిరిపోయాయి.. పంటలు నీట మునిగాయి. మండలంలో 42.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. జొన్నగిరి గ్రామం నుంచి బొల్లవానిపల్లి గ్రామానికి వెళ్లే పాత దారిలో వాగుపై నిర్మించిన వంతెన ప్రారంభించక ముందే దెబ్బతింది. పైభాగంలో కురిసిన భారీ వర్షాలకు బుధవారం వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో వంతెన రెండు చివరలు వేసిన మట్టి కొట్టుకుపోయి, గుంతలు పడ్డాయి. కొత్తగా నిర్మించిన వంతెన ఎత్తు పెంచడంతో వాగు నీరంతా పక్కనే ఉన్న పొలాల్లోకి పారింది. పంటలు దెబ్బతిన్నాయని రైతులు నారాయణస్వామి, ఎంకన్న, శ్రీనివాసులు వాపోయారు. – న్యూస్‌టుడే, తుగ్గలి

సంక్షిప్త సమాచారం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఎస్కేడి.కాలనీలోని సంస్కృతి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 20వ తేదీన ఆవోపా వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్ గుప్తా, ఎన్ఆర్ఐ కాకుబాల్ నగేష్‌కుమార్ గురువారం తెలిపారు. ఏషియన్ వ్యాస్కులర్ ఆస్పత్రి హైదరాబాద్, నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. రూ.5 వేలు విలువ చేసే టూడీ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలూరు, న్యూస్‌టుడే: నిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బళ్లారికి చెందిన పిరమిడ్ ధ్యాన కేంద్రం శిక్షకులు మహేంద్రకర్ హనుమంతరావు అన్నారు. ఆలూరు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం ధ్యానంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సంధ్య, సుమాబాయి, తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మండలంలోని రైతుల సౌకర్యార్థం 27 టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి రవి తెలిపారు. మద్దికెర వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ 45 కిలోల బస్తా రూ.267లకు అందిస్తున్నట్లు చెప్పారు.

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు కోయనగర్ కాలనీలో కొలువుదీరిన కొడిపీర్లు గురువారం జలధికి తరలాయి. పీర్లను పట్టణంలో ఊరేగించారు. చిన్నారులు, పెద్దలు ఒకరిపై ఒకరు పసుపు చల్లుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దారు చంద్రశేఖర్‌వర్మ ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు గురువారం శిక్షణ అందించారు. ఇంటింటి ఓటరు సర్వేలో చేపట్టాల్సిన విధివిధానాలను వివరించారు. కొత్త ఓటరు నమోదు, సవరణ, మృతిచెందిన ఓటర్ల పేర్ల తొలగింపు అంశాలు వివరించారు. అనంతరం బీఎల్‌వోలకు ఓటరు సర్వేపై అంతర్జాలంలో పరీక్ష చేపట్టారు. ఉత్తీర్ణులైన వారికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీ-4 విధానానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని ఎంపీడీవో వరలక్ష్మి అన్నారు. బాపురంలో గురువారం గ్రామసభ నిర్వహించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండల కేంద్రంలో ఎస్సై మారుతి గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలులో ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సీపీఐ జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని సభల ఆహ్వాన సంఘం పి.భీమలింగప్ప కోరారు. పత్తికొండ సీపీఐ కార్యాలయంలో గురువారం మహాసభల ఆహ్వాన పత్రాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు యు.కారుమంచి, రామాంజనేయులు, నాయకులు నబీరసూల్, సుల్తాన్, కారన్న, రాజాసాహెబ్, కృష్ణయ్య, సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన నేతలు

హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు

జడ్పీటీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మీనాక్షినాయుడు

తెదేపా రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర

నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం పలువురు నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా నియోజకవర్గాలు, మండలాల సమస్యలను వివరించారు. నిధుల కేటాయింపుపై వినతిపత్రాలు సమర్పించారు.

– ఆదోని ఎస్కేడీ కాలనీ, దేవనకొండ, చిప్పగిరి, తుగ్గలి

ఆదోని సబ్ కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న ఆర్‌అండ్‌బీ ఈఈ పద్మనాభరెడ్డి

పురపాలక ఇంజినీరు సత్యనారాయణ

అధికారుల బాధ్యతల స్వీకరణ

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని ఆర్‌అండ్‌బీ ఈఈగా బాధ్యతలు చేపట్టిన ఈఈ పద్మనాభరెడ్డి గురువారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, మొక్క అందజేశారు. ఈఈ పద్మనాభరెడ్డి అనంతపురం జిల్లా నుంచి బదిలీపై ఆదోనికి వచ్చారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం పురపాలక ఇంజనీర్ (ఎంఈ)గా సత్యనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆదోని ఎంఈగా ఉన్న ఇంతియాజ్‌ఆలీని గుంతకల్లు పురపాలక సంఘానికి, ఆదోనికి, కర్నూలు నగరపాలక సంస్థలో ఈఈగా సత్యనారాయణను ఆదోనికి బదిలీ చేస్తూ.. రాష్ట్ర పురపాలక సంఘం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సత్యనారయణ మర్యాదపూర్వకంగా సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌ను కలిసి పూలమొక్క అందించారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

ఆదోని మండలం పెద్దహరివాణం సహకార సంఘం ఛైర్మన్, డైరెక్టర్లు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: సహకార పరపతి సంఘాల నూతన ఛైర్మన్లు, డైరెక్టర్లు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. ఆదోని మండలం మదిరె, పెద్దహరివాణం, పెద్దతుంబళంలోని సహకార పరపతి సంఘాల నూతన ఛైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. మదిరె విశాల సహకార వ్యవసాయ పరిపతి సంఘం నూతన ఛైర్మన్‌గా దామోదర్ చౌదరి, డైరెక్టర్లుగా ఇస్మీ మగ్దుమ్ బాషా, సంగిపోగు లక్ష్మమ్మ, పెద్దహరివాణం ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్‌గా ఆదిశేషిరెడ్డి, డైరెక్టర్లుగా సయ్యద్‌బాషా, గోవిందప్ప, పెద్దతుంబళం సహకార సంఘం ఛైర్మన్‌గా అన్వర్‌బాషా, డైరెక్టర్లుగా శరణప్ప, బసన్న ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు భూపాల్‌చౌదరి, రామస్వామి, రంగస్వామినాయుడు, వెంకటేశుచౌదరి, లక్ష్మీనారాయణ, మదిరె వీరేశ్, తిమ్మప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సహకార సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని సహకార సొసైటీ అధ్యక్షుడు రమాకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక సహకార సొసైటీ కార్యాలయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు సుబ్బరాయుడు, బలరాంగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, నర్సింగ్ కాంత్‌రెడ్డి, రామకృష్ణఆచారి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మన రమాకాంత్‌రెడ్డి

వైభవంగా తిక్కతాత ప్రభోత్సవం

బినిగేరలో తిక్కతాత ప్రభోత్సవం లాగుతున్న భక్తులు

బినిగేర,(ఆస్పరి), న్యూస్‌టుడే: మండలంలోని బినిగేర గ్రామంలో కొలువైన అవధూత తిక్కతాతస్వామి ఆరాధనోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయంలో స్వామి సమాధికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం భక్తజన సందోహం నడుమ ప్రభోత్సవం లాగారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు ఆస్పరి సీఐ మస్తాన్‌వలి తెలిపారు.

నైపుణ్యం పెంపొందితే భవిత మీదే

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాఘవరావు అన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సులపై క్విజ్, మై ట్రేడ్ మై డ్రీమ్ అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వృత్తి విద్యా అధ్యాపకులు ప్రకాశ్, శివ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారితో పాటు పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ప్రధాన మార్కెట్ ప్రాంతంలో గురువారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పురపాలక అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పురపాలక ఆరోగ్య విభాగాధికారి సందీప్ టీవోటీ లైసెన్సుల పరిశీలనకు వెళ్లారు. దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పట్టుబడింది. దీంతో దుకాణాల్లో రూ.10 వేలు విలువ చేసే ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ.2 వేలు జరిమానా విధించారు. ప్లాస్టిక్ వినియోగించినా, విక్రయించినా నేరమన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, రవి, మేస్త్రీలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకుంటున్న పురపాలక సిబ్బంది

సౌకర్యాలు సమకూరితే.. ఉన్నతమే

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని మూడు పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలను పురపాలక ఉన్నత పాఠశాలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతీకరించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించారు. ఆదోని పట్టణంలోని కిలిచినపేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల, కల్లుబావి పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల, కౌడల్‌పేటలోని ఉర్దూ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చారు.

విద్యార్థులకు వరం

ఆదోని పట్టణంలో మున్సిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలకల ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉండేవి. ఒక్కో పాఠశాలలో వేయి నుంచి రెండు వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా ఆయా పాఠశాలల్లో చాలా మంది సీట్లు దొరక్క ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించేవారు. ఇలాంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదోని పట్టణంలో మరో మూడు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చడం వరంలా మారింది.

చాలీచాలని గదులు

ఉన్నత పాఠశాలలుగా మారిన కిలిచినపేట పురపాలక ఉన్నత పాఠశాల, కల్లుబావి పురపాలక ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదుల సమస్య వేధిస్తోంది. ఆయా పాఠశాలల్లో గతంలో గదుల నిర్మాణాల కోసం నాడు- నేడు పథకం కింద నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. జిల్లా విద్యాధికారులు ఈ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి మధ్యలో ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేస్తే విద్యార్థులకు సమస్య తీరుతుంది. ఖాజీపురలోని ఉర్దూ బాలికల ప్రాథమిక పాఠశాలలో హస్మియ ఉర్దూ పురపాలక ఉన్నత పాఠశాలను కొనసాగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

పాండురంగని సన్నిధిలో భజనలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పిఠాపురంలోని రుక్మిణీ పాండురంగస్వామి సన్నిధిలో గురువారం ఆదోని పట్టణానికి చెందిన బృంద సభ్యులు భజన కార్యక్రమం నిర్వహించారు. వార్‌కారీ మాణ్‌కార్ చంద్రహాస్, విశ్వనాథ్ నేతృత్వంలో సభ్యులు స్వామి వారి సన్నిధిలో భక్తి గీతాలు ఆలపిస్తూ భజనలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భజన బృందం సభ్యులను ఘనంగా సన్మానించారు.

నీటి విడుదలతో పొలాలు సస్యశ్యామలం

పందికోన(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పందికోన హంద్రీనీవా జలాశయం నుంచి నీటి విడుదలతో కుడి ఎడమ కాల్వల పరిధిలోని పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెదేపా నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు అన్నారు. మండల పరిధిలోని పందికోన వద్ద జలాశయం నుంచి గేట్లు ఎత్తి కాల్వలకు గురువారం నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, ఉచ్చీరప్ప, దూదేకొండ, కొత్తపల్లి గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి నుంచి కుడి, ఎడమ కాలువకు నీటి విడుదల చేస్తూ..

దేవనకొండ, న్యూస్‌టుడే: పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు ఆదేశాల మేరకు కొత్తపల్లి జలాశయం నుంచి హంద్రీనీటిని కుడి, ఎడమ కాలువలకు విడుదల చేశారు. కార్యక్రమంలో పత్తికొండ, దేవనకొండ మండల తెదేపా కన్వీనర్లు విజయ్‌భాస్కర్, సుధాకర్ తదితరులు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ అధికారులు మల్లికార్జున, మౌనిక, కన్యాకుమారి, తెదేపా నాయకులు రామారావు, మల్లికార్జున, గిడ్డయ్య, నాగరాజు, రాజగోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పిల్ల కాలువలపై దృష్టిసారిస్తే.. పలువురు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వేల ఎకరాలు సాగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

బనవాసిఫారం భూముల సర్వే

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బనవాసిఫారం భూములు కొందరు ఆక్రమించి పంటలు సాగు చేయడంపై జులై 14న ఈనాడులో 'ఫారం భూముల సర్వేపై మీనమేషాలు' అనే కథనం ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ భూముల సర్వేకు సంబంధించి సర్వేయర్ల నిర్లిప్తతపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మూడు రోజులుగా ఫారం భూముల్లో సర్వేయర్లు సర్వే చేపట్టారు. ఫారం భూముల సరిహద్దులు సరిగా లేనందున కొందరు రైతులు ఫారం భూములను ఆక్రమించి బోర్లు వేసుకున్నట్లు సర్వేలో తేలిందని అధికారులు గుర్తించారు.

త్వరలో ఆర్డీఎస్ కుడి కాలువ పనులు ప్రారంభం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువకు శ్రీశైలం ప్రాజెక్టు నీరు విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కర్నూలు ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి గురువారం కలిశారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతానికి జీవనాడి అయిన ఆర్డీఎస్ కుడి కాలువ పనులను మంత్రి వర్గంలో చర్చించి ఆమోదించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా బీవీ కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో సాగునీరు పారేందుకు రూ.1985 కోట్లతో చేపట్టే ఈ పనులకు ప్రభుత్వం సత్వరం అనుమతులు ఇవ్వడం సంతోషకరమన్నారు. త్వరలో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

ముఖ్యమంత్రికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే బీవీ

మంత్రాలయం, న్యూస్‌టుడే: సాగునీటి పథకాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రాలయంలో గురురాఘవేంద్ర, బసలదొడ్డి ఫేస్ 1, ఫేస్ 2 ఎత్తిపోతల పథకాలను దుండగులు ధ్వంసం చేశారని తెలిపారు.

గూడూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించి సాగు, తాగునీటి సమస్యలను తీర్చాలని సీఎం చంద్రబాబు నాయుడు, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు విన్నవించినట్లు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలిపారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో సీఎంను ఆయన కలిశారు. కర్నూలులోని ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రిని కలిసిన దస్తగిరి నీటి సమస్యలపై చర్చించనున్నారు.

దర్జాగా కబ్జా

- అనుమతులు లేకుండా లేఅవుట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నిబంధనలను తుంగలో తొక్కి, అక్రమార్కులు లేఅవుట్లు వేసి వ్యాపారాలు సాగిస్తున్నారు. స్థానిక నాయకులు కొందరు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. అనుమతులు లేకుండా ప్లాట్లు వేస్తున్నారు. కొనుగోలు చేసిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. వ్యవసాయ భూమిని మార్చాలంటే మార్కెట్ విలువలకు తగ్గట్టు ప్రభుత్వానికి రుసుములు చెల్లించాలి. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో భారీగా అనుమతి లేని అక్రమ లేవుట్లు వేసి దందాలు సాగిస్తున్నారు.

నిబంధనలు పాటించకుండా..

వ్యవసాయ భూమిని కమర్షియల్ (నాన్‌అగ్రికల్చర్ ల్యాండ్)గా మార్చాలంటే కన్వర్షన్ ప్రక్రియ తప్పనిసరి. లేఅవుట్లకు నిబంధనల ప్రకారం సుమారు 10 శాతం రిజర్వ్ స్థలాన్ని ఖాళీగా ఉంచాలి. రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇవేమీ లేకుండానే గత ఆరు దశ్లుగా వైకాపా హయాంలో ఇష్టారాజ్యంగా లేఅవుట్లు వేసి విక్రయించారు. కుడా (కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో దాదాపు 210 ఎకరాల్లో 59కి పైగానే అక్రమ లేఅవుట్లను వేశారు. వీరికి గతంలో నోటీసులతో సరిపెట్టారు. నోటీసులు జారీ చేసి మమ అనిపించి వదిలేశారు.

తూతూ మంత్రంగా నోటీసుల జారీ

ఎమ్మిగనూరులో గుడేకల్లు రహదారిలో వైకాపా హయాంలో దాదాపు 160 ఎకరాల్లో పైగానే అక్రమ లేవుట్లను వేశారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి వదిలేశారు. కొన్నిచోట్ల అధికారులు రాళ్లు తొలగించి మమ అనిపిస్తున్నారు. ఎమ్మిగనూరులో ఒక సెంటు స్థలాన్ని ఇక్కడ రూ.7లక్షల నుంచి రూ.50లక్షల దాకా విక్రయించారు.

ప్రస్తుతం ఇదే తీరు అక్రమ లేవుట్లతో..

ఎమ్మిగనూరులో ప్లాట్లు వేయాలంటే 40 అడుగుల రహదారి, తాగునీరు, విద్యుత్తు వంటి సౌకర్యాలు సమకూర్చాలి. కాలనీలో రోడ్లు వేయకుండా వదిలేస్తున్నారు. వ్యవసాయం 10 శాతం కాల్వలు, 10 శాతం రోడ్లు, 10 శాతం ఓపెన్ స్థలాలు వదలాలి. కానీ ఇవేవీ కాకుండా పట్టణంలో అక్రమంగా లేవుట్లు వేసి సొమ్ము చేసుకుంటున్నారు. గూడూరు రోడ్డు, మైనారిటీ కాలనీలో దాదాపు ఎకరం స్థలంలో అక్రమ లేఅవుట్లు వేశారు. సాయినగర్ కాలనీలో దాదాపు ఐదు ఎకరాలు అక్రమ లేఅవుట్ వేశారు. సాయినగర్, బ్యాంక్‌కాలనీ ఏరియా, అబ్బాస్ టాకీస్ ఏరియా ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లు జోరు ఊపందుకుంది.

గూడూరు దారిలో..

ఈ చిత్రం పట్టణంలో ఎమ్మిగనూరు-గూడూరు రోడ్డులో అక్రమంగా వేసిన వెంచర్. ప్రధాన రహదారి కావడంతో మంచి డిమాండు ఉంది. ఇక్కడ సెంటు స్థలాన్ని రూ. 5లక్షల నుంచి రూ. 12లక్షల వరకు విక్రయిస్తున్నారు.

గూడూరు రోడ్డులో అక్రమ లేఅవుట్

రాళ్లు తొలగిస్తాం – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

అనుమతి లేకుండా అక్రమ వెంచర్లు వేస్తే రాళ్లు తొలగిస్తాం. ఎవరైనా మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వేస్తే చర్యలు తప్పవు. అవసరమైతే యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. ఇప్పటికే కొందరికి నోటీసులు పంపించడం జరిగింది.

హుండీ ఆదాయం రూ.1,12,02,820

కౌతాళం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలోని ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 2 మే 2025 నుంచి 17 జులై 2025 వరకు మొత్తం 75 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించారు. లెక్కింపు ద్వారా నగదు రూ.1,12,02,820, బంగారం 68.800 గ్రాములు, వెండి 13.720 కిలోలు వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు (గ్రామీణం) 80085 73794 | కోసిగి 9550434095

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: మునెప్పనగర్ కాలనీలో ఇళ్ల మధ్య మురుగు నీటితో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - **రంగప్ప, కాలనీవాసి**

✔: కాలనీలో ఫాగింగ్ చేయిస్తాం. - **శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: అబ్బాస్‌టాకీస్ వెనుక భాగంలో వీధిలైనులో కంకర వేసి వదిలేశారు. - **జైన్ కాలనీవాసి**

✔: కొత్త రహదారికి ప్రతిపాదనలు పెట్టాం - **శరత్, ఏఈ**

?: సోమేశ్వర టాకీస్ వెనుక భాగంలో లక్ష్మీపేట కాలనీలో తాగునీరు సక్రమంగా రావడం లేదు. - **ఈరన్న, కాలనీవాసి**

✔: తాగునీటి సమస్య పరిష్కరిస్తాం- **శరత్, ఏఈ**

గూడూరు, న్యూస్‌టుడే: ?: మండల సందరంలో ఇబ్బందులు పడుతున్నాం. కాల్వల్లో మురుగు వెళ్లనీయకుండా చేస్తున్నాయి. - **సాలన్న, గూడూరు.**

✔: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **రమేష్‌బాబు, కమిషనర్.**

సి.బెళగల్ (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: నీళ్ల ట్యాంకులు శుభ్రం చేయాలి. - **నాగేష్, పోలకల్లు**

✔: సర్పంచి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. - **రాణెమ్మ, ఎంపీడీవో.**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని హులికన్వి గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతో దోమల బెడద ఎక్కువైంది. - **గ్రామస్థులు, హులికన్వి.**

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీ నిధులను అనుసరించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - **ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.**

నిరుపయోగంగా శుద్ధ జల కేంద్రం

మండలంలోని ఇనగండ్ల ప్రాథమిక పాఠశాలలో శుద్ధ జల యంత్రం నిరుపయోగంగా ఉంది. దాంతో విద్యార్థులు గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన కుళాయి నీరే తాగుతున్నారు. నాడు-నేడు పనుల్లో భాగంగా రెండో విడతలో యంత్రాన్ని అందించారు. దాన్ని ఓ గదిలో మూలన పడేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో మరమ్మతులకు గురైంది. ఉన్నతాధికారులు స్పందించి యంత్రానికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – ఇనగండ్ల (సి.బెళగల్), న్యూస్‌టుడే

కల్వర్టు కూలింది.. ప్రమాదం దాగుంది

మండలంలోని హాల్వి గ్రామంలో మద్దిపేట నుంచి సంతబజారుకు వెళ్లే మార్గంలో రహదారి కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఆ దారిలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అటుగా వెళ్లే వ్యక్తులు ప్రమాదానికి గురికావాల్సిందే. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కౌతాళం

నీళ్లకు అడ్డుకట్ట వేసేది ఎలా

తుంగభద్ర దిగువ కాలువకు నీటి విడుదల చేశారు. దాంతో పిల్లకాల్వలకు నీరు విడుదల చేసే అవకాశం ఉంది. నీటిని మళ్లించేందుకు షట్టర్లు సరిగా లేక చివరి ఆయకట్టుకు నీరు నీరు చేరడం కష్టంగా మారింది. ఎమ్మిగనూరు మండల పరిధిలోని డీపీ 81 కాల్వకు షట్టర్లు లేక పోవడంతో నీళ్లు సక్రమంగా పారే అవకాశం లేదు. కాల్వల మరమ్మతులకు నిధులు మంజూరులో జాప్యం చేయడంతో పనులు పూర్తి కాలేదు. ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

తాగునీటి కష్టాలు తీరేదెన్నడో?

పట్టణంలోని శివన్ననగర్ కాలనీలో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. జీప్లస్‌త్రీ గృహాలకు తాగునీటి కోసం ట్యాంకు ఏర్పాటు చేశారు. ఆరేళ్లుగా పిల్లర్లకు పరిమితమైంది. కానీ పూర్తి కాలేదు. ప్రస్తుతం జీప్లస్‌త్రీ ఇళ్లల్లో 200 మందికి నివాసం ఉంటున్నారు. ప్రజలు ఆ కాలనీలో నీటి వసతి లేక ఇళ్లల్లో చేరేందుకు మొగ్గు చూపడం లేదు. అధికారులు చొరవ తీసుకొని అసంపూర్తిగా పనులను పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న బి.చంద్రశేఖర్

గొల్లలదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని మండల తెదేపా కన్వీనరు బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా పర్యటించి ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు వెంకటేశ్, దూద్‌వలి, లింగన్న, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు నగర పంచాయతీలోని, తూర్పు బీసీ కాలనీలో తెదేపా పట్టణ కన్వీనర్ కె.రామాంజనేయులు, సీనియర్ నాయకుడు నాగప్పయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేమట వెంకటేశ్వర్లు, సులేమాన్, గిడ్డయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌లో భోజనం పరిశీలించిన కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పేద ప్రజలకు అన్నక్యాంటీన్ ద్వారా ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిందని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. గురువారం సోమప్ప కూడలిలో అన్న క్యాంటీన్‌లో ప్రజలతో మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, శుభ్రతపై ఆరా తీశారు. ప్రజలకు భోజనానికి వచ్చే వారికి అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో రెండు అన్న క్యాంటీన్లు ద్వారా ప్రతి రోజూ రెండు వేల మంది భోజనాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

అన్నక్యాంటీన్ ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు చేయడంతో 17 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసినట్లు ఏడీఏ రమేశ్‌బాబు తెలిపారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ, శ్రీవెంకటేశ్వర, కోరమండల్ ఎరువుల దుకాణాలను గురువారం వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం ఒంగోలు ఏడీఏ, కడప విజిలెన్స్ కార్యాలయం సీఐ నారాయణలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీలక్ష్మీఎరువుల దుకాణంలో ఈ పాస్ యంత్రంలో నమోదు చేయకుండా అమ్మకాలు చేసినట్లు ఏడీఏ తెలిపారు. దాంతో రూ. 21.53లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు చెప్పారు. సరైన ఆధారాలు చూపిన తరువాతే వాటి అమ్మకాలకు అనుమతి ఇస్తామన్నారు. వారి వెంట ఎంఏవో రవిప్రకాశ్ ఉన్నారు.

దస్త్రాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

సి.బెళగల్,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన సి.బెళగల్‌లో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను గురువారం వ్యవసాయశాఖ విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం అన్నీ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఒంగోలు ఏడీఏ రమేశ్, కడప విజిలెన్సు సీఐ వెంకటనారాయణ మండల ఏవో మల్లేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలుదస్త్రాలను నిల్వలను పరిశీలించారు సి.బెళగల్‌లో శివసాయి దుకాణంలో రూ.2,09100, కిసాన్‌మాల్‌లో రూ. 5,22,093, నాగసాయి దుకాణంలో రూ. 1,85,765 విలువ గల ఎరువుల విక్రయాల్ని నిలుపుదల చేసినట్లు వ్యవసాయ, విజిలెన్సు అధికారులు తెలిపారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సంఘం అధ్యక్షులు ఇస్మాయిల్ డిమాండు చేశారు. కార్మికులు గురువారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా సమస్యల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాముడు, రాజా, మునీంద్ర, నరసోజీ, వీరేష్, మల్లికార్జున, మహేంద్ర, లక్ష్మన్న, రంగన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోసం పోరాడుతాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మికులకు రావాల్సిన బకాయిలు, తాత్కాలిక డ్రైవర్లను రెగ్యులర్ చేసేందుకు పోరాడతామని ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి అన్నారు. ఎమ్మిగనూరు డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పి.తిక్కారెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే డిపో అధ్యక్షులుగా ఎస్ఎం రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగన్న, కార్యదర్శి ముస్తాక్ అహమ్మద్, గ్యారేజ్ అధ్యక్షులు డీఎస్ఎస్ వలి, గ్యారేజ్ సెక్రటరీ భాస్కర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, రీజనల్ అధ్యక్షుడు ఎన్ఆర్ నాయుడు, రీజనల్ కార్యదర్శి ఇస్మాయిల్ అనంతరం నూతన డిపో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి

ఉపాధి పనుల సమీక్ష

సి.పోలకల్ (సి.బెళగల్),న్యూస్‌టుడే:: ఉపాధి పనుల సామాజిక తనిఖీలో భాగంగా గురువారం ఎస్ఆర్‌పి వెంకటేశ్ నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో డీఆర్పీ నాగరాజు గ్రామంలో కొనసాగిన ఉపాధి పనుల నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు రామన్న, లక్ష్మన్న, ఈసీలు, పృథ్వీ, రంగస్వామి, గ్రామపంచాయతికార్యదర్శి సునీల్ రాణి, సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

గోనెగండ్ల,న్యూస్‌టుడే: ప్రతి గ్రామపంచాయతీలోని ఇళ్ల వివరాలను కచ్చితంగా స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఎల్‌డీవో తిమ్మక్క అన్నారు. గురువారం గోనెగండ్లలో జరుగుతున్న చెత్త సేకరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనంతరం పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సందప కేంద్రాన్ని సందర్శించారు. సచివాలయం సిబ్బంది సకాలంలో హాజరై ప్రజలకు అన్ని సేవలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి హైమావతి, కార్యదర్శి సతీష్, సిబ్బంది మలాంగ్, అనిల్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు పింఛన్లు ఇవ్వాలి

గోనెగండ్ల,న్యూస్‌టుడే: జిల్లాలో డప్పు కళాకారులకు వెంటనే ఆన్‌లైన్‌లో పింఛన్ల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి కరుణాకర్ డిమాండ్ చేశారు. గురువారం గోనెగండ్లలో ప్రధాన రహదారిపై డప్పు కొడుతూ కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో మణిమంజరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, జాన్, దస్తగిరి,నాగరాజు, పెద్దకర్రెన్న, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత తీర్చండి

సమావేశంలో పాల్గొన్న రైతు కూలీ సంఘం నాయకులు ఏసేపు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు ఏసేపు డిమాండు చేశారు. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సకాలంలో రావడంతో పత్తి పంటలను అధికంగా సాగు చేశారన్నారు. యూరియా కోసం రెండు రోజులుగా రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు అనీఫ్, క్రిష్టన్న, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉప విభాగంలోని ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, గోనెగండ్ల మండలాల్లోని రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల్లో యూరియా అందుబాటులో ఉందని గురువారం ఏడీఏ ఎస్. మహమ్మద్‌ఖాద్రీ తెలిపారు. ఎమ్మిగనూరు 1500 బస్తాలు, గోనెగండ్ల 2400 బస్తాలు, మంత్రాలయం 3900 బస్తాలు, నందవరం 1200 బస్తాలు యూరియా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. నందరం 1200 బస్తాలు, హెచ్.కైరవాడి 1500 బస్తాలు, కడిమెట్ల 1500 బస్తాలు సహకార సంఘాల్లో అందుబాటులో ఉందని వెల్లడించారు. యూరియా అవసరమైన రైతులు తీసుకోవాలని చెప్పారు.

నందవరం, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరా చేస్తామని ప్రాథమిక సహకార సంఘం సీఈవో సుదర్శన్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన నందవరం సహకార సంఘం కార్యాలయంలో యూరియా అవసరమైన రైతులకు రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది వీరేష్, ప్రతాప్, మల్లికార్జున, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రసీదులు అందజేస్తున్న సీఈవో

మండలానికి 3,900 ఎరువుల బస్తాలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మండలానికి 3900 యూరియా బస్తాలు వచ్చినట్లు మండల ఏవో జీరా గణేశ్ గురువారం తెలిపారు. వాటిని మండల పరిధిలోని పలు ప్రాంతాలలో రైతు సేవా కేంద్రాలలో నిల్వ ఉంచామన్నారు. యూరియాను రైతులు కొనుగోలు చేయాలని ఏవో తెలిపారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.5,670

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటాలు గరిష్ఠ ధర రూ. 5,670 మధ్యస్థ ధర రూ. 5,490 కనిష్ఠ ధర రూ. 5,230కు వ్యాపారులు కొన్నారు. మార్కెట్‌కు రైతులు కేవలం 123 వేరుసెనగ బస్తాలు అమ్మకానికి తెచ్చారు.

తుంగభద్ర జలాలకు హారతి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరుకు చేరిన తుంగభద్ర జలాలకు గురువారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ-4 ఛైర్మన్ రమాకాంతరెడ్డి సూగూరు మేజరు కాల్వ వద్ద జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రమాకాంతరెడ్డి మాట్లాడుతూ..ఈ ఏడాది ముందుగా వర్షాలు కురవడంతో తుంగభద్ర నది ద్వారా ఎల్లెల్సీకి సాగునీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం వద్దు

నందవరం, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్సై కేశవ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ముగతి, నందవరం గ్రామాల్లో నిషేధిత వస్తువులు విక్రయించే దుకాణాలపై జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. పాఠశాలలకు 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మడం నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ప్రాంగణంలో డిపో డీఎం మద్దిలేటి, సిబ్బందితో కలసి గురువారం మరుగుదొడ్లను ప్రారంభించారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో గురువారం కొడి పీర్ల ముగింపు సందర్భంగా జియారత్ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో వర్షం కోసం నెల రోజుల పాటు శ్రావణ మాసంలో భజనలు చేయడానికి దండోరా వేయించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను పరిష్కారం కోరుతూ ఈ నెల 26, 27వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్ పేర్కొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల డీఎంహెచ్‌వో కార్యాలయానికి బదిలీ అయిన ఎంపీహెచ్‌ఈవో నరసప్పను ఘనంగా సత్కరించారు. లద్దగిరి పీహెచ్‌సీలో గురువారం ఆయనకు వైద్యాధికారులు డా. భాస్కర్, డా. మదన్‌శేఖర్‌లు శాలువ కప్పి పూల మాలలు వేసి సన్మానించారు.

సి.బెళగల్: సి.బెళగల్ ఉన్నత పాఠశాలను మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ దత్తత తీసుకున్నారు. ఈ మేరకు గురువారం తహసీల్దారు వెంకటలక్ష్మీ ఎంపీడీవో రాణెమ్మ పర్యటించి పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశీలించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ చేపట్టారు. అందులో భాగంగా కోడుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎ.సుగుణమ్మ నియమితులైనట్లు గురువారం తెలిపారు.

లక్ష్యం ఘనం.. ప్రయోజనం శూన్యం

నీరున్నా ఫలితం సున్నా

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: పంట పొలాలకు సాగునీరందించాలనే లక్ష్యంతో రూ. లక్షల కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టిన ఎత్తిపోతల పథకాలు రైతులను నిరాశపరుస్తున్నాయి. పంట కాల్వలు నిర్మించకపోవడంతో పొలాలకు నీరందడం లేదు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచేవరకే.. గెలిచాక హామీలను గాలికొదిలేస్తున్నారు.

నీరు పారేదెలా...

కౌతాళం మండలంలోని కాత్రికి ఎత్తిపోతల పథకాన్ని మేళిగనూరు వద్ద తుంగభద్ర నది ఒడ్డున రూ. 541.315 లక్షలతో 2014లో నిర్మించారు. దీని ఉద్దేశం 790 ఎకరాలకు సాగునీరందించాలి. అక్కడి నుంచి గ్రామానికి సుమారు 3758 మీటర్ల పొడవున గొట్టపు మార్గాలను ఏర్పాటు చేశారు. గుత్తేదారుడు పనులు పూర్తి చేసి పంటకాల్వలను నిర్మించడం మరిచారు. ఏటా అధికారులు హామీలు ఇస్తున్నారు. కానీ అమలు పరచడంలో విఫలమవుతున్నారు. నీటి కాల్వలు లేక 200 నుంచి 300 ఎకరాలకు మాత్రమే నీరు సరఫరా అవుతుంది.

వృథాగా మారిన నదిచాగి ఎత్తిపోతల పథకం

ఎకరా భూమికి ఉపయోగం లేదు

కౌతాళం మండలంలోని నదిచాగి ఎత్తిపోతల పథకాన్ని 1986లో సుమారు 1100 ఎకరాలుకు సాగునీరందించాలనే ఉద్దేశంతో నిర్మించారు. ఐదారేళ్లకు సాంకేతిక లోపంతో మరమ్మతుకు గురైంది. 2009లో తుంగభద్ర నదికి వరద వచ్చి ఆ పథకం పూర్తిగా మునిగిపోయింది. దాంతో వరద నిధులు తొలుత రూ. 40లక్షలతో మరమ్మతు పనులు ప్రారంభించారు. ఆ నిధులు చాలవని గుత్తేదారులు అధికారులు చెప్పడంతో తిరిగి 2012-13లో రూ. 20 లక్షల నిధులను కేటాయించారు. మొత్తం రూ. 60 లక్షల మరమ్మతులకు కేటాయించినప్పటికీ పథకం పనితీరు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. రూ. లక్షలు వెచ్చించినా ఎకరా భూమికి కూడా సాగు నీరందని పరిస్థితి ఏర్పడింది.

మృత్తికా బృందావనానికి పుష్పాభిషేకం

పుష్పాభిషేకం చేస్తున్న అర్చకుడు శ్రీకాంత్ ఆచార్

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠంలో గురువారం మృత్తికా బృందావనానికి అర్చకుడు దివాన్ శ్రీనాథ్ ఆచార్ పుష్పాభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్న అనంతరం మృత్తికా బృందావన పాద పూజలో పాల్గొన్నారు. అర్చకుడు శ్రీకాంత్ ఆచార్ మృత్తికా బృందావనానికి విశేష పూజలు నిర్వహించి, హారతి ఇచ్చారు. భక్తులకు పలమంత్ర అక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం బంగారు పల్లకిలో శ్రీమఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వరదేంద్ర తీర్థులు, విజయేంద్ర ఆచార్, నరసింహాచార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం భక్తుల పూజలు

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో గత రెండు వారాల నుంచి వర్షం జాడ కానరాక పోవడంతో తూర్పు ఆంజనేయ స్వామి భక్త బృందం చిన్నారులతో గత మూడు రోజులుగా వర్షం కోసం బొడ్రాయి వరుణుడికి ఉదయం సాయంత్రం బిందెలతో నీళ్లు తెచ్చి జలాభిషేకం చేసి పూజలు చేస్తున్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటున్నా వర్షం పడటంలేదు. పత్తి, కంది, కొర్ర పంటలు వాడుముఖం పడుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళనకు గురై 11 మంది చిన్నారులతో బొడ్రాయి వరుణుడికి జలాభిషేకం నిర్వహిస్తున్నారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మేలు రకం ఉల్లి సాగుతో అధిక దిగుబడులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : మేలు రకం ఉల్లి విత్తనాలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని డా.వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, మహానంది హెచ్‌ఆర్ఎస్ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా.ఠాగూర్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక ఎ.క్యాంపులోని ఉద్యాన భవన్‌లో గురువారం ఉల్లి, పసుపు, మిరప పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డా.ఠాగూర్‌నాయక్

నిర్వహించారు. హెచ్‌ఆర్ఎస్ శాస్త్రవేత్త డా.ఎస్.కిషోర్‌కుమార్, ఎన్‌హెచ్ఆర్‌డీఎఫ్ అధికారి ఎం.శరవన్, ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి పి.రామాంజనేయులు పాల్గొన్నారు.

వేరుశనగ కాయలు క్వింటా రూ.7,131

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుశనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,131 పలికాయి. ఆముదాలు రూ.6,093, కందులు రూ.6,397, కందులు వడకలు రూ.2,769, శనగలు రూ.5,809, ఉల్లి రూ.919, కొర్రలు రూ.2,497, మినుములను రూ.6,497తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ?: చాణక్యపురికాలనీ, ఎ.క్యాంపు వీధుల్లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. కాలువలను శుభ్రం చేయాలి. **-వరుణ్**

?: శరీన్‌నగర్‌లోని వీధుల్లో దోమల బెడద ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - స్థానికులు

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. **- నగరపాలక అధికారులు**

నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చండి

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ సిబ్బందిని ఆదేశించారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో గురువారం ఆయన పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎక్కడైనా పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రేడ్ లైసెన్సు బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కృష్ణానగర్, కల్లూరు, బిర్లా గేట్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్యాధికారి డా.కె.విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధుల వ్యయం.. రోడ్లపైనే వ్యాపారం

• వెండర్ జోన్ల నిర్వహణలో అధికారుల విఫలం
• రహదారుల ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యలు

కర్నూలు నగరంలో వీధి వ్యాపారుల కోసం పలు చోట్ల ఏర్పాటు చేసిన వెండర్ జోన్లు నిరుపయోగంగా మారుతున్నాయి. వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలో దుకాణాలు నిర్వహించడం లేదు. మళ్లీ రహదారులపైకే వచ్చి వ్యాపారాలు సాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో దారులు ఇరుకుగా మారి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఫలితంగా నిత్యం ట్రాఫిక్ సమస్యలతో నగర వాసులు అష్టకష్టాలు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

వినాయక ఘాట్ సమీపంలో వెలవెలబోతున్న వీధి వ్యాపారుల సముదాయం

లెక్క తేలుస్తారా.. చేతులెత్తేస్తారా

కర్నూలు నగరంలో 4- 5 వేల మంది వరకు వీధివ్యాపారులు ఉన్నట్లు అంచనా. వారికి గుర్తింపుకార్డులు మంజూరు చేసేందుకు సర్వే చేపట్టారు. ఆ సర్వే పూర్తి చేశారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. సర్వే పూర్తి చేసి గుర్తింపుకార్డులు, ధ్రువపత్రాలు అందించాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తవని కారణంగా నగరంలోని వీధి వ్యాపారులకు శాశ్వత సముదాయాల కల్పన కలగానే మారింది.

ఏర్పాటు చేశారు.. పర్యవేక్షణ మరిచారు

• నగరంలోని వినాయక ఘాట్ వద్ద కేసీ కాలువ వంతెనపై పలువురు వీధి వ్యాపారాలు సాగిస్తున్నారు. రహదారులపైకి వచ్చి వ్యాపారాలు సాగించడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో 2024 ఫిబ్రవరిలో వినాయక ఘాట్ సమీపంలో రూ.20 లక్షలు వెచ్చించి వీధి వ్యాపారుల సముదాయాన్ని ఏర్పాటు చేశారు. అందులో వ్యాపారులకు అందులో స్థలాలను కేటాయించారు. వారు ఒకట్రెండు నెలలు ఆ సముదాయాల్లో వ్యాపారాలు సాగించారు. ఆ తర్వాత మళ్లీ రహదారులపైకి వచ్చి దుకాణాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కొంత మంది మాత్రమే అక్కడ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఫలితంగా నగరపాలక నిధులు వృథాగా అయ్యాయి.

• ఐటీసీ కూడలి సమీపంలో రూ.45 లక్షలతో వీధి వ్యాపారుల సముదాయాన్ని ఏర్పాటు చేశారు. టెండర్ ప్రక్రియ ద్వారా సముదాయాన్ని లీజుకు అప్పజెప్పారు. లీజుదారులు అందులో స్థలాలను వ్యాపారులకు బాడుగకు ఇచ్చుకున్నారు. ఇక్కడ వ్యాపారాలు సరిగ్గా జరగడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఇటు వ్యాపారులు, లీజుదారులు సైతం ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం ఆ సముదాయం గడువు మూడేళ్ల వరకు పెంచుతూ లీజుదారులకు ఇచ్చేందుకు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు.

• బిర్లా గేటు సమీపంలో స్మార్ట్‌స్ట్రీట్‌లో భాగంగా వెండర్ జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ వీధి వ్యాపారులకు కేటాయించిన స్థలం సరిపోకపోవడంతో పాదబాట పూర్తిగా ఆక్రమణకు గురైంది.

ప్రమాదాలు నియంత్రించాలిక

నగరంలో విద్యుత్తు నియంత్రికల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలు ప్రాంతాల్లో వాటి చుట్టూ మొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగాయి. వీటి వల్ల సరఫరాకు అంతరాయాలు ఏర్పడే ఆస్కారమున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నగరంలోని గాయత్రీ ఎస్టేట్స్‌లో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన నియంత్రిక చుట్టూ చెట్లు ఏపుగా పెరిగాయి. దీని చుట్టూ ఇనుప పైపులతో రక్షణ కంచె ఏర్పాటు చేశారు. వర్షాలకు చెట్ల కారణంగా కంచెకు విద్యుత్త ప్రసారమై ప్రమాదాలు జరిగే ఆస్కారముంది. అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

ఉద్యానం.. పిచ్చిమొక్కలే సర్వం

బి.క్యాంపు కాలనీలోని పార్కుల నిర్వహణ అధ్వానంగా మారింది. గతవారం కురిసిన వర్షాలకు ఐదు పార్కుల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఆట పరికరాలు సైతం కనిపించడం లేదు. దోమలు అధికమయ్యాయని, విష పురుగుల సంచారం పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే పిచ్చిమొక్కలు తొలగించి పార్కులను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

శుభ్రత కనుమరుగు.. చుట్టూ మురుగు

నగరంలోని అరుంధతినగర్ కాలనీ వాసుల కోసం నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సామూహిక బయో మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపంతో ప్రస్తుతం ఇవి పూర్తిగా దెబ్బతిన్నాయి. నీరు సరఫరా చేసే పైపులు విరిగిపోయాయి. దీంతో మురుగునీరు బయటకు ప్రవహించి చుట్టుపక్కల ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. దెబ్బతిన్న పైపులు, బాత్రూంలు మార్చి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

కంకరదారి.. నడిచేదెలా పాదచారి

నగరంలోని నందికొట్కూరు రోడ్డులో ఉన్న చంద్రశేఖర్‌నగర్ శివారు వీధుల్లో రహదారుల నిర్మాణం చేపట్టలేదు. మట్టి దారుల్లో కాలనీవాసులు ఇబ్బందులు పడేవారు. వర్షాలకు దారులు బురదమయం అయ్యేవి. దీంతో స్థానికులే తాత్కాలికంగా కంకర తోలించుకున్నారు. దీనివల్ల పెద్దవాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగినా.. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. కంకరపై ద్విచక్ర వాహనాలు జారి పడిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు నడవాలంటే చాలా కష్టంగా మారిందని వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి సీసీరోడ్డు వేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

మార్గబిలం.. ముప్పు తథ్యం

నగరంలోని కప్పల్‌నగర్ సమీపంలో మార్గబిలం ప్రమాదకరంగా మారింది. నిత్యం రాకపోకలు సాగే ప్రాంతం.. రద్దీగా ఉంటుంది. వాహనాలు అందులో ఇరుక్కుపోయి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

డీసీఎంఎస్‌కు ఎరువులు అందించండి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న నాగేశ్వరరావు యాదవ్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : డీసీఎంఎస్‌కు ఎరువులు సక్రమంగా సరఫరా చేసేలా మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించాలని ఆ సంస్థ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కర్నూలు విమానాశ్రయంలో గురువారం ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. డీసీఎంఎస్‌కు నూతన భవనం నిర్మించేందుకు నిధులు కేటాయించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మార్క్‌ఫెడ్ నుంచి డీసీఎంఎస్‌కు ఎరువులు సరఫరా చేయాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు డీసీఎంఎస్ ఛైర్మన్ తెలిపారు.

విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయండి

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తిక్కారెడ్డి తదితరులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు తెదేపా నేతలకు సూచించారు. కర్నూలు నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన పార్టీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆలూరు నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు పూల నాగరాజు, నియోజకవర్గ ముఖ్య నేతలు హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు అంతర్గత విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశంలో ఆలూరు నియోజకవర్గ తెదేపా నేత బి.వీరభద్రగౌడ్, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్‌కుమార్ యాదవ్ (ఆలూరు), విజయ భాస్కర్‌గౌడ్ (దేవనకొండ), గుమ్మనూరు సుధాకర్ (హాలహర్వి), పరమారెడ్డి (ఆస్పరి), టి.తిప్పయ్య (హొళగుంద), క్లస్టర్ ఇన్‌ఛార్జులు జి.వీరేశ్, ప్రహ్లాదరెడ్డి, ఐ.మీనాక్షినాయుడు, సి.ఎస్.నారాయణరెడ్డి, రాజశేఖర్, ఇ.వెంకటేశ్వరచౌదరి, కె.నర్సిరెడ్డి, బి.పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : రాష్ట్ర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని దేవమడ గ్రామంలో కర్నూలు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేల ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి ఈశ్వరయ్య, తెదేపా నాయకులు కృష్ణయాదవ్, రామచంద్రుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నాగరాజు, మధు, రాంబాబు, పద్మ పాల్గొన్నారు.

అతిథిగృహం.. నిర్వహణ అధ్వానం

• వసతుల లోపంపై ఉన్నతాధికారుల ఆగ్రహం

ప్రభుత్వ అతిథిగృహంలో రెవెన్యూ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేస్తున్న మంత్రి లైజనింగ్ అధికారి బాలమురళి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం నిర్వహణ అధ్వానంగా మారింది. ఇక్కడ సరైన వసతులు లేవని.. వచ్చిన వారికి తాగునీరు ఇచ్చే దిక్కు కూడా లేదని అధికారులే ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం పరిస్థితికి అద్దం పడుతోంది. మొక్కుబడిగా నిర్వహిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మంత్రి వచ్చినా మార్పులేదు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మల్యాల పర్యటన నేపథ్యంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం రాత్రి అతిథిగృహానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఇక్కడ వసతులు ఏమాత్రం లేవని, ఏసీ సరిగా పనిచేయడం లేదని, ఇతర సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయని మంత్రి లైజనింగ్ అధికారి బాలమురళి అసహనానికి గురయ్యారు. మంత్రి కోసం వచ్చిన సందర్శకులకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని రెవెన్యూ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బసచేసే అతిథిగృహంలో సరైన సౌకర్యాలు కల్పించకుండా ఉద్యోగులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.

సమన్వయ లోపంతో చిక్కులు

మంత్రి రాక సందర్భంగా అతిథిగృహం వద్ద విధులు కేటాయించిన లస్కర్లతో పనులు చేయించడంలో కేసీ కాలువ విభాగం ఏఈఈ విఫలమయ్యారని విమర్శలున్నాయి. మంత్రిని కలిసేందుకు వచ్చిన సందర్శకులు ఇక్కడ మంచినీరు కూడా అందుబాటులో లేకపోవడంతో వెంటనే వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అతిథిగృహాలకు మంత్రులు వచ్చినప్పుడు సందర్శకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో నిమ్మల రామానాయుడు రెండు మూడు నెలలకోసారి కర్నూలు వస్తారని, మరోసారి ఇలాంటి పరిస్థితి ఎదురుకాకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలకు కమిషనర్ పి.విశ్వనాథ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈనెల 24వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్లను స్వీకరించనున్నారు. 25న నామినేషన్ల పరిశీలన, అదేరోజు అభ్యర్థుల జాబితా ప్రచురణ ఉంటాయి. 28 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 1న ఎన్నికలు, అదేరోజు ఓట్ల లెక్కింపు ఉంటాయి.

కార్పొరేటర్ కార్యాలయంపై దాడి

కర్నూలు, న్యూస్‌టుడే : నగరంలోని 10వ వార్డు వైకాపా కార్పొరేటర్ యూనస్‌బాషా కార్యాలయంపై గురువారం రాత్రి పాతబస్తీకి చెందిన కొందరు దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దాడిలో ఫర్నీచర్, కంప్యూటర్ దెబ్బతిన్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు చేయనున్నారు.

జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల విఫలం

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీనియర్ నాయకుడు జగన్నాథం విమర్శించారు. స్థానిక కార్యాలయంలో నాయకుడు వెంకటేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా సమస్యలపై చర్చించేందుకు ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న సీపీఐ 24వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శులు మహేశ్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నల్లన్న, ఈశ్వర్, గిడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డా.కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డా.కేవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దూపాడు సమీపంలోని డా.కేవీ సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయలక్ష్మమ్మ, ప్రిన్సిపల్ డా.కన్నాకుమార్, డా.కె.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణమే నిలిపివేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాబు ఛార్జీలను రద్దు చేయాలని కోరారు. 2024- 25 మధ్యలో వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.2787 కోట్లను తిరిగి చెల్లించాలన్నారు. అదానీ కంపెనీతో జరిగిన సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17 నుంచి 22 వరకు పట్టణ, మండల సదస్సులు, 23 నుంచి 29 వరకు సంతకాల సేకరణ, ఆగస్టు 2న విద్యుత్తు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు తిరుపాల్, రైతు కూలి సంఘం నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

గెలుపు వేగం.. పతకం ఖాయం

• పరుగు పోటీల్లో రాణిస్తున్న మధుకావ్యారెడ్డి

పతకం చూపుతున్న మధుకావ్యారెడ్డి

కర్నూలు క్రీడలు(బి.క్యాంపు), న్యూస్‌టుడే : ఉత్తమ అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకోవాలన్నది మధుకావ్య లక్ష్యం. ఇందుకోసం రన్నింగ్‌లో రాణించాలని నిర్ణయించుకుని కఠోర సాధన చేశారు. పోటీల్లో దూసుకెళ్తూ.. పలు విజయాలు సాధించారు. సాధన చేస్తున్న క్రమంలో గాయపడిన ఆమె నాలుగేళ్ల పాటు క్రీడలకు దూరం కావాల్సి వచ్చింది. ఈ స్థితిలో తండ్రి ప్రోత్సాహంతో మళ్లీ మైదానంలో అడుగుపెట్టి.. పరుగుల సాధన ప్రారంభించారు. అనతికాలంలోనే పూర్వ వేగాన్ని అందుకుని మళ్లీ విజయ పథంలో దూసుకెళ్తున్నారు కర్నూలు యువతి.

● కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీకి చెందిన మధుకావ్యారెడ్డి అథ్లెటిక్స్ క్రీడాకారిణి. ప్రస్తుతం ఈమె నాగార్జున విశ్వవిద్యాలయంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నారు. 2002 నుంచి పరుగు పోటీల్లో రాణిస్తున్నారు. 2019లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు సాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలి చిటికెన వేలు విరిగింది. గాయం తీవ్రం కావడంతో నాలుగేళ్ల పాటు పోటీలకు దూరం కావాల్సి వచ్చింది. ఈమె నిరాశకు గురికాకుండా అథ్లెటిక్ క్రీడాకారుడైన తండ్రి దామోదర్‌రెడ్డి మనోధైర్యం నింపారు. తండ్రి ప్రోత్సాహంతో నాలుగేళ్ల తర్వాత బరిలో దిగి మళ్లీ పతకాల పంట పండిస్తున్నారు.

● 2016లో కేరళలో జరిగిన దక్షిణ మండలం జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో 100, 200 మీటర్ల పరుగు పోటీల్లో బంగారు పతకాలు సాధించారు.

● 2018లో గుంటూరులో జరిగిన దక్షిణ మండలం జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200, 400 మీటర్ల పరుగులో రజత పతకాలు అందుకున్నారు. 2019లో ఝార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నాలుగో స్థానం సాధించారు.

● 2019లో కర్నూలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో 100, 200, 400 మీటర్ల పరుగులో స్వర్ణ పతకాలతో పాటు.. ఉత్తమ అథ్లెట్ అవార్డు అందుకున్నారు.

● 2019లో నడియాడ్‌లో జరిగిన జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో 400 మీటర్ల పరుగులో ప్రతిభ చూపి బంగారు పతకం గెలుపొందారు. ● అనంతరం గుంటూరులో జరిగిన పోటీలకు సాధన చేస్తూ గాయపడ్డారు. అదే సమయంలో దేశంలో కరోనా వ్యాపించడంతో పోటీలకు దూరం కావాల్సి వచ్చింది. తిరిగి పట్టుదలతో సాధన చేసి 2023 నవంబరులో గోవాలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో మళ్లీ బరిలో దిగారు. 4x100 రిలే పరుగులో బంగారు పతకం సాధించారు.

● 2024 సెప్టెంబరులో హరియాణాలో జరిగిన సీనియర్ జాతీయస్థాయి పోటీల్లో 4x100 రిలే పరుగు పందెంలో స్వర్ణ పతకం గెలుపొందారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మీటర్‌రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 21న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మీటర్‌రీడర్ల సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు మునెప్ప, జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ తెలిపారు. నగరంలోని సంఘం కార్యాలయంలో గురువారం చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : వైద్యం వికటించడం వల్ల మహిళ మృతి చెందిన ఘటనకు కారణమైన ఆసుపత్రి యాజమాన్యంపై వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్ర, అబ్దుల్లా డిమాండ్ చేశారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో పలు దొంగతనాలకు పాల్పడిన మహిళా దొంగలను పోలీసులు పట్టుకున్నారు. వీరిలో ఇద్దరు కొత్తగా ఓ ఇంట్లో భారీ చోరీకి పాల్పడి దొరికిపోయారు. మిగిలిన ఐదుగురిని నంద్యాల జిల్లాకు చెందిన పాత నేరస్థులుగా గుర్తించారు. వారు పాల్పడిన నేరాలపై పోలీసులు విచారిస్తున్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే : ఉరుకుంద నరసింహ ఈరన్నస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 75 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1,12,02,820 నగదు, 68.800 గ్రాముల బంగారం, 13.720 కిలోల వెండి వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు తెలిపారు.

దారిలో దుర్గంధం.. వాహనదారులకు నరకం

నగరంలోని ఆనంద్ థియేటర్ వద్ద కేసీ కాలువ అక్విడక్ట్ కింద ఉన్న అండర్‌పాస్ వంతెన మార్గంలో మురుగునీరు నిల్వ చేరుతోంది. ఈ నీటిలోనే వాహనదారులు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. పాదచారులు సైతం అపరిశుభ్రమైన దారిలోనే నడవాల్సి వస్తోంది. తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన మార్గంలో మురుగునీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, పాదచారులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

(c) eenadu

చంద్రన్న వరాలజల్లు

- మిడుతూరు ఎత్తిపోతలకు రూ.60 కోట్లు
- గోరుకల్లు, అలగనూరును బాగు చేస్తాం
- అల్లూరు సభలో ముఖ్యమంత్రి హామీ

ఈనాడు, నంద్యాల, నందికొట్కూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే : గోరుకల్లు జలాశయం మరమ్మతులకు రూ.96 కోట్లు ఇస్తాం.. అలగనూరు కట్టను బాగు చేసేందుకు రూ.36 కోట్లు కేటాయిస్తాం.. మిడుతూరు ఎత్తిపోతల పథకానికి రూ.60 కోట్లు మంజూరు చేసి వెంటనే పనులు మొదలు పెడతాం. . పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మల్యాలలో హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వకు నీటిని విడుదల చేసేందుకు వచ్చిన ఆయన ఉమ్మడి జిల్లాకు పలు వరాలు కురిపించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్ల తర్వాత తెదేపా అభ్యర్థి జయసూర్యను గెలిపించారు.. పార్టీని ఆదరించిన ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి ఎప్పటి నుంచో కోరుతున్న మిడుతూరు ఎత్తిపోతలను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా తెదేపా నేతలు పలువురి ఇళ్లకు వెళ్లి కలుస్తున్నారు.. వారిని ఆశీర్వదించాలని కోరారు.

మల్యాల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సభకు హాజరైన రైతులు, రైతు సంఘం ప్రతినిధులు తదితరులు

కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి..

- మల్యాల పంపింగ్ స్టేషన్‌లో తొమ్మిదో నంబరు పంపు మీటనొక్కి సీఎం నీటిని వదిలారు. ఆ తర్వాత ఎనిమిది, ఏడు నంబరు పంపులను నుంచీ నీరు వదిలారు.
- మల్యాల పంపింగ్ స్టేషన్‌కు వచ్చిన సీఎంకు అధికారులు స్వాగతం పలికారు. పూజల అనంతరం సీఎం నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు.

మంత్రులు, అధికారులతో భేటీ

ముఖ్యమంత్రి తిరిగి వెళ్లే సమయంలో హెలిప్యాడ్ దగ్గర బస్సులో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, కలెక్టర్ రాజకుమారి, జలవనరుల శాఖకు చెందిన ఇంజినీర్లతో భేటీ అయ్యారు. సీమలో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందాలంటే ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశంపై వివరాలు అడిగారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అత్యధిక మంది సూచనలు చేశారు.

స్వచ్ఛందంగా తరలొచ్చిన కర్షకులు

అల్లూరు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుంచి రైతులు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలొచ్చారు. ఆరు మండలాలకు చెందిన అన్నదాతలు ఆకుపచ్చ కండువాలతో హాజరయ్యారు. మిడుతూరు ఎత్తిపోతలకు రూ.60 కోట్లు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించడంతో సంతోషంతో కేరింతలు పెట్టారు.

మాట నిలబెట్టుకున్నామా ? లేదా ?

- తల్లికి వందనం నగదును ఎంతమంది పిల్లలుంటే అంత మందికి ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకున్నామా? లేదా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నిలబెట్టుకున్నామని భావిస్తే చేతులెత్తాలని అల్లూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి కోరగా సభకు హాజరైనవారు చేతులెత్తారు.
- వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకుంటున్నవారు చేతులు ఎత్తాలని సీఎం కోరగా తక్కువమంది చేతులెత్తారు. ఇంటి నుంచే వాట్సప్‌లో దరఖాస్తు చేసుకుని ఎన్నో సేవలు పొందవచ్చని, దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

సీమకు జీవనాడి హెచ్ఎన్ఎస్ఎస్

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

రాయలసీమ ప్రాంతాలకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం జీవనాడి అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ పథకం నీటి విడుదల, జలహారతికి హాజరైన మంత్రి మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారకరామారావు పథకానికి శంకుస్థాపన చేస్తే.. ఆ పనులను పూర్తి చేసి రాయలసీమ జిల్లాలకు నీరందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని చెప్పారు. 2020లో విస్తరణ పనులు పూర్తి చేస్తామని అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రగల్భాలు పలకడమే తప్ప ఐదేళ్ల పాలనలో ఒక తట్ట మట్టి తీయడం, బస్తా సిమెంట్ వేయడం కూడా చేయలేదన్నారు. 12 పంపుల ద్వారా నీటిని విడుదల చేయాలన్న లక్ష్యంతో 110 రోజుల్లో పనులు పూర్తి చేయించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.

తాగు, సాగు నీటికి ఇబ్బందులు పడుతున్నాం

నందికొట్కూరు నియోజకవర్గం చుట్టూ నీరున్నా తాగు, సాగు నీటి కష్టాలు పడుతున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిడుతూరు మండలానికి హంద్రీనీవా సుజల స్రవంతి 19వ కి.మీ. వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే 6 వేల ఎకరాలకు నీరందుతుందన్నారు. నందికొట్కూరులోని 30 పడకల సీహెచ్‌సీని 100 పడకలుగా చేయాలని కోరారు. శ్రీశైలం నీటి ముంపు నిర్వాసితుల్లో ఉద్యోగాలు రాని 1,000 మందికి ఉద్యోగాలివ్వాలన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నీటి పథకాలు పూర్తి చేయండి

మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

వైకాపా పాలనలో అలగనూరు జలాశయం దెబ్బ తిందని.. నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. విద్యుత్తు నియంత్రికలు పనిచేయక ఎత్తిపోతల పథకాలు పనిచేయడం లేదని, సిద్ధేశ్వరం రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని కోరారు.

నాడు

అల్లూరు సమీపంలో హంద్రీనీవా కాల్వపై పెరిగిన కంపచెట్లు

నేడు

లైనింగ్ చేపట్టడంతో వేగంగా ముందుకెళ్తున్న నీరు

వేగంగా హంద్రీ

హంద్రీనీవా సుజల స్రవంతి రాయలసీమ జీవనాడి.. 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని 554 కి.మీ. పొడవు కాల్వ తవ్వారు.. కృష్ణానది ఒడ్డున నందికొట్కూరు మండలం మల్యాల వద్ద 12 మోటార్లతో కూడిన ఎత్తిపోతల నిర్మించారు.. కాల్వ సామర్థ్యం సరిగా లేక ఆరు మోటార్లనే నడిపిస్తూ వచ్చారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.696 కోట్లు వెచ్చించి కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు చేపట్టారు. కేవలం వంద రోజుల్లో 93 శాతం పనులు పూర్తి చేశారు. కాల్వలో 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా మార్గం సుగమం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం మూడు మోటార్లను ప్రారంభించారు.. కృష్ణమ్మ సీమ వైపు బిరబిరా పరుగులు పెడుతోంది. దశలవారీగా ఆగస్టు 19వ తేదీ నాటికి 12 పంపులు నడిపించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

అతివలకు ఆరు.. పురుషులకు రెండు

- 8 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం ఛైర్మన్లను ఎంపిక చేసింది. ఈమేరకు గురువారం ఛైర్మన్ల జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏడు మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. రెండు నెలల కిందట కొన్ని మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించిన విషయం తెలిసిందే. తాజాగా మొత్తం 8 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. ఇందులో ఆళ్లగడ్డ మార్కెట్ కమిటీని జనసేన పార్టీకి, మిగతా ఏడింటిని తెదేపాకు కేటాయించారు. ఎనిమిది మంది మార్కెట్ కమిటీ ఛైర్మన్లలో ఆరుగురు మహిళలకు, ఇద్దరు పురుషులకు స్థానం కల్పించారు. ఈమేరకు జీవో రావాల్సి ఉంది.

రెన్యువల్ చేసుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులకు 2025- 26 విద్యా ఏడాదికి రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలని కేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. 19వ తేదీలోపు ఆయా కళాశాలల్లో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. అనంతరం కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

కుడిగట్టున కొడిగట్టిన నిర్వహణ

వైకాపా పాపం.. రైతులకు శాపం ● ఛిద్రమైన కాల్వలు.. నీరంతా వృథా

పరిశీలన

జిల్లాలో 1.90 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే శ్రీశైలం కుడిగట్టు కాల్వ (ఎస్సార్బీసీ) చెదిరిపోయింది. పంట కాల్వ మొదలు. . ప్రధాన కాల్వ వరకు ఎక్కడికక్కడ ఛిద్రమయ్యాయి. దట్టంగా ముళ్లపొదలు పెరిగాయి. కనీసం రెండు వేల క్యూసెక్కులు పారించలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం నీటిని విడుదల చేయడంతో ఎక్కడికక్కడ గండ్లు పడుతున్నాయి. పొలానికి నీరు చేరడం దేవుడెరుగు.. ఉన్న పంటలను నిండా ముంచుతోంది. –న్యూస్‌టుడే, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణ

బనగానపల్లి శివారులో కట్టతెగి, పెద్దరాళ్లతో నిండిన కాల్వ

పైసా ఇవ్వని వైకాపా

పాములపాడు మండలం బనకచర్ల నుంచి అవుకు రిజర్వాయర్ వరకు దాదాపు 144 కి.మీ. మేర విస్తరించి ఉంది. 2001లో పనులు పూర్తి చేసి 2005లో సాగునీటిని అందించారు. గడివేముల, పాములపాడు, పాణ్యం, బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల రైతులకు పంటలు సాగు చేస్తుంటారు. కొందరు కాల్వలో మోటార్లు పెట్టి నీటిని పారించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిర్వహణ చేపట్టక కాల్వలు శిథిలావస్థకు చేరాయి. మరమ్మతులకు రూ.30 కోట్లు కావాలని అధికారులు ప్రతిపాదనలు పంపించినా గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.

నీళ్లొచ్చే వేళ నిధులు

కి.మీ. : 144, డిస్ట్రిబ్యూటర్లు : 21	
ఆయకట్టు : 1,90,000 ఎకరాలు	
కేటాయించిన నీరు : 19 టీఎంసీలు	

రైతులు విన్నపం.. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో 'కూటమి' ప్రభుత్వం రూ.15 కోట్లు నెల కిందట విడుదల చేసింది. పనులు మొదలు పెట్టేలోపే కాల్వకు సాగునీరు ఇచ్చారు. కొన్ని చోట్ల హడావుడిగా పనులు ప్రారంభించారు. "అవసరాన్ని బట్టి మరిన్ని పనులు చేస్తాం. నిధుల మంజూరులో కొంత జాప్యం కావడంతో పనుల్లో పురోగతి లేదు... రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని" ఈఈ సురేష్‌బాబు తెలిపారు.

దెబ్బతిన్న లైనింగ్

ప్రధాన కాల్వ నుంచి పంట కాల్వల వరకు పూడిక పేరుకుపోయింది. రాళ్లు, ఇతర వ్యర్థాలు నిండిపోయాయి. లైనింగ్ దెబ్బతిని, ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి నీటి ప్రవాహానికి ఇబ్బందిగా మారింది. బ్లాకు కాల్వలు పూర్తిగా దెబ్బతినడంతో చివరి ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరు అందడంలేదు. ఎనిమిదో బ్లాకు నుంచి కిందకు వెళ్లే పంట కాల్వ పూర్తిగా దెబ్బతింది. దీని కింద సుమారు 5,900 ఎకరాల ఆయకట్టు ఉంది. నీరున్నప్పటికీ కాల్వ నుంచి పైపుల ద్వారా పొలాలకు నీరు తీసుకునే పరిస్థితి ఉంది. ప్రతి బ్లాకు లోనూ పంట కాల్వల పరిస్థితి ఇలాగే ఉండిపోయింది. 'నీరందక ఆరుతడి పంటలు వేసుకుంటున్నాం.. చెంతనే నీరు పారుతున్నా.. చేనుకు చేరని పరిస్థితి నెలకొందని' రైతు పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ఎస్సీ కార్పొరేషన్‌ను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అర్హులైనవారికి రుణాలిచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానించింది. సంప్రదాయ యూనిట్లకు భిన్నంగా సాంకేతికత జోడించి కొత్త యూనిట్లు ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. రుణాల పంపిణీకి సంబంధించి మూడుగా విభజించారు. మొదటి విభాగం రూ.3 లక్షల లోపు, రెండో విభాగం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల లోపు, మూడో విభాగంలో రూ.10 లక్షల లోపు యూనిట్లు ఉంటాయి. –న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కర్నూలు సంక్షేమం

శ్రమయేవ స్వయం వృద్ధి

- ఎస్సీ యువతకు ప్రభుత్వం తోడ్పాటు
- సాంకేతిక యూనిట్ల ఏర్పాటుకు ఉత్తర్వులు



సృజనాత్మకత జోడించేలా..

- సంప్రదాయ పద్ధతుల్లో కాక సాంకేతికత, సృజనాత్మక జోడించి వ్యాపారం చేసేలా ప్రభుత్వం ఎస్సీ యువతను ప్రోత్సహిస్తోంది. పూల బొకేల వ్యాపారం, వర్మీ కంపోస్టు, ఐటీ సేవలు, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఎల్ఈడీ బల్బుల తయారీ, నీళ్ల సీసాల రీఫిల్లింగ్, వాటర్ రీసైక్లింగ్ యూనిట్లు తదితరాలు మొదటి విభాగంలో ఉన్నాయి.
- చరవాణుల మరమ్మతులు, సబ్బుల తయారీ, మొబైల్ కార్‌వాష్, అడ్వెంచర్ టూరిజం, పట్టు పరిశ్రమ, వెడ్డింగ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్, జూట్ బ్యాగ్, సౌరశక్తి పరికరాల అమరిక, సోలార్ ప్యానెళ్లు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్, హెర్బల్ స్టోర్, బ్యూటీపార్లర్, మెడికల్ ల్యాబ్, బేకరీ, బ్రిక్ ఫ్లైయాష్, ఈవీ బ్యాటరీ తయారీ విభాగాలు రెండో విభాగంలో ఉన్నాయి.
- ప్యాసింజర్ కారు, ఆటో, రవాణా రంగంలో వాహనాలు, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం తదితరాలు మూడో విభాగంలో ఉన్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడేలా యువతకు అవకాశం కల్పించనున్నారు.

ఎంపిక చేయాల్సిన లబ్ధిదారులు	973
మొత్తం రుణ ప్రణాళిక	రూ.40.73 కోట్లు
లభించే రాయితీ	రూ.16.11 కోట్లు
బ్యాంకులు ఇచ్చేవి	రూ.22.59 కోట్లు
లబ్ధిదారుల వాటా	రూ.2.03 కోట్లు

బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పెద్దఎత్తున రుణాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం.. ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల కింద గతంలో రుణాలిచ్చింది. వీటితో చాలామంది ఇన్నోవా వాహనాలతో పాటు వ్యవసాయ యంత్రాలు తదితరాలు కొనుగోలు చేశారు. 2015 నుంచి 2018 వరకు ఈ రుణాలు తీసుకుని పలువురు ఆర్థికంగా స్థిరపడ్డారు. కానీ చాలామంది లబ్ధిదారులు బ్యాంకులకు రుణాలు చెల్లించలేదు. సుమారు రూ.50 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. వీటిని వసూలు చేసేందుకు ప్రత్యేకంగా రికవరీ అధికారులను నియమిస్తున్నారు. వీరి ద్వారా బకాయిలు త్వరగా వసూలు చేయాలని ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

ఊపిరి తీసేస్తుంది

- పొగాకుకు వ్యతిరేకంగా ప్రచారం
- విద్యార్థుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

జిల్లాలో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. క్యాన్సర్‌కు మూలకారణమైన పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, బీడీ తదితర వాటిని ఎక్కువగా వాడుతుండటంతోనే దీని బారిన పడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో చాలామంది బహిరంగ ప్రదేశాల్లో ఇష్టానుసారంగా ధూమపానం చేస్తున్నారు. ఫలితంగా ఈ పొగను పీల్చినవారూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పొగాకుకు వ్యతిరేకంగా విద్యార్థుల చేత ప్రచారం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ధూమపానం కారణంగా ఎదురయ్యే పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ప్రతి పాఠశాల విద్యార్థులు ప్రచారం చేసి సంతకాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమం ఈనెల 1వ తేదీన ప్రారంభమైంది. 21వ తేదీ వరకు సంతకాల సేకరణ జరగనుంది. – న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

విద్యార్థులకు బహుమతులు

పొగాకు వాడకం ద్వారా వచ్చే అనర్థాలపై జిల్లాలోని ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 7, 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు క్యాన్సర్‌కు ఇదే ముఖ్య కారణమని తెలియజేయాలి. గ్రామంలో ఎవరికైనా బీడీ, సిగరెట్ అలవాటు ఉందా? అన్న వివరాలు సేకరించాలి. అనంతరం సదరు విద్యార్థి ఒక పుస్తకంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించాలి. దీనిని పాఠశాల హెచ్ఎంకు ఇస్తే ఆయన ఎంఈవోకు ఆ రాత పుస్తకాన్ని అందజేస్తారు. మండల స్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసి బహుమతిగా ఒక బ్యాగ్ అందజేస్తారు. "జిల్లా స్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసి కలెక్టర్ చేతులమీదుగా బహుమతి ప్రదానం చేస్తామని" డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు.

52 మందికి క్యాన్సర్ లక్షణాలు

జిల్లాలో ఈ ఏడాది అసాంక్రమిత వ్యాధుల సర్వే 3.0 నిర్వహించారు. 52 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు ఆరోగ్య సిబ్బంది గుర్తించారు. ఇందులో 13 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయింది. ప్రస్తుతం వీరందరూ చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ముగ్గురు ఆలయ ఉద్యోగుల సస్పెన్షన్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఒప్పంద పరిచారకుడు హెచ్.విద్యాధర్ మంగళవారం హుండీలోని సొమ్ము దొంగిలించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆలయ తలుపుల తాళాలు తెరవడం, పర్యవేక్షణ విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారని పర్యవేక్షకులు ఎం.హర్యానాయక్, ఆలయ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస ప్రసాద్, వాచ్‌మెన్ లక్ష్మీనారాయణలను సస్పెండ్ చేస్తూ గురువారం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించకపోతే వేటు తప్పదని హెచ్చరించారు.

శ్రీశైల దేవస్థానానికి విజిలెన్స్ కమిటీ నియామకం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానానికి కొత్తగా విజిలెన్స్ కమిటీని నియమిస్తూ గురువారం ఈవో ఎం.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈవో నేతృత్వంలోని ఈ కమిటీలో సభ్యులుగా డిప్యూటీ ఈవో ఆర్.రమణమ్మ, ఏఈవో బి.మల్లికార్జునరెడ్డి, ఇన్‌ఛార్జి డీఈ పి.వి.సుబ్బారెడ్డి, పర్యవేక్షకులు ఆర్.మల్లికార్జునను నియమించారు. శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ పెరుగుతుండడం, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని విజిలెన్స్ ద్వారా పారదర్శకంగా సేవలు అందించాలన్న లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా దళారీ వ్యవస్థను నిర్మూలించడం, ఆర్జిత సేవలు, దర్శనం, ఆలయ క్యూలైన్ల వద్ద నిఘా, ఆకస్మిక తనిఖీలను విజిలెన్స్ చేపడుతుందన్నారు. అవినీతి, అక్రమాలపై కఠినంగా వ్యవహరించేందుకు విజిలెన్స్ పనిచేస్తుందని తెలిపారు.

ఉద్యోగాలకని వెళ్తే నిలువునా దోచేశారు

- తిరుపతిలో మోసపోయిన డోన్ విద్యార్థులు

కర్నూలు, న్యూస్‌టుడే : డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు జనవరి మొదటి వారంలో తిరుపతిలో జరిగిన ఉద్యోగ ఎంపికలకు హాజరయ్యారు. అక్కడికి చేరుకున్న ఐదుగురు విద్యార్థులపై కొందరు దాడిచేసి వారి నుంచి చరవాణులతో పాటు రూ.35 వేల నగదు లాక్కున్నట్లు సమాచారం. జరిగిన ఘటనను అదేరోజు బాధితులు తమను ఉద్యోగ ఎంపికకు పంపిన అధ్యాపకుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. చోరీ, దాడి జరిగిన విషయం ఎవరికీ చెప్పకుండా తిరుపతి నుంచి డోన్‌కు వచ్చేయండని ఆ అధ్యాపకుడు చెప్పడంతో చేసేది లేక విద్యార్థులకు వెనక్కి వచ్చారు. కళాశాలలో స్నేహితులు, ఇతర అధ్యాపకులతో కూడా ఈ విషయం చర్చించవద్దని సదరు అధ్యాపకుడు చెప్పినట్లు తెలుస్తోంది. గతంలో ఉద్యోగాల ఎంపికల నిమిత్తం తిరుపతికి వెళ్లిన కర్నూలు నగరానికి చెందిన నలుగురు విద్యార్థులకు కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. వారి ద్వారానే జనవరిలో జరిగిన ఘటన ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' విద్యార్థులతో మాట్లాడగా.. తమను కొట్టి సెల్‌ఫోన్లు, నగదు తీసుకెళ్లారని చెప్పారు. విషయం ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారతి మాట్లాడుతూ.. జనవరిలో న్యాక్ బృందం పర్యటించిందని, ఆ సమయంలో ఉద్యోగ ఎంపికకు విద్యార్థులను పంపలేదని సమాధానం ఇచ్చారు.

ఐవీసీ అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఐవీసీ అభ్యర్థులు నేరుగా పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు ప్రకటన విడుదలైనట్లు నంద్యాల ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జి.శైలేంద్ర కుమార్ వెల్లడించారు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు డిప్లొమాలో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రవేశాలు పొందేందుకు అర్హులన్నారు. సరైన ధ్రువపత్రాలతో ఈ నెల 18న సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 19న అసలైన ధ్రువపత్రాలతో కర్నూలు ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ మైనార్టీ కళాశాలలో జరిగే స్పాట్ ప్రవేశాలకు హాజరు కావాలని కోరారు. వివరాలకు 99123 77723ను సంప్రదించాలని చెప్పారు.

అక్కడ హలో అనలేం

- నల్లమలలో అందని సిగ్నళ్లు

నల్లమల అటవీ ప్రాంతంలో 'హలో' అనలేక బండి ముందుకు తీసుకెళ్లలేక వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. కర్నూలు-గుంటూరు మధ్య ఎన్‌హెచ్ 340సీ జాతీయ రహదారి నల్లమల మీదుగా వెళ్తోంది. ఆత్మకూరు మండలం బైర్లూటి నుంచి దోర్నాల మధ్య నల్లమల అటవీ మార్గంలో దాదాపు 50 కి.మీ. మేర చరవాణికి సిగ్నళ్లు అందవు. బైర్లూటి దాటగానే చరవాణికి సంకేతాలు అందవు. అక్కడినుంచి దోర్నాల మండలం కొర్రప్రోలు సమీపంలోని కొత్తూరు వరకు గంటన్నర నుంచి రెండు గంటలపాటు చరవాణికి సిగ్నళ్లు అందవు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆగిపోతే అంతే

- నల్లమల ఘాట్ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. ఘాట్ ఎక్కలేక వాహనాలు మొరాయిస్తూ ఉంటాయి. కొన్ని అదుపు తప్పి దారికి అడ్డుగా పడిపోతుంటాయి. మరికొన్ని బురదలో ఇరుక్కుపోయి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభిస్తూ ఉంటుంది. చరవాణి పనిచేయక అగచాట్లు తప్పవు. రోళ్లపెంట చెక్‌పోస్టు, బైర్లూటి చెక్‌పోస్టుల వద్ద మాత్రమే సమాచారం ఇచ్చేందుకు వీలుంటుంది. మధ్యలో ఎక్కడ ఏ ఘటన జరిగినా ఇబ్బందులు తప్పవు. "తరచుగా ఈ రహదారిలో సరకులు తరలిస్తుంటాం.. చరవాణికి సిగ్నళ్లు అందక ఇబ్బంది పడుతున్నామని" ఆత్మకూరుకు చెందిన లారీ డ్రైవర్ అబ్దుల్లా వాపోయారు.
- నంద్యాల-గిద్దలూరు మధ్య మహానంది మండలం గాజులపల్లె గ్రామ అంకిరెడ్డి చెరువు నుంచి ప్రకాశం జిల్లా దిగువమెట్ట వరకు కొండలు, లోయల మధ్య దాదాపు 25 కి.మీ. మేర చరవాణికి సంకేతాలు అందవు. ఈ మార్గంలో గంటన్నర ప్రయాణించాల్సి ఉంటుంది. తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి.

పింఛను ఇవ్వాలన్నా..

- ఆత్మకూరు మండలం బైర్లూటి గూడెంలో చరవాణికి సంకేతాలందక ప్రతి నెలా పింఛను పంపిణీకి సమస్యలు ఎదురవుతున్నాయి. సిగ్నళ్లు అందకపోవడంతో చివరికి అధికారులు గూడెం చివరన చింతచెట్టు వద్దకెళ్లి అక్కడ పింఛన్లు అందిస్తున్నారు.
- నల్లమల అరణ్యంలో బ్రిటిషువారి కాలంలో పెచ్చెర్వు గూడెం ఏర్పాటైంది. ఇక్కడ ఓ బండ వద్ద మాత్రమే చరవాణికి సంకేతాలు అందుతాయి. గూడెం చెంచులు, అటవీ సిబ్బంది ఎవరితోనైనా మాట్లాడాలంటే అక్కడికి వచ్చి మాట్లాడి వెళ్తుంటారు. కొత్తపల్లి మండలం ముసలిమడుగు, ఎర్రమఠం, కపిలేశ్వరం గ్రామాల్లోనూ చరవాణి సంకేతాలందవు.

హాజరు వేయాలంటే అవస్థలే

బైర్లూటిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో 124 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. వీరికి నిత్యం హాజరు వేయాలంటే ఉపాధ్యాయులు నరకం చూస్తున్నారు. వసతిగృహం మొదటి అంతస్తులో కిటికీ వద్ద చరవాణిని కదలకుండా ఉంచాలి. పది పదిహేను నిమిషాల్లో వేయాల్సిన హాజరుకు రెండు గంటలు పడుతోంది. మేఘాలు కమ్ముకుంటే ఇక అంతే సంగతులు. ఇక్కడి విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడాలన్నా.. అత్యవసర వేళ సమాచారం ఇవ్వాలన్నా ఇబ్బంది పడుతున్నారు.

(c) eenadu

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మహిళలకు పంపిణీ చేసిన కరపత్రాలతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా గురువారం యాగంటిపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో అన్నదాత సుఖీభవ అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గ్రామాల్లోని సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు వివరించేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టామన్నారు. బనగానపల్లిలో వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు.

ఆళ్లగడ్డ పురపాలికకు రూ.3.5 కోట్ల నిధులు

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలికకు ప్రత్యేకంగా రూ.3.5కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం పట్టణంలోని నాయీ బ్రాహ్మణ కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో రూ.35లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో మాట్లాడి పురపాలిక అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు సాధించామన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే వైకాపా నాయకులు విమర్శలకు దిగుతున్నారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి.కిశోర్, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి, రామాచారి, బండారు భాస్కర్ యాదవ్, శూలం నరసింహుడు, శంకరయ్య పాల్గొన్నారు.

పంచ్ కొడితే పతకాలే

☛ బాక్సింగ్‌లో రాణిస్తున్న మోహనకృష్ణసాయి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తాచాటుతున్నాడు ఆత్మకూరు పట్టణంలోని అప్పలరావువీధికి చెందిన మోహనకృష్ణసాయి. ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామం డీపాల్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతూ.. బాక్సింగ్ విభాగంలో దినదినాభివృద్ధి చెందుతూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాల పంట పండిస్తున్నాడు.

నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయి వరకు..

మోహనకృష్ణసాయి 47, 48 కిలోల విభాగంలో తలపడుతున్నాడు. 2024 అక్టోబరులో ఆత్మకూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో నియోజకవర్గం స్థాయిలో, అక్కడ ఎంపికై జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. నవంబరులో నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబరులో మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచాడు. ఈ నెల 8న కోవెలకుంట్లలో జరిగిన నంద్యాల సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించి.. మరోసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 13న విశాఖపట్నంలోని రైల్వే స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. నిత్య సాధన, కోచ్ ఉపేంద్ర, తల్లిదండ్రుల సహకారంతో జాతీయజట్టులో స్థానం సంపాదించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే ధ్యేయమని చెబుతున్నాడు మోహనకృష్ణసాయి.

సబ్ జూనియర్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మోహనకృష్ణసాయి

బండి లాగినా.. ప్రమాదకరమేనండీ!

భవన నిర్మాణ కూలీలు రోజూ పనులు చేసుకొని తిరిగొచ్చే సమయంలో ట్రాక్టర్ ట్రాలీలో శ్లాబ్ పరికరాలు, నిర్మాణ సామగ్రి వేసుకొని.. వాటిపై కట్టెలు కట్టలను పట్టుకొని ఇలా ప్రమాదకరంగా కూర్చుంటున్నారు. దీనితోపాటు ట్రాలీ వెనుక సిమెంటు కలిపే యంత్రాన్ని కూడా కట్టి తీసుకొస్తున్నారు. వీరితో పాటు రోడ్డుపై ఇతర వాహనాలకూ ముప్పు పొంచి ఉంది. దారిలో గుంతలు, వేగ నియంత్రికలు, మలుపుల వద్ద ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదం. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

విద్యార్థితో మాట్లాడుతున్న శివప్రసాద్

మహానంది, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల ఆహారం, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని శ్రీశైలం ఐటీడీఏ పీవో కె.వి.శివప్రసాద్ సూచించారు. గురువారం ఆయన మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాలను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పలు దస్త్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం ఇవ్వాలన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు.

ఇంట్లోనే చదువుకోవచ్చు

☛ దూరవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఓపెన్ స్కూల్‌లో అభ్యర్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో రెగ్యులర్‌గా చదువుకునే అవకాశం లేని పిల్లలు, వయోజనులు, చదువుకు దూరమైన వారు, బడి మధ్యలో మానేసిన వారు, పది, ఇంటర్‌లో అనుత్తీర్ణులైన వారు, ఔత్సాహిక అభ్యాసకులు, ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు పొందేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వరంగా మారింది. వారు తిరిగి చదువుకునేందుకు ప్రభుత్వం సార్వత్రిక విద్య ద్వారా అవకాశాన్ని కల్పిస్తోంది. ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ 2025-26 విద్యా సంవత్సరానికి గాను పది, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తోంది.

విద్యార్హతలు ఇవే..

- **పదో తరగతి:** అభ్యర్థి ఏదైనా పాఠశాలలో చదివితే టీసీ గానీ, రికార్డ్ షీట్ గానీ, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. ఏ పాఠశాలలోనూ ప్రవేశం పొందకపోయినా, ఎటువంటి విద్యార్హత లేకపోయినా పదోతరగతి చదివే సామర్థ్యం ఉంటే ప్రవేశం పొందవచ్చు. 2025 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు.
- **ఇంటర్మీడియట్:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదోతరగతి ఉత్తీర్ణులవ్వాలి. మార్కుల జాబితా, టీసీ ఇవ్వాలి. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో ఒకదాన్ని ఎంపిక చేసుకోవచ్చు. వయోపరిమితి 2025 ఆగస్టు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. ఎంపీసీ, ఎంబైపీసీ, బైపీసీ, ఏంఈసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయి.
- **ప్రవేశ కాలపరిమితి:** ఓపెన్ స్కూల్‌లో ఏ కోర్సులో నైనా రిజిస్ట్రేషన్ పొందిన నాటి నుంచి ఐదేళ్ల వరకు అడ్మిషన్ చెల్లుబాటు అవుతుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 2025 జులై 31.
- **రూ.200 ఆలస్య రుసుముతో గడువు:** 2025 ఆగస్టు 15.

దరఖాస్తు విధానం: పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం ఏపీ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌లో ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రసీదును ఎంచుకున్న ఓపెన్ స్కూల్ కేంద్రంలో ఇవ్వాలి.

గత అయిదేళ్లలో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు

సంవత్సరం	పదో తరగతి	ఇంటర్మీడియట్
2020-21	3,559	3,681
2021-22	2,748	2,980
2022-23	1,578	2,746
2023-24	2,402	3,232
2024-25	1,267	1,586

ఉమ్మడి జిల్లాలో 60 కేంద్రాలు

నంద్యాల జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్ కలిపి 25 కేంద్రాలు, కర్నూలు జిల్లాలో 35 కేంద్రాలు ఉన్నాయి. అభ్యర్థులకు రెండో శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో తరగతులను నిర్వహిస్తారు. ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను బోధన చేస్తున్నారు. అభ్యర్థులు 30 తరగతులకు హాజరు కావాలి.

కర్నూలు డీసీహెచ్ఎస్‌గా డా.జఫరుల్లా

డా.జఫరుల్లా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ సీహెచ్‌సీలో ఆర్థోపెడిక్ వైద్యుడిగా పనిచేస్తున్న డా.జఫరుల్లాను కర్నూలు డీసీహెచ్ఎస్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, ఏపీ తాడేపల్లి నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. డా.జఫరుల్లా ఆళ్లగడ్డ సీహెచ్‌సీలోనే పనిచేస్తూ నంద్యాల డీసీహెచ్ఎస్‌గా రెండు నెలల కిందటి వరకు పనిచేశారు.

అవుకు జలాశయానికి చేరిన కృష్ణా జలాలు

అవుకు, న్యూస్‌టుడే: గోరుకల్లు నుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు గురువారం అవుకు జలాశయానికి చేరాయి. ప్రస్తుతం ఎస్సార్బీసీ నుంచి అవుకు జలాశయానికి 230 క్యూసెక్కుల నీరు చేరిందని ఏఈ సుధాకర్ తెలిపారు. రానున్న రోజుల్లో 500 క్యూసెక్కులకు ప్రవాహం పెరగనుందన్నారు. జలాశయ నీటి మట్టం పెరిగిన వెంటనే అన్ని కాల్వలకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. జలాశయం పూర్తి నిల్వ సామర్థ్యం 4.14 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 1.58 టీఎంసీలుగా ఉంది.

బీసీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లకు ఆహ్వానం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాలోని మహాత్మాజ్యోతిబా పులే గురుకుల పాఠశాల(6,7,8,9 తరగతులు)ల్లో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాలల కన్వీనర్, ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని 9 పాఠశాలల్లో దరఖాస్తు ఫారాలు పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పాణ్యం నెరవాడ వద్ద ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 22నుంచి 23వ తేదీ లోపు అందజేసి హాల్‌టికెట్ తీసుకోవాలన్నారు. 25న ఉదయం 10.30నుంచి 12.30గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.

నీరు నిలిపి.. చేను తడిపి

☛ చెక్‌డ్యాంల పునరుద్ధరణకు ఆర్డీటీ చేయూత

యు.కొత్తపల్లె వద్ద ఏర్పాటైన చెక్‌డ్యాం

డోన్, న్యూస్‌టుడే: చుక్క నీటిని ఒడిసి పడితేనే కరవు సీమలో కరవు రక్కసి నుంచి పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది. పారే నీటిని నిల్వ చేస్తే బెట్ట పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు పంటలను కాపాడుకోవచ్చు. ఇలాంటి ఆలోచనతోనే ఉన్న చెక్‌డ్యాంలకు మరమ్మతులు చేయించి వాటి సామర్థ్యం పెంచేందుకు ఆర్డీటీ సంస్థ ముందుకు వచ్చింది. డోన్ మండలంలోని ఉంగరానిగుండ్ల పంచాయతీతో పాటు, యు.కొత్తపల్లె పంచాయతీని ఇందుకోసం ఎంచుకుంది. యు.కొత్తపల్లె సమీపంలో ఉన్న పాత చెక్‌డ్యాం దెబ్బతిని నీటినిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటంతో పునరుద్ధరణకు ఆర్డీటీ కృషి చేస్తోంది. ఇందుకోసం రూ.13 లక్షలు ఖర్చు చేసి చెక్‌డ్యాం సామర్థ్యాన్ని పెంచింది. ఇందులో 1.60 మీటర్ల ఎత్తుతో, 9.40 మీటర్ల వెడల్పుతో, 1.90 లోతుతో, 47.88 వేల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేసుకునేలా చెక్‌డ్యాంను ఇటీవల నిర్మించారు. వర్షం వస్తే ఈ చెక్‌డ్యాంలో నీరు నిల్వ అయితే 1087 మంది రైతులకు లబ్ధిచేకూరుతుంది. 28 బోర్లకు భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంది. లక్ష్మంపల్లె వద్ద రూ.14లక్షల వ్యయంతో ఆర్డీటీ మరో చెక్‌డ్యాంను పునరుద్ధరించింది. 14.60 మీటర్ల పొడవుతో, 2.90 మీటర్ల లోతుతో, 50.75 వేల క్యూబిక్ మీటర్ల నిల్వ సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేశారు. 971 మందికి ఉపయోగపడుతుంది. 15 చోట్ల బోర్లలో భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంది.

గర్భవిచ్ఛిత్తిపై వైద్యాధికారుల విచారణ

అమరచింత, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ గర్భిణి లింగ నిర్ధారణ పరీక్ష చేసుకున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు గురువారం వైద్యాధికారులు విచారణ చేశారు. ఆడశిశువు ఉందని తేలడంతో ఈమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భవిచ్ఛిత్తి చేసుకున్నట్లు కేంద్ర వైద్య మంత్రిత్వశాఖకు గుర్తు తెలియని వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈమేరకు గురువారం కర్నూల్ జిల్లా ఉప వైద్యాధికారి వై.నాగప్రసాద్ బాబు, లీగల్ అడ్వయిజర్ ఎస్.సుమలత, డెమో అధికారి శ్రీనివాసులు స్థానిక డీఎంఆర్ఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం సదరు వివాహితతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

నేడు ఎస్సార్బీసీ కాలువకు నీరు విడుదల చేయనున్న మంత్రులు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : శ్రీశైలం కుడిగట్టు కాలువ (ఎస్సార్బీసీ)కు నీరు విడుదల చేసేందుకు ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. పోతిరెడ్డిపాడు నుంచి విడుదలయ్యే వరద జలాలు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు చేరుకుంటాయి. అక్కడి నుంచి ఎస్సార్బీసీ కాలువకు శుక్రవారం ఉదయం 11 గంటలకు మంత్రులు బీసీ జనార్దనరెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యేలు పూజలు నిర్వహించి నీటిని విడుదల చేస్తారని ఎస్సార్బీసీ-1 ఎస్ఈ శుభకుమార్ గురువారం తెలిపారు. అనంతరం జలహారతి ఇస్తారని చెప్పారు. బనకచర్ల నుంచి 56 కి.మీ ప్రయాణించి గోరుకల్లు జలాశయానికి కృష్ణా జలాలు చేరుకుంటాయన్నారు. అక్కడి నుంచి అవుకు జలాశయానికి విడుదల చేస్తామన్నారు. గోరుకల్లు జలాశయం నుంచి ఆయకట్టుకు ఇప్పటికే నీటి విడుదల చేయడంతో రైతులు పంటలు సాగు చేస్తున్నారని ఎస్ఈ తెలిపారు.

రోడ్డుపై తీగ.. ప్రయాణికుల ఆందోళన

గడివేముల-నంద్యాల రహదారిలో పులిమద్ది గ్రామ సమీపంలో 220కేవీ విద్యుత్తు లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి తీగ రహదారిపై పడడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. తీగకు కరెంటు సరఫరా ఉందని అక్కడే ఆగిపోయారు. సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వెళ్లి విద్యుత్తు సరఫరా లేదని నిర్ధారించిన తర్వాత రాకపోకలు సాగాయి. సిబ్బంది నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నారని, తీగ ప్రయాణికులపై పడిఉంటే ప్రమాదం జరిగేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, గడివేముల

నలుగురికి పునర్జన్మనిచ్చిన తరుణ్

☛ జీవన్మృతుడి అవయవాలు దానం

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రహదారి ప్రమాదంలో గాయపడి.. ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాల దానంతో నలుగురి ప్రాణాలకు రక్షణ కలిగింది. నంద్యాల జిల్లా పాములపాడు మండలం కొత్త బనకచర్లకు చెందిన ఎం.రాజు, ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు ఎం.తరుణ్(21) ఈనెల 9న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. 10న కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. 14న మెడికవర్ హాస్పటల్‌లో చేర్చారు. 16న బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు చెప్పారు. ఆసుపత్రి యాజమాన్యం జీవన్‌దాన్ గురించి యువకుడి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఒప్పించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ సాయి సుధీర్ నేతృత్వంలో మెడికవర్ యురాలజిస్టు డా.అబ్దుల్ సమద్, నెఫ్రాలజిస్టు డా.సిద్ధార్థ హేరూర్, డా.ప్రవీణ్ గురువారం తరుణ్ అవయవాలు సేకరించారు. ఊపిరితిత్తులను గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. కర్నూలు సర్వజన వైద్యశాల, కిమ్స్ ఆసుపత్రికి మూత్రపిండాలు, కాలేయాన్ని పంపించారు. తరుణ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వివాహిత మృతి.. ఆసుపత్రిపై కుటుంబ సభ్యుల దాడి

వడ్ల అనిత (పాతచిత్రం)

కర్నూలు నేరవిభాగం, వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పరిధిలోని కల్లూరు పోలీసు కాలనీకి చెందిన వడ్ల అనిత(20) మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. మృతురాలి భర్త ఫిర్యాదు ప్రకారం.. అనంతపురం జిల్లా పామిడికి చెందిన పోతులూరయ్య, శారదమ్మ దంపతుల కుమార్తె అనితకు కల్లూరు ఎస్టేట్ పోలీసు కాలనీకి చెందిన స్థిరాస్తి వ్యాపారి నాగేంద్రప్రసాద్‌తో 2023లో వివాహం జరిగింది. ఈనెల 12న అనితకు జ్వరం రావడంతో డోలో650 మాత్రలు వేసుకున్నారు. జ్వరం తగ్గకపోగా విరేచనాలు కూడా అవడంతో 15న శ్రీచక్ర ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు చికిత్స చేసి ఐవీ మందులు రాసిచ్చారు. బుధవారం సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న శ్రీసాయి క్లినిక్‌లో ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు వెళ్లి సెలైన్ పెట్టించుకుని, ఐవీ ఇంజెక్షన్ చేయించుకున్నారు. రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై పడిపోయారు. కుటుంబ సభ్యులు మళ్లీ శ్రీచక్ర ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీచక్ర ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన మందులతోనే అనిత మృతి చెందినట్లు ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. గురువారం ఆసుపత్రిపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ పెద్దసంఖ్యలో సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. తన భార్య మృతిపై అనుమానం ఉదంటూ నాగేంద్రప్రసాద్ ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ విక్రమ్‌సింహ దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ వైద్యులు పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆసుపత్రి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైద్యులకు సంబంధం లేదు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : అనిత మృతితో శ్రీచక్ర హాస్పిటల్ వైద్యులకు సంబంధం లేదని ఆసుపత్రి ఎండీ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. వారు ఈ నెల 15న ఆసుపత్రిలో వైద్యం తీసుకున్నారని తెలిపారు. బుధవారం రాత్రి మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకొచ్చారని, ఇందులో వైద్యుల పాత్ర ఏమీ లేదన్నారు. హాస్పిటల్‌లో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామచంద్రనాయుడు, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, ఆప్నా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాహుల్, డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ శాంతిరాజ్‌తో కలిసి గురువారం వివరాలు వెల్లడించారు.

బెట్టింగ్ అప్పు.. ఖాతాకు ముప్పు

☛ మైనస్‌లోకి వెళ్తున్న బ్యాంకు ఖాతాలు

- ఓ వ్యక్తి బెట్టింగ్ ఆడేవాడు. వచ్చిన నగదును అతను అప్పుదారులకు చెల్లించేవాడు. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వ్యక్తి ఖాతా ఫ్రీజ్‌లోకి వెళ్లిపోయింది. ఆ వ్యక్తికి వచ్చింది కేవలం రూ.50 వేలు కాగా.. అతని ఖాతాలో రూ.1.40 లక్షలు ఫ్రీజ్ కావడంతో దిక్కుతోచక సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.
- ఒక వ్యక్తి జూదం ఆడేవాడు. ఈ క్రమంలో తన మిత్రుడి వద్ద రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. జూదం ద్వారా నగదు రాగా వెంటనే తన మిత్రుడికి రూ.లక్ష చెల్లించాడు. ఆ తర్వాత అతని బ్యాంకు ఖాతాలో రూ.2 లక్షలు ఫ్రీజ్ చేశారు. బ్యాంకుకు వెళితే మీ ఖాతా ఫ్రీజ్ చేయాలంటూ కోర్టు నుంచి నోటీసు వచ్చినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : ఎవరో చేసిన నేరాన్ని ఆసరాగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు అమాయకుల ఖాతాలను బ్లాక్ చేసి వారికి తెలియకుండానే బ్యాంకు ఖాతాలో డబ్బులు మైనస్‌లోకి వెళ్లేలా చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రతి నెలా 20కిపైగా ఫిర్యాదులు వస్తున్నాయి. తమ నగదు కోసం బాధితులు బ్యాంకులు, సైబర్ పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఈ ఏడాది జూన్ వరకు 10 కేసులకు సంబంధించి రూ.1.79 కోట్లను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. అందులో 7 కేసులకు సంబంధించి రూ.35.37 లక్షలను ఫ్రీజ్ చేశారు. రెండు కేసులకు సంబంధించి రూ.15.15 లక్షలను బాధితుల ఖాతాలో జమ చేశారు.

జరిగిన కొన్ని ఘటనలు

- నంద్యాల ఎస్బీఐ కాలనీకి చెందిన ఓ ఒప్పంద ఉద్యోగి తన క్రెడిట్ కార్డుల ఆధారంగా ఓ ఫైనాన్స్ సంస్థ పరిధిలో (నెలవారీ కంతులు చెల్లించనివారు) మొత్తాన్ని ఇతను చెల్లించి వారు ఇచ్చే కమీషన్‌కు ఆశపడి తీసుకునేవాడు. ఈ క్రమంలో ఈనెల ప్రారంభంలో ఆయన బ్యాంకు ఖాతాలో సుమారు రూ.81 వేలను సైబర్ క్రైమ్ అధికారులు ఫ్రీజ్ చేశారు. అతను బ్యాంకు అధికారులతో మాట్లాడగా గుజరాత్ రాష్ట్ర పరిధిలో సైబర్‌క్రైమ్ కేసు నమోదైందని చెప్పారు. ఓ వ్యాపారి ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటడం, అతని సన్నిహితులు ఆడటం.. ప్రధాన బాధితుడు లేయర్ 1లో ఉండగా నంద్యాలకు చెందిన ఓ వ్యక్తి లేయర్ 2గా ఉన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

- వంశీధర్, సైబర్ క్రైమ్ సీఐ

నేడు చాలా నకిలీ వెబ్‌సైట్లు పుట్టుకొస్తున్నాయి. వాటిని క్లిక్ చేయడం ద్వారా ఖాతాల్లో డబ్బులు మాయమవుతున్నాయి. మరోవైపు ఇతరులకు డబ్బులు బదిలీ చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మనకు ఎవరైనా యూపీఐ ద్వారా డబ్బులు పంపుతున్నారంటే.. ముందుగా ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలి. సైబర్ బాధితులు వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేస్తే 24 గంటల్లో వారికి డబ్బులు జమయ్యే అవకాశముంది.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు డీఎస్పీ బంగ్లా ప్రధాన రహదారిపై ఉన్న ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద రైతు అంజనేయులు(79) గురువారం బలవన్మరణానికి పాల్పడ్డారు. ...

సువ్వల రంగస్వామి (పాతచిత్రం)

దాడి ఘటనలో.. కర్ణాటక వాసి మృతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: దుండగుడి దాడిలో ఓ కర్ణాటకవాసి ప్రాణాలు కోల్పోయిన ఘటన ...

గుర్తుతెలియని యువకుడి దుర్మరణం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదోని- ఇస్వీ రైల్వేస్టేషన్ల మధ్య 497/13-15 కి.మీ. వద్ద ...

కేసు నమోదు

రైలు నుంచి జారిపడి వ్యక్తి..

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

JOBS

89899 97628

గమనిక

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

ముఖ్యమంత్రి పర్యటనతో కార్యకర్తల్లో జోష్

రైతులతో సీఎం చంద్రబాబు, ఎంపీ శబరి, ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు, మిడుతూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు నియోజకవర్గంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా తెదేపా కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నెలకొంది. మల్యాల వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి పథకం జలహారతి సభా స్థలికి మండలంలోని పలు గ్రామాల నుంచి భారీగా తరలివచ్చారు. ఇక్కడ మంచినీరు, మజ్జిగ పంపిణీ, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

పరిష్కార వేదికలో కొన్ని వినతులు

నందికొట్కూరు గ్రామీణం: నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీరందించేలా ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని, ఉన్న ఎత్తిపోతల పథకాలు మరమ్మతులు చేయించాలి.

● బుడగజంగాల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి.

● నందికొట్కూరు పురపాలక సంఘంలో దినసరి వేతనం కూలీగా పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు పెంచాలి.

● కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలో 600 కుటుంబాలు నివసిస్తుండగా, ఆ గ్రామానికి 300 ఎకరాలు మాత్రమే సాగుభూమి ఉండడంతో ప్రజలు ఇతర జిల్లాలకు వలసబాట పడుతున్నారు, భూమి లేని నిరుపేదలకు సాగు భూమి ఇవ్వాలి.

నందికొట్కూరు గ్రామీణం: పడ్డపేటకు చెందిన లక్ష్మణ్, లలితమ్మల కుమారుడు 20ఏళ్ల క్రితం జన్యు సమస్యతో చర్మం పగుళ్లు, కాళ్లు చేతులు వంకరై మంచానికే పరిమితమయ్యాడు. ప్రభుత్వం స్పందించి 15వేల పింఛన్ అందించాలి.


మల్యాలలో చంద్రబాబుకు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న రైతులు

కేసీ కాలువలో నీటి ప్రవాహన్ని సీఎంకు చూపుతున్న మాండ్ర శివానందారెడ్డి

బీమా చెక్కు అందజేత

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలోని ఎస్బీఐ బ్యాంకులో గురువారం వరలక్ష్మికి మేనేజర్ టి.భగవాన్ బీమా చెక్కు అందజేశారు. ఆమె భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజనకు చెందిన రూ.2లక్షల చెక్కును అందజేసినట్లు మేనేజర్ తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ ఎస్.వరలింగ ప్రసాద్, క్యాషియర్ పుల్లయ్య, హరికిశోర్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90149 09024 నంద్యాల: 98853 28120

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ?: బర్మాషెల్ వీధిలో గత రెండు వారాల నుంచి రహదారి పక్కన పైప్‌లైన్ లీకవుతోంది. - భాస్కర్, స్థానికుడు

✔: సిబ్బందిని పంపి లీకేజీని మరమ్మతులు చేయిస్తాం. -నాగభూషణం రెడ్డి, డీఈ

?: పెద్ద చర్చి వద్ద వీధి దీపం వెలగడంలేదు. - కిరణ్, స్థానికుడు

✔: ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మె చేస్తున్నారు. సమ్మె పూర్తయ్యాక కొత్త వీధి దీపం ఏర్పాటు చేయిస్తాం. - పవన్‌కుమార్, డీఈ

నంద్యాల పురపాలకం: ?: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కుక్కల బెడద అధికమైంది. - మధు, స్థానికుడు.

?: సాయిబాబానగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది. - కిరణ్, స్థానికుడు

?: హరిజనవాడలో దోమల బెడద అధికంగా ఉంది. - రాము, స్థానికుడు.

?: బాలాజీ కాంప్లెక్స్ కల్వాలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - మోహన్, స్థానికుడు.

✔: త్వరలోనే కుక్కలను పట్టేందుకు సమస్య పరిష్కరిస్తాం. సిబ్బందిని పంపి కల్వలను శుభ్రం చేయిస్తాం. మురుగును తొలగిస్తాం. సిబ్బందితో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

బాల్యానికి భరోసా

★ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేక పాఠ్యపుస్తకాలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బాల్యానికి భరోసా ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బాలలు మానసికంగా, శారీరకంగా ఎదిగేలా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. 'నవ చేతన, ఆధార్ శిల' పేర్లతో పాఠ్య పుస్తకాలు రూపొందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసింది. వీటిలోని అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలు అమలు చేయడంతోపాటు తల్లిదండ్రులకు వివరించాల్సి ఉంది.

సీడీపీవో కార్యాలయంలో పుస్తకాలు

● నంద్యాల మండలం, నంద్యాల టౌన్, పాణ్యం, గడివేముల, గోస్పాడు మండలాలు నంద్యాల అర్బన్ ప్రాజెక్టులోకి వస్తాయి. వీటి పరిధిలో 295 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో గర్భిణులు 2,467, బాలింతలు 2,108, 6 నెలల నుంచి ఏడాదిలోపు పిల్లలు 2,890 మంది, 1-3 ఏళ్లలోపు పిల్లలు 9,880, 3-6 ఏళ్లలోపు వారు 8,974 మంది ఉన్నారు.

అంశాల వారీగా వివరిస్తూ..

నవ చేతన: శిశువు పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు ప్రేరణ కృత్యాలు నేర్పించడం నవ చేతన ముఖ్యోద్దేశం. గర్భిణులకు గర్భస్థ దశ నుంచే పిండ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం తీసుకోవడం గురించి వివరిస్తారు. పిండ భద్రత, రక్షణ, ప్రతిస్పందన వంటి వాటిపై అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తారు. పుట్టినబిడ్డకు తల్లిపాలు తాగించడం, తల్లి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే పోషకాలు అందుతాయో చెప్తారు.

ఆధార్ శిల: బాల్యారంభ సంరక్షణ, విద్య నేర్పించడం ఆధార్ శిల పుస్తకాల ప్రధాన లక్ష్యం. 3 నుంచి 6ఏళ్లలోపు పిల్లల పెంపకం, కుటుంబ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్తారు. పిల్లలకు శారీరక, భాష, మేధ, సాంస్కృతిక సృజనాత్మకత, సామూహిక భావోద్వేగాభివృద్ధి వంటివి నేర్పిస్తారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా పెరుగుదల గురించి బోధిస్తారు.

పిల్లల ఎదుగుదలకు ఉపయుక్తం

- సీడీపీఓ చంద్రకళ

పిల్లల్లో 85శాతం మెదడు అభివృద్ధి ఆరేళ్ల ముందు పూర్తవుతుంది. ఈ సమయంలో సరైన సంరక్షణ, ప్రేరణ, అనుభవాత్మక కృత్యాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, ఆలోచనాశక్తి, శ్రద్ధను పెంపొందిస్తారు. బాల్యారంభ దశలో అన్ని విధాలుగా ఎదిగేందుకు ఈ పుస్తకాలు దోహదపడతాయి. ఇప్పటికే నంద్యాల ప్రాజెక్టు పరిధిలో పుస్తకాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పుస్తకాలు సరఫరా చేశాం. త్వరలోనే అన్ని కేంద్రాలకు పంపిస్తాం.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

పొన్నాపురం(నంద్యాల గ్రామీణం): పొన్నాపురం పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు ఉపాధ్యాయుడు సుదర్శన రెడ్డి ఉచితంగా క్రీడాదుస్తులు అందజేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఐజయ్య అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాంపక్కిరెడ్డి చేతులమీదుగా దుస్తులు అందజేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు విజయరావు, ఉపాధ్యాయుడు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు మూతలు వేయండి

నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్, సంజీవనగర్ గేట్‌లో మ్యాన్‌హోల్‌పై మూతలు లేకపోవడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వలపై ఉన్న మ్యాన్‌హోల్ కప్పులు నాణ్యత లేకపోవడంతో తరుచూ శిథిలమై ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై మూతలు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కోర్టు దారి.. ప్రమాదకరంగా మారి

ఆత్మకూరు పట్టణంలోని కోర్టుకు వెళ్లే రహదారి ఇలా శిథిలమై, గుంతలు ఏర్పడి ఉంది. ఇటుగా రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తారు. నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించకపోవటంతో ఇలా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. కోర్టుకు వెళ్లే న్యాయవాదులతోపాటు కక్షిదారులు, పోలీసులు, సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. అప్రమత్తంగా లేకపోతే ద్విచక్ర వాహనం కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు కొత్తగా సిమెంటు రహదారి నిర్మించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

విరిగితే చెట్టు.. పగులును మాడు

నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్‌లో ఉన్న పురపాలక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా మారింది. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తిరుగుతుంటారు. వర్షాకాలం కావడంతో పెద్ద గాలివాన వస్తే చెట్టు విరిగి పిల్లలపై పడితే ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

నీరు వృథా.. కట్టడి పట్టదా?

నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నీళ్ల ట్యాంకు వద్ద వాల్వుకు మరమ్మతులు చేపట్టారు. వాల్వు నుంచి నీరు లీకై.. కాల్వలో నుంచి ఉబికి రహదారిపై వృథాగా పారింది. గురువారం ఉదయం 6నుంచి 10గంటల వరకు నీరు పెద్ద ఎత్తున లీకవుతున్నా అధికారులు కట్టడికి చర్యలు చేపట్టలేదు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఏడాదిలోనే హామీల అమలు

గడివేముల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలు అమలు చేసిందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. కరిమద్దెల, కొర్రపోలూరు గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కొర్రపోలూరు గ్రామంలో భూమి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని.. వచ్చే నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. సహకార సంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, డైరెక్టరు అంబటి శివారెడ్డి, నీటి సంఘం డీసీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, సర్పంచులు అనసూయమ్మ, మాలిక్‌బాష తదితరులు పాల్గొన్నారు.

కరిమద్దెలలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేసీకెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. మండలంలోని సంతజూటూరు, జీసీపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మండల అధ్యక్షుడు లాయర్ కృష్టారెడ్డి, కంచర్ల చిన్న లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతజూటూరులో కరపత్రం అందజేస్తున్న రామలింగారెడ్డి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని ఏకశిలపదునెట్టాంబడి అయ్యప్ప ఆలయ ఆవరణలోని సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిసేవా సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులు ఇచ్చారు. మహామంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయి సేవాసమాజం సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే చరితారెడ్డి

జలాశయాలకు నిధుల మంజూరుపై హర్షం

గడివేముల, న్యూస్‌టుడే : అలగనూరు, గోరుకల్లు జలాశయ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మల్యాల వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు నీటిని విడుదల చేసిన సందర్భంగా అలగనూరు జలాశయం మరమ్మతులకు రూ.37 కోట్లు, గోరుకల్లు జలాశయ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.96 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. గోరుకల్లు జలాశయానికి వైకాపా ప్రభుత్వంలో ఒక్క రూపాయి ఇవ్వలేదని, నిర్మాణం పూర్తయినట్లు చూపించారని విమర్శించారు. నిధులు మంజూరు చేయడంలో సహకరించిన మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

వన్నార్ తూము నిర్మాణంలో వెంగళరెడ్డిది కీలకపాత్ర

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడులోని తెలుగు గంగ జలాశయం నుంచి వన్నార్ తూము ఏర్పాటు చేసి నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించడంలో మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి కీలకపాత్ర పోషించాలరని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్ అన్నారు. జలాశయం నుంచి వన్నార్, వన్నెల్ తూములకు గురువారం గేట్లు ఎత్తి సాగు, తాగునీటిని విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. జలాశయ నిర్మాణంలో వన్నార్ తూము నమూనాలో లేకపోయినా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుతో సంప్రదింపులు జరిపి, పట్టుపట్టి వన్నార్ తూమును ఏర్పాటు చేయించిన ఘనత బుడ్డా వెంగళరెడ్డిదేనన్నారు.

వెలుగోడు: జలాశయం నుంచి వన్నార్ తూముకు నీటిని విడుదల చేస్తున్న తెదేపా నాయకులు

సీపీఐ శత జయంతి ఉత్సవాలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవనంలో సీపీఐ శత జయంతి ఉత్సవాలు గురువారం జరిగాయి. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, జిల్లా నాయకులు రంగనాయుడు పాల్గొన్నారు. స్థానిక రింగుపార్కు సెంటర్ నుంచి బస్టాండ్ మీదుగా స్వామిరెడ్డి భవనానికి 300 మందితో ర్యాలీగా చేరుకున్నారు. స్వామిరెడ్డి భవనంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ..స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కనీస వైద్య సౌకర్యాలు లేవని, నిపుణులైన వైద్యులను నియమించాలన్నారు. రోజూ తాగునీటిని సరఫరా చేయాలని, కాలనీ రహదారులు అధ్వానంగా ఉన్నాయని కొత్తవి నిర్మించాలన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. శ్రీశైలం మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, కార్యదర్శి పులిరాజు, సీనియర్ నాయకుడు ఓబులయ్య, కార్మికులు పాల్గొన్నారు.

రింగుపార్కు సెంటర్ నుంచి ర్యాలీగా వస్తున్న నాయకులు

పాణ్యం మండలానికి 239.4 మెట్రిక్ టన్నుల యూరియా

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యం మండలంలోని రైతు సేవా కేంద్రాలకు 239.4 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి జయప్రకాశ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పాణ్యం 1, 2, కొణిదేడు, గోనవరం, ఎస్.కొత్తూరు, మద్దూరు, భూపనపాడు, బలపనూరు, కొండజూటూరు, నెరవాడలోని రైతు సేవా కేంద్రాలకు 532 బస్తాల చొప్పున అందుబాటులో ఉంచామన్నారు. రైతులు తమకు అవసరం మేరకే కొనుగోలు చేయాలన్నారు. యూరియా కొరత ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని పేర్కొన్నారు.

ఓటరు జాబితాపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

గడివేముల, న్యూస్‌టుడే: ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా చేయాలని కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు తెలిపారు. గడివేములలో గురువారం బీఎల్వోలకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ..మరణించిన వారి ఓట్లు తొలగించేటప్పుడు సంబంధిత ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఉప తహసీల్దారు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మహానంది: ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎలక్షన్ కమిషన్ సీనియర్ అసిస్టెంట్ సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మహానందిలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం స్పెషల్ సమ్మరీ ఎలక్షన్ విజన్ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు.

మాట్లాడుతున్న తహసీల్దారు ఆంజనేయులు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈగల్ టీం ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు మద్యం, ధూమపానం, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉన్నప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. టీనేజ్ వయసులోనే ఎక్కువగా చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉందని, ఈ వయసులో జాగ్రత్తగా ఉండకపోతే జీవితాలు అంధకారమవుతాయని హెచ్చరించారు. ప్రిన్సిపల్ వెంకటనారాయణ, పోలీసు సిబ్బంది శివలింగం, వెంకటేష్, ఈగల్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎలక్షన్ డీటీఓ మణికంఠతో పాటు పలు గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై జగన్‌మోహన్

అన్నదాతలకు అందుబాటులో ఉండాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు మండల వ్యవసాయాధికాలరుకు సూచించారు. గురువారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారు వేసిన పంటలను పరిశీలిస్తూ సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సాంపుల్స్ తీయాలన్నారు. రోజూ వారి నిల్వలను నోటీస్ బోర్డులో రాసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడీఏ గిరీష్, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేద్దాం

చాగలమర్రి, న్యూస్‌టుడే: కర్నూలు, నంద్యాలలో ఈనెల 18న నిర్వహించే ధర్నాను 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎస్సీ ఫోరం కన్వీనర్ డెన్నీ జాన్సన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను తక్షణమే అమలు చేసి పాత పింఛను విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొని తమ డిమాండ్‌ను వినిపించాలని కోరారు.

చెత్త సేకరణ పనుల పరిశీలన

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని డీఎల్‌డీవో శివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గూబగుండం గ్రామంలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బంది క్రమం తప్పకుండా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. ప్రజలు చెత్త మొత్తం కలిపి ఇవ్వకుండా వేరు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి చెత్త సేకరణపై వచ్చే కాల్స్‌ను స్పందించి ప్రజలు సమాధానం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ఈవోపీఆర్డీ అశ్విన్, సర్పంచి ఉపేంద్ర పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అహోబిలం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.స్వాతి పేర్కొన్నారు. అహోబిలం మఠం కార్యాలయంలో గురువారం సిబ్బందికి ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. అటవీ ప్రాంతం కావడంతో దోమల కాటుకు రోగాలు వ్యాప్తి జరిగే అవకాశం ఉందని, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీపై గ్రామసభలు

ముత్యాలపాడు (చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న 19వ విడత సామాజిక తనిఖీపై గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని ముత్యాలపాడు, డి.వనిపెంట, మల్లెవేముల, పెద్దవంగలి, చిన్నబోధనం, గొడిగనూరు గ్రామాల్లో ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ డీఆర్పీల ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.

మహారాజశ్రీ నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
SOP No. 6/2025

1) బోరెల్లి చిన్నపద్మావతి W/o బోరెల్లి నాగస్వామి, D/o పుటికె రామచంద్రుడు, హిందూ, వయస్సు 31, R/o H.No. 1-121, కోనేటమ్మపల్లి గ్రామం, నందికొట్కూరు మండలం.

2) పుటికె మహానంది S/o పుటికె రామచంద్రుడు, వయస్సు 25 years, R/o H.No. 9, SC Colony, పారుమంచాల గ్రామం, జూపాడుబంగ్లా మం॥

- పిటీషనర్స్

V/s

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, పారుమంచాల బ్రాంచ్, Rep its Manager - రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబర్‌లోని అర్జీదారులు బోరెల్లి చిన్నపద్మావతి పుటికె మహానంది, పుటికె రామచంద్రుడు గతించుట ద్వారా ఆయనకు రావాల్సిన PMJJBY డబ్బులు మొత్తం రూ. 2,00,000-00 రెస్పాండెంట్ నుండి తీసుకొనుటకు గాను Succession Certificate కోరి అర్జీదాఖలు చేసియున్నారు. ఇంకా ఎవరైనా ఆక్షేపణదారులు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట 31-7-2025 ఉదయం 10-30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపవలసిందిగా ఇందుమూలంగా తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: PMJJBY Amount of Rs. 2,00,000-00

వాయిదా: 31-7-2025

కె.భాస్కర్, అర్జీదారుపరం వకీలు
నందికొట్కూరు. సెల్: 9441731216

మెప్మా రుణాలు.. మహిళల వ్యాపారాలు

☛ పొదుపు సంఘాల అండతో ఆర్థిక స్వావలంబన

నందికొట్కూరు, న్యూస్‌టుడే: సాధారణంగా కిరాణం, లేడీస్ కార్నర్, పాడి పరిశ్రమ వంటివి కాకుండా గోనె సంచుల అమ్మకం, పేపర్ ప్లేట్స్, కప్స్ తయారీ రంగాన్ని ఎంచుకుని ముందుకు సాగుతున్నారు మహిళలు. నందికొట్కూరు పట్టణంలోని మెప్మా సంఘంలో రూ.లక్షల రుణం తీసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తున్నారు.

రూ.2లక్షల రుణంతో..

నందికొట్కూరు పట్టణానికి చెందిన అయ్యమ్మ 12ఏళ్లుగా చంద్ర గ్రూప్‌లో సభ్యురాలిగా ఉన్నారు. నెలకు రూ.100 పొదుపుతో చేరిన సభ్యురాలు నేడు రూ.2లక్షల రుణం తీసుకుని సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. రైతులు, వ్యాపారస్థులు ఎక్కువగా వినియోగించే గోనె సంచుల వ్యాపారం ఏర్పాటు చేసుకొని లాభసాటిగా ముందుకు సాగుతున్నారు. ఐదేళ్లుగా వ్యాపారం చేస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తూ ఆదర్శంగా నిలిచారు.

గోనె సంచుల వ్యాపారం నిర్వహిస్తున్న అయ్యమ్మ

భర్త చనిపోయినా భయపడకుండా..

నందికొట్కూరు పట్టణం అమ్మవారిశాల వీధిలో ఉంటున్న రజిని గ్రూప్ సభ్యురాలు పద్మావతి 20ఏళ్లుగా పొదుపు సంఘం సభ్యురాలిగా కొనసాగుతున్నారు. సంఘంలో తీసుకున్న రుణంతో పశువుల దానకు సంబంధించి పొట్టు మిషన్ యంత్రం ఏర్పాటు చేసుకుని భార్యాభర్తలు వ్యాపారం చేశారు. పదేళ్ల క్రితం భర్త చనిపోయాడు. పొదుపు సంఘం అండతో పద్మావతి భయపడకుండా ముగ్గురు పిల్లలను ఇంజినీరింగ్ చదివించారు. రెండేళ్లుగా పేపర్ ప్లేట్స్, గ్లాసుల తయారీ యంత్రాలను కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నారు. ఇద్దరు కుమార్తెల వివాహం చేశారు.

పేపరు ప్లేట్ల తయారీ యంత్రం వద్ద పద్మావతి

ఇద్దరు నిందితుల అరెస్టు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని నేలమఠం వద్ద పోలీసుల వాహనం చూసి పారిపోతుండగా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణం, కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటసుబ్బయ్యలను అరెస్టు చేసినట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చిన్నబ్బి, నాగన్న, ప్రదీప్ సహకరించినట్లు తెలిపారు.

అదృశ్యం కేసును ఛేదించిన పోలీసులు

శిరివెళ్ల: మండలంలో ఓ విద్యార్థిని అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు ఎస్సై దృష్టికి తీసుకురావడంతో గురువారం అదృశ్యంపై కేసు నమోదు చేశారు. బాలిక చరవాణి సిగ్నళ్ల ఆధారంగా గుర్తించి అక్కడికి వెళ్లిన పోలీసులు, సురక్షితంగా విద్యార్థిని తీసుకువచ్చి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

విద్యార్థుల ప్రతిభ

చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు వసంత్, పండు, ధనుష్, వైష్ణవి రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించారని ప్రిన్సిపల్ ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 14 వరకు శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో జరిగిన 7వ సీనియర్ బేస్‌బాల్ తుది పోటీల్లో విజయనగరం జట్టుపై నంద్యాల జిల్లా జట్టు విజయం సాధించింది. జట్టులో కీలకపాత్ర పోషించి గెలిపించిన వసంత్, పండు, ధనుష్, వైష్ణవిలకు బంగారు పతకం దక్కిందన్నారు. ఈ సందర్భంగా వాసవీ కళాశాలల కరెస్పాండెంట్‌లు రమణగుప్తా, రఘురామ్‌లు క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని ఏకశిలపురుషోత్తమ అయ్యప్ప ఆలయ ఆవరణలోని సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిసేవా సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులు ఇచ్చారు. మహామంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయి సేవా సమాజం సభ్యులు పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళలు వాసవీ మాతకు పూజలు చేపట్టారు. వాసవీమాతను లక్ష గాజుపూలతో సహస్రాన్న అలంకరణలో అందంగా అలంకరించారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అహోబిలం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.స్వాతి పేర్కొన్నారు. అహోబిలం మఠం ఆవరణలో గురువారం సిబ్బందికి ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. అటవీ ప్రాంతం కావడంతో దోమల కాటుకు వ్యాధులు వ్యాప్తి జరిగే అవకాశం ఉందని, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: గొట్లూరు గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానస్థితికి చేరుకుంది. మరమ్మతులు చేపట్టాలి. - శివారెడ్డి, గొట్లూరు.

✔: నూతన రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. - కొండారెడ్డి, పీఆర్ఏఈ.

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని వారం సంత మార్కెట్ ముందు ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య నెలకొంది. -రంగమ్మ, రుద్రవరం.

✔: ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. - రామ్‌భూపాల్‌రెడ్డి, ఏఎస్సై.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ?: ఆర్టీసీ కొత్త బస్టాండుకు ఎదురుగా ఉన్న మురుగు కాల్వలలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - శ్రీరాములు, కొత్తబస్టాండు ఏరియా

✔: కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలను సిబ్బందితో తొలగిస్తాం. - సునీల్, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.

?: నెహ్రూనగర్‌లో హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం సమీపంలో రహదారి పక్కన పైపులైన్ మరమ్మతులు చేపట్టి సరిగా పూడ్చలేదు. - నాగరాజు, నెహ్రూనగర్.

✔: మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. -సురేష్, మున్సిపల్ ఏఈ.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: బనగానపల్లి పట్టణంలోని పెట్రోలు బంకు కూడలిలో రోడ్డుపై వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలి. - రమణారెడ్డి, బనగానపల్లి.

✔: పరిశీలించి త్వరలో చర్యలు తీసుకుంటాం. - హుసేని, ఆర్అండ్‌బీ ఏఈ.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని పాతూరు ప్రధాన వీధిలోని మురుగుకాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయింది. -శేఖర్, కొలిమిగుండ్ల.

✔: పారిశుద్ధ్య సిబ్బందితో కాల్వ శుభ్రం చేయిస్తాం. - చంద్రమౌళి, ఈవోఆర్డీ.

సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

కామినేనిపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని రైతులు కేసీ కాల్వ, తెలుగు గంగ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కోరారు. మండలంలోని కామినేనిపల్లె వద్ద గల 16వ కేసీ కాల్వ లాక్ వద్ద గురువారం రైతులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే దిగువకు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా మినుము పంటను సాగు చేశారని, సాగునీరు ఉన్నపుడు రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుతం కేసీ, తెలుగు గంగ కాల్వల్లో సాగునీరు ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండి చివరి ఆయకట్టు సాగునీరు అందించేలా చూడాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సూరారాం, శశికుమార్, యామా గుర్వప్ప తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీపై గ్రామసభలు

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న 19వ విడత సామాజిక తనిఖీపై గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని ముత్యాలపాడు, డి.వనిపెంట, మల్లెవేముల, పెద్దవంగలి, చిన్న బోధనం, గొడిగనూరు గ్రామాల్లో ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ డీఆర్పీల ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.

వాలిన స్తంభాలు.. వణికిస్తున్నాయ్

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్తు స్తంభాలు వాలిపోయి ప్రమాదకరంగా మారాయి. ప్రజలు తిరిగే రద్దీ ప్రాంతాలతో పాటు రైతులు సాగు చేసే పొలాల్లో, రస్తాల్లో స్తంభాలు ఒరిగి ఆపదను ఆహ్వానిస్తున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈదురు గాలులతో వాన కురిస్తే స్తంభాలు నేలకొరిగే అవకాశం ఉంది. ఫలితంగా విద్యుత్తుశాఖకు లక్షల్లో నష్టం వాటిల్లడంతో పాటు ప్రజలు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు సంభవించే వీలుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు అధికారులు ముందస్తుగానే మేల్కొని స్తంభాలను సరి చేస్తే అటు నష్టం, ప్రమాదం రెండూ నివారించేందుకు ఆస్కారం ఉంది.

సమస్యలున్న ప్రాంతాలివే..

నల్లగట్ల శివారులో పూర్తిగా వాలిన విద్యుత్తు స్తంభం

★ ఆళ్లగడ్డ మండలంలోని 40వ జాతీయ రహదారిలోని నల్లవాగు సమీపంలో పొలాల్లో రెండు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగే ప్రమాదముంది. పేరాయి పల్లె మెట్ట సర్వీస్ రోడ్డు పక్కనే స్తంభాలు ఒరిగి తీగలు కిందకు వేలాడుతున్నాయి.

★ పేరాయిపల్లె గ్రామంలో పురాతన బావి వద్ద ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్తు స్తంభం ఒక వైపు వాలింది. ఊరికి విద్యుత్తు సరఫరా చేసే ప్రధాన తీగలకు సంబంధించిన స్తంభం ఇది. గాలులకు కూలితే విద్యుత్తు శాఖకు నష్టం వాటిల్లడంతో పాటు జన సంచార ప్రదేశం కావడంతో పెను ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉంది.

★ నల్లగట్ల గ్రామంలో సర్వీస్ రోడ్డు పక్కనే విద్యుత్తు స్తంభం పూర్తిగా కుంగిపోయింది. చిన్న గాలులకే కూలిపోయేలా కనిపిస్తోంది. గాలివానకు కూలితే విద్యుత్తు తీగలు తెగిపడే ప్రమాదముంది. స్థానికంగా నివాసాలు ఉండటంతో ఊహించని ప్రమాదం చోటుచేసుకోవచ్చు. ఎస్సీ కాలనీలోనూ పలు చోట్ల ఒరిగిన స్తంభాలు ఉన్నాయి.

★ దొర్నిపాడు మండలంలోని రామచంద్రాపురం పొలం రస్తాలో చాలా చోట్ల విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. దొర్నిపాడు ప్రధాన రహదారిలోని కేసీ కాల్వ ప్రక్కన స్తంభం కూడా వాలింది. అమ్మిరెడ్డి నగరం, ఆర్యునాపురం పొలాల రస్తాలో తీగలు కిందకు వేలాడుతున్నాయి.

★ చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు సమీపంలో పొలాల్లో స్తంభాలు ప్రమాదకరంగా మారాయి.

★ ఉయ్యాలవాడ మండలంలోని పెద్ద యమ్మనూరు రహదారిలో స్తంభాలు వాలాయి. ఆర్. జంబులదిన్నెలోనూ పలు చోట్లు స్తంభాల సమస్య ఉంది. సమస్య ఉన్న ప్రాంతాల్లో స్తంభాలను సరి చేస్తామని ఆయా ప్రాంతాల విద్యుత్తుశాఖ అధికారులు తెలిపారు.

రహదారికి మరమ్మతులు కరవు

డోన్ పట్టణం డేవిడ్ నగర్‌లో సీసీ రహదారిపై పైపులైన్ కోసం తవ్వి సరిగా పూడ్చకపోవడంతో అధ్వానస్థితికి చేరింది. సిమెంట్‌తో మరమ్మతులు చేపట్టకుండా విస్మరించారు. పదేళ్లకు పైగా కావస్తున్నా రోడ్డు పరిస్థితి మెరుగుపరచకపోవడం గమనార్హం. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

విద్యుత్తు నియంత్రిక.. ప్రమాదం అంచున

డోన్ మండలం కొచ్చెర్వు గ్రామ సమీపంలోని సబ్‌స్టేషన్‌కు సమీపంలో రహదారి పక్కన విద్యుత్తు నియంత్రిక దిమ్మె నెర్రలిచ్చి ప్రమాదకరంగా మారింది. ఈ దిమ్మె కూలితే పెద్దప్రమాదం వాటిల్లక తప్పదు. ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు ఈ విద్యుత్తు నియంత్రిక దిమ్మెకు మరమ్మతులు చేయించేలా చూడాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొచ్చెర్వు (డోన్)

పంటకు తెగులు.. రైతుకు దిగులు

దొర్నిపాడు, ఆళ్లగడ్డ మండలాల్లో దాదాపు వెయ్యి హెక్టార్లలో సాగు చేసిన మినుము పంటపై వేరు కుళ్లు తెగులు ప్రభావం చూపుతోంది. వాతావరణ పరిస్థితుల కారణంగా తెగులు సోకి పంట ఎండిపోతోంది. మొక్క ఎదుగుదల తగ్గి పూత, పిందె అగుపించని దుస్థితి నెలకొంది. తెగులుతో నష్టాల పాలవుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు వారాల్లో కోత దశ రానున్న నేపథ్యంలో తెగులు నుంచి పంటలను రక్షించుకోవటానికి రైతులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. –న్యూస్‌టుడే, దొర్నిపాడు

అంధకారం.. అవస్థలే నిత్యం

బనగానపల్లి పట్టణంలో జీఎం టాకీస్ నుంచి యాగంటిపల్లె రోడ్డు వరకు రెండు వరుసల రోడ్డును నిర్మించారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలకు కొన్ని చోట్ల దీపాలు అమర్చలేదు. దీంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో అధిక సంఖ్యలో వాహన రాకపోకలు సాగుతుంటాయి. అధికారులు స్పందించి బల్బులు అమర్చాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కొన్ని రోజుల నుంచి వానలు లేక ఎండుతున్న పంటలకు బుధవారం రాత్రి కురిసిన వర్షం ఊపిరి పోసింది. కోవెలకుంట్ల మండలంలో 417 హెక్టార్లలో మొక్కజొన్న, 82 హెక్టార్లలో మినుము పంటలు సాగయ్యాయి. పంటలు వాడుపట్టి ఎండుతున్న తరుణంలో బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు 31.4 మి.మీ. భారీ వర్షం కురిసింది.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం గ్రామంలోని దత్త పీఠం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు నాగసుదర్శన్ పాల్గొన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా ఎస్.జాకీర్ హుసేన్‌బాషా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన కోర్టులో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తాను పనిచేస్తానన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను పేదరికం లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దనుందని పంచాయతీ కార్యదర్శి విక్రం అన్నారు. ఆల్వకొండ, పేరుసోములలో గురువారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో పీ4 కింద 80 పేద కుటుంబాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు.

సంక్షిప్త సమాచారం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని రోటరీ భవనంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా నాయకుడు సుధాకర్ గురువారం తెలిపారు. పెరిగిన విద్యుత్తు ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకిస్తూ సెకీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సమావేశం ఉంటుందన్నారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్ మున్సిపాలిటీలోని పేదల కాలనీల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ ఆరోపించారు. గురువారం పట్టణంలో పలు కాలనీల్లో వర్షం నీటిలో చేపలు పట్టి నిరసన తెలియజేశారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి గురువారం తెలిపారు. ప్రధాన కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డకు ఈ నెల 18న చేరుకునే రేజాంగుల కలశ యాత్రను విజయవంతం చేయాలని యాదవ మహాసభ నాయకుడు డా. ఈపనగండ్ల శ్రీనివాసులు యాదవ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19వ తేదీల్లో నంద్యాల జిల్లా వ్యాప్తంగా కలశ యాత్ర చేపడుతున్నారన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు వసంత్, పండు, ధనుష్, వైష్ణవి రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించారని ప్రిన్సిపల్ ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 14 వరకు శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో జరిగిన 7వ సీనియర్ బేస్‌బాల్ తుది పోటీల్లో విజయనగరం జట్టుపై నంద్యాల జిల్లా జట్టు విజయం సాధించింది. జట్టులో కీలక పాత్ర పోషించి గెలిపించిన వసంత్, పండు, ధనుష్, వైష్ణవిలకు బంగారు పతకం దక్కిందన్నారు. ఈ సందర్భంగా వాసవీ కళాశాలల కరెస్పాండెంట్‌లు రమణగుప్తా, రఘురాములు క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

అదృశ్యం కేసును ఛేదించిన పోలీసులు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండలంలో ఓ విద్యార్థిని అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు ఎస్సై దృష్టికి తీసుకురావడంతో గురువారం అదృశ్యంపై కేసు నమోదు చేశారు. బాలిక ఉపయోగించిన చరవాణి సిగ్నళ్ల ఆధారంగా ఎక్కడ ఉందన్న ప్రదేశాన్ని గుర్తించి అక్కడి వెళ్లిన పోలీసులు, సురక్షితంగా విద్యార్థిని తీసుకువచ్చి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. కేసును సదరు తల్లిదండ్రులు వెనక్కు తీసుకున్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని నేలమఠం వద్ద పోలీసుల వాహనం చూసి పారిపోతుండగా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణం, కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటసుబ్బయ్యలను అరెస్టు చేసినట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ గురువారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చిన్నబ్బి, నాగన్న, ప్రదీప్ సహకరించినట్లు తెలిపారు.

సుపరిపాలన దిశగా అడుగులు

చిన్నపూదెళ్ల (ప్యాపిలి), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా నాయకులు పుల్లాసి రాజేష్ దస్తగిరి పేర్కొన్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చిన్నపూదెళ్ల గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

బేతంచెర్ల,న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు, ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి రూబెన్ అన్నారు. పట్టణంలో కోటపేట కాలనీలో క్లస్టర్ ఇన్‌ఛార్జి రామ్మూర్తి, యూనిట్ ఇన్‌ఛార్జి ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.

కొచ్చెర్వు(డోన్), న్యూస్‌టుడే: అర్హులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెదేపా నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జీ అశోక్ అన్నారు. కొచ్చెర్వు గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శివలింగం, గోరంట్ల మల్లికార్జున, వెంకటస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. వెంకటనాయునిపల్లె గ్రామంలో 'సుపరిపాలన తొలిఅడుగు'లో భాగంగా గ్రామ సర్పంచి చంద్రశేఖర్‌నాయుడు, తెదేపా నాయకులు భాస్కర్‌నాయుడు తదితరులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలి

మంత్రి నారా లోకేశ్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గంలో కష్టపడి పనిచేసిన తెదేపా నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తూ.. పదవులను ఇవ్వాలని ఏపీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఉండవల్లిలో ఆయన స్వగృహంలో మంత్రి లోకేశ్‌ను సుబ్బారెడ్డితో పాటు ఆయన కుమారుడు తెదేపా యువనాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా గురువారం కలిసి చిత్రపటాన్ని అందజేశారు. గుండాల ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని మంత్రి లోకేశ్‌ను కోరారు. డోన్ నియోజకవర్గ ప్రస్తుత పరిస్థితుల గురించి మంత్రితో మాట్లాడారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని డీఎల్డీవో నరసింహారెడ్డి పేర్కొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా వార్డు అడ్మిన్ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ4 సర్వేకు అర్హత పొందిన వ్యక్తుల జాబితాలు వచ్చాయని, వాటిలో అర్హులు ఎవరు.. అనర్హులు ఎవరు వంటి వాటిపై పరిశీలించాలని సూచించారు. అర్హత ఉండి జాబితాలో లేకుంటే చేర్చడం, అనర్హులు ఉంటే వారిని జాబితాలో తొలగించడం వంటి వాటిపై సమగ్రంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఇమామ్ హుస్సేన్ పాల్గొన్నారు.


సమీక్షలో పాల్గొన్న సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు

నిర్మాణ పనుల పరిశీలన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో చేపడుతున్న నిర్మాణాల నాణ్యతలో రాజీ పడొద్దని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆటోనగర్‌లో సాధారణ నిధుల కింద రూ.23 లక్షలతో చేపడుతున్న సీసీ రహదారి, కాల్వల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ స్టీవెన్‌సన్, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణ పనుల పరిశీలన

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని డీఎల్‌డీవో శివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గూబగుండం గ్రామంలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బంది క్రమం తప్పకుండా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. ప్రజలు చెత్త మొత్తం కలిపి ఇవ్వకుండా వేరు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి చెత్త సేకరణపై వచ్చే కాల్స్‌ను స్పందించి ప్రజలు సమాధానం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ఈవోపీఆర్డీ అశ్విన్, సర్పంచి ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో వైద్యసేవలు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు కార్యాలయాల్లో వైద్యసేవల అమలుకు శ్రీకారం చుట్టిందని పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. శిరివెళ్ల పోలీస్‌స్టేషన్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం సీఐ, ఎస్సై, ఇతర కానిస్టేబుళ్లకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి చికిత్స తీసుకోవడానికి వివిధ రకాల వైద్య సేవలను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

డోన్, న్యూస్‌టుడే: పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. ఎద్దుపెంట గ్రామంలో సీపీఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. హంద్రీనీవా కాల్వ ద్వారా చెరువులను నింపి సాగు, తాగునీరు అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, నాయకులు ప్రభాకర్, హుసేన్‌పీరా, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

సంకేతాలు లేక.. సతమతం

డోన్, న్యూస్‌టుడే: ప్రపంచంలోని ఎక్కడి సమాచారం అయినా, ఎక్కడి వారితో అయినా క్షణంలో చరవాణి ద్వారా మాట్లాడవచ్చు. విషయాలు తెలుసుకోవచ్చు, చూడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో చరవాణులకు సంకేతాలు అందని పల్లెలు ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. డోన్ నియోజకవర్గానికి కేవలం నాలు గైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లోనూ సరైన చరవాణి సంకేతాలు రాక సమాచారం చేరవేసేందుకు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు.

మిద్దెపల్లెలో మిద్దెపై చరవాణిలో మాట్లాడుతున్న వ్యక్తి

☛ డోన్ నియోజకవర్గంలోని 30 గ్రామాల్లో చరవాణి సంకేతాలు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు అత్యవసరమైన సమాచారం అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో సిగ్నళ్లు అందుతున్నా.. రింగ్ రావటం లేదు. మిద్దెలు, కొండ ప్రాంతాలు, మిట్ట ప్రాంతాలకు ఎక్కితే కొద్దిగా వస్తోంది. పొలాలకు వెళ్లినపుడు, ప్రయాణ సమయాల్లో ఏదైనా ఘటన జరిగినా ఇంటికి చేరవేసేందుకు అవస్థలు తప్పట్లేదు. ఏళ్లు గడుస్తున్నా కొన్ని గ్రామాలకు కనీసం సెల్‌సిగ్నళ్లు రాకపోవటంతో ఇటు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య మాత్రం పరిష్కారం కావటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే చొరవతో టవర్ల ఏర్పాటు

సెల్ సిగ్నళ్లు రాని గ్రామాలకు సెల్‌టవర్లు ఏర్పాటు చేసేలా చూస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. 30 గ్రామాలకు సెల్ సిగ్నళ్లు రావటంలేదని, కేంద్ర కమ్యూనికేషన్ మంత్రికి లేఖ పంపారు. ఊటకొండ, కౌలుపల్లె, మాన్‌దొడ్డి, గార్లదిన్నె, పెద్దపాయ, మునిమడుగు, నేరేడుజర్ల, ఎస్.రంగాపురం నాగమల్లకుంట, రేపల్లె, వీరాయిపల్లె, గోసానిపల్లె, కన్నపకుంట, ఇందిరాంపల్లె తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు.

ప్రాంతీయ ఆసుపత్రిలోనూ..

డోన్ పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి లోపలికి వెళ్తే మాత్రం సిగ్నళ్లు రాక రోగులు, వారి బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అత్యవసరమై ఆసుపత్రికి రోగులు వస్తే వారి క్షేమ సమాచారాలు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులకు ఇబ్బందికరమే. అటు ఆసుపత్రి సిబ్బందికి ఇబ్బందికరమే. ఆసుపత్రి బయటకు, మిట్టకు వెళ్తేనే సిగ్నల్ వస్తోందని ఆసుపత్రికి వచ్చేవారు వాపోతున్నారు.

సమస్యలున్న గ్రామాలివే..

☛ డోన్ మండలంలోని ధర్మవరం, కమలాపురం, కన్నపకుంట, ఇందిరాంపల్లె, ఎర్రగుంట్ల, ఆవులదొడ్డి, మిద్దెపల్లె గ్రామాల్లో సరైన సెల్ సంకేతాలు అందక ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

☛ ప్యాపిలి మండలంలోని ఊటకొండ, బోయవాండ్లపల్లె, కౌలుపల్లె, మాన్‌దొడ్డి, రంగాపురం, చంద్రపల్లె, కలుచట్ల, హనుమంతరాయపల్లె, గార్లదిన్నె, గుడిపాడు, మామిళ్లపల్లె, బావిపల్లె, పెద్దపాయ తదితర గ్రామాల్లో సెల్ సంకేతాలు సక్రమంగా రావటంలేదు.

☛ బేతంచెర్ల మండలంలోని పెండేకల్లు, కనుమకిందకొట్టాల, నాగమల్లకుంట, మద్దిలేటిస్వామి క్షేత్రం, వీరాయిపల్లె, సీతారాంపురం, ముసలాయిచెరువు, రేపల్లె, సంకలాపురం గ్రామాల్లో సెల్ సంకేతాలు సక్రమంగా రావటంలేదు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల, నొస్సం, దొర్నిపాడు గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను రాష్ట్ర బృందం గురువారం తనిఖీ చేసింది. వైఎస్సార్ కడప జిల్లా నుంచి వచ్చిన ఏడీఏ నరసింహారెడ్డి, అనంతపురం విజిలెన్సు ఎస్సై గోపాలుడు స్థానిక ఏడీఏ సుధాకర్, కోవెలకుంట్ల ఏవో సుధాకర్‌రెడ్డి, సంజామల ఏవో జ్యోతిలతో కలిసి దుకాణాల్లో ఉన్న విత్తనాలను, ఎరువులను, దస్త్రాలను, అనుమతి పత్రాలను పరిశీలించారు. కోవెలకుంట్లలోని మెహబూబా ఎరువుల దుకాణంలో సరైన పత్రాలు లేకపోవడంతో రూ.4.65లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాలు నిలిపివేసినట్లు ఏవో సుధాకర్‌రెడ్డి తెలిపారు.

కోవెలకుంట్ల: ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ధర్నాను విజయవంతం చేయాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: కర్నూలు, నంద్యాలలో ఈనెల 18న నిర్వహించే ధర్నాను 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎస్సీ ఫోరం కన్వీనర్ డెన్నీ జాన్సన్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను తక్షణమే అమలు చేసి పాత పింఛను విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొని తమ డిమాండ్‌ను వినిపించాలని కోరారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
D.O.P.10/2024
శ్రీమతి కొవెల జయంతి, W/o. ప్రసాద్, D/o. M.జయపాల్, వయస్సు: 31 సం॥లు, క్రిష్టియన్, గృహిణి, R/o. H.No.1-2-70/1, చౌడేశ్వరి వీధి, ఆళ్లగడ్డ గ్రామం & మండలం, At Present బ్లాక్ నెం.26, H.No.F7, టిడ్కో హౌసెస్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా ...పిటిషనర్
V/s.
కొవెల ప్రసాద్ అలియాస్, కోకిల ప్రసాద్, S/o.వెంకటయ్య అలియాస్ ఎర్రన్న, వయస్సు: 34 సం॥, వ్యవసాయం, R/o. H.No.1-2-70/1, చౌడేశ్వరి వీధి, ఆళ్లగడ్డ గ్రామం & మండలం, At Present బ్లాక్ నెం.26, H.No.F11, టిడ్కో హౌసెస్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్
రెస్పాండెంట్‌కు నోటీసు
పిటిషనర్, రెస్పాండెంట్ అయిన మీపై విడాకులు కోరి పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున ఇందు విషయమై మీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక నోటీసు ద్వార మీకు తెలియజేయునది ఏమనగా సదరు పిటిషన్‌లో నీ యొక్క హాజరు నిమిత్తం 22-08-2025వ తేదీన ఉదయం: 10.30 గం॥లకు పై కోర్టులో మీరుగాని, మీ వకీలు ద్వారగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల మీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించెదరు.
//కోర్టువారి ఉత్తర్వులతో//
వాయిదా: 22.08.2025
ఉప్పలపాటి ప్రతాప్
పిటిషనర్ తరపు అడ్వకేట్
ఆళ్లగడ్డ. సెల్: 99491 50182.

(c) eenadu

ఉత్తమ పాలనే మా ధ్యేయం: మోహన్

వేదికపై సీఎం మోహన్, కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్తమ పాలనే తమ ప్రభుత్వ ధ్యేయమని, జనంతో మమేకమై తాను, తమ మంత్రులు పనులు చేస్తున్నామని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లోని కన్వెన్షన్ సమావేశ మందిరంలో 'గుడ్ గవర్నెన్స్ ప్రాక్టీసెస్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. అవినీతి, బంధుప్రీతికి తావు లేని పాలనకు నిరంతర కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో అవినీతికి పాల్పడిన ఉన్నతాధికారులెవర్నీ విడిచి పెట్టలేదని, గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధే అజెండాగా పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్న కేంద్ర శాస్త్ర, విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, విజయాల గురించి విపులంగా వివరించారు. సదస్సులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొన్నారు. శుక్రవారం కూడా సదస్సు కొనసాగనుంది.

జీఎం వర్సిటీ అధ్యాపకుని అరెస్టు

గోపికాంత్ సునా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతి జ్వాలలు ఆరక ముందే మరో ఘటన కలకలం రేపింది. సంబల్‌పూర్‌లోని గంగాధర్ మెహర్ (జీఎం) విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోపికాంత్ సునా తన వద్ద చదువుతున్న విద్యార్థినిని వివాహం చేసుకుంటానని లోబర్చుకున్నారు. కొన్నాళ్లు ఆమెతో శారీరక సంబంధం కొనసాగించి తర్వాత నిరాకరించాడు. దీంతో బాధితురాలు సంబల్‌పూర్ మహిళా ఠాణా పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. గురువారం గోపికాంత్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్పీ ముఖేష్‌కుమార్ విలేకరులకు చెప్పారు. జీఎం వర్సిటీలో ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ దారుణానికి పాల్పడిన ఆచార్యుడ్ని కఠినంగా శిక్షించాలని విద్యార్థులంతా డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్, వామపక్షాల రాష్ట్ర బంద్ సంపూర్ణం

● స్తంభించిన రాకపోకలు: మూత పడిన దుకాణాలు ● రైళ్లనూ అడ్డుకున్న ఆందోళనకారులు

రైలురోకో చేస్తున్న కాంగ్రెస్ మహిళా నేతలు

ప్రయాణికుల బస్సును ఆపుతున్న ఆందోళనకారులు

రైలును ఆపడంతో నచ్చచెబుతున్న పోలీసులు

బంద్ నేపథ్యంలో జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థి సౌమ్యశ్రీ మృతి నేపథ్యంలో న్యాయ విచారణ డిమాండ్‌తో కాంగ్రెస్, వామపక్షాలు గురువారం నిర్వహించిన రాష్ట్ర బంద్ సంపూర్ణం, ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు బంద్ కొనసాగింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. వ్యాపార, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రైలు సేవలూ ప్రభావితమయ్యాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భువనేశ్వర్, కటక్ (జంట నగరాలు) నగరాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇతర జిల్లా కేంద్రాల్లోనూ బంద్ చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని పోలీసు కమిషనర్ సురేష్ దేవదత్త సింగ్ విలేకరులకు చెప్పారు. ముఖ్యమంత్రి నివాసం ఘెరావ్ చేయడానికి వచ్చిన వారిని నియంత్రించడంలో భాగంగా 48 మందిని కస్టడీలోకి తీసుకున్నామన్నారు. అత్యవసర సేవలకు ప్రాధాన్యమిచ్చామని, 8 మంది వ్యాధిగ్రస్తులను పోలీసు వాహనాల్లో ఆసుపత్రులకు చేర్పించామన్నారు.

6 గంటలకల్లా రోడ్లపైకి నేతలు

ఉదయం 6 గంటలకల్లా పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు అజయ్‌కుమార్ లల్లూ, మహిళా, యువజన, ఛాత్ర నేతలు, కార్యకర్తలంతా రోడ్లపైకి వచ్చారు. భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు రైళ్లు నిలిపివేశారు. తర్వాత నగరంలో పికెటింగ్ చేశారు. రోడ్లపై బైఠాయించారు. బంద్‌కు సహకరించాలని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి కోరారు. జాతీయ రహదారుల్లో సరకు లారీలు ఆపేశారు. కార్యకర్తలు 12.30 గంటల వరకు శాంతియుతంగా బంద్ నిర్వహించారు. తర్వాత సీఎం నివాసం ముట్టడికి యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో అదుపులోకి తీసుకున్న నేతల్ని పోలీసులు వాహనాల్లో తరలించారు.

బాలేశ్వర్ రైల్వేస్టేషన్‌లో రైలు నిలిపివేత

ఖండగిరి వద్ద వామపక్షనేతలు బైఠాయింపు

కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల ర్యాలీ

అన్ని జిల్లాల్లో ప్రభావం

బంద్ ప్రభావం అన్ని జిల్లాల్లో కనిపించింది. పశ్చిమ ఒడిశాలోని సంబల్‌పూర్ ఆర్టీసీ కార్యాలయం మూసేశారు. రవుర్కెలా, సుందర్‌గఢ్, బరగఢ్, ఝార్సుగుడ, బొలంగీర్ తదితర జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఉత్తరకోస్తా తీర, దక్షిణ జిల్లాల్లోనూ బంద్ ప్రశాంతంగా జరిగింది. పూరీ, ఖుర్దా, కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, బాలేశ్వర్, భద్రక్, ఢెంకనాల్, అనుగుల్ తదితర జిల్లాల్లో కాంగ్రెస్ నేతలు బైకు ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించారు. 7 రైల్వే స్టేషన్లలో 20 రైళ్లు ఆలస్యంగా తిరిగినట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. బంద్ విజయవంతమైందని కాంగ్రెస్, వామపక్షాల నేతలు ఆయాచోట్ల విలేకరులకు చెప్పారు.

ఆందోళనకారులను ఈడ్చుకెళుతున్న పోలీసులు

అరెస్టు చేస్తున్న పోలీసులు

ఆందోళన చేస్తున్న మహిళను వాహనం ఎక్కిస్తున్న పోలీసులు

రోడ్డుపైనుంచి ఆందోళనకారులను తొలగిస్తూ...

బంద్ నేపథ్యంలో ఖాళీ రహదారిపై యువకుల ఆట

మూతపడిన వ్యాపార సంస్థలు.. నిలిచిపోయిన రాకపోకలు

ప్రధానమైన పెద్దబజారు మెయిన్ రోడ్డులో మూతబడ్డ బంగారం ఇతరత్రా దుకాణాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర పార్టీలు సంయుక్తంగా గురువారం చేపట్టిన 12 గంటల 'ఒడిశా బంద్' ప్రభావం బ్రహ్మపురలో కనిపించింది. రాష్ట్రంలోని ప్రముఖ వాణిజ్య, విద్యా కేంద్రాల్లో ఒకటైన నగరంలోని ప్రధానమైన పెద్దబజారు, చిన్నబజారు, గిరిమార్కెట్, అర్బన్ బ్యాంకు రోడ్డు, గిరిజా కూడలి, అన్నపూర్ణ మార్కెట్ తదితరాల్లో వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక కొత్తబస్టాండు మీదుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రోజూ రాకపోకలు సాగించే వందలాది ప్రైవేటు బస్సులు నిలిచిపోయాయి. రోడ్డు రవాణా సంస్థ బస్సులు, సిటీ బస్సులూ నడవలేదు. ఉదయమే కాంగ్రెస్, వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు నగరంలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల బయట పికెటింగ్ జరిపారు. ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తూ బంద్‌కు అంతా సహకరించాలని ప్రజలకు విన్నవించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

పాతబస్టాండు సమీపాన తపాలా శాఖ ప్రధాన కార్యాలయం బయట పికెటింగ్ జరుపుతున్న వామపక్షాల నాయకులు

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ద్విచక్ర వాహనాల ర్యాలీ

'స్వచ్ఛ సహర్'లుగా అస్కా, చికిటి ఎన్ఏసీలకు అవార్డులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25'కు ఒడిశాలో గంజాం జిల్లాలోని అస్కా, చికిటి నగర పంచాయతీ (ఎన్ఏసీ)లకు అవార్డులు వరించాయి. 'స్వచ్ఛ సహర్' (పరిశుభ్రమైన పట్టణం)లుగా (20 వేల నుంచి 50 వేల జనాభా కేటగిరీ)లో అస్కా ఎన్ఏసీ రెండో ర్యాంకు సాధించింది. 'స్వచ్ఛ సహర్' (20 వేలలోపు జనాభా కేటగిరీ)లో చికిటి ఎన్ఏసీ కూడా రెండో ర్యాంకు సాధించింది. కొత్త దిల్లీలోని విజ్ఞాన భవన్‌లో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయా ఎన్ఏసీలకు అవార్డులు అందజేశారు. రాష్ట్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్, అస్కా ఎన్ఏసీ అధ్యక్షురాలు బినేత స్వయిన్, కార్యనిర్వహణాధికారి రాజేష్ కుమార్ మహాపాత్ర్, చికిటి ఎన్ఏసీ అధ్యక్షురాలు దీపా కుమారి సాహు, కార్యనిర్వహణాధికారిణి శాశ్వతి షడంగి రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయా అవార్డులు అందుకున్నారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా చికిటి ఎన్ఏసీకు అవార్డు ప్రదానం

వేడుకల్లో కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారని రాష్ట్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ మధ్యాహ్నం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది.

'స్వచ్ఛ సహర్'లో రెండో ర్యాంకు సాధించిన అస్కా ఎన్ఏసీకి అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. చిత్రంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు తదితరులు

సౌమ్యశ్రీది ముమ్మాటికీ హత్యే: అరుణ్

అరుణ్‌సాహు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: లెక్చరర్ అనుచిత ప్రవర్తనపై పోరాడిన సౌమ్యశ్రీ ఏబీవీపీకి చెందిన యువతి అని, భాజపాకు అనుకూలంగా ఉండే సంఘంలో ఉంటూ తనకు న్యాయం జరగడం లేదని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్ర చరిత్రలో కళంకిత అధ్యాయమని బిజద అగ్రనేత, ఉన్నత విద్యాశాఖ మాజీ మంత్రి అరుణ్‌కుమార్ సాహు అన్నారు. గురువారం భువనేశ్వర్‌లో అరుణ్ విలేకరులతో మాట్లాడుతూ.... భాజపాలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, ఒక వర్గానికి చెందిన వారు విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమని ఆరోపించారు. సౌమ్యశ్రీకి పెట్రోలు సరఫరా చేసిందెవరన్నదీ స్పష్టం కావాల్సి ఉందన్నారు. ఈ కేసు మిస్టరీ క్రైంబ్రాంచ్ ఛేదించలేదని, అధికారంలో ఉన్న పెద్దలను క్రైంబ్రాంచ్ అధికారులు ప్రశ్నించే పరిస్థితి లేనందున న్యాయవిచారణకు బిజద డిమాండ్ చేస్తోందన్నారు. బుధవారం సచివాలయం ఘెరావ్, బాలేశ్వర్‌బంద్ చేపట్టిన బిజద అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేస్తుందన్నారు. 13 నెలల డబుల్ ఇంజిన్ పాలనలో జరిగినన్ని నేరాలు, ఘోరాలు మునుపెన్నడూ జరగలేదని, అందుకే కాంగ్రెస్, వామపక్షాలూ ఉద్యమిస్తున్నాయని అరుణ్ పేర్కొన్నారు.

న్యాయ విచారణ జరగాలి

పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్

విలేకరులతో మాట్లాడుతున్న భక్తచరణ్ దాస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మహత్య ఘటనపై క్రైంబ్రాంచ్ విచారణతో ఏమీ ఉపయోగం ఉండదని పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ కేసు విచారణ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి ద్వారా చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. క్రైంబ్రాంచ్ దర్యాప్తునకు అంగీకరించబోమని, న్యాయవిచారణకు ఆదేశించాలన్నారు. దీనిపై కాంగ్రెస్ చేపట్టిన ఒడిశా బంద్ విజయవంతమైందని, రాష్ట్ర ప్రజలంతా మద్దతిచ్చారన్నారు. ఇంతటితో ఉద్యమం అయిపోలేదని, అన్నిచోట్లా ఆందోళనలు చేపడతామన్నారు. రాష్ట్రంలో గడిచిన 13 నెలల్లో జరిగిన అత్యాచారాలు, హత్యలపై కాంగ్రెస్ పార్లమెంటులోనూ ప్రస్తావిస్తుందన్నారు.

నగరాలు, పట్టణాలకు కొత్తరూపు

- పోలీసు కొత్త జిల్లాగా రాయ్‌రంగపూర్
- వీసీల నియామకాల ప్రక్రియ వేగవంతానికి చర్యలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'వికసిత్ ఒడిశా-2036' విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేసిన ప్రభుత్వం నగరాలు, పట్టణాలకు కొత్త రూపు కల్పించాలని నిర్ణయించింది. పట్టణాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది సౌకర్యాలు కల్పించడానికి రూ.4872.3 కోట్లు కేటాయించారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే.

రవుర్కెలా ఉక్కు నగరం విహంగ వీక్షణం

సమృద్ధ పట్టణాలు

నగరాలు, పట్టణాలకు వలసలు పెరిగాయి. జనాభా అంతకంతకు పెరుగుతోంది. సౌకర్యాలు అధ్వానంగా ఉంటున్నాయి. సమీప భవిష్యత్తులో పట్టణ ప్రాంతాలు క్రియాశీలక పాత్ర పోషించనుండగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో కొత్తరూపు కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. 17 శాతంగా ఉన్న పట్టణాలను 60 శాతానికి పెంచాలని నిర్ణయించారు. కొత్తగా ఎన్ఏసీలు, మునిసిపాలిటీలు ఏర్పడనున్నాయి. పెద్ద పట్టణాలకు చేరువలోని పంచాయతీలను విలీనం చేసి నగరపాలక సంస్థలు (కార్పొరేషన్)గా మారుస్తారు. బస్తీల క్రమబద్ధీకరణ జరుగుతుంది. పక్కారోడ్లు, మంచినీరు, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పిస్తారు. ఈ పనులు రానున్న అయిదేళ్ల వరకు జరుగుతాయి.

కులపతికి విస్తృత అధికారాలు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులు (వీసీలు) నియామకాల్లో తీవ్ర జాప్యమవుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్‌ఛార్జి వీసీలు విధులు నిర్వహిస్తున్నందున నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. దీంతో వర్సిటీల్లో ఆచార్యులు, అధ్యాపకుల పోస్టుల భర్తీ సాధ్యం కావడం లేదు. విద్యాప్రమాణాలు ప్రభావితమవుతున్నాయి. వీసీల ఎంపిక ముందుగా సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. దీనికి 6 నెలల వ్యవధి పడుతోంది. చివరిగా కులపతి హోదాలో గవర్నరు ఈ పదవులకు అర్హులను ఎంపిక చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీ చట్టంలో స్వల్ప సవరణలు చేశారు. దీంతో గవర్నర్ స్వీయ నిర్ణయం తీసుకుని అవసరమవుతున్న చోట్ల వీసీలను నియమించగలుగుతారు. ఇకపై జాప్యం ఉండదు. తాత్కాలికంగానూ ఈ పదవులు భర్తీ చేసే అధికారాలు గవర్నరుకి ఉంటాయి.

మరో పోలీసు జిల్లా

రాష్ట్రంలో మరో పోలీసు జిల్లా ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. మయూర్‌భంజ్ జిల్లాలోని రాయ్‌రంగపూర్‌ను పోలీసు జిల్లాగా చేసి శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతిచ్చారు. సమావేశం తర్వాత సీఎస్ మనోజ్ అహూజా ఈ వివరాలు విలేకరులకు తెలియజేశారు.

సీఎం అధ్యక్షతన కేబినెట్ సమావేశం

ఆదర్శ విద్యాలయం విద్యార్థులకు తీపి కబురు

ఉచిత వసతి గృహ సౌకర్యాలకు సర్కారు ఆమోదం

మనోజ్ అహూజా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శ విద్యాలయాల్లో చదువుతున్న దూర ప్రాంతాల విద్యార్థులకు తీపికబురు లభించింది. ఇకపై వీరికి ఉచితంగా వసతి గృహ సౌకర్యాలను కల్పించేందుకు సర్కారు ఆమోదం తెలిపింది. బుధవారం రాష్ట్ర కేబినెట్ ఈమేరకు ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మొత్తం 314 ఆదర్శ విద్యాలయాలు ఉండగా, 314 బాలికల, మరో 314 బాలుర వసతి గృహాలు ఉన్నాయి. ఒక్కో వసతి గృహంలో 100 మంది విద్యార్థులతో నడుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2,455 వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు వసతి గృహ ఫీజును ఇక నుంచి సర్కారు భరించనుంది. ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2030 వరకు వర్తిస్తుంది. దీంతో 45 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహూజా వెల్లడించారు. ఇందుకోసం ఈ ఐదేళ్లలో రూ.349.20 కోట్లను సర్కారు వెచ్చించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

తీర్థయాత్రకులకు మరిన్ని సౌకర్యాలు

విలేకరులతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి. పక్కన అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ ఏడాదిలో తీర్థయాత్రలకు వెళ్లనున్న సీనియర్ సిటిజన్లకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని పర్యాటక శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని పంథనివాస్‌లో 2025-26 సంవత్సరానికి సీనియర్ సిటిజన్ల తీర్థయాత్ర యోజన (బీఎస్‌టీవైపై)కు సంబంధించి ఉపముఖ్యమంత్రి సమీక్షా సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బల్వంతసింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రభాతి విలేకరులతో మాట్లాడుతూ... 2025-26లో ప్రభుత్వం 10 సార్లు అయోధ్య, వారణాసి, త్రయంబకేశ్వర్, మహాకాళేశ్వర్, భీమేశ్వర్, మధురై తదితర తీర్థయాత్రలు చేపడుతుందన్నారు. ఒకేసారి ప్రత్యేక రైలులో 800 మందికి అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబరు 10న తొలియాత్ర భువనేశ్వర్‌లో ప్రారంభం కానుందని చెప్పారు. ప్రత్యేక రైలులో అన్ని సౌకర్యాలు, వైద్యం, భద్రత తదితరాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు.

కలహండిలో కంగారు కోర్టు కలకలం

● యువకుడిని చెట్టుకు కట్టి తీవ్రంగా కొట్టిన యువతులు

యువకుడిపై దాడి చేస్తున్న యువతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రోజురోజుకీ కంగారు కోర్టు దారుణాలు పేట్రేగిపోతున్నాయి. మొన్న రాయగడ, నిన్న కొరాపుట్ జిల్లాల్లో ఇలాంటి దారుణ ఘటనలు వెలుగుచూడగా తాజాగా కలహండిలో మరో ఘటన చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన రొజ్జో వేడుకల సందర్భంగా కొలంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పండి గ్రామానికి చెందిన కొందరు మహిళలు నృత్యాలు చేసి, వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆ నృత్యాలను ఇష్టపడని బబులా నాయక్ అనే యువకుడు డ్యాన్స్ బాగోలేవంటూ వ్యాఖ్యలు పెట్టడంతో ఆ యువతులు, మరో ఇద్దరు యువకుల సాయంతో బబులాను చెట్టుకు కట్టేసి తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన బాధితుడిని భవానీపట్న జిల్లా కేంద్రాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు యువతులు, ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొంధమాల్‌లో మావోయిస్టుల డంప్ స్వాధీనం

వెలుగు చూసిన 600 డిటోనేటర్లు, రిమోట్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా కోటగడ ఠాణా పరిధిలోని గుమ్మ రిజర్వు అడవుల్లో జిల్లా స్వచ్ఛంద ఫోర్స్ (డీవీఎఫ్), బాంబ్ స్క్వాడ్‌లు సంయుక్తంగా గాలించి మావోయిస్టుల డంప్ స్వాధీనం చేసుకున్నాయి. పాతిపెట్టిన 600 డిటోనేటర్లు, ఓ రిమోట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు శాఖ ఉన్నతాధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుమ్మ రిజర్వు అడవుల్లో మావోయిస్టుల డంప్ ఉన్నట్లు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందుకున్న కొంధమాల్ ఎస్పీ హరీష్ బి.సి. ఆదేశంతో డీవీఎఫ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది గాలింపు చేపట్టారు. అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌లు చేస్తున్న భద్రతా బలగాల లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ఈ పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎందరో పోలీసులు ప్రాణాలు కోల్పోయేవారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

(c) eenadu

విపక్షాల దిగజారుడు రాజకీయాలు: అపరాజిత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్న సమయంలో వ్యవస్థల్ని భ్రష్టుపట్టించి అవినీతి, బంధుప్రీతిలో తరించిన కాంగ్రెస్, బిజద పార్టీల నేతలిప్పుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని భువనేశ్వర్ ఎంపీ అపరాజిత షడంగి దుయ్యబట్టారు. గురువారం భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని, సౌమ్యశ్రీ ఆత్మహత్యాయత్నం చేసిన తర్వాత బాధ్యులైన కళాశాల అధ్యాపకుడు, ప్రిన్సిపల్‌ను అరెస్టు చేశారని, సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారన్నారు. బాధితురాలికి భువనేశ్వర్ ఎయిమ్స్‌లో చికిత్స జరుగుతున్న సమయంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, గవర్నరు కంభంపాటి హరిబాబు, సీఎం మోహన్‌చరణ్ మాఝి, ఇతర మంత్రులు తామంతా ఆసుపత్రికి వెళ్లి ఆమె పరిస్థితి పరిశీలించి మెరుగైన చికిత్స కోసం వైద్యులకు సూచించామన్నారు.

అన్ని విద్యా సంస్థల్లో ఫిర్యాదుల విభాగాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్ఎం కళాశాల విద్యార్థిని మృతి ఘటన నేపథ్యంలో రాష్ట్రం ప్రభుత్వం అన్ని విద్యాసంస్థల్లో అంతర్గత ఫిర్యాదుల సంఘాలు ప్రారంభించాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. 2013 లైంగిక వేధింపుల నివారణ చట్టం కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయించారు. విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించనున్నారు. దీని కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్లు జారీ చేశారు. విమెన్ హెల్ప్‌లైన్ - 181, చైల్డ్ హెల్ప్‌లైన్ - 1098, పోలీస్ హెల్ప్‌లైన్ - 112, స్కూల్ స్టూడెంట్ హెల్ప్‌లైన్ 18003456722 నెంబర్లు అందుబాటులోకి తెచ్చారు.

మొరాయించిన సీఎం హెలికాప్టరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి రాకపోకలు చేస్తున్న హెలికాప్టరు మొరాయించింది. దీన్నిప్పుడు మరమ్మతులకు ముంబయికు తరలించారు. జూన్ 9న సీఎం కేంద్రపడకు హెలికాప్టరులో వెళ్లారు. కలెక్టరేట్ పరిధిలోని మైదానంలో ల్యాండ్ అయిన తర్వాత మళ్లీ పైకి ఎగరలేదు. దీంతో కారులో మోహన్ భువనేశ్వర్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. తర్వాత నిపుణులొచ్చి పరిశీలించారు. ఇక్కడ మరమ్మతులు సాధ్యం కావని స్పష్టం చేశారు. దీంతో సాధారణ పాలనా విభాగం (జీఏ) అధికారులు ముంబయిలోని ఒక కంపెనీతో సంప్రదించారు. అక్కడి నుంచి వచ్చిన ఇంజినీర్లు దీన్ని తీసుకెళ్లి మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో గురువారం లారీలో హెలికాప్టర్ని ముంబయికి తరలించారు.

హెలికాప్టర్‌ను లారీలో ముంబయి తరలించేందుకు ఏర్పాట్లు

రహదారికి మరమ్మతులు ఎప్పుడో..?

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: అడుగుకోగుంతతో ప్రయాణం చేయాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి రహదారి గుసాని సమితి కొరసొండ పంచాయతీలో కనిపిస్తోంది. ఏడో మైలు గ్రామ ప్రాంతం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం రహదారి శిథిలావస్థకు చేరుకుంది. రాళ్లు దేరిన రహదారి, గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గర్భిణులు, రోగులను ఆసుపత్రికి తరలించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సిందేనని గ్రామస్థులు అంటున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

గుంతలమయంగా ఉన్న రహదారిలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

వన్యప్రాణుల చట్టాలపై చైతన్యం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కుకుడాఖండి సమితిలో బలిపడలోని మొహురి కాళువా జూనియరు కళాశాలలో బుధవారం 'ప్రపంచ పాముల దినోత్సవం' సందర్భంగా చైతన్య కార్యక్రమం జరిగింది. ఆంచలిక వికాస్ పరిషత్, బ్రహ్మపుర సబుజ వాహిని, స్టెప్ ఆన్ నేచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇది ఏర్పాటైంది. సాగర్ కుమార్ పాత్ర్ సమన్వయకర్తగా వ్యవహరించిన సమావేశానికి కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ప్రసన్న కుమార్ బిశోయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంకా ఇందులో స్వాధీన్ కుమార్ సాహు, ఎం.దిలీప్ కుమార్, రమేష్ కుమార్ పాత్ర్, ఎ.సత్యనారాయణ సేనాపతి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. పాముకాటుకు గురైన వారికి చేయాల్సిన ప్రాథమిక చికిత్స గురించి వివరించడంతోపాటు వన్యప్రాణుల చట్టాల గురించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న విద్యార్థులకు ఆయా అంశాలపై నిర్వాహక సంస్థల ప్రతినిధులు ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించి, సరైన జవాబులు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, నిర్వాహకులు

అభివృద్ధి పనులపై సమీక్ష

సందర్శించిన వేణుధర్, దుర్గాప్రసాద్ తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితికి చెందిన కుర్థీ గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్తు కార్య నిర్వాహక అధికారి వేణుధర్‌స బర్ గురువారం సందర్శించారు. పలు పంచాయతీల్లో ఉపాధి హామీ పథకాలు ఎలా అమలు జరుగుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని పనులు సక్రమంగా జరగకపోవడం గమనించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. నందపూర్ సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర, అసిస్టెంట్ ఇంజినీర్ జె.బెహరా తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు చికుసెరి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బెహ్రెయిన్‌లో ఈ ఏడాది అక్టోబరులో 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మూడో ఆసియా యువ క్రీడలు-2025 పోటీల్లో యువ క్రీడాకారుడు చికు సెరి పాల్గొననున్నాడు. బ్రహ్మపురకి కొద్ది కిలోమీటర్ల దూరంలో ఉన్న నరేంద్రపూర్ గ్రామానికి చెందిన చికు ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుతో పాల్గొని ఉత్తమ ఆట కనబరిచాడు. దీంతో ఆసియా పోటీలకు ఎంపిక చేసినట్లు గ్రామ సర్పంచి జోత్యరంజన్ సాహు గురువారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యాలయంలో చికును సర్పంచి సాహు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

చికు సెరిని అభినందిస్తున్న సర్పంచి సాహు. చిత్రంలో ఇతర క్రీడాకారులు

అటవీ సంరక్షణ కమిటీ తరఫున వినతి

పాలనాధికారి కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న కమిటీ సభ్యులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు పాలనాధికారి కార్యాలయాన్ని చుట్టుముట్టి నినాదాలు చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పాలనాధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. గోనా కమిటీ అధ్యక్షుడు జగన్నాథ్‌నాయక్ అధ్యక్షతనలో 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ శుభంకర్ మహాపాత్రకి అందజేశారు.

వాహనాల పార్కింగ్‌తో పనులకు ఆటంకం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ పట్టణంలో పాత బస్టాండ్ అభివృద్ధి కోసం పురపాలక సంస్థ కృషిచేసి 49 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమైన విషయం తెలిసిందే. బస్టాండ్ ఆవరణలో అక్రమంగా వాహనాలు నిలుపుతుండటంతో పనులకు ఆటంకం ఏర్పడుతోందని, ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదని కాంట్రాక్టర్ ఆరోపిస్తున్నారు. దీనిపై పురపాలక సంస్థ చర్యలు తీసుకోవాలని కోరారు.

బస్టాండ్ లోపల అక్రమంగా నిలిపి ఉంచిన వాహనాలు

గ్రామానికి దారేది...?

చెత్తను తొలగించి రహదారిని శుభ్రం చేస్తున్న గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: గ్రామానికి సరైన రహదారి లేక పనికిరాని మొక్కలతో నిండిన ఓ రహదారిని శ్రమదానం చేసి శుభ్రం చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి గర్భకతర పంచాయతీ టడంగి - స్వాతిపాదరలో గురువారం చోటుచేసుకుంది. టడంగి గ్రామంలో 20 కుటుంబాలతో 80 మంది నివాసం ఉంటున్నారు. గ్రామానికి రహదారి లేకపోవడంతో ఇప్పటి వరకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పంట భూమి నుంచి స్వాతిపాదర గ్రామానికి వెళ్లేవారు. రెండు రోజుల కిందట ఆ వ్యక్తి మార్గాన్ని మూసేశాడు. తమ గ్రామానికి రహదారి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం కోరుతూ ఆందోళనలు

గుణుపురంలో ప్రదర్శనలు నిర్వహిస్తున్న సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకులు

సిమిలిగుడ: కొరాపుట్‌లో రైలు ముందు ఆందోళన

రాయగడ ఆందోళనలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అప్పలస్వామి

నవరంగపూర్: ర్యాలీలో పాల్గొన్న డాబుగామ్ ఎమ్మెల్యే, బిజద నేతలు

ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మహత్య ఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని, రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, వారికి రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో పలు చోట్ల ఆందోళనలు చేపట్టారు. వెంటనే ముఖ్యమంత్రి, ఉన్నత విద్యామంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పలుచోట్ల గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. - న్యూస్‌టుడే బృందం

కాశీపూర్‌లో బందులో పాల్గొన్న కాంగ్రెస్‌తో పాటు వామపక్ష నాయకులు, కార్యకర్తలు

జయపురం: రహదారిపై బైఠాయించిన ఎమ్మెల్యే, పూర్వమంత్రి, కాంగ్రెస్ శ్రేణులు

పర్లాఖెముండిలో ఫ్లెక్సీలకు నిప్పు పెడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

రాయగడ పట్టణం: మునిగుడలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

వలస కార్మికుల మృత్యువాత

సుకురామ్ (పాత చిత్రం)

ఉగ్ర మాఝి మృతదేహం

నవరంగపూర్, న్యూస్‌టుడే: పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన నవరంగపూర్ జిల్లాకు చెందిన ఇద్దరు కార్మికులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మర్‌కోట్ సమితి సుకిగావ్ గ్రామానికి చెందిన సుకురామ్ డాకువా (35) కూలీ పనికోసం మధురై వెళ్లాడు. అక్కడ బుధవారం సుకుమార్ రన్నింగ్ బస్సు ఎక్కుతుండగా జారి పడిపోవడంతో అతనిపై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ● పపదహండి సమితి చరాములా గ్రామానికి చెందిన ఉగ్రమాఝి (43) హైదరాబాద్‌లో ఉంటున్నారు. వంట సామగ్రి కొనుగోలు చేయడానికి నడుచుకొని వెళ్తుండగా ద్విచక్రవాహనం అతన్ని ఢీకొట్టింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

ట్రాలీని ఢీకొన్న గూడ్స్: ఒకరి దుర్మరణం

ప్రమాదంలో నుజ్జయిన ట్రాలీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: గూడ్స్ రైలు ట్రాలీని ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన రాయగడలో గురువారం చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్ యార్డు సమీపంలో నాలుగు, ఐదో ప్లాట్‌ఫాంల మధ్య ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్ పరిశీలనలో భాగంగా ట్రాలీని సిద్ధం చేస్తుండగా ఆ మార్గంలో వస్తున్న గూడ్స్ రైలు ట్రాలీని ఢీకొంది. ఈ ఘటనలో సుందర్‌గడ్ జిల్లా ఒన్లాజోర్ గ్రామానికి చెందిన దేబర్షి కిషాన్ (20) అనే ఒప్పంద కార్మికుడు మృతి చెందాడు. బబులా సాహో, సుశాంత్ దాస్ అనే మరో ఇద్దరు (ట్రాలీ మ్యాన్, కార్మికుడు) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను జిల్లా కేంద్రాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆర్పీఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

కాలువలో మునిగి బాలుడు మృత్యువాత

జయపురం, న్యూస్‌టుడే: స్నానం చేయడానికి వెళ్లి, కాలువలో మునిగిపోయి బాలుడు మృతి చెందిన ఘటన కొరాపుట్ జిల్లా బొయిపరిగూడ రాణా పరిధిలో పూజారిపుట్ పంచాయతీ పాబిలిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన శుక్ర మాఝి కుమారుడు హేమంత్ మాఝి (4) గురువారం ఉదయం స్నానం చేసేందుకు స్నేహితులతో కలిసి గ్రామంలో ఉన్న కాలువ వద్దకు వెళ్లి మునిగిపోయాడు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకులు బాలుడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పూరీ సముద్రంలో యువకుని గల్లంతు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీలోని దిగలరిణి తీరం 4వ నెంబర్ ఘాట్ వద్ద గురువారం మధ్యాహ్నం సముద్రంలో స్నానం చేస్తున్న యువకుడు గల్లంతయ్యాడు. లైఫ్‌గార్డులు, అగ్నిమాపక జవానులు గాలిస్తున్నారు. గల్లంతైన యువకుడు భద్రక్ వాసిగా ప్రాథమికంగా తెలిసింది.

గంజాయి స్వాధీనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఒకటో పట్టణంలోని గునుపూడి రైల్వే అండర్‌పాస్ వద్ద మంచినీటి సర్వీసు రిజర్వాయరు సమీపంలో రూ.60 వేల విలువైన 2.862 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కరుణాకర్, దుర్గాప్రసాద్, ప్రభుకుమార్, నాగార్జునను అదుపులోకి తీసుకున్నారు. సీఐ ఎం.నాగరాజు పర్యవేక్షణలో ఎస్సై కృష్ణాజీ దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారిలో కరుణాకర్ స్వస్థలం ఒడిశాలోని రాయగడ. అక్కడ నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకొచ్చి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

విషసర్పాల బెడద

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో బాధితులు ఆశ్రమ కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. పైన ఉన్న ఆనకట్టల నుంచి నీటిని విడిచిపెట్టడంతో వరద నీరు పెరుగుతోంది. దీనికితోడు విషసర్పాల బెడద వరద బాధితులను వెంటాడుతోంది.

విద్యార్థి ఆత్మహత్య..?

హిమాంశు హోత్త

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం జీఐఈటీ విశ్వ విద్యాలయంలో బయోటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హిమాంశు హోత్త గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. గుణుపురం పట్టణంలో పఠాని సిమాంత వసతిగృహంలో హిమాంశు ఉంటున్నాడు. గురువారం ఉదయం ఫ్యానుకు వేలాడుతూ కన్పించాడు. వసతి గృహం ఉద్యోగులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని దర్యాప్తు మొదలు పెట్టారు. విద్యార్థి సొంత గ్రామం బాలేశ్వర్ జిల్లా సొరొ గ్రామం.

కారు బోల్తా: ఒకరి మృతి, 12 మందికి గాయాలు

కళ్లికోట ఆరోగ్య కేంద్రంలో క్షతగాత్రులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దైవ దర్శనాలు చేసుకుని ఆనందంగా ఇంటికి తిరిగి వస్తున్న ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 12 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. గంజాం జిల్లా కళ్లికోట ఠాణా పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై నారాయణి కూడలి వద్ద గురువారం ఉదయం వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ఇవీ వివరాలు.. బ్రహ్మపురలోని అంకులి ప్రాంతానికి చెందిన 12 మంది కుటుంబ సభ్యులు, చోదకుడితో కలిసి 13 మంది టవెరా కారులో ఘటగావ్‌లో మా తరిణి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అక్కడి నుంచి పూరీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న వారంతా కారులో బ్రహ్మపుర తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదంలో నరసింహరెడ్డి అనే వ్యక్తి మృతిచెందినట్లు తెలిసింది. క్షతగాత్రుల్లో అయిదుగురు బాలలున్నారు. స్థానికులు అందరినీ చికిత్సకు కళ్లికోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వీరిలో ఇద్దరు బాలలు, ఓ పురుషుడు, మరో మహిళకు తీవ్ర గాయాలవగా, వారికి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి స్థానాంతరం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పరీక్షకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

ఏఈఈపై పాలనాధికారికి ఫిర్యాదు

వినతిపత్రం అందిస్తున్న సమితి అధ్యక్షురాలు తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడు ఏఈఈ సంతోష్ బాగ్సింగ్‌ను 15 రోజుల్లో బదిలీ చేయాలని కోరుతూ గురువారం సమితి అధ్యక్షురాలు కమలాబొత్ర నేతృత్వంలో సభ్యులు పాలనాధికారి కీర్తివాసన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సంతోష కార్యకలాపాలతో స్థానికులు అసంతృప్తి చెందుతున్నారని, ఆరు నెలలు కిందట బొరిగుమ్మకు డిప్యూటేషన్‌పై బదిలీ అయినా ఇక్కడే ఉన్నారని పేర్కొన్నారు. దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

బెంగాలీ భాషను అవమానించొద్దు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ పట్టణంలో తృణమూల్ కాంగ్రెస్ బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించింది. పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు సుజయ్ హజ్రా నాయకత్వంలో ఈ ర్యాలీ పట్టణమంతా సాగింది. భాజపా పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే కార్మికులపై అమానుష దాడులు జరుగుతున్నాయని ఇలా జరగకుండా, బెంగాలీ భాషను ఆదరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.

ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు

డొంగిరియా మహిళల అవస్థలు

అనాస పండ్లబుట్టలతో మహిళలు

రాయగడ పట్టణం, మునిగుడ న్యూస్‌టుడే: కాంగ్రెస్ శ్రేణులు గురువారం బంద్‌కు పిలుపునిచ్చిన సమాచారం తెలియకపోవడం ఆదిమ గిరిజన తెగకు చెందిన డొంగిరియా మహిళలు అవస్థలు పడ్డారు. సుమారు 15 కి.మీ. కాలినడకన అనాస పండ్ల బుట్టలతో రాయగడ జిల్లా మునిగుడ పట్టణానికి చేరుకున్నారు. బంద్ అని తెలియగానే వారి గ్రామానికి వెనుదిరిగారు.

ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే పరిశీలన

పుస్తకాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పవిత్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: లక్ష్మీపూర్ నియోజకవర్గానికి చెందిన బందుగాం సమితి నీలావాడిలో ఉన్న బాలిక ఉన్నత ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే పవిత్ర శాంత బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో సందర్శించారు. ఆ సమయంలో విద్యార్థినులు తీసుకుంటున్న ఆహారం తదితర అంశాలు పరిశీలించారు. ఎమ్మెల్యే తొలిత ఉపాధ్యాయులతో మాట్లాడి, అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియానికి స్థలం పరిశీలన

బసేలిసాహిలో అధికారులతో పాలనాధికారి చంచల్ రాణ

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీలో శ్రీజగన్నాథ మ్యూజియం, గ్రంథాలయం, ధర్మశాల నిర్మాణాలు చేపడతామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఇటీవల పూరీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్మాణాలకు బసేలిసాహి ప్రాంతంలోని ప్రభుత్వ స్థలం గుర్తించారు. గురువారం పూరీ పాలనాధికారి చంచల్‌రాణ రెవెన్యూ అధికారులతో కలిసి బసేలిసాహికి వచ్చారు. పరిశీలన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ బసేలిసాహి నూతన నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నందున ప్రభుత్వానికి తెలియజేయన్నామని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నృత్య పోటీల్లో ఖరగ్‌పూర్ చిన్నారులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఇటీవల విశాఖపట్నానికి చెందిన నాట్యరావళి సంస్థ శాస్త్రీయ నృత్య పోటీలు నిర్వహించింది. ఇందులో హారిక వద్ద నృత్యం నేర్చుకున్న నాట్యకళా డ్యాన్స్ గ్రూప్ (ఖరగ్‌పూర్) పలు కేటగిరిలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకుంది. నిర్వాహకులు చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు.

ప్రశంసలందుకున్న ఖరగ్‌పూర్ చిన్నారుల బృందం

రాష్ట్ర హాకీ శిక్షణ శిబిరం

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచ్ రూపిందర్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని పన్‌పోష్ స్పోర్ట్స్ హాస్టల్‌లో రాష్ట్రస్థాయి హాకీ శిబిరం కొనసాగుతోంది. ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇందులో వివిధ జిల్లాలకు చెందిన పలువురు క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. ఒలింపియన్ రూపిందర్ బాబ్ పర్యవేక్షణలో జరుగుతున్న శిబిరంలో ఆట ఎలా ఆడాలి, సాంకేతికపరమైన అంశాలపై శిక్షణ అందిస్తున్నారు.

వ్యర్థాలు వేసే స్థలం మార్చాలి

పాత బస్టాండు సమీపంలో వ్యర్థాల్లో ఆవులు

గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం పాత బస్టాండు కూరగాయల బజారు ఎదురుగా రహదారి పక్కన ప్రతిరోజూ రాత్రి తొక్కులు కుప్పలుగా వేస్తున్నారు. ఉదయం పురసంస్థ పారిశుద్ధ్య కార్మికులు వాటిని తొలగిస్తున్నా దుర్గంధం, దోమల బెడద తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇలా రహదారి పక్కన కాకుండా మరో దగ్గర కుప్పలు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దారి మారదు.. దాహం తీరదు

గోగుపాడు పంచాయతీ లవుగుడ గ్రామానికి వెళ్లే రహదారి దుస్థితి

ఈ రెండు చిత్రాల్లో మీరు చూస్తోంది రాయగడ జిల్లా రామన్నగుడ సమితిలో ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాల ప్రజల దుస్థితి. సమితిలోని గోగుపాడు పంచాయతీలో పలు గ్రామాలకు నేటికీ మౌలిక వసతులు లేక గిరిజనుల బాధలు వర్ణనాతీతం. వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. ఆసుపత్రికి వెళ్లాలన్నా, రేషను సరకులు తెచ్చుకోవాలన్నా అష్టకష్టాలు ఎదుర్కోవాల్సిందే. కనీసం ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేవు. గొట్టపు బావుల్లో కలుషిత నీరు వస్తుండటంతో ప్రజలు దగ్గరలో ఉన్న వాగు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. పంచాయతీలో కాఫీ, బొడొగుడ, లవుగుడ, రంబగుడ గ్రామాలు ఆంధ్రా సరిహద్దులో ఉన్నాయి. ఈ నాలుగు గ్రామాల్లో సుమారు 800 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. ఈ విషయంపై రామన్నగుడ బీడీవో ప్రద్యుమ్న వద్ద ప్రస్తావించగా గ్రామాల మీదుగా వెళ్తున్న రహదారి గతంలో సమితి ఆధీనంలో ఉండేది. ప్రస్తుతం గ్రామీణ పనుల విభాగంలో ఉంది. నిధులు వచ్చిన వెంటనే రోడ్డు, నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, గుణుపురం

బొడొగుడలోని వాగులో నీటిని పట్టుకుంటున్న మహిళలు

నిర్వాసితుల కాలనీలకు వెళ్లాలి : కలెక్టర్

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ప్రతి పంచాయతీలోనూ చెత్త నుంచి సంపద తయారు చేసి ఆదాయ వనరులు సృష్టించుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని సుంకి గ్రామంలో సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామస్థులు తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసిత సుంకి గ్రామస్థులు వారికి ఇళ్ల స్థలాలు కేటాయించిన టీఆర్ఎన్ వలస కాలనీకి వెళ్లాలన్నారు. తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు. గతంలో ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన నగదు సరిపోదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత ప్యాకేజీ ప్రకారమే నిధులు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎంపీడీవో జి.పైడితల్లి, ఈవోపీఆర్డీ ఎల్.గోపాలరావు, అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతుకు దన్నుగా.. ముందుకంటే మిన్నగా

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

బొడ్డవలసలో సాగు చేస్తున్న పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

పాడికి ప్రధానంగా ఉండాల్సింది పశుగ్రాసం. ఇది పూర్తిస్థాయిలో పశువులకు అందక పోవడంతో పాలు శాతం పెరిగే పరిస్థితి లేదు. అలాగే మూగ జీవాలు సైతం బక్కచిక్కి రైతులు నష్టాల బారిన పడుతున్నారు. అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఊరూరా ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు విడుదల చేసి బహువార్షిక పశుగ్రాసం పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో 2,500 ఎకరాల్లో సాగు చేపట్టడం లక్ష్యం కాగా 1,275 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని ఒక్కో మండలానికి 75 ఎకరాల చొప్పున ఐదు మండలాల్లో 375 ఎకరాలు లక్ష్యం కాగా 84.21 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులను గుర్తించారు.

పాతపట్నం నియోజకవర్గం వివరాలు

మండలం	సాగుకు గుర్తించిన భూమి (ఎకరాల్లో)
కొత్తూరు	11.07
ఎల్ఎన్‌పేట	11.7
హిరమండలం	12
పాతపట్నం	29.39
మెళియాపుట్టి	20.05

అర్హతలు ఇవీ..

జాబ్‌కార్డుతో పాటు 10 నుంచి 50 సెంట్లు పొలం ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. ఆధార్, తెల్లరేషన్, జాబ్ కార్డులు, వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు, బ్యాంకు ఖాతా పుస్తకం నకలు తీసుకొని పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదిస్తే ప్రయోజనం పొందవచ్చు.

రాయితీ ఇలా.. (రూపాయిల్లో)

విస్తీర్ణం	కూలీల ఖర్చు	సామగ్రికి	మొత్తం
10	3,000	3,599	6,599
20	6,000	7,197	13,197
30	9,000	10,795	19,795
40	12,000	14,394	26,394
50	15,000	17,992	32,992

చర్యలు తీసుకుంటున్నాం

ప్రతీ మండలంలో కనీసం 75 ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేపట్టేలా చూడాలని సిబ్బందికి సూచించాం. లక్ష్యం చేరేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. – నర్సింగరావు, డీడీ, పశుసంవర్ధక శాఖ, టెక్కలి

బాధ్యతగా ఎత్తిపోసేలా..

● ప్రైవేటు సంస్థలకు నిర్వహణ

– న్యూస్‌టుడే, సోంపేట, కంచిలి

పునరుద్ధరించాల్సిన ఈదుపురం ఎత్తిపోతల పథకం

జిల్లాలో వ్యవసాయానికి కీలకమైన ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఆయకట్టు రైతులే నిర్వహణ చేస్తున్నప్పటికీ కొన్నిచోట్ల పర్యవేక్షణ కొరవడింది. నియంత్రికలు, మోటార్లు, ఇతర పరికరాలు చోరీకి గురవడం, చిన్న సమస్యలైనా పరిష్కరించకపోవడంతో కొన్ని పథకాలు ఏళ్లుగా పని చేయని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వాటి బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదివరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో చర్చించిన మేరకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

➤ సోంపేట మండలం బీల ఆధారంగా 1993లో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకానికి మూడుసార్లు పునరుద్ధరణ చర్యలు చేపట్టాల్సి వచ్చింది. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో నియంత్రిక తొలగించారు. కొన్నేళ్లుగా మూలకు చేరడంతో పైపులు, మోటార్లు దెబ్బతిన్నాయి. పునరుద్ధరించిన తర్వాత నిర్వహణ లోపంతో మళ్లీ నిరుపయోగంగా మారింది. రైతుల ఒత్తిడి మేరకు పనులు చేపట్టినా 2018లో తిత్లీ తుపాను తర్వాత పూర్తిగా దెబ్బతింది. ఈ పథకం ఏర్పాటు చేసిన తరువాత రూ.కోటి వరకు వ్యయం చేసినప్పటికీ ఐదారేళ్లు పూర్తిస్థాయిలో పని చేయకపోవడం గమనార్హం.

41 పథకాలు.. రూ.285 కోట్లు

జిల్లాలో 41 ఎత్తిపోతల పథకాల నిర్వహణ, పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.285 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 10 పథకాలు పూర్తిగా పని చేయకపోవడంతో వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. మిగిలిన వాటికి మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. గతంలో మాదిరిగా మరమ్మతులు చేపట్టిన తర్వాత వాటిని గాలికొదిలేయకుండా ఓ సంస్థకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారు.

పది రోజుల్లో అనుమతులొచ్చే అవకాశం..

జిల్లాలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, పునరుద్ధరణ, పదేళ్ల పాటు నిర్వహణకు అనుమతించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. 10 రోజుల్లో అనుమతులు వచ్చే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

– వి.త్రిమూర్తులు, ఇన్‌ఛార్జి కార్యనిర్వాహక ఇంజినీరు, ఏపీఎస్ఐడీసీ, శ్రీకాకుళం

➤ బాహుదా నది ఆధారంగా 2003లో ఈదుపురం వద్ద ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం ద్వారా ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు సంబంధించి 1,200 ఎకరాలకు అధికారికంగా, మరో 500 ఎకరాలకు అనధికారికంగా సాగునీరు అందేది. నిర్వహణ లోపంతో ఎప్పటికప్పుడు మొరాయించడం పరిపాటిగా మారింది. తిత్లీ తుపాను తరువాత పట్టించుకోకుండా వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. రైతుల సూచన మేరకు దీన్ని పునరుద్ధరిస్తే మరో వెయ్యి ఎకరాలకు అదనంగా సాగునీరందించే అవకాశం ఉంటుంది.

జిల్లా కేంద్రంలోని పాలకొండ రోడ్డులో ఇటీవల భవన నిర్మాణం జరుగుతున్న సమయంలో విద్యుత్తు తీగలు తాకడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో వంజంగి గ్రామానికి చెందిన ఓ కార్మికుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు.

శ్రీకాకుళం నగరం విశాఖ బీ కాలనీలో భవన నిర్మాణం జరుగుతోంది. పై అంతస్తులో ప్లాస్టరింగ్‌పనులు చేస్తుండగా సెంట్రింగ్ విరిగి కింద పడ్డాడు. ఘటనలో ఆమదాలవలస మండలం చెవ్వాకు చెందిన కార్మికుడు వెన్నెముకకు గాయమైంది. ఎనిమిది నెలలు పాటు ఆసుపత్రిలో చికిత్స పొందినా నేటికీ ఆయన పూర్తిగా కోలుకోలేదు.

బతుకు దీనం.. భరోసా దైవాధీనం..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

దయనీయంగా భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి

మృతి చెందినా, గాయపడినా అందని పరిహారం

భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు

భవన నిర్మాణ రంగంలో కష్టపడి పని చేయడమే వారికి తెలుసు.. ఎండనకా.. వాననకా.. ఎన్నో కష్ట పరిస్థితుల్లో శ్రమిస్తుంటారు. భద్రత, సదుపాయాలు లేకున్నా పొట్టకూటికి పాటు పడుతుంటారు భవన నిర్మాణ కార్మికులు. ఏదైనా ప్రమాదం జరిగినా పట్టించుకునేవారు లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత వైకాపా హయాంలో వారికి తీరని అన్యాయం జరిగింది. కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భవిష్య నిధి నుంచి రూ.కోట్లు దారి మళ్లించేయడంతో పరిస్థితి దయనీయంగా మారింది.

ఇవి తప్పనిసరి..

● నిబంధనల ప్రకారం పై అంతస్థుల్లో పని చేసే కార్మికులు సేఫ్టీ బెల్ట్ వినియోగించాలి. ● అదుపు తప్పినా జారి పడకుండా మరో గోడ నుంచి రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ● పని ప్రదేశంలో శిరస్త్రాణం పెట్టుకోవాలి. ● నేలపై పని చేస్తున్నవారు, విద్యుత్తు కార్మికులు కాళ్లకు బూట్లు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలి. ● వాటిని కల్పించే బాధ్యతను ఇంటి నిర్మాణ పనులు చేయించే గుత్తేదారులు, యజమానులు తీసుకోవాలి.

పొందాల్సిన ప్రయోజనాలు..

పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందితే చంద్రన్న బీమా కింద రూ.5 లక్షలు అందజేస్తారు. తక్షణ సాయంగా రూ.20 వేలు చెల్లిస్తారు. క్షతగాత్రులకు అంగవైకల్యాన్ని బట్టి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు, సాధారణ మరణం పొందిన కార్మికుడికి రూ.60 వేలు ఇస్తారు. కాన్పులకు రూ.20 వేల చొప్పున అందజేస్తారు.

అర్హులు వీరే.. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్నవారు సాయం పొందేందుకు అర్హులు. వివరాలు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు ఏడాదికి 90 రోజుల పాటు పని చేయాలి. . కార్మికశాఖ అధికారులకు రూ.110 చెల్లిస్తే గుర్తింపు కార్డు ఇస్తారు. ఐదేళ్లకోసారి రూ.60 కట్టి దాన్ని రెన్యువల్ చేసుకోవాలి.

సంక్షేమ నిధి పునరుద్ధరణకు చర్యలు..

కార్మికులకు అందే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాం. సకాలంలో గుర్తింపు కార్డు ఇస్తున్నాం. ప్రమాద సమయంలో కార్మికులు మరణిస్తే పోలీసు కేసు తప్పనిసరి. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. – పి.దినేష్ కుమార్, ఉప కమిషనర్, కార్మికశాఖ, శ్రీకాకుళం

గిరిజన ప్రాంత ఉద్యోగ చట్టం అవసరం

● సంచాలకుల దృష్టికి సమస్యలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు వంద శాతం స్థానిక ప్రాంత గిరిజనులకే ఇచ్చేలా 2000లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ అవకాశాలు, గిరిజనుల అభిప్రాయాల సేకరణకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.సదాభార్గవి పేర్కొన్నారు. పార్వతీపురంలో గిరిజన, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులతో గురువారం ఆమె చర్చించారు. జీవో రద్దుకు దారితీసిన పరిస్థితులను గి.సం.శాఖ న్యాయ సలహాదారు త్రినాథరావు వివరించారు.

నాయకుల సూచనలు ఇవి..

★ జీవో 3లో పేర్కొన్నట్లు 100 శాతం కాకపోయినా 50 శాతమైనా ఉద్యోగాలు కల్పించాలి. ★ ప్రభుత్వం తీసుకువచ్చే ప్రత్యామ్నాయాలకు న్యాయసంబంధ ఇబ్బందులు రాకుండా గిరిజన ప్రాంత ఉద్యోగ చట్టం తీసుకురావాలి.

మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ సంస్థ డైరెక్టర్ సదాభార్గవి, చిత్రంలో అధికారులు

★ కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఉన్నందున రాజ్యాంగ సవరణ ద్వారా జీవో 3లోని అంశాలు అమలు చేయాలి. ★ ఏజెన్సీ ప్రాంతాన్ని నిర్ణయించే అధికారం ఎవరికి ఉంది? అసలు ఏది ఏజెన్సీ ప్రాంతం? వంటి సందేహాలు నివృత్తి చేయాలి. ★ గిరిజనేతరుల ఇళ్లకు పొజిషన్ పత్రాలు గిరిజన ప్రాంతంలో ఇస్తున్నారు.. చర్యలు చేపట్టాలి. ★ గిరిజనుల బాషలో ప్రాథమిక విద్య అందించేలా గిరిజనులకే ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యేలు నిమ్మక జయరాజు, కోలక లక్ష్మణమూర్తి, ఏజెన్సీ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు అమర్నాథ్, ఏజెఏసీ ఛైర్మన్ ఎన్.ధర్మారావు, విప్లవకుమార్ తదితరులు కోరారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సదాభార్గవి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీవో మురళీధర్ ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

తిరుమల, న్యూస్‌టుడే: ఏపీలోని తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 పైకి ఎక్కి కింద పడిపోయిన వ్యక్తి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఈనెల 15వ తేదీన సర్వదర్శనానికి స్నేహితులతో కలిసి వెళ్లిన ఒడిశా రాష్ట్రానికి చెందిన ఎల్లయ్యరెడ్డి(42) వారినుంచి విడిపోయి వైకుంఠం క్యూకాంప్లెక్స్ పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది. ఉదయం అతడిని గుర్తించి స్విమ్స్ అత్యవసర విభాగానికి తరలించారు. కాళ్లు, చేతులు, నడుం, తలకు తీవ్రగాయాలైన అతడికి ఐసీయూలో చికిత్స అందిస్తుండగా గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. పోలీసులు కేసును నమోదుచేసి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం తరలించారు.

కార్యాలయాలను అలోహ రహితంగా మార్చండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్ గురువారం కలెక్టర్లు, అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. పీ-4, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, ప్రజా స్పందన, ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమాలపై సమీక్షించారు. నిరుపేదలకు సహకరించేలా 'మార్గదర్శులు'ను గుర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయ సముదాయాలు, ఆవరణలను అలోహ రహితంగా మార్చాలన్నారు. జిల్లాలో ఈ నెల 30 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, ట్యాంకుల శుభ్రత, నీటి పరీక్షలపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వివరించారు. మలేరియా నియంత్రణ, దోమల నివారణ చర్యల గురించి తెలియజేశారు.

చౌక బియ్యం.. చీకటి వ్యాపారం..!

● సరిహద్దులు దాటించేస్తున్న అక్రమార్కులు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లా నుంచి పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇప్పటి వరకు విశాఖ, కాకినాడ పోర్టులకు గుట్టుగా తరలించిన అక్రమార్కులు దారి మార్చారు.. ప్రభుత్వం కఠిన చర్యలతో సరిహద్దు ఒడిశా రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.. జిల్లాలోని కొందరు మిల్లర్లే మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. రోజూ జిల్లా పరిధిలో ఏదో ఒకచోట అక్రమ నిల్వలు, రవాణా ఘటనలు కనిపిస్తూనే ఉన్నాయి.

తక్కువ ధరకు కొని..

జిల్లాలో నెలకు సగటున 10వేల మెట్రిక్ టన్నులకుపైగా బియ్యం అవసరం కాగా, ఇందులో 10 శాతం అక్రమంగా పోతున్నాయి. మాఫియాకు సహకరిస్తూ కొందరు మిల్లర్లు తెర వెనక చక్రం తిప్పుతున్నారు. ఒడిశా సరిహద్దు నియోజకవర్గాల్లో ఉన్నవారే అధికంగా రవాణా చేస్తున్నారు. గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి కొందరు కిలో రూ.10- 15 వరకు కొనుగోలు చేసి మధ్యవర్తులు, మిల్లర్లకు అమ్ముతున్నారు. ఒడిశాలో ఒప్పందం చేసుకున్న వ్యక్తులకు లారీల్లో తరలించి కిలో రూ.25-30 వరకు ధరకు విక్రయిస్తున్నారు. రాత్రివేళల్లో ఎక్కువగా ఆటోలు, ఇతర వాహనాలను రవాణాకు వినియోగిస్తున్నారు.

ఈ నెల 12న కొత్తూరు మండలం కడుమ గ్రామానికి చెందిన ఓ మిల్లరు రూ.15.83 లక్షల విలువైన 700 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని ఒడిశాకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు మన్యం జిల్లా పి.కోనవలస తనిఖీ కేంద్రం వద్ద పట్టుకున్నారు.

జిల్లాలో వివరాలిలా..

సంవత్సరం	పట్టుబడిన బియ్యం (కిలోల్లో)	విలువ (రూ.లక్షల్లో)	కేసులు	సీజ్ చేసిన వాహనాలు
2022–23	1,810.26	68.78	87	22
2023–24	907.08	34.46	72	20
2024–25	561.12	25.53	23	07
2025–26	218.27	9.99	09	09

➤ జిల్లాలో గత నాలుగున్నరేళ్లలో 3,496.73 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

➤ వీటి విలువ రూ.1.38 కోట్లు ఉంటుందని అంచనా.

➤ అత్యధికంగా గత వైకాపా హయాంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.68.78 లక్షలు విలువజేసే 1,810.26 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు.

కేసులు పెట్టినా మారని తీరు..

బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులు కేసులు నమోదు చేస్తున్నా దందాలో మార్పు రాలేదు. 1955 నిత్యావసర వస్తువుల చట్టం 6ఏ ప్రకారం ప్రభుత్వం ద్వారా సరఫరా సరకు పట్టుబడితే జప్తు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో వేలం వేస్తారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 98 (6ఏ) కేసులు కట్టారు. 7(1) సెక్షన్ కింద క్రిమినల్ కేసులు కడుతున్నారు. దీని ప్రకారం తీవ్రతను అనుసరించి మూడు నెలల నుంచి ఏడాది జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. గత నాలుగేళ్లలో 84 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు

కఠిన చర్యలు..

ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి పోషకాలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేస్తోంది. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినా లేదా వాటిని విరుద్ధంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సరిహద్దులో తనిఖీలు పటిష్ఠం చేస్తున్నాం. ఇప్పటికే అక్రమ రవాణా చేసిన వాహనాలను సీజ్ చేశాం. క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాం.

– బర్ల ప్రసాదరావు, ప్రాంతీయ విజిలెన్స్ అధికారి శ్రీకాకుళం

బియ్యం కార్డుదారులు: 6,60,884 నెలకు అవసరమయ్యే బియ్యం: 10,400 మెట్రిక్ టన్నులు మొత్తం మిల్లులు : 267 మొత్తం చౌక దుకాణాలు: 1,603

క్లినిక్‌లకు చికిత్స చేయండి..!

అసంపూర్తిగా విలేజ్ క్లినిక్ భవన నిర్మాణాలు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను తీసుకొచ్చింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ.16 లక్షల మేర నిధులు కేటాయించింది. కానీ ఐదేళ్ల పాలనాకాలంలో పూర్తి చేయలేకపోయింది. చాలావరకు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ఫలితంగా లక్ష్యం నీరుగారిపోతోంది.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్) నిర్మాణాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో కొన్ని గ్రామాల్లో శిథిల గదులు, మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గ్రామీణులకు అరకొర సేవలే అందుతున్నాయి. కొన్నిచోట్ల పనులు పూర్తయినా సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి సకాలంలో రాకపోవడంతో అసలు కేంద్రాలే తెరుచుకోవడం లేదు. దీనికి తోడు సంబంధిత పీహెచ్‌సీ వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

సారవకోట మండలం అలుదులో పూర్తి కాని నిర్మాణం

మొత్తం మంజూరు	పూర్తయిన కేంద్రాలు	వివిధ దశల్లో ఉన్నవి	ప్రారంభం కానివి
594	175	348	71

➠ నరసన్నపేట నియోజకవర్గంలో 74 భవనాలు మంజూరు కాగా కేవలం 17 మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

బిల్లులు చెల్లించకపోవడమే..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో 594 నూతన భవనాలు మంజూరు చేశారు. వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేయలేదు. అప్పట్లో ఎన్నిసార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఆర్థిక భారంగా భావించి ఎక్కడ పనులు అక్కడ వదిలేశారు. దీంతో వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోయాయి. కట్టిన వర్షకైనా నాణ్యత లేకపోవడంతో బీటలు వారుతున్నాయి. 71 చోట్ల అసలు పనులే ప్రారంభం కాలేదు.

ప్రభుత్వానికి నివేదించాం

జిల్లావ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు విధులకు సకాలంలో హాజరుకావడం లేదని, కేంద్రాలు తెరవడం లేదని ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. త్వరలో వారికి ఎఫ్ఆర్ఎస్ విధానం అమలు చేసేందుకు యంత్రాంగం దృష్టిసారిస్తోంది. – కె.అనిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

జనసేనలో చేరికలు

కొమరాడ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ నియమ నిబద్ధతలతో ముందుకు సాగుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కడ్రక మల్లేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని విక్రాంపురం, సివినికి చెందిన వైకాపా నాయకులు జనసేనలో చేరగా కండువాలు వేసి ఆహ్వానించారు. వీరిలో సివిని పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌ఛార్జి పి.గోపాలకృష్ణ, ఎ.శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త జి.రేణుక తదితరులున్నారు. కార్యక్రమంలో కురుపాం ఏఎంసీ ఉపాధ్యక్షుడు జి.గౌరీశంకర్, తెదేపా కన్వీనరు శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

సదాభార్గవికి వినతిపత్రం ఇస్తున్న పీడీలు

గిరిజన క్రీడాపోటీలు నిర్వహించాలని వినతి

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఏటా క్రీడా పోటీలు నిర్వహించాలని ఆ సంస్థ సంచాలకులు సదాభార్గవిని పీడీలు కోరారు. గురువారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణాలో ఏటా జరుగుతున్నాయని, రాష్ట్రంలోనూ చర్యలు చేపట్టాలన్నారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధిలోని క్రీడా శిక్షకులు, పీడీలు జాకబ్, వాసుదేవరావునాయుడు ఉన్నారు. ★ సీఆర్టీల స్థానాల్లో ఎవరినీ నియమించవద్దని యూటీఎఫ్ నాయకులు కోరారు. భాషా వాలంటీర్లకు వేతనాలు పెంచాలన్నారు.

సగం సగం పనులు

మందస మండలం బేతాళపురంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రెండేళ్లవుతున్నా పనుల్లో పురోగతి కనిపించడం లేదు. సిబ్బంది ప్రస్తుతం పాఠశాలకు చెందిన పాత భవనంలో సేవలందిస్తున్నారు. బిల్లుల సమస్య నెలకొనడంతో పనులు ఆగాయని, అధికారులతో మాట్లాడి పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని సర్పంచి ఎం.సింహాద్రి తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

అదే పేరు.. మారని తీరు

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా కవిటి మండలం శిలగాంలో రైతు భరోసా కేంద్రం పేరు మారలేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్ చిత్రాన్నీ తొలగించకపోవడంతో స్థానికులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో పి.శ్రీదేవిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి మార్పు చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

శిథిలం..భయం భయం

కంచిలి మండల పరిధి జాడుపూడిలో రక్షిత నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. చుట్టూ నాచు పట్టి పెచ్చులూడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఊత కర్రే సూచిక

ఇచ్ఛాపురం మండలం బూర్జపాడులో హనుమాన్ ఆలయం సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద రోడ్డుకు ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. డొంకూరు సమీపంలో వంతెన నిర్మాణ పనులకు ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కొందరు గుంతలో ఊత కర్ర పెట్టి పూల దండ తగిలించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

(c) eenadu

నిధులు కరిగి.. పనులు మిగిలి!

- కట్టలపై మట్టిపోసి సరిపెట్టేశారు
- పూడిక, చెట్ల తొలగింపు ఊసేలేదు

కోతకు గురైన పెదకొమదగుండ్ల మేజరు కాలువ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి కాలువలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. మేజరు కాలువల మరమ్మతులకు నిధులు కేటాయించింది. అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో పనులు మమ అనిపించేస్తున్నారు. కట్టలపై మట్టి పోసి నిధులు పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ చేయకుండానే బిల్లులు చేసుకున్నారు.

నియోజకవర్గానికి రూ.2 కోట్లు.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని మేజరు కాలువల మరమ్మతులకు నియోజకవర్గానికి రూ.2 కోట్ల చొప్పున కేటాయించారు. ఈ నిధులతో పూడిక తీత, పిచ్చిచెట్ల తొలగింపు, కట్టలు బలోపేతం చేయాల్సి ఉంది. మాచర్ల సబ్‌డివిజన్ పరిధిలో 15 మేజర్లు ఉన్నాయి. ఒకటో డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ) పరిధిలోని మల్లవరం, రెంట చింతల, పాలువాయి, కంభంపాడు, డీసీ-3లో రామాపురం, డీసీ-4లో పెద కొదమగుండ్ల, కేసానుపల్లి మేజర్లలోని 36 ప్రాంతాల్లో గుత్తేదారులు పనులు చేపట్టారు. అయితే కట్టలపై మట్టి పోసి చదును చేసి వది లేశారు. కట్టలపై పోసిన మట్టిలో మొనదేలిన రాళ్లు ఉన్నాయి. వాటిపై నడిచి వెళ్లడమూ కష్టమే. కాలువల్లో పిచ్చిమొక్కలు, తుంగ పెరిగిపోయాయి. తూముల షట్టర్లు దెబ్బతిన్నా బాగు చేయించలేదు. పూడిక తీత పనులు చేపట్టలేదు. ఫలితంగా చివరి ఆయకట్టుకు నీరు అందే పరిస్థితి లేదని అన్నదాతలు చెబుతున్నారు.

పీకేజీ మేజర్ కాలువ ఇలా..

నీరొచ్చే ముందు హడావుడి.. కృష్ణా నది ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద వచ్చింది. కుడి కాలువకు నీరొదిలేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. నీరొదిలే ముందు హడావుడిగా పనులు చేపట్టారని, అవి కూడా నాణ్యతగా లేవని రైతులు చెబుతున్నారు. పెదకొదమగుండ్ల మేజరు కట్ట పూర్తిగా కరిగింది. భారీగా నీరొస్తే గండి పడే పరిస్థితి ఉంది. ఉన్నతాధికారులు, పాలకులు దృష్టి సారించి కాలువల్లో నీరు సాఫీగా సాగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

అవసరమైనచోట పూడిక తీశాం

గతేడాది ప్రభుత్వం విపత్తుల నివారణ సంస్థల ద్వారా కేటాయించిన నిధులతో ఎక్కువ భాగం పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. తాజాగా కేటాయించిన నిధులతో మేజర్ల చివరి ప్రాంతాల్లో పూడికతీత పనులు చేశాం. ఎక్కువగా కట్టలపై మట్టి పోసి చదును చేశాం. **- రాజన్, ఎన్నెస్పీ డీఈ**

మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: జిల్లాలో పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. గురజాల - బెల్లంకొండ భారతి, మాచర్ల - రాజబోయిన మల్లీశ్వరి, క్రోసూరు - షేక్ జరీనా, రొంపిచర్ల - కొండ సుజాత (భాజపా), చిలకలూరిపేట - షేక్ కరీముల్లా ఛైర్మన్లుగా నియమితులయ్యారు.

ఈనాడు పల్నాడు

శుక్రవారం జులై 18, 2025

వీధులు శుభ్రంగా ఉన్నాయా?

గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఆరా

నరసరావుపేట, న్యూస్‌టుడే

మీ గ్రామంలో వీధులు శుభ్రంగా ఉన్నాయా? ఇంటింటికి హరిత రాయబారులు వచ్చి చెత్త, వ్యర్థాలు తీసుకెళ్తున్నారా? ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వాడుకలో ఉందా? మురుగు కాలువలు శుభ్రంగా ఉన్నాయా..? అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రజలకు ఫోన్లు వస్తున్నాయి. పారిశుద్ధ్యంతో పాటు తాగునీటి సరఫరా తీరుపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఆరా తీస్తున్నారు. మీ ఊరిలో రక్షిత నీటి పథకం ఉందా? తాగునీటి ట్యాంకులు శుభ్రం చేస్తున్నారా? పరిశుభ్రమైన నీటిని అందిస్తున్నారా? అని తెలుసుకుంటున్నారు. ప్రజల అభిప్రాయాలను విశ్లేషించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా బాగాలేని చోటకు వెళ్లాలని జిల్లాస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు. అధికారుల పల్లె బాట పడుతుండటం.. పారిశుద్ధ్య నిర్వహణ బాగుందని ప్రజలు చెప్పాల్సి ఉండటంతో క్షేత్ర స్థాయి సిబ్బంది స్వచ్ఛతపై శ్రద్ధ వహిస్తున్నారు.

☛ పల్నాడు జిల్లాలో 526 పంచాయతీలు ఉండగా.. జులైలో 153 గ్రామాల ప్రజలను ఐవీఆర్ఎస్ ద్వారా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం పలకరించింది. పారిశుద్ధ్య నిర్వహణపై పలు ప్రశ్నలు సంధించి అభిప్రాయాలను రాబట్టింది. బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో పారిశుద్ధ్యం బాగా లేదని 79 శాతం మంది ప్రజలు చెప్పారు. అచ్చంపేట మండలం మిట్టపాలెం, దుర్గి మండలం శ్యామలరాజపురంలో 77, వినుకొండ మండలం ఉప్పరపాలెంలో 76, బొల్లాపల్లి మండలం గాటితండా, గురజాల మండలం గోగులపాడులో 68, దుర్గిలో 67, రెంటచింతల మండలం తుమ్మకోటలో 66, బెల్లంకొండ, రాజుపాలెం మండలం కోటనెమలిపురి గ్రామాల్లో 65 శాతం మంది ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అమరావతి మండలం జాలాది పంచాయతీలో పారిశుద్ధ్యం బాగుందని 100 శాతం మంది చెప్పడం గమనార్హం.

జంగంగుంట్లపాలెంలో మురుగు కాలువ అధ్వానంగా ఉండటంపై పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు

అధికారుల ప్రత్యేక దృష్టి.. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పరంగా మెరుగైన సేవల ద్వారా 75 శాతం ప్రజల సంతృప్తితో రాష్ట్ర స్థాయిలో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. 68 శాతం సంతృప్తితో పల్నాడు జిల్లా నాలుగు, 66 శాతం సంతృప్తితో బాపట్ల జిల్లా ఆరో స్థానాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జడ్పీ సీఈవో పర్యవేక్షణలో ఎంపీడీవోలు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పరంగా ప్రజలు మెచ్చేలా సేవలు ఉండేందుకు కృషి చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నట్లు జడ్పీ సీఈవో జ్యోతిబసు తెలిపారు.

సాగర్ నీటిమట్టం 560 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 560.70 అడుగులకు పెరిగింది. ఇది 234.0796 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 29,522 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి 46,936 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

వందకు పైగా గ్రామాల్లో అంధకారం

ప్రధాన లైన్లో తెగిన తీగలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్‌లో ఏర్పడిన సమస్యతో వందకు పైగా గ్రామాల్లో సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. వినుకొండ 133 కేవీ విద్యుత్తు కేంద్రం నుంచి వినుకొండ, నూజండ్ల, శావల్యాపురం మండలాలకు సరఫరా నిలిచి వృద్ధులు, చిన్నారులు అల్లాడారు. వినుకొండ మండలం ఏనుగుపాలెం వెళ్లే లైన్‌లో స్తంభం వద్ద జంపర్లు తెగి ఏనుగుపాలెం, చీకటీగలపాలెం, నూజండ్ల మండలం నూజండ్ల, చింతలచెరువు, ములకలూరు.. శావల్యాపురం మండలం కారుమంచి సహా ఆరు ఉపకేంద్రాల పరిధిలోని వందకు పైగా గ్రామాలకు సరఫరా నిలిచింది. గురువారం సాయంత్రం 5 గంటలకు నిలిచిన సరఫరా రాత్రి 11 గంటల వరకూ రాలేదు. విద్యుత్తు లేకపోవడంతో మోటార్లు పనిచేయక కొందరు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామాల్లో బోర్లు లేకపోవడంతో సమీప ఇళ్లలోని బోర్ల వద్దకు వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకోవాల్సి వచ్చింది. ఈ విషయమై విద్యుత్తు శాఖ అధికారులను అడగగా.. తీగలు తెగడానికి కారణమైన సమస్యను గుర్తించే పనిలో సిబ్బంది ఉన్నారన్నారు.

ఏనుగుపాలెం ఫీడర్లో తెగిన విద్యుత్తు తీగలు

వానొచ్చి.. వాగు పొంగి

పెదకూరపాడు వద్ద వాగు పొంగి రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పెదకూరపాడు, సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పెదకూరపాడు- అమరావతి మార్గంలోని కాలచక్ర రహదారిలో వాగు పొంగి లోలెవల్ చప్టాపై ప్రవహించడంతో రాకపోకలకు గంటకుపైగా అంతరాయం ఏర్పడింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. కొన్నాళ్లుగా వరుణుడి జాడలేక ఎండిపోతున్న పత్తి పంటకు వర్షం ఊపిరి పోసిందని రైతులు తెలిపారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం.. భారీ వర్షం కారణంగా సత్తెనపల్లి మండలంలోని పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గర్నెపూడిలో పది ఇళ్లల్లోకి నీరు చేరింది. వస్తు సామగ్రి తడిచిపోయింది. కుటుంబ సభ్యులు గంటల తరబడి మంచాలు, కుర్చీలపై కూర్చోవాల్సి వచ్చింది. దీనికి తోడు విద్యుత్తు సరఫరా ఆగింది. ఇళ్లలోని నీరు బయటకు పంపేందుకు నానాతంటాలు పడ్డారు. వీధుల వెంట మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో వర్షపు నీరు ప్రవహించే మార్గం లేక ఇళ్లలోకి వచ్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ, పెదమక్కెన గ్రామాల్లోని డ్రెయిన్లు పొంగాయి. కొన్ని వీధుల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.

గర్నెపూడిలో ఓ ఇంట్లోకి చేరిన నీళ్లు

WANTED DISTRIBUTORS

THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS

1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR

CONTACT

Supreme People who know plastics best

Email: mk_channamsetti@supreme.co.in
9000822522

అన్నదాతల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: గొట్టిపాటి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట - న్యూస్‌టుడే, దాచేపల్లి: వ్యవసాయానికి ఇప్పుడు ఇస్తున్న తొమ్మిది గంటల విద్యుత్తు ఇకపై మరింత నాణ్యతతో పగలంతా అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం అయిదేళ్లు వ్యవసాయ రంగంలో రాయితీలు అన్నింటిని ఆపేసిందని.. పరికరాల పంపిణీని నిలిపివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యంత్ర పరికరాలు అందజేస్తోందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం సాగర్ కాలువల్లో తట్ట మట్టి కూడా ఎత్తలేదని, కూటమి ప్రభుత్వం మేజర్ కాలువలే కాకుండా మైనర్లను కూడా బాగు చేయిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇంతవరకు ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా నిర్వహించలేదని, ఎమ్మెల్యే యరపతినేని కిసాన్ మేళా నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ కిసాన్ మేళాలు నిర్వహించి రైతులకు యంత్ర పరికరాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని కిసాన్‌మేళా ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, తితిదే సభ్యుడు జంగా కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఉద్యాన శాఖ అధికారి వెంకట్రావు, డీఆర్వో మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, మందుల పిచికారీ యంత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్ అరుణ్‌బాబు

ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ సంచాలకులు జి.శివన్నారాయణ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ పత్తి శాస్త్రవేత్త ఎస్.రాజమణి, శాస్త్రవేత్తలు, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు పాల్గొని రైతులకు సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. విత్తనాలు, ట్రాక్టర్లు, డ్రోన్లు, స్ప్రేయర్లు తదితర స్టాళ్లను మంత్రి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ అరుణ్‌బాబు తిలకించారు. ఆధునిక యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

రైతు ఇంట పండుగే

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

పండ్ల మొక్కల్ని నాటి వాటిని తోటలుగా తీర్చిదిద్దడం ద్వారా పచ్చదనం పెంచడంతో పాటు రైతులకు ఆదాయం కల్పించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల ఎకరాల్లో ఒకేరోజు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జిల్లాలో 600 ఎకరాల్లో మొక్కలు నాటడం లక్ష్యం కాగా.. తొలిరోజే వంద శాతం మొక్కలు నాటారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులకు వారు కోరుకున్న పండ్ల మొక్కల్ని ఉచితంగా అందజేసి నాటించారు. మొక్క నాటే వరకే పరిమితమవకుండా వాటిని చెట్లుగా మార్చేందుకు ఉపాధి హామీ పథకం కింద ప్రోత్సాహకాలు అందించనున్నారు.

పండ్ల మొక్కలు నాటుతున్న సిబ్బంది

లక్ష్యం మేరకు

జిల్లాలో 600 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటాల్సి ఉండగా 600.12 ఎకరాల్లో 1,18,846 మొక్కలు నాటారు. అత్యధికంగా యడ్లపాడు మండలంలో 13.7 ఎకరాల్లో 19,455, రొంపిచర్లలో 20.71 ఎకరాల్లో 7,596, అచ్చంపేటలో 28.51 ఎకరాల్లో 7,238 మొక్కలు నాటారు. అత్యల్పంగా శావల్యాపురం మండలంలో 3.7 ఎకరాల్లో 554, క్రోసూరులో 9.48 ఎకరాల్లో 950, అమరావతిలో 11.64 ఎకరాల్లో 1120 మొక్కలు నాటారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా), ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటి అవి చెట్లుగా మారేలా పర్యవేక్షణ చేస్తున్నారు. నిర్దేశిత లక్ష్యం పూర్తయిందని, సంరక్షణ బాధ్యతను పకడ్బందీగా నిర్వహిస్తామని డ్వామా, ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.

రైతులకు ప్రోత్సాహకాలు.. ఎకరా పొలంలో నాటేందుకు మామిడి 70, నిమ్మ 110, జామ 110, కొబ్బరి 60, నేరేడు 40, ఆపిల్ బేర్ 320, సీతాఫలం 240, తైవాన్ జామ 444 మొక్కల్ని అందిస్తున్నారు. గులాబీ, మల్లె, మునగ, ఆయిల్‌పామ్, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు ఔత్సాహికులకు ఇస్తున్నారు. మామిడి మొక్కల్ని చెట్లుగా మార్చేందుకు మూడేళ్లకు రూ.1.09 లక్షలు ప్రోత్సాహకంగా అందించనున్నారు. నిమ్మకు రూ.1.46 లక్షలు, తైవాన్ జామకు రూ.2.51 లక్షలు ఇవ్వనున్నారు. పండ్ల మొక్కలతో రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

వ్యవసాయ శాఖలో బదిలీలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖలో గత నెల 9న బదిలీలు జరిగాయి. వాటిల్లో స్వల్ప మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వినుకొండ ఏడీఏగా విధులు నిర్వహిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చిన రవిబాబును తాజాగా సత్తెనపల్లికి, నరసరావుపేట నుంచి సత్తెనపల్లి ఏడీఏగా బదిలీ అయిన మస్తానమ్మను క్రోసూరుకు, క్రోసూరుకు బదిలీపై వచ్చిన ఏడీఏ సీహెచ్ రమాదేవిని బాపట్ల డీఆర్సీ కేంద్రానికి, బాపట్ల డీఆర్సీ కేంద్రం ఏడీఏగా బదిలీ అయిన హనుమంతరావును పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి బదిలీ చేశారు. పల్నాడు జిల్లా వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన మురళీని ప్రకాశం జిల్లాకు బదిలీ చేయగా.. అప్పట్లో నిలిపివేసి వ్యవసాయ శాఖ కమిషనరేట్లో రిపోర్టు చేయాలని సూచించారు. తాజా బదిలీల్లో ఆయనను నెల్లూరు జిల్లా ఆత్మ పీడీగా నియమించారు.

తిరుపతి రైలు ధర్మవరం వరకు పొడిగింపు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తొలిసారి ప్రారంభించిన ప్రయాణికుల రైలును వచ్చే నెల నుంచి ధర్మవరం వరకు పొడిగించారు. జులై 4వ తేదీ నుంచి ఈ రైలును నాందేడ్-తిరుపతి-నాందేడ్ మధ్య మాత్రమే నడుపుతున్నారు. ధర్మవరం వరకు పొడిగించిన తర్వాత ఆగస్టులో ప్రతి శుక్రవారం నాందేడ్‌లో 16.30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలు(07189) చర్లపల్లి 21.15, నడికుడి 00.03, పిడుగురాళ్ల 00.28, నెమలిపురి 00.58, రొంపిచర్ల 01.23, వినుకొండ 01.58 మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల, కడప మీదుగా తిరుపతి శనివారం 12.00, ధర్మవరం 17.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07190) ప్రతి ఆదివారం ధర్మవరంలో 05.30 గంటలకు బయలుదేరి తిరుపతి 10.20, వినుకొండ 19.28, రొంపిచర్ల 20.03, నెమలిపురి 20.28, పిడుగురాళ్ల 20.58, నడికుడి 21.28, చర్లపల్లి 23.48, నాందేడ్ సోమవారం 08.30 గంటలకు చేరుతుంది.

శ్రద్ధాంజలి



జననం : 25-12-1943

మరణం : 04-07-2025

కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు

మాజీ ఛైర్మన్ : గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్

జొన్నలగడ్డ గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా

ప్రేమానురాగాలకు ప్రతిరూపమై మా హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మీరు మా నుండి భౌతికంగా దూరమైనా... మీ మధుర స్మృతులు మా మదిలో పదిలం. రాజకీయ దురంధురులుగా పేరొంది, అందరికీ ఆత్మీయులుగా ఉండి దైవ సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు

నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) - సుజాత

నల్లపాటి వంశీమోహన్ - ప్రతిమా చౌదరి

మనుమరాండ్రు, మనుమడు

కీర్తన చౌదరి, వర్షిత చౌదరి, భరత్ వెంకట సాయిచంద్ర, జోషిక

పెదకర్మ : ది.18-07-2025, శుక్రవారం, నరసరావుపేట మండలం, జొన్నలగడ్డ గ్రామంలోని మా స్వగృహము నందు (జీవనశ్రీ కోల్డ్ స్టోరేజ్ ఆవరణ) జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న కార్యక్రమాల లక్ష్యాలు సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం సీఎస్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర, పీ-4, స్వర్ణాంధ్ర, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై సమీక్ష చేశారు. సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, అధికారులు

SBI యస్.యమ్.ఇ. బ్రాంచి గుంటూరు-06830

సవరణ

ది. 13-07-2025న 'ఈనాడు' దినపత్రికలో ప్రచురితమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ బ్రాంచి వారి మెస్సర్స్ ఆర్.వి.ఎస్ జ్యూవెల్లరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఇ-వేలము ద్వారా అమ్మకం ప్రకటనలో

వేలం తేది : 08-08-2025 కి

బదులుగా వేలం తేది : 21-08-2025,

అని చదువుకొనవలెను.

మిగిలిన నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

ప్రదేశం: గుంటూరు, తేది: 17-07-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యం.ఇ బ్రాంచ్ గుంటూరు, గుంటూరు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)

నరసరావుపేట రూరల్ బ్రాంచి, త్రీ వెల్ సెంటర్, బైపాస్ రోడ్డు, బరంపేట, నరసరావుపేట. Phone No. 6281003914 Email: bm0744@apgb.bank

Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/24 Date: 15.07.2025

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

To: ఋణగ్రహీత/లు: **1) శ్రీ పాలడుగు పుల్లారావు, తండ్రి: పాలడుగు వెంకటేశ్వర్లు,** వయస్సు: 52 సం॥, R/o. ఫ్లాట్ నెం.302, డోర్ నెం.3-24-27/14, శ్రీనివాస టవర్స్, 1వ లైను, యన్‌జీఓ కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. **2) శ్రీమతి పాలడుగు వాణిశ్రీ, భర్త: పాలడుగు పుల్లారావు,** వయస్సు: 48 సం॥, R/o. ఫ్లాట్ నెం.302, డోర్ నెం.3-24-27/14, శ్రీనివాస టవర్స్, 1వ లైను, యన్‌జీఓ కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. **తనఖాదారు/లు: 1) శ్రీ పాలడుగు పుల్లారావు, తండ్రి: పాలడుగు వెంకటేశ్వర్లు,** వయస్సు: 52 సం॥, R/o. ఫ్లాట్ నెం.302, డోర్ నెం.3-24-27/14, శ్రీనివాస టవర్స్, 1వ లైను, యన్‌జీఓ కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601. **2) శ్రీమతి పాలడుగు వాణిశ్రీ, భర్త: పాలడుగు పుల్లారావు,** వయస్సు: 48 సం॥, R/o. ఫ్లాట్ నెం.302, డోర్ నెం.3-24-27/14, శ్రీనివాస టవర్స్, 1వ లైను, యన్‌జీఓ కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.

విషయము: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట రూరల్ బ్రాంచి వారికి ఖాతా నంబర్ 77443010000 3606, 774430100003615 మరియు 774431100000034 క్రింద ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమై SARFAESI Act, 2002 క్రింద శ్రీ పాలడుగు పుల్లారావు మరియు శ్రీమతి పాలడుగు వాణిశ్రీ కి చెందిన ఆస్తి విక్రయము గురించి.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మీరు మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము ఉదహరించబడిన కాలములోపు చెల్లించమని **ది.07.04.2025న** అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట రూరల్ బ్రాంచి** వారు కోరడమైనది. బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనందున ఈ దిగువ తెలిపిన ఆస్తులను **తేది.01.07.2025 తేదీన** SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) తో చదువుకునే రూల్ 6/8 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి ఆస్తిని సింబాలిక్ స్వాధీనపరచుకొనినప్పటికీ నేటి వరకు మీరు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట రూరల్ బ్రాంచి** కి చెల్లించవలసిన మొత్తమును జమచేయలేదు. అందువలన ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తులను **ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్‌లో ఈ-వేలము ద్వారా క్రింద ఉదహరించిన ఆస్తిని విక్రయించుట అనివార్యమైనది.** వేలం యొక్క తేది, సమయము, రిజర్వుధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయు ఈ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.

కావున మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చేసిన ఖర్చులతో సహా కలిపి మీరు చెల్లిస్తే షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి అమ్మకానికి గాను ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(8) పరిధిలో మీ ఆస్తిని విడిపించుకునే హక్కు మీకు కలదు.

ఆస్తి యొక్క షెడ్యూలు

1) ఆస్తి యొక్క వివరములు	స్థలముతో ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ స్టిల్ట్ + గ్రౌండ్ + 2 అంతస్తుల రెసిడెన్షియల్ భవనము
లొకేషన్:	డోర్ నెం. 11-11-13/1, 11-11-13/2, 11-11-13/A, పాత వార్డు నెం.4, న్యూ వార్డు నెం.5 మరియు 9, ప్రస్తుత వార్డు నెం.12, పాత అసెస్‌మెంట్ నెం. 626, కొత్త అసెస్‌మెంట్ నెం. 1024008358, 1024007236 మరియు 1024007237, రామిరెడ్డిపేట, పాత సమితి ఆఫీస్ రోడ్డుకు ఉత్తరం వైపు, విజేత రెసిడెన్సీ ఎదురు, నరసరావుపేట మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా.
సర్వే నెం.	టియస్ నెం.1771
విస్తీర్ణము	726.65 చ॥గ॥ (మొత్తం నిర్మాణపు ఏరియా 13,648 చ॥అ॥)
యజమాని పేరు	శ్రీ పాలడుగు పుల్లారావు మరియు శ్రీమతి పాలడుగు వాణిశ్రీ
సరిహద్దులు	తూర్పు: శ్రీ చెరుకూరి కాంతారావు, శ్రీమతి పాలడుగు వరలక్ష్మి మరియు శ్రీ వంగవమాముల శ్రీరంగారావు యొక్క ఆస్తి-86'-03"; దక్షిణం: శ్రీ మారం సీతారాములు యొక్క ఆస్తి-80'-00"; పడమర: మునిసిపల్ రోడ్డు-77'-03"; ఉత్తరం: శ్రీ భాస్కరరావు యొక్క ఆస్తి – 80'-00"
2) ఆస్తి యొక్క వివరములు	స్థలముతో ఆర్‌సిసి రూఫ్ స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అంతస్తుల భవనము
లొకేషన్:	డోర్ నెం.9-4-2, పాత అసెస్‌మెంట్ నెం.9073, న్యూ అసెస్‌మెంట్ నెం. 1024006947, పాత వార్డు నెం.04, కొత్త వార్డు నెం.09, రామిరెడ్డిపేట, రావిపాటి వారి వీధి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ దగ్గర, నరసరావుపేట మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా.
సర్వే నెం.	టియస్ నెం.1690 (పాత సర్వే డి.నెం.424/బి)
విస్తీర్ణము	242 చ॥గ॥లతో ప్రతీ ఫ్లోర్ 1635 చ॥అ॥ ప్లింత్ ఏరియాగల స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అంతస్తులు
యజమాని పేరు	శ్రీమతి పాలడుగు వాణిశ్రీ
సరిహద్దులు	తూర్పు: బజారు-26'-04"; దక్షిణం: కప్పగంతుల అలివేలమ్మ యొక్క కొంత విస్తీర్ణము మరియు మీనాక్షమ్మ యొక్క కొంత విస్తీర్ణము-82'-06"; పడమర: షేక్ ఫాతిమా యొక్క ఆస్తి-26'-04"; ఉత్తరం: దద్దల దైవాదీనమ్మ యొక్క ఆస్తి – 82'-06".

ప్రదేశం : నరసరావుపేట
తేది : 15.07.2025
సం/- చీఫ్ మేనేజర్ అండ్ అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

చదువుతో భవిత నిర్మించుకుందాం

సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్యకు ఆదరణ

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, డీఈవో చంద్రకళ తదితరులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే

చదువు మానేసిన విద్యార్థులు మళ్లీ కొనసాగించేందుకు ప్రభుత్వం సదవకాశం కల్పిస్తోంది. బడి మానేసిన బాలల నిర్ణీత వయస్సు ఉంటే నేరుగా పదోతరగతి చదవవచ్చు. అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత విద్యాభ్యాసం చేయవచ్చు. జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య విధానం ద్వారా అభ్యాసకులకు అవకాశం కల్పించింది. జిల్లాలో దూరవిద్య ద్వారా చదువుకునేందుకు అధ్యయన కేంద్రాల్లో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. మూడేళ్లుగా జిల్లాలో దూరవిద్య ద్వారా విద్య కొనసాగిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది.

జిల్లాలో ఇలా.. జిల్లాలో అధ్యయన కేంద్రాలు 47 ఉన్నాయి. వాటిలో పదోతరగతికి 28, ఇంటర్‌కు 19 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆసక్తి ఉన్న వారు వాటిల్లో సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చు. జిల్లాలో కుటుంబ, ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో ఆపేసిన వారిలో చదువుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. మహిళలు, వృత్తి వ్యాపారాల్లో ఉన్న వారు, చిరుద్యోగులు ఎక్కువగా దూరవిద్యలో ప్రవేశాలు పొందుతుండటమే దీనికి ఉదాహరణ. అధ్యయన కేంద్రాల్లో సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం కూడా ఆదరణ పెరగటానికి కారణంగా ఉందని అధికారులు చెబుతున్నారు.

సంవత్సరం	ప్రవేశాలు
2022–23	3,686
2023–24	3,979
2024–25	4,132

ఇది సువర్ణావకాశం.. సార్వత్రిక విద్యాపీఠం ద్వారా చదువుకున్న వారికి ఇచ్చే ధ్రువపత్రాలకు బోర్డు పరీక్షలతో సమాన విలువ ఉంటుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు నేరుగా జేఈఈ, నీట్ వంటి పరీక్షలు రాసేందుకు అనుమతి ఉంది. లేదా డిగ్రీ వంటి కోర్సులు చేయవచ్చు. - చంద్రకళ, డీఈవో

ప్రవేశాలు ఎలా?.. పదోతరగతిలో ప్రవేశాలు పొందేందుకు 14 ఏళ్లు నిండిన వారు అర్హులు. చదవడం, రాయడం తెలిస్తే చాలు పదోతరగతిలో ప్రవేశం లభిస్తుంది. ఇంటర్ ప్రవేశానికి 15 ఏళ్లు నిండి పదోతరగతి పూర్తి చేసిన వారే అర్హులు. ఇంటర్మీడియట్‌లో అనుత్తీర్ణులు మళ్లీ చదువుకోవాలన్నా అనుమతిస్తారు. వీరికి సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తారు. ఇంటర్‌లో తమకు ఇష్టమైన ఐచ్ఛిక సబ్జెక్టులు ఎంచుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు పది, ఇంటర్ గతంలో చదివిన అనుత్తీర్ణులు రెండు సబ్జెక్టుల మార్కులను బదలాయించుకునే అవకాశం ఉంది. ప్రవేశాలు పొందేందుకు సమీపంలోని అధ్యయన కేంద్రంలో ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించవచ్చు.

మాచవరం పీహెచ్‌సీకి గుర్తింపు

మాచవరం, న్యూస్‌టుడే: అన్నిరకాల వైద్య సేవల్లో మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వరుసలో ఉంది. వైద్య, ఆరోగ్య శాఖ జూన్ నెలకు సంబంధించిన అన్ని రకాల సేవలపై సర్వే నిర్వహించగా రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో మొదటి స్థానం వచ్చింది. ఓపీ, ఐపీ సేవలు, ప్రసవాలు, రక్త పరీక్షలు, గర్భనిరోధక సాధనాలు వంటి అంశాల్లో చూపిన పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ ప్రకటించారు. ర్యాంకు సాధించిన వైద్యులు ప్రసాదరావు, అన్వేష్, సిబ్బందిని అధికారులు అభినందించారు.

ఉపాధ్యాయుల నియామకం

వెల్దుర్తి: మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. దీనిపై 'ఈనాడు'లో వరుస కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. గత సోమవారం 13 మంది విద్యా వాలంటీర్లను మండలానికి నియమించారు. తాజాగా గురువారం 19 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా 56 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలకు కేటాయించారు.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజలకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించాలని బాలల పరిరక్షణాధికారి శౌరి రాజు అధికారులను ఆదేశించారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి ఆధ్వర్యంలో స్థానిక హార్ట్ కళాశాలలో నరసరావుపేట డివిజన్ స్థాయి బాలల సంరక్షకులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సచివాలయ ఎంఎస్‌కేలకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలలపై జరుగుతున్న అఘాయిత్యాల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర పర్యవేక్షణ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

పిల్లలు తింటే ఏమైనా ఉందా?

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ప్రధాన రహదారి పక్కన కుర్‌కురే ప్యాకెట్లను గురువారం కొందరు పడేశారు. కాలం చెల్లిన ప్యాకెట్లను జాగ్రత్తగా డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, ఇలా పడేశారు. పాఠశాలల మధ్యలో ఇవి ఉండటంతో పిల్లలు వాటిని తింటే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తింది. ఇలాంటివి రోడ్ల పక్కన పడేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పక్కన పడేసిన కుర్‌కురే ప్యాకెట్లు

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యా శాఖాధికారిణి చంద్రకళ

శావల్యాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతూ, వారికి గుణాత్మక విద్య అందించాలని జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ సూచించారు. మూడు రోజుల నుంచి కనమర్లపూడి సమీపంలోని సంసిద్ పాఠశాలలో జిల్లాలోని మోడల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్కూల్ లీడర్ షిప్ ఆఫ్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నారు. గురువారం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 1, 2 తరగతుల విద్యార్థులు చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలన్నారు. నరసరావుపేట ఉప విద్యాశాఖాధికారి సుభానీ, ఏఎంవోఎస్ పూర్ణచంద్రరావు, ఎంఈవో పి.లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

విభజించి.. వైద్య సేవలు మరిచి

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల కో-లొకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. వాటికి కేటాయించిన వైద్యులు, సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. పట్టణాల్లో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండి కేటాయించిన గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యసేవలందించాలన్న ఆదేశాలు ఆచరణలో అమలు కావడం లేదు. జిల్లాలో ఇటువంటివి ఐదు ఉన్నాయి. వాటిని పీహెచ్‌సీలుగా మార్పు చేయాలని కోరుతున్నారు.

★ మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీ)ఉండాలన్న ఆలోచనలో భాగంగా వినుకొండ గ్రామీణ మండలాన్ని రెండుగా విభజించారు. గతంలో ఉన్న ఏనుగుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి 8గ్రామ సచివాలయాలను కేటాయించి మిగిలిన ఏడు సచివాలయాల్లో వైద్యసేవల కోసం నడిగడ్డలో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని అధికారుల ప్రతిపాదనను నాటి పాలకులు పెడచెవిన పెట్టారు. వినుకొండ సామాజిక ఆరోగ్యకేంద్రానికి అనుబంధంగా కో-లొకేటెడ్ పీహెచ్‌సీని మంజూరు చేసినా అక్కడ ఏర్పాటు చేయలేదు. ఇందులో పనిచేసేందుకు నియమించిన ఇద్దరు వైద్యులు పాత పీహెచ్‌సీకే పరిమితమయ్యారు. దీంతో ఒకేచోట నలుగురు వైద్యులు ఉన్నందున విభజన వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనం శూన్యం. ఇటీవల జిల్లా వైద్యాధికారి సంబంధిత వైద్యులకు చీకటీగలపాలెంలో ఉండి వైద్యసేవలందించాలని సూచించినా వసతులు లేవని అక్కడ ఉండేందుకు విముఖతతో ఉన్నారు.

కావూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

మార్పు చేస్తేనే మేలు

పట్టణాల్లో ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేసి పల్లె ప్రజలకు వైద్యసేవలందించాలన్నది సరైన నిర్ణయం కాదు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ వైద్యం అని గొప్పలు చెప్పిన నాటి పాలకులు 20-30 కి.మీ.ల దూరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కో-లొకేటెడ్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని చెప్పడం అవివేకం. ప్రజలకు ప్రయోజనం లేని ఇటువంటి వాటిపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నారు.

ఐదు ఇవే

కో-లొకేటెడ్ పీహెచ్‌సీ	సామాజిక ఆరోగ్యకేంద్రం పేరు
పణిదం	సత్తెనపల్లి
మాడుగుల	గురజాల
ఏనుగుపాలెం	వినుకొండ
అత్తలూరు	అమరావతి
కావూరు	చిలకలూరిపేట

ఉచితంగా సదుపాయాలు కల్పిస్తాం

తమ గ్రామంలో పీహెచ్‌సీ ఏర్పాటుచేస్తే అందుకు అవసరమైన స్థలం తాము ఉచితంగా ఇస్తామని నడిగడ్డ గ్రామస్థులు ఇటీవల ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులును కలిసి వినతి పత్రం అందజేశారు. అప్పటి వరకు కో- లొకేటెడ్ పీహెచ్‌సీ వైద్యులు తమ గ్రామంలో వైద్యసేవలు అందించాలని కోరారు. అందుకు అవసరమైన వసతి తాము కల్పిస్తామని తెలిపారు. దీని వల్ల చుట్టుపక్కల 10 గ్రామాలకు సర్కారీ వైద్యసేవలు లభిస్తాయని సూచించారు.

జగన్ ర్యాలీకి ఎంతమందిని సమీకరించారు?

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సత్తెనపల్లిలో ర్యాలీకి పెదకూరపాడు నియోజకవర్గం నుంచి ఎంతమందిని సమీకరించారు? జనసమీకరణ చేయాలని మిమ్మల్ని ఎవరు కోరారు? రప్పా రప్పా ఫ్లకార్డులు ఎవరు ముద్రించారు? క్రోసూరుకు చెందిన కార్యకర్తకు ఆ ఫ్లకార్డు ఎక్కడి నుంచి వచ్చింది? అనుమతి లేదని తెలిసీ ర్యాలీలో ఎలా పాల్గొన్నారని పెదకూరపాడు వైకాపా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావును పోలీసులు ప్రశ్నించారు. జూన్ 18న సత్తెనపల్లిలో అనుమతుల్లేకుండా చేపట్టిన జగన్ ర్యాలీలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ప్రజల ఆస్తుల ధ్వంసంపై పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి గురువారం మాజీ ఎమ్మెల్యేను విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తనకేం తెలియదు.. నేనేమీ ఎరుగను అనే సమాధానాల్ని శంకరరావు చెప్పినట్లు తెలుస్తోంది. మరోసారి విచారణకు పిలిస్తే రావాల్సి ఉంటుందని ఆయనతో సీఐ నాగమల్లేశ్వరరావు చెప్పారు.

విచారణ అనంతరం పోలీసు స్టేషన్ నుంచి బయటకు వస్తున్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పిడుగుపాటుతో షాక్‌కు గురై.. కంటిచూపు మందగించి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: పిడుగుపాటుతో షాక్‌కు గురై మహిళ కంటిచూపు మందగించిన ఘటన గురువారం మండలంలోని లంకెలకూరపాడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నడికట్టు మస్తానమ్మ పొలంలో గేదెలు మేపుతుండగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అప్రమత్తమయ్యేలోపే ఆమెకు సమీపంలో పిడుగు పడింది. షాక్‌కు గురైన ఆమె పడిపోయింది. షాక్ నుంచి తేరుకున్న తర్వాత కంటిచూపు మందగించింది. దీంతో కుటుంబ సభ్యులు నరసరావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. మస్తానమ్మకు చెందిన పాడి గేదె, దూడ పిడుగుపాటుతో మృతి చెందాయి.

నేడు ఉద్యోగుల గ్రీవెన్స్

నరసరావుపేట అర్బన్: కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యల్ని ఉదయం 11 గంటల నుంచి తెలియజేయాలని సూచించారు.

తిరుపతికి ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే: హైదరాబాద్-కొల్లాం మధ్య నడిచే ప్రత్యేక రైలును గుంటూరు, తిరుపతి మీదుగా నడుపుతున్నట్లు రైల్వే అధికారి తెలిపారు. ఆగస్టు 16వ తేదీ నుంచి అక్టోబరు 11వ తేదీ వరకు ప్రతి శనివారం ఈ రైలు(07193) హైదరాబాద్‌లో 23.10 గంటలకు బయలుదేరి గుంటూరు 05.30, తిరుపతికి 14.00కు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07194) ఆగస్టు 18 నుంచి అక్టోబరు 13వ తేదీ వరకు ప్రతి సోమవారం నడుస్తుంది.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 104, 112, 123 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 88/-.

యేరువ కోటిరెడ్డి ట్రస్ట్ సేవలు ఎనలేనివి

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పక్కన ట్రస్ట్ నిర్వాహకులు యేరువ సాయిరామ్ తదితరులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా వందల మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. పెదపలకలూరులోని శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్ మైదానంలో యేరువ కోటిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 50 ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన 1,525 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.50 లక్షల ఉపకార వేతనాలు గురువారం అందజేశారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఒకనాడు ఉపకార వేతనాలు అందుకుని నేడు విదేశాల్లో స్థిరపడిన యేరువ సాయిరామ్ గతాన్ని మర్చిపోకుండా ఎందరికో ఉపకార వేతనాలందిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన తండ్రి యేరువ కోటిరెడ్డి భౌతికంగా లేకున్నా. సాయిరామ్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో ఎప్పటికీ సజీవంగానే ఉంటారన్నారు. సాయిరామ్‌ను ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ నిర్వాహకులు యేరువ సాయిరామ్ మాట్లాడుతూ చదువుకునేందుకు తాను పడిన కష్టం మరే ఇతర విద్యార్థులు పడకూడదన్న సంకల్పంతోనే తండ్రి పేరిట ట్రస్ట్ స్థాపించినట్లు తెలిపారు. చదువుకు పేదరికం ఆటంకం కాకూడదన్న ఏకైక లక్ష్యంతో సంపాదనలో సింహభాగం పేదల విద్యకు వినియోగిస్తున్నట్లు వివరించారు. వైకాపా లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు యేరువ జగదీశ్వరి, శ్రీవేణి, రమణి, అభిరాం, పాలసత్య కల్యాణి, వైకాపా యువజన విభాగం రాష్ట్ర నాయకులు నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మి, శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ శనగల సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

FINANCIAL SERVICES

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్), ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యూలర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్. GNT, Cont: 98854 69566.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

LEASE/ SALE

GENERAL

లాం సెంటర్, జొన్నలగడ్డ అడ్డరోడ్డు దగ్గర, విద్యాసంస్థలకు, హాస్టల్స్‌కు అనుకూలమైన 13,000 Sft, Ready to occupy 10 ఫ్లాట్స్ గల అపార్ట్మెంట్ మొత్తముగా అద్దెకు/ అమ్మకానికి కలదు. 95531 55743, 90590 66880.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

గుంటూరు సిటీ, ఓల్డ్ క్లబ్ రోడ్‌లోని, ఆపిల్ డెంటల్ కేర్ నందు పనిచేయుటకు చైర్ సైడ్ అసిస్టెంట్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కొరకు పనిచేయుటకు ఇన్సూరెన్స్ అడ్వైజర్స్, ఏజెంట్స్, పార్ట్ టైం/ఫుల్ టైం కావలెను. ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. 99856 66606.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm)

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం: 15,000/- Ph: 78931 36195.

MEDICAL

Wanted Lab Technician for Sample Collection & Training cum Job with Food and Accommodation. 9440843857, 9440666949.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం. పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనలపై 5% జీ.ఎస్.టీ. అదనం

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ గాయత్రీదేవి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వసతులు లేని పోలింగ్ కేంద్రాలు, 1200 పైబడిన ఓటర్లున్న కేంద్రాలను గుర్తించాలని డిప్యూటీ కలెక్టర్ గాయత్రీదేవి తెలిపారు. గురువారం మాచర్ల తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో వసతులు ఉండాలన్నారు. ఓటర్లకు 2 కిలోమీటర్ల దూరం పైబడి ఉన్న కేంద్రాలను గుర్తించి వివరాలు అందించాలని సూచించారు.

క్రమశిక్షణతో చదవండి

ప్రసంగిస్తున్న సీఐ కిరణ్

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, నైతిక విలువలతో బాల్యదశ నుంచే విద్యనభ్యసించాలని సత్తెనపల్లి గ్రామీణ సీఐ కిరణ్ అన్నారు. మండలంలోని మాదల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు, రోడ్డు భద్రత నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల జోలికి వెళ్తే జీవితం అంధకారం అవుతుందన్నారు. ఉన్నత లక్ష్యాలతో చదవాలన్నారు. ఎస్సై సోమేశ్వరరావు, హెచ్ఎం సురేష్‌బాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? గ్రామంలోని రామాలయం వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. - అనంతరామిరెడ్డి
✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కాలువల్లో పూడిక తీయిస్తాం. - చంద్రయ్య, కార్యదర్శి - న్యూస్‌టుడే, వెల్దుర్తి

? అమరావతి ప్రధాన వీధిలో వర్షం పడిన సమయంలో నీరు దుకాణాల ముందు రోడ్డుపై నిలిచి ఇబ్బందికరంగా ఉంటుంది. - స్థానికులు
✔ వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. - శివరామ, కార్యదర్శి - న్యూస్‌టుడే, అమరావతి

? మాదల ప్రధాన బజారుతోపాటు ఎస్సీ, ముస్లిం మైనార్టీ, బీసీ కాలనీల్లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - మాదల గ్రామస్థులు
✔ మురుగు కాలువల శుభ్రత ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. - శివాజీ, కార్యదర్శి - న్యూస్‌టుడే, ముప్పాళ్ల

ఇంకెన్నాళ్లో ఎదురుచూపులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్‌కు చెందిన స్థలంలో దశాబ్దాల తరబడిగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు క్రమబద్ధీకరణను ఎప్పుడెప్పుడా అని కోరుకుంటున్నారు. ప్రతి ఎన్నికకు ముందు వారి సమస్య తెరపైకి రావడం, ఆ తరువాత మరుగున పడిపోవడం పరిపాటి అవుతోంది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా ఈ అంశం తెరపైకి వచ్చింది. పట్టణంలోని 21వ వార్డు సర్వే నంబరు 187లో జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన 4.93 ఎకరాల భూమి ఉంది. ఇందులో సగానికి పైబడి స్థలంలో 50 ఏళ్ల కిందటే నివాసాలు ఏర్పాటయ్యాయి. ఒక్కొక్కటిగా అవి పెరుగుతూ వచ్చాయి.

జడ్పీ స్థలంలో నివాసాలు

మాజీ కౌన్సిలర్ ముప్పిశెట్టి చేపట్టిన సర్వేలో 160 కుటుంబాలు ఉంటున్నట్లు వెల్లడైంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. అన్ని మౌలిక వసతులతో నివాసాలు: ప్రభుత్వ స్థలంలో పక్కాఇళ్ల నిర్మాణంతోపాటు రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీటి వసతులు సమకూరాయి. అన్ని మౌలిక వసతులతో ఆవాసాలు ఏర్పాటై అదో నివాస ప్రాంతంగా మారింది. కొత్తగా చాలా కుటుంబాలు అక్కడికి వస్తున్నాయి. రిజిస్ట్రేషన్లు లేకపోయినా అనధికారికంగా ఇళ్ల హక్కులు చేతులు మారుతున్నాయి.

చివర్లో ఆగిన ప్రక్రియ: తాము నివాసముంటున్న ఇంటిపై హక్కు కల్పించాలని పేద కుటుంబాలు రెండున్నర దశాబ్దాలుగా కోరుతూ వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల సమయంలో క్రమబద్ధీకరణ చేస్తామని రాజకీయ పార్టీల హామీలు ఇవ్వడం పరిపాటిగా మారింది. జడ్పీ స్థలంలో నివాసముంటున్న ఇళ్ల క్రమబద్ధీకరణకు అనుకూలంగా 2023లో రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. నామమాత్రపు రుసుంతో క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ జడ్పీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. ఆ తరువాత ప్రక్రియ ఆగిపోయింది. నరసరావుపేట రోడ్డులోని జడ్పీ స్థలాన్ని కోర్టు భవనాల నిర్మాణానికి కేటాయించాలని అధికారులు యోచించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ముందుకు కదిలితే క్రమబద్ధీకరణ ప్రక్రియపైనా దృష్టి సారిస్తే వేలాది కుటుంబాలకు మేలు జరిగే అవకాశం ఉంది.

నేడు మంత్రుల రాక

పెదకూరపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామంలో పర్యటించనున్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం, సభ నిర్వహిస్తారు. మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.కోటిన్నరతో నిర్మించిన కంభంపాడు-జలాల్‌పురం రహదారిని మంత్రులు ప్రారంభిస్తారన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతోపాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొంటారని చెప్పారు. నేతలు వెన్నా సాంబశివారెడ్డి, కంచేటి సాయిబాబు, అర్జి రమేష్, ఏటుకూరి బ్రహ్మయ్య, భాష్యం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం



అచ్చంపేట సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న కోటేశ్వరరావు, పక్కన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అచ్చంపేట, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. గురువారం అచ్చంపేట సహకార సంఘం ఛైర్మన్‌గా కె.కోటేశ్వరరావు, డైరెక్టర్లుగా జానీబాషా, నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు. సీఈవో సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తెదేపా నేతలు కిలారి రాజన్‌బాబు, వెన్నా సాంబశివారెడ్డి, నూర్జహాన్, గంగాధర్, ఎంపీపీ స్వర్ణమ్మబాయి, ఆశీర్వాదం, గిరిబాబు, వెంకటేశ్వర్లు, కోటయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

క్రోసూరులో ప్రచారం చేస్తున్న తెదేపా నేతలు

అచ్చంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం ఆయన అచ్చంపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ... అభివృద్ధిపై కరపత్రాలు అందజేశారు. పలు సమస్యలపై ఆయన అధికారులతో మాట్లాడి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, గంగాధర్, ఆశీర్వాదం, కోటయ్య, కోటేశ్వరరావు, ఆంజనేయులు, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరులో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నేతలు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. నాయకులు మన్నెం శ్రీను, మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, యోహాను తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు గౌతంరెడ్డి అన్నారు. గురువారం రాత్రి మంచికల్లు, పాలువాయిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో ఇంటింటికి తిరిగారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. నాయకులు మట్టయ్య, వెంకట్రామిరెడ్డి, అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

మంచికల్లులో కరపత్రం పంపిణీ చేస్తున్న జూలకంటి గౌతంరెడ్డి

వర్షాలు కురవాలని పూజలు

సత్తెనపల్లి: సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ తెదేపా సాంస్కృతిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కొండ్రు హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం అమరావతిలో కృష్ణా, గంగమ్మతల్లికి సారె సమర్పించారు. అనంతరం అమరేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. నాయకులు రామారావు, శ్రీనివాసరావు, రాఘవ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రగతికి కృషి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధ్యాయుల కొరత తీరిందని ఎంఈవో ఖాసిం అన్నారు. గురువారం వెల్దుర్తిలోని ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల సమష్టి కృషితో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. మండలంలో విద్యా ప్రగతికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు.

పేదలను ఆదుకోవడమే ధ్యేయం

రెంటచింతల, న్యూస్‌టుడే: పేదలను ఆదుకునేందుకు అండగా నిలవటమే బంగారు కుటుంబాల లక్ష్యమని రెంటచింతల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన పీ-4 సదస్సులో ఆయన మాట్లాడారు. రెంటచింతలలో 377 మంది పేదలు ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు. అలాగే పెద్దసంఖ్యలో ఎన్ఆర్ఐలు ఉన్నారన్నారు. వారందరు మార్గదర్శకులుగా మారాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రెంటాలలో జరిగిన సదస్సులో కార్యదర్శి వెంకయ్య మాట్లాడుతూ 126 మంది పేదలను దత్తత తీసుకునే మార్గదర్శకులను గుర్తించాలని సూచించారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

మంత్రి సత్యప్రసాద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి సహకరించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రిని కలిసి భూమి సంబంధ సమస్యలపై మాట్లాడారు.

లింకు రోడ్ల నిర్మాణానికి నిధులివ్వరూ..

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని రెండు మండలాల్లో లింకు రోడ్లకు రూ.2 కోట్లు కేటాయించాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును యార్డు ఛైర్‌పర్సన్ శోభారాణి కోరారు. గురువారం విజయవాడలో మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. పంట ఉత్పత్తుల రవాణాకు వీలుగా లింకు రోడ్లకు కొత్త రూపు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. యార్డుకు ఎన్టీఆర్ పేరు పెట్టాలన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మాచవరం: ఈవోపీఆర్డీ వెంగళరావు గురువారం తురకపాలెంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యంపై ఆరా తీశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

'స్మార్టు మీటర్లతో అదనపు భారం'

అమరావతి: గృహాలకు విద్యుత్తు స్మార్టు మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని సీపీఎం నాయకులు గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. మునగోడులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. స్మార్టు మీటర్ల వల్ల అదనపు భారం పడుతుందన్నారు.

అందరికీ రుణాలిస్తాం

బాధ్యతలు తీసుకుంటున్న నాగలక్ష్మి

రెంటచింతల, న్యూస్‌టుడే: సొసైటీల్లో అన్నదాతలకు బంగారు రుణాలు మంజూరు చేయిస్తానని అల్లం నాగలక్ష్మి అన్నారు. పాలువాయి సొసైటీ నూతన అధ్యక్షురాలిగా గురువారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సొసైటీలో 2,600 మంది సభ్యులు ఉండగా, 800 మందే రూ.20 కోట్ల పంట రుణాలు పొందుతున్నారన్నారు. అర్హులైన అందరికీ పంట, బంగారు రుణాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఎరువులు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాచర్ల బ్రాంచి మేనేజరు కరుణబాబు, సాగర్‌రెడ్డి, నర్సిరెడ్డి, బ్రహ్మారెడ్డి, నరసింహారావు, మట్టయ్య, అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

సొసైటీ సభ్యుల బాధ్యతల స్వీకరణ

సత్తెనపల్లి గ్రామీణ: పణిదంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా యర్రగుంట్ల వెంకటేశ్వర్లు, సభ్యులుగా కొర్నే శ్రీనివాసరావు, గంగవరపు నవీన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. వారితో సీనియర్ ఆడిటర్ నరసయ్య ప్రమాణం చేయించారు. రైతులకు ఆమోదయోగ్యమైన సేవలను అందించనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో ఆరాధ్యుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఛైర్మన్ వెంకటేశ్వర్లు

ఎక్కడి చెత్త అక్కడే

పాత అంబాపురంలోని సచివాలయం ఎదురుగా గోగులపాడు రహదారి పక్కన చెత్తా, చెదారం పేరుకుపోయింది. చెత్తకు నిప్పు పెట్టడంతో దట్టంగా పొగ కమ్ముకుని, ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరోవైపు దోమల బెడద పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

అయిదు కిలోమీటర్లు గుంతలే

సత్తెనపల్లి-మాదిపాడు మార్గంలో పాకాలపాడు నుంచి రెంటపాళ్ల వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి అడుగడుగునా గుంతలమయంగా మారింది. కూటమి ప్రభుత్వం పాకాలపాడులో సుమారు కి.మీ. రోడ్డుకు ప్యాచ్ పనులు చేపట్టారు. పనులు ముగిసిన ఆరు నెలలకే తిరిగి గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కనీసం గుంతలు పూడ్చే పనులు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ

గంగవరంలో నూతన బోరు ఏర్పాటు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని గంగవరంలో తాగు నీటి సమస్య తలెత్తింది. ఈ విషయం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి గ్రామ నాయకులు తీసుకెళ్లగా.. ఆయన స్పందించి వెంటనే నూతన బోరు తవ్వించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆదర్శ పాఠశాలలో క్విజ్ పోటీలు

గురజాల గ్రామీణ: మండలంలోని పల్లెగుంత ఆదర్శ పాఠశాలలో ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఉషశ్రీ, భాస్కరరాజు, రామయ్య పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం పెరికపాడు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో మురుగు కాలువ నిర్మాణ పనులకు గురువారం సర్పంచి శ్రీధర్, గ్రామ తెదేపా అధ్యక్షుడు రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో నిధులు కేటాయించారని వారు పేర్కొన్నారు.

నడక దారిలో కోతుల దండు



పట్టణంలోని తారకరామసాగర్ వాకింగ్ ట్రాక్‌పై కోతుల దండు వ్యాయామానికి వచ్చేవారిని ముప్పుతిప్పలు పెడుతోంది. నడకదారిపై కోతులు గుంపుగా చేరి దాడి చేస్తున్నాయి. మహిళలు, వృద్ధులు, చిన్నారులపైకి గుంపుగా వెళ్తుండటంతో వారు భయాందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కోతుల్ని అటవీ ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

విద్యార్థికి అభినందనలు

దుర్గి, న్యూస్‌టుడే: కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఐ.మణికంఠ దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి 971 మార్కులతో ప్రతిభ చాటాడు. అమరావతి ఐఐటీ క్యాంపస్‌లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విద్యార్థికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ వేణు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

పౌష్టికాహారం కిట్లు అందజేత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు క్యాబ్ రూట్ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. వైద్యురాలు రమాదేవి, టీబీ యూనిట్ సిబ్బంది అరుణ, అర్జున్, రవి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

క్రోసూరులోని దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు, దొడ్లేరు గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో గురువారం విజిలెన్స్ ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించారు. క్రోసూరులోని ఎరువుల దుకాణంలో రూ.1.20 లక్షల విలువగల అనుమతి పత్రాలు లేని పత్తి విత్తనాలు అమ్మకాలు నిలుపుదల చేశారు. దొడ్లేరులోని దుకాణంలో ఎరువులను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఏవో వేణుగోపాల్ తెలిపారు. విజిలెన్స్ సీఐ అపర్ణ, ఏడీఏ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయ దుకాణాల్లో వ్యవసాయశాఖ అంతర్ జిల్లా కమిటీ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముప్పాళ్లలోని దుకాణాల్లో రూ.35,400 విలువ కలిగిన 41.6 లీటర్ల పురుగు మందుల అమ్మకాల్ని నిలుపుదల చేశారు. దుకాణాల్లో విధిగా స్టాక్ బోర్డు ప్రదర్శించాలని వ్యాపారుల్ని ఆదేశించారు. ఏడీఏ బుజ్జిబాబు, ప్రాంతీయ విజిలెన్సు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఉమర్, ఏవో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మిరపకు క్వింటాకు రూ.5 వేలు, పత్తికి రూ.3 వేలు, కందులు, మినుము, శనగకు రూ.2,500 చొప్పున గిట్టుబాటు ధర కల్పించేలా తెదేపా నాయకులు కృషి చేయాలని కోరారు. గతేడాది అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు, ఈఏడాది రూ.20 వేలు కలుపుకొని రూ.40 వేలు తక్షణమే ఇవ్వాలన్నారు.

బంగారు రుణాల మంజూరులో జాప్యం

రెంటచింతల: రెంటచింతల యూనియన్ బ్యాంకులో 15 రోజులుగా బంగారు రుణాలు ఇవ్వడం లేదు. మండలంలో ఏటా మూడు వేల మంది అన్నదాతలకు సుమారు రూ.50 కోట్ల రుణాలు ఇస్తున్నారు. ఏడాదిలోగా రుణం చెల్లిస్తే వడ్డీలో రాయితీ ఇస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ ఆరంభమైంది. ఎరువులు, విత్తనాలు కొనేందుకు రైతు సిద్ధమవుతున్నారు. పెట్టుబడికి అవసరమైన రుణం కోసం బ్యాంకులకు వెళుతున్నారు. అయితే యూనియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలు నిల్వ చేసే సంచులు లేనందున రుణాల మంజూరులో జాప్యం నెలకొందని మేనేజరు హనుమంతనాయక్ తెలిపారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తూ కూటమి ప్రభుత్వం స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరసింహారావు అన్నారు. గురువారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్య నాయకులు నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 58 రోజులు ఆమరణ దీక్ష చేసి, తెలుగుజాతి కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిస్తూ అమరావతిలో స్మృతివనం, విగ్రహ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసిందన్నారు. ఇందుకు కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సాంబశివరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధం ఒట్టిదే

యథేచ్ఛగా ప్లాస్టిక్ సంచుల వినియోగం

పెదకూరపాడు, న్యూస్‌టుడే

మురుగు కాలువలో గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్నాయి. ఆరోగ్యానికి కీడు చేస్తున్నాయి. వాటిని పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తున్నా. . క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు. నిషేధిత కవర్లు, వస్తువులను వినియోగించొద్దని, అమ్మకాలు జరపకూడదనే ఆదేశాలు అమలు కావడం లేదు. ఇటు ప్రజలు, అటు వ్యాపారులు చెవికెక్కించుకోవడం లేదు. కూరగాయలు, తినుబండారాలు, ఇతర వస్తువులను ప్లాస్టిక్ సంచుల్లోనే తీసుకెళ్తున్నారు.

చూసీచూడనట్లు.. మేజర్ పంచాయతీల్లో సుమారు 7 నుంచి 10 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అందులో 4 టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలే. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా పాలిథిన్ వాడకం నివారణకు చర్యలు చేపడుతున్నామని, విక్రయదారులపై కేసులు నమోదు చేస్తున్నామని అధికారులు చెబుతున్నా ఫలితం శూన్యం. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితిలో మార్పు రావడం లేదు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు ఇష్టారాజ్యంగా మార్కెట్‌లోకి వస్తున్నాయి. వాటిని వాడిన తర్వాత కందకాలు, ఖాళీ ప్రదేశాలు, మురుగు కాలువల్లో పడేస్తున్నారు. తద్వారా పారిశుద్ధ్య సమస్య తలెత్తుతోంది. చెరువులు, కాలువల్లో పాలిథిన్ కవర్లు చేరడంతో నీళ్లు కలుషితమవుతున్నాయి. పంచాయతీ సిబ్బంది సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించి నిప్పు పెడుతుండటంతో సమీప ప్రాంతవాసులు అనారోగ్యానికి గురవుతున్నారు.

దూరవిద్యపై అవగాహన

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: దూరవిద్య ద్వారా పది, ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందని ప్రాంతీయ సమన్వయకర్త సురేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన దూరవిద్యకు సంబంధించిన కరపత్రాలను స్థానిక జడ్పీ పాఠశాలలోని కేంద్రంలో ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

దుర్గి: దుర్గిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సార్వత్రిక విద్యాపీఠం కేంద్రం ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ కె.వేణు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా దూరవిద్య విధానంలో ఇంటర్ చదవవచ్చన్నారు. విద్యను మధ్యలో ఆపేసిన వారు, గృహిణిలు, వయోజనులు ఇంటర్ పూర్తి చేసేందుకు ఇది సువర్ణ అవకాశమన్నారు. ఈనెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

హామీలన్నీ నెరవేరుస్తున్నాం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతోందని ఎమ్మెలే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. గురువారం రాత్రి పట్టణంలోని 11, 12వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖరరెడ్డి, జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టరు వడ్డవల్లి సర్వేశ్వరరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొంట్ల శ్రీనివాసరావు, వల్లెపు రామకృష్ణ, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనానికి నిప్పు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన ఘటన మాచర్లలోని రింగురోడ్డు సెంటర్లో చోటు చేసుకుంది. ఎస్సై వెంకటరమణ వివరాల ప్రకారం.. రింగ్‌రోడ్డు ప్రాంతంలో నివాసముంటున్న ముక్కా కనకరాజు బుధవారం అర్ధరాత్రి ఇంటి ముందు వాహనాన్ని నిలిపాడు. తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టడంతో చుట్టుపక్కల వారు గమనించి కేకలు వేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు నీటి కష్టాలు

పనిచేయని బోరు

విద్యార్థులకు నీటి కష్టాలు తీరడం లేదు. పాఠశాలలు పునః ప్రారంభమై నెలరోజులైనా వాడకానికి నీరులేక ఇబ్బంది పడుతున్నారు. వర్షాభావంతో బోరు బావుల్లో భూగర్భ జలం అడుగంటింది. ఉపాధ్యాయులు తాగునీరు కొనుగోలు చేసి అందిస్తున్నా ఇతర అవసరాలకు అవస్థలు తప్పడం లేదు. పిడుగురాళ్లలోని లెనిన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సమస్య తీవ్రంగా ఉంది. మొత్తం 700 మంది విద్యార్థులు చదువుతున్నారు. మరుగుదొడ్లలో మలమూత్ర విసర్జనకు వెళ్లాంటే వాడటానికి నీరు కావాలి. అలాగే మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి, విద్యార్థులు ప్లేట్లు కడిగేందుకు నీరు అవసరం. అప్పుడప్పుడు పురపాలక సంఘం ట్యాంకరు ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలో ఉండటంతో ఆ నీరు కూడా సరఫరా చేయడం లేదు. - న్యూస్‌టుడే, పిడుగురాళ్ల

ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్నా..

పురపాలక సంఘానికి తాగునీరు సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకు పాఠశాల ఎదురుగానే ఉంది. ఎదుట నీరున్నా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. పురపాలక అధికారులు కుళాయిలు ఏర్పాటు చేసి, సమస్య తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారు. సమ్మె విరమించిన తర్వాత కుళాయి ఏర్పాటు చేస్తామని చెప్పారు.

(c) eenadu

నరసరావుపేట
•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

పేదరిక నిర్మూలనే పీ-4 ధ్యేయం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: పీ-4 పథకం ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో పీ-4 కార్యక్రమంపై గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకంలో భాగంగా పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమాజంలోని స్థితిమంతులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో మధులత మాట్లాడుతూ పథకం అమలులో అధికారుల పాత్ర వివరించారు. పేద కుటుంబాల గుర్తింపు, వారి అవసరాల మదింపు, సాయం అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. తహసీల్దార్ వేణుగోపాలరావు, టీపీవో సాంబయ్య ఎంపీడీవో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గోనుంట్ల కోటేశ్వరరావు అన్నారు. రొంపిచర్లలో గురువారం సుపరిపాలన తొలి అడుగు..ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి, కరపత్రాలు అందజేశారు.

కరపత్రం అందిస్తున్న గోనుగుంట్ల, పార్టీ నేతలు

నడవలేం.. బండి నడపలేం

గత ప్రభుత్వ హయాంలో నరసరావుపేట-రొంపిచర్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మిస్తామని పాత రోడ్డు తొలగించి కంకర, డస్ట్ పోసి వదిలేశారు. దీంతో వాహనాల రాకపోకలతో రాళ్లు లేచిన రోడ్డుపై వెళ్లాలంటే ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొత్త రోడ్డు వేస్తామని చెప్పి గత ప్రభుత్వం రహదారిని విస్మరించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును పూర్తి చేయాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, రొంపిచర్ల**

ఇంటి స్థలం.. రేషన్ కార్డులు మంజూరు

వినుకొండ: అర్హులకు ఇంటి స్థలం, రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. గురువారం ఆ మేరకు ఆయన వీడియో సందేశం ద్వారా వివరాలు వెల్లడించారు. పల్లెల్లో మూడు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలం కేటాయిస్తున్నట్లు చెప్పారు. అర్హులు గ్రామ, వార్డు సచివాలయాల్లో ధరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. పేదలు కట్టుకున్న ఇళ్లకు పాత బిల్లులు డిసెంబరులో విడుదల చేస్తామని చెప్పారు.

నేడు ప్రజాదర్బార్ : ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించేందుకు శుక్రవారం కొత్తపేటలోని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

మహిళా చట్టాలపై అవగాహన తప్పనిసరి

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే మహిళా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని రెండో పట్టణ సీఐ హైమారావు పేర్కొన్నారు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. స్థానిక పీఎన్‌సీ కళాశాలలో 'మహిళా శక్తి'పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై హరిబాబు, ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ హైమారావు

రైతులకు ఉత్తమ సేవలందించండి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: సహకార వ్యవసాయ పరపతి సంఘాలకు నూతనంగా ఎన్నికైన సభ్యులు రైతులకు ఉత్తమ సేవలందించాలని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం సొసైటీకి నూతనంగా అధ్యక్షులుగా ఇంటూరి వెంకట ప్రసాదు, సభ్యులు పోగుగోటి పద్మజ, రోతు బ్రహ్మయ్య ఎంపికయ్యారు. గురువారం వారికి ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు.

నూజండ్ల: నూతనంగా ఎంపికైన సొసైటీల కమిటీ అధ్యక్షులు, సభ్యులు రైతులకు సేవలందించి వారి ఆదరణను చూరగొనాలని డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, వినుకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ అన్నారు. నూజండ్ల సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బచ్చు అంజిరెడ్డి, సభ్యులుగా గంగినేని బ్రహ్మయ్య, మందా ఏసు బాధ్యతలు స్వీకరించారు. గురపనాయుడుపాలెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడిగా ముండ్రు సుబ్బారావు, సభ్యులుగా కొత్త పరబ్రహ్మారెడ్డి, శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని బాబు, మాజీ ఎంపీపీ బొట్ల అంజయ్య, పాల్గొన్నారు.

నరసరావుపేటసెంట్రల్: ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా కొల్లి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించిన డి. రవికుమార్ నూతన ఛైర్మన్ వెంకటేశ్వర్లుకు బాధ్యతలు అప్పగించారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

నిల్వలు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు అంతర జిల్లాల విజిలెన్స్ అధికారుల బృందం రొంపిచర్ల మండలంలో ఎరువులు, విత్తన దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అంతర్ జిల్లా కమిటీ అధికారి ఏలూరు జిల్లా కోట రామచంద్రపురం సహాయ వ్యవసాయ సంచాలకుడు పి.జి. బుజ్జిబాబు, విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం సీఐ మహమ్మద్ ఉమర్, సత్తెనపల్లి మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, స్థానిక ఏవో శివలలితలు రొంపిచర్ల జీడీసీఎంఎస్‌లో, రొంపిచర్లలోని ధరణి ఏజెన్సీలో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ బుజ్జిబాబు మాట్లాడుతూ నిల్వలకు, ఈ పాస్‌లో నమోదుకు తేడా లేకుండా ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఉండాలన్నారు. అనుమతి లేకుండా పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఆర్టీసీ బస్సుల తనిఖీ

బస్సు రన్నింగ్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎంఈ

వినుకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులను గురువారం గుంటూరు-3 జోన్ డిప్యూటీ సీఎంఈ మెకానికల్ ఇంజినీర్ సత్యనారాయణ తనిఖీ చేశారు. ఇటీవల డిపోకు చెందిన పలు సర్వీసులు తరచూ మరమ్మతులతో మార్గమధ్యలో ఆగిపోవడం, సర్వీసులు రద్దు కావడంపై ఆయన ఆరా తీశారు. సూపర్‌వైజర్లు, మెకానికల్ సిబ్బందితో మాట్లాడి కొన్ని బస్సుల రన్నింగ్‌ను పరిశీలించారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

విద్యార్థినికి కళ్లజోడు అందిస్తున్న గ్రామస్థుడు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో 350 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తున్నట్లు మాజీ సర్పంచి బోడేపూడి గోవిందరాజులు తెలిపారు. నడిగడ్డలోని బోడేపూడి హనుమయ్య, సుప్రభాత్ జడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఈనెల 14న కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో సుమారు 100 మందికి కళ్లజోళ్లు అవసరమయ్యాయి. విషయం తెలిసి వెంటనే వారికి అందించేలా చూడాలన్న ఎమ్మెల్యే సూచనల మేరకు గురువారం కళ్లజోళ్లు అందజేశారు.

రోడ్డుపైనే మురుగు.. రోగాలకు నెలవు

నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం ఎదుట డ్రెయినేజీ నిండి మురుగునీరు ఇళ్ల ముందు, రోడ్డుపై పారుతోంది. నెల తరబడి పూడికతీయక దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రోగాలు ప్రబలక మునుపే అధికారులు చొరవ చూపి పూడిక తీయించాలని కోరుతున్నారు. దీనిపై పారిశుద్ధ్య అధికారిణి రమాదేవి మాట్లాడుతూ సిబ్బందితో పూడిక తీయిస్తామని తెలిపారు.
–న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

ప్రమాదపుటంచున భక్తుల ప్రయాణం

కోటప్పకొండ ఘాట్ రోడ్డు కోతకు గురై ప్రమాదపుటంచున ప్రయాణికులు ప్రయాణం చేయాల్సి వస్తోంది. కొండ దిగువ నుంచి పై వరకు ఘాట్ రోడ్డు అంచులు కోతకు గురై గుంతలు పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు రోడ్డులో ఎదురు వచ్చే వాహనాలను తప్పించాలంటే రోడ్డు మార్జిన్‌కు వెళ్లాలి. ఆ సమయంలో కోతకు గురైన ప్రాంతంలో వాహనాలు కిందపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమస్యపై ఆర్‌అండ్‌బీ డీఈ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ మట్టి పోయించి చదును చేయిస్తామని తెలిపారు.
–న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

కాలువలు ఆక్రమించేశారు

చిలకలూరిపేట పట్టణంలో జాతీయ రహదారి నుంచి ప్రత్తిపాటి బైపాస్ రోడ్డుకు వెళ్లే రహదారికి ఇరువైపులా సిమెంటు కాలువలను ఆక్రమించి ఇనుప దిమ్మెలు, రేకులను పెట్టారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు కాలువల్లో పూడిక తీయడానికి వీలులేకుండా పోయింది. దీంతో మురుగు పేరుకుపోయి రోడ్డుపై నీరు నిలుస్తున్నాయి. సమస్యను టీపీఎస్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా కాలువలపై ఇనుప సామగ్రి తీసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

34 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

మాట్లాడుతున్న ఈఆర్‌వో రమేష్‌బాబు, పక్కన కమిషనర్, తహసీల్దార్లు

చిలకలూరిపేట గ్రామీణ: చిలకలూరిపేట నియోజకవర్గంలో కొత్తగా 34 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఈఆర్‌వో రమేష్‌బాబు తెలిపారు. చిలకలూరిపేట తహసీల్దారు కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు వివరించారు. దాని ప్రకారం ప్రతి పోలింగ్ బూత్‌లో 1200 మంది ఓటర్లు దాటితే కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడటంతో పట్టణంలో కొత్తగా 27 పోలింగ్ కేంద్రాలు, రూరల్ మండలంలో 4, నాదెండ్ల మండలంలో 3 కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. కమిషనర్ శ్రీహరిబాబు, మూడు మండలాల తహసీల్దార్లు తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టేదీ?

మాట్లాడుతున్న ఎంపీపీ జయశ్రీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో రాకపోవడంతో తూతూమంత్రంగా ముగించారు. గురువారం వినుకొండలో మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పగడాల జయశ్రీ అధ్యక్షతన జరిగింది. తొలుత ఉదయం 10.30 గంటలకు సమావేశం ఉందని చెప్పినా సకాలంలో అధికారులు, సభ్యులు ఎవరూ రాలేదు. దీంతో ఎంపీపీ తన గదిలో, ఎంపీడీవో పుట్టారెడ్డి సమావేశపు హాల్లో ఎదురుచూస్తూనే ఉన్నారు. తర్వాత ఒక్కొక్కరిగా రావడంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశంలో ప్రజల సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రజా ప్రతినిధులకు ఆ ధ్యాస కనిపించలేదన్నారు. గ్రామాల్లో అసలు సమస్యలే లేవన్నట్లు ఒక్క సమస్య కూడా ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హం.

వర్షాలు కురవాలని పూజలు

ఈపూరు: వర్షాలు కురవాలని ఈపూరు గ్రామస్థులు అటవీ కనుమల్లోని మలిదేవమ్మ దేవతకు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే నల్లమల అటవీ ప్రాంతంలోఉన్న మలిదేవమ్మ గుడికి వెళ్లిన గ్రామస్థులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అడవిలోనే దేవాలయం వద్ద వంటా వార్పు నిర్వహించి సహపంక్తి వనభోజనాలు చేశారు.

మలిదేవమ్మ గుడి వద్ద వనభోజనాలు చేస్తున్న గ్రామస్థులు

నేడు లింగంగుంట్లలో పంచాయతీరాజ్ కమిషనర్ పర్యటన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని కావూరు, లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో లింగంగుంట్లలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ పాల్గొననున్నారు.

నీటి సరఫరా పెంపు

ఈనాడు కథనాలకు స్పందన

చిలకలూరిపేట గ్రామీణ: మండలంలోని పసుమర్రులో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ సుజల నీటి ట్యాంక్ నుంచి సరఫరా అవుతున్న నీరు సరిపోకపోవడంతో 'రక్షిత నీటి సరఫరా పెంచరూ..' శీర్షికన ఈనాడులో వచ్చిన కథనానికి స్పందించిన ట్రస్టు నిర్వాహకులు సరిపడా నీటిని సరఫరా చేస్తున్నారు.

ఇళ్ల ముందు గుంతలు పూడ్చివేత

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: బరంపేట వినాయకుని గుడి వెనుక మూడో వీధిలో మూడు నెలలు క్రితం మంచి నీటి పైపుల మరమ్మతుల్లో భాగంగా ఇళ్ల ముందు గుంతలు తీశారు. దీంతో రాళ్లు పైకి తేలి రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. సమస్యపై గత నెల 6న 'ఈనాడు'లో 'అసంపూర్తి పనులు..ప్రజలు అవస్థలు' శీర్షికన ప్రచురితమైంది. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతి స్పందించారు. ఇళ్ల ముందు గుంతలు పూడ్చించారు.

నల్లపాటి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నరసరావుపేటసెంట్రల్: ఇటీవల మరణించిన జీడీసీసీబీ మాజీ ఛైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అరవిందబాబు గురువారం పరామర్శించారు. ఆయన పెద్ద కుమారుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్(రాము)ను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

అ‹వీ ఇ›వీ

డిప్యూటీ ఎంపీడీవో నియామకం

నూజండ్ల: నూజండ్ల మండల డిప్యూటీ ఎంపీడీవోగా సత్యనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో కొన్ని నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా ఆయన నూజండ్లకు వచ్చారు. ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

డైరీల వితరణ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు డైరీ రాయడం అలవర్చుకుంటే చాలా విషయాలు గుర్తుండిపోతాయని ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు నాయక్ అన్నారు. వినుకొండలోని శ్రీసాయి వైద్యశాల ఎండీ సాయిప్రేమ్ పెదకంచర్ల జడ్పీ పాఠశాలకు రూ.5 వేల నగదు అందజేశారు. దీంతో విద్యార్థులందరికీ ఉపయోగపడేలా డైరీలను తీసుకొచ్చి విద్యార్థులకు అందజేశారు.

సూపర్‌సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం మోసం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : సూపర్‌సిక్స్ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. చిలకలూరిపేట- నరసరావుపేట రోడ్డులోని ఆమె ఇంటి వద్ద గురువారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని విమర్శించారు.

అవార్డు అందుకుంటున్న నరసింహారావు

సీఎస్సీ సేవల్లో బోయపాలెం సెంటర్‌కు ద్వితీయ బహుమతి

యడ్లపాడు: దిల్లీలో బుధవారం పదహారో కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) దివస్- 2025 నిర్వహించారు. సీఎస్సీ ద్వారా దేశ వ్యాప్తంగా అందించిన సేవలకు సంబంధించి 20 మందిని ఎంపిక చేశారు. దేశంలో 5.60 లక్షల సీఎస్సీలు ఉండగా.. గ్రామస్థాయిలో 4.24 లక్షలున్నాయి. వీటిద్వారా విద్యుత్తు బిల్లులు, నగదు బదిలీ, పీఎం కిసాన్, ఫాస్ట్‌ట్యాగ్, గ్యాస్, వివిధ పన్నుల చెల్లింపులు, బస్సు, రైలు టిక్కెట్లు.. ఇలా సుమారు 70 రకాల సేవలందిస్తారు. బోయపాలెం సాయి గణేష్ సీఎస్సీ నిర్వాహకులు వడ్డేపల్లి నరసింహారావు ఏడాది వ్యవధిలో 5.40 లక్షల సేవలు అందించడం ద్వారా దేశంలో 2వ స్థానం దక్కించుకున్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ సీఈవో సంజయ్‌కుమార్ రాకేశ్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు.

నగదు బహుమతి అందజేస్తున్న మీరావలి తదితరులు

ప్రతిభకు చేయూత

నరసరావుపేట అర్బన్: ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం డిప్లొమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్లొమా తర్వాత ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలు, ఉపాధి, ఉద్యోగాలు తదితర అంశాలను వివరించారు. గతేడాది డిప్లొమా కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు బ్రాంచిల వారీగా రూ.10 వేలు చొప్పున నగదు బహుమతులు అందించి అభినందించారు. కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలీ, కార్యదర్శి కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు, డిప్లొమా ఇన్‌ఛార్జీ ప్రవీణ్ ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. సంఘం కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పుట్టంరాజు రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి అయిన ఖర్చు అందజేశారని తెలిపారు.

మిద్దె తోటలపై అవగాహన

నరసరావుపేట అర్బన్: పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులకు మిద్దె తోటల పెంపకం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతో ప్రయోజనంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. రెడ్డి నగర్‌లోని మిద్దెపై కూరగాయలు పండిస్తున్న మల్లికార్జునరావు నివాసాన్ని సందర్శించారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు, కూరగాయలు పెంపకం గురించి వివరించారు. ఏజీఎం లక్ష్మణరెడ్డి, భద్రారెడ్డి, డీన్ అనిల్, ఏవో సోమశేఖర్ పాల్గొన్నారు .

ఘన నివాళి
మా ఆత్మీయులు GDCC బ్యాంక్ మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి పవిత్ర ఆత్మకు అంజలి ఘటిస్తూ... వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేస్తూ...
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
జొన్నలగడ్డ - నరసరావుపేట
వంకాయలపాటి బ్రహ్మయ్య
VBR ఇండస్ట్రీస్ - జొన్నలగడ్డ

శ్రద్ధాంజలి
మా ఆత్మీయులు, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
డా॥ బొల్లా రఘుప్రసాద్ M.S.Ortho
డా॥ బొల్లా పార్వతి M.B.B.S., D.G.O
డా॥ బొల్లా రంగతేజ MD.General
డా॥ బొల్లా శ్రావణి M.S.OBG.,
తేజ నర్సింగ్‌హోమ్, నరసరావుపేట
డా॥ చెరుకూరి ఫణికుమార్ MBBS, M.S.Gen Surgen
డా॥ చెరుకూరి ప్రత్యూష MD.General Medicine
చెరుకూరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్, కలెక్టరేట్ రోడ్, నరసరావుపేట

శ్రద్ధాంజలి
మా ఆత్మీయ శ్రేయోభిలాషి శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి దివ్యాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
మాజీ ఛైర్మన్ : గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్
చెన్నుపాటి ఇండో - అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మశి
జొన్నలగడ్డ, నరసరావుపేట ఛైర్మన్ : చెన్నుపాటి సత్యనారాయణ
చెన్నుపాటి నాగేశ్వరరావు అడ్వకేట్, నరసరావుపేట
ప్రెసిడెంట్ : టీడీపి లీగల్‌సెల్, నరసరావుపేట. మాజీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్

అశ్రునివాళి
కీ॥శే॥ శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
జొన్నలగడ్డ - నరసరావుపేట
సహృదయులు, మాఆత్మీయులు గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపాటి శివరామచంద్ర శేఖరరావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుమారులు నల్లపాటి రాము, వంశీ గార్లకు మరియు కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ...
MAM కళాశాలలు
కేసానుపల్లి - నరసరావుపేట - ఎ.ముప్పాళ్ళ
ఛైర్మన్: మేదరమెట్ల రామశేషగిరిరావు
డైరెక్టర్: దరువూరి శ్రావ్యపృథ్వీరాజ్

శ్రద్ధాంజలి
మా ఆత్మీయ శ్రేయోభిలాషి శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి దివ్యాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
జొన్నలగడ్డ, నరసరావుపేట.
హోటల్ 6 ఇన్
యర్రంశెట్టి మోటార్స్ ప్రక్కన, రావిపాడురోడ్డు, నరసరావుపేట.
రెస్టారెంట్ - ఫంక్షన్ హాల్ - రూమ్స్

శ్రద్ధాంజలి
మా ఆత్మీయులు, GDCC బ్యాంక్ మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారికి అంజలి ఘటిస్తూ...
శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారు
జాష్టి గోపాలకృష్ణ (బాబు)
ఈదర శ్రీనివాసరావు
బొడ్డపాటి పెదబ్రహ్మయ్య
తేలప్రోలు వెంకటరావు
గొట్టిపాటి శివశంకరరావు
గుత్తా వెంకటేశ్వర్లు
బండారుపల్లి శ్రీనివాసరావు
NGO కాలనీ, నరసరావుపేట

దివ్య నీరాజనం
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
మాజీ ఛైర్మన్ : గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్
ఎందరికో ఆదర్శంగా నిలిచిన మా పెద్దాయన మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో అంజలి ఘటిస్తున్నాము.
మెడబలిమి ప్రకాష్ నవీన్ కుమార్
శ్రీ పవిత్ర ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
కేసానుపల్లి, నరసరావుపేట మండలం

అశ్రునివాళి
కీ॥శే॥ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారు
ఉన్నత విలువలు, వ్యక్తిత్వంతో జీవన ప్రమాణాలను కొనసాగించిన మా అందరి మార్గదర్శి, మా ఆత్మీయులు GDCC బ్యాంక్ మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారి మరణానికి చింతిస్తూ... వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుమారులు రాము, వంశీ మరియు కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ...
నల్లపాటి అంకమ్మ | యర్రా శ్రీనివాసరావు | SK.షహీద్
జీవనశక్తి ఎంటర్‌ప్రైజెస్ జొన్నలగడ్డ నరసరావుపేట

ఘననివాళి
శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారు
మాజీ ఛైర్మన్: GDCC బ్యాంక్, గుంటూరు. జొన్నలగడ్డ, నరసరావుపేట
మా గ్రామానికి పెద్దాయన, మా దైవం, మా మార్గదర్శి శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని స్మరిస్తూ... వారి కుమారులు రాము, వంశీ గార్లకు మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ...
అట్లూరి వెంకట సుబ్బారావు
Ex. PACS డైరెక్టర్
S/o.రామారావు, జొన్నలగడ్డ
అట్లూరి సాంబశివరావు
S/o.రామారావు
జొన్నలగడ్డ

శ్రద్ధాంజలి
మా ఆత్మీయులు, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్ కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము..
కీ॥శే॥ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారు
జొన్నలగడ్డ, నరసరావుపేట
కృష్ణవేణి డిగ్రీ కాలేజి | K-RIDGE INTERNATIONAL SCHOOL
నరసరావుపేట
శ్రీ పుష్పావతి ఆగ్రోటెక్ ప్రై.లి. | పుష్పావతి కోల్డ్ స్టోరేజ్ ప్రై.లి.
కనపర్రు - నాదెండ్ల మం.

అశ్రునీరాజనం
శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారు
GDCC బ్యాంక్ మాజీఛైర్మన్, జొన్నలగడ్డ, నరసరావుపేట.
పరమాత్మలో లీనమైన మీ దివ్యాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ...
కట్లా బుచ్చయ్య, జొన్నలగడ్డ
మే॥పా॥ కైలాష్ ఇండస్ట్రీస్, సాతులూరు
అల్లు రమేష్, నరసరావుపేట
ప్రొ॥ శివశక్తి పోల్స్, పరాశక్తి స్పిన్ పోల్స్, కేసానుపల్లి
కట్లా సాంబశివరావు జొన్నలగడ్డ
నల్లపాటి జగన్మోహనరావు జొన్నలగడ్డ

శ్రద్ధాంజలి
కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పించిన మహోన్నత వ్యక్తి, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్, మా ఆత్మీయులు శ్రీ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని స్మరిస్తూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...
శ్రీ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు గారు
యర్రం జయమ్మ వెంకటేశ్వర్లు
మాజీ సర్పంచ్, జొన్నలగడ్డ, నరసరావుపేట

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

బాలికా విద్యకు భరోసా

కేజీబీవీలకు అదనపు హంగులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, భామిని

పేద, అనాథ బాలికలు చదువుకు దూరం కాకూడదన్న ఆలోచనతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఇక్కడ అన్ని వసతులతో బోధిస్తుండటంతో ఆదరణ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

భామినిలో ప్రారంభమైన అదనపు భవనాల నిర్మాణం

బాలికలు పదితో చదువు ఆపేయకుండా ఈ విద్యాలయాలను జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించారు. ప్రస్తుతం జిల్లాలోని 14 చోట్ల ఒక్కో గ్రూపు నిర్వహిస్తున్నారు. గ్రూపునకు 40 మంది చొప్పున 1,160 మంది విద్య అభ్యసిస్తున్నారు. కేవలం పాఠశాలలకు మాత్రమే గదులు నిర్మించారు. కళాశాలలుగా కొన్నింటిని మార్చడంతో బాలికలు ఇరుకు గదుల్లో చదివేవారు. దీంతో పాటు షెడ్లు, వరండాల్లో తరగతులు జరిగేవి. గత ప్రభుత్వం నాడు-నేడులో భవనాలు నిర్మిస్తామని కాలయాపన చేసింది. ప్రస్తుత కూటమి సర్కారు అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టింది.

రూ.17.60 కోట్లతో పనులు

జిల్లాలో 14 కేజీబీవీలు నడుస్తున్నాయి. వీటిని పలు దశల్లో అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ గ్రూపులు ప్రారంభించారు. ముందుగా 11 విద్యాలయాల్లో అదనపు గదులు అవసరమని గుర్తించి ఒక్కో దానికి రూ.1.60 కోట్ల చొప్పున రూ.17.60 కోట్లు మంజూరు చేశారు. పాచిపెంట కేజీబీవీలో స్థలం లేక నిర్మాణాలు జరగలేదు.

గదులు, మరుగుదొడ్లు..

ప్రతి విద్యాలయంలో ఇంటర్ విద్యార్థుల కోసం అదనంగా ఆరు గదులు నిర్మిస్తారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు ఏర్పాటు చేస్తారు. అవసరమైన పంకాలు, ఇతర వసతులు సమకూర్చనున్నారు. స్థలం లేనిచోట్ల ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని సమగ్ర శిక్షా ఏపీసీ, డీఈఈ తేజేశ్వరరావు, శ్రీరామమూర్తి తెలిపారు.

జిల్లాలో వివరాలు..	కేజీబీవీలు	మంజూరైన అదనపు భవనాలు	కేటాయించిన నిధులు	టెండర్లు	పనులు
	14	11	రూ.17.60 కోట్లు	పూర్తయినవి: 10	ప్రారంభం: 6

ఎరువు తయారీని కలెక్టర్‌కు వివరిస్తున్న ఎంపీడీవో

నిర్వాసితులు కాలనీలకు వెళ్లాలి : కలెక్టర్

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ప్రతి పంచాయతీలోనూ చెత్త నుంచి సంపద తయారు చేసి ఆదాయ వనరులు సృష్టించుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. మండలంలోని సుంకి గ్రామంలో సంపద తయారీ కేంద్రాన్ని గురువారం సందర్శించారు. గ్రామస్థులు తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసిత సుంకి గ్రామస్థులంతా ఇళ్ల స్థలాలు కేటాయించిన టీఆర్‌ఎన్ వలస కాలనీకి వెళ్లాలన్నారు. తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు. గతంలో ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన నగదు సరిపోదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత ప్యాకేజీ ప్రకారమే నిధులు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎంపీడీవో జి.పైడితల్లి, ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావు, అధికారులు పాల్గొన్నారు.

శంబర ఈవో బాధ్యతల స్వీకరణ

మక్కువ, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ ఈవోగా బి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుంచి పదోన్నతిపై ఆయన ఇక్కడికి వచ్చారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఈవో తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించే ఈవో వీవీ సూర్యనారాయణ పాలకొండ కోటదుర్గ, తోటపల్లి, పార్వతీపురం గ్రూపు దేవాలయాల అధికారిగా కొనసాగుతున్నారు.

సాలూరు 51.. పార్వతీపురం 74

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో ఇదీ మన స్థానం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛసర్వేక్షణ్-24లో ఉమ్మడి జిల్లాలోని పుర, నగరపాలక, నగర పంచాయతీలు ర్యాంకులు సాధించాయి. స్వచ్ఛత మెరుగు, ఘన వ్యర్థాల నిర్వహణలో సత్ఫలితాలను సాధించే వాటికి ఏటా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, గృహనిర్మాణ, అర్బన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు ఈ ర్యాంకులను ప్రకటిస్తున్నాయి. గతేడాది లక్ష నుంచి 3 లక్షల లోపు జనాభాను పరిగణనలోకి తీసుకోగా.. ఈ సారి 50 వేల నుంచి మూడు లక్షలను ప్రాతిపదికగా చేశారు. ఎక్కువ పురపాలక సంఘాలు పోటీ పడటంతో విజయనగరం నగర పాలక సంస్థ గతేడాది కంటే కాస్త వెనుకబడింది. రాష్ట్రస్థాయిలో గతేడాది 13వ స్థానంలో నిలవగా ఈసారి 16కు దిగిపోయింది. జాతీయ స్థాయిలో గతేడాది 226 రాగా ఈసారి 401 ర్యాంకుతో సరిపెట్టుకుంది.

నాడు ప్రథమంలో మెరిసి..

సాలూరు: రాష్ట్రంలో 124 నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలుండగా వాటిలో సాలూరుకు 51వ స్థానం లభించింది. ఈ పట్టణం 2018లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. 2019లో 2వ స్థానం, 2023లో మళ్లీ ప్రథమ స్థానంలో నిలిచింది. గతేడాది 35లో ఉండే ర్యాంకు ప్రస్తుతం 51కి వచ్చింది.

బొబ్బిలి: చెత్త శుద్ధి సంస్కరణల్లో బొబ్బిలి వరుసగా పురస్కారాలు సొంతం చేసుకుంటోంది. ఇంటింటా చెత్త సేకరణలో రాష్ట్ర స్థాయిలో పదో ర్యాంకు పొందిన ఈ పట్టణం.. గతేడాది రాష్ట్రంలో రెండు, జాతీయ స్థాయిలో 518, జోనల్ స్థాయిలో 8వ స్థానంలో నిలిచింది.

ప్రాంతాల వారీగా ర్యాంకులు ఇలా..

పట్టణం	రాష్ట్రస్థాయి	జాతీయ
బొబ్బిలి	10	318
విజయనగరం	16	401
రాజాం	35	975
సాలూరు	51	1,245
పార్వతీపురం	74	716
పాలకొండ	115	1,499

పిల్లల మనసు చదువుదాం

సమస్యలు చెప్పలేక బాలల సతమతం

☛ ఇంటర్ చదివే ఓ బాలిక రీల్స్ చేసి సామాజిక మాధ్యమాల్లో పెడితే ఓ వ్యక్తి వాటిని ట్యాగ్ చేస్తూ అసభ్యకరంగా మెసేజ్ పెట్టాడు. దీంతో ఆ విద్యార్థిని ప్రవర్తన మారిపోయింది. ఎవరితోనూ మాట్లాడేది కాదు. తల్లిదండ్రులు ఓ మానసిక వైద్యుడి వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పిస్తే గానీ మామూలు మనిషి కాలేకపోయింది.

☛ తొమ్మిదో తరగతి చదువుతున్న బాలుడు హుషారుగా ఉండేవాడు. తన కంటే పెద్ద వయసు వారితో ఆడేవాడు. ఈ క్రమంలో వారు ప్రతిసారీ మందలిస్తుండడంతో మనోవేదనకు గురయ్యాడు. పాఠాలు, మైదానాలకు వెళ్లడం మానేశాడు. ఓ రోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా.. సోదరి గమనించి కాపాడింది. వైద్యుల వద్దకు తీసుకెళ్లగా కుదుటపడ్డాడు.

వీరిద్దరే కాదు.. జిల్లాలో పలువురు బాలలది ఇదే పరిస్థితి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితాల్లో కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులు.. పనులకు, ఉద్యోగాలకని ఉదయం వెళ్లి సాయంత్రానికి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలతో మాట్లాడేందుకు సమయం చిక్కడం లేదు. దీంతో చాలామంది బాలలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. తమ అవస్థలు చెప్పుకోలేకపోతున్నారు. జిల్లాలో పదేళ్ల నుంచి 19 ఏళ్ల లోపు వారిలో ఈ తరహా బాధితులున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో 10 నుంచి 19 ఏళ్ల లోపు వారు 81,124 మంది చదువుతున్నారు. విద్యాలయాలు, సామాజిక మాధ్యమాలు, మైదానాలు, ప్రయాణాల్లో వీరు ఎంతోమందిని కలుస్తుంటారు. ఇబ్బందులను సైతం ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మానసికంగా కుమిలిపోతున్నారు. ఆ కష్టాలను తల్లిదండ్రులకు చెప్పుకోలేక వేదన అనుభవిస్తున్నారు. కుటుంబ కలహాలు సైతం వారిని వేధిస్తున్నాయి. విజయనగరంలోని మహారాజా ఆసుపత్రిలో రోజూ నమోదవుతున్న కేసుల్లో అయిదు శాతం మంది ఇలాంటి వారు ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఇబ్బందులకు కారణాలివీ..

- తల్లిదండ్రులు మాట్లాడకపోవడం
- పాఠశాలలకు వెళ్లి వారి గురించి తెలుసుకోకపోవడం
- కుటుంబ సభ్యుల మధ్య గొడవలు
- సామాజిక మాధ్యమాల అతివినియోగం
- విపరీత ఆలోచనలు

ఇలా చేయగలిగితే..

- తల్లిదండ్రులు అధిక సమయం పిల్లలతో గడపాలి.
- అప్పుడప్పుడు విహార యాత్రలకు తీసుకెళ్లాలి.
- ఇంట్లో పెద్దలతో మాట్లాడించాలి.
- సమాజంపై అవగాహన కల్పించాలి.

అండగా ప్రభుత్వం..

ప్రభుత్వ పర్యవేక్షణలో నడుస్తున్న ఆర్కేఎస్కే(రాష్ట్రీయ కిశోర్ స్వస్థ్య కార్యక్రమం) బాలలకు అండగా నిలుస్తోంది. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పిల్లలతో మమేకమై అవగాహన కల్పిస్తున్నారు. వారి యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ఇల్లు, బడి, పరిసర ప్రాంతాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా.. ఎలా ప్రవర్తిస్తున్నారు.. ఏం తింటున్నారు.. ఎలా జీవిస్తున్నారు.. తదితర అంశాలను తెలుసుకుంటున్నారు.

కౌన్సెలింగ్ ఇస్తారు..

ప్రతి గురువారం బాలికలు, ప్రతి శుక్రవారం బాలురకు పీహెచ్‌సీల్లో వైద్యం, కౌన్సెలింగ్ ఉంటుంది. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ, సీహెచ్‌సీలు, నగరంలోని ఘోషా, మహారాజా ఆసుపత్రుల్లోనూ ఈ సేవలున్నాయని **ఆర్కేఎస్కే జిల్లా సమన్వయకర్త డా.సుబ్రహ్మణ్యం** తెలిపారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నలుగురు కౌన్సెలర్లు పనిచేస్తున్నారని చెప్పారు. వీరికి ఏఎన్‌ఎంలు, వైద్యులు, ఆశాలు, మహిళా పోలీసులు అదనమని తెలిపారు.

నైపుణ్యాల మెరుగు.. ప్రమాణాల పరుగు

19 నుంచి ఉపాధ్యాయుల సమావేశాలు

శిక్షణలో ఉపాధ్యాయులు (పాతచిత్రం)

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఉపాధ్యాయుల్లోని బోధనా నైపుణ్యాలను మెరుగుపరుస్తూ.. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఇకపై పక్కాగా పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 1,503 పాఠశాలలున్నాయి. గతంలో 121 స్కూల్ కాంప్లెక్సులు ఉండేవి. ఒక్కో కాంప్లెక్సు పరిధిలో 10 పాఠశాలలుండేవి. సమగ్ర శిక్షా ద్వారా పంచాయతీల్లోని విద్యార్థుల సంఖ్య, జనాభా ప్రకారం వీటిని 75 క్లస్టర్లుగా కుదించారు. సముదాయ సమావేశాలు నెలకోసారి నిర్వహించాలి. ఈ విద్యా సంవత్సరంలో తొలి సమావేశం ఈనెల 19న జరగనుంది. క్లస్టర్ పరిధిలోని సబ్జెక్టు నిపుణులు, రిసోర్స్ పర్సన్లు(ఆర్పీ) బోధనపై అవగాహన కల్పిస్తారు. టీఎల్‌ఎం తయారీపై శిక్షణ ఇస్తారు. గతంలో కార్యక్రమాల నిర్వహణకు రూ.25 వేలు చొప్పున నిధులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఏడాదికి రూ.లక్ష ఇస్తున్నారు. తొలి విడతగా రూ.28,700 విడుదల చేశారు. వీటితో అవసరమైన పరికరాలు కొనుగోలు చేస్తారు.

ఛైర్మన్‌దే బాధ్యత

సముదాయ ఛైర్మన్ విధిగా ఆయా పరిధిలో ఉన్న పాఠశాలలను సందర్శించాలి. సమస్యలుంటే పరిష్కరించాలి. కొత్తగా ప్రతి కాంప్లెక్సుకు ఇద్దరు మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులను(ఎంటీఎస్) కేటాయించారు. టీచర్లు లేని పాఠశాలలకు వారిని పంపించాలి. సమగ్ర శిక్షా ఏపీసీ తేజేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల మెరుగు కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు.

లేఖ ఉంటే ఇచ్చేయ్.. లేకుంటే వదిలేయ్!

బదిలీల్లో సిఫార్సులపై ఫిర్యాదుల వెల్లువ

● సీతానగరం మండలానికి చెందిన ఓ యువతి బొబ్బిలి మండలంలో పనిచేస్తోంది. ఆమె భర్త బొబ్బిలిలో ప్రభుత్వ ఉద్యోగం చేయడంతో స్పౌజ్ కోటాలో కోమటిపల్లి, మెట్టవలస, బూర్జవలస ప్రదేశాలను ఎంచుకున్నారు. అలజంగి, పెంట సచివాలయాల్లోనూ ఖాళీలున్నాయి. ఇవేవీ ఇవ్వకుండా పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేటకు స్థానచలనం చేశారు. సీనియార్టీ, స్పౌజ్ కేటగిరీలను పరిగణనలోకి తీసుకోలేదు. ఆమె కన్నా సీనియార్టీ తక్కువున్న ఇద్దరిని అలజంగి, పెంట కార్యాలయాలకు పంపించారు.

ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సచివాలయాల బదిలీల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేతల సిఫార్సులు, లేఖలకే అధికారులు ప్రాధాన్యం ఇచ్చారని, కేటగిరీలను పట్టించుకోకుండా నచ్చిన ప్రాంతాలకు పంపించారని ఇటీవల పలువురు ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. గురువారం కొందరు మహిళా డిజిటల్ అసిస్టెంట్లు న్యాయం చేయాలని కోరుతూ జేసీ సేధు మాధవన్ దగ్గర ఆవేదన వినిపించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు సొంత మండలం ఇవ్వకూడదు. అంధులు, మానసిక, శారీరక దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందినవారికి తొలుత ప్రాధాన్యమిచ్చి దగ్గర కార్యాలయాలు కేటాయించాలి. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే పక్కపక్క సచివాలయాలు లేదా ఒకేచోట అవకాశం ఇవ్వాలి. కానీ ఉమ్మడి జిల్లాలో ఈ నిబంధనలు అమలు కాలేదు. నేతల సిఫార్సులకే అధికారులు పెద్దపీట వేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అన్ని శాఖల్లో అదే తీరు!

సర్వేశాఖలో సిఫార్సు లేఖలపై సంబంధిత అధికారులే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం గమనార్హం. పశుసంవర్ధక శాఖకు సంబంధించి సుమారు వంద మందిని సిఫార్సులు చేస్తూ ప్రజాప్రతినిధులు లేఖలు ఇచ్చినట్లు ఆ విభాగం పేర్కొంది. అన్ని శాఖల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

రిలీవ్ చేయని ఎంపీడీవోలు

హేతుబద్ధీకరణలో భాగంగా పంచాయతీశాఖలో గ్రేడ్-5 కార్యదర్శులు, పట్టు పరిశ్రమ, విద్యుత్తుశాఖ మినహా 12 శాఖల్లో బదిలీలు నిర్వహించారు. ఇందులో పురపాలక/అర్బన్ డెవలప్‌మెంట్, 11 ఇతర విభాగాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 3,815 మంది ఉద్యోగుల బదిలీలకు ప్రక్రియ చేపట్టారు. ఇప్పటివరకు 90 శాతం మంది కేటాయించిన స్థానాల్లో చేరారు. కొన్ని మండలాల్లో ఎంపీడీవోలు రిలీవ్ చేయకపోవడంతో విధుల్లో చేరని పరిస్థితి ఉంది. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, మక్కువ, సీతానగరం, వీరఘట్టం మండలాల్లో ఈ పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని సచివాలయాల అధికారిణి ఎస్.రోజారాణి తెలిపారు. నిబంధనల ఉల్లంఘన విషయం తమకు సంబంధం లేదన్నారు.

రోగులతో కిక్కిరిసిన ఆసుపత్రిలోని చిన్న పిల్లల వార్డు

పడకల్లేక.. ఇబ్బందులు పడలేక!

రోగులతో నిండిన సీతంపేట ఆసుపత్రి

ఒక్కో పడకపై ఇద్దరు, ముగ్గురు చిన్నారులకు వైద్య సేవలు

వాతావరణంలో మార్పులతో కాలానుగుణ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇటు మన్యం, అటు మైదాన ప్రాంతాల ప్రజలు మలేరియా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నారు. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. సీతంపేట ప్రాంతీయాసుపత్రి గత రెండ్రోజులుగా వివిధ రోగాలతో వచ్చేవారితో కిక్కిరిసిపోతోంది. పిల్లల వార్డులో ప్రస్తుతం 21 పడకలు ఉండగా.. 40 మందికి పైగా చిన్నారులు చికిత్స పొందుతున్నారు. సరిపడా పడకలు లేక, ఒక్కో బెడ్‌పై ఇద్దరు, ముగ్గురిని ఉంచి మరీ వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రిలో గురువారం చిన్నారులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేడి, ఉక్కపోతతో మరిన్ని అవస్థలు ఎదురయ్యాయి. వివిధ జ్వరాలు, ఒళ్లు నొప్పులు, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో ఎక్కువమంది ఆసుపత్రిలో చేరుతున్నారని పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు చెప్పారు. డిశ్ఛార్జి అయ్యేవారి కంటే చేరే వారిసంఖ్య ఎక్కువగా ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు.

– న్యూస్‌టుడే, సీతంపేట

మార్గదర్శులను గుర్తించాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్ గురువారం జిల్లా కలెక్టర్లు, అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. పీ-4, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, ప్రజా స్పందన, ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమాలపై సమీక్షించారు. నిరుపేదలకు సహకరించేలా మార్గదర్శులను గుర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయ సముదాయాలు, ఆవరణలను అలోహ రహితంగా మార్చాలన్నారు. జిల్లాలో ఈ నెల 30 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, ట్యాంకుల శుభ్రత, నీటి పరీక్షలపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వివరించారు. మలేరియా నియంత్రణ, దోమల నివారణ చర్యల గురించి తెలియజేశారు.

యూరియా బాధలు.. బారులు

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం రైతు సేవా కేంద్రం వద్ద ఎరువుల కోసం రైతులు గురువారం బారులుదీరారు. ఆధార్ కార్డుపై ఒక్కొక్కరికి ఒక యూరియా బస్తా సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించడంతో రైతు కుటుంబాలకు చెందిన మహిళలు, పెద్దలు ఆధార్ కార్డులతో కేంద్రాలకు భారీగా చేరుకున్నారు. వరుసలో నిల్చొని యూరియా తీసుకెళ్లారు. నారుమడులకు ఎకరాకు నాలుగైదు కిలోలు సరిపోతుండగా, తర్వాత ఎరువు దొరకదనే ఆందోళనతో కొందరు ముందుగా నిల్వ ఉంచుకునేందుకు అధికంగా తీసుకుంటున్నారు. ఇదే అదనుగా కొందరు దళారులు భూముల్లేని వ్యక్తులను వరుసలో నిలబెట్టి యూరియాను పక్కదారి పట్టించారని ఆరోపణలు వచ్చాయి. విషయాన్ని ఏవో సౌజన్య వద్ద ప్రస్తావించగా ఇక్కడి ఆర్‌ఎస్‌కేకు వచ్చిన 20 టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. అవసరం కంటే ఎక్కువ మోతాదులో రైతులు వాడుతుండడంతో ఇబ్బంది ఎదురవుతోందన్నారు.

గిరిజన ప్రాంత ఉద్యోగ చట్టం అవసరం

సంచాలకుల దృష్టికి సమస్యలు

మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ సంస్థ డైరెక్టర్ సదాభార్గవి, చిత్రంలో అధికారులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు వంద శాతం షెడ్యూల్డు ప్రాంత గిరిజనులకే ఇచ్చేలా 2000లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ అవకాశాలు, గిరిజనుల అభిప్రాయాల సేకరణకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.సదాభార్గవి పేర్కొన్నారు. పార్వతీపురంలో గిరిజన, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులతో గురువారం ఆమె చర్చించారు. జీవో3 రద్దుకు దారి తీసిన పరిస్థితులను గి.సం.శాఖ న్యాయ సలహాదారు త్రినాథరావు వివరించారు.

నాయకుల సూచనలు ఇవీ..

◆ జీవో 3లో పేర్కొన్నట్లు 100 శాతం కాకపోయినా 50 శాతమైనా ఉద్యోగాలు కల్పించాలి. ◆ ప్రభుత్వం తీసుకువచ్చే ప్రత్యామ్నాయాలకు న్యాయసంబంధ ఇబ్బందులు రాకుండా గిరిజన ప్రాంత ఉద్యోగ చట్టం తీసుకురావాలి. ◆ కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఉన్నందున రాజ్యాంగ సవరణ ద్వారా జీవో 3లోని అంశాలు అమలు చేయాలి. ◆ ఏజెన్సీ ప్రాంతాన్ని నిర్ణయించే అధికారం ఎవరికి ఉంది? అసలు ఏది ఏజెన్సీ ప్రాంతం? వంటి సందేహాలు నివృత్తి చేయాలి. ◆ గిరిజనేతరుల ఇళ్లకు పొజిషన్ పత్రాలు గిరిజన ప్రాంతంలో ఇస్తున్నారు.. దీనిపై చర్యలు చేపట్టాలి. ◆ గిరిజనుల భాషలో ప్రాథమిక విద్య అందించేలా గిరిజనులకే ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యేలు నిమ్మక జయరాజు, కోలక లక్ష్మణమూర్తి, ఏజెన్సీ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు అమర్నాథ్, ఏజేఏసీ ఛైర్మన్ ఎన్.ధర్మారావు, విప్లవకుమార్ తదితరులు కోరారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సదాభార్గవి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీవో మురళీధర్ ఉన్నారు.

పురలో సమస్యల పాలన!

వేలాడుతున్న విద్యుత్తు తీగలు

అన్నం ఉడికిందో లేదో చెప్పడానికి ఒక మెతుకు చూస్తే చాలు అన్నట్లు సాలూరు పట్టణ ప్రజల కష్టాలు ఏ మేరకు ఉన్నాయో చెప్పాలంటే పుర కార్యాలయంలో తిష్ఠ వేసిన సమస్యలే నిదర్శనం. వైకాపా పాలకవర్గం ఏర్పాటైన తర్వాత వాస్తు పేరుతో కౌన్సిల్ హాలు, కమిషనర్, ఛైర్‌పర్సన్ ఛాంబర్ చేర్పులు మార్పులు చేశారు. దీనికి సుమారు రూ.20 లక్షలు ఖర్చు చేశారు. పనుల్లో నాణ్యత లోపం కారణంగా ఏడాదికే సీలింగ్ కూలిపోయింది. అధికారులు, సిబ్బంది కోసం నిర్మించిన మరుగుదొడ్లు తొలగించారు. కమిషనర్ ఛాంబరులో కూడా టాయిలెట్ లేదు. మహిళా ఉద్యోగుల మరుగుదొడ్ల తలుపులు, నీటి పైపులు పాడయ్యాయి. కంప్యూటర్లు మరమ్మతులకు గురయ్యాయి. అధికారుల ఛాంబర్లకు చెదలు పట్టాయి. చినుకుపడితే కార్యాలయం కారిపోతోంది. సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పేరుకే ఈ-ఆఫీసు.. విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కార్యాలయంలో సమస్యలే పరిష్కారం కావడం లేదంటే పట్టణంలో పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో చెప్పనవసరం లేదు. సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేశామని, పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదని కమిషనర్ బీవీ ప్రసాద్ తెలిపారు.

పాడైన మరుగుదొడ్ల తలుపు

– న్యూస్‌టుడే, సాలూరు

(c) eenadu

ఆనందం మూడింతలు

ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక

ఎల్.శిరీష

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని నాయుడుకాలనీకి చెందిన ఎల్.శిరీష ఒకేసారి మూడు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎస్బీఐ పీవో, క్లర్క్, కెనరా బ్యాంకు క్లర్క్ ఉద్యోగాలు సాధించారు. ఎస్బీఐ పీవో ఉద్యోగం ఎంచుకుని తిరుపతిలో శిక్షణలో చేరారు. తండ్రి కూర్మినాయుడు ఉపాధ్యాయుడు, తల్లి కమల గృహిణి. తమ కుమార్తె కష్టానికి ప్రతిఫలం దక్కిందన్నారు.

యువత కోసమే భూములిచ్చారు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: స్థానిక యువతకు ఉద్యోగాలు రావాలన్న ఉద్దేశంతోనే జిందాల్ పరిశ్రమకు రైతులు పెద్దఎత్తున భూములు ఇచ్చారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు పరిశ్రమ ప్రారంభించకపోవగా.. పరిహారం చెల్లించకుండా ఆ సంస్థ మోసం చేసిందన్నారు. యువతపై కేసులు పెట్టవద్దని పోలీసులను కోరారు.

మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

వ్యవసాయ విభాగం: ఉమ్మడి జిల్లాలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. చీపురుపల్లి- రేగన రమాదేవి, మెరకముడిదాం- టి.చంద్రశేఖర్, పూసపాటిరేగ- గేదెల గాయత్రి, పార్వతీపురం మార్కెట్ కమిటీకి గొట్టాపు గౌరిని ఎంపిక చేశారు.

సినిమాతో సామాజిక చైతన్యం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: సామాజిక చైతన్యమే లక్ష్యంగా తాను సినిమాలు తీస్తున్నట్లు ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. గురువారం పార్వతీపురంలోని ఎస్వీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాను నటించిన 'యూనివర్సిటీ(పేపర్‌లీక్)' సినిమా ప్రచారంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సందేశం ఇచ్చేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చూడాలని కోరారు. తెలుగు భాషా ప్రావీణ్యం, ప్రాధాన్యాన్ని రచయిత, కవి గంటేడ గౌరునాయుడు వివరించారు. ప్రిన్సిపల్ డా.సి.హెచ్.చలపతిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సినీనటుడు ఆర్.నారాయణమూర్తి, చిత్రంలో గంటేడ గౌరునాయుడు తదితరులు

ఉపాధితో సాగు.. ఉత్పత్తులు బాగు

మరుపల్లిలో గతేడాది ఉపాధి హామీ పథకం కింద రైతు సత్యనారాయణ అరెకరాలో డ్రాగన్ పంట వేశారు. గడిచిన నెల రోజులుగా పండ్లు అందుతున్నాయని, ఇప్పటికి 150 కిలోల మేర విక్రయించినట్లు చెప్పారు.

గజపతినగరం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి రైతులకు అండగా ఉంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఏడాది కాలంలో రైతులు వాటి ఫలాలను పొందుతున్నారు. గజపతినగరం మండలంలో గతేడాది అన్నదాతలు వేసిన పంటలు ఉత్పత్తులను ఇస్తుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 18 రకాల పండ్ల తోటల పెంపకానికి గానూ ప్రభుత్వం ఏడాదికి రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు అందిస్తోంది. మొక్కల కొనుగోలు, గోతులు తవ్వేందుకు కూలి, ఇతర చెల్లింపులకు ఉపాధి నిధులు ఇస్తోంది. సన్న, చిన్నకారు రైతులు భూ హక్కు పత్రం అందిస్తే జాబ్‌కార్డు ఆధారంగా పథకానికి అర్హత పొందొచ్చు. ఇప్పటికే మరుపల్లి, కొత్తబగ్గాం, చిట్టాయవలస, మద్రివలస తదితర ప్రాంతాల్లో పండ్ల తోటలున్నాయి. దాదాపు 100 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. జామ, డ్రాగన్, మామిడి, జీడి మామిడి, సపోటా తదితర మొక్కలను వేసుకోవచ్చు. ఈఏడాది కొత్తగా శ్రీరంగరాజపురంలో ఓ రైతు ఎకరా మేర తైవాన్ జామ మొక్కలు నాటారు. మరో ఆరుగురు డ్రాగన్ పంట వేసేందుకు సుముఖత చూపుతున్నారు. గజపతినగరం మండలంలో మరో 100 ఎకరాల్లో పండించేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. నీటి సదుపాయానికి గానూ కుంటలు సైతం తవ్వుకోవచ్చని, సకాలంలో నిధులు వస్తున్నాయని ఉపాధి పథకం ఏపీవో కృష్ణవేణి తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చిట్టాయవలసలో కాయలతో తైవాన్ జామ మొక్క

కళ్లే దీపాలు.. కాళ్లే స్తంభాలు

పార్వతీపురం జిల్లా కేంద్రంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. జిల్లా ఆసుపత్రి నుంచి బెలగాం మైదానం వీధికి వెళ్లే మార్గంలో రాత్రి వేళల్లో అంధకారం అలుముకుంటోంది. కేసులకు వచ్చి, వెళ్లే సిబ్బంది భయపడుతున్నారు. ఈ మార్గంలోనే గ్రామీణ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయం ఉన్నాయి. పరిశీలించి, కొత్త దీపాలు వేయామని పురపాలక డీఈఈ శ్రీనివాసరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

అర చేతిలో వ్యవసాయ విద్య

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

వ్యవసాయం, అనుబంధ రంగాలపై మీకు ఆసక్తి ఉందా.. పుట్టగొడుగులు, చిరుధాన్యాలు, తేనెటీగలు పెంచాలని ఉన్నా మెలకువలు తెలియడం లేదా..? మీ కోసమే ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం కొత్త కోర్సులు తీసుకొచ్చింది. ఇంటి వద్ద ఉంటూనే ఆన్‌లైన్లో తరగతులకు హాజరై పరిజ్ఞానం పెంచుకోవచ్చు. వ్యవసాయ విద్యను రైతులు, మహిళలు, యువత, ఆసక్తి ఉన్న అందరికీ అందించాలనే ఉద్దేశంతో దూర విద్య కేంద్రాన్ని ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ప్రారంభించింది. వ్యవసాయంలో నైపుణ్యం పెంచుకోవాలని అనుకున్నవారికి ఇదో చక్కటి అవకాశం.

ప్రారంభం కానున్న కోర్సుల వివరాలు..

కోర్సు	సమయం
సేంద్రియ వ్యవసాయం	జులై-సెప్టెంబరు
మిద్దె తోటల పెంపకం	జులై-సెప్టెంబరు
పుట్టగొడుగుల పెంపకం	జులై- సెప్టెంబరు
జీవన ఎరువులు	సెప్టెంబరు- నవంబరు
తేనెటీగల పెంపకం	సెప్టెంబరు- నవంబరు
పట్టుపురుగుల పెంపకం	నవంబరు- జనవరి
చిరుధాన్యాలు	నవంబరు- జనవరి
వర్మీకంపోస్టు, సేంద్రియ ద్రావణాలు, కషాయాలు	జనవరి- మార్చి

అందరూ అర్హులే..

మొత్తం ఎనిమిది వారాల పాటు సర్టిఫికెట్ కోర్సులుంటాయి. తెలుగు రాయడం, చదవడం వస్తే చాలు. ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. వయో పరిమితి లేదు. ● అభ్యర్థుల వద్ద కంప్యూటర్ లేదా ఆండ్రాయిడ్ చరవాణి ఉండాలి. కోర్సుల్లో భాగంగా ఆరు ఆన్‌లైన్ తరగతులు, ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌లో అనుభవ పూర్వక, ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ● వారంలో ఒక రోజు 2-3 గంటల ఆన్‌లైన్ తరగతి ఉంటుంది. ● చివరి వారంలో జరిగే పరీక్ష రాయాలంటే 100 శాతం హాజరు తప్పనిసరి. ● విశ్వవిద్యాలయమే పాఠ్య పుస్తకాలు ఇస్తుంది. కనీసం 50 శాతం మార్కులు వస్తేనే ధ్రువపత్రం అందజేస్తారు.

ఆచార్య ఎన్జీ రంగ విశ్వవిద్యాలయం

అందుబాటులో సర్టిఫికెట్ కోర్సులు

ఇలా నమోదు చేసుకోండి..

www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు పత్రం డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి వివరాలు నింపి రూ.1,500 డీడీ, మని ఆర్డర్‌ను ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్ ఏఎన్జీఆర్ఏయూ పేరుతో గుంటూరులో చెల్లే విధంగా తీసి పంపించాలి. మరిన్ని వివరాలకు జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం లేదా 90632 19959 నంబరును సంప్రదించాలని కురుపాం కేవీకే శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు ఆరోగ్య బీమా కల్పించాలి



మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు తదితరులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మెరుగైన ఆరోగ్య బీమాను అమలు చేయాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కోరారు. అమరావతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలల్లో పాత విధానంలోనే వేళలు కొనసాగించాలని విన్నవించారు. ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనులు తగ్గించాలని, ప్రాథమిక విద్యాలయాల్లోని పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేసి, సహాయకులను యూపీ, జడ్పీల్లో సర్దుబాటు చేయాలన్నారు. కేజీబీవీలు, గురుకులాలు, గిరిజన సంక్షేమ, ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, ఎంటీఎస్ సిబ్బందికి 62 ఏళ్ల సర్వీసు ఉండేలా చూడాలన్నారు.

ఆనంద గజపతిరాజుకు నివాళులు

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పూసపాటి ఆనంద గజపతిరాజు జయంతి పురస్కరించుకుని ఆయన సతీమణి సుధా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు గురువారం విజయనగరంలోని స్మృతివనం వద్ద నివాళులర్పించారు. అనంతరం కోట కూడలిలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రేమ సమాజంలో వృద్ధులకు దుప్పట్లు, రొట్టెలు అందజేశారు. ● ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆనంద గజపతిరాజు పేరు పెట్టాలని పీవీజీ రాజు కళావేదిక అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ కోరారు. వేదిక సభ్యులతో కలిసి నివాళులర్పించారు.

విజయనగరంలోని స్మృతివనం వద్ద సుధా గజపతిరాజు, ఊర్మిళ తదితరులు

20న రాజాంలో ఆరామ ద్రావిడ సమావేశం

కోటబొమ్మాళి: రాజాంలో ఈనెల 20న ఉత్తరాంధ్ర జిల్లాల ఆరామ ద్రావిడ సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుందని శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సుసరాపు గణపతి శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 60 ఏళ్లు పూర్తిచేసుకున్న దంపతులకు షష్టి పూర్తి ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. దంపతులంతా తమ వివరాలను విశాఖపట్నంలోని కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	93	156	166

శాస్త్రీయ దృక్పథం అవసరం

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న బాలసుబ్రహ్మణ్యం తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: శాస్త్రీయ దృక్పథంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు ఆ దిశగా ముందుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ, విద్యా రంగ నిపుణుడు, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం నగరంలోని గురజాడ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సెప్టెంబరు 13, 14వ తేదీల్లో నిర్వహించనున్న జేవీవీ 18వ రాష్ట్ర మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. విద్యారంగంలో నూతనత్వం, సైన్స్ దుర్వినియోగం, పర్యావరణ సంక్షోభం, ఆధునిక దృక్పథం అనే అంశాలపై సభల్లో చర్చిస్తామన్నారు. 400 మంది ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజగోపాల్, నాయకుడు జి.మురళీధర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.ఎన్.వెంకటరావు, రమణప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘానికి సంబంధించిన నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం విజయనగరంలోని సంఘ భవనంలో జరిగింది. పరిషత్తు అధ్యక్షుడిగా కె.ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వి.ఎ.వర్మ, ఎం.హేమలత, అసోసియేషన్ అధ్యక్షుడిగా కె.బి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి.హరిబాబు, కోశాధికారిగా ఎ.రామమూర్తి, సంయుక్త కార్యదర్శిగా పి.ఎం.రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి.ఎస్.ఎన్.మూర్తి, జి.ఎస్.విజయరాజ్, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.కృష్ణ, బి.వనిత, ఎల్.వి.ప్రసాద్, పి.వి.రమణమూర్తి ఎన్నికయ్యారు. ఎన్జీవో నగర అధ్యక్షుడు వై.ఆనంద్‌కుమార్, కె.రాజ్‌కుమార్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.మురళీ, కార్యదర్శి రాంబాబు, ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆవు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖలో ఏడీఏల బదిలీలు

వ్యవసాయ విభాగం: వ్యవసాయశాఖలో పలువురు సహాయ సంచాలకులు బదిలీ అయ్యారు. మన్యం రైతు శిక్షణ కేంద్రంలో ఏడీఏగా చేస్తున్న రాయుడు శ్రీనివాసరావు విజయనగరం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ ఏడీఏగా రానున్నారు. పార్వతీపురంలోని డీఏవో కార్యాలయ ఏడీఏ గుమ్మ వెంకట విజయకుమార్ విజయనగరం డీఏవో కార్యాలయ ఏడీఏగా నియమితులయ్యారు. గజపతినగరం ఏడీఏ కె.మహారాజన్ మన్యం రైతు శిక్షణ కేంద్రానికి, అక్కడ విధులు నిర్వహిస్తున్న దున్న భారతి విజయనగరం భూసార పరీక్షా కేంద్రానికి వెళ్లనున్నారు.

ప్రైవేటుకు తగ్గిన విద్యార్థులు

ఇంటర్‌లో రెండు విడతల ప్రవేశాలు పూర్తి

విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్‌లో రెండు విడతల ప్రవేశాల ప్రక్రియ పూర్తయింది. గతేడాదితో పోల్చితే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలకు విద్యార్థులు తగ్గుముఖం పట్టారు. ప్రభుత్వ యాజమాన్యాల్లో పెద్దగా మార్పు లేదని అధికారులు చెబుతున్నారు. గతేడాది ప్రైవేటు విద్యాలయాల్లో 15,631 మంది చేరగా.. ఈ సారి 13,988 మందే ముందుకొచ్చారు. జేఈఈ, నీట్, ఏపీఈఏపీసెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఇతర జిల్లాలకు వెళ్లినట్లు తెలుస్తోంది. కొందరు ఐటీఐ, డిప్లొమా, ఐఐఐటీల్లో చేరి ఉండొచ్చని భావిస్తున్నారు.

జిల్లాలో చేరికలు ఇలా..

యాజమాన్యం	ప్రవేశాలు
ప్రభుత్వ	2,482
ప్రైవేటు	13,988
కేజీబీవీ	947
ఆదర్శ	1074
సాంఘిక సంక్షేమం	339
గురుకులాలు	88
ఎంజేపీ	103

ఇంకా కొరతే.. జిల్లా వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని యాజమాన్యాల్లో 19,021 మంది ప్రవేశాలు పొందారు. గతేడాదిలో 20,903 మంది చేరారు. ఇంకా 1882 మంది విద్యార్థుల కొరత కనిపిస్తోంది. ప్రభుత్వ విద్యలో స్వల్ప వ్యత్యాసమే నెలకొంది. గతేడాది 2,636 మంది ఆశ్రయించగా.. ఈసారి 2,482 మంది చేరారు. కొందరు కళాశాలల్లో నమోదైనప్పటికీ ఆన్‌లైన్‌లోకి రాలేదని అధికారులు చెబుతున్నారు. సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైనందున ఇంకా వస్తారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడో విడత కౌన్సెలింగ్‌పై ఆశలు పెట్టుకున్నారు.

ప్రభుత్వ విద్యలో.. కూటమి వచ్చిన తర్వాత ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న వారికి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. గత ప్రభుత్వం నిలిపివేసిన ఈ పథకాన్ని పునరుద్ధరించింది. పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసింది. ఈ విద్యాసంవత్సరంలో ఏప్రిల్ నుంచే ప్రవేశాలు ప్రారంభించింది. నెల రోజుల పాటు బ్రిడ్జికోర్సు నిర్వహించింది. జాతీయ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మెటీరియల్‌ను అందజేసింది. పాఠశాల తరహాలోనే విద్యార్థి మిత్ర, తల్లికి వందనం పేరుతో కిట్లను అందజేశామని ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎస్.తవిటినాయుడు తెలిపారు. ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు గడువుందని చెప్పారు.

విలీన ప్రయోజనాలు అందడం లేదు

మాట్లాడుతున్న ఈయూ రాష్ట్రాధ్యక్షుడు దామోదరరావు, చిత్రంలో నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసినా ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు అన్నారు. గురువారం పార్వతీపురంలో ఉద్యోగులతో సమావేశమయ్యారు. విలీనం కాకముందు రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు అందేవని, ప్రస్తుతం ఈహెచ్ఎస్ ఆసుపత్రుల్లో సరైన సేవలందక ఏడాదికి 350 మంది మరణిస్తున్నారని ఆవేదన చెందారు. మెడికల్ అన్‌ఫిట్ సిబ్బంది ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామక బాధితులను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగులకు 24 నెలలకు సంబంధించిన ఎరియర్స్‌ను, డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రవేశ పెట్టనున్నందున ముందస్తుగా 3 వేల బస్సులు కొనుగోలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న 10 వేల పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి, విజయనగరం జోనల్ కార్యదర్శి బి.కృష్ణమూర్తి, ఏపీ ఐకాస జిల్లా అధ్యక్షుడు జి.శ్రీరామూర్తి, ఈయూ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శులు పి.సుందరరావు, జి.రవికాంత్, పార్వతీపురం, పాలకొండ, సాలూరు డిపోల ఉద్యోగులు పాల్గొన్నారు.

9 లక్షల మందితో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విజయనగరం అర్బన్: విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంబేడ్కర్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధమే లక్ష్యంగా జిల్లాలో ఈనెల మూడో శనివారం నిర్వహించనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో 9 లక్షల మందిని భాగస్వాములను చేయాలన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ దూరదృశ్య సమావేశం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

PROFESSIONAL SERVICES

DRIVERS

4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont ఆంజనేయ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రై|| లి|| విజయనగరం Ph:6301413962.

BUSINESS OFFER

Mega Business opportunity seminar no qualification needed Part / Full time opportunity work online / off line Dt: 13th July 2025 Registration & Details 9494294593.

ASTROLOGY

శ్రీగాయత్రీ జ్యోతిష్యం, గతం 25 సం||లు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జ్యోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ 5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 5, టెలీ కాలర్స్ 5, ఆఫీస్ బాయ్ 1, కారు డ్రైవరు 1, అకౌంటెంట్ 1, వంట మనిషి కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు, మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

FACULTY/ TEACHERS

బొబ్బిలిలో డిగ్రీ కాలేజ్‌లో బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అర్హత, అనుభవం గల అభ్యర్థులు కావలెను. Ph: 9008133291.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అయ్యో పాపం!

ఏడాదిలో అమ్మానాన్న దూరం

సత్యనారాయణ (పాతచిత్రం)

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మానాన్నల గారాల పట్టి ఆ బిడ్డ. అల్లారుముద్దుగా పెంచుకున్నారు. నీకే కష్టం రానివ్వం.. జీవితాంతం తోడుంటాం.. అంటూ ఆ చిన్నారికి భరోసానిచ్చారు. కొండంత ధైర్యంగా ఉన్న ఆ పసి హృదయాన్ని అమ్మ మరణవార్త ఏడాది కిందట బాధించింది. అమ్మానాన్నా.. అన్నీ నేనే నంటూ ఆ తండ్రి ఓదార్పుతో మనసు కుదుట పడుతున్న వేళ లారీ రూపంలో మృత్యువు అతన్నీ కబళించింది. తల్లిదండ్రులిద్దరూ దూరమై బిత్తరపోయిన ఆ పాపను చూసే వారి కన్నీరు ఆగడం లేదు. ఈ విషాదకర ఘటన బొబ్బిలి పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. సీఐ సతీష్ కుమార్ వివరాల ప్రకారం..

బలిజిపేట మండలం అరసాడ గ్రామానికి చెందిన వి.సత్యనారాయణ(37) బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లోని బెర్రి పరిశ్రమలో జేసీబీ ఆపరేటర్. బొబ్బిలిలో నివాసం ఉంటున్నారు. ఈయనకు పదేళ్ల కిందట నాగమణితో వివాహమైంది. తల్లిదండ్రులు సూర్యనారాయణ, మహాలక్ష్మితో పాటు తొమ్మిదేళ్ల కుమార్తె ఓషిని ఉంది. ఏడాది కిందట నాగమణి మృతిచెందడంతో పాప బాగోగులను అమ్మమ్మ చూస్తోంది. బుధవారం రాత్రి సత్యనారాయణ విధులకు వెళ్తుండగా లారీ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. దీంతో బాలిక ఒంటరైంది. సత్యనారాయణ సోదరుడు వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటస్వామి తెలిపారు.

కారు ఢీకొని ఇంటిపెద్ద దుర్మరణం

తవిటిరాజు (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్న ప్రమాదంలో గిరిజనుడు మృతిచెందిన ఘటన సీతంపేట మండలం కంబగూడ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై వై.అమ్మనరావు, స్థానికుల వివరాల ప్రకారం... చీడిమానుగూడ గ్రామానికి చెందిన ఎస్.తవిటిరాజు(51) ప్రభుత్వ పనులు చేయిస్తుండేవారు. గురువారం పి.పి.ఈతమానుగూడలో సిమెంటు కాలువ పనులు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మేస్త్రీలు, కూలీలకు భోజనాలు తీసుకొచ్చేందుకు ద్విచక్ర వాహనంపై సీతంపేట బయలుదేరారు. దారిలో కంబగూడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వాహనంతో పాటు పడిపోయారు. తలకు తీవ్రగాయం కావడంతో మృతిచెందారు. ఇతనికి భార్య సరోజని, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సరోజని హడ్డుబంగి ఎంపీటీసీ సభ్యురాలి(వైకాపా)గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వి.కళావతి సీతంపేట ఆసుపత్రికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

46 కిలోల గంజాయి స్వాధీనం

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ట్యాంక్‌బండ్ రోడ్డులో 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం వివరాలను వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పడాల్‌పూటు గ్రామానికి చెందిన చందక శ్రీను, హుకుంపేట మండలం సిమిలిగుడ పంచాయతీకి చెందిన అన్నదమ్ములు చొంపి దివాకర్, సన్యాసిరావు, కల్యాణ్, డుంబ్రిగుడ మండలం కొర్రా గ్రామ వాసి టి.కిరణ్‌కుమార్, కాకినాడ జిల్లా శంఖవరం మండలం గౌరంపేట గ్రామానికి చెందిన పి.శివ, పరమలయ్యపేట గ్రామానికి చెందిన పి.కమలాకర్ ఒడిశా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా ఒకటో పట్టణ పోలీసులకు పట్టుబడ్డారు. కాకినాడకు చేర్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రణాళిక వేశారని ఎస్పీ చెప్పారు. పోలీసుల కంట పడకుండా హెచ్చరించేందుకు చందక శ్రీను ముందు ద్విచక్ర వాహనంపై బయలు దేరాడన్నారు. ఏడుగురినీ అదుపులోకి తీసుకున్నామని, సరకుతో పాటు ఆటో, బైక్, అయిదు చరవాణులు, రూ.8 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ చౌదరి, ఎస్సైలు సురేంద్ర నాయుడు, డి.రామ్ గణేష్‌ను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత అధికారి మృతి

బంగారు నాయుడు (పాతచిత్రం)

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ విశ్రాంత అధికారి దుర్మరణం చెందిన ఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. కామాక్షినగర్‌కు చెందిన ఎన్.బంగారునాయుడు(63) నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంటుగా పనిచేసి ఏడాది కిందట ఉద్యోగ విరమణ పొందారు. గురువారం రాత్రి వ్యక్తిగత పనిమీద ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లగా కలెక్టరేట్ సమీపంలో కర్రల లోడుతో వెళ్తున్న ఓ లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈక్రమంలో లారీ చక్రాలు తల మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. లారీ చోదకుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ సీఐ ఆర్‌వీఆర్‌కే.చౌదరి తెలిపారు.

చోరీ కేసులో 21 నెలల జైలు

డెంకాడ, న్యూస్‌టుడే: దొంగతనం కేసులో ఓ నిందితునికి 21 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసరావు గురువారం తీర్పు వెల్లడించారు. డెంకాడ ఎస్సై ఎ.సన్యాసినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. డెంకాడ మండలం అక్కివరం గ్రామానికి చెందిన నడిపల్లి రాజినాయుడు 2021 నవంబరు 21న తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చారు. ఈక్రమంలో ఇంట్లో బీరువాలోని రూ.1,03,000, ఏడు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని డెంకాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై పద్మావతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయగా.. విశాఖపట్నం ఎంవీపీ కాలనీ ప్రాంతానికి చెందిన ఎం.సూరిబాబుపై నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని ఎస్సై తెలిపారు.

ఫోన్ చేసి దొరికిపోయాడు!

విజయవాడ నేరవార్తలు: గవర్నర్‌పేటలో కార్మికులను హతమార్చి పారిపోయిన నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. హత్య చేసిన తర్వాత రైలులో సికింద్రాబాద్ పారిపోయాడు. అనంతరం తన మిత్రుడికి ఫోన్ చేయగా.. దాని ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయనగరానికి చెందిన వెంకటనారాయణతో పాటు కిషోర్, రాజు ఒకే గదిలో ఉండేవారు. గొడవల కారణంగా కిషోర్ ఇద్దరినీ చంపేశాడని పోలీసులు తేల్చారు.

(c) eenadu

మురుగుతో ముప్పుతిప్పలు

కురుపాం మండల కేంద్రంలోని వంగర వీధిలో కాలువలు లేకపోవడంతో మురుగు రహదారిపై పారుతోంది. ఇక్కడే తాగునీటి కుళాయి పైపులు ఉండటంతో దుర్వాసనతో పాటు నీరు కలుషితం అయ్యే ప్రమాదముందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. కుళాయి వద్ద సిమెంటు దిమ్మె ఏర్పాటు చేయాలని, కాలువ నిర్మించాలని కోరుతున్నారు. మురుగు తొలగించి, కాలువ, దిమ్మెను నిర్మిస్తామని ఈవో సురేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

గుంత.. ప్రయాణానికి చింత

పాలకొండ- కొత్తూరు ప్రధాన రహదారిలో సింగన్నవలస కూడలి సమీపంలో ఏర్పడిన గుంతతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడటంతో నీరు చేరి రోజురోజుకీ విస్తరిస్తోంది. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణాలు సాగించే ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డును పరిశీలించి బాగు చేసేలా చూస్తామని ఏఈ దేవీవరప్రసాద్ తెలిపారు.
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

లీకుల నీరు.. వృథా తీరు

పార్వతీపురంలోని కొత్తవలస నవదుర్గ ఆలయం ఎదురుగా పట్టణంలోని రిజర్వాయర్లకు నీటిని పంపింగ్ చేసే ప్రధాన పైపులైను వద్ద కొన్ని రోజులుగా నీరు లీకై వృథాగా పోతోంది. జగన్నాథపురం, పుర కార్యాలయం, బెలగాం పథకాల నుంచి కుళాయిలకు విడుదలయ్యే నీరు ఇక్కడ కాలువలో చేరుతోంది. విషయం ఏఈ అప్పారావు దృష్టికి తీసుకువెళ్లగా.. ప్రధాన పైపులైనులో లీకులను అరికట్టామని, వీధుల్లోనూ దశలవారీగా చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలిక

అధ్వాన దారిలో అవస్థలు

బలిజిపేట బస్టాండు రహదారి గోతులతో అధ్వానంగా మారింది. చిన్న వర్షం కురిసినా గుంతల్లో నీరు చేరి బురదగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగుచేసి నీరు కాలువల్లోకి వెళ్లేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. విషయం ర.భ.శాఖ ఏఈ రామ్మోహనరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

చిన్నారుల భవిత భద్రమేనా..?

పార్వతీపురం మండలంలోని పెద బొండపల్లి1 అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ కొత్త భవన నిర్మాణం సగంలో ఆగిపోయింది. దీంతో పాత గదిలోనే చిన్నారులకు తరగతులు నిర్వహిస్తున్నారు. చిన్న వర్షం కురిసినా నీరు కారిపోయి సరకులు తడుస్తున్నాయి. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. విషయం సీడీపీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? గోచెక్క గ్రామానికి వెళ్లే రోడ్డు పాడైంది. బురద, గోతులతో రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - **రాజయ్య, గోచెక్క** ★ క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బాగు చేయాలని కార్యదర్శికి సూచిస్తాం. - **పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? బీకేపురంలో ఇంటింటి కుళాయిల పైపుల చుట్టూ ప్లాస్టిక్ పైపులు అమర్చినా ఖాళీల్లో కాంక్రీటు వేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - **ధనుంజయనాయుడు** ★ 2 రోజుల్లో పనులు చేయిస్తాం. - **పవన్‌కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

? ఉదయపురం నుంచి కలిగొట్టు మీదుగా గుమ్మలక్ష్మీపురం వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. - **రామకృష్ణ** ★ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. - **అప్పారావు, ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కాలువలకు మహర్దశ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే

ఖరీఫ్‌లో పూర్తిస్థాయిలో పంట భూములకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించింది. గత వైకాపా పాలనలో అయిదేళ్లలో నీటి పారుదల శాఖకు నిధులు సక్రమంగా మంజూరు కాకపోవడంతో కాలువల అభివృద్ధిని వదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవల నిధులు కేటాయించడంతో పనులకు శ్రీకారం చుట్టారు.

రూ.39 లక్షలతో అభివృద్ధి పనులు

చింతలబెలగాం వద్ద బాగు చేసిన కాలువ

17 వేల ఎకరాలకు..

మండలంలో ఉన్న అతిపెద్ద సాగునీటి వనరు వట్టిగెడ్డ జలాశయం. దీని కింద ఖరీఫ్‌లో జియ్యమ్మవలస, కురుపాం, గరుగుబిల్లి మండలాల్లోని సుమారు 17 వేల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. కొన్నాళ్లుగా నిధులు మంజూరు కాకపోవడంతో కాలువల నిర్వహణను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఎక్కడికక్కడ తుప్పలు పెరిగిపోయాయి. కేవలం 10 వేల ఎకరాలకు మాత్రమే ఏటా సాగునీరు అందేది. దీంతో మిగిలిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.

ఈ ప్రాంతాల్లో నిర్వహణ..

వట్టిగెడ్డ పరిధిలోని నీటి సంఘాలకు ప్రభుత్వం రూ.39 లక్షలు కేటాయించి, మంజూరు చేసింది. దీంతో అధికారులు, నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. వట్టిగెడ్డ కుడి, ఎడమ ప్రధాన కాలువలకు అనుబంధంగా 14 చిన్న కాలువలు అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో శిఖబడి, జియ్యమ్మవలస, పిప్పలభద్ర, దత్తివలస, గౌరీపురం, గిజబ, తోటపల్లి, కుదమ, గవరమ్మపేట, నీచుకువలస, అంకవరం, ఇటిక, అగ్రహారంతో పాటు ఆరు, మూడు, ఒకటో డిస్ట్రిబ్యూటరీలు, ఆరో బ్రాంచి కాలువలు ఉన్నాయి.

పూర్తిస్థాయిలో సాగునీరిస్తాం..

వట్టిగెడ్డ కుడి, ఎడమ కాలువల పరిధిలో ఉన్న పిల్ల కాలువలను శుభ్రం చేయనున్నారు. డిస్ట్రిబ్యూటరీల్లో సిల్ట్, పూడిక, తుప్పలు తొలగించనున్నారు. ఇప్పటికే పలుచోట్ల పనులు ప్రారంభించామని కురుపాం జలవనరుల శాఖ డీఈ రవికుమార్ తెలిపారు. అన్ని కాలువలను శుభ్రం చేసి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామన్నారు.

పూడిక తొలగింపు

సీతానగరం, న్యూస్‌టుడే: గుచ్చిమి పంచాయతీ పరిధిలోని కాలువలు పూడికతో నిండి పోయాయని గత నెల 26న వార్త ప్రచురితమైంది. సర్పంచి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో పూడిక తీత పనులు చేపట్టారు. ★ **పార్వతీపురం గ్రామీణం:** పుట్టూరు సమీపంలోని సాకిగెడ్డ వంతెన పైపులకు అడ్డంగా చెత్త, మొక్కలు నిల్వ ఉన్నాయి. దీంతో వరద ప్రవాహానికి అంతరాయం ఏర్పడింది. ఈనెల 3న వార్త ప్రచురితమవగా ర.భ.శాఖ అధికారులు స్పందించి చెత్త తొలగించారు.

స్పందనకు వందనం

రూ.25 లక్షలతో ప్రతిపాదనలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్ఎన్‌పురం మలుపులో ప్రమాద స్థితిలో ఉన్న ఖానా పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇక్కడ మలుపులో ఖానా పాడైందని ఈనాడులో ఈనెల 17న చిత్రవార్త ప్రచురితమైంది. పీఆర్ డీఈఈ సంజీవరావు ఆదేశంతో జేఈ శ్రీనివాస్ బృందం, సర్పంచి ప్రవీణ్‌కుమార్ ఖానాను పరిశీలించారు. గట్టు, ఖానా నిర్మాణాలకు రూ.25 లక్షలతో ప్రతిపాదించినట్లు శ్రీనివాస్ తెలిపారు. త్వరలో పనులు చేపడతామన్నారు.

ఇక సాఫీగా సాగునీటి ప్రవాహం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వరహాలు గెడ్డలో పూడిక పేరుకుపోయింది. దీంతో వర్షం పడితే పలు కాలనీలు ముంపునకు గురవుతాయని ఇటీవల ఈనాడులో చిత్రవార్త ప్రచురితమైంది. కమిషనరు వెంకటేశ్వర్లు, డీఈఈ శ్రీనివాసరాజు స్పందించి పూడిక తొలగింపు పనులు చేపట్టారు.

గిరిజన క్రీడాపోటీల నిర్వహణకు వినతి

సదాభార్గవికి వినతిపత్రం ఇస్తున్న పీడీలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఏటా క్రీడా పోటీలు నిర్వహించాలని ఆ సంస్థ సంచాలకులు సదాభార్గవిని పీడీలు కోరారు. గురువారం ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఏటా జరుగుతున్నాయని, రాష్ట్రంలోనూ చర్యలు చేపట్టాలన్నారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధిలోని క్రీడా శిక్షకులు, పీడీలు జాకబ్, వాసుదేవరావు నాయుడు ఉన్నారు. ★ సీఆర్టీల స్థానాల్లో ఎవరినీ నియమించవద్దని యూటీఎఫ్ నాయకులు కోరారు. భాషా వాలంటీర్ల వేతనాలు పెంచాలన్నారు.

సాలూరును ఆదర్శంగా నిలపాలి: మంత్రి

అధికారులతో చర్చిస్తున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధిలో సాలూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి సూచించారు. గురువారం తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. బంజరు, పోడు భూమి సాగుచేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని, అభ్యంతరాల్లేని ప్రభుత్వ స్థలంలో 2019 అక్టోబరు 14 నాటికి ఇళ్లు నిర్మించుకున్న పేదలకు హక్కులు కల్పించేలా చూడాలని తహసీల్దార్లను ఆదేశించారు. వ్యవసాయాధారిత యూనిట్లు, చిన్న పరిశ్రమల ఏర్పాటుతో యువతకు తోడ్పాటు అందించాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎం.సూర్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

అగ్నిమాపక భవనం నిర్మాణానికి శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

పాలకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. గురువారం పాలకొండలో అగ్నిమాపకశాఖ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పాత భవనం శిథిలమై దశాబ్దాలు గడిచినా కొత్తది ఏర్పాటు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం రూ.1.34 కోట్లు మంజూరు చేసిందన్నారు. జిల్లా అగ్నిమాపకశాఖాధికారి పి.సింహాచలం, స్థానిక అధికారి సర్వేశ్వరరావు, ఎంపీపీ బి.భాను, ఏఎంసీ ఛైర్మన్ బి.సంధ్యారాణి, నాయకులు అప్పలనాయుడు, కొండలరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

సీతానగరం: మరిపివలసలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ గురువారంతో ముగిసింది. పాఠశాల నాయకత్వ లక్షణాల అభివృద్ధిపై జిల్లా వ్యాప్తంగా 250 మంది ఉపాధ్యాయులకు 4 రోజుల పాటు శిక్షణ ఇచ్చామని కోర్సు డైరెక్టరు వెంకటరమణ తెలిపారు. వచ్చే వారం రెండో విడత శిక్షణ ఉంటుందన్నారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి

కరపత్రం అందిస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, టి.జగదీశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మొండెంఖల్లులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. తెదేపా మండల కన్వీనర్ కె.కొండయ్య, నాయకులు రంజిత్ కుమార్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కృషి, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఈవో నాగేశ్వరరావు సూచించారు. గుమ్మలక్ష్మీపురం కేజీబీవీని గురువారం సందర్శించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరుగుతున్న పరీక్షల తీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సకాలంలో పాఠ్యాంశాలు బోధించాలని అధ్యాపకులకు సూచించారు. ప్రిన్సిపల్ శ్రీరంజని, సిబ్బంది ఉన్నారు.

19 నుంచి ఆందోళన కార్యక్రమాలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అద్దె బస్సుల డ్రైవర్ల సమస్యల పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని ఆ సంఘాధ్యక్షుడు కేవీ చారి అన్నారు. గురువారం పార్వతీపురంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చర్చలకు అద్దె బస్సుల యజమానులు, ఆర్టీసీ అధికారులు రావాలన్నారు. కార్మిక కమిషన్ దృష్టికి ప్రతి విషయం తీసుకెళ్లాలన్నారు. యజమానులు మొండిగా వ్యవహరిస్తే ఈనెల 19 నుంచి ఆందోళన చేస్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలో శుక్రవారం విద్యుత్తు నిర్వహణ పనులు చేపడుతున్నట్లు ఈఈ గోపాలరావునాయుడు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా ఉండదన్నారు. ★ **సాలూరు, పాచిపెంట:** విద్యుత్తు ఉపకేంద్రాల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు సాలూరు పట్టణంలో సరఫరా ఉండదని ఈఈ కె.గోపాలరావునాయుడు తెలిపారు. ★ పాచిపెంట మండలంలోని గురివినాయుడుపేట, మోసూరు, మాతుమూరు, వేటగానివలసలో విద్యుత్తు ఉండదని డీఈఈ గోపాలరావు, జేఈ సింహాచలం తెలిపారు. ★ **పాలకొండ గ్రామీణం, భామిని:** నవగాం ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు, భామిని మండలంలోని గురండి ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ విష్ణుమూర్తి, ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ★ **జియ్యమ్మవలస, బలిజిపేట:** చినకుదమ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు, బలిజిపేట మండలంలోని చిలకలపల్లి ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈలు శంకరరావు, సింహాచలం తెలిపారు.

వివాహిత అదృశ్యం

పాలకొండ, గ్రామీణం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత ఈ నెల 10 నుంచి కనిపించడం లేదని భర్త ఆనంద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రయోగమూర్తి తెలిపారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలని వినతి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని కరాసవలస కేజీబీవీ ప్రత్యేకాధికారిణిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్.మురళీమోహనరావు, విజయగౌరి కోరారు. గురువారం ఇన్‌ఛార్జి డీఈవో రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

అభ్యంతరాలు చెప్పండి

పాలకొండ: పాలకొండకు సంబంధించి మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలుంటే ప్రజలు తెలపాలని కమిషనర్ రత్నరాజ్ కోరారు. గురువారం మాస్టర్‌ప్లాన్ చివరి ముసాయిదా విడుదల చేశారు. 14 గ్రామాలను కలుపుతూ ప్రణాళిక సిద్ధం చేసినట్లు కమిషనర్ చెప్పారు.

విముక్తి కల్పించండి

సీతంపేట: ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం డిమాండు చేశారు. ఉపాధ్యాయులను తరగతులకు దూరం చేసేలా కార్యక్రమాలు పాఠశాలల్లో అమలు చేయడం తగదని పేర్కొన్నారు.

చినబుడ్డిడిలో నవోదయం

జియ్యమ్మవలస, కురుపాం గ్రామీణం: నాటుసారా నిర్మూలనలో భాగంగా చినబుడ్డిడిలో నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు, ఎస్సై రాజశేఖర్, దత్తత అధికారి నరేంద్ర కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రుణాలు జమచేయాలి

వీరఘట్టం: స్వయం సహాయక సంఘాల మహిళలు వాడుతున్న వివిధ రుణాలు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి అన్నారు. ఐకేపీ కార్యాలయంలో గురువారం కార్యవర్గ సభ్యులతో సమావేశమై కార్యక్రమాలపై సూచనలు చేశారు.

వ్యాన్ అదుపుతప్పి పది మందికి గాయాలు?

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: వ్యాను అదుపుతప్పి పొలాల్లోకి వెళ్లడంతో పలువురికి గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం నుంచి మూడు వ్యాన్లలో పలువురు బయలుదేరి రాయగడ వెళ్తున్నారు. ముందు వెళ్తున్న వాహనం స్టీరింగ్ రాడ్డు విరిగిపోవడంతో రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొని పొలాల్లోకి వెళ్లిపోయింది. దీనిలో ఉన్న పది మందికి గాయాలైనట్లు తెలుస్తోంది. వెనుక వస్తున్న రెండు వాహనాల్లోని వారు సాయం అందించారు. విషయం గరుగుబిల్లి ఎస్సై రమేష్‌నాయుడు వద్ద ప్రస్తావించగా. తమకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

ఆటో ఢీకొని భార్యాభర్తలు..

పాలకొండ, గ్రామీణం: తంపటాపల్లి కూడలి సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు కె.భారతి, భూషణరావు గాయపడినట్లు ఎస్సై ప్రయోగమూర్తి తెలిపారు. తంపటాపల్లికి చెందిన వీరు వీరఘట్టం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ముందున్న ఆటో ఒక్కసారిగా వెనక్కి తిప్పడంతో ప్రమాదం జరిగిందన్నారు. బాధితులు పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

బొలేరో టైరు పేలి యువకుడు..

సీతంపేట: పాలకొండ వైపు నుంచి వస్తున్న బొలేరో టైరు సీతంపేట సమీపంలో ప్రధాన రహదారిపై పేలింది. ఎదురుగా బైక్‌పై వస్తున్న కొత్తూరు ప్రాంతానికి చెందిన ఓ యువకుడిని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎలాంటి సమాచారం రాలేదని ఎస్సై వై.అమ్మనరావు తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, న్యూస్‌టుడే: ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని బీకే.పురం మహిళలకు ఎమ్మెల్యే విజయచంద్ర హామీ ఇచ్చారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యంనాయుడు, వేణుగోపాలనాయుడు, నాయకులు పాల్గొన్నారు. ● **పార్వతీపురం గ్రామీణం:** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నియోజకవర్గంలో వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. మూడు మండలాల క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశమై సూచనలు చేశారు. ● ఎమ్మెల్యేను బందలుప్పి పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రావణ్, సభ్యులు జె.వెంకటరమణ, సింహాచలం, పులిగుమ్మి సర్పంచి బాలారమణ, ట్రాన్స్‌కో ఎస్ఈ మల్లికార్జునరావు కలిశారు.

మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే జయకృష్ణ సూచించారు. సీతంపేట ప్రాంతీయాసుపత్రికి డెక్కన్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.13 లక్షలతో అందించిన రోగ నిర్ధారణ యంత్రంను ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఏఎంసీ అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, డీడీ అన్నాదొర, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, ఆసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోటదుర్గమ్మ ఆలయానికి వేదిక వితరణ

వేదిక అందజేస్తున్న దాతలు

పాలకొండ, న్యూస్‌టుడే: కోటదుర్గమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన వేదికను శ్రీకాకుళం పట్టణానికి చెందిన పి.హేమసుందర్, సుధారాణి, పి.మురళీకృష్ణ, ప్రభావతి దంపతులు అందజేశారు. రూ.55 వేలు విలువైన వేదికను ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో అందజేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ రామినాయుడు పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

సింగిడిలో తనిఖీలు చేస్తున్న అధికారులు

పాలకొండ, వీరఘట్టం, భామిని, సీతంపేట, న్యూస్‌టుడే: ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారి చంద్రరావు స్పష్టం చేశారు. పాలకొండలోని పలు ఎరువుల దుకాణాల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ రత్నకుమారి, ఏవోలు రవీంద్ర, ప్రసాదరావు పాల్గొన్నారు. ★ వీరఘట్టం, సీతంపేట, భామినిలోని దుకాణాల్లో విశాఖపట్నంకు చెందిన విజిలెన్సు సీఐ రమణయ్య, ఏడీఏ కె.చంద్రశేఖరరావు, ఏవోలు సౌజన్య, వాహిణి, రవీంద్ర తనిఖీలు నిర్వహించారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ శ్యాంబాబు

పాలకొండ గ్రామీణం, భామిని, సీతంపేట, పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రగ్స్‌తో బంగారు జీవితం నాశనం అవుతుందని ప్రధానాచార్యుడు డా.ఎం.శ్యాంబాబు అన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఏఎస్సై పి.సురేష్‌కుమార్, ఉప ప్రధానాచార్యులు బి.జయమణి, అధ్యాపకులు పాల్గొన్నారు. ★ భామిని ఆదర్శ పాఠశాలలో డీఎస్పీ రాంబాబు, ఎస్సై అప్పారావు, ప్రిన్సిపల్ బాబూరావు, సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఎస్సై సంజీవ్, పార్వతీపురం మండలంలోని అడారు పాఠశాలలో గ్రామీణ ఎస్సై సంతోషి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మినీ గోకులాలతో పాడి అభివృద్ధి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మినీ గోకులాలతో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని డ్వామా పీడీ రామచంద్రరావు అన్నారు. గురువారం కురుపాంలో రైతులు నిర్మించిన మినీ గోకులాల షెడ్‌లను పరిశీలించారు. జిల్లాలో 2024-25లో 972 మినీ గోకులాలు నిర్మించినట్లు చెప్పారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి, ఏపీవో బావాజీ, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ వెంకటనాయుడు ఉన్నారు.

వ్యక్తిగత విమర్శలు తగదు

మాట్లాడుతున్న మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కురుపాం నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేయలేదని ఆరోపించిన వారు చర్చకు సిద్ధమా అని మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం చినమేరంగిలో మాట్లాడారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు, సూపర్ 6 పథకాలు అమలు కాలేదన్నారు. తనపై కూటమి నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు దీనమయ్య, పద్మావతి, జడ్పీటీసీ ఎం.శశికళ, ఉప ఎంపీపీ సంపత్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలు

సాలూరు, న్యూస్‌టుడే: పన్నెండు వందల కంటే ఎక్కువ ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారిణి ఎం.సుధారాణి ఆదేశించారు. గురువారం సాలూరులో రాజకీయ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. మృతి చెందిన వారి వివరాలను బీఎల్‌వోలకు అందించాలని కోరారు. తప్పులు లేని జాబితాలే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తెదేపా, భాజపా, వివిధ పార్టీల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నేతలతో చర్చిస్తున్న ఎన్నికల అధికారి సుధారాణి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రసంగిస్తున్న ఎంపీ తనూజా రాణి, వేదికపై నాయకులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అరకు ఎంపీ తనూజా రాణి అన్నారు. గురువారం పట్టణంలో వైకాపా విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే ఎ.జోగారావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యకర్తలు కూటమి వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు సూచించారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ, రమేష్, పుర అధ్యక్షురాలు గౌరీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పార్వతీపురం ప్రాంతానికి చెందిన కరాటే విద్యార్థులు ఇంటర్ స్టేట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చాటారు. ఇటీవల అనకాపల్లి జిల్లా సబ్బవరంలో జరిగిన పోటీల్లో 450 మంది పాల్గొనగా జిల్లాకు చెందిన విద్యార్థులు ఇద్దరు స్వర్ణాలు, ఆరుగురు చొప్పున రజతాలు, కాంస్యాలు కైవసం చేసుకున్నారని శిక్షకుడు ప్రభాకర్ తెలిపారు. గురువారం స్కూల్ గేమ్స్ కార్యదర్శి మురళీ ఆధ్వర్యంలో వారికి పతకాలు, ధ్రువపత్రాలు అందజేశారు.

ధ్రువపత్రాలు చూపుతున్న క్రీడాకారులు

జనసేనలో చేరికలు

పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన నాయకులు

గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ నియమ నిబద్ధతలతో ముందుకు సాగుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కద్రక మల్లేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని విక్రాంపురం, సివినికి చెందిన వైకాపా నాయకులు జనసేనలో చేరగా కండువాలు వేసి ఆహ్వానించారు. వీరిలో సివిని పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌ఛార్జి పి.గోపాలకృష్ణ, ఎ.శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త జి.రేణుక తదితరులున్నారు. కార్యక్రమంలో కురుపాం ఏఎంసీ ఉపాధ్యక్షుడు జి.గౌరీశంకర్, తెదేపా కన్వీనరు శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులు

ప్రత్యర్థులకు చెక్

'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఈనాడు ఛాంపియన్' చదరంగం పోటీలు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీల్లో కార్యాలయ ఉద్యోగులతోపాటు వివిధ వార్డు సచివాలయ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ తమ సత్తా చాటారు. కార్యక్రమంలో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఆర్బిటర్ సుఖాంత్, తదితరులు పాల్గొన్నారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

వివరాలు 6లో

2,085 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో గురువారం 2,085 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు మొత్తం 5,762 బేళ్లు వేలానికి తీసుకురాగా 862, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,285 బేళ్లు రాగా, అందులో 1,223 బేళ్లు తిరస్కరించారు.

రహదారిని పరిశీలిస్తున్న జలవనరులశాఖ డీఈ రామారావు, సిబ్బంది

ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతాం

ఈనాడు కథనానికి స్పందన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : జలవనరుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని గిద్దలూరు జలవనరులశాఖ డీఈ రామారావు హెచ్చరించారు. సగిలేరు సాగునీటి కాలువ కట్టను స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించి చదును చేసి రహదారి నిర్మించిన ప్రదేశాన్ని గురువారం ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలువ అప్రోచ్ రహదారిని ఆక్రమించినట్లు గుర్తించారు. హద్దులు నిర్ణయించాలని రాతపూర్వకంగా తహసీల్దారు కార్యాలయానికి అర్జీ పంపామని, హద్దులు వేసిన అనంతరం ఆక్రమితదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఒంగోలు ట్రబుల్‌ఐటీ!

- ఏళ్లుగా అద్దె భవనాల్లోనే ట్రిపుల్‌ఐటీ తరగతులు
- అరకొర వసతులతో విద్యార్థులకు తప్పని పాట్లు

పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ట్రిపుల్‌ఐటీ ఏర్పాటు చేసి దశాబ్దం గడిచినా ఇప్పటికీ సొంత గూడు లేకుండా పోయింది. అద్దె భవనాల్లో తరగతులు, వసతి కల్పించడంతో ఇరుకు గదుల్లో విద్యార్థులు నానా అగచాట్లు పడుతున్నారు. ఒక గదిలో 15 మంది వరకు సర్దుకోవాల్సి రావడంతో వారి కష్టం అంతా ఇంతా కాదు. మరోవైపు ఇక్కడ కిక్కిరిసిపోవడంతో ఒంగోలులో చదవాల్సినవారు నూజివీడు ప్రాంగణంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సమస్య తీవ్రంగా ఉన్నా ఇటు ప్రజాప్రతినిధులు గానీ, అటు అధికార యంత్రాంగం గానీ పట్టించుకోకపోవడం గమనార్హం. –ఈనాడు, ఒంగోలు


ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్న ట్రిపుల్‌ఐటీ ప్రాంగణం

ఒంగోలు ట్రిపుల్‌ఐటీ పరిధిలో చదివే 6 వేల మంది విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది వేయి మంది, వారు నివాసం ఉండేందుకు నివాసాలు వంటివి కలుపుకొంటే భారీ భవనాలే నిర్మించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రూ.లక్షలు వెచ్చించి అద్దె భవనాల్లోనే నడిపిస్తున్నారు. అంతమందికి వసతి సౌకర్యం కష్టంగా మారడంతో సగం మంది మాత్రమే ఒంగోలు ఉంటున్నారు. మిగిలిన 3 వేల మందికి నూజివీడులో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో కొత్తగా చేరేవారు ఒంగోలుకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. ట్రిపుల్‌ఐటీకి గూడు కల్పిస్తామని ఎప్పటికప్పుడు చెబుతున్నారే గానీ ఆచరణలో అడుగులు ముందుకు పడడంలేదు. కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పిన మేరకు బల్లిపల్లిలో స్థలాన్ని పరిశీలించారు. దాదాపు 200 ఎకరాల మేర కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఆ స్థలాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించి ఇక్కడే ట్రిపుల్‌ఐటీ ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు.

ఇక్కడే ఉంచాలని కొందరు... : ఒంగోలులోనే ట్రిపుల్‌ఐటీ ప్రాంగణం ఉంచాలని జిల్లాకు చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నా ఇప్పటివరకు ఒంగోలు పరిసరాల్లో స్థలం చూపించలేక పోయారు. ఒంగోలు నగర సమీపంలోని పేర్నమిట్టలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి చెందిన స్థలంలో 30 ఎకరాలు కేటాయించి, బహుళంతస్థులు నిర్మించేందుకు ప్రతిపాదించారు. ట్రిపుల్‌ఐటీ ఒంగోలులో ఉన్నందున తాము చేరామని, ఇప్పుడు మారుమూల ప్రాంతానికి తరలిస్తే ఎలాగని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. కనీసం తాగునీరు కూడా అందుబాటులో లేని బల్లిపల్లిలో ఏర్పాటు చేస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వెనుకబడిన కనిగిరి వంటి ప్రాంతంలో ట్రిపుల్‌ఐటీ వంటి సంస్థ ఉంటే అభివృద్ధికి దోహదపడుతుందని పశ్చిమ ప్రకాశం నాయకులు చెబుతున్నారు.

ఇబ్బందుల్లేకుండా చూస్తున్నాం

ప్రస్తుతం ఉన్న ప్రాంగణంలో విద్యార్థులను సర్దుబాటు చేస్తున్నాం. ఇక్కడ పనిచేసే సిబ్బందికి నివాసాలు వంటివి లేకపోవడంతో బయట నుంచే వస్తున్నారు. విద్యార్థుల రక్షణకు కొంతమంది సిబ్బందికి ఇక్కడే వసతి కల్పించాం. ఏ ఇబ్బందులు తలెత్తినా వెంటనే సరిచేస్తున్నాం. భవనాలు నిర్మించే విషయమై ప్రతిపాదనలు రూపొందించారు. శాశ్వత భవనాలు ఎక్కడ నిర్మించాలనే దానిపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.
– రూపస్‌కుమార్, డీన్, ట్రిపుల్‌ఐటీ, ఒంగోలు

నమో.. నారాయణాయ

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి ఆరాధన మహోత్సవం వైభవంగా జరిగింది. పంచామృతాభిషేకం, గణాధిపతి పూజ, అఖండ దీపారాధన, మహానారాయణ కూష్మాండ హోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నారాయణస్వామి మూలవిరాట్‌తోపాటు ఆలయాన్ని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.
–న్యూస్‌టుడే, సి.ఎస్.పురం

డైట్‌లో ప్రవేశాలకు ధ్రువపత్రాల పరిశీలన

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: డైట్ కళాశాలలో ప్రవేశాలకు అభ్యర్థుల ధ్రువపత్రాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు మాట్లాడుతూ 2025-26 డీఈఈసెట్‌లో జిల్లాకు 210 మంది అభ్యర్థులు ఎంపికయ్యారన్నారు. వారికి మైనంపాడులోని ప్రభుత్వ డైట్‌లో ఈ నెల 17 నుంచి 22 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందన్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు సంబంధించి రెండు టీమ్‌లు పరిశీలిస్తున్నాయన్నారు. గురువారం నలుగురు అభ్యర్థుల పత్రాలను పరిశీలించి తుది నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. పరిశీలనలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పైనంతా రేకులు... ఉక్కపోతతో కేకలు!

చిత్రంలో కనిపిస్తోంది బేస్తవారపేటలో రేకులషెడ్ కింద నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతిగృహం. ఇక్కడ నాలుగో తరగతి నుంచి పదోతరగతి వరకు 80 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో విద్యార్థులు ఉక్కపోత భరించలేక నానా అవస్థలు పడుతున్నారు. కేవలం నాలుగే మరుగుదొడ్లు ఉండడంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్నానపు గదులు సైతం అరకొరగానే ఉండటంతో నిత్యం ఆరుబయటే స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా మంచాలు లేకపోవడంతో నేలపైనే నిద్రించాల్సి వస్తోంది. వసతిగృహం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో రాత్రి వేళల్లో దోమలు ఉద్ధృతి అధికంగా ఉంటోందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి దుప్పట్ల సరఫరా కాకపోవడంతో ఇళ్ల నుంచి తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .–న్యూస్‌టుడే, బేస్తవారపేట

తాళ్లూరు... ఇలా పోలేరు

తాళ్లూరు మండలం కొత్తపాలెం సమీపంలో పీతురువాగుపై నిర్మించిన కల్వర్టు.ప్రమాదకరంగా మారింది. కల్వర్టుపై భారీ గుంత పడడంతో మురుగునీరు నిలిచిపోయింది. ఇది తాళ్లూరు-తూర్పుగంగవరం ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్దసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనాలు అదుపు తప్పిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయమై ఎంపీడీవో హనుమంతరావు మాట్లాడుతూ కల్వర్టుకు త్వరితగతిన మరమ్మతులు చేపడతామన్నారు.
–న్యూస్‌టుడే, తాళ్లూరు

తాగునీటి ప్రత్యామ్నాయం... తొలగింపు ఏం న్యాయం...?

గుత్తేదారు స్వార్థానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సహకరిస్తున్న ఘటన వై.పాలెంలో చోటు చేసుకుంది. పదేళ్ల కిందట సాగర్ నీటి సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.8 కోట్లతో దుపాడు నుంచి వై.పాలెం వరకు పైపులైన్ నిర్మించింది. ఇది నిర్మించిన నాలుగేళ్ల అనంతరం ప్రపంచ బ్యాంకు నిధులతో రూ.40 కోట్లతో వై.పాలెం నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు తాగునీరందించేందుకు దుపాడు పక్కనుండే నడిగడ్డ నుంచి వై.పాలేనికి కొత్త పైపులైన్ నిర్మించారు. దీని ద్వారానే ప్రస్తుతం వై.పాలెం మండలానికి తాగునీటి సరఫరా జరుగుతోంది. దీంతో పాత పైపులైన్‌కు నీటి సరఫరాను నిలిపేశారు. కొత్త పైపులైన్ మరమ్మతులకు గురైతే పాత పైపులైన్‌ను నీటి సరఫరాకు ఉపయోగిస్తున్నారు. అలాంటి పాత పైపులైన్ గొట్టాలను గుత్తేదారు యంత్రాలతో తొలగించి దొనకొండ, చందారంలో కొత్తగా నిర్మిస్తున్న పైపులైన్‌కు వాడుతుండడం గమనార్హం. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుత్తేదారు పాత పైపులైన్ గొట్టాలను తొలగిస్తామంటే అనుమతి ఇవ్వలేదని, ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తెచ్చుకున్నారని తెలిపారు.
–న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

జాతీయ రహదారి పక్కన పొలాల్లో తొలగించిన తాగునీటి సరఫరా గొట్టాలు

మేఘమా... కురవవే!

- జూన్, జులైలలో సాధారణం కన్నా లోటు వర్షపాతం నమోదు
- 8 శాతమే ఖరీఫ్ సాగు... బోర్ల కింద పంటలకూ కష్టకాలం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

త్రిపురాంతకం మండలం రామసముద్రంలో గిడసబారిన మినుము పంట

రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏరువాక సాగి నెలరోజులైనా ఇంతవరకు పొలాలు పదును కాలేదు. ఇప్పటికి రెండు పర్యాయాలు భూములు దున్ని సిద్ధం చేసుకున్నారు. వరుణ దేవుడు కరుణించకపోవడంతో ఖరీఫ్ సాగు బండి నెలరోజులు ఆలస్యంగా నడుస్తోంది. బోర్ల కింద అడపాదడపా సాగైన పంటలు కూడా బెట్టకొచ్చి వడబడిపోతున్నాయి. ఇదే పరిస్థితి మరో పది రోజులు కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పైర్లు కూడా బతకవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాతావరణం అనుకూలిస్తే జూన్ నుంచి ఖరీఫ్ పంటలు సాగు చేస్తారు. ఆగస్టు 15 నాటికి సీజన్ ముగుస్తుంది. అదను దాటాక వేసే పంటల్లో దిగుబడులు తగ్గిపోతాయి. మే అనంతరం సరైన వర్షం కురవలేదు. జులైలో ముమ్మరంగా ఖరీఫ్ పంటలు సాగుచేసే సమయం. వర్షాభావ పరిస్థితులతో నాగులుప్పలపాడు, మద్దిపాడు, తాళ్లూరు, దర్శి, త్రిపురాంతకం మండలాల్లోని రైతులు ఇంతవరకు వరినార్లు కూడా పోసుకోలేకపోయారు. పంటలు వేసిన 15 రోజుల్లోపు వర్షం కురవకపోతే గిడసబారిపోతాయని రైతులు వాపోతున్నారు. జిల్లాలోని త్రిపురాంతకం మండలం రామసముద్రం, మిట్టపాలెం గ్రామాల్లో బోర్ల కింద పత్తి, మొక్కజొన్న సాగు చేశారు. వారం రోజుల కిందట వరకు బాగానే ఉన్నాయి. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతలతో భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు పనిచేయడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దువ్వలి, లేళ్లపల్లి గ్రామాల్లో అరటి, బొప్పాయి, పత్తి సాగుచేశారు. ఇక్కడ కూడా భూగర్భజలాలు పడిపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని చెబుతున్నారు. ఈనెలాఖరులోపు వర్షం కురవకుంటే సాగు చేసిన 8 శాతం పంటలు కూడా దక్కవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)

సాధారణం: 1,29,102
సాగైనది : 10,467
శాతం : 8.11

పంట	సాధారణం	సాగైనది
వరి	12,826	249
సజ్జ	7,020	612
కంది	68,287	117
పత్తి	26,981	4,679

వర్షపాతం (మి.మీలలో)

నెల	సాధారణం	లోటు
జూన్	57.9	-35.4
జులై	87.8	-55.6

(ఇప్పటివరకు)

నిర్వహణకు నీళ్లు వదిలేశారు!

- ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఇన్‌ఛార్జుల పాలన

జిల్లాలో అందరికీ ప్రధానంగా గుర్తుకొచ్చేది తాగునీటి సమస్య. ప్రత్యేకించి పశ్చిమ ప్రకాశంలో 200 అడుగుల మేర బోరు వేసినా నీరు అందుబాటులో ఉండని పరిస్థితి. దీంతో ఏడాది పొడవునా ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేయాల్సిందే. ఈ నేపథ్యంలో జిల్లాకు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం కీలకం. గ్రామాల్లో నీటి ఎద్దడిని సమర్థంగా ఎదుర్కోవాల్సింది ఆ శాఖ అధికారులే. అలాంటిది వేసవిలో కూడా పూర్తిస్థాయి అధికారులు లేకుండా కాలం నెట్టుకొచ్చారు. మరోపక్క జిల్లా వ్యాప్తంగా జల జీవన్ మిషన్ పథకం కింద కోట్లాది రూపాయల నిధులతో పనులు చేపట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. కీలకమైన ప్రాజెక్టు పనులకు మండల స్థాయిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈల కొరత వెంటాడుతోంది.
–న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం కార్యాలయం

రెగ్యులర్ ఎస్‌ఈ లేక...

జిల్లాలో దీర్ఘకాలంగా రెగ్యులర్ ఎస్‌ఈ లేరు. అయిదేళ్లుగా ఒంగోలు, పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈగా కొనసాగిన మర్దన్‌అలీ ఎస్‌ఈగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. చివర్లో ఆయనకు ఉద్యోగోన్నతి రావడంతో ఒంగోలులోనే రెగ్యులర్ ఎస్‌ఈగా కొనసాగారు. గతేడాది ఆగస్టులో ఆయన ఉద్యోగ విరమణ పొందడంతో గుంటూరు ఎస్‌ఈ సురేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. నెలరోజుల అనంతరం నెల్లూరు ఎస్‌ఈ వెంకటరమణకు ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చారు. ఆ తర్వాత అక్టోబరు నుంచి ఒంగోలు డివిజన్ ఈఈ బాలశంకరరావు ఎస్‌ఈగా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. పశ్చిమ ప్రకాశంలోని మండలాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ట్యాంకర్లతో తాగునీటి సరఫరా పర్యవేక్షించాల్సి వస్తోంది. మంచినీటి చెరువులకు సాగర్ జలాల సరఫరా నుంచి రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ, చేతి పంపుల మరమ్మతులపై దృష్టిసారించాల్సిన ఉంటుంది. జిల్లాలో 27 సీపీడబ్ల్యూ పథకాలు ఉన్నాయి. ఒక్కో దాన్ని నుంచి 20 నుంచి 25 గ్రామాల వరకు తాగునీటి సరఫరా జరుగుతోంది. వీటిపై పర్యవేక్షణ కొరవడింది.

పది మండలాల్లో ఏఈ పోస్టుల ఖాళీ

జిల్లాలోని 38 మండలాలకుగానూ ఒంగోలు, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, జరుగుమల్లి, కురిచేడు, వెలిగండ్ల, అర్థవీడు, పెద దోర్నాల, పుల్లలచెరువు, దర్శి మండలాల్లో ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సబ్ డివిజన్, నాణ్యతా విభాగాల్లోనూ ఏఈ పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కొత్తపట్నం ఏఈ వంశీకృష్ణారెడ్డి ఒంగోలు మండలానికి; మద్దిపాడు ఏఈ బాబు నాగులుప్పలపాడు మండలానికి ఇన్‌ఛార్జులుగా కొనసాగుతున్నారు. ఇలా ఒక్కొక్కరూ రెండు మండలాల్లో రక్షిత తాగునీటి పథకాలతోపాటు, పారిశుద్ధ్యం నిర్వహణ పర్యవేక్షించాల్సి రావడంతో విధుల నిర్వహణ కష్టంగా మారింది. 'పల్లె పండగ' కింద గ్రామాల్లో ఉపాధిహామీ నిధులతో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ల పర్యవేక్షణలో మురుగు కాలువల నిర్మాణం జరుగు తోంది. త్వరగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు సాగుతుండటంతో కొలతల నుంచి నాణ్యత వరకు పరిశీలన కష్టంగా మారింది. పని ఒత్తిడి రీత్యా సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులపై ఆధారపడాల్సి వస్తోంది.

Venue: Tanishq Ongole , Opp Rtc Bus Stand , Ph:08592-284097/8886149777

(c) eenadu

కళ్లు చెదిరే ఎత్తులు.. పై ఎత్తులు

● ఈనాడు ఈటీవీ ఛాంపియన్ షిప్‌లో నిరుపమాన ప్రతిభ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఊహకందని ఎత్తుకు.. పైఎత్తు వేస్తూ చెస్ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రత్యర్థి తేరుకోకుండా ఉక్కిరిబిక్కిరి చేసి ప్రతిభ చాటుకున్నారు. గత రెండు వారాలుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం నగర పాలక సంస్థ ఉద్యోగులకు చదరంగం పోటీలు నిర్వహించారు. కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పోటీల్లో కార్పొరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో వార్డు సచివాలయ ఉద్యోగులు సత్తా చాటారు. కొణిజేడు బస్టాండ్ సచివాలయంలో మహిళా పోలీసుగా పనిచేస్తున్న సాయి నిరుపమ తనదైన శైలిలో పావులు కదుపుతూ అన్ని బోర్డుల్లో ఆధిక్యత సాధిస్తూ చూపరులను అబ్బురపరిచారు. ఆమె మొదటి స్థానం సాధించగా, మరాఠీపాలెం సచివాలయం అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ జి.మొగల మస్తాన్ రెండో స్థానంలో నిలిచారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ప్రతిభ చూపిన మహిళా పోలీసును ప్రత్యేకంగా అభినందించారు.

విజేత సాయి నిరుపమ, రెండో స్థానంలో నిలిచిన మొగల మస్తాన్‌కు బహుమతులు అందించిన ఓఎంసీ కమిషనర్ వెంకటేశ్వరరావు

ఆమె ఉమెన్ ఫిడే మాస్టర్ : ఇప్పటివరకు జరిగిన చదరంగం పోటీల్లో తొలిసారి ఉమెన్ ఫిడే మాస్టర్ సాయి నిరుపమ పాల్గొనటం విశేషం. 1930 రేటింగ్‌తో గుర్తింపు పొందిన ఆ క్రీడాకారిణి ఈ పోటీల్లో పాల్గొని ప్రతిరౌండులో ఎత్తుకు పైఎత్తు వేస్తూ ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేశారు. పోటీలకు సీనియర్ నేషనల్ ఆర్బిటర్ సుఖాంత్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

ఒంగోలులో విద్యుత్తు అదాలత్

ఒంగోలు గ్రామీణం: వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్లు సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. స్థానిక జిల్లా విద్యుత్తు భవన్‌లో గురువారం ఒంగోలు డివిజన్ పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కార నిమిత్తం 'విద్యుత్తు అదాలత్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగానే సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశంతో డివిజన్ స్థాయిలోనే సంబంధిత అధికారులతో కలిసి జిల్లాల్లో అదాలత్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యుత్తు అంతరాయాల నివారణతోపాటు; నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. రెండేళ్ల లోపు ఏ సమస్య ఉన్నా విజయవాడలోని కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. మొత్తం 18 మంది వినియోగదారులు తమ సమస్యలపై అర్జీలు అందజేయగా; వాటికి అక్కడే పరిష్కార మార్గాలు చూపించారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేసి విద్యుత్తు భారాలు తగ్గించాలని కోరుతూ సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ ఎం.హరిబాబు, డీఈ పాండు రంగారావు, సీజీఆర్ఎఫ్ సభ్యులు శ్రీనివాసరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అమరావతిలోని సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతోపాటు; వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అవసరమైన భూమిని వెంటనే గుర్తించేలా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 19న మూడో శనివారం స్వచ్ఛాంధ్రలో భాగంగా 'ప్లాస్టిక్ కాలుష్యం అంతం' అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ రోణంకి గోపాలకృష్ణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో జీవీ.నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు అబ్బాయి... హంగరీ అమ్మాయి

ఖండాంతర ప్రేమను సాకారం చేసుకుని పెళ్లి పీటలెక్కుతున్నారు.. ఒంగోలుకు చెందిన వెంకటసాయి తేజ, హంగరీ దేశం బుడాపెస్ట్ నగరానికి చెందిన ఆంద్రియా. ఏడాదిన్నర క్రితం హంగరీలో జరిగిన ఓ వాణిజ్య సదస్సులో వీరి మనసులు కలిశాయి. తమ ప్రేమ విషయాన్ని పెద్దలకు చెప్పి ఇరు కుటుంబీకులను ఒప్పించారు. ఆ మేరకు ఒంగోలులోని కల్యాణమండపంలో గురువారం నిశ్చితార్థ వేడుక నిర్వహించారు. హంగరీలో వివాహం చేయనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

– ఈనాడు, ఒంగోలు

ధరల ఘాటుకు కళ్లల్లో నీళ్లు

కనిగిరి, న్యూస్‌టుడే

> పచ్చి మిర్చి ధరలు ఆకాశాన్నంటాయి. ప్రస్తుత సప్లయ్ తగ్గడం.. డిమాండ్ పెరగడంతో బహిరంగ మార్కెట్లో ధర కిలో రూ.80 వరకు పలుకుతోంది. ఎండల వేడి తీవ్రంగా కాస్తుండటం.. వర్షాలు పడకపోవడం వల్ల పంట ఎదుగుదల మందగించిందని చెబుతున్నారు.



జిల్లాలో పచ్చి మిరపకాయల ధరలు భారీగా పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి, కొండపి తదితర ప్రాంతాలకు కడప జిల్లా మైదుకూరు, ప్రొద్దుటూరు, అనంతపురం జిల్లా తాడిపత్రి, బాపట్ల జిల్లా మార్టూరు నుంచి ప్రతిరోజూ వాహనాల్లో సుమారు వెయ్యి బస్తాల వరకు సరుకు వచ్చేది. దీన్ని జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు పలు గ్రామాలకు చేర్చేవారు. మిర్చి దిగుబడి తగ్గడంతో ప్రస్తుతం ఆరొందల బస్తాలు కూడా పక్క జిల్లాల నుంచి రావడంలేదని వ్యాపారులంటున్నారు.

■ **కిలో రూ.80కు పైనే !** : కడప, అనంతపురం, బాపట్ల ప్రాంతాల నుంచి జిల్లాకు పచ్చి మిర్చి దిగుమతి అవుతుంటుంది. ఆయా ప్రాంతాలు జిల్లాకేంద్రానికి వంద నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికితోడు రవాణా సమయంలో ఎండ దెబ్బకు కాయలు వడలిపోయి దెబ్బతింటున్నాయి. పశ్చిమ ప్రాంతంలో సాగు చేయకపోవడంతో రేటు భారీగా పెరిగిపోయిందని వ్యాపారులంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో వేసిన పంట ఆగస్టు నాటికి చేతికందే అవకాశముందని, అప్పటి వరకు ఈ ఇబ్బందులు తప్పవని వారంటున్నారు. దీనిపై ఉద్యాన శాఖ ఏడీ గోపీచంద్‌ను వివరణ కోరగా, జిల్లాలో మిర్చి సాగవుతున్నా.. ఎండబెట్టి విక్రయించడానికి స్థానిక రైతులు ఆసక్తి చూపుతారన్నారు. దీంతో పచ్చిమిర్చి కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సైదా, పక్కన నాయకులు

ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరు

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరు సాగిస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. గురువారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో మార్కాపురం నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండల, పట్టణ కమిటీలను తక్షణమే నియమించాలన్నారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. మార్కాపురం పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. చెరువు కట్టపై రహదారి విస్తరణ పనులు, షాదీఖానా నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహానాబాను, నాయకులు అబ్దుల్ షంషీర్, మహబూబ్ వలీ, షేక్ సుభానీ, షేక్ హుస్సేన్, కొండయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా గోవా మద్యం పట్టివేత

నిందితులతో ఎక్సైజ్ సీఐ శివకుమారి, సిబ్బంది

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం పాకల పంచాయతీ పరిధిలోని పోతయ్యగారి పట్టపుపాలెంలో ముగ్గురు వ్యక్తులను బుధవారం అర్ధరాత్రి ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని గోవా మద్యం స్వాధీనం చేసుకున్నారు. సీఐ శివకుమారి తెలిపిన వివరాల మేరకు.. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కోడూరివారిపాలెం గ్రామానికి చెందిన ప్రళయకావేరి జయంత్‌బాబు, నెల్లూరు జిల్లా విడవలూరు మండలం శ్రీరామనగర్‌కు చెందిన జానా నాగార్జున, సింగరాయకొండ మండలం ఊళ్లపాలేనికి చెందిన అరవ పవన్ కొంతకాలంగా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలను తీసుకొచ్చి మండల పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండగా స్థానిక బకింగ్‌హాం కెనాల్ వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వారి వద్ద నుంచి 144 మద్యం సీసాలు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు చరవాణులు స్వాధీన పరచుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 2.13 లక్షలు ఉంటుందని తెలిపారు. అనంతరం నిందితులను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి గురువారం న్యాయస్థానంలో హాజరు పరిచారు.

పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నగరంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో గురువారం విజిలెన్స్, వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళగిరి ఏడీఏ టి.శ్రీనివాసరావు, నెల్లూరు విజిలెన్స్ సీఐ ఎస్‌కె.సుభానీ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. శాంతి సీడ్స్ విత్తన దుకాణానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా రూ.2.80 లక్షల విత్తన అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయాధికారి కె.రమేష్ తెలిపారు. బండ్లమిట్ట సెంటర్‌లోని బాలాజీ ఏజెన్సీ పురుగు మందుల దుకాణంలో పీసీ చూపించని కారణంగా రూ.54 లక్షల నిల్వల అమ్మకాలు నిలుపుదల చేశారు. ఒంగోలు సాంకేతిక ఏవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

అతిథి ఉపాధ్యాయుల భర్తీకి ఏర్పాట్లు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులోని ఏపీ గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కన్వీనర్, సంతనూతలపాడు ప్రిన్సిపల్ కె.అనంతయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పీజీటీ ఆంగ్లం, టీజీటీ జనరల్ సైన్స్, టీజీటీ హిందీ పోస్టులు భర్తీ చేస్తామని, ఎంపికైన వారికి గౌరవ వేతనం అందిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు 87126 25044ను సంప్రదించాలని కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో నిందితుల అరెస్టు

పోలీసుల అదుపులో నిందితులు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో ఓ స్థలాన్ని నకిలీ స్టాంపులతో కాజేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం. ఎన్ఎన్ కండ్రికలో 1997లో ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 24 మంది పేదలకు స్థలం కేటాయించి ఇళ్లు కట్టించి ఇచ్చింది. మిగిలిన స్థలంలో పాఠశాల, సామాజిక భవనం, స్టేజీ నిర్మించి ఇచ్చారు. అయితే స్థానికంగా ఉన్న చింతగుంట్ల రోశయ్య అక్కడి ప్రార్థనా మందిరానికి వదిలిన స్థలంపై కన్నేశాడు. దాన్ని చేజిక్కించుకునేందుకు తప్పుడు పత్రాలు సృష్టించమని అన్న కొడుకు అంకయ్యకు చెప్పాడు. వారిద్దరూ పొన్నలూరు గ్రామానికి చెందిన రవికుమార్‌ను కలిసి తప్పుడు ధ్రువపత్రం నిమిత్తం రూ.23 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం వలేటివారిపాలెం మండలానికి చెందిన ఎండ్లూరి ఇమ్మానియేల్, తాటిపత్తి అశోక్‌ల సాయంతో ఎన్ఎన్ కండ్రికలోని సర్వే నంబర్ 97లోని 286 గజాల స్థలానికి తప్పుడు పత్రాలు సృష్టించారు. దీనిపై స్థానికులు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. రోశయ్య పరారీలో ఉండగా, మిగిలిన నలుగురిని అరెస్టు చేశారు.

ఒంగోలులో దొంగల స్వైరవిహారం

● ఒకేరోజు పలు ఇళ్లలో చోరీలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో దొంగలు బుధవారం రాత్రి స్వైరవిహారం చేశారు. పాత జాతీయ రహదారి వెంట ఉన్న నివాసాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడ్డారు. స్థానిక రాజీవ్‌నగర్‌లోని కొన్ని నివాసాల్లో నగదు, నగలు అపహరించుకుని వెళ్లారు. ముఖానికి మాస్కులు, చేతులకు గ్లౌజులు, నెత్తికి టోపీలు ధరించిన నలుగురు వ్యక్తులు వరుసగా ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. దీంతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు.

రాజీవ్‌నగర్‌లో హల్‌చల్

స్థానిక రాజీవ్‌నగర్‌లో బ్రాహ్మణ వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న విప్పర్ల రాజ్యం ఇంట్లో రెండు సవర్ల బంగారు గొలుసు, రెండు జతల చెవి దిద్దులు, రూ.యాభైవేల నగదు అపహరించుకుని వెళ్లారు. సమీపంలోని మోదుగుపల్లి శ్రీనివాసులు కుటుంబీకులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా వారి ఇంటి తాళం పగులగొట్టి లోపలకు ప్రవేశించి అయిదు సవర్ల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఆ పక్కనేఉన్న అచ్చికాల శంకర్రావు ఇంటి తలుపులు పెకలించి రూ.70 వేల నగదు చోరీ చేశారు. పచ్చవ వరలక్ష్మి అనే మహిళ ఇంటికి తాళంవేసి ఉండగా ఆ ఇంటిలో సీసీ కెమెరాలకు చెందిన మానిటర్‌ను అపహరించుకుని వెళ్లారు. ఒకే ప్రాంతంలో జరిగిన ఈ చోరీలు తీవ్ర ఆందోళనకు గురిచేశాయి.

సత్యనారాయణపురంలో..

స్థానిక సత్యనారాయణపురం దిబ్బలరోడ్డులో నివసించే దగ్గుబాటి సుబ్బయ్య ఇంటిలోనూ బుధవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి 17 సవర్ల బంగారు ఆభరణాలు అపహరించారు. చోరీ సమాచారం తెలిసిన వెంటనే తాలూకా సీఐ టి.విజయ్‌కృష్ణ, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించాయి. బాధితుల ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేతనమివ్వలేదని కార్మికుడి ఆత్మహత్యాయత్నం

చీమకుర్తి, న్యూస్‌టుడే: వేతనమివ్వలేదన్న మనస్తాపంతో ఓ కార్మికుడు నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఈ సంఘటన చీమకుర్తి పరిధిలోని ఓ ప్రైవేట్ గ్రానైట్ క్వారీలో గురువారం చోటు చేసుకుంది. బాధితుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన పి.సుబ్రహ్మణ్యం చీమకుర్తి ప్రాంతంలోని ఓ గ్రానైట్ క్వారీలో గత నాలుగేళ్లుగా బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. గత కొంతకాలంగా యాజమాన్యం వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు గురువారం సంస్థ ప్రతినిధులతో క్వారీలో చర్చలు జరుపుతున్నారు. సంస్థ ఎండీని పిలిపించి తమకు హామీ ఇవ్వాలని వారు కోరుతుండగా.. వెనుక వరుసలో ఉన్న సుబ్రహ్మణ్యం పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. అప్రమత్తమైన తోటి కార్మికులు, క్వారీ ప్రతినిధులు అతన్ని ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చిన్నాన్న, చిన్నమ్మపై రాడ్డుతో దాడి

● ఆస్తి తగాదాలతో దుశ్చర్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆస్తి తగాదాల నేపథ్యంలో చిన్నాన్న, చిన్నమ్మపై అన్న కుమారుడు ఇనుప రాడ్డుతో పాశవికంగా దాడి చేశాడు. దంపతులకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పొదలకుంటపల్లెకు చెందిన శనివారపు శివారెడ్డి , శనివారపు రమణారెడ్డి అన్నదమ్ములు. వారిద్దరికి పొలం విషయంలో కొంతకాలంగా గొడవలున్నాయి. శివారెడ్డి ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలసి గిద్దలూరు రాజానగర్‌లో నివాసముంటున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో శివారెడ్డి కుమారుడు నిరంజన్‌రెడ్డి పొదలకుంటపల్లెకు వెళ్లి ఇంటి బయట నిద్రిస్తున్న చిన్నమ్మ వెంకటసుబ్బమ్మ, చిన్నాన్న రమణారెడ్డిపై ఇనుప రాడ్డుతో దాడిచేశాడు. రక్తమోడుతున్న బాధితులు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి వచ్చి వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో నంద్యాలకు తరలించారు. తిరుపతిరెడ్డి ప్రోద్బలంతోనే దాడి జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 107, రిటైల్ లైవ్ - 129, చికెన్ విత్ స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్- 213

కుమార్తె హత్య కేసులో తల్లిదండ్రుల విచారణ

● ప్రేమికుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: స్థానిక మంగమూరు రోడ్డులోని జర్నలిస్టు కాలనీలో జరిగిన కుమార్తె హత్యకేసులో నిందితులైన తల్లిదండ్రులతో పాటు ఆమె ప్రియుడిని ఒంగోలు తాలూకా పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు..స్థానికంగా నివసించే పల్నాటి రమేష్, లక్ష్మి దంపతుల రెండో కుమార్తె తనూష(23) కాలనీలో ఉండే ఓ వివాహితుడిని ప్రేమించింది. అప్పటికే పెద్ద కుమార్తెకు వివాహం చేసిన రమేష్, లక్ష్మి దంపతులు చిన్న కుమార్తె ప్రేమను వ్యతిరేకించారు. హైదరాబాద్‌లో ఉద్యోగంచేస్తూ ఇంటికి వచ్చిన తనూష తన పట్టు వీడక వివాహితుడితో చరవాణిలో మాట్లాడుతూనే ఉంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూడా ఆమె ప్రియుడితో మాట్లాడుతున్న విషయాన్ని గమనించిన తండ్రి రమేష్ ఆమెను ప్రశ్నించి చరవాణి తీసుకునేందుకు యత్నించాడు. ఆమె నిరాకరించటంతో గట్టిగా తోసివేయడంతో ఆమె మంచంపై పడిపోయింది. ఆగ్రహంగా ఉన్న రమేష్ ఆమె గొంతు నులమగా, లక్ష్మి సహకరించింది. అయితే ఆమె ప్రాణాలు కోల్పోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు కుమార్తె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. స్థానికుల ద్వారా అందిన సమాచారంతో ఒంగోలు తాలూకా పోలీసులు ఈ ఘటనపై విచారణ జరిపారు. సీఐ విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలోని బృందం ఆమె తల్లిదండ్రులను విచారించగా తామే కుమార్తెను హత్య చేసినట్లు అంగీకరించారు. తనూష మృతదేహానికి ఒంగోలు జీజీహెచ్‌లో గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం ఈ కేసుకు సంబంధించి మృతురాలి తల్లిదండ్రులు రమేష్; లక్ష్మితో పాటు స్థానిక రైల్వేస్టేషన్‌లోని సైకిల్ స్టాండ్‌లో పనిచేసే యువతి ప్రియుడు బ్రహ్మంను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: జీవనోపాధి కోసం అసోం రాష్ట్రం నుంచి సింగరాయకొండకు వచ్చిన మహిళ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన సంఘటన గురువారం రాత్రి జరిగింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు..అసోం రాష్ట్రానికి చెందిన వర్ష (22) కలికవాయ పరిధిలోని పొగాకు పరిశ్రమలో దినసరి కూలీగా పనులు చేసుకుంటూ టంగుటూరు మండలకేంద్రంలో నివాసముంటోంది. రోజూవారీ పనుల నిమిత్తం గురువారం పరిశ్రమకు వస్తూ జాతీయ రహదారి దాటుతుండగా, నెల్లూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొనగా ఆమె సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. కొంతకాలం క్రితం టంగుటూరుకు చెందిన ఓ వ్యక్తిని ఆమె రెండో ప్రేమ వివాహం చేసుకుందని, ప్రస్తుతం గర్భవతి అని తెలిసింది. మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో మురుగు కాలువలోపడి..

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మురుగు కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వెనుక వీధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. దీనిపై బాధితులు గురువారం స్థానిక రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కనిగిరికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్(34) ఎలక్ట్రీషియన్ పనితో పాటు పెయింటింగ్ చేస్తుంటారు. గత కొన్నాళ్లుగా ఒంగోలు గాంధీనగర్‌లో నివాసముంటున్నారు. బుధవారం రాత్రి మద్యం మత్తులో స్థానిక గోరంట్ల కాంప్లెక్స్ నుంచి గోపీకృష్ణ థియేటర్‌కు వెళ్లేదారిలో మురుగుకాలువలో పడిపోయారు. స్థానికులు అర్ధరాత్రి వేళ గమనించి వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి సోదరుడు ఉమర్ ఫరూఖ్ స్థానిక రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ బోల్తా పడి ముగ్గురికి గాయాలు

నల్లగుంట్ల (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: మూల మలుపు వద్ద అతి వేగంతో వస్తున్న లారీ బోల్తాపడి ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ సంఘటన నల్లగుంట్ల సమీపంలో చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలేనికి చెందిన కూచిపూడి రామారావు, రమేష్, సల్మాన్ రాజు ఎద్దులను కడప జిల్లా పోరుమామిళ్లకు లారీలో తరలిస్తున్నారు. నల్లగుంట్ల సమీపంలోని మందలనరవ మూలమలుపు వద్ద లారీ అదుపు తప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు బయటకు తీసి 108 వాహనంలో గిద్దలూరుకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు

శ్రీ పట్టాభి సీతారామస్వామి కార్యార్థియై వెడలి, విజయవంతముగా తన అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశము విచ్చేయుచున్న మా ప్రియతమ బోయమడుగుల శ్రీపట్టాభి సీతారామస్వామి దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్ శ్రీమాన్ పి.వి. రామిరెడ్డి (వేంకట రామదాసు) గారికి దేవస్థాన కమిటీ మరియు గ్రామస్థుల, సన్నిహితుల ఆత్మీయ ఘన స్వాగతం హృదయపూర్వక సుస్వాగతం...

జై శ్రీరామ్
ఓం నమో వేంకటేశాయ

శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవస్థానం
బోయమడుగుల (గ్రామం)
సి.ఎస్.పురం (మం), ప్రకాశం (జిల్లా), ఆంధ్రప్రదేశ్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్. డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్ర॥ ప్రకాశం అకాడమి, ఒంగోలు. 70936 21555.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

FLAT FOR SALE

ఒంగోలు, బెల్లం కోటయ్య అపార్ట్‌మెంట్ నందు 3BHK ఓపెన్ కిచెన్, నార్త్ ఈస్ట్ కార్నర్ వెస్ట్ ఫేసింగ్ 1705 Sft ఫ్లాట్ అమ్మబడును. సంప్ర॥ 99499 11577.

JOBS

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210

Wijon AI Private Ltd Software Company లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను 10th పాస్ or ఫేయిల్. సంప్ర॥ 89851 88844.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకాశం జిల్లా అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా ఇన్‌ఛార్జులు రికవరీ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 16K + ఇన్సెంటివ్స్. వ: 30 సం॥లోపు. సంప్ర: వరప్రసాద్ కాంప్లెక్స్, నెల్లూరు బస్‌స్టాండ్ దగ్గర ఒంగోలు. 73823 80603.

పయనీర్ హోండా, ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 97054 61160, 93980 27849.

పద్మప్రియ ఆటోఫైనాన్స్ ఒంగోలు బ్రాంచినందు పని చేయుటకు లేడీ టెలికాలర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. నెహ్రూనగర్, గుంటూరు రోడ్డు, ఒంగోలు. 93939 88877, 80191 91144.

ఒంగోలు వి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో మేనేజర్‌గా పని చేయుటకు (స్త్రీ) కావలెను. అనుభవం అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత. సెల్: 83743 03003, 80748 29846.

MARKETING/ SALES

వాయు ఎలక్ట్రిక్ వాహనాలు ప్రమోట్ చేయటానికి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. ఒంగోలు ప్రాంతంలో మా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రచారం చేయగల వారు కావాలి. ఆసక్తి గల అభ్యర్థులు మమ్మల్ని సంప్రదించండి. ✆ 90307 03213, 76720 71369.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్త ను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

పర్యావరణ పరిరక్షణపై అవగాహన యాత్ర

సెల్వన్‌ను అభినందిస్తున్న ఎంపీడీవో ఈశ్వరమ్మ

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: పర్యావరణం పరిరక్షణ అవగాహన సైకిల్ యాత్ర చేస్తున్న ముత్త సెల్వన్‌ను ఎంపీడీవో ఈశ్వరమ్మ అభినందించారు. ఆయన కోయంబత్తూర్ నుంచి అమలాపురం వరకు సైకిల్ యాత్ర చేసి 10 లక్షల మొక్కలు నాటించాలని లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ యాత్ర చేస్తున్నారు. కాలుష్యం తగ్గించాలంటే మొక్కలు పెంచాలని ఆయన ప్రజలు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఓటర్ల జాబితా సవరణలో జాగ్రత్త

పొదిలి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా సవరణను జాగ్రత్తగా పరిశీలించాలని ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి పేర్కొన్నారు.. పొదిలి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన బీఎల్వోల శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడారు. బీఎల్వోలకు పలు విషయాలపై శిక్షణ ఇచ్చారు. పొదిలి డీటీ పాశాబేగం, శిక్షకులు బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి

పొదిలి: దేశంలో భాజపా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పలురకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆ పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా కో-కన్వీనర్ సయ్యద్ ఖాదర్‌బాషా పేర్కొన్నారు. గురువారం పొదిలి అయిదు, ఆరో వార్డుల్లో ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బేటీ బచావో - బేటీ పడావో, సైమాజిల్, గరీబ్ కళ్యాణ్‌యోజన తదితర పథకాలతో ముస్లింల అభ్యున్నతికి కేంద్రం కృషి చేస్తోందన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల విధుల బహిష్కరణ

పొదిలి, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. గురువారం కార్మికులు విధులు బహిష్కరించారు. అనంతరం మస్టర్ కేంద్రం బయట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా నెరవేర్చలేదన్నారు. కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు విధులను బహిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శివ, కరిముల్లా, జెలాని పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ చేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాచర్ల, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిన్నగానిపల్లి, కల్వపల్లి గ్రామాల్లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ పింఛన్లు రూ.4,000 ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మెగా డీఎస్సీలో 16,347 పోస్టులు త్వరలో భర్తీ చేయనున్నట్లు వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యోగానంద్, మార్కెట్ యార్డు ఛైర్మన్ బాలయ్య, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ జీవనేశ్వరరెడ్డి, శివారెడ్డి, సుబ్బరాయుడు, రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త..!

'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్సై నరసింహారావు

కంభం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై నరసింహారావు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్కిల్ హబ్ విద్యార్థులకు సైబర్ నేరాలు, కేరీర్, రహదారి ప్రమాదాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి అధ్యాపకుడు రాజేష్ అధ్యక్షత వహించారు. ఎస్సై మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. కొత్త చరవాణులు కొనుగోలు చేసిన తర్వాత డాంట్లో యాప్‌లు, ఇతర పీడర్లు ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓటీపీలు గుర్తుతెలియని వ్యక్తులకు చెప్పవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులపై క్లిక్ చేయవద్దని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లలో వచ్చే సందేశాలను పూర్తిగా చదవకుండా అనుమతి కొట్టవద్దన్నారు. సైబర్ నేరాల కట్టడిలో యువత, విద్యార్థులదే కీలకపాత్ర అని అభిప్రాయపడ్డారు. ద్విచక్రవాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం తప్పక ధరించాలని సూచించారు. రహదారి ప్రమాదంలో ఏటా జిల్లా వ్యాప్తంగా సుమారు 600 మంది మృతి చెందుతున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు తప్పక పాటించాలన్నారు. చెడు తొందరగా ఆకర్షిస్తుందని, దానికి దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని కష్టపడి చదవాలని సూచించారు. ఆత్మ విశ్వాసం ఉండాలే తప్ప, అతివిశ్వాసం ఉండకూడదన్నారు. అధ్యాపకుడు రంజిత్‌కుమార్ మాట్లాడుతూ చరవాణిలో మనం ఓపెన్ చేసే సైట్లకు ఎస్ అనే అక్షరం ఉంటేనే ఓపెన్ చేయాలని సూచించారు. పాస్‌వర్డ్ తరచూ మారుస్తుండాలని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గురుశేఖర్, యలమంద, పద్మావతి, సురేష్‌కుమార్, జయశ్రీ, అక్రమ్, జెలానీ, ఎంఈవో అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

చాలా విషయాలు తెలుసుకున్నా..

అవగాహన సదస్సుతో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. సైబర్ నేరాలపై ఎస్సై ఎంతో అవగాహన కల్పించారు. ఆయన అనుభవాలను చక్కగా వివరించారు. క్షణికావేశంలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయో చెప్పారు. చరవాణి వాడటంలో జాగ్రత్తలు పాటిస్తాను. - నాగూర్‌బీ, స్కిల్ హబ్ విద్యార్థిని

బాగా వివరించారు..

రోడ్డు ప్రమాదాలు, వాటి వల్ల కలిగే నష్టాలపై ఎస్సై బాగా వివరించి చెప్పారు. శిరస్త్రాణం లేకపోతే కలిగే నష్టాలను ఉదాహరణలతో పేర్కొన్నారు. కేరీర్ ఉన్నతంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా చదవాలో అవగాహన కల్పించారు. చాలా కొత్త విషయాలు తెలుసుకున్నాను. - కార్తిక్, స్కిల్ హబ్, విద్యార్థి

నేటి నుంచి తపాలా సేవలు నిలిపివేత

మార్కాపురం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఉన్న తపాలా సర్వీసులు క్రమబద్ధీకరిస్తున్న సందర్భంగా మార్కాపురం డివిజన్ పరిధిలో తపాలా సేవలను నిలిపివేస్తున్నట్లు సూపరింటెండెంట్ గ్రంధి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మార్కాపురంలో తపాలాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. పూర్తిగా సేవలను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఈ అసౌకర్యానికి ఖాతాదారులు, ప్రజలు సహకరించాలని కోరారు. తిరిగి ఈనెల 22వ తేదిన అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

పుల్లలచెరువు రోడ్డుకు భూమి పూజ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువుకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి గురువారం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. జేసీబీతో పనులు ప్రారంభించారు. త్వరలోనే ఈ రోడ్డు సమస్య తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.పాలెం, పుల్లలచెరువు తెదేపా మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

స్పందించారు... శుభ్రం చేశారు!

స్పందనకు వందనం

గిద్దలూరు మండలం ముండ్లపాడు పంచాయతీ దూరిచింతల తండాలోని తాగునీటి ట్యాంకు అపరిశుభ్రంగా ఉండటంపై 'ఈనాడు'లో బుధవారం 'జల పథకానికి పాచి... జనారోగ్యానికెవరు పూచీ' శీర్షికన కథనం వెలువడింది. దీనిపై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గురువారం పంచాయతీ సిబ్బందితో కలిసి ఆ గ్రామానికి వెళ్లి ట్యాంకు, పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు. -న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

నిధుల్లేక నీరసం

స్థానిక సచివాలయం -1 పరిధిలోని ఓ భవనం పై అంతస్తు నిర్మాణం అసంపూర్తిగా ఉంది. దాన్ని పూర్తి చేసి ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించకుండా పాత సామగ్రి వేశారు. ప్రస్తుత కార్యాలయ సిబ్బంది ఇరుకైన గదుల్లో విధులు నిర్వహిస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అప్పటి ఎంపీ నిధులతో పై అంతస్తు నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి తెలిపారు. దాన్ని పూర్తి చేసేందుకు పంచాయతీలో నిధులు లేవని చెప్పారు. – న్యూస్‌టుడే, కంభం

నీటి వృథా ... నిత్యం వ్యథ

గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె గ్రామం నుంచి కంచిపల్లెకు వెళ్లే రహదారిలో ఉన్న కృష్ణంశెట్టిపల్లె పంచాయతీ డీప్ బోరు వద్ద లీకేజీతో నీరు వృథాగా పోతున్నాయి. పంచాయతీ సిబ్బంది పైపును మార్చి గట్టిగా బిగిస్తే నీటి వృధాను అరికట్టే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద దిగువమెట్ట అటవీ సెక్షన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మోటారు సైకిళ్లు, సైకిళ్లను అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంగా పడవేశారు. పట్టుబడిన వాహనాలను చెక్‌పోస్టు వద్ద చెట్టు కింద ఉంచడంతో అవి ఎండకు. వానకు తడుస్తున్నాయి. అటవీశాఖ కేసుల్లో పట్టుబడిన వాహనాలను అటవీశాఖ అధికారులు త్వరితగతిన వేలం వేస్తే అటవీశాఖకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు వెంటనే వేలం వేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

పారిశుద్ధ్యం కనుమరుగు

మండల కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. ఈ కేంద్రానికి ఉన్నతాధికారులు వచ్చినప్పుడో, ఫిర్యాదులు చేసినప్పుడు మాత్రమే పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోయి కాలువలు పూడిపోతూ మురుగునీరు రోడ్ల పైకి వస్తోంది. మురుగుతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.
- న్యూస్‌టుడే, పుల్లలచెరువు

తాగునీరు... తాగలేరు

త్రిపురాంతకం పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి లోని ఓ వీధి వద్ద మురుగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా సీసీ రోడ్లు, మురుగు కాలువ ఉన్నాయి. అయితే ఓ వీధి వద్ద రెండు వైపులా మురుగు కాలువ ఉన్నప్పటికీ మధ్యలో కాలువ పగిలి పోవడంతో ఆ నీరు వెళ్లేందుకు వీలు లేక రోడ్డు మీదకు ప్రవహిస్తోంది. అయితే దాని పక్కనే నీటి కుళాయి ఉండటంతో ఆ మురుగు నీటిలోనే నిలబడి మంచి నీరు పట్టుకునేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
- న్యూస్‌టుడే, త్రిపురాంతకం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: యర్రగొండ పాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డులో పలుచోట్ల వీధిదీపాలు పనిచేయడం లేదు. – గురవయ్య, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి ఇబ్బంది లేకుండా చూస్తాం. –శ్రీనివాసరావు, ఎంపీడీవో

?: కొనకనమిట్ల నుంచి చింతగుంట రోడ్డు చిల్ల చెట్లతో మూసుకుపోయింది. రెండు కిలోమీటర్లు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట మూలమలుపులు తెలియక అవస్థలు పడుతున్నారు. –రమణయ్య, చింతగుంట

✓: చిల్లచెట్ల తొలగింపునకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే సమస్య పరిష్కారిస్తాం. - శ్రీనివాసరెడ్డి, పీఆర్ఏఈ

?: మార్కాపురం పట్టణంలోని కమలా హ్యాపీ హోమ్‌కు సమీపంలో విద్యుత్తు స్తంభం సగానికి విరిగి పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయండి
– మల్లారెడ్డి, మార్కాపురం

✓: విరిగిన స్తంభాన్ని రెండు రోజుల్లో మార్పు చేయడానికి చర్యలు తీసుకుంటాం.
– సీయానాయక్, ఏడీఈ, విద్యుత్తుశాఖ

– యర్రగొండపాలెం, కొనకనమిట్ల, మార్కాపురం, న్యూస్‌టుడే:

కనిపించని పచ్చదనం

❑ అధికారుల నిర్లక్ష్యం.. నెరవేరని లక్ష్యం
❑ నినాదంగానే మిగిలిన గ్రీన్ మార్కాపురం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

మార్కాపురంలో ఎటు చూసినా పచ్చదనం అనే మాటే కనిపించదు. రోడ్ల విస్తరణలో భాగంగా 5 సంవత్సరాల క్రితం తర్లుపాడు రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద ఉన్న 100 సంవత్సరాల నాటి రెండు చెట్లను నరికివేశారు. పట్టణంలో అమ్మవారిశాలవీధి, నాయుడువీధి, కంభం సెంటర్, గడియారస్తంభం లాంటి ప్రధాన కూడళ్లలో ఒక్క చెట్టు కూడా లేక పోవడంతో వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయింది.

పీఎస్‌కాలనీ దగ్గర డివైడర్ల మధ్యలో మొక్కలు నాటకుండా వదిలేసిన దృశ్యం

లోకేశ్ పర్యటన సందర్భంగా..

2018 డిసెంబర్‌లో అప్పటి గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేశ్ మార్కాపురం పర్యటన సందర్భంగా పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో రూ.5లక్షల మున్సిపల్ నిధులు వెచ్చించి రోడ్డ మధ్యలో ఉన్న డివైడర్, ప్రారంభోత్సవ శిలాఫలకాల దగ్గర మొక్కలు నాటారు. నీరు పోసి వాటిని సంరక్షించడంలో అధికారులు విఫలమవడంతో అవి పూర్తిగా ఎండిపోయాయి.

సంరక్షణలో విఫలం...

అంతేగాక కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు మున్సిపాలిటీకి వందల సంఖ్యలో మొక్కలు అందించి వాటి సంరక్షణకు ట్రీగార్డ్స్ ఇచ్చినప్పటికీ అవి పూర్తి స్థాయిలో వినియోగించడంలో అధికారులు విఫలమయ్యారు. మార్కాపురాన్ని గ్రీన్ మార్కాపురంగా మారుస్తామని ప్రకటించిన పాలకులు అప్పట్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పలు వర్తక, వాణిజ్య యజమానుల సహకారంతో ప్రతి మొక్క చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, రోజు మున్సిపల్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పోసి ఇరువురు కార్మికులను వాటి సంరక్షణకు కేటాయించాలని ప్రణాళికలు రూపొందించారు. దీన్ని ఆచరణలో అమలు చేయకపోవడంతో మార్కాపురంలో పచ్చదనం పూర్తిగా కనుమరుగైపోయింది. అరకొరగా పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో కొన్ని మొక్కలు నాటినప్పటికీ వాటికి సక్రమంగా నీరు పోయకపోవడంతో అవి పూర్తిగా ఎండిపోగా కొని ఆవులు తిని మోడువారిపోయాయి.. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు చొరవ చూపి రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నిమ్మతోట దహనం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మొగళ్లపల్లెలో తెదేపా నాయకుడు చేకూరి సుబ్బారావు నిమ్మతోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టగా తోట కాలిపోయిన సంగతి తెలిసిందే. ఈ తోటను గురువారం స్థానిక తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి అక్కడికి వెళ్లి తోట మొత్తం పరిశీలించారు. ఈ సంఘటన సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు.

నిమ్మతోటను పరిశీలిస్తున్న తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి

'ఈనాడు' ఆధ్వర్యంలో రేపు మున్సిపల్ కమిషనర్ వార్డు పర్యటన

మార్కాపురం, న్యూస్‌టుడే : మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మీకాలనీలోని 32వ వార్డులో శనివారం ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు 'ఈనాడు' ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ డి.వి.ఎస్.నారాయణరావు పర్యటించనున్నారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

పాఠశాల తనిఖీ

కంభం, న్యూస్‌టుడే: స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూ పాఠశాలను ఎంఈవో-2 శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్నారు

మార్కాపురం, పొదిలి: కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు ప్రజలను మోసం చేస్తోందని,. కనీసం ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల విమర్శించారు. గురువారం మార్కాపురం మండలంలోని గొట్టిపడియ గ్రామ శివారులోని ఇంటెక్ వెల్ (వాటర్ గ్రిడ్డు) పథకాన్ని, రాయవరం గ్రామంలోని అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్యకళాశాల పనులను వైకాపా నాయకులతో కలిసి పరిశీలించారు. పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలోని అయిన ముక్కులలో మల్టీ స్పెషాల్టీ వైద్యశాల పనులను పరిశీలించారు. అంతకు ముందు పొదిలిలోని ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలోని పెద్దచెరువు పనుల శిలాఫలకాన్ని పరిశీలించారు.

పుస్తకాల అందజేత : కంభం : జంగంగుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 30 వేల విలువైన తెలుగు, ఆంగ్లం, హిందీ కాపీ రైటింగ్ పుస్తకాలు, డైరీని గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సబ్బసాని వెంకటరంగారెడ్డి గురువారం పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

పొదిలి గ్రామీణం: మల్లవరం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కుంచేపల్లి, ఉన్నగురవాయపాలెం, దాసర్లపల్లి, గొల్లపల్లి, ఈగలపాడు, పొదిలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మోహన్‌రెడ్డి తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం డిప్యూటీ ఎంపీడీవోగా **మురళి** గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు దర్శిలో పని చేస్తున్న ఈయన పదోన్నతిపై త్రిపురాంతకం బదిలీ అయ్యారు.

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు సహకార బ్యాంకు ఛైర్మన్‌గా **దుత్తా బాల ఈశ్వరయ్య** గురువారం బాధ్యతలు చేపట్టారు. కమిటీ సభ్యులుగా బద్రి గోపాల్‌రెడ్డి, చల్లగల్ల ఆనందరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి వద్దకు వెళ్లి ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

పెద్దదోర్నాల: దోర్నాల మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా **బట్టు సుధాకర్‌రెడ్డి** గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సభ్యుడు సోమేపల్లి శేఖర్ బాబు బాధ్యతలు చేపట్టారు.

రాచర్ల: మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బెల్లంకొండ వెంకటరంగయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

పొదిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డీఈవో ఎన్.కిరణ్‌కుమార్ చెప్పారు. పొదిలిలోని జోసెఫ్ శ్రీహర్ష, ఇంద్రజ మేరీ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాలలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించాలన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మార్కాపురం పట్టణం : 19మంది రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన రూ.11.62లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మీ గురువారం పంపిణీ చేశారు.

పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు

కొనకనమిట్ల: గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని కనిగిరి డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఇంజినీరింగ్ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు.

ట్యాంకు ఎక్కిన నీటి డబ్బా..

పొదిలి : పొదిలి మండలం రాజుపాలెం గ్రామంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు ఇది. రాష్ట్రంలోనే అత్యధిక శాతం నీటిలో ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో ఇది ఒకటి. గత కొన్నేళ్లుగా పొదిలి నుంచి పంపింగ్ చేసే తాగునీరు ట్యాంకుకు ఎక్కడం లేదు. దీంతో నేరుగా వీధి కుళాయిలకు నీటిని సరఫరా చేస్తున్నారు. పది రోజులకొకసారి మాత్రమే నీటిని వదులుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ట్యాంకు సమీపంలో రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలు ఉన్నాయి. సింథటిక్ ట్యాంకును ఓవర్‌హెడ్‌ట్యాంకు పైన అమర్చి పక్కనే ఉన్న డీప్‌బోరు నీటితో నింపుతున్నారు. ఆ నీటిని దేవాలయాల్లోని కుళాయిలకు అందేలా పైపులైను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఫ్లోరైడ్ నీటి సమస్య తీర్చాలన్న అధికారుల అసలు లక్ష్యం నెరవేరకపోయినా వాడుక నీటి అవసరాలైనా ఇలా తీరుతుందని గ్రామస్థులు అంటున్నారు.

ఇంకెన్నాళ్లీ కన్నీటి కష్టం.!

☛ అడుగంటిన భూగర్భజలాలు ☛ నాలుగురోజుగా నీటికి కటకట

త్రిపురాంతకం, న్యూస్‌టుడే:

మండలంలో సాగర్ ప్రధాన కాలువ ప్రవహిస్తున్నప్పటికీ దానికి ఆనుకుని ఉన్న కొన్ని గ్రామాల ప్రజలు నీటి కోసం విలవిలలాడుతున్నారు. ఇంకెంత కాలం మాకు ఈ నీటి సమస్య అంటూ ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు లేకపోవడంతో మండలంలోని చెర్లోపల్లి, లేళ్లపల్లి, దువ్వలి ప్రజలు మాత్రం నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా పైపులైన్ వేశారు. కానీ ఇప్పటివరకు ఆ కుళాయిలకు చుక్క నీటిని కూడా సరఫరా చేసిన దాఖలాలు లేవు. లేళ్లపల్లి, దువ్వలి గ్రామాల్లో జల్ జీవన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు గత పాలకులు పైపులైన్ వేసి వదిలేశారు. అయితే నీటిని సరఫరా చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విశ్వనాధపురం వద్ద ప్రత్యేక సంపును ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చెర్లోపల్లిలో జల్‌జీవన్ మిషన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు గ్రామ సమీపంలోని చెరువులో బోరును వేయగా భూగర్భ జలాలు అడుగంటడంతో పూర్తిగా ఆగిపోయింది. గ్రామంలోని బోరు కూడా అడుగంటడంతో ట్యాంకు నుంచి సరఫరా కూడా దాదాపు ఆగిపోయింది. దీంతో గత నాలుగు రోజులుగా గ్రామస్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిరుపయోగంగా లేళ్లపల్లి ఓవర్ హెడ్ ట్యాంకు

చెర్లోపల్లిలో అలంకారప్రాయంగా మారిన జల్‌జీవన్ మిషన్ పైపులైను

దాహార్తి తీర్చండి..



గ్రామంలోని బోర్లు అడుగంటడంతో తీవ్ర నీటి సమస్య ఏర్పడింది. గత నాలుగు రోజులుగా గ్రామంలో నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకొని దాహార్తిని తీర్చాలి.
- పి.సాంబశివరావు, చెర్లోపల్లి, త్రిపురాంతకం

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన పొందుగుల విజయలక్ష్మీ భర్త పొందుగుల వెంకటరెడ్డి నివాసం, డోరు నెం.12-10-280HIG-92 భరత్‌నగర్ కాలనీ, మూసాపేట, బాలానగర్, రంగారెడ్డి జిల్లా. ప్రస్తుత నివాసులైన వారికి స్థిరాస్తి అయిన ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలము, దేవరాజుగట్టు గ్రామ పంచాయితీకి చెందిన దేవరాజుగట్టు గ్రామ యిలాకాలో సర్వే నెం.253/1బిలో య.0-20 సెంట్లు, 253/1ఎలో య.0-22 సెంట్లు, 252/1లో య.0-01 సెంట్లు మరియు సర్వే నెం.254/బి1లో య.0-53 సెంట్లు విస్తీర్ణం వెరశి య.0-96 సెంట్లు గల భూమి యావత్తునకు హద్దులు **తూర్పు**-పోకల గంగయ్య వగైరాల భూమి, **పడమర**-హైవే రోడ్డు, **ఉత్తరం**-ఇతరుల ప్లాట్లు, **దక్షిణము**-దండా సుబ్బారెడ్డి వగైరాల భూమి కలదు. కావున ఈ భూమిని గతంలో అనగా 10/7/2024వ తేదిన 1.గొలమారి లక్ష్మీరెడ్డి తండ్రి గాలిరెడ్డి నివాసం: డోరు నెం.10-104-19-3-ఎ, జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా 2.బట్టగిరి సుబ్బారెడ్డి తండ్రి వెంకట రెడ్డి నివాసం: డోరు నెం.10-109-19, జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా కాపురస్తులు స్థిరాస్థి విక్రయ అడ్వాన్స్ అగ్రిమెంటు జరిగినది. ఈ అగ్రిమెంటు ప్రకారం మిగతా పైకము 5 నెలలు అనగా 10/12/2024వ తేదిలోపు చెల్లించవలెను. ఒక వేళ చెల్లించని యెడల అగ్రిమెంటు రద్దు అయినట్లుగా భావించవలెను అని అగ్రిమెంటు జరిగినది. కావున ఈ అగ్రిమెంటు రద్దుపరచుట జరిగినది. ఈ దినము వరకు అగ్రిమెంటు కొనసాగింపు కొరకు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు.కాబట్టి పైన కనపరచిన స్థిరాస్తి షెడ్యూలు భూమిని వేరొక్కరు కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారు. పై స్థిరాస్తి యొక్క భూమి కొనుగోలు పై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో ఈ దినము నుండి 15 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలసినదిగా మిక్కిలి ప్రార్థిస్తున్నాము.

ఇట్లు: G.N.నవీన్‌కుమార్, అడ్వకేట్, మార్కాపురం. ఫోన్: 9000450215

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

ఏడాది పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

కనిగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం కనిగిరి పట్టణంలోని 16, 17 వార్డుల్లో 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. జగన్ మాత్రం తన పైశాచిక చేష్టలను మర్చిపోలేదన్నారు. ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసినా రాష్ట్రంలో ఏదో ఒక విధంగా అల్లకల్లోలం సృష్టించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ అరాచక, హింసా వాదాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ.. వైకాపా నాయకులు రౌడీయిజాన్ని నమ్ముకుని ఏదో ఒక విధంగా రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని ఎవరూ నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వి.మనోహరరావు, రావమల్ల శ్రీనివాసరెడ్డి, జేబీ పుల్లారెడ్డి, ఐ.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి, ఎమ్మెల్యేలు అమరావతి మైదానంలో రూ.24 లక్షల పైగా విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని మోడల్ స్కూల్‌కు రూ. కోటితో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఆలయ భూములు కాపాడాలని వినతి..

పామూరు: పామూరులోని మదన వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించి అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని భాజపా నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం కనిగిరి వచ్చిన మంత్రి నెల్లూరు వెళుతూ పామూరులోని సీహెచ్‌సీకి దగ్గరలో 565 జాతీయ రహదారిపై కొద్దిసేపు ఆగారు. ఈ సమయంలో ఆయన మంత్రిని కలిసి ఆలయ భూముల సంబంధించి వివరించారు. పామూరులో ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిలో సీసీ రహదారులు నిర్మించి ఒక్కో ప్లాటు రూ.40 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్ చేశారని, జాతీయ రహదారి నిర్మాణంలో ఆలయ భూమి పోతే కొందరు ప్రైవేటు వ్యక్తులు పరిహారాన్ని పొందాలని చూస్తున్నారని తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో భాజపా నాయకులు జేసీ సుబ్బయ్య, కె.హరగోపాల్ తదితరులు ఉన్నారు.

పాతూరు.. సమస్యలతో బేజారు

న్యూస్‌టుడే, కనిగిరి

కనిగిరి పట్టణంలోని పాతూరులో మౌలిక వసతులు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ డ్రైనేజీ రోడ్లు, దెబ్బతిన్న మురుగు కాలువలు అన్ని వీధుల్లో కనిపిస్తున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని ఒంగోలు బస్టాండ్, బోయపాలెం, ఎస్సీపాలెం, హనీఫ్ స్తూపం తదితర ప్రాంతాలన్నీ పాతూరు కిందికి వస్తాయి. ఇక్కడ సుమారు నాలుగు వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. కాలువలు అధ్వానంగా ఉండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. రోడ్లపై తరచూ మురుగునీరు నిలిచిపోతుంది. కుళాయి పైపులు లీకై మురుగు కాలువల్లో నుంచే వెళ్తున్నాయి. బోయపాలెం, కొండమీదకు వెళ్లే వీధి, కసినం నడవడానికి సరిగా దారిలేదు.

ఒంగోలు బస్టాండ్ ప్రాంతంలో పైపులైనుకు లీకులు

లోపించిన చెత్తశుద్ధి

ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. ఖాళీ ప్రదేశాల్లో వేసే చెత్త, కుళ్లిన కూరగాయలతో దుర్వాసన వస్తోంది. దీంతోపాటు రోడ్డుకిరువైపులా చిల్లచెట్లు ఉండడం, వీధిలైట్లు వెలగక పోవడం, కుక్కలు, పందుల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు. కొళాయి పైపులు లీకేజీలు కావడంతో నీరంతా నేల పాలవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాతూరులో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్‌ను వివరణ కోరగా.. చెత్త వేయకుండా చూస్తున్నారు. రోడ్లపై మురుగునీరు లేకుండా చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.

ఈవోఆర్డీ బాధ్యతల స్వీకరణ

పీసీపల్లి, న్యూస్‌టుడే: మండల ఈవోఆర్డీగా నాగేశ్వరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మద్దిపాడు మండలంలో విధులు నిర్వహిస్తూ పీసీపల్లికు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పీసీపల్లి పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ ఇన్‌ఛార్జి ఈవోఆర్డీగా విధులు నిర్వహిస్తున్నారు. నూతన ఈవోఆర్డీ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

142 పొగాకు బేళ్ల తిరస్కరణ

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో గురువారం 142 బేళ్ళ తిరస్కరణకు గురయ్యాయి. ఆలకూరపాడు, రావివారిపాలెం, పాలేటిపాడు, జయవరం, ఆనంతవరం గ్రామాలకు చెందిన రైతులు 1,054 బేళ్లను తీసుకురాగా.. 912 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.211 పలికినట్లు వేలం కేంద్ర నిర్వాహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

కొండపి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా తిరుపతమ్మ

టంగుటూరు, పొన్నలూరు, న్యూస్‌టుడే: కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్‌పర్సన్‌గా కట్ట తిరుపతమ్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్వగ్రామం పొన్నలూరు మండలం పైరెడ్డిపాలెం. ఆమె భర్త కోటిరెడ్డి తెదేపాలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీకి సేవలందిస్తున్నారు. గతంలో రెండు సార్లు గ్రామ సర్పంచిగా, ఒకసారి ఎంపీటీసీ సభ్యుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన జిల్లా తెలుగు రైతు విభాగం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ మాట్లాడుతూ ఏఎంసీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.


ఉపాధ్యాయ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసరావు యూటీఎఫ్ నాయకులు

కుటుంబ సంక్షేమ నిధితో బాసట

కనిగిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ నిధి బాసటగా నిలుస్తుందని కనిగిరి మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఇటీవల మృతి చెందిన రామారావు, వెంగయ్య కుటుంబాలకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల కుటుంబ సంక్షేమ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. యూటీఎఫ్ చేపట్టిన సంక్షేమ నిధి పథకం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి ఎంఈవో శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు రవి, పోటులూరయ్య, రాము, నరసింహం, ఖాజారహంతుల్లా, మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు అడ్డుకుంటే దాడిచేశారని ఫిర్యాదు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని వెలుగువారిపాలెం పంచాయతీ పరిధి గంగపాలెంలో భూ ఆక్రమణలను అడ్డుకుంటే దాడులు చేశారని ఆ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు గురువారం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. గ్రామంలోని సర్వే నంబరు 681, 682లోని ప్రభుత్వ పోరంబోకు భూమిలో పెద్దల కాలం నుంచి దిబ్బలు వేసుకొని స్థానికులు ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం ఆ స్థలాల్లో కొందరు రేకుల షెడ్లు వేయగా.. అదే గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి, అతని అనుచరులు వాటిని కూల్చి వేశారు. ఆ ప్రాంతంలో హద్దురాళ్లను పాతించేందుకు కొందరిని తీసుకురాగా.. మొగల్ సిలార్‌బీ, సయ్యద్ మహబూ అనే మహిళలు ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహించి దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. దీంతోపాటు దుర్భాషలాడి తమను ఇబ్బందులకు గురిచేశారని మహిళలు పేర్కొన్నారు. గతంలో ఆ ప్రాంతాన్ని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేస్తే వాటిని కూడా తొలగించారని వివరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నలను కలిసి విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ముండ్లమూరు: ప్రజల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ముండ్లమూరు ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. రెవెన్యూ, విద్యుత్తు, కుటుంబ కలహాల తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని, వీటిని త్వరగా పరిష్కరిస్తామన్నారు. మండలంలోని తొమ్మిది పంచాయతీలకు మంజూరైన ట్రాక్టర్లను ఆమె పంపిణీ చేశారు. గ్రామాల్లో చెత్త సేకరించి సంపద కేంద్రాలకు తరలించేందుకు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ట్రాక్టర్లు కదిరాల అలీసాగర్ నడిపి ప్రారంభించారు. వ్యవసాయశాఖ ద్వారా 80 శాతం రాయితీపై మంజూరైన మూడు డ్రోన్లను పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు సాగు చేసే రైతులకు మొక్కలు అందజేశారు. కార్యాలయం ప్రహరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో బాలజీనాయక్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కోడిగ మస్తాన్‌రావు, ఏవో తిరుపతిరావు, తెదేపా మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, నాయకులు సోమేపల్లి శ్రీనివాసరావు, కుందుమాటి శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వేములు, కమ్మవారిపాలెం, రాజగోపాల్‌రెడ్డినగర్ గ్రామాల్లో 'సుపరి పాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆ అభిమాన నాగేలి బహూకరించారు. రాజగోపాల్‌రెడ్డినగర్‌లో పలువురు వైకాపాను వీడి ఆమె సమక్షంలో తెదేపాలో చేరారు. వేంపాడులో 25 కుటుంబాలు తెదేపాలో చేరాయి. ముండ్లమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● పొన్నలూరు: మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ దామర్ల సత్య పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ముందుగా ముత్తరాసుపాలెంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముప్పాళ్ల, రాజోలుపాడు, కె.అగ్రహారం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు కర్ణ కోటిరెడ్డి, అనుమోలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ప్రారంభిస్తున్న తెదేపా నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి

మానవత సేవా సంస్థ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న మానవత సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు

దర్శి, న్యూస్‌టుడే: దర్శిలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న మానవత సేవా సంస్థ ఏడాది పూర్తయిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్‌గా దేవతి ప్రసాద్, కోఛైర్మన్‌గా వాకా జనార్దనరెడ్డి, కన్వీనర్‌గా దరిరెడ్డి వెంకటరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చీదెళ్ల బసవయ్య, సహాధ్యక్షుడిగా అడపాల గణేష్, ప్రధాన కార్యదర్శిగా గొర్రెపాటి వేణు, కోశాధికారిగా చింత తిరుపతిరెడ్డి, జిల్లా డైరెక్టర్‌గా కపురం శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించిన యల్లమందారెడ్డి నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.

వైభవంగా నారాయణస్వామి ఆరాధనోత్సవం

సి.ఎస్.పురం: మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారి ఆరాధన మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్వామివారి పల్లకిసేవ, పంచహారతులు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షలు చేసి స్వామి వారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం, అల్పాహారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోలాటం ఆకట్టుకుంది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కె.చిన్న ఆదినారాయణ, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కోలాటం ఆడుతున్న విద్యార్థులు

రాయితీపై కంది విత్తనాలు

దొనకొండ: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రాయితీపై కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో బాలకృష్ణ నాయక్ చెప్పారు. ఒక్కో రైతుకు 4 కేజీలు ఇస్తామని, రాయితీపోను కేజీకి రూ.100 చెల్లించాలని తెలిపారు. వానలు పడితే వెంటనే వచ్చి విత్తనాలు తీసుకెళ్లాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కురిచేడు మండలం బయ్యవరంలోని అన్ని వీధుల్లో లైట్లు వెలగడం లేదు. నివాసాల నుంచి బయటకు రావాలంటే భయ భ్రాంతులకు గురవుతున్నాం. – నరసింహ, గ్రామస్థుడు
✓: వారం రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం. – వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

?: టంగుటూరు మండలం మల్లవరప్పాడు వెళ్లే మార్గంలో చెత్తను రోడ్డు వెంబడి వేస్తున్నారు. –గ్రామస్థులు
✓: పారబోసిన చెత్తను తొలగించి సంపద కేంద్రానికి తరలిస్తాం. –జాన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి మండలం చిమట తూర్పు కొత్తూరులో కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయాయి. మురుగునీరు నిలిచిపోతుంది. –బాలకోటయ్య, స్థానికుడు
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వెంటనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. –నాగూర్‌వలి, డిప్యూటీ ఎంపీడీవో

?: హెచ్‌ఎంపాడు నుంచి కొత్తూరు వరకు కనిగిరి-కంభం రహదారి నుంచి అర కిలోమీటరు మేర రోడ్డు వేస్తే కిలోమీటరు మేర దూరం తగ్గుతుంది. – వెంకటకొండయ్య, స్థానికుడు
✓: సర్పంచి, పంచాయతీ కార్యదర్శులకు సూచనలిచ్చి చర్యలు తీసుకుంటాం. – బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ

-న్యూస్‌టుడే, కురిచేడు, టంగుటూరు, మర్రిపూడి, హనుమంతునిపాడు

పైపులైన్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

ముండ్లమూరు: మండలంలోని శంకరాపురం- నూజెళ్లపల్లి గ్రామాల మధ్య ఎన్‌ఏపీ పైపులైన్ లీకు కావడంతో తాగునీరు వృథాగా పోతుంది. ఈ సమస్యను 'ఈనాడు- మేమున్నాం.. . మీకుతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టారు.

కారంచేడు మృతవీరులకు నివాళి

దర్శి, న్యూస్‌టుడే: కారంచేడు దళితుల హత్యాకాండకు 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం మృతవీరులకు దళిత, నవ్యాంధ్ర మాదిగ సంఘ సభ్యులు నివాళులర్పించారు. దర్శి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందప్రసాద్, ప్రేమ్‌కుమార్, రమేష్, వీరయ్య, నాగేశ్వరరావు, సాల్మన్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తత అవసరం

పామూరు: జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారిణి రవళి ప్రియాంక, మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు సూచించారు. డెంగీపై స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. జ్వరం సోకిన వెంటనే అలసత్వం చేయకుండా వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానాచార్యులు కె.సజన, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థినులు

ఆర్టీసీ బస్టాండు.. వ్యర్థాలు మెండు

సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ నిత్యం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతుంది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన చిరు జల్లులకు దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. అటువైపుగా వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. చుట్టుపక్కల ఉన్న చిరు వ్యాపారులు, దుకాణదారులు కుళ్లిన కాయలు, పండ్లు, ప్లాస్టిక్ సంచులు వేస్తున్నారు. వాటిని పందులు, కుక్కలు చిందరవందర చేస్తున్నాయి. దోమలు సైతం వ్యాప్తి చెందుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి జగదీష్‌ను వివరణ కోరగా.. వెంటనే పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు తొలగించి బ్లీచింగ్ చల్లిస్తామని అన్నారు. –న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

మురుగు... శుభ్రత కనుమరుగు

పొన్నలూరు మండలంలోని కె.అగ్రహారం నుంచి కోటపాడు వెళ్లే రహదారిలో మురుగునీరు నిలిచిపోయింది. దీనివల్ల దుర్వాసన రావడంతో పాటు, దోమలకు ఆవాసంగా మారి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది కాలువలో నీరు నిలవకుండా చర్యలు తీసుకొని బ్లీచింగ్ చల్లించాలని కోరారు. ఈ విషయంపై అగ్రహారం పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా.. గ్రామంలో పూడికతీత పనులు మొదలుపెట్టామని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, పొన్నలూరు

విద్యుత్తు స్తంభం.. దారికి అడ్డం

పీసీపల్లి మండలం కమ్మవారిపల్లిలో అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమే ఈ చిత్రం. ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో నూతన విద్యుత్తు స్తంభాలు, తీగలు అమర్చుతున్నారు. అంతవరకు బాగానే ఉన్నా. . కమ్మవారిపల్లిలో రహదారి మధ్యలో వేసిన విద్యుత్తు స్తంభం వల్ల అటుగా వాహనాలు వెళ్లలేని పరిస్థితి. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ పవన్‌కుమార్‌ను వివరణ కోరగా.. గుత్తేదారుడితో చర్చించి స్తంభం పక్కకు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

విద్యుత్తు, తాగునీటి సమస్యలపై మొర

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో గత సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని సభ్యులు ధ్వజమెత్తారు. ప్రధానంగా విద్యుత్తు సరఫరా, మంచినీటి సమస్యలు వెంటాడుతున్నాయని వైస్ ఎంపీపీ బెంజిమెన్, ఎంపీటీసీ సభ్యుడు తిరుపతిరెడ్డి, సర్పంచులు రామకృష్ణ, కృష్ణారెడ్డిలు వివరించారు. కొత్త పరివర్తకాలు, స్తంభాలు వేస్తున్నందున సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మణికంఠ తెలపగా.. ఎంపీపీ కలుగజేసుకొని సభ్యుల ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలతో లింగంగుంట్ల, నందనవనం గ్రామాలకు నీరు రావడం లేదని ఎంపీటీసీ సభ్యుడు నారాయణస్వామి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడంతో విద్యార్థులు దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని సభ్యులు తెలియజేయగా.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంఈవో పెద్దిరాజు సమాధానం ఇచ్చారు. ఉపాధి కూలీల నుంచి సిబ్బంది కమీషన్‌లు తీసుకుంటున్నారని, పలువురు ఆరోపించగా.. విచారణ చేస్తామని ఏపీవో వినయ్ తెలిపారు. రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దారు నాగుల్‌మీరా కోరారు. ఎంపీడీవో రంగసుబ్బారాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఏఈ మణికంఠను ప్రశ్నిస్తున్న ఎంపీపీ సావిత్రి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

హామీలు అమలు చేయాల్సిందే

దర్శి, న్యూస్‌టుడే: వైకాపా పాలనకు మించి ప్రజలకు సంక్షేమం అందిస్తామని ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. దర్శిలోని సుందరయ్య భవన్‌లో గురువారం సీపీఎం మండల కమిటీ సమావేశంలో కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా 'ప్రభుత్వ ప్రయాణం ప్రజల వైపా..కార్పొరేట్ల వైపా' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆంజనేయులు మాట్లాడుతూ.. హామీలన్నీ అమలు చేయకుండా సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారావు, నారాయణ, వెంకటేశ్వరరావు, కాలెబాషా, ఆదినారాయణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరగకముందే మేల్కొనండి

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని బొద్దికూరపాడులో గతంలో గ్రామీణ బ్యాంకు నిర్వహించిన ప్రాంతంలో విద్యుత్తు స్తంభం ప్రమాదాలకు నెలవుగా మారింది. అడుగు భాగాన పగుళ్లు ఏర్పడి కోతకు గురైంది. ఓ మోస్తరు గాలులు వీచినా నేలకొరిగే అవకాశం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ రామకృష్ణారెడ్డిని వివరణ కోరగా.. వెంటనే ఆ స్తంభాన్ని పరిశీలించి సమస్య తీవ్రతను గుర్తిస్తామన్నారు. వీలైనంత త్వరలోనే కొత్త స్తంభం ఏర్పాటు చేయించి ప్రమాదాలకు తావులేకుండా చూస్తామని తెలిపారు.

ఎక్కామంటే బళ్లు... హూనమే ఒళ్లు!

న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

కొండపి నియోజకవర్గంలోని పలు రహదారులను గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో అవి అధ్వానంగా మారాయి. సింగరాయకొండ మండలంలోని శానంపూడి, కనుమళ్ల, పాకల గ్రామాల్లోని ప్రధాన మార్గాల్లో భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శానంపూడి సమీపంలో కంకర రాళ్లు తేలిన రహదారి

గుంతలతో అధ్వానంగా మారి..

మండలంలోని శానంపూడి వెళ్లే ప్రధాన రహదారిని పదేళ్ల క్రితం నిర్మించారు. బస్సు సౌకర్యం లేక పోవడంతో నిత్యం వందల సంఖ్యలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు వివిధ పనుల కోసం మండల కేంద్రం సింగరాయకొండకు రాకపోకలు సాగిస్తుంటారు. 16వ జాతీయ రహదారి నుంచి 4 కిలోమీటర్ల రోడ్డు పొడవునా భారీ గుంతలు ఏర్పడ్డాయి. అత్యవసర సమయంలో బాలింతలు, వృద్ధులు ఈ మార్గం ద్వారా మండల కేంద్రానికి వైద్య పరీక్షలకు రావాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. పాకల సముద్ర తీరానికి పర్యాటకులు తమ కుటుంబ సభ్యులతో నిత్యం వందల సంఖ్యలో తరలి వస్తుంటారు. జాతీయ రహదారి వద్ద నుంచి తీర ప్రాంతానికి వాహనాలు వచ్చేందుకు గత తెదేపా ప్రభుత్వంలో రోడ్డు నిర్మించారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ రోడ్డును ఏమాత్రం పట్టించుకోలేదు. ఫలితంగా ఇటువైపు వచ్చేవారికి అవస్థలు తప్పడం లేదు. దీనిపై పంచాయతీరాజ్ డీఈ టి.రమణయ్యను వివరణ కోరగా.. మండలంలో రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే టెండర్లకు ఆహ్వానించి పనులు చేపడతామని తెలిపారు.

ఉపాధ్యాయులను నియమించాలని విజ్ఞప్తి

పామూరు, న్యూస్‌టుడే: మండలంలోని కంబాలదిన్నె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎంసీ ఛైర్మన్ రాయి మధు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్యలు కోరారు. ఈ మేరకు గురువారం వారు ఎంఈవోలు పి.కోటిరెడ్డి, జి.కరుణకుమారిలకు వినతిపత్రం అందజేశారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా ఇటీవల జరిగిన బదిలీల్లో వేరే పాఠశాలకు వెళ్లారని చెప్పారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై ఒక ఉపాధ్యాయిని పనిచేస్తున్నారని, ఆమె కూడా త్వరలో ఇతర పాఠశాలకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల తనిఖీకి వచ్చిన ఎంఈవోలకు సమస్యను వివరించారు. ఒకటి నుంచి అయిదు తరగతుల వరకు 40 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.

సామంతపూడి గ్రామ పంచాయతీ, దర్శి మండలం, ప్రకాశం జిల్లా

టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 02/2025 తేది: 17.07.2025

ప్రకాశం జిల్లా, దర్శి మండలం, సామంతపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ చేపల చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొనుటకుగాను 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా మూడు సంవత్సరములకు టెండర్-కం-బహిరంగ వేలం తేది 28.07.2025న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద టెండర్-కం-బహిరంగ వేలం పద్ధతి ద్వారా జరపబడును.

షరతులు: 1. సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద అదే రోజు రూ. 1,000/లు చెల్లించి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల లోపు టెండర్ ఫారం పొందవలెను. 2. పూర్తి చేసిన టెండర్ షెడ్యూలు ఫారం అదే రోజు మధ్యాహ్నం 1.00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడును. 3. సీల్డు టెండర్ కం షెడ్యూలు ఫారంతో రూ. 7,87,500/- లు ఏదైనా బ్యాంక్ నుండి పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, సామంతపూడి పేరు మీద డి.డి. తీసి జతపరచవలెను. 4. బహిరంగ వేలములో పాల్గొనేవారు ధరావత్తు క్రింద రూ.7,87,500/-లు ముందుగా చెల్లించి వేలములో పాల్గొనవలెను. 5. టెండర్-కం వేలములో పాల్గొనువారు రూ.6,00,000/-లకు సాల్వెన్సీ సర్టిఫికేటు సమర్పించవలెను. 6. ప్రభుత్వ మద్దతు ధర రూ. 31,50,000/- రాని యెడల టెండరు కం బహిరంగ వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయతీకి పూర్తి అధికారము కలదు. 7. టెండరులోగాని లేదా బహిరంగ వేలంలోగాని ఏది హెచ్చు మొత్తము అయినచో దానిని మాత్రమే స్వీకరించబడును. 8. పాటకు చెల్లించు ధరావత్తును చివరి సంవత్సరము కిస్తీలో జమచేసుకొనబడును. 9. టెండరు కం బహిరంగ వేలంపాటలో వచ్చిన హెచ్చు మొత్తమును మూడు సమాన కిస్తీలుగా విభజించి ఏ సంవత్సరము కిస్తీ ఆ సంవత్సరము జులై నెల మొదటి వారంలో చెల్లించి చెరువులో చేపపిల్లలను వేసుకొనవలెను. అట్లు చెల్లించనిచో వారి టెండరు కం బహిరంగ వేలం పాటను రద్దు చేసి తిరిగి వేలం పాటను నిర్వహించబడును. మరల జరుగు వేలం పాటలో తక్కువ మొత్తమునకు వచ్చిన ఎడల నష్టమును మొదటి పాటదారుని నుండి వసూలు చేయబడును. 10. రైతుల ప్రయోజనమునకు ఎటువంటి నష్టము కలిగించరాదు. 11. టెండరు కం బహిరంగ వేలంపాట జరిగిన 15 రోజులలో మొదటి సంవత్సరము కిస్తీ చెల్లించి పంచాయతీ వారికి స్టాంప్ మరియు రిజిస్ట్రేషన్ చట్టము ప్రకారం పంచాయతీ వారికి రిజిస్టర్ చేయవలెను.12. ప్రకృతి వైపరీత్యముల వలనకానీ మరియు ఏ ఇతర కారణముల వలనగానీ చెరువులోని చేపలకు నష్టము కలిగినచో ఆ నష్టమునకు పంచాయతీ వారికి ఎటువంటి బాధ్యత లేదు. అన్నియు పాటదారుడే భరించవలెను.13. ప్రకృతి వైపరీత్యములు వలన నష్టము వాటిల్లినచో వేలం కాలపరిమితి పొడిగించుటకుగాని సదరు మొత్తం వేలంపాట కిస్తీ రద్దుపరుచుటగాని వీలుపడదు. 14. వేలం యొక్క కాలపరిమితి 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా 3 సంవత్సరములు అనగా తేది 01.07.2025 నుండి 30.06.2028 వరకు అనగా మూడు సంవత్సరములకు మాత్రమే. 15. ప్రకృతి వైపరీత్యముల వలన జరిగిన నష్టములకు గ్రామ పంచాయతీ ఎలాంటి నష్టపరిహారం చెల్లించదు. 16. కిస్తీని పూర్తిగా పంచాయతీ షరతుల మేరకు చెల్లించి పంచాయతీ కార్యదర్శిగారి లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు పొంది చెరువులో చేపలను పెంచుకొనవలెను.
17. పంచాయతీకి బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు.
18. హెచ్చుపాటదారు ఇన్సూరెన్సు చేయించుకొనవలెను. 19. టెండరు షరతులు మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

సం/- ఏ. శ్రీనువాసులు
పంచాయతీ కార్యదర్శి,
సామంతపూడి గ్రామపంచాయతీ,
దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ నెం: 9705282132

సం/- అమరా గంగమ్మ
సర్పంచ్
సామంతపూడి గ్రామపంచాయతీ
దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

సమస్యలకు 48 గంటల్లో పరిష్కారం

❖ నగరంలో మూడు చోట్ల ఫిర్యాదు పెట్టెల ఏర్పాటు

డీజేఆర్ ప్రజావాణి ఫిర్యాదుల పెట్టెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, తెదేపా నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సత్వరం ప్రజా సమస్యలు పరిష్కరించేలా డీజేఆర్ ప్రజావాణి ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. నగరంలోని రంగరాయుడు చెరువు, అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను గురువారం ప్రారంభించారు. సమస్య ఏదైనా అర్జీ రాసి ఇందులో వేయాలని... పరిశీలించి 48 గంటల్లోగా పరిష్కరిస్తామని తెలిపారు. లేని పక్షంలో అందుకు గల కారణాలు తెలియజేస్తామని చెప్పారు. పోలీసు స్టేషన్ మొదలు ఏ ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి జరిగినా, పని చేయకున్నా... వివరాలు రాసి ఇందులో వేయవచ్చని తెలిపారు. తెదేపా నగర అధ్యక్షుడు బండారు మదన్, నాయకులు దాచర్ల వెంకట రమణయ్య, షేక్ కపిల్‌బాషా, సింగరాజు రాంబాబు, ఎద్దు శశికాంత్ భూషణ్, పెద్దిశెట్టి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

మాచవరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికీ తెలియజేయాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మండలాల కమిటీ, క్లస్టర్ ఇన్‌ఛార్జులతో ఒంగోలులోని కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలన్నారు. పరిశీలకుడు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి స్వాములు, మండలాధ్యక్షులు హరిబాబు, రాఘవరావు, చలమయ్య, నాగేశ్వరరావు, మనోజ్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు గొల్లపూడి సుబ్బారావు, మండవ జయంత్‌బాబు; అబ్బూరి శ్రీనివాసరావు, కె.లోకేష్ పాల్గొన్నారు.

❖ మాచవరంలో గురువారం రాత్రి నిర్వహించిన 'సుపరిపాలన' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు పాటిబండ్ల రాము, అప్పయ్య, నువ్వుల మీరయ్య, మాజీ సర్పంచి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

కాలువలు శుభ్రం చేయడం లేదు...: ఒంగోలు గ్రామీణం: 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా'లో భాగంగా నగరంలోని 34, 35 డివిజన్లలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ గురువారం పర్యటించారు. ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదని కొందరు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, పార్టీ నగర అధ్యక్షుడు మదన్, కార్పొరేటర్ శాండిల్య, రాష్ట్ర కార్యదర్శి కె.కుసుమకుమారి, నాయకులు దాయనేని ధర్మ, అబ్బూరి వెంకటేశ్వర్లు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలుకు డిమాండు

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈశ్వరయ్య

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికల హామీ మేరకు యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మల్లయ్య లింగం భవన్‌లో గురువారం నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు... ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రతి జిల్లాలో ఐటీ పరిశ్రమలతో పాటు, ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రాజేంద్రబాబు, నాయకులు యుగంధర్, జి.సంతోష్‌కుమార్, పి.ప్రభాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పీ-4 అమలుపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో జిల్లాలో పీ-4 కార్యక్రమం అమలుపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడంతో పాటు... వారిని దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా పెద్దఎత్తున త్వరగా గుర్తించాలని ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేపట్టిన కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జేసీ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీపీవో జీవీ.నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, డీఎస్‌వో పద్మశ్రీ, నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'సాగర్' కల... నెరవేరిన వేళ!

❖ కె.వి.పాలెం పథకానికి చేరిన జలాలు

న్యూస్‌టుడే - చీమకుర్తి

రక్షిత పథకం సంపు, ట్యాంకు

సంపులోకి చేరుతున్న సాగర్ జలాలు

సాంకేతిక చిక్కులతో కె.వి.పాలెం రక్షిత పథకం లక్ష్యం పూర్తి స్థాయిలో నెరవేరడం లేదు. ఈ నేపథ్యంలో సమస్యను అధిగమించేందుకు గత కొద్ది రోజులుగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించి... ఎట్టకేలకు సాగర్ జలాలు చేరాయి.

రూ.35 లక్షలు వెచ్చించినా...: రామతీర్థం జలాశయం నుంచి దాదాపు పదహారు గ్రామాలకు కె.వి.పాలెం రక్షిత పథకం ద్వారా నీరందిస్తున్నారు. పథకం పేరున్న కె.వి.పాలెం, ఆ పరిసరాలకు మాత్రం నీరు అందడం లేదు. దీంతో అక్కడి ఓవర్ హెడ్ ట్యాంకు సైతం ఏళ్లుగా నిరుపయోగంగా మారింది. ఈ విషయమై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితం కావడం, స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చూపడంతో... కె.వి.పాలెం - ముప్పవారిపాలెం పైపు లైనుకు రూ.35 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో మరమ్మతులు చేయించారు. కొత్తగా సంపు నిర్మించారు. ఇంత చేసినా నీరు మాత్రం రాలేదు. మర్రిపాలెం వద్ద మరో సంపు నిర్మించి.. అధిక సామర్థ్యం కలిగిన మోటార్లు ఏర్పాటు చేస్తే తప్ప నీరు వచ్చే పరిస్థితి లేదని అధికారులు తేల్చారు.

ఫలించిన ప్రయత్నం...: సమస్య 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో స్థానికుల వినతి మేరకు ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకటశేషయ్య స్పందించారు. సొంత నిధులు రూ.15 లక్షల మేర వెచ్చించి సంపు నిర్మించి కొత్త మోటార్లు ఏర్పాటు చేయించారు. ఆ పనులు పూర్తి కావడంతో గురువారం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఆ ప్రయత్నం ఫలించి కె.వి.పాలెం సంపునకు నీరు చేరింది. ఏళ్లుగా వినియోగంలో లేని ఓహెచ్‌టీని శుభ్రం చేశాక నీరు నింపేందుకు నిర్ణయించారు. వారం పది రోజుల్లో పూర్తిస్థాయిలో సరఫరా ప్రారంభించే అవకాశం ఉందని చీమకుర్తి నీటి సంఘం అధ్యక్షుడు వెంకట నారాయణ తెలిపారు.

ఎమ్మెల్యేకు ఏఎంసీ డైరెక్టర్ల సత్కారం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: జనసేన నాయకుడు కొణిజేటి ధనుష్‌ను మద్దిపాడు ఏఎంసీ డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను జనసేన నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు, చదలవాడ ఎంపీటీసీ సభ్యుడు శివకృష్ణ, నాయకులు నున్నా బాలసుబ్రహ్మణ్యం, కేశినేని నాగరాజు, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

❖ **సంతనూతలపాడు:** ఏఎంసీ డైరెక్టర్లుగా నియమితులైన కండ్లగుంట వెంకట శ్రీలత, పఠాన్ మునీర్ పర్వీన్‌లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంచి పనితీరుతో అందరి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి సంఘం అధ్యక్షులు రంగనాయకమ్మ, షేక్ నాయబ్, కొత్తపల్లి పద్మ, గంగుల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే వ్యాధుల నుంచి రక్షణ

రామతీర్థంలో స్థానికులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

చీమకుర్తి, న్యూస్‌టుడే: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమల ద్వారా తలెత్తే మలేరియా, డెంగీ, గన్యా వంటి వ్యాధుల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావుతో కలిసి రామతీర్థం, ఆర్ఎల్‌పురం, బూదవాడ ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో వినియోగంలోని బావుల్లో గంబూషియా చేప పిల్లలు విడిచిపెట్టారు. ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని స్థానికులకు సూచించారు. దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలన్నారు. వైద్యాధికారిణి పి.హరిణి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సాగర్, ఆర్.ప్రసాదరావు, మాధవరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

అధికారులకు ప్రింటర్ అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

డీఆర్సీకి కంప్యూటర్లు అందజేత

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని బంగారు బాల్యం జిల్లా మానవ వనరుల కేంద్రంలో పిల్లల వివరాల కంప్యూటరీకరణకు అవసరమైన నాలుగు కంప్యూటర్లు, నాలుగు ప్రింటర్లతో పాటు ఓ స్కానర్‌ను జిల్లా గనులశాఖ అధికారి రాజశేఖర్ సమకూర్చారు. సదరు సామగ్రిని కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా బంగారు బాల్యం సమన్వయకర్త గిరిధరశర్మ, డీఆర్సీ సభ్యులకు గురువారం అందజేశారు.

డెంగీపై చైతన్యం

నాగులుప్పలపాడు: పోతవరం ఉన్నత పాఠశాలలో గురువారం డెంగీ అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫార్మాసిస్ట్ రత్నకుమార్ తెలియజేశారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు షేక్ కరీముల్లా, విష్ణుమూర్తి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారం

సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కూకట్ల విజయమ్మ, డైరెక్టర్లు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడు సొసైటీ ఛైర్మన్‌గా కూకట్ల విజయమ్మ, డైరెక్టర్లుగా మల్లవరపు రామకృష్ణారెడ్డి, పెరుగు రాము; మంగమూరు సొసైటీ ఛైర్మన్‌గా నల్లూరి నారాయణరావు, డైరెక్టర్లుగా ఎస్కే మస్తాన్ సాహెబ్, కంకణాల గోపీకృష్ణ.. గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన కమిటీలను తెదేపా నాయకులు, సంఘాల సిబ్బంది అభినందించారు. తెదేపా నిర్వహణ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ నల్లూరి కృష్ణారావు, నాయకులు శరత్, తన్నీరు శ్రీనివాసరావు, హరనాథ్ పాల్గొన్నారు.

నృత్యరూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రైతన్నకు వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'రైతులకు కృతజ్ఞతాభివందనం' పేరిట సాయిబాబా సెంట్రల్ స్కూలు విద్యార్థులు గురువారం ప్రదర్శించిన నాటిక, నృత్యరూపకాలు ఆహూతులను అలరించాయి. రైతు కష్టం, నష్టాలు ఎదురైనా పంట రక్షణకు ఆరుగాలం పడే శ్రమను ప్రతిబింబిస్తూ నాలుగో తరగతి చిన్నారులు ఈ ప్రదర్శన ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విలువలు పెంచుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

నిర్మించి పుష్కరం... ఎప్పుడో ప్రారంభం!

మద్దిపాడు గ్రామస్థుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు పన్నెండేళ్ల క్రితం రూ.పది లక్షలు వెచ్చించి నిర్మించిన రక్షిత పథకం ట్యాంకు ఇది. ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకురాలేదు. గుండ్లకమ్మ జలాశయం నుంచి సరఫరా నిలిచిపోతే... ప్రత్యామ్నాయంగా దీని నుంచి ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దిపాడు

దారిపైనే మురుగు... వెళ్లేదెలాగండి!

గుండ్లాపల్లి పారిశ్రామిక వాడ నుంచి నాగులుప్పలపాడు వెళ్లే రహదారిలో తిమ్మనపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో పరిస్థితి ఇది. కొందరు గృహస్థులు వాడుక నీటిని రహదారి పైకి విడిచి పెడుతుండడంతో సమస్య నెలకొంది. దాదాపు కిలోమీటరు మేర మురుగు పారుతోంది. వందలాది వాహనాలు తిరిగే దారి కావడంతో వారంతా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దిపాడు

సదా వృథా... తప్పని వ్యథ

సంతపేటలోని పశువుల ఆసుపత్రి నుంచి నాటు బాబూరావు పార్కుకు వెళ్లే రోడ్డులో పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోతోంది. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నెల రోజులుగా సమస్య ఉందని... సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

భాగ్యనగర్... శుభ్రత లేక బేజార్!

ఒంగోలు నగరం భాగ్యనగర్ నాలుగో లైన్‌లోని 7, 8 వీధుల్లో కాలువలు సరిగా లేక వ్యర్థాలతో పూడిపోయాయి. మురుగు ముందుకు సాగక దుర్వాసన వెలువడుతోంది. సిబ్బంది సైతం సరిగా పట్టించుకోవడం లేదని... దోమల సమస్యా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. శుభ్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు

కారంచేడు మృత వీరులకు నివాళి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: : ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే కారంచేడు మృత వీరులకు నిజమైన నివాళి అని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు పేర్కొన్నారు. కారంచేడు మృత వీరుల 40వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ ఎదురుగా గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు భీమవరపు సుబ్బారావు, చుండూరి రంగారావు, కరవది సుబ్బారావు, పేరం సత్యం, దాసరి సుందరం తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఒంగోలు నగరం: సంతపేట చావలి వారి వీధిలో సీసీ రోడ్లు దిగువగా... ప్రధాన రహదారి ఎత్తులో ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- సుబ్బారావు, స్థానికుడు

✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.- ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: ఒంగోలు కర్నూలు రోడ్డు: విరాట్‌నగర్‌లో కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. రాత్రి వేళ బయటకు రావాలంటేనే భయపడుతున్నాం.
- లక్ష్మి, స్థానిక మహిళ

✓: కుక్కలకు టీకాలు, సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నాం. ఆ ప్రాంతంలోని వాటినీ పట్టించి చర్యలు తీసుకుంటాం.
- డాక్టర్ వైష్ణవి, కార్పొరేషన్ వైద్యాధికారి

?: **చీమకుర్తి:** పట్టణ ప్రధాన రహదారిలోని శివాలయం ప్రాంతంలో మూడు దీపాలు వెలగడం లేదు.- శ్రీనివాసరావు, చీమకుర్తి

✓: వెంటనే బాగు చేయిస్తాం.
- వై.రామకృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్

వైభవంగా నారాయణస్వామి ఆరాధనోత్సవం

సి.ఎస్.పురం: మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారి ఆరాధన మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్వామివారి పల్లకిసేవ, పంచహారతులు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షలు చేసి స్వామి వారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం, అల్పాహారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోలాటం ఆకట్టుకుంది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కె.చిన్న ఆదినారాయణ, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి

బోర్డు ఈడీ విశ్వశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా పొగాకు పంట అధిక ఉత్పత్తిపై అపరాధ రుసుము రెండు శాతానికే పరిమితం చేయాలని రైతు సంఘం నాయకులు బోర్డు ఈడీ విశ్వశ్రీకి గురువారం వినతిపత్రం అందజేశారు. నెల్లూరు జిల్లా కలిగిరి, డీసీపల్లి వేలం కేంద్రాల పరిశీలన అనంతరం గుంటూరు వెళ్తూ... మార్గం మధ్యలోని ఒంగోలులోని బోర్డు ఆర్.ఎం. కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా రైతు నాయకులు పలు సమస్యలు తెలియజేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి తగ్గిందని... మరోవైపు మార్కెట్‌లోనూ తగిన ధర లేక రైతులు నష్టపోయారని తెలిపారు. ఈ నేపథ్యంలో అపరాధ రుసుము రెండు శాతానికి మించకుండా చూడాలని కోరారు. తద్వారా బోర్డుకు వచ్చిన ఆదాయాన్ని రైతు సంక్షేమ నిధికి కేటాయించాలని విన్నవించారు. రైతు నాయకులు పోతుల నరసింహారావు, వడ్డెళ్ల ప్రసాద్, నాగినేని భాస్కర్, మహేష్, గురవారెడ్డి, సునీల్, ఎర్రంనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యం... కడు దైన్యం!

మధ్యాహ్నానికే మూసేసిన పశు వైద్య కేంద్రం

కొత్తపట్నం మండలం అల్లూరులోని ప్రభుత్వ పశు వైద్యశాలలో సేవలు సక్రమంగా అందడం లేదన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకే తలుపులు మూసేసి సిబ్బంది వెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆ తరువాత వైద్యం కోసం జీవాలు, పశువులను తెచ్చినా నిరీక్షించి నిరాశగా వెనుదిరగడమే తప్ప వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వచ్చినా తూతూమంత్రం సేవలే తప్ప పెద్దగా ప్రయోజనం ఉండడం లేదని... వైద్యుడు ఎప్పుడు వచ్చి వెళ్తున్నదీ తెలియడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయాన్ని వైద్యాధికారి డాక్టర్ భరత్ దృష్టికి తీసుకువెళ్లగా... తాను ఇటీవలే బదిలీపై వచ్చానని, సేవల మెరుగుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపట్నం

కుష్ఠు, క్షయపై అవగాహన

నాగులుప్పలపాడు: కుష్ఠు, క్షయ వ్యాధుల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారిణి డాక్టర్ శ్రీవాణి తెలిపారు. ఈ మేరకు ఉప్పుగుండూరులో గురువారం ఇంటింటి సర్వే, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయా వ్యాధుల ప్రాథమిక లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారిణి డాక్టర్ శ్రీవాణి



పెద్దకర్మ

మంచి మనిషి, రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి, కుటుంబ ఉన్నతికి పాటుపడి, ప్రేమానురాగాలు మాకు పంచిన శ్రీ కొండ్రగుంట రంగారావు గారి మరణం మాకు తీరని లోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కొండ్రగుంట రంగారావు గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
మాజీ వైస్ ఎంపీపీ,
ఈదుమూడి, నాగులుప్పలపాడు(మం)
జననం: 01-04-1949 మరణం: 09-07-2025

భార్య: శ్రీమతి కొండ్రగుంట విజయలక్ష్మి

కుమారులు - కోడళ్లు
కొండ్రగుంట శ్రీధర్ - భార్గవి
కొండ్రగుంట చంద్రశేఖర్ - అరుణ
మనుమరాళ్ళు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది.19-07-2025 శనివారము ఉదయం నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియపరచడమైనది.

(c) eenadu

స్వచ్ఛ సింహపురి

జాతీయ స్థాయిలో 37, రాష్ట్రంలో 4వ స్థానం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో నెల్లూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించగా.. రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. 2022లో 60, 2023లో 130, 2024లో 37వ ర్యాంకు సాధించగా- ఈ ఏడాదీ 37వ ర్యాంకుతో జాతీయ స్థాయిలో మెరుగైన స్థానాన్ని కైవసం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు అమలు చేయడంతో పాటు స్వచ్ఛ పోటీలో ప్రత్యేక గుర్తింపు సాధించింది.

1500 మంది కార్మికులతో..

నగరంలో 54 డివిజన్లు ఉండగా.. 1.50 లక్షల గృహాలు, పది లక్షల జనాభా ఉన్నారు. నిత్యం తడి, పొడి చెత్తతో పాటు ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేందుకు 1500 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. నిత్యం ఉత్పత్తి అవుతున్న 320 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను క్లోజ్డ్ కాంపాక్షన్ సిస్టం(సీసీఎస్) వాహనాల్లో దొంతాలి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. కాలువల్లో పూడిక తీత పనులతో పాటు బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రణ చర్యలు ర్యాంకు సాధనకు దోహదపడ్డాయి.

వెనుకబడిన పురపాలికలు

ర్యాంకులు ఇలా..

నగర / పురపాలిక	రాష్ట్ర స్థాయి	జాతీయ స్థాయి
నెల్లూరు	4	37
కందుకూరు	23	503
కావలి	97	757
ఆత్మకూరు	32	977
అల్లూరు	98	1447
బుచ్చిరెడ్డిపాళెం	101	1459

కందుకూరు, కావలి, ఆత్మకూరు పురపాలికలతో పాటు బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు నగర పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో వెనుకబడ్డాయి. కనీసం రాష్ట్ర స్థాయిలోనూ మెరుగైనవి సాధించలేకపోయాయి. పారిశుద్ధ్యం లోపించడంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణలో వైఫల్యమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

చక్కటి పురోగతి : వైవో నందన్, కమిషనర్

మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రగతిని సాధించాం. నగర ప్రజల చురుకైన భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పెరిగిన చైతన్యం వంటి అంశాలు ఇందుకు దోహదపడ్డాయి.

వింత సైలెన్సర్లు బిగిస్తే కేసులే

తొలగించిన సైలెన్సర్లను పరిశీలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: వింత శబ్దాలు వచ్చే సైలెన్సర్లు బిగిస్తే.. ఇకపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు, హారన్ల తొలగింపునకు గురువారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సౌత్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 25 సైలెన్సర్లు తొలగించారు. వాహనానికి కంపెనీ ఇచ్చినవే వినియోగించాలని స్పష్టం చేశారు. ఆర్ఎస్సై చంద్రమౌళి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకమైన స్ఫూర్తి.. ఏతమైన దీప్తి

రూ. 12 లక్షల సొంత నిధులతో 17 ఏళ్ల సమస్యలకు పరిష్కారం

'ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా! నిజం మరిచి నిదురపోకుమా' అన్న మహాకవి శ్రీశ్రీ మాటలే స్ఫూర్తిగా నిలిచాయేమో!! తమ బాధలు తీర్చమని ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయిన ఆ రైతులు.. చేయి చేయి కలిపి.. చందాలు వేసుకుని.. చక్కని బాట, వంతెన కట్టుకోవడంతో పాటు తూములు వేసి చెరువుకు నీరు మళ్లించారు. అంత వరకు బీళ్లుగా వదిలేసిన భూముల్లో పంటలు సాగు చేసి భళా అనిపించుకుంటున్నారు. కలిగిరి మండలంలోని వెలగపాడు, కమ్మవారిపాలెం రైతుల స్ఫూర్తిపథమిది. - న్యూస్‌టుడే, కలిగిరి

తూములు వేసి నిర్మించిన రహదారి

వంతెన కట్టి..

కమ్మవారిపాలేనికి తూర్పుగా శిద్ధనకొండూరు వెళ్లేందుకు బాట ఉండగా- దానికి ఇరువైపులా వందల ఎకరాల భూములు ఉన్నాయి. శ్రీకొలను బ్రాంచి కాలువ నిర్మాణ సమయంలో పొలాల్లోకి వెళ్లేందుకు దారి చూపకుండా తవ్వేశారు. అలాగని వంతెన కట్టలేదు. దాంతో రైతులు 17 ఏళ్లుగా మూడు కి.మీ. దూరం తిరిగి.. వ్యయ ప్రయాసలతో చేరుకోవాల్సి వస్తోంది. ఆ క్రమంలో కొందరు పొలాలను బీడుగా వదిలేశారు. ఏళ్లుగా పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నా.. చెవికెక్కించుకోలేదు. విసిగి వేసారిన రైతులు.. ఎకరాకు రూ. 3,500 చొప్పున చందాలు వేసుకుని.. రూ. అయిదు లక్షలతో కాలువలో నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా ఏడు తూములతో వంతెన నిర్మించారు.

రైతులు ఏర్పాటు చేసుకున్న బాట

బాట వేసి..

గ్రామం నుంచి పోలంపాడు వెళ్లేందుకు బాట ఉండగా.. ఆ ప్రాంతంలోనూ వందల ఎకరాల పొలాలు ఉన్నాయి. ఇక్కడా వంతెన లేకుండా అప్పట్లో కాలువ తవ్వేశారు. దీంతో పాటు బాట ఇబ్బందులు వచ్చాయి. ఇటీవల రైతులు ఎకరాకు రూ.వేయి చొప్పున చందాలు వేసుకున్నారు. కాలువ గట్టున బాట వేశారు. దానికి మూడు ప్రాంతాల్లో తూములు ఏర్పాటు చేసి.. వాగులు, వర్షపు నీరు కాలువలోకి వెళ్లే ఏర్పాటు చేశారు. తద్వారా సమస్యను పరిష్కరించుకుని మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలిచారు

నీరు మళ్లించారు

శ్రీకొలను కాలువ ద్వారా సోమశిల జలాలు వెలగపాడు చెరువుకు వెళ్లేందుకు వాగు ప్రాంతంలో ఇంజినీరింగ్ అధికారులు తూము ఏర్పాటు చేశారు. అది ఎత్తులో పెట్టడంతో.. నీరు ఎక్కలేదు. మరో వైపు వాగులకు అడ్డుగా తీసిన కాలువతో వర్షపు నీరు చెరువుకు చేరకపోవడంతో మాగాణి పొలాలు బీడుగా మారాయి. దాంతో రెండు గ్రామాల రైతులు రూ. అయిదు లక్షలు పోగేసుకుని. అదే కాలువపై మరోచోట సొంతంగా తూము ఏర్పాటు చేసుకున్నారు. దాని ద్వారా కాలువ నుంచి సోమశిల జలాలు చెరువుకు వెళుతుండటంతో ప్రస్తుతం పంటలు పండుతున్నాయి.

చెరువుకు నీరు వెళ్లేలా పెట్టిన తూము

కాకాణి బెయిల్ పిటిషన్ కొట్టివేత

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ముత్తుకూరు మండలం పంట పాలెంలో అక్రమంగా మద్యం నిల్వలు ఉంచారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదైన కేసులో బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ గురువారం ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇదే కేసులో ఆయన రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ...కాకాణి తరపున రోజారెడ్డి వాదనలు వినిపించారు.

సోమశిలకు 3,044 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిలకు గురువారం ఎగువ ప్రాంతాల నుంచి 3,044 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 28 టీఎంసీలు నిల్వ ఉండగా.. నీటి మట్టం 298.560 అడుగులుగా నమోదైంది.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme®
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

ఆదర్శ బడి.. ఆవేదన ఇది

ఆవరణలో చెట్ల కింద చదువులు

ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందిన నగరంలోని కేఎన్‌ఆర్ మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో వసతులు, ఉపాధ్యాయుల కొరత నెలకొంది. ఇక్కడ చేరే వారికి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ప్రతిభ చూపితేనే సీటు ఇస్తారు. ఆరు నుంచి పదో తరగతి వరకు 1300 మంది విద్యార్థులు చదువుతున్నారు. అరకొరగా వసతులున్నా విద్యార్థుల సంఖ్య తగ్గడం లేదు. 47 ఉంది ఉపాధ్యాయులు ఉండాలి. 20 మందే బోధన చేస్తున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థినులు ఉపయోగించే మూత్రశాలలకు తలుపులు లేవు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

మరుగుదొడ్లకు తలుపులు లేక.. అడ్డుగా నిలిచిన విద్యార్థినులు

కండలేరు వరద కాలువ... కష్టాలు తీరేలా!


కండలేరు వరద కాలువ స్టాప్‌లాక్ గేటుకు కొలతలు తీస్తున్న నిపుణులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ సమస్యల శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయి. ప్రస్తుతం ఉన్న గేట్లు ఎత్తాలన్నా.. దించాలన్నా.. జాకీలు వినియోగించాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం ఈ పరిస్థితిని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ. 9 కోట్లు మంజూరు చేయగా.. అధికారులు టెండర్లు పిలిచారు.

సీఎం దృష్టికి అలా..

సోమశిల జలాశయం నుంచి తెలుగుగంగ నీటిని కండలేరుకు చేర్చడానికి.. దక్షిణ కాలువకు నీటిని విడుదల చేయడానికి కుడి(కండలేరు వరద కాలువ) రెగ్యులేటర్ ఎంతో కీలకం. గేట్లకు స్టాప్‌లాక్ అమరిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు జలాశయంలో నిల్వను 78 టీఎంసీల వరకు పెడుతుండటం జటిలం చేస్తోంది. సీఎంతో పాటు మంత్రుల పరిశీలన సమయంలో ఈ విషయాలు చర్చకు రాగా.. వెంటనే నిధులు కేటాయించారు.

కన్నయ్యనాయుడు పరిశీలన

కండలేరు వరద కాలువ గేట్లు, జలాశయం క్రస్ట్‌గేట్ల సమస్యలను జలవనరులశాఖ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంచనాల తయారీ, వరద కాలువ గేట్ల ఏర్పాటు, స్టాప్‌లాక్ అమరికపైనా సూచనలు చేశారు. దానికి అనుగుణంగా ప్రాజెక్టు అధికారులు నిపుణులతో కొలతలు తీయించి.. నివేదికలు సిద్ధం చేశారు.

రూ. 5.5 కోట్లతో టెండర్లు

ఆ నివేదికల ఆధారంగా అంచనాలు వేసి.. రూ. 5.5 కోట్లతో కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి టెండర్లు పిలిచారు. వరద కాలం ముందుండటం, జలాశయంలో నిల్వ పనులు చేపట్టేందుకు అనుకూలత లేకపోవడంతో స్పందన లేదు. రెండోసారి పిలిచినా అదే పరిస్థితి. కృష్ణా నీరు వస్తుండటం.. వర్షాలు, వరదల కాలంలో సకాలంలో పనులు చేయలేమని గుత్తేదారులు వెనకడుగు వేస్తున్నట్లు భావిస్తున్నారు. సోమశిల జలాశయం ఈఈ శ్రీనివాసకుమార్ ఈ విషయాలను నిర్ధారించారు.

పురుషులకూ.. ఉపాధి సంఘాలు

జిల్లాలో 140 ఏర్పాటు

అవగాహన కల్పిస్తున్న మెప్మా సిబ్బంది

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చేయూతను అందిపుచ్చుకుని మహిళలు స్ఫూర్తిదాయక విజయాలు సాధిస్తున్న విషయం తెలిసిందే. అదే ఒరవడితో కూటమి ప్రభుత్వం పురుషుల స్వయం ఉపాధికీ అండగా నిలవాలని యోచిస్తోంది. అతివల మాదిరిగానే.. వీరితోనూ స్వయం ఉపాధి సంఘాలను ఏర్పాటు చేసి.. శిక్షణ, రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ముందుగా పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపడుతుండగా.. మున్ముందు గ్రామీణంలోనూ అమలు చేయాలన్న యోచనలో ఉన్నారు.

సంఘాల ఏర్పాటు ఇలా...

- మొత్తం: 140
- పారిశుద్ధ్య కార్మికులు: 4
- భవన నిర్మాణ కార్మికులు: 92
- డొమెస్టిక్ వర్కర్స్: 2
- ట్రాన్స్‌పోర్టు వర్కర్లు: 37
- గిగ్ వర్కర్లు: 4
- కేర్ వర్కర్: 1

రుణాలు ఇలా...

నెల్లూరు నగరంతో పాటు ఆత్మకూరు, కందుకూరు, కావలి, బుచ్చిరెడ్డిపాళెం పట్టణాల్లో మెప్మా ఆధ్వర్యంలో పురుషులకు స్వయం ఉపాధి కల్పిస్తున్నారు. 5 నుంచి 10 మంది సభ్యులతో బృందాలను ఏర్పాటు చేశారు. తొలి విడతగా రూ. పదివేల రుణం మంజూరుకు చర్యలు చేపడుతున్నారు. అది సకాలంలో తిరిగి చెల్లించిన వారికి.. వచ్చే ఏడాది అదనంగా మంజూరు చేస్తారు. బృంద సభ్యుల వృత్తికి తగ్గట్టుగానూ రుణాలు ఇస్తారని అధికారులు చెబుతున్నారు.

అర్హులు ఎవరంటే..

పారిశుద్ధ్య, భవన నిర్మాణ కార్మికులు, దివ్యాంగులు, గిగ్ వర్కర్లు (జొమాటో, స్విగ్గీ వంటి వాటిలో ఉన్న వారు) రవాణా కార్మికులు (రిక్షా, సామగ్రి తీసుకువెళ్లే వారు), కేర్ టేకర్, ఏసీ, వాషింగ్ మెషన్లు, ఫ్రిజ్, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు(సర్వీస్ ప్రొవైడర్లు) అర్హులు. వీరిలో ఆసక్తి గల వారిని గుర్తించి.. సంఘాలను ఏర్పాటు చేశారు. వారి వృత్తి నైపుణ్యం పెంపొందించే చర్యలు చేపట్టారు.

జీవనోపాధి పెంచేందుకే...

నగరాలతో పాటు పట్టణాల్లో పలు వృత్తుల్లో నైపుణ్యం ఉన్న పురుషుల జీవనోపాధి పెంచేందుకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం. వారికి రుణాలు అందించి.. మరింతగా రాణించేలా చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పం. ఇప్పటికే సంఘాలను ఏర్పాటు చేశాం.
- లీలారాణి, మెప్మా పీడీ

బక్కెట్లో ఆగిన చిన్నారి ఊపిరి

ఉలవపాడు, న్యూస్‌టుడే వచ్చీరాని మాటలు.. బుడిబుడి అడుగులు వేస్తుంటే ఇల్లంతా సందడే. పాప పలుకులు వింటూ తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. మా బంగారు కొండ అని సంబరపడుతున్నారు. వారిని చూసి విధికి కన్ను కుట్టింది. అడుగులో అడుగు వేసుకుంటూ నీళ్ల బక్కెట్ దగ్గరకు వెళ్లింది. ఆనీటితో ఆడుకుంటూ అందులో పడి సంవత్సరం వయసున్న బాలిక ప్రాణాలు కోల్పోయింది. ముద్దులొలికే పాప దూరమవడంతో తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు చూపరులకు కంటతడి పెట్టించింది. ఈఘటన ఉలవపాడు మండలంలోని కరేడులో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కత్తి అంజయ్య, ఆదిలక్ష్మి దంపతులు ఊరి బయట టెంట్ వేసుకుని కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. గురువారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటున్న వీరి కుమార్తె పక్కనే ఉన్న నీటి బకెట్లో పడిపోయింది. దీన్ని తల్లిదండ్రులు గమనించలేదు. కొద్దిసేపటి తర్వాత వెతగ్గా బకెట్లో ఉండడాన్ని గమనించారు. వెంటనే స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. పెద్దాసుపత్రికి వెళ్లాలని చెప్పగా సింగరాయకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

నాలుగు ఏఎంసీలకు ఛైర్మన్ల నియామకం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నామినేటెడ్ పదవుల భర్తీలో కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ఖరారు చేసింది. జిల్లాలో నాలుగు ఏఎంసీలకు ఛైర్మన్ల పేర్లను ఖరారు చేశారు. ఆత్మకూరు ఏఎంసీ ఛైర్మన్‌గా అరికట్ల జనార్దన్‌నాయుడు, కావలి పోతుగంటి అలేఖ్య, నెల్లూరు మనుబోలు శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం రాపూరు ఏఎంసీ ఛైర్మన్‌గా ఆవుల వాణి నియమితులయ్యారు.

(c) eenadu

వాడకుండానే వదిలేశారు

సహకార, వ్యవసాయశాఖలు సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ సన్నకారు రైతులకు అద్దెకు ఇచ్చేందుకు తెచ్చిన ట్రాక్టర్లు వాడకుండానే తుప్పు పట్టిపోతోంది. ట్రాక్టరుతో సేద్యం చేసేందుకు అవసరమైన పరికరాలు సరఫరా చేయలేదు. మెట్ట చేలల్లో విత్తనం వేసే గొర్రు మాత్రమే ఇచ్చారు. డ్రైవరును నియమించలేదు. ఫలితంగా చేజర్ల పీఏసీఎస్‌లో నిరుపయోగంగా దర్శనమిస్తోంది. స్థానిక రైతులకు అవసరమైన పరికరాలు లేని కారణంగా అద్దెకు ఇవ్వలేక పోయామని పీఏసీఎస్ అధికారి ఆదిశేషారెడ్డి తెలిపారు.

– న్యూస్‌టుడే, చేజర్ల

వెంగమాంబ నెల పొంగళ్లు

నర్రవాడ వెంగమాంబ పేరంటాలు నెల పొంగళ్ల ఉత్సవం గురువారం అట్టహాసంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో కల్యాణోత్సవం జరిగిన నెల రోజుల తర్వాత వచ్చే మొదటి గురువారం ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి పొంగళ్లు పెట్టి.. మొక్కులు తీర్చుకున్నారు. సమరత సేవా ఫౌండేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సారె కార్యక్రమం కనుల పండువగా జరిగింది.

– న్యూస్‌టుడే, దుత్తలూరు,

స్తంభం కాదు.. నిలువెత్తు ప్రమాదం

మండలంలోని వెంకటరెడ్డిపల్లి సమీప పొలాల్లో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. గుంత తవ్వి స్తంభాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎత్తుగా మట్టి పోసి దానిపైన తాత్కాలికంగా ఉంచారు. తీగల ఆధారంగా అది నిలబడి ఉందని గాలి వీస్తే పడే ప్రమాదం ఉందని అధికారులు స్పందించి సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కలువాయి

పీ4లో భాగస్వాములవుదాం

నెల్లూరు(కలెక్టరేట్) : పీ4.. స్వచ్ఛంద కార్యక్రమమని, ప్రభుత్వ ఉద్యోగులే కాదు.. ఇతరులు కూడా భాగస్వామ్యం కావొచ్చని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బంది పీ4 కార్యక్రమం అమలులో శాసనసభ్యులు, స్థానిక నాయకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. సందేహాలుంటే 1800-425-1999 కాల్‌సెంటర్‌కు కాల్‌చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఇదే పథకంపై అమరావతి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీక్షణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ యోజన తదితర అంశాలు చర్చకొచ్చాయి. నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, సీపీవో నరసింహారావు, జడ్పీ సీఈవో మోహన్‌రావు, ఏపీఐఐసీ జడ్ఎం అశోక్‌కుమార్, పరిశ్రమలశాఖ జీఎం మారుతిప్రసాద్, డ్వామా పీడీ గంగాభవాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

పడకేసిన ప్లస్ 2

కరవైన ప్రవేశాలు

న్యూస్‌టుడే, కావలి, జలదంకి

గ్రామాల్లో ఇంటర్ విద్యాభ్యాసం లేక చదువుకు స్వస్తి పలకరాదనే ఉద్దేశంతో గత ఏడాది నుంచి వివిధ ఉన్నత పాఠశాలల్లో హైస్కూల్ ప్లస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఉమ్మడి జిల్లాలోని జలదంకి, బిట్రగుంట, నార్పుమోపూరు, సంగం, రాజుపాలెం, సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలిలో ఈ విధానం అమలులోకి తీసుకొచ్చారు. బోధకుల సర్దుబాటు సరిగా లేకపోవడంతో ప్రస్తుత విద్యాసంవత్సరంలో చేరే వారి సంఖ్య అనూహ్యంగా తగ్గిపోయింది. ఇక్కడ బోధకులుగా బీఈడీ సహాయకులైన ఉపాధ్యాయులను నియమించారు. ఇదేసందర్భంలో విద్యా శాఖ పరిధిలో ఉపాధ్యాయుల సర్దుబాటులో హైస్కూల్ ప్లస్ పాఠశాలల్ని విస్మరించారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బీఈడీ సహాయకుల్ని నియమించారు. క్రమబద్ధీకరణలో ఉన్నత పాఠశాలల్లోనూ బీఈడీ సహాయకుల సర్దుబాటు బాగానే జరిగింది. ఈ సమయంలో వీటి సంగతి పట్టలేదు. సబ్జెక్టుల వారీగా బోధకుల నియామకం చేయలేదు. కొన్ని చోట్ల రెండు సంవత్సరాలకు అన్ని గ్రూపులకు కలిపి ఒక్కరు మాత్రమే విధుల్లో ఉంటున్నారు.

ఈ చిత్రం జలదంకిలో బాలికల కోసం ఏర్పాటుచేసిన హైస్కూల్ ప్లస్ పాఠశాల. గత ఏడాది ఇదే పాఠశాలలో 44 మంది విద్యార్థినులు పదో తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. అందులో మూడో వంతు మంది కూడా ఇంటర్‌లో ప్రవేశానికి అదే పాఠశాలలో చేరలేదు. అందుకు కారణం అక్కడ సబ్జెక్టుల వారీగా బోధకులు లేకపోవడమే. కావలి పట్టణంలోని కళాశాలల్లో చేరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇదు పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఉన్నత పాఠశాలల్లో ప్లస్ 2 విధానం అమలు తీరు సరిగా లేదు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం

బాలాజీరావు, డీఈవో, నెల్లూరు

ఈ విషయాన్ని ఇప్పటికే విద్యా శాఖ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం నడుచుకుంటాం. అప్పటివరకు మా పరిధిలో ఇబ్బందులు లేకుండా వీలైన చర్యలు తీసుకుంటాం. పాఠశాలలను కాపాడేందుకు ప్రయత్నిస్తాం.

ప్రయోజనం లేదాయె

ప్రయోగశాలలు ప్రత్యేకంగా ఏర్పాటుకాలేదు. ఆ పాఠశాలల్లో అప్పటికే ప్రయోగ విభాగాలు ఉంటే వాటినే వినియోగించుకోవాలని సూచించారు. ప్రయోగ పరీక్షలకు సమీపంలో ఉన్న ప్రభుత్వ కళాశాలనే ఎంచుకోవాలని సూచించారు. దీంతో గత ఏడాది జలదంకి నుంచి వచ్చిన హైస్కూల్ ప్లస్ విద్యార్థులంతా కావలిలోని ఓ ఎయిడెడ్ కళాశాలలో ప్రయోగ పరీక్షలు చేశారు. ఈక్రమంలో విద్యార్థులు పాఠశాలల్లో ఇంటర్ చదువుపై ఆసక్తి చూపడం లేదు. పాఠశాల వరకు మాత్రమే అక్కడ చదువుతున్నారు. ఇంటర్‌లో ఇతర కళాశాలల్లో అడుగిడుతున్నారు.

మహిళకు కరపత్రం ఇస్తున్న మంత్రి ఆనం, పక్కన ఎమ్మెల్యే కాకర్ల

వైకాపా ప్రభుత్వ నిర్వాకంతోనే రాష్ట్రం అప్పులపాలు: మంత్రి ఆనం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం నిర్వాకంతోనే రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులు పాలైందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. మండలంలోని అండ్రావారిపల్లెలో గురువారం రాత్రి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు వేతనం పెంచామన్నారు. జిల్లాలో మొదటి విడతగా రూ. 35 కోట్లతో దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మూడు దేవాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, తెదేపా, జనసేన మండల కన్వీనర్లు చంద్రా మధుసూదన్‌రావు, పఠాన్ నాయబ్ రసూల్, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో రౌడీ షీటరు అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: వ్యక్తిపై హత్యాయత్నం కేసులో రౌడీ షీటరును వేదాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను స్థానిక ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస రావు పోలీసు స్టేషన్‌లో వెల్లడించారు. పాత గొడవల నేపథ్యంలో బుజబుజనెల్లూరుకు చెందిన నూరుద్దీన్‌పై ఈ ఏడాది ఫిబ్రవరి 26న దేవ, రసూల్, రౌడీ షీటరు తన్వీర్, శ్రీను మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు అప్పట్లో వేదాయపాలెం పోలీసులు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కేసులో ముగ్గురిని ఇప్పటికే అరెస్టు చేయగా, పరారీలో ఉన్న తన్వీర్ కోసం గాలింపు చర్యలు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఎస్సై ముత్యాలయ్య గురువారం నిందితుడు తన్వీర్‌ను ఆర్టీసీ కాలనీ వద్ద అరెస్టు చేశారు. సమావేశంలో ఎస్సైలు ముత్యాలయ్య, నవీన్‌లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE: NELLORE

E.P. No. 30 / 2018

Arbitration Case No. 316/2013

M/S Shriram City Union Finance Ltd., having its Branch Office at Nellore-2. Represented by its GPA. Sri. K.V.Ramana. **Award- Holder**

Vs

1) **M.K .Reddy Cars and Real Estates @ M/S M.K.Reddy Cars and Builders,** Rep. by its Managing Partner of V.S.Muralikrishna Reddy
2) B. Sudha Bharathy
3) K. Vijaya Lakshmi
4) **V.S. Murali Krishna Reddy**
5) M. Bharath Reddy **- J.Drs**

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 4వ జె.డి.ఆర్.తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే. 30-07-2025దిన ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

Nellore District, Gudur Registration District, Muthukur Sub-District, Muthukur Mandal, Tallapudi Gram Panchayat, Tallapudi - Valluru Revenue Village Accounts, Wet Sy.No.166/4, an extent of Ac.0.16 Cents, out of Ac.0.48 Cents, out of a total extent of Ac.1.48 Cents, Sy.no.167/2 an extent of Ac.0.65 Cents out of a Total extent of Ac.1.17 Cents, Sy.No.166/2 an extent of Ac.0.14 Cents, out of a total extent of Ac.0.65 Cents, Sy.No.166/3 an extent of Ac.0.08 Cents, out of total extent of Ac.0.14 Cents, and Sy.No.167/1 an extent of Ac.0.05 Cents, total an extent of Ac.1.08 Cents, of land and in it an extent of Ac.0.90 Cents, of land bounded by: **East** : Wet land of Nageswar Rao, **West** : Nellore to Krishnapatnam Road, **North:** Land of Kota Gurubrahmam and others, **South :** Land of Nandimandalam Haranath Raju

Within this an extent of Ac.0.90 Cents of land only with right of irrigation and all others easementary rights.

DHR Value of Rs 50,00,000/-

Ameen Value of Rs 10,00,000/-

పేరేపి వేణుగోపాల్, B.Com., B.L.,

అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు	
గ్రాముధర:	రూ. 9,369
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 74,952
వెండి గ్రాము :	రూ. 117. 20

వెంకాబ్ కోళ్ల ధరలు	
బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	116
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

పొగాకు అధికోత్పత్తి నియంత్రణకు చర్యలు: ఈడీ

కలిగిరి, మర్రిపాడు, న్యూస్‌టుడే: వచ్చే సీజన్‌లో అనుమతికి మించి సాగు చేయకుండా ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటామని పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ పేర్కొన్నారు. గురువారం కలిగిరి, మర్రిపాడు మండలాల్లోని పొగాకు వేలం కేంద్రాలను సందర్శించి.. కొనుగోళ్ల తీరు, గోదాముల నిల్వలను పరిశీలించారు. రైతులు, వ్యాపారులు, బోర్డు సిబ్బందితో సమావేశమయ్యి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతికి మించి పండించిన పొగాకును జరిమానాలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే అనధికారిక ఉత్పత్తి కొనుగోళ్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. రైతులకు వసతుల విషయంలో ఏ లోటూ ఉండకూడదన్నారు. వ్యాపారులతో మాట్లాడుతూ స్టాండింగ్ సూచనలను పాటించి.. లో గ్రేడ్‌కు మంచి ధర ఇవ్వాలని కోరారు. వేలం మేనేజర్ రామాంజనేయులు, ఆర్ఎం రామారావు, డి.సి.పల్లి వేలం కేంద్రం నిర్వహణాధికారి రాజశేఖర్, ఏఎస్ శివకుమార్, బోర్డు సిబ్బంది, వ్యాపారులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్ల తీరుపై సమీక్షిస్తున్న పొగాకుబోర్డు ఈడీ విశ్వశ్రీ

పోలీసుశాఖ ప్రత్యేక డ్రైవ్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ బస చేసిన వారి వివరాలను సేకరించారు. లాడ్జీల్లో దిగిన వ్యక్తుల ఆధార్ కార్డుతో పాటు వారి పూర్తి వివరాలతో రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని, ఆయా వివరాలను ప్రతి రోజూ స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లాడ్జీల నిర్వాహకులకు సూచించారు. తనిఖీల్లో చిన్నబజారు, నవాబుపేట, సంతపేట, దర్గామిట్ట, వేదాయపాలెం, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలపై అవగాహన అవసరం

నెల్లూరు(కలెక్టరేట్) : ఆర్థిక మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజరు సింగల్ సుబ్బయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బీఐ అధికారులతో బ్యాంకు వినియోగదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీఫ్ మేనేజరుతో పాటు డిప్యూటీ మేనేజరు కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ. . దేశంలో ఆర్థికపరమైన మోసాలతో ప్రతి నిమిషానికి 1.5 లక్షల మంది నష్టపోతున్నారని తెలిపారు. సమస్య ఎదురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబరు 1930, బ్యాంకు సేవా లోపాల ఫిర్యాదులను 14448కు తెలపాలన్నారు. డీఆర్వో హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలను ఎదుర్కొనేలా ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈ తరహా సమావేశాలు అవసరమన్నారు. ఎల్‌డీఎం మణిశేఖర్, ఆర్బీఐ ఏజీఎం బాలతేజ, యాక్సిస్ బ్యాంకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంగీత సింగ్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో హుస్సేన్‌సాహెబ్

చేపల పెంపకంపై శిక్షణ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు ఐదు రోజుల పాటు మత్స్య విభాగంలో చేప పిల్లల నర్సరీ చెరువుల్లో మేత సంకల్పితాల ప్రాముఖ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ కేంద్రం సమన్వయకర్త జి.లలితా శివజ్యోతి, శాస్త్రవేత్త హరి సాదులు ప్రకటనలో తెలిపారు. 26 నుంచి 31వ తేదీ వరకు కార్ప్ చేపల పెంపకంలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల రైతులు నెల్లూరులోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తను సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 91548 06577 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

మినీ బైపాస్‌కు మంచిరోజులు

రూ.14.69 కోట్లతో అభివృద్ధి

మినీ బైపాస్ బీవీనగర్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులు

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

నెల్లూరు నగరంలో మినీ బైపాస్‌రోడ్డు కీలకంగా మారింది. నగరంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలపడమే కాదు.. నెల్లూరు మీదుగా పలు గ్రామాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉంది. ఇటీవల పలుచోట్ల గుంతలమయంగా మారింది. ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన వేగనిరోధకాలతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి రోడ్డుకు మంచి రోజులు వచ్చాయి. వెంకటేశ్వరపురం వంతెనకు సమీపంలో ఉన్న శెట్టిగుంటరోడ్డు నుంచి ఆత్మకూరు బస్టాండ్ కూడలి, హరనాథపురం, తెదేపా కార్యాలయం, వనంతోపు, భక్తవత్సలనగర్, జీవీఆర్ఆర్ కళాశాల మీదుగా అయ్యప్పగుడి వంతెన వరకు జాతీయ రహదారిని కలుపుతూ దాదాపుగా 8.9 కిలోమీటర్లు కొత్తరోడ్డు నిర్మించనున్నారు. అలాగే పలుచోట్ల కల్వర్టులు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ. 14.69 కోట్లు మంజూరయ్యాయి. పనులను ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు.

వంతెనలకు కొత్తరూపు

రైల్వేస్టేషన్ సమీపం నుంచి వేదాయపాలెం కూడలి వరకు అవకాశం ఉన్న చోట్ల రోడ్డును విస్తరిస్తూ ఓ లేయర్ కొత్తగా నిర్మిస్తున్నారు. నగరంలో ఆత్మకూరు బస్టాండ్, అయ్యప్పగుడి వద్ద ఉన్న పైవంతెనలపై దాదాపుగా 60 జాయింట్లు పూర్తిగా దెబ్బతిని వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పనుల్లో జాయింట్లను కొత్తవి వేసేలా అంచనాల్లో చూపారు.

నూతన కల్వర్టులు

మినీ బైపాస్‌లో మూడు కూడళ్ల వద్ద వర్షాకాలంలో నీరు ఆగిపోతున్నట్లు గుర్తించారు. ఆయా పాయింట్లల్లో నూతన కల్వర్టుల నిర్మాణాలకు ప్రాజెక్ట్‌లో అంచనాలు రూపొందించారు. వనంతోపు, సప్తగిరి లేఅవుట్, స్థానికంగా మరోపెద్ద షోరూమ్ సమీపాల్లో మూడు పాయింట్ల వద్ద కల్వర్టు పనులు జరగనున్నాయి. పనుల దృష్ట్యా మినీ బైపాస్‌రోడ్డులో వాహనాలు మళ్లించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఆరునెలల్లోగా పూర్తి

సుమన్, ఏఈ. ర.భశాఖ.. పనులు చాలా కీలకం. వెంటనే ప్రారంభించాం. పలు ప్రాంతాల్లో కూడళ్లలో సమస్యలు పరిష్కారమవుతాయి. కొన్ని కూడళ్లలో ట్రాఫిక్‌ను మళ్లిస్తాం. ఆరునెలల్లోగా పనులు పూర్తిచేయాలని గుత్తేదారుకి ఆదేశాలు ఇచ్చాం.

ఆర్థిక కారణాలతోనే హమీద్ హత్య: డీఎస్పీ

కావలి, న్యూస్‌టుడే: ఉదయగిరి పట్టణంలో ఈనెల 11వ తేదీ జరిగిన షేక్ మహమ్మద్ హమీద్ హత్య కేసులో నిందితులు షేక్ గుంటుపల్లి మహ్మద్ హనీఫ్, మహ్మద్ ఉమర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. దుత్తలూరు మండలంలోని వెంకటంపేట బీఈడీ కళాశాల సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ వెల్లడించారు. గురువారం తన కార్యాలయంలో వివరాలను ఆయన వెల్లడించారు.. ఆయన కథనం ప్రకారం.. హతుడు, నిందితులు అంతా బంధువులే. వారి మధ్య ఓ ఫంక్షన్ హాల్ భాగస్వామ్యంలో రెండేళ్లుగా వివాదాలు నెలకొన్నాయి. దీనిపై నిందితుడు హనీఫ్ దాఖలు చేసిన సివిల్ కేసు నెల్లూరు న్యాయస్థానంలో విచారణలో ఉంది. ఇది విచారణలో ఉండగా మృతుడు తన బంధువులు, మరికొందరితో వెళ్లి ఫంక్షన్ హాల్‌కు తాళం వేశారు. దీన్ని అక్కడున్న సీసీ కెమెరాల ద్వారా తమ చరవాణుల్లో చూసిన నిందితులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. అనంతరం హనీఫ్ కత్తితో పొడవగా, ఉమర్ రాడ్డుతో దాడి చేశారు. తీవ్ర రక్తస్రావంతో హమీద్ అక్కడికక్కడే మృతి చెందారు. అతని కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసును కొలిక్కి తీసుకురావడంలో ఉదయగిరి సీఐ ఎన్.వెంకట్రావుతోపాటు ఎస్సైలు ఇంద్రసేనా రెడ్డి, శ్రీను కృషి చేశారని డీఎస్పీ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీధర్

మనస్తాపంతో బలవన్మరణం

కొండాపురం, న్యూస్‌టుడే: కుటుంబ వివాదం నేపథ్యంలో మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిన భర్త ఉదంతమిది. ఈ సంఘటన గురువారం మండలంలోని సాయిపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై జె.మాల్యాద్రి తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన చెరుకూరి రామాంజనేయులు(45)కు తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల వివాదం జరగ్గా మనస్తాపానికి గురయ్యారు. దీంతో పురుగుల మందు తాగారు. విషయం తెలుసుకున్న భార్య, బంధువులు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు.. క్లీనర్ దుర్మరణం

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు ఆర్కే పెట్రోలు బంక్ సమీపంలో ఆకాశ వంతెనపై ట్రావెల్ బస్సు, లారీని ఢీకొనడంతో గురువారం క్లీనర్ దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు బెంగళూరు నుంచి విజయవాడకు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు ముందు వెళుతున్న లారీని ఢీ కొట్టింది. బస్సులో ముందు సీట్లో కూర్చున్న క్లీనర్ నాని (30) క్యాబిన్లో ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదుచేసినట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తే కారణమని పోలీసులు భావిస్తున్నారు.

ఘటనా స్థలం వద్ద పోలీసులు

రైళ్లలో సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రైళ్లలో సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న పాత నేరస్థుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 40 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రైల్వే డీఎస్పీ జి.మురళీధర్ తన కార్యాలయంలో నిందితుల వివరాలను వెల్లడించారు. గూడూరు పట్టణం దళితవాడకు చెందిన కె.అఖిల్ అలియాస్ వెంకటరమణయ్య పాత నేరస్థుడు. రైళ్లలో ప్రయాణికులు ఆదమరిచి ఉన్న సమయంలో వారి సెల్‌ఫోన్లను అపహరించేవాడు. బుధవారం సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లో అఖిల్ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు అదుపులోకి తీసుకుని గూడూరుకు తరలించారు. తమదైన శైలిలో విచారించగా పలు రైళ్లలో సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు నేరం అంగీకరించాడు. అతని వద్ద నుంచి సుమారు రూ. 3లక్షల విలువజేసే వివిధ కంపెనీలకు చెందిన 40 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇద్దరు బాలురు.. రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు జువైనల్స్‌ను నెల్లూరు రైల్వే ఎస్సై ఎన్.హరిచందన అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 70వేల విలువజేసే రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలలను జువైనల్ హోంకు తరలించారు. కేసుల్లో ప్రతిభ కనబరిచిన రైల్వే సీఐ ఎ.సుధాకర్, ఎస్సైలు హరిచందన, చెన్నకేశవ, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ మురళీధర్

సమస్యలే అజెండా

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

నెల్లూరు(జడ్పీ) : పల్లె ప్రాంత ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలపై చర్చకు జడ్పీ సర్వసభ్య సమావేశం వేదిక కానుంది. శుక్రవారం సమావేశం నిర్వహించేందుకు జడ్పీ అధికార యంత్రాంగం సిద్ధమైంది. జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్, తిరుపతి, నెల్లూరుకు చెందిన పలుశాఖల ఉన్నతాధికారులతో పాటు పలువురు శాసనసభ్యులు, ఎంఎల్సీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు హాజరు కానున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి నిర్వహించే సమావేశంలో ప్రధానమైన జిల్లా పంచాయతీరాజ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్యుత్ శాఖలపై ప్రధాన సమీక్ష జరగనుంది.

ప్రజా సమస్యలపైనే.. గిట్టుబాటు ధర లేక మామిడి రైతులు నష్టపోతున్నారు. గత ఏడాది వరి ధర పుట్టి రూ. 24 వేలు ఉంటే.. ఈ సంవత్సరం కేవలం రూ. 19వేలే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టర్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలతో వందలామంది వరుస కడుతున్నారు. భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అధిక మంది గ్రామీణ ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మండల స్థాయిలో అక్కడి అధికారులు ప్రజాసమస్యలకు పరిష్కరించడంలో శ్రద్ధ చూపకపోవడంతో గ్రామాల ప్రజలు జిల్లాకేంద్రానికి వరుస కడుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను అధికారులు అడ్డుకోలేక పోతున్నారు. జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేయలేదు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వంటి సమస్యలు జిల్లాలో నెలకొన్నాయి. ఇవన్నీ చర్చకు వచ్చే అవకాశం ఉంది.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

DISTANCE EDUCATION

10th/ Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip. B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 90300 30125

PROFESSIONAL SERVICES

ASTROLOGY

మంత్ర, యంత్ర, తంత్ర మొ|| ఎలాంటి సమస్యలకైనా జ్యోతిష్య ప్రకారం శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర: అజయ్ శర్మ. ఫోన్: 98495 24118.

REAL ESTATE

FLAT FOR SALE

2 BHK Flat (1050 sq ft.) For Sale, North facing, 2nd floor. Mohan Residency, Opposite Telugu Ganga Colony, Kothur, Nellore. Cell : 96185 57576

JOBS

Vacancies at Naj Jewellery Pvt. Ltd., A Unit of New Andhra Jewellery, require M/F for Showroom Sales Executives. Office Executive, Customers Receiving & Cashiers. Salary (All Category 20-40 K + performance incentive), PF & ESI Apply. Walk-in Interview at 11 AM to 1 PM on 22nd July (Tuesday). Work Place - Nellore. Cont: 88850 91323

నెల్లూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు మేనేజర్ / ఇన్‌ఛార్జ్ కావలెను. Qly: డిగ్రీ, ఎంబీఏ, హోటల్ మేనేజ్‌మెంట్, హోటల్లో పనిచేసిన అనుభవం: 1-3 సంవత్సరాలు. ✆ 79815 40612, 89857 17076

నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు TDP ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోలు బంకులో పనిచేయుటకు అబ్బాయిలు / అమ్మాయిలు కా||. జీ : 15000. ✆ 89199 23469, 83418 28889

నెల్లూరులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ -2, సప్లయర్స్ -4, ఫైర్‌మ్యాన్ -1, స్టోర్ హెల్పర్ ప్యాకింగ్ -4, రైస్ మాస్టర్ -1, క్లీనింగ్ – హెల్పర్ -4, పార్శిల్ డ్యూటీ -2, క్యాషియర్స్-2 కావలెను. హోటల్ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత కలదు. ✆ 79815 40612, 89857 17076

కావలిలో ప్రముఖ క్వాసి బ్యాంకు నందు పనిచేయుటకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 8K to 18K. ✆ 91776 53965

నెల్లూరు, అయ్యప్పగుడి దగ్గర LGU-PVC windows & Doors (Tagore UPVC Enterprises) నందు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & కంప్యూటర్ ఆపరేటర్ (Tally) కావలెను. ✆ 97016 76101, 83330 73456

ప్రముఖ విద్యా సంస్థకు ఫీల్డ్ అనుభవం & టూ వీలర్ కల్గిన 30 సం||లోపు PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఇతర అలవెన్స్‌లు కల్పించబడును. ✆ 90300 30125

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను: నెల్లూరు ట్రంక్ రోడ్ ఏరియాలో పనిచేయుటకు, జీతం: 13,000 - 14,000/-. సంప్ర: 8099444758/ 7285963951.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

పేదల్ని ధనవంతుల్ని చేయడమే ధ్యేయం

కావలి, న్యూస్‌టుడే: పేదలను ధనవంతులుగా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. ఇందుకోసం పీ 4 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గురువారం 15, 16 వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పరిధిలోని బ్లెస్డ్ హోమ్ ఆశ్రమం వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఆ సంస్థ నిర్వాహకులు దిలీప్ రాయపాటిని ప్రశంసించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షులు గుత్తికొండ కిశోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, లీగల్ సెల్ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే అపోహలు సృష్టిస్తున్నారు: ఇంటూరి

కందుకూరు పట్టణం : కొంతమంది ఉనికి కోసం కరేడు ప్రాంత రైతుల్ని రెచ్చగొడుతూ లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కందుకూరు ప్రకాశం జిల్లాలో కలిసి తీరుతుందన్నారు. 29 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, లక్ష్మీనరసింహం పాల్గొన్నారు. **ఉలవపాడు :** తీర ప్రాంత భూములను సేకరించడం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టంచేశారు. గురువారం మండలంలోని బట్టిసోమయ్యపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డయ్య, శ్రీను, వెంకయ్య పాల్గొన్నారు.

రేషన్ సరకులు సక్రమంగా అందాలి

వింజమూరు : రేషన్ సరకులు సక్రమంగా కార్డుదారులకు అందించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో డీఎస్‌వో ఎన్.విజయకుమార్‌తో కలసి గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కార్డులు అధికంగా ఉన్నా, రెండు, మూడు ఆవాసాలకు ఒకే చోట ఉన్నా కొత్తగా రేషన్‌షాపులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎనిమిది మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాల్లో అనధికారికంగా నిల్వ ఉన్న వాటిని విక్రయించకుండా నిలుపుదల చేసినట్లు ఏవో అబ్దుల్‌రహీం తెలిపారు. గురువారం పట్టణంలోని దుకాణాలు, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో విజిలెన్స్, వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో అనుమతి లేకుండా ఉన్న ఎరువులు, పురుగు మందులను గుర్తించారు. వీటి విలువ రూ.32 లక్షల వరకు ఉంటుందని వాటి అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో వినుకొండ ఏడీఏ రవికుమార్, నరసోజీ, విజిలెన్స్ సీఐ రాఘవరావు, ఏవో అబ్దుల్‌రహీం పాల్గొన్నారు. **కావలి గ్రామీణం :** వ్యవసాయ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు గురువారం చేశారు. ఈసందర్భంగా ఏడీఏ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీఐ రాఘవరావు, ఏవో లలిత పాల్గొన్నారు.

హమ్మయ్య.. కార్యాలయం తలుపులు తీశారు

స్పందనకు వందనం

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని హోటల్ సమీపంలోని రాళ్లపాడు జలాశయం ఈఈ కార్యాలయం తలుపులు ఎట్టకేలకు తీశారు. ఈనెల 8న 'ఈ కార్యాలయం తీయరా!' శీర్షిక చిత్ర కథనం 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీంతో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయాన్ని తీయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు: 70939 81624, ఉదయగిరి: 80085 73944

సమస్య: మా గ్రామం నుంచి కావలి వరకు ప్రమాదకర మలుపులున్నాయి. సూచిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **- జహీర్, స్థానికుడు**

సమాధానం: సూచిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బీ ఏఈ - న్యూస్‌టుడే, దుత్తలూరు**

? పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించాలి. **- బయ్యారపు గంగయ్య, కచ్చేరిమిట్ట**

✓ పారిశుద్ధ్యం మెరుగుపరుస్తున్నాం. ఫాగింగ్ యంత్రాలు నడుపుతాం. **- శ్రావణ్‌కుమార్, పుర కమిషనర్ - న్యూస్‌టుడే, కావలి**

? మా కాలనీలో అంతర్గత రోడ్లు దారుణంగా ఉన్నాయి. వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం. **-కొండయ్య, వెలగపాడు**

✓ త్వరలో సమస్య పరిష్కరిస్తాం. **-రవీంద్ర, పీఆర్ ఏఈ - న్యూస్‌టుడే, కలిగిరి**

? గ్రామంలోని ప్రధాన వీధిలో రోడ్డుపై పడకం తాగునీటి పైపుల నుంచి నీరు వృథాగా పోతోంది. **-రవితేజ, గుడ్లూరు**

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-నరేశ్, పంచాయతీ కార్యదర్శి గుడ్లూరు**

? పట్టణంలోని ముస్లిం శ్మశాన వాటికలో కంప చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది. రోడ్డు మార్గం లేదు. **- నిజాముద్దీన్, విశ్రాంత ఉద్యోగి, ఉదయగిరి**

✓ కంపచెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. రోడ్డును వేయాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళతాం. **- కరీముల్లా, డిప్యూటీ ఎంపీడీవో - న్యూస్‌టుడే, ఉదయగిరి**

కలుషిత జలం.. వ్యాధుల భయం

ఇది కావలి పట్టణ పరిధిలోని అంబేడ్కర్‌నగర్ ఎస్సీ కాలనీ ప్రాంతానికి తాగునీటిని అందించే పురపాలక సంఘం బావి. దీని ఆధారంగా మినీ వాటర్ స్కీమ్ ఏర్పాటుచేసి ఎస్సీ కాలనీవాసులకు నీరు అందిస్తున్నారు. ఇక్కడ ఉన్న 400 కుటుంబాల వారికి ఆ జలాలనే సరఫరా చేస్తున్నారు. ఇక్కడి వరకు ఎస్ఎస్ ట్యాంకు నుంచి నీటి సరఫరా రాకపోవడంతో స్థానికుల అవసరాల [illegible]. త్వరలో అమృత్ పథకం ద్వారా చాలా ప్రాంతాలు, పురపాలక విలీన గ్రామాల్లో సైతం నీరందే అవకాశాలున్నాయి. అంబేడ్కర్‌నగర్ వరకు మాత్రం నీరు రాదంటున్నారు.

న్యూస్‌టుడే, కావలి

పురపాలక సంఘంలోని మినీ వాటర్ స్కీమ్‌ల నిర్వహణ అధ్వానంగా తయారైంది. వీటి బావుల్లో వీటిలో చెత్తాచెదారం చేరడంతో నీరు కలుషితమైంది. శుద్ధి చేయకుండా అలాగే ప్రజలకు అందిస్తున్నారు. చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. మండుటెండల కారణంగా ఈ బావుల్లో నీటిమట్టం అడుగంటుతోంది. వర్షాలు పడకుండా వీటిపై గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నా పురపాలక అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్నాళ్ల క్రితం అక్కమ్మ బావిలో ఒకరు ఆత్మహత్య చేసుకోవడంతో అక్కడ గ్రిల్స్ ఏర్పాటుచేశారు. రామ్మూర్తిపేట చివరన పాపిరెడ్డి చెరువు వద్ద ఉన్న చాకలి సంఘం మినీ స్కీమ్ సైతం అధ్వానంగా ఉంది. ఈ స్కీమ్ మోటార్లు తరచూ మొరాయిస్తుండడం గమనార్హం. వీటి మరమ్మతుల మాటున ఇంజినీరింగ్ విభాగం రూపొందించే బిల్లుల్లో చేతివాటం దండిగా ఉంటుందనే విమర్శలున్నాయి. స్టాండ్‌బై మోటార్లను రిజర్వ్ చేసుకునే అంశంలోనూ పురపాలక సంఘం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. కలుషిత నీరు తాగితే డయేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో ఈనీరు తాగితే ఎక్కడ రోగాలు వస్తాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

అన్ని బావులపై గ్రిల్స్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటాం. రోజూ లిక్విడ్ క్లోరినేషన్ ప్రక్రియ జరిగేలా ఆదేశిస్తాం. బావుల్లో నీరు అడుగంటినా ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తాం.
– జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలక సంఘం

చెరువు నీరు .. చేపల పట్టివేతతో వృథా

సున్నపుబట్టి చెరువులో నీరు

మండలంలో చెరువు నీటిని చేపల వేట కోసం వృథా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సున్నపుబట్టి చెరువులో చేపలు పట్టేందుకు కొందరు యత్నించడంతో గ్రామస్థులు అడ్డుకొని ఆపారు. ప్రభుత్వ అనుమతులతో చేపలు పట్టుకునేందుకు తమకు అభ్యంతరం లేదని... చెరువు నీటిని ఖాళీ చేస్తే ఒప్పుకోమని హెచ్చరించారు. చెరువు ఖాళీ అయితే నీటి వనరులు ఎండి పోయి తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశముందని తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా చేపలను వలలు ఉపయోగించి పట్టుకోవాలని, నీటిని వృథాగా వదిలేస్తే చర్యలు తప్పవని తెలిపారు.- **న్యూస్‌టుడే, దగదర్తి**

అంకమ్మ ఆలయ ఆవరణలో దుకాణాలకు స్టే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు గ్రామదేవత అంకమ్మ ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దుకాణాలపై గురువారం హైకోర్టు స్టే ఇచ్చినట్లు తెలిసింది. ఆవరణలో తాత్కాలిక నిర్మాణాలు చేస్తే తిరునాళ్ల సమయంలో ఇబ్బందులు ఉండవని ఇద్దరు ఇటీవల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈమేరకు కోర్టు స్టే ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై సోమవారం వాదనలు జరిగే అవకాశం ఉంది.

ట్రాన్స్‌ఫార్మరు ఏర్పాటుచేయాలని రైతుల ఆందోళన

నినాదాలు చేస్తున్న రైతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని కుర్రపల్లి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలోని గ్రామాల్లో నాలుగు నెలల క్రితం కాలిపోయిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో వేరే వాటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉప కేంద్రం ఎదుట రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కొత్త వాటిని ఏర్పాటు చేయని కారణంగా సజ్జ ఇతర పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించి పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి కె.రమణయ్య, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుండా మోసం: వైకాపా

కందుకూరు పట్టణం, గుడ్లూరు, వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తోందని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆరోపించారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గుడ్లూరులో ఇటీవల అప్పుల బాధతో బలవన్మరణం పొందిన రైతు శ్రీనివాసులరెడ్డి కుటుంబసభ్యులకు రూ.లక్ష చెక్కు మధుసూదన్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైకాపా నాయకులు పలువురు పాల్గొన్నారు.

లోఓల్టేజీ కట్టడికి చర్యలు

బోగోలు, విశ్వనాథరావుపేట పంచాయతీల్లో విద్యుత్తు సమస్యల కట్టడికి డిస్కం ఏఈ జడరాయ ఆధ్వర్యంలో చురుగ్గా పనులు సాగుతున్నాయి. 15రోజులుగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినా లోఓల్టేజీ సమస్య తీరలేదు. దీంతో యంత్రాల సహాయంతో లోవోల్టేజీని గుర్తించే ప్రక్రియ చేపట్టారు. సాధ్యమైనంత త్వరలో సమస్య తొలగించడంతో పాటు మెరుగైన విద్యుత్తు అందించేందుకు కృషి జరుగుతుందని వెల్లడించారు. -**న్యూస్‌టుడే, బిట్రగుంట**

స్తంభాలు వదిలేశారు

ఈ చిత్రం కావలి మండలం సర్వాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్తు సరఫరా అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చిన స్తంభాలు. చాలా రోజులుగా రోడ్డు పక్కనే పడేశారు. వాటిని నిలబెట్టి, విద్యుత్తు తీగల అనుసంధానం ఎప్పుడు చేస్తారా అని స్థానికులు నిరీక్షిస్తున్నారు. ఎస్పీడీసీఎల్ కావలి గ్రామీణ ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డి స్పందిస్తూ సంబంధిత కనస్ట్రక్షన్స్ విభాగం దృష్టికి తీసుకెళతామన్నారు. -**న్యూస్‌టుడే, కావలి**

అధికారులొచ్చారని దుకాణాల బంద్

దుకాణదారులందరూ ఒక్కసారిగా మూసేశారేమిటా అనుకుంటున్నారా.. బంద్ పాటిస్తున్నారని అనుకునేరు.. గ్రామంలోని రెండు పెట్రోల్ బంకుల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ విషయం తెలిసిన వ్యాపారులు తమ దుకాణాలను మూసేశారు. **- న్యూస్‌టుడే, సీతారామపురం**

గోతుల మార్గం.. ప్రయాణం నరకం

మండలంలోని పరికోట సమీపంలో దెబ్బతిన్న రోడ్డు ప్రయాణికులకు నరకం చూపుతోంది. వేగంగా వచ్చే వాహన చోదకులకు దగ్గరకు వచ్చేవరకు గోతులు కనబడడం లేదు. అకస్మాత్తుగా గోతుల్లోకి దిగిన వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. భారీ లోడుతో ఇసుక వాహనాలు తిరుగుతుండడంతో రోడ్డు కుంగుతోంది. దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలిగిరి**

రైతన్నల శ్రమదానం

శ్రీవెంకటేశ్వరపాలెం మేజరు శివారు ఆయకట్టు కొండబిట్రగుంట రైతులు గురువారం కాలువల్లో నీరుపారుదలకు అడ్డంకిగా ఉన్న పాచిని శ్రమదానంతో తొలగించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సూచనలతో పాపిరెడ్డి కాలువ నుంచి ఎస్వీవీఎం ఛానల్‌కు అధికారులు నీరు పెంచారు. ఇందులో పాచి నీటి పారుదలకు అడ్డంకిగా తయారవడంతో కొండబిట్రగుంట రైతులు, సాగునీటి సంఘం అధ్యక్షుడు రాయి చిన్న, యన్నాబత్తిన శీనయ్య తదితరులు శ్రమదానం చేశారు. **- న్యూస్‌టుడే, బిట్రగుంట**

రోజూ నాలుగు గంటల కోత

కావలి, న్యూస్‌టుడే: మద్దూరుపాడు పరిశ్రమల ఫీడర్‌కు సంబంధించి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వారం రోజులపాటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎస్పీడీసీఎల్ కావలి గ్రామీణ ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు అంతరాయం ఉంటుందన్నారు. రోజూ ఉదయం 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

వాహనాన్ని ఢీకొని డ్రైవరు మృతి

దగదర్తి, న్యూస్‌టుడే: ముందు వెళుతున్న వాహనాన్ని మినీ కంటైనర్ ఢీకొనడంతో డ్రైవరు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని సున్నపుబట్టి వద్ద గురువారం జరిగింది. ఎస్సై జంపానికుమార్ కథనం మేరకు వివరాలు... హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతున్న మినీ కంటైనర్ సున్నపుబట్టి సమీపంలో అదుపు తప్పి ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొంది. డ్రైవరు పన్నీరు సెల్వం తీవ్ర గాయాలతో కంటైనర్‌లో చిక్కుకుపోయాడు. హైవే మొబైల్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి డ్రైవరును కంటైనర్ నుంచి బయటకు తీశారు. అతనికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు చెన్నై నివాసిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కావలి,న్యూస్‌టుడే: పట్టణంలోని తుపాన్‌నగర్‌లో షేక్ అబ్దుల్‌షుకూర్ అనే ఎలక్ట్రీషియన్ ఇంట్లో చోరీ జరిగింది. గురువారం అతను పనులకు వెళ్లగా, ఆయన సతీమణి స్థానికంగా ఉన్న పుట్టింటికి వెళ్లింది. ఈ సందర్భంలో ప్రహరీగోడ దూకి ఓ దొంగ ఇంట్లోకి చొరబడ్డాడు. చరవాణితో పాటు చిన్నపిల్లలు హుండీలో దాచుకున్న రూ.2500 నగదు అపహరించాడు. బీరువా తెరుచుకోకపోవడంతో వెళ్లిపోయాడని అక్కడ ప్రయత్నించిన ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. దంపతులు కావలి రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎదురుగా ఉన్న ఓ క్యాటరింగ్ సంస్థకు చెందిన సీసీ ఫుటేజీ ద్వారా దొంగను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతను అప్పుడప్పుడు లారీ డ్రైవర్‌గా వెళుతుంటాడని స్థానికులు చెబుతున్నారు.

వేధిస్తున్నాడని ఫిర్యాదు: ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలి వెంట పడుతున్న నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. రోజూ పాఠశాలకు వెళుతున్నప్పుడు, తిరిగి వస్తున్నప్పుడు అబ్దుల్ అనే యువకుడు వెంటపడుతున్నాడు. ఫోన్‌లో మాట్లాడాలని రోజూ వేధిస్తున్నట్లు బాధితురాలు గురువారం కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి సాగుతో నాణ్యమైన ఉత్పత్తులు

వింజమూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయని అసిస్టెంట్ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం అన్నారు. గురువారం స్థానిక రైతు సేవా కేంద్రంలో పకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఏడీఏ శేషగిరి, సాంకేతిక అధికారులు సునీత, ఆంజనేయరెడ్డి వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి ఏవోలు పాల్గొన్నారు.

కొలతల్లో తేడాలుంటే చర్యలు

సీతారామపురం : పెట్రోల్ బంకుల్లో కొలతల్లో తేడాలు వస్తే చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.ఈశ్వరరావు హెచ్చరించారు. సీతారామపురంలోని పెట్రోల్‌బంకులను గురువారం తనిఖీ చేశారు. మారంరెడ్డిపల్లి సొసైటీ పరిధిలోని పెట్రోల్ బంకులో నూతన మిషన్‌ను పరిశీలించారు. భారతమాల జాతీయరహదారి పనుల వద్ద ఏర్పాటుచేస్తున్న వేబ్రిడ్జిని తనిఖీ చేశారు.

ప్రతిభావంతులకు సన్మానం

కావలి: పట్టణానికి చెందిన యువ ప్రతిభావంతులకు కావలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. క్యాట్ విడతలోనే సీఏ పూర్తి చేసిన ముక్కాల మోహిత్‌కృష్ణతోపాటు అదే కోర్సులో పట్టభద్రులైన యశస్విని, ఐఐటీ చెన్నైలో ప్రతిభ చాటిన సోమిశెట్టి సాకేత్‌ను సత్కరించారు. ఆర్యవైశ్య భవన్ నిర్మాణానికి ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు తటవర్తి రమేష్, ఎరువుల వ్యాపారి బచ్చు వీరాస్వామి చెరో రూ.25 లక్షల వంతున విరాళాలు ఇస్తామని ప్రకటించారు.

సంక్షిప్త సమాచారం

పంచాయతీ కార్యదర్శికి ప్రశంస

దుత్తలూరు: మండలంలోని సోమలరేగడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నాగరాజుకు నెల్లూరులోని డీపీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి ప్రశంసాపత్రంతోపాటు జ్ఞాపిక అందజేశారు. పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ కాల్స్‌లో జిల్లాలో ద్వితీయస్థానంలో నిలిచింది. కార్యదర్శిని అభినందించారు.

అన్ని గ్రామాల్లో 104 వైద్య సేవలందించాలి

ఉదయగిరి : 104 వాహన సేవలు అన్ని గ్రామాల్లో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో 104 వాహనం ఎదుట గ్రామస్థులు నిరసన తెలిపారు. అన్ని గ్రామాల్లో 104 వాహన సేవలు అందించడమేగాక విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లో మెరుగైన సేవలందేలా చూడాలన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

ఉదయగిరి : బీఎల్వోలు బాధ్యతగా పనిచేయాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి పేర్కొన్నారు. స్థానిక బిట్-1 రైతు సేవా కేంద్రంలో గురువారం బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు సలీంబాషా, వెంకటేశ్వర్లు బీఎల్వోల విధులు, బాధ్యతలపై వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ సహాయకురాలు నీహా, డీఈవోలు అలీం, సాహెర తదితరులు పాల్గొన్నారు.

కొత్త పైపులైన్లకు సన్నాహాలు

కావలి పట్టణంలో కొత్త పైపులైన్లు వేసేందుకు ఇంజినీరింగ్ విభాగం సన్నద్ధమవుతుంది. 15వ ఆర్థిక సంఘ నిధులు 2021-22, 22-23 సంవత్సరాల్లో అందుబాటులో ఉన్న 5.53 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. వివరించారు. ఇందుకు టెండర్లను ఆహ్వానించామన్నారు.

త్వరితగతిన పనులు

ఉదయగిరి : స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ డీఈఈ మణికుమార్ పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి, ఏఈ శ్రీనివాసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

గుడ్లూరు : మండలంలోని తెట్టు ఉన్నత పాఠశాలలో అమ్మ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు బీవీ రమణ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు రాతపుస్తకాలు, పలకలు అందజేశారు. సుమారు రూ.15 వేలు విలువైన సామగ్రిని పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.

తపాలా సేవలు డిజిటలైజేషన్

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో తపాలా సేవలను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉదయగిరి తపాలా శాఖ కార్యాలయంలో గురువారం ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వేగూరు సాయికృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అసలా..నకిలీనా ?

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ బంగారం దుకాణంపై జీఎస్‌టీ రెవెన్యూ విభాగానికి చెందిన అధికారుల మంటూ గురువారం కొందరు దాడులు నిర్వహించారు. ఇది తెలియగానే మిగిలిన దుకాణాలన్నీ మూతపడ్డాయి. ఆభరణాలు, ఇతర వివరాలు, రికార్డులు పరిశీలించారు. ఎలాంటి జరిమానాలు విధించలేదు. జరిమానాలు విధించాలంటే స్థానికంగా ఉన్న వాణిజ్యపన్నుల శాఖ ద్వారానే 57 నోటీసు జారీ చేయాల్సి ఉంది. కావలి అధికారులకు కూడా ఈ సమాచారం లేదు. దాడులు చేసింది అసలా లేక నకిలీ బృందమా అనే అనుమానాలు వినిపిస్తున్నాయి.

జనరల్ నోటీసు

పడాల శ్రీనివాసులు గారి సంతానంలో ఒకరు మరియు నా క్లయింట్ అయిన **డాక్టర్ పడాల గంగాధర్ గారి** తరపున ఇస్తున్న జనరల్ నోటీసు. ఈ క్రింది షెడ్యూల్ లో దాఖలా పరచిన ఆస్తిని దగదర్తి మండలము, ఊచగుంటపాళెం గ్రామములో **తాళ్ల నారాయణ శెట్టి గారు** 1955 సంవత్సరములో రెండు రిజిష్టరు విక్రయ పత్రాలు ద్వారా **జిడ్డు అప్పయ్య** మరియు **మోరే లక్ష్మయ్య** గార్ల నుంచి య.6.50 సెంట్లుగా కొనుగోలు చేసియున్నారు. మరియు **పడాల వెంకట రమణయ్య గారు** 1955 సంవత్సరములో మూడు రిజిష్టరు విక్రయ పత్రాలు ద్వారా **మంచు సుబ్రహ్మణ్యం, యామాల సుబ్బరామనాయుడు, కాలిబోయిన ఆదెయ్య** మరియు **కాలిబోయిన సుబ్రహ్మణ్యం** గార్ల నుంచి య.6.00 సెంట్లు మరియు విక్రయ స్వాధీన అగ్రిమెంటు ద్వారా 1950 సంవత్సరములో **చతుర్వేదుల కృష్ణయ్య, చతుర్వేదుల వెంకటేశ్వర్లు** మరియు **చతుర్వేదుల తిరుపతయ్య** గార్ల నుంచి య.0.25 సెంట్ల భూమిని కొనుగోలు చేసియున్నారు.

తదుపరి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ వారి W.P.No.3949/1979, తే 20.09.1976 ది తీర్పు ప్రకారం సెటిల్మెంట్ చేసి, సదరు భూమికి సర్వే నెంబరు 200-Pగా ఏర్పరచి, అందులోని య.163.36 సెంట్లకు గాను 54 మంది పేర్ల మీద పట్టాలు జారీ చేసియున్నారు. అందులో **పడాల వెంకట రమణయ్య** (Sl.No.07) మరియు **తాళ్ల నారాయణ శెట్టి** (Sl.No.54) ల పేర్లు పొందుపరచబడి వున్నవి.

తదుపరి **తాళ్ల నారాయణ శెట్టి** గారి పేరు మీద వున్న య.6.50 సెంట్ల భూమిని తన కుమార్తెకు భర్త (అల్లుడు) అయిన **పడాల వెంకట రమణయ్య** గారికి స్వాధీన పరచినందున, మొత్తం య.12.75 సెంట్ల భూమికి హక్కుదారుగా **పడాల వెంకట రమణయ్య** గారు అయ్యి ఉన్నారు. **పడాల వెంకట రమణయ్య** గారి మరణానంతరం, 1998 సంవత్సరములో తన ఏకైక కుమారుడైన **పడాల శ్రీనివాసులు గారు** సదరు భూమికి హక్కుదారు కాబడినందున, వారి పేరు మీద దగదర్తి మండల తహశీల్దారు గారు పట్టా నెం.155గా సర్వే నెంబరు 200-P లోని య.12.75 సెంట్ల భూమికి గాను పట్టాదారు పాసు పుస్తకం జారీ చేసి వున్నారు. తదనంతరం 2003 సంవత్సరములో ప్రభుత్వం వారు ఇరిగేషన్ కెనాల్ కోసం జరిపిన భూసేకరణలో సదరు య. 12.75 సెంట్ల భూమిలో య.0.59 సెంట్లు భూమికి **పడాల శ్రీనివాసులు గారికి** పరిహారం చెల్లించి ఉండినందున, సదరు య.0.59 సెంట్లు పోగా, మిగిలిన య. 12.16 సెంట్ల భూమి **పడాల శ్రీనివాసులు గారి** స్వాధీన హక్కు అనుభవంలో ఉండినది. రీసర్వే అనంతరము సదరు భూమి LPM నెంబర్లు 253 & 263 లుగా నమోదు జరిగి, ప్రస్తుతం **పడాల శ్రీనివాసులు గారు** మరణించినందున, వారి వారసుల ఉమ్మడి స్వాధీన హక్కు అనుభవంలో ఉన్నది. కావున సదరు భూమికి పట్టాదారు పాసు పుస్తకముల కోసం **పడాల శ్రీనివాసులు గారి** వారసులు దగదర్తి మండల తహశీల్దారు గారి కార్యాలయము నందు అర్జీ దాఖలు పరచియున్నారు. సదరు భూమికి సంబంధించి **లేట్ పడాల శ్రీనివాసులు గారి** వారసులు హక్కుల గురించి ఎవరికైన ఆక్షేపణలు వున్న యెడల ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుంచి 7 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకొనవలెను. తదుపరి వచ్చే ఆక్షేపణలు నా క్లయింటుకు ఏవిధముగనూ బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

SPSR నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, బుచ్చిరెడ్డిపాళెం సబ్-రిజిస్ట్రేషన్, దగదర్తి మండలం, ఊచగుంటపాళెం గ్రామంలో చేరిన సర్వే నెంబరు 200-P (LPM నెంబర్లు 253 & 263) లోని విస్తీర్ణం య.12.16 సెంట్ల భూమికి సంబంధించిన హద్దులు, **తూర్పు:** P.V.జగన్ మోహన్ గారి భూమి, **ఉత్తరం:** P.V. అజయ్ గారి భూమి, **పడమర:** చిరసాని పద్మజ మరియు దొంతిరెడ్డి తిరుమల రెడ్డి గార్ల భూమి, **దక్షిణం:** పెయ్యలపాళెం గ్రామ సరిహద్దు.

గురజాల రవికుమార్ B.Sc., B.L.,
అడ్వకేట్, 27-1-1204, పుట్టవీధి, బాలాజీనగర్, నెల్లూరు-2. సెల్: 79812 30759, 90002 47365

న్యూస్‌టుడే, దుత్తలూరు

ఆరోగ్య కార్డులు అందేనా

గత ఐదేళ్ల వైకాపా పాలనలో వసతిగృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్య వివరాలు నమోదు చేసే ఆరోగ్య కార్డులు పంపిణీకి నోచుకోలేదు. వీటిని అందజేస్తామని గత పాలకులు, ఉన్నతాధికారులు కాలయాపన చేశారే తప్ప అందజేసిన దాఖలాల్లేవు. వసతిగృహాల్లో ప్రతి నెలా వైద్యులు విద్యార్థులను పరీక్షించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్డుల్లో నమోదు చేయాల్సి ఉంది. ఈ కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా 10 బీసీ, ఆరు ఎస్సీ వసతిగృహాలున్నాయి. గత ఏడాది విద్యార్థులతోపాటు ఈఏడాది కూడా నూతనంగా విద్యార్థులు చేరే అవకాశం ఉంది. ఏటా ఈ వసతిగృహాల్లో సుమారు 700లకు పైగా విద్యార్థులు చేరుతుంటారు.

కలిగిరి మండలం సిద్ధనకొండూరు వసతిగృహంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

కాగితాలకే పరిమితమైన పరీక్షలు

వాస్తవంగా సమీప వైద్యశాల వైద్యుడు ప్రతి నెలా తన సిబ్బందితో కలిసి సెలవు దినాల్లో వసతిగృహాల్లో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించాలి. అనంతరం విద్యార్థి ఎత్తు, బరువు నమోదు చేయాలి. ఆ విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతుంటే అందుకు కారణం, ఆసుపత్రికి పంపిన తేదీ, చికిత్సకు వాడిన మందులు తదితర వివరాలను విద్యార్థికి పరీక్షలు చేసిన వైద్యుడు ఆరోగ్య కార్డుల్లో పొందుపరచాలి.

నిబంధనలకు తూట్లు

గత వైకాపా పాలనలో వైద్య పరీక్షలు వసతిగృహాల్లో సక్రమంగా జరగలేదనే విమర్శలున్నాయి. చాలా వసతిగృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు సమీప మందుల దుకాణాలకు వెళ్లి మందులను కొనుగోలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. వాస్తవంగా విద్యార్థులకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వస్తే వారికి కావాల్సిన మందులను వసతి గృహాల్లోనే అందుబాటులో ఉంచాలి. గత ఐదేళ్ల ఈ పరిస్థితి ఎక్కడా కూడా కనిపించలేదు. విద్యార్థులకు చిన్న సమస్య వచ్చినా సమీపంలో ఆర్‌ఎంపీ వైద్యుల వద్దకు పరుగులు తీయాల్సి వచ్చేది. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతోపాటు జిల్లా ఉన్నతాధికారులు విద్యార్థులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయడంతోపాటు ప్రతి నెలా విద్యార్థులకు పరీక్షలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈవిషయమై సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శోభారాణిని గతంలో ఆరోగ్య కార్డులు ఇవ్వనందున కాగితాల్లోనే నమోదు చేయాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం వసతిగృహాల్లో ప్రవేశాలు జరుగుతున్నందున పూర్తయిన తరువాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

బీఎల్వోలకు శిక్షణ

ఇందుకూరుపేట, చేజెర్ల, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల జాబితా నిర్వహణపై గురువారం శిక్షణ నిర్వహించారు. ఇందుకూరుపేట తహసీల్దారు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 50 మంది బీఎల్వోలు పాల్గొన్నారు. తహసీల్దారు గోపీకృష్ణ, ఉప తహసీల్దారు సురేష్‌బాబు, ఎలెంట్ ఎస్.శ్రీనివాసులు, సీనియర్ సహాయకుడు య.రమణయ్య పాల్గొన్నారు. చేజెర్లలో నిర్వహించిన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ అనుసంధానం, సవరణలు, తొలగింపులపై తహసీల్దారు బి.మురళి అవగాహన కల్పించారు.

కండలేరులో తగ్గుతున్న నీటిమట్టం

రాపూరు, న్యూస్‌టుడే: కండలేరు జలాశయంలో నీటిమట్టం రోజురోజుకూ తగ్గుముఖం పడుతోంది. ఇక్కడి నుంచి చెన్నైలో తాగునీటి అవసరాల నిమిత్తం వివిధ కాలువలకు 1970 క్యూసెక్కులు విడుదలవుతోంది. జలాశయంలో 29.213 టీఎంసీలు ఉన్నట్లు ప్రాజెక్టు ఇంజినీరు కె.తిరుమలయ్య తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

విడవలూరు: వైకాపా నాయకుల కుటుంబ సభ్యులు, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ పార్టీ శ్రేణులు ఊరుకుంటారా అని తెదేపా నాయకులు ప్రశ్నించారు. విడవలూరులో అచ్యుత్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై చేసిన మురికి వ్యాఖ్యలను ఖండించారు. ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యంరెడ్డి నాయకులు సురేష్, దయాకర్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు రూరల్ పరిధిలోని బిరదవోలు ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**

సమాధానం: వెంటనే సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. **- నరసింహారావు, ఎంపీడీవో**

? సంగంలో రాళ్ల చెరికి గిరిజన కాలనీకి వెళ్లే రహదారిలో మురుగునీటితో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. **- రాము, స్థానికుడు**

✓ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- నరసయ్య, పంచాయతీ కార్యదర్శి**

? మర్రిపాడు మండలం, మందలూరు ఎస్సీ కాలనీ వద్ద జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. **- వెంకటయ్య, స్థానికుడు**

✓ ట్యాంకు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. **- కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

? మనుబోలు మండలం పిడూరు గ్రామంలో పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. మరి కొన్ని చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. సమస్య పరిష్కరించాలి. **- శ్రీనివాసులు**

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- అంకయ్య, పంచాయతీ కార్యదర్శి**

? పొదలకూరు అంకుపల్లి గ్రామంలో మురుగ కాలువలు నిండి నీరు రహదారులపై ప్రవహిస్తోంది. **- ప్రభాకర్, స్థానికుడు**

✓ పారిశుద్ధ్య సిబ్బందితో తొలగించే ఏర్పాట్లు చేయిస్తాం. **- నరసింహారావు, ఎంపీడీవో**

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం కోవూరులోని ఎన్ఎస్సార్ కాలనీ, నందగుంట, పాటూరుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం చేందుకు కృషి చేస్తామన్నారు. **బుచ్చిరెడ్డిపాళెం:** సూపర్‌సిక్స్‌లో భాగంగా 80శాతం హామీలను అమలుచేయడం జరిగిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపంచాయతీలోని 13,18 వార్డుల్లో ఆమె పర్యటించి మాట్లాడారు. ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

అప్పుడు అరాచకాలు.. ఇప్పుడు సూక్తులా

జగన్‌పై సోమిరెడ్డి మండిపాటు

మహిళకు చెక్కు అందిస్తున్న సోమిరెడ్డి

వెంకటాచలం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అయిదేళ్ల అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు సూక్తులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లో ఆయన పర్యటించారు. పంటపాళెంలో జరిగిన హత్యాయత్నానికి గురైన శ్యాంరెడ్డిని పరామర్శించారు. అనంతరం కసుమూరు పంచాయతీ శ్రీరామపురంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. రికార్డులను అడ్డంగా మార్చివేసి.. రీసర్వే పేరుతో రైతులను నిండా ముంచేశారని మండి పడ్డారు. జే బ్రాండ్ నాసి రకం మద్యం తాగి అయిదేళ్లలో 30 మంది మరణించగా, లక్షల మంది మంచం పట్టారన్నారు. జగన్ నుంచి కాకాణి వరకు దుర్మార్గాలు చేయడం అలవాటుగా మారిందని, అధికారంలో లేకున్నా వైకాపా నాయకుల తీరుమారడం లేదని దుయ్యబట్టారు. అనంతరం పలువురు వీవోలకు జీతాల చెక్కులను అందజేశారు. మహిళా సంఘాలకు రూ.5లక్షల చొప్పున నగదు రుణాలు అందజేశారు.

పొదలకూరు రూరల్: మాజీ సీఎం జగన్ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని సర్వేపల్లి జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేశ్ అన్నారు. గురువారం వెంకటాచలంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

ఏటి కాలువలు.. ఎప్పటికో మరమ్మతులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వర్షం కాలం వచ్చింది. ప్రస్తుతానికి వరుణుడు ముఖం చాటేసినా.. రానున్న రోజుల్లో వానలు పడే అవకాశముంది. ఈ తరుణంలో వాగుల నుంచి వచ్చే నీటిని చెరువులకు తరలించే ఏటికాలువలను బాగుచేయాల్సిన అవసరముంది. ఏళ్లుగా అధ్వానంగా ఉండడంతో విలువైన జలాన్ని సద్వినియోగం చేసుకోలేక అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రధానంగా పెన్నానది, బొగ్గేరుపై ఏటి కాలువలు ఉన్నాయి. బొగ్గేరు పరిధిలో ఆత్మకూరు, మహిమలూరు, రామానాయుడుపల్లి చెరువులకు సాగునీటిని తరలించాల్సి ఉండగా తుంగ, జమ్ము పెరిగిపోయాయి. ఈ మూడింటిలో దాదాపు 9వేల ఎకరాలు పైనే సాగుచేస్తుండగా రైతులు ఏటా ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క పెన్నానదిపై సోమశిల నుంచి సంగం బ్యారేజీ మధ్యలో పది వరకు ఉంటాయి. ముఖ్యంగా చేజర్ల మండలంలోని గంగిరెడ్డికాలువ, జీఎంఎఫ్,

బొగ్గేరు ఏటి కాలువలో పెరిగిన తుంగ

పెరుమాళ్లపాడు రివర్ ఛానల్, విరువూరు కాలువలు ఉండగా.. ఏడువేల ఎకరాలు సాగవుతున్నాయి. అనంతసాగరం మండలం జంగంరెడ్డి, ఆత్మకూరు మండలం బట్టేపాడు ఏటికాలువలు ప్రముఖంగా ఉండగా వీటి పరిధిలో వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి.

అడ్డంకులు తొలగించాలి

మహిమలూరు చెరువుకు ఎ.జంగాలపల్లి వద్ద ఉన్న ఆనకట్ట నుంచి వర్షం నీటిని ఏటి కాలువ తరలిస్తుంది. జమ్ము పెరగడంతో సజావుగా సాగే పరిస్థితి లేదు. మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి ఆనకట్ట పరిధిలో 500 ఎకరాలకు వర్షపు నీరందడం లేదు. ఆత్మకూరు చెరువుకు బొగ్గేరు నీటిని అందించే కాలువ గొల్లపల్లి వద్ద నిర్మించిన ఆనకట్ట నుంచి మొదలవుతుంది. గత ఏడాది దీన్ని బాగుచేసినా.. ప్రస్తుతం యథాస్థితికి చేరింది. సోమశిల ఉత్తరకాలువ నీరు రెండో పంటకు విడుదలవుతుంది. అడ్డంకులతో నీరు వేగంగా చెరువుల్లోకి చేరడం లేదు. కూటమి ప్రభుత్వం గత సీజన్‌లో మరమ్మతులు చేసినా సమస్య పునరావృతమైంది. వానలు పడకమునుపే వాటిని తొలగించి సమస్య పరిష్కరించాలని అన్నదాతలు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఇటీవలే బాధ్యతలు తీసుకున్నా.. ఏటి కాలువలను పరిశీలిస్తాం. పూడికతీత, అడ్డంకులు, చేయాల్సిన ఇతర పనులు ఏవైనా ఉంటే చర్యలు తీసుకుంటాం. రైతులకు సజావుగా సాగునీరు అందేలా చేస్తాం.
– రవి, ఈఈ, ఆత్మకూరు జలవనరులశాఖ డివిజన్

ఆప్రాన్ పనులను పూర్తి చేయాలి

అనంతసాగరం : అర్ధాంతరంగా నిలిచిపోయిన ఆప్రాన్ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని సీపీఎం కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు డిమాండ్ చేశారు. గురువారం సోమశిల జలాశయం పరిధిలోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రుతు పవనాలు మారి భారీ వర్షాలు కురిస్తే ఆప్రాన్ మరింత దెబ్బతినే అవకాశముందన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలన్నారు. నాయకులు బలరాం, పుల్లయ్య, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

రాపూరు : ఉపాధిహామీ పథకం లక్ష్యాలను అధిగమించేలా పనులు చేపట్టాలని నెల్లూరు ఏపీడీ గాయత్రీదేవి సూచించారు. గురువారం ఆమె కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. డ్రైనేజీ లేని చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే.. ఆయా పంచాయతీల ద్వారా ప్రభుత్వం నిధులు చెల్లిస్తుందన్నారు. పనుల దస్త్రాలనూ సిద్ధం చేసుకోవాలన్నారు.

పంటలపై అవగాహన తప్పనిసరి

కలువాయి, న్యూస్‌టుడే : మండలంలో కొత్తగా వచ్చిన ప్రతి ఒక్క వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు వారివారి రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న గ్రామ విస్తీర్ణ పంటలపై అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ సహాయ సంచాలకులు శివనాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బదిలీలపై కొత్తగా వచ్చిన సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

రోడ్డు ఇలా.. రాకపోకలెలా

పదేళ్లుగా ఎలాంటి మరమ్మతులు లేకపోవటంతో చేజర్ల-పాడేరు రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. వావిలేరు, మైపాటివారికండ్రిక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించలేక పోతున్నారు. ఈ మార్గం పీఆర్ ప్రత్యేక విభాగంలో ఉందని ర.భ శాఖలో విలీనం చేసే ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఏ శాఖ పనులు చేపట్టడం లేదని ఏఈ హరీష్ తెలిపారు. **- న్యూస్‌టుడే, చేజర్ల**

నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లే..

పట్టణంలోని బస్టాండు ప్రాంతంలోని ప్రధాన రహదారిపై ఆటోలు, వాహనాలు ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. దాంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్ర వేళల్లో విద్యార్థులు, ఉద్యోగులు రద్దీతో సతమతమవుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోని.. పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు**

ప్రమాదకరంగా మలుపులు

సంగం ఎస్సీ కాలనీ సమీపంలో సంగం- చేజర్ల- పొదలకూరు రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ముళ్ల చెట్ల పొదలు భారీగా పెరిగి రహదారిని ఆక్రమించాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. తెలుగు గంగ ఈ.ఈ మేకల అనీల్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందితో వాటిని తొలగిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, సంగం**

పచ్చని పైరు కాదు.. పాచిపట్టిన మురుగు

ఈదగాలి పంచాయతీలోని ఉలవదిబ్బ, కొత్త హరిజనవాడల్లో మురుగు కాలువల నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ఆ ప్రాంతాల్లో తటాకంలా మారి.. దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వెంకటాచలం**

శిథిలావస్థలో బస్సుషెల్టర్

చందలూరుపాడు గ్రామంలోని బస్సు షెల్టర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి నూతనంగా నిర్మించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నూతన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని.. నిధులు మంజూరైతే నిర్మిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, అనుమసముద్రం**

ఎమ్మెల్యే కురుగొండ్ల జన్మదిన వేడుకలు

సైదాపురం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జన్మదిన వేడుకల్ని తెదేపా నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ బాధ్యులు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేను కలిసేందుకు వెంకటగిరికి తరలివెళ్లారు.

ఆలయాల్లో చోరీలు

పొదలకూరు, న్యూస్‌టుడే: మొగుళ్లూరులోని పలు దేవాలయాల్లో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. స్థానికుల వివరాల మేరకు ఎస్సీ కాలనీలో మాతమ్మ గుడిలో అమ్మవారి తాళిబొట్టు, ముక్కుపుడక, హుండీలో నగదు అపహరించారు. భద్రకాళమ్మ, అభయాంజనేయస్వామి, రామాలయంలో దొంగతనానికి పాల్పడ్డారు. హుండీలను చెరువులో పడేసి నగదు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై హనీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని కసుమూరు రోడ్డు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. వెంకటాచలం ఇందిరమ్మ కాలనీకి చెందిన నారాయణ జాతీయ రహదారి దాటుతుండగా.. నెల్లూరు నుంచి గూడూరు వైపునకు వెళుతున్న వ్యాను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిన ప్రమాదం

ముత్తుకూరు, న్యూస్‌టుడే: నేలటూరులో పుల్లయ్య అనే వ్యక్తి టి దుకాణంలో గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఒక్క సారిగా వ్యాపించాయి. అప్రమత్తమైన నిర్వాహకుడు ఎస్ఈఐఎల్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

మితిమీరిన మందు బాబుల ఆగడాలు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండలం కేంద్రం ఏఎస్‌పేటలో మద్యం బాబుల ఆగడాలు అధికమవుతున్నాయి. ఒకప్పుడు బస్టాండు ప్రాంతంలోనే ఉన్న మద్యం దుకాణాల వద్ద మాత్రమే వారు సంచరించేవారు. ఇప్పుడు గ్రామంలోని ఖాళీస్థలాలను వేదికలుగా చేసుకుంటున్నారు. దర్గా దర్శనార్థం వస్తున్న యాత్రికుల వాహనాల వద్దకు వెళ్లి అద్దె గదుల్లో చేర్పిస్తామని గొడవ దిగుతున్నారని చెబుతున్నారు. అంతటితో ఆగకుండా దర్గా ఎదురుగానూ హల్‌చల్ చేస్తున్నారు. రాత్రుళ్లు రోడ్లపై బహిరంగంగానే తాగుతూ.. తూలుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఖాజామైదానం, ఆనకట్ట, షఫాబావి ,పందిపాడు రోడ్డు, బీరాపేరు వాగు వద్ద ప్లాట్లలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబుల విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువు భూముల పరిశీలన

గ్రామస్థులతో మాట్లాడుతున్న జేసీ కార్తీక్

అనంతసాగరం, న్యూస్‌టుడే: ముత్తుకూరులో వివాదంలో ఉన్న చెరువు భూములను జాయింట్ కలెక్టర్ కార్తీక్ గురువారం పరిశీలించారు. ఇటీవల గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన గ్రామంలో పర్యటించి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి భూరికార్డులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ చెరువు భూములకు సంబంధించి కొందరికి పట్టాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి నివేదించి అనుమతులు వచ్చిన వెంటనే భూసేకరణ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వివాదాస్పదంగా ఉన్న కారణంగా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని తహసీల్దార్ జయవర్ధన్‌ను ఆదేశించారు. ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించరాదని సూచించారు. ఆత్మకూరు ఆర్డీవో పావని, ఇరిగేషన్ ఏఈ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. ఉపకారవేతనం పొందారు

సంగం, న్యూస్‌టుడే: కేంద్ర మానవవనరుల శాఖ నిర్వహించే జాతీయ ప్రతిభా ఉపకార వేతన(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షలో సంగం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అయిదుగురు బాలలు ప్రతిభ చూపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వీరికి ఎనిమిదో తరగతి నుంచి నాలుగేళ్లపాటు ఏటా రూ.12వేల వంతున లభించే పారితోషికం వారి విద్యాభ్యాసానికి ఎంతో ఊతమవుతుంది. ఈ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థుల లక్ష్యాలు ఇలా ఉన్నాయి.

ఉన్నత స్థాయిలో నిలుస్తా: సి.హెచ్.మోక్షిత

సంగానికి చెందిన సి. హెచ్. మోక్షిత తండ్రి హనుమంతు తపాలా శాఖలో చిరుద్యోగి, తల్లి చౌడమ్మ గృహిణి. మోక్షిత తరగతిలో ప్రతిభావంతురాలిగా ఉంటూ విజేతగా నిలిచారు. తాను ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో నిలుస్తానని తోటివారికి సాయం చేస్తానని చెబుతున్నారు.

సాఫ్ట్‌వేర్‌గా రాణిస్తా - పి.షణ్ముఖ ప్రియ

పొదలకూరు మండలం ఆల్తుర్తి గ్రామానికి చెందిన చిట్టిబాబు, హరిత దంపతులు నిరుపేద రైతు కుటుంబానికి చెందిన వారు. వారి కుమార్తె పి.షణ్ముఖ ప్రియ సంగంలోని బి.సి.బాలికల వసతిగృహంలో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా ఎదగాలనే ఆశయం ఉందని తెలిపారు.

పైలట్ అవుతా : వి.లీలానందకుమార్‌రెడ్డి

సైదాపురం మండలం మర్లపూడి గ్రామానికి చెందిన వి.లీలానందకుమార్.. తల్లిదండ్రులు భారతి, శ్రీనివాసులురెడ్డి రైతు కుటుంబానికి చెందిన వారు. ఈ విద్యార్థి మిగిలిన వారి కన్నా ఎక్కువ మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఇటీవల దుత్తలూరులో జరిగిన సీడ్స్ సంస్థ నిర్వహించిన పోటీల్లోనూ పాఠశాల జట్టు జిల్లాల్లో ద్వితీయ స్థానం సాధించడంలో కీలకంగా నిలిచారు. భవిష్యత్తులో పైలట్ కావాలనేదే తన లక్ష్యమన్నారు.

డాక్టరులై సేవ చేస్తాం : కె.హరిత, -పి.వి.యోగిత

సంగానికి చెందిన కె.హరిత తండ్రి వెంకటేశ్వర్లు దర్జీ. తల్లి లక్ష్మి గృహిణి. సృజనాత్మకంగా ఆలోచిస్తూ సమాధానాలు చెప్పడంలో దిట్టని ఉపాధ్యాయులు చెబుతున్నారు. భవిష్యత్తులో వైద్యురాలిని అవుతానని పేదలకు సేవ లందిస్తానని చెబుతోంది ఈ చిన్నారి. సంగంలో రాళ్ల చెలికలోని అంగన్‌వాడీ కార్యకర్త పి.వి.రమణమ్మ ఆమె భర్త వెంకటేశ్వర్లు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వారి కుమార్తె యోగిత వైద్యురాలు కావడమే తన సంకల్పమని చెబుతున్నారు.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
OS No. 694/2021
షేక్ ఖమ్రున్నీసా ... వాది
Vs
కరేటి శివేంద్ర & ఇతరులు ... ప్రతివాది
నోటీసు
3వ ప్రతివాది
పేట చిరంజీవి, తండ్రి సుబ్బయ్య, వయస్సు 50, హిందువు, R/o. జంగల కండ్రిగ గ్రామం, ముత్తుకూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
పై తెలిపిన కేసులో వాది మీపైన మరియు ఇతరులపైన పర్మనెంటు ఇంజక్షన్ కోరుతూ కేసు దాఖలు చేసి వున్నారు. సదరు కేసు నోటీసు నిమిత్తం తేది 05-08-2025 న వాయిదా వేసివున్నారు. కావున తేది 05-08-2025 సమయం ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల కేసు మీకు పరోక్షంగా తీర్మానించబడును.
S.Srinivasa Murthy, B.A., B.L.
Plaintiff Advocate, Nellore.

ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 14/2023
N.O.S.No. 494/2007
గంగినేని గిరిజారాణి .. D.Hr
V/s
తుమ్మల శ్రీధర్‌నాయుడు ... J.Dr
పై నెంబరున E.P. లో రావలసిన మొత్తమును రాబట్టు కొనుటకు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టులో తే. 04-08-2025దిన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి బహిరంగముగా వేలము వేయబడును. పాడదలచుకున్న వారు పాటలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
SPSR నెల్లూరు జిల్లా రి॥ ఆత్మకూరు సు॥డి॥ అనంతసాగరం మండలం, బెడుసుపల్లి గ్రామము.
వ.నెం. సర్వే నెం. పూర్తి విస్తీర్ణం అనుభవం తరగతి
1. 60 య 1-86 య 1-86 మెట్ట
హద్దులు : (తూ) వెలిశెట్టి పెద తిరుపతయ్య చిన తిరుపతయ్య మరియు తుమ్మల శ్రీరాములు నాయుడు గార్ల భూములు. (ద) కొత్త కాలువ (ప) తుమ్మల సరోజనమ్మ గారి భూమి (ఉ) పంట కాలువ
D.Hr. క్రయం Rs. 1,50,000/-
అమీన క్రయం Rs. 3,72,000/-
2. 71 య 1-28 య 0.73 మాగాణి
హద్దులు : (తూ) మరియు (ప) పంట కాలువలు (ద) కొణిదెల శ్రీనివాసులు నాయుడు గారి భూమి (ఉ) తుమ్మల సరోజనమ్మ గారి భూమి.
D.Hr. క్రయం Rs. 1,00,000/-
అమీన క్రయం Rs. 1,53,300/-
3. 80-4 య 0.69 య 0.69 మాగాణి
హద్దులు : (తూ) వల్లూరు హజరత్‌రెడ్డి గారి భూమి (ద) చంద్రా నాగభూషణం నాయుడు గారి భూమి (ప) పంట కాలువ (ఉ) చంద్రా రాజగోపాల్ నాయుడు మరియు చంద్రా వెంకట సుబ్బమ్మ గార్ల భూములు.
D.Hr. క్రయం Rs. 80,000/-
అమీన క్రయం Rs. 1,44,900
ఎస్.మహదేవరెడ్డి, D.Hr. అడ్వకేట్

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

రాపూరు, సైదాపురం న్యూస్‌టుడే: పార్టీని బలోపేతం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వెంకటగిరి నియోజకవర్గం వైకాపా ఇన్‌ఛార్జి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చాగణంలోని ఓ కల్యాణ మండపంలో గురువారం పార్టీ శ్రేణులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాపూరు మండలంలోని వేపినాపిలో నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ స్థితిగతులపై చర్చించారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ పాపకన్ను మధురెడ్డి, మండల సమన్వయకర్త నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

మనుబోలు, న్యూస్‌టుడే: మనుబోలు పంచాయతీ యాచవరంలో సుమారు రూ.39.20 లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి గురువారం తెదేపా నాయకులు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జలజీవన్ మిషన్ ద్వారా 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ మంజూరు చేయించినట్లు నాయకులు తెలిపారు. ఏఈ కసననాయక్, నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, చేరెడ్డి రామిరెడ్డి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

వెంకటాచలం : అనంతపురం కదిరిలో ఈనెల 12 నుంచి 14 వరకు జరిగిన ఏపీ సీనియర్ బేస్ బాల్ టోర్నమెంట్ మహిళా విభాగం పోటీల్లో కసుమూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని కావేరి సిల్వర్ మెడల్ సాధించి.. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దాంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు కామాక్షి ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

పొదలకూరులో వర్షం

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: పొదలకూరులో గురువారం వర్షం కురిసింది. కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో వేసవిని తలపించాయి. ప్రజలు పగటిపూట బయటకు రావాలంటే ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది.

సహకారం కరవై.. ధరలు భారమై

రైతన్నకు అందని యూరియా
విక్రయాలు జరపని చేజర్ల పీఏసీఎస్

చేజర్ల, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తూ వస్తున్న చేజర్ల ప్రాథమిక సహకార సంఘం(పీఏసీఎస్) వ్యాపార లావాదేవీలు నిర్వహించక పోవటంతో కరెంటు ఖాతాలో కనీస నగదు నిల్వలేక నిలిచిపోయింది. దీంతోపాటు సిబ్బంది కొరత సాకుగా చూపి గత నాలుగు నెలలుగా ఎరువుల విక్రయాలు నిలిపి వేసింది.

పీఏసీఎస్‌లో అయిదు వేల మందికిపైగా సభ్యులు ఉన్నారు. రూ.20 కోట్ల మేర పంట, వ్యవసాయ అనుబంధ రుణాలు పంపిణీ చేసింది. ఏటా రూ.మూడు కోట్లు విలువ చేసే ఎరువులు విక్రయించేది. మొండి బకాయిలు వసూలు చేయని కారణంగా సంఘం ఖాతాలోని సొమ్ము జిల్లా సహకార బ్యాంక్ జమ చేసుకుంది. ఫలితంగా సిబ్బంది వేతనాలకు నిధుల కొరత ఏర్పడింది. బంగారు తాకట్టు రుణాల కోసం ప్రత్యేక విభాగం ప్రారంభించినా రైతులకు ఆశించిన ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో పలు విక్రయాలు నిలిచిపోయాయి. సిబ్బంది మధ్య సమన్వయ లోపం, ఉన్నతాధికారులు సరిదిద్దే ప్రయత్నం చేయని కారణంగా సమస్య తీవ్రమైందని అన్నదాతలు చెబుతున్నారు. యూరియా బస్తా ధరను ప్రభుత్వం రూ.266.5 గా నిర్ధారించింది. ఎరువు కొరత ఉండడంతో కొన్ని ప్రైవేటు దుకాణాల్లో బస్తా రూ.430- 440 వరకు అమ్మకాలు సాగిస్తున్నారు.

చేజర్ల పీఏసీఎస్

సమస్యగా బదిలీలు

నాట్లు వేసే సమయంలో రైతుసేవా కేంద్రాల్లో యూరియా తెచ్చుకున్న రైతులు 20 -25 రోజుల మధ్యన రెండో కోటా ఎరువులు వేయాల్సి ఉంది. ఇదే సమయంలో వీఏఏల బదిలీలు సమస్యగా మారాయి. సిబ్బంది ఇతర మండలాలకు వెళ్లాల్సి రావటంతో వారంతా తమ లావాదేవీలు ముగించి నో-డ్యూ పత్రాలు పొందాల్సి రావటంతో అమ్మకాలు తగ్గాయి. ఈ పాస్ యంత్రాలు అందుబాటులో లేకపోవటం, సర్వర్ల సమస్య కష్టాలను మరింత పెంచింది. తాజాగా విధులు స్వీకరించిన వారి పేరు మీద ఎరువులు అమ్మకాలు కొనుగోళ్లకు లాగిన్‌ల మార్పు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియలో జాప్యం రైతులకు సమస్యగా మారింది. చేజర్ల మండలంలో 13 ఆర్ఎస్కేలు ఉండగా పెరుమాళ్లపాడు, ఎనమదల నాగులవెల్లటూరులో మాత్రమే విక్రయాలు జరుగుతున్నాయి.

ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలి

కరెంటు ఖాతాలో నగదు నిల్వలు లేని కారణంగా వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఎరువులు అమ్మకాలు, సిబ్బంది నియామకంపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలి.
– వెంకట్రావు పర్సన్ ఇన్‌ఛార్జి

జీతాలు పెంచాలంటూ సమ్మె

ఆత్మకూరు : జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఇంజినీరింగ్ విభాగం, పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఆ మేరకు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. సీఐటీయూ నాయకులు శివప్రసాద్, హజరత్తయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 119 /2018
OS No. 29 /2017
కలికి సంధ్య - డిక్రీ హోల్డర్ / వాది
Vs
తోటపల్లి చంద్రశేఖరరెడ్డి S/o లేట్ కోదండరామిరెడ్డి, మైపాడు గ్రామం, ఇందుకూరుపేట మండలం, S.P.S.R. నెల్లూరు జిల్లా
- జడ్జిమెంట్ డెట్టార్ / ప్రతివాది
పై నెంబరున డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తము ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 13-08-2025 తేదీ నాడు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10-30 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ లోగా బహిరంగ వేలము వేయుదురు. కావున ఆసక్తి కలవారు సదరు తేది నాడు కోర్టు జరుగు సమయంలో వేలంలో పాల్గొనవచ్చు.
వేలం వేయు ఆస్థి షెడ్యూలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా ఇందుకూరుపేట సబ్‌రిజిస్ట్రేషన్, ఇందుకూరుపేట మండలం, మైపాడు గ్రామం పంచాయితీ ఏరియా - మైపాడు గ్రామ, మాగాణి భూమి.
స. నెం. విస్తీర్ణం
361 Ac. 00-50 out of Ac. 00-90
Total 00-90
ఇందు హద్దులు : తూర్పు : తోటపల్లి చంద్రశేఖరరెడ్డి భూమి, దక్షిణం : పట్నం బాలిరెడ్డి భూమి, పడమర : సాగు కాలువ, ఉత్తరం : సాగు కాలువ.
మార్కెట్ విలువ : రూ. 2,17,000/-
అమీనా విలువ : రూ. 2,89,156/-
రిజిస్ట్రార్ వారి ఆఫీసు విలువ : రూ. 3,75,000/-
ఇట్లు : K.రఘునాథరెడ్డి, అడ్వకేటు,
4th మెయిన్, రామమూర్తినగర్, నెల్లూరు - 524003, సెల్ : 99636 52426

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

ఆధ్యాత్మికం.. భాగవత సప్తాహం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న విశ్రాంత లెక్చరర్ లక్ష్మీనరసింహారావు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం మూడో మైలు దగ్గరున్న రామకృష్ణ మిషన్‌లో పద్యసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. ఏడో రోజు రుక్మిణీ కల్యాణంలోని మధుర ఘట్టాలను విశ్రాంత లెక్చరర్ పోలవరపు లక్ష్మీనరసింహారావు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను రామకృష్ణ మిషన్ పీఠాధిపతులు స్వామి హృదానందజీ మహారాజ్ సన్మానించారు.

ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా మురళి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: వ్యవసాయశాఖలో పనిచేస్తున్న పలువురు డీఏవో, డీడీఏ, ఏడీఏల బదిలీలు జరిగాయి. జిల్లా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పల్నాడు జిల్లా డీడీఏగా పనిచేస్తున్న ఐ. మురళి నియమితులయ్యారు. నెల్లూరు డీటీసీ(డీఆర్‌సీ) ఏడీఏగా పనిచేస్తున్న జి. లక్ష్మీమాధవి జిల్లాలోని ఉదయగిరి ఏడీగా బదిలీ అయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: బాలాజీనగర్ 19వ అడ్డరోడ్డులో వ్యర్థాలను గుట్టగా పోశారు. వర్షం పడటంతో దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. – రఘు, స్థానికుడు

సమాధానం: రోడ్డుపై ఉన్న వ్యర్థాలను తొలగిస్తాం. – డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

? ఎన్టీఆర్‌నగర్‌లో పందుల సమస్య ఎక్కువగా ఉంది. ఇళ్లలోకి వస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – రంగయ్య

✓ పందులను నగరానికి దూరంగా తరలించేందుకు వెంటనే చర్యలు చేపడతాం.
– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శోదన్‌నగర్ నుంచి మాగుంట లేఅవుట్‌కు వెళ్లే మార్గంలో అడుగడుగునా స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి. రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. – వెంకటరత్నం

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– వైవో నందన్, కమిషనర్

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

శిక్షణను ఆయుధంగా మార్చుకోండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: స్వయం ఉపాధికి ముందడుగు వేయాలంటే శిక్షణను ఆయుధంగా ఉపయోగించుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ లీలారాణి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశమందిరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో వ్యాపార సలహాలు, మార్కెటింగ్ పద్ధతులు, ప్రాజెక్ట్ ప్లానింగ్, డిజిటల్ టూల్స్ వంటివి నేర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణంపై ఎన్‌సీసీ ప్రతినిధులతో సమీక్ష

ప్లాన్‌పై చర్చిస్తున్న వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అజీజ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: బారా షహీద్ దర్గాలో నిర్మించనున్న షాహీ మస్జిద్ గురించి ఏపీ వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఎన్‌సీసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులతో హరనాథపురంలోని తన నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ప్లాన్ తదితర విషయాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. మసీదు నిర్మాణ పనుల శంకుస్థాపన చేసేందుకు త్వరలోనే ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. వచ్చే రొట్టెల పండగ నాటికి మసీదును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.

కంకర తేలిన రోడ్లు.. ఆపై ఆక్రమణలు

మినీ బైపాస్ రోడ్డు నుంచి వేదాయపాలెం రైల్వే గేటు వెళ్లే మార్గంలో రోడ్డుపై గుంతలు

న్యూస్‌టుడే, నెల్లూరు(గ్రామీణం

నెల్లూరు నగరంలో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. సిమెంటు రహదారులు దెబ్బతిన్నాయి. కాలువలు ధ్వంసం అవుతున్నాయి. పలుచోట్ల రహదారుల ఆక్రమణలతో నగరవాసులు అవస్థలు పడుతున్నారు. మినీ బైపాస్ రోడ్డు నుంచి పాత వేదాయపాలెం, రైల్వే గేటు వెళ్లే ప్రధాన మార్గం సమస్యలమయంగా మారింది. నగరంలోని పాత వేదాయపాలెం ప్రాంతంలో 10వేల మంది వరకు జనాభా నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంతంలో రైల్వేగేటు రోడ్డు ప్రధానమైనది. మినీ బైపాస్ రోడ్డు నుంచి ట్రంకు రోడ్డుకు వెళ్లేందుకు బీవీనగర్ అయ్యప్పగుడి ఫ్లైఓవర్ బ్రిడ్జిల మధ్య ప్రాంతంలో ఇదొక్కటే మార్గం. దీంతో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటోంది.

కాలువలు అధ్వానం

మినీ బైపాస్ నుంచి ఈ రోడ్డులోకి వచ్చే మొదట్లో ఎత్తుపల్లాలుగా, గుంతలు పడి ఉంది. అడుగడుగునా సిమెంట్ రోడ్డు కంకర తేలుతూ.. పలు చోట్ల గుంతలతో నిండి ఉంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డు వెంబడి కాలువ నిర్మాణాలు పలుచోట్ల పగిలిపోయాయి. వీధుల్లో కూడా కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. చెత్తాచెదారాలు రోడ్లపై దర్శనమిస్తున్నాయి. దోమల వ్యాప్తి అధికంగా ఉండడంతో స్థానికులు విష జ్వరాల బారినపడుతున్నారు.

రోడ్డుపైనే హోటల్ నిర్వహణ

సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రాకపోకలకు అంతరాయం

నగరంలోని అయ్యప్పగుడి కూడలి పెట్రోల్ బంకు, సాయిబాబా దేవాలయం రోడ్డు ఆక్రమణలకు గురైందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడే కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మతులు చేసే ప్రైవేట్ ఎస్పీఎం ఉంది. విద్యుత్తు నియంత్రికలు తీసుకుని వాహనాలు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ టిఫిన్ సెంటర్ వారు రోడ్డుపైకి వచ్చి వ్యాపారం సాగిస్తున్నారు. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. టిఫిన్ దుకాణదారుడు రోడ్డుపైకి కాకుండా. . రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుపక్కన ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● పాత వేదాయపాలెంలోని కాలువలు శుభ్రం చేయిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య తెలిపారు.

టెండర్లు రద్దు చేయాల్సిందే

ర్యాలీలో మున్సిపల్ కార్మికులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థలో పారిశుద్ధ్య పనులను ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగిస్తూ పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సీఐటీయూ నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, సీపీఎం నగర కార్యదర్శి కొండా ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ స్వతంత్ర పార్కు నుంచి వీఆర్సీ సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టర్ల టెండర్లను తక్షణమే రద్దు చేయాలని, ఇంజినీరింగ్ విభాగం కార్మికుల జీతాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కత్తి శ్రీనివాసులు, కె.పెంచల నరసయ్య, అజీజ్, సుధాకర్, చిరంజీవి, సుజాతమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలి

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 21వ డివిజన్ రవీంద్రనగర్‌లో పార్కు, అభివృద్ధి పనులను గురువారం సాయంత్రం తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి పనులలో స్థానిక ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని టెక్కేమిట్ట రెండో వీధిలో నూతనంగా పోలేరమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. గురువారం సాయంత్రం నుంచి వివిధ రకాల పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వివిధ పూజలు నిర్వహించనున్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల మాక్ కోర్టు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని వికాస్ హైస్కూలులో గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్కూల్ డైరెక్టర్ కరం ప్రతాపరెడ్డి న్యాయ వ్యవస్థ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. న్యాయవాది సింగంరెడ్డి శ్రీరామ్ విద్యార్థులకు న్యాయ వ్యవస్థ ఎలా పని చేస్తుంది, న్యాయం కాపాడేందుకు ఏమి చేయాలి అనేది వివరించారు. విద్యార్థుల మాక్‌కోర్టు సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలు లేక రోడ్డుపైనే నీరు

చిన్నపాటి వర్షానికే నగరంలోని పలు ప్రధాన రహదారులపై నీరు నిలుస్తోంది. గురువారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట నీరు నిలిచింది. ఈ ప్రాంతంలో కాలువలు లేకపోవడంతో నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి. రోడ్డుపై నీరు చేరడంతో వాహనచోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

ఖాళీ స్థలాలతో దోమల వ్యాప్తి

నెల్లూరు నగరంలో కాలువలను నగర పాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. సప్తగిరి కాలనీలో కాలువలు సక్రమంగా లేక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు ఖాళీ స్థలాల్లో చేరి చెరువులను తలపిస్తున్నాయి. నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువై రాత్రిపూట నిద్ర లేకుండా గడపుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(సరస్వతినగర్)

ఇలా ఉంటే ప్రమాదకరమే..

నగరంలోని బాలాజీనగర్ మసీదు సెంటర్ నుంచి సీఆర్పీ డొంకకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెత్తాచెదారాలు నిల్వ చేశారు. కొట్టేసిన చెట్ల కొమ్మలు, ఇళ్ల నుంచి వచ్చే చెత్తాచెదారాలు ఇక్కడ పేరుకుపోయాయి. ట్రాన్స్‌ఫారం నుంచి నిప్పురవ్వలు పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చెత్తాచెదారాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

మట్టి రహదారితో అవస్థలే..

నెల్లూరు ఆర్డీవో కార్యాలయం సమీపంలోని సోమిరెడ్డి రాజగోపాల్ నగర్ వద్ద మట్టి రోడ్డుపై స్థానికులు అవస్థలు పడుతున్నారు. చెరువు కలుజు కాలువ పక్కనే రహదారి ఉంది. కాలువ అంచున సిమెంట్ దిమ్మెలు వేసి రోడ్డు ఏర్పాటు చేశారు. పక్కనే ఉన్న కాలువ లోతుగా ఉండటం, ఎలాంటి రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. వర్షం వస్తే రోడ్డంతా బురదమయంగా మారుతుండటంతో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

పేరుకుపోయిన చెత్త

నగరంలో కాలువల నిర్వహణ సరిగా లేదు. మినీ బైపాస్ రోడ్డు వనంతోపు సెంటరు సమీపంలోని కాలువలో చెత్త పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలకు ఆవాసంగా మారింది. వీటి కారణంగా స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(బృందావనం)

విద్యార్థి మృతిపై విచారణకు డిమాండ్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: డీ ఫార్మసీ విద్యార్థి మృతిపై విచారణ జరపాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీసు అధికారులను కోరారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య, మృతుని కుటుంబ సభ్యులు కలిసి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్యకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జానా శ్రీకాంత్(22) ఓ ఫార్మసీ కళాశాలలో డీ ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారన్నారు. పార్ట్ టైం కింద నెల్లూరు వహబ్‌పేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. బుధవారం అదే ఆసుపత్రిలో మృతి చెందాడని.. మృతిపై అనుమానాలున్నాయన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తెలియకుండా తామే బంధువులమంటూ కొందరు పోస్టుమార్టం చేయించేందుకు సిద్ధం కావడం అనుమానాలకు బలం చేకూర్చేవిధంగా ఉందని చెప్పారు.

పోలీసుల అదుపులో స్విమ్మింగ్ కోచ్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: చిన్నారి మృతికి కారణమైన స్విమ్మింగ్ కోచ్‌ను గురువారం దర్గామిట్ట పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. నగరంలోని సప్తగిరి లే అవుట్‌లో వంశీకృష్ణ, ఆదిలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి కుమార్తె (9)ను ఈత నేర్పించేందుకు ఈ ఏడాది మార్చి 26న తల్లిదండ్రులు ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఫీజు చెల్లించారు. 27న కుమార్తెను తీసుకుని స్విమ్మింగ్ పూల్ వద్దకు వెళ్లారు. స్విమ్మింగ్ చేస్తుండగా చిన్నారి మృతి చెందింది. కోచ్ నాగరాజు, అక్కడున్న వారి నిర్లక్ష్యంతోనే కుమార్తె మృతి చెందిందని అప్పట్లో బాధిత తల్లిదండ్రులు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్విమ్మింగ్ కోచ్‌తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ కె.రోశయ్య కేసు విచారణ చేపట్టారు. గురువారం కోచ్ నాగరాజును ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

ప్రేమిస్తే పోయేదేమి లేదు డ్యూడ్: కోటంరెడ్డి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ మాట్లాడుతున్న తీరుపై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా రెండోరోజు గురువారం స్పందించారు. రప్పా రప్పా నరుకుతాం. ఏందయ్యా ఇది? దారితప్పిన వాళ్ల డైలాగ్. ప్రేమిస్తే పోయేదేమి లేదు డ్యూడ్. మహా అయితే వాళ్లు మనల్ని తిరిగి ప్రేమిస్తారు. ఇది రాష్ట్రాన్ని దారిలో పెట్టి ఆచరించే పార్టీ డైలాగ్. తేడా ఇక్కడే ఉంది సోదరా! తెలుసుకో! అంటూ తెలిపారు.

తగ్గని ఉష్ణోగ్రతలు

జిల్లాలో సూరీడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. వర్షాకాలంలో ఎండవేడిమి రోజురోజుకు పెరిగిపోతోంది. గురువారం ఉష్ణోగ్రతలు 39.2 డిగ్రీల సెంటిగ్రేట్‌గా నమోదైంది. పగలే కాదు.. రాత్రిళ్లు సైతం వేడిగాలులు వీస్తున్నాయి. ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. పిల్లలు, గర్భిణులు, వృద్ధులపై వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటుందని.. ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నేర్చుకున్న అంశాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

శిక్షణ పొందిన బీఎల్‌వోలతో కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: భారత ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో నాలుగు రోజులుగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను బూత్‌లెవల్ అధికారులంతా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని నెల్లూరునగర నియోజకవర్గ ఈఆర్‌వో, కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌సెంటరులో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్‌రోల్స్‌లో భాగంగా బీఎల్‌వోలకు శిక్షణ తరగతులను నిర్వహించి ధ్రువపత్రాలను అందించారు. ఆయన మాట్లాడుతూ శిక్షణలో 265 మంది బూత్‌వెవల్ అధికారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణలోని అంశాలను అనుసరించి ఆన్‌లైన్ ద్వారా అందుకున్న అన్ని దరఖాస్తులను పారదర్శకంగా విచారించి అర్హులను బీఎల్‌వోలు గుర్తించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దారు ఆనంద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను వినియోగించండి

నెల్లూరు(టౌన్): నగరపాలకసంస్థ పరిధిలోని పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం వినియోగించే చెత్త సేకరణ మినీ వాహనాలు, ట్రాక్టర్లు, స్వీపింగ్ మిషన్లు, ఇతర భారీ వాహనాలను క్రమం తప్పకుండా ప్రతి రోజూ ఉపయోగించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. గురువారం 42వ డివిజన్ కుక్కలగుంట ప్రాంతంలోని వెహికల్ షెడ్డును తనిఖీ చేశారు. ఎస్‌ఈ రామమోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు నగరానికి చెందిన చెరుకూరు రామాంజనేయులు (42) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన నేత్రాలను అదే ఆసుపత్రికి దానం చేశారు. ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ టెక్నీషియన్ సునీల్ నేత్రాలు సేకరించి.. కుటుంబ సభ్యులకు నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు.

In The Court of The Ist Addl. Senior Civil Judge: Nellore
E.P. No. 98 / 2024
O.S.No. 112 / 2021
Devathi Prabhavathi - DHR
Vs
Chanduluri Shailaja - JDR
Notice to JDR
Chanduluri Shailaja
W/o Prasad, D.No. 16-11-448, 2nd Street, Harinathapuram, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో డిక్రీ హోల్డరు మీ మీద పై వారి కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో జప్తు కొరకు ఆర్డరు 21 రూల్ 66 నోటీసు నిమిత్తం తేది: 6-8-2025న వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.శ్రీనివాసరావు B.A., L.BL.,
అడ్వకేట్, నెల్లూరు.

అనధికార నిర్మాణాల యజమానులకు నోటీసులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా చేపట్టే అనధికార నిర్మాణాలు, అనుమతులను అతిక్రమించి చేపట్టే అక్రమ కట్టడాలను గుర్తించి, సంబంధిత యజమానులపై ఛార్జిషీట్లు దాఖలు చేసి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరు విభాగంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అసిస్టెంట్ సిటీప్లానర్ వేణు, డీపీవో రఘునాథ్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కేబుల్ తీగలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలో విద్యుత్తు తీగలతో పాటు పలు ప్రైవేటు సంస్థల టెలికాం తీగలు నగర వాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే నగర రోడ్లపై కేబుల్ తీగలు ప్రమాదకరంగా ఉంటున్నాయి. నగరంలోని పోలీసు ఆఫీసు ఎదుట రోడ్డుకు అడ్డుగా కేబుల్ తీగ ఉండటంతో అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు మంగళవారం అవస్థలు పడ్డారు. నగరంలోని మూలాపేట, సంతపేట, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లోనూ అడ్డదిడ్డంగా ఉన్నాయి. అధికారులు స్పందించి తీగలు తొలగించాలని కోరుతున్నారు.

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్.: స్క్రీన్.1 ఏ మాయ చేశావే తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్.2.జూనియర్ తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్..3.కొత్తపల్లిలో ఒకప్పుడు తెలుగు నాలుగు షోస్, స్పైస్ సినిమాస్: స్క్రీన్ 1. జురాసిక్ వరల్డ్ 3డీ, ఒక షోస్, ఎఫ్.1 ఇంగ్లీషు ఒక షోస్, సూర్యసన్ ఆఫ్ కృష్ణ తెలుగు ఒక షో, సూపర్‌మ్యాన్ 3డి.. 1షో, స్క్రీన్..2 మైబేబీ తెలుగు రెండు షోస్, కొత్తపల్లిలో ఒకప్పుడు తెలుగు రెండు షోస్, స్క్రీన్..3.స్మర్ఫ్స్ ఇంగ్లీషు రెండు షోస్, ఐ నోవాట్ యూ డిడ్ లాస్ట్ సమ్మర్ ఇంగ్లీషు రెండు షోస్, స్రీన్.. 4..ఏ మాయ చేశావే.. తెలుగు నాలుగు షోస్, స్క్రీన్..5 జూనియర్ తెలుగు, నాలుగు షోస్, రెయిన్ సినిమా: స్క్రీన్ 1.. సూపర్ మ్యాన్3డి, తెలుగు, జురాసిక్ వరల్డ్ రీబర్త్ 2డి తెలుగు, స్క్రీన్..2. జూనియర్ తెలుగు, స్క్రీన్..3.. ఐ నోవాట్ యూ డిడ్ లాస్ట్ సమ్మర్, ఇంగ్లీషు స్మర్ఫ్స్ ఇంగ్లీషు, ఎఫ్1, ది మూవీ ఇంగ్లీషు, స్క్రీన్..4.. కొత్తపల్లెలో ఒకప్పుడు తెలుగు, మైబేబీ తెలుగు, వీడే మన వారసుడు, తెలుగు

డెంగీపై అప్రమత్తత అవసరం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జాతీయ డెంగీ మాసోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జనార్దన్‌రెడ్డి కాలనీ దగ్గరున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించి, డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రై డే డ్రై డే ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, కోఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



జనార్దన్‌రెడ్డి కాలనీ హెల్త్ సెంటర్ వద్ద డెంగీపై అవగాహన

ఎత్తుకు పైఎత్తు

చదరంగంలో నెల్లూరు క్రీడాకారుల ప్రతిభ

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

ఎత్తుకు పైఎత్తు వేయడంలో వారు దిట్ట.. ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టిస్తారు.. పోటీ ఏ స్థాయి అయిన సరే పతకాలు సాధించడం వీరి ప్రత్యేకత. ఇటీవల అనకాపల్లిలో జరిగిన చదరంగం పోటీల్లో వీరు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిడేలో మంచి రేటింగ్ సాధించారు. వారే.. నెల్లూరు నగరానికి చెందిన జితేంద్రరెడ్డి, సూర్యనివాస్, తరుణ్ కుమార్, హరీంద్ర రెడ్డి.

పేరు: ● | రేటింగ్: ❖ | తరగతి: ◆ | ప్రతిభ ✪

● ఎస్.జితేంద్ర రెడ్డి
❖ 1521 ◆ బీటెక్
✪ కడపలో జరిగిన ఓపెన్ చదరంగం పోటీల్లో 28వ స్థానం, గుంటూరులో జరిగిన అండర్-19 పోటీల్లో 21వ స్థానం, కోవూరులో జరిగిన ఆలిండియా ఓపెన్ టోర్నమెంటులో 28వ స్థానం, సిల్వర్ ఓక్స్ స్కూలులో జరిగిన ఆలిండియా ఓపెన్ టోర్నమెంటు పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు.

● వి.హరీంద్ర రెడ్డి
❖ 1495 ◆ 4వ తరగతి
✪ కడపలో జరిగిన అండర్-9లో ప్రథమ స్థానం, కర్నూలు అండర్-9 పోటీల్లో ద్వితీయ స్థానం, గుంటూరులో జరిగిన ఓపెన్ కేటగిరిలో 16వ స్థానం, నెల్లూరు సిల్వర్ ఓక్స్ స్కూలులో జరిగిన అండర్-9 పోటీల్లో ప్రథమ స్థానం, కావలిలో జరిగిన అండర్-9 పోటీల్లో నాలుగో స్థానం, గుంటూరులో జరిగిన ఓపెన్ టోర్నమెంటు పోటీల్లో ప్రథమ స్థానం సాధించాడు.

● బి.సూర్య నివాస్
❖ 1697 ◆ 5వ తరగతి
✪ అనకాపల్లిలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఫిడే ఓపెన్ రేటింగ్ టోర్నమెంటు పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి.. రూ.50వేల నగదు బహుమతి దక్కించుకున్నాడు. బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఓపెన్ ఫిడే రాపిడ్ రేటింగ్ టోర్నమెంటులో ద్వితీయ స్థానం, గుంటూరులో జరిగిన ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో అండర్-9లో మొదటి స్థానం, నెల్లూరులో జరిగిన అండర్-11 ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో మొదటి స్థానం సాధించాడు.

● తరుణ్ కుమార్ ❖ 1696 ◆ బీటెక్
✪ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో రెండు వెండి పతకాలు సాధించాడు. బెంగళూరు ఇంటర్నేషనల్ టోర్నమెంటు పోటీల్లో తృతీయ స్థానం, అండర్-13, 15లో వరుసగా మూడుసార్లు జిల్లా స్థాయి ఛాంపియన్‌గా నిలిచారు. రాపిడ్‌లో 1591 ఫిడే రేటింగ్, ఆలిండియా ఓపెన్ టోర్నమెంటు అండర్-19లో ప్రథమ స్థానం, గుంటూరు రాష్ట్ర టోర్నమెంటులో 12వ స్థానంసాధించాడు. అండర్-19 జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నెల్లూరు
EP No. 236/2023
O.S.No. 482/2018
Between
కోట జమునమ్మ ... డిక్రీ హోల్డర్
మరియు
1. వాకాటి వేణుకుమార్‌రెడ్డి (Died)
2. వాకాటి పద్మావతమ్మ (భార్య)
3. వాకాటి విజయ్‌శంకర్‌రెడ్డి (కుమారుడు)
... జడ్జిమెంట్ డెటార్స్
2 & 3 JDR లకు నోటీసు నిమిత్తము
JD2 : వాకాటి పద్మావతమ్మ
W/o వేణుకుమార్‌రెడ్డి
26-1-1774, నారపరెడ్డినగర్,
కొండాయపాళెం, నెల్లూరు - 524004.
JD3: వాకాటి విజయ్‌శంకర్‌రెడ్డి
S/o వేణుకుమార్‌రెడ్డి
26-1-1774, నారపరెడ్డినగర్,
కొండాయపాళెం, నెల్లూరు - 524004
పై నెంబరు EP లో డిక్రీ హోల్డర్‌కి రావలసిన డిక్రీ బాకీ దావా ఖర్చులు రాబట్టుకును నిమిత్తం JDR ల తాలూకు EP షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం కోరుతూ వేసిన EP లో పైన తెలిపిన JDR 2&3 లకు రూల్ 66 నోటీసు నిమిత్తము తే. 22-7-2025ది వాయిదా వున్నది. ఆ దినం ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేదా ప్లీడరు గారి ద్వారా కానీ పై తెలిపిన కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షముగా తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
Dasu Gurukumar, B.A., B.L.,
Advocate, AP. 883/1990
15-2-69, James Garden, Nellore-524001
Cell: 98492 85387

మట్టి మింగేస్తున్నారు!

● నిత్యం ట్రాక్టర్లతో ఇటుకలబట్టీలకు తరలింపు

ట్రాక్టరులోకి మట్టి నింపుతున్న పొక్లెయిన్

పరిగి, న్యూస్‌టుడే: పరిగి చెరువులో మట్టిని కొందరు జోరుగా తవ్వి, తరలిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన పెద్దల అండ ఉందంటూ నిత్యం కొల్లగొడుతున్నారు. జిల్లాలోనే పెద్ద చెరువులలో ఒకటిగా గుర్తింపు పొందిన పరిగి చెరువు కింద 2,800 ఎకరాలకు పైగా సాగుభూమి ఉంది. చెరువు అంతర్భాగంలో 1500 ఎకరాల పైబడి భూమి ఉంది. ప్రస్తుతం చెరువులో రెండు నెలలకు సరిపడా నీరు ఉంది. ముంపునకు గురైన ప్రాంతంలో నీరు లేకపోవడంతో బీడు భూములు దర్శనమిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు మట్టిని దోపిడీ చేస్తున్నారు. ప్రతిరోజూ ఐదు పొక్లెయిన్‌లతో 50 ట్రాక్టర్ల ద్వారా మట్టి తవ్వి ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారు. ఇందుకు ఒక్కో ట్రాక్టరుకు రూ.600 చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన లక్షలు వెనకేసుకుంటున్నారు. ఈ విషయమై పెనుకొండ ఇరిగేషన్ డీఈఈ లక్ష్మీనారాయణ వివరణ కోరగా చెరువులో మట్టి తవ్వకాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మట్టి తరలించే ట్రాక్టర్లు, పొక్లెయిన్‌లను జప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తిస్థాయి పెంచాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంపొందించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వివిధ అంశాలపై కలెక్టర్లతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ, పీ4 పాలసీ, బంగారు కుటుంబాలు, మార్గదర్శకాలు, గ్రామసభలు, జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, ఆర్డీవోలు సువర్ణ, మహేశ్, ఆనంద్‌కుమార్, శర్మ, సీపీవో విజయ్‌కుమార్, పరిశ్రమలశాఖ జీఎం నాగరాజు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టీఎస్‌చేతన్, జేసీ అభిషేక్‌కుమార్

18 నుంచి గ్రామసభలు నిర్వహించండి

పుట్టపర్తి: పీ4 కార్యక్రమంపై కలెక్టర్ గురువారం ఆర్డీవోలతో సమీక్షించారు. నేటి నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి బంగారు కుటుంబాలను, మార్గదర్శకాలను గుర్తించాలన్నారు. ఈ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

సాగుకు డ్రోన్ దన్ను

● 80 శాతం రాయితీతో పంపిణీ
● ఉత్సాహంగా ముందుకొస్తున్న ఔత్సాహికులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో రైతులకు అండగా నిలుస్తోంది. రాయితీపై విత్తనాలు, పరికరాలను అందిస్తోంది. సాగులో సాంకేతికత వినియోగానికి సంబంధించి.. గత ప్రభుత్వ కాలంలో మూలన పడిన కిసాన్ డ్రోన్ల పథకం నిబంధనలు సడలించింది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు పురుగు మందులు పిచికారీ చేసేలా డ్రోన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. వాటికోసం రైతులు ఆసక్తి చూపుతూ ముందుకొస్తున్నారు.

నిబంధనల సడలింపు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మండలానికి 3 చొప్పున 189 డ్రోన్లను రైతులకు ఇవ్వాలని 2023లో వైకాపా ప్రభుత్వం నిర్ణయించింది. ఎవరూ ముందుకు రాకపోవడంతో మండలానికి ఒకటి మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ల తరహాలో రైతు గ్రూపులను ఏర్పాటు చేసి అందించాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో డిప్లొమా, బీటెక్ వ్యవసాయ (బీఎస్సీ) విద్యార్హతతో పాటు పాస్‌పోర్టు విధిగా ఉంటేనే డ్రోన్ ఇస్తామని నిబంధన విధించారు. దీంతో ఎవరూ ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం తాజాగా నిబంధనలను సడలించింది. విద్యార్హత ఇంటర్ ఉంటే చాలు.

రాయితీ ఇలా..

- మొత్తం కిసాన్ డ్రోన్లు: 70
- ఒక్కో దాని విలువ : రూ.9.80 లక్షలు
- రైతువాటా : రూ.4.90 లక్షలు
- బ్యాంకు రుణం : రూ.4.90 లక్షలు
- డ్రోన్ అందించిన తర్వాత రూ.2 లక్షలు రైతు వాటా పోను, మిగిలిన రూ.7.80 లక్షలు ప్రభుత్వం రైతు గ్రూపు ఖాతాలకు జమ చేయనుంది.



డ్రోన్ మంజూరు అయ్యేలోపు పాస్‌పోర్టు తెచ్చుకునే వెసులుబాటు కల్పించారు. గ్రూపులో ఐదుగురు సభ్యుల కంటే ఎక్కువమంది ఉండాలి. వారిలో ఒకరు ఇంటర్ చదివి, పట్టాదారు పాసుపుస్తకం ఉంటే పైలెట్‌గా తీసుకుంటారు. ఈ నెలాఖరు వరకు గడువు ఉంది. తొలుత రైతు గ్రూపు సభ్యులు, నిరుద్యోగ యువతను ఎంపిక చేస్తారు. ఆ జాబితాను జిల్లా వ్యవసాయ శాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు పంపుతారు. ఆ తర్వాత గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులు డ్రోన్లపై ఉచిత శిక్షణ ఇస్తారు. ఎంపికైన వారికి సాంకేతిక పరిజ్ఞానం, మెడికల్ సర్టిఫికెట్ పరిగణనలోకి తీసుకుంటారు.

సమయం, డబ్బు ఆదా

- ఉమామహేశ్వరమ్మ, అనంతపురం జిల్లా వ్యవసాయాధికారి

ఉమ్మడి జిల్లాలో రైతులు పంటలకు తరచూ పురుగుమందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. అందుకు ఎక్కువ సంఖ్యలో కూలీలు అవసరం. తద్వారా సమయం, డబ్బు అధికంగా ఖర్చయ్యేది. డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. రైతులు మందులు పిచికారీ, ఇతరులకు అద్దెకు ఇవ్వచ్చు. ఆదాయం వస్తుంది, సమయం ఆదా అవుతోంది.

హమ్మయ్యా.. స్టాంపుల సమస్య తీరింది!

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మూడు నెలల నుంచి పట్టిపీడిస్తున్న స్టాంపుల కొరత ఎట్టకేలకు కొంతమేరకు తీరింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంతో నాసిక్ నుంచి సరఫరా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు నెలల నుంచి స్టాంపుల కొరత తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని 'ఈనాడు'లో ప్రచురితమైన తర్వాత అధికారులు స్పందించారు. ప్రభుత్వానికి ప్రతిపాదించి ఎట్టకేలకు స్టాంపులు తెప్పించారు. నాన్ జ్యుడిషియల్ స్టాంపుల్లో రూ.10, 20 విలువైన స్టాంపులు తప్ప అన్ని రకాల స్టాంపులు జిల్లా కేంద్రానికి చేరాయి. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు కలిపి మొత్తం రూ.6.44 కోట్ల విలువైన స్టాంపులు సరఫరా చేశారు. నాన్ జ్యుడిషియల్ స్టాంపులు, ప్రత్యేకంగా అతికించే స్టాంపులు, కోర్టు ఫీ స్టాంపులు, నోటరీ, రెవెన్యూ స్టాంపులు సరఫరా చేశారు. నాన్ జ్యుడిషియల్ స్టాంపుల్లో రూ.50, 100ల విలువైన స్టాంపులు మాత్రమే సరఫరా చేశారు. త్వరలో రూ.10, 20ల విలువైన స్టాంపులు కూడా తెప్పించడానికి అధికారులు సిద్ధమయ్యారు. రైతుల రుణాలకు, ఒప్పంద పత్రాలు రాసుకోవడానికి నాన్ జ్యుడిషియల్ స్టాంపులు చాలా అవసరం. వీటి కొరత తీవ్రం కావడంతో అందరూ ఈ-స్టాంపింగ్ కాగితాలు కొనుగోలు చేశారు. ఈ-స్టాంపులు రెట్టింపు ధరలకు విక్రయించడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితి అర్థం చేసుకున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్టాంపులు తెప్పించారు. ఉమ్మడి జిల్లాలోని 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపిస్తున్నారు.

డీపీఓపై జేసీ ప్రభాకర్‌రెడ్డి పరుష పదజాలం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును నానా దుర్భాషలాడారు. జడ్పీ ఆవరణలోని డీపీఆర్‌సీ భవనం వద్ద జేసీ తిట్ల దండకం మొదలెట్టారు. గురువారం మధ్యాహ్నం డీపీఓ డీపీఆర్‌సీలో ఉన్నారని తెలుసుకున్న జేసీ నేరుగా అక్కడికి వెళ్లారు. డీపీఓను ఒక గదిలోకి రమ్మని పిలిచారు. ఆ గదిలోకి ఎవరినీ అనుమతించలేదు. అక్రమ లేఅవుట్లపై సంయుక్త కలెక్టర్ చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోలేదు. వారితో డబ్బులు తీసుకున్నావా? అంటూ ప్రశ్నించారు. ఆ తర్వాత జేసీ నానా దుర్భాషలాడగా మధ్యలోనే డీపీఓ బయటకు వచ్చారు. జేసీ కూడా ఆయనతోపాటు వచ్చి బూతులు తిట్టారు. నువ్వు అహంకారి అని నీ కథ చూస్తా.. నాకు అంతా తెలుసు.. జాగ్రత్త.. అంటూ పదేపదే హెచ్చరించారు. వీడి ప్రతి వ్యవహారంలో అవినీతి జరిగింది. వీడికి (డీపీఓ) భాగం ఉంది. డబ్బులు తీసుకున్నాడు. ఏప్రిల్ నుంచి ఫోన్ చేస్తున్నా స్పందించలేదు. ఏమని అనుకుంటున్నాడు వీడు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, జేసీ అందరూ అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోమని ఆదేశించినా అతను ఖాతరు చేయలేదన్నారు.

డీపీఓను హెచ్చరిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

● అక్రమ లేఅవుట్లకు సంబంధించి చర్యలు తీసుకుంటామని జేసీ ప్రభాకర్‌రెడ్డికి అనేక మార్లు చెప్పానని డీపీఓ నాగరాజునాయుడు వివరించారు. బదిలీల కారణంగా తాఖీదులు ఇవ్వడం కొంత ఆలస్యమైంది. ఒక జిల్లా అధికారిని పట్టుకుని ఏరా, వాడు వీడు.. అంటూ దుర్భాషలాడటం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. జేసీ మాట్లాడిన తీరుపై కేసు కూడా నమోదు చేయవచ్చని, అధికారులపై ఆయన నోరుపారేసుకోవడం మంచిది కాదన్నారు.

బైపాస్ రోడ్డు విస్తరణకు మార్గం

గోరంట్ల, న్యూస్‌టుడే: నాలుగేళ్లుగా ఎన్నో అవాంతరాల నడుమ ప్రజలకు శాపంగా మారిన గోరంట్లలోని బైపాస్‌రోడ్డు పూర్తిస్థాయి విస్తరణకు మార్గం సుగమమైంది. కేవలం రెండిళ్ల మాత్రం ఆక్రమణలతో రోడ్డుపైకి రావడంతో అప్పటి నుంచి పనులు అర్ధాంతరంగా ఆగాయని, పంచాయతీ రికార్డుల ప్రకారం 60 అడుగులతో రోడ్డు సబ్‌డివిజన్ చేశారని పంచాయతీ సిబ్బంది చెబుతున్నారు. దీంతో ఆ రెండిళ్లను గురువారం అధికారులు పొక్లెయిన్‌తో తొలగించే చర్య చేపట్టారు. ఇటీవల 12 మీటర్లు విస్తరణతో పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. సబ్‌డివిజన్ ప్రకారం 60 అడుగులు ఉండగా కేవలం 36 అడుగులకు కుదించడంపై తీవ్ర విమర్శలు రావడంతో పెంచడానికి చర్యలు తీసుకున్నారు. ఈక్రమంలో రెండువైపులా అదనంగా మూడు మీటర్లు పెంచుతూ 15 మీటర్లు వేయడానికి చర్యలు చేపట్టామని తెదేపా నాయకుడు, పంచాయతీ సర్పంచి భర్త నాగేనాయక్ వివరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రెండిళ్లను తొలగించే ప్రక్రియ నేపథ్యంతో ఆప్రాంతం అధికారులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. స్థానిక సీఐ శేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. విస్తరణ నేపథ్యంలో తన స్థలంలో ఉన్న కొబ్బరిచెట్టును ఎలాంటి సమచారం ఇవ్వకుండా తొలగించారని కోర్టుకు వెళతానని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు.

పొక్లెయిన్‌తో ఇళ్లను తొలగింపజేస్తున్న అధికారులు

చదువుల గుడికి రూపు తెచ్చారు!

నాడు అసంపూర్తిగా..,

నేడు సకల హంగులతో భవనం

ఉరవకొండ, న్యూస్‌టుడే : ఉరవకొండ మండలం బూదగవిలో జడ్పీ ఉన్నత పాఠశాలకు దశతిరిగింది. గత తెదేపా ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ కింద ఆరు అదనపు గదుల నిర్మాణాన్ని దాదాపు రూ.60 లక్షలతో చేపట్టింది. 2019 ఎన్నికల సమయానికి సగానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఆ తరువాత ఏర్పాటైన వైకాపా ప్రభుత్వం వాటి నిర్మాణాలను ఆపేసింది. ఐదేళ్ల వాటిని పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విషయాన్ని స్థానికులు మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకుపోయారు. అక్కడి విద్యార్థుల కష్టాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం మరో రూ.30 లక్షలు మంజూరు చేసి, ఆ భవన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయించింది. దాదాపు 120 మంది విద్యార్థులకు గదుల సమస్య లేకుండా పాఠాలు బోధిస్తున్నారు.

ఏఎంసీ ఛైర్మన్ల నియామకంపై ఉత్తర్వులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల ఛైర్మన్లను నియమించారు. ఈ మేరకు గురువారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో అనంతపురం ఒకటి, శ్రీసత్యసాయి జిల్లాలో ఐదు ఏఎంసీలకు ఛైర్మన్లను నియమించారు. అందులో మొత్తం ఆరు స్థానాల్లో నాలుగు తెదేపాకు, రెండు జనసేనకు కేటాయించారు. అందులో గుత్తి ఏఎంసీ ఛైర్మన్‌గా గుర్రాల సూర్యప్రతాప్ (తెదేపా), గోరంట్లకు శైలజా వెంకటేశ్ (తెదేపా), కదిరి ఎం.అనుసూయ (జనసేన), తనకల్లు భూక్యా చంద్రకళ (తెదేపా), పెనుకొండ రామకృష్ణ చౌదరి (తెదేపా), పుట్టపర్తి ఏఎంసీగా ఛైర్మన్‌గా పూలశివప్రసాద్ (జనసేన) నియమించారు.

ఉచిత బస్సు ప్రయాణానికి ఏర్పాట్లు

■ ఆగస్టు 15 నుంచి మహిళలకు అవకాశం

ఈనాడు- పుట్టపర్తి, న్యూస్‌టుడే-పుట్టపర్తి: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల అమలుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఇందులో మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయం విదితమే. ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ఆర్టీసీ జిల్లా అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టమైన మార్గదర్శకాలు రాకపోయినా.. ప్రారంభ తేదీపై స్పష్టత రావడంతో అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు

జిల్లాలోని అన్ని బస్సుల్ని కండీషన్‌లోకి తీసుకురావడంతో పాటు అదనపు హంగుల్ని జోడించే చర్యలు చేపట్టారు. ఉచిత ప్రయాణం వల్ల మహిళా ప్రయాణికులు ఎంత శాతం పెరిగే అవకాశం ఉంది? ఉన్న బస్సులు సరిపోతాయా.. అనే అంశాలపై కసరత్తు చేస్తున్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో జిల్లాలోని పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, హిందూపురం, మడకశిర, పెనుకొండ బస్టాండులలో బెంచీలు, ఫ్యాన్లు అదనంగా ఏర్పాటు చేశారు. శుద్ధజలం క్యాన్లు అందుబాటులో ఉంచారు.

'పల్లె వెలుగులు'గా మార్పు

జిల్లాలో మొత్తం 406 బస్సులు ఉండగా ఇందులో పల్లె వెలుగు 240, ఎక్స్‌ప్రెస్‌లు 115, సూపర్ లగ్జరీ 26, ఇంద్ర 4 చొప్పున ఉన్నాయి. వీటిల్లో నిత్యం 1.20 లక్షల నుంచి 1.30 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. వారిలో దాదాపు 55 వేల మంది మహిళా ప్రయాణికులే ఉంటారని అంచనా. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు డిపోలకు కొత్త ఎక్స్‌ప్రెస్‌లు రావడంతో 60 పాత ఎక్స్‌ప్రెస్‌లను పల్లె వెలుగు బస్సులుగా మారుస్తున్నారు. అంటే.. 49 సీట్ల నుంచి 55 సీట్లకు పెంచుతున్నారు. 20 సూపర్‌లగ్జరీ బస్సులను పల్లెవెలుగుగా మారుస్తున్నారు. వీటిలో 35 సీట్లను 55గా పెంచనున్నారు. ఇలా మొత్తం వెయ్యి సీట్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పుట్టపర్తి బస్టాండులో ఏర్పాటు చేసిన అదనపు కుర్చీలు, ఫ్యాన్లు

జిల్లాలో మొత్తం బస్సులు: 406

రోజూ ప్రయాణం చేసేవారి సంఖ్య: 1.30 లక్షల వరకు

మహిళా ప్రయాణికులు: 45 వేల నుంచి 55 వేల మంది

పనులు ప్రారంభించాం

- మధుసూదన్, ప్రజారవాణాశాఖ జిల్లా అధికారి

మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి ఇప్పటికే పనులు ప్రారంభించాం. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాల కల్పనపై దృష్టిసారించాం. ఆగస్టు మొదటి వారానికల్లా ఏర్పాట్లు పూర్తి చేస్తాం.

గంగంపల్లిలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

ఏడాదిలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది: సునీత

రామగిరి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గురువారం రామగిరి మండలం గంగంపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆరా తీశారు. రామగిరి మండలంలో మెజార్టీ ఎంపీటీసీ సభ్యులున్నా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి అని పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి బలవంతంగా ఎంపీటీసీలను క్యాంపులకు తరలించి, తర్వాత తాము ఏదో చేసినట్లు ప్రకాశ్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. మెజార్టీ సభ్యులు మీ వైపు ఉన్నప్పుడు.. ఎందుకు ఎంపీపీ ఎన్నికకు హాజరు కాలేదని నిలదీశారు.

నేడు హెచ్చెల్సీకి నీటి విడుదల

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ ద్వారా వచ్చి ఆంధ్రా సరిహద్దులో ఆగిన నీటిని శుక్రవారం విడుదల చేయనున్నట్లు డీఈఈ దివాకర్‌రెడ్డి, ఏఈఈ అల్తాఫ్ తెలిపారు. ఈనెల 10న తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే హెచ్ఎల్ఎంసీ ప్రధాన కాలువకు రూ.28.5 కోట్లతో జరుగుతున్న లైనింగ్, వంతెనలు, యూటీ, రెగ్యులేటర్ల మరమ్మతు పనుల్లో జాప్యం వల్ల తుంగభద్రమ్మ సరిహద్దులోకి వచ్చి ఆగింది. తుంగభద్ర జలాశయం అధికారులకు ఇచ్చిన ఇండెంట్ ప్రకారం సరిహద్దులో 500 క్యూసెక్కులు ఇచ్చి, క్రమంగా నీటిమట్టాన్ని 1,500 క్యూసెక్కులకు పెంచుతున్నట్లు తుంగభద్ర బోర్డు ఎస్ఈ నారాయణనాయక్ తెలిపారు.

హంద్రీనీవాలో కృష్ణమ్మ పరవళ్లు

■ 21న జిల్లా సరిహద్దుకు చేరిక
■ ముందస్తు నీటి విడుదలపై హర్షం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లా ప్రజలు.. రైతులకు తీపికబురు ఇది. హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)కి ఎన్నడూ లేనివిధంగా ముందస్తు జలాలను విడుదల చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంప్‌హౌస్ వద్ద గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా నీటిని విడుదల చేశారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుకుంటూ అనంత జిల్లా సరిహద్దులోని 144 కి.మీ. వద్దకు ఈనెల 21 రాత్రి లేదా 22న ఉదయం చేరే అవకాశం ఉందని హంద్రీనీవా ఎస్ఈ అన్నవరం స్వరూప్‌కుమార్ తెలిపారు. గతేడాది ఆగస్టు 1న జలాలు విడుదల అయ్యాయి. ఈదఫా రెండు వారాలు ముందుగానే నీటిని పంపింగ్ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాన కాలువలో 3,850 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగేలా వెడల్పు, లైనింగ్ పనులు చేపట్టారు. తొలిరోజు మూడు పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నారు. క్రమంగా ఈనెల 19వ తేదీ నాటికి గరిష్ఠంగా 12 పంపుల ద్వారా నిర్దేశిత ప్రవాహాన్ని కొనసాగించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

24న జీడిపల్లికి చేరిక

జిల్లా సరిహద్దు సమీపంలో ఉన్న రాగులపాడు పంప్‌హౌస్‌కు జలాలు చేరగానే నీటిని ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి 216 కి.మీ. వద్ద ఉన్న జీడిపల్లి జలాశయానికి ఈనెల 24న చేరే అవకాశం ఉంది. ఈ జలాశయం సామర్థ్యం 1.681 టీఎంసీలు కాగా.. ఇప్పటికే ఒక టీఎంసీకిపైగా నీరు నిల్వ ఉంది. ఇక్కడికి కృష్ణమ్మ చేరగానే ఒకట్రెండు రోజుల తర్వాత నేరుగా పీఏబీఆర్ జలాశయానికి సరఫరా చేయాలని నిర్ణయించారు. ప్రధాన కాలువ తొలి, మలి దశల్లో ఇప్పటికీ లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. అందుకే కనీసం రెండు వారాలపాటు పీఏబీఆర్‌కు పంపిస్తారు. ఈ జలాశయం కుడి కాలువ కింద ఉన్న అనంత, శింగనమల, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపాలని భావిస్తున్నారు. నీటిని విడుదల చేసిన నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువను గురువారం ఎస్ఈ స్వరూప్‌కుమార్ సారథ్యంలో అధికారులు పరిశీలించారు. కాలువ వెడల్పు పనులు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు.

ఉమ్మడి జిల్లా పరిధిలోని జలాశయాల నీటి సామర్థ్యం.. నిల్వ వివరాలు

జలాశయం	పూర్తి సామర్థ్యం	ప్రస్తుత నిల్వ (టీఎంసీలు)
జీడిపల్లి	1.691	1.010
గొల్లపల్లి	1.913	0.690
చెర్లోపల్లి	1.608	1.230
మారాల	0.483	0.220

తొలి దశ ప్రధాన కాలువను పరిశీలిస్తున్న ఎస్ఈ స్వరూప్, ఇతర ఇంజినీర్లు

వేతనం.. హర్షితం

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థిని ఎస్.హర్షిత రూ.21 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించింది. ఈ సంవత్సరంలో అత్యధిక వార్షిక వేతనం సాధించిన విద్యార్థిని హర్షిత ఉద్యోగం సాధించడం విశేషం. అమెజాన్ ఈ- కామర్స్ సంస్థలో ఉద్యోగం దక్కించుకుంది. జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డీ దేవన్న, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి ఆ విద్యార్థిని అభినందించారు. వీసీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదవడంతోపాటు, నైపుణ్యంతో ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. - న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ

హర్షితను అభినందిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఇన్‌ఛార్జి పశుసంవర్ధకశాఖ జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు

డాక్టర్‌ శ్రీలక్ష్మి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా పశుసంవర్ధక శాఖ ఇన్‌ఛార్జి జేడీగా సీప్‌ ఏడీఏహెచ్‌ డాక్టర్‌ శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్‌ దామోదర్‌నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గత జూన్‌లో జేడీఏహెచ్‌ వెంకటస్వామి పదవీ విరమణ పొందారు. పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్‌ ఆఫీసర్‌ (ఈవో) డాక్టర్‌ సుధాకర్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీగా నియమించారు. ఈయనను పశుగణాభివృద్ధి సంస్థ ఈవోగా వెళ్లాలని పనిచేశారు. ఈనెల 14 నాటికి ఆ గడువు ముగిసింది. దీంతో మళ్లీ పశుసంవర్ధకశాఖలో ఆయనకు పోస్టింగ్‌ ఇవ్వాల్సి ఉంది. అయితే ఎక్కడా పోస్టింగ్‌ ఇవ్వలేదు. చేసేదిలేక డాక్టర్‌ సుధాకర్‌ సెలవులో వెళ్లిపోవడంతో ఇన్‌ఛార్జి జేడీగా శ్రీలక్ష్మికి బాధ్యతలు అప్పగించాల్సి వచ్చిందని సమాచారం. పశుగణాభివృద్ధి సంస్థ ఈవోగా ఎవరినీ నియమించలేదు. అదే కార్యాలయంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినట్లు అధికారవర్గాల సమాచారం.

రోల్‌బాల్‌ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని గొట్లూరు సైరా ఎడ్యుటెక్‌ ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రోల్‌బాల్‌ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాల కరస్పాండెంట్‌ శ్వేత, కోచ్‌ భార్గవ్‌ మాట్లాడుతూ.. ఈనెల 19 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలో జరిగే రోల్‌బాల్‌ పోటీలకు అండర్‌-11 విభాగంలో చార్విక్‌దేవ్‌, గగన్‌దీప, అండర్‌-14 విభాగంలో ఫణిబాబు, నందకిశోర్‌, అండర్‌-17 విభాగంలో లోచన్‌ రాష్ట్రం తరఫునా ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్‌ వెంకటేశ్‌, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

పట్టాలెక్కని సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ!

● రూ.290 కోట్లతో అంచనా ● కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

గుంతకల్లు, గుత్తి, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌ కార్యక్రమం కింద గుంతకల్లు మున్సిపాలిటీలో సమగ్ర మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు రూపం దాల్చడం లేదు. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.30 లక్షల వరకు ఖర్చు చేసి సర్వే చేశారు. ఇంజినీర్లు రూపొందించిన ఆ సర్వే నివేదికను అటకెక్కించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల్లో ఆశలు చిగురించాయి.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

గుంతకల్లులో 330 కి.మీ.లు పొడవున, అధ్వానంగా ఉన్న మురుగు కాలువల స్థానంలో కొత్తవి నిర్మించడానికి ఇంజినీర్లు సర్వే చేసి పనులు చేయడానికి రూ.290 కోట్లు అవసరమని ప్రణాళికను రూపొందించారు. దీన్ని మున్సిపల్‌ కౌన్సిల్‌ ఆమోదించి నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేయాలని కోరుతూ ప్రభుత్వానికి మున్సిపాలిటీ నివేదించింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నివేదిక గురించి పట్టించుకోలేదు.

క్షేత్రస్థాయిలో ఇబ్బందులెన్నో?

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలు ధ్వంసమై వర్షాలు వస్తే పరిసరాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రధానంగా సత్యనారాయణపేట రైల్వే మోరీగుండా వెళ్లే రోడ్డు, అయ్యప్పగుడి కాలనీ సమీపంలోని వనవే ట్రాఫిక్‌ రోడ్డుపైకి పెద్దఎత్తున మురుగు చేరుతోంది. ఆ సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

● పాతబస్టాండ్‌ గుండా వెళ్లే మురుగు కాలువలో వర్షంనీరు ప్రవహించే వీలులేక ప్రధాన రహదారి మీదకు చేరుతోంది. ఏ కాలనీకి వెళ్లినా ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

● బీఎస్‌ఎస్‌ కాలనీలోని ఇళ్లలోకి మురుగు నీరు వెళ్తుండటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

● గుత్తి మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి. నాసిరకంగా కాలువలు నిర్మించడంతో అవి దెబ్బతిన్నాయి. దాదాపు 100 కి.మీ.ల పొడవైన మురుగు కాలువలన్నీ అన్నీ పాడైపోయాయి. ఈమధ్యనే సమగ్ర మురుగు కాలువలను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ఎమ్మెల్యే జయరాం అధికారులను ఆదేశించారు.

గుంతకల్లులోని వనవే ట్రాఫిక్‌ రోడ్డులో రైల్వే మోరీ వద్ద కాలువ దుస్థితి

ప్రణాళిక తయారు చేస్తున్నాం

గుంతకల్లులోని ప్రధాన మురుగు కాలువలను నిర్మించడానికి సంబంధించి సమగ్ర నివేదికను తయారు చేస్తున్నాం. నివేదికను రూపొందించే పనులు పూర్తయితేనే ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. గతంలోని సర్వే నివేదిక లేదు. కొత్తగా సర్వే చేపట్టి డీపీఆర్‌ను తయారు చేస్తున్నాం.

- ఇంతియాజ్‌, మున్సిపల్‌ ఈఈ

22 నుంచి సెల్‌ఫోన్‌లో తపాలా సేవలు

హిందూపురం, న్యూస్‌టుడే: టెక్నాలజీ 2.0తో అనేక రకాల తపాలా సేవలు ఇక ఇంటి నుంచే సెల్‌ఫోన్‌లో పొందే సౌలభ్యాన్ని ఈనెల 22 నుంచి హిందూపురం డివిజన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్థానిక తపాలా డివిజన్‌ సూపరింటెండెంట్‌ విజయకుమార్‌ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ టెక్నాలజీని డివిజన్‌ పరిధిలోని 472 తపాలా కార్యాలయాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 21న డివిజన్‌ వ్యాప్తంగా తపాలా కార్యాలయాల్లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించం అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు అందించి, సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరోజు ట్రయల్‌ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా తపాలాశాఖలో కూడా వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించేందుకు 'డాక్‌సేవా' యాప్‌ అందుబాటులో ఉందన్నారు.

'ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది'

ఎస్కేయూ, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత పేర్కొన్నారు. ఎస్కేయూ దూరవిద్య కేంద్రంలో బీఈడీ పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ కలయిక పులే భవన్‌లో జరిగింది. దూరవిద్య సంచాలకులు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రెక్టార్‌ వెంకటనాయుడు, రిజిస్ట్రార్‌ రమేష్‌బాబు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. 15 సంవత్సరాల్లో 5 వేల మందికి పైగా ఉపాధ్యాయులు దూరవిద్య ద్వారా బీఈడీ పూర్తి చేశారన్నారు. ఇక్కడ పొందిన జ్ఞానం పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలన్నారు. సరైన బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు అందించే విజ్ఞానమే విద్యార్థులు సమాజం, దేశాభివృద్ధికి పాటుపడతారన్నారు.

తెదేపా నాయకుల నిరసన కేసు విచారణ

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: హైదరాబాద్‌- బెంగళూరు జాతీయ రహదారిపై తెదేపా నాయకులు బైఠాయించిన కేసును గురువారం 2వ నంబరు ప్రత్యేక మేజిస్ట్రేట్‌ కోర్టులో విచారణ సాగింది. 2021లో మంగళగిరిలో తెదేపా కేంద్ర కార్యాలయంపై వైకాపా దాడికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన తెలియజేస్తూ రహదారిపై వాహనాల రాకపోకలను ఆటంక పరిచినందుకు నాలుగో పట్టణ పోలీసులు తెదేపా నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ప్రస్తుత రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతోపాటు అప్పటి తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరితో పాటు 20 మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇద్దరు సాక్షులను విచారించారు. ఈ ఇద్దరు కూడా అప్పట్లో పెట్రోలు బంకులో సిబ్బందిగా పని చేసేవారు. ప్రస్తుతం ప్రైవేటు బస్సు డ్రైవర్‌, క్లీనర్లుగా పని చేస్తున్నారు. వీరిని డిఫెన్స్‌ న్యాయవాదులు తిరుపతినాయుడు, బెడేన్‌సాబ్‌లు విచారించారు. సాక్షులు తమకు కేసు వివరాలు తెలియవని చెప్పారు. ఈ కేసు విచారణ ఈనెల 31కు వాయిదా పడింది.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా


వేదవతి నదిలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

బెళుగుప్ప, న్యూస్‌టుడే : మండలంలోని గుండ్లపల్లి సమీపంలోని వేదవతి హగరి నది నుంచి అక్రమార్కులు యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. రాయదుర్గం, కణేకల్లు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ప్రభావంతో నదీపరీవాహక గ్రామాలు గుండ్లపల్లి, నరసాపురం, రమణేపల్లి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వంతెనకు దగ్గర్లో ఇసుకను తవ్వుతుండటంతో బ్రిడ్జికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెళుగుప్ప, రాయదుర్గం మండలాల అధికారుల ఉదాసీన వైఖరి వల్లే నిర్వాకం విచ్చలవిడిగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

ఎరువుల నిల్వ రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో రాష్ట్ర ప్రత్యేక తనిఖీ బృందం గురువారం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. హనుమాన్‌, సంకల్ప ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్‌ ఏడీ సాలురెడ్డి, ఎస్‌ఐ నరంద్రభూపతి, డీఈవో కార్యాలయ సాంకేతిక ఏవో రాకేశ్‌నాయక్‌ తనిఖీలు చేపట్టారు. అక్కడి నిల్వలు, రికార్డులను పరిశీలించారు. సంకల్ప ఎరువుల దుకాణంలో పలు వివరాలు సరిగా లేకపోవడంతో రూ.77వేలు విలువైన ఎరువుల అమ్మకాన్ని నిలుపుదలకు ఆదేశాలిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు గానీ, మందులు గానీ విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తనిఖీల్లో బహిర్గతమైన అక్రమాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. వ్యవసాయ ఏడీ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్న హుండీ ఆదాయం రూ. 15 లక్షలు

బొమ్మనహాళ్‌, న్యూస్‌టుడే : నేమకల్లు ఆంజనేయస్వామి హుండీ కానుకలు గురువారం ఈవో విజయకుమార్‌, ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. కానుకల ద్వారా రూ. 15,14,896 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గతేడాది రూ. 15,37,990 లక్షలు రాగా ఈసారి రూ.23,094 ఆదాయం తగ్గిందన్నారు. ఈవో దాస్‌, ఎంపీటీసీ చిక్కన్న, అన్నదాన కమిటీ ఛైర్మన్‌ తిప్పేస్వామి, మాజీ సర్పంచి హనుమంత రెడ్డి, గ్రామస్థులు చంద్రప్ప, గౌడ, రమేశ్‌, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓబన్న, జితేంద్ర పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీని అధిగమించడానికి గుత్తి మీదుగా మరో ప్రత్యేక ఏసీ రైలును నడుపుతున్నట్లు డివిజన్‌ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు చర్లపల్లి నుంచి గుత్తి మీదుగా తిరుపతికి వెళుతుందని అధికారులు చెప్పారు. తిరుపతిలో రైలు (07481) ఆగస్టు 3 నుంచి 24 వరకు, చెర్లపల్లిలో రైలు (07482) ఆగస్టు 4 నుంచి 25 వరకు ప్రయాణించనుంది. రైళ్లు కడప, తాడిపత్రి, గుత్తి, డోన్‌, కర్నూలు మీదుగా వెళ్లనుంది. ఈ రైలులో అన్ని మూడో తరగతి ఏసీ బోగీలుంటాయని అధికారులు వివరించారు.

సామూహిక అత్యాచారానికి గురైన బాలిక ప్రసవం

రామగిరి, న్యూస్‌టుడే : రామగిరి మండలంలో ఇటీవల వెలుగు చూసిన సామూహిక అత్యాచార ఘటనలో.. బాధిత బాలిక బుధవారం రాత్రి అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలిపారు. జిల్లాలో సంచలనంగా మారిన బాలిక సామూహిక అత్యాచార ఘటనలో నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి బాధిత బాలిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి నొప్పులు రావడంతో సిజేరియన్‌ చేసి శిశువును బయటకు తీసినట్లు తెలిపారు. మగబిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నట్లు వారు వివరించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బొమ్మనహాళ్‌, న్యూస్‌టుడే: మండలంలోని బొల్లనగుడ్డంలో వన్నూరుస్వామి (45)అనే వ్యక్తి గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు ఎస్సై నబీరసూల్‌ వివరాలు వెల్లడించారు. గత మూడు రోజుల నుంచి విచ్చలవిడిగా మద్యం తాగాడని తెలిపారు. అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు బళ్లారిలోని విమ్స్‌ ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలియజేశారు. భార్య నింగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బుక్కపట్నం చెరువులో అడుగంటిన జలం

అన్నదాతల ఆందోళన

కొత్తచెరువు ప్రధాన మరువ దగ్గర తగ్గిన నీరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: బుక్కపట్నం చెరువులో జలం అడుగంటడంతో పరిసర ప్రాంతాల రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువుకు కృష్ణా జలాలను విడుదల చేశారు. అప్పటి నుంచి చెరువులో నీటిమట్టం ఏమాత్రం తగ్గడం లేదు. బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల మధ్యలో విశాలమైన చెరువు ఉండటంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగాయి. గత ఏడెనిమిదేళ్లలో రెండు, మూడు సార్లు చిత్రావతి సాగడంతో బుక్కపట్నం చెరువులో జలకళ తగ్గిన దాఖలాల్లేవు. కాలువ వెంబడి మెట్ట పొలాల్లో కూడా రైతులు బోర్లు తవ్వడంతో సమృద్ధిగా నీటి లభ్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో హంద్రీనీవా కాలువకు ఇరువైపులా, చెరువులు, కుంటల పరిసరాల్లో ఇరుగారు పంటల సాగు చేపట్టారు. దీంతో సీజన్‌తో నిమిత్తం లేకుండా మెట్ట పొలాల్లో వివిధ రకాలైన ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులు అధిక దిగుబడులతో మెరుగైన జీవనోపాధి పొందుతున్నారు. అయితే ఈసారి కాలువ లైనింగ్‌ పనులు చేపట్టడంతో నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేదు. దీంతో భూగర్భజలం పెరిగే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. గతంలో వాగులు, వంకలకు కూడా హంద్రీనీవా కాలువ నీటిని విడుదల చేయడంతో పరిసరాల్లోని వందలాది ఎకరాల్లో పంటలు సాగయ్యేవి. ప్రస్తుతం మండల పరిధిలోని చెరువులకు నీటి విడుదలకు అవసరమైన తూముల ఏర్పాటు లేదు. దీంతో గతంలో మాదిరి చిన్న చెరువులు, కుంటలకు నీటి విడుదల చేస్తారా లేదా అన్న అనుమానాలు రైతుల్లో నెలకొన్నాయి.

ఆఫ్‌టెక్‌ నిర్మాణం లేకుండానే లైనింగ్‌ పనులు

మండల పరిధిలో తలమర్ల రామస్‌ చెరువు, రాచెరువు, పెద్ద చెరువు, మరకుంటపల్లి, లోచర్ల, బుక్కపట్నం చెరువులకు నీటి విడుదలకు అవసరమైన ఆఫ్‌టెక్‌ల నిర్మాణం లేకుండా లైనింగ్‌ పనులు పూర్తి చేశారు. హంద్రీనీవా కాలువకు కృష్ణాజలాలను విడుదల చేయనున్న నేపథ్యంలో స్థానిక జలవనరులకు నీరు అందుతుందా లేదా అన్న సంశయం రైతులను పట్టిపీడిస్తోంది. ప్రస్తుతం ఖరీఫ్‌లో నీటి విడుదల లేకపోగా కనీసం రబీకైనా చెరువు నింపి నీరు విడుదల చేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. దీనిపై హంద్రీనీవా ఏఈ ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా ఐదు ప్రదేశాల్లో ఆఫ్‌టెక్‌ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాము. మంజూరైన వెంటనే నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

ఇంటి స్థలం అమ్మబడును: ATP హౌసింగ్‌ బోర్డ్‌ కాలనీపార్క్‌ వెనుక హమాలీకాలనీలో సర్వే నెం.322, ప్లాట్‌ నెం.326, కార్నర్‌ ప్లాట్‌ అమ్మబడును. సంప్ర: 9885763347.

JOBS

ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ కంపెనీ బెల్‌ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్‌ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్‌ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్‌.టి. 5% వర్తించబడును

ఉరితీసే వారినైనా చివరి కోరిక అడుగుతారు

నోటీస్‌ ఇవ్వకుండానే తొలగించారంటున్న నవీన్‌ నిశ్చల్‌

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: నేరస్థుడిని ఉరి తీసే ముందు చివరి కోరిక ఏంటని అడుగుతారు.. నాకు కనీసం నోటీస్‌ కూడా ఇవ్వకుండా పార్టీ నుంచి తొలగించారు.. కుటుంబానికి సైతం సమయం ఇవ్వకుండా పని చేస్తే పార్టీ నాకు పెద్ద బహుమతి ఇచ్చింది. అయినా వేరే పార్టీలో చేరను.. అధినేత జగన్‌కు విధేయుడిగా ఉంటానని, వైకాపా నుంచి తొలగింపునకు గురైన ఆగ్రోస్‌ మాజీ ఛైర్మన్‌ నవీన్‌ నిశ్చల్‌ పేర్కొన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తొలగించడంతో తనకు ఎలాంటి నష్టం లేదని, పార్టీకే నష్టమని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు. తాను పార్టీకి వ్యతిరేకం కాదని, తొలగించడానికి కుట్రలు పన్నిన కుట్రదారులకు మాత్రమే వ్యతిరేకమని వివరించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ లాంటి బలమైన నేతను ఎదుర్కోవాలంటే స్థిరమైన, బలమైన స్థానిక నాయకుడికి టిక్కెట్‌ ఇవ్వకుండా, హిందూపురానికి ఎలాంటి సంబంధం లేని వారికి రెండు సార్లు ఇవ్వడమే ఓటమికి కారణమని, ఇదే విషయాన్ని పార్టీ అధినేత జగన్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక నుంచి తన తండ్రి ప్రొఫెసర్‌ సాయిప్రసాద్‌ స్మారక ట్రస్ట్‌ తరఫున కార్యక్రమాలను నిర్వహిస్తానని, పార్టీనే తన తప్పును తెలుసుకొంటుందని, 2029 ఎన్నికల్లో టిక్కెట్‌ ఇస్తే వైకాపా తరఫున పోటీ చేస్తానని, ఇవ్వకపోయినా పోటీ చేయడం ఖాయమని ప్రకటించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తానని ఓ విశ్రాంత పోలీసు అధికారి మోసానికి పాల్పడ్డాడు. ఈ ఘటన అనంతపురం గ్రామీణంలో చోటు చేసుకుంది. సీఐ శేఖర్‌ తెలిపిన వివరాల మేరకు.. ద్వారకా విల్లాస్‌కు చెందిన మధుసూదన్‌ పోలీసుశాఖలో ఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. ఇతడు తనకు పరిచయమున్న చాకలి రామకృష్ణ కుమారులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. అందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సమకూర్చాలని కోరాడు. కుమారులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన బాధితుడు పలు దఫాలుగా రూ.13 లక్షలు మధుసూదన్‌కు అప్పజెప్పాడు. డబ్బు తీసుకున్నప్పటికీ ఉద్యోగాలు ఇప్పించకపోగా, అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశాడు. డబ్బులు అడిగితే బెదిరింపు ధోరణిలో మాట్లాడేవాడు. మోసపోయామని గ్రహించిన బాధితుడు రూరల్‌ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్‌అండ్‌బీ ప్రహరీ కూల్చివేత.. కేసు నమోదు

ప్రహరీ కూల్చిన స్థలం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పంచాయతీ బస్టాండ్‌కు సమీపంలో అంబేడ్కర్‌ విగ్రహానికి వెనుకవైపు ఉన్న ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన ప్రహరీని అధికార పార్టీకి చెందిన కొంతమంది గురువారం ఉదయం దౌర్జన్యంగా కూల్చివేశారు. ఆశాఖ ఏఈ శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్‌ తెలిపారు. ఫిర్యాదు మేరకు వివరాలిలా.. చిత్రావతి నదిపై నూతన వంతెన నిర్మాణం సందర్భంగా రోడ్డు విస్తరణ చేశారు. ఇందులో ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన అతిథి భవనాన్ని, మూడువైపులా ప్రహరీని తొలగించి ఓ వైపు వదిలేశారు. ఈ క్రమంలో ప్రహరీ లేకుండా చేస్తే అటువైపు ఉన్న స్థలానికి నేరుగా ప్రధాన రహదారి ఉంటుందన్న అభిప్రాయంతో ఎలాంటి అనుమతులు, అధికారులకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారు. మరోవైపు అర్‌అండ్‌బీ ఆస్థలాన్ని ప్రైవేటు వాహనాలు నిలుపుకోవడానికి వినియోగించుకుంటుండటంతో వారు కూడా ఆందోళన చేశారు. ఈ తొలగింపుపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. యువశేఖర్‌, వృషభదేవుడు, జయ, మోహన్‌, నరేష్‌, కట్టానారాయణ, జయకృష్ణ, ప్రకాష్‌ఆచారి, విఠలాచారి, మహేష్‌, మన్సూర్‌, గంగాధర్‌, ఆదినారాయణ, జేసీబీ డ్రైవర్‌ రాము, స్థల యజమానులు దినేష్‌ ప్రసాద్‌లపై ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

దొంగలను గుర్తించాం: డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ శివనారాయణస్వామి, పక్కన శిక్షణ డీఎస్పీ, సీఐ, ఎస్సై


మధ్యప్రదేశ్‌కు చెందిన దొంగ



నంద్యాల ప్రాంతానికి చెందిన దొంగలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో వరుసగా జరుగుతున్న చోరీలకు కారణమైన దొంగలను గుర్తించినట్లు కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి తెలిపారు. గురువారం కదిరి అర్బన్‌ సర్కిల్‌ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణంలో వైశ్యా బ్యాంకు కాలనీ, నిజాంవలి కాలనీ, గాండ్లపెంట ప్రాంతాల్లో జరిగిన చోరీల్లో మధ్యప్రదేశ్‌లోని శివపురానికి చెందిన దొంగల గ్యాంగ్‌గా గుర్తించినట్లు తెలిపారు. గాండ్లపెంటలో జరిగిన చోరీలో బండిఆత్మకూరుకు చెందిన అంకన్నగా గుర్తించామన్నారు. దొంగల ఫొటోలు, వివరాలను విడుదల చేశారు. ప్రజలు వీరిని గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. గ్రామం వదిలి బయటకు వెళ్లే సమయంలో బంధువులు, పక్కఇంటి వారికి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటికి సమీపంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసుకోవడం, సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గుర్తించిన దొంగల ముఠాను త్వరలోనే పట్టుకుంటామన్నారు. చోరీలను నివారించేందుకు గస్తీని పెంచుతామని తెలిపారు. సమావేశంలో శిక్షణ డీఎస్పీ ఉదయపావని, సీఐ నారాయణరెడ్డి, ఎస్‌ఐ బాబ్జాన్‌ పాల్గొన్నారు.

అక్రమంగా విద్యుత్తు సామగ్రి రవాణా

వాహనంలో గుజిరీ వస్తువుల కింద ఉన్న విద్యుత్తు తీగల కట్టలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: విద్యుత్తు సామగ్రిని గుజిరీ వస్తువుల కింద వేసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వాహనాన్ని విద్యుత్తు అధికారులు గుర్తించి పట్టుకున్నారు. తాడిపత్రి ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న ఓ గుజిరీ దుకాణానికి ఇతర ప్రాంతాల నుంచి విద్యుత్తు తీగల కట్టలు తీసుకొచ్చారని, ఇక్కడి నుంచి మరో ప్రాంతానికి వాహనంలో తరలిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 1.30 టన్నుల విద్యుత్తు తీగల కట్టలు స్వాధీనం చేసుకుని విద్యుత్తు విజిలెన్స్‌ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మోటార్ల వద్ద దొంగిలించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా? లేక ఇంకా ఏవైనా కారణాలు ఉన్నాయా? అని గుజిరీ యజమాని జిలాన్‌ను విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

రామకృష్ణ

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపల్లికి చెందిన రామకృష్ణ(64) బుధవారం రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుత్తి : గుత్తిలోని కర్నూలు రోడ్డులో లక్ష్మీదేవి(65) బుధవారం రాత్రి రోడ్డుదాటుతుండగా ఓ బాలుడు ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. కిందపడిపోయిన ఆమె తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబీకులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గోరంట్ల: గోరంట్ల-పుట్టపర్తి రహదారిపై నిషా గార్మెంట్స్‌ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుంతపల్లికి చెందిన దివ్యాంగుడు, అవివాహితుడు నరసింహారెడ్డి(50) దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలనికి చేరుకుని విలపించారు.

వివాహిత ఆత్మహత్య

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన పార్వతి(29) గురువారం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతి గత రెండేళ్లుగా మతిస్థిమితం కోల్పోయింది. చికిత్స చేయించినా నయంకాలేదు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త గోవిందు, పది నెలల చిన్నారి ఉన్నారు. ఎస్‌ఐ ఈశ్వరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిపై ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ఓ కాలనీకి చెందిన యువతిని ఫోన్‌లో వేధిస్తూ బెదిరింపులకు దిగిన మండలంలోని తుంపర్తికి చెందిన ప్రణవ్‌ అనే యువకుడిపై రెండో పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. యువతి హైదరాబాద్‌లో ఓ కేంద్రంలో శిక్షణ పొందుతోంది. అదే కేంద్రంలో శిక్షణ కోసం వచ్చిన ప్రణవ్‌ ప్రేమ పేరుతో వేధిస్తూ ఫోన్‌లో బెదిరింపులకు దిగాడని.. ధర్మవరం వచ్చిన తనకు తరచూ ఫోన్‌ చేసి అనుచితంగా మాట్లాడాడని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు రెండో పట్టణ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

బంగారు గొలుసు చోరీ

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో హనుమేశ్‌ నగర్‌లో మల్లేశ్వరి అనే మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును దుండగుడు చోరీ చేశాడు. గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వచ్చి లాక్కెళ్లాడు. సీఐ మనోహర్‌ తెలిపిన వివరాల మేరకు హనుమేశ్‌ నగర్‌లో నివాసం ఉంటున్న బాధితురాలు అదే కాలనీలో ఉంటున్న తన అక్క ఇంటికి 8.15 గంటల సమయంలో నడుచుకుంటూ బయలుదేరింది. ఆసమయంలో హెల్మెట్‌ ధరించిన దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. చోరీ జరిగిన ప్రదేశంలో సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని సీఐ తెలిపారు.

నీటిగుంతలో పడి పశువుల కాపరి మృత్యువాత

చెన్నమ్మ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన చెన్నమ్మ(48) అనే మహిళా పశువులు మేపుతూ జీవనం సాగిస్తోంది. బుధవారం పశువులకు నీళ్లు తాపడం కోసం ఓ వంకవద్ద గుంతలోకి తీసుకెళ్లి ప్రమాదవశాత్తు అందులోకి జారిపడి మృతిచెందింది. సాయంత్రం పశువులు ఇంటికి వచ్చినా, కాపరి రాకపోవడంతో కుటుంబసభ్యులు గ్రామశివారులో గాలించి, తోటి కాపరులతో విచారించారు. గురువారం ఉదయాన్నే గ్రామశివారులోని చెరువు సమీపంలోగల వంక వద్ద చెన్నమ్మ మృతదేహం తేలుతూ కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరాతీశారు. ఆమె భర్త కిష్టప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

డ్యూటీచార్ట్ మార్చాలని ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

పెనుకొండ ఆర్టీసీ డిపో గేటు వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

పెనుకొండ: ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లపై ఒత్తిడి పెంచుతూ చట్టవిరుద్ధంగా డ్యూటీలు మార్చుతూ, పనిగంటలు పెంచుతూ రెండురోజుల డ్యూటీకి ఒక్కరోజు మస్టర్ ఇస్తున్నారని గురువారం ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నూతన డ్యూటీ చార్ట్ తయారు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో కార్యదర్శి నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: ఎస్.ఎస్.గుండ్లు గొల్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. **-గోపాల్**
సమాధానం: వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. **-కవిత, సర్పంచి, కొండ్లు**
సమస్య: బూదిపల్లిలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **- రాజగోపాల్**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **-నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ. -న్యూస్‌టుడే, గుడిబండ**
సమస్య: కనకనపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరుతోంది. **-వీరనాగప్ప**
సమాధానం: ఐసీడీఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు చేయించేలా చూస్తాం. **-రామయ్య, ఎంఈవో**
సమస్య: బసవనపల్లిలోని దాసరి కాలనీలో మురుగు రోడ్డుపై పారుతోంది. **-మారుతి**
సమాధానం: కాలువల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేపడతాం. **-భాగ్యమ్మ, సర్పంచి. -న్యూస్‌టుడే, అమరాపురం**

సమస్యలు పరిష్కారం

హిందూపురం గ్రామీణం: గ్రామాల్లోని సమస్యలను ప్రజలు 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం... మీకుతోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాటిని పరిష్కరించారు. హిందూపురం మున్సిపల్ పరిధిలోని సింగిరెడ్డిపల్లిలో కాలువల పక్కనే ఉన్న చెత్త కుప్పలను శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ స్పందించి సిబ్బంది చేత శుభ్రం చేయించారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించారు. మరవపల్లిలో వీధి దీపాలను సర్పంచి మంజునాథ్ చొరవతీసుకొని కొత్తవి ఏర్పాటు చేయించారు.

అలుకూరు దళిత కాలనీకి మహర్దశ

◆ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు ◆ ప్రధానమంత్రి గ్రామ యోజన కింద ఎంపిక

కనీస సౌకర్యాలు లేని అలుకూరు దళిత కాలనీ

అమరాపురం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో మారుమూలన ఉన్న అమరాపురం మండలం అలుకూరు దళిత కాలనీ అభివృద్ధికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన కింద రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ పథకం కింద గ్రామంలో 40 శాతానికి పైగా ఎస్సీ జనాభా ఉన్న కాలనీలను ఎంపిక చేశారు. 2022-23 సంవత్సరంలో ఈ పథకం కింద అలుకూరు దళిత కాలనీ ఎంపికైంది. ప్రస్తుతం ఈ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న మరో రూ.80 లక్షలు కలిపి కోటి రూపాయలతో కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అధికారులు సర్వే పూర్తి చేశారు. గ్రామంలో 2,255 మంది జనాభా ఉండగా అందులో 1,410 మంది దళితులు ఉండటంతో కేంద్ర పథకానికి అర్హత సాధించింది. కాలనీలో ఉన్న 230 ఇళ్లకు గాను సగం ఇళ్లకు మరుగుదొడ్లు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో కొద్దిపాటు వర్షం వచ్చినా నీరు రోడ్డుపైనే నిలుస్తోంది. ఈ పథకం అమలుకు ఎంపీడీవో, సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు, వార్డు మెంబర్‌తో కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ, కాలనీ పెద్దలతో కలసి పనులు గుర్తించి ప్రతిపాదనలు పంపామని నిధులు రాగానే పనులు చేపడతామన్నారు.

ఏఏ పనులు చేస్తారంటే..
- అంగన్‌వాడీ కేంద్రం
- శుద్ధజల కేంద్రం
- రిసోర్స్ సెంటర్
- సీసీ రోడ్లు, డ్రైనేజీ

కాలనీని అభివృద్ధి చేస్తాం

ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద అలుకూరు దళిత కాలనీ అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేయడం హర్షణీయం. కమిటీ ఆమోదించిన పనులను పూర్తి చేసి దళిత కాలనీని అన్ని వసతులతో అభివృద్ధి చేస్తాం. **-హనుమక్క, సర్పంచి, అలుకూరు**

అచేతన స్థితిలోని వృద్ధుడికి చేయూత

ఆసుపత్రిలో కోలుకుంటున్న వృద్ధుడు

హిందూపురం, న్యూస్‌టుడే: మూడు రోజులుగా ఆహారం లేక అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ డివైడర్‌పై ఉన్న వృద్ధుడిని అక్కున చేర్చుకుని ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించి కోలుకునేలా చేశారు పట్టణానికి చెందిన ఆల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు. పట్టణంలోని భగీరథ కాలనీలో అంజప్ప(70) మూడురోజులుగా ఆహారం లేక డివైడర్‌పై పడి ఉన్నాడు. ఆయన దీనస్థితిని చూసిన స్థానికులు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు సమాచారం అందించటంతో ఆయన సిబ్బంది చేత ఆహారం పంపించి డివైడర్‌పై నుంచి ఇతర ప్రాంతానికి తీసుకెళ్లారు. అయినా వృద్ధుడు తిరిగి అక్కడికే వచ్చి ఉంటూ అనారోగ్యం బారిన పడి అచేతన స్థితికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన ఆల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అమన్, ట్రస్ట్ బ్లడ్‌బ్యాంక్ అధ్యక్షుడు సాదిక్, కోశాధికారి అరాఫతేహన్ తదితరులు గురువారం అక్కడికి వెళ్లి 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా చోటు చేసుకుంటే 96669 13062 నంబరుకు తెలియజేయాలని ట్రస్ట్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

వైకాపా నుంచి తెదేపాలో చేరిక

కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర, న్యూస్‌టుడే : య. రంగాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఖాసింసాబ్, ఇమామ్‌సాబ్, ఆరిఫ్ తదితరులు తెదేపాలో చేరారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, మంజునాథ్, రఘురాం, ఖాసీం, అంజి తదితరులు పాల్గొన్నారు.

వన సంపదతో జీవనోపాధి

మాట్లాడుతున్న బబ్లూగంగూలి

రొద్దం: ప్రతి ఒక్కరూ గ్రామ ఆస్తిగా భావించి ఉమ్మడి భూముల్లో వన సంపదను సంరక్షించుకున్నప్పుడే ప్రజల జీవనోపాదులు పెంపొందుతాయని టింబక్టు కలెక్టివ్ సంస్థ ప్రతినిధి బబ్లూ గంగూలి అన్నారు. గురువారం కోగిర వనసంరక్షణ ప్రాంతంలో కల్పవల్లి వృక్ష పెంపకందారుల పరస్పర సహాయ సహకార సంఘం 17వ వార్షిక మహసభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ ప్రతినిధులు మేరితో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య పాల్గొని మాట్లాడారు. ప్రపంచం పర్యావరణంలో భాగంగా వన్యప్రాణులను కాపాడటం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. సీఈవో చిరంజీవి, కోఆర్డినేటర్ రామన్న, కార్యకర్తలు, కల్పవల్లి సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

అగళి : మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో ఎస్ఐ వీరేశ్ ఆధ్వర్యంలోని పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. రోడ్డు సేఫ్టీ, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

గుంతల రోడ్డుతో కష్టాలు

మడకశిర పట్టణంలోని అమరాపురం రోడ్డు నుంచి ఆరేపేట వెళ్లే మట్టిదారి గుంతలు పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వానొస్తే వర్షపునీరు నిలిచి నడవడానికి సైతం ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. గాంధీబజారు, తేరువీధికి వెళ్లే అంతర్గత దారి పూర్తిగా గుంతలమయమైంది. సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, మడకశిర**

ముందుకు కదలని మురుగు

ముద్దిరెడ్డిపల్లి పాత ఊరిలోని రెండో కాలువల్లో మురుగు ముందుకు కదలటం లేదు. కాలువ తీసే సమయంలో సక్రమంగా పనులు చేయకపోవటం, ముందు ప్రాంతంలో అడ్డంగా పైపులు ఏర్పాటు చేసుకోవటంతో చౌడేశ్వరీ ఆలయం సమీపంలో నిలుస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ శానిటరీ అధికారి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మురుగు ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకొంటామన్నారు. **– న్యూస్‌టుడే, హిందూపురం**

చెరువులో పడి వ్యక్తి మృతి

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం చెరువులోకి స్నానానికి వెళ్లి మూర్ఛ రావడంతో ఓ వ్యక్తి నీటిలో పడి మృతి చెందాడు. ఎస్సై ఇషాక్‌బాషా తెలిపిన వివరాల మేరకు.. సక్లెన్(50) కొన్నేళ్లుగా మూర్ఛవ్యాధితో బాధపడుతుండేవాడు. పెళ్లికాకపోవడంతో ఒంటరిగా ఉండేవాడు. నాలుగైదు రోజులకోసారి చెరువు వద్దకు వెళ్లి స్నానం చేసి వచ్చేవాడు. అలా వెళ్లిన వ్యక్తి చెరువులో గురువారం ఉదయం శవమై తేలాడు. గొర్రెల కాపర్లు కనుగొని పోలీసులకు తెలిపారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీయించారు. అతడి చెల్లెలు జహిదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కలప ట్రాక్టర్ల పట్టివేత

హిందూపురం : కర్ణాటక ప్రాంతం నుంచి గోళ్లాపురం పారిశ్రామిక వాడలోని టెక్స్‌పోర్ట్ మిల్లు, ఫ్లోకెమ్ కెమికల్ పరిశ్రమలకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలప తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం అటవీ అధికారులు కేశప్ప, రాహుల్ సీజ్ చేశారు.

రెండిళ్లలో చోరీ

మడకశిర: పట్టణంలోని పావగడ రోడ్డు శివాపురంలో గురువారం రెండిళ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రమీళ, భర్త నాగేంద్ర మధ్యాహ్నం బ్యాంకు పని నిమిత్తం వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో ప్రవేశించి బీరువా తాళం పగలగొట్టి అందులోని ఒక జత కమ్మలు, ఉంగరం, దేవుడి హుండీలో వేసిన రూ.70వేల నగదు దోచుకుని వెళ్లినట్లు తెలిపారు. సమీపంలోని మహిళ ఇంట్లో కూడా చోరీకి పాల్పడ్డారు. పూర్తి వివరాలు బాధితురాలి నుంచి తెలియాల్సి ఉందన్నారు. క్లూస్ టీంతో పరిశీలించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ నగేశ్‌బాబు తెలిపారు.

సహకార సంఘం ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ

సన్మానం అందుకుంటున్న త్రిసభ్య కమిటీ సభ్యులు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని వానవోలు సహకార సంఘం నూతన ఛైర్మన్‌గా వెంకటరమణ, సభ్యులుగా శ్రీనివాసులు, నరేష్‌లు గురువారం బాధ్యతలు తీసుకున్నారు. మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ ఛైర్మన్ సోమశేఖర్‌ల ఆధ్వర్యంలో ఆ పంచాయతీ నాయకులు సన్మానించారు.

చిలమత్తూరు సింగిల్‌విండో అధ్యక్షురాలు సైతం..

బాధ్యతలు చేపడుతున్న చెన్నమ్మ

హిందూపురం, న్యూస్‌టుడే: చిలమత్తూరు సింగిల్‌విండో అధ్యక్షురాలిగా ఎంపికైన చెన్నమ్మ గురువారం ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంప్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమెను మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, తెదేపా నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజి, కురుబ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ తదితరుల అభినందించారు.

బీఎస్పీ బలోపేతానికి నూతన కమిటీలు

హిందూపురం గ్రామీణం: బహుజన సమాజ్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి నూతన కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీరాములు పేర్కొన్నారు. అబాద్‌పేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కమిటీల నియామకం జరిగితే ప్రజలను జాగృతం చేయడానికి దోహదపడతాయన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్బరాయప్ప తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

20న ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు

హిందూపురం : ఈ నెల 20న స్థానిక ఎంజీఎం క్రీడామైదానంలో జిల్లా ఫుట్‌బాల్ సీనియర్ మహిళా, పురుష జట్ల ఎంపికకు పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జేవీ అనిల్‌కుమార్ తెలిపారు. 2009, డిసెంబరు 31 లోపు జన్మించిన వారు అర్హులన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మడకశిర గ్రామీణం : ఆర్.అనంతపురం సబ్‌స్టేషన్ నుంచి మడకశిర వరకు ఉన్న 33కేవీ విద్యుత్తు లైన్ కింద చెట్ల తొలగింపులో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ విశ్వనాథ్ తెలిపారు.

లేపాక్షిలో కేంద్ర బృందం పర్యటన

లేపాక్షిలో వైద్య సిబ్బందితో కేంద్ర బృందం సభ్యులు

లేపాక్షి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2025లో భాగంగా కేంద్ర బృందం సభ్యులు రామాంజనేయులు, అనంత్ కుమార్ గురువారం మండల కేంద్రంలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పథకాల అమలు తీరు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం స్థానిక దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని వారు సందర్శించి పూజలు చేయించారు. ఎంపీడీవో నరసింహమూర్తి, వైద్యాధికారులు రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు ఉన్నారు.

'అండగా ఉంటాం.. సమ్మె విరమించండి'

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్మికులకు ఎమ్మెల్యే బాలకృష్ణ అండగా నిలుస్తారని, వారి సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని, సమ్మె విరమించాలని మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, కమిషనర్ మల్లికార్జునలు కోరారు. వారు గురువారం సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులతో చర్చించారు. పొరుగు సేవల విధానంలో పని చేస్తూ చనిపోయిన, పదవీవిరమణ చేసిన కార్మికులకు న్యాయం చేస్తున్నామని, వారి కుటుంబాల్లో ఒకరికి కార్మికులుగా ఉద్యోగం కల్పిస్తున్నామని, ఇప్పటికే 17 మందికి అనుమతి మంజూరైందని, వారికి మరో నాలుగు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వస్తాయని వివరించారు. మిగిలిన వారికి మరో 15 రోజుల్లో ఉత్తర్వులు జారీ అవుతాయని పేర్కొన్నారు. నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే కార్మికులు విధుల్లోకి చేరాలని కోరారు.

మారెమ్మదేవికి హారతుల ఉత్సవం

రొళ్ల, న్యూస్‌టుడే: టీడీపల్లి గ్రామంలో వెలసిన మారెమ్మ దేవికి గురువారం మహిళలు హారతుల ఉత్సవం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఉపవాసంతో హారతులను చేసి ఆలయం వరకు మేళతాళాలతో వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మట్టి తరలింపును అరికట్టాలని వినతి

పరిగి, న్యూస్‌టుడే: పరిగి చెరువులో అక్రమంగా తరలిస్తున్న మట్టి తరలింపును అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని జైభీంరావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మట్టి తరలింపును అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ హనుమంతుకు వినతి పత్రం అందించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు నరసింహమూర్తి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలనే 'విజయపథం'

ప్రత్యేక కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపల్ నాగరత్నమ్మ

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులు చదువులో బాగా రాణించాలని నూతనంగా విజయపథం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం నుంచి ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో బాగా వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చొరవ తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

केनरा बैंक — కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	చిలమత్తూర్	శ్రీ సత్య సాయి	1900 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. **దరఖాస్తు సమర్పణకు చివరి తేది 08.08.2025 మధ్యాహ్నం 3.00 గంటల వరకు.** ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది : 18.07.2025
ప్రదేశం : తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తిరుపతి సర్కిల్

తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురండి

భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

బైరేకుంట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: నిరుపేదలైన విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నది కస్తూర్బాగాంధీ విద్యాలయాలని పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ తెలిపారు. గురువారం బైరేకుంటలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థినులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు.

వైద్యులు వసతి గృహాలను తనిఖీ చేయాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

హిందూపురం, న్యూస్‌టుడే: వైద్యులు క్రమం తప్పకుండా వసతిగృహాల సందర్శన చేయాలని, విద్యార్థులు జ్వరంతో బాధపడుతుంటేవెంటనే వారిని గుర్తించి ఇతరులకు రాకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో మంజువాణి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్‌ను ఆమె తనిఖీ చేశారు. అనంతరం డివిజన్ స్థాయి సమీక్షలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాల్లో వందశాతం ప్రగతి సాధించాలని సూచించారు. సమావేశంలో డివిజన్‌కు చెందిన ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో కానరాని అభివృద్ధి

తొలగని చెత్త.. పెరిగిన దోమల ఉద్ధృతి

ఇందిరమ్మకాలనీలోని రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణ పరిధిలోని రెండోవార్డులో గల ఇందిరమ్మకాలనీ ఏర్పాటై రెండు దశాబ్దాలు గడిచినా కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. కాలనీలో దాదాపు 300 నివాసగృహాల్లో 1500మంది జనాభా ఉన్నారు. కనీసం అంతర్గత సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలో పలుచోట్ల రాత్రిళ్లు వీధి దీపాలు వెలగడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత మట్టిరోడ్ల మధ్యలో మురుగు అడ్డంగా పారుతోంది. మురుగుతొక్కకుండా కాలనీలోని ఇళ్లకు చేరుకోలేకపోతున్నామని వాపోతున్నారు. మురుగు చెత్తకారణంగా కాలనీలో దోమల ఉద్ధృతి అధికమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కాలనీల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు చెత్తను రోడ్ల పక్కన పడేస్తున్నారు. ప్రధాన రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

నిధులు మంజూరవ్వగానే పనులు చేపడతాం

ఇందిరమ్మకాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు సంబంధించి నిధుల మంజూరుకోసం నివేదికలు పంపాం. మంజూరవ్వగానే పనులు ప్రారంభించి సమస్య పరిష్కరిస్తాం. వెంటనే చెత్తను తొలగించి, పారిశుధ్య పనులు నిర్వహించి సమస్య పరిష్కరిస్తాం. **-సతీశ్‌కుమార్, కమిషనర్, పెనుకొండ**

పనులు వేగంగాచేసి సహకరించండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో అభివృద్ధి పనులను గుత్తేదారులు వేగవంతం చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి తాను సహకరిస్తానని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఆయన గుత్తేదారులతో గురువారం సమావేశమయ్యారు. ఏఏ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.. కారణాలు, వారికి రావాల్సిన బిల్లుల విషయంపై చర్చించారు. చేసిన పనులను రికార్డు చేసి, బిల్లులను ఆన్‌లైన్ చేయడంలో అలసత్వం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12 కోట్లు, కరవు నిధులు రూ.4 కోట్లు, పూడికతీత పనులకు రూ.1.3 కోట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. గుత్తేదారులు, అధికారులతో వారం వారం సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తానని, ఏ సమస్య ఉన్నా, తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ముందస్తు ఆడిట్ పేరుతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గుత్తేదారులు వాపోయారు. సమావేశంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి ఇంజినీర్ దస్తగిరి, డీఈ వాణి, ఏఈ శంకర్, అకౌంటెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తేదారులతో చర్చిస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

(c) eenadu

పుట్టపర్తి
• పుట్టపర్తి • ధర్మవరం • కదిరి • రాప్తాడు

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ప్రతినిధుల సభకు ఎన్నికైన విద్యార్థులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రిషి విద్యాలయ పాఠశాలలో గురువారం విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ చేసిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. సాధారణ, స్థానిక, పార్లమెంట్ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో అధ్యాపకులు వివరించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలనే లక్ష్యంతోనే ఈ ప్రతినిధుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కరణ్‌స్వరూప్ సింగ్ తెలిపారు. పాఠశాల డీన్ భాస్కర్, సీఏవో రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని, శుద్ధనీటిని తాగాలని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, శశికళ తెలిపారు. గురువారం మండలంలోని దర్శనమల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్లోరోసిస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యురాలు పుష్పలత మాట్లాడుతూ.. తాగే నీటిలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరీక్షలు చేయించాలన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు అవసరమైన మందులు, పరికరాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని, వ్యాధి నిర్ధారణకు తగిన పరీక్షలు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా భూగర్భ మురుగు వ్యవస్థ

☛ పొంగిపొర్లుతున్న ఛాంబర్లు ☛ ఇబ్బందుల్లో భక్తులు, పర్యాటకులు

చిత్రావతినదిలోకి వెళ్తున్న మురుగు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ చూసిన శుద్ధిప్లాంట్లు సరిగా పనిచేయకపోవడం వల్ల పట్టణంలో ఛాంబర్ల నుంచి పొంగిపొర్లుతోంది. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని భూగర్భ మురుగునీటి వ్యవస్థ 1996లో అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి జనాభాకు అనుగుణంగా సరఫరా కనెక్షన్లు 5,767 ఉండగా, అనాధికారికంగా 2,762 ఉన్నాయి. ప్రస్తుత జనాభా 38,760 ఉండటంతో పాటు నీటి వినియోగం పెరిగింది. పట్టణంలో ఎక్కడ చూసిన ఛాంబర్ల నుంచి మురుగు పొంగిపొర్లడంతో రహదారులపై ప్రవహిస్తోంది. దీంతో దుర్వాసన భరించలేక భక్తులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● పట్టణంలో రోజూ 1.5 ఎంఎల్‌డీ మురుగు సరఫరా అవుతుంది. మున్సిపాలిటీలో మురుగు నీటిని శుద్ధి చేసి సరఫరా చేసేందుకు 1996లో మూడు చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ప్రశాంతిగ్రామ్‌లో ప్లాంటు 20 ఏళ్లుగా పనిచేయడం లేదు. ప్రతి రోజూ లక్షలాది లీటర్లు బుక్కపట్నం చెరువులోకి వెళ్తున్నాయి.

● గోకులం ప్లాంటులో సరఫరా చేసేందుకు మూడు మోటార్లు పనిచేయాల్సి ఉండగా, ఒకటి మాత్రమే వినియోగంలో ఉంది. సాయినగర్‌లో నాలుగు మోటార్లు ఉండగా.. రెండు మాత్రమే పని చేస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం లక్షలాది లీటర్లు మురుగు చిత్రావతినదిలోకి కలుషితమవుతుంది.

● శుద్ధిప్లాంట్లు సరిగా పనిచేయకపోవడం వల్ల నిత్యం వివేకానందనగర్, చిత్రావతిరోడ్డు, గోవిందపేట, సమాధి, గోపురంరోడ్లలో నిత్యం ఛాంబర్ల నుంచి పొంగిపొర్లుతోంది. నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆదేశిస్తున్నా ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు.

శత జయంతి వేడుకల నాటికి చర్యలు చేపట్టాలి

శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు దేశాధినేతలతో పాటు పలువురు ప్రముఖులు, దేశ, విదేశాలకు చెందిన లక్షలాది మంది భక్తులు హాజరు కానున్నారు. కేవలం నాలుగు నెలలు వ్యవధి మాత్రమే ఉంది. భూగర్భ మురుగు నీటి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎలాంటి చర్యలు చేపట్టిన పాపనపోలేదు. నవంబరులో ప్రతి అపార్ట్‌మెంటు, లాడ్జిలు పూర్తిస్థాయిలో భక్తులతో నిండి ఉండే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై ఏఈ స్వాతిని వివరణ కోరగా తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: కటారుపల్లి కస్తూర్బా పాఠశాల సమీపంలో సర్వే నంబరు 477-1లోని శ్మశానవాటిక స్థలం సమస్య ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో పరిష్కారమైంది. శ్మశానవాటిక స్థలం చదును చేసి పాఠశాల అదనపు భవనాలకు కేటాయించడంతో కటారుపల్లి క్రాస్ గ్రామస్థులు తహసీల్దారు బాబురావుకు వినతి పత్రం అందజేశారు. కొన్నేళ్లుగా ఉన్న శ్మశానవాటిక స్థలంలో పాఠశాల భవనాలు కేటాయించడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఆ స్థలంలో భవనాలు వద్దని, మరోచోట స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు.

పాఠశాలల వద్ద గుట్కా, సిగరెట్ల విక్రయాలు నిషేధం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: విద్యాసంస్థలకు సమీపంలో గుట్కా, సిగరెట్లు విక్రయించకూడదని ఎస్ఐ కృష్ణమూర్తి హెచ్చరించారు. గురువారం బుక్కపట్నంలో సిబ్బందితో కలిసి దుకాణాలు తనిఖీ చేశారు. పాఠశాలకు సమీపంలోని దుకాణాల్లో గుట్కా, సిగరెట్లు వంటివి అమ్ముతున్నట్లు గుర్తించారు. ఆయా దుకాణాల యజమానులకు మొదటి అపరాధ రుసుంగా రూ.200 వసూలు చేశారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: కనగానపల్లి మండలం శివపురంకొట్టాలకు వెళ్లే రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. మరమ్మతులు చేయాలి. **- మారుతీ**
సమాధానం: రోడ్డు నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాము.
- చిట్టెమ్మ, పంచాయతీ కార్యదర్శి

సమస్య: మండలంలోని ముక్తాపురంలో నూతనంగా నిర్మించిన సచివాలయం ఆవరణలో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరిగాయి. వాటిని తొలగించాలి. **- నారాయణస్వామి**
సమాధానం: సచివాలయ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లకంపలను తొలగిస్తాం.
- పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, కనగానపల్లి

సమస్య: ముదిగుబ్బ ఎస్‌బీఐ బ్యాంకు దగ్గర తాగునీటి కుళాయి చుట్టూ పాచిపట్టి అధ్వానంగా మారింది. దీంతో తాగునీరు పట్టుకునేందుకు ఇబ్బందిగా ఉంది.**- లక్ష్మి**
సమాధానం: పాచి తొలగించి శుభ్రం చేయిస్తాం.**- ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**
సమస్య: అడవిబ్రాహ్మణపల్లితండాలోని ప్రధాన రహదారిపై నిత్యం నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- సుకన్య**
సమాధానం: రహదారి ఎత్తు పెంచేలా చర్యలు తీసుకుంటాం.**- భవిత, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: ముదిగుబ్బ - దొరిగల్లు మార్గంలోని రెండు జీమాన్ల దగ్గర మలుపులో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. **- ప్రయాణికులు**
సమాధానం: వేగనిరోధకాలు ఏర్పాటు చేయిస్తాం.**- శివరాముడు, ముదిగుబ్బ పట్టణ సీఐ**
- న్యూస్‌టుడే, ముదిగుబ్బ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఓబుళదేవరచెరువు: సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

కదిరి: కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, నాయకులు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వనుకువారిపల్లిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. మండలంలో 108 వాహనం సకాలంలో ప్రజలకు సేవలు అందించడం లేదని, సిబ్బంది నిర్లక్ష్యంతో తన కుమారుడు ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడని ఇనగలూరుకు చెందిన మౌలాసాబ్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సమస్యను జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక పాఠశాల, మిట్టపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు గణితం, సైన్స్‌కు సంబంధించిన పాఠాలు బోధించారు. తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి సుధాకర్, హెచ్‌ఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

కదిరి: ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరిలోని 33వ వార్డు పరిధి మూర్తిపల్లిలో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. తహసీల్దారు మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖరాచారి పాల్గొన్నారు.

'విమర్శలు మానకపోతే మూల్యం తప్పదు'

నల్లచెరువు, న్యూస్‌టుడే: వైకాపా జడ్పీటీసీ సభ్యురాలు బసిరెడ్డి అనితమ్మ, భర్త విశ్వనాథ్‌రెడ్డి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మాగ్బుల్‌బాషాపై ఆరోపణలు చేయడం మంచిది కాదని నల్లచెరువు మండల వైకాపా కన్వీనర్ రవికుమార్‌రెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో తెదేపా గెలుపొందుతుందని విశ్వనాథ్‌రెడ్డి రూ.20 లక్షల పందెం కాయడం నిజం కాదా అని ప్రశ్నించారు. వైకాపా నాయకులపై విమర్శలు చేయడం మానకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని హెచ్చరించారు. ఎంపీటీసీలు సుమియా, భాస్కర్‌రెడ్డి, సర్పంచి యూసఫ్, రమణారెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ఓబుళదేవరచెరువు: మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నల్లమాడ సీఐ నరేంద్రరెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలో నాకబంది నిర్వహించారు. అనుమానిత, పాత కేసుల్లోని ముద్దాయిల ఇళ్లను తనిఖీ చేశారు. మహిళల చట్టాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియామకం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వడియరాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కదిరికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ వెంకటరమణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షురాలు బేబి రాణి, సంఘ సభ్యులకు వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు.

'రైతుల భూములు లాగేసుకుంటున్నారు'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో సోలార్, గ్రీన్ ఎనర్జీ కంపెనీల పేరుతో రైతుల వేలాది ఎకరాల భూములు బలవంతంగా లాగేసుకుంటున్నారని ఏపీ రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ఆరోపించారు. ఈనెల 20న నంద్యాలలో కార్పొరేట్ విద్యుత్తు కంపెనీలకు వ్యతిరేకంగా రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత

కనగానపల్లి: విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్ నాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేశు, మండల కన్వీనర్ యాతం పోతలయ్య పేర్కొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ కళాశాల భవన నిర్మాణానికి గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల సమీపంలో సర్వశిక్ష అభియాన్ జిల్లా అధికారి దేవరాజుతో కలిసి భూమిపూజ చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సకల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. కేజీబీవీ కళాశాలను నిర్మించడానికి ప్రభుత్వం రూ.1.60 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోగులకు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగేంద్ర, ప్రతినిధులు శ్రీనివాసులు, కౌన్సిలర్ లోకేశ్ భోజనం వడ్డించారు.

విష ద్రావకం తాగి ఒకరి మృతి

నంబులపూలకుంట (గాండ్లపెంట), న్యూస్‌టుడే: ఎన్పీకుంట మండలం గోపాలపురానికి చెందిన వినోద్‌కుమార్ నాయక్ (35) విష ద్రావకం తాగి మృతిచెందాడు. మద్యం మత్తులో ఇంటి వద్ద విషపు ద్రావకం తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108లో తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు!

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి మండలంలోని ఓ గ్రామంలో వర్మీకంపోస్టు ఎరువుల తయారీ కేంద్రంలో పనిచేస్తున్న మహిళ కనిపించడం లేదని భర్త గురువారం రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన దంపతులు వర్మీ ఎరువుల తయారీ కేంద్రంలో పనిచేస్తూ జీవనం సాగించేవారని, భర్త తరుచూ బీడీలు తాగడంతో వాసన వస్తోందని భార్య చెప్పడంతో ఆమెను భర్త మందలించాడు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి కనిపించకుండా పోయిందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

స్టాక్ వివరాలు పరిశీలిస్తున్న ఏడీఏ శివకుమార్

బత్తలపల్లి (ధర్మవరం), న్యూస్‌టుడే: బత్తలపల్లిలో ఎరువుల దుకాణాలను గురువారం వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. మండలంలోని నాలుగు ట్రేడర్స్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్‌కు సంబంధించిన బిల్లులు తనిఖీ చేశారు. వివరాలు సక్రమంగా లేకపోవడంతో 15 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు ఏవో ఓబిరెడ్డి తెలిపారు. ఏడీఏ శివకుమార్, విజిలెన్స్ అధికారి శివన్న, వ్యవసాయ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే భయపడం'

కదిరి, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారంతో పోస్టులు పెడితే భయపడమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్‌ను నల్లచెరువు జడ్పీటీసీ సభ్యురాలు అనిత, ఆమె భర్త విశ్వనాథరెడ్డి హెచ్చరించారు. నల్లచెరువు జడ్పీటీసీ సభ్యురాలి భర్త విశ్వనాథరెడ్డి, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మక్బూల్ అనుచరులతో ఒకరిపై ఒకరు పెట్టుకున్న పోస్టింగ్‌లతో విభేదాలు భగ్గుమన్నాయి. దీంతో గురువారం కదిరిలో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడారు. వైకాపా సమన్వయకర్తగా పార్టీలో తమకు కనీస గుర్తింపు ఇవ్వలేదన్నారు. తెదేపాకు కోవర్టులమని, గసగసాలు వ్యాపారం చేసినట్లు మక్బూల్ తన అనుచరులతో వాట్సాప్ పోస్టింగ్‌లు పెట్టించి వేధిస్తున్నట్లు ఆరోపించారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకుడు కాదని, ఎన్నికలకు రెడిమేడ్ అభ్యర్థిగా వచ్చావని విమర్శించారు. సమన్వయకర్తగా అతన్ని మార్చాలని, మళ్లీ అతనికే టికెట్ ఇస్తే ఓటమి తప్పదన్నారు. పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు అనిత, భర్త విశ్వనాథరెడ్డి తదితరులు

పంచాయతీల పురోగతిపై శిక్షణ

మాట్లాడుతున్న ఎంపీడీవో రఘునాథ్‌గుప్తా

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పంచాయతీల అభివృద్ధిపై సచివాలయ సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రఘునాథ్‌గుప్తా సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతిపై ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఆయా పంచాయతీల ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు ముందుండాలని సూచించారు. మండల విద్యాధికారి తిరుపాల్‌నాయక్, వైద్యాధికారిణి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట, గాండ్లపెంట: గాండ్లపెంట, ఎన్పీకుంట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 ఎఫ్‌వైపై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవోలు వెంకటరామిరెడ్డి, పార్థసారథి, తహసీల్దారు దేవేంద్రనాయక్ నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. విద్యాధికారి కృష్ణానాయక్, వైద్యురాలు మహేశ్వరమారుతి, పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకు తిరగని.. ప్రగతి చక్రాలు

ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం

కదిరి, కొత్తచెరువు, న్యూస్‌టుడే: సామాన్యులకు ప్రయాణానికి ఆధారమైన ఆర్టీసీ పల్లెబాటలో తిరగడం లేదు. శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆర్టీసీ డిపోల పరిధిలో గ్రామీణ రూట్లే అధికం. ఆదాయం బాగున్న పట్టణాలు, నగరాలకే ఎక్కువ బస్సులు తిప్పుతున్నారు. గతంలో బస్సులు నడిపి, వసూళ్లు తెచ్చిన పల్లెరూట్లకు రద్దు చేశారు. దీంతో గ్రామీణుల ప్రయాణం ప్రైవేటు బస్సులు, ఆటోలపై ఆధారపడాల్సి వస్తోంది.

● కదిరి డిపో పరిధిలో చాలా గ్రామాలకు గతంలో వెళ్తున్న బస్సులు ఆపేశారు. రాయచోటి మార్గంలో వేమన సమాధి ఉన్న కటారుపల్లి మీదుగా తుమ్మలబైలుకు బడిపిల్లల బస్సు మాత్రమే తిరుగుతోంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మమర్రిమానుకు కదిరి డిపో బస్సులు నడపటం లేదు. దీంతో పర్యాటక ప్రదేశాల సందర్శన సామాన్యులకు కష్టంగా మారింది.

● మదనపల్లి మార్గంలోని కోటపల్లి, ఈతోడు, బాలేపల్లితండాలకు బస్సుల్లేవు. పదుల సంఖ్యలోని ఆయా రూట్ల గ్రామాలకు బస్సుల్లేక ఆటోల్లో వెళ్తున్నారు.

● పుట్టపర్తి నియోజకవర్గ ఓడీచెరువు మండలం తంగేడుకుంట, పెద్దగుట్లపల్లి, నల్లగుట్లపల్లిలకు బస్సులు నిలిపేశారు. కర్ణాటక సరిహద్దు అమడగూరుకు ఉదయం, సాయంత్రమే బస్సులు నడుపుతున్నారు. దీంతో ప్రైవేటు వాహనాల్లో జనం ప్రయాణించాల్సి వస్తోంది.

● డిపో పరిధిలోని కొత్తచెరువు మండలం కేశాపురం, నారేపల్లి, భైరాపురం, ఎర్రబల్లి గ్రామాలకు వెళ్లే బస్సులు రద్దయ్యాయి. మండలంలోని తలమర్ల, బంగారుచెన్నేపల్లి వరకు మాత్రమే ఆర్టీసీ బస్సు నడుస్తోంది.

ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సర్వీసులు

పల్లె వెలుగు బస్సులు ఎక్కడ తగ్గించలేదు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సర్వీసులు నడుపుతున్నాం. ఏదైనా మార్గంలో బస్సుల్లేక అసౌకర్యం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి. ఆయా మార్గాలను పరిశీలించి ఏర్పాటు చేస్తాం. తద్వారా ప్రజలకు ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. **- మధుసూదన, జిల్లా ప్రజారవాణా అధికారి**

ఆటోలో వెళ్తున్న ప్రయాణికులు

రైతు సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం: ఆర్డీవో

బుక్కపట్నం, న్యూస్‌టుడే: రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని ఆర్డీవో సువర్ణ తెలిపారు. మండలంలోని అగ్రహారంలో గురువారం రైతు సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. ఆర్డీవోతో పాటు తహసీల్దారు నరసింహులు హాజరయ్యారు. పలువురు రైతులు భూసమస్యలు ఆర్డీవో దృష్టికి తెచ్చారు. పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించిన పలు మార్పులను అక్కడికక్కడే పరిష్కరించారు. సర్వేలు, భాగపరిష్కారాలకు చెందిన ఆన్‌లైన్ నమోదు తదితర సమస్యలపై రైతులు విన్నవించారు.

రోడ్డుపై చెత్త.. తీరని చింత

ధర్మవరం పట్టణంలోని పుట్టపర్తి, బెంగళూరుకు వెళ్లే ప్రియాంకనగర్ ప్రధాన రహదారిలో చెత్తాచెదారం పేరుకుపోయింది. రోజుల తరబడి కార్మికులు చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. చెత్తలోని ప్లాస్టిక్ కవర్లు గాలికి తమపై పడుతున్నట్లు వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళ్లపై పడితే వాహనాలు వేగాన్ని నియంత్రించుకోలేక ప్రమాదాలకు గురై అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్‌ను వివరణ కోరగా.. వెంటనే కార్మికులను పంపి శుభ్రం చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

రహదారి అధ్వానం.. రాకపోకలకు అవస్థలు

కదిరి పట్టణంలోని అమీన్‌నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారి అధ్వానంగా మారింది. కాలువపై నిర్మించిన కల్వర్టుతో పాటు దారి కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆసుపత్రికి వెళ్లే రోగులతో పాటు పరిసరాల్లో నివసించే ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు రోడ్డుపైకి చేరడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారితో పాటు కల్వర్టు మరమ్మతు చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ సందీప్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే మరమ్మతు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

వక్రీకరించి వార్తలు రాశారన్న ఫిర్యాదుపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మీయ సమావేశంలో తమ సమస్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వివరించడాన్ని వక్రీకరిస్తూ మార్ఫింగ్ ఫొటోలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన ముగ్గురిపై కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కదిరికి చెందిన కొందరు విలేకరులు ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. దీన్ని వక్రీకరిస్తూ రాయలసీమలో ఒక ఎమ్మెల్యే పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం.. మీడియాను గుప్పిట్లో పెట్టుకునేందుకేనా అని రాసి సుధాకర్, వినోద్‌కుమార్, వేమప్రసాద్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం ద్వారా తమ మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని సోమశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

బెదిరింపులపై..

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలో నివాసమున్న రాంప్రసాద్‌ను కొట్టి, బెదిరించారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. రాంప్రసాద్‌కు ముదిగుబ్బలోని సర్వే నంబరు 1352-3లో 1.15 ఎకరాల భూమి ఉంది. ఇటీవల షెడ్డు నిర్మిస్తుంటే అదే గ్రామానికి చెందిన కృష్ణం సూర్యనారాయణ, అతని కుమారుడు కృష్ణంరెడ్డిరాజు అడ్డుకుని కొట్టి, బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

నిత్యం వెలుగులే..!

ముదిగుబ్బ మండలం అడవిబ్రాహ్మణపల్లి తండాలో వీధిదీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. స్విచ్చులు ఏర్పాటు చేసినా కొన్ని పాత వికావడం, మరో కొన్ని పనిచేయడం లేదు. దీంతో నిత్యం వెలుగుతున్నాయి. శివారు ప్రాంతాల్లో మాత్రం వీధిదీపాలు పనిచేయకపోవడంతో చీకట్లు కమ్ముకుంటున్నాయని గ్రామస్థులు వాపోయారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి భవితను వివరణ కోరగా.. స్విచ్చులు ఏర్పాటు చేయించి, పనిచేయని దీపాలు మరమ్మతు చేయిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

దినసరి కార్మికులకు వేతనాలు పెంచండి'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కరోనా సమయంలో పురపాలకశాఖ పరిధిలో 87 మందిని దినసరి (డైలీవేజ్) పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుని రూ.400 వేతనం ఇస్తున్నారని, దాన్ని పెంచాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ.. వేతనం రూ.600లకు పెంచాలని కోరారు. కార్మికుల సమస్యలపై గత రెండేళ్ల నుంచి పోరాడుతున్న ప్రభుత్వం, పురపాలక శాఖాధికారులు స్పందించడం లేదని తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 18 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లాడానికి సీఐటీయూ సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో సీఐటీయూ కోకన్వీనర్ అయూబ్ ఖాన్, నాయకులు ఆదినారాయణ, హైదర్ వలి, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థులు అసౌకర్యాలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆర్జీయూకేటీ అధికారుల ముందస్తు ప్రణాళికా లోపాలు వారి పాలిట శాపంగా మారుతున్నాయి. తరగతులు ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నా అరకొర సౌకర్యాలతో కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా బ్యాచ్‌లు సర్దుబాటు నిర్ణయాలు కొత్త చిక్కులు తీసుకొచ్చింది..

ప్రణాళికా లోపం.. విద్యార్థులకు శాపం..!

ట్రిపుల్ ఐటీలో వసతుల కొరత

వర్సిటీ అధికారుల నిర్ణయాలతో అవస్థలు

ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురంలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఉంది. ఇప్పటివరకు పీయూసీ-1, 2తో పాటు ఇంజినీరింగ్-1, 2 బ్యాచ్‌లకు ఎస్.ఎం.పురం, శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో తరగతులు నిర్వహించేవారు. ఈసారి వర్సిటీ అధికారులు ఇక్కడున్న పీయూసీ-1ను నూజివీడుకు, అక్కడున్న ఇంజినీరింగ్-3, 4 బ్యాచ్‌లను శ్రీకాకుళానికి తరలించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇదెలా ఉన్నా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు, సమస్యలు, వసతులను పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక అధికారుల అభిప్రాయాలు దృష్టిలోకి తీసుకోకపోవడంతో కొత్తగా వచ్చిన విద్యార్థులకు అవస్థలు తప్పలేదు.

పనులు ముందుకు సాగక..

ప్రాంగణంలో రూ.62 కోట్లతో మూడువేల మందికి తరగతుల నిర్వహణకు సరిపడా అకడమిక్ భవన నిర్మాణ పనులు నాలుగేళ్ల కిందట ప్రారంభయ్యాయి. నేటికీ 30 శాతం కూడా పనులు పూర్తికాలేదు. ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, అందుకు తగినట్లుగా తాగునీరు సౌకర్యం మెరుగుపరచలేదు. వాడుక నీరు శుద్ధి చేసి బయటకు విడిచిపెట్టే ప్లాంట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

వసతిగృహాల్లో కానరాని సౌకర్యాలు..

శివానీ ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో 1,100 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యంతో తరగతుల నిర్వహణకు గతంలో అద్దెకు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం అక్కడ 500-600 మందికే వసతి కల్పించి తరగతులు నిర్వహిస్తున్నారు. వీరికి సరిపడా పడకలున్నాయి. తాజా నిర్ణయాలతో 1,100 మందికి వసతి కల్పించాల్సి ఉంది. ఇందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయలేదు. 500 మందికి పరుపులు, మంచాలు లేవు. ఎస్.ఎం.పురం క్యాంపస్‌లో గతం కంటే మరో 700 మంది వరకూ విద్యార్థులు పెరగటంతో వారికి సైతం మంచాల కొరత ఏర్పడింది. ముగ్గురు మాత్రమే ఉండాల్సిన గదుల్లో ఏడెనిమిది మంది వరకు ఉంచుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం..

ఏ బ్యాచ్‌లు ఎక్కడ నిర్వహించాలనేది వర్సిటీ అధికారుల నిర్ణయం. అందుకనుగుణంగా విద్యార్థులకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకొంటున్నాం. మంచాలు, బెడ్‌లు కొంతమందికి లేకపోవటం వాస్తవమే. ఒంగోలు నుంచి తీసుకొచ్చే చర్యలు తీసుకొంటున్నాం. 600 పడకల కొనుగోలుకు టెండర్లు వేశాం. త్వరలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. – కె.వి.జి.డి.బాలాజీ, డైరెక్టర్, శ్రీకాకుళం ప్రాంగణం

సంయుక్త కలెక్టర్‌కు సమస్యలు చెప్పండి..

నేడే 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్‌ఇన్'

జిల్లాలో వ్యవసాయ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? చెరువులు, ప్రభుత్వ భూములు, ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నాయా..? మీరిచ్చిన రెవెన్యూ ఫిర్యాదులు పరిష్కారం లభించడం లేదా..? కార్యాలయాలకు వెళితే అధికారులు సక్రమంగా స్పందించడం లేదా..? ప్రజా శ్రేయస్సుకోరే సమస్యలను జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. కింద పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేసి సమస్య వివరిస్తే పరిష్కారానికి చొరవ చూపిస్తారు.

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

తేదీ: 18-07-2025 (శుక్రవారం)	ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు	ఫోన్ నంబర్లు: 81431 93111, 80082 22985

జలకళ

ఎచ్చెర్ల, బూర్జ, న్యూస్‌టుడే: నారాయణపురం కుడి, ఎడమ కాలువలకు జలకళ వచ్చింది.. గంగమ్మ పరవళ్లు తొక్కింది.. అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది.. ఆమదాలవలస, ఎచ్చెర్ల, రాజాం నియోజకవర్గాలకు సాగునీరందించే కుడి, ఎడమ కాలువలకు నారాయణపురం ఆనకట్ట నుంచి నీటిని గురువారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అధికారులు, సాగునీటి సంఘం నేతలతో కలిసి విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జలవనరులశాఖ ఈఈ పి.సుధాకరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వక్‌సేన్ తదితరులు పాల్గొన్నారు. నీటిపారుదలశాఖ ఈఈ పొన్నాడ సుధాకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరంలలో ఏడు మండలాల్లో అధికారికంగా 37,053 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

కుడికాలువలో నీటిని విడుదల చేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు

వీడిన ని'బంధనం'

ఈనాడు కథనానికి స్పందన

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన శ్యాంసుందరరావు

తండ్రి లేకున్నా.. తల్లి కాయకష్టాన్ని ఆశయంగా చేసుకుని ట్రిపుల్ ఐటీలో చదవాలనే ఆకాంక్షతో పదో తరగతిలో 587 మార్కులు సాధించాడు పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్యాంసుందరరావు. స్థానికత అనే కారణంతో సీటు సాధించలేకపోయాడు. ఈ సమస్యపై ఈనెల 9న 'ఈనాడు'లో 'ప్రతిభకు నిబంధనం' శీర్షికతో వచ్చిన కథనంపై గ్రామ పెద్ద మాల్తీ శ్రీధర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం నూజివీడులో శ్యాంసుందర్ కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తిచేసుకున్నాడు. తన కుమారుడు ఉన్నత చదువుకు సహకారం అందించిన వారికి తల్లి లక్ష్మీకాంతం కృతజ్ఞతలు తెలిపారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఇచ్చిందే పుచ్చుకోండి..!

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, పాతపట్నం

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారం సరఫరాలో పర్యవేక్షణ కొరవడుతోంది.. కొన్ని కేంద్రాలకు పంపిణీ చేస్తున్న కందిపప్పు నాసిరకంగా ఉంటోంది. పుచ్చులతో కూడిన పప్పు కొద్ది రోజులకే పాడవుతోందని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. చేసేదేం లేక ఇచ్చిందే తీసుకుంటున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

★ జిల్లాలో 16 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా, వీటి పరిధిలో 3,385 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. బాలింతలు, గర్భిణులు కలిపి 18,422 మంది లబ్ధిదారులున్నారు. వీరికి ప్రతినెలా బియ్యం మూడు కిలోలు, నూనె అరకిలో, కందిపప్పు కిలో అందిస్తారు. మూడు నుంచి ఏడేళ్ల వయసు కలిగిన పిల్లలకు ప్రీ స్కూల్ విద్య అందించడంతో పాటు మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం కందిపప్పు

లోపించిన నాణ్యత

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా సగటున 30 నుంచి 35 మెట్రిక్ టన్నుల కందిపప్పు సరఫరా చేస్తున్నారు. చాలా కేంద్రాల్లో పప్పు ముద్దగా మారి నాసిరకంగా ఉంటోంది. గుత్తేదారు సంస్థ కిలో చొప్పున ప్యాకింగ్ చేసి పంపిస్తున్నారు. కొన్నిచోట్ల మూడు నెలలు నిల్వ ఉన్న సరకు వచ్చేనెలకు సర్దుబాటు చేస్తూ పంపిణీ చేస్తున్నారు. నిల్వ సరకు కావడంతో పురుగులు పడుతోంది.

పాతపట్నంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పాడైన కందిపప్పు

తనిఖీలేవి..?

పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఆమదాలవలస, జి.సిగడాం, ఇచ్ఛాపురం, జలుమూరు, కంచిలి, కోటబొమ్మాళి, కొత్తూరు, లావేరు, మెళియాపుట్టి, నరసన్నపేట, పలాస, సరుబుజ్జిలి, శ్రీకాకుళం, టెక్కలిలో నిల్వ కేంద్రాలున్నాయి. ఇక్కడికొచ్చిన సరకును పరిశీలించి పంపిణీ చేపట్టాల్సి ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పెద్దఎత్తున తనిఖీలు నిర్వహించారు. అప్పట్లో రెండు లారీల్లో పప్పు నాసిరకంగా ఉందని గుర్తించి వెనక్కి పంపించారు. తర్వాత వీటివైపు చూసేనాథుడే లేకపోయారు.

చిన్నారులు వయసుల వారీగా..

0–3 : 59,524

3–6 : 44,862

చర్యలు తీసుకుంటాం

కందిపప్పు సరఫరాలో నాణ్యత లోపించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. గతంలో తనిఖీలు చేయగా కొన్నింటిని గుర్తించి వెనక్కి పంపించాం. ఆయా కేంద్రాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. తాజాగా మళ్లీ పరిశీలిస్తాం. సిబ్బంది కూడా నాణ్యత లేనట్లు గుర్తిస్తే మా దృష్టికి తీసుకురావాలని సూచించాం.

– వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాల సంస్థ, – శాంతి శ్రీ, పీడీ, ఐసీడీఎస్ శ్రీకాకుళం

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు (మెయిన్): 2,786 | మినీ : 599 | కార్యకర్తలు: 3,316 | సహాయకులు: 2,704 | బాలింతలు: 8,242 | గర్భిణులు: 10,180

ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా..?

పొందూరు సామాజిక ఆసుపత్రి వరండాలో పెచ్చులూడిన పైకప్పు

పొందూరు సామాజిక ఆసుపత్రి పరిస్థితి దారుణంగా తయారైంది. రూ.కోట్లు ఖర్చు చేసి నూతన ఆసుపత్రి భవనాలు నిర్మించినప్పటికీ.. శిథిలమైన ఆసుపత్రి భవనాల్లో ఉద్యోగులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. రోగుల పరిస్థితి చెప్పనవసరం లేదు.. కనీస వసతులు లేకపోవడంతో రావాలంటే భయపడుతున్నారు. దీనికి తోడు భవనం శిథిలం కావడంతో పైకప్పు పెచ్చులూడి ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉద్యోగులు, రోగులు ఆందోళన చెందుతున్నారు. 2020లో రూ.4.65 కోట్లతో 30 పడకల నూతన సామాజిక ఆసుపత్రి భవనం నిర్మించారు. నిధులు రాకపోవడం, గుత్తేదారుడు భవనాన్ని అప్పగించకపోవడంతో శిథిల భవనంలో కార్యకలాపాలు జరుగుతున్నాయి. గురువారం ఆసుపత్రి పైకప్పు ఊడి కింద పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రాణాలు పోయేవరకు భవనాన్ని మార్చరా అని రోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత వద్ద ప్రస్తావించగా సమస్య ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు

ఆసుపత్రి గదిలో పడిన పెచ్చులు

నేడు దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం స్వాభిమాన్ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా దివ్యాంగులశాఖ పర్యవేక్షకులు బి.వి.రమణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు దివ్యాంగుల సమస్యలపై వినతులను స్వీకరించనున్నట్లు చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెరో రెండు

తెదేపా, జనసేనకు ఏఎంసీ పదవుల కేటాయింపు

మెళియాపుట్టి, పాతపట్నం, హిరమండలం, సోంపేట, శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని నాలుగు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలకు ప్రభుత్వం ఛైర్మన్లను నియమించింది. గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీలకు ఛైర్మన్లను ప్రకటించారు. ప్రకటించిన నాలుగింట్లో తెదేపా, జనసేనకు రెండేసి దక్కాయి.

★ పాతపట్నం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా **చిన్నింటి గౌరమ్మను** నియమించారు. మెళియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గౌరమ్మ 1995-2000, 2013-18 వెంకటాపురం సర్పంచిగా బాధ్యతలు చేపట్టారు. ఈమె భర్త రాములు సర్పంచిగా, కుమార్తె ప్రభావతి ఎంపీటీసీ సభ్యురాలుగా పనిచేశారు. తెదేపాలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

★ హిరమండలం ఏఎంసీ ఛైర్మన్‌గా **మామిడి రామకృష్ణారావు** నియమితులయ్యారు. ఈయన స్వగ్రామం ధనుపురం. జనసేన మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో ఉపాధి పథకంలో క్షేత్ర సహాయకుడిగా పనిచేసి తప్పుకొన్నారు. గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

★ **శ్రీకాకుళం** ఏఎంసీ అధ్యక్షురాలిగా జిల్లా కేంద్రానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు **దారపు జ్యోత్స్న** నియమితులయ్యారు. ఈమె భర్త జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉంటున్నారు. ఆమెకు పదవి కేటాయింపుపై నియోజకవర్గ జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

★ **కంచిలి** వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్‌గా **మద్దిలి విజయలక్ష్మి**ని నియమించారు. సోంపేట తెదేపా మండల అధ్యక్షుడిగా 12 ఏళ్ల పాటు పనిచేసిన మద్దిలి నాగేష్ సతీమణి ఈమె. మాకన్నపురం సర్పంచిగా 2006 నుంచి నాగేష్ కొనసాగుతున్నారు. ఈయన కుటుంబసభ్యులు మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అనుచరులుగా ఉన్నారు. ఏఎంసీ పదవికి కంచిలి, సోంపేట మండలాల్లో గట్టి పోటీ నెలకొన్నా చివరికి విజయలక్ష్మికే వరించింది.

నిధులు వెచ్చించారు.. నిర్వహణ మరిచారు..!

ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అందుకు అనుగుణంగా కొన్నేళ్ల కిందట జిల్లా కేంద్రంలోని పలు ఉద్యానాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. అనంతరం వాటి నిర్వహణను గాలికొదిలేయడంతో నిరుపయోగంగా మారాయి. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి హౌసింగ్ బోర్డు కాలనీలోని కార్గిల్ పార్కు, సీపన్నాయుడు పేటలోని విజయాదిత్య, పి.ఎన్.కాలనీ, డీసీసీబీ కాలనీ, అఫీషియల్ కాలనీ తదితర పార్కుల్లో రూ.1.20 కోట్లు ఖర్చు చేసి వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో స్థానికులు నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వినియోగించుకునేవారు. కాలక్రమేణా ఎవరూ పట్టించుకోకపోవడంతో అవి మరమ్మతులకు గురయ్యాయి. ఇప్పటికైనా వాటిని అందుబాటులోకి తీసుకురావాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును వివరణ కోరగా వ్యాయామ పరికరాలకు మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

లక్ష్యం నవ్వులపాలు..!

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, పొందూరు, ఆమదాలవలస గ్రామీణం

గ్రామ స్థాయిలో మహిళా రైతులకు ఉపాధి కల్పించాలని వైకాపా ప్రభుత్వం పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార కేంద్రాలు (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లు) నిర్మించాలని యోచించింది. ప్రతి సచివాలయం పరిధిలో పాలవెల్లువ కేంద్రాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నా.. జిల్లావ్యాప్తంగా నేటికీ నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు.

● అందుబాటులోకి రాని పాల వెల్లువ కేంద్రాలు ● ఎక్కడికక్కడ నిలిచిన నిర్మాణాలు

రొట్టవలసలో నిరుపయోగంగా బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్

జిల్లాలోని 30 మండలాల పరిధిలో 835 కేంద్రాలు మంజూరు చేయగా 38 మాత్రమే పూర్తయ్యాయి. పాడి రైతులు ప్రైవేటుగా ఏర్పాటు చేసిన కేంద్రాలకు పాలు తీసుకెళ్లినా కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదని రైతులు లబోదిబోమంటున్నారు.

★ పోలాకి మండలంలో 13 గ్రామాల్లో పనులు ప్రారంభం కాలేదు. 6 పునాదుల స్థాయిలో నిలిచిపోయాయి.

★ సరుబుజ్జిలి మండలంలోని పురుషోత్తపురం, కొత్తకోట, రొట్టవలస సచివాలయాల పరిధిలో పాలవెల్లువ కేంద్రాలు పూర్తి కాగా కూనజమ్మన్నపేట, లొద్దలకాకితాపల్లిలో పనులు కొనసాగుతున్నాయి.

'మిగతా కేంద్రాల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. పాడి రైతులకు మేలు జరిగేలా చూస్తాం.' అని జిల్లా పశుసంవర్ధక **జేడీ రాజగోపాలరావు** వెల్లడించారు.

మాటలకే పరిమితం...

వైకాపా హయాంలో కేంద్రాలను నిర్మిస్తామని చెప్పిన అధికారులు వాటి బాధ్యతలను అర్హులైన వారికి అప్పగిస్తామని తెలిపారు. పనులు ప్రారంభించారు, కానీ గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణం ఆపేశారు. జగనన్న చేయూత పథకం కింద మహిళలు పాడి పశువులు కొనుగోలు చేసేలా అవగాహన కల్పిస్తామని చెప్పినా చేయలేదు. దీంతో పాలు విక్రయించుకుని సొమ్ము చేసుకుందామనుకున్న వనితల ఆశలు నెరవేరలేదు. కూటమి సర్కారు వీటిని పూర్తి చేసి పాడి అభివృద్ధికి కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

జిల్లాలో కేంద్రాల వివరాలు

మంజూరు	పూర్తయినవి	వివిధ దశల్లో ఉన్నవి	ప్రారంభానికి నోచుకోనివి
835	38	458	339

19న ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమాలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19న ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం దూరదృశ్య సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల దత్తత కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తుది అర్హుల జాబితా ఆధారంగా మార్గదర్శకులను సంప్రదించేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బయట వద్దు.. బ్యాంకులో వేయండి

చాలా మంది మంచినీరు తాగాక సీసాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు. ఫలితంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు కాలువల్లో చేరడంతో ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. ఈ సమస్య పరిష్కరించాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ కార్యాలయం, అరసవల్లి మిల్లు కూడలి వద్ద రహదారి పక్కన అధికారులు ఖాళీ వాటర్ బాటిళ్లు పడేసేందుకు ఓ బ్యాంకును ఏర్పాటు చేశారు. వాటిని ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించి అక్కడి నుంచి రీసైక్లింగ్ పంపనున్నారు. ప్రజలు ఖాళీ సీసాలు వాటిలో వేసి సహకరించాలని నగరపాలిక కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు కోరారు. త్వరలో అన్ని ప్రధాన కూడళ్ల వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

నష్టపోతే కౌలుకునేదెలా..

సీసీఆర్సీ కార్డుల మంజూరులో జాప్యం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కౌలు రైతులు పండించిన ఉత్పత్తులు ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నా.. విపత్తుల కారణంగా నష్టపోతే సాయం పొందాలన్నా.. ప్రభుత్వ లబ్ధి పొందడానికి సీసీఆర్సీ కార్డులు తప్పనిసరి. ఖరీఫ్ ప్రారంభమైనా వీటి మంజూరు నామమాత్రంగా సాగుతోంది. కౌలు గుర్తింపు కార్డులు వస్తే పంట సాగుకు అవసరమైన పెట్టుబడి రుణం పొందొచ్చని ఆశగా ఎదురుచూస్తున్నారు. రైతులకు అవగాహన లేకపోవడం.. వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో లక్ష్యం మేరకు ప్రక్రియ సాగడం లేదు.

జిల్లాలో కౌలు కార్డుల లక్ష్యం 9,800 కాగా ఇప్పటివరకు 6,402 మందికి జారీ చేశారు. ఈ-పంట నమోదు ప్రక్రియ త్వరలో మొదలవుతుంది. కౌలు రైతుల వద్ద సీసీఆర్సీ కార్డులు లేకపోతే వారి పేర్లు నమోదు కావు. పంట రుణాలు పొందలేరు. విపత్తుల సమయంలో పంట నష్టపోతే పరిహారమూ రాదు. ఇటీవల గ్రామ సచివాలయ, సాధారణ ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో కార్డుల అందజేత ప్రక్రియ ఆలస్యమైందని సమాచారం. ఇప్పటికైనా అధికారులు కౌలు రైతులను గుర్తించి సకాలంలో వారు ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

ప్రయోజనాలివీ..: సీసీఆర్సీ కార్డు పొందిన రైతు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు తీసుకోవచ్చు. బ్యాంకులు, పీఏసీఎస్‌ల నుంచి రుణాలు పొందొచ్చు. అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి చేకూరుతుంది. ఈ కార్డుల కోసం సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలి. కౌలు రైతుకు కార్డు ఉంటే భూ యజమానితో పాటు సమానంగా పథకాలు వర్తిస్తాయి. ఈ-పంటలో వివరాల నమోదుకు ఇది తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు.

డివిజన్	ఆర్ఎస్‌కేలు	సీసీఆర్సీ లక్ష్యం	జారీ చేసినవి
సోంపేట	81	1,058	827
పలాస	95	1,428	1,125
టెక్కలి	104	2,331	1,409
నరసన్నపేట	91	1,702	1,068
శ్రీకాకుళం	104	1,278	608
రణస్థలం	99	871	543
కొత్తూరు	82	1,132	822

అర్హులందరికీ అందజేస్తాం..

సీసీఆర్సీ కార్డుల అందజేత ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. చాలా మంది రైతు సేవా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నాం. ఈ నెలాఖరుకు అర్హులందరికీ కార్డులు అందజేస్తాం.

– కె.త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి, శ్రీకాకుళం

(c) eenadu

విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లు వద్దని, ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండు చేస్తూ ఆగస్టు 5న జిల్లాలోని విద్యుత్తు ఉప కేంద్రాల వద్ద ధర్నా చేపట్టనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని సుందరయ్య భవన్‌లో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్తు బిల్లులతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలను పెంచబోమని చెప్పి.. అధికారంలోకి రాగానే కూటమి నేతలు ప్రజలను మోసం చేశారన్నారు. ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 18 నుంచి 22 వరకు పట్టణ, మండల కేంద్రాల్లో సదస్సులను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సింహాచలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఎం.గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నేతలు

అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేస్తాం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్వాసిత గ్రామంలో తహసీల్దార్ బి.హేమసుందర్ ఆధ్వర్యంలో 30 మంది సచివాలయ, రెవెన్యూ సిబ్బంది గురువారం ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు పీడీఎఫ్ అందలేదని, జీడీ మొక్కలకు పరిహారం చెల్లించలేదని, భూములకు డబ్బులు పడలేదని, భూ కొలతల్లో వ్యత్యాసం, ఇంటి విలువ ప్రకారం నగదు చెల్లించలేదని తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వైకాపా హయాంలో ఇళ్ల విలువ ఆధారంగా డబ్బులు చెల్లింపులు చేయలేదని, రూ. లక్షల విలువైన ఇళ్లకు తక్కువ మొత్తంలో పరిహారం అందజేశారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సర్వేను టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి పరిశీలించి నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పోర్టు నిర్వాసితుల సమస్యలను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. డీటీ హరి, మండల రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూలపేటలో ఇంటింటా సర్వేను పరిశీలిస్తున్న టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి

కలెక్టర్‌తో జీడి వ్యాపారుల భేటీ

శ్రీకాకుళం నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆయన ఛాంబర్‌లో కాశీబుగ్గ పారిశ్రామికవాడ జీడి పప్పు వ్యాపారులు, అఖిలభారత జీడిపప్పు వ్యాపారుల సంఘం ప్రతినిధులు కలిశారు. ఒక జిల్లా..ఒక ఉత్పత్తి కింద పలాస జీడిపప్పునకు జాతీయ పురస్కారం రావడంతో ఇటీవల కలెక్టర్ దిల్లీలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కలిసి అభినందించారు. ఈనెల 24 నుంచి 26 వరకు మహాబలిపురంలో నిర్వహించనున్న ఆలిండియా క్యాష్యూ కన్వెన్షన్‌కు హాజరు కావాలని ఆహ్వానించారు. ఏపీసీఏ సభ్యుడు ఎం. కాంతారావు, వ్యాపారుల సంఘం నాయకులు మల్ల రామేశ్వర్, తూముల శ్రీనివాస రావు, వినయ్, రత్నాకర్, సందీప్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

20న రాజాంలో ఆరామద్రావిడ సమావేశం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా రాజాంలో ఈ నెల 20న ఉత్తరాంధ్రజిల్లాల ఆరామద్రావిడ సంఘం సర్వసభ్యసమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు సుసరాపు గణపతిశర్మ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల పూర్తిచేసుకున్న దంపతులకు షష్టి పూర్తి ఉత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు దంపతులంతా తమ వివరాలను విశాఖపట్నంలోని సంఘ కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామని స్పష్టంచేశారు.

ముద్ర రుణం.. నేతన్నకు వరం..!

ఈ ఏడాది లబ్ధిదారుల లక్ష్యం 300 మంది

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ముద్ర పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తోంది. ఎప్పుడూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే రంగానికి ఊరటనిచ్చేందుకు ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని చేయూతనందిస్తోంది. జిల్లాలో ఈ ఏడాది కూడా 300 మందికి ముద్ర రూ.2.86 కోట్ల మేర రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

జిల్లాలో పొందూరు, ఆమదాలవలస, తొలాపి తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారు. పొందూరు ఖద్దరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇలాంటి ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు నేతన్నలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఓ వైపు యార్న్ ధరలు పెరగడం, సాంకేతిక మార్పులు, తక్కువ ధరకు మిల్లు ఉత్పత్తులు మార్కెట్‌లోకి రావడంతో నేత వస్త్రాల అమ్మకాలు తగ్గిపోతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు రుణాలు అందిస్తోంది. వినియోగదారులను ఆకట్టుకునేలా వస్త్ర ప్రదర్శనల ఏర్పాటుతో పాటు రాయితీపై అమ్మకాలను ప్రోత్సహిస్తోంది.

పొందూరులో వస్త్రం నేస్తున్న కార్మికుడు

నాలుగేళ్లలో 759 మందికి లబ్ధి..

జిల్లావ్యాప్తంగా గత నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా 759 మంది లబ్ధిపొందారు. రూ.5.27 కోట్ల మేర ఆర్థిక చేయూతనందించారు. మగ్గం ఉండి.. నేత కార్మికుడిగా గుర్తింపు ఉన్న ప్రతి ఒక్కరికీ రాయితీపై రుణం మంజూరు చేస్తారు. అందులో ఒక్కో లబ్ధిదారునికి 20 శాతం రాయితీ కల్పించారు.

జిల్లాలో వివరాలిలా..

ఆర్థిక సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	ఇచ్చిన రుణం (కోట్లలో..)
2021-22	268	1.34
2022-23	225	1.23
2023-24	52	0.35
2024-25	214	2.35

ఎంత ఇస్తారంటే...

ఒక్కో చేనేత కార్మికుడు ముద్ర పథకం ద్వారా రూ. 50 వేల నుంచి రూ.2 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. రుణ మొత్తంలో ప్రభుత్వం 20 శాతం రాయితీ ఇస్తుంది. ఈ రాయితీ రూ.25 వేల వరకు పొందొచ్చు. అర్హులైన లబ్ధిదారులకు మూడేళ్ల కాలానికి ఆరు శాతం వడ్డీ చెల్లించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 14 మందికి రూ.16 లక్షలు ఇచ్చారు. మిగిలిన వారికి రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, అర్హులందరికీ అందజేస్తామని జిల్లా చేనేత జౌళిశాఖ ఏడీ జగన్నాథరావు తెలిపారు.

ప్యానల్ జాబితాలో ముగ్గురు డీఎస్పీలకు చోటు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: పోలీసుశాఖలో డీఎస్పీలు, ఎస్పీలు, ఏఎస్పీలుగా పని చేస్తున్న పలువురు అధికారులకు ఎస్పీలుగా ఉద్యోగోన్నతులు కల్పించేందుకు ప్యానల్ జాబితాను వెల్లడిస్తూ బుధవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ జాబితాలో జిల్లా నుంచి ముగ్గురికి చోటు దక్కింది. టెక్కలి డీఎస్పీగా పని చేసి డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న డి. బాలచంద్రారెడ్డి, శ్రీకాకుళం ఏపీఎస్పీ బెటాలియన్-1 డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి, శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానందకు అవకాశం లభించింది. వారి సీనియారిటీతో పాటు పెండింగ్ ఛార్జెస్, డిసిప్లినరీ కేసులు, ఇతర వివరాలను తక్షణమే పంపాలని, అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. వీరు ప్రస్తుతం యథాస్థితిలో అదనపు ఎస్పీ క్యాడర్ పొందనున్నారు.

నేడు హరిపురంలో ‘మంజూరు’ పుస్తకావిష్కరణ

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మందస మండలం హరిపురం గ్రామంలో ఈ నెల 18న ‘మంజూరు’ కవితా సంకలనం ఆవిష్కరించనున్నట్లు సిక్కోలు బుక్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, రచయిత దుప్పల రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమంలో రచయితలు నల్లి ధర్మారావు, కింతలి కృష్ణమూర్తి, డా. కణితి కేశవరావు, డా. కుమార్ నాయక్, మజ్జి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, ధనరాజు, వినోద్ పాల్గొంటారని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలువురు కవులు హాజరవుతారని స్పష్టం చేశారు.

నరసన్నపేటలో నకిలీ హాల్‌మార్క్

1.72 కిలోల బంగారు ఆభరణాలు, యంత్రాలు సీజ్

నకిలీ హాల్‌మార్క్ యంత్రాలను పరిశీలిస్తున్న బీఐఎస్ అధికారులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేటలో బంగారు వ్యాపారుల మోసాలకు అడ్డూ అదుపూలేకుండా పోతోంది. గుత్త వ్యాపారుల నుంచి చిన్నస్థాయి వారి వరకు అడ్డగోలుగా వ్యాపారాలు సాగిస్తున్నారు. బంగారు వర్తకానికి ఈ ప్రాంతం గుర్తింపు పొందడంతో నిత్యం ఇక్కడ రూ.కోట్లల్లో వ్యాపారాలు జరుగుతుంటాయి. తాజాగా బంగారు నాణ్యత ప్రమాణాలు నిర్ధారించే హాల్‌మార్క్ లేకుండా బంగారు నగలు చలామణి కావడం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్(బీఐఎస్) అధికారుల బృందం తనిఖీల్లో బయటపడింది. వ్యాపారుల మోసాలపై అధికారుల బృందం అవాక్కయింది. స్థానిక మారుతీనగర్ కూడలి వద్ద జీఎన్‌ఆర్ గోల్డ్, డైమండ్స్ దుకాణంపై బీఐఎస్ విజయవాడ జోన్ జేడీ టి.అర్జున్ ఆధ్వర్యంలో గురువారం దాడులు జరిగాయి. హాల్‌మార్క్ లేకుండా ఆభరణాలు విక్రయించడంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు సోదాలు చేసినట్లు జేడీ వివరించారు. ఈ దాడుల్లో 1.72 కిలోల బంగారు ఆభరణాలు సీజ్ చేసినట్లు తెలిపారు. నకిలీ హాల్‌మార్క్ ఎక్కడ ముద్రిస్తున్నారన్నదానిపై అధికారుల బృందం దృష్టి సారించింది. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని పైఅంతస్తుపై నిర్వహిస్తున్న లక్ష్మీ హాస్య హాల్‌మార్క్ కేంద్రంపై కూడా బీఐఎస్ అధికారులు తనిఖీలు చేసి ఎలాంటి అనుమతులు లేని కేంద్రంగా గుర్తించారు. కేంద్రంలోని కంప్యూటర్లు, యంత్రాలను జప్తు చేశారు. నరసన్నపేటలో ఇంకా పలు బంగారు దుకాణాలు నకిలీ హాల్‌మార్క్‌తో చెలామణి అవుతున్నట్లు అనుమానిస్తున్నారు. బీఐఎస్ డీడీ వివేక్ వర్ధన్ రెడ్డి, తదితర అధికారులతో పాటు పోలీసులు కూడా ఈ సోదాల్లో పాల్గొన్నారు.

తెదేపా నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టివేత

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం తెదేపా నాయకులుపై వైకాపా నేతలు పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం కొట్టివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2023 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెదేపా నాయకులు కల్లాడ శివకుమార్, కూచెట్టి కాంతరావు, చల్ల జగ్గారావు, అప్పారావు, అప్పిని వెంకటేష్, దాసురాజు, రమేష్, ధనరాజ్ తనను దూషించారని నరసాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త కె.అప్పారావు సంతబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఏఎస్సై సుందరరావు వీరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం ఫిర్యాదుదారుడు ఉద్దేశపూర్వంగా తప్పుడు ఫిర్యాదు చేశారని గుర్తించి కేసు కొట్టివేసిందని తెదేపా నాయకులు తెలిపారు.

హుద్‌హుద్ ఇళ్ల పంపిణీలో గందరగోళం

కుందువానిపేటలో హుద్‌హుద్ ఇళ్ల వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం కుందువానిపేట వద్ద హుద్‌హుద్ ఇళ్ల పంపిణీలో గందరగోళం నెలకొంది. ఇటీవల ఎమ్మెల్యే గొండు శంకర్, అధికారులు 96 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. వారిలో కొందరు బుధవారం గృహాల వద్దకు చేరుకునే సరికి.. అప్పటికే అందులో కొందరు అనధికారికంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పట్టాల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని కొందరు ఆరోపించగా.. తమకు న్యాయం చేయాలని పట్టాలు అందుకున్నవారు కోరుతున్నారు. ఈ విషయమై గృహనిర్మాణ సంస్థ డీఈ సత్యాజీ మాట్లాడుతూ మంజూరైన 288 ఇళ్లలో 07 ఖాళీగా ఉన్నాయని, మరో 14 ఇళ్లలో కొందరు అనధికారికంగా నివాసముంటున్నారని చెప్పారు. వారిని ఖాళీ చేయమని చెప్పామని, లేకుంటే నోటీసులు ఇస్తామని స్పష్టం చేశారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న ఆర్డీవో సాయిప్రత్యూష

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయి ప్రత్యూష హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం సబ్ డిస్ట్రిక్ లెవల్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో మేరీ క్యాథరిన్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వరరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హామీలపై ప్రశ్నిస్తే దాడులు

పలాస, న్యూస్‌టుడే: సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రశ్నిస్తుంటే చంద్రబాబు ప్రభుత్వం దాడులు చేస్తోందని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గలోని ఓ ఫంక్షన్ హాలులో గురువారం వైకాపా పలాస మండల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఒక్క హామీ పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ప్రచారం చేయాలన్నారు. వైకాపా పలాస మండల అధ్యక్షుడు దువ్వాడ రవి, నాయకులు హెచ్.వెంకటరావు, ఉంగ సాయి, పైల చిట్టిబాబు, బత్తిన హేమేశ్వరరావు, బి.దుర్యోధన, డి.దానయ్య, టి శ్రీరాములు, కె.మురళీకృష్ణ చౌదరి పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

బ్యాంకు సహాయ మేనేజరుపై 17 కేసులు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఓ జాతీయ బ్యాంకు శ్రీకాకుళం నగరశాఖలో సహాయ మేనేజరుగా పని చేస్తున్న సాహితిపై రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఈమె గృహ నిర్మాణం కోసం రూ.80 లక్షల బ్యాంకు రుణం, అదే ఇంటిని హామీగా చూపించి పలువురి దగ్గర రూ.5 కోట్లు కాజేసినట్లు సీఐ ఈశ్వరరావు తెలిపారు. ఎస్ఎస్ఐ యూనిట్ పేరిట బ్యాంకులో మరో రూ.25 లక్షల బ్యాంకు రుణం తీసుకున్నట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 40 కుటుంబాల నుంచి రూ.6 కోట్లు వివిధ రకాలుగా తీసుకున్నట్లు వివరించారు. ఈమెపై మొత్తం 17 సివిల్, క్రిమినల్ కేసులున్నాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ స్పష్టం చేశారు.

పోలీసుల అదుపులో ఏటీఎం దొంగలు!

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో బ్యాంకు ఏటీఎంల నుంచి నగదు దోచుకెళ్లే ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఒడిశాలోని బ్రహ్మపుర పట్టణానికి చెందిన ఇద్దరు నిందితులను వారి కాల్ డేటా ఆధారంగా జిల్లాలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఇటీవల గుర్తించారు. వారం రోజులుగా లాడ్జిలోనే ఉంటున్నారని తెలుసుకున్న సీసీఎస్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని జిల్లా కేంద్రంలో విచారించారు. గురువారం సోంపేట సర్కిల్‌కు తీసుకెళ్లినట్లు సమాచారం. ఏటీఎంల చోరీతో పాటు ఇతర నేరాలతోనూ వీరికి ఉన్న సంబంధాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

దాడి ఘటనలో ముగ్గురి అరెస్టు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ వద్ద చిన్నబడాంలో ఈ నెల 15న చోటు చేసుకున్న దాడి కేసుకు సంబంధించి ముగ్గురిని గురువారం అరెస్టు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. అవినాష్, సంతోష్‌లపై అదే గ్రామానికి చెందిన సుందరరావు, రమణయ్య, సుబ్బారావు దాడి చేసినట్లు ఫిర్యాదు అందినట్లు చెప్పారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని సీఐ తెలిపారు.

22.5 కిలోల గంజాయి పట్టివేత

ఇచ్ఛాపురం, సోంపేట, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని ఇచ్ఛాపురం నుంచి రైలులో ముంబయి తరలించడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆబ్కారీ సీఐ జీవీ రమణ (సోంపేట) తెలిపారు. ఇచ్ఛాపురం రైలు నిలయం వద్ద గురువారం సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు ఓ మహిళ, మరో వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో వారి పెట్టెలు, సంచులు పరిశీలించారు. సుమారు రూ.లక్ష విలువైన 22.5 కిలోల గంజాయి లభ్యమైంది. ఒడిశాకు చెందిన తులుషా నాయక్, సామన్స్‌బిరోను అదుపులోకి తీసుకున్నారు. అదే ప్రాంత వాసి జితున్ అనే వ్యాపారి నుంచి సరకు కొనుగోలు చేయడంతో ముగ్గురిపైనా కేసు నమోదు చేశారు. రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సుజాత, సిబ్బంది శ్రీనివాస్, విజయ్, ఆనంద్ పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి జాతరకు నిధులు మంజూరు చేయండి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు సెప్టెంబరు 23 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహణకు రూ.50 లక్షలు సీజీఎఫ్ (ఫండ్) నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఈవో రాధాకృష్ణ దేవాదాయశాఖ కమిషనర్‌ను ఇటీవల కోరారు. ఇందుకు ప్రభుత్వం జీవో 205లో పైనిధులు పేర్కొన్నారని కమిషనర్‌కు సమర్పించిన వినతిలో ఈవో స్పష్టం చేశారు. గతేడాది రూ.30 లక్షలు మంజూరుకాగా అంతకంటే కాస్త ఎక్కువ నిధులు ఖర్చులు జరిగినట్లు వివరించారు.

రూ.20 లక్షల విలువైన ఎరువుల విక్రయాలు నిలిపివేత

దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్, వ్యవసాయాధికారులు

రణస్థలం, న్యూస్‌టుడే : రణస్థలం మండలంలోని కోష్టలో శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణంలో గురువారం విజిలెన్సు, వ్యవసాయాధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. లైసెన్సు తనిఖీ చేయగా ఎరువులు నిల్వ చేసిన అదనపు గోదాం వివరాలు అందులో గుర్తించారు. రూ.20.46 లక్షలు విలువైన 126 మెట్రిక్‌టన్నుల ఎరువుల విక్రయాలు నిలిపివేస్తూ ఉత్తర్వులిచ్చారు. లైసెన్సులో పొందుపరిచే వరకు ఎరువులు విక్రయించొద్దని దుకాణ యజమానిని ఆదేశించారు. తనిఖీల్లో సహాయ వ్యవసాయ సంచాలకుడు బి.విజయప్రసాద్, విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్‌కుమార్, వ్యవసాయాధికారులు విజయభాస్కర్, సురేశ్ ఉన్నారు.

ఐటీఐలో ప్రవేశాల దరఖాస్తుకు 20 వరకు గడువు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం బలగలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీతో గడువు ముగియనుందని ఏడీ వై. రామ్మోహన్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా విద్యార్హత పత్రాలను ఐటీఐలోని సహాయ కేంద్రంలో పరిశీలన చేయించుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన జరగని అభ్యర్థులను ప్రవేశాలకు అనుమతించరని స్పష్టం చేశారు.

Dr. B.R. AMBEDKAR UNIVERSITY, SRIKAKULAM
Etcherla-532410 (AP)
ADMISSION NOTIFICATION

Dr.B.R.Ambedkar University, Srikakulam invites the applications for admission into 4- year integrated teacher Education Programme (ITEP)-B.A.,B.Ed, & B.Sc.,B.Ed, (Secondary) for the academic year 2025-26. The detailed information for submission of application are available on the website www.brau.edu.in
Last Date for Submission of Applications: 29.07.2025

Etcherla
Dt.17.07.2025.
Sd/- REGISTRAR
Dr.B.R. Ambedkar University, Srikakulam.
Etcherla-532410, Srikakulam, A.P.

మహిళా ప్రాంగణం.. వీడని గ్రహణం..!

సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నైపుణ్య శిక్షణ కేంద్రం

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలతో కళకళలాడిన ప్రాంగణం ప్రస్తుతం వెలవెలబోతోంది. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వందల మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన కేంద్రాన్ని కేవలం ఒకట్రెండు బ్యాచులతోనే నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి పూర్వవైభవం తీసుకురావాలని కోరుతున్నారు.

ఎచ్చెర్ల మండల కేంద్రంలో 1991లో బాలలు, స్త్రీల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ టైలరింగ్, పుట్టగొడుగులు పెంపకం, బ్యూటీపార్లర్, అల్లికలు, కంప్యూటర్, ట్యాలీ, ఆసుపత్రిలో ఉపాధి పొందే నర్సింగ్ కోర్సుల్లో తర్ఫీదు ఇచ్చి జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది ఉపాధి చూపించారు. సుమారు పదెకరాల్లో నిర్మించిన ఈ కేంద్రాన్ని మహిళా ప్రాంగణం కూడా పిలిచేవారు. తెదేపా హయాంలో ‘ఎన్టీఆర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్’ పేరు మార్చారు. ఆ తర్వాత ఉచిత వసతి, భోజనం సౌకర్యాలతో 30 నుంచి 90 రోజుల వరకు వివిధ శిక్షణలు అందించేవారు. నిధుల పరంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ సహకారం అందించేది.

శిథిలావస్థకు చేరుకుంటున్న ఎచ్చెర్లలోని నైపుణ్య శిక్షణ కేంద్రం

ప్రతిపాదనలు పంపించాం..: మహిళా ప్రాంగణంలో గతంలో వందల మంది బాలికలు, మహిళలకు శిక్షణలు ఇచ్చే వాళ్లం. ప్రస్తుతం అరకొరగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పదేళ్ల నుంచి కేంద్రం నిర్వహణకు నిధులు మంజూరు కావట్లేదు. మరమ్మతుల్లేక భవనాలు పాడవుతున్నాయి. పూర్తిస్థాయిలో వసతి వినియోగించుకొనేలా శిక్షణలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. **- పైల విమల, మహిళా ప్రాంగణం ఇన్‌ఛార్జి జిల్లా మేనేజర్**

ప్రస్తుతం ఇదీ పరిస్థితి..

- శిక్షణ కేంద్రం భవనాలు, వసతి గృహాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.
- లోపల సామగ్రి తుప్పు, చెదలు పట్టిపోతోంది.
- ప్రాంగణానికి చేరుకునే దారి దెబ్బతింది. మార్గంలో వీధి దీపాలు సైతం లేవు.
- కొండ సమీపంలో ఉండటంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉండే మహిళలు రాత్రి వేళ రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు.
- పరిసరాల్లో పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి.
- కేంద్రంలో ఒకప్పుడు 20 మంది సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం ఆరుగురే పని చేస్తున్నారు. వారికి ఇచ్చే అరకొర వేతనమూ సకాలంలో అందట్లేదు.

కంబోడియా నుంచి తిరిగొచ్చిన యువకులు

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట మాయమాటలు నమ్మి, కంబోడియా వెళ్లి అక్కడ చిక్కుకుపోయిన ఇద్దరు యువకులు సురక్షితంగా విశాఖ చేరుకున్నారు. విశాఖకు చెందిన ఆదిబాబు, శ్రీకాకుళానికి చెందిన వినయ్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ కీలకపాత్ర పోషించారు. గత నెల 22 నుంచి చేసిన ప్రయత్నాలు ఫలించడంతో వారిద్దరూ గురువారం విశాఖ చేరుకొని ఎంపీ శ్రీభరత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ... విదేశాల్లో ఉపాధి పేరిట నిరుద్యోగులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో ఆదిబాబు, వినయ్

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	100	155	175

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

Looking for Sales & Marketing professional for food manufacturing company in Srikakulam town Bachelor Degree and Social Media knowledge required. Cont: 8555873646 for details drive sales growth, billed brand presence.

నూతనంగా ప్రారంభించబోతున్న రియల్ ఎస్టేట్ కంపెనీకి అప్రూవల్ లేఅవుట్స్ & ఫామ్ ల్యాండ్స్ మార్కెటింగ్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్, మార్కెటింగ్ లీడర్స్ & మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 9491683366.

శ్రీ ఆనందసాయి టౌన్‌షిప్, తోటపాలెం రోడ్, కేరళ బిల్డింగ్ ఎదురుగా పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / టెలీకాలర్స్ (M/F) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత సంప్ర॥ ✆ 9704443222.

MEDICAL

Medplus Required Pharmacists with 2-3 Yrs. Experience. Work at Ranasthalam. Cont: 8897887771, 9959991783.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

సోంపేటలో బాలసదనం సిబ్బందికి సూచనలిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

బాలసదన్‌లో వసతుల పరిశీలన

సోంపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: సోంపేట బాలసదన్‌లో వసతులను గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ❖ కాశీబుగ్గలోని బాలసదన్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలసదన్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ లత పాల్గొన్నారు.

రాత్రి వేళ విద్యుత్తు కోతలా..?

కంచిలి, న్యూస్‌టుడే: బూరగాం పంచాయతీ పరిధిలో కొన్ని రోజులుగా రాత్రి వేళ విద్యుత్తు సరఫరా సరిగా లేకపోవడంతో ఎస్సీ, బీసీ కాలనీల వాసులు ఇబ్బంది పడుతున్నారని, గొల్ల వీధిలో తరచూ తీగలు తెగిపోతుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయని బూరగాం గ్రామస్థులు విద్యుత్ శాఖ అధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. ఈమేరకు సోంపేట డీఈఈ రవికుమార్, కంచిలి ఏఈఈ గురవయ్యలకు గురువారం వినతి పత్రాలు అందజేశారు. అధికారులు స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బొడ్డు అప్పారావు, ఎం.మన్మథరావు, కొక్కిలి రాజు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న బూరగాం గ్రామస్థులు

పుర కార్మికుల సమ్మె బాట

కాశీబుగ్గలో ప్రదర్శనగా వెళ్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఇచ్ఛాపురం, పలాస, న్యూస్‌టుడే: తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె చేస్తున్నామని ఇచ్ఛాపురం పుర కార్మికులు తెలిపారు. మస్టర్ కేంద్రం వద్ద గురువారం సమావేశమై ఈమేరకు తీర్మానం చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ.రమేష్ పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, స్థానిక సంఘ ప్రతినిధులు డి.లక్ష్మణరావు, డి.ఢిల్లీ, గంగాధర్ రథో, మంగళసతు తదితరులు మాట్లాడారు. పుర ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల్లో పొరుగు సేవల కింద పని చేస్తున్న 70 మంది, 20 మంది ఒప్పంద కార్మికులు సమ్మె బాట పట్టారు. ❖ ఒప్పందం మేరకు పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమ్మె కాలంలో వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.వెంకట్, సీహెచ్ మురుగన్, ఎం.రవి, ఎస్.శంకర్, ప్రకాశ్ ముఖి, ఎస్.రమేష్, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కరపత్రాలు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్, గ్రామస్థులు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. జాడుపూడిలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో నిర్వహించిన సమావేశంలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో నిర్వహించిన రీసర్వే కారణంగా పంచాయతీ పరిధిలో సుమారు 400 మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అశోక్ మాట్లాడుతూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. నాయకులు మాదిన రామారావు, బంగారు కురయ్య, బొడ్డ హరిబాబు, పిలక చిన్నారావు పాల్గొన్నారు.

ట్రైసైకిళ్ల పంపిణీ

మందస, న్యూస్‌టుడే: మండల పరిధి సొండిపూడి, మందసలో దివ్యాంగులకు గురువారం విజయనగరంలోని గురుదత్త ఛారిటబుల్ సంస్థ సౌజన్యంతో గురువారం ట్రైసైకిళ్లు, చంక కర్రలు పంపిణీ చేశారు. మదర్ థెరెసా సేవా సంస్థ వ్యవస్థాపకుడు భాస్కర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం జరిగింది.

❖ పలాస మండలం రెంటికోటకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది రేషన్ కార్డులో ప్రస్తుతం నలుగురు సభ్యులున్నారు. వారి కుమారుడిని కార్డులో చేర్పించడానికి దరఖాస్తు చేసుకున్నారు. రూ.10 వేలు కన్నా ఎక్కువ జీతం ఉందన్న కారణంగా తిరస్కరణకు గురైంది.

❖ లక్ష్మీపురానికి చెందిన ఓ మహిళకు ఇప్పటి వరకు రేషన్ కార్డు లేదు. ఆమె భర్త రక్షణ శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ పొందాక మృతి చెందారు. ప్రస్తుతం సుమారు రూ.18 వేలు పింఛను వస్తోంది. ఆమె రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోగా ఆదాయం ఎక్కువ ఉందని ఆమోదించలేదు.

పలాస మండలం రెంటికోట గ్రామ సచివాలయంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేస్తున్న స్థానికులు

దరఖాస్తులు 9,938 ఆమోదం 7,756

కొలిక్కి వచ్చిన రేషన్ కార్డుల పరిశీలన ప్రక్రియ

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందడానికి ఎక్కువ శాతం రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారు. కార్డుల మంజూరు, వాటిలో మార్పులు, చేర్పులకు వైకాపా ప్రభుత్వం సుమారు రెండేళ్లు అవకాశం ఇవ్వలేదు. వేల కుటుంబాలు ఆశగా ఎదురు చూసినా ఫలితం లేకపోయింది. కూటమి ప్రభుత్వం మే నుంచి వీలు కల్పించడంతో ప్రజలు పెద్దఎత్తున సచివాలయాలకు తరలివస్తున్నారు. పలాస నియోజకవర్గంలో ఇప్పటివరకు 9,938 దరఖాస్తులు అందగా 569 అపరిష్కృతంగా ఉన్నాయి.

మండలం	దరఖాస్తులు	ఆమోదం	తిరస్కరణ	అపరిష్కృతం
పలాస	2,250	1,662	491	97
పురపాలక సంఘం పరిధి	2,320	1,645	544	131
వజ్రపుకొత్తూరు	2,760	2,201	448	111
మందస	2,608	2,048	330	230

21 రోజుల లోగా ప్రక్రియ పూర్తి

దరఖాస్తుల పరిశీలన, పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేశారు. కొత్త రేషన్ కార్డులు, పుట్టిన తేదీ, చిరునామా, లింగ మార్పు, పేర్లు సరిదిద్దడం, ఆధార్‌తో రేషన్ కార్డు అనుసంధానం చేయడం, ఒకే కార్డులో రెండు కుటుంబాలుంటే వాటిని విభజించడం, కొత్తగా వివాహమైన వారికి, చిన్న పిల్లల్ని చేర్పించడానికి, కార్డు సరెండర్, మృతి చెందిన, వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడానికి అవకాశం కల్పించారు. ఆయా సేవలన్నీ 21 రోజుల లోపు పూర్తి చేస్తారు. దరఖాస్తు చేసిన తరువాత వివరాలు వీఆర్వో లాగిన్‌కు వస్తాయి. ఈకేవైసీ పూర్తి చేశాక తహసీల్దారుకు చేరతాయి. ఇక్కడ ఆమోదం లభిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం కార్డుల మంజూరుకు అనుమతి లభిస్తుంది.

మన మిత్రలోనూ అవకాశం

వాట్సాప్ గవర్నెన్స్‌లోనూ రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. వాట్సాప్ నంబరు 95523 00009లో అవసరమైన సేవలు ఎంచుకుని వివరాలు నమోదు చేయాలి. ఆ తరువాత ఈకేవైసీ చేయించుకోవాలి. రేషన్ కార్డులకు సంబంధించి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హులందరూ రేషన్ సరకులు తీసుకోవాలి. ఇందులో భాగంగానే ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఒకరికి రెండు చోట్ల రేషన్ అందకుండా చర్యలు తీసుకుంటున్నాం. సమస్యలున్న వారు సచివాలయంలో/మన మిత్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

– కల్యాణ చక్రవర్తి, తహసీల్దారు, పలాస

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం	9440437129
పలాస	8008574279
కవిటి గ్రామీణం	9063144707
పలాస గ్రామీణం	7386408926
కంచిలి గ్రామీణం	9063144708

?: ఇచ్ఛాపురం పట్టణ పరిధి కొండపోలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం పనికిరాని మొక్కలతో ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. -పైల దేవి, ఇచ్ఛాపురం

❖ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం

?: కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ శుద్ధజల ట్యాంకు నాలుగు నెలలుగా పని చేయడం లేదు. - లోళ్ల వసంతరావు, మకరాంపురం

❖ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - మోహన్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కంచిలి

?: పలాస మండలం బంజీరుపేట ప్రధాన రహదారిపై ఆరు వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతున్నాయి. - గ్రామస్థులు.

❖ 3 రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - రవి, పంచాయతీ కార్యదర్శి, టెక్కలిపట్నం

?: కవిటి మండలం పుక్కళ్లపాలెం గ్రామంలో 5 మంది రైతులకు సంబంధించిన నియంత్రిక కాలిపోవడంతో పొలానికి నీరందక ఇబ్బంది పడుతున్నారు. - బాధిత రైతులు

❖ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే పరిష్కరిస్తాం - యు.శ్రీనివాసరావు, ఏఈ విద్యుత్తు శాఖ, కవిటి

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, కంచిలి గ్రామీణం, పలాస గ్రామీణం, కవిటి గ్రామీణం

అల్లుకున్న నిర్లక్ష్యం

కవిటి మండలం జగతి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం మూడు రోడ్ల కూడలి వద్ద నియంత్రికకు తీగ జాతి మొక్కలు దట్టంగా అల్లుకున్నాయి. విద్యుత్తు సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై ఆ శాఖ ఏఈ యు.శ్రీనివాసరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

దుర్వాసన భరించలేకున్నాం..

పలాస మండలం వీరభద్రాపురం పెద్ద వీధి కాలువలో వ్యర్థాలు, రాళ్లు పేరుకుపోవడంతో మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడిక తీయించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాహుల్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా రెండు రోజుల్లో కాలువను శుభ్రం చేసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

విశ్రాంతి భవనం..ప్రమాదకరం

ఇచ్ఛాపురం మండలం పరిధి ముచ్చింద్ర గ్రామ కూడలి వద్ద ప్రయాణికుల విశ్రాంతి భవనం శ్లాబు పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. ఇక్కడ వేచి ఉండటానికి ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కె.రామారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పంచాయతీ నిధుల నుంచి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఎక్కడ చూసినా చెత్తే..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. కొన్ని రోజుల నుంచి వర్షాలు పడుతుండటంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. జంట పట్టణాల వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని పారిశుద్ధ్య విభాగం ఇన్‌ఛార్జి ఉదయ్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

బెండిగెడ్డ నిండా గుర్రపుడెక్క

వజ్రపుకొత్తూరు మండలం బెండిగెడ్డలో గుర్రపుడెక్క పెరగడంతో నీరున్నా కనిపించడం లేదు. పూడిక తొలగించి అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై వంశధార శాఖ పలాస ఏఈఈ రాజశేఖర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రస్తుతం గెడ్డలో నీరు అధికంగా ఉండడంతో పూడికతీతకు వీలుపడదని.. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

డిప్యూటీ ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

కంచిలి, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలి డిప్యూటీ ఎంపీడీవోగా గుల్ల వీరభద్రస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కవిటి నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారని ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అభినందించారు. ❖ కవిటి డిప్యూటీ ఎంపీడీవోగా వై.వరప్రసాదరావు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో త్రినాథ్, కార్యదర్శులు, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది అభినందించారు. పాతపట్నంలో గ్రేడ్-1 ఈవోగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

వీరభద్ర స్వామి

కవిటిలో వరప్రసాదరావును అభినందిస్తున్న ఎంపీడీవో త్రినాథ్

అవీ..ఇవీ..అన్నీ

తెదేపా నేత కుటుంబానికి పరామర్శ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణ పరిధి ఉప్పల వీధికి చెందిన తెదేపా నాయకుడు బచ్చు దాసయ్యశెట్టి మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పత్రి తవిటయ్య, ఎస్.కోటి, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి ఆయన ఇంటికి వెళ్లి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జాగిలంతో తనిఖీలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి పోలీసు జాగిలం సాయంతో పట్టణంలో గురువారం పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్సై ఎం.ముకుందరావు ఆధ్వర్యంలో సిబ్బంది పలు దుకాణాలు, రైలు నిలయం, ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌ను నిశితంగా పరిశీలించారు. ప్రయాణికుల సంచులను పరిశీలించారు.

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం పేరిట బలవంతంగా భూ సేకరణ చేపడితే వ్యతిరేకంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అన్నారు. కాశీబుగ్గలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, రైతుల అభిప్రాయం తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకటన రైతులను రెచ్చగొట్టేలా ఉందన్నారు. నాయకులు అజయ్‌కుమార్, గణపతి, బాలాజీరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ పనులకు శ్రీకారం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం గొర్లెపాడు వద్ద అండర్ పాస్ పనులను గురువారం రైల్వే జీఎం ఆర్‌పీసీఎస్ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నాయకులు బి.మణిచంద్ర ప్రకాష్, సదానంద రౌళో, బాసుదేవ రౌళో, బి.సీతారం బెర, బి.కృష్ణారావు, డి.త్రినాథ్ పాల్గొన్నారు.

పవన్ దృష్టికి బెంతొరియాల సమస్యలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బెంతొరియాల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆ వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లొళ్ల రాజేష్ అన్నారు. కవిటిలో బెంతొరియాల నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. జనసేన, బెంతొరియా సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి వితరణ

కవిటి, న్యూస్‌టుడే: కవిటిలో వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకొస్తున్నారు. గ్రామానికి చెందిన మండల జగన్ 70, మొగలిపురి భగీరథి కుటుంబ సభ్యులు 50, కవిటి కొత్తూరుకు చెందిన పొందల భాస్కరరావు 20 బస్తాల సిమెంటు, జగతికి చెందిన డెక్కల బాబూరావు కుటుంబ సభ్యులు 1,500 ఇటుకలను గురువారం అందజేశారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

జూనియర్ లైన్‌మేన్ మృతికి సంతాపం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మండల పరిధి పల్లిసారథి గ్రామ సచివాలయంలో జూనియర్ లైన్‌మేన్‌గా పని చేస్తున్న ఎం.జయకృష్ణ (29) అనారోగ్యంతో మృతి చెందారు. పెద్దబొడ్డపాడు గ్రామానికి చెందిన జయకృష్ణ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి కన్నుమూశారని కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగేళ్ల కిందట ఆయనకు వివాహమైంది. ఆయన మృతి విషయం తెలుసుకున్న సహోద్యోగులు, అధికారులు సంతాపం తెలిపారు.

దంత వైద్య శిబిరానికి స్పందన

ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. జేసీఐ సంస్థ అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ ప్రారంభించగా దంత వైద్య నిపుణురాలు వెచ్చా వాసవి విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. హెచ్‌ఎం కె.సూర్య, ఉపాధ్యాయులు జయలక్ష్మి, జేసీఐ ప్రతినిధులు తంగుడు షణ్ముఖరావు, డాక్టర్ వెచ్చా నీలిమ, శిరీష, రేణుక, శ్రావ్య, సంతోష్‌సాహు, వెచ్చా రాము సేవలందించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

కంచిలి, న్యూస్‌టుడే: మహిళల రక్షణకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని కంచిలి ఎస్సై పారినాయుడు కోరారు. కాశీబుగ్గ శక్తి టీంతో కలిసి కంచిలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం సమావేశం నిర్వహించారు. బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, ఓటీపీ మోసాలను వివరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పి.రాము, డి.బాలకృష్ణ, కమలాకుమారి, శారద, సుజాత పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం..అధ్వానం

కాశీబుగ్గలోని పలు ప్రాంతాల్లో కాలువలు సకాలంలో శుభ్రం చేయడం లేదు. చిన్నపాటి వర్షానికే రహదారులపై మురుగు నీరు పారుతుండటంతో అధ్వానంగా మారుతున్నాయి. ఇళ్ల ముందు చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తుండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై పుర కమిషనర్ ఎన్.రామారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

రైతుల సంక్షేమమే లక్ష్యం

వజ్రపుకొత్తూరు, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. వజ్రపుకొత్తూరులో గురువారం పీఏసీఎస్ ఛైర్మన్‌గా కణితి సురేష్ చౌదరి, సభ్యులుగా రాపాక శాంతారావు, కొత్తూరి అప్పారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి ఎకరాకు సాగు నీరందించి అన్నదాత కళ్లలో ఆనందం చూడాలనే ధ్యేయంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో నియోజకవర్గంలో సుమారు రూ.518 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో చేపట్టిన ప్రగతిని ప్రజలకు చూపి ముందుకెళ్తామని చెప్పారు. నాయకులు మోహనరావు, ఈశ్వరరావు, హేమబాబు చౌదరి, ఉమామహేశ్వరరావు, రమణ, పాపారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

వజ్రపుకొత్తూరు, వజ్రపుకొత్తూరు గ్రామీణం, మందస, న్యూస్‌టుడే: మత్స్యకారుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడలో గురువారం పీఎంఎంఎస్‌వై కింద రూ.1.32 కోట్లతో నిర్మించనున్న మత్స్యకార భవనం, ఇతర పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. గతంలో మత్స్య శాఖ మంత్రిగా పని చేసిన సీదిరి అప్పలరాజు స్వగ్రామంలోనూ అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. అనంతరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులు నుంచి వినతులు స్వీకరించారు. తెదేపా నాయకులు మోహనరావు, వసంతరావు, ఈశ్వరరావు, పాపారావు పాల్గొన్నారు. ❖ మందస, బాలిగాం సహకార సంఘాల కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పాల్గొన్నారు. ఆయా సంఘాల అధ్యక్షులు టి.భాస్కరరావు, ఎల్.రుద్రయ్య, పి.వాసు, కె.హరికృష్ణ, డైరెక్టర్లు జి.రామారావు, ఎస్.జీవన్‌రావు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఛైర్మన్ కణితి సురేష్ చౌదరికి నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష, చిత్రంలో మాజీ మంత్రి శ్యామసుందర శివాజీ, నాయకులు

నడవాలన్నా.. బండి నడపాలన్నా కష్టమే..

చెరువును తలపిస్తున్న రాజుగారిపేట రోడ్డు

న్యూస్‌టుడే, సోంపేట

చినుకు పడితే సోంపేట రోడ్లపై నడవాలన్నా..బండి నడపాలన్నా కష్టమైన వ్యవహారంగా మారింది. కాలువలు ఆక్రమణకు గురవడంతో వర్షపునీరు బయటకు వెళ్లే అవకాశం లేక ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ప్రణాళిక లేకుండా కొత్తగా నిర్మించిన రోడ్లతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాజుగారిపేట, బాలికోన్నత పాఠశాల పరిధి నుంచి వరద నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో రోడ్డు చెరువులా మారుతోంది.

ఇదీ పరిస్థితి

❖ రాజుగారిపేట ప్రారంభంలో వరద నీరు నిలిచిపోవడంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ వీధిలో ప్రణాళిక లేకుండా కొత్తగా రోడ్డు నిర్మించడంతో ఇబ్బందులు పెరిగాయి. ఎంపీడీవో కార్యాలయం నుంచి పలు వీధుల మీదుగా వచ్చే మురుగు కాలువ ఆక్రమణకు గురవడంతో వరద, మురుగు నీరు నిలిచిపోతోంది. ఈ మార్గంలో ఆక్రమణలు తొలగించి కొత్తగా కాలువ నిర్మించాలని కొన్నేళ్ల నుంచి స్థానికులు మొర పెట్టుకుంటున్నప్పటికీ ఫలితం లేకపోయింది.

❖ జయరామయ్య ఆసుపత్రి నుంచి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి పరిధిలో కాలువ సరిగా లేకపోవడంతో రోడ్డు మీదుగా వరద నీరు పారుతోంది. ఈ మార్గంలో కూడా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మంగళి వీధి నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వరకు రెండేళ్ల కిందట నిర్మించిన రహదారి గోతులమయంగా మారడంతో ఎక్కడికక్కడ నిలిచిపోతోంది.

❖ కవిటి వన్ వే మార్గంలోనూ రహదారి నిర్మాణంలో నెలకొన్న లోపాలతో చిన్నపాటి చెరువులు ఏర్పడుతున్నాయి. గాంధీనగర్ ప్రారంభంలో రహదారి శిథిలమైనప్పటికీ పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో సమస్యలు నెలకొంటున్నాయి. వరద నీరు వెళ్లేందుకు గతంలో ఏర్పాటు చేసిన కాలువ వ్యవస్థ ధ్వంసం కావడమే ఈ పరిస్థితికి కారణం.

❖ రాజుగారిపేట నుంచి గ్రంథాలయం మీదుగా చదంబాల చెరువు వరకు గతంలో నిర్మించిన కాలువ పూర్తిగా ధ్వంసమైంది. ఈ మార్గం నుంచే పోలీసు చెరువు మీదుగా బీల వరకు గతంలో కాలువ ఉండేది. పోలీసు చెరువు నుంచి మొత్తం కాలువ కనుమరుగవడంతో వర్షాకాలంలో చెరువు నుంచి రోడ్డు మీదుగా నీరు పారుతోంది. పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. వర్షం పడితే గాంధీనగర్‌కు వెళ్లలేకపోతున్నామని అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రతినిధి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా ప్రధాన కాలువ నిర్మాణం చేపట్టి వీధుల్లో రాకపోకలకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ప్రశ్న: నౌపడ - పూండి రహదారి పై ఉయ్యాలపేట కూడలి నుంచి గ్రామం వరకు సుమారు 2 కి.మీ మేర బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి. - **శ్రీనివాస రావు, ఉయ్యాలపేట**

సమాధానం: ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. - **మోహన్, ఏఈ, పీఐయూ శాఖ, నందిగాం.**

- న్యూస్‌టుడే, నందిగాం

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

వేడుకగా సత్యసాయి పల్లకీ సేవ

సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కోటబొమ్మాళి సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం నీలంపేటలో బాబా చిత్రపటానికి పల్లకీ సేవ నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే వీధుల్లో నగరసంకీర్తన, భజనలు, పాటలతో హోరెత్తించారు. కోటబొమ్మాళి, కొత్తపేటలకు చెందిన భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

అశోక్ గజపతిరాజుకు సత్కారం

గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజును ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరంలోని ఆయన గృహానికి వెళ్లి సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

సొసైటీ జిల్లాకే ఆదర్శం కావాలి

ఎమ్మెల్యే రమణమూర్తి సమక్షంలో ప్రమాణం చేస్తున్న పీఏసీఎస్ పాలక వర్గ సభ్యులు

పోలాకి, నరసన్నపేట, న్యూస్‌టుడే: పోలాకి పీఏసీఎస్ రైతులకు సేవలందించడంలో జిల్లాకే ఆదర్శం కావాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం వెదుళ్లవలస వద్ద ఉన్న సొసైటీలో కొత్తగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని మాట్లాడారు. డీసీసీబీ సీఈవో డి.సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని 49 సొసైటీల్లో రూ.35 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని, రూ.4 కోట్లు వరకు డిపాజిట్లు ఉన్నాయన్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన భాస్కరరావు మాట్లాడుతూ ఈ సొసైటీ ద్వారా రైతులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానన్నారు. ● నరసన్నపేటలో పీఏసీఎస్ కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. స్థానిక కార్యాలయంలో డైరెక్టర్లుగా ఎస్.మధు, బండి పాపారావు తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

అభివృద్ధికి నోచుకోని కాసారాలు

- ఆక్రమణలతో తగ్గుతున్న చెరువుల విస్తీర్ణం
- ఏటా సాగుకు నీరందక అన్నదాతల అవస్థలు

- న్యూస్‌టుడే, పోలాకి, సారవకోట, జలుమూరు

ఖరీఫ్‌లో సాగు చేసేవారికి చెరువు నీరే ఆధారం. వర్షపు నీటిని గర్భంలో నిల్వచేసుకుని పంటలకు వినియోగిస్తుంటారు. ఏళ్లుగా కాసారాల నిర్వహణ పనులు జరగక పంటకు పూర్తిస్థాయిలో నీరందడం లేదు. ప్రస్తుతం నరసన్నపేట నియోజకవర్గాల పరిధిలో పలు చెరువులు పంట పొలాలుగా మారిపోయాయి. ఏటేటా ఆక్రమణలతో చెరువు విస్తీర్ణం తగ్గిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఖరీఫ్‌నకు ముందే ఈ పనులను చేయాల్సి ఉన్నా గత కొంత కాలంగా జరగడం లేదు. ఆరేళ్ల కిందట నీటిపారుదల శాఖలో చెరువులు చూసేందుకు ఓ విభాగం ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

అసంపూర్తి పనులే..?

ఉపాధి హామీ పథకంలో చెరువుల్లో పూడిక తీత పనులు చేయించడంతో అవి కాస్త ఉన్నంతలో లోతుగా మారాయే తప్పా ఆక్రమణల తొలగించలేదు. గర్భాలకు సమాంతరంగా ఉన్న మదుములు, చప్టాలు లోతుగా మారిన దానికనుగుణంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నా మూడేళ్లుగా అదీ జరగలేదు. నిధులు లేక చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువల ద్వారా నీరు పారేలా చేయలేదు. నిధులు మంజూరు కాకపోవడంతో ఎక్కడి పనుల ప్రతిపాదనలు అక్కడే ఉండిపోయాయి. అడపాదడపా వర్షాలు పడినా ఆ నీరు ఎందుకూ సరిపోక అన్నదాతలు సాగు నీటికి అవస్థలు పడక తప్పడం లేదు.

మండలం	చెరువులు	అంచనా (రూ.కోట్లలో)
పోలాకి	25	2.08
జలుమూరు	25	2.34
సారవకోట	50	2.00

ప్రతిపాదనలు పంపాం.. చెరువుల నిర్వహణ పనులకు మూడేళ్ల కిందటే ప్రతిపాదనలు చేసి అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం. ఆక్రమణలకు గురైన చోట చర్యలు తీసుకుంటాం. సారవకోటలో రంగసాగరం తూర్పు చెరువుకు సంబంధించి రూ.2 లక్షలతో పనులు చేపట్టాం. - పి.శివాజీ, ఏఈఈ, జనవనరులశాఖ శ్రీకాకుళం

గంగివలస వద్ద ఆక్రమణలకు గురైన పెద్ద చెరువు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎత్తురాళ్లపాడు (కోటబొమ్మాళి), టెక్కలి, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, హిరమండలం, నందిగాం: జర్జంగి ఫీడర్‌పై పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. టెక్కలి ఆదిఆంధ్రావీధిలోని ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు, కొత్తూరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 8 గంటల నుంచి 2 గంటల వరకు, హిరమండలం విద్యుత్తు ఉప కేంద్రంలో పరిధిలో 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, నందిగాం మండలంలోని మదనాపురం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి పట్టణం: టెక్కలి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ ఏడాది కూడా సింగిల్‌మేజర్ విధానంలో ప్రవేశాలు చేపడతామన్నారు.

దుర్వాసన భరించలేకున్నాం..

నరసన్నపేట మండలం యారబాడు ఐ కాలనీలో ప్రధాన రహదారికి ఉన్న కాలువలో మురుగు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నామని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి కాలువపై మూతలు వేసి అవస్థలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి పాపయ్య వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు.

- న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

మరమ్మతులు లేక మూలకు

కొత్తపేట ఇందిరమ్మకాలనీ తదితర ప్రాంతాలకు తాగునీరు అందించే కుళాయి మరమ్మతులకు చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారుల దృష్టి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ రామిని మాట్లాడుతూ మోటారు, ఇతర లీకులు పరిష్కారానికి మండల పరిషత్తు ద్వారా నుంచి రూ.5 లక్షలు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు.

- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

రక్షణ కంచె ఏర్పాటు చేయరూ..

నందిగాం మండలం పెంటూరులో ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్ద ఎలాంటి రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. ఈ మార్గం అత్యంత రద్దీగా ఉంటోంది. పొరపాటున ఏ వాహనమైనా పక్కకి ఒరిగితే ప్రమాదం ఏర్పడుతుందని, అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి రక్షణ కంచె ఏర్పాటు చేస్తామని విద్యుత్తు శాఖ జేఈ నేతాజీ పేర్కొన్నారు.- న్యూస్‌టుడే, నందిగాం

మూగజీవాల వ్యర్థాలతో అవస్థలు

కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ పంచాయతీలోని 10వ నంబర్ వీధిలో గొర్రెలు, మేకలను జనావాసాల సమీపంలో నిలుపుతుండటంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. సీసీ రహదారిపైనే గొర్రెల మంద ఉంచడంతో రాకపోకలను తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. వాటి నుంచి వచ్చే వ్యర్థాలతో దుర్వాసన వ్యాపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ వసంతకుమారి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

పూడిక నిండింది..

ఎల్ఎన్‌పేట మండలంలో బొత్తాడసింగి పంచాయతీ పరిధి పూశాం గ్రామంలో కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు కోరుతున్నారు. మురుగు నీరు ముందుకు కదలక దోమలకు ఆవాసంగా మారిందని, దీంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో పూడిక తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఉత్తమ సేవలకు సత్కారం

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న టంకాల శివకుమార్

పాతపట్నం, న్యూస్‌టుడే: కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా విలువైన సేవలందించిన పాతపట్నం కేంద్ర నిర్వాహకుడు టంకాల శివకుమార్ గుర్తింపు దక్కింది. బుధవారం సీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో ఎండీ సంజయ్ కుమార్ రాకేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపిక అందుకున్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి

పొన్నుటూరులో దేవాలయాన్ని పరిశీలిస్తున్న సీఐ చింతాడ ప్రసాద్, ఎస్సై అమీర్ అలీ

చేస్తామని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ స్పష్టం చేశారు. మండలంలోని వసప, పొన్నుటూరు, కుంటిభద్ర గ్రామాల్లోని దేవాలయాలను గురువారం ఆయన పరిశీలించారు. అన్ని చోట్లా నిఘా కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. ● అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: దేవాలయాలు, చర్చిల్లో భద్రతను మరింత కట్టుదిట్టం

వరిలో కలుపు నివారణ చేపట్టాలి

అక్కయ్యవలసలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి, ఎత్తురాళ్ల పాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగులో రైతులంతా విధిగా కలుపుని వారణ చేపట్టాలని వ్యవసాయాధికారి గోవిందరావు సూచించారు. అక్కయ్యవలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతు సేవాకేంద్రంలో రైతులకు యూరియా, డీఏపీలను పంపిణీ చేశారు. ఎంపీఈవోలు కల్యాణి, లావణ్య, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ★ ప్రభుత్వం, వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముందస్తు ప్రణాళికలతో రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు లభిస్తున్నాయని మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. తిలారులో రైతులకు ఎరువులను పంపిణీ చేశారు.

వాహనాల రద్దీతో ఇక్కట్లు

పాతపట్నం మేజరు పంచాయతీలో ఉదయం 8 నుంచి 9 గంటల సమయంలో వాహనాల రాకతో ప్రధాన రహదారి రద్దీగా మారుతోంది. స్థానికంగా ఉండే ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను తల్లిదండ్రులు తీసుకొస్తుంటారు. ఆ సమయంలో ట్రావెల్స్ బస్సులతో పాటు ఇతర కళాశాలలు, పాఠశాలల బస్సులు రాకపోకలు చేస్తుండటంతోపాటు విధులకు వెళ్లే ఉద్యోగులతో రహదారిపై అత్యంత రద్దీ నెలకొంటుంది. కొన్ని రోజులుగా ఇదే సమస్య ఎదురవుతున్నా పోలీసు సిబ్బంది రవాణా నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

అమ్మవారికి ముర్రాటలతో చల్లదనం

సారవకోట, న్యూస్‌టుడే: వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ చీడిపూడి గ్రామస్థులు మేళతాళాలతో అమ్మవారికి చల్లదనం చేశారు. దేవుడు కోనేరు గట్టుపై వీరేడు పుట్టకు ఆనుకొని ఉన్న వేపచెట్టుకు ముర్రాటలతో చల్లదనం చేసి మొక్కులు చెల్లించారు.

ఐవీఆర్ఎస్‌పై అవగాహన

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలో పిండ్రువాడలో ఐవీఆర్ఎస్ కాల్స్, ఇంటింట చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు పేర్కొన్నారు. ఈవోపీఆర్డీ డి.గోవిందరావు, కార్యదర్శి ప్రవీణ్, తేజ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ప్రణాళిక అవసరం

టెక్కలి, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే భవిష్యత్తుపై ప్రణాళిక చేసుకోవాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు సమీర్ భవాని భట్ల అన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అమెరికాలో స్థిరపడిన ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, యుగంధర్ పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

పాతపట్నం, న్యూస్‌టుడే: దేశ అభివృద్ధికి ఓటర్లు ఎంతో అవసరమని ఆ దిశగా బీఎల్‌వోలు కృషి చేయాలని పాతపట్నం తహసీల్దార్ వి.ప్రసాదరావు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్లు చేర్పు వంటి అంశాలపై అప్రమత్తత అవసరమన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ

అన్నమయ్య సంకీర్తన

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం శ్రీగిరిపై గురువారం తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీకాకుళానికి చెందిన స్వరాభిషేక సంగీత విద్యాపీఠం నిర్వాహకురాలు కె.వి.ఉమామహేశ్వరరావు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు సంకీర్తన చేశారు.

బంగారు కుటుంబాలను గుర్తించండి

జలుమూరు, నందిగాం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బంగారు కుటుంబాలను గుర్తించి వివరాలను అంతర్జాలంలో పొందుపరచాలని ఎంపీడీవో కె.అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈవోపీఆర్డీ ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ● రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని డీఎల్‌పీవో ఐవీ రమణ కోరారు. నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్‌పట్నాయక్, తహసీల్దారు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపఖజానాధికారిణికి ఉద్యోగోన్నతి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం ఉపఖజానా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉపఖజానా అధికారిణి ఎం.భాగ్యలక్ష్మికి ఉద్యోగోన్నతి కలిగింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఏఏవోగా నియమితులై, శ్రీకాకుళం కార్యాలయానికి బదిలీ అయ్యారు. స్థానిక కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కె.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి గాయత్రి సూచించారు. స్థానిక సమీకృత బాలికల వసతిగృహంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంటగది, మరుగుదొడ్లు, మూత్రశాలల్లో పరిశుభ్రత చర్యలు పాటించాలన్నారు. వసతిగృహ సంక్షేమాధికారిణి విజయలక్ష్మి, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

టెక్కలి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణను విద్యార్థి దశనుంచే బాధ్యతగా తీసుకోవాలని బూరగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిప్రసన్న అన్నారు. పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థిని రమ్య జన్మదిన సందర్భంగా బాలికతో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తీసుకోవాలని సూచించారు.

రుచికరమైన ఆహారం అందించండి

కార్యకర్తలకు సూచనలిస్తున్న పీవో అనురాధ

సారవకోట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం చిన్నారులకు రుచికరమైన భోజనాలు అందించాలని ఐసీడీఎస్ పీవో ఎస్.అనురాధ సూచించారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ భవనంలో నిర్వహించిన ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సెక్టారు పర్యవేక్షకులు సుజాత, సీతారత్నం, పద్మావతి, మనోహరి పాల్గొన్నారు.

దంపతులకు తీవ్ర గాయాలు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మండలంలోని సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి రెయ్యపేట కల్వర్టు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఉదయపురానికి చెందిన సంజీవ్, సరస్వతి వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై రావివలస వెళ్తుండగా రెయ్యపేట వద్ద ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి వాహనం అదుపు బోల్తా పడింది. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరిని స్థానికులు టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంజీవ్ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వేధింపుల నుంచి రక్షణ కల్పించండి

టెక్కలి, న్యూస్‌టుడే : తనపై అధికారులు, మరికొంతమంది కక్షగట్టి వేధిస్తున్నారని సినీ నిర్మాత బలగ ప్రకాశ్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు బొడ్డేపల్లి రామచందర్‌కు ఫిర్యాదు చేశారు. విశాఖపట్నంలో గురువారం ఆయనను కలిసి తన సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. టెక్కలిలో తాను కొనుగోలు చేసుకున్న రెండెకరాల స్థలంపై అన్ని హక్కులు ఉన్నప్పటికీ తరచూ సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ దస్త్రాల్లో సైతం తమ పేరును తొలగిస్తున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రకాశ్ కోరారు.

కూటమితోనే సుపరిపాలన

హిరమండలం, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: హిరమండలం మండలంలో చొర్లంగిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ★ కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ప్రకాశ్ నగర్‌కాలనీలో తెదేపా నాయకులు ఇంటింటికీ కరపత్రాలు పంచారు.

మానసిక ఆరోగ్యం అవసరం

జలుమూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం అవసరమని మానసిక హెల్త్ కౌన్సిలర్ టి.వెంకటరమణ అన్నారు. చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచడం అనే అంశంపై విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో మానసిక హెల్త్ కౌన్సిలర్ ను నియమించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు సేవలందించడమే లక్ష్యం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం ప్రాథమిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా నియమితులైన బండి రవివర్మ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి తదితరలు పాల్గొన్నారు.

బాలియాత్రను రాష్ట్ర పండగగా నిర్వహించాలని వినతి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరుని క్షేత్రంలో నవంబరు 9న జరిగే బాలియాత్ర కార్యక్రమాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాలని కోరుతూ నిర్వహణ కమిటీ సభ్యులు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు కార్యనిర్వాహక సభ్యుడు దువ్వాడ జీవితేశ్వరరావు తెలిపారు. కార్యవర్గ సభ్యులు సర్పంచి టి.సతీష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు కరుకోల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తర్ర బలరాం, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

పోలాకి, న్యూస్‌టుడే: గ్రామాల్లో వీధులు, గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం ఏటా పంచాయతీలకు నిధులు ఇస్తోందని సర్వే రక్షణ గ్రామీణ కేంద్ర బృందం నాయకుడు భాస్కరరావు అన్నారు. పోలాకిలో పాఠశాలలు, ఎస్‌డబ్ల్యూపీసీ బహిరంగ మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేశారు. పంచాయతీ కార్యదర్శి చంద్రరావు తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

కరపత్రాలు పట్టుకుని నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు, కార్యకర్తలు

కొత్తూరు, న్యూస్‌టుడే: కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. బత్తిలిలోని రహదారిలో కల్యాణ మండపం ఆవరణలో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' కరపత్రాలతో గురువారం నిరసన తెలిపారు. కూటమి మ్యానిఫెస్టోతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ తరగతులు

- సొంత భవనాలు లేక విద్యార్థులు, అధ్యాపకుల అవస్థలు
- నందిగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితి ఇదీ

న్యూస్‌టుడే, నందిగాం

పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థి జూనియర్ కళాశాలలో చేరడానికి ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ప్రైవేటు కళాశాలల్లో భారీ ఫీజులతో చెల్లించలేని వారు ప్రభుత్వ విద్యాలయాల్లో చేరాలనుకుంటారు. అయితే నందిగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. తరగతి గదులు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉన్న మిగులు గదుల్లో అధ్యాపకులు పాఠాలు బోధిస్తున్నారు.

అచ్చెన్న చొరవతో

నందిగాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదని పత్రికలు కోడై కూస్తే 2018లో అప్పటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. అప్పటికప్పుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న మిగులు భవనాల్లో ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించారు. కళాశాలను అభివృద్ధి చేస్తారనే సమయంలో ప్రభుత్వం మారింది. గత ఐదేళ్లుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు చాలీచాలని గదుల్లో ఇబ్బంది పడుతున్నారు.

నందిగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాల్లో ఏర్పాటుచేసిన జూనియర్ కళాశాల

సమస్యలు ఇవీ..

కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయి. రెండేళ్లకు కలిపి మొత్తం 74 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి బోధించడానికి ముగ్గురు కాంట్రాక్టు, 8 మంది అతిథి అధ్యాపకులు ఉన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించే సౌకర్యం లేదు. ఇతర కళాశాలల నుంచి ల్యాబ్ పరికరాలను అద్దెకు తీసుకొచ్చి సాధన చేయిస్తున్నారు. కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్ లేక ఇన్‌ఛార్జిగా అదే హోదాలో ఓ అధ్యాపకుడు వ్యవహరిస్తున్నారు.

ల్యాబ్ సౌకర్యం కల్పించాలి

పాఠం విన్నాక ప్రయోగాశాలలోకి వెళ్లి దాన్ని నివృత్తి చేసుకుందామంటే ల్యాబ్ లేదు. మూడు నెలలకోమారు ఇతర కళాశాలల నుంచి పరికరాలు తెప్పించి బోధన చేస్తున్నారు. ఆ ప్రభావం మార్కులపై పడుతోంది. - నొడగల శాంతి, ద్వితీయ బైపీసీ

అధ్యాపకుల సహకారంతో

కళాశాలలో ల్యాబ్, సౌకర్యం, తరగతి గదులు లేకపోవడం వాస్తవమే. అధ్యాపకుల చక్కటి బోధన సాగుస్తుండటంతో సౌకర్యలేమి ఉన్నప్పటికీ తల్లిదండ్రులు వారి పిల్లలను కళాశాలలో చేర్పిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నూతన భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. -ఎం.కృష్ణమోహన్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఆర్థిక సాయం అందజేత

జలుమూరు: మండలంలోని పెద్దదూగాం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు గోపినాథ షణ్ముఖరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నరసన్నపేట గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూర్మారావు ఆధ్వర్యంలో సభ్యులంతా బాధితుడికి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాలుగు మండలాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

పొందూరు ప్రాథమిక పాఠశాల-I ఆవరణలో బృంద సభ్యులు

పారిశుద్ధ్య పనుల పరిశీలన

పొందూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిధులతో పంచాయతీల్లో, ప్రధానంగా మేజర్ పంచాయతీల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను గురువారం కేంద్ర స్వచ్ఛపర్యవేక్షణ గ్రామీణ సర్వే బృందం పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు అందిస్తున్న సాధారణ నిధులను పారిశుద్ధ్య పనులకు ఏవిధంగా వినియోగిస్తున్నది ఆరా తీసింది.

తెరపై ఈనాడు

● కిన్నెర : కొత్తపల్లిలో ఒకప్పుడు..● కీర్తన : ఓ భామ..అయ్యో రామ..● కీర్తిక : 3బీహెచ్‌కే ● మారుతి : ఏం మాయ చేశావే ● సూర్యమహల్: కన్నప్ప ● ఎస్వీసీ (రామలక్ష్మణ): మై బేబీ ● సన్‌మాక్స్: సూర్య సన్నాఫ్ కృష్ణన్ ● సరస్వతి : జూనియర్ –న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ఘర్షణలో అన్నదమ్ములకు గాయాలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం గ్రామానికి చెందిన ఉంకిలి గణేష్ అప్పన్న అన్నదమ్ములు. బుధవారం స్థల వివాదం కారణంగా వీరి మధ్య ఘర్షణ జరగ్గా.. పరస్పరం దాడి చేసుకున్నారు. గాయపడిన గణేష్ శ్రీకాకుళం సర్వజనాసుపత్రి చేరగా.. ఎంఎల్‌సీ నమోదైంది. అనంతరం ఇద్దరి ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రాము తెలిపారు.

రూ.30 కోట్ల వరకు రుణాలు అందించాం

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)ద్వారా మండలంలో రైతులకు రూ.30 కోట్ల వరకు వివిధ రకాల రుణాలు అందించామని పొందూరు పీఏసీఎస్ అధ్యక్షుడు వండాన మురళీ, డైరెక్టర్లు కె.వెంకటరమణ, దుంపల సత్యం, సీఈవో పాపినాయుడు అన్నారు. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రుణాలు కావాల్సిన ఖరీఫ్ రైతులు వన్‌బీ, పాసుపుస్తకం, ఆధార్‌కార్డు నకలుతో రావాలని కోరారు. పొందూరు పీఏసీఎస్ పరిధిలో 10వేల మంది రైతులు ఉండగా 5వేల మంది రైతులకు వ్యవసాయ, దీర్ఘకాలి రుణాలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సీహెచ్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఏసీఎస్ కమిటీ సభ్యులు

తీగల తొలగింపు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: తహసీల్దారు కార్యాలయం ప్రధాన రహదారిలో విద్యుత్తు తీగలపై లతలు అల్లుకోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈనాడులో బుధవారం తీగలు తొలగించరూ..! అనే శీర్షికతో కథనం ప్రచురించగా అధికారులు స్పందించి లతలు తొలగించారు.

గొయ్యికి మోక్షం

స్పందనకు వందనం

లావేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి సుభద్రాపురం కూడలి మధ్యలో పెద్దగొయ్యి ఏర్పడటంతో జూన్ 17న 'ఆదమరిస్తే అంతే' శీర్షికన ప్రచురితమైన కథనానికి హైవే, రహదారులు భవనాలు శాఖ అధికారులు స్పందించి గొయ్యి పూడ్చే పనులు గురువారం ప్రారంభించారు.

తూకంలో తేడా వస్తే చర్యలు

కాటాను పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రత్యూష

జి.సిగడాం, న్యూస్‌టుడే: రేషన్ డిపో డీలర్లకు అందించే బియ్యంలో తరుగు లేకుండా చూడాలని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష అన్నారు. గురువారం జి.సిగడాం పౌర సరఫరాల గిడ్డంగిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం నిల్వలను, బియ్యం కాటాపై వేసిన తీరును పరిశీలించారు. బియ్యం లబ్ధిదారులకు అందలేదని ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మెట్టవలస కూడలి వద్ద దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయానికి దుకాణ అనుమతులు కోసం దరఖాస్తుచేయడంతో స్థలాన్ని పరిశీలించారు.

నిలిచిన పనులు.. ప్రజలకు ఇక్కట్లు

మధ్యలో ఆగిపోయిన రోడ్ల నిర్మాణం

మెటల్‌వేసి వదిలేసిన రణస్థలం తహసీల్దారు కార్యాలయం నుంచి వేణుగోపాలపురానికి వెళ్లే రోడ్డు

లావేరు, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఎక్కడికక్కడ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. తుది దశకు చేరుకున్న తరుణంలో బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. దీంతో సగం వేసి రోడ్లపై అవస్థల ప్రయాణం చేస్తున్నారు. 7 నెలలుగా ఇదే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

నియోజకవర్గంలో రోడ్ల మంజూరు ఇలా..

★ లావేరు మండల పరిధిలో 11 రోడ్లు మంజూరు కాగా 3 చోట్ల పనులు ప్రారంభించలేదు. మిగిలిన చోట్ల 80 శాతం పూర్తయ్యాయి. రణస్థలం తహసీల్దారు కార్యాలయం నుంచి వేణుగోపాలపురం ఇతర గ్రామాలకు వెళ్లే రహదారికి మెటల్ వేసి వదిలేయడంతో రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బుడుమూరు నుంచి కందిపేట, కళింగపేట తదితర గ్రామాల రహదారుల పరిస్థితి అలాగే ఉంది. ★ రణస్థలం మండలంలో 5 రహదారులు మంజూరుకాగా పనులు మొదలైనా.. పూర్తి కాలేదు. కమ్మసిగడాం కూడలి నుంచి దేవరపల్లి వరకు బీటీ నిర్మాణానికి చదును చేసి మెటల్ వేసి వదిలేశారు. ఇటీవలే కురుస్తున్న వర్షాలకు రహదారి ఎక్కడికక్కడ పెద్దగోతులు ఏర్పాడి అధ్వానంగా మారింది. ★ జి.సిగడాం మండలంలో 7 రహదారులకు అనుమతి లభించగా రెండు రోడ్లు పూర్తయి.. మిగతావి మెటల్, క్రషర్‌మట్టి వేసి వదిలేశారు.

★ ఎచ్చెర్ల మండలం పరిధిలోని పొన్నాడ పంచాయతీలోని మెగా టూరిజం పార్కు నుంచి వెంకన్నగారిపేట మీదుగా బాలభారతి కూడలి వరకు 900 మీటర్ల పొడవునా రూ.కోటితో బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పనులు జరగాల్సి ఉంది. బిల్లుల మంజూరుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారుల ద్వారా నివేదికలు పంపించారు. ప్రక్రియ పూర్తయి సొమ్ము వచ్చిన వెంటనే రోడ్ల పనులు పూర్తవుతాయని ఎచ్చెర్ల డివిజన్ పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ శ్రీరాములు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. బాలకృష్ణ, -స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేపడతాం. -ఉమామహేశ్వరావు, రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్

సమస్య: బీఆర్‌నగర్ భూములు 22ఏలో ఉండటంతో నిషేధిత భూములుగా చూపుతున్నాయి, దీంతో ఇబ్బందులు పడుతున్నాం. రాజారావు, -స్థానికుడు

సమాధానం: ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటాం. -రాంబాబు, తహసీల్దారు, ఆమదాలవలస

సమస్య: పాత ఆమదాలవలసలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. -రమాదేవి, స్థానికురాలు

సమాధానం: సమస్య పరిష్కరిస్తాం. -టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

సమస్య: పారిశ్రామిక వాడలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -శరత్, స్థానికుడు

సమాధానం: వెలిగేందుకు చర్యలు తీసుకుంటాం. -జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

-న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం,

ఎరువులు అందక రైతుల అసహనం

పి.రామన్నపేట వద్ద ఎరువుల కోసం వేచిచూస్తున్న రైతులు

బూర్జ, న్యూస్‌టుడే : బూర్జ మండలంలో గురువారం పి.రామన్నపేటలో చేపట్టే ఎరువుల పంపిణీలో గందరగోళం నెలకొంది. లక్కుపురం, పాలవలస పంచాయతీల పరిధిలో రైతులు యూరియా నిల్వ చేసిన గోపాలమిత్ర భవనం వద్దకు ఉదయం ఎనిమిది గంటల నుంచి పది సమయం మధ్యలో చేరుకున్నారు. ఎరువు పంపిణీ చేసేందుకు వీఏఏ హేమలత హాజరై 200 బస్తాల యూరియా మాత్రమే అందుబాటులో ఉందని, రైస్ కార్డు ఉన్నవారికే ఒక్కొక్కటి చొప్పున అందిస్తామన్నారు. దీంతో మిగతా వారి పరిస్థితి ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎం.ప్రవళ్లిక సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పంపిణీ చేపట్టారు. అందని వారు అసహనం వ్యక్తం చేశారు. ఏవో ఉషతో వద్ద విషయం ప్రస్తావించగా ప్రతి రైతుకు ఎరువు అందిస్తామన్నారు.

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయండి

పొందూరు పట్టణంలో రాజాం-శ్రీకాకుళం వెళ్లే ప్రధాన రహదారిలో సిస్టమ్ కళాశాల వద్ద వేగ నిరోధకాలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. కళాశాల వద్ద విద్యార్థుల సంచారం ఉండటంతో వేగ నిరోధకాలు ఏర్పాటుచేయాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ పీటీరావు వద్ద ప్రస్తావించగా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, పొందూరు

దిగువకు నీరు వెళ్లేదెలా..?

ఆమదాలవలస మండలం చెవ్వాకులపేట వద్ద పురుషోత్తపురం-నైర కాలువలో పనికిరాని మొక్కలు తొలగించాలని రైతులు కోరుతున్నారు. దీనివల్ల దిగువ ప్రాంతాలకు నీరు అందడం లేదన్నారు. సమస్య పరిష్కరిస్తే సుమారు 4 వేల ఎకరాలకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. మొక్కలు తొలగిస్తామని ఎమ్మెల్యే రవి కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

నిత్యం వెలుగుతోంది.. పాడవుతోంది..!



జి.సిగడాం మండల కేంద్రంలో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో పాడైపోతున్నాయని స్థానికులు తెలిపారు. అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

వ్యర్థాలతో అవస్థలు

శ్రీకాకుళం నగరం చంపాగల్లి వీధిలో పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా చేపట్టలేదు. స్థానికులు పాఠశాల ప్రహరీ సమీపంలోని రహదారిపై వ్యర్థాలు వేస్తున్నారు. వాటిని సైతం రోజుల తరబడి అలాగే వదిలేయడంతో దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

అల్లుకున్న నిర్లక్ష్యం



ఎచ్చెర్ల మండలం పరీదుపేట పంచాయతీలోని కొయిరాళ్ల సమీపంలో గ్రామానికి వెళ్లే రహదారికి ఆనుకొని ఉన్న విద్యుత్తు స్తంభానికి పనికిరాని మొక్కలు అల్లుకున్నాయి. దీంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యుత్తుశాఖ ఏఈ హరికృష్ణ దృష్టికి న్యూస్‌టుడే తీసుకెళ్లగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, ఎచ్చెర్ల(కొయిరాళ్ల)

రూ.72.29 లక్షలతో పనులు

లావేరు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి గురువారం సామాజిక తనిఖీ ఎస్పీఆర్పీ బి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 2024-25 ఏడాదిలో రూ.72.29 లక్షలతో వివిధ రకాల పనులు చేపట్టినట్లు తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

జి.సిగడాం, ఆమదాలవలస గ్రామీణం,న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం పరిధిలోని గొబ్బూరు, అద్దేపల్లిపేట, చెట్టుపొదిలం, మదుపాం, వెలగాడ, చంద్రయ్యపేట, దేవరవలస, ఎస్.పి.ఆర్.పురం తదితర గ్రామాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఈఈ పి.యోగేశ్వరరావు తెలిపారు. ★ ఆమదాలవలస మండలంలోని తొగరాం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. తొగ్గవలస ఫీడర్ పరిధిలో చెవ్వాకులపేట, జీకేవలస, కొత్తవలస, పాతూరు, ఎస్సివాడ, కొరపాం, సేనేపేట తదితర గ్రామాలకు సరఫరా నిలిచిపోనుందన్నారు.

సచివాలయ ఉద్యోగి అదృశ్యం

ఆమదాలవలస పట్టణం: ఆమదాలవలస మండలంలోని సచివాలయ ఉద్యోగి బుధవారం నుంచి కనిపించడం లేదని తల్లి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంటి నుంచి విధులకు బయల్దేరి తిరిగి రాలేదన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

పారదర్శకంగా సేవలు

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలో పీఏసీఎస్ సీఈవో బి.జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఛైర్మన్‌గా బగాది శ్రీరామమూర్తి నాయుడు, సభ్యులుగా దేవాడ శ్రీనివాసరావు, ఉట్టి లక్ష్మణరావులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు ఏ.రామకృష్ణులు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీ

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్ బెండి దశరథరావు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఎరువులను గురువారం రైతులకు పంపిణీ చేశారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు.

డ్రోన్‌తో పిచికారీ

బూర్జ, న్యూస్‌టుడే : రైతులు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం సాగు చేయడంతో తక్కువ ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందని ఉప్పినివలస వ్యవసాయ విస్తరణ అధికారి దిలీప్ అన్నారు. గురువారం సింగన్నపాలెం వద్ద రైతు మనోజ్ పొలంలో డ్రోన్ సాయంతో పిచికారీ చేశారు.

అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన

పతివాడపాలెంలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే : అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గురువారం రాత్రి పతివాడపాలెంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

సరుబుజ్జిలి, లావేరు, న్యూస్‌టుడే: వైకాపా కార్యకర్తలు గ్రామస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. కూటమి అవినీతి, అక్రమాలను బయటకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ★ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీను నెరవేర్చాలని వైకాపా మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు అన్నారు. గురువారం లావేరు మండలం శిరికిశెట్టిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆర్థిక సాయం అందజేత

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థిని జోషిత ప్రియకు రూ.10 వేలు నగదు, పుస్తకాలను అందజేశారు. శ్రీకాకుళం నగరంలోని క్లబ్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు హారికా ప్రసాద్, అధ్యక్షుడు డా. మేడిశెట్టి సత్యస్వరూప్, డా.కృష్ణమోహన్, పూర్వ జోన్ ఛైర్మన్ కరణం శోభారాణి పాల్గొన్నారు.

రహదారి బురదమయం.. రణస్థలం మండలంలోని బండిపాలెం రహదారి నుంచి నగరప్పాలెం వెళ్లే రహదారి బురదమయంగా మారడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. చినుకుపడితే చిత్తడిగా మారుతోందని వాపోతున్నారు. రోడ్డు కోరుతున్నారు. పంచాయతీరాజ్ ఏఈ అప్పన్న వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపుతామన్నారు. –న్యూస్‌టుడే, రణస్థలం

విద్యార్థులకు పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ఓ కల్యాణ మండపంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆగస్టు 17న పొన్నాడ ఇస్కాన్ మందిరంలో విజేతలకు బహుమతులు అందజేస్తారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గార(వత్సవలస), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గార మండలం వత్సవలస పంచాయతీ శ్రీరాంవానిపేట, కుత్తుమునివానిపేట, పేర్లవానిపేట, మొగదాలపాడు గ్రామాల్లో తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణతో కలిసి గురువారం ఆయన పర్యటించారు.

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్, కలమట

సచివాలయ ఉద్యోగుల చేతివాటం

లారీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం బాణాం గ్రామ పంచాయతీ పరిధిలో ఎరువులను నల్ల మార్కెట్‌లో విక్రయించడంపై బాణాం రైతులు ఆందోళన చేశారు. గురువారం సాయంత్రం లారీతో ఎరువులు సచివాలయానికి రావాల్సి ఉండగా గ్రామ సమీపంలో మూడు మర్రి చెట్లు వద్ద లారీని నిలుపుదల చేసిన సచివాలయ సిబ్బంది 80 ఎరువు బస్తాలను బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించారు. ఇది తెలుసుకున్న బాణాం రైతులు లారీ ముందు ధర్నా చేపట్టారు. గ్రామపెద్దలు సంఘటన స్థలం వద్దకు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే విక్రయం చేసిన 80 ఎరువు బస్తాలను వెనక్కి తెప్పించి సచివాలయంలో మొత్తం 444 ఎరువు బస్తాలను నిల్వ చేయించారు. శుక్రవారం రైతులకు వీటిని అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

బహిరంగ ఖండన

నా క్లైంట్ అయిన శ్రీకాకుళం జిల్లా, టౌన్, ఫాజుల్ బేగ్ పేట, కోమటి వీధి నివాసం శిల్లా చిట్టి నాగ విశ్వేశ్వర రావు గారి భార్య శిల్లా జయంతి కుమారి ఇచ్చిన భోగట్టా పైని డిటో జిల్లా గ్రామ కాపురస్తులు శిల్లా లేటు రామారావు గారి కుమారులు అయిన శిల్లా నాగ కోటేశ్వర రావు మరియు శిల్లా వెంకట నాగ భానోజి రావులు, శ్రీ భరాటం హరినారాయణ, అడ్వకేట్, శ్రీకాకుళం వారి ద్వారా తే. 02-07-2025 దిన ఈనాడు శ్రీకాకుళం జిల్లా అడిషన్ పేపర్ ద్వారా ఇచ్చిన బహిరంగ ప్రకటనకు ఖండన,

పై తే. 02-07-2025 దిన ఈనాడు శ్రీకాకుళం జిల్లా అడిషన్ బహిరంగ ప్రకటన ద్వారా చూపించిన షెడ్యులు దాఖలా ఆస్థి మొదటిగా నా క్లైంట్ మామగారైనటువంటి శిల్లా రామారావు S/o. కోటేశం గార్కి స్వార్జితంగా దఖలుపడి వారి పేరునే క్రియ దస్తావేజు కలిగి వారియొక్క స్వంత ఆస్థి అయివున్నది. సదరు ఆస్థి ఉమ్మడి మరియు అవిభక్త ఆస్థి యెంత మాత్రం కాదు, అది శిల్లా రామారావు గారి స్వార్జితపు ఆస్థి దానిపై వారి ఒక్కరికే హక్కు అనుభవము కలదు. కావున సదరు శిల్లా రామారావు గారు సదరు ఆస్తిని నా క్లైంట్ పేరున తే 29-04-2016 దిన ఒక రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్మెంట్ దస్తావేజును వ్రాయించి నా క్లైంట్‌కు స్వాధీన పరచినాడు. అది లగాయతు సదరు ఆస్థి నా క్లైంట్ యొక్క హక్కు అనుభవంలోనే కలదు. ఈ విషయములు అన్నీ శిల్లా నాగ కోటేశ్వర రావు మరియు శిల్లా వెంకట నాగభానోజి రావులు మరియు యావత్తు ప్రజానీకమునకు తెలుసును. కావున పై తే. 02-07-2025 దిన బహిరంగ ప్రకటనలో ఉదహరించిన ప్రకారం పై శిల్లా నాగ కోటేశ్వర రావు S/o. లేటు రామారావు మరియు అతని సోదరుడు అయిన శిల్లా వెంకట నాగ భానోజి రావు లుకు గాని ఇతరులు ఎవ్వరికి గాని సదరు ఆస్థిపై ఏవిధమైన హక్కులు సంబంధములు లేవు అని ఈ ఖండన ప్రకటన మూలకంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున పైన తెలిపిన తే. 02-07-2025 దిన బహిరంగ ప్రకటన లోని యావత్తు అంశములు నిజమైనవి మరియు చెల్లదగినవి కావు. కేవలం నా క్లైంట్‌కు నష్ట పరచే ఉద్దేశ్యంతో పూర్తిగా కల్పితములు మరియు దురుద్దేశంతో కూడినవి ఇందుకు ఉల్లంఘించిన యెడల చట్టరీత్యా తగు చర్య తీసుకొనబడునని ఈ ఖండన ద్వారా తెలియజేడమైనది.

శ్రీకాకుళం
తే. 17-07-2025ది

ఎన్.వి. శేషగిరి రావు
అడ్వకేట్, డో.నెం. 3-8-66, ఇప్పిలి వీధి, శ్రీకాకుళం. Cell No. 9440069414

ఆమదాలవలస పట్టణం: గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు, సంఘనాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం నగరం, ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షుడు ఎ.గణేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పొరుగు సేవల కార్మికులకు పనికి తగిన వేతనం చెల్లించాలన్నారు.

★ కార్మికుల హక్కులు కాలరాస్తే ఊరుకోబోమని కార్మిక సంఘం నాయకుడు సంతోష్ అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహం నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవనోపాధి, ఆరోగ్య భద్రత, జీవిత బీమా, కుటుంబ రక్షణ వంటి డిమాండ్లను తీర్చాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ టి.రవికి వినతి పత్రాన్ని అందించారు.

వినతి పత్రం అందజేత

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కోర్టు ద్వారానే ఆదేశాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను జిల్లా దళిత సంఘాల ఐకాస నాయకులు కంఠ వేణు, తైక్వాండో శ్రీను కోరారు. విశాఖపట్నంలో గురువారం ఆయనను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

చంద్రబాబు హయాంలో సంక్షేమం

.. ఆమదాలవలస పట్టణం, : కృష్ణాపురం పీఏసీఎస్ అధ్యక్షురాలిగఎన్నికైన శిమ్మ మాధవి ప్రమాణ స్వీకారం గురువారం స్థానిక ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగింది. ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి కూన పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.

ముదిరితే ముప్పే..!

పాడి పశువులపై తీవ్ర ప్రభావం చూపుతున్న ముద్ద చర్మ వ్యాధి

–న్యూస్‌టుడే, గార

కాలానుగుణ వ్యాధులు ప్రతి జీవికి వ్యాపిస్తాయి. పాడి పశువులకు ఈ సమయంలో ముద్ద చర్మ వ్యాధి తీవ్ర ప్రభావం చూపుతోంది. దోమలు, ఈగలు, పేలు వంటి వెక్టార్స్ ద్వారా వ్యాపించే అంటు వ్యాధి. కలుషితమైన మేత, నీరు ద్వారా, కృత్రిమ గర్భదారణ సమయంలో వ్యాధి సోకిన పశువుల వీర్యం వాడటం వల్ల కూడా వ్యాపిస్తుంది. దీనిపై పాడి రైతులు పశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు.

పాడి పశువుల వివరాలిలా..

మండలం	ఆవులు	గేదెలు
గార	21,308	1.371
శ్రీకాకుళం గ్రామీణం	16,855	2,813

లక్షణాలు ఇవి..

2-3 రోజులు తేలికపాటి జ్వరంతో మొదలై శరీరం అంతటా చర్మంపై గట్టి, గుండ్రటి చర్మపు ముద్దలు ఏర్పడతాయి. అవి 2 నుంచి 5 సెం.మీ. వ్యాసం వరకు వ్యాపించడమే కాకుండా కండరాల వరకు విస్తరించే ప్రమాదముంది. నోరు, గొంతు, శ్వాస మార్గంలో పుండ్లు లేదా గాయాలు, అవయవాల వాపు, గర్భస్రావం వంటి లక్షణాలు చూడొచ్చు. వ్యాధి సోకిన పశువులు తరచుగా 2, 3 వారాలు వ్యవధిలో కోలుకున్నప్పటికీ చాలా వారాలపాటు పాలిచ్చే పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుంది. ప్రస్తుత పరిస్థితిలో వ్యాధి సోకిన పశువుల్లో మరణాల రేటు అధికంగా ఉండటంతో ముందస్తు చర్యగా వైద్యాధికారులు ముద్ద చర్మం టీకాలు వేస్తున్నారు.

అచ్చెన్నపాలెంలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారులు

మూడు నెలలు దాటితే వేయించాలి

సకాలంలో టీకా వేయడంతో వ్యాధి సోకకుండా నివారించడంతోపాటు పాల ఉత్పత్తిపై ప్రభావం పడదు. 3 మాసాలు దాటిన ప్రతి దూడకు ఈ టీకాలు వేయించాలి. ఈ నెల 11 నుంచి సచివాలయాల పరిధిలో వైద్యాధికారులు పశువులకు టీకాలు వేస్తున్నారు.

– డా. బాలకృష్ణ, ఎ.డి. పశుసంవర్ధకశాఖ, గార

చతుర్థ వర్ధంతి

మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మానవతా మూర్తిగా అందరి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన మీరు దైవ సన్నిధి చేరి 4 సంవత్సరములు గడిచినను మీ మధురస్మృతులు మా మదిలో ఎన్నటికీ పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: శ్రీమతి జయలక్ష్మి
కుమారుడు - కోడలు: పి. సురేష్ - శ్రీదివ్య
కుమార్తెలు - అల్లుళ్లు: బారాటం సరిత - BVSN మూర్తి
మనుమలు/మనుమరాళ్లు: పి. శ్యామ్, పి. రోహన్, యస్. వినోద్‌కృష్ణ, పి. రోషిణి-పవన్, బి. గాయత్రి, బి. మిత్రానంద్

కీ.శే. పొట్నూరు అమ్మన్నశెట్టి గారు
(ప్రొ: NSR రెసిడెన్సీ)
జననం: 18-3-1950 నిర్యాణం: 18-7-2021

NSR రెసిడెన్సీ
పాలకొండ రోడ్, డే & నైట్ జం., శ్రీకాకుళం

(c) eenadu

సీఎం కప్ పోటీలకు పేర్ల నమోదు ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కప్-2025 క్రీడా పోటీలకు పేర్ల నమోదును ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గురువారం ప్రారంభించారు. ఈ పోటీలకు అందించే బహుమతి మొత్తం రూ. 37 కోట్లు. రాష్ట్రంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులు, దివ్యాంగులు, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనేలా ముఖ్యమంత్రి కప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నుంచి పోటీలు అన్ని జిల్లాలు, మండల స్థాయిలో జరగనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 8న ప్రారంభమై సెప్టెంబరు 12న ముగియనున్నాయి. 5 విభాగాల్లో పురుషులు, స్త్రీలు పాల్గొనేలా సిద్ధం చేశారు. జిల్లా స్థాయిలో 25 రకాల పోటీలు, మండల స్థాయిలో 7 రకాలు, రాష్ట్ర స్థాయిలో 37 రకాల పోటీలు జరగనున్నాయి. ఆసక్తి ఉన్నవారు తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ వెబ్‌సైట్ http://mtrophy.sdat.in, http:///sdat.tn ద్వారా నమోదు చేసుకుని పాల్గొనవచ్చు. చివరి తేదీ ఆగస్టు 16. మరిన్ని వివరాలకు 9514000777 అనే నెంబర్‌ను కూడా సంప్రదించవచ్చు. పోటీలకు పేర్ల నమోదు ప్రారంభ కార్యక్రమంలో యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి శాఖ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు

ఆనకట్టల నిర్వహణపై దృష్టి సారించండి: రామదాస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తైలాపురంలోని తన గదిలో ఫోన్ ట్యాంపరింగ్ పరికరాన్ని ఎవరు ఉంచారో మరో రెండు రోజుల్లో తెలుస్తుందని, పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆనకట్టల నిర్వహణ సక్రమంగా లేకపోతే వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రభుత్వం వెంటనే వాటిపై దృష్టి సారించాలన్నారు. వర్షాలు మొదలయ్యేలోపు దెబ్బతిన్న జలవనరుల షట్టర్లను బాగు చేయాలని కోరారు. అజిత్‌కుమార్ లాకప్‌డెత్ కేసులో పోలీసుశాఖ చర్యలు, న్యాయవ్యవస్థ పనితీరు సంతృప్తిగా లేవన్నారు. చెన్నై పోలీస్‌శాఖను న్యాయమూర్తి కూడా హెచ్చరించారని పేర్కొన్నారు.

కడలూరులో రైలు ప్రమాదం ఎలా జరిగింది?

జాతీయ మానవ హక్కుల కమిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: కడలూరులో పాఠశాల వ్యాన్‌ను రైలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన వ్యవహారమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరులు నివేదిక దాఖలు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణకు తీసుకుంది. అనంతరం ఈ విషయమై గురువారం జారీచేసిన ఉత్తర్వుల్లో ..సంఘటన జరిగిన ప్రాంతంలో సబ్‌వే ఏర్పాటుకు అనుమతి ఇచ్చినా జిల్లా కలెక్టరు ఆమోదం ఇవ్వకపోవడంతో గత ఏడాదిగా పనులు జరగలేదని తెలుస్తోందని పేర్కొంది. ప్రమాదానికి సంబంధించి రెండు వారాల్లో నివేదిక దాఖలు చేయాలని రైల్వే బోర్డు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఉత్తర్వులు ఇచ్చింది.

సభ్యత్వ నమోదు పెంచండి

చెన్నై, న్యూస్‌టుడే: 'ఓరణియిల్ తమిళ్‌నాడు' సభ్యత్వ నమోదును పెంచాలంటూ డీఎంకే కార్యదర్శులకు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పార్టీ జిల్లా కార్యదర్శులతో స్టాలిన్ గురువారం సమావేశమయ్యారు. పార్టీ ప్రధానకార్యదర్శి దురైమురుగన్, కోశాధికారి ఎంపీ టీఆర్ బాలు, ముఖ్యకార్యదర్శి కేఎన్ నెహ్రూ, యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్, ఉప ప్రధానకార్యదర్శులు పెరియసామి, తిరుచ్చి శివ, రాజా, అందియూర్ సెల్వరాజ్, కనిమొళి, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి తదితరులూ పాల్గొన్నారు. స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో.. తన భర్త వేరొక పార్టీలో శాఖ కార్యదర్శిగా ఉన్నారని, ఆయన మినహా ఇంట్లోని అందరూ డీఎంకేలో చేరుతున్నట్లు ఒకరు వెల్లడించిన ఘటన కరూర్ జిల్లాలో చోటుచేసుకుందన్నారు. రాష్ట్ర భావోద్వేగమై పార్టీలో సభ్యత్వ నమోదు పెంచాలంటూ జిల్లా కార్యదర్శుల సమావేశంలో పిలుపునిచ్చానని తెలిపారు.

మాట్లాడుతున్న స్టాలిన్

ప్రత్యర్థులే మిత్రులు!

◆ కొత్త సమీకరణాల్లో ప్రతిపక్షాలు ◆ డీఎంకేను దెబ్బతీసేందుకు వ్యూహం

◆ సెల్వ పెరుంతగై ◆ తిరుమావళవన్ ◆ షణ్ముగం ◆ ముత్తరసన్

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికార పార్టీని బలహీనపరచి పైచేయి సాధించడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. డీఎంకే కూటమిలోని పార్టీలను ఆహ్వానించడం ద్వారా అధికార పార్టీని దెబ్బతీయొచ్చని, తమను మరింత బలోపేతం చేసుకోవచ్చని భావిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే, టీవీకేలు ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టాయి. 2026 శాసనసభ ఎన్నికలే లక్ష్యంగా డీఎంకే, అన్నాడీఎంకే, టీవీకే, నామ్ తమిళర్ కట్చి తదితర పార్టీలతో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. ఎన్నికల్లో బలోపేతమయ్యేందుకు పలు పార్టీలు సభ్యత్వ నమోదు చేపట్టాయి.

డీఎంకే మిత్రపక్షాలే లక్ష్యం

డీఎంకే నాయకత్వంలో 2019 లోక్‌సభ ఎన్నికలు దృష్ట్యా ఏర్పడిన కూటమి ఆ తర్వాత జరిగిన పురపాలక సంస్థలు, శాసనసభ, ఉప ఎన్నికల్లోనూ సత్తా చాటింది. కూటమి పార్టీల ఐక్యత, బలమే విజయానికి బాటలు వేసింది. వచ్చే శాసనసభ ఎన్నికల్లోనూ ఇదే కూటమితో బరిలోకి దిగి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని స్టాలిన్ బలంగా నిర్ణయించుకున్నారు. ఆ ఆశలపై నీళ్లు చల్లి రాజకీయ లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. డీఎంకే కూటమి నుంచి ప్రధాన పార్టీలను బయటకు తీసుకురావాలని పావులు కదుపుతున్నాయి. బయటికొచ్చిన పార్టీలకు ఎర్రతివాచీ పరచి తమ కూటమిని మరింత బలోపేతం చేయాలని చూస్తున్నాయి. ఇప్పటికే డీఎంకే కూటమిలోని వీసీకే, కాంగ్రెస్,

వీసీకే, కమ్యూనిస్టుల మహానాడుకు అనుమతివ్వడానికి డీఎంకే ప్రభుత్వం నిరాకరిస్తోందని, అవమానపడి డీఎంకే కూటమిలో ఉండటం అవసరమా అంటూ ఎడప్పాడి పళనిసామి కడలూర్ జిల్లా చిదంబరంలో బుధవారం మాట్లాడారు. తమ పార్టీ కూటమిలో చేరే పార్టీలకు ఎర్రతివాచీ పరుస్తోందని తెలిపారు. తద్వారా వీసీకే, కమ్యూనిస్టు పార్టీలను తమ కూటమిలోకి ఆహ్వానించారు. వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ గురువారం

ఆహ్వానంపై తిరస్కరణ

మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు ద్వారా డీఎంకే కూటమిలో చిచ్చు పెట్టాలని భావిస్తున్నారని తెలిపారు. తక్కువ సీట్లు తీసుకున్నారని తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు అడ్రస్ లేకుండా పోయారని విమర్శించిన ఎడప్పాడి పళనిసామి ఇప్పుడు తమను కూటమికి ఆహ్వానిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన పరిచేది ఎర్రతివాచీ కాదని, కుట్రపూరితమైన వల అని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఊబిలో చిక్కుకుని అన్నాడీఎంకే బయటకు రాలేకపోతోందని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్ స్పందిస్తూ... ఎడప్పాడి పళనిసామి ఆహ్వానం హాస్యాస్పదమని తెలిపారు. భాజపా పరచిన రక్త తివాచీలో ఎడప్పాడి పళనిసామి పయనిస్తున్నారని విమర్శించారు.

కూటమి పార్టీలను కాపాడుకునే యత్నం

ప్రతిపక్షాల వ్యూహాలతో డీఎంకే కూటమి నాయకత్వంలో ఉలికిపాటు మొదలైంది. ఏమాత్రం ఏమరుపాటుతో ఉన్నా తమ కూటమికి బీటలు వారడం ఖాయమని భావిస్తోంది. మిత్రపక్షాలను కూటమి నుంచి బయటకు వెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నిస్తోంది. మిత్రపక్షాల్లో అసంతృప్తి, నిరాశ నిస్పృహలు గూడు కట్టుకోకుండా జాగ్రత్త పడుతోంది. మతవాదానికి వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడానికి లౌకికవాద పార్టీలు కలిసి కట్టుగా ఉండాలంటూ డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ హితవు పలుకుతున్నారు.

కమ్యూనిస్టులు తదితర పార్టీలతో మంతనాలు జరిపాయి. ఆంధ్రప్రదేశ్ ఫార్ములాను తెరపైకి తీసుకొచ్చి అవసరమైతే రెండు ఉప ముఖ్యమంత్రి పదవులు కూడా ఇస్తామనే ఆఫర్‌ను అన్నాడీఎంకే ప్రకటించినట్లు సమాచారం. డీఎంకే కూటమి నుంచి పలు పార్టీలు తమ కూటమిలోకి రానున్నాయంటూ ఆ పార్టీ ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామి సైతం పలుమార్లు ఉద్ఘాటించారు. టీవీకే తరఫునా ఇలాంటి ఆఫర్‌నే డీఎంకే మిత్రపక్షాలకు ఇచ్చినట్లు, ఎక్కువ సంఖ్యలో సీట్లను ఇవ్వనున్నట్లు వెల్లడించారని సమాచారం. ఈ విషయాన్ని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తదితరులు పరోక్షంగా పలు సందర్భాల్లో వెల్లడించారు.

కామరాజర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు

వివరణ ఇచ్చిన తిరుచ్చి శివ

చెన్నై, న్యూస్‌టుడే: దివంగత మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత కామరాజర్‌పై డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. రాజకీయ దుమారం రేపడంతో ఆయన వివరణ ఇచ్చారు. పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం స్పందించారు. కామరాజర్ వ్యవహారం వివాదాస్పదం చేయొద్దని కోరారు. పెరంబూర్‌లో జరిగిన డీఎంకే బహిరంగ సభలో ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ... ఏసీ లేకపోతే కామరాజర్ శరీరంపై అలర్జీ వస్తుందని, అందుకోసం ఆయన బసే చేసే అన్ని అతిథిగృహాల్లో ఏసీ ఏర్పాటు చేయాలని నాటి ముఖ్యమంత్రి కరుణానిధి ఆదేశించారని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తిరుచ్చి శివ విడుదల చేసిన ప్రకటనలో... కామరాజర్‌పై తనకు గౌరవ మర్యాదలు ఉన్నాయన్నారు. నేతల ప్రతిష్టకు కళంకాన్ని ఎవరు తీసుకొచ్చినా సహించే వ్యక్తిని కాదని తెలిపారు. తన ప్రసంగంలోని సమాచారాన్ని మరింత వివాదాస్పదం చేయొద్దని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో... చిచ్చుపెట్టి చలికాచుకోవాలని భావించే దుష్టుల ఆలోచనలకు చోటివ్వకూడదన్నారు. కామరాజర్‌ను అసలైన తమిళుడని తండ్రై పెరియార్ కీర్తించారని, గుడియాత్తం ఉప ఎన్నికల్లో ఆయనకు ప్రత్యర్థిని నిలబెట్టకూడదని అన్నాదురై నిర్ణయించారని, ఆయన మరణించినప్పుడు కుమారుడి తరహాలో అంత్యక్రియలకు ఏర్పాటు చేసి స్మారక మండపాన్ని నిర్మించి, ఆయన జయంతిని విద్యాభివృద్ధి రోజుగా కరుణానిధి ప్రకటించారని తెలిపారు. అనారోగ్యంతో ఉన్నా తన పెళ్లికి హాజరై దీవించారని పేర్కొన్నారు. మహానేతపై బహిరంగంగా వివాదాస్పదమైన చర్చ జరగడం సరి కాదన్నారు. సామాజిక న్యాయం, లౌకికవాదం, మతసామరస్యం కోసం జీవితాంతం కృషి చేసిన కామరాజర్ కలలను నెరవేర్చడానికి సమష్టిగా కృషి చేద్దామని, వృథా వివాదాలను విస్మరిద్దామంటూ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

ఆర్కేనగర్: కామరాజర్‌పై ఎంపీ తిరుచ్చి శివ వ్యాఖ్యలకు పలువర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది శరవణన్ నేతృత్వంలో పార్టీ నిర్వాహకులు తిరుచ్చి సమీకృత కోర్టు పక్కనున్న వీఓసీ విగ్రహం వద్ద గురువారం ఆందోళన చేశారు. అక్కడి నుంచి ఊరేగింపుగా రాజా కాలనీలోని తిరుచ్చి శివ ఇంటికి బయల్దేరారు. భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు కోర్టు వద్దనే ఆందోళనకారులను అడ్డుకొని 50మందికి పైగా అరెస్టు చేసి వ్యాన్‌లో తరలించారు. న్యాయవాది శరవణన్ విలేకరులతో మాట్లాడుతూ.. కామరాజర్ మనుషుల్లో దేవుడని, ఆయనపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన తిరుచ్చి శివ క్షమాపణ చెప్పాలన్నారు. కామరాజర్ హయాంనాటి పాలనను రాష్ట్ర ప్రజలు చూసి ఉండరన్నారు. ప్రజలకు ఇచ్చిన రేషన్‌బియ్యాన్నే ఆయనా తిన్నారన్నారు.

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నిర్వాహకులు

డీఎంకే నేతలను నియంత్రించాలి: తమిళిసై

సైదాపేట: దివంగత ముఖ్యమంత్రి కామరాజర్ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేస్తున్న డీఎంకే నేతలను ముఖ్యమంత్రి స్టాలిన్ అదుపులో పెట్టాలని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్ డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. కామరాజర్ కూడబెట్టిన ఆస్తులను అనుభవిస్తున్న కాంగ్రెస్ ఆయన్ను అవమానించే వ్యాఖ్యలను ఖండించటం లేదన్నారు.

ముంపు ప్రాంతాల్లో పనులకు ప్రాధాన్యం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మున్సిపల్ నిర్వహణ, తాగునీటి సరఫరాశాఖ తరఫున జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమీక్ష జరిగింది. వాననీటి కాలువలు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు పనులు, రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, శుభ్రతా పనులు సమర్థవంతంగా నిర్వహించాలని, శాసనసభలో చేసిన ప్రకటనల్లోని పనులను నిర్ణీత కాలంలో ముగించాలన్నారు. రుతుపవనాలు ప్రారంభానికి ముందే వాననీటి కాలువలు శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి అక్కడి పనులను పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి కె.ఎన్.నెహ్రూ, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఉదయచంద్రన్, మున్సిపల్ నిర్వహణ, తాగునీటి సరఫరాశాఖ ముఖ్య కార్యదర్శి కార్తికేయన్, జీసీసీ కమిషనరు కుమరగురుభరన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ముఖ్యమంత్రి స్టాలిన్, అధికారులు

తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ గత 8వ తేదీ నుంచి పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ఎదురుగా రాస్తారోకో కొనసాగిస్తున్న పార్ట్‌టైం ఉపాధ్యాయులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు.
-ఆర్కేనగర్, న్యూస్‌టుడే

మత సామరస్యాన్ని దెబ్బతీసే పాఠాలు తొలగించాలి: వైగో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పాఠ్యపుస్తకాల్లో మార్పులు మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో ఖండించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. 8వ తరగతికి సంబంధించి ఎన్‌సీఈఆర్‌టీ 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ ఇండియా అండ్ బియాండ్' పేరిట పుస్తకం విడుదల చేసిందన్నారు. 'చరిత్రలోని కొన్ని చీకటి కాలాలు' అనే విభాగంలో భావోద్వేగ, హింసాత్మక సంఘటనలు ప్రస్తావించారన్నారు. అందులో బాబర్ నగరాల్లోని జనాభాను ఊచకోత కోసినట్లు, ఔరంగజేబు దేవాలయాలను, గురుద్వారాలను ధ్వంసం చేసి సైనిక పాలకునిగా, అక్బర్ పాలన క్రూరమైనదిగా వర్ణించినట్లు ఆరోపించారు. ఇవి దేశ వైవిధ్యాన్ని, మత సామరస్యాన్ని దెబ్బతీస్తాయని వాటిని వెంటనే తొలగించాలన్నారు.

కమల్‌హాసన్‌తో తిరుమావళవన్ భేటీ

చెన్నై, న్యూస్‌టుడే: ఎంఎన్ఎం అధ్యక్షుడు, నటుడు కమల్‌హాసన్‌తో వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ భేటీ అయ్యారు. కమల్‌హాసన్ రాజ్యసభ ఎంపీగా 25న బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనకు పలువురు ప్రముఖులు తమ శుభాకాంక్షలు చెబుతున్నారు. చెన్నై ఆళ్వార్‌పేటలోని నివాసంలో కమల్‌హాసన్‌ను వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో కూటమి పాలనే: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: కూటమి పాలన అని అమిత్‌షా చెబుతున్నందున తానూ అదే ప్రస్తావిస్తానని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. చెన్నై సైదాపేటలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తమిళనాడులో ఎన్డీయే కూటమి పాలన ఏర్పాటవుతుందన్నారు. అన్నాడీఎంకేకు ఇందులో అభిప్రాయబేధం ఉంటే అమిత్‌షాతో మాట్లాడుకోవచ్చని తెలిపారు. అన్నాడీఎంకే-భాజపా కూటమి చర్చల్లో తన పాత్ర లేదన్నారు. కామరాజర్ గురించి మాట్లాడే అర్హత డీఎంకేకు లేదన్నారు. అధికారంలో ఉన్నా ఎలాంటి ఆస్తులు కూడబెట్టకుండా కామరాజర్ నిరాడంబరంగా జీవించారని పేర్కొన్నారు.

కార్యాలయానికి నడిచి వెళుతున్న డీఎస్పీ

సీఎం ఎస్కార్ట్‌కు వాహనం ఇవ్వకపోవడమే కారణం!

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఆయనో ఎక్సైజ్ డీఎస్పీ. వాహనాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో కార్యాలయానికి నడిచి వెళ్లి వస్తున్నారు. మైలాడుదురై జిల్లా ఎక్సైజ్, ప్రోహిబిషన్ డీఎస్పీగా సుందరేశన్ గతేడాది నవంబరు నుంచి పనిచేస్తున్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చట్టవ్యతిరేకంగా సారాయి తయారీ, అక్రమ తరలింపును అడ్డుకొంటున్నారు. ఇందుకు సంబంధించి సుమారు 1200 మందిపై కేసులు నమోదు చేసి వారిలో 750 మందిని జైలుకు తరలించారు. జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహించిన 23 టాస్మాక్ బార్లకు సీలు వేశారు. సుందరేశన్‌కు జిల్లా పోలీస్ యంత్రాగం వాహనం కేటాయించింది. రెండు రోజుల కిందట మైలాడుదురై జిల్లాకు సీఎం రావడంతో ఎస్కార్ట్‌కు వాహనం అవసరమై సుందరేశన్‌ను అడగటంతో ఆయన నిరాకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టాస్మాక్ దుకాణాలకు సీల్ వేశారనే కారణం చూపి ఉన్నతాధికారులు సుందరేశన్‌ను మరో చోటుకు బందోబస్తుకు తరలించారు. ఆయన వాహనాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన సుమారు ఒకటిన్నర కి.మీ. దూరంలోని కార్యాలయానికి నడిచి వెళ్లి వచ్చే దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

ఎక్సైజ్ డీఎస్పీ సుందరేశన్



జావెలిన్‌త్రో సాధనలో కందవేలు

వయసు ఏడు పదులు.. పతకాలు వందకుపైగా

క్రీడల్లో రాణిస్తున్న కందవేలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మనసులో దృఢ సంకల్పం ఉండే వయసుతో సంబంధం లేకుండా క్రీడల్లో రాణించవచ్చని నిరూపిస్తున్నారు సేలం జిల్లాకు చెందిన కందవేలు. 78 ఏళ్ల ఆయన పరుగుపందెం, జావెలిన్‌త్రో పోటీల్లో పలు పతకాలు అందుకున్నారు. తన విజయాలు ఆయన మాటల్లోనూ.. నా సొంతూరు దాదకాపట్టి. నాన్న కుప్పుస్వామి, అమ్మ పెరుమాయి. 1947 మే 4న జన్మించాను. ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. అందరిలోకి నేనే చిన్నవాడిని. చిన్నప్పటి నుంచే చదువు, ఆటల్లో చురుగ్గా ఉంటూ వచ్చాను. సేలం ఆర్ట్స్ కళాశాలలో బీఏ పూర్తి చేశాను. ఈత, కబడ్డీ, పరుగుపందెం తదితర పోటీల్లో పాల్గొని చిన్న చిన్న బహుమతులు అందుకున్నాను. అవి నాకెంతో ఉత్సాహాన్నిచ్చాయి.

గుండె సమస్యతో విరామం

1971 ఏప్రిల్ 23న విద్యుత్ బోర్డు కార్యాలయంలో క్యాషియర్‌గా చేరాను. ఆ తర్వాత కూడా పోటీల్లో పాల్గొన్నాను. ముఖ్యంగా అథ్లెటిక్స్‌పై దృష్టి సారించాను. 50 ఏళ్ల వయసులో గుండెలో సమస్య ఏర్పడటంతో పరుగుపందెంలో పాల్గొనకూడదని వైద్యులు చెప్పారు. కుటుంబీకులు కూడా ఏ పోటీలకు వెళ్లొద్దు, ఉద్యోగం మాత్రమే చూసుకోమన్నారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వైద్యుల సలహాలతో కొద్దికొద్దిగా శిక్షణ ప్రారంభించాను.

యువత సద్వినియోగం చేసుకోవాలి

నాకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లతో ఆనందంగా గడిపేస్తున్నాను. నిత్యం ఉదయం, సాయంత్రం గంటపాటు యోగా చేసి పరుగు పందెం, జావెలిన్‌త్రో శిక్షణ తీసుకుంటున్నాను. ఇంకా చురుగ్గా ఉంటున్నానంటే రోజూ వాకింగ్, పరుగు పందెం సాధనే కారణం. ఇప్పుడు యువతకు క్రీడాశాఖలో అనేక అవకాశాలు లభిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాకారులకు చేయూత అందిస్తోంది. యువత సద్వినియోగం చేసుకోవాలి. చివరి క్షణాల వరకు క్రీడా పోటీల్లో పాల్గొంటూ ఉండాలనేదే ఆశ అని చెప్పారు.

గెలుచుకున్న పతకాలతో..

భార్యతో కలిసి పోటీల్లో పాల్గొన్నా..

జావెలిన్‌త్రో, 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు పరుగుపందెం పోటీల్లో పాల్గొంటూ వచ్చాను. వందకుపైగా పతకాలు, ప్రశంసాపత్రాలతో నా ఇల్లు నిండిపోయింది. బెంగళూరు, మైసూర్, మణిపూర్, ముంబయి తదితర పలు నగరాలలో జరిగిన వృద్ధుల అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాను. 2010లో రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ మైలాడుదురైలో జరిగింది. 60ఏళ్ల పైబడిన విభాగంలో నేను, నా భార్య మల్లిక 55ళ్ల పైబడిన వారి విభాగంలో పాల్గొన్నాం. జావెలిన్‌త్రోలో మొదటి స్థానం, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో రెండో స్థానంలో నిలిచాను. నా భార్య జావెలిన్ త్రోలో మొదటి స్థానంలో నిలిచింది. దంపతులుగా మేము పతకాలు సాధించడంతో కశ్మీర్‌లో జాతీయ పోటీకి అర్హత పొందాం. అక్కడ ఉగ్రవాదుల భయంతో పోటీ జరగలేదు. 1993లో సేలం జిల్లా ఉత్తమ క్రీడాకారుడి షీల్డ్‌ను 47ఏళ్ల ప్రాయంలో కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నాను. గత ఏప్రిల్‌లో మైసూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో జావెలిన్‌త్రోలో బంగారం, 100 మీటర్ల పరుగుపందెంలో వెండి, 200 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకున్నాను.

ప్రసంగిస్తున్న సి.వి.షణ్ముగం

విద్యార్థుల ప్రవేశాలు చేపట్టండి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురంలోని అన్నామలై యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విస్తరణ కేంద్రంలో విద్యార్థుల ప్రవేశాలు జరగకపోవడాన్ని ఖండిస్తూ అన్నాడీఎంకే తరఫున గురువారం నిరసన చేపట్టారు. మాజీ మంత్రి సీవీ షణ్ముగం ప్రసంగిస్తూ విళుపురంలో అన్నాడీఎంకే హయాంలో ప్రారంభించిన జయలలిత విశ్వవిద్యాలయం డీఎంకే ప్రభుత్వంలో మూతపడిందన్నారు. వర్సిటీ పని చేస్తుంటే విద్యార్థుల ప్రవేశాల్లో సమస్య ఉండేకాదన్నారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య అభ్యసించిన వారు 53 శాతం మంది ఉన్నారని డీఎంకే ప్రభుత్వం చెబుతోందని అందుకు కారణం అప్పటి ఎడప్పాడి ప్రభుత్వమే అన్నారు. అన్నాడీఎంకే పాలనలోకి రాగానే జయలలిత విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభిస్తామని తెలిపారు. డీఎంకే హయాంలో 50 కళాశాలలు ప్రారంభించామని పొన్ముడి చెప్పారని, ఆ కళాశాలల జాబితాను విడుదల చేయాలన్నారు.

(c) eenadu

వాహనదారులను పరీక్షిస్తున్న వైద్య బృందం

కేరళలో నిఫా వైరస్ వ్యాప్తి
రాష్ట్ర సరిహద్దులో తనిఖీలు ముమ్మరం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: నిఫా వైరస్ ప్రభావంతో కేరళలో మృతుల సంఖ్య పెరుగుతోంది. దీంతో కేరళ ప్రభుత్వం నిఫా వైరస్ నియంత్రణ చర్యలు చేపట్టింది. కేరళ రాష్ట్రంలోని కోళికోడు, పాలక్కాడు, మలప్పురం తదితర ప్రాంతాలలో కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. పాలక్కాడు జిల్లాలోని మన్నార్క్కాడు ప్రాంతానికి చెందిన 57ఏళ్ల వ్యక్తి కొన్ని రోజుల క్రితం వైరస్ బారినపడి మృతిచెందాడు. ఈ నేపథ్యంలో తమిళనాడు-కేరళ సరిహద్దులోని వాళైయార్ చెక్‌పోస్ట్ వద్ద కోయంబత్తూరు జిల్లా ఆరోగ్యశాఖ బృందాలు కేరళ నుంచి వచ్చే వాహనాల్లో ఉన్న ప్రయాణికులను పరీక్షిస్తున్నాయి. పరీక్షల అనంతరం తమిళనాడులోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా కేరళ నుంచి వచ్చే ప్రజలు మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మేట్టూరు జలాశయంలో పెరిగిన నీటిమట్టం

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కావేరి నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మేట్టూరు జలాశయంలో నీటిమట్టం పెరిగింది. బుధవారం సెకనుకు 17,235 ఘనపుటడుగుల వంతున నీరు చేరుతుండగా గురువారం నాటికి 17,880 ఘనపుటడుగులకు పెరిగింది. దీంతో నీటిమట్టం 119.50 అడుగులకు చేరింది. డ్యామ్‌లో 92.67 టీఎంసీల నీరుండగా డెల్టా ప్రాంతాల్లో సాగుకు సెకనుకు 18వేల ఘనపుటడుగుల నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రాంగణ నియామకాల్లో పెరుగుదల

అన్నా వర్సిటీలో పది శాతం వృద్ధి

- న్యూస్‌టుడే, వడపళని

అన్నా విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది 2025 బ్యాచ్ విద్యార్థులకు జరిగిన ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగావకాశాలు పది శాతానికి పైగా పెరిగాయి. ఐటీ సంస్థలు, నిర్మాణ, ఆటోమొబైల్ రంగానికి చెందిన పలు సంస్థలు వర్సిటీలో ప్రాంగణ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. అన్నా వర్సిటీ పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(సీఈజీ), మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ), అలగప్ప కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ(ఏసీటీ)నుంచి 183 మందికి ఉద్యోగావకాశాలు దక్కాయి. అమెరికాలో ఎన్నికలు, యుద్ధాలు వంటి వాటి ప్రభావంగా దేశవ్యాప్తంగా ప్రాంగణ నియామకాల్లో తగ్గుదల కనిపించింది. ఈ క్రమంలో అన్నా వర్సిటీ మే నెలకి సీఈజీ, ఎంఐటీ, ఏసీటీల నుంచి 1,154 మంది విద్యార్థులకు (60 శాతం) ఉద్యోగావకాశాలు కల్పించింది.

మరికొన్ని వారాలపాటు

జూన్, జులై నెలల్లో 183 మందికి పైగా విద్యార్థులకు అవకాశాలు కల్పించగలిగింది. గత ఏడాది 237 మందికి అవకాశాలు రాగా ఈ ఏడాది 255 మంది నియామక పత్రాలందుకున్నారని అన్నా వర్సిటీలోని సెంటర్ ఫర్ యూనివర్సిటీ ఇండస్ట్రీ

అన్నా వర్సిటీలోని సీయూఐసీ

కొలాబొరేషన్(సీయూఐసీ) డైరెక్టర్ కె.షణ్ముగ సుందరం పేర్కొన్నారు. లెదర్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, రబ్బరు, ప్లాస్టిక్స్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌తో ఉత్తీర్ణులైన వారికి జూన్, కొంతమందికి జులైలో నియామకాలు జరిగాయని, సంస్థలు సకాలంలో నియామకాల కోసం విచ్చేస్తున్నాయని, ఈ ప్రక్రియ మరి కొన్ని వారాలపాటు కొనసాగుతుందని, 2025 బ్యాచ్‌లో 1,500 మంది విద్యార్థులకు అవకాశాలు వస్తాయనుకుంటున్నామని సుందరం పేర్కొన్నారు.

కంప్యూటర్ సైన్స్‌లో అధికం

కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(సీఈజీ)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగు విద్యార్థులు అధిక సంఖ్యలో అవకాశాలు దక్కించుకున్నారు. ఈ ఏడాది 133 మందిలో 125 మంది ఉద్యోగాలు పొందారు. దీని తర్వాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 105 మందికిగాను 92 మంది నియామకాలు సాధించుకోగలిగారు. ఎంఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందారు. ఈ క్రమంలో ఈ ఏడాది 91.5 శాతం మంది అవకాశాలు దక్కించుకున్నారు.

తుది ఏడాది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

ఏసీ టెక్‌లో సిరామిక్ టెక్నాలజీ కోర్సు 100 శాతం నియామకాలను సాధించింది. ఈ ఏడాది మొత్తం 27 మంది విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోగా, లెదర్ టెక్నాలజీలో 35 మందిలో 32 మంది ఉద్యోగాలు పొందగలిగారు. వర్సిటీ పరిధిలోని నాలుగు క్యాంపస్‌లలోని కళాశాలల్లో 500 మందికి పైగా విద్యార్థులు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కూడా చేజిక్కించుకున్నారు. ఇంటర్న్‌షిప్ అవకాశాలతో 25 శాతానికి పైగా ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్‌లుగా మారుతాయని ఆశిస్తున్నట్లు షణ్ముగ సుందరం పేర్కొన్నారు. 2025-26 బ్యాచ్‌కి ఆగస్టు రెండో వారంలో ప్రాంగణ నియామకాలు ప్రారంభించాలని వర్సిటీ ఆలోచిస్తోంది. వచ్చే ఏడాది ప్రాంగణ నియామకాలు మెరుగుపరిచేందుకు జులై 2 నుంచి 8వ తేదీ వరకు తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, యాప్టిట్యూడ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ స్కిల్స్‌పై శిక్షణ వర్సిటీ అందించింది.

సూర్యకాంతితో సొగసైన చిత్రాలు

భూతద్దం సాయంతో గీస్తున్న తంజావూర్ యువకుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సూర్యకాంతిని ఉపయోగించి భూతద్దం సాయంతో ఓ కళాశాల విద్యార్థి పలు రకాల చిత్రాలు గీస్తూ అబ్బురపరుస్తున్నారు. తంజావూర్ పట్టణం కరంద్దై ప్రాంతానికి చెందిన ప్రేమ్‌కుమార్ కుమారుడు తరుణ్‌కుమార్ (21) తంజావూర్‌లోని ఓ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నాలుగో ఏడాది చదువుతున్నాడు. సూర్యకాంతితో చిత్రాలు రూపొందించడంపై ఆసక్తి పెంచుకున్న యువకుడు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, చరిత్రకారుల చిత్రలేఖనాలు గీస్తున్నాడు. వీటిపై ఎండ, వాన పడకుండా కాపాడితే 400 ఏళ్లపాటు చెక్కుచెదరవని చెబుతున్నారు. అదేవిధంగా ఈ కళపై యువతకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీని గురించి తరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ తరహా పెయింటింగ్ గీయడం చాలా కష్టతరమని, ఒక పెయింటింగ్‌కు రెండు నుంచి మూడు రోజులు పడుతుందన్నారు. తాను గీసిన అన్ని పెయింటింగ్‌లలో కెల్లా రాజరాజచోళన్ చిత్రం సవాలుగా అనిపించిందని పేర్కొన్నారు. కొందరు తనను సంప్రదించి పెయింటింగ్‌లు గీయడానికి ఆర్డర్ ఇస్తున్నారని తెలిపారు.

కామరాజర్ చిత్రాన్ని రూపొందిస్తున్న తరుణ్‌కుమార్

ఘనంగా కుంభాభిషేకం

కలశాల ఊరేగింపు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం పెరుంబేడులోని పురాతన ముత్తుకుమార స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. భక్తుల విరాళాలతో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు ముగియడంతో గురువారం కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో పవిత్ర జలాలున్న కలశాలను ఉంచి పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గోపుర కలశాలపై అభిషేకించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోరూరు, బెసెంట్ నగర్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

చెన్నై హార్బర్ చేరుకున్న ఐఎన్ఎస్ నీలగిరి

వడపళని, న్యూస్‌టుడే: 'ఐఎన్ఎస్ నీలగిరి' యుద్ధ నౌక తొలి సందర్శనగా చెన్నై హార్బర్‌కు బుధవారం విచ్చేసింది. ప్రాజెక్ట్ 17ఏ కింద స్వదేశీ పరిజ్ఞానంతో నౌక నిర్మాణం జరిగింది. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లు అమర్చినట్లు రక్షణశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. పర్వతాలు, సముద్రాల మధ్య వారధిగా ఉంటూ సంబంధాలను పెంచుతుందని, కమిషనింగ్ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ నితిన్ కపూర్ నౌకకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపింది. ఈ నౌకను ఈ ఏడాది జనవరి 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి భారత నావికాదళానికి అప్పగించారు.

మూడో కూటమి ప్రభావం ఉండదు: తిరుమా

సైదాపేట: తమిళనాడులో మూడో కూటమి ప్రభావం ఉండదని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తెలిపారు. చెన్నైలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... గతంలో కూడా కేంద్రం, రాష్ట్రంలో మూడో కూటమి ఎలాంటి ప్రభావమూ చూపలేదన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా డీఎంకే, అన్నాడీఎంకే కూటమిల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అన్నారు.

ఫ్రాంచైజ్ ఔట్‌లెట్స్‌కి దరఖాస్తుల ఆహ్వానం

వడపళని, న్యూస్‌టుడే: తపాలా శాఖ సేవలు విస్తరించేందుకు ఫ్రాంచైజ్ ఔట్‌లెట్స్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో చేరి సేవలందించేందుకు సంస్థలు, వ్యక్తిగత వ్యక్తుల నుంచి తపాలా శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు తపాలా డివిజనల్ కార్యాలయం లేదా శాఖ వెబ్‌సైట్ https:/// utilities.cept.gov.in/DOP/ ద్వారా పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులు జులై 31వ తేదీలోగా పంపాలి. ఇతర వివరాలకు ఎ.కమల్ బాషా, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, తాంబరం డివిజన్‌ను గాని, లేదా 044 - 2226 5041 నెంబరుపైగానీ సంప్రదించవచ్చు.

దూర విద్యా ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

వడపళని, న్యూస్‌టుడే: ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఐజీఎన్ఓయూ-ఇగ్నో) అన్ని రకాల సార్వత్రిక, దూర విద్యా కోర్సుల్లో (ఆన్‌లైన్) ప్రవేశాలకు జులై 31వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించింది. ఓపెన్ అండ్ డిస్టేన్స్ లెర్నింగ్(ఓడీఎల్) విధానంలో చేరాలనుకున్న అభ్యర్థులు https:/// ignouadmission. samarth. edu.in, ఆన్‌లైన్‌లో చేరాలనుకున్నవారు https:/// ignouiop.samarth.edu.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు 044 - 2661 8040 నెంబరును సంప్రదించాలి.

టీవీకే జెండా ఉపయోగించకూడదని పిటిషన్

విజయ్ జవాబివ్వాలని హైకోర్టు ఉత్తర్వులు

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే జెండా ఉపయోగించడానికి నిషేధం విధించాలని దాఖలైన కేసులో టీవీకే అధ్యక్షుడు విజయ్ జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తొండై మండల సాన్రోర్ ధర్మ పరిపాలన సభై వ్యవస్థాపక అధ్యక్షుడు పచ్చయప్పన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఎరుపు, పసుపు రంగులో తమ సభ జెండాను రూపొందించడానికి నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖలో ట్రేడ్ మార్క్‌గా 2023 నవంబరులో రిజిస్టర్ చేయించి ధ్రువపత్రం పొందినట్లు తెలిపారు. తొండై మండల సాన్రోర్ ధర్మ పరిపాలన సభై మాత్రమే ఈ ట్రేడ్ మార్క్‌ని ఉపయోగించే హక్కు కలిగి ఉందన్నారు. మరెవరూ అనుమతి లేకుండా ఉపయోగించకూడదని తెలిపారు. కావున నటుడు విజయ్ తమిళగ వెట్రి కళగం జెండాలో ఆ రంగులు ఉపయోగించడానికి నిషేధం విధించాలని తెలిపారు. ఈ పిటిషన్ జస్టిస్ సెంధిల్‌కుమార్ రామమూర్తి ముందు విచారణకు వచ్చింది. అప్పుడు ట్రేడ్‌మార్క్ అనేది వస్తువులకు మాత్రమే వర్తిస్తుందని, రాజకీయ పార్టీ జెండాకు ఎలా వర్తిస్తుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. అందుకు పిటిషనరు తరఫున.. ట్రేడ్‌మార్క్ అనేది వస్తువులకి మాత్రమే కాకుండా సేవలకు కూడా వర్తిస్తుందని, స్వచ్ఛంద సంస్థలు, ఫౌండేషన్‌లకు ట్రేడ్‌మార్క్ వర్తిస్తుందని వివరణ ఇచ్చారు. అనంతరం ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో జవాబివ్వాలని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్‌కు నోటీసులు జారీచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

కలెక్టర్ గారూ.. ఒకసారి మా పాఠశాలకు రండి!

విద్యార్థి కోరిక మన్నించి వచ్చిన దుర్గామూర్తి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా ఎరుమపట్టి ప్రభుత్వ బాలుర మహోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ కలెక్టర్ దుర్గామూర్తికి ఓ లేఖ రాశాడు. అందులో.. వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేసిన సంక్షిప్త సమాచారంలో మీరు కలెక్టర్ కావడానికి పడిన శ్రమ గురించి తెలుసుకున్నానని, ఒకసారి తమ పాఠశాలకు రావాలని కోరాడు. విద్యార్థి కోరిక మన్నించిన కలెక్టరు బుధవారం ఎరుమపట్టి పట్టణ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తర్వాత బాలుడు చదువుతున్న పాఠశాలకు వెళ్లారు. విజయ్ తరగతి గదికి వెళ్లి అతని పక్కన కూర్చుని అతను పంపిన లేఖ చదివిన కలెక్టర్ కంటతడి పెట్టుకున్నారు. అనంతరం మీరు ఏ భాషలో సివిల్స్ పరీక్షలు రాశారని విజయ్ ఆమెను ప్రశ్నించగా.. ఆంగ్లంలో రాశానని చెప్పారు. తమిళంలో రాయవచ్చా అని అడగ్గా రాయవచ్చుని, పలువురు మాతృభాషలోనే రాశారని తెలిపారు. అందులోనూ తమిళంలో రాసిన వారే ఎక్కువ మంది ఉన్నారని దుర్గామూర్తి బదులిచ్చారు.

విద్యార్థి విజయ్‌తో ముచ్చటిస్తున్న కలెక్టర్ దుర్గామూర్తి

కలశంతో మెరీనా తీరం చేరిన కార్యకర్తలు

శాస్త్రోక్తంగా కలశ ఉద్వాసన

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై షావుకారుపేటలోని మహామంత్ర భజన మండలి నిర్వహిస్తున్న 92వ వార్షిక శ్రీ షోడశనామ అఖండ సంకీర్తన సప్తాహ మహోత్సవం బుధవారం వైభవంగా ముగిసింది. సప్తాహం తొలి రోజున ఏర్పాటు చేసిన పూజా కలశాన్ని గురువారం మెరీనా బీచ్ వరకు మండలి సభ్యులు నామ సంకీర్తనం చేసుకుంటూ ఊరేగింపుగా తీసుకువచ్చారు. అర్చకులు కర్పూర నీరాజనం అందించి సముద్రంలో నిమజ్జనం చేశారు. కార్యదర్శి కొత్తబాల నరసింహులు సారథ్యం వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా సభ్యులు అనేకులు కోలాటమాడారు. అధ్యక్షుడు వీరబొమ్మల జనార్దనరావు సప్తాహం విజయవంతంగా ముగిసినందుకు దాతలకు, సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

కోలాటం ఆడుతున్న మహిళా భక్తులు

అరుణాచలేశ్వరాలయంలో ముగిసిన ఆణి బ్రహ్మోత్సవాలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ఆణి బ్రహ్మోత్సవాలు గురువారం స్వామివారి తీర్థవారితో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా 10వ రోజైన గురువారం ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయంలో ఉన్న ఐయంగ్ గుంటకు తీసుకొచ్చారు. అక్కడ తీర్థవారిని వేద పండితులు నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

అలంకరణలో ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి • తీర్థవారి నిర్వహిస్తున్న దృశ్యం

భక్తులకు అదనపు సౌకర్యాల కల్పనపై సమావేశం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అదనపు వసతులు కల్పించడం గురించి అధికారులతో మంత్రులు ఈవీ వేలు, శేఖర్‌బాబు గురువారం సమావేశం నిర్వహించారు. అదనపు క్యూలైన్‌ల ఏర్పాటు, స్థానిక భక్తులకు దర్శనానికి అదనపు సమయం కేటాయింపు, ఎక్కువ మంది భక్తులు వచ్చే సమయంలో పే గోపురం మీదుగా బయటకు వెళ్లడానికి అనుమతించడం తదితర పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి మణివాసన్, జిల్లా కలెక్టరు తర్పగరాజ్, జిల్లా ఎస్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాప్ పరిశీలిస్తున్న మంత్రులు ఈవీ వేలు, శేఖర్‌బాబు

డీఆర్బీసీసీసీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం

వడపళని, న్యూస్‌టుడే: పట్టాభిరాంలోని డీఆర్బీసీసీసీ హిందూ కళాశాలలో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్(ఐకేఎస్) సెల్ తరఫున 'భారతీయ శిల్పకళా వైభవం'పై గురువారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ లఘుచిత్ర దర్శకుడు శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ... భారతదేశంలో ఉన్నటువంటి శిల్పకళా నైపుణ్యం ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. తాను కొన్ని శిల్పాలను డీకోడ్ చేయగా పలు కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయని, తన పరిశోధన గురించి వివరించారు. ప్రస్తుతం దేశంలో ఏఐ ప్రాచుర్యంలోకి వస్తున్న తరుణంలో దాని ద్వారా శిల్పాల్లో దాగి ఉన్న చరిత్రను డీకోడ్ చేస్తే మనదేశ చరిత్రను తిరగరాయాల్సి వస్తుందని చెప్పారు. హిందూ కళాశాల విద్యార్థులు కూడా ఆ దిశగా ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఓ శిల్పానికి తాను ఏఐ ద్వారా చేసిన వీడియోను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కల్విక్కరసు, ఐకేఎస్ సెల్ సమన్వయకర్త, ఆర్థికశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ వి.సుజాత, ఐకేఎస్ సెల్ సభ్యురాలు, తెలుగుశాఖ అధ్యాపకురాలు డాక్టర్ తుమ్మపూడి కల్పన, ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారులు కలైమామణి మాధవపెద్ది మూర్తి, కళాశాల విజువల్ కమ్యూనికేషన్స్ (విస్కాం) శాఖాధ్యక్షుడు డాక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు

అజిత్‌కుమార్ మృతి వ్యవహారంలో ఐదుగురికి సీబీఐ సమన్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: కాపలాదారుడు అజిత్‌కుమార్ మృతి వ్యవహారమై ఐదుగురికి సీబీఐ సమన్లు జారీచేసింది. శివగంగై జిల్లా తిరుపువనం సమీపం మడపురం ఆలయంలో కాపలాదారుడిగా అజిత్‌కుమార్(29) పని చేస్తున్నాడు. నిఖిత అనే ప్రొఫెసర్ ఇచ్చిన నగలు చోరీ ఫిర్యాదు మేరకు మానామదురై ప్రత్యేక బృందం పోలీసులు అజిత్‌కుమార్‌ను దర్యాప్తునకు తీసుకెళ్లి దాడి చేయడంతో మృతిచెందాడు. ఈ కేసు సీబీఐకి బదిలీ అయిన నేపథ్యంలో అధికారులు మదురై, మడపురం, తిరుపువనం తదితర ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టారు. మడపురం సహాయ కమిషనరు డ్రైవరు కార్తీక్‌వేల్, ప్రవీణ్ కుమార్, ఆటో డ్రైవరు అరుణ్‌కుమార్, సెక్యూరిటీ వినోద్‌కుమార్, నవీన్‌కుమార్ తదితరులు శుక్రవారం దర్యాప్తునకు హాజరవ్వాలని సమన్లు జారీచేశారు.



అమరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరవీరులకు నివాళి

చెన్నై, న్యూస్‌టుడే: అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పలువురు అమరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నివాళులర్పించారు. అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గిండిలోని గాంధీమండపం ప్రాంగణంలో ఉన్న అమరుల స్మారక మండపంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు ఆర్య అలియాస్ భాష్యం, షణ్బగరామన్, శంకరలింగనార్ విగ్రహాలు వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి మంత్రి అన్బరసన్, జీసీసీ మేయర్ ప్రియ, ఎమ్మెల్యే ప్రభాకరరాజా, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, తమిళ అభివృద్ధి, సమాచారశాఖ కార్యదర్శి రాజారామన్, సమాచార ప్రజా సంబంధాలశాఖ సంచాలకులు వైద్యనాథన్ తదితరులు పుష్పాంజలితో నివాళులర్పించారు.

అన్నాడీఎంకేలో చేరిక

సైదాపేట: 'మక్కలై కాప్పోం- తమిళగత్తై మీట్పోమ్' పేరుతో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్న సంగతి తెలిసిందే. 9వ రోజైన గురువారం కడలూరు జిల్లాలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో డీఎంకే, పీఎంకే, వీసీకే, ఏఎంఎంకేకు చెందిన 1000 మందికి పైగా నిర్వాహకులు అన్నాడీఎంకేలో చేరారు.

పార్టీలో చేరినవారితో పళనిసామి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ జిల్లా ఆళియార్ గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడి పొళ్లాచ్చి ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి, కోయంబత్తూర్ ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రిలో చేరిన 19 మందికి మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.3లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి రూ.లక్ష చొప్పున, స్వల్పంగా గాయపడినవారికి రూ.50వేలు చొప్పున సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని అధికారులను ఆదేశించారు.

బహుళార్థ సాధక కేంద్రం ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై అన్నానగర్ జోన్‌లో నిర్మించిన బహుళార్థ సాధక కేంద్రాన్ని ఎంపీ దయానిధి మారన్ గురువారం ప్రారంభించారు. మధ్య చెన్నై ఎంపీ నియోజకవర్గం అభివృద్ధి నిధి కింద రూ. 60లక్షల వ్యయంతో 106 డివిజన్ ఎన్‌జీవో కాలనీ 2వ క్రాస్ స్ట్రీట్‌లో బహుళార్థ సాధక కేంద్రాన్ని నిర్మించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ దయానిధి మారన్ పాల్గొని ఆ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో అన్నానగర్ ఎమ్మెల్యే మోహన్, కార్పొరేషన్ అధికారపక్ష నేత రామలింగం, స్థాయి సంఘం అధ్యక్షుడు చిత్రరసు, జోన్ అధికారి సుందర్‌రాజన్ తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున ఎంపీ దయానిధి మారన్

తమిళనాడు పర్యాటకాభివృద్ధి సంస్థ తరఫున నడుస్తున్న ఆతిథ్యగృహాలు, రిసార్ట్‌ల నిర్వహణ గురించి మేనేజర్లు, ఇంజినీర్లతో గురువారం చెన్నైలోని సంస్థ ఆడిటోరియంలో పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్ సమీక్ష నిర్వహించారు.
- ఆర్కేనగర్, న్యూస్‌టుడే

మదురై కార్పొరేషన్‌లో పన్ను విధింపులో అక్రమాలపై దర్యాప్తునకు ప్రత్యేక బృందం

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై కార్పొరేషన్‌లో పన్ను విధింపులో జరిగిన అక్రమాల వ్యవహారమై ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. మదురై కార్పొరేషన్ 83వ వార్డు అన్నాడీఎంకే కౌన్సిలర్ రవి దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఆస్తి పన్ను విధింపులో అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. అక్రమాలపై ఇదివరకు ఉన్న కమిషనర్ మదురై పోలీసు కమిషనర్‌కు 2024లో ఫిర్యాదు చేశారన్నారు. పలు నెలలు ఆలస్యంగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. కార్పొరేషన్‌లో 2022 నుంచి 2024 వరకు మేయర్, జోనల్ కమిటీ ఛైర్మన్లకు తెలిసే పన్ను విధింపులో అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. భవన పరిమాణాన్ని తక్కువగా చూపడం, వాణిజ్య ప్రాంగణాలను నివాస ప్రాంతాలుగా చూపి, భవనాల్లో కొన్ని మార్పులు చేయడం తదితర వాటి ద్వారా పన్ను తగ్గించారని తెలిపారు. ఈ అక్రమాలతో మదురై కార్పొరేషన్‌కు రూ.200 కోట్లు వరకు నష్టం ఏర్పడిందన్నారు. అవకతవకల్లో అధికారపార్టీ నేతలకు సంబంధం ఉండడంతో క్రైం బ్రాంచ్ పోలీసులు సరిగా దర్యాప్తు చేయరని సీబీఐకి బదిలీ చేయాలని కోరారు. ఈ పిటిషన్ గురువారం జస్టిస్ ఎస్ఎం సుబ్రమణియం, జస్టిస్ మరియగ్లాడ్ ధర్మాసనంలో విచారణకు వచ్చింది. కార్పొరేషన్ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు, పలువురిని అరెస్టు చేశారని ప్రభుత్వం తరఫున తెలిపారు. కార్పొరేషన్ సిబ్బంది పలువురిని సస్పెండు చేశారన్నారు. అన్ని కేసులను సీబీఐకి బదిలీ చేయడం కుదరదని, వారికి ఇదివరకే అధికభారం ఉందని న్యాయమూర్తులు తెలిపారు. సీబీఐ దర్యాప్తు అవసరం లేదని తెలిపి అక్రమాల కేసును సౌత్ జోన్ ఐజీ, మదురై పోలీసు కమిషనరు తదితరులు కలిసి ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని, నివేదిక జులై 25న కోర్టులో దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

6 నెలల్లో 157కిలోల గంజాయి స్వాధీనం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లాలో గత 6 నెలల్లో 157 కిలోల గంజాయి, 5,066 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు గురువారం తెలిపారు. జిల్లాలో గంజాయి, అక్రమ మద్యం విక్రయాల నియంత్రణకు ఎక్సైజ్ పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత 6 నెలల్లో 157 కిలోల గంజాయి, 5,066 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని 366 కేసులు నమోదు చేశారు. ఈ కేసులకు సంబంధించి 370 మందిని అరెస్టు చేశారు. అంతేకాకుండా మెథాంఫెటమైన్ అనే మత్తుపదార్థం 151 గ్రాములు, గంజాయి చాక్లెట్‌లు 1.5 కిలోలు, 74 లీటర్ల సారా, 310 కిలోల సారా ఊట, 88 లీటర్ల కల్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఓ నాలుగు చక్రాల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు.

పురాతన మురుగన్ విగ్రహం లభ్యం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా ఒడుగత్తూరు సమీపం కరడికుడి పంచాయతీలో ప్రైవేటు రాళ్లక్వారీ ఉంది. ఇదిలా ఉండగా అదే ప్రాంతానికి చెందిన రాజమాణిక్యం అనే వ్యక్తి గురువారం ఉదయం దగ్గరలో ఉన్న కొండ ఎక్కి వెళ్తుండగా స్థానికులు వెంబడించారు. అతను కొండపై ఓ స్థలం చూపించి, అక్కడ మురుగన్ విగ్రహం ఉందని చెప్పాడు. దీంతో స్థానికులు గుంత తవ్వి చూడగా పురాతన మురుగన్ రాతి విగ్రహం కనిపించింది. విగ్రహాన్ని సగం తవ్వగా అంతకుమించి బయటకు తీయలేకపోయారు. సమాచారం తెలిసిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని విగ్రహానికి అలంకరించి పూజలు చేస్తున్నారు. కొండపైకి వెళ్లేందుకు మార్గం ఏర్పాటు చేస్తున్నారు.

వెలుగుచూసిన విగ్రహం

(c) eenadu

మిస్టర్ భారత్ చిత్రీకరణ పూర్తి

సంబరాల్లో చిత్రబృందం

చెన్నై, న్యూస్‌టుడే: యూట్యూబ్ సెన్సేషనల్ బిక్కాస్ట్ భరత్, నిరంజన్‌లు 'మిస్టర్ భారత్' చిత్రం ద్వారా చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టారు. చిత్రంలో సంయుక్త విశ్వనాథన్, బాలా శరవణన్, నిధి ప్రదీప్, ఆర్.సుందర్‌రాజన్, లింగ, ఆదిత్య కతిర్ తదితరులు నటిస్తున్నారు. ప్యాషన్ స్టూడియోస్, జీ స్క్వాడ్, ది రూట్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ సమర్పిస్తున్నారు. నిరంజన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా చిత్రీకరణ పనులు పూర్తయ్యాయి. దీంతో చిత్రబృందం సంబరాలు చేసుకుంది.

కాళిదాస్-2 టీజర్ విడుదల

చెన్నై: శ్రీ సెంథిల్ దర్శకత్వంలో భరత్ హీరోగా 'కాళిదాస్-2' చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. అజయ్ కార్తిక్, ప్రకాశ్ రాజ్, ఆడుకళం కిశోర్, సురేశ్ మేనన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి శ్యామ్ సి.ఎస్ సంగీతం సమకూర్చారు. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు జరుగుతున్న నేపథ్యంలో టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. దీనిని నటుడు రవి మోహన్, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ విడుదల చేశారు.

ఆగస్టు 29న 'తణల్'...

చెన్నై: రవీంద్ర మాధవ దర్శకత్వంలో అదర్వ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'తణల్'. చిత్రీకరణ పనులు రెండేళ్ల కిందటే పూర్తయినా చిత్రం మాత్రం ఇంకా విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో ఆగస్టు 29న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో లావణ్య త్రిపాఠి కథానాయిక. శారా, సెల్వ, భరణి, అళగం పెరుమాళ్, బోస్ వెంకట్, లక్ష్మీప్రియ, భరత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. అన్నై ఫిలిమ్ ప్రొడక్షన్ నిర్మించిన ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించారు.



కవిన్‌కు జోడీగా ప్రియాంక మోహన్

చెన్నై: కెన్ రాయసన్ దర్శకత్వంలో కవిన్ తన 9వ చిత్రంలో నటించనున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రంలో ఆయనకు జంటగా ప్రియాంక మోహన్ నటించనున్నారు. చిత్రానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర నటీనటులు, సాంకేతిక కళాకారుల వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.

ప్రియాంక మోహన్, కవిన్

గూడ్సు రైలు ప్రమాదంపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీ

● నియమించిన దక్షిణ రైల్వే

వడపళని, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీపంలో ఇటీవల ముడిచమురుతో వెళ్తున్న గూడ్సు రైలులో సంభవించిన అగ్ని ప్రమాదంపై దక్షిణ రైల్వే నలుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రమాదానికి కారణాలపై ఆరా తీయనున్నారు. హార్బరు నుంచి వాలాజా వైపునకు ముడిచమురు వ్యాగన్లతో వెళ్తున్న గూడ్సు రైలు గత 13వ తేదీ తిరువళ్లూరు వద్ద రైలు పట్టాలు తప్పి అగ్నిప్రమాదానికి గురైంది. ఫలితంగా ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

సభ్యులు వీరే..: ఉన్నత స్థాయి కమిటీలో డిప్యూటీ చీఫ్ సిగ్నల్ ఆఫీసర్ (ట్రాఫిక్) నితిన్ నార్బర్ట్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (ఫ్రయిట్) ఎ.మొహమ్మద్ షమీమ్, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (జనరల్) ఆర్.నారాయణన్, డిప్యూటీ చీఫ్ సెక్రటరీ కమిషనర్ (హెడ్‌క్వార్టర్స్) వల్లేశ్వర బాబూజీ తోకల సభ్యులుగా ఉంటారు. కమిటీ సభ్యులు ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిఫారసు చేస్తారు. మంగళవారం కమిటీ చెన్నై డివిజన్‌లోని 16 మంది రైల్వే సిబ్బందిని సంబంధిత రికార్డులతో విచారణకు రావాల్సిందిగా కోరింది. 16 మందిలో గూడ్సు రైలు లోకో పైలట్, సీనియర్ అసిస్టెంట్ లోకో పైలట్, మంగళూరు-చెన్నై మెయిల్ (12602) లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్, తిరువళ్లూరు స్టేషను మాస్టర్, ఫ్రయిట్ ట్రెయిన్ కమర్షియల్ సూపర్‌వైజర్లు ఉన్నారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ స్టేషన్ సూపర్‌వైజర్‌ను కూడా కమిటీ విచారించాలనుకుంటోంది.

నగదు పంపిణీకి భాజపా నిర్వాహకులు సహకరించారు

● కోర్టులో తెలిపిన సీబీసీఐడీ

ప్యారిస్, న్యూస్‌టుడే: భాజపా నిర్వాహకుడు నయినార్ నాగేంద్రన్‌కు నగదు పంపిణీ చేసేందుకు సహాయపడినట్లు కాల్‌డేటా రికార్డ్ ద్వారా నిర్ధారణ అయినట్లు సీబీసీఐడీ కోర్టులో తెలిసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో చెన్నై-తిరునెల్వేలి ఎక్స్‌ప్రెస్ రైల్లో రూ.4 కోట్ల నగదు తరలిస్తున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్‌కి సమాచారం అందింది. అనంతరం తాంబరం రైల్వేస్టేషన్‌లో రైలు ఆపి తనిఖీలు చేపట్టారు. లెక్కల్లో రాని రూ.4 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు తీసుకెళ్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో ఆ నగదు తిరునెల్వేలి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసిన నయినార్ నాగేంద్రన్‌దనే సమాచారం వెలువడింది. ఈ కేసు సీబీసీఐడీకి బదిలీ అయింది. నయినార్ నాగేంద్రన్, భాజపా నిర్వాహకుడు కేశవ వినాయగం తదితర 25 మందికి సీబీసీఐడీ సమన్లు జారీచేసి దర్యాప్తు చేశారు. నగదు స్వాధీనం చేసుకున్న వ్యవహారంలో భాజపా నిర్వాహకులు ఎస్‌ఆర్ శేఖర్, కేశవ వినాయగం, గోవర్ధన్ తదితరులు నయినార్ నాగేంద్రన్‌కు నగదు పంపిణీ చేసేందుకు సహాయపడినట్లు సీబీసీఐడీ చెన్నై ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో తెలిపింది. భాజపా నిర్వాహకుడు, కొరియన్ రెస్టారెంట్ యజమాని గోవర్ధన్ డ్రైవరు విఘ్నేష్ ద్వారా బంగారు కడ్డీలకు బదులుగా రూ.97.92 లక్షలను ఇచ్చినట్లు సీబీసీఐడీ తెలిపింది. ఆ నగదు చేతులు మార్చేందుకు హవాలా బ్రోకర్ సూరజ్ సహాయం చేసినట్లు కాల్‌డేటా రికార్డ్ ద్వారా తెలిసినట్లు హవాలా బ్రోకర్ సూరజ్ బెయిల్ కోరిన పిటిషన్‌పై సీబీసీఐడీ కోర్టులో జవాబిచ్చింది.

నీలగిరి జిల్లాలో భారీవర్షం

ఈరోడ్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న వాననీరు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ఊటీ, కున్నూర్, గూడలూర్, కోత్తగిరి, బందలూర్ తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. కున్నూర్, దాని పరిసర ప్రాంతాలైన వెల్లింగ్టన్, ఓట్టుపట్టరై, అరువంగాడు, కొలకొంబై, కాట్టేరి తదితర ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం గురువారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది. పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. కోత్తగిరి, ఊటీ ప్రాంతాలలో రోడ్లు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయ్యన్‌కొల్లి-ఊరకొల్లి మార్గంలో కైయున్ని ప్రాంతంలో విద్యుత్తు తీగలపై చెట్టు విరిగి పడడంతో సరఫరా నిలిచిపోయింది. ● **విల్లివాక్కం:** ఈరోడ్ నగరంలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. దీంతో రోడ్లు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాలు చెరువులను తలపించాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ఆదరణ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరులోని రైతు బజారులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో సాగు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. జూన్ నెలలో 2.40 టన్నుల సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించినట్లు సదరుశాఖ డిప్యూటీ డైరెక్టర్ శశిరేఖ వెల్లడించారు. రైతు బజారులో ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడి ఇచ్చే సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

తిరువళ్లూరులో ఉద్యోగ మేళా నేడు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరులోని ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందులో 25కు పైగా ప్రైవేటు సంస్థలు పాల్గొని 250 మందిని ఎంపిక చేయనున్నాయని జిల్లా కలెక్టర్ ప్రతాప్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు www.tnprivatejobs.tn.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పది, ప్లస్‌టూ, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు.

ఆరోగ్య కిట్ల పంపిణీ

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం కన్నిగైప్పేర్‌లో రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్షయ, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధిగ్రస్థులకు కిట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎల్లాపురం యూనియన్ డీఎంకే కార్యదర్శి సత్యవేల్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ ముఖ్య అతిథిగా హాజరై 190 మందికి కిట్‌లు అందజేశారు. డీఎంకే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మూర్తి, సర్వసభ్య సభ్యుడు రామమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

చెరకు లారీలకు అడ్డు తగులుతున్న ఏనుగులు

లారీ నుంచి చెరకు గెడలను పీకుతున్న గున్న ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని తాళవాడి కొండ ప్రాంతంలో పండే చెరకును లారీల ద్వారా బన్నారి జాతీయ రహదారి మార్గంలో సత్యమంగళంలోని చక్కెర మిల్లుకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో గురువారం తింబం కొండ మార్గంలో సంచరించిన ఓ గున్న ఏనుగు ఓ చెరకు లారీని అడ్డుకుని చెరకు గెడలను పీక్కొని తిని తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయింది.

అన్నాడీఎంకే ఆందోళన

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా ఉత్తిరమేరూర్ పట్టణ పంచాయతీలో ప్రజలకు కనీస వసతులు కల్పించని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్నాడీఎంకే తరపున గురువారం ఉత్తిరమేరూర్ బస్టాండు వద్ద ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సోమసుందరం నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నాడీఎంకే సాహిత్య విభాగ కార్యదర్శి వైగై సెల్వన్, పెద్ద ఎత్తున నిర్వాహకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుకాణాల అద్దె తగ్గించాలని వ్యాపారులు...

సేలం, న్యూస్‌టుడే: సేలం పాత బస్టాండు సమీపంలో వీఓసీ పూల మార్కెట్లో కార్పొరేషన్ తరఫున 450 దుకాణాలను ఇటీవల నిర్మించారు. వాటికి నెలవారీ అద్దె రూ.15 వేల నుంచి రూ.21 వేల వరకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అద్దె తగ్గించాలంటూ అక్కడి వ్యాపారులు గురువారం ఆందోళన నిర్వహించారు. ప్రతీ దుకాణానికి రోజువారిగా రూ.200 మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారితో చర్చలు జరిపారు.

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కాంచీపురం: పడవేటమ్మవారి ఊరేగింపు

కాంచీపురం, న్యూస్‌టుడే: తమిళ మాసాల్లో పవిత్రమైన ఆడి మాసం గురువారం ప్రారంభమైంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఆడి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కాంచీపురం నుంచి తిరుపరుత్తి కుండ్రం వెళ్లే మార్గంలో ఉన్న పడవేటమ్మ ఆలయంలో గురువారం అమ్మవారి మూలవిరాట్టుకు, ఉత్సవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు పొంగళ్లు పెట్టి నైవేద్యంగా సమర్పించారు. తరువాత ఆలయం తరపున అమ్మవారికి అంబలి నైవేద్యంగా ఉంచారు. అమ్మవారిని అలంకరించి పూల సప్పరంపై కొలువుదీర్చి నగర వీధుల్లో ఊరేగించారు. ● **తిరుత్తణి:** ఆడి మాసం ప్రారంభమైన నేపథ్యంలో గురువారం తిరుత్తణిలోని అరక్క అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకస్వామి ఆలయంలోని మీనాక్షి అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.

తిరుత్తణి: అలంకరణలో మీనాక్షమ్మవారు. పూజల్లో పాల్గొన్న భక్తులు

భాజపా బెదిరింపుతోనే టీవీకే ప్రారంభం: అప్పావు

టీనగర్, న్యూస్‌టుడే: నటుడు విజయ్‌ను భాజపా బెదిరించి ఆయనతో కొత్త పార్టీ పెట్టేలా చేసిందని శాసనసభ స్పీకర్ అప్పావు ఆరోపించారు. గురువారం తిరునెల్వేలిలో విలేకర్లతో మాట్లాడారు. డీఎంకే ఓట్లను చీల్చాలని భాజపా విజయ్‌ను రంగంలోకి దింపిందన్నారు.

కరుణానిధి విగ్రహంపై నల్లరంగు పోసిన వృద్ధుడి విడుదల

సేలం, న్యూస్‌టుడే: సేలంలోని అన్నా పార్కు వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహంపై నల్లరంగు పోసిన వ్యవహారంలో పోలీసులు ఓ వృద్ధ వైద్యుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద దర్యాప్తు జరిపారు. ఈ నేపథ్యంలో అతను మానసిక దివ్యాంగుడిగా తెలియడంతో విడిచిపెట్టారు.

ఆవడిలో రూ.36 కోట్లతో బస్టాండు నిర్మాణం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆవడిలో ప్రస్తుతం 1.93 ఎకరాల విస్తీర్ణంలో బస్టాండు ఉంది. ఇక్కడి నుంచి చెన్నై, కోయంబేడు, తిరువళ్లూరు, తాంబరం, పూందమల్లి, తిరువళ్లూరు తదితర ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాలకూ కూడా సర్వీసులున్నాయి. ఆవడి మున్సిపాలిటీ స్థాయి పెరిగి కార్పొరేషన్‌గా ఎదగడంతో బస్టాండులో వసతులు మెరుగుపరచాలని పలువురు కోరుతున్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో మూడు అంతస్తులతో కూడిన బస్టాండు భవనం నిర్మించేందుకు నిర్ణయించారు. ఇందుకుగాను రూ.36 కోట్లను కేటాయించారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించి వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

నిరసనలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కోర్కెల సాధనకు ఉపాధ్యాయుల నిరసన

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద తమిళనాడు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యమం జాయింట్ యాక్షన్ కమిటీ తరపున గురువారం నిరసన దీక్ష చేపట్టారు. కమిటీ జిల్లా కార్యదర్శి కుప్పురామన్, జోసెఫ్ అన్నయ్య, సరస్వతి, స్టీఫెన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల హామీ ప్రకారం కొత్త పింఛను విధానం రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ సెకండరీ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసాలను తొలగించి, సమాన వేతనం ఇవ్వాలని, అధ్యాపకులకు వ్యతిరేకంగా ఉన్న జీవో 234ని రద్దు చేయాలని తదితర కోరికలను డిమాండ్ చేశారు. పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి ప్రైవేటు కల్యాణ మండపంలో ఉంచారు.

ఆరణి పంచాయతీ కౌన్సిలర్ల సమావేశం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆరణి పట్టణ పంచాయతీ కౌన్సిలర్ల సమావేశం గురువారం నిర్వహించారు. అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. వివిధ పార్టీలకు చెందిన వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, అదనంగా వర్షపు నీటి కాలువలు నిర్మించాలని, కొత్త బస్టాండు నిర్మాణ పనులను ప్రారంభించి యుద్ధప్రాదికన ముగించాలని కోరారు. పట్టణాభివృద్ధి పథకం కింద రూ.1.21 కోట్ల వ్యయంతో కొత్త రోడ్లు నిర్మించేందుకు తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈవో అబుబక్కర్, పంచాయతీ ఉపాధ్యక్షుడు సుకుమార్ పాల్గొన్నారు.

అన్నాడీఎంకేకు కనీస ఓట్లు కూడా రావు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే-భాజపా కూటమిని ప్రజలతోపాటు కార్యకర్తలు కూడా ఒప్పుకోవడం లేదని శివగంగై ఎంపీ కార్తిచిదంబరం తెలిపారు. అన్నాడీఎంకేకు కనీస ఓట్లు కూడా రావన్నారు. పుదుకోట్టై జిల్లా పొన్నమరావతి ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. విజయ్ విమర్శలు సరిగా లేవన్నారు. డీఎంకే నేతృత్వంలోని కూటమి ఐక్యంగా ఉందని, ఏ పార్టీ బయటికెళ్లదన్నారు. తిరుచ్చి శివ వ్యాఖ్యలను పెద్దవి చేయాల్సిన అవసరం లేదన్నారు.

ఘటనాస్థలి

కారును ఢీకొన్న ట్యాంకర్ లారీ

● భార్యాభర్తలు, కుమారుడి మృతి

అరక్కోణం, న్యూస్‌టుడే: కారును ట్యాంకరు లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు.. రాణిపేట జిల్లా అరక్కోణం పట్టణం ధర్మరాయ వీధికి చెందిన వెంకటేశన్ (49) గురువారం ఉదయం తన భార్య లత (46), ఇద్దరు కుమారులతో కలిసి కారులో కాంచీపురం బయలుదేరారు. కారును అతని కుమారుడు దినేష్ అలియాస్ దీనా (22) నడిపాడు. పల్లూరు పరువమేడు వద్ద వెళుతుండగా ఎదురుగా వేగంగా వచ్చిన ట్యాంకరు లారీ కారును బలంగా ఢీకొని బోల్తాపడింది. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. దినేష్ కారు శిథిలాల్లో చిక్కుకున్నాడు. లత అక్కడికక్కడే మృతిచెందింది. నెమిలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లత మృతదేహాన్ని పోస్టుమార్టానికి, గాయపడిన వెంకటేశన్, దీనాలను కాంచీపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారిని పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన మరో కుమారుడిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలీలతో వెళ్తున్న వాహనం బోల్తాపడి ముగ్గురు...

ఘటనాస్థలి

ట్రిప్లికేన్: కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చి సమీపం నవమలైలోని కొండ గ్రామాల ప్రజలు పనుల కోసం దగ్గరలోని సమీప గ్రామాలకు వెళ్తుంటారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం 20మందికి పైగా కాట్టంపట్టి వద్ద పొలం పనులకు సరకు వాహనంలో బయల్దేరారు. వాహనాన్ని దేవబాలు అనే వ్యక్తి నడిపాడు. ఆళియార్ సమీపం సిన్నార్‌పతి కొండ మార్గంలో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో 20మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. రాణి అనే మహిళ ఘటనాస్థలంలోనే మృతిచెందింది. క్షతగాత్రులను స్థానికులు పొళ్లాచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తిలగరాజ్ అనే వ్యక్తి మృతిచెందాడు. అదేవిధంగా కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్న మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై పొళ్లాచ్చి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బైక్ రైడర్...

శివరాజ్ మృతదేహం

వేళచ్చేరి: కళ్లకుచ్చి బైపాస్ రోడ్డులో అన్నా పైవంతెన వద్ద గురువారం ఉదయం సేలం నుంచి పుదుచ్చేరికి వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం రోడ్డు మధ్యలో డివైడర్‌పై ఉంచిన ప్రమాద హెచ్చరిక బోర్డును ఢీకొంది. దీంతో అదుపుతప్పిన వాహనం కిందపడటంతో దానిపై ఉన్న పుదుచ్చేరికి చెందిన బైక్ రైడర్ శివరాజ్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కళ్లకురిచ్చి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

సుడిగుండంలో చిక్కుకొని యువకుడు...

ఆర్కేనగర్: మదురైకు చెందిన భరత్ (25) సహా 8మంది దిండుక్కల్ జిల్లా కొడైకెనాల్‌కు పర్యాటకానికి వెళ్లారు. బుధవారం సాయంత్రం పెత్తుపారై ప్రాంతంలోని జలపాతంలో స్నానానికి వెళ్లగా వర్షం కురవడంతో నీటి ప్రవాహం అధికంగా ఉండి సుడిగుండం ఏర్పడింది. అందులో చిక్కుకున్న భరత్ గల్లంతయ్యాడు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భరత్ కోసం గాలింపు చేపట్టారు. రాత్రి 10గంటల సమయంలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిని పట్టుకునే క్రమంలో బావిలో పడిన వృద్ధురాలు...

ఆర్కేనగర్: తిరుచ్చి జిల్లా మణప్పారై సమీపం నడుపట్టికి చెందిన పళనిసామి భార్య నాగరత్నం (60) వ్యవసాయ కూలీ. ఈమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం ఆమె పెంచుతున్న కోడి సమీపంలని 50 అడుగుల లోతు బావిపై నిలబడి ఉండగా పట్టుకునే యత్నంలో నాగరత్నం అదుపుతప్పి బావిలో పడిపోయింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని వృద్ధురాలి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్..

ఏలుమలై (పాత చిత్రం)

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు సర్కిల్ డొంకరాయి సీఆర్పీఎఫ్ క్యాంపు, బీ-42 బెటాలియన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై జిల్లా పడివేడుకు చెందిన ఏలుమలై(59) బుధవారం అర్ధరాత్రి హఠాన్మరణం చెందారు. రెండు గంటల సమయంలో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని తోటి సిబ్బందికి తెలపడంతో ఏపీ జెన్‌కో అంబులెన్స్‌లో డొంకరాయి జెన్‌కో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యాధికారి సుభాష్ ఈసీజీ తీసి వైద్యం చేస్తుండగా గుండెపోటుతో మృతిచెందారు. అధికారులు, జవాన్లు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

వంతెన పైనుంచి పడిన కారు

వ్యక్తి మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రమాదానికి గురైన కారు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఓమలూరు సమీపం ముక్కనూర్ ప్రాంతానికి చెందిన కూలీ వేలాయుధం (52), ఆయన భార్య మాధవి (48), కుమారుడు మంజునాథ్ (24), వేలాయుధం తమ్ముడు ధర్మన్ (44) కలిసి బెంగళూరు నుంచి కారులో చెంగల్పట్టు సమీపంలోని వారాహి అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. కారును మంజునాథ్ నడిపాడు. గురువారం వేకువజామున తిరువణ్ణామలై జిల్లా కీళ్‌పెన్నాత్తూర్ సమీపం మలపాంబాడి కూడలి రోడ్డు వద్ద అదుపుతప్పిన కారు వంతెన పైనుంచి కిందపడింది. ప్రమాదంలో వేలాయుధం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

వివాహిత బలవన్మరణం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళవేర్కాడుకు చెందిన జయశీలన్ జాలరి. ఈయనకు భార్య కార్తిక (30), ఇద్దరు పిల్లలున్నారు. వీరికి ఎదురింట్లో ఉంటున్న సురేష్-రేణుక దంపతులతో గొడవలున్నాయి. బుధవారం రాత్రి వీరి మధ్య తగాదా జరిగింది. ఆవేశంతో సురేష్ దంపతులు దాడి చేయడంతో జయశీలన్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. ఘటనతో మనస్తాపం చెందిన కార్తిక ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తిరుప్పాలైవనం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ వ్యవహారంలో యువకుడు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా కుంభకోణం సమీపం మేలకావేరి ప్రాంతానికి చెందిన ఓ యువతిని సతీష్‌కుమార్ అనే యువకుడు 10ఏళ్లుగా ప్రేమిస్తున్నాడు. వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాల కారణంగా విడిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో మనస్తాపానికి గురైన సతీష్‌కుమార్ గురువారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

ఎళిల్ మురుగన్

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై గిండికి చెందిన ఎళిల్‌మురుగన్, సుగుణ (38) దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి ఇంటి మొదటి అంతస్తులో సుగుణ సోదరుడు సురేష్‌బాబు కుటుంబంతో ఉంటున్నాడు. సుగుణకు పుట్టుకతోనే మూగ, చెవుడు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం భార్యాభర్తల మధ్య కుర్చీ వ్యవహారంలో గొడవ జరిగింది. ఆవేశంతో ఎళిల్‌మురుగన్ భార్య చెంపపై కొట్టడంతో ఆమె కిందపడి స్పృహకోల్పోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. గిండి పోలీసులు కేసు నమోదు చేసి బుధవారం ఎళిల్‌మురుగన్‌ని అరెస్టు చేశారు. బుధవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

నగదు మోసానికి పాల్పడిన నిందితుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తండలం గ్రామానికి చెందిన కిషోర్ అనే వ్యక్తి ఇళ్ల వద్ద నుంచే ఆదాయం పొందవచ్చని ఉన్న ఆకర్షణీయ ప్రకటనను సామాజిక మాధ్యమాల్లో చూశాడు. నిజమని నమ్మి రూ.97.33 లక్షలను పలువురు వ్యక్తుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాడు. తర్వాత అతనికి ఎలాంటి డబ్బులు అందలేదు. మోసపోయినట్లు గ్రహించి ఆవడి క్రైం బ్రాంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి మోసానికి పాల్పడిన అంబత్తూరు వినాయకపురానికి చెందిన సెంథిల్‌కుమార్‌ని గురువారం అరెస్టు చేశారు.

మరో కేసులో ఒకరు...

ప్యారిస్: చెన్నై అన్నానగర్‌లో ఉంటున్న మణికంఠన్ అనే వ్యక్తికి 2024 డిసెంబరులో అయనావరం భారతి నగర్‌కు చెందిన శివకుమార్ అనే వ్యక్తి రూ.15 లక్షలకు ఇల్లు లీజుకి ఇస్తానని చెప్పాడు. మణికంఠన్ అతనికి నగదు ఇచ్చాడు. తర్వాత శివకుమార్ ఇల్లు లీజుకు ఇవ్వకుండా ఆలస్యం చేశాడు. తన నగదు తిరిగివ్వాలని మణికంఠన్ అడగడంతో కొంచెం కొంచెంగా రూ.4.5 లక్షలు మాత్రమే ఇచ్చాడు. మిగిలినది ఇవ్వమని అడిగితే బెదిరింపులకి పాల్పడటంతో బాధితుడు అయనావరం పోలీసులకి ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి శివకుమార్‌ని బుధవారం అరెస్టు చేశారు.

బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తి కోసం గాలింపు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీప గ్రామానికి చెందిన పదేళ్ల విద్యార్థిని నాలుగో తరగతి చదువుతోంది. ఈమె రెండ్రోజుల క్రితం పాఠశాల నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ఓ వ్యక్తి వెంట నడుస్తూ ఆమెతో మాటలు కలిపాడు. ఉన్నట్టుండి బాలికను భుజంపై వేసుకుని సమీపంలోని మామిడి తోటకు తీసుకెళ్లాడు. అక్కడ లైంగిక వేధింపులకు పాల్పడటంతో బాలిక పెద్దగా కేకలు వేసింది. చుట్టుపక్కలవారు అక్కడికి చేరుకోవడంతో నిందితుడు పారిపోయాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆరంబాక్కం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు 4 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పడ్డాయి. బాలికను తీసుకెళ్తున్న సీసీ కెమెరాల దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

ఉపాధ్యాయుడిపై మద్యం సీసాతో విద్యార్థుల దాడి

ప్యారిస్, న్యూస్‌టుడే: విరుదునగర్ జిల్లా శివకాశి సమీపం తిరుత్తంగల్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మదురైకి చెందిన షణ్ముగసుందరం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. బుధవారం ఆయన ఎప్పటిలాగానే తరగతి గదిలో ఉండగా ఇద్దరు ప్లస్‌టూ విద్యార్థులు బయట తిరుగుతున్నట్లు తెలుస్తోంది. అప్పుడు ఉపాధ్యాయుడు వారిని మందలించడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యార్థులు ఆవేశంతో మద్యం సీసాతో ఉపాధ్యాయుడి తలపై దాడిచేశారు. అతని తలకు గాయమడంతో తోటి ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలించారు బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా వారికి సహాయం చేసిన మరో ఇద్దరు విద్యార్థులను పాఠశాల నుంచి సస్పెండు చేశారు.

కాట్పాడి చెక్‌పోస్ట్‌లో రూ.95వేల నగదు స్వాధీనం

వేలూరు: వేలూరు జిల్లా కాట్పాడి క్రిస్టియన్‌పేటలోని తమిళనాడు-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఆర్టీవో చెక్‌పోస్ట్ ఉంది. ఇక్కడ వాహనాల డ్రైవర్ల నుంచి నగదు వసూలు చేస్తున్నట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు అందింది. ఆ మేరకు జిల్లా అనిశా విభాగ డీఎస్పీ శంకర్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ మైథిలి, సిబ్బంది గురువారం తెల్లవారుజామున చెక్‌పోస్టులో సోదాలు నిర్వహించారు. అక్కడ లెక్కల్లోకి రాని రూ.95వేలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రాంతీయ రవాణా అధికారులు ట్రక్కులు, ఇతర వాహనాల చోదకుల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

■ ఆక్రమణలు, దారి లేక శ్మశాన వాటికల్లో సమస్యలు
■ అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లోనే

ఆఖరి ఘట్టానికీ అగచాట్లే!

ఏర్పేడు మండలం ఎండీ పుత్తూరులో అంత్యక్రియలకు ఇబ్బందులు (పాతచిత్రం)

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: మనిషి మరణించిన తర్వాత చివరి ఘట్టం గౌరవ ప్రదంగా జరగాలని మృతుల కుటుంబసభ్యులు, బంధువులు కోరుకుంటారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని శ్మశాన వాటికలకు వెళ్లడానికి దారి సక్రమంగా లేకపోవడం, అన్యాక్రాంతం కావడం వంటి కారణాలతో అంత్యక్రియలకు అగచాట్లు తప్పడం లేదు. కొన్ని గ్రామాలకు మరుభూములే లేనందున మృతదేహాన్ని తీసుకుని కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో జిల్లా యంత్రాంగం ప్రయత్నం చేసినా అవి మధ్యలోనే ఆగిపోయాయి. ఇప్పుడైనా ప్రాధాన్య పనుల జాబితాలో చేర్చి నిర్దిష్ట ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తవు.

● ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా పని చేసిన సిద్ధార్థ జైన్.. కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శ్మశాన వాటిక ఉండేలా కొంతవరకు కసరత్తు చేశారు. భూసేకరణలో ఇబ్బందులు తలెత్తడం, పలువురు దారి ఇవ్వడానికి నిరాసక్తత వ్యక్తం చేయడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు.

1,639 ఆవాసాల్లో కష్టాలు

జిల్లా విభజనకు ముందు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన హరినారాయణన్.. ఏయే గ్రామాల్లోని ప్రజలు అవస్థలు పడుతున్నారో గుర్తించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ యంత్రాంగం ప్రతి గ్రామంలో కనీసం అర ఎకరా మరుభూమికి స్థలం గుర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అప్పట్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,639 ఆవాసాల్లో ఇబ్బందులు ఉన్నాయని నిర్ధారించారు. అప్పుడు కూడా భూసేకరణ సాగలేదు.

ఇప్పటికైనా దృష్టి పెడితేనే

శ్మశాన వాటికల సమస్య ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లోనే ఉంది. ఇప్పటికే ఎక్కడెక్కడ సమస్యలున్నాయో అధికార యంత్రాంగానికి తెలిసినందున భూసేకరణపై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ నిధులతో మరుభూములను శుభ్రం చేయిస్తోంది. తద్వారా గతంతో పోలిస్తే ఇప్పుడు ఇక్కట్లు తప్పాయి. మిగతాచోట్ల కూడా ఇదేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఒకట్రెండు సంవత్సరాల్లో శ్మశాన వాటికల్లో సమస్యలు తలెత్తవు. రెండు జిల్లాల కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తున్న నేపథ్యంలో ఇప్పుడైనా వీటన్నింటినీ కొలిక్కి తేవాలి.

తరచూ ధర్నాలు, ఆందోళనలు

శ్మశాన వాటికల ఆక్రమణలపై చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తరచూ ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల రామకుప్పం మండలం 89. పెద్దూరులో వృద్ధురాలి అంత్యక్రియలకు స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశాయి. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లెలో ఓ వీఆర్వో శ్మశాన వాటికను ఆక్రమించారని.. మృతదేహాన్ని తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉంచి గ్రామస్థులు నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా కేవీబీపురం, నాగలాపురం, నారాయణవనం, ఏర్పేడు, పుత్తూరు, తదితర మండలాల్లో మరుభూమికి సరైన దారి సౌకర్యం లేదు. దీంతో వర్షాకాలంలో వాగులు, వంకల్లో నడుము లోతు ప్రవాహాన్ని దాటుకుని అంత్యక్రియలు జరపాల్సి వస్తోంది.

ఐవోసీఎల్‌తో తితిదే ఒప్పందం

ఎల్పీజీ సరఫరాకు ఐవోసీఎల్ సంస్థతో తితిదే ఒప్పందం కుదుర్చుకుంది. తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్రం నిర్మాణానికి గురువారం ఐవోసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్‌తో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు భూమిపూజ నిర్వహించారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి హాజరయ్యారు. - న్యూస్‌టుడే, తిరుమల

విద్యార్థుల ఖాతాలకే తల్లికి వందనం

జిల్లాలో 9,301 మంది ఎస్సీ బాలలకు లబ్ధి

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు 'తల్లికి వందనం' అమలుచేస్తోంది. పథకం ద్వారా మొత్తం రూ.15 వేలు అందిస్తుండగా అందులో రూ.13 వేలు తల్లుల ఖాతాలకు, మిగిలిన రూ.2 వేలు పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి కోసం కలెక్టర్ ఖాతాకు జమ చేస్తారు. 2025- 26లో నూతనంగా ఇంటర్‌లో చేరిన ఎస్సీ విద్యార్థులకు మాత్రం పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద నేరుగా విద్యార్థి ఖాతాకే నగదు జమచేసేలా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రూ.15వేలో రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం ఉంటుంది. బ్యాంక్ ఖాతాలు లేని ఎస్సీ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ) ఖాతాలు తెరిపిస్తారు. ఈ విధంగా రెండు వారాల్లోనే అదనపు మందికి ఖాతాలు తెరిపించినట్లు జిల్లా అధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులు, నగదు జమ వివరాలిలా..

ఇంటర్	మొత్తం	లబ్ధిపొందినవారు	రూ.కోట్లలో
ప్రథమ	4,360	3,944	2.36
ద్వితీయ	5,443	5,357	4.77

రుణం కొండంత.. రికవరీ గోరంత

వైకాపా హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నా ఎస్సీలు అంటూ ఊరూరా ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి రాగానే వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. తెదేపా హయాంలో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు రద్దు చేసి ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. ఐదేళ్లలో కనీసం ఒక్క పథకం అమలు చేయలేదు. 2021-22లో ఉమ్మడి జిల్లాలో రూ.28.77 లక్షలతో ఏడు యూనిట్లు మాత్రమే మంజూరు చేశారు. ఎస్సీ యువ ప్రణాళిక నిధులను దారి మళ్లించారు. రుణాలు మంజూరు చేయకపోగా, పాతవాటిని రికవరీ చేయలేదు.

ఉమ్మడి జిల్లాలో రుణాలు ఇలా..

లబ్ధిదారులు	మంజూరు చేసిన రుణం	రికవరీ	బకాయిలు
1,139	రూ.26,63,29,212	రూ.6,10,92,920	రూ.20,52,36,292

పేరుకుపోయిన బకాయిలు

● తెదేపా హయాంలో 2015-18 మధ్య ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 736 మందికి నేషనల్ షెడ్యూల్డ్ కులాల ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్ఎఫ్‌డీసీ) పథకం కింద రూ.23.50 కోట్లు రుణం మంజూరు చేశారు. ఇందులో రూ.5.57 కోట్లు రికవరీ చేయగా, వడ్డీతో కలిపి రూ.19.90 కోట్లు బకాయిలు ఉన్నాయి. నేషనల్ సఫాయి కర్మచారీ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌కేఎఫ్‌డీసీ) పథకం కింద 396 మందికి రూ.6.50 కోట్లు మంజూరు చేశారు. అందులో రూ.52.10 లక్షలే రికవరీ చేయగా, వడ్డీతో కలిపి రూ.6.44 కోట్లు బకాయిలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వంలో ఏడుగురికి రూ.27.93 లక్షలు రుణమిచ్చారు, రూ.95 వేలు రికవరీ చేశారు. వడ్డీతో కలిపి రూ.28.77 లక్షలు బకాయిలున్నాయి. మొత్తంగా రూ.23.63 కోట్లు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయగా, రూ.6 కోట్లు మాత్రమే రికవరీ చేశారు. ఇంకా రూ.20.52 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది.

బకాయిదారులకు తాఖీదులు..

కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల కింద మంజూరు చేసే రుణాలను నిర్ణీత వ్యవధిలో రికవరీ చేస్తేనే మరుసటి ఆర్థిక సంవత్సరంలో మరింత మంది స్వయం ఉపాధికి రుణాలు మంజూరు చేస్తారు. వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్‌ను గాలికి వదిలేయడంతో కొత్త రుణాలు ఇవ్వకపోగా, అంతకు ముందు ఇచ్చిన రుణాలను రికవరీ చేయడంలోనూ విఫలమైంది. దీంతో రుణం తీసుకున్న వారిలో పలువురు యూనిట్లను మూసేయగా, వాహనాలు విక్రయించేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో రుణాలు చెల్లించలేదు. దీంతో కొత్త వారికి అవకాశం లేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేస్తోంది. మొండి బకాయిల రికవరీకి చర్యలు చేపట్టింది. రుణాలు తీసుకున్న వారితో పాటు, వారికి జామీను ఇచ్చిన వారికి తాఖీదులు సిద్ధం చేసింది. పాతవి రికవరీ అయితే కొత్త వారికి రుణాలు అందనున్నాయి.

రికవరీకి చర్యలు చేపడుతున్నాం..

ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల కింద మంజూరు చేసిన రుణాలు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయి. రుణం తీసుకున్న వారితో పాటు, జామీనుదారులకు తాఖీదులు ఇస్తున్నాం. త్వరలో బకాయిలు రాబట్టి, మరింత మంది ఎస్సీ నిరుద్యోగులకు రుణం మంజూరయ్యేలా కృషి చేస్తాం. - శ్రీదేవి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్

ఆహారశుద్ధి కేంద్రాలతో రైతులకు అండ

☛ వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్

జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవేశ్ దేవల్, చిత్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆహారశుద్ధి కేంద్రాలతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం సాకారం చేసుకోవచ్చని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్ పేర్కొన్నారు. తిరుపతి ఐఐటీ, మెప్మా ఆధ్వర్యంలో రూ.3.95 కోట్లతో నిర్మించిన కామన్ ఇంక్యుబేషన్ సెంటర్ (సీఐసీ)ని మంత్రి వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించారు. ముందుగా ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ మామిడి, టమాటా రైతులకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంకా మెరుగైన వసతులకు రూ.60 లక్షలు అవసరమని, ఆ నిధులకు ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. పుణెకు చెందిన బేవరేజ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు కిరణ్, ఐఐటీ కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థి గుప్తాతో మంత్రి చిరాగ్ పాస్వాన్ ముఖాముఖి మాట్లాడారు. స్వస్థ బ్రాండ్ ఆవిష్కరించారు. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి దేవేశ్ దేవల్, చిరంజీవి చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, సీఈవో శేఖర్ బాబు, రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోండి: కలెక్టర్

మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని కలెక్టర్ డా.వెంకటేశ్వర్, కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను కోరారు. ఈ ఏడాది తోతాపూరి మామిడి 6 లక్షల టన్నులకు పైగా ఉత్పత్తి రాగా.. యుద్ధాలతో ఎగుమతులు తగ్గడంతో ధర పడిపోయిందన్నారు. పల్ప్ మామిడికి డిమాండ్ కల్పించేలా చూడాలన్నారు. ఎగుమతుల అడ్డంకులు తొలగించాలని కోరారు.

భూతవాహనా.. భక్తరక్షకా

ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కుమారస్వామి భక్తరక్షకుడిగా భూత వాహనాన్ని అధిరోహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవల్లీ, దేవసేన సమేతుడైన చెంగల్వరాయ స్వామికి విశేష అలంకరణలు చేపట్టారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎటువంటి టికెట్లు లేని భక్తులకు 16 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 75,104 మంది దర్శించుకోగా రూ.3.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

తిరుపతికి.. స్వచ్ఛ ఖ్యాతి

రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, మేయర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతిని మరో పురస్కారం వరించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ - 2024 పోటీల్లో సూపర్ స్వచ్ఛ లీగ్ విభాగంలో మూడులక్షల లోపు జనాభా గల నగరాల్లో పురస్కారానికి ఎంపికైంది. న్యూదిల్లీలో గురువారం నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక మేయర్ డా. శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పురస్కారం అందుకున్నారు. అధికారులు, కార్పొరేటర్లు, కార్మికులు, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని మేయర్, కమిషనర్ అన్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)

భూసారం తెలిసేదెప్పుడు..?

భూసారాన్ని తెలుసుకుని, అందుకు తగ్గట్లు రైతులకు సూచనలు ఇచ్చి, అధిక దిగుబడులు సాధించే యత్నం చేయాలని వ్యవసాయశాఖ తలచింది. మట్టి నమూనాలు సేకరించి నెలల గడుస్తున్నా.. వాటి ఫలితాల తెలియజేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. రైతులు వాటి కోసం ఎదురుచూస్తున్నారు. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

సూళ్లూరుపేట: మట్టి నమూనాల సేకరణలో సిబ్బంది

జిల్లాలో వివరాలు

మట్టి నమూనాల సేకరణ మండలాలు: 33

రైతు సేవా కేంద్రాలు: 445

సేకరించిన మట్టి నమూనాలు: 24,773

■ అన్నదాతల ఎదురుచూపు

జిల్లాలో చాలాచోట్ల ఇప్పటికే ముందస్తు ఖరీఫ్ ప్రారంభమైంది. రైతుసేవా కేంద్రాల సిబ్బంది పొలాల్లోకి వెళ్లి ప్రతి 2.5 ఎకరాలను ఒక యూనిట్‌గా మట్టి నమూనాలను జీపీఎస్ ఆధారంగా సేకరించారు. వాటిని తిరుపతిలోని భూసార పరీక్షా కేంద్రానికి పంపారు. అక్కడ పరీక్షించి, పూర్తి వివరాలను నమోదు చేసి, రైతులకు అందజేయాల్సి ఉంది. కానీ భూసార పరీక్ష ఫలితాలు నేటికీ రాలేదు. వాటిని రైతుల చరవాణులకు సమాచారం పంపాలి. ఇందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సైతం వ్యవసాయశాఖ రూపొందించింది. అయితే నేటికీ రాకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

భూమిలో పోషకాల విలువ

వ్యవసాయ శాఖ చేపట్టిన భూసార పరీక్షలతో నేల స్వభావం తెలుసుకోవచ్చు. ఆ నేలకు అనుకూలమైన పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది. నేలలో పోషక విలువలు ఎంత పరిమాణంలో ఉన్నాయో సులువుగా తెలుసుకునే వీలుంది. ఎరువులను కావాల్సిన మేర వినియోగించి, ఖర్చు తగ్గించుకుని నికర ఆదాయం పొందే వీలుంది. దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చు.

● పరీక్షలు జరుగుతున్నాయి.. జిల్లా కేంద్రంలోని ల్యాబ్‌లో భూసార పరీక్షలు చేస్తున్నారు. త్వరలో వివరాలు రానున్నాయి. వచ్చిన వెంటనే రైతులకు కార్డుల రూపంలో భూసార వివరాలు తెలియజేస్తాం. దీనిపై రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. - కాంచన, ఇన్‌ఛార్జి ఏడీఏ, సూళ్లూరుపేట

ఏఎంసీ ఛైర్మన్ల నియామకం

రమేష్, సూళ్లూరుపేట | ప్రవీణ్, నాయుడుపేట | నీరజ, గూడూరు | ప్రమీల, వాకాడు | విశ్వనాథం, వెంకటగిరి | మౌనిక, తిరుచానూరు

గూడూరు గ్రామీణం, వెంకటగిరి, తిరుచానూరు, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల(ఏఎంసీ)ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సూళ్లూరుపేట ఏఎంసీ ఛైర్మన్‌గా పట్టణ తెదేపా అధ్యక్షుడు ఆకుతోట రమేష్, నాయుడుపేటకు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉయ్యాల ప్రవీణ్, గూడూరుకు చిల్లకూరు నీరజ, వాకాడుకు కోటకు చెందిన మర్రి ప్రమీల, వెంకటగిరికి తెదేపా నేత విశ్వనాథం, తిరుచానూరుకు యు.మౌనికను నియమించారు.

మూడురోజులు తపాలా సేవలకు అంతరాయం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తపాలా శాఖ తిరుపతి డివిజన్ పరిధిలో ఈ నెల 22 నుంచి ఐ.టి. 2.0 డిజిటల్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ సైదా తన్వీర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19 నుంచి 21 వ తేదీ వరకు డివిజన్‌లో పలు సేవలకు అంతరాయం కలుగుతుందని, లావాదేవీలకు అవకాశం లేనందున వినియోగదారులు ప్రత్యామ్నాయాలు చూసుకోవాలని ఆమె తెలిపారు.

పరుగు సాధన చేస్తూ కుప్పకూలి మృతి

భాస్కర్ (పాతచిత్రం)

నాగలాపురం, న్యూస్‌టుడే: పోలీసు ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పరుగు సాధన చేస్తున్న ఆ యువకుడు.. లక్ష్యం చేరకుండానే అనంత లోకాలకు తరలివెళ్లారు. పరుగు సాధన చేస్తూ కుప్పకూలి మృతి చెందిన విషాద ఘటన నాగలాపురం మండలం సురుటుపల్లిలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. సురుటుపల్లికి చెందిన భాస్కర్ (21) డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. పోలీసు కావాలన్న లక్ష్యంతో ఇప్పటి నుంచే పరుగు సాధన చేస్తున్నారు. స్నేహితులతో కలిసి ఉదయం కారణి గ్రామం వైపు పరుగు సాధన ప్రారంభించారు. ఈ క్రమంలో కారణేశ్వరాలయం వద్ద కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో మిత్రులు ఊత్తుకోట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.

పాకాలలో అమానుషం

పాకాల మండలంలో దారుణం చోటుచేసుకుంది. ఓ భర్త ఇల్లాలితోపాటు ముక్కపచ్చలారని ఇద్దరి బిడ్డలను పొట్టనపెట్టుకున్నాడు. నమ్మి వెంటవచ్చిన వారిని బావిలోకి తేసేయడంతో ముగ్గురూ ప్రాణాలు వదిలారు. పిల్లలను మంచిగా చూసుకుంటాడని అన్నీ భరిస్తూ వచ్చినా చివరకు ఇలా చేశాడంటూ బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. - న్యూస్‌టుడే, పాకాల

26న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

చిత్తూరు జడ్పీ: జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈ నెల 26న నిర్వహించనున్నామని సీఈవో రవికుమార్‌నాయుడు తెలిపారు. ఒకటి నుంచి ఏడు సంఘాల సమావేశాలు జడ్పీ సమావేశ మందిరంలో జరుగుతాయని, సంబంధిత జడ్పీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

కొన్నింటికే.. శ్రావణశోభ

● జిల్లాలో కొనసాగుతోన్న గృహనిర్మాణం

● ఏడాదిలో 8,104 ఇళ్లు పూర్తి



శానంబట్ల సమీపంలోని ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: జిల్లాలో పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. వైకాపా పాలనలో ప్రారంభమైన నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోగా అంతకుముందు తెదేపా సర్కారు చేపట్టిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ బాధ్యతల నుంచి జగన్ ప్రభుత్వం తప్పించుకుంది. కూటమి ప్రభుత్వం రాగానే లబ్ధిదారుల కల నెరవేర్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో అడ్డంకులు తప్పడం లేదు. ఏడాదిలో పీఎంఏవై-1.0 పథకాన్ని పూర్తిచేసి 2.0కు శ్రీకారం చుట్టాలని ప్రయత్నించినా ఇందుకు మరింత సమయం పట్టేలా కనిపిస్తోంది.

ఏడాదిలో 8,104 నిర్మాణాలు పూర్తి

వైకాపా ప్రభుత్వం జిల్లాలో 72,436 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించినా భూవివాదాలు, ల్యాండ్ క్లియరెన్స్ లేకపోవడం, కోర్టు కేసుల నేపథ్యంలో చివరకు 62,079 ఇళ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతులు లభించాయి. దాదాపు 10,357 ఇళ్ల పట్టాలకు సంబంధించి వివాదాలు చుట్టుముట్టాయి. వైకాపా నాలుగేళ్లలో 20,845 ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయగా కూటమి సర్కారు ఏడాదిలో 8,104 ఇళ్లను పూర్తి చేసింది. మొత్తం మీద జిల్లాలో 28,149 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన 33,930 వివిధ దశల్లో ఉన్నాయి. మరోవైపు పట్టాల పంపిణీ పూర్తిచేసుకుని పీఎంఏవై 2.0 నిర్మాణాల ప్రారంభానికి మరింత సమయం పట్టేలా ఉంది.

జిల్లాలో పీఎంఏవై 1.0 పురోగతి ఇలా..

నియోజకవర్గం	మంజూరు	పూర్తి	పురోగతిలో
తిరుపతి	15,861	3,120	12,741
చంద్రగిరి	9,875	5,251	4,624
నగరి	3,510	2598	912
సూళ్లూరుపేట	6,370	3,323	3,047
సత్యవేడు	8844	5980	2864
గూడూరు	4,110	1613	2,497
వెంకటగిరి	3193	1,653	1540
శ్రీకాళహస్తి	10,316	4,611	5705

లబ్ధిదారులు ముందుకు రావడం లేదు

యూనిట్ వ్యయం తక్కువగా ఉండటం, సుదూరు ప్రాంతాల్లో స్థలాలు కేటాయించిన నేపథ్యంలో చాలామంది సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇటీవల లబ్ధిదారులను మ్యాపింగ్ చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినా స్పందన లేదు. 53 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయగలిగాం. 60 శాతం సాధ్యమయ్యేలా కనిపిస్తోంది. - దయాకర్, పీడీ, జిల్లా గృహనిర్మాణ సంస్థ

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

తిరుపతి కలెక్టరేట్, రేణిగుంట: సీఎం చంద్రబాబు శనివారం జిల్లా పర్యటనకు వస్తున్నందున ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం విమానాశ్రయం, తన క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అధికారులతో సమీక్షించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా తూకివాకం వద్ద డ్రైవేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, కపిలతీర్థం, పోలీస్ కవాతు మైదానంలో జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో, ఏర్పేడు ఐఐటీలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. భద్రత విషయంలో రాజీలేదని ఎస్పీ తెలిపారు. జేసీ శుభం భన్సల్, అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, వెంకట్రావు పాల్గొన్నారు.

తిరుపతిలో.. కుండపోత వర్షం

పాత కార్పొరేషన్ కూడలి నుంచి లీలామహల్‌కు వెళ్లే మార్గంలో..

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరాన్ని గురువారం రాత్రి కుండపోత వర్షం ముంచెత్తింది. రెండుగంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరంలోని రోడ్లు, మురుగునీటి కాలువలు జలమయమయ్యాయి. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ప్రారంభమైన వర్షం నిరంతరాయంగా రాత్రి 9.30 గంటల వరకు కురవడంతో జనజీవనం స్తంభించింది.

మళ్లీ చిరుత కలకలం

జూ పార్క్ సమీపంలో ఉన్న చిరుత

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిరుత అలజడి మళ్లీ మొదలైంది. ఇటీవల అటవీశాఖ అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్వీయూ, వేదిక్ అధికారులను అప్రమత్తం చేశారు. గురువారం ఉదయం జూపార్కు సమీపంలోని పిట్టగోడపై చిరుత ఉండటాన్ని స్థానికులు గుర్తించి వీడియోల్లో బంధించారు. అటవీశాఖ ట్రాప్ కెమెరాలు, బోను ఏర్పాటు చేసినప్పటికీ దొరకకుండా తిరుగుతోంది. అటవీ అధికారుల గస్తీ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

(c) eenadu

వ్యర్థరహిత రైల్వేస్టేషన్ లక్ష్యం

సమావేశంలో సభ్యులు, స్టేషన్ మేనేజర్

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వే స్టేషన్‌ను వ్యర్థరహితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. స్థానిక ప్రాంగణంలో గురువారం స్టేషన్ మేనేజర్ చిన పురెడ్డి అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలని, ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల దందాను నియంత్రించేదుకు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, రైల్వేస్టేషన్ నుంచి ప్రధాన ప్రాంతాలకు స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు వై.ఎస్. బాబు, డా.ఎన్.బి.హర్షవర్ధన్‌రెడ్డి, ముబారక్ బాషా, సప్తగిరి రాజు, యువరాజులు నాయుడు, జయప్రసాద్, గిరిజ, నోముశంకర్ పాల్గొన్నారు.

వెబ్ఆప్షన్ల నమోదుకు ఆఖరురోజు

తిరుపతి (విద్య): ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. ఏపీఈఏపీ సెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులు తమ ధ్రువపత్రాల పరిశీలన అనంతరం, ఏఏ కోర్సుల్లో చేరే అంశంపై వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. విద్యార్థులు ఎంపిక చేసుకున్న విభాగాల్లో మార్పులు చేర్పులకు శనివారం అవకాశం కల్పించారు.

రక్తదానం చేస్తున్న తెదేపా శ్రేణులు

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

వెంకటగిరి, న్యూస్‌టుడే: రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో గూడూరుకు చెందిన మెడిప్లస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని స్థానిక వైద్యుడు గోపాల్ సహకారంతో నిర్వహించారు. ఆసుపత్రి సీఈవో వంశీరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరం నిర్వహించామన్నారు. 180 మంది రక్తదానం చేశారు. వీరికి ఆసుపత్రి తరఫున స్టీల్ నీళ్ల సీసాలు, ఆరోగ్యపరమైన మందులు, బ్యాగ్ అందించారు. సీఐ వెంకటరమణ, ఆసుపత్రి మేనేజర్ సురేష్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ద్రవిడ.. సాంకేతిక తోవ..!

✧ ఈ విద్యాసంవత్సరం నుంచే ఇంజినీరింగ్ కోర్సులు ✧ ఏపీఈఏపీ సెట్ ద్వారా అడ్మిషన్లు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ సంస్కృతి.. సంప్రదాయాలను పరిరక్షించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయం సాంకేతికత వైపు అడుగులేస్తోంది. కాలానుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. తొలి అడుగులోనే కూటమి ప్రభుత్వం ద్రవిడ విశ్వవిద్యాలయానికి సీఎస్ఈ, సీఎస్ఎం (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) రెండు కోర్సులకు అనుమతి ఇచ్చింది. ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు వర్సిటీ అధికారులు ప్రకటించడంతో ఇంజినీరింగ్ చదవాలనే ఎంతో మంది నిరుపేదలకు వరంలా మారింది.

సీఎస్ఈ విభాగంలో.. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, డేటా బేస్ మేనేజ్‌మెంట్, నెట్ వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సు చదువుకున్నవారికి సాఫ్ట్‌వేర్ డెవలపర్, వెబ్ డిజైనర్, సిస్టమ్ ఎనలిస్ట్, నెట్‌వర్క్ ఇంజినీర్, సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్టులుగా కార్పొరేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగావకాశాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది.

సీఎస్ఎంలో.. ఈ కోర్సుల్లో డీప్ లెర్నింగ్, డేటా సైన్స్, న్యూరల్ నెట్‌వర్క్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సు చదువుకున్న వారికి ఏఐ ఇంజినీర్, డేటా సైంటిస్ట్, మెషిన్ లెర్నింగ్ డెవలపర్, బిగ్ డేటా ఎనలిస్ట్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

కార్పొరేట్‌కు దీటుగా బోధన

ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ద్రవిడ విశ్వవిద్యాలయానికి ఇంజినీరింగ్ కోర్సులను మంజూరు చేసింది. ప్రస్తుతం ఏపీఈఏపీ సెట్ ద్వారా అడ్మిషన్లు స్వీకరిస్తున్నాం. రెండు కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కో కోర్సులో 60 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తాం. ద్రవిడలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంజినీరింగ్ విద్యార్థులకు విద్యాబోధన చేపడతాం. **- ఆచార్య దొరస్వామి, ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం**

శ్రీవారి సేవలో ప్రముఖులు

శ్రీవారి ఆలయం ఎదుట ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని వైకాపా మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా దర్శించుకున్నారు. ఆలయం వెలుపల రోజా మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనం చేసుకుంటే పాజిటివ్ ఎనర్జీ వస్తుందని, భగవంతుడి ఆశీస్సులతో కొత్త బలంతో ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు.

సెప్టెంబర్ 25న ఓజీ విడుదల: ప్రముఖ హీరో, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు నిర్మాత డీవీవీ దానయ్య తెలిపారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఆయన దర్శించుకున్నారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 24న హరిహర వీరమల్లు విడుదల కానుందని, దీంతోపాటు ఓజీ సినిమా విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు.

ముగిసిన హెచ్‌ఎంల శిక్షణ

తిరుపతి (విద్య), రామచంద్రాపురం: తిరుపతి జిల్లా పరిధిలోని ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంల మొదటి విడత శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. రామచంద్రాపురంలోని ప్రైవేటు పాఠశాలలో జరిగిన శిక్షణలో జిల్లా వ్యాప్తంగా 916 మంది హెచ్‌ఎంలు పాల్గొన్నారు. జిల్లా సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్‌రావు, అకడమిక్ అధికారి శివశంకరయ్య, ఎంఈవో భాస్కర్ బాబు, ఏఎస్‌వో సారథి, ఏపీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప బలం.. కళల సాకారం

నృత్యంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విత్తనానికి జీవం కల్పించినట్లే కృషితో సంకల్పానికి రూపకల్పన చేయాలి. అప్పుడే కష్టాలెన్ని ఎదురైనా విజయ తీరాలు చేరవచ్చంటున్నారు ఈ విద్యార్థినులు. ఊహ తెలియని వయసులో తల్లిదండ్రుల్ని కోల్పోయినా ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు ప్రవళిక, రేవతి, దీపిక. కటిక పేదరికంతో తల్లిదండ్రులు తమను చదువు చలేక శరణాలయంలో చేర్పించారు. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ పీజీ విద్యనభ్యసిస్తున్నారు జ్యోత్స్న, త్రివేణి. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ సంగీతం, నృత్యం, కళ విభాగంలో ఎంఏ భరత నాట్యం కోర్సు చదువుతున్న వీరి జీవితంలో ఎన్ని ఒడుదొడుకులెదురైనా నృత్యకారిణులుగా రాణించాలనే సంకల్పంతో సాగుతున్నారు. హైదరాబాద్‌లోని శ్రీసత్యసాయి సేవాసంస్థ సహకారంతో ప్రాథమికవిద్యను ప్రారంభించిన పీజీ స్థాయికి ఎదిగారు. 'న్యూస్‌టుడే'తో వారు తమ అనుభవాలు పంచుకున్నారు.

మొలకెత్తని విత్తనంగా ఉండకూడదు : దీపిక

మనలో మనం గమనించని ఎన్నో అద్భుత శక్తులున్నాయి. వాటిని వెలికితీసే ప్రయత్నం చేయనంతకాలం మొలకెత్తని విత్తనంగా ఉండిపోతాం. అలా ఉండటం నాకు ఇష్టం లేదు. తొమ్మిదేళ్ల వయసులో అమ్మ, 13 ఏళ్ల వయసులో నాన్న చనిపోయారు. ఉన్నత స్థానానికి వెళ్లాలనే గట్టి ప్రయత్నం చేయాలని చదువుపై దృష్టి పెట్టా. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎన్నో ప్రదర్శనలిచ్చా. భవిష్యత్తులో దేశం గర్వించే నృత్యకళాకారిణి కావాలనేదే నా లక్ష్యం.

తల్లిదండ్రుల ప్రేమ తెలియదు : రేవతి

మాది మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు. నాలుగేళ్ల వయసులోనే తల్లిదండ్రులు చనిపోయారు. ప్రాథమిక విద్యనుంచి పీజీ వరకు సత్యసాయి సంస్థ సహకారంతోనే చదువుతున్నా. కళలపై ఉన్న ఇష్టంతో ఎంఏ భరతనాట్యం కోర్సులో చేరా. అనేక ప్రదర్శనలిచ్చా. కొంచెం ఆసక్తి ఉంటే కళల్లో రాణించవచ్చు.

అబ్దుల్ కలాం స్ఫూర్తితో..: ప్రవళిక

నాకు రెండేళ్ల ఉండగా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులు చనిపోయారు. మేనత్త సహకారంతో సత్యసాయి సేవాసంస్థలో చేరా. సిద్దిపేటలో ఇంటర్, గుల్బర్గాలో డిగ్రీ భరతనాట్యం కోర్సు చేశా. మహిళా వర్సిటీలో ఎంఏ భరతనాట్యం కోర్సు చదువుతున్నా. సంకల్పబలంతో ప్రపంచ ఖ్యాతి సాధించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం నాకు స్ఫూర్తి.

పేదరికం అడ్డు కాకూడదని : జ్యోత్స్న

మాది శ్రీకాకుళం. అమ్మ గృహిణి. నాన్న చిన్న ప్రైవేటు ఉద్యోగం చేస్తారు. పేద కుటుంబం కావడంతో మమ్మల్ని చదివించలేని పరిస్థితిలో తల్లిదండ్రులు శ్రీసత్యసాయి సేవాసంస్థలో చేర్పించారు. ఆసక్తి కొద్ది నృత్యం కోర్సులో చేరా. కళలు అంటే క్రమశిక్షణ. మనిషి తన జీవితాన్ని ఎలా గడపాలో కళలు మనకు నేర్పిస్తాయి. హైదరాబాదు, తిరుపతిలో భరతనాట్య ప్రదర్శనలిచ్చా.

ఆశయాన్ని బలపరచుకోవాలి: త్రివేణి

మాది శ్రీకాకుళం జిల్లా. అమ్మ గృహిణి, నాన్న ప్రైవేటు ఉద్యోగి. మేం ముగ్గురు సంతానం. పేదరికం కారణంగా నాన్న నన్ను సత్యసాయి సంస్థలో చేర్పించారు. కష్టాలు వస్తుంటాయి పోతుంటాయి. వాటిని తలచుకుని బాధపడితే ఏదీ సాధించలేం. భవిష్యత్తులో గొప్ప నృత్యకళాకారిణి కావాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నా. చదువుతోపాటు యోగా, కరాటేలో శిక్షణ తీసుకుంటున్నా.

కిటికీలెన్నో.. ఏసీలన్నో..!

రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో తిరునగరిలో జీవనం కష్టంగా మారుతోంది. వేసవిలో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు ఇంట్లో ఏసీ, కూలర్లు ఆన్‌లో ఉండందే దిక్కుతోచదు. తిరుపతి-తిరుచానూరు మార్గం ఫ్లైఓవర్ పక్కనున్న పద్మశాలి భవన్‌లోని గదులన్నింటికీ ఇలా వరుస క్రమంలో ఏసీలు ఏర్పాటు చేశారు. ఈ ఏసీలను దూరం నుంచి చూస్తే సొండు బొక్కులను తలపిస్తున్నాయి. **- ఈనాడు, తిరుపతి**

చెక్‌పోస్టుల బలోపేతంతోనే కమిటీలకు ఆదాయం: జేడీ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: చెక్‌పోస్టుల బలోపేతంతోనే మార్కెట్ కమిటీలకు ఆదాయం సమకూరుతోందని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమీక్షించారు. జేడీ మాట్లాడుతూ మార్కెట్ కమిటీల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించాలని, కమిటీలు నిర్దేశిత ఆదాయ లక్ష్యాలు సాధించాలన్నారు. ఆదాయ లక్ష్యాలు సాధించని కమిటీలపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అద్దె బకాయిలు, ఇతర బకాయిల వసూళ్లకు చొరవ చూపాలన్నారు. చెక్‌పోస్టుల్లో అక్రమాల అడ్డుకట్టకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. కడప జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సురేష్ కుమార్ సమాచార హక్కు చట్టంపై వివరించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల ఏడీలు పరమేశ్వరన్, సురేంద్రబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సన్నిధానం హోటల్ బకాయిలపై హైకోర్టులో వ్యాజ్యం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుమలలో సన్నిధానం హోటల్‌కు సంబంధించిన బకాయిలు సరైన సమయానికి చెల్లించకపోవడం, కొంత భూభాగాన్ని ఆక్రమించి చెట్లు నరికివేసి భవనాలు నిర్మించడంపై నీలకంఠం అనే భక్తుడు ఈనెల 11వ తేదీన హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి గురువారం నంబరు కేటాయించారు.

విధులకు గైర్హాజరుపై పీఈటీకి తాఖీదులు

తిరుపతి (విద్య): శ్రీకాళహస్తి మండలానికి చెందిన పీఈటీ బాలకృష్ణ రెండేళ్లుగా అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్నారని, మూడు రోజుల్లో విధులకు హాజరుకావాలని తాఖీదులు జారీ చేశామని డీఈవో కేవీఎన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంశంపై విచారణ జరిపి శ్రీకాళహస్తి విద్యాధికారి ద్వారా ఆయన చిరునామాకు తాఖీదులను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపామని, మూడు రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని, బడికి హాజరుకాని పక్షంలో శాశ్వతంగా విధుల నుంచి తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తగదు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: అదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వేమన విజ్ఞాన కేంద్రంలో గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పోయి చంద్రబాబు ప్రభుత్వం వచ్చినా విద్యుత్తు షాక్‌లు ఆగడం లేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రపంచబ్యాంకు ప్రయోగశాలగా మారిందంటూ విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు వైద్య, సహకార రంగాల్లో ప్రయోగాలు చేపట్టారని ఆసుపత్రుల్లో ఓపీ చీటీకి రూ.5, టెస్టులకు యూజర్ ఛార్జీలు, సాగునీటికి మీటర్లు వంటివన్నీ ప్రజలకు గుర్తున్నాయన్నారు. మొదటి దశలో వ్యవసాయానికి, ఇప్పుడు ఇళ్లకు మీటర్లు పెడుతున్నారని, యువగళం పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని చెప్పిన లోకేశ్ ఇప్పుడు వాటిని బిగించడానికి ప్రయత్నం చేయడం సరైందికాదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రాసీ జిల్లా కార్యదర్శి హరిక్రిష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెంచలయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందరాపు మురళి, తదితరులు పాల్గొన్నారు.

వాటాల్లో తేడాలొచ్చే అరెస్టుల పర్వం

నగరి ఎమ్మెల్యేపై మాజీ మంత్రి రోజా ఆరోపణ

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: రెండు వేలు ఇస్తే ఏ పనైనా చేసి.. రెండు వేల కోట్లు సంపాదించినట్లు తనని ఉద్దేశించి నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడారని.. మహిళ అని చూడకుండా తనను, తన కుటుంబ గౌరవాన్ని మంటగలుపుతున్న ఆయనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి ఆర్.కె.రోజా గురువారం నగరి సీఐ విక్రమ్‌కు ఫిర్యాదు చేశారు. ఒక మహిళ అని చూడకుండా నీచమైన వ్యాఖ్యలు చేశారన్నారు. ఫిర్యాదు స్వీకరించి, రసీదు ఇచ్చి 15 రోజుల్లో విచారిస్తామని సీఐ తెలిపారు. అంతకుముందు రోజా పుత్తూరులో సబ్‌కోర్టు ఎదుట మీడియాతో మాట్లాడారు. నగరిలో గెలిచిన నాటి నుంచి ఎమ్మెల్యే భానుప్రకాష్ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. ఇసుక అక్రమ రవాణాలో అరెస్టు అయినవారు ఆయన అనుచరులేనని, వాటాల్లో తేడాలొచ్చి వారిని అరెస్టు చేయించారన్నారు. ఇప్పుడు వైకాపా కౌన్సిలర్లను అరెస్టు చేయించడం దారుణమన్నారు. వైకాపా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిపై నగరి సీఐ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పోలీసులు కేసులు పెట్టి హింసిస్తున్నారన్నారు. నగరిలో బియ్యం మాఫియా నడిపిస్తున్న అమృతరాజ్ నాడార్ ఎవరి అనుచరుడో అందరికీ తెలుసన్నారు.

కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం

ఎమ్మెల్యే భానుప్రకాష్

దొంగే దొంగ అన్నట్లుగా మాజీ మంత్రి రోజా వ్యవహరిస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విమర్శించారు. తిరుపతిలో ఆయన నివాసంలో మాట్లాడుతూ గడిచిన ఏడాదిగా రాజంపేటలోని చెయ్యేరు కాలువ నుంచి సాగుతున్న ఇసుక అక్రమ రవాణాలో వైకాపా కౌన్సిలర్లు ఉన్నారని తనకు సమాచారం వచ్చిందన్నారు. తన ఆదేశాలతోనే వారిని, రాజంపేట నుంచి తరలుతున్న ఏడు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారని వివరించారు. వైకాపా హయాం నుంచి ఈ దందా సాగుతోందన్నారు. ఇసుక అక్రమ రవాణాలో మాజీ మంత్రి, ఆమె భర్త, ఆమె అన్నల ప్రమేయం ఉందని ఆరోపించారు. బియ్యం స్మగ్లింగ్‌లోనూ వారి పాత్ర ఉందని, దీనిపై ఆమె కాణిపాకంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా.. తనకు సంబంధం లేదని చెప్పడానికి ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనిపించలేదా అని ప్రశ్నించారు. వైకాపా నాయకులను ప్రజలు బంగాళాఖాతంలో కలిపినా ఇంకా బుద్ధి రాలేదన్నారు.

ఇసుక అక్రమ రవాణా కేసులో ఇద్దరు వైకాపా కౌన్సిలర్ల అరెస్టు

నగరి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా రాజంపేట నుంచి ఇసుకను చిత్తూరు జిల్లా నగరి మీదుగా తమిళనాడుకు అక్రమంగా తరలించిన కేసులో నగరి పురపాలికకు చెందిన ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు బిలాల్, బీడీ భాస్కర్‌ను గురువారం అరెస్టు చేశామని సీఐ విక్రమ్ తెలిపారు. ఇప్పటికే ఏడుగురు డ్రైవర్లు, సూత్రధారి తమిళనాడుకు చెందిన భరత్‌ను అరెస్టు చేశామని చెప్పారు. తమ విచారణలో భరత్ తెలిపిన సమాచారంతో స్థానికంగా ఉన్నవారి సహకారంపై కేసు నమోదు చేశామని, నిందితులను పుత్తూరు కోర్టులో హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించారని సీఐ చెప్పారు. ఈ కేసులో మరికొందరి పాత్ర ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, త్వరలో వారినీ అరెస్టు చేస్తామని సీఐ పేర్కొన్నారు.

రూ.30 లక్షలు ఇస్తామని ఆశచూపారు

✷ ప్రాణహాని ఉంది కాపాడండి ✷ డీఎస్పీకి రాయుడి సోదరి కీర్తిప్రియ వినతి

డీఎస్పీ నరసింహమూర్తికి విన్నవిస్తున్న రాయుడు సోదరి కీర్తిప్రియ దంపతులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య తర్వాత తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ అతని సోదరి కీర్తిప్రియ ఆమె భర్త ప్రవీణ్‌తో కలసి శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తన సోదరుడికి అక్రమ సంబంధాలు అంటగట్టి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడం తగదన్నారు. హత్య బయటకు రాగానే కోటా వినుత దంపతులు తమను తప్పుబట్టారని, రూ.30 లక్షలు ఇచ్చి ప్రలోభాలకు గురిచేసినట్లు వివరించారు. మాకు డబ్బులు వద్దని, అన్యాయం జరిగిందని, దానిపై న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. పోలీసులపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. చిన్న చిన్న అంశాలపై స్పందించే జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ విషయంపై నోరుమెదపకపోవడం శోచనీయమన్నారు. ఆయనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హత్య వెలుగుచూశాక కొన్ని సామాజిక మాధ్యమాల్లో తమకు తోచిన విధంగా ప్రసారం చేస్తున్నారని, ఆధారాలు లేకుండా ప్రసారం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రమేయంపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని భావిస్తున్నామన్నారు. డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ.. వారు ఫిర్యాదు చేశారని, అందుకు తగ్గ ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామన్నారు.

రాజకీయ కోణంలోనే నాపై వైకాపా కుట్ర

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: రాజకీయ కోణంలోనే తనపై వైకాపా నేతలు సామాజిక మాధ్యమాల వేదికగా కుట్ర చేస్తున్నారని.. వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. మాజీ పీఏ హత్యకేసులో జనసేన బహిష్కృత నాయకురాలు వినుత, ఆమె భర్తల అరెస్టుల నేపథ్యంలో వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే మొదటిసారిగా స్పందించారు. దేవుని సన్నిధిలో చెబుతున్నానని, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజకీయకోణంలో చేస్తున్న కుట్ర తప్ప మరోటి కాదని స్పష్టం చేశారు.

మేత భూముల ఆక్రమణకు యత్నం

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని కర్లపూడి రెవెన్యూ పరిధిలోని సుమారు 50 ఎకరాల మేత భూములను గ్రామస్థులు గురువారం ఆక్రమణకు యత్నించారు. కొంతమంది నాయకులు పశువుల మేత భూములను ఆక్రమించి సాగు చేసేందుకు సిద్ధపడ్డారని దీనిని అడ్డుకున్న గ్రామస్థులపై తప్పుడు ఫిర్యాదులతో భయాందోళను గురి చేస్తున్నారు. దీంతో చేసేది లేక అందరూ సాగుకు ఏర్పాట్లు చేశారని తెలిపారు. తహసీల్దార్ రోశయ్య మాట్లాడుతూ ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్టు

తిరుపతి (నేర విభాగం), న్యూస్‌టుడే: గంజాయి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక సామవాయి మార్గంలో వెళ్తున్న ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన రమేష్ (56)ను అరెస్టు చేసి ఆరు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒడిశాకు చెందిన గోపాల్ గంజాయిని ఒంగోలుకు తీసుకొచ్చి రమేష్‌కు అందజేయగా అతను తిరుపతికి తీసుకొచ్చి.. చెన్నై నుంచి తిరుపతికి వచ్చిన అభికి అప్పగించేవారు. ఈక్రమంలో నిందితుడిని అరెస్టు చేసి మిగిలిన ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

సహజీవనం తెచ్చిన అనర్థం.. ఇద్దరిపై హత్యాయత్నం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తనతో సహజీవనం చేస్తున్న ఓ వివాహిత మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందనే అనుమానంతో ఆమెపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో సన్నిహితంగా ఉంటున్న ఆ వ్యక్తి.. మొదటి వ్యక్తిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై మల్లికార్జున్ కథనం మేరకు.. సూళ్లూరుపేట మండలం మన్నారుపోలూరునకు చెందిన పిండిబోయిన నాగమ్మ భర్త పరంధామయ్యతో విడిపోయింది. దొరవారిసత్రం మండలం మంగానెల్లూరుకు చెందిన బాలకృష్ణతో నాలుగేళ్లుగా సహజీవనం సాగిస్తూ మండలంలోని ఇందిరా నగర్ పంచాయతీ పద్మావతీపురంలో నివసిస్తున్నారు. ఈ క్రమంలో నాగమ్మ వరదయ్యపాళెంనకు చెందిన బాబుతో సన్నిహితంగా ఉందన్న విషయం తెలుసుకున్న బాలకృష్ణ ఆగ్రహంతో నాగమ్మపై కత్తితో దాడి చేశాడు. ఆమెకు గాయాలు కావడంతో స్థానికులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న బాబు బాలకృష్ణపై కక్ష గట్టి తన స్నేహితులు శేఖర్, చంద్రతో కలిసి కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడు. తీవ్ర గాయాలపాలైన బాలకృష్ణను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా, పరిస్థితి విషమించడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలకృష్ణపై, బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబు, శేఖర్, చంద్రలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారు.

స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 వద్ద గాయపడిన వ్యక్తి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఈనెల 15వ తేదీన సర్వదర్శనానికి స్నేహితులతో కలిసి వెళ్లిన ఒడిశాకు చెందిన ఎల్లయ్యరెడ్డి(42) వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి దూకడంతో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం సిబ్బంది గుర్తించి స్విమ్స్ అత్యవసర విభాగానికి తరలించారు. ఐసీయూలో చికిత్స అందిస్తుండగా మృతిచెందారు.

వసతిగృహం నుంచి ఇద్దరు విద్యార్థుల అదృశ్యం

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బీసీ బాలుర సంక్షేమ వసతిగృహంలో ఇద్దరు విద్యార్థుల అదృశ్యమయ్యారు. వసతిగృహం సంరక్షకురాలు వనజ ఫిర్యాదు మేరకు.. పీలేరుకు చెందిన గోపీనాథ్(15), తిరుపతికి చెందిన శ్యామ్‌నాగరాజు(14)లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతూ వసతిగృహంలో ఉంటున్నారు. బుధవారం రాత్రి భోజనం చేసిన ఇద్దరూ గురువారం వేకువజామున ట్రంకు పెట్టెలతో గోడ దూకి పారిపోయారు. ఘటనపై ఇద్దరు పిల్లలు వాచ్‌మెన్, వార్డెన్లకు సమాచారం అందించారు. దీంతో పారిపోయిన పిల్లల ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో అన్వేషించినా ఫలితం దక్కలేదు. తల్లిదండ్రులకు సమాచారాన్ని చేరవేశారు. వసతిగృహ సంరక్షకురాలు వనజ ఫిర్యాదు మేరకు ఎస్సై అనిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.

CORE-NGO, Hiv Prevention Program పీలేరులో పని చేయుటకు ORW & M&E Cum Accountant గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. Qua: Inter & B.Com, Salary : 12000 & 16000. Cont: 9110397179.

REAL ESTATE
HOUSE FOR SALE
GENERAL
Building for sale: 33 ankanams G+1, Near Hero Honda showroom, Renigunta Road, Tirupathi. Ph.no.95388 63401, 89195 18253.

PLOT FOR SALE
GENERAL
తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

FACULTY/ TEACHERS
శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయ, తిరుపతి CBSE సంస్థలో పనిచేయుటకు మహిళా వైస్ ప్రిన్సిపాల్ (CBSE పాఠశాల అనుభవం అవసరం) హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ రెసిడెన్షియల్ మహిళా వార్డెన్ జీతం అనుభవానికి అనుగుణంగా ఉంటుంది. ✆ 7997555530, 7997557999, 9000256532.

LEASE/ RENT
GENERAL
RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ✆ 90523 98044.

EENADU CLASSIFIEDS THE WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

PROPERTY FOR SALE
GENERAL
For Sale 1*TUDA Plot MIG near mangalam bus depo. 2*2BHK flat near M.R.palli panchayati office Tirupati. ✆ 9949298159.

JOBS
WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

సీపీఎస్ రద్దు కోసం శ్రీనివాసునికి మొక్కులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కావాలన్న తమ కోరికను నెరవేర్చాలంటూ ఆల్ ఇండియా న్యూపెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ దక్షిణభారత ఇన్‌ఛార్జి మాచన రఘునందన్ గురువారం శ్రీనివాసమంగాపురంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జులై 20న యునైటెడ్ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం వారణాసిలో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించేలా పాలకులకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గురువారం తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. రాజేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సుభద్ర కల్యాణ ఘట్టం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సి.రామాపురంలో శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజుల మహాభారత వార్షిక ఉత్సవాలు మనంగా నిర్వహిస్తున్నారు. గురువారం భాగవతారిణి అనసూయ ప్రేక్షకులకు శ్రీసుభద్ర కల్యాణం ఘట్టాన్ని విపులంగా వివరించారు.

మేమున్నాం... మీకు తోడుగా.. (10 AM TO 1 PM) తిరుపతి : 80080 20003 చంద్రగిరి : 80085 74561 పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే:

సమస్య: అలిపిరి నుంచి మహతి వరకు అనధికారిక బ్యానర్లు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా ఏర్పాటు చేస్తున్న బ్యానర్లు ఉల ఆకస్మాత్తుగా రోడ్డుపైకి వాలి ప్రమాదాలు పొటుచేసుకుంటున్నాయి. - **ఖాదర్ వలి, రిజర్వాయర్ కాలనీ**

సమాధానం: అనధికారిక బ్యానర్లు వెంటనే తొలగిస్తున్నాం. సమాచారం ఇస్తే వెంటనే స్పందిస్తాం చేసుకుంటాం. - **ఖాన్, నగరపాలిక డీసీపీ**

సమస్య: కొర్లగుంట పెద్దబావి సందులో ఇంటి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. కార్మికులు వారంలో ఒకట్రెండు సార్లు మినహా చెత్త సేకరణ కోసం రావడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త ఎక్కువగా వేయాల్సి వస్తోంది. - **గుణశేఖర్, పెద్దబావి సందు**

సమాధానం: పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం - **డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

ఏడాది పాలనపై అవగాహన కల్పిస్తున్న తెదేపా నాయకులు

పెరుమాళ్లపల్లిలో తొలిఅడుగు

తిరుపతి (గ్రామీణ, మంగళం), న్యూస్‌టుడే: పెరుమాళ్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం తెదేపా మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు మహిళా ప్రతినిధి పుష్ప ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ పంచాయతీలో కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నాయకులు పాలమంతల సుబ్బుయాదవ్, గుర్కాల మణి, గోపిఆచారి, కేశవ ఆచారి, అప్పిలి ప్రసాద్, సుబ్రమణ్యం ఆచారి, వెంకటాచలం, రమేష్, జైచంద్ర, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో సచివాలయ ఉద్యోగులు

తిరుపతి (గ్రామీణ): సాధారణ బదిలీల్లో భాగంగా పలువురు సచివాలయ ఉద్యోగులు బదిలీపై గ్రామీణ మండలంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి నుంచి 89 మంది ఉద్యోగులు ఇతర మండలాలకు వెళ్లారు. ఇతర మండలాల నుంచి వచ్చినవారిలో 59 మంది ఉద్యోగులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంపీడీవో రామచంద్రుడు వారు రిపోర్టు సమర్పించారు.

పాతవారిదే పట్టు.. అక్రమార్కులకే వత్తాసు

❖ విమర్శల వేదికగా ఎస్వీయూ కన్స్యూమర్స్ స్టోర్స్ ❖ ఎన్నికల దిశగా కదలని సహకార శాఖ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఉద్యోగుల కన్స్యూమర్స్ స్టోర్స్‌ను వైకాపా వాసనలు వీడటం లేదు. అక్రమాల లెక్క ఎంతకూ తేలడం లేదు. 13 సంవత్సరాల కాలంలో స్టోర్సులో అనేక అవకతవకలు, అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయనే ఆరోపణలు ఉండగా వీటిపై విచారణ తూతూమంత్రంగా ముగించారని, 51 యాక్ట్ ప్రకారం విచారణ జరపాలని నిర్ణయించుకున్నప్పటికీ కదలిక లేదని, అక్రమార్కులకు వత్తాసు పలికేలా మళ్లీ అడహక్ కమిటీని తెరపైకి తెస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత ఏడాది జులై 23వ తేదీన చంద్రగిరిలోని సీనియర్ సహకార శాఖ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.అరుణకుమారిని స్టోర్స్ పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమించారు. అప్పటివరకు అడహక్ కమిటీ నిర్వాహణలో స్టోర్స్ కార్యకలాపాలు కొనసాగాయి. స్టోర్స్‌లో అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వారు రాజీనామా చేయడంతో అరుణకుమారిని నియమించారు. ఆమె జూన్ 10వ తేదీన చిత్తూరుకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో సురేష్ వచ్చారు. ఆయన నేటికీ విధుల్లో చేరకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయలేక..

స్టోర్స్‌కు అనుబంధంగా ఉన్న గ్యాస్ సరఫరా కేంద్రంలో వినియోగదారులకు సమయానికి సిలిండర్లు సరఫరా చేయలేక చేతులెత్తేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో 9,114 మంది వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. లారీలో 300 సిలిండర్లు తెప్పించుకోవాలంటే దాదాపు రూ.3 లక్షలు ఖర్చవుతుంది. ఈ మొత్తాన్ని సభ్యులు ముందుస్తుగా ఆన్‌లైన్‌లో చెల్లిస్తేనే వారికి సిలిండర్ అందిస్తున్నారు. మరోవైపు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నవారు రెండునెలలుగా జీతాలందక అవస్థలు పడుతున్నారు. వినియోగదారులు ఇచ్చే టిప్పులపైనే ఆధారపడాల్సి వస్తోంది. స్టోర్స్ బ్యాంకు ఖాతాలో రూ.2 కోట్లకు పైగా నిధులున్నప్పటికీ వాటిని డ్రా చేసేందుకు తగిన అర్హత కలిగిన అధికారులు లేకపోవడంతో అవస్థలు ఎదురవుతున్నట్లు చెబుతున్నారు.

అమలుకు నోచుకోని తీర్మానం

ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన స్టోర్స్‌లోని సభ్యులతో సహకార శాఖ అధికారులు సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నికలు నిర్వహించేలా తీర్మానించారు. ఇంతవరకు ఆ తీర్మానం అమలుకు నోచుకోకపోవడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. ప్రస్తుతం ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఓ టెక్నికల్ ఉద్యోగి, అటెండర్ స్థాయి శాశ్వత ఉద్యోగి, మరో మహిళా అధ్యాపకురాలి అడహక్ కమిటీగా నియమించడుకు గత కమిటీలో ఉన్న కొందరు పావులు కదుపుతున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నట్టు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకురాకపోవడంతో విచారణకే ఈ తంతు జరుగుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

శ్రేష్ఠ విద్యార్థులకు న్యాయం చేయాలి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: నాన్ లోకల్‌గా కాకుండా లోకల్‌గా పరిగణిస్తూ శ్రేష్ఠ విద్యార్థులకు పీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించాలని అరుంధతీ ఫౌండేషన్ డైరెక్టర్ యాసరపు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ద్వారా నిర్వహించే శ్రేష్ఠ ప్రవేశ పరీక్షల్లో 3000 మందికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించారన్నారు. వివిధ రాష్ట్రాల్లో చదివిన వారిని మన రాష్ట్రంలో నాన్‌లోకల్‌గా పరిగణిస్తూ పీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం లేదన్నారు. సంతోష్ కుమార్, రామ్ చరణ్, సునీత, మేఘన, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మురుగు పారేదెలా?

తిరుపతి ఇస్కాన్ మార్గంలో బాలాజీ లింక్ బస్టాండ్‌లో భక్తుల వాహనాలు నిలిపే ప్రదేశానికి ఎదురుగా రహదారి పక్కనున్న మురుగు నీటి కాలువ గోడ కూలిపోయింది. మురుగు పారడానికి వీలులేకుండా తయారైంది. అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాలని రాయాకు వెళ్తున్న రోగుల బంధువులు, శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

-ఈనాడు, తిరుపతి

తిరునగరిలో హరివిల్లు

నగరంలో గురువారం సాయంత్రం ఇంద్ర ధనస్సు కనువిందు చేసింది. గరుడ వారధిపై.. త్రివర్ణ పతాకం వద్ద.. పోలీసు కవాతు మైదానంలో హైమాస్ట్ లైట్ల వద్ద నయనానందకరంగా కనిపించింది.

-ఈనాడు, తిరుపతి

అలంకారప్రాయం ఏటీఎం యంత్రాలు

తిరుపతి కేంద్రీయ బస్‌స్టేషన్ ప్రవేశ మార్గంలోని ఎస్బీఐ ఏటీఎం పదిహేను రోజులుగా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత ఏటీఎంల స్థానంలో నూతనంగా యంత్రాలు తెప్పించినా వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. - న్యూస్‌టుడే, తిరుపతి (ఆర్టీసీ)

గుంత.. చింత

తిరుపతి - రేణిగుంట మార్గంలోని కొటకొమ్మల లెవల్ క్రాస్ వద్ద రహదారిలో గుంతల కారణంగా వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు తగినంత వెలుతురు లేకపోవడంతో ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయాల్సి ఉంది. - ఈనాడు, తిరుపతి

ప్రారంభోత్సవానికి అందని ఆహ్వానం?

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: స్విమ్స్‌లో గురువారం టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడు సహకారంతో రూ.22.01 కోట్ల విలువైన వైద్య యంత్రాలు ప్రారంభించారు. అయితే ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఆహ్వానం లేకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. మరోవైపు తుడా ఛైర్మన్, టీటీడీ సభ్యుడి హోదాలో దివాకర్‌రెడ్డి హాజరయ్యారు. మరో పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన లేదు. ఆయనకు కూడా సమాచారం లేదని తెలిసింది.

19 నుంచి కళా రజతోత్సవాలు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: అభినయ ఆర్ట్స్ హనుమ అవార్డ్స్ 25వ జాతీయస్థాయి కళా రజతోత్సవాలు జయప్రదం చేయాలని అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బి.ఎన్.రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. టీటీడీ, హిందూధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి సౌజన్యం, దాతల సహకారంతో స్థానిక మహతి కళాక్షేత్రంలో ఈనెల 19 నుంచి 27వ తేదీవరకు తొమ్మిది రోజులపాటు పోటీలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. గౌరవాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మయ్య, గౌరవ సలహాదారు గుప్తా పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆండాళ్ తిరువడిపూరం ఉత్సవం

తిరుపతి (టీటీడీ), న్యూస్‌టుడే: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో శనివారం నుంచి 28వ తేదీ వరకు శ్రీఆండాళ్ అమ్మవారి తిరువడిపూరం ఉత్సవం ఘనంగా జరగనుంది. మొదటిరోజు ఉదయం ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహించనున్నారు.

20 నుంచి పవిత్రోత్సవాలు

తిరుపతి (టీటీడీ), న్యూస్‌టుడే: శ్రీకోదండరామ స్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు జులై 20 నుంచి 22వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. 19న సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మొదటిరోజు యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, రెండో రోజు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ప్రిన్సిపల్‌గా బాధ్యతల స్వీకరణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలోని ఎంపీఎస్, ఎంబీఏ విభాగం కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా ఆచార్య ఎం.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పీవీ నరసయ్య పదవీకాలం పూర్తి కావడంతో ఈయన బాధ్యతలు చేపట్టారు. కళాశాల అభివృద్ధితోపాటు విద్యార్థులకు ఉత్తమ బోధన, శిక్షణ, పరిశోధనాత్మక కార్యక్రమాల నిర్వహణతో పాటు ప్రాంగణ ఎంపికల్లో విజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

సంస్కృత వర్సిటీని సందర్శించిన డీన్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని గురువారం మహేంద్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా డీన్ మాడభూషి శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు స్వాగతం పలికారు. వర్సిటీ అభివృద్ధి, కోర్సుల వివరాలు తెలుసుకుని పలు విభాగాలు సందర్శించారు. బి.ఎడ్, ఎం.ఎడ్ కోర్సుల అమలు పరిశీలించారు. పురాతన తాళపత్ర గ్రంథాల విభాగాన్ని పరిశీలించారు. పీఠ ర్లు వి.రమేష్ బాబు, జనపాల కుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రథమ వర్ధంతి

బి.జె.మనోహరన్ MA. గారు

Retd., Jr.Engineer, Telecom Dept

జననం: 22.07.1962 - మరణం: 18.07.2024

నీవు మా నుండి దూరమైనా నీ మధుర స్మృతులు మరువలేకున్నాము. నీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము.

భార్య బి.ఎం.వనజ మరియు కుటుంబ సభ్యులు

శ్రీనగర్ కాలనీ, తిరుపతి

అసలే చంద్రగిరి.. పోలీసుల్లేక కిరికిరి

నిత్యం వివాదాలు, బాధితుల్లో నిర్వేదం

చంద్రగిరి, న్యూస్‌టుడే: జిల్లాలో సున్నితమైన చంద్రగిరి పోలీసు ఠాణాను సమస్యలు చుట్టుముట్టాయి. ముఖ్యంగా సిబ్బంది లేమితో కేసుల నమోదు, పరిష్కారంలో సమస్యలు తలెత్తుతున్నాయి. మండలంలో 21 పంచాయతీలు ఉండగా సగటున రోజుకు 5 నుంచి 10 ఫిర్యాదులు వస్తున్నాయి. సిబ్బంది లేమితో స్టేషన్‌కే సమస్యలు ఉంటే తాము ఎవరికి చెప్పుకోవాలంటూ బాధితులు వాపోతున్నారు.

నియమించగా ఆయన చట్టుపుచుపుగా మారారన్న విమర్శలున్నాయి. శ్రీనివాసమంగాపురంలో శ్రీకనకదుర్గమ్మ దేవాలయ వివాదం, తొండవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలను పర్యవేక్షించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన రవీంద్రనాయక్ రామచంద్రాపురం ఇన్‌ఛార్జి ఎస్సైగా వెళ్లారు. 5 కానిస్టేబుల్, హోంగార్డు కేసుల కారణంగా జులై కంటే వీఆర్‌కు వెళ్లారు. డీఎస్సీ నుంచి కానిస్టేబుల్ వరకు 60 మంది ఉండాల్సిన స్టేషన్‌లో 28 మంది మాత్రమే ఉన్నారు.

28 మంది మాత్రమే..

చంద్రగిరి ఠాణా డీఎస్పీ హోదా ఉన్న సర్కిల్ కాగా ఇక్కడ ఓ సీఐ, ఇద్దరు ఎస్సైలు పనిచేయాల్సి ఉంది. ఇక్కడ ఉండాల్సిన డీఎస్పీ ప్రస్తుతం తిరుపతి రూరల్ (ముత్యాలరెడ్డిపల్లి) స్టేషన్‌లో ఉంటున్నారు. ఎస్సై పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సుబ్బరామిరెడ్డి తిరుపతి ట్రాఫిక్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి సీఐగా ఇమ్రాన్ బాషాను

ప్రమాదాలు నిత్యకృత్యం

చంద్రగిరి ఠాణాకు ఇరువైపులా రెండు జాతీయ రహదారులు ఉండటంతో ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. తక్షణ సహాయ చర్యలు తోడు మృతదేహాలను, క్షతగాత్రులను తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శ్రీవిద్యానికేతన్, గాదంకి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఔట్‌పోస్ట్‌లో పోలీసులు కరవయ్యారు. స్టేషన్‌లో ఎస్సైని నాగమణి మినహా మహిళా కానిస్టేబుళ్లు లేరు. భారమంతా మహిళా ఎస్సైపైనే పడుతోంది. ప్రమాదాలు, గొడవలు, దేవాలయ వద్ద ఇరువర్గాల నిరసన కార్యక్రమాలకు ఆమె వెళ్లాల్సి వస్తోంది. పాలకులు, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చంద్రగిరి ఠాణాకు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

కమ్మపల్లి రోడ్డుకు భూమిపూజ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కమ్మపల్లి నుంచి అప్పలాయగుంట వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రోడ్డు కోతకు గురై ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి నాబార్డ్ నిధులు రూ.1.30 కోట్లు మంజూరు చేశారు. రామచంద్రాపురం, వడమాలపేట అనుసంధాన రహదారి కావడంతో అప్పలాయగుంట వద్ద నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ గురువారం అధికారులతో కలిసి భూమిపూజ చేశారు.

తుడా ఛైర్మన్‌ను కలిసిన సింగిల్‌విండో డైరెక్టర్

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: మల్లంగుంట సింగిల్‌విండో డైరెక్టర్ చిరంజీవి తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందించి సహకరించిన తెదేపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ బ్యాంక్ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

ఎర్రచందనం కేసులో పూచీకత్తు వసూలు

తిరుపతి (లీగల్): ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో జామీనుదారుడు రూ.25 వేల పూచీకత్తు సొమ్ము చెల్లించడంతో అతన్ని విడుదల చేశారు. ప్రత్యేక కోర్టు అదనపు జిల్లా సెషన్సు జడ్జి ఎ.నరసింహమూర్తి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2016లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆసిఫ్ అలీ ఖాన్‌పై తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణా కేసు నమోదు చేశారు. కోర్టు నుంచి బెయిల్ పొంది నిందితుడు వాయిదాలకు హాజరుకాకపోవడంతో అతనికి జామీను సమర్పించిన కర్ణాటక కు చెందిన మండలానికి చెందిన కె.వెంకటరమణను పోలీసులు ప్రవేశపెట్టారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI

I.A.No.535/2024, O.S.No.59/2022

N.Praveen Kumar Rep. by his father GPA Holder Narra Parasurama Naidu ...Petitioner/Plaintiff

V/s

B.Raghunadha Reddy, Director, Sri Raghunadha Resorts & Hospitality India Ltd., and Others ...Respondents/Defendants

Notice to Respondent No.1

B.Raghunadha Reddy, Director, Sri Raghunadha Resorts & Hospitality India Ltd., Hindu, aged about 50 years, residing at D.No.358/C, Avilala (V&P) Tirupati Rural Mandal, Tirupati District.

పైన తెలిపిన దావాలో Final decree Petition వేసి ఉన్నారు. ఆ Petition సదరు కేసు విచారణ నిమిత్తం వాయిదా. కావున మీరు హాజరు కావలసినది వాయిదా 31.07.2025న ఉదయం 10.30 గంటలకు కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పై ఏకపక్ష తీర్పు ఇవ్వబడును.

వాయిదా తేది 31.07.2025

GALLA SUDARSANA RAO

Advocate, Tirupati

మామిడి దినోత్సవాన్ని విజయవంతం చేయండి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ప్రపంచ మామిడి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మామిడి రైతు సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ డాక్టర్ జనార్ధన్ పేర్కొన్నారు. గురువారం గంధమనేని శివయ్య భవన్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 22న చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బెల్లంకొండ శ్రీనివాస్, మునీశ్వర్‌రెడ్డి, గోవింద స్వామి, రామ్మూర్తినాయుడు, చంద్ర, చలపతి, వినోద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మామిడి దినోత్సవ కరపత్రాలతో సంఘం ప్రతినిధులు



విద్యార్థులతో నారాయణ పాఠశాల డీజీఎం తదితరులు

ఎస్సీ సెల్ కమిటీలు ఏర్పాటు పూర్తిచేయండి

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ సెల్‌కు సంబంధించిన మండల కమిటీల ఏర్పాటు త్వరితగతిన పూర్తిచేయాలని వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి సూచించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురువారం ఆయన్ను సన్మానించారు. రానున్న రోజుల్లో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని భూమన సూచించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెన్నోబిలేసు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తలారి రాజేంద్ర, నాయకులు నల్లానిబాబు, నల్లాకుల వాసు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రతివిద్యార్థి చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నారాయణ విద్యాసంస్థల డీజీఎం ఎ.కె.కొండలరావు అన్నారు. గురువారం స్థానిక ముత్యాలరెడ్డిపల్లె, అమరావతినగర్‌లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలల విద్యార్థులకు క్యాబినెట్ నియామక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏజీఎం ఎ.శ్రీనివాసులు, హెచ్ఎం మధుసూదనరావు, వైస్‌ప్రిన్సిపల్ స్వాతి, అకడమిక్ డీన్ మురళి, సాయికృష్ణ, గాయత్రి పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి చెన్నైకి చెందిన కొండారెడ్డి శంకర్‌ప్రసాద్ దంపతులు రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు నగదును గురువారం ఆలయ పీఆర్‌వో విభాగం ఏఈవో మోహన్‌కు అందజేశారు. వీరికి ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జగన్ చెప్పినవన్నీ ఇచ్చేవాడు : భూమన

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే చెప్పినవన్నీ ఇచ్చేవారని తిరుపతి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. 41వ డివిజన్ పరిధిలో గురువారం నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డు ఇన్‌ఛార్జి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత

వయస్సు: 19-30 సంవత్సరాల లోపు

తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి

జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది

19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science

C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి.

ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

నిత్యం.. జామ్

జీవకోనకు వెళ్లే మార్గంలో సత్యనారాయణపురం కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రధానంగా ఉదయం, సాయంత్రం కూడలిలో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు నెల రోజుల కిందట ట్రాఫిక్ పర్యవేక్షణకు అవుట్‌పోస్టు ఏర్పాటు చేసి, పోలీసులను నియమించినా మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. ప్రస్తుతం అవుట్ పోస్టు పనిచేయడంలేదు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఉంది. - న్యూస్‌టుడే, తిరుపతి(జీవకోన)

పచ్చదనం.. కళావిహీనం

చిత్రంలో కనిపిస్తున్నది ఎయిర్ బైపాస్ రోడ్డు నుంచి న్యూ బాలాజీకాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై నగరపాలిక పూల కుండీలు. విశాలమైన రోడ్డు కావడంతో పచ్చదనం, కన్నుల పండువగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నగరపాలక అధికారులు రూ.లక్షలు వెచ్చించి కుండీలను ప్రతి పిల్లరుకు ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. పోలీస్ కవాతు మైదానానికి వెళ్లే మార్గం కావడంతో ప్రముఖులు ప్రయాణం సాగిస్తుంటారని భావించిన అధికారులు ఈ మార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పెద్దసంఖ్యలో పూలకుండీలు అందుబాటులోకి తెచ్చారు. అయితే వాటి నిర్వహణను నగరపాలిక విస్మరించడంతో పూలకుండీలు శిథిలావస్థకు చేరి కళోహీనంగా మారాయి. పాఠశాల, కళాశాల వాహనాల పార్కింగ్‌కు అడ్డుగా ఉన్నాయంటూ కొన్ని కుండీలను, నిర్మాణాలకు అడ్డుగా ఉన్నాయని మరికొన్ని కుండీలను, దుకాణాల ఎదుట

ఉన్నాయని ఇంకొన్ని కుండీలను తొలగించి దాచిపెట్టేసినట్లు తెలుస్తోంది. నగరపాలిక ఉద్యాన విభాగం వాటిని అవసరమైన చోటుకు తరలిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు

శిక్షణ ఇస్తున్న తహసీల్దార్ రాజశేఖర్, డీటీ త్యాగరాజులు

ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌పై అవగాహన

సత్యవేడు: మృతులు, నకిలీ ఓటర్లను తొలగించాల్సిన బాధ్యత బీఎల్వోలదేనని తహసీల్దార్ రాజశేఖర్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్వోలకు శిక్షణ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారికి ఓటుహక్కు కల్పించాలని తెలిపారు. ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్ రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

రాష్ట్రాధ్యక్షునికి తీర్థ ప్రసాదాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్రాధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. విజయవాడలో నూతన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన్ను కలిశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మాధవ్‌కు కుంకుమను అందజేసిన భాజపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

సదాశివపురంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

సమస్యల రహితంగా తీర్చిదిద్దుతాం

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్యల రహిత గ్రామీణ ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కందాడ పంచాయతీ సదాశివపురంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మురుగు కాలువలు, అంగన్‌వాడీ భవనం, కర్మక్రియల మండపం, పేదలకు ఇంటిస్థలాలు కల్పించాలని స్థానికులు కోరారు. మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మండలాధ్యక్షులు నాగరాజునాయుడు, పొన్నారావు, ధనంజయులనాయుడు, మోహన్‌రావు పాల్గొన్నారు.

● శ్రీకాళహస్తి మండలాధ్యక్షులు కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నారాయణపురం, ఊరందూరు ఎస్టీకాలనీలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ఉపాధి కల్పనకే కూటమి ప్రాధాన్యం: ఆదిమూలం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయ ఆవరణలో మాట్లాడారు. ఈనెల 23న ఎంకేటీ కల్యాణ మండపంలో మెగా ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చెన్నైకు చెందిన 15 బహుళజాతి కంపెనీలు 500లకు పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుపుతాయని వివరించారు. జాబ్‌మేళా గోడపత్రికలు ఆవిష్కరించారు. ఎంపీడీవో మహమ్మద్‌రఫీ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, అరణియార్ ఆయకట్టు ఛైర్మన్ రవిరెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: గృహనిర్మాణ పథక ఇళ్లు నిర్మించుకునేవారు నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు సూచించారు. గురువారం ఆయన డీఈ శేషాద్రి, ఎంపీడీవో వెంకటరత్నమ్మతో సమావేశమయ్యారు. మండలంలో 602 ఇళ్లు పూర్తి చేశారని ఇంకా పెండింగ్‌వి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి ఏఈ గోపికృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు

కాపాడే చేతులే వణుకుతున్నాయ్!

● ఆస్పత్రిలో వైద్య సిబ్బందికి భద్రత కరవు

● బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న మహిళలు

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులు, వైద్య సిబ్బంది భద్రతే ప్రశ్నార్థకంగా మారింది. ఘటనలు జరిగినప్పుడు హడావుడి చేయడం మినహా.. ప్రాంతీయ వైద్యశాలలో శాశ్వత భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు కరవయ్యాయి. ఇటీవల శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆస్పత్రిలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఓ వర్గం కర్రలు, రాడ్లతో దాడి చేసి చికిత్స పొందుతున్న క్షతగాత్రులపైకి వచ్చారు. ఆ సమయంలో రాత్రి విధుల్లోని మహిళా వైద్యులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ గదుల్లోకి వెళ్లి దాక్కున్నారు. ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది పరుగులు తీశారు. నిత్యం రోగులు, వారి బంధువులు, వైద్యులు, సిబ్బంది తిరిగే చోటనే ఇలాంటి భద్రతా వైఫల్యాలు వెలుగు చూస్తున్నాయి. దీనిపై పలువురు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సీసీ కెమెరాలో నిక్షిప్తమైన ఇరువర్గాల దాడి దృశ్యం

శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి

పొరుగు సేవల సిబ్బందితో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పొరుగు సేవల సంస్థలు సెక్యూరిటీ గార్డులను నియమిస్తున్నాయి. సాధారణంగా సెక్యూరిటీ ఏజెన్సీలకు ఆ బాధ్యతలు అప్పగించాలి. కానీ ఇక్కడ ఏదో ఒక సంస్థకు అప్పగించేశారు. శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆస్పత్రిలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌తో పాటు 19 మంది సిబ్బంది ఉన్నారు. వీరు మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఒక్కో షిఫ్ట్‌లో ఆరుగురు విధుల్లో ఉంటున్నారు. ఆస్పత్రిలోకి ఎవరు ఏ కారణంతో వెళ్తున్నారో తప్పనిసరిగా తనిఖీలు చేసి పంపిస్తే అదనపు ప్రయోజనం ఉంటుందనుకున్నా ఇక్కడ అది సాధ్యపడట్లేదు. కొద్దిమంది భద్రతా సిబ్బందితోనే ఆస్పత్రిలో పారిశుద్ధ్య పనులు చేయిస్తుండటం గమనార్హం. భద్రతా సిబ్బంది సాధారణ విధులు నిర్వహిస్తుండటం తప్పిస్తే. అరాచక శక్తులు చొరబడితే ఏంత మేరకు అడ్డుకోగలరో తాజా ఘటనతో తేటతెల్లమైంది.

పోలీసు అవుట్‌పోస్టు ఏదీ?

ఆస్పత్రి నిర్మించి దశాబ్దాలు గడుస్తున్నా పోలీసు అవుట్‌పోస్టు ఏర్పాటు చేసేందుకు ఆస్పత్రి వర్గాలు, పాలకులు చర్యలు చేపట్టడం లేదు. ఏదైనా సమస్య తలెత్తిన తర్వాత అడపాదడపా పోలీసుశాఖకు విన్నవిస్తున్నా.. సిబ్బంది కొరత కారణమంటూ వారు సాకులు చెబుతున్నారు. ఈనెల 6వ తేదీన రాత్రి రెండు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకుని ఆస్పత్రిలో కర్రలు, రాడ్లు, రాళ్లు రువ్వుకుంటూ సృష్టించిన బీభత్సం చిన్నదేం కాదు. ఆ రెండు గంటల సేపు సిబ్బంది ప్రాణాలు అరచేతిపెట్టుకుని గడిపారు. ఇలాంటి సంఘటన 2022 లోనూ చోటుచేసుకోవడం గమనార్హం. ఆస్పత్రిలో సీసీ కెమెరాలు ఉన్నా.. అవి దాడులను నియంత్రించలేవన్నది స్పష్టం. పోలీసు అవుట్‌పోస్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

అరాచక శక్తులకు అడ్డాగా..

ఆస్పత్రి ఆవరణ అరాచక శక్తులకు అడ్డాగా మారుతోంది. ఖాళీ ప్రదేశాల్లో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. పట్టణంలో గంజాయి వినియోగం పెరగడం, డ్రగ్స్ వాడుతున్న యువకులను స్థానికులు గుర్తించి పోలీసులకు తెలిపారు. మత్తు పదార్థాలే సేవించి గొడవలు, వివాదాలకు వెళ్లడం పరిపాటిగా మారింది. మత్తు తీసుకుని నేరుగా వైద్యశాలకు వస్తున్నారు. అలాగే ఆధ్యాత్మిక పట్టణం కావడంతో భక్తుల రాకపోకలు ఉంటాయి. రాత్రిపూట నిఘా ఉంచాలని ఇలాంటి వారిని అదుపు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక పంచాయతీ గోవర్ధనపురంలో మారేడుకాలువ వంతెనపైన గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత అధ్వానంగా మారింది. ద్విచక్ర వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. **- కల్లూరు మల్లికార్జున్, స్థానికుడు**

సమాధానం: వంతెన ఆధునికీకరణకు ఉడా నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేస్తాం. **- దుర్గేష్, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో వృద్ధులు, పిల్లలు నాగలాపురం, పిచ్చాటూరుకి వెళ్లాల్సిన అవస్థలు పడుతున్నారు. **-రిత్విక్ యాదవ్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి వెంటనే ఆధార్ కేంద్రం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. **- త్రివిక్రమరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో**

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: కరకంబాడిలోని దొడ్ల మిట్ట ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. వెంటనే శుభ్రం చేయాలి. **- కుమార్, స్థానికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి సిబ్బందిచేత పారిశుద్ధ్య పనులు చేపడతాం. **- రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి, కరకంబాడి**

వెలుగులతో ఆనందం

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పీర్లచావిడి వీధిలో దుస్థితికి చేరిన విద్యుద్దీపాలను పురపాలక సంఘ విద్యుత్తు అధికారులు మార్చారు. దీపాలు సక్రమంగా వెలగక పోవడంపై మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించిన పురపాలక సంఘ కమిషనర్ సంజీవకుమార్ సూచనలతో గురువారం విద్యుత్తు శాఖ అధికారి రవి దుస్థితికి చేరిన విద్యుద్దీపాలు మార్పు చేయించారు. అంధకారం వెళ్లి వెలుగులు అందుబాటులోకి రావడంతో అక్కడి నివాస గృహస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

సూర్యప్రభ వాహనంపై కొలువుదీరిన శ్రీవళ్లి దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి

వార్షికోత్సవాల్లో స్కందుని వైభవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీవళ్లీ, దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్యస్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం సూర్యప్రభపై దివ్య వైభవాన్ని చాటుతూ చతుర్మాడ వీధుల్లో ఊరేగారు. మేళతాళాలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య ఉత్సవమూర్తుల ఊరేగింపు ఉత్సవం ఘనంగా సాగింది. సూపరింటెండెంట్ నాగభూషణం, తనిఖీ అధికారి సుదర్శన్ పాల్గొన్నారు. ● ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆలయ ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్ నేతృత్వంలో సంకల్పపూజలు నిర్వహించారు. అనంతరం గోక్షీరం, పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. బంగారు ఉడుపులతో ప్రత్యేక అలంకరణలు చేపట్టాక.. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ధూప, నివేదనలు సమర్పించారు.

దక్షిణామూర్తికి బంగారు ఉడుపులతో ప్రత్యేక అలంకరణ

ఆధ్యాత్మికం

నారాయణవనం: స్థానిక సొరకాయల స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. సొరకాయ, టెంకాయ, హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంకీర్తనల నడుమ ఊంజల్ సేవ నిర్వహించి అఖండ దీపారాధన చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు.

నారాయణవనం: అలంకరణలో స్వామివారు

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION): SRI KALAHASTI

O. E. P. 5 OF 2024
O. S. No. 138 OF 2017

Between: Paladugu Kusuma Kumari ...D.Hr/Plaintiff
And:
1) Ravilla Gurrappa Naidu (died) by L.Rs
2) Smt. R.Jayamma w/o Ravilla Gurrappa Naidu, house wife
3) R.Anand s/o Ravilla Gurrappa Naidu,
Both are residing at Madibaka Village & Post, Yerpedu Mandal, Tirupati District.
4) R.Nageswara Rao s/o Ravilla Gurrappa Naidu,
J.Dr No.4 Presently residing at Kanchu Kota Street, Mariyamma Gudi Street, Near Bapuji Primary School, Papanaidu Pet, Yerpedu Mandal, Tirupati District. ...J.Dr/Defendants

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా డి.హెచ్.ఆర్ కు రావలిసిన బాకీ వసూలు నిమిత్తము జే.డి.ఆర్స్ యొక్క (గతించిన మొదటి జే.డి.ఆర్ కు చెందిన) క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి వేలమునకు తెచ్చియున్నాము. వేలములో పాల్గొనదలచినవారు 31-07-2025 తేది సదరు కోర్టుకు ఉ. 10.30 గం.లకు హాజరై వేలము షరతులుకు లోబడి పాడుకొనవచ్చును.

SCHEDULE

Chittoor District, Tirupati District - Sri Balaji Registration District, Tirupati -Thottambedu Sub-District - Yerpedu Mandal - Madibaka Village -S.No.183/1 - out of Ac.1.23 cents - an extent of Ac.0.09 1/2 cents - bounded on - East by - the land of Bathi Naidu; West by - the land of Rayapaneni Bhaktavatsalam Naidu; North by - the land of Gali Subramanyam Naidu; and South by - the land of Vasu Naidu;
Decree Holder value of Rs.3,00,000/-,
F.A. Value of Rs.35,00,000/-,
SR Value of Rs.8,73,700/-
E.C for 42 years from 01-01-1983 to 17-11-2024 nil.

PALUGUDI SREENIVASULU NAIDU, B.L.,
Advocate for D.Hr, Tirupati-9440239158

సీఎం వస్తున్నా.. రోడ్డు మారదా..?

ఏర్పేడులోని వెంకటగిరి ప్రధాన రహదారి బావులు తలపించే గుంతలగా మారడంతో చిన్నపాటి వర్షానికే అధ్వానంగా మారుతుంది. రహదారిపై ఉన్న గుంతల్లో నీరు నిల్వచేరుతున్నాయి. తారురోడ్డు కాస్తా మట్టిరోడ్డుగా మారడంతో బురద పేరుకుపోయి దర్శనమిస్తోంది. ఇదే రహదారిలో మండల అధికారులతో పాటు ఐఐటీ, ఐసర్ ఆచార్యులు, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రహదారి అధ్వానంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఈ నెల19న సీఎం చంద్రబాబు నాయుడు ఐఐటీ పర్యటన దృష్టిలో ఉంచుకోనైనా రహదారిని బాగుచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

సూర్యప్రభలో.. చంద్రశేఖరుని దర్శనం

ఆడికృత్తిక వార్షికోత్సవాల సందర్భంగా సూర్యప్రభ వాహనాన్ని వాహనాల మండపం వద్దకు తీసుకువచ్చారు. సూర్యప్రభలో నుంచి భక్తకన్నప్ప కొండపై కొలువుదీరిన ఉమాదేవి సమేత చంద్రశేఖర స్వామి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

వీధిలోనే మురుగు.. పారిశుద్ధ్యం కనుమరుగు

మండలంలో పలు గ్రామాల్లో కాలువల్లేక పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షాలకే వీధుల్లో నీరు నిలుస్తుంది. గోవిందప్పనాయుడు కండ్రిగ పంచాయతీ ఎస్సీకాలనీలో కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు వీధుల్లో నీరు నిలిచి రొచ్చురొచ్చుగా మారింది. సిమెంటు రోడ్డు కాస్త మట్టిరోడ్డుగా కనిపిస్తుంది. అడుగు వేయాలంటే స్థానికులు అవస్థలు పడుతున్నారు. కష్టాల నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, నారాయణవనం**

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు తగవు

రేణిగుంట: జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్యతో సంబంధం లేకుండానే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై సామాజిక మధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు వైరల్ చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకోమని తెలుగు యువత పట్టణాధ్యక్షుడు ఒడ్డిమిట్ట కిరణ్ హెచ్చరించారు. గురువారం రేణిగుంటలో విలేకర్లతో మాట్లాడారు. వినుత దంపతులు ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు తగవన్నారు. అనవసర మాటలు మానుకోవాలని హెచ్చరించారు. తెలుగు యువత నాయకులు దినేష్‌కుమార్, మునికృష్ణ, తేజ, జయ, చందు, వంశీ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింటు అయిన శ్రీ చిన్నతాంగల్ మురుగేశం, S/o దొరస్వామి, డోర్ నెం.15/541, బి.పి.అగ్రహారం, శ్రీకాళహస్తి టౌన్, తిరుపతి జిల్లా వారి తరపున తెలియజేయడమేమనగా నా క్లయింటు క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 26-06-1996వ తేదీన శ్రీకాళహస్తికి చెందిన తోట శ్రీరాములు గారి కుమారుడు తోట రమేష్ గారి నుండి రిజిష్టరు పత్రం నెం.632/1996 ద్వారా కొనుగోలు చేసి అప్పటి నుండి సదరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పూర్తి హక్కులతో అనుభవించుకొనుచున్నాడు. సదరు ఆస్తికి సంబంధించిన మూలపత్రం నా క్లయింటు వద్ద దారబోయినది. ప్రస్తుతం నా క్లయింటు సదరు షెడ్యూలు ఆస్తిని విక్రయించదలచుకున్నాడు. కనుక ఎవరికైననూ ఎలాంటి అభ్యంతరములుగానీ, ఆక్షేపణలుగానీ ఉండిన యెడల అట్టివారు ఇప్పటి నుండి 7 రోజులులోగా క్రింది చిరునామాకు తగిన రుజువులతో తెలియజేయవలసినది. అంతేకాకుండా సదరు ఒరిజినల్ మూలపత్రం ఎవరికైననూ దొరికిన యెడల నా క్లయింటుకు చేర్చవలసినదిగా కోరడమైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి, తొట్టంబేడు సబ్ డిస్ట్రిక్ట్, తొట్టంబేడు మండలం, తొట్టంబేడు సర్వే గ్రూప్‌లో చేరిన తొట్టంబేడు గ్రామ పొలంలో సర్వే నెం.71-7లో నంజ పూరా ఎ.0-16 సెంట్లు - మార్పు 0.065 హెక్టార్లు, ఇందుకు హద్దులు తూర్పు: బాట. దక్షిణం, పడమర మరియు ఉత్తరం: N.M. నాగరాజు రావు నేలలు.

ఇట్లు,
పూడి వెంకటేశ్వర్లు, అడ్వొకేట్
శ్రీకాళహస్తి. సెల్ నెం.98494 18277.

వైద్యులకు సమయపాలన తప్పనిసరి

సత్యవేడు: వైద్యులు తమకు కేటాయించిన సమయాల్లో వైద్యశాలలో అందుబాటులో ఉండి సేవలు అందించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి హెచ్చరించారు. వైద్యశాలలో వైద్యుల తీరుపై పర్యవేక్షణాధికారి డాక్టర్ హరిప్రసాద్ డీసీహెచ్ఎస్‌కు లేఖ రాశారు. దీంతో ఆయన గురువారం స్థానిక సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తీరు మార్చుకోవాలన్నారు. మత్తు వైద్యుడిని నియమించాలని వైద్యాధికారులు కోరారు. వైద్యులు హరిప్రసాద్, చంద్రన్, మానస పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బందితో డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి

వ్యతిరేక విధానాలతో అన్యాయం

శ్రీకాళహస్తి: కార్మికులకు, రైతులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి ధ్వజమెత్తారు. పట్టణంలోని స్థానిక కార్యాలయ ఆవరణలో గురువారం సీపీఐ నగర మహాజన సభకు ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు మానుకోవాలని కోరారు. ఇటీవల మృతిచెందిన వాళ్లకు సమావేశానికి ముందు సంతాపం తెలిపారు. పట్టణ వీధుల్లో ప్రదర్శన జరిపారు. నియోజక వర్గ కార్యదర్శి గురవయ్య, శివకుమార్, గోపి, చారులత పాల్గొన్నారు.

పట్టణ వీధుల్లో నిర్వహించిన ప్రదర్శనలో సీపీఐ నేతలు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి చంద్రగిరికి చెందిన కొండారెడ్డి శంకర్‌ప్రసాద్ దంపతులు రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు నగదును గురువారం ఆలయ పీఆర్వో విభాగం ఏఈవో మోహన్‌కు అందజేశారు. వీరికి ఆలయం తరపున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

డెంగీపై అప్రమత్తత అవసరం

సత్యవేడు: దోమల నివారణపై ప్రజలు దృష్టి సారించాలని జిల్లా మలేరియా అధికారి రూప్‌కుమార్ అన్నారు. మండలంలోని ఏఎంపురంలో ఇటీవల పలువురు డెంగీ లక్షణాలతో బాధపడుతున్నారు. జ్వర పీడితులు ఇబ్బందులు పడుతున్నట్లు వార్త ప్రచురితమైంది. దీంతో ఆయన గ్రామంలో పర్యటించారు. సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

రేణిగుంట: శ్మశాన మార్గంలో అక్రమంగా నిర్మించిన షెడ్లను రెవెన్యూ అధికారులు కూల్చారు. మండలంలోని గుత్తివారిపల్లి గ్రామ శ్మశాన వాటికకు వెళ్లే దారిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారని, దీంతో సమస్యగా ఉందని ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో కొందరు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఇక్కడ జేసీబీ సాయంతో ఆ షెడ్లు తొలగించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అంత్యక్రియలు చేసిన పోలీసులు, పంచాయతీ సిబ్బంది

బీఎన్‌కండ్రిగ: మండల కేంద్రంలోని పాత రైస్‌మిల్ సమీపంలో గురువారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వ్యక్తిగా గుర్తించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. అతను మరణించి ఉండటంతో అక్కడే వదిలేసి వెళ్లారు. గురువారం సాయంత్రం వరకు మృతదేహం అక్కడే ఉండడంతో స్థానికులు పోలీసులు, పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించారు. ఎస్సై విశ్వనాథనాయుడు స్పందించి అంత్యక్రియలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఉప సర్పంచి మునిరాజ పంచాయతీ సిబ్బంది, పోలీసులతో కలిసి బీఎన్‌కండ్రిగ శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ హరి పాల్గొన్నారు.

భారీ శబ్దంతో కాలిన కేబుళ్లు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ ప్రాకారాన్ని ఆనుకుని భారీ శబ్దంతో విద్యుత్తు తీగలు కాలిపోయాయి. ఆలయాన్ని ఆనుకుని గురువారం వేకువజామున నీటి శుద్ధీకరణ ప్లాంటుకు అమర్చిన విద్యుత్తు తీగలు వర్షం కారణంగా రాపిడి జరిగి కేబుళ్లు కాలిపోయాయి. అయితే దీని వల్ల ఎలాంటి ప్రమాదం లేదని, వేకువజామున కేబుళ్లు మార్పు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వ్యర్థం.. కలిగేనా ప్రయోజనం..!

యంత్రాలతో వ్యర్థాలను వేరుచేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యర్థాల గుట్టలు కరిగించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. చెత్తశుద్ధీకరణకు అందుబాటులోని యంత్రాలతో తాజాగా మళ్లీ పనులు ప్రారంభించారు.

శుద్ధీకరణకు శ్రీకారం

ఏళ్ల తరబడి వ్యర్థాలను ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంచడం, గుట్టలుగా పేరుకుపోయిన వీటిని క్రమేణా శుద్ధి చేయడాన్ని లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ (వారసత్వ వ్యర్థాల శుద్ధీకరణ)గా పిలుస్తారు. ప్రస్తుతం ఇక్కడి పురపాలక సంఘ పరిధికి సంబంధించి తంగెళ్లపాళెం సమీపంలోని డంపింగ్ యార్డులో ఇలా ఏళ్ల తరబడి సేకరించిన వ్యర్థాలు గుట్టలుగా పోసి నిల్వ చేశారు. ప్రస్తుతం మళ్లీ

వివరాలు
పట్టణ జనాభా:97,640
వార్డులు:35
శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు: 120
ఒప్పంద కార్మికులు:80
రోజువారీ చెత్త ఉత్పత్తి :90 మెట్రిక్ టన్నులు
తరలింపు: 80 మెట్రిక్ టన్నులు

చెత్తశుద్ధికి మలి విడత ఒప్పందం

పనులు ప్రారంభం కావడంతో క్రమేణా చెత్త గుట్టలు తగ్గుతున్నాయి.

వృథాతో.. సంపద

ఇక్కడ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు కలసిపోయాయి. ప్రస్తుతం యంత్రాల సాయంతో ఏళ్లుగా ఉన్న వ్యర్థాలు, ప్లాస్టిక్‌ను వేరు చేయడం, అలా వచ్చిన ప్లాస్టిక్‌ను సిమెంట్ సంబంధిత పరిశ్రమలకు విక్రయించేందుకు మళ్లీ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పనులు జోరందుకున్నాయి. మట్టి సంబంధిత వ్యర్థాలు అక్కడే పడేయడం, కేవలం ప్లాస్టిక్ సంబంధిత వాటిని మాత్రం యంత్రాల ద్వారా వేరుచేసి పరిశ్రమలకు అవసరమైన రీతిలో వాటిని సిద్ధం చేసి విక్రయాలు జరుపుతున్నారు. ఈ వృథాతో సంపద సృష్టించుకునే రీతిలో ప్రస్తుతం పురపాలక సంఘం అడుగులు వేస్తోంది.

డంపింగ్‌యార్డులోని చెత్త తరలిస్తున్న యంత్రాలు

తగ్గని వ్యర్థాలు

ఓ వైపు చెత్తశుద్ధీకరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను వీలైనంత మేర వేరుచేస్తున్నా మళ్లీ టన్నుల కొద్దీ పుట్టుకొస్తోంది. పురపాలక సంఘ పరిధిలో రోజుకు దాదాపు 90 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. ఇందులో దాదాపు 80 మెట్రిక్ టన్నుల మేర వ్యర్థాలు డంపింగ్‌యార్డుకు చేరుస్తున్నారు. ఓ వైపు శుద్ధీకరణ జరుగుతున్నా మళ్లీ ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా వస్తుండటం గమనార్హం. ప్లాస్టిక్ సంబంధిత వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించేలా చర్యలు తీసుకోకుంటే రానున్న రోజుల్లో మరింత క్లిష్ట పరిస్థితి తప్పదు మరి. ఆ దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంది.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి,
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

నేడు శాకంబరిగా చెంగాళమ్మ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చెంగాళమ్మ ఆలయంలో అమ్మవారు శుక్రవారం శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ✦ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పంచామృత పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి తెలిపారు. మూలవిరాట్‌ను వెయ్యి కళ్లతో అలంకారం చేస్తున్నట్లు చెప్పారు.

బాధ్యతలు చేపట్టిన సొసైటీల ఛైర్మన్లు

కోట, న్యూస్‌టుడే: ఊనుగుంటపాళెం సొసైటీ ఛైర్మన్‌గా నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, తిన్నెలపూడి సొసైటీకి పలగాటి భాస్కర్‌రెడ్డి, కొత్తపాళెంకి రవీంద్రరెడ్డి, చిట్టేడుకు చాపల శ్రీనివాసులు, సిద్ధవరానికి పొద్దు కోటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సోమవారం వీరు కార్యాలయాలకు వెళ్లారు.

కోళ్ల ధరలు	
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	116
లేయర్	112
బ్రాయిలర్	210
బ్రాయిలర్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు

రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 20 వరకు

యూనియన్ నుంచి బహిష్కరణ

.. గూడూరు పట్టణం: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అనుబంధ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గోపీని ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా: కురుగొండ్ల

వెంకటగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం తెదేపా కార్యాలయంలో ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద వేదాధ్యాపకుల ఆధ్వర్యంలో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. స్థానిక వ్యాపారులు ఏర్పాటు చేసిన కేక్ కోశారు. అనంతరం కార్యాలయంలో తెదేపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో 63 కిలోల కేకు కోశారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపి.. సత్కరించారు. కార్యాలయం వద్ద అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి రమణయ్య, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ గిరికోటి సదాశివం, పోలేరమ్మ దేవస్థానం మాజీ ఛైర్మన్ మురళీ, నియోజకవర్గ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామకృష్ణను సత్కరిస్తున్న తెదేపా శ్రేణులు

స్వర్ణముఖి జలాలు కలుషితం

❒ నదిలోకి మురుగు నీరు విడుదల ❒ పురపాలిక అధికారుల నిర్లక్ష్యం

నదిలో కలుస్తున్న మురుగు నీరు

నాయుడుపేట, న్యూస్‌టుడే: స్థానిక పురపాలిక సంఘం పట్టణంలోని మురుగునీరు విడుదల చేయడంతో స్వర్ణముఖి నదీ జలాలు కలుషితం అవుతున్నాయి. నాలుగు పట్టణాలు, పది గ్రామీణ మండలాల్లో సుమారు 180 ఆవాస ప్రాంతాలకు స్వర్ణముఖిలో లభించే భూగర్భ జలాలను పిల్లర్ బావుల ద్వారా తాగునీటి అవసరాలకు ఉపయోగిస్తారు. తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట పట్టణ ప్రజలకు నదీ జలాలే ప్రధాన తాగునీటి వనరు. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో సముద్ర తీర ప్రాంత గ్రామాలకు పైపులైన్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన నదిని పరిశుభ్రంగా ఉంచాల్సి ఉండగా.. ఇందుకు భిన్నంగా కొన్నిచోట్ల నదిలోకి మురుగునీరు వదులుతుండటంపై తీవ్ర విమర్శలొస్తున్నాయి.

తీరం.. వ్యర్థాలమయం

పురపాలిక సంఘం స్వర్ణముఖి ఏటి వంతెన పేరుతో నాయకుల జేబులు నింపడానికి రెండు విడతలుగా రూ.50 లక్షలు ఖర్చు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో తిమ్మాజికండ్రిగ కాజ్‌వే పక్కనే ఉన్న ఇసుక దిన్నెలు చదును చేసి నదీ తీరాన్ని ఏడారిగా మార్చేశారు. నదికి ఉన్న గేటు తొలగించి ఇసుక తవ్వకాలకు దారులు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో చెత్తను తీసుకెళ్లి నది తీరంలో నింపేస్తున్నారు. తిమ్మాజికండ్రిగ కాజ్‌వేకు ఇరువైపులా నదీ తీరం వ్యర్థాలమయంగా మారింది.

గ్రామస్థుల ఆందోళన

సంజీవ్‌గాంధీ కాలనీ నుంచి తుమ్మూరు వరకు నిర్మించిన మురుగు కాలువకు అవుట్‌లెట్ లేకపోవడంతో తుమ్మూరు దగ్గర భారీ ప్లాస్టిక్ గొట్టం ఏర్పాటు చేసి సన్నటి కాలువ ద్వారా నదిలోకి మురుగు నీరు విడుదల చేశారు. ఇదే ప్రాంతంలో తాగునీటి పథకాలకు చెందిన పిల్లర్ బావులు, పంపుసెట్లు ఉండటంతో ఇక్కడి నుంచి తుమ్మూరు, సంజీవగాంధీ కాలనీ, ఇందిర కాలనీ, ఇతర గ్రామీణ మండలాలకు వెళ్తున్న తాగునీరు కలుషితమవుతోంది. తుమ్మూరుకు చెందిన కొందరు రెండు రోజుల క్రితం నీటి నాణ్యత పరీక్షించి మలినాలు ఉన్నట్లు గుర్తించి పుర అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం నదిలో ప్రవాహ స్రోన్న తెలుగు గంగజలాలకు మురుగునీరు కలుస్తుండటంతో నదీ తీర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కమిషనర్ ఫజులుల్లా మాట్లాడగా.. మురుగు ప్రవాహాన్ని నిలుపుదల చేస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046		సమయం
నాయుడుపేట: 80085 73970		10 AM
సూళ్లూరుపేట: 96188 78782		TO
వెంకటగిరి: 80085 73966		1 PM

చిల్లకూరు, న్యూస్‌టుడే: సమస్య: దళితవాడలో మంచినీటి ట్యాంకు వద్ద వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. -పెంచలయ్య
సమాధానం: తొలగిస్తాం. -ఇబ్రీర్, శానిటరీ సూపర్‌వైజర్
సమస్య: గ్రామంలో రోడ్డు గుంతలతో ఉంది. -నారాయణ
సమాధానం: టెండర్లు పిలుస్తాం. త్వరలో మరమ్మతు చేయిస్తాం. -మల్లికార్జున, ర.భ.శాఖ ఏఈ
గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: మాళవ్యానగర్‌లో కాలువలో మురుగు పారడం లేదు. -చంద్రమౌళి
సమాధానం: పూడిక తీయిస్తాం. -వెంకటేశ్వర్లు, కమిషనర్
ఓజిలి, న్యూస్‌టుడే: సమస్య: పెదపరియ అంబేడ్కర్ నగర్‌వాసులకు శ్మశానవాటికలో నీటివసతి లేక ఇబ్బందులు పడుతున్నాం. బోరు వేయించాలి. -పి.సుబ్బరాయుడు
సమాధానం: పంచాయతీ కార్యదర్శితో చర్చించి శ్మశానవాటికలో కొత్తగా బోరు వేయిస్తాం. -విజయలక్ష్మి, ఎంపీడీవో
తడ, న్యూస్‌టుడే: సమస్య: తడకండ్రిగ బజారు కూడలిలో దుకాణాల వ్యాపారులు కాలువ ఏర్పాటు చేసి వీధి దీపాలు కొన్ని వెలగడం లేదు. చీకటిగా ఉంది. -సురేష్, స్థానికుడు
సమాధానం: వెలగని వాటి కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. వ్యాపారులు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - గాబ్రియేల్, పంచాయతీ కార్యదర్శి
సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని మతమాముడి ప్రాథమిక పాఠశాలలో 34 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కరే ఉపాధ్యాయురాలే ఉన్నారు. మిగిలిన పోస్టులు భర్తీ చేయాలి. - మురిచంద్ర, మతమాముడి
సమాధానం: బదిలీపై ఇక్కడికి ఎవరూ రాలేదు. డిప్యుటేషన్‌పై నియమిస్తాం. -శీరయ్య, ఎంఈవో-2
బాలాయపల్లి, న్యూస్‌టుడే: సమస్య: పెరిమిడి పంచాయతీ మేల్పూరు గ్రామంలోని మురుగు కాలువల్లో పూడిక తొలగించాలి. దోమల బెడద పెరిగింది. -రాము
సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -టి.రామకృష్ణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో

సూళ్లూరుపేటలో నిరసన తెలుపుతున్న కార్మికులు

చాలీచాలని జీతాలతో ఇబ్బందులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం దుర్భరంగా మారిందని సీఐటీయూ నేతలు పేర్కొన్నారు. సూళ్లూరుపేటలో పురపాలక కార్మికుల రెండోరోజు గురువారం కూడా సమ్మె చేపట్టారు. పురపాలక కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు సాంబశివయ్య, సీఐటీయూ నేతలు సుధాకర్‌రావు, లక్ష్మయ్య, పద్మనాభయ్య, రియాజ్, కార్మిక సంఘ నేతలు వెంకటరత్నం, రామయ్య పాల్గొన్నారు. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక కార్మికులు కొందరు గురువారం ఏఐటీయూసీలో చేరారు. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం ఎదుట సమ్మెలో ఉన్న ఇంజినీరింగ్ కార్మికులు 5వ రోజు కూడా నిరసనలు కొనసాగించి నిరసన వ్యక్తం చేశారు.

ఉచిత ప్రయాణంపై సిద్ధంగా ఉండండి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయించిందని, ఆ దిశగా అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రజా రవాణాధికారి జగదీష్ సూచించారు. ఆయన తిరుపతి డీటీవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలోని అన్ని విభాగాలను పరిశీలించారు. వాకాడు, న్యూస్‌టుడే: జిల్లా ప్రజా రవాణా అధికారి వాకాడు డిపో, కోట బస్టాండును సందర్శించారు. ఏఎంఏ నారాయణరావు, ఎస్టీఐ జనరల్ రమణయ్య, డిపోలోని సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

భీమవరంలో గర్భిణులకు శ్రీమంతం చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని పేద ప్రజలు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి విజ్ఞప్తి చేశారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మేనకూరు, భీమవరం, ద్వారకాపురం, మాదాల, వద్దిగుంటకండ్రిగ తిమ్మాజీకండ్రిగ గ్రామాల్లో తెదేపా నాయకులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నెలవల కిశోర్, శ్రీరామ్‌ప్రసాద్, చెన్నకేశవులు, చంద్రారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు వైకాపాను వీడిన జడ్పీటీసీ కట్టా జ్యోతిరెడ్డి, భర్త సీడీసీ మాజీ ఛైర్మన్ కట్టా సుధాకర్ రెడ్డి, నాయకులు.. తెదేపా నేతల కంటే ముందుగా గ్రామ శివారులోకి చేరి ఘనంగా స్వాగతం పలికి తమ ఆధిపత్యం ప్రదర్శించే ప్రయత్నం చేశారు.

నేడు తడయాలి, బూదూరులో..

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: తడయాలి, బూదూరు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే విజయశ్రీ నిర్వహించనున్నారని తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి

కుమ్మరపాలెంలో ఓవర్‌హెడ్‌ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్, నాయకులు

చిట్టమూరు(కోట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. చిట్టమూరు మండలం ఎల్లూరు, బురదగాలికొత్తపాళెం పంచాయతీల్లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. సీనియర్ నాయకులు శివకోటేశ్వర్‌రెడ్డి, శ్రీపతిబాబు, మండల అధ్యక్షుడు కిషోర్‌నాయుడు, నాయకులు సుధాకర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, చెంచురామాచారి పాల్గొన్నారు.

ఆసుపత్రి ఇన్‌ఛార్జిగా బాధ్యతల స్వీకరణ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జిగా డాక్టర్ అమర్‌నాథ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌పై అవినీతి ఆరోపణలు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై ఇటీవల రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేసిన సంగతి తెలిసిందే. చర్యల్లో భాగంగా ఆమెని సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. ఆ బాధ్యతలను ఆసుపత్రిలో సీనియర్ వైద్యులైన అమర్‌నాథ్‌కి అప్పగించారు. చంద్రశేఖర్ 3 నెలలు సెలవుపై వెళ్లారు.

వంతెనల పరిశీలన

నాయుడుపేట, న్యూస్‌టుడే: సబ్ డివిజన్ పరిధిలో నదులు, ప్రధాన కాలువలకు సంబంధించిన వంతెనలను గురువారం ర.భ.శాఖ ఎస్ఈ గంగాధరరావు పరిశీలించారు. నాయుడుపేట మండలం మేనకూరు, అయ్యప్పరెడ్డిపాళెం వద్ద ఉన్న మామిడి కాలువ వంతెనలు, ఓజిలి మండలంలో అత్తివరం, కురుగొండ, మనవాలి, పులికాలువ వంతెనలు పరిశీలించి నీటి పరిస్థితిపై ప్రభుత్వానికి నివేదిక పంపారు. గూడూరు ఈఈ రామాంజనేయులు, నాయుడుపేట డీఈ పరమేశ్వరి, ఏఈ చిన్నసుబ్బారాయుడు ఉన్నారు.

కదిలారు.. పరిష్కరించారు

గూడూరు పట్టణం: ఈ నెల 14న ఈనాడులో ప్రచురితమైన కథనానికి స్పందించిన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు. చర్చి రోడ్డులో వ్యర్థాలు తొలగించారు.

స్పందనకు వందనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ట్రాన్స్‌కో సిబ్బంది స్పందించారు. మంగళంపాడు పొలాల్లో దొంద కాలువ సమీపాన విద్యుత్తు నియంత్రిక చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు.

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల మేమున్నాం.. మీకుతోడుగాలో వార్త రావడంతో అధికారులు స్పందించారు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడులో తాగునీటి పైపులైను మరమ్మతు చేపట్టారు. ✦ నాయుడుపేట పెళ్లూరులో వీధి దీపాలు మరమ్మతు చేశారు. ✦ పడమర వీధిలో వీధులు శుభ్రం చేశారు. ✦ ఎల్ఏసాగరం, బీడీ కాలనీ, లోయనాగుంట ప్రాంతాల్లోని కాలువల్లో పూడికతీత చేపట్టారు. ✦ అమరా గార్డెన్ వీధిలో రోడ్డుపై మురుగు తొలగించారు.

కాలువ నిర్మించినా రోడ్డుపైనే నీరు

పురపాలిక సంఘంలోని పోస్టాఫీసు నుంచి బొగ్గులకాలనీ వరకు ఏడాదిన్నర కిందట సీసీ డ్రెయిన్ నిర్మించారు. దీని ఉద్దేశం.. వీధుల్లో నిలిచిపోతున్న వర్షపు నీరు ఎక్కడ నిల్వకుండా డ్రెయిన్ ద్వారా సూళ్లూరు చెరువులో చేరాలి. అయితే ఇక్కడ రూ.లక్షలు ఖర్చు చేసిన డ్రెయిన్ నిర్మించినా.. కొద్దిపాటి వర్షానికి పోస్టాఫీసు వద్ద నీరు నిలుస్తోంది. ఈ నీరు రోజుల తరబడి అలాగే ఉంటోంది. అందులో దోమలు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

ప్రమాదకరంగా పొర్లుకట్ట గాడి

తుమ్మూరు దగ్గర ఇసుక తరలింపు కోసం అక్రమంగా తీసిన గాడి పూడ్చకుండానే వదిలేయడంతో ఈ ప్రమాదం పొంచి ఉంది. తెలుగు గంగ జలాలు స్వర్ణముఖినదికి విడుదల చేయడంతో ఇసుక తవ్వకాల కోసం తీసిన గుంతలు నిండుతున్నాయి. స్థానిక కాలనీల్లో చిన్నారులు తరచూ ఈతకు ఇందులో దిగుతున్నారు. నీట మునిగితే అంతే. గతంలో ప్రమాదాలు జరిగాయి. దీంతో పొర్లుకట్ట గాడిని పూడ్చి నదిలోకి చిన్నపిల్లలు ప్రవేశించకుండా ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నాయుడుపేట

ఆక్రమణలో ప్రభుత్వ భవనం

వీరారెడ్డిసత్రం సమీపంలో నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన పట్టు కేంద్ర భవనం ఆక్రమణలో ఉంది. లాభసాటిగా లేకపోవడంతో పట్టు తయారీ నిలిపివేశారు. తరువాత ఈ భవనాన్ని వ్యవసాయశాఖ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయంగా వినియోగించారు. పదేళ్లుగా నిరుపయోగంగా వదిలేశారు. దీంతో ఆక్రమించుకొన్నారు. ఈ విషయమై అధికారులు మాత్రం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, కోట

అధ్వాన రోడ్డుతో అవస్థలు

పట్టణంలోని 4వ వార్డు రెహమత్ నగర్‌లో రోడ్డు పనులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతం గుంతలు మిట్టలుగా ఉండడంతో రోడ్డు సౌకర్యం కల్పించలేదు. చిన్నపాటి వర్షం కురిసినా నీ రోడ్డులన్నీ జలమయంగా మారి తటాకాలను తలపిస్తున్నాయి. పూర్తిగా మట్టిరోడ్డు కావడమే కాకుండా ఇరువైపులా ముళ్ల కంపలు పెరిగిపోయాయి. దీంతో నడిచే వీలు లేకుండా ఉంది. ప్రజాప్రతినిధులు స్పందించి సిమెంట్‌రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, వెంకటగిరి

బావిలా వాల్వు గుంత

మాంబట్టు పారిశ్రామిక వాడకు వెళ్లే మార్గంలో పెద్ద మాంబట్టు ఎస్సీ కాలనీ సమీపంలో మలుపు వద్ద పైప్‌లైను వాల్వు గుంత ప్రమాదకరంగా ఉంది. వాల్వు గుంతపై ఏర్పాటు చేసిన బండ పగిలిపోయింది. దాంతో వాల్వు గుంత బావిలా కన్పిస్తోంది. సెజ్ రోడ్డు కావడంతో పరిశ్రమలకు రాకపోకలు సాగించే కార్మికులు, ఇతర వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. రాత్రి సమయాల్లో ఎదురెదురుగా వాహనాలు వస్తే గుంత కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉంది. -న్యూస్‌టుడే, తడ

ఇద్దరు బాలురు సహా చరవాణి దొంగ అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రైళ్లలో సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న పాత నేరస్థుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి 40 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రైల్వే డీఎస్పీ జి.మురళీధర్ తన కార్యాలయంలో నిందితుల వివరాలను వెల్లడించారు. గూడూరు పట్టణం దళితవాడకు చెందిన వెంకటరమణయ్య అలియాస్ కె.అఖిల్ పాత నేరస్థుడు. రైళ్లలో ప్రయాణికులు ఆదమరచి ఉన్న సమయంలో వారి సెల్‌ఫోన్లను అపహరించేవాడు. బుధవారం సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లో అఖిల్ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు అదుపులోకి తీసుకుని గూడూరుకు తరలించారు. విచారించగా పలు రైళ్లలో సెల్‌ఫోన్లు దొంగిలించినట్లు నేరం అంగీకరించాడు. అతని నుంచి సుమారు రూ.3 లక్షల విలువజేసే వివిధ కంపెనీలకు చెందిన 40 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ✦ రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు బాలలను నెల్లూరు రైల్వే ఎస్సై ఎస్.హరిచందన అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.70వేల విలువజేసే రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బాలలను జువైనల్ హోంకు తరలించారు. కేసు ఛేదించిన రైల్వే సీఐ ఎ.సుధాకర్, ఎస్సైలు హరిచందన, చెన్నకేశవ, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ఇలాగైతే నీరు పారేదెలా?

వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ నుంచి కల్లూరు చెరువుకు నీటి పారుదల జరుగుతుంది. చెరువు నుంచి అత్యవసర సమయంలో నీటిని పల్లపు తూము ద్వారా ఇతర చెరువులకు విడుదల చేస్తారు. అయితే ప్రస్తుతం తూము అధ్వానంగా ఉంది. తూము నిండా పిచ్చిమొక్కలు పెరిగి పారుదలకు కష్టంగా మారింది. రానున్న వర్షాకాలంలో కాలువలు సక్రమంగా ఉంటే నీటి పారుదలకు ఇబ్బందులు ఉండవని ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. బ్యారేజీ అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, వాకాడు

పాఠశాలల విలీనం ఆపాలని నిరసన

వెంకటగిరి, న్యూస్‌టుడే: పాఠశాల పునర్వ్యవస్థీకరణ పేరుతో చేపట్టిన విలీనాలను తక్షణమే నిలిపివేయాలని పీడీఎస్‌యూ నేత గురుపవన్ అన్నారు. మండలం లోని మొఖ్యలపాడు పాఠశాల వద్ద గురువారం నిరసన చేపట్టారు. పాలెంకోట, డారెడ్డిపల్లి పాఠశాలలను మొఖ్యలపాడు పాఠశాలలో కలపడం వల్ల విద్యార్థులు అంతదూరం వెళ్లలేరన్నారు. మొఖ్యలపాడు పాఠశాలకు అదనపు తరగతులు, ప్రహరీ నిర్మించాలని కోరారు. శేఖర్, నవీన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తించాలి

తడ: ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందిస్తే సులువుగా నయం అవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తిరుపతి స్విమ్స్ వైద్యులు పద్మావతి పేర్కొన్నారు. తడ ఓబుల్‌రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరంలో ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. మహిళలకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా పరీక్షలు జరిపారు. తడ వైద్యాధికారి శేఖర్, స్విమ్స్ సిబ్బంది ప్రియాంక, రాజేశ్వరి, నిశాంతి, గాయత్రి, రెడ్డి ప్రసూన పాల్గొన్నారు.

మోసాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి: వైకాపా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, వేదికపై నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సిఆర్‌రెడ్డి కల్యాణ మండపంలో 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అధ్యక్షతలో నాయకులు నేడుదయల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి తో కలిసి గురువారం నిర్వహించారు. నాయకులు గోపాల్‌రెడ్డి, విజయ్ మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, విజయ్‌కుమార్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: వద్దిపాలెంలో జరిగిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, నాయకులు మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, రాజగోపాల్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రింగు రోడ్డు పైనుంచి టిప్పర్ బోల్తా

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట సమీప రింగు రోడ్డుపై గురువారం తెల్లవారుజామున టిప్పరు అదుపు తప్పడంతో పొలాల్లో బోల్తా కొట్టింది. గూడూరు నుంచి శ్రీకాళహస్తికి వెళ్తున్న ఖాళీ టిప్పరు నాయుడుపేట రింగురోడ్డుపైకి రాగానే డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ఇనుప గడ్డర్లను ఢీకొని బోల్తా పడింది. డ్రైవర్ హరి, క్లీనర్ వెంకటేశ్వర్లుకి గాయాలవడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం నెల్లూరుకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

దుకాణంలో నగదు, సామగ్రి చోరీ

దొరవారిసత్రం: స్థానిక విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారి పక్కనే ఉన్న కల్లపూడి రమణయ్యకు చెందిన దుకాణంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూ.26 వేల నగదు, రూ.20 వేలు విలువ చేసే వస్తుసామగ్రిని తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

పొలాల్లో మోటారు తీగల అపహరణ

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని తుమ్మలగుంట, మండల విద్యావనరుల కేంద్రం ప్రాంతాల్లోని పొలాల్లో మోటారు తీగల చోరీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కొందరు అక్కడే మద్యం తాగుతూ.. అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ విద్యుత్తు తీగలు వ్యవసాయశాఖకు అక్కడి రైతులు వాపోయారు. మద్యం సీసాలు పసుగొట్టి పొలాల్లో వేస్తున్నారని, పొలంలో ఉన్న మోటార్ల తీగలు చోరీకి గురయ్యాయని అన్నారు. ఎస్ఐ నాగబాబు దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందితో గస్తీ నిర్వహిస్తామన్నారు.

పురపాలికల్లో పేరుకున్న బకాయిలు

● అత్యవసర పనులకు ఇబ్బంది ● రోజుల తరబడి జాప్యం

పురపాలక	బకాయిలు (రూ.కోట్లలో)
గూడూరు	3.5
వెంకటగిరి	0.70
సూళ్లూరుపేట	0.60
నాయుడుపేట	0.60

మోటారు ఏర్పాటు చేయక ఖాళీగా ప్లాట్‌ఫాం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో చేసే పనులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు లేక గుత్తేదారులు పనులు చేయలేకపోతున్నారు. దాంతో అత్యవసర పనుల్లో జాప్యం ఏర్పడుతోంది. ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు పురపాలక సంఘాల్లో తాగునీటి పథకాల నిర్వహణ, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మరమ్మతులు చిన్న పనులు చేయడం పాటు, అవసరమైన సామగ్రిని గుత్తేదారులు సరఫరా చేస్తుంటారు. వీరికి సకాలంలో బిల్లులు చెల్లిస్తూ ఉంటారు. అలాగే కమిషనర్ అత్యవసర పనులతోపాటు, మరికొన్నింటికి రూ.20 వేల వరకు కౌన్సిల్ తీర్మానం లేకుండా చేసుకునే వెసులుబాటు ఉంది. ప్రస్తుతం ఇలాంటి పనులకు కూడా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.

బిల్లుల విషయానికొస్తే..

నాలుగు పురపాలక సంఘాల్లో పనులు చేసిన, సామగ్రి అందజేసిన గుత్తేదారుల చెల్లింపులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నెలాఖరు బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. అయితే ప్రభుత్వం వివిధ కారణాలతో రద్దు చేసింది. అప్పటి నుంచి బిల్లులు రానేలేదు. ప్రస్తుతం చేస్తున్న పనుల బిల్లులతోపాటు, పెండింగ్ బకాయిలు కలిపి ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఆయా పురపాలక సంఘాల నుంచి అప్‌లోడ్ చేస్తున్నా బిల్లులు మాత్రం రావడం లేదు.

కొన్నింటిని పరిశీలిస్తే..

సూళ్లూరుపేట పురపాలికలో తాగునీటి పథకాల నిర్వహణలో బిల్లులు చెల్లింపులు లేక గుత్తేదారులు కొత్త సామగ్రి పంపిణీ చేయడం లేదు. కొద్ది రోజుల కిందట ప్రధాన నీటి పథకం మోటారు మొరాయించింది. మరమ్మతు, కొత్త సామగ్రి కావాల్సి ఉంటే గుత్తేదారులు ముందుకు రాలేదు. దాంతో పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడింది. అలాగే పురపాలక సంఘాల్లో సకాలంలో వీధి దీపాలు ఏర్పాటు చేయలేని పరిస్థితి నెలకొంది. * బిల్లులు రావున్నా ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులు చేయిస్తున్నామని పుర కమిషనర్లు వెంకటేశ్వర్లు, వెంకట్రామిరెడ్డి, చిన్నయ్య, ఫజులుల్లా చెప్పారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత

వయస్సు: 19-30 సంవత్సరాల లోపు

తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి

జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది

19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science

C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి.

ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

(c) eenadu

చదువాలని తపన.. బస్సులు సరిపోక యాతన

విశాఖ మహానగరంలో విద్యార్థులు అవసరమైన సమయంలో తగినన్ని బస్సులు అందుబాటులో ఉండటం లేదు. దీంతో వచ్చిన ప్రతి బస్సు వద్ద రద్దీ తప్పడం లేదు. మరో వైపు ఒకేసారి పెద్ద సంఖ్యలో విద్యార్థులు వచ్చిన సమయంలో ఒకరినొకరు నెట్టుకునే క్రమంలో పలువురు కిందపడిపోతున్నారు. మరికొందరు ప్రమాదకరంగా బస్సులకు వేలాడుతూ ప్రయాణించాల్సి వస్తోంది. అలాంటి పరిస్థితికి దర్పణం పట్టేలా...భీమిలి మండలం దాకమర్రి వద్ద గురువారం సాయంత్రం కనిపించిన దృశ్యాలివి. – ఈనాడు, విశాఖపట్నం

అదిగో ఉద్యోగ సాగరం.. అందుకో సమాచారం!!

వరుసగా జాబ్‌మేళాలు.. శిక్షణ కార్యక్రమాలు

నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాసట

ఈనాడు, విశాఖపట్నం: పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్.. ఇలా ఏం చదివినా చాలా మంది యువత ఉపాధి అవకాశాలు లభించక నిరుత్సాహానికి గురవుతున్నారు. కొందరికి సరైన నైపుణ్యాలు లేకపోగా.. మరికొందరు ఉద్యోగాన్వేషణకు సరైన వేదిక కనిపించక ముందుకు వెళ్లలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏపీ నైపుణ్యం, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతున్న ఉద్యోగాల సమాచారాన్ని పరిశీలించొచ్చు.

అప్రమత్తత తప్పనిసరి: కేంద్ర కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖతో కలిసి పనిచేస్తున్నట్లు ఎన్‌సీఎస్ లోగోతో సైబర్ నేరగాళ్లు ఫేక్ వెబ్‌సైట్లు నిర్వహిస్తున్నారు. వీటి పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్‌సీఎస్‌లో సేవలన్నీ ఉచితం. ఎలాంటి రుసుము వసూలు చేయరు. సందేహాలుంటే **support.ncs@gov.in** లేదా 1514 నంబర్‌ను సంప్రదించాలి.

వెబ్‌సైట్లు..: ncs.gov.in, naipunyam.ap.gov.in employment.ap.gov.in

అన్ని సేవలు ఉచితమే

ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో దేశంలోని అన్ని ఉపాధి కార్యాలయాల సమాచారం అందుబాటులో ఉంటుంది. దేశంలోని అన్ని జిల్లాల్లో జరిగే జాబ్ మేళాలు, సెమినార్లు, కెరీర్ టాక్స్ తదితర వివరాలుంటాయి. అభ్యర్థుల నైపుణ్యాలను అంచనా వేసుకోవడానికి సైకోమెట్రిక్ టెస్ట్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో అభ్యర్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వెబ్‌సైట్లలో జాబ్ మేళాలు జరిగే జిల్లాలు, తేదీ, శిక్షణ కార్యక్రమాల వివరాలు కనిపిస్తాయి. ఉద్యోగం కోసం నమోదు, నవీకరణ, జత చేయడం, తొలగించడం, తదితర అన్ని సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. జాబ్ మేళాలు, శిక్షణ కార్యక్రమాల కోసమే కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది.

● జిల్లా ఉపాధి కార్యాలయం పరిధిలోని మోడల్ కెరీర్ సెంటర్లలో ప్రతి నెల నాలుగు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో బుధవారం నిర్వహిస్తున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్ ఇస్తున్నారు.

ఏయూలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

● ఏయూలోని ఎంసీసీలో ప్రతి నెల 100 నుంచి 150 మంది అభ్యర్థులు నమోదు చేసుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన నాలుగు జాబ్ మేళాలకు 500 మంది హాజరయ్యారు. అందులో 220 మందికి పైగా వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

● మోడల్ కెరీర్ సెంటర్లలో కంప్యూటర్ ఆధారిత, సాఫ్ట్‌వేర్, రిటైల్, ఇన్సూరెన్స్, బీపీవో తదితర అంశాలకు శిక్షణ ఇస్తున్నారు. ఏయూలో రిటైల్, ఇన్సూరెన్స్ రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులెవరైనా చేరొచ్చు. కోర్సు ఆధారంగా రెండు నుంచి మూడు నెలలు శిక్షణ ఉంటుంది.

అందుబాటులో ఉద్యోగాలు: ఎన్‌సీఎస్ వెబ్‌సైట్‌లో 5 లక్షలకు పైగా ఎంప్లాయర్స్ (యజమానులు) నమోదు చేసుకున్నారు. విద్యార్థుల్లో తగినంత నైపుణ్యాలు లేకపోవడం, దూర ప్రాంతాలకు వెళ్లకపోవడం తదితర కారణాలతో చాలా ఉద్యోగాలు మిగిలిపోయాయి. ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు ఆసక్తి చూపితే.. అనేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. కళాశాలల్లో ప్రాంగణ నియామకాల మాదిరిగా ఎంసీసీలో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, నిరుద్యోగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

–శ్యామ్, ఎన్‌సీఎస్ ప్రతినిధి, మోడల్ కెరీర్ సెంటర్, ఏయూ

నగరానికి స్వచ్ఛ పురస్కారం

అవార్డు అందుకుంటున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్- 2024-25లో మహా విశాఖ నగర పాలక సంస్థకు 'సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్' విభాగంలో పురస్కారం దక్కింది. గురువారం దిల్లీలోని విజ్ఞాన భవనంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, కమిషనర్ కేతన్‌గార్గ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ అవార్డు అందుకున్నారు. సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ విభాగంలో నగరం.. జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని సొంతం చేసుకుంది. అవార్డు సాధనకు విశాఖ ప్రజలు జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సహకారం ఎంతో ఉందని మేయర్, కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజినీర్ పల్లంరాజు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో 'డబుల్' పరుగులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీప బీచ్ రోడ్డులోని టూరిజం స్థలంలో ఉంచిన రెండు విద్యుత్తు డబుల్ డెక్కర్ బస్సులు ఆకర్షిస్తున్నాయి. తొలుత ఇక్కడికి తీసుకొచ్చిన బస్సుకు అదనంగా మరొకటి చేరింది. పర్యాటకులు బీచ్ అందాలను వీక్షించేందుకు అనువుగా వీటిని ఏపీ టూరిజం శాఖ ప్రత్యేకంగా సిద్ధం చేసింది. అతి త్వరలో నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు బీచ్ రోడ్డుపైకి వ్యాపించిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. అయితే రెండు బస్సులను ఆరుబయటే ఉంచడంతో సముద్రపు గాలులకు దెబ్బతినే అవకాశముంది. ఈ నేపథ్యంలో వీటికి ప్రత్యేక గ్యారేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

వాహన చోదకులూ..

సులభంగా ఫోన్ నెంబర్ మార్చుకోవచ్చు!

ముకోసం

ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ పునరుద్ధరణ, రవాణా శాఖకు సంబంధించి ఏ పని చేసుకోవాలన్నా ఆధార్ లింక్‌తో ఉన్న ఫోన్ నెంబర్ ద్వారానే అవుతున్నాయి. చాలా మందికి ఆధార్ ఫోన్ నెంబర్, లైసెన్స్‌లో ఉన్న ఫోన్ నెంబర్ వేర్వేరుగా ఉంటున్నాయి. దీనివల్ల రవాణా శాఖ పనుల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఫోన్ నెంబర్ మార్చుకోవాలంటే గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇకనుంచి వాహనదారులకు ఆ ఇబ్బందులు తొలగనున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్‌లో తమ ఫోన్ నెంబర్లను మార్పు చేసుకోవాలంటే నేరుగా రవాణా శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆధార్, లైసెన్సు నెంబర్లు నమోదు చేస్తే మీ ఫోన్ నెంబర్‌ను మార్పు చేసుకోవచ్చు. **sarathi.parivahan.gov.in** వెబ్‌సైట్‌లోకి వెళ్లి అక్కడ అదర్ సర్వీసెస్ విభాగంలో పరిశీలించాలి. అందులో అడిగిన వివరాలు నమోదు చేయాలి. అయితే ఆధార్‌తో లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేసి ఫోన్ నెంబర్‌ను మార్పు చేసుకోవచ్చు. –న్యూస్‌టుడే, మాధవధార

విశాఖకు.. మేమున్నాం!

★ సేవల్లో 'వైజాగ్ వాలంటీర్స్'
★ అయిదు వేల మందితో ప్రత్యేక బృందం
★ ముఖ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం

ఈనాడు, విశాఖపట్నం: నగరంలో భారీ సభ జరిగినా... పెద్ద ఉత్సవం సాగినా... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమమైనా...వీరి భాగస్వామ్యం ఉండాల్సిందే. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయడానికి తమ వంతు కృషి సాగిస్తున్నారు. సామాన్య ప్రజలకు తోడుగా నిలుస్తున్నారు. విద్యార్థులు, యువత, మహిళలు, వ్యాపారులు ఇలా అన్ని రంగాలకు చెందిన వారితో కూడిన 'వైజాగ్ వాలంటీర్స్' బృందం సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

అలా ఆరంభం: కొవిడ్ సమయంలో కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాలన్న ఆలోచన నుంచి 2021లో వైజాగ్ వాలంటీర్స్ గ్రూప్ ఆరంభమైంది. సాధారణ వాట్సాప్ గ్రూప్‌గా మొదలై నేడు 5 వేల మందితో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. మొదటి ఏడాది 700 మంది సభ్యులుగా చేరారు. ఆ తర్వాత సంవత్సరంలో 1200 మంది చేరారు. అంతా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. వారి ఆలోచనలకు, అవకాశాలకు తగినట్లు ప్రణాళిక మొదలుకొని నిర్వహణ విధుల వరకు నచ్చిన దాంట్లో భాగస్వాములవుతున్నారు. విశాఖ నగరానికి ఏదొక రూపంలో సాయం చేయాలనుకునేవారంతా ఇందులో మమేకమవుతున్నట్లు చెబుతున్నారు.

గిరి ప్రదక్షిణ సేవల్లో పాల్గొన్న వాలంటీర్ల బృందం

మరెన్నో: ఆదివారాల్లో బీచ్ శుభ్రతలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు 618 క్యాంపులు నిర్వహించారు. పలు చోట్ల మొక్కలు నాటారు. ★ సింహాచలం దేవస్థానంలో ఏటా నిర్వహించే గిరిప్రదక్షిణ, చందనోత్సవాల నిర్వహణలో భక్తులకు సేవలందిస్తున్నారు. క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల పంపిణీ పర్యవేక్షణ చేపడుతున్నారు.

★ ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలకు వెళ్లి పుస్తకాలు, నిత్యావసరాల పంపిణీ చేపడుతున్నారు.

★ 'డీజీ బ్లడ్' పేరుతో రక్తదాన కార్యక్రమాలు చేస్తున్నారు.

★ కొవిడ్ సమయంలో ఆక్సిజన్ బ్యాంకు నడిపారు. ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను అవసరమైన వారికి అందించి ప్రాణాలు కాపాడారు.

యోగాంధ్రలో కీలకంగా: విశాఖ వేదికగా జూన్ 21న ప్రధాని మోదీ హాజరైన యోగా దినోత్సవంలో వైజాగ్ వాలంటీర్స్ యువత క్రియాశీలక పాత్ర పోషించారు. భారీగా హాజరైన ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. గిన్నీస్‌బుక్ రికార్డ్ నిమిత్తం లెక్కింపులో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం మొదలుకొని వచ్చిన వారిని లెక్కించడం, ఆయా కంపార్ట్‌మెంట్‌లలోకి వెళ్లి అంతా సక్రమంగా చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. 2220 మంది సేవలందించారు. ముందు రోజు రాత్రే బీచ్ రోడ్డు వద్దకు చేరుకొని రాత్రంతా మెలకువగా ఉండి పాల్గొన్నారు.

మన విశాఖ కోసం: గతంలో స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. కొవిడ్ పరిస్థితులను గమనించి మనమే ప్రజలకు అండగా నిలిస్తే బాగుంటుందని కొందరు మిత్రులతో కలిసి ఈ గ్రూప్ ఆరంభించా. వాట్సాప్ గ్రూప్ ప్రారంభిస్తే 250 మందితో కొన్నాళ్లు నడిచింది. పనిచేయడానికి వంద మందే ముందుకొచ్చారు. ఇప్పుడు ఆ సంఖ్య వేలకు పెరిగింది. నగరంలో ఏ పెద్ద కార్యక్రమం జరిగినా విశాఖ వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొంటారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించడం మా ప్రత్యేకత.

–కె.సతీష్, వైజాగ్ వాలంటీర్స్ నిర్వాహకులు

ఎయిర్‌ఫోర్స్ నియామకాలకు

దరఖాస్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇండియన్ ఎయిర్ ఫోర్సులో మెడ్ అసిస్టెంట్/మెడికల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు అగ్నివీర్ నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా పోస్టుల భర్తీకి ఎంపిక పరీక్ష ఉంటుందని, ఈనెల 31వ తేదీ రాత్రి 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. అగ్నిపథ్ వాయు వెబ్‌పోర్టల్‌లో తాత్కాలిక అడ్మిట్ కార్డు జారీ అయిన రిజిస్టర్డ్ అభ్యర్థులకు మాత్రమే ఎంపిక పరీక్షకు హాజరయ్యే అవకాశమిస్తారన్నారు. పూర్తి వివరాలకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వెబ్‌పేజీలో చూడాలన్నారు.

'ఉక్కు'లో పూర్తి వేతనాలకు విన్నపం

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం లక్ష్యాలను సాధిస్తూ ముందుకెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు కోరారు. ఈ మేరకు వారు గురువారం సీఎండీకి వినతిపత్రం అందించారు. బ్లాస్ట్‌ఫర్నేస్-3ని విజయవంతంగా నడిపిస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కర్మాగారంలో అన్ని విభాగాలు గాడిన పడిన సందర్భంగా ఉక్కు ఉద్యోగుల వేతన బకాయిలు, ప్రతి నెలా పూర్తి వేతనాల చెల్లింపు, విద్యుత్తు ఛార్జీల తగ్గింపు, క్లస్టర్ పదోన్నతుల కల్పన, హెచ్‌ఆర్‌ఏ, ఎల్‌టీసీ వంటి సదుపాయాల పునరుద్ధరణపై దృష్టి సారించాలన్నారు.

వద్దు ఆత్రం.. చూస్తుంది 'ఏఐ' నేత్రం

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే పట్టేస్తుంది

ఐదు కూడళ్లలో ప్రయోగాత్మక పరిశీలన

ఈనాడు–విశాఖపట్నం: నగరంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థకు ఎట్టకేలకు అడుగులు పడ్డాయి. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు కూడళ్లలో సిగ్నల్స్ వద్ద ఏఐ కెమెరాలు త్వరలో ఏర్పాటు చేయనున్నారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎంపీ శ్రీభరత్ సమక్షంలో ఐదు కంపెనీల ప్రతినిధులు ఇటీవల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నూతన వ్యవస్థను నమూనా ప్రాజెక్టుగా ఐదు చోట్ల ఏర్పాటు చేయనున్నారు. ఫలితాలు సమీక్షించిన తరువాత నగరమంతటా అమలు చేసే యోచనలో ఉన్నారు.

ప్రయోజనం ఏంటంటే..

1 ● ఏఐ ఆధారిత ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తే సిగ్నల్ జంపింగ్, అతివేగం, శిరస్త్రాణం ధరించని వారిని గుర్తించి వెంటనే వాహనాల నెంబరు ఫొటోలు తీసి ఈ-చలానా ద్వారా జరిమానా విధిస్తుంది.

2 ● ముఖ గుర్తింపు (ఎఫ్ఆర్ఎస్)తో పాత నేరస్థులు ఎవరైనా రోడ్లపై కనిపిస్తే ఫొటోలు తీసి సమాచారం పోలీసు కంట్రోల్ విభాగానికి అందిస్తుంది.

3 ● ట్రాఫిక్ రద్దీని బట్టి కూడళ్లలో రెడ్, గ్రీన్ లైట్లు ఆటోమేటిక్‌గా పని చేస్తాయి.

4 ● ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్ల సమాచారం కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ప్రజలకు తెలియజేయడంతోపాటు, ప్రత్యామ్నాయ రోడ్ల సమాచారం అందిస్తుంది.

నగరంలో సిగ్నల్స్ పాయింట్స్: **185**
ఏటా ప్రమాదాలు: **1300** పైగా
మృతులు ఏటా: **350** మందికి పైగా

నమూనా ప్రాజెక్టు అమలు చేసే కూడళ్లు
★ అక్కయ్యపాలెం
★ ఊర్వశి ★ ఆర్‌అండ్‌బీ
★ గోపాలపట్నం పెట్రోలు బంకు ★ ఎండాడ

బీఆర్‌టీఎస్ మార్గంలో ఇలాంటి పరిస్థితి వాహన చోదకులను హడలెత్తిస్తోంది

కూడళ్లలోనే దూకుడు..

నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న కూడళ్లలోనే ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహన చోదకులు ఇష్టారాజ్యంగా దూసుకెళుతున్నారు. శిరస్త్రాణం ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటివి ఎక్కువగా ఉన్నాయి. రాంగ్ రూట్‌లో రావడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలూ ఎక్కువే. మైనర్ల చేతికి ద్విచక్రవాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలు ఎక్కువగానే జరుగుతున్నాయి. వీటన్నింటికి 'ఏఐ ట్రాఫిక్' వ్యవస్థ చెక్ పెడుతుందని భావిస్తున్నారు.

★ 'గత పది నెలలుగా ఏఐ ప్రాజెక్టుపై కసరత్తు చేస్తున్నాం. ఇప్పుడు కొలిక్కి రావడంతో ఆసక్తి ఉన్న కంపెనీలను పిలిచాం. ఈ ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలి? నిధులు ఎలా సమకూర్చాలి? అనే దానిపై కసరత్తు జరుగుతోంది' అని సీపీ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు.

★ 'ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా నగరంలో రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగుతాయి. స్మార్ట్‌సిటీ లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికత వినియోగం జరుగుతుంది' అని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వెల్లడించారు.

అవసరమైన చోటే విస్తరించండి

మద్దిలపాలెం రోడ్డుపై వినతులు

వీఎంఆర్‌డీఏ ఛైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రమిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు.చిత్రంలో విప్ గణబాబు, ఎమ్మెల్యే మాధవి, తదితరులు

ఈనాడు, విశాఖపట్నం: 'విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ)-2041' బృహత్తర ప్రణాళికలో ప్రతిపాదించిన రోడ్లను అవసరమైన చోటే విస్తరించాలని విప్ గణబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, లోకం నాగమాధవి కోరారు. నగరంలోని కీలకమైన రహదారులు, బీచ్ రోడ్డు విస్తరణ, అనకాపల్లి-ఆనందపురం రోడ్డుతో పాటు పలు అంతర్గత రహదారులపై వీరు చర్చించారు. గతంలో ప్రతిపాదించిన మాస్టర్‌ప్లాన్‌పై వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో గురువారం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తంగా 70 వినతులొచ్చాయి. ప్రతిపాదిత రహదారులను ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి చేయాలని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కోరారు. పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ★ విశాఖ, విజయనగరం జిల్లాల్లో ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను బృహత్తర ప్రణాళికలో పొందుపరచాలని మత్స్యకార యువజన సంఘం కోరింది.

వినతుల్లో ఏం కోరారంటే..

★ మధురవాడలో నాన్‌గెజిటెడ్ రెవెన్యూ ఉద్యోగుల బిల్డింగ్ సొసైటీ స్థలం వద్ద ప్రతిపాదించిన వంద అడుగుల రోడ్డును 80 అడుగులకు కుదించాలి. ★ డైమండ్‌పార్క్ వద్ద సొసైటీకి చెందిన స్థలాన్ని గ్రీన్‌బెల్ట్ విభాగం నుంచి మార్చాలి. ★ గంభీరంలో సర్వే నంబరు 71 నుంచి 78, 81, 82, 111 నుంచి 139 వరకున్న భూములను పర్యావరణ సున్నితప్రాంతం నుంచి మిక్స్‌డ్ జోన్‌లోకి మార్చాలి ★ ఆశీల్‌మెట్ట నుంచి మద్దిలపాలెం వరకు ప్రస్తుతమున్న 30 మీటర్ల రహదారినే కొనసాగించాలని, 45 మీటర్లకు పెంచితే చాలా వరకు స్థలాలు నష్టపోయే అవకాశం ఉంది ★ భీమిలి చిన్నబజారు వద్ద ప్రతిపాదిత రోడ్డు వల్ల ఇళ్లుపోతున్న వారికి తగిన న్యాయం చేయాలి ★ భోగాపురం, డెంకాడ మండలాల్లో జలవనరులుగా ప్రతిపాదించిన భూములను ఆ విభాగం నుంచి తొలగించాలి. ★ ఇసుకతోట-శివాజీపార్క్, వెంకోజీపాలెం- సీతమ్మధార రోడ్లను విస్తరించకుండా అలాగే ఉంచాలి.

Walk-in Interview
20-7-2025 (Sunday) 9am-1pm
A Reputed School is Looking for Passionate and Dedicated Teachers to Join our Dynamic Team.
▶ Qualifications : Graduate / Post Graduate in Relevant Subject.
▶ Minimum 1–2 Years of Teaching Experience Preferred.
▶ Strong Communication and Classroom Management Skills.
BLOOMING STARS ENGLISH MEDIUM SCHOOL
Door No: 3-138,139 Bank Colony, Bheemunipatnam, Visakhapatnam.
Ph: 9885514747, 9885517474

చల్లని సమయం...

చుట్టూ హరితమయం

జాతీయ రహదారి పక్కన అక్కయ్యపాలెం వద్ద 'గ్రీన్‌బెల్ట్'లో అధికారులు నూతనంగా పార్కును అభివృద్ధి చేశారు. నిత్యం సాయంత్రం వేళల్లో స్థానికులు ఇక్కడికొచ్చి చల్లని గాలుల నడుమ సేదతీరుతున్నారు. ఆహ్లాదకరంగా ఉండేందుకు పచ్చదనం పెంచుతున్నారు. పిల్లలు ఆడుకునేందుకు, వాకింగ్ చేసే వారికి సౌకర్యాలు కల్పించారు. ఆకట్టుకునే చిత్రాలతో సమీప గోడలను అందంగా మార్చారు. –ఈనాడు, విశాఖపట్నం

గాయత్రీనగర్‌లో డయేరియా కలకలం – 7గురు బాధితుల గుర్తింపు – వివరాలు 6లో

అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు

★ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం
★ డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్ కోన తాతారావు తెలిపారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి గల యువతకు, నూతన పారిశ్రామిక వేత్తలకు అతి తక్కువకే రాయితీ రుణాలు ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖతో అనుసంధానమై.. రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఇటీవల విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బ్యాంక్ లక్ష్యాలు, చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికల వివరాలు 'ఈనాడు'తో పంచుకున్నారు.

1 మా లక్ష్యం అదే.. అన్నదాతలకు, కొత్తగా చిన్న పరిశ్రమలు పెట్టాలనుకునే ఔత్సాహికులకు విరివిగా రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ. 324 కోట్ల రుణాలు అందించాం. అన్నదాతలకు 50 పైసలకే రుణాలు ఇస్తున్నాం. వ్యవసాయేతర భూములకు 75 పైసల వడ్డీతో రుణాలు ఇస్తాం.

2 అక్రమాలు నిగ్గుతేలుస్తాం.. వైకాపా పాలనలో సహకార శాఖలో రూ. కోట్లల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. సహకార సంఘాల నిధులను దారిమళ్లించి.. అధికారులు అందులో వాటాలు తీసుకున్నారు. ఈ అక్రమాలను బయటపెట్టేందుకు ఓ కమిటీని వేశాం. 33 డీసీసీబీల పరిధిలో 98 ఏ కేటగిరీ సొసైటీలు, 320 బీ కేటగిరీ సొసైటీలున్నాయి. వాటిలో రుణాల స్టేటస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతి రోజూ లావాదేవీలు అంతర్జాలంలో అందుబాటులో ఉంటాయి. బ్యాంకు నిధులు పక్కదారి పట్టేందుకు వీలుండదు.

3 గిరిజనులకు మద్దతు ధర.. అల్లూరి జిల్లాలో గిరిజనులు పండించిన పసుపు, మిరియాలు, పోడు పంటలు, కాఫీ గింజలను తక్కువ ధరకు దళారులకు విక్రయిస్తున్నారు. దిగుబడి ఎక్కువ వచ్చిన సమయంలో అక్కడ పంట నిల్వ చేసేందుకు వీలు లేకపోవడంతో దళారులు చెప్పిందే ధరగా చెల్లుబాటవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా మన్యంలో శీతల గిడ్డంగులు త్వరలో నిర్మిస్తాం. దళారీ వ్యవస్థను అంతం చేసి మద్దతు ధర కల్పిస్తాం.

4 విద్యార్థుల చదువుకు చేయూత.. రానున్న రోజుల్లో ఏఐ లాంటి కోర్సులకు అధిక ప్రాధాన్యం ఉంది. ఎంచుకున్న కోర్సులను బట్టి విద్యార్థులకూ రుణాలు అందిస్తాం. యువకులు.. డెయిరీ, పౌల్ట్రీ, శీతల గిడ్డంగులు, షెడ్లు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నా.. ప్లాన్ చూపిస్తే రుణాలు మంజూరు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఔత్సాహికులను గుర్తిస్తున్నాం. రుణాలు మంజూరు చేసినప్పుడే బీమా తీసుకునేలా కొత్తగా వెసులుబాటు కల్పిస్తున్నాం. సాధారణ, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రూ. 2 లక్షల వరకు బీమా అందిస్తున్నాం. అన్నదాతలకు తోడుగా నిలుస్తాం.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్థంతి
అంత్యక్రియలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

గాజు వంతెన పనులు చకచకా

వంతెన నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో కైలాసగిరిపై నిర్మాణం చేస్తున్న గాజు వంతెన పనులు చకచకా సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ నాటికి వంతెనను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో గతేడాది నవంబరులో పనులు ప్రారంభించారు. ఏప్రిల్, మే నెలల్లో వర్షాల కారణంగా పనులు ఆలస్యమయ్యాయి. ఆగస్టు 15 నాటికి పూర్తి చేసి పర్యాటకులు ఆకాశంలో నడుస్తున్న అనుభూతి కలిగించేలా చర్యలు తీసుకుంటున్నామని వీఎంఆర్‌డీఏ ఎస్ఈ బలరామరాజు పేర్కొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

లెక్కింపులో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆశీల్‌మెట్ట సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపును గురువారం ఆలయ ప్రాంగణంలో చేపట్టారు. 21 రోజులకు రూ.14,98,503ల నగదు, 47 మిల్లీ గ్రాముల బంగారం, 207 గ్రాముల వెండి, ఇతర విదేశీ కరెన్సీ వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డీవీవీ ప్రసాదరావు, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు టీఆర్ చోళన్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు లెక్కింపు చేపట్టగా, ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ టి. అన్నపూర్ణ పర్యవేక్షించారు. సిబ్బంది ఎం.శ్రీధర్, జి.గోవిందరెడ్డి, డీఎస్.ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో భూ విక్రయం....ఇద్దరి అరెస్టు

కేసు వివరాలను వెల్లడిస్తున్న నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉంటూ స్వదేశంపై మక్కువతో విశాఖలో ఇల్లు కట్టుకుని విశ్రాంత జీవనం గడపాలనుకున్న భార్యాభర్తలను ఇద్దరు రియల్ కేటుగాళ్లు మోసగించారు. ఏడాది తర్వాత ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనపై పీఎంపాలెంలోని కార్యాలయంలో నార్త్‌జోన్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఎల్కాపురం ప్రాంతానికి చెందిన వాడుకుల ప్రసాదరావు, మణికుమారి దంపతులు ఉద్యోగరీత్యా అరబ్ దేశం ఖతార్‌లో ఉంటున్నారు. విశాఖలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకోవాలనే ఉద్దేశంతో గతేడాది ఫేస్‌బుక్‌లో ఇక్కడ స్థలాల ధరలు పరిశీలించారు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన పిల్లి అశోక్ ఫేస్‌బుక్ ద్వారా ప్రసాదరావుతో పరిచయం పెంచుకున్నాడు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తానని చెప్పాడు. ఆపై తన స్నేహితుడైన గాజువాక దరి మల్కాపురం ప్రాంతానికి చెందిన ఎజ్జల శ్రీను అలియాస్ దుబాయ్ శ్రీనుని వారికి పరిచయం చేస్తూ ఎం.తేజ్ గ్రూప్ అధినేతగా చెప్పుకొచ్చాడు. తామిద్దరం కలిసి విదేశాల్లో ఉన్న విశాఖ వాసుల స్థలాల క్రయ, విక్రయాలు చేస్తుంటామని నమ్మించారు. ఇదిలా ఉండగా.. మధురవాడ టీచర్స్ లేఅవుట్‌లో విశ్రాంత ప్రొఫెసర్లు కొండేటి రూప్‌కుమార్, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, కొల్లిపర వెంకట దినకర్‌లకు ఒక్కొక్కరికి 300 గజాల చొప్పున జిరాయితీ భూములు ఉన్నాయి. ఈ ముగ్గురికి తామే వారసులమంటూ పిల్లి అశోక్, దుబాయ్ శ్రీనులు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆపై వారికి చెందిన 900 గజాల స్థలాలను 150 గజాల చొప్పున ఆరు భాగాలుగా విభజించి విక్రయానికి సిద్ధం చేశారు. ఖతార్‌లో ఉన్న ప్రసాదరావు దంపతులకు టీచర్స్ లేఅవుట్‌లో 150 గజాల స్థలం విక్రయానికి ఉందని, దానికి తామే వారసులమని నమ్మబలికారు. ఆన్‌లైన్‌లో భూమిని వారికి చూపించగా ఎలా నమ్మాలంటూ ఆయన ప్రశ్నించగా ముందుగా మీ పేరున స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని, ఆపై నగదు ఇవ్వండని చెప్పడంతో వారికి నమ్మకం ఏర్పడింది. దీంతో ప్రసాదరావు భార్య మణికుమారి పేరు మీద మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 2024 జులైలో 150 గజాల స్థలం రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పలు దఫాలుగా దుబాయ్ శ్రీను ఖాతాకు రూ.53.78 లక్షలు జమయ్యాయి. ఇటీవల విదేశం నుంచి ప్రసాదరావు దంపతులు స్థలం వద్దకు రాగా పరిసర ప్రాంతవాసులు చెప్పిన వివరాలను బట్టి తాము మోసపోయామని గుర్తించారు. ఈ నెల 12న పీఎంపాలెం స్టేషన్‌లో బాధితులు చేశారు. సీఐ జి.బాలకృష్ణ, ఎస్సై కె.భాస్కర్‌లు దర్యాప్తు చేయడంతో పిల్లి అశోక్, దుబాయ్ శ్రీనులు రియల్ ఎస్టేట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇరువురిని అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. నగదును వారి నుంచి రాబట్టాల్సి ఉందని పేర్కొన్నారు.

2024 జులైలో మధురవాడలో రిజిస్ట్రేషన్

★ ఏడాది క్రితం మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేటతెల్లమైంది. వేరే వ్యక్తుల పేర్ల మీద ఉన్న భూమిని తప్పుడు పత్రాలు సమర్పిస్తే ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ స్థల పత్రాలతో పాటు దానికి లింక్ డాక్యుమెంట్లు కూడా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. దీనికి ఎవరు బాధ్యులనే విషయంపై పోలీసులు, రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇదే క్రమంలో రేవళ్లపాలెం సర్వే నెంబరు 203/14లో 1,522 గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో కె.కోటపాడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేశారు.

విద్యుత్ వినియోగదారులకు సత్వర న్యాయం

పద్మనాభం, న్యూస్‌టుడే: విద్యుత్ వినియోగదారులకు సత్వర న్యాయం అందించడమే సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసల్ ఫోరం) లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం ఛైర్మన్, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారాయణ అన్నారు. ఇందుకు సంబంధించి మండల పరిషత్ సమావేశ మందిరంలో అర్జీలను స్వీకరించి రసీదులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల జారీలో లోపాలు, ఓల్టేజీ హెచ్చు తగ్గులు, కొత్త సర్వీసుల మంజూరు తదితర లోపాలు తలెత్తితే తక్షణమే విద్యుత్ వినియోగదారుల న్యాయస్థానంలో లేదా 1912 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ సేవ లోపం ఉంటే జరిమానా విధించి వినియోగదారుడికి ఇప్పించడం జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ఏ. జగన్మోహనరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ సభ్యులు సుబ్బారావు, రాజబాబు, మురళీకృష్ణ, ఈఈ బి.సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుడి నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ బి.సత్యనారాయణ

రైల్వే ప్రయాణికులకు జరిమానా

తనిఖీలు నిర్వహించిన సిబ్బంది

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైళ్లలో సరైన టికెట్లు లేకుండా ప్రయాణించిన వారికి సరుకు రవాణా చేసిన వారికి అధికారులు జరిమానాలు విధించారు. గురువారం సింహాచలం రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించిన పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు.. 211 కేసులు నమోదు చేసి, రూ.1,10,100 జరిమానా వసూలు చేశారని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ★ జులై 1 నుంచి 16 వరకు డివిజన్‌లో పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 26,411 మంది ప్రయాణికులు అనధికారికంగా ప్రయాణిస్తున్నట్లు గుర్తించి, వారి వద్ద రూ.1.5 కోట్ల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.

ఆశ కార్యకర్తల నియామకానికి నోటిఫికేషన్

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో ఆశ వర్కర్ల నియామకానికి నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతంలో 68, అర్బన్‌లో 58 ఖాళీల భర్తీ చేయనున్నారు. అభ్యర్థుల వయసు 25 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం పదో తరగతి చదివిన వారై ఉండాలి. గ్రామీణ ప్రాంతంలో వెయ్యి నుంచి 15 వందల మంది జనాభాకు ఒక ఆశ కార్యకర్తను నియమించనున్నారు.

మెట్రో భూసేకరణపై అభిప్రాయ సేకరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మెట్రోరైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తున్నారు. గురువారం జోన్-3 కమిషనర్ శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పర్యావరణ, సామాజిక నిపుణులు ఎ.మాధవరెడ్డి పాల్గొన్నారు. మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మించే ప్రాంతాల వివరాలతో పాటు, యజమానులు కోల్పోనున్న స్థలాల వివరాలు తెలియజేశారు. అనంతరం ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఆ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మెట్రోరైలు ప్రాజెక్టు స్పెషల్ ఉప కలెక్టర్ సుధాసాగర్, ఉప తహసీల్దార్ పద్మావతి, సర్వేయర్ శ్రీనుబాబు, ఆర్ఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పర్యావరణ, సామాజిక నిపుణులు మాధవరెడ్డి

మహారాజశ్రీ గౌరవనీయ VIవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విశాఖపట్నం

E.P. No. 47/2023 O.S. No. 1562/2014

మధ్య:
మిద్దె అప్పారావు ...డిక్రీ హోల్డర్
మరియు:
బొదిరెడ్డి భూలోకరెడ్డి ...జడ్జిమెంట్ డేటారు

వేలం నోటీసు

క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్తిని తేది. 28.7.2025 ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల మధ్య పైన పేర్కొన్న కోర్టుముందు వేలం వేస్తామని మరియు ఆసక్తి కలిగిన బిడ్డర్లు కోర్టులో జరిగే వేలంలో పాల్గొని దానిని కొనుగోలు చేయవచ్చని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వేలం (షెడ్యూలు) ఆస్తి: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు యిలాఖా గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ ఏరియాలో చేరిన రేసపువానిపాలెం గ్రామం తాలూకా సర్వే నెం. 57 పాత వార్డు నెంబర్ 27, ప్రస్తుత వార్డు నెంబరు 14లో చేరిన దల్లివారి వీధిలో ఉన్నటువంటి డోర్ నెంబర్లు 52-1-18/3 & 52-1-18/6, మున్సిపల్ అసెస్మెంట్ నెంబర్లు 48277 & 48280 కలిగిన మొత్తం ఆస్తిలో పశ్చిమ భాగమైన 63.33 చదరపు గజాలు లేక 52.95 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం అందలి 500 Sft. విస్తీర్ణంగల గ్రౌండ్ ఫ్లోరు మరియు 500 Sft. విస్తీర్ణం గల ఫస్ట్ ఫ్లోరు ఆర్.సి.సి. మేడఇల్లు నివేశనం గల ఆస్తికి హద్దులు: తూర్పు: నరిసె కామేశ్వర్ గారి ఆస్తి, దక్షిణం: ఎస్.పి. రెడ్డి గారి ఆస్తికిన్నీ యీ ఆస్తికిన్నీ మధ్య జాయింటు మండిగోడ, పడమర: బొదిరెడ్డి సీతారామిరెడ్డి గారి ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డుకు పోయే 2.6 అడుగుల వెడల్పు గల కామన్ రహదారి.

వారంట్ అమౌంట్ : 10,34,277-00
అమీను విలువ : 50,00,000-00
వేలం తేది : 28.7.2025

(కోర్టు ఆర్డర్ ద్వారా)

బి. శ్రీనివాసరావు, న్యాయవాది
డో.నెం.40-56-44, సంజీవయ్య కాలనీ, విశాఖపట్నం-04. ఫోన్: 9494400239

విశాఖపట్నం
తేది.17-07-2025

ఆగస్టు 9 నుంచి పారా అథ్లెటిక్స్ ప్రారంభం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖపట్నం పోలీస్‌బ్యారెక్స్ మైదానంలో ఆగస్టు 9 నుంచి రాష్ట్ర స్థాయి 6వ జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమవుతాయని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వి.రామస్వామి తెలిపారు. గురువారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా పోటీలకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు ఈనెల 28లోపు పేర్లు నమోదు చేసుకోవాలని రామస్వామి కోరారు.

ఆధునికీకరణ దిశగా 'సింహాచలం' స్టేషన్

సింహాచలం రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో ఇక్కడ పలు సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాలిబాట వంతెన, నూతన భవనాల పనులు పూర్తయితే సరికొత్త రూపు సంతరించుకోనుంది.

– ఈనాడు, విశాఖపట్నం

త్వరితగతిన గృహ నిర్మాణ పనులు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో అర్హులైన వారికి నిర్మిస్తున్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక వసతుల కల్పన, నీటి సదుపాయం, విద్యుత్తు సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చే వారం గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామసభలు నిర్వహించి... ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారికి అవగాహన కల్పించి, తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి, ఇళ్లు రద్దు చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఇతర శాఖల అధికారులు కృష్ణారెడ్డి, శ్యామ్‌బాబు, రవి, గృహ నిర్మాణశాఖ డీఈఈలు పాల్గొన్నారు.

తరగతుల సమయం తగ్గించాలని నిరసన

నేలపై కూర్చొని ఆందోళన చేస్తున్న విద్యార్థులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం సాంకేతిక విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో తరగతుల సమయం తగ్గించాలని విద్యార్థులంతా ఆందోళన చేపట్టారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రాంగణంలో ఎండలో బైఠాయించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఉన్న సమయాన్ని హఠాత్తుగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటలకు మార్పు చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. దూర ప్రాంతాల నుంచి రెండు, మూడు బస్సులు మారి రావడానికి అవస్థలు పడాల్సి వస్తోందని వాపోయారు. 9 గంటలకు కొద్దిగా ఆలస్యమైనా గేటు బయట నిలబెడుతున్నారన్నారు. విద్యార్థినులు ఇంటికి వెళ్లే సరికి రాత్రి 10 కావడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురి కావాల్సి వస్తోందన్నారు. ఈ విషయమై పలుమార్లు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. ఈ క్రమంలో కళాశాల ప్రతినిధులు విద్యార్థులతో చర్చలు జరిపినా ఆందోళన విరమించలేదు. విద్యార్థులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు వచ్చి యాజమాన్యంతో చర్చించారు. సమస్య పరిష్కారానికి నాలుగు రోజుల సమయం ఇవ్వడంతో విద్యార్థులు తాత్కాలికంగా నిరసనను ఉపసంహరించారు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ నేతృత్వంలో ఎస్సైలు కె.భాస్కర్, డి.రాము తదితర సిబ్బంది ఆందోళన ఉద్ధృతం కాకుండా పర్యవేక్షించారు. ఈ విషయమై కళాశాల యాజమాన్య ప్రతినిధులను వివరణ కోరగా.. నిబంధనల ప్రకారం విద్యార్థుల ప్రయోజనార్థం కళాశాల సమయంలో మార్పులు చేశామని ఇందులో ఎలాంటి వివక్ష లేదన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామన్నారు.

కేజీహెచ్‌కు అత్యాధునిక వైద్య పరికరాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రిలోని యూరాలజీ విభాగానికి ప్రభుత్వం అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చింది. ఆయా పరికరాలను గురువారం ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యారాణితో కలిసి ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ ఐ.వాణి ప్రారంభించారు. కార్యక్రమంలో యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఐ.చంద్రశేఖర్, ఇతర వైద్యులు, అనస్తీషియా విభాగం వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ ఐ.వాణి.. చిత్రంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి తదితరులు

కంబోడియా నుంచి తిరిగొచ్చిన యువకులు

మంత్రి లోకేశ్, ఎంపీ శ్రీభరత్ చొరవకు బాధితుల కృతజ్ఞతలు

ఎంపీ శ్రీభరత్‌తో ఆదిబాబు, వినయ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట మాయమాటలు నమ్మి, కంబోడియా వెళ్లి అక్కడ చిక్కుకుపోయిన ఇద్దరు యువకులు సురక్షితంగా విశాఖ చేరుకున్నారు. విశాఖకు చెందిన ఆదిబాబు, శ్రీకాకుళానికి చెందిన వినయ్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ కీలకపాత్ర పోషించారు. గత నెల 22 నుంచి చేసిన ప్రయత్నాలు ఫలించడంతో వారిద్దరూ గురువారం విశాఖ చేరుకొని ఎంపీ శ్రీభరత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ★ యువకులు మోసపోయిన విషయంపై భీమిలి నియోజకవర్గం తెదేపా బీసీ సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య ఎంపీ శ్రీభరత్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎంపీ స్పందించి... రాష్ట్రమంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సాయంతో కంబోడియా అధికారులతో మాట్లాడి.. బాధిత యువకుల్ని వెనక్కి తీసుకురాగలిగారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ... విదేశాల్లో ఉపాధి పేరిట నిరుద్యోగులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అధికారులపై చర్యలకు డిమాండ్

ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్‌కు వినతి అందజేస్తున్న దృశ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఎస్సీ కమిషన్ ఆదేశాలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని విదసం సభ్యులు కోరారు. గురువారం వారు నగర పర్యటనకు వచ్చిన ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్‌ను హెచ్‌పీసీఎల్ అతిథి గృహంలో కలిశారు. రాష్ట్రంలో జరిగిన వివిధ ఘటనలకు సంబంధించి, పలువురు అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని, అలాంటి వారిని ప్రభుత్వం కాపాడుతోందని, అలాగే బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలోనూ జాప్యం చేస్తుందని విదసం రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు ఆరోపించారు. ఆయా అంశాలపై రామచందర్‌కు వినతులు అందించామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఓంకార్, భాస్కరరావు, ప్రసాద్, ఫ్రాన్సిస్, మంగరాజు, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మోసం కేసులో.. నిందితులకు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : వ్యాపారంలో మోసం చేయడంతో పాటు, కులం పేరిట దూషించిన నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు నాలుగేళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.10వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ 11వ అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ ఎస్సీ, ఎస్టీ(అత్యాచారాల నిరోధక న్యాయస్థానం) న్యాయమూర్తి పి.శ్రీసత్యదేవి తీర్పు ఇచ్చారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి గురువారం అందించిన కేసు వివరాలివి. విజయవాడకు చెందిన భోగరాజు చైతన్య స్వరూప్, సీహెచ్.ఉదయ్‌కుమార్, తాడేపల్లిగూడేనికి చెందిన జె.సూర్యనారాయణమూర్తి, జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్‌రావు కలిసి పళ్లరసాల వ్యాపారంలో భాగస్వాములు. విశాఖలోని మురళీనగర్ ప్రాంతానికి చెందిన లింగంకోటి రవిబాబు, భోగరాజు చైతన్యస్వరూప్ చిన్ననాటి స్నేహితులు. దీంతో 2012లో రవిబాబు వారి వ్యాపారంలో భాగస్వామి అయ్యారు. కొంతకాలం తర్వాత భేదాభిప్రాయాలు రావడంతో.. రవిబాబు తన పెట్టుబడి సొమ్ము వెనక్కి ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో మిగిలిన సభ్యులంతా 2015 ఏప్రిల్ నెలలో రవిబాబు ఇంటికి వెళ్లి గొడవ పడ్డారు. ఆయన కుటుంబీకుల్ని కులం పేరిట దూషించారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదుతో కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా నిందితులు జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్‌రావు మరణించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి మిగిలిన నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

మహిళ వీడియోలు చిత్రీకరించారని యువకులకు దేహశుద్ధి

గురుద్వారా, న్యూస్‌టుడే: బాత్‌రూంలో ఉన్న మహిళ వీడియోలు తీశారని నలుగురు యువకులకు స్థానికులు దేహశుద్ధి చేశారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ద్వారకా పోలీస్‌స్టేషన్ పరిధి అశోక్‌నగర్ సమీపంలోని ఓ లాడ్జిలోని బాత్‌రూమ్‌లో యువతి ఉండగా పక్కనే ఉన్న బాయ్స్ హాస్టల్‌లోని యువకులు కిటికీలో నుంచి తమ సెల్‌ఫోన్‌తో చిత్రీకరిస్తున్నారని పెద్దగా కేకలు వేసింది. దీంతో అక్కడున్న ఆమె బంధువులు, కొంతమంది వ్యక్తులు కలిసి యువకుల్ని కనిపెట్టి దేహశుద్ధి చేశారు. అనంతరం ద్వారకా పోలీసులకు అప్పగించారు. తాము అలాంటి పని చేయలేదని కావాలని దాడి చేశారని యువకులు తిరిగి ఫిర్యాదు చేశారు. సెల్‌ఫోన్లను పోలీసులు పరిశీలించి ఎలాంటి వీడియోలు లేవని గుర్తించారు. ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్సై అసిరితాత తెలిపారు.

గాయత్రీనగర్‌లో డయేరియా కలకలం

7 గురు బాధితుల గుర్తింపు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఆరో వార్డు పీఎంపాలెం గాయత్రీనగర్ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో డయేరియా కలకలం రేపుతోంది. బుధవారం వాంతులు, విరేచనాలతో నలుగురు బాధితులు స్థానిక యూపీహెచ్‌సీకి వెళ్లడంతో విషయం వెలుగు చూసింది. అప్రమత్తమైన వైద్యాధికారులు, జీవీఎంసీ జోన్-2 కమిషనర్ కె.కనకమహాలక్ష్మి గురువారం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ క్రమంలో మరో ముగ్గురు బాధితుల్లో డయేరియా లక్షణాలను గుర్తించారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి పల్లా సుజాన్ ఆధ్వర్యంలో వైద్య బృందాలను ఏర్పాటు చేసి అనుమానం ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. జోన్-2 నీటి సరఫరా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్, ఏఈ సురేష్ పలు నివాసాల్లో నీటి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఏడుగురిలో 60 ఏళ్ల వయసున్న మహిళ కేజీహెచ్‌లో చికిత్స పొందుతోందని.. ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. కాలనీలోని అన్ని బ్లాకుల వద్ద బ్లీచింగ్ చల్లారు. నీటి పరీక్షల నివేదిక వచ్చాక డయేరియా ప్రబలడానికి కారణాలు తెలుస్తాయన్నారు. ఏడాది కాలంగా ఆయా బ్లాకులపై ఉన్న నీళ్ల ట్యాంకులు శుభ్రం చేసుకోకపోవడం కారణం కావచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. తెదేపా నాయకులు గరే గురునాథ్, రెడ్డి సత్యనారాయణ, ప్రజారోగ్య సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

పీఎంపాలెం గాయత్రీనగర్ కాలనీలో నీటి శాంపిల్స్ సేకరిస్తున్న జీవీఎంసీ అధికారులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	85	73
లైవ్	107	93
డ్రెస్డ్	155	156
స్కిన్‌లెస్	177	166

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనుగోలు. ✆ 9848488068, 7799223300.

శ్రీనిధి గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనుగోలు. ✆ 9908545224.

ఆర్థిక ఇబ్బందుల వలన కన్‌స్ట్రక్షన్ మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్స్, గ్రూప్‌హౌస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్, కమర్షియల్ కాంప్లెక్స్, స్లాబ్ లెవెల్/ బ్రిక్‌వర్క్స్/ ప్లాన్ వచ్చి కన్‌స్ట్రక్షన్ వర్క్ మొదలుపెట్టనివారు ... ✆ 7981279922.

FOR SALE

RESTAURANT FOR SALE
Excellent Running Hyderabadi Non Veg RESTAURANT (40 seating) for sale. Near Rama talkies, VISAKHAPATNAM
9573337307

Good Running Restaurant for sale with equipment 60ft Road Jayabheri Road, Nakkavanipalem 9032861822, 7799657688.

HEALTH & CARE

REAL ESTATE

GENERAL
✆ 9963585556.

TO LET

FLAT FOR SALE

MADHURAWADA
2 BHK Flat 800 Sft E/F Located in peaceful residential area @ Madhurawada is for sale. 8897204908.

RUSHIKONDA
2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126604

PLOT FOR SALE

KOTHAVALASA
VUDA ... 1 KM ... 500 ... 13,500/- ... 9652635807.

MURALINAGAR
PLOT FOR SALE MADHAVADHARA VUDA LAYOUT 301 Sq.yds, North facing, opp: fully developed park, Very posh locality Contact only buyers 9032989439

WANTED

GENERAL

WANTED Godown For Rent
Sree Murali Mohana Boiled & Raw Rice Mill Private Unlimited (BELL BRAND RICE)
Location: Visakhapatnam City
Facing: North, East, North East Block
SIZE: 2000 SFT Approximately
Contact: 9490564901

JOBS

Wanted DRA Telecallers & DRA Collection Executives. Salary best in industry. Contact: 9966480177, 8106887088.

Special Recruitment for Retired Persons to Work Marketing Support for Financial Growth, M/F, Part/ Full excellent Package for Suitable Candidates. Call: 9553021026, 7702999763.

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458111.

Wanted Mathematics Faculty (Part Time) for CA Foundation course qualification: M.Sc Maths EAPET/IIT Teaching. Experience is desirable. Salary Negotiable. Working Location: Master Minds College, Vizag. Contact: 92487 33325, 92487 33303.

Wanted Teachers for Primary and High School National English Medium School, Sabbavaram. 7013795589, 9441058736.

✆ 8883375999.

✆ 9912462673.

✆ 9985209038.

✆ 8885666999.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Women School. 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

Wanted CBSE Physics & Accountancy teacher for a reputed school in Anandapuram- Vizag. Contact: 9493887644

SECURITY GUARDS
✆ 6300071128.

గమనిక

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **జూనియర్**

స్క్రీన్-2 - **మై బేబీ**

పెందుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా జ్యోతి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా జీవీఎంసీ 97వ వార్డు పులగవానిపాలెంకు చెందిన నిరుజోగి జ్యోతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అప్పగించిన బాధ్యతలకు వన్నె తెచ్చేలా పని చేస్తానని పేర్కొన్నారు. విశాఖ పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు అవగడ్డ అప్పలనాయుడు తన భార్య జ్యోతికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకులు 2025-26లో కొనసాగేందుకు దరఖాస్తులను ఈనెల 19 తేదీ సాయంత్రం 5 గంటల లోపల కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేయాలని ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాల ప్రిన్సిపల్స్ ఆ దరఖాస్తులను జిల్లా నోడల్ కళాశాల ప్రిన్సిపల్‌కు పంపిస్తారు. 21 నుంచి 23 వరకు సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, తగరపువలస, డాక్టర్ వీఎస్ కృష్ణా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 20 తేదీకి వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం కేజీబీవీ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు వర్షాలకు తడిచి కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలను తరలించాలని కోరుతున్నాం – **కె. అచ్చింనాయుడు గొర్లెవానిపాలెం.** ✓: వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – **చైతన్య ఈవోపీఆర్‌డీ, సబ్బవరం.**

?: సబ్బవరం మండలం గొట్టివాడ కాలనీలో వ్యర్థాలను రోడ్డుమీద పారబోస్తున్నారు. రోడ్డు మీద పారవేసిన వ్యర్థాలను సంపద తయారీ తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలి. – **వై అప్పలనాయుడు, గొట్టివాడ కాలనీ.**

✓: వ్యర్థాలను సంపద తయారీ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపడతాం. – **సాలాపు మీన గ్రామ సర్పంచి, గొట్టివాడ.**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: భరత్‌నగర్ రహదారిలో సాయిబాబాగుడి ఎదురుగా 59ఎ/1 వీధిదీపం నెలరోజులుగా వెలగడం లేదు. – **వినోద్, భరత్‌నగర్** ✓: మరమ్మతులు చేపట్టి వీధి దీపం వెలిగేలా చర్యలు చేపడతాం. – **హరిబహదూర్, జోన్-8 వీధిదీపాల నిర్వహణ అధికారి.**

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండలకేంద్రం పరవాడలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాహనదారులను, పాదచారులను వెంబడించి దాడి చేస్తున్నాయి. – **నాగేశ్, పరవాడ**

✓: కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతాం – **ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ**

తుప్పుపట్టిన బోరుకు మరమ్మతులు

స్పందనకు వందనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో తుప్పపట్టిన చేతిబోరుకు మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ చేతిబోరు గొట్టాం తుప్పపట్టి రంధ్రం ఏర్పడటంతో దుమ్మూధూలి బోరు లోపలికి వెళ్లి కలుషిత నీరు వస్తుండేది. ఇక్కడి పరిస్థితిపై ఈనాడులో కథనం ప్రచురితమవగా తుప్పుపట్టిన గొట్టాంతో పాటు చేతిపంపును పూర్తిగా తొలగించి ఆ స్థానంలో కొత్తగొట్టాం ఏర్పాటుచేసి చుట్టూ నూతన సిమెంట్ ప్లాట్‌ఫారాన్ని నిర్మించారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: దోచుకోవడం, దాచుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆరోపించారు. సబ్బవరం మండలం గొల్లలపాలెం రాయపురాజు చెరువులో తవ్విన క్వారీని గురువారం ఆ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. 205 ఎకరాల విస్తీర్ణం ఉన్న రాయపురాజు చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.

పరవాడ తహసీల్దార్‌గా బి.నాగరాజు

తహసీల్దార్‌కు మొక్క అందజేస్తున్న డీటీ, వీఆర్వోలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ తహసీల్దార్‌గా బి.నాగరాజు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఏఎస్ఆర్ జిల్లాలో తహసీల్దార్‌గా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ అరుణ్‌కుమార్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

బహిరంగ ధూమపానం.. తప్పదు మూల్యం

నిబంధనలు పాటించకుంటే కోట్పా చట్టం ప్రయోగం

పెందుర్తి, న్యూస్‌టుడే: పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని తెలిసినా ధూమపానం చేసే వారు మానుకోలేకపోతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగే వారితో చుట్టుపక్కల ఉన్న వారు ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు యువత, విద్యార్థులు ప్రభావితమై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'సిగరెట్స్ అండ్ అదర్ టొబాకో ప్రోడక్ట్స్ యాక్ట్-2023' (కోట్పా) ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నారు. దీనికోసం పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గత మూడు నెలలుగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు.

కోట్పా నిబంధనలు ఇవీ..

★ బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగిన వారిపై చట్టం ప్రకారం రూ. 200 జరిమానా విధించవచ్చు. బార్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, సినిమా థియేటర్లు, వినోద ప్రాంతాలు, మరుగుదొడ్లు, విశ్రాంతి మందిరాలు, దుకాణాలు, బస్టాపులు, ప్రజారవాణా వాహనాలు, తదితర ప్రాంతాల వద్ద ధూమపానం చేయకూడదు.

★ 18 ఏళ్లలోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదు. ★ పాఠశాలలకు వంద గజాల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, సేవించం విరుద్ధం. పాఠశాల ప్రహరీ గోడపై పొగాకు రహిత విద్యాసంస్థగా బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

★ నిబంధనలు అతిక్రమించి పదేపదే చేస్తే బీఎన్‌ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలకు కోట్పా చట్టం సిఫార్సు చేస్తుంది.

దుకాణంలో పరిశీలిస్తున్న పెందుర్తి పోలీసులు

పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసుల వివరాలు..

ఏప్రిల్	138
మే	133
జూన్	9
జులై (ఇప్పటి వరకు)	46
మొత్తం	326
వసూలు చేసిన జరిమానా	రూ.65,200

సమాచారం అందించండి..

బహిరంగ ప్రదేశాలు, విద్యాలయాల సమీపంలో నిబంధనలను అతిక్రమించి ఎవరైనా పొగతాగితే పెందుర్తి పోలీస్‌స్టేషన్ నంబర్ 9676797314కు సమాచారం అందించాలి. రోడ్లపై ధూమపానం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై చర్యలు తప్పవు. ప్రజలు సామాజిక బాధ్యతతో మెలగాలి.

– కె.వి.సతీశ్‌కుమార్, సీఐ, పెందుర్తి

అభివృద్ధి పనులకు అధికారులు సహకరించకపోతే ఎలా..?

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేసేందుకు జోన్-6 అధికారులు సహకరించడం లేదని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అసహనం వ్యక్తం చేశారు. సుజాతనగర్, రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జోన్-6 అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. జోన్-6(గాజువాక) పరిధిలో ఉన్న 77, 79, 88 వార్డుల్లో అభివృద్ధి పనుల జాప్యం జరుగుతోందన్నారు. నిధులు మంజూరైన పనులపై దృష్టిసారించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి విషయంలో అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. సమావేశంలో జోన్-6 కమిషనర్ శేషాద్రి, ఈఈ అప్పారావు, ఇంజినీరింగ్ అధికారులు, 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి, నాయకులు పాల్గొన్నారు.

జోన్-6 అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

నేడు టిడ్కో గృహాల పరిశీలన

రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ శుక్రవారం పెందుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ యూసీడీ విభాగం పీడీ సత్యవేణి, జోన్-8 కమిషనర్ హేమావతి, ఏపీడీ చిరంజీవి, టిడ్కో డీఈ రాజేశ్, ఏఈలు రవి, అనూషతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అప్పికొండ, నడుపూరు, చీమలాపల్లి ప్రాంతాల్లోని టిడ్కో గృహాల పురోగతి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ★ వెస్ట్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కోట సురేశ్ గురువారం పెందుర్తి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తే చర్యలు

మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

పరవాడ, న్యూస్‌టుడే: మద్యందుకాణాల యజమానులు కచ్చితంగా నిబంధనలను పాటించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషల్లో మద్యం దుకాణాల యజమానులతో గురువారం సమావేశమయ్యారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ దుకాణాలు వద్ద కేవలం విక్రయాలు మాత్రమే జరపాలని మద్యం తాగేందుకు దుకాణాలు ఏర్పాట్లు చేస్తే చర్యలు తప్పవన్నారు. దుకాణాలవద్ద నిబంధనలను అమలుచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐ మల్లికార్జున రావు, ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 1250 మంది విద్యార్థులకు గురువారం అక్షర భారతి ట్రస్ట్ పెందుర్తి అధ్యక్షుడు నెల్లూరు ప్రసాద్ గురువారం రాత పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. గత పదిహేనేళ్లుగా ట్రస్ట్ తరపున ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సరిపల్లి జెడ్పీ పాఠశాలలో పదో తరగతిలో మొదటి అయిదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆగస్టు 15న నగదు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ట్రస్ట్ సభ్యుడు సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, సామగ్రి అందిస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు నెల్లూరు ప్రసాద్, తదితరులు

పటిష్ఠ ప్రణాళికతోనే కార్పొరేట్ స్థాయికి

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదివితేనే క్యాంపస్ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదుగుతారని ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ ప్రాంతీయ మేనేజర్ జగదీశ్‌కుమార్ పేర్కొన్నారు. పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్యాన్ని సాధించడానికి కచ్చితమైన ప్రణాళికలు ఉండాలన్నారు. సమస్యలను చూసి భయపడకుండా పరిష్కారం దిశగా ఆలోచన చేయాలన్నారు. నిరంతరం నైపుణ్యాలు పెంచుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చునన్నారు. సదస్సులో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జగదీశ్‌కుమార్

వేపగుంటలో సమావేశం నిర్వహించాలని డిమాండ్

వేపగుంట, న్యూస్‌టుడే: వివాదాస్పద 144 ఎకరాల వుడా భూ సమస్య పరిష్కారానికి సంబంధించిన సమావేశాన్ని వేపగుంటలో నిర్వహిస్తామని చెప్పిన జిల్లా అధికారులు నగరంలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఏర్పాటు చేయడమేంటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. అకస్మాత్తుగా అధికారులు నగరంలో ఏర్పాటు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులందరికీ ఆమోదయోగ్యమైన ప్యాకేజీని ప్రకటిస్తేనే ఈ భూమిని ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వస్తామని లేకుంటే తాము అంగీకరించేది లేదని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పరిశ్రమల్లో భద్రతపై దృష్టి సారించాలి

పరవాడ, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో భద్రతపై దృష్టి సారించాలని సైంటిస్ట్స్ ఫర్ పీపుల్స్ కె.బాబూరావు, డి.రాంబాబు, మానవహక్కుల వేదిక రోహిత్ గుత్తా కార్మికశాఖ కార్యదర్శికి లేఖ రాసినట్టు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రమాదకరమైన పరిశ్రమల్లో భద్రతా అధికారులను నియమించాలంటూ ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. కార్మికులు నివారించదగిన ప్రమాదాలకు గురవుతూనే ఉంటారన్నారు. జీవోలోని ముఖ్యమైన లక్ష్యాలను సాధించేలా తక్షణ చర్యలతో పాటు అవసరమైన సవరణలు చేపట్టాలని లేఖలో కోరారు.

బోరు నిర్మాణానికి భూమి పూజ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెంలో మండల పరిషత్ నిధులు రూ. 1.50 లక్షలతో బోరు నిర్మాణానికి సబ్బవరం ఎంపీటీసీ-4 గొర్లె కృష్ణ చైతన్య గురువారం భూమిపూజ చేశారు. తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గండి దేముడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సుపరిపాలన ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

జీవీఎంసీ 93వ వార్డు శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న గండి బాబ్జి, కోరాడ రాజబాబు తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరికి సుపరిపాలన ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జి అన్నారు. పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం త్వరలో అమలు కాబోతుందన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, మాజీ జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, నాయకులు గండి వంశీ, అర్జిల్లి దేవి, కూండ్రపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బోదువలస గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గండి బాబ్జీ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు, ఎల్లాజీ, జి.నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కారవుతున్నాయని 93వ వార్డు శ్రీనివాసనగర్ రజక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పాలనపై మహిళల అభిప్రాయాన్ని కోరగా ఈ విధంగా స్పందించారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబు, ఆర్గనైజింగ్ కమిటీ మహిళా కార్యదర్శి మంగతాయారు, కార్పొరేటరు రాపర్తి కన్నా పాల్గొన్నారు.

'భూ ఆక్రమణలపై బహిరంగ చర్చకు సిద్ధం'

ఇప్పిలివానిపాలెంలో ధర్నా చేస్తున్న జనసేన నాయకులు

ఇప్పిలివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతగట్ల, ఇప్పిలివానిపాలెం ప్రాంతల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలపై తామంతా బహిరంగ చర్చకు సిద్ధమని స్థానిక జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను జనసేన నాయకులు ఆక్రమించేస్తున్నారంటూ సర్పంచి భర్త గనిశెట్టి కనకారావు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ మేరకు భూకబ్జాకు గురవుతున్న సర్వే నంబర్లు 81-2లో 5ఎకరాలు, 15/5, 16లో ఉన్న ఖాళీ స్థలం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలంటూ నినాదాలు చేశారు. జనసేన నాయకులు కబ్జా చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇప్పిలి చిన్నారావు, మాడిస హరీశ్, దాసరి రమణ, చీపురుపల్లి నర్సింగరావు, దమ్ము రమేశ్, వార్డు సభ్యులు చిన్నారావు, బొట్టా మాధవరావు వీరితోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: 97వ వార్డు పరిధిలోని చినముషిడివాడ నుంచి సప్తగిరినగర్‌కు వెళ్లే రహదారి గెడ్డపై ఉన్న కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. ఎత్తుగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో రోడ్డు కనిపించక గెడ్డలోకి జారిపోయే ప్రమాదం ఉంది. చీకట్లో వాహన చోదకులు, పాదచారులు వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారు. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిచ్చి మొక్కలతో ఇలా..

పైపులు ఇలా.. పొలాలకు నీరొచ్చేదెలా..

ఫోకస్

సబ్బవరం, న్యూస్‌టుడే: రైవాడ కాలువను 45 ఏళ్ల క్రితం నిర్మించారు. కాలువకు ఎగువ భాగంలో చెరువులు దిగువున పంట పొలాలు ఉండిపోవడంతో అప్పట్లో రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించారు. అప్పటి ఇంజినీరింగ్ అధికారులు దీనికి ప్రత్యామ్నాయంగా కాలువకు దిగువన ఉన్న పొలాలకు నీరు అందించేందుకు కాలువపై నుంచి పైపులైన్లు ఏర్పాటు చేశారు. అవి మరమ్మతులుకు గురై ఏళ్లు గడుస్తున్నాయి. దీంతో పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

30 చోట్ల పైపులైన్ ఏర్పాటు: సబ్బవరం మండలంలో రావులమ్మపాలెం, ఒమ్మివానిని పాలెం వంగలి టెక్కలిపాలెం, గొట్టివాడ, గొర్లెవానిపాలెం, సబ్బవరం, అమృతపురం, గొల్లలపాలెం, అసకపల్లి తదితర ప్రాంతాల్లో సుమారు 30 చోట్ల గొట్టాలు అమర్చారు. చాలాకాలం కావడంతో కొన్ని చోట్ల వేసిన గొట్టాలు విరిగి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయాయి. ఎగువున చెరువుల్లో ఉన్న నీరు పంట పొలాలకు అందక దిగువన ఉన్న భూములు ఏటా బీడుగా మారుతున్నాయి. కొంత మంది రైతులు మాగాణి భూముల్లో నీలగిరి, సరుగుడు తోటలు పెంచుకునే పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయానికి అనుకూలమైన భూములు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా ఈ సమస్యను తమను వెంటాడుతున్నా పట్టించుకునేవారే లేరని రైతులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రైవాడ కాలువపై ఆయా గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన గొట్టాలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రైవాడ కాలువ మీద అమర్చిన గొట్టాలు

రాయపుర అగ్రహారం సమీపంలో..

భూగర్భడ్రైనేజీ లీకుతో ఇక్కట్లు

ప్రహ్లాదపురం(వేపగుంట), న్యూస్‌టుడే : ప్రహ్లాదపురందరి శ్రీనివాసనగర్‌లోని ఓ కాలనీలో భూగర్భడ్రైనేజీ పంప్ లీకవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు రహదారిపై చేరడంతో వాహనదారులపై బురదపడి అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పంప్‌లీకుతో రోడ్డుపైకి వచ్చిన మురుగు

సివిల్ ఇంజినీరింగ్‌లో జియో మ్యాటిక్స్ పాత్రపై సదస్సు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: సివిల్ ఇంజినీరింగ్‌లో జియో మ్యాటిక్స్ పోషిస్తున్న పాత్ర అనే అంశంపై విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి గాయత్రి విద్యా పరిషత్ కళాశాల అధ్యాపకులు సీహెచ్ రమేశ్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జియోమ్యాటిక్స్ అనేది భూమి ఉపరితలం సమాచార సేకరణ, విశ్లేషణ సంబంధించి విషయాలను తెలియజేస్తుందన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ సదస్సు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. కళాశాల ఛైర్మన్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ పి. ప్రసాద్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సీహెచ్ కన్నంనాయుడు, సదస్సు కన్వీనర్లు వై. ప్రియాంక, సీహెచ్ సాయికిరణ్, టి.రోహిణి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు

శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన ముత్యమాంబ

వేపగుంట, న్యూస్‌టుడే : ముత్యమాంబ అమ్మవారు శాకంబరీదేవిగా భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. కూరగాయలతో అలంకరించిన అమ్మవారిని ఆషాడమాసంలో దర్శించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ కూరగాయలతో శివలింగాకారాన్ని ఏర్పాటుచేయడం భక్తులను ఆకట్టుకుంది. వీటిని శుక్రవారం ఉదయం అమ్మవారి ప్రసాదంగా భక్తులకు అందజేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రిశర్మ తెలిపారు.

కూరగాయలతో ఏర్పాటుచేసిన శివలింగాకారం

21, 22న ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఉపకేంద్రం పరిధిలోని మూడవ నంబర్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఈ నెల 21, 22 తేదీల్లో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు మెయింటెనన్స్ డీఈఈ టి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనులు జరుగుతాయన్నారు. ఈ సమయంలో విద్యుత్తు సరఫరా యథావిధిగా ఉంటుందని, ఓవర్ లోడ్ వస్తే 33కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని సబ్బవరం-1ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఈ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కశింకోట సబ్‌డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. సబ్బవరం జోడుగుళ్ల జంక్షన్, పెదనాయుడుపాలెం, గొల్లలపాలెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం గ్రామాల్లో విద్యుత్తు నిలుపుదల ఉంటుందని వెల్లడించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలంలోని పలు గ్రామాల్లో ఈ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశపాత్రునిపాలెం, జాజులవానిపాలెం, పి.భోనంగి, తిక్కవానిపాలెం గ్రామాలకు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

కత్తితో దాడి చేసిన నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం రెండో పట్టణ సీఐ ఎర్రన్నాయుడు తెలిపిన వివరాలివి. ఈనెల 14న అర్ధరాత్రి ఎల్లమ్మతోట ప్రాంతానికి చెందిన శెట్టి ఎల్లాజీ(20)పై కత్తితో దాడి జరిగింది. ఆ ఘటనలో ప్రధాన నిందితుడు సాలిపేటకు చెందిన అయ్యప్ప(27)ను, అతడికి సహకరించిన మహారాణిపేటకు చెందిన దుర్గాప్రసాద్(25), పృథ్వీ(26), ఆరిలోవకు చెందిన సాయిమణికంఠ(21) అరెస్టు చేశామన్నారు.

మరో కేసుకు సంబంధించి... అల్లిపురంలోని ఓ లాడ్జిలో గంజాయి విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన అత్తర్(27), చంద్ర(27)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలో ఉపాధి హామీ పథకంపై ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ సభ్యులు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు గురువారం అవగాహన కల్పించారు. గ్రామ మ్యాప్‌ను చిత్రించి ఉపాధి హామీ పనులను ఎక్కడ నిర్వహిస్తారన్నది గ్రామస్థులకు వివరించారు. ప్రస్తుతం రోజుకు రూ.307 కూలీ చెల్లిస్తున్నట్లు ఏపీవో వసంతకుమార్ వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కర్రి నర్సింగరావు, ఉపసర్పంచి కరణం సురేశ్, ఎంపీటీసీ కర్రి అప్పారావు, ఎంపీడీవో పద్మజ, ఈఓపీఆర్‌డీ చైతన్య, గ్రామ కార్యదర్శి లావణ్య, వీఆర్వో ఈశ్వరావు, డీఆర్‌పీలు దాసు, గోవింద్, రమేష్, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసకపల్లి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్ S/o సూరిబాబు R/o సున్నంబట్టీలు గ్రామం, అసకపల్లి పంచాయతీ, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా. నాకు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ పబ్లిక్ నోటీస్ జారీ చేయడమైనది.

నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్‌కు మరియు అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం, గొర్లివానిపాలెం గ్రామకాపురస్తుడైన బాదిరెడ్డి లక్ష్మణ S/o దేముడుకు జరిగిన భూమి విక్రయము నందు జరిగిన లావాదేవీల నిమిత్తము సదరు బాదిరెడ్డి లక్ష్మణ గారు నా క్లయింట్ అయిన కాపుశెట్టి దుర్గాప్రసాద్‌కు కెనరా బ్యాంకు సబ్బవరం బ్రాంచ్‌కు చెందిన నాలుగు చెక్కులు అనగా చెక్కు నెంబర్లు 622038, 622039, 622040 మరియు 622041లను ఇచ్చియున్నారు. సదరు చెక్కులను నా క్లయింట్ లెదర్ బ్యాగ్ నందు పెట్టుకొని తేది. 10-7-2025న విశాఖపట్నం నుండి సబ్బవరం వచ్చుటకు 300C RTC బస్సులో బయలుదేరి సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు బస్సు దిగి చూసుకొనగా సదరు పైన తెలిపిన చెక్కులతో ఉన్న బ్యాగు కనిపించడం లేదు. సదరు చెక్కులతో ఉన్న బ్యాగు నా క్లయింట్ రోజూ వెతుకుచున్నారు. కావున సదరు చెక్కులతో కూడిన బ్యాగు ఎవరికైనా దొరికినచో తిరిగి నా క్లయింట్‌కు గాని, నాకు గాని ఇవ్వవలసినదిగా కోరుచూ సదరు చెక్కులతో ఉన్న బ్యాగును తిరిగి ఇచ్చినవారికి మంచి పారితోషకం ఇప్పించగలను.

నోట్: సదరు చెక్కులు నెంబర్లు : **622038, 622039, 622040 మరియు 622041 కెనరా బ్యాంకు సబ్బవరం బ్రాంచ్** చెక్కులను ఎవరైనా ఉపయోగించుటకు ప్రయత్నించిన యెడల చెల్లనేరవని తెలియపరుస్తూ మరియు చట్టరీత్యా శిక్షించబడుదురని తెలియజేయుచున్నాము.

BETINA SRINIVAS, B.A.,B.L.
D.S.R. RAJESWARI, B.A.,B.L.
GORLE RAJESH, B.A.,LLB
Advocates,
Sabbavaram. Anakapalli Dist- 531035
Cell: 9949 475672, 91334 34741

(c) eenadu

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేష్: కొత్తపల్లిలో ఒకప్పుడు
రామలక్ష్మి: వర్జిన్ బాయ్స్
తాతా: మై బేబీ
సప్తగిరి: జూనియర్

బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో శిక్షణకు ఆహ్వానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో యువతులకు స్వయం ఉపాధి కోసం అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో స్వల్పకాలిక శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తారు. పదో తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల యువతులు ఈ శిక్షణకు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు 9014758949 నంబరును సంప్రదించాలని కళాశాల ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ వెల్లడించారు.

భీమిలి

ఆనంద గజపతిరాజు జయంతి

ఆనంద గజపతిరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఈవో త్రినాథరావు

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న ఆలయ పూర్వపు అనువంశిక ధర్మకర్త పూసపాటి ఆనంద గజపతిరాజు జయంతి సింహాచలం దేవస్థానం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈవో వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి అర్చకులు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈవో త్రినాథరావు, అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి 11 ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వేపచెట్టుపాలెం (పీఎంపాలెం) వద్ద విద్యుత్తు పోలు వెలగడం లేదు. – పీఎంపాలెం వాసులు ✓ విద్యుత్తు పోలు మరమ్మతులు చేస్తాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: గాయత్రీనగర్ (పీఎంపాలెం)లో విజేత సూపర్‌మార్కెట్ ఎదురు రోడ్డు మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. – పీఎంపాలెం వాసులు ✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –హేమ, విద్యుత్ ఏఈ

?: 7వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీ రోడ్డు మధ్యలో పలకలు విరిగిపోయాయి. – యడ్ల గణేష్, స్థానికుడు ✓ పలకలు సరి చేసేలా చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జోన్–2 కమిషనర్

?: తారకరామానగర్ (ఋషికొండ) లేఅవుట్‌లో పందుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నాం. – లేఅవుట్ వాసులు ✓ పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – కోర్, ఆరోగ్య అధికారి

?: సేవానగర్ (మధురవాడ)లోని జీవీఎంసీ పార్కులో జిమ్ పరికరాలు దెబ్బతిన్నాయి. – సేవానగర్ వాసులు ✓ క్షేత్ర స్థాయిలో దృష్టి సారించి చర్యలు చేపడతాం. – కనకమహాలక్ష్మి, జోన్–2 కమిషనర్

?: సాగర్‌నగర్ రోడ్డులో ఇరువైపులా రోడ్డును ఆక్రమించి దుకాణాలు పెడుతున్నారు. – సాగర్‌నగర్ వాసులు ✓ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. – ప్రసాద్, సీఐ

బదిలీల ముసుగులో కట్టేసుకుందాం..!

జోన్-2లో యథేచ్ఛగా అనధికార నిర్మాణాలు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలో జోనల్ వారీగా సచివాలయాల కార్యదర్శుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. దీంతో గత కొద్ది రోజులుగా క్షేత్రస్థాయిలో భవన నిర్మాణాలు పరిశీలించే అధికారులు కరువయ్యారు. ఇదే అదనుగా జోన్-2 పరిధిలోని మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో అక్రమార్కులు విచ్చలవిడిగా అనధికారిక నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారం రేకుల షెడ్లు, దుకాణ సముదాయాలు కడుతున్నారు.

* కారుషెడ్డు కూడలి సమీపంలో యూనియన్ బ్యాంక్ పక్కన సుమారు 400 గజాల జిరాయితీ స్థలంలో జీవీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా భారీ రేకుల షెడ్డు నిర్మాణం జరుగుతోంది. దీనికి జీవీఎంసీ నుంచి వాణిజ్య సముదాయం పేరిట ప్లాన్ తీసుకోవాల్సి ఉన్నా అనుమతులు లేకుండా చకచకా పనులు పూర్తి చేస్తున్నారు.

★ పీఎంపాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా షిప్‌యార్డ్ లేఅవుట్‌లో రెండు జిరాయితీ భూముల్లో జీవీఎంసీ అనుమతులు తీసుకోకుండా రెండు షెడ్లు నిర్మిస్తున్నారు. ఆయా స్థలాల్లో నిర్మాణం చేపట్టాలంటే ముందుగా వీఎల్‌టీ కచ్చితంగా చెల్లించి, జీవీఎంసీ నుంచి ప్లాన్ తీసుకోవాలి. ఆయా నిర్మాణాలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చినా అధికారులు చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చర్యలు తీసుకుంటాం..: మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. ప్లాన్ లేకుండా కట్టడాలు చేపడుతున్నట్లు గుర్తిస్తే తప్పక తొలగింపు చర్యలు చేపడతాం.
– బాలరాజు (జోన్–2, టీపీఓ)

కారుషెడ్డు కూడలిలో యూనియన్‌బ్యాంకు పక్కన నిర్మాణంలో భారీ రేకుల షెడ్డు

షిప్‌యార్డు లేఅవుట్‌లోని గెడ్డకు సమీపంలో షెడ్డు నిర్మాణం

పీఏసీఎస్ సభ్యులు బాధ్యతల స్వీకరణ

పద్మనాభం, న్యూస్‌టుడే: రెడ్డిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా కర్నెడ్డి శ్రీరాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిగా కొనసాగిన కో-ఆపరేటివ్ బ్యాంకు విశాఖపట్నం సబ్ డివిజన్ సహాయ రిజిస్ట్రార్ కెవిఎస్‌విజి.ప్రసాద్ సొసైటీ కార్యాలయంలో గురువారం శ్రీరాములుకు బాధ్యతలు అప్పగించారు. కారెపు కృష్ణ, కారుకొండ అప్పలనాయుడులు డైరెక్టర్‌లుగా ఉన్నారు. తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కశిరెడ్డి దామోదరరావు, మజ్జి నందీశ్వరరావు, పుప్పాల రమణ, రొబ్బి సూర్యనారాయణ తదితరులు నూతన అధ్యక్షుడిని సత్కరించారు. ★ పాండ్రంగి పీఏసీఎస్ అధ్యక్షుడిగా బర్నాల సత్య శ్రీనివాసరావు గురువారం సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పలనరసింహ రాజు, నాయకులు కె.రామరాజు తదితరులు అభినందించారు.

రెడ్డిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీరాములు

పాండ్రంగి పీఏసీఎస్ అధ్యక్షుడు సత్య శ్రీనివాసరావును అభినందిస్తున్న మాజీ మంత్రి అప్పలనరసింహరాజు

దరఖాస్తుల స్వీకరణకు ఇంకా రెండ్రోజులే!

కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న మిల్లు యాజమాన్య ప్రతినిధులు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస జ్యూటు మిల్లు కార్మికుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులకు ఇంకో రెండు రోజులే ఉందని కార్మిక ఐక్య కార్యాచరణ సమితి నాయకులు వెంకటరెడ్డి, అప్పలరెడ్డి, ఈశ్వరరావు, తదితరులు తెలిపారు. ఇప్పటి వరకు 746 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంకె వరికైనా బకాయిలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటివి రావాల్సి ఉంటే వెంటనే మిల్లు గేటు వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వచ్చి అర్జీలు ఇవ్వాలన్నారు.

● ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకులు 2025-26లో కొనసాగేందుకు దరఖాస్తులను ఈనెల 19 తేదీ సాయంత్రం 5 గంటల లోపల కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేయాలని ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఆ దరఖాస్తులను జిల్లా నోడల్ కళాశాల ప్రిన్సిపల్‌కు పంపిస్తారు. 21 నుంచి 23 వరకు సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, తగరపువలస, డాక్టర్ వీఎస్ కృష్ణా, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 20 తేదీకి వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంటుంది.

● ఉచిత వైద్య శిబిరం

పద్మనాభం, న్యూస్‌టుడే: పెంట గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విజయనగరం శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో వైద్యురాలు ఎం.జ్యోష్నా 170 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మండల ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఆర్.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి బోధల పావని తదితరులు పాల్గొన్నారు.

● లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై మారికవలస కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. మారికవలస ప్రాంతానికి చెందిన సుమారు 30 సంవత్సరాల వయసున్న వ్యక్తి కూడలికి సమీపంలో బస్టాప్ వద్ద రాత్రి 9.30 గంటల సమయంలో నడుస్తూ రోడ్డు దాటుతున్నాడు. ఇదే సమయంలో ఆనందపురం నుంచి నగరం వైపు వెళ్తున్న కాంక్రీట్ టిప్పర్ లారీ అతన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో అతని తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి పూర్తి వివరాలు తెలియరాలేదని సీఐ తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్ శవాగారానికి తరలించారు.

● చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ ప్రాంతంలో తాపీ మేస్త్రి పనులు చేస్తున్న ఎం.రమణ (46) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఈ నెల 11న మారికవలస వద్ద ఓ ప్రైవేటు భవనం వద్ద తాపీ పనులు చేస్తున్న క్రమంలో పిట్స్ వచ్చి పడిపోవడంతో తోటి కూలీలు కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతి చెందాడన్నారు. మృతుడి పేరు తప్ప ఏ ప్రాంతానికి చెందిన వారో తెలియరాలేదన్నారు. వివరాలు తెలిస్తే పీఎంపాలెం స్టేషన్‌లో 94407 96060, 0891 272133 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఏపీఎస్పీ సిబ్బంది సమస్యలపై దర్బార్

కొమ్మాది, న్యూస్‌టుడే: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించే సమయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్ సీహెచ్.వి.ఎస్.పద్మనాభరాజు సూచించారు. విశాఖ (బక్కన్నపాలెం)లో ఉన్న బెటాలియన్‌లో గురువారం సిబ్బంది సమస్యలపై దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా తప్పక పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తద్వారా మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. ఇన్‌ఛార్జ్ అదనపు కమాండెంట్ పి.సత్యం, ఎస్‌డీఆర్‌ఎఫ్ సహాయ కమాండెంట్ నారాయణరావు, సహాయ కమాండెంట్ రామకృష్ణ, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమాండెంట్ పద్మనాభరాజు, కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

దాతకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు, సిబ్బంది

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని సిరిపురం దరి బాలాజీనగర్‌కు చెందిన కోసూరు ఏకేస శ్రీనివాస హరిగోపాల్, హిమబిందు దంపతులు గురువారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో పీఆర్‌వో కార్యాలయంలో పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

బంగారమ్మకు పుష్పాలంకరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దసపల్లా లేఅవుట్ (తాటిచెట్లపాలెం)లోని బంగారమ్మ ఆలయంలో గురువారం అమ్మవారిని అర్చకులు వెంకటేష్‌శర్మ సమక్షంలో పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ మేరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు.

పూజలందుకుంటున్న అమ్మవారు

బంగారు స్వామికి వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమై సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి శేషవస్త్రాలు, కల్యాణ తలంబ్రాలు అందజేశారు.

దేవతామూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు

విద్యార్థినులకు మాన్సాస్ నగదు పురస్కారాలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలోని కేజీబీవీ విద్యాసంస్థల్లో గత ఏడాది పదోతరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన 50 మంది విద్యార్థినులకు విజయనగరానికి చెందిన మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (మాన్సాస్) ట్రస్ట్ తరపున ఒకొక్కరికీ రూ.5 వేల చొప్పున నగదు పురస్కారాలను అందించారు. గురువారం విజయనగరంలో పూసపాటి ఆనంద గజపతి రాజు జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వీటిని మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు చేతుల మీదుగా విద్యార్థినులకు అందించారు. విశాఖ సమగ్ర శిక్షా పథకం అదనపు కో-ఆర్డినేటర్ డా. జె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భీమిలి కేజీబీవీ నుంచి 16 మంది, ఆనందపురం నుంచి 18 మంది, పద్మనాభం నుంచి 16 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం కేజీబీవీ ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులతో మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు

'నాన్నిహీ కలి'కి తాటితూరు ఎంపిక

తాటితూరు (తగరపువలస)న్యూస్‌టుడే : నాన్నిహీ కలి ప్రాజెక్టు 3.0కి తాటితూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకూ విద్యార్థులకు క్రీడా సామగ్రిని సమకూర్చడమే గాక పోటీలను నిర్వహించి బహుమతులను అందించనున్నట్లు కో-ఆర్డినేటర్ రేణుక చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, తారకేశ్వరరావు, పైడిరాజు, పీఈటీ ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ఆనందపురం, న్యూస్‌టుడే: వేములవలస పంచాయతీలో నెలకున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఉపసర్పంచి కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీలో వర్షపు నీరు పోవడానికి కల్వర్టు నిర్మాణం, 16వ జాతీయ రహదారిలో జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా సర్వీస్ రోడ్డు వేయాలని, తదితర సమస్యలపై విన్నవించారు.

కత్తితో దాడి చేసిన నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం రెండో పట్టణ సీఐ ఎర్రన్నాయుడు తెలిపిన వివరాలివి. ఈనెల 14న అర్ధరాత్రి ఎల్లమ్మతోట ప్రాంతానికి చెందిన శెట్టి ఎల్లాజీ(20)పై కత్తితో దాడి జరిగింది. ఆ ఘటనలో ప్రధాన నిందితుడు సాలిపేటకు చెందిన అయ్యప్ప(27)ను, అతడికి సహకరించిన మహారాణిపేటకు చెందిన దుర్గాప్రసాద్(25), పృథ్వీ(26), ఆరిలోవకు చెందిన సాయిమణికంఠ(21) అరెస్టు చేశామన్నారు. బీ మరో కేసుకు సంబంధించి... అల్లిపురంలోని లాడ్జిలో గంజాయి విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన అత్తర్(27), చంద్ర(27)ను రిమాండ్‌కు తరలించారు.

స్మార్ట్ మీటర్లతో మరింత భారం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్తు ఛార్జీల భారం విపరీతంగా ఉంటుందని ప్రజలను జాగృతం చేస్తూ భీమిలి డివిజన్ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం భీమిలి నేరెళ్లవలస రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) ఇళ్ల సముదాయం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన విద్యుత్తు ఛార్జీలను కట్టలేని స్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. పెంచిన ఛార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గ్రామీణభీమిలి: చేపలుప్పాడ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు జోన్-3 డీఈ సింహాచలంనాయుడు, ఏఈ శాకరయ్య తెలిపారు. జేవీఅగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు, కాపులుప్పాడ చిలుకూరి లేఅవుట్, చేపలుప్పాడ, కొత్తూరు, పాతూరు, గోపేట, గంగడిపాలెం, చేపల దిబ్బడిపాలెం, చిన ఉప్పాడ, బోయిలూరు, పెదబస ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

★ పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కోరాడ, గంధవరం ఫీడర్లలో నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ జగన్మోహనరావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కోరాడ, గెద్దపేట, భద్రయ్యపేట, లింగన్నపేట, బొత్సపేట, బుడ్డివలస, బి.ఆర్.తాళ్లవలస గ్రామాలకు, గంధవరం ఫీడర్ పరిధిలో మద్ది, విలాస్‌ఖాన్‌పాలెం, బాందేవుపురం, తునిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

మూర్ఛతో స్పృహ కోల్పోయిన మహిళ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం ఆఖరి బస్టాప్ వద్ద మూర్ఛ రావడంతో స్పృహ కోల్పోయిన గుర్తు తెలియని మహిళను కేజీహెచ్‌కు తరలించామని పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. మహిళ వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని, కేజీహెచ్‌లో చికిత్స పొందుతుందన్నారు. ఆమె వివరాలు తెలిస్తే స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

పద్మనాభం, న్యూస్‌టుడే: మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ సీహెచ్.శ్రీధర్ తెలిపారు. పాండ్రంగి పంచాయతీ సామయ్యవలస గ్రామానికి చెందిన కోన గణేష్, కృష్ణాపురం జగనన్న కాలనీకి చెందిన అవనాపు ఆదిబాబు మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్.ఐ జె.సురేష్ సిబ్బందితో దాడి చేశారు. 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కలెక్టర్ 'నవోదయ' సందర్శన

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌కు జ్ఞాపిక అందిస్తున్న కమిటీ బృందం

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సందర్శించారు. ఆయనకు విద్యార్థులు కవాతుతో స్వాగతం పలికారు. విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న హరేంధిర ప్రసాద్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎస్.ఎస్.చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాలయానికి సంబంధించిన పలు విషయాలను వివరించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మైగ్రేషన్ విధానంలో మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లా నుంచి ఇక్కడ చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డిజిటల్ స్మార్ట్ బోర్డులను పరిశీలించారు. విద్యాలయ పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యాలయానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈవో ఎన్.ప్రేమకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు, విశాఖవ్యాలీ పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరీ ప్రభాకర్, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ప్రతిభా పాఠశాల, ప్రిన్సిపల్ ఎస్.సత్యవతి, ఎంఈవో అనురాధ, తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధి ఎన్.శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చిప్పాడ పరిసర గ్రామాలకు మహర్దశ

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంగా ఉన్న భీమిలి మండలం చిప్పాడ, పరిసర గ్రామాలకు మహర్దశ రానుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి వచ్చిన ఆయన పంచాయతీలోని వివిధ గ్రామాల్లో గురువారం పర్యటించారు. చిప్పాడ, సిటీనగర్, కొసనపాలెం, నమ్మివానిపాలెంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం రూ.1.18 కోట్ల సీఎస్ఆర్ నిధులతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన ఆరు అదనపు తరగతి గదులు, కళావేదిక, ప్రవేశ ద్వారాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సరగడ అప్పారావు, దివీస్ జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్ రావు, వైఎస్ కోటేశ్వరరావు, సీఎస్ఆర్ మేనేజరు సురేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా ఈశ్వరమ్మ, సర్పంచి రమావతి, ఎంఈవో శివరాణి పాల్గొన్నారు.

చిప్పాడ పంచాయతీ కొసనవానిపాలెంలో కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

బీమా సొమ్ము అందజేత

ఆనందపురం, న్యూస్‌టుడే: ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు బీమా తప్పనిసరిగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ విశాఖపట్నం ప్రాంతీయ మేనేజర్ పి.చిరంజీవి వెంకటేష్ సూచించారు. వేములవలస గ్రామీణ బ్యాంక్‌లో మామిడిలోవ గ్రామానికి చెందిన జి.సన్యాసప్పుడు ఖాతా పొంది ఎస్‌బీఐ జనరల్ బీమా తీసుకున్నారు. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి కుటుంబానికి బీమా కింద మొత్తం రూ.10 లక్షల చెక్కును గ్రామస్థుల సమక్షంలో గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి బలిరెడ్డి మల్లికార్జునరావు, ఏపీజీబీ శౌంత్యాం, వేములవలస బ్రాంచి మేనేజర్లు స్వప్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పలకొండకు బీమా చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ బ్యాంక్ అధికారులు

చుట్టూ మురుగు.. తప్పని ఇక్కట్లు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు సాయి ప్రియాగార్డెన్స్ లే-అవుట్‌లో ప్రజలు మురుగు సమస్యతో సతమతమవుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. దుర్గంధంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రధానంగా క్రాంతి క్లాసిక్ భవన సముదాయం వద్ద డ్రైనేజీ వ్యవస్థ లేక భవన సముదాయం నుంచి వచ్చే మురుగు వ్యర్థాలు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు సైతం బయటకు రావడంతో ప్రాంతీయులంతా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా స్పందన లేదని, ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి మురుగు సమస్య లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అపార్టుమెంట్ పక్కన నిలిచిన మురుగు

విద్యుత్తు శాఖ పనితీరుపై అవగాహన

ఆనందపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ పనితీరు, ఉద్యోగాల కల్పన, విద్యుత్తు సంక్షేమ పథకాలపై గురువారం గిడిజాల సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కన్జ్యూమర్ గ్రీవెన్సెస్ ఫోరం (సీజీఆర్ఎఫ్) ఛైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యుత్తు సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నెంబరు లేదా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈఈ బి.ధర్మరాజు మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు వివరించారు. కళాశాల ప్రధానాచార్యుడు డా.ఎల్.మహేశ్వరరావు, విద్యుత్తు శాఖాధికారులు ఎస్.రాజబాబు, బి.సింహాచలం నాయుడు, ఎస్.రాజశేఖర్, మండల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నూతన నియామకం

సాయి జ్ఞానేశ్వర్‌కు నియమాక ఉత్తర్వులు అందజేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

ఆనందపురం, న్యూస్‌టుడే: జాతీయ బీసీ సంక్షేమ సంఘం విభాగం రాష్ట్ర బీసీ యూత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన మరుపిళ్ల సాయి జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులను బుధవారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా అందుకున్నారు.

రైతులకు 'పొలం బడి'

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస సమీప మద్దిలపేట గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వరిపంట సాగులో వస్తున్న శాస్త్రీయ పద్ధతులు, ఎరువులు, పురుగు మందుల వినియోగం, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అధిక దిగుబడులు సాధించడం, ఆరోగ్యకర పంటలను పండించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్, మండల వ్యవసాయాధికారిణి బి.శివకోమలి, విస్తరణాధికారి స్వాతి, సర్పంచి జీవీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

మర్యాదపూర్వక కలయిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన అశోక్‌గజపతి రాజును తన నివాసంలో గురువారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలం, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, విజయనగరం జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

అశోక్‌గజపతిరాజుతో భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ.ఒంటి గంట మధ్య
ఎంవీపీ కాలనీ: 8008574768
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 16వ వార్డు కేఆర్ఎం కాలనీ రామాలయం సమీపంలో రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను తరలించడం లేదు. వీటి వల్ల దుర్వాసన వస్తోంది. – నాగరాజు, కేఆర్ఎంకాలనీ ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – సూరిబాబు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎంవీపీకాలనీ(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ లుంబినీ పార్కు ఎదురుగా పర్యాటక శాఖ పున్నమి గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న చిరు దుకాణాల వద్ద సాయంత్రం వేళల్లో బహిరంగ మద్యపానం చేస్తున్నారు. – లలిత, గృహిణి వాసవానిపాలెం ✓: సాయంత్రం సమయంలో సిబ్బంది నిఘా పెంచి సమస్య లేకుండా చూస్తాం. – మురళి, సీఐ, ఎంవీపీ పోలీస్‌స్టేషన్

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదో వార్డు నేతాజీనగర్‌లో కొళాయిలు క్రమపద్ధతిలో లేకుండా రోజుకో సమయంలో తక్కువగా ఇస్తున్నారు. – కె. సంధ్యారాణి, గృహిణి ✓: సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాం. – సురేశ్, ఏఈ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: గ్రామీణ తహసీల్దారు కూడలి నుంచి సీతకొండ వరకు వెళ్లే విశాఖ వ్యాలీ పాఠశాల రహదారిలో వీధి కుక్కలు అధికమయ్యాయి. – పద్మజ, పోతినమల్లయ్యపాలెం నడక సంఘం ప్రతినిధి ✓: వీధి కుక్కల నియంత్రణ వాహనాన్ని పంపించి పట్టుకుంటాం. – డాక్టర్ ఎన్.కిశోర్, పశుసంవర్ధక అధికారి జీవీఎంసీ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 13వ వార్డు శ్రీకాంత్‌నగర్, కనకమహాలక్ష్మినగర్ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. మరికొన్ని చోట్ల దీపాలు రాత్రి పగలు వెలుగుతున్నాయి. – శ్యామలరావు, శ్రీకాంత్‌నగర్ ✓: వెలగని దీపాలు మరమ్మతులు చేస్తాం. – ఎం.రామకృష్ణ, సూపర్‌వైజర్

స్పందనకు వందనం

వీధి కుక్కల పట్టివేత: విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ పదో వార్డు ఇందిరానగర్‌లో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడులో మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో సోమవారం ప్రచురించిన వార్తకు జీవీఎంసీ పశుసంవర్ధక అధికారి డాక్టర్ కిశోర్‌కుమార్ స్పందించారు. సిబ్బందిని ఆదేశించడంతో వీధి కుక్కలను పట్టుకుని నిర్మానుష్య ప్రాంతాల్లో విడిచిపెట్టారు.

చెట్లకొమ్మలు తరలించారు: విశాలాక్షినగర్ న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ రోప్‌వే దగ్గర నుంచి తెన్నేటిపార్కు వరకు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి నడకదారిలో ఉంచేశారు. పాదచారులు, వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక్కడి సమస్యపై ఈనెల 15న 'కొమ్మలు కొట్టి నడకదారిపై వదిలి' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించి వాటిని తరలించారు.

చెత్త తొలగింపు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 20వ వార్డు శివాజీపాలెం, రామరాజునగర్ పార్కు సమీపంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయని గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలను తరలించి పరిసరాలను శుభ్రం చేయించారు.

ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకులు 2025-26లో కొనసాగేందుకు దరఖాస్తులను ఈనెల 19 తేదీ సాయంత్రం 5 గంటల లోపల కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేయాలని ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఆ దరఖాస్తులను జిల్లా నోడల్ కళాశాల ప్రిన్సిపల్‌కు పంపిస్తారు. 21 నుంచి 23 వరకు సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, తగరపువలస, డాక్టర్ వీఎస్ కృష్ణా, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 20 తేదీకి వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంటుంది.

వ్యభిచారం కేసులో ఇద్దరి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వ్యభిచారం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మూడో పట్టణ పోలీసులు వివరాలిలా ఉన్నాయి. వాల్తేరు మెయిన్ రోడ్డులో మినీ థాయ్‌స్పాలో వ్యభిచారం జరుగుతుందని సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్, మూడో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడున్న నిర్వాహకుడితో పాటు విటుడుని అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ సి.ఐ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ భరత్ వీరిని మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు. సి.ఐ పైడయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు యువతులను హోంకు తరలించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసి ఉపాధి కల్పించనున్నట్లు నిర్మాణ్ హకులు మమూర్ పట్నాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు 18 నుంచి 28 ఏళ్ల వయసు వారు అర్హులన్నారు. ఎం.ఎస్.ఆఫీస్, జావా, టైపింగ్ స్కిల్స్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలపాటు ఉచిత శిక్షణ అందజేస్తామన్నారు. పీఠాపురం కాలనీలో ఉన్న ఇంటర్ బోర్డు కార్యాలయం ఎదురుగా ఉన్న నిర్మాణ్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9154938472, 9154938478 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎన్నాళ్లు.. అద్దె భవనాల్లో తిప్పలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

విశాఖ తూర్పు నియోజకవర్గంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఇరుకుగా ఉండటం, సరైన వసతులు లేకపోవడంతో తమ పిల్లలను కేంద్రాలకు పంపించాలంటే తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించక పోవడంతో ఆ ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయని సిబ్బంది చెబుతున్నారు. కొత్త భవనాల నిర్మాణం జరగలేదని, ప్రస్తుతం అద్దెకు కూడా భవనాలు దొరకడం లేదని వాపోతున్నారు. ఒక వేళ దొరికినా పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మద్దిలపాలెం సెక్టార్ పరిధిలో: అద్దె భవనాలు ఇరుకుగా ఉండటంతో చిన్నారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మంగాపురం కాలనీలో ఇరుకు అద్దె భవనంలోనే చిన్నారులు, సరుకులు

పరిశీలన

బాలలతో పాటు బాలింతలు, గర్భిణులకు ఇచ్చే గుడ్లు, పాలు, బాలామృతం, ఇతర వస్తువులు అన్నీ ఒకే గదిలో ఉంచాల్సి వస్తోంది. కొన్నిచోట్ల మరుగుదొడ్లు కూడా ఉండటం లేదు. మద్దిలపాలెం సెక్టార్ పరిధిలో 24 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 15 అద్దె భవనాల్లో, 9 సామాజిక భవనాల్లో కొనసాగుతున్నాయి. మంగాపురం, కేఆర్ఎం కాలనీల్లోని కేంద్రాల్లో సౌకర్యాలు లేకపోవడంతో పిల్లలు తక్కువగా వస్తున్నారు. ఒక్కో అద్దె భవనానికి రూ.4 వేల నుంచి రూ. 5 వేల వరకు ప్రభుత్వం అద్దె చెల్లిస్తోంది. జూన్ నెలకు సంబంధించిన అద్దె బిల్లులు ఇంకా విడుదల కాలేదు. దీంతో కొందరు అంగన్‌వాడీ టీచర్లు వారి సొంత డబ్బులు పెట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై 'న్యూస్‌టుడే' ఐసీడీఎస్ సీడీపీఓ కె.నీలిమ వివరణ కోరగా అద్దెలకు సంబంధించి బిల్లులు ప్రభుత్వానికి పెట్టామని రెండు రోజుల్లో సంబంధిత వారి అకౌంట్లలో డబ్బులు జమవుతాయన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం మంజూరు చేయాలని కలెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడిటేషన్(ఐఐక్యూఏ) సీఈఓ డాక్టర్ టి.రవీంద్రరెడ్డి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న 'శతాబ్ది వాణి' కార్యక్రమంలో గురువారం ఆయన ప్రత్యేక ప్రసంగం అందించారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో జాతీయ విద్యా విధానం-2020 అమల్లోకి వచ్చిందని చెప్పారు. నేడు కృత్రిమ మేధతో పోటీ పడాల్సిన అవసరం ఏర్పడుతోందని చెప్పారు. జ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వం ఈ మూడు అంశాలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలు కార్పొరేట్ వ్యవస్థలతో పోటీ పడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఔట్రీచ్ డీన్ ఆచార్య కె.రమేశ్‌బాబు, ఏయూ అనుబంధ కళాశాల ప్రిన్సిపల్, అధికారులు పాల్గొన్నారు. తొలుత వీసీ తన ఛాంబర్లో డాక్టర్ రవీంద్ర రెడ్డిని సత్కరించి జ్ఞాపిక అందించారు.

డాక్టర్ టి.రవీంద్రరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం అమలు చేయాలని రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ అన్నారు. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి హెచ్‌బీకాలనీ మీదుగా వెంకోజీపాలెం ఆంజనేయ స్వామి ఆలయం వరకు గురువారం ఆటోలతో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అడ్డూరి శంకర్, ఎల్.గోవిందు, పి.కృష్ణం నాయుడు, శ్రీను, నాని, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

ఘనంగా ఎడారీకరణ నివారణ దినోత్సవం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని గ్రీన్ క్లైమెట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి. రత్నం పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీలోని సమత డిగ్రీ కళాశాలలో గురువారం ఎడారీకరణ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై ఏ జీవి అంతరించినా మానవ మనుగడకు నష్టం వాటిల్లుతుందన్నారు. కరవు, కాటకాలు ఏర్పడకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీకాలనీ సమత కళాశాలలో మొక్కలు నాటుతున్న జె.వి.రత్నం, శ్రీనివాస్ తదితరులు

పరిసరాల శుభ్రతతో ఆరోగ్య భారతం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్య భారతం సాధ్యమవుతుందని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. మద్దిలపాలెంలోని వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మాధవ్ ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు. అనంతరం చీపురు చేత పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.విజయబాబు, జాతీయ సేవా పథకం జోనల్ అధికారి పోలా ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు జీవీ ప్రతాప్, ఎం.బాలకృష్ణ, ఎం.శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, చిత్రంలో ప్రిన్సిపల్ వి.విజయబాబు తదితరులు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. జీవీఎంసీ 22వ వార్డు న్యూరేసపువానిపాలెం, సిద్ధార్థనగర్ ప్రాంతాల్లో గురువారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ అమల్లోకి రానుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేపట్టారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు బొట్టా వెంకటరమణ, ఒమ్మి అప్పారావు, దువ్వి స్వామి, డొక్కరి శ్రీను, దువ్వి రాజుకుమార్, డేవిడ్, కె.ఆనంద్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూరేసపువానిపాలెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు

రక్షణ గోడ కూల్చారు.. కట్టడం మరిచారు..

ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 11వ వార్డు పార్వతీనగర్‌లోని మురుగు కాలువను రెండేళ్ల క్రితం సీసీ కాలువగా నిర్మించారు. ఆ సమయంలో సిమెంటు, కాంక్రీట్ రవాణాకు అడ్డంగా ఉందని కాలువ మీద ఉన్న వంతెన రక్షణ గోడలు తొలగించారు. కాలువ పని అయిన తరువాత రక్షణ గోడ నిర్మిస్తామని అధికారులు చెప్పారు. రెండేళ్లు అవుతున్నా ఇంతవరకు నిర్మించలేదని పార్వతీనగర్ వాసులు వాపోతున్నారు. నాలుగు అడుగులు వెడల్పు ఉన్న వంతెన మీద ఇరువైపులా రక్షణ గోడ తొలగించడంతో పిల్లలు కాలువలో పడి గాయాల పాలయ్యే ప్రమాదముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, కార్పొరేటర్‌కు చెప్పామని సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు కూల్చిన దృశ్యం

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంవీపీకాలనీలోని ఎవరెస్ట్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల సీఈఓ జ్యోతి అన్నారు. పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎన్నికల విధానాన్ని అనుసరించి వివిధ విభాగాలకు సంబంధించిన విద్యార్థి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

టీకాతో గర్భాశయ క్యాన్సర్‌కు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ చర్యల్లో భాగంగా 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకాలు తప్పనిసరిగా వేయించాలని దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూచించారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఛారిటబుల్ ట్రస్టు, చైతన్య స్రవంతి సేవా సంస్థలు సంయుక్తాధ్వర్యంలో గురువారం క్వీన్ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు. క్యాన్సర్ నివారణ చర్యలపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకుని, రూ.3 వేలు విలువ చేసే టీకాను పోర్టు సమకూర్చిన సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా అందిస్తున్నారన్నారు. చైతన్య స్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రెహమాన్ మాట్లాడుతూ.. బాలికలకు ఆగస్టు నెల్లో మొదటి డోస్, ఫిబ్రవరిలో రెండో డోస్ వేస్తామన్నారు. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి, వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంత అధికారిణి డాక్టర్ జె.సరోజిని, లయన్స్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ మహ్మద్ సాధిక్, పాఠశాల హెచ్ఎం సీఆర్ఆర్ వర్మ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రవిచంద్ర, హరినాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చిత్రంలో కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ వాణి, తదితరులు

వైభవంగా ముత్యాలమ్మ జాతర

ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 13వ వార్డు శివాజీనగర్‌లో ముత్యాలమ్మ అమ్మవారి జాతరను గురువారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళలు పసుపు కుంకుమ, గాజులు, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ కె.సునీత, ఆలయ అధ్యక్షులు పి.వీర్రాజు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ కె.సునీత తదితరులు

'ప్రదర్శనకారుడిగా ఉపాధ్యాయుడు' అంశంపై ప్రసంగం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగంలో గురువారం ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత అంతర్జాతీయ కళల ప్రదర్శన రంగస్థల ప్రముఖుడు గ్లెన్ హేడెన్ 'ప్రదర్శనకారునిగా ఉపాధ్యాయుడు'(టీచర్ యాజ్ ఏ పెర్ఫార్మర్) అనే అంశంపై ఉపన్యసించారు. విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా వాయిస్ మాడ్యులేషన్, బాడీ లాంగ్వేజ్, కథ చెప్పడంలో నైపుణ్యం సాధించాలన్నారు. కార్యక్రమానికి విద్యా విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్‌రాజు అధ్యక్షత వహించగా పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న గ్లెన్ హేడెన్

నేడు విద్యుత్ సరాఫరా నిలిపివేత

విశాలాక్షినగర్ న్యూస్‌టుడే: విమ్స్ సబ్‌స్టేషన్ పరిధిలోని రెవెన్యూకాలనీ 11 కేవీ ఫీడర్‌లో నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు నిర్వహించనున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఈఈ సింహాచలం నాయుడు తెలిపారు. రెవెన్యూ కాలనీ, కైలాసగిరి కూడలి, సంజీవ్‌నగర్ కాలనీ, రామాలయం వీధి పరిసరాలు, శిర్డీసాయి, వెటర్నరీకాలనీ, చలపతినగర్, కోఆపరేటివ్ లేఅవుట్ ప్రాంతాలలో సరఫరా ఉండదన్నారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ 11 కె.వి. ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్ 3 ఈఈ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాండురంగాపురం, నెహ్రూనగర్, దుర్గాబజార్, లక్ష్మీనగర్, ఎర్నిదుర్గా నగర్, ఆరిలోవ పాత పోలీస్‌స్టేషన్ ప్రాంతం, శివాజీనగర్ పరిసర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

సబ్ జూనియర్ జాతీయ బాక్సింగ్ పోటీలకు షేక్ ఫరీద్

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో ఆగస్టు 6 నుంచి 13 వరకు నిర్వహించనున్న సబ్ జూనియర్, జాతీయ బాక్సింగ్ పోటీలకు ఏపీ నుంచి నగరానికి చెందిన షేక్ ఫరీద్ ఎంపికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు క్రీడాకారుడిని అభినందించారు.

అక్కడ ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే..!

ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మహిళా హాస్టల్ వద్ద ఉంచిన చెత్త కుండీలోని వ్యర్థాలను రోజుల తరబడి తరలించకపోవడంతో కుక్కలు అందులోకి ఎక్కి చెత్తను చిందరవందర చేస్తున్నాయి. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. విద్యార్థినులు ముక్కు మూసుకుని నడక సాగించాల్సి వస్తోంది. దోమలు, ఈగలు చేరడంతో నానా అవస్థలు పడుతున్నామని విద్యార్థినులు చెబుతున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

కత్తితో దాడి చేసిన నిందితుల అరెస్టు

జగదాంబకూడలి: మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం రెండో పట్టణ సీఐ ఎర్రన్నాయుడు తెలిపిన వివరాలివి. ఈనెల 14న అర్ధరాత్రి ఎల్లమ్మతోట ప్రాంతానికి చెందిన శెట్టి ఎల్లాజీ(20)పై కత్తితో దాడి జరిగింది. ఆ ఘటనలో ప్రధాన నిందితుడు సాలిపేటకు చెందిన అయ్యప్ప(27)ను, అతడికి సహకరించిన మహారాణిపేటకు చెందిన దుర్గాప్రసాద్(25), పృథ్వీ(26), ఆరిలోవకు చెందిన సాయిమణికంఠ(21) అరెస్టు చేశామన్నారు. ★ అల్లిపురంలోని ఓ లాడ్జిలో గంజాయి విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన అత్తర్(27), చంద్ర(27)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఏయూ లలిత కళల విభాగాధిపతిగా సింహాచలం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం లలిత కళల(ఫైన్‌ఆర్ట్స్) విభాగాధిపతిగా డి.సింహాచలం నియమితులయ్యారు. ఆయన గురువారం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయరావు నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఆయన్ను పలువురు ఆచార్యులు, ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

రిజిస్ట్రార్ ధనుంజయరావు నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న సింహాచలం

అగ్రిమెంట్‌ల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: 'అగ్రిమెంట్ ఆఫ్ కాంట్రాక్ట్ సర్వీస్' పేరుతో విశ్వవిద్యాలయాల్లో ఒప్పంద(కాంట్రాక్ట్) సహాయ ఆచార్యులను ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్ర యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్టు) అధ్యక్షులు డాక్టర్ కోడి అర్జునుడు ఆధ్వర్యంలో ఒప్పంద సహాయ ఆచార్యులు గురువారం కలుసుకుని వినతిపత్రం అందించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, విద్యాశాఖ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అతిథి అధ్యాపకులకు న్యాయం చేయండి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను న్యాయం చేయాలని కోరుతూ నగరానికి వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వాడపల్లి దయాకర్‌ను కలిసి గురువారం సురేష్‌మీనన్ ఆధ్వర్యంలో అతిథి అధ్యాపకులు వినతిపత్రం అందించారు. తమను విధుల్లోకి తీసుకుని ఆరు నెలలు గడవక ముందే మరలా ఇంటర్వ్యూలు జరుపుతున్నారని మాకు యథావిధిగా రెన్యువల్ చేసేలా ఏయూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సిరిపురం వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణంలో గురువారం ఉదయం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ), నేషనల్ రియల్ ఎస్టేట్ కౌన్సిల్ (నెరెడ్కో) సంస్థల సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. దాతల ద్వారా 306 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ముఖ్య అతిథిగా వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో రక్తం కొరతగా ఉందని, రక్తదానం ద్వారా రక్త నిల్వలు పెంచుకోవాలని అన్నారు. వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. నెరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, నెరెడ్కో నార్త్ జోన్ అధ్యక్షులు రమేష్‌బాబు, జనరల్ సెక్రటరీ దండమూడి పాపారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్, గౌతులచ్చన్న సంఘం అధ్యక్షులు వెంకన్నచౌదరి, అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ చోడే వెంకట పట్టాభిరామ్, కోశాధికారి వి.వి. సుబ్బారావు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందజేస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్

చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో పార్కింగ్ చేసిన కారును అపహరించిన దుండగుడు పోలీసులకు పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి ఎంవీపీ స్టేషన్ నేరవిభాగంలో గురువారం విలేకరుల సమావేశంలో ద్వారకా ఏసీపీ లక్ష్మణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లాసెన్స్‌బేకాలనీలో నివాసముంటున్న తిరుమలరాజు ఈనెల 13న ఉదయం 11 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటికి వేసిన తాళాన్ని చెప్పుల స్టాండ్‌లో భద్రపరిచారు. మధ్యాహ్నం తిరిగి రాగా ఇంటి తాళం తెరచి ఉంది. అలాగే పార్కింగ్‌లో ఉన్న కారు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైం సీఐ చక్రధరరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ రవికుమార్ దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లోని సీసీ కెమెరాల ఆధారంగా పాత నేరస్థుడు వాసుపల్లి ఎల్లాజీ (43)గా గుర్తించారు. చోరీ కోసం తీసుకొచ్చిన ద్విచక్రవాహనం అక్కడే వదిలేశారు. గురువారం ఎంవీపీ సెక్టార్-11 వద్ద కారులో తిరుగుతున్న ఎల్లాజీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కారుతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో ఎ.ఎస్.ఐ కిశోర్‌బాబు, కానిస్టేబుల్స్ హరిప్రసాద్, జగత్‌కిరణ్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలతో ఏసీపీ లక్ష్మణరావు, సిబ్బంది

(c) eenadu

ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకులు 2025-26లో కొనసాగేందుకు దరఖాస్తులను ఈనెల 19 తేదీ సాయంత్రం 5 గంటల లోపల కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేయాలని ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఆ దరఖాస్తులను జిల్లా నోడల్ కళాశాల ప్రిన్సిపల్‌కు పంపిస్తారు. 21 నుంచి 23 వరకు సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, తగరపువలస, డాక్టర్ వీఎస్ కృష్ణా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 20 తేదీకి వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంటుంది.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

కత్తితో దాడి చేసిన నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం రెండో పట్టణ సీఐ ఎర్రన్నాయుడు తెలిపిన వివరాలివి. ఈనెల 14న ఆర్టీసీ ఎల్లమ్మతోట ప్రాంతానికి చెందిన శెట్టి ఎల్లాజీ(20)పై కత్తితో దాడి జరిగింది. ఆ ఘటనలో ప్రధాన నిందితుడు సాలిపేటకు చెందిన అయ్యప్ప(27)ను, అతడికి సహకరించిన మహారాణిపేటకు చెందిన దుర్గాప్రసాద్(25), పృథ్వీ(26), ఆరిలోవకు చెందిన సాయిమణికంఠ(21) అరెస్టు చేశామన్నారు. ★ మరో కేసుకు సంబంధించి... అల్లిపురంలోని ఓ లాడ్జిలో గంజాయి విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన అత్తర్(27), చంద్ర(27)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు చిట్టిబాబు కాలనీలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - హరీష్, స్థానికుడు. ✓: మా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించి దీపాలను వెలిగిస్తాం. - జీవన్, వీధి దీపాల నిర్వాహకుడు.

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు ఎన్జీజీఓస్ కాలనీ పట్టాభిరెడ్డితోట ప్రాంతంలోని 49/5/8 నుంచి 12 వరకు ఉన్న 5 వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. - వి.వెంకట, పట్టాభిరెడ్డి తోట. ✓: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - అర్చన, వీధిదీపాల ఏఈ.

కొమ్మలు తొలగించి.. అక్కడే వదిలేసి..

మా బాధ్యత కాదంటూ ఈపీడీసీఎల్, జీవీఎంసీ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది కాలయాపన

సీతాకోక చిలుక పార్కు ప్రహరీ పక్కన..

గురుద్వారా, న్యూస్‌టుడే

అంతరాయాలు లేని విద్యుత్తు సరఫరా కోసం సిబ్బంది చేపడుతున్న కొన్ని పనులు సకాలంలో నిర్వహించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిర్వహణ పనుల్లో భాగంగా ఈపీడీసీఎల్ సిబ్బంది పలు కాలనీల్లో విద్యుత్తు తీగలపైకి వచ్చే చెట్ల కొమ్మల్ని తొలగించి వాటిని రోజుల తరబడి తరలించకుండా వదిలేయడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. చెట్ల కొమ్మలు తొలగించడంతో పాటు వాటిని తరలించే బాధ్యత విద్యుత్తు శాఖ వహించాల్సి ఉంటుంది. చెట్లను నరికివేయడంలో చూపిస్తున్న శ్రద్ధ వాటిని తరలించడంలో మాత్రం కనిపించడం లేదు. జీవీఎంసీ 14వ వార్డు పరిధిలోని శ్రీకృష్ణాపురం వెనుక ఓ ప్రైవేటు పాఠశాల మార్గం, రాజేంద్రపార్క్, బాలయ్యశాస్త్రి లేఅవుట్, పాపాహోమ్ వీధి, లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి వెనుక, సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ పాఠశాల మార్గం, సీతాకోక చిలుక పార్కు, వీధుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పలు ప్రాంతాల్లో కొమ్మలు కొట్టి నెల రోజులు గడుస్తున్నా వదిలేయడంతో ఆకులు ఎండి ఇళ్లల్లోకి, రోడ్లపై వాహనదారులపైకి ఎగురుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆకులు కుళ్లి తీవ్ర దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. వీటి కారణంగా దోమలు వృద్ధి చెందుతాయని ఆందోళన చెందుతున్నారు. కాలనీవాసులు ఆయా సంబంధిత విద్యుత్తు శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే శానిటరీ సిబ్బందిని సంప్రదించాలని చెబుతున్నారు. చెట్ల కొమ్మల నరికివేత పనులు చేసినప్పుడల్లా ఇదే సమస్య తలెత్తుతోందని వాపోతున్నారు. సంస్థ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కొమ్మల్ని తరలించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

సీతమ్మధార హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు పక్క వీధిలో..

రూపురేఖలు మారాయ్..!

నేడు ఏఎంసీలో 'శతాబ్ది భవనం' నిర్వహణ బాధ్యతల అప్పగింత

ఏఎంసీ ఆవరణలో శిథిలావస్థలో అంబేడ్కర్ ఆడిటోరియం (నాడు)

వన్‌టౌన్, న్యూస్‌టుడే

వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర వైద్య కళాశాల ఆవరణలోని 1.20 ఎకరాల విస్తీర్ణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియం ఉండేది. ఈ భవనం పూర్తిగా శిథిలమై, హుద్‌హుద్ తుపానుకు కూలిపోయింది. ఆ ప్రదేశంలోనే ఇప్పుడు పూర్వ విద్యార్థుల చొరవతో 'శతాబ్ది అలుమ్ని భవనం' నిర్మించారు. భవన నిర్వహణను అరుగురు వైద్యులతో కమిటీ వేశామని ట్రస్టు ఛైర్మన్, ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ పూర్వ ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు తెలిపారు. ఏఎంసీ విశ్రాంత ప్రిన్సిపల్స్ డాక్టర్ టి.రాధ, డాక్టర్ పీవీ సుధాకర్, ప్రసాదరావులు డాక్టర్ చలసాని ప్రసాద్‌ను సంప్రదాయులుగా నియమించామన్నారు. శుక్రవారం నూతన భవనాన్ని నిర్వహణ కమిటీకి అప్పగించడంతో పాటు, డాక్టర్ బ్రహ్మయ్య శాస్త్రి స్మారకోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

కొత్తగా అందుబాటులోకి వచ్చిన 'వెన్నెల' సాంస్కృతిక వేదిక

■ నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అల్లిపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 32, 34 వార్డుల పరిధిలో శుక్రవారం నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జెండాచెట్టు, కొబ్బరితోట, నేరేళ్లకోనేరు, కల్లువీధి, భూపేష్ నగర్, అల్లిపురం, రైల్వేస్టేషన్ రహదారి తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం ఎన్జీజీఓస్ కాలనీ ఫీడర్‌లో మరమ్మతులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు జోన్-1 డీఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. అక్కయ్యపాలెం, శాంతినగర్ ప్రధాన రహదారి, సాయిబాబా గుడి ఏరియా, ఎన్జీజీఓస్ కాలనీ పరిసర ప్రాంతాల్లో సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు.

■ నగరంలో నాకాబందీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని ముఖ్యకూడళ్లలో పోలీసులు నాకాబందీ పేరిట ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. 35 కూడళ్లలో 619 వాహనాలను తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై, సరైన వాహన పత్రాలు లేని వారు, శిరస్త్రాణం ధరించని వారిపై, పరిమితికి మించి ప్రయాణిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ ఉత్పత్తులతో మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని సెయింట్ జోసెఫ్ కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఇ.హరిణి పేర్కొన్నారు. జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సుతో పాటు, పలు ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి మాణిక్యకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

హానికర ప్లాస్టిక్ ఉత్పత్తుల్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బస్సు సర్వీసుల పునరుద్ధరణకు విన్నపం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని రెల్లివీధి నుంచి వివిధ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వీలుగా గతంలో ఉండే 11సీ, 13ఏ, 31 ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు వారు గురువారం ఆర్టీసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిప్యూటీ సీటీఎం పద్మావతికి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ క్వీన్‌మేరీ పాఠశాల, దండుబజారు పాఠశాలల్లో 400 మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారని, వారు నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా బస్సుల్ని ఏర్పాటు చేయాలని కోరారు. సంఘం సభ్యులు జానకి, మోహన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీటీఎం పద్మావతికి వినతి పత్రం అందిస్తున్న విద్యార్థులు

నిరాశ్రయుల సదుపాయాలపై ఆరా..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని టీఎస్సార్ కాంప్లెక్స్‌లో ఆశ్రయ కేంద్రంలో నిరాశ్రయులకు కల్పిస్తున్న సదుపాయాలపై డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సన్యాసిరావు ఆరా తీశారు. గురువారం ఆయన కేంద్రాన్ని సందర్శించారు. మానసిక రోగులకు అందిస్తున్న చికిత్స, మందినిరే సదుపాయం, మరుగుదొడ్ల పరిశుభ్రత, భవన నాణ్యత, మరమ్మతు పనులపై నిర్వాహకులను ఆడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు ప్రగడ వాసు, జ్యోతిర్మయి, లీలా, శ్రీనివాస్ తదితరులు వివిధ అంశాలపై ఆయనకు వివరించారు.

వివరాలు తెలుసుకుంటున్న సీనియర్ సివిల్ జడ్జి సన్యాసిరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

'ఈనాడు- ఫోన్‌ఇన్'కు స్పందన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దక్షిణం నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదుల్ని స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఆయా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో జీవీఎంసీ అధికారులతో సమావేశమయ్యారు. పారిశుద్ధ్యం, తాగునీటి ఇబ్బందులు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు.. తదితర అంశాలపై జీవీఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. 'ఖల్లికి వందనం' నిధులు జమ కాని వారి వివరాలను విద్యాశాఖ అధికారులకు పంపించారు. అంతకుముందు నియోజకవర్గం ప్రజల నుంచి పలు అంశాలపై ఫిర్యాదుపత్రాలు స్వీకరించారు.

ఫిర్యాదు పత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ డిమాండ్ చేశారు. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గురువారం ఉదయం ఆటో కార్మికులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన మిత్ర పథకం అమలుకు పెట్టిన నిబంధనలు తొలగించాలన్నారు. పోలీస్, ఆర్టీఓ అధికారులు అడ్డూఅదుపు లేకుండా డ్రైవర్లపై కేసులు రాస్తూ వాహనాలను సీజ్ చేస్తున్నారన్నారు. అనంతరం అక్కడి నుంచి హెచ్‌బీ కాలనీ మీదుగా వెంకోజీపాలెం ఆంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అడ్డూరి శంకర్, ఎన్.మధురెడ్డి, లంక గోవింద్, పి.కృష్ణంనాయుడు, శ్రీను, దల్లి నాని, ఎం.సింహాచలం, చిన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు, ఏఐటీయూసీ ప్రతినిధులు

మౌలిక వసతుల కల్పనపై దృష్టి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించి, ఇతర సమస్యల్ని పరిష్కరిస్తామని ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి పాతనగరంలోని టిడ్కో ఇళ్లను పరిశీలించారు. నివాసితులతో మాట్లాడి.. వివిధ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. మిగిలిన లబ్ధిదారులకు అవసరమైన టిడ్కో ఇళ్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలం పుస్తకాల పునరావిష్కరణ

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మేడా మస్తాన్‌రెడ్డి, గద్దె సాంబశివరావు తదితరులు

సీతంపేట, న్యూస్‌టుడే: 'చలం స్త్రీ రచన జయంతి' పేరిట చలం రచించిన స్త్రీ భగవాన్ స్మృతులు, పిల్లల కోసం(నాటికలు, చిన్నకథలు) పునరావిష్కరణ సభ గురువారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. సాహితీవేత్త మేడా మస్తాన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గద్దె సాంబశివరావు చేతుల మీదుగా పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలడుగు రాజశేఖర్, ఉప్పల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

■ సీపీకి వినతి అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: గాజువాక ప్రాంతంలో పాత్రికేయులపై బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్‌పై చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాల సభ్యులు కోరారు. గురువారం వారు నగరంలో సీపీ శంఖబ్రతబాగ్చీని కలిసి వినతిపత్రం అందజేశారు.

■ పొట్టి శ్రీరాముల విగ్రహం ఏర్పాటు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ **కొల్లూరు రూప** తెలిపారు. గురువారం నగరానికి వచ్చిన ఆమె డాబాగార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఏడాది మార్చి నాటికి విగ్రహ నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు.

■ గంజాయి స్వాధీనం

పోలీసుల అదుపులో నిందితుడు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఒడిశాలోని గజపతి జిల్లా నుంచి గంజాయితో విశాఖ వచ్చిన నిందితుడిని విశాఖ రైల్వే పోలీసులు అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. హేమంత్ జానీ అనే వ్యక్తి 13 కిలోల గంజాయి బ్యాగ్‌లతో విశాఖ రైల్వేస్టేషన్ పరిసరాల్లో సంచరిస్తుండగా, పోలీసులు తనిఖీలు చేపట్టి, అతని వద్ద సరకు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణ జరిపి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

■ ఆహార భద్రతపై శిక్షణ

సీతంపేట, న్యూస్‌టుడే: కాయ్ వంజీబాబా గ్రామీణ వికాస్ మండల్(కేవీజీవీఎం) ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంయుక్తంగా ఫోస్టాక్ శిక్షణ కార్యక్రమం విశాఖ పౌర గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ సేఫ్టీ అధికారి పతివాడ శ్రీను, విశాఖ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దండి ప్రియాంక, గాజువాక కాంగ్రెస్ నాయకులు గవర వెంకట రమణారావు పాల్గొన్నారు.

■ చదరంగం క్రీడా సామగ్రి పంపిణీ

విశాఖ క్రీడలు: ఈనెల 20న ప్రపంచ చదరంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు చదరంగం క్రీడా సామగ్రి పంపిణీ చేశామని ఏసీఏ అధ్యక్షులు ఎ.సురేష్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదరంగం క్రీడను పరిచయం చేసి, వారి మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యంగా పరికరాలు అందిస్తున్నామన్నారు. కోస్ట్‌గార్డ్ డిప్యూటీ కమాండెంట్ అఖిల్‌పఠాన్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పరశురామరాజు తదితరులు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజును భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సీతమ్మధార కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధవ్‌ను నగర అధ్యక్షుడు పరశురామరాజు, ఎమ్మెల్యే, పలువురు నాయకులు సత్కరించారు. నియోజకవర్గం అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధికి అర్హులైన సూర్యమంగాదేవి, కిశోర, నడుపూరి గణేశ్‌లకు చెక్కులు అందజేశారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి నీరాజనాలు

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు సీతన్నగార్డెన్స్‌లో గురువారం కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనాలు కోసం ప్రజలు బారులు తీరారు. ఈ సందర్భంగా అమ్మవారిని కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ స్థానిక కూటమి నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త, వార్డు తెదేపా అధ్యక్షులు సనపల కీర్తి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. సాయంత్రం ప్రదర్శించిన రామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటకం అందరినీ అలరించింది.

జోన్-I డీఈఈగా పోలాకి శ్రీనివాసరావు

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఈఈ శ్రీనివాసరావు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఏపీ ఈపీడీసీఎల్ జోన్-1 డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(డీఈఈ)గా పోలాకి శ్రీనివాసరావు గ్రీన్ పార్కు దరి కార్యాలయంలో గురువారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సింహాచలం నాయుడు బదిలీ కావడంతో ఆయన స్థానంలో చేరారు. ఈ సందర్భంగా వన్‌టౌన్, వాల్తేరు, దొండపర్తి, సీతమ్మధార తదితర ప్రాంతాల సంస్థ అధికారులు, విద్యుత్ సంఘాల నాయకులు డీఈఈకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎస్.సుమన్, శిరీష, గాయత్రి, జ్యోతి, విద్యాసాగర్, ఏఈలు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మాట్లాడుతున్న ఆకిరెడ్డి జగదీశ్

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తెదేపా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆకిరెడ్డి జగదీశ్ పేర్కొన్నారు. జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని తెదేపా కార్యాలయంలో గురువారం తెదేపా వార్డు కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. నేతలు కన్నం రమణరావు, కార్యదర్శి ముక్కి రామకృష్ణ, ముప్పాల శ్రీకృష్ణ, పిలక శ్రీదేవి, ఎం.ఎల్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

టీకాతో గర్భాశయ క్యాన్సర్‌కు అడ్డుకట్ట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చిత్రంలో కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ వాణి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ చర్యల్లో భాగంగా 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకాలు తప్పనిసరిగా వేయించాలని దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూచించారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఛారిటబుల్ ట్రస్టు, చైతన్య స్రవంతి సేవా సంస్థలు సంయుక్తాధ్వర్యంలో గురువారం క్వీన్ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు. క్యాన్సర్ నివారణ చర్యలపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకుని, రూ.3 వేలు విలువ చేసే టీకాను పోర్టు సమకూర్చిన సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా అందిస్తున్నారన్నారు. చైతన్య స్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రెహమాన్ మాట్లాడుతూ.. .. బాలికలకు ఆగస్టు నెల్లో మొదటి డోస్, ఫిబ్రవరిలో రెండో డోస్ వేస్తామన్నారు. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి, వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంత అధికారిణి డాక్టర్ జె.సరోజిని, లయన్స్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ మహ్మద్ సాదిక్, పాఠశాల హెచ్ఎం సీఆర్ఆర్ వర్మ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రవిచంద్ర, హరినాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అప్‌గ్రేడ్ చేశారు.. స్టాఫ్‌ను మరిచారు..

కంచరపాలెం, న్యూస్‌టుడే: కొండ ప్రాంతవాసులకు ఏకైక దిక్కుగా మారిన రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాలను ఎట్టకేలకు ఈ ఏడాది అప్‌గ్రేడ్ చేశారు. ఆరు నుంచి నుంచి పదో తరగతి వరకు చదువుకోవాలంటే కొండ దిగి జాతీయ రహదారి దాటుకుంటూ ఉన్న జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో చేరాల్సిన దుస్థితి. ఈ విషయమై గతంలో పలుమార్లు అప్‌గ్రేడ్‌కు నోచుకోని రాంజీ ఎస్టేటు పాఠశాల శీర్షికతో పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించి ప్రస్తుతం ఏడో తరగతి వరకు పొడిగించారు. అయితే ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. పాఠశాలలో ప్రస్తుతం ఒకటి నుంచి అయిదు వరకు 150 మంది, ఆరో తరగతి 42 మంది, ఏడో తరగతి 17 మంది మొత్తం 207 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక ప్రధానోపాధ్యాయుడు, 4 ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. గతంలో ఇక్కడ 10 మంది ఉపాధ్యాయులు ఉండేవారు. ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా 6 ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారు. వారి స్థానంలో ఎవరూ ఇక్కడకు రావడం లేదు. ఉపాధ్యాయులను నియమించి మెరుగైన బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రాంజీఎస్టేట్ ప్రాథమిక పాఠశాల

పాత పాఠశాలలకు.. కొత్త హంగులు..

రైల్వేన్యూకాలనీలోని కె.ఎన్.ఎం పాఠశాలలో పచ్చదనం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

తగినంత శ్రద్ధ కనబరిస్తే ప్రభుత్వ పాఠశాలలను సైతం కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దవచ్చునని నిరూపించారు జీవీఎంసీ అధికారులు. రైల్వేన్యూకాలనీలోని జీవీఎంసీ, కె.ఎన్.ఎం. బాలికోన్నత పాఠశాలలను కొంత కాలం క్రితం అధికారులు మరమ్మతు పనులు చేపట్టి అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ సిటీ నిధుల నుంచి సుమారు రూ.కోటి వరకు వెచ్చించి ఈ పాఠశాలలపై అదనపు భవనం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు సరిపడ ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. పాఠశాలల ఆవరణలో చక్కనైన ల్యాన్‌తో పాటు అందమైన మొక్కలు నాటి ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఇవన్నీ బాగా పెరిగి చూడముచ్చటగా కనిపిస్తున్నాయి. ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తోంది. వీటిని చూస్తే జీవీఎంసీ పాఠశాలలంటే ఎవ్వరూ నమ్మరు. వీటిని అభివృద్ధి చేసిన తర్వాత చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు. మైదానాలను క్రీడలకు అనువుగా మలిచారు. షటిల్ కోర్టు, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు నిర్మించారు. విద్యార్థుల ఆసక్తి మేరకు ఉపాధ్యాయులు స్థానిక క్రీడా నిపుణుల సహకారంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

జీవీఎంసీ పాఠశాలలో బహిరంగ వ్యాయామశాల, క్రీడా మైదానం

వానప్రస్థ వృద్ధాశ్రమానికి వితరణ

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలోని వానప్రస్థ వృద్ధాశ్రమానికి విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు వృద్ధుల కోసం శీతల నీటి యంత్రాన్ని వితరణ చేశారు. తమ ప్రాజెక్టులో భాగంగా ఈ యంత్రాన్ని తయారు చేసి వృద్ధులకు అందజేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రొబ్బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శీతల యంత్రాన్ని అందజేస్తున్న విద్యార్థులు

సబ్ జూనియర్ జాతీయ బాక్సింగ్ పోటీలకు షేక్ ఫరీద్

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో ఆగస్టు 6 నుంచి 13 వరకు నిర్వహించనున్న సబ్ జూనియర్, జాతీయ బాక్సింగ్ పోటీలకు ఏపీ నుంచి నగరానికి చెందిన షేక్ ఫరీద్ ఎంపికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు క్రీడాకారుడిని అభినందించారు. జాతీయ క్రీడల్లో ఏపీకి బంగారు పతకం తీసుకురావాలని ఆకాంక్షించారు.

శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానము, (దేవదాయ- ధర్మదాయశాఖ)
సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం (దేవాలయం కోడ్: 14017)

టెండర్-కమ్ బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీ సూర్యబాగ్‌లో వెంచేసియున్న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం యొక్క హక్కు భుక్తంలో గల ఈ దిగువనుదహరించిన ఖాళీస్థలమునకు నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరములు కాలమునకు తేది: 31-07-2025 ఉదయం 11.00 గంటలకు దేవాలయం వద్ద దేవాదాయశాఖ అధికారుల సమక్షములో టెండర్ కమ్ బహిరంగ వేలం పాట జరుపబడును.

వ.నెం	వివరములు	ప్రథమ ధరావత్తు	లీజు కాలపరిమితి (3సం॥రములు)
1	T.S.No 1665 (డోర్‌నెం. 28-2-35) 13x6=78 చ॥అ॥లు సూర్యబాగ్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం	రూ. 20,000/-లు	15/08/2025 నుండి 14/08/2028

ప్రథమ ధరావత్తు D.D రూపములో మాత్రమే స్వీకరించబడును. మిగతా వివరములు దేవాలయ కార్యాలయం పనివేళలలో తెలుసుకొనవచ్చును. మరియు పాటకాలమందు తెలియపర్చబడును.

విశాఖపట్నం, తేది: 17/07/2025 ఇట్లు: మేనేజరు Ph: 8019184001

(c) eenadu

గాజువాక
•గాజువాక •విశాఖ పశ్చిమం

మహిళలపై దాడుల్ని అరికట్టాలి : ఐద్వా

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రస్తుత సమాజంలో ప్రచార మాధ్యమాల ప్రభావంతోనే మహిళలు, బాలికలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ అన్నారు. గురువారం గోపాలపట్నం సిటూ కార్యాలయం నిర్వహించిన ఐద్వా మహాసభల్లో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణకు నిర్దేశించిన చట్టాలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఐద్వా సభ్యులు విజయలక్ష్మి, వై.సత్యవతి, ప్రభావతి, రమణి, అనంతలక్ష్మి, వెంకటలక్ష్మి, ముత్యాలమ్మ, లీలా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ

నిర్వాసితుల్ని విధుల్లోకి తీసుకోవాలి

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కులో ఒప్పంద కార్మికులుగా పని చేస్తున్న నిర్వాసితుల్ని ఇటీవల ఉక్కు అధికారులు విధుల్లోంచి తొలగించారని, తక్షణమే వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉక్కు నిర్వాసితుల ఒప్పంద కార్మిక సంఘం, ఐక్య కార్మిక సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు వారు గురువారం ఉక్కు జీఎం(హెచ్‌ఆర్) ఎన్.భానును కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు భాస్కరరావు, ఈశ్వరరావు, రాంబాబు, రమణ పాల్గొన్నారు.

ఉక్కు జీఎం భానుకు వినతి అందిస్తున్న నాయకులు

ఇంటింటా.. వివరాల సేకరణ..!
'పీ-4' సర్వేకు సిబ్బంది పరుగులు

నివాసితుల స్థితిగతులు నమోదు చేస్తున్న ఉద్యోగి

గాజువాక, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ-4' (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్ పార్టనర్‌షిప్) సర్వేకు సంబంధించి సచివాలయ యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతుంది. బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను గుర్తించేందుకు గాజువాక జోన్‌లో సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఎక్కడికక్కడ వివరాలు నమోదు చేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

ఇదీ పరిస్థితి.. : గాజువాకలో ఇరవై వార్డుల పరిధిలో 107 సచివాలయాలు ఉన్నాయి. వార్డు అడ్మిన్, వెల్ఫేర్ కార్యదర్శులు, ఇతర విభాగాల సిబ్బంది తమ పరిధిలోని ఇళ్లకు వెళ్లి సుమారు 30 ప్రశ్నలతో కూడిన ప్రాథమిక వివరాలు నమోదు చేస్తున్నారు. బంగారు కుటుంబాలు (పేద కుటుంబాలు) ఎన్ని ఉన్నాయి..? వారికి సొంతిల్లు ఉందా...? విద్యుత్తు, గ్యాస్ కనెక్షన్, పిల్లలు ఎంతమంది, విద్య, వైద్యం, తదితర వివరాలు సేకరిస్తున్నారు.

★ మొత్తం 480 మంది సిబ్బంది ఇందులో భాగస్వామ్యమవుతున్నారు. ఇప్పటికి దాదాపు 40 శాతం మేర సర్వే పూర్తయింది.

సమాధానాలకు వెనుకడుగు..

గాజువాకలో 15 వేల నుంచి 18 వేల వరకు బంగారు కుటుంబాలు ఉంటాయని, సుమారు 48వేల మంది జనాభా ఉంటారని ఓ అంచనా. అయితే ఆయా కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక స్థితిగతులు తెలుసుకునేందుకు చేపడుతున్న సర్వేలో... ప్రాథమిక సమాచారం తెలిపేందుకు నివాసితులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వ పథకాలకు ఎక్కడ కోత పడుతుందోనని భయపడుతూ చాలా మంది వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్నారు. సమగ్ర వివరాలు తెలుసుకునేందుకు ఒక్కో ఇంటి వద్ద కనీసం అరగంట సమయం పడుతోందని సర్వే సిబ్బంది చెబుతున్నారు.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం..

సర్వేలో భాగంగా విశాఖ విజన్ డాక్యుమెంటేషన్ పారదర్శకంగా జరుగుతోంది. రోజూ సచివాలయం సిబ్బందితో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ.. సర్వేపై పర్యవేక్షిస్తున్నాం. సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలి. ప్రభుత్వ పథకాలకు, సర్వేకు ఎలాంటి సంబంధం లేదు. బంగారు కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకునేందుకు మార్గదర్శకులను ఎంపిక చేయడమే సర్వే ప్రధాన లక్ష్యం.

-బీఆర్ఎస్ శేషాద్రి, జెడీ

వ్యర్థాలు తరలించే.. పరికరాలు సరిచేసే..
ఈనాడు కథనాలకు స్పందన

యంత్రాలతో పనులు చేస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాకలోని పలు పార్కుల్లో మరమ్మతులకు గురైన వ్యాయామ పరికరాలపై సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన జీవీఎంసీ అధికారులు తమ సిబ్బందితో బీసీరోడ్డు కేవల్‌రావునగర్, 71వ వార్డు శ్రీనగర్, చినగంట్యాడ ప్రాంతాల్లోని పార్కుల్లో పాడైన పరికరాలకు మరమ్మతులు చేయించారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఉక్కు బీసీగేటు రోడ్డులో పేరుకుపోయిన పూడిక వ్యర్థాల సమస్యపై 'ఈనాడు'లో గురువారం 'అలా తొలగించి.. ఇలా వదిలేసి..' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన జోనల్ కమిషనర్ శేషాద్రి, జోన్-6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు. యంత్రాల సాయంతో వ్యర్థాల కుప్పల్ని తరలించారు.

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 61వ వార్డు మరిడిమాంబ గెడ్డలోంచి తీసిన పూడిక వ్యర్థాలను తరలించకుండా రోడ్డుపైనే వదిలేశారన్న సమస్యపై గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పొక్లెయిన్లు, డంపర్ల వినియోగించి.. పూడిక వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించారు.

వెల్డింగ్ చేస్తున్న సిబ్బంది

మరిడిమాంబ గెడ్డ వద్ద శుభ్రత

స్మార్ట్ మీటర్లతో నిలువు దోపిడీ : సీపీఐ

మల్కాపురం: విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతారని సీపీఐ పశ్చిమం కార్యదర్శి సత్యాంజనేయ ఆరోపించారు. గురువారం 63వ వార్డులో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. ప్రజలంతా ఏకమై స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలన్నారు. నాయకులు రాంబాబు, త్రినాథ్, చంద్రశేఖర్, అప్పారావు, కొండబాబు పాల్గొన్నారు.

27న ప్రత్యేక పూజలు

గాజువాక: పాతగాజువాక పంతులుగారి మేడ సమీప బాలా త్రిపుర సుందరీ దుర్గా ఆత్మలింగేశ్వర మహాశక్తి పీఠంలో 27న శత చండీ యాగం, మహారుద్ర యాగం పేరిట ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పీఠాధిపతి బాలత్రిపురేంద్రస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, **సమస్య:** గాజువాక హైస్కూల్‌రోడ్డు సాయిరామ్‌నగర్‌లోని కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దుర్వాసన భరించలేకపోతున్నాం. -ఎ.వెంకటప్పు, సన్యాసిరావు, హైస్కూల్‌రోడ్డు, **సమాధానం:** సిబ్బందిని పంపి శుభ్రత పనులు చేపడతాం. -డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్, **?:** డ్రైనేజ్‌కాలువలో రోడ్డును తవ్వేసి వదిలేశారు. నడవడానికి వీల్లేకుండా పోయింది. -రామచంద్రరావు, 70వ వార్డు, **✓:** త్వరలోనే పునరుద్ధరణ పనులు చేపడతాం. -అప్పారావు, ఈఈ.

న్యూస్‌టుడే, మల్కాపురం, **?:** పారిశ్రామిక ప్రాంతం నుంచి యారాడకు వెళ్లే రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -కిరణ్‌కుమార్, స్థానికుడు, **✓:** పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. -శ్రీను, విద్యుత్తు విభాగం సిబ్బంది.

ఉక్కు పరిరక్షణపై విన్నపం

రామచందర్‌తో ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం విశాఖ పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను రామచందర్‌కు వివరించి, వినతిపత్రాలు అందించారు. సంఘం సభ్యులు బి.మల్లయ్య, ఎస్.సత్యనారాయణ, ఎల్.వి.రమణ, ఎస్.మోహన్‌బాబు, గణేష్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

భెల్ కర్మాగారం సందర్శన

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రామచందర్ గురువారం భెల్ కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత కర్మాగారంలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం, జీఎం గౌరీశంకర్, హెచ్‌ఆర్ హెడ్ లీలా, ఉన్నతాధికారులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘ నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన్ను కార్మిక నాయకులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సంఘాల ప్రతినిధులు కొల్లి దేముడు, కిరణ్, జోసఫ్, రాజ్‌కుమార్, ఆదినారాయణ, ప్రశాంత్‌కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

భెల్ అధికారులు, కార్మిక నాయకులతో మాట్లాడుతున్న రామచందర్

విద్యుత్తు కోతలతో అవస్థలు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతంలో అప్రకటిత విద్యుత్తు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా రాత్రి సమయంలో విద్యుత్తు సరఫరా నిలిపేస్తుండటంతో ఉక్కపోత, దోమలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి 11 గంటల నుంచి గురువారం తెల్లవారుజాము 3 గంటల వరకు సరఫరా నిలిపివేయింది. ఈ సమస్యపై ఫిర్యాదు చేస్తున్నా.. విద్యుత్తు సిబ్బంది పట్టించుకోవడం లేదని, ఈపీడీసీఎల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

లీకులు.. నీరంతా నేలపాలు..!

కాలంచెల్లిన తాగునీటి పైపులైన్లకు ఎక్కడికక్కడ లీకులు ఏర్పడడంతో జీవీఎంసీ 76వ వార్డు హౌసింగ్‌బోర్డుకాలనీలో వలువలేక నీరంతా నేలపాలవుతోంది. కాలువల పక్కనే నీరు రంగు మారిన నీరు సరఫరా అవుతోందని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా... అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. అయితే జీవీఎంసీ పరంగా గతంలోనే రూ.6 లక్షల నిధులు మంజూరు చేసినా.. నేటికీ పైపులైను మార్పిడి పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ప్రజారోగ్యం దృష్ట్యా పైపులైను వ్యవస్థ పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెదగంట్యాడ

దర్పణం

కాలిబాటపై కార్లు.. రాకపోకలకు ఇక్కట్లు
ఫోకస్

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే : పాదచారులకు ఉపయోగపడాల్సిన ఫుట్‌పాత్‌లు వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారుతున్నాయి. గాజువాక మున్సిపల్ రోడ్డులో ఇరువైపులా ఉన్న కాలిబాటలపై నిత్యం ప్రైవేటు వ్యక్తుల వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నా... జీవీఎంసీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ కూడలి నుంచి చినగంట్యాడ జగ్గు సెంటర్‌కు వెళ్లే మార్గంలో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటోంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శాకంబరిగా పరదేశమ్మతల్లి

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో పరదేశమ్మతల్లిని గురువారం శాకంబరిగా అలంకరించి, పూజలు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఈఈ నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. భానోజీతోట, రాజీవ్‌మార్గ్, సింహగిరికాలనీ, బీసీరోడ్డు, సంజీవకాలనీ, మెయిన్‌రోడ్డు, సాయినగర్, మారుతీనగర్, శంకర్‌నగర్, గాంధీనగర్‌లో సరఫరా ఉండదన్నారు.

కొనసాగిన నిరసన దీక్ష

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ విమల విద్యాలయం ప్రారంభించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజు గురువారమూ కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు మాట్లాడుతూ... వందల మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడినా, పాఠశాల పునఃప్రారంభంపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణమే పాఠశాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోకపోతే, ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిటూ నాయకులు పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి టిడ్కో గృహాలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యం పాలైన టిడ్కో గృహాల నిర్మాణాలను ఈ ఏడాది డిసెంబరుకు పూర్తి చేసి, వచ్చే సంక్రాంతికి అందరికీ గృహాలు అందిస్తామని టిడ్కో ఛైర్మన్ వేములవలస అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. గురువారం ఆయన గాజువాక పర్యటనలో భాగంగా హెచ్‌బీకాలనీ, పెదగంట్యాడలో టిడ్కో గృహాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని నివాసితులకు హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు, సీపీఐ సహాయ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ అజయ్‌కుమార్

ఆర్థిక ఇబ్బందులున్నా... అభివృద్ధికి ప్రాధాన్యం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : వైకాపా ఆర్థిక విధ్వంసకర పాలన సవాళ్లను ఎదుర్కొంటూనే.. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి పాలన సాగుతోందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గురువారం సాయంత్రం 60వ వార్డు జవహర్‌నగర్‌లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలు, సంక్షేమంపై ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షులు మాత శ్రీను, నాయకులు కోరిబిల్లి రాము, సీతారామ్, మహిళలు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కూర్మన్నపాలెం(రాజీవ్‌నగర్), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ పాలనలోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని తెదేపా నాయకులు అన్నారు. గురువారం 86వ వార్డు రాజీవ్‌నగర్‌లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, వార్డు పరిశీలకులు రాజుల్‌రాజు, నాయకులు వి.శ్రీనివాస్, కె.రమేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

60వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

చిత్ర పరిశ్రమకు తీరనిలోటు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు, అలనాటి వెండితెర జగదేక సుందరి బి.సరోజాదేవి మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరనిలోటని గోపాలపట్నం కళాసేవా పీఠం సభ్యులు అభిప్రాయపడ్డారు. గురువారం పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దివంగత నటులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.వి.వర సింహం, సభ్యులు చందు సుబ్బారావు, రాజశేఖరరావు, రామదాసు, శ్రీనివాస్, రామారావు, అప్పారావు పాల్గొన్నారు.

కోట శ్రీనివాసరావు, సరోజాదేవి చిత్రపటాలకు సభ్యుల నివాళి

పోషకాహారంతో ఆరోగ్యం

ఈర్లవానిపాలెంలో గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: గర్భిణులు నిత్యం పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, గర్భంలో శిశువుల ఎదుగుదల ఆశాజనకంగా ఉంటుందని వాసవ్య మహిళా మండలి ప్రతినిధి దివ్యశ్రీ అన్నారు. గురువారం 87వ వార్డు నిర్వాసిత ఈర్లవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పోషకాహారం, వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త, వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఆరా

పత్రాలు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

గోపాలపట్నం (ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఇటీవల గోపాలపట్నం మండల రెవెన్యూ అధికారులకు పలువురు ఫిర్యాదులు చేశారు. తహసీల్దార్ సీహెచ్.వి.రమేష్ ఆదేశాలతో గురువారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోమలి, సర్వేయర్లు రాజగోపాల్, కుమారస్వామి, వీఆర్వో సుబ్రహ్మణ్యం, తమ సిబ్బందితో కలిసి నిర్మాణాలను పరిశీలించారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు పేర్కొన్నారు.

ఉద్యానవనాలతో ప్రజలకు ఆహ్లాదం

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే : జీవీఎంసీ ఆధ్వర్యంలో కాలనీల్లో నిర్మిస్తున్న పార్కులతో ప్రజలకు ఆహ్లాదం అందుతుందని, ప్రతి ఒక్కరూ పార్కులను సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ మాజీ ఉపమేయర్ జియ్యాని శ్రీధర్ సూచించారు. 52వ వార్డు శాంతినగర్ పార్కులో ఇటీవల రూ.45లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తవడంతో.. గురువారం పునఃప్రారంభించారు. స్థానిక నాయకులు విజయ్‌కుమార్, వెంకటరమణ, శ్రీనివాసరావు, సత్యనారాయణ, దామోదర్ పాల్గొన్నారు.

పార్క్ ప్రారంభోత్సవంలో మాజీ ఉపమేయర్ శ్రీధర్

వర్షం.. దారులన్నీ జలమయం..!

మారుతీకూడలి- కాన్వెంట్ రహదారిలో...

గాజువాక, సింధియా, న్యూస్‌టుడే : వాతావరణ మార్పులతో గురువారం ఉదయం గాజువాక, పారిశ్రామిక ప్రాంతం పరిసరాల్లో కొద్దిసేపు మాత్రమే కురిసిన భారీవర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటి మునిగాయి. ప్రధాన రహదారులతో పాటు, కాలనీ అంతర్గత మార్గాలు జలమయవడంతో.. రాకపోకలు సాగించిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు నీరంతా రోడ్డుపైకి చేరింది. తీవ్ర దుర్వాసనతో నివాసితులు ఇబ్బందులు పడ్డారు.

బీసీరోడ్డులో మురుగు ముంచెత్తే..

నిర్మాణ పనుల పరిశీలన

ఆసుపత్రి ఆవరణలో పర్యటిస్తున్న కూటమి నాయకులు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో కొనసాగుతున్న భవన నిర్మాణ పనులను గురువారం జీవీఎంసీ 85వ వార్డు కూటమి నాయకులు పరిశీలించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర, ఇతర నాయకులు ఇల్లపు ప్రసాద్, గంతకోరు అప్పారావు ఆసుపత్రిలో అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఏళ్ల తరబడి నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారుడికి సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ, ఏఓ రవిరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

సత్యనారాయణను సత్కరిస్తున్న సీఐ ప్రభాకర్ తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే : సామాజిక సేవలతోనే వ్యక్తులకు గుర్తింపు వస్తుందని గోపాలపట్నం సీఐ ప్రభాకర్ అన్నారు. సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉక్కు విశ్రాంత ఉద్యోగి మోడేకుర్తి సత్యనారాయణ 24 గంటల పాటు నిర్విరామంగా మైక్ అనౌన్స్‌తో భక్తులకు సూచనలు ఇచ్చారు. ఆయన సేవల్ని గుర్తించి గురువారం ప్రత్యేకంగా సత్కరించారు. సీఐతో పాటు, ఎస్ఐ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో స్వచ్ఛ ర్యాంకు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పట్టణ పరిశుభ్రతలో ప్రజారోగ్యం సిబ్బంది సమష్టి కృషితో స్వచ్ఛ ర్యాంక్ సాధ్యమైందని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అన్నారు. గురువారం ఆమె పెదగంట్యాడ నెల్లిముక్కు తెదేపా కార్యాలయంలో వార్డు పారిశుద్ధ్య అధికారులు, సిబ్బందిని అభినందించారు. తెదేపా నగర ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ నగేశ్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: జూనియర్, సుకన్య: ఓ భామా అయ్యోరామ, సౌజన్య: మై బేబీ

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

సింధియా(నెహ్రూనగర్): ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత కలుగుతుందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గురువారం 60వ వార్డు గుల్లలపాలెం మార్కెట్ సమీప సాయిబాబా ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నసమారాధన ప్రారంభించారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 63వ వార్డు చింతలోవలో శ్రీ మరిడిమాంబ అమ్మవారు పండగ నేపథ్యంలో ఆలయ వ్యవస్థాపకులు, వార్డు తెదేపా అధ్యక్షులు జెర్రిపోతుల నర్సింగరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి తెలుగు యువత నాయకుడు మౌర్యసింహ, కార్పొరేటర్ గల్లా చిన్నా, పార్టీ నాయకులు కృష్ణ, బాబూరావు, కనకరాజు, సన్యాసిరావు, లలిత తదితరులు హాజరయ్యారు.

రూ.46 లక్షలతో అభివృద్ధి పనులు

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లో సుమారు రూ.46 లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం విమాన్‌నగర్‌లో విభాగిని నిర్మాణ పనులు, లక్ష్మీనగర్‌లో కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్ రమణ, తదితరులు

ఆగస్టు 1న రక్తదాన శిబిరం

ప్రచారంలో భాగంగా గోడపత్రిక ప్రదర్శిస్తున్న సభ్యులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఆగస్టు 1న నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని గురువారం సమతానగర్, దల్లివానిపాలెంలో పలువురు సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించి, గోడపత్రిక ఆవిష్కరించారు. మహాత్మా, మదర్ థెరిస్సా ట్రస్ట్ అధ్యక్షుడు జాగరపు శ్రీను, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ వ్యవస్థాపకుడు వినోద్‌బాబు మాట్లాడుతూ... ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికి 34 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 18 వేల మంది బాధితులకు అండగా నిలిచామన్నారు. సభ్యులు పవన్, ప్రసాద్, సాయి, గిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలతో రాణింపు

చైతన్యనగర్(గాజువాక), న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని గాజువాక ఎస్ఐ హరికృష్ణ సూచించారు. గురువారం గాజువాక రవీంద్ర భారతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, నూతన విద్యార్థి నాయకులకు ఎస్ఐ చేతుల మీదుగా బ్యాడ్జీలు అందజేశారు. పాఠశాల ఛైర్మన్ ఎంఎస్.మణి, జోన్ ఇంఛార్జి వెంకటేశ్, ప్రిన్సిపల్ పీఆర్ కవిత విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేశారు.

కార్యక్రమంలో ఎస్ఐ హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు

పచ్చదనం పెంపునకు కృషి

మొక్కలకు కంచె ఏర్పాటు చేస్తున్న సభ్యులు

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురువారం గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 89వ వార్డు చంద్రనగర్‌లో రోడ్డు పక్కన నాటిన మొక్కలకు రక్షణగా ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. వర్షాలకు ఏపుగా పెరుగుతున్న మొక్కల్ని పశువుల నాశనం చేయకుండా చర్యలు చేపట్టామన్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి ట్రీగార్డ్‌లు మంజూరు చేయాలని వారు కోరారు.

ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా తాళ్లూరి మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక వాసవీమాత ఆలయ ప్రాంగణంలో ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా కులుకూరి మంగరాజు, కోశాధికారిగా కేసారపు సతీష్, గౌరవ అధ్యక్షుడిగా పీపీఎస్.నాగేశ్వరరావును ఎంపిక చేశారు. ఎన్నికల అధికారి బెల్లాల వెంకబాబు చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు.

మల్లేశ్వరరావుకు నియామకపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

(c) eenadu

బొబ్బిలి మండలంలోని ఓ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగినికి వివాహం కుదరడంతో బదిలీ కోసం కొత్తవలసకు ఐచ్ఛికం ఇచ్చారు. ఆమెకు ప్రాధాన్యం ఇవ్వకుండా.. వేరొకరికి ఆ ప్రదేశాన్ని కేటాయించారు. ఈమెను వేపాడ మండలంలోని రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామానికి పంపించారు.

తెర్లాం మండలంలో పనిచేస్తున్న మహిళ సొంత మండలం విజయనగరం. ఈమెకు నాలుగు నెలల శిశువుంది. స్పౌజ్ కోటాలో అదే ప్రాంతంలో ఉండే అవకాశం ఉన్నా బదిలీ చేయరని భావించిన ఆమె బొండపల్లి మండలంలోని నెలివాడ, డెంకాడ మండలం జొన్నాడ, బొడ్డవలస ప్రదేశాలను కోరారు. ఇవేవీ కాకుండా కనిమెరకకు పంపించారు.

లేఖ ఉంటే వచ్చినట్లు.. లేకుంటే లేనట్టు!

బదిలీల్లో సిఫార్సులపై ఫిర్యాదుల వెల్లువ

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సచివాలయాల బదిలీల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేతల సిఫార్సులు, లేఖలకే అధికారులు ప్రాధాన్యమిచ్చారని, కేటగిరీలను పట్టించుకోకుండా నచ్చిన ప్రాంతాలకు పంపించారని ఇటీవల పలువురు ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. గురువారం కొందరు మహిళా డిజిటల్ అసిస్టెంట్లు న్యాయం చేయాలని కోరుతూ జేసీ సేధు మాధవన్ దగ్గర ఆవేదన వినిపించారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు సొంత మండలం ఇవ్వకూడదు. అంధులు, మానసిక, శారీరక దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందినవారికి తొలుత ప్రాధాన్యమిచ్చి దగ్గర కార్యాలయాలు కేటాయించాలి. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే పక్కపక్క సచివాలయాలు లేదా ఒకేచోట అవకాశం ఇవ్వాలి. కానీ ఉమ్మడి జిల్లాలో ఈ నిబంధనలు అమలు కాలేదు. నేతల సిఫార్సులకే అధికారులు పెద్దపీట వేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అన్ని శాఖల్లో అదే తీరు!

సర్వేశాఖలో సిఫార్సు లేఖలపై సంబంధిత అధికారులే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడం గమనార్హం. పశుసంవర్ధకశాఖకు సంబంధించి సుమారు వంద మందిని సిఫార్సులు చేస్తూ ప్రజాప్రతినిధులు లేఖలు ఇచ్చినట్లు ఆ విభాగం పేర్కొంది. అన్ని శాఖల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

రిలీవ్ చేయని ఎంపీడీవోలు

హేతుబద్ధీకరణలో భాగంగా పంచాయతీశాఖలో గ్రేడ్-5 కార్యదర్శులు, పట్టు పరిశ్రమ, విద్యుత్తు శాఖ మినహా 12 శాఖల్లో బదిలీలు చేపట్టారు. ఇందులో పురపాలక/అర్బన్ డెవలప్‌మెంట్, 11 ఇతర విభాగాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 3,815 మంది ఉద్యోగుల బదిలీలకు ప్రక్రియ ప్రారంభించారు. ఇప్పటివరకు 90 శాతం మంది కేటాయించిన స్థానాల్లో చేరారు. కొన్ని మండలాల్లో ఎంపీడీవోలు రిలీవ్ చేయకపోవడంతో విధుల్లో చేరని పరిస్థితి ఉంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని సచివాలయాల అధికారిణి ఎస్.రోజారాణి తెలిపారు. నిబంధనల ఉల్లంఘన విషయం తమకు సంబంధం లేదన్నారు.

తొమ్మిది లక్షల మందితో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విజయనగరం అర్బన్: విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంబేడ్కర్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధమే లక్ష్యంగా జిల్లాలో ఈనెల మూడో శనివారం నిర్వహించనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తొమ్మిది లక్షల మందిని భాగస్వాములను చేయాలన్నారు. జిల్లా అధికారులతో గురువారం ఆయన సమీక్షించారు. రిజిస్ట్రేషన్‌శాఖ, గ్రామ పంచాయతీ, ఆర్టీసీ, ఉచిత గ్యాస్ పంపిణీకి సంబంధించి ఐవీఆర్ఎస్ సర్వేలో వచ్చిన ప్రజాభిప్రాయం ప్రకారం విచారణ ప్రారంభించాలన్నారు. సీపీవో పి.బాలాజీ, పౌరసరఫరాల కార్పొరేషన్ అధికారిణి పి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకాల భవానీకి ఇల్లు మంజూరు

క్రీడాకారిణిని సత్కరించి.. మొక్క అందిస్తున్న కలెక్టర్ అంబేడ్కర్

ఈనాడు, విజయనగరం: అంతర్జాతీయ క్రీడాకారిణి రెడ్డి భవానీకి పక్కా ఇల్లు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ ప్రకటించారు. ఇటీవల కజకిస్థాన్‌లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలను సాధించిన ఆమెను గురువారం కలెక్టరేట్‌లో సత్కరించారు. విజయనగరం మండలం కొండకరకం గ్రామానికి చెందిన ఈమె దయనీయ పరిస్థితిని తెలుసుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున రూ.25 వేల చెక్కు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తహసీల్దారు కూర్మనాథ్‌తో మాట్లాడి, వెంటనే ఇంటి పట్టా ఇవ్వాలని ఆదేశించారు. నిర్మాణ బాధ్యతను తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ మురళీమోహన్‌రావుకు సూచించారు. డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి 10 విజయనగరం 16

స్వచ్ఛతలో ఇదీ మన స్థానం

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛసర్వేక్షణ్-24లో ఉమ్మడి జిల్లాలోని పుర, నగరపాలక, నగర పంచాయతీలు ర్యాంకులు సాధించాయి. ఏటా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, గృహనిర్మాణ, అర్బన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు ఈ ర్యాంకులను ప్రకటిస్తున్నాయి. గతేడాది లక్ష నుంచి 3 లక్షల లోపు జనాభాను పరిగణనలోకి తీసుకోగా.. ఈ సారి 50 వేల నుంచి 3 లక్షలను ప్రాతిపదికగా చేశారు. దీంతో ఎక్కువ పురపాలక సంఘాలు పోటీ పడటంతో విజయనగరం నగర పాలక సంస్థ గతేడాది కంటే కాస్త వెనుకబడింది. రాష్ట్రస్థాయిలో గతేడాది 13వ స్థానంలో నిలవగా ఈసారి 16కు దిగిపోయింది. జాతీయస్థాయిలో గతేడాది 226 రాగా ఈ సారి 401 ర్యాంకు దక్కింది.

పట్టణం	రాష్ట్రస్థాయి	జాతీయ
బొబ్బిలి	10	318
విజయనగరం	16	401
రాజాం	35	975

చెత్తశుద్ధిలో మరో అడుగు

బొబ్బిలి, న్యూస్‌టుడే: చెత్త శుద్ధి సంస్కరణల్లో బొబ్బిలి వరసగా పురస్కారాలు సొంతం చేసుకుంటోంది. ఇటీవల నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 సర్వే ద్వారా గుర్తింపు పొందింది. ఇంటింటా చెత్త సేకరణలో రాష్ట్ర స్థాయిలో 10, జాతీయ స్థాయిలో 318వ ర్యాంకు, జోనల్ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. గతేడాది రాష్ట్రంలో రెండు, జాతీయ స్థాయిలో 518, జోనల్ స్థాయిలో 8వ స్థానంలో నిలిచింది.

బొబ్బిలి పుర కార్యాలయం

వీటితోనే సాధ్యం..

బొబ్బిలి పురపాలికలో ప్రతి రోజూ అధికారులు వార్డుల్లో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయడం.. ఇంటింటా చెత్త సేకరణ పర్యవేక్షణ.. దీనికి సచివాలయ ఉద్యోగులను బాధ్యులను చేయడం.. పొడి చెత్త సేకరణలోనూ మెలకువలు పాటించడం. మురుగు వ్యర్థాల శుద్ధి.. కుక్కలకు శస్త్ర చికిత్సలు...చెత్తశుద్ధి పార్కులో గోబర్, బయోగ్యాస్ ప్లాంట్ల నిర్వహణ, పట్టణంలోని మిద్దె తోటల పెంపకం.. పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధంతో బొబ్బిలి పురపాలక ఈ ర్యాంకు సాధించింది.

మనసులోనే మౌనవేదన

సమస్యలు చెప్పలేక బాలల సతమతం

☛ ఇంటర్ చదివే ఓ బాలిక రీల్స్ చేసి సామాజిక మాధ్యమాల్లో పెడితే ఓ వ్యక్తి వాటిని ట్యాగ్ చేస్తూ అసభ్యకరంగా మెసేజ్ పెట్టాడు. దీంతో ఆ విద్యార్థిని ప్రవర్తన మారిపోయింది. ఎవరితోనూ మాట్లాడేది కాదు. తల్లిదండ్రులు ఓ మానసిక వైద్యుడి వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పిస్తే గానీ మామూలు మనిషి కాలేకపోయింది.

☛ తొమ్మిదో తరగతి చదువుతున్న బాలుడు హుషారుగా ఉండేవాడు. తన కంటే పెద్ద వయసు వారితో ఆడేవాడు. ఈ క్రమంలో వారు ప్రతిసారీ మందలిస్తుండడంతో మనోవేదనకు గురయ్యాడు. పాఠశాల, మైదానానికి వెళ్లడమే మానేశాడు. ఓ రోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా.. సోదరి గమనించి కాపాడింది. వైద్యుల వద్దకు తీసుకెళ్లగా కుదుటపడ్డాడు.

వీరిద్దరే కాదు.. జిల్లాలో పలువురు బాలలది ఇదే పరిస్థితి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉరుకులు పరుగుల జీవితాలే కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు.. పనులనో, ఉద్యోగాలనో ఉదయం వెళ్లి సాయంత్రానికి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలతో మాట్లాడేందుకు సమయం చిక్కడం లేదు. దీంతో చాలామంది బాలలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. తమ అవస్థలు చెప్పుకోలేకపోతున్నారు. జిల్లాలో పదేళ్ల నుంచి 19 ఏళ్ల లోపు వారిలో ఈ తరహా బాధితులున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో 10 నుంచి 19 ఏళ్ల లోపు వారు 81,124 మంది చదువుతున్నారు. విద్యాలయాలు, సామాజిక మాధ్యమాలు, మైదానాలు, ప్రయాణాల్లో వీరు ఎంతోమందిని కలుస్తుంటారు. ఇబ్బందులను సైతం ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మానసికంగా కుమిలిపోతున్నారు. ఆ కష్టాలను తల్లిదండ్రులకు చెప్పుకోలేక వేదన అనుభవిస్తున్నారు. కుటుంబ కలహాలు సైతం వారిని వేధిస్తున్నాయి. విజయనగరంలోని మహారాజా ఆసుపత్రిలో రోజూ నమోదవుతున్న కేసుల్లో అయిదు శాతం మంది ఇలాంటి వారు ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఇబ్బందులకు కారణాలివీ..

- తల్లిదండ్రులు మాట్లాడకపోవడం
- పాఠశాలలకు వెళ్లి వారి గురించి తెలుసుకోకపోవడం
- కుటుంబ సభ్యుల మధ్య గొడవలు
- సామాజిక మాధ్యమాల అతివినియోగం
- విపరీత ఆలోచనలు

ఇలా చేయగలిగితే..

- తల్లిదండ్రులు అధిక సమయం పిల్లలతో గడపాలి.
- అప్పుడప్పుడూ విహార యాత్రలకు తీసుకెళ్లాలి.
- ఇంట్లో పెద్దలతో మాట్లాడించాలి.
- సమాజంపై అవగాహన కల్పించాలి.

అండగా ప్రభుత్వం..

ప్రభుత్వ పర్యవేక్షణలో నడుస్తున్న ఆర్‌కేఎస్‌కే(రాష్ట్రీయ కిశోర స్వస్థ్య కార్యక్రమం) బాలలకు అండగా నిలుస్తోంది. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పిల్లలతో మమేకమై అవగాహన కల్పిస్తున్నారు. వారి యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ఇల్లు, బడి, పరిసర ప్రాంతాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా.. ఎలా ప్రవర్తిస్తున్నారు.. ఏం తింటున్నారు.. ఎలా జీవిస్తున్నారు.. తదితర అంశాలను వాకబు చేస్తున్నారు.

కౌన్సెలింగ్ ఇస్తారు..

ప్రతి గురువారం బాలికలు, ప్రతి శుక్రవారం బాలురకు పీహెచ్‌సీల్లో వైద్యం, కౌన్సెలింగ్ ఉంటుంది. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ, సీహెచ్‌సీలు, నగరంలోని ఘోష, మహారాజా ఆసుపత్రుల్లోనూ ఈ సేవలున్నాయని **ఆర్‌కేఎస్‌కే జిల్లా సమన్వయకర్త డా.సుబ్రహ్మణ్యం** తెలిపారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నలుగురు కౌన్సెలర్లు పనిచేస్తున్నారని చెప్పారు. వీరికి ఏఎన్ఎంలు, వైద్యులు, ఆశాలు, మహిళా పోలీసులు అదనమని తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

సబ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టిసారించామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఇందులో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఏర్పాటు చేసిన సబ్ కంట్రోల్ విభాగాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కాంప్లెక్స్ చుట్టూ విద్యా సంస్థలు, ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, పెద్దఎత్తున హోటళ్లు ఉండడంతో రద్దీ ఏర్పడుతోందని, నియంత్రణకు సబ్ కంట్రోల్ ఉపయోగపడుతుందని చెప్పారు. దొంగతనాలు, ఈవ్ టీజింగ్‌పైనా సిబ్బంది నిఘా పెడతారని వెల్లడించారు. ఎస్సై, ఏఎస్సై, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ముగ్గురు కానిస్టేబుళ్లు ఇక్కడ ఉంటారని, సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సీఐలు సూరి నాయుడు, బి.లక్ష్మణరావు, టి.శ్రీనివాసరావు, ఎస్సైలు భాస్కరరావు, ఎస్.రవి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

శంబర ఈవో బాధ్యతల స్వీకరణ



మక్కువ, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ ఈవోగా బి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుంచి పదోన్నతిపై ఆయన ఇక్కడికి వచ్చారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఈవో తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించే ఈవో వీవీ సూర్యనారాయణ పాలకొండ కోటదుర్గ, తోటపల్లి, పార్వతీపురం గ్రూపు దేవాలయాల అధికారిగా కొనసాగుతున్నారు.

వంతెన.. ఎన్నాళ్లైనా ఇంతేనా!

- వర్షా కాలంలో విద్యార్థులకు తప్పని యాతన

– న్యూస్‌టుడే, గజపతినగరం, మెంటాడ, వంగర, తెర్లాం, రామభద్రపురం

భారీ వర్షాలు పడినా, తుపాన్లు వచ్చినా ఆ గ్రామ ప్రజల్లో గుబులు మొదలవుతుంది. మిగిలిన పనులు పక్కన పెడితే పిల్లల్ని సురక్షితంగా పాఠశాలకు చేర్చి, తీసుకురావడం ఎలా అనే ఆలోచన మొదలవుతుంది. జిల్లాలోని పలు మండలాల్లో నదులు పొంగితే అవస్థలు తప్పడం లేదు. ప్రవాహం తగ్గే వరకు దినదినగండమే. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి.. సమస్య గట్టెక్కించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వారధి నిధులన్నీ వెనక్కి!

గజపతినగరం మండలం మర్రివలస గ్రామానికి చెందిన విద్యార్థులు కి.మీ దూరం ఉన్న మెంటాడ పాఠశాలకు వెళ్తున్నారు. మధ్యలో చంపావతి నది ఉంది. వర్షాకాలంలో ఉద్ధృతి ఎక్కువైనన్ని రోజులూ తల్లిదండ్రులు పిల్లల్ని ఇంటివద్దే ఉంచేస్తున్నారు. గజపతినగరం, విజయనగరం కళాశాలలకు వెళ్లే విద్యార్థులదీ అదే పరిస్థితి. ఒకవేళ ఉదయం వెళ్లిన తర్వాత సాయంత్రానికి వరద వస్తే తగ్గేంతవరకు మెంటాడ, చిట్టాయవలస, కొత్తబగ్గాం గ్రామాల్లోని బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఉండిపోవాల్సిందే. ఏడేళ్ల కిందట ఇక్కడ వంతెన నిర్మాణానికి రూ.5.10 కోట్లు మంజూరైనా పనులు కాకపోవడంతో వెనక్కి వెళ్లిపోయాయి

మర్రివలస వద్ద వంతెన నిర్మించాల్సిన ప్రాంతం

నరకయాతనే!

మెంటాడ మండలం ఆగూరు, సారాడవలస, మల్లేడవలస, రెల్లిగూడెం గ్రామస్థులు వర్షాకాలంలో చంపావతి నదిని దాటేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. విద్యార్థులను పెద్దలు భుజాన పెట్టుకుని పాఠశాలకు తీసుకెళ్లాల్సిన దుస్థితి. మెంటాడ పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న చంపావతిపై వంతెన నిర్మించాల్సి ఉంది. గతంలో ప్రతిపాదనలు చేసినా నిధులు రాలేదని పీఆర్ ప్రాజెక్టు అధికారి చెప్పారు.

కాజ్‌వే నిర్మాణం ఎప్పుడో?

రామభద్రపురం మండలం పాతరేగ- కొత్తరేగ గ్రామాల మధ్య ఏడొంపుల గెడ్డలో కాజ్‌వే నిర్మించాలి. కొత్తరేగ నుంచి విద్యార్థులు పాతరేగ ఉన్నత పాఠశాలకు గెడ్డ మధ్యలో నుంచి వెళ్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే రాకపోకలు స్తంభిస్తున్నాయి. రూ.కోటితో ప్రతిపాదనలు పంపించామని డీఈ అప్పారావు తెలిపారు.

సంబంధాలు తెగిపోతాయ్

సువర్ణముఖి నదీ తీరంలో ఉన్న వంగర మండలం కొప్పర, కొండచాకరాపల్లి గ్రామాలు ఏటా ముంపునకు గురై, బయట గ్రామాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. ఆ సమయంలో విద్యార్థుల చదువులు కష్టంగా మారుతున్నాయి. గత గులాబ్ తుపాను సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక్కడ రక్షణ గోడ నిర్మించాలని ఇటీవల స్థానికులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. రూ.20 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని మడ్డువలస జలవనరుల శాఖ డీఈఈ పి.అర్జున తెలిపారు.

శంకుస్థాపనతో సరి..

తెర్లాం మండలం నందబలగ, కుసుమూరు, జనార్దనవలస, రామన్నవలస, కొత్తకుసుమూరు గ్రామాల పక్క నుంచి వేగావతి నది వెళ్తోంది. నందబలగ జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నది దాటాలి. వర్షాలు కురిస్తే ఆటోలు కట్టించుకుని కారాడ, పినపెంకి మీదుగా 10 కి.మీ అదనంగా ప్రయాణించి వెళ్తున్నారు. కుసుమూరు వద్ద వంతెన నిర్మాణానికి రూ.12.50 కోట్లు మంజూరు కాగా 2023 సెప్టెంబరులో నాటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా పనులు కాలేదు.

ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాల్సిందే

జిందాల్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న యువత

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటును ప్రభుత్వం వేగవంతం చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ యువతీయువకులు నినాదాలు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి కళాశాల విద్యార్థులతో పాటు నిరుద్యోగ యువత జిందాల్ కార్యాలయం వద్దకు గురువారం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మంత్రి లోకేశ్ కృషితో పలు కంపెనీలను రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వాలన్నారు. కాగా అనుమతి లేదంటూ పోలీసులు యువతను అక్కడి నుంచి పంపేశారు.

ముందస్తుగా ముస్తాబు కిట్లు

విద్యార్థినులతో మాట్లాడుతున్న డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న బాలికలకు ముందుగానే ముస్తాబు(కాస్మొటిక్) కిట్లు అందజేయనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధనపై ఆరా తీశారు. గత ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో నగదు జమచేసేదని, కూటమి ప్రభుత్వం ముస్తాబు కిట్లను అందజేస్తుందన్నారు. రెండు నెలలకు సంబంధించిన సామగ్రి ముందుగా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విద్యాప్రమాణాలు మెరుగుపడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

అమ్మలేదని ఆగిన గుండె

- తల్లి మృతి తట్టుకోలేక కుమార్తె మరణం

భోగాపురం, న్యూస్‌టుడే: తల్లి మృతిని తట్టుకోలేక కుమార్తె మరణించిన ఘటనతో భోగాపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భోగాపురానికి చెందిన ఆళ్ల వనజాక్షి(57) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పెద్ద కుమార్తె ఇంటికి విశాఖపట్నం వెళ్లారు. తల్లికి తోడుగా చిన్న కుమార్తె విజయలక్ష్మి(28) వెళ్లారు. బుధవారం వనజాక్షి పరిస్థితి విషమించడంతో సమీప ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. చికిత్స పొందుతూ కన్నుమూశారు. రాత్రి తల్లి మృతదేహం ముందు విజయలక్ష్మి తీవ్రంగా విలపిస్తూ తట్టుకోలేని వేదనతో ఒక్కసారిగా కూలిపోయింది. వెంటనే ఆమెను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో మృతి చెందింది. తల్లీకుమార్తె మరణంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది. వనజాక్షికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో చిన్న కుమారుడు ఆళ్ల అచ్యుతరావు కొన్నేళ్ల క్రితమే మరణించాడు.

శక్తి.. ఆమెకు కొండంత అండ

నెల క్రితం విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద మద్యం పూటుగా తాగి ఒక వ్యక్తి కోటకు వెళ్లాలని ఆటో ఎక్కాడు. అదే ఆటోలో మహిళా ప్రయాణికురాలు కోట దగ్గర దిగితే.. ఆమె వెంటపడ్డాడు. దూరం నుంచి చూసిన శక్తి గ్రూప్ కానిస్టేబుళ్లు అతడిని అడ్డుకుని స్టేషన్‌కు తీసుకెళ్తే పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

నగరంలో బాలాజీ నగర్ సమీపంలో పలు విద్యా సంస్థలున్నాయి. విద్యార్థినులను కొందరు ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నట్లు శక్తి బృందం దృష్టికొచ్చింది. రంగంలోకి దిగిన మహిళా కానిస్టేబుళ్లు సాధారణ దుస్తుల్లో ఆయా ప్రాంతాల్లో కాపుకాసి ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

జిల్లాలో పలుచోట్ల ఇటువంటి పరిస్థితులు గృహిణులు, యువతులు, బాలికలకు ఎదురవుతున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు శక్తి బృందాలతో పోలీసులు నిరంతరం నిఘా పెడుతున్నారు. మహిళలపై నేరాలు జరిగేందుకు ఆస్కారమున్న సుమారు 100 హాట్ స్పాట్లను జిల్లావ్యాప్తంగా గుర్తించారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ సౌమ్యలత

విజయనగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్, ఎస్పీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న పలు విద్యా సంస్థల వద్ద, ఎంవీజీఆర్ ఇంజినీరింగ్, జేఎన్‌టీయూ, ఎంఆర్ పాలిటెక్నిక్, కోట తదితర రద్దీ ప్రాంతాలతో సుమారు 30 హాట్ స్పాట్లను జిల్లా కేంద్రంలో గుర్తించారు. నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం, గరివిడి, చీపురుపల్లి, ఎస్.కోట, కొత్తవలస, భోగాపురం, పూసపాటిరేగ, గజపతినగరం తదితర చోట్ల మరికొన్ని గుర్తించారు.

నిందితుల అదుపులో మనమే ప్రథమం

మహిళలపై జరిగే దాడుల్లో నమోదైన కేసుల్లో నిందితులను శిక్షించడంలో రాష్ట్రంలోనే విజయనగరం జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పలు సందర్భాల్లో చెప్పారు. శక్తి మొబైల్ యాప్‌లో ఉండే ఎస్‌వోఎస్, సేఫ్ ట్రావెల్ ఆప్షన్ల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ యువతతో కలిసి పలు లఘు చిత్రాలు, గోడ ప్రతులను రూపొందించింది. మహిళలు తమ మొబైల్‌లో యాప్‌ను నిక్షిప్తం చేసుకుని.. ఆపద సమయంలో పోలీసు రక్షణ పొందవచ్చు. చరవాణిలో ఎస్‌వోఎస్ బటన్ ప్రెస్ చేయడం లేదా గాలిలో ఊపడం వల్ల ఆపదలో ఉన్నట్లుగా కాల్ సెంటర్‌కు సందేశం వెళ్తుంది. పోలీసులు స్పందించి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కు సమాచారమిస్తారు.

మహిళలు గుర్తుతెలియని వాహనాల్లో ప్రయాణించే సమయంలో శక్తి యాప్‌లోని 'సేఫ్ ట్రావెల్' బటన్ క్లిక్ చేయడం వల్ల వారి ప్రయాణంపై నిఘా ఏర్పాటు చేసి, సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడానికి పోలీసులు చర్యలు చేపడతారు.

విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం..

ఒకవైపు శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తూనే మరోవైపు విద్యా సంస్థలు, ఇతరత్రా రద్దీ ప్రాంతాల్లో నిఘా కొనసాగుతుంది. కొంతమందికి కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. పరిస్థితిలో మార్పు రాకుంటే కేసులు నమోదు చేస్తాం. – గోవిందరావు, మహిళా స్టేషన్ డీఎస్పీ

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు:
9000866020
8008597609

ఆనందం మూడింతలు

ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక

ఎల్‌.శిరీష

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని నాయుడుకాలనీకి చెందిన ఎల్‌.శిరీష ఒకేసారి మూడు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎస్‌బీఐ పీవో, క్లర్క్, కెనరా బ్యాంకు క్లర్క్ ఉద్యోగాలు సాధించారు. ఎస్‌బీఐ పీవో ఉద్యోగం ఎంచుకుని విధుల్లో చేరారు. తండ్రి కుర్మినాయుడు ఉపాధ్యాయుడు, తల్లి కమల గృహిణి. తమ కుమార్తె కష్టానికి ప్రతిఫలం దక్కిందన్నారు.

యువత కోసమే భూములిచ్చారు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: స్థానిక యువతకు ఉద్యోగాలు రావాలన్న ఉద్దేశంతో జిందాల్ పరిశ్రమకు రైతులు పెద్దఎత్తున భూములు ఇచ్చారని ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు పరిశ్రమ ప్రారంభించకపోవడం.. పరిహారం చెల్లించకుండా ఆ సంస్థ మోసం చేసిందన్నారు. యువతపై కేసులు పెట్టవద్దని పోలీసులను కోరారు.

మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

వ్యవసాయ విభాగం: ఉమ్మడి జిల్లాలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. చీపురుపల్లి-రేగాన రామారావు, నెల్లిమర్ల-టి.చంద్రశేఖర్, భూసపాటిరేగ-గేదెల గాయత్రి, పార్వతీపురం మార్కెట్ కమిటీకి గొట్టాపు గౌరిని ఎంపిక చేశారు.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
EP 251/2022 in 302/2013

Between:
M/s. Shriram Transport Finance Company Ltd., Dwaraka Nagar, Visakhapatnam rep., by its G.P.A Holder, Mr. Vaddadi Vijay ... DHr
And:
1) Renuka Engineering Works Rep.by its Proprietor Smt. Merapala Bhavani
2) B. Ravi S/o. B. Trinadh ... JDrs

SALE OF IMMOVABLE PROPERTY
The General Public/Interested bidders are hereby informed that in the above EP, the below mentioned immovable properties belonging to judgement Debtor herein are ordered for sale in an open court auction, the said auction is to be held on **19-08-2025** in the premises of I Additional District Judge at Vizianagaram, at 10.30 AM.

SCHEDULE OF THE PROPERTY
Schedule of immovable Property belongs to 1st JDR i.e. Renuka Engineering Works Rep.by its Proprietor Smt. Merapala Bhavani acquired under sale deed dated 24-07-2009 executed by Mr. Polamarasetty Varaharajeswara Rao, under registered sale deed No: 1076/2009, SRO S.KOTA(210), Paturu Village, & Panchayathi, Vepada Mandal, Vizianagaram District. Survey No. 74/7p, an extent of Ac. 350.9 Sq. Yards, of Dry Land, being bounded by:
EAST : Dry Land Of Karri Demudu, **SOUTH** : Wetland Of Mummana Eswara Rao and Demudu **WEST** : Canal And Wetland Of Kampara Dali Naidu, **NORTH:** Wetland Of Bandila Kanaka.

D.Hr value Rs.8,00,000,
Filed Assistant value Rs.12,28,150,
Market value Rs.5,26,350.
(BY ORDER OF THE COURT)
MATURU SRINIVAS RAO, ADVOCATE
Flat No. 201, Subhadra Apts, Kothagraharam, 1st Lane, Vizianagaram District.Ph: 9490898234

ఉపాధితో సాగు.. ఉత్పత్తులు బాగు

మరుపల్లిలో గతేడాది ఉపాధి హామీ పథకం కింద రైతు సత్యనారాయణ అరెకరాలో డ్రాగన్ పంట వేశారు. గడిచిన నెల రోజులుగా పండ్లు అందుతున్నాయని, ఇప్పటికి 150 కిలోల మేర విక్రయించినట్లు చెప్పారు.

గజపతినగరం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి రైతులకు అండగా ఉంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపడుతోంది. ఏదైనా కాలంలో రైతులు వాటి ఫలాలను పొందుతున్నారు. గజపతినగరం మండలంలో గతేడాది అన్నదాతలు వేసిన పంటలు ఉత్పత్తులను ఇస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 18 రకాల పండ్ల తోటల పెంపకానికి గానూ ప్రభుత్వం ఏడాదికి రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు అందిస్తోంది. మొక్కల కొనుగోలు, గోతులు తవ్వేందుకు కూలి, ఇతర చెల్లింపులకు ఉపాధి నిధులు ఇస్తోంది. సన్న, చిన్నకారు రైతులు భూ హక్కు పత్రం అందించి జాబ్‌కార్డు ఆధారంగా పథకానికి అర్హత పొందొచ్చు. ఇప్పటికే మరుపల్లి, కొత్తబగ్గాం, చిట్టాయవలస, మర్రివలస తదితర ప్రాంతాల్లో పండ్ల తోటలున్నాయి. దాదాపు 100 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. జామ, డ్రాగన్, మామిడి, జీడి మామిడి, సపోటా తదితర మొక్కలను వేసుకోవచ్చు. ఈ ఏడాది కొత్తగా శ్రీరంగరాజపురంలో ఓ రైతు ఎకరా మేర తైవాన్ జామ మొక్కలు నాటారు. మరో ఆరుగురు డ్రాగన్ పంట వేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గజపతినగరం మండలంలో మరో 100 ఎకరాల్లో పండించేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. నీటి సదుపాయానికి గానూ కుంటలు సైతం తవ్వుకోవచ్చని, సకాలంలో నిధులు వస్తున్నాయని ఉపాధి పథకం ఏపీవో కృష్ణవేణి తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చిట్టాయవలసలో కాయలతో తైవాన్ జామ మొక్క

కళ్లే దీపాలు.. కాళ్లే స్తంభాలు

పార్వతీపురం జిల్లా కేంద్రంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. జిల్లా ఆసుపత్రి నుంచి బెలగాం మైదానం వీధికి వెళ్లే మార్గంలో రాత్రి వేళల్లో అంధకారం అలుముకుంటోంది. విధులకు వచ్చి, వెళ్లే సిబ్బంది భయపడుతున్నారు. ఈ మార్గంలోనే గ్రామీణ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయం ఉన్నాయి. పరిశీలించి, కొత్త దీపాలు వేయిస్తామని పురపాలక డీఈఈ శ్రీనివాసరాజు తెలిపారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

అర చేతిలో వ్యవసాయ విద్య

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

వ్యవసాయం, అనుబంధ రంగాలపై మీకు ఆసక్తి ఉందా.. పట్టు గొడుగులు, చిరుధాన్యాలు, తేనెటీగలు పెంచాలని ఉన్నా మెలకువలు తెలియడం లేదా..? మీ కోసమే ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం కొత్త కోర్సులు తీసుకొచ్చింది. ఇంటి వద్ద ఉంటూనే ఆన్‌లైన్లో తరగతులకు హాజరై పరిజ్ఞానం పెంచుకోవచ్చు. వ్యవసాయ విద్యను రైతులు, మహిళలు, యువత, ఆసక్తి ఉన్న అందరికీ అందించాలనే ఉద్దేశంతో దూర విద్య కేంద్రాన్ని ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ప్రారంభించింది. వ్యవసాయంలో నైపుణ్యం పెంచుకోవాలని అనుకునేవారికి ఇదో చక్కటి అవకాశం.

ప్రారంభం కానున్న కోర్సుల వివరాలు..

కోర్సు	సమయం
సేంద్రియ వ్యవసాయం	జులై-సెప్టెంబరు
మిద్దె తోటల పెంపకం	జులై-సెప్టెంబరు
పుట్టగొడుగుల పెంపకం	జులై- సెప్టెంబరు
జీవన ఎరువులు	సెప్టెంబరు- నవంబరు
తేనెటీగల పెంపకం	సెప్టెంబరు- నవంబరు
పట్టుపురుగుల పెంపకం	నవంబరు- జనవరి
చిరుధాన్యాలు	నవంబరు- జనవరి
వర్మీకంపోస్టు, సేంద్రియ ద్రావణాలు, కషాయాలు	జనవరి- మార్చి

అందరూ అర్హులే..

మొత్తం ఎనిమిది వారాల పాటు సర్టిఫికెట్ కోర్సులుంటాయి. తెలుగు రాయడం, చదవడం వస్తే చాలు. ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. వయో పరిమితి లేదు. ● అభ్యర్థుల వద్ద కంప్యూటర్ లేదా ఆండ్రాయిడ్ చరవాణి ఉండాలి. ● కోర్సులో భాగంగా ఆరు ఆన్‌లైన్ తరగతులు, ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌లో అనుభవ పూర్వక, ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ● వారంలో ఒక రోజు 2-3 గంటల ఆన్‌లైన్ తరగతి ఉంటుంది. ● చివరి వారంలో జరిగే పరీక్ష రాయాలంటే 100 శాతం హాజరు తప్పనిసరి. ● విశ్వవిద్యాలయమే పాఠ్య పుస్తకాలు ఇస్తుంది. కనీసం 50 శాతం మార్కులు వస్తేనే ధ్రువపత్రం అందజేస్తారు.

ఆచార్య ఎన్జీ రంగ విశ్వవిద్యాలయం

అందుబాటులో సర్టిఫికెట్ కోర్సులు

ఇలా నమోదు చేసుకోండి..

www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు పత్రం డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి వివరాలు నింపి రూ.1,500 డీడీ, మనీ ఆర్డర్‌ను ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్ ఏఎన్‌జీఆర్ఏయూ పేరుతో గుంటూరులో చెల్లే విధంగా తీసి పంపించాలి. మరిన్ని వివరాలకు జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం లేదా 90632 19959 నంబరును సంప్రదించాలని కురుపాం కేవీకే శాస్త్రవేత్త డా.తేజేశ్వరరావు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు ఆరోగ్య బీమా కల్పించాలి

మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు తదితరులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మెరుగైన ఆరోగ్య బీమాను అమలు చేయాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కోరారు. అమరావతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలల్లో పాత విధానంలోనే వేళలు కొనసాగించాలని విన్నవించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని, ప్రాథమిక విద్యాలయాల్లోని పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేసి, సహాయకులను యూపీ, జడ్పీల్లో సర్దుబాటు చేయాలన్నారు. కేజీబీవీలు, గురుకులాలు, గిరిజన సంక్షేమ, ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, ఎంటీఎస్ సిబ్బందికి 62 ఏళ్ల సర్వీసు ఉండేలా చూడాలన్నారు.

ఆనంద గజపతిరాజుకు నివాళులు

విజయనగరంలోని స్మృతివనం వద్ద సుధా గజపతిరాజు, ఊర్మిళ తదితరులు

విజయనగరం అర్బన్, ఉడా కాలనీ, న్యూస్‌టుడే: పూసపాటి ఆనంద గజపతిరాజు జయంతి పురస్కరించుకుని ఆయన సతీమణి సుధా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు గురువారం విజయనగరంలోని స్మృతివనం వద్ద నివాళులర్పించారు. అనంతరం కోట కూడలిలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రేమ సమాజంలో వృద్ధులకు దుప్పట్లు, రొట్టెలు అందజేశారు. ● ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆనంద గజపతిరాజు పేరు పెట్టాలని పీవీజీ రాజు కళావేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. వేదిక సభ్యులతో కలిసి నివాళులర్పించారు.

20న రాజాంలో ఆరామ ద్రావిడ సమావేశం

కోటబొమ్మాళి: రాజాంలో ఈనెల 20న ఉత్తరాంధ్ర జిల్లాల ఆరామ ద్రావిడ సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుందని శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సుసరాపు గణపతి శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 60 ఏళ్లు పూర్తిచేసుకున్న దంపతులకు షష్టి పూర్తి ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. దంపతులంతా తమ వివరాలను విశాఖపట్నంలోని కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	93	156	166

ఇండియన్ బ్యాంక్ — రింగ్‌రోడ్డు శాఖ, విజయనగరం, డి.నెం.20-18/1-36, శ్రీరామనగర్ కాలనీ, లీ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ దగ్గర, 100 అ॥ల రింగ్ రోడ్డు, విజయనగరం

స్వాధీనత ప్రకటన
రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు)/హామీదారులు: 1. మెస్సర్స్ విజయదుర్గ లైట్ వెయిట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ మహంతి రాజారావు,** ఎస్.నెం.150-3, 5 , 6, 7, సీతారామపురం, గజపతినగరం, విజయనగరం - 535270 **(ఋణగ్రహీత). 2. శ్రీ మహంతి రాజారావు,** తండ్రి : సత్యం, ఇ.నెం.2-46, గరికపేట, పెద్ద వీధి, విజయనగరం - 535002 **(ప్రొప్రయిటర్). 3. శ్రీమతి సువ్వాడ సత్యవతి,** భర్త: దుర్గరాజు, డి.నెం.2, మధుర పడాలపేట, నారాయణపురం, విజయనగరం - 535002 **(హామీదారు & తనఖాదారు)** వారు చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ.18,66,981/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-03-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.16-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి **మొత్తం తేది.15.07.2025** నాటికి **రూ.19,46,627/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఆరు వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు
తనఖా ఆస్తులు : (ఐటమ్ నెం: (విజయనగరం ఎస్ఆర్‌ఓ, ఆర్.ఓ యొక్క డాక్యుమెంట్ నెం.4738/2010, తేది.01.12.10, లోని 2వ ఐటమ్): విజయనగరం మండలం & జిల్లా, నారాయణపురం పంచాయితీ, మధుర పడాలపేట వద్ద అసెస్మెంట్ నెం.776, సర్వే నెం.131/23, డి.నెం.2 లోని క్రింది అంతస్తుతో కూడిన భవనం. **హద్దులు: తూర్పు:** కాలువ, **పడమర:** సువ్వాడ దుర్గరాజు యొక్క జిపిఎ హోల్డర్ యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం :** దారి, **ఉత్తరం :** పడాల పైడయ్య గారి ఖాళీ స్థలం. **కొలతలు: తూర్పు :** 65.00 అ॥లు, **పడమర :** 65.00 అ॥లు, **దక్షిణం :** 38.00 అ॥లు, **ఉత్తరం :** 38.00 అ॥లు.
ఆస్తి యజమాని: శ్రీమతి సువ్వాడ సత్యవతి, భర్త: సువ్వాడ దుర్గ రాజు.
టైటిల్ డీడ్‌ల డిపాజిట్ మెమొరాండంను ఇండియన్ బ్యాంక్, రింగ్ రోడ్డు విజయనగరం బ్రాంచ్ పేరుతో తేది.31.01.2019న డాక్యుమెంట్ నెం.479/2019 ద్వారా విజయనగరంలోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేశారు.

తేది : 16-07-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం — ఇండియన్ బ్యాంక్

శాస్త్రీయ దృక్పథం అవసరం

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న బాలసుబ్రహ్మణ్యం తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: శాస్త్రీయ దృక్పథంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు ఆ దిశగా ముందుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ, విద్యారంగ నిపుణుడు, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం నగరంలోని గురజాడ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సెప్టెంబరు 13, 14వ తేదీల్లో నిర్వహించనున్న జేవీవీ 18వ రాష్ట్ర మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. విద్యారంగంలో నూతనత్వం, సైన్స్ దుర్వినియోగం, పర్యావరణ సంక్షోభం, ఆధునిక దృక్పథం అనే అంశాలపై సభల్లో చర్చిస్తామన్నారు. 400 మంది ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజగోపాల్, నాయకుడు జి.మురళీధర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.ఎన్.వెంకటరావు, రమణప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘానికి సంబంధించిన నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం విజయనగరంలోని సంఘ భవనంలో జరిగింది. పరిషత్తు అధ్యక్షుడిగా కె.ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వి.ఎ.వర్మ, ఎం.హేమలత, అసోసియేషన్ అధ్యక్షుడిగా కె.బి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి.హరిబాబు, కోశాధికారిగా ఎ.రామమూర్తి, సంయుక్త కార్యదర్శిగా పి.ఎం.రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి.ఎస్.ఎన్.మూర్తి, జి.ఎస్.విజయరాజ్, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.కృష్ణ, బి.వనిత, ఎల్.వి.ప్రసాద్, పి.వి.రమణమూర్తి ఎన్నికయ్యారు. ఎన్జీవో నగర అధ్యక్షుడు వై.ఆనంద్‌కుమార్, కె.రాజ్‌కుమార్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.మురళీ, కార్యదర్శి రాంబాబు, ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆవు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖలో ఏడీఏల బదిలీలు

వ్యవసాయ విభాగం: వ్యవసాయశాఖలో పలువురు సహాయ సంచాలకులు బదిలీ అయ్యారు. మన్యం రైతు శిక్షణ కేంద్రంలో ఏడీఏగా చేస్తున్న రాయుడు శ్రీనివాసరావు విజయనగరం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ ఏడీఏగా రానున్నారు. పార్వతీపురంలోని డీఏవో కార్యాలయ ఏడీఏ గుమ్మ వెంకట విజయకుమార్ విజయనగరం డీఏవో కార్యాలయ ఏడీఏగా నియమితులయ్యారు. గజపతినగరం ఏడీఏ కె.మహారాజన్ మన్యం రైతు శిక్షణ కేంద్రానికి, అక్కడ విధులు నిర్వహిస్తున్న దున్న భారతి విజయనగరం భూసార పరీక్షా కేంద్రానికి వెళ్లనున్నారు.

ప్రైవేటుకు తగ్గిన విద్యార్థులు

ఇంటర్‌లో రెండు విడతల ప్రవేశాలు పూర్తి

విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్‌లో రెండు విడతల ప్రవేశాల ప్రక్రియ పూర్తయింది. గతేడాదితో పోల్చితే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలకు విద్యార్థులు తగ్గుముఖం పట్టారు. ప్రభుత్వ యాజమాన్యాల్లో పెద్దగా మార్పు లేదని అధికారులు చెబుతున్నారు. గతేడాది ప్రైవేటు విద్యాలయాల్లో 15,631 మంది చేరగా.. ఈసారి 13,988 మందే ముందుకొచ్చారు. జేఈఈ, నీట్, ఏపీఈఏపీసెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఇతర జిల్లాలకు వెళ్లినట్లు తెలుస్తోంది. కొందరు ఐటీఐ, డిప్లొమా, ఐఐఐటీల్లో చేరి ఉండొచ్చని భావిస్తున్నారు.

జిల్లాలో చేరికలు ఇలా..

యాజమాన్యం	ప్రవేశాలు
ప్రభుత్వ	2,482
ప్రైవేటు	13,988
కేజీబీవీ	947
ఆదర్శ	1074
సాంఘిక సంక్షేమం	339
గురుకులాలు	88
ఎంజేపీ	103

ఇంకా కొరతే..

జిల్లా వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని యాజమాన్యాల్లో 19,021 మంది ప్రవేశాలు పొందారు. గతేడాదిలో 20,903 మంది చేరారు. ఇంకా 1882 మంది విద్యార్థుల కొరత కనిపిస్తోంది. ప్రభుత్వ విద్యలో స్వల్ప వ్యత్యాసమే నెలకొంది. గతేడాది 2,636 మంది ఆశ్రయించగా.. ఈసారి 2,482 మంది చేరారు. కొందరు కళాశాలల్లో నమోదైనప్పటికీ ఆన్‌లైన్‌లోకి రాలేదని అధికారులు చెబుతున్నారు. సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైనందున ఇంకా వస్తారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడో విడత కౌన్సెలింగ్‌పై ఆశలు పెట్టుకున్నారు.

ప్రభుత్వ విద్యలో..

కూటమి వచ్చిన తర్వాత ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న వారికి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. గత ప్రభుత్వం నిలిపివేసిన ఈ పథకాన్ని పునరుద్ధరించింది. పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసింది. ఈ విద్యాసంవత్సరంలో ఏప్రిల్ నుంచే ప్రవేశాలు ప్రారంభించింది. నెల రోజుల పాటు బ్రిడ్జికోర్సు నిర్వహించింది. జాతీయ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మెటీరియల్‌ను అందజేసింది. పాఠశాల తరహాలోనే విద్యార్థి మిత్ర, తల్లికి వందనం పేరుతో కిట్లను అందజేశామని ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎస్.తవిటినాయుడు తెలిపారు. ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు గడువుందని చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES

BUSINESS OFFER
Mega Business opportunity seminar no qualification needed Part / Full time opportunity work online / off line Dt: 13th July 2025 Registration & Details 9494294593.

ASTROLOGY
శ్రీగాయత్రీ జ్యోతిష్యం, గతం 25 సం॥లు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జ్యోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

DRIVERS
4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont ఆంజనేయ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రై॥ లి॥ విజయనగరం Ph:6301413962.

SECURITY GUARDS
వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

JOBS
విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ 5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 5, టెలీకాలర్లు 5, ఆఫీస్ బాయ్ 1, కారు డ్రైవరు 1, అకౌంటెంట్ 1, వంట మనిషి కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు, మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

FACULTY/ TEACHERS
బొబ్బిలిలో డిగ్రీ కాలేజ్‌లో బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అర్హత, అనుభవం గల అభ్యర్థులు కావలెను. Ph: 9008133291.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

అయ్యో పాపం!

ఏడాదిలో అమ్మానాన్న దూరం

సత్యనారాయణ (పాతచిత్రం)

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మానాన్నల గారాల పట్టి ఆ బిడ్డ. అల్లారుముద్దుగా పెంచుకున్నారు. నీకే కష్టం రానివ్వం.. జీవితాంతం తోడుంటాం.. అంటూ ఆ చిన్నారికి భరోసానిచ్చారు. కొండంత ధైర్యంగా ఉన్న ఆ పసి హృదయాన్ని అమ్మ మరణవార్త ఏడాది కిందట బాధించింది. అమ్మానాన్నా.. అన్నీ నేనే నంటూ ఆ తండ్రి ఓదార్పుతో మనసు కుదుట పడుతున్న వేళ లారీ రూపంలో మృత్యువు అతన్నీ కబళించింది. తల్లిదండ్రులిద్దరూ దూరమై బిత్తరపోయిన ఆ పాపను చూసే వారి కన్నీరు ఆగడం లేదు. ఈ విషాదకర ఘటన బొబ్బిలి పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. సీఐ సతీష్ కుమార్ వివరాల ప్రకారం..

బలిజిపేట మండలం అరసాడ గ్రామానికి చెందిన వి.సత్యనారాయణ(37) బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లోని బెర్రి పరిశ్రమలో జేసీబీ ఆపరేటర్. బొబ్బిలిలో నివాసం ఉంటున్నారు. ఈయనకు పదేళ్ల కిందట నాగమణితో వివాహమైంది. తల్లిదండ్రులు సూర్యనారాయణ, మహాలక్ష్మితో పాటు తొమ్మిదేళ్ల కుమార్తె ఓషిని ఉంది. ఏడాది కిందట నాగమణి మృతిచెందడంతో పాప బాగోగులను అమ్మమ్మ చూస్తోంది. బుధవారం రాత్రి సత్యనారాయణ విధులకు వెళ్తుండగా లారీ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. దీంతో బాలిక ఒంటరైంది. సత్యనారాయణ సోదరుడు వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటస్వామి తెలిపారు.

కారు ఢీకొని ఇంటిపెద్ద దుర్మరణం

తవిటిరాజు (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్న ప్రమాదంలో గిరిజనుడు మృతిచెందిన ఘటన సీతంపేట మండలం కంబగూడ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై వై.అమ్మనరావు, స్థానికుల వివరాల ప్రకారం... చీడిమానుగూడ గ్రామానికి చెందిన ఎస్.తవిటిరాజు(51) ప్రభుత్వ పనులు చేయిస్తుండేవారు. గురువారం పి.పి.ఈతమానుగూడలో సిమెంటు కాలువ పనులు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మేస్త్రీలు, కూలీలకు భోజనాలు తీసుకొచ్చేందుకు ద్విచక్ర వాహనంపై సీతంపేట బయలుదేరారు. దారిలో కంబగూడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వాహనంతో పాటు పడిపోయారు. తలకు తీవ్రగాయం కావడంతో మృతిచెందారు. ఇతనికి భార్య సరోజని, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సరోజని హడ్డుబంగి ఎంపీటీసీ సభ్యురాలి(వైకాపా)గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వి.కళావతి సీతంపేట ఆసుపత్రికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చోరీ కేసులో 21 నెలల జైలు

డెంకాడ, న్యూస్‌టుడే: దొంగతనం కేసులో ఓ నిందితునికి 21 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసరావు గురువారం తీర్పు వెల్లడించారు. డెంకాడ ఎస్సై ఎ.సన్యాసినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. డెంకాడ మండలం అక్కివరం గ్రామానికి చెందిన నడిపల్లి రాజినాయుడు 2021 నవంబరు 21న తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చారు. ఈక్రమంలో ఇంట్లో బీరువాలోని రూ.1,03,000, ఏడు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని డెంకాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై పద్మావతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయగా.. విశాఖపట్నం ఎంవీపీ కాలనీ ప్రాంతానికి చెందిన ఎం.సూరిబాబుపై నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని ఎస్సై తెలిపారు.

46 కిలోల గంజాయి స్వాధీనం

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ట్యాంక్‌బండ్ రోడ్డులో 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం వివరాలను వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పడాల్‌పూటు గ్రామానికి చెందిన చందక శ్రీను, హుకుంపేట మండలం సిమిలిగుడ పంచాయతీకి చెందిన అన్నదమ్ములు చొంపి దివాకర్, సన్యాసిరావు, కల్యాణ్, డుంబ్రిగుడ మండలం కొర్రా గ్రామ వాసి టి.కిరణ్‌కుమార్, కాకినాడ జిల్లా శంఖవరం మండలం గౌరంపేట గ్రామానికి చెందిన పి.శివ, పరమలయ్యపేట గ్రామానికి చెందిన పి.కమలాకర్ ఒడిశా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా ఒకటో పట్టణ పోలీసులకు పట్టుబడ్డారు. కాకినాడకు చేర్చి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రణాళిక వేశారని ఎస్పీ చెప్పారు. పోలీసుల కంట పడకుండా హెచ్చరించేందుకు చందక శ్రీను ముందు ద్విచక్ర వాహనంపై బయలు దేరాడన్నారు. ఏడుగురినీ అదుపులోకి తీసుకున్నామని, సరకుతో పాటు ఆటో, బైక్, అయిదు చరవాణులు, రూ.8 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ చౌదరి, ఎస్సైలు సురేంద్ర నాయుడు, డి.రామ్ గణేష్‌ను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత అధికారి మృతి

బంగారు నాయుడు (పాతచిత్రం)

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ విశ్రాంత అధికారి దుర్మరణం చెందిన ఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. కామాక్షినగర్‌కు చెందిన ఎన్.బంగారునాయుడు(63) నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంటుగా పనిచేసి ఏడాది కిందట ఉద్యోగ విరమణ పొందారు. గురువారం రాత్రి వ్యక్తిగత పనిమీద ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లగా కలెక్టరేట్ సమీపంలో కర్రల లోడుతో వెళ్తున్న ఓ లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈక్రమంలో లారీ చక్రాలు తల మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. లారీ చోదకుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ సీఐ ఆర్‌వీఆర్‌కే.చౌదరి తెలిపారు.

ఫోన్ చేసి దొరికిపోయాడు!

విజయవాడ నేరవార్తలు: గవర్నర్‌పేటలో కార్మికులను హతమార్చి పారిపోయిన నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. హత్య చేసిన తర్వాత రైలులో సికింద్రాబాద్ పారిపోయాడు. అనంతరం తన మిత్రుడికి ఫోన్ చేయగా.. దాని ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయనగరానికి చెందిన వెంకటనారాయణతో పాటు కిషోర్, రాజు ఒకే గదిలో ఉండేవారు. గొడవల కారణంగా కిషోర్ ఇద్దరినీ చంపేశాడని పోలీసులు తేల్చారు.

బొబ్బిలిలో సమస్యలా.. ఫోన్ చేయండి

బొబ్బిలి మండలంలోని మీ గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదా, బోర్లు మరమ్మతులకు గురయ్యాయా, కాలువల్లో మురుగు తొలగించడం లేదా, దోమల బెడద ఎక్కువగా ఉందా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందా, శిథిల స్తంభాలు భయపెడుతున్నాయా?.. ఇప్పుడు మీ సమస్యల్ని నేరుగా బొబ్బిలి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా నిర్దేశించిన సమయంలో ఫోన్ చేయడమే. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

తేదీ: 18.07.2025 (శుక్రవారం) | ఫోన్ చేయాల్సిన నంబరు: 94910 35813 | సమయం: ఉదయం 10:30 గంటల నుంచి 11:30 మధ్య

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

25 నుంచి శ్రావణ మాసోత్సవాలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జులై 25 నుంచి ఆగస్టు 23 వరకు శ్రావణ మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. శ్రావణమాసంలో అయిదు శుక్రవారాలు ఆలయంలో మహాలక్ష్మి హోమం, విశేష కుంకుమార్చనలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుతామన్నారు. వివరాలకు 97041 99474 చరవాణి నంబర్‌కు సంప్రదించాలని దేవస్థానం ఈవో బి.శ్రీనివాస్ సూచించారు.

కనకమహాలక్ష్మి అమ్మవారు

37,500 ఎకరాలకు సాగునీరు

సాగునీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

సంతకవిటి, న్యూస్‌టుడే: నాగావళిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 37,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు అన్నారు. గురువారం ఆయన సంతకవిటి మండలం వద్ద నారాయణపురం కుడి ప్రధాన కాలువకు సాగునీరు విడుదల చేశారు. గత అయిదేళ్లలో వైకాపా సాగునీటి కాలువలను పట్టించుకోకపోవడంతో రైతులు పొలాలకు సాగునీరందక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3 కోట్లు మంజూరు చేయడంతో ఈ ఏడాది ఆనకట్ట పరిధిలోని కాలువలకు మరమ్మతు పనులు చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం జలవనరుల శాఖ ఎస్‌ఈ పి.సుధాకర్, ఏఈలు పుల్లా రామశివ, కొత్తకోట రాంబాబు, నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.కృష్ణారావు, వాసుదేవపట్నం సాగునీటి సంఘ అధ్యక్షుడు ఎం.రాజులనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

మాట్లాడుతున్న స్త్రీనిధి మేనేజర్ రమేష్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సర్వే నిర్వహించి, నివేదిక తయారు చేయాలని గజపతినగరం క్లస్టర్ స్త్రీనిధి మేనేజర్ రమేష్ కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం వీవోఏలు, గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేషన్, ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డు, వంటగ్యాస్, ఇతర సంక్షేమ పథకాలు పొందడానికి అవసరమైన గుర్తింపు కార్డులు లేనివారిని సర్వే ద్వారా గుర్తించాలన్నారు. సెప్టెంబరు 26లోగా నివేదిక ఇవ్వాలని కోరారు. అక్టోబరు 2న గ్రామసభలు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీఎం భాగ్యలక్ష్మి, సీసీలు కోటేశ్వరరావు, కేశవనాయుడు, రామలక్ష్మి పాల్గొన్నారు.

వసూలు రూ.లక్షల్లో.. బకాయి రూ.కోట్లల్లో

కాలువల నిర్వహణకు సమకూరని నిధులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల నుంచి పంట పొలాలకు నీరు వాడుకున్న రైతులు నీటి తీరువా చెల్లించాలి. కానీ సక్రమంగా కట్టకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. వాటి వసూలుకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.కోట్లు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఒక్కసారి కట్టాల్సి రావడంతో రైతులకు భారంగా మారింది.

బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బొబ్బిలి, బాడంగి, దత్తిరాజేరు, గజపతినగరం, మెంటాడ, రామభద్రపురం, తెర్లాం మండలాల్లో పాత, కొత్త బకాయిలు కలిపి రూ.4,32,80,400 ఉండగా, రూ.31,11,217 మాత్రమే వసూలు చేశారు. మరో రూ.4,0386,473 బకాయి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మే, జూన్ నెలల్లో వీఆర్వోలు గ్రామాలకు వెళ్లి రైతులను అడిగినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటల మదుపులకు సొమ్ము వెచ్చించాల్సి ఉండడంతో ఇప్పుడు కట్టలేరు. మళ్లీ పంట పండిన తర్వాతే చెల్లించే అవకాశం ఉంది.

పారాది కాలువ

వసూళ్ల తీరు ఇలా..

మైనరు ఇరిగేషన్ పరిధిలోని చెరువుల ద్వారా నీరు వినియోగించుకుంటున్న రైతులు ఎకరాకు రూ.100, సాగునీటి ప్రాజెక్టుల పరిధిలోని కాలువల ద్వారా వాడుకుంటున్న వారు ఎకరాకు రూ.200 నీటి తీరువా చెల్లించాల్సి ఉంటుంది. బొబ్బిలి నియోజకవర్గంలోని రామభద్రపురం, బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాలకు చెందిన పంట పొలాలకు పెద్దగెడ్డ, వెంగళరాయసాగర్, పారాది కాలువల ద్వారా నీరందుతోంది. వెంగళరాయసాగర్ ద్వారా బొబ్బిలి మండలానికి 6,178 ఎకరాలు, రామభద్రపురం మండలంలో పెద్దగెడ్డ ద్వారా 3,076 ఎకరాలు, రొంపల్లి ఆనకట్ట ద్వారా బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి మండలాల్లో 7,516 ఎకరాలకు నీరు అందుతుంది. మైనర్ ఇరిగేషన్ పరిధిలోని చెరువుల ద్వారా వచ్చే నీటితో 9,254 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. వసూలు చేసిన నీటి తీరువా సొమ్ము సాగునీటి సంఘాలు, ఇరిగేషన్, పంచాయతీలకు కేటాయిస్తారు. గత ప్రభుత్వంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు సైతం నిర్వహించలేదు. దీంతో కాలువల నిర్వహణ అటకెక్కింది. కూటమి ప్రభుత్వం రావడంతో ఎన్నికలు నిర్వహించారు. తీరువా వసూలైతే సాగునీటి కాలువల నిర్వహణకు వినియోగించనున్నారు.

చర్యలు తీసుకుంటాం

నీటి తీరువా వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం రైతులు పొలం పనుల్లో ఉన్నారు. ప్రతి మండలానికి లక్ష్యాలు విధించి, వీఆర్వోలు, ఆర్‌ఐలతో వసూలు చేయిస్తాం.

– రామ్మోహనరావు, ఆర్డీవో, బొబ్బిలి డివిజన్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

?: రామభద్రపురం మేజర్ పంచాయతీలో ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువలు పాడై వరద నీరు వీధుల్లోకి చేరుతోంది. - ఆర్.నూకంనాయుడు ❖ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. - ప్రణయ, ఏఈ. – రామభద్రపురం

?: బూర్లిపేట ప్రాథమిక పాఠశాల భవనం అసంపూర్తిగా ఉంది. -స్థానికులు ❖ పనులు పూర్తి చేసేలా గుత్తేదారుడిని ఆదేశిస్తాం. - భానుప్రకాష్, ఎంఈవో – గుర్ల

?: సుభద్రాపురం ప్రధాన రహదారిలో ముల్లుపేట మలుపు వద్ద కల్వర్టు పాడైంది. -స్థానికులు ❖ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -కె.మురళీ, రభ.శాఖ జేఈఈ – చీపురుపల్లి గ్రామీణం

సమస్యల పరిష్కారానికి చర్యలు

వైద్యవిభాగం, న్యూస్‌టుడే: పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని పలువురు ఆశాలు కోరారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి అధ్యక్షతన గురువారం ఆయా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి, డీపీహెచ్‌ఎన్‌వో జీవీ శాంతి, డీసీఎం బి.మహాలక్ష్మి పాల్గొన్నారు.

మలుపు మాటున ప్రమాదం..!

దత్తిరాజేరు మండలంలోని పోరాం, జక్కువ గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. పెదమానాపురం సంతతోట సమీపంలోని రోడ్డు మధ్య గుంత ఏర్పడి వర్షాలకు నీరు చేరింది. మలుపు ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత అయిదేళ్లుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనిపై ఆర్‌అండ్‌బీ జేఈ అజయ్ భార్గవ్ మాట్లాడుతూ పోరాం రోడ్డు అభివృద్ధికి రూ.1.80కోట్లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

పనులు పూర్తయ్యేదెప్పుడో?

ఎస్.సీతారాంపురం పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు పూర్తికాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైకాపా హయాంలో నిధుల విడుదలలో జాప్యం కారణంగా నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. రెండు కేంద్రాలను పంచాయతీ కార్యాలయంలో నడుపుతున్నారు. ఒకే గదిలో పాఠాలు, వంట చేస్తున్నామని కార్యకర్తలు చెప్పారు. భవనాల పూర్తికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సూర్యకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, రామభద్రపురం

రాళ్లు తేలి.. అధ్వానంగా మారి

ఇంగిలాపల్లి-గదబవలస, దత్తిరాజేరు-దత్తి, దత్తి-భోజరాజపురం, తాతయ్యవలస రహదారుల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయి. రూ.6 కోట్లతో వీటిని ప్రారంభించారు. ఆరు నెలల క్రితం రాళ్లు వేసిన గుత్తేదారు తర్వాత వదిలేశారు. దీంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. జారి పడుతున్నామని, టైర్లు పాడవుతున్నాయని వాపోయారు. దీనిపై పీఆర్ జేఈ రమా మాట్లాడుతూ త్వరలో బిల్లులు విడుదలవుతాయని, పనులు పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

వాహనం మూలకు.. చెత్త సేకరణ గాలికి

బొబ్బిలి మండలంలోని అలజంగి పంచాయతీలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా చెత్త సేకరణ గతంలో అందించిన ఆటో ఇది. కొన్ని రోజులు బాగానే పని చేసిన ఆటో తర్వాత మరమ్మతులకు గురవడంతో పరదా కప్పి ఓ మూలన పడేశారు. ఎండ, వానలకు తుప్పు పట్టి పనికిరాకుండా పోతోంది. చెత్త తరలించేందుకు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పరిశీలించి మరమ్మతులు చేస్తామని ఈవోపీఆర్డీ భాస్కరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ప్రహరీ లేక... పశువుల రాక

రాజాం మండలం బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రహరీ గోడ కూలడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. పశువులు, పందులు, కుక్కలు లోపలికి ప్రవేశిస్తున్నాయని, ఇబ్బందులకు గురవుతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుపానుకు గోడ కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి సిద్దేశ్వరి వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశామని తెలిపారు. - న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

నానో ఎరువులతో మంచి ఫలితాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పంటలకు నానో యూరియా, డీఏపీ, నత్రజని వంటి ద్రవ ఎరువులు వాడితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఏడీఏ శ్యామ్‌సుందర్ అన్నారు. పారాదిలో రైతులకు అవగాహన కల్పించారు. ఎకరాకు నానో యూరియా, డీఏపీ అర లీటరు చొప్పున పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయ సహాయకుడు నూకనాయుడు పాల్గొన్నారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ

సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవతో అందించనున్న ఆర్థిక సాయం అర్హులందరికీ అందేలా చూడాలని ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. గురువారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఆధార్ అనుసంధానం కానట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే పూర్తిచేయాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డుల జారీ వేగవంతం చేయాలన్నారు. తహసీల్దారు శ్రీను, ఏడీఏ శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

దేశ పటిష్ఠతలో న్యాయ వ్యవస్థ కీలకం

న్యాయవాదులను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: దేశ పటిష్ఠతలో న్యాయ వ్యవస్థ కీలకమని వక్తలు అన్నారు. గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మోహన మురళీకుమార్, లక్ష్మీ దీపావళికి రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసన్, ప్రవీణ్, కృష్ణమోహన్ సత్కరించారు. పేదలకు న్యాయం అందుబాటులో ఉండేలా కృషి చేయాలన్నారు.

తెదేపాలో చేరిక

బొబ్బిలి, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామానికి చెందిన పలువురు గురువారం రాత్రి కోటలో ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఎం.గౌరీశంకరరావు, పి.అప్పలరాజు, జి.శ్రీను, లక్ష్మి, ఎం.అప్పలరాజు, ఉమ, బొంతల కోటి శంకరరావు, కె.నాగమాస్వారు, ఆర్.నగేష్, కె.భాస్కర్, ఎస్.సతీష్, వై.నారాయణరావు, వై.శృతి, మస్తాన్, వి.వెంకటరావు, వార్డు సభ్యుడు సత్యారావు చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నేతలు ఎం.శంకరరావు, నల్ల కూర్మారావు, పల్లా చంద్రరావు, సోమినాయుడు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బేబీనాయన

కూటమితోనే ప్రజలకు మేలు

బాడంగి, రామభద్రపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మేలు చేకూరుతుందని బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు అన్నారు. గురువారం ఆనవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా అభివృద్ధి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు తెంటు రవిబాబు, మాజీ ఎంపీపీ శ్రీనాథ, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ❖ రామభద్రపురం మేజర్ పంచాయతీలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు కరణం భాస్కరరావు, సర్పంచి ఈశ్వరరావు, తెదేపా నాయకులు సీహెచ్. చిన్నమ్మతల్లి తదితరులు కార్యక్రమం నిర్వహించారు.

ఆనవరంలో కరపత్రాలు అందిస్తున్న బుడా ఛైర్మన్ లక్ష్మునాయుడు

నేడు నటుడు సుమన్ రాక

బొబ్బిలి, న్యూస్‌టుడే: పోలీసు శాఖ ఆధ్వర్యంలో బొబ్బిలిలో శుక్రవారం నిర్వహించనున్న 'సంకల్పం' కార్యక్రమానికి నటుడు సుమన్ హాజరుకానున్నట్లు సీఐ సతీష్ కుమార్ గురువారం తెలిపారు. డీఐజీ గోపీనాథ్ జట్టీ, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే బేబినాయన హాజరవుతారన్నారు. టీబీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఫీడర్ మరమ్మతు పనులు చేపడుతున్నందున శుక్రవారం కొనూరు, నాగళ్లవలస 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఏఈఈ పి.శ్రీనాథరావు తెలిపారు. చీపురుపల్లి, గుర్ల, గరివిడి మండలాల్లోని కొనూరు, శివరాం, దుమ్మెద, దేవాడ, నడిపేనపేట, అర్జునపురం, తొండ్రంగి, దువ్వాం, శేరిపేట, నాగళ్లవలస, పర్ల గ్రామాలకు ఉదయం 8గంటల 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ❖ దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి 33 కేవీ ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్తు లైన్లు మరమ్మతులు చేస్తున్నట్లు ఏఈ ఆదిత్య తెలిపారు. గజపతినగరం ఫీడర్ నుంచి ప్రత్యామ్నాయంగా సరఫరా చేస్తామని, ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటే వినియోగదారులు సహకరించాలన్నారు.

మద్యం సీసాలు ధ్వంసం

రాజాం, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.5,500 విలువైన మద్యం సీసాలను స్థానిక పోలీసు స్టేషనులో గురువారం ధ్వంసం చేసినట్లు రాజాం సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించినా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఏఈఎస్ శ్రీరంగం దొర హెచ్చరించారు. నాటుసారా, మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారమివ్వాలని కోరారు.

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటైన ఐఐటీ, నీట్ సమూహాల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఎ.రాణిశ్రీ గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు విద్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ చేసుకోవాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు 2025-26 ఏడాదికి రెన్యువల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ పీవీ కృష్ణాజీ గురువారం తెలిపారు. ఈ నెల 19 సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులను ఆయా కళాశాలల్లో సమర్పించాలన్నారు.

విజయపథంతో ముందుకు సాగాలి

మెంటాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఈ ఏడాది నుంచి కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో అమలు చేస్తున్న విజయపథం కార్యక్రమం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని జీసీడీవో పి.మాలతి అన్నారు. గురువారం ఆమె మెంటాడ కేజీబీవీని సందర్శించారు. బోధన, భోజనాలు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఏరోజు బోధించిన పాఠ్యాంశాలను అదే రోజు విద్యార్థులతో చదివించి, రాయించాలని, మరునాడు పరీక్ష పెట్టాలన్నారు.

మహిళా సంఘాలు కీలకం

రేగిడి, న్యూస్‌టుడే: గ్రామాలాభివృద్ధిలో మహిళా సంఘాలు కీలకంగా మారాలని ఏపీఎం గోవిందరావు కోరారు. గ్రామాభివృద్ధి సాధన ప్రణాళిక 2025-26పై మండల కేంద్రంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, సీఎఫ్‌లకు ఒకరోజు శిక్షణ గురువారం నిర్వహించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గజపతినగరం గ్రోమోర్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

గజపతినగరం, న్యూస్‌టుడే: దాడుల సమయంలో దుకాణాలు మూసేసిన యజమానులకు నోటీసులు ఇవ్వాలని విజిలెన్స్ అధికారులు ఏడీఏ నిర్మల జ్యోతిని ఆదేశించారు. గురువారం గజపతినగరం, మెంటాడ మండలాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్సు అధికారులు దాడులు చేశారు. చల్లపేటలో తనిఖీలు చేసి వస్తుండగా విషయం తెలుసుకున్న పలు దుకాణాల యజమానులు మూసివేశారని, సరికాదన్నారు. గజపతినగరంలోని గ్రోమోర్ దుకాణంలో దస్త్రాలు, నిల్వలు పరిశీలించారు. విజిలెన్సు సీఐ అప్పలనాయుడు, పలాస వ్యవసాయ సహాయ సంచాలకుడు రామారావు, ఏవో కిరణ్‌కుమార్, ఏడీఏ కార్యాలయ ఏవో లోకేష్, ఏఈవోలు మస్తాన్, వినయ్ పాల్గొన్నారు.

మెరుగైన బోధనకు చేతి పుస్తకాలు

తెర్లాం, న్యూస్‌టుడే: విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులకు చేతి పుస్తకాలు ఉపయోగపడతాయని ఎంఈవో జి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు చేతి పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. ఆయనతో ఎంఈవో-2 ఆర్.పాపారావు, ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కెల్ల సొసైటీ చైర్మన్‌గా విమలారాణి

గుర్ల, న్యూస్‌టుడే: కెల్ల సొసైటీ ఛైర్మన్‌గా విమలారాణి నియామకమైనట్లు అధికారులు చెప్పారు. గురువారం నియామక పత్రాన్ని సొసైటీ సీఈవో శ్రీను ఆమెకు అందించారు. ఈమె దివంగత తెదేపా సీనియర్ నేత సాంబరాజు కుమార్తె. ప్రస్తుతం ఐటీడీపీ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు.

లకు అందిస్తామని వారు తెలిపారు.

నియామకం

బాడంగి, న్యూస్‌టుడే: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మండలంలోని పాల్తేరు పోస్టుమాస్టర్ రొంపల్లి హేమలత ఎన్నికయ్యారు. ఈ నెల 13, 14 తేదీల్లో నంద్యాలలో జరిగిన యూనియన్ 14వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభల్లో ఆమెను ఎన్నుకున్నారు.

పంచాయతీల నిధులపై ఆడిట్

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలంలోని 34 పంచాయతీలకు 2024-25 ఏడాదిలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, ఖర్చులపై అధికారులు దస్త్రాలను తనిఖీ చేస్తున్నారు. ఆడిటర్స్ కవిత, భాగ్యలక్ష్మి, నీలాలోహిత్ మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగిస్తున్నారా? లేదా? పరిశీలించారు. నివేదిక జిల్లా అధికారులకు అందిస్తామని వారు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బొబ్బిలి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప ఖజానాధికారి పి.వి. పద్మనాభం, హుడా కమిటీ అధ్యక్షుడు రఫీ, జామియా మసీదు కమిటీ అధ్యక్షులు భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు పుర అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు.

ఉపాధి పనుల పరిశీలన

బాడంగి, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ పనులను గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. లక్ష్మీపురం, పెద్దపల్లి గ్రామ పంచాయతీలో ఫారంపాండ్లు, పశువుల శాలలు, సీసీరోడ్లు, డ్రైన్స్ తదితరాలను నాణ్యతగా నిర్మించాలన్నారు. కేంద్ర బృందం సభ్యులు నాతూసింగ్, సునీల్ బంటా, డ్వామా డి.బి.టి ఆసీఫ్ (విజయనగరం), బీవీవీ మూర్తి డీపీఎం డీఆర్‌డీఏ, కె.సాయిరాం ఏపీవో, ఏవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో పనులు పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు, అధికారులు

యూరియా కోసం ఆందోళన వద్దు

తెర్లాం, న్యూస్‌టుడే: రైతులు ఎరువు కోసం ఆందోళన చెందవద్దని, అన్ని రైతు సేవాకేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం వెలగవలస, ఆమిటి తదితర ఆర్‌ఎస్కేల్లో యూరియా పంపిణీ చేశారు. మండలంలో 150 టన్నుల యూరియా ఉందని, 30 టన్నులు పంపిణీ చేశామన్నారు. మరో 80 టన్నుల యూరియా, 80 టన్నుల డీఏపీ వస్తుందన్నారు. ❖ దత్తిరాజేరు: ఎరువులు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వైకాపాకు చెందిన జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎం. అప్పలనాయుడు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేసేది లేక దళారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, ఉప ఎంపీపీ బి.అప్పలనాయుడు, ఫణీంద్రుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

గుర్ల, న్యూస్‌టుడే: కెల్ల ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన పలువురు ఉపాధ్యాయుల్ని ప్రధానోపాధ్యాయిని లీలాకుమారి సత్కరించారు. వారి సేవలను కొనియాడారు.

పీఏసీఎస్ పర్సన్ కమిటీ బాధ్యతల స్వీకరణ

సంతకం చేస్తున్న ముసలినాయుడు

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి ప్రభుత్వం నియమించిన నాన్ అఫీషియల్ కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. ఛైర్మన్‌గా గొర్లె ముసలినాయుడు, కమిటీ సభ్యులుగా రెడ్డి ఆదినారాయణ, మణిపూరి రామచంద్రుడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ గతంలో మెంటాడ పీఏసీఎస్ అధ్యక్షునిగా చేసిన అనుభవంతో కమిటీ సభ్యులతో కలిసి సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండేళ్లకు ఒకరు చొప్పున ఛైర్మన్ బాధ్యతలు తీసుకుంటామన్నారు. నాయకులు జి.అన్నవరం, ఆర్.రవిశంకర్, ఆర్.గౌరీశంకర్, ఆర్.రాజగోపాల్, పి.వెంకటరమణ, పీఏసీఎస్ సీఈవో వి.ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన బీఎల్వోల శిక్షణ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన బీఎల్వోలకు జులై 9 నుంచి నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. విధులు, బాధ్యతలపై మండలాల వారీగా అవగాహన కల్పించారు. చివరి రోజు గుర్ల మండలానికి చెందిన బీఎల్వోలకు తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో చీపురుపల్లి తహసీల్దార్ డి.ధర్మరాజు, ఉప తహసీల్దార్లు ఎం.హర్షవర్ధిని, వి.నారాయణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్వోలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రైతులకు మెరుగైన సేవలు అందించండి

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ నిర్మల జ్యోతి

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని 19 సచివాలయాల పరిధిలోని రైతులకు మెరుగైన సేవలు అందించాలని గజపతినగరం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి అన్నారు. గురువారం ఇక్కడి రైతు సేవా కేంద్రంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కో సచివాలయం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకానికి ఎంతమంది అర్హులున్నారో వివరాలు తెలుసుకున్నారు. ఖరీఫ్‌నకు ఎంత ఎరువు అవసరం, కౌలురైతుల సంఖ్య తెలుసుకున్నారు. ఏవో గోకుల్ కృష్ణ, ఏఏలు, హెచ్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

రైతుబజార్లలో ధరలు (కిలో రూ.లో) ★ వంకాయలు: (తెల్లవి) 44, (రవివంగ) 35, (నల్లవి) 35 ★ టమాట: (దేశవాళీ) 32 ★ బెండ: 28 ★ కాకర: 30 ★ బీర: 30 ★ క్యాబేజీ: 28 ★ పొడవు చిక్కుడు: 25 ★ బరబాటీ: 30 ★ క్యారెట్: 44 ★ దొండ: 36 ★ బీట్‌రూట్: 36 ★ ఉల్లి: 23 ★ బంగాళదుంపలు: 20 ★ గోరుచిక్కుడు: 45 ★ క్యాప్సికం: 98 ★ పొటల్స్: 45 ★ బీన్స్: 90 ★ ఆగాకర: (హైబ్రిడ్) 90 ★ పందిరి చిక్కుడు: 60 – న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈవారం

★ ఎన్సీఎస్: 3 బీహెచ్‌కే, ఏమాయ చేశావె ★ శ్రీకృష్ణ : డి 100, జూరాసిక్ వరల్డ్ రీబర్త్ ★ లీలామహల్: కుబేర ★ రంజని స్క్రీన్-1 జూనియర్ ★ శివరంజని స్క్రీన్-2: కొత్తపల్లిలో ఒకప్పుడు ★ హిమగిరి: కొత్తపల్లిలో ఒకప్పుడు ★ సప్తగిరి: ఏమాయ చేశావె, ఓ భామా.. అయ్యో రామ –న్యూస్‌టుడే, కంటోన్మెంట్

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

10 వేల పుస్తకాల పంపిణీ

విజయనగరం గ్రామీణం: విజయనగరం పువ్వాడ ఆంజనేయులు, భాస్కరరావు స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పది వేల పుస్తకాల పంపిణీ చేస్తున్నట్లు ఛైర్మన్ పువ్వాడ శ్రీహరి, విద్యాసాగర్ చెప్పారు. గురువారం విజయనగరం జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు అందించామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం -80089 02900
విజయనగరం గ్రామీణం -80085 74317
ఎస్.కోట -80085 74326
భోగాపురం -70959 54646

? ఎస్.కోట రామ్‌నగర్ ప్రాంతంలో పిడుగు పడి వీధి దీపాలు కాలిపోయాయి. - **స్థానికులు, రామ్‌నగర్** ● వీధి దీపాలు వేయిస్తాం **-అనురాధ, ఈవో, శృంగవరపుకోట** –న్యూస్‌టుడే, శృంగవరపుకోట

? అంబేడ్కర్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - **మనోహర్, ఉమారాణి, స్థానికులు** ● దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటాం. - **ప్రవంతి ఏఈ, నగర పాలక సంస్థ** - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

? జమ్ము మాదిరికాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ● సిబ్బందితో బాగుచేయిస్తాం. - **పి.నల్లనయ్య, కమిషనరు** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

దీపాలు వెలిగాయ్

విజయనగరం పట్టణం: దక్షిణ వీధి, పైడిమాంబ కాలనీ-1, కణ్వనగర్, పద్మావతినగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ఏఈ ప్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

విద్యుత్తు స్తంభం మార్పు

వేపాడ: మండలంలోని నల్లబిల్లి ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్తు స్తంభాన్ని మార్చాలని 'మేమున్నాం.. మీకు తోడుగా'కు గ్రామస్థులు వినతిని ప్రచురించగా.. విద్యుత్తు ఏఈ సూరిబాబు స్పందించారు. గురువారం సిబ్బందిని పంపించి కొత్త స్తంభం వేయించారు.

ఉచిత శిక్షణ.. ఆర్థిక స్వావలంబన

● టైలరింగుపై మహిళల ఆసక్తి
● నగరంలో రెండు చోట్ల తర్ఫీదు

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా జీవనోపాధులను మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ అందిస్తోంది. తొలుత సచివాలయాల ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు. విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో పెద్దఎత్తున స్పందన రావడంతో మార్కెట్ కమిటీ, ఇండోర్ స్టేడియం ప్రాంతాల్లో ఉచితంగా తర్ఫీదు ఇస్తున్నారు. కర్ణ ఏజెన్సీ ఆధ్వర్యంలో బేసిక్ సూయింగ్ మెషిన్ ఆపరేటర్ కోర్సు అందిస్తున్నారు.

శిక్షణ తీసుకుంటున్న మహిళలు

40 మంది చొప్పున..

బ్యాచ్‌కు 40 మంది చొప్పున ఎంపిక చేస్తారు. మూడు నెలల పాటు కోర్సు కొనసాగుతుంది. యంత్రం వాడకం నుంచి అన్నిరకాల దుస్తులను కుట్టే వరకు నేర్పిస్తారు. రోజూ బయోమెట్రిక్ హాజరు ఉంటుంది. 75 శాతం హాజరు ఉంటే ఉచితంగా కుట్టు యంత్రం అందిస్తారు. బీసీ కార్పొరేషన్, నగరపాలిక అధికారులు పర్యవేక్షిస్తారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నాలుగు ప్రాంతాల చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు ఏజెన్సీ జిల్లా కోఆర్డినేటర్ టి.కృష్ణవేణి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.

మెలకువలు తెలుసుకున్నా..

శిక్షణలో మెలకువలు తెలుసుకుంటున్నా. తర్ఫీదు పూర్తయ్యాక ఉచితంగా యంత్రం ఇస్తామని చెప్పారు. దీంతో ఉపాధి లభించేందుకు అవకాశం ఉంటుంది. నా కాళ్లపై ఆధారపడి కుటుంబాన్ని పోషించగలను.
- ఎస్.అరుణ, ఆశపు వీధి, విజయనగరం

స్వయం ఉపాధి..

శిక్షణకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. ఇంటి పనులు చేసుకుంటూనే తరగతులకు వెళ్తున్నా. స్వయం ఉపాధి దొరికినట్లయింది. ఇప్పుడు సొంతంగానే కుడుతున్నా.
- అల్లి శాంతమ్మ, రాజవీధి, గాజులరేగ

ఉపయోగకరంగా ఉంది..

మెప్మా ఆర్పీ ద్వారా విషయం తెలుసుకుని దరఖాస్తు చేశా. మా కేంద్రంలో అన్నిరకాల సౌకర్యాలున్నాయి. పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని భావిస్తున్నా.
- అల్లాడ భారతి, గేదెలవీధి, కొత్తాగ్రహారం

అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షల వెల్లువ

విజయనగరం అర్బన్, కొత్తవలస, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, విజయనగరం అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఇమంది సుధీర్ పాల్గొన్నారు. జనసేన నాయకుడు అవనాపు విక్రమ్, అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు కాళ్ల గౌరీశంకర్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ ఈసీ సభ్యుడు డా.జీఎస్ నాయుడు, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఆయన్ను కలిశారు. ★ అశోక్‌ను జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించినట్లు కొత్తవలసకు చెందిన జిల్లా అధ్యక్షుడు చెరుకూరి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజును శాలువాతో సత్కరించామన్నారు.

అశోక్‌తో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు

పీ-4 సర్వే పూర్తికి చర్యలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించిన పీ-4 సర్వేను త్వరగతిన పూర్తి చేయాలని కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. టీపీఆర్వో సింహాచలం, సీఎంఎం సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం.. ప్రమాదకరం

ఎస్.కోట తహసీల్దారు కార్యాలయంలో హెచ్‌డీటీ, కంప్యూటర్ ఆపరేటర్ ఉండే గదిలో పైకప్పు దూలం ఒకటి బుధవారం సాయంత్రం విరిగిపోయింది. మరో దూలం బీటలు వారింది. ప్రధాన భవనానికి పలుసార్లు మరమ్మతులు చేయడంతో కొంత మెరుగ్గా ఉన్నా అధ్వాన్నంగా మారిపోతోంది. హెచ్‌డీటీ, కంప్యూటర్ ఆపరేటర్, ఏఎస్‌ఓ ఉండే భవనం మరమ్మతులకు గురైంది. కంప్యూటర్ ఆపరేటర్ సీటును పక్కనే ఉన్న ఎన్జీవో హోంకు తరలించారు. ఈ విషయమై తహసీల్దారు డి.శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. కార్యాలయం శిథిలావస్థలో ఉందని జిల్లా కలెక్టరుకు నివేదిక పంపుతామన్నారు.
–న్యూస్‌టుడే, శృంగవరపుకోట

రక్షణ గోడ నిర్మించరూ....!

వేపాడ మండలంలోని బక్కునాయుడుపేట ఆదర్శ కళాశాల రక్షణ గోడ లేకపోవడంతో ఆకతాయిలతో ఇబ్బంది తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో మూడు వైపులా ప్రహరీ నిర్మించి వదిలేశారు. కళాశాల ప్రవేశ ద్వారం వద్ద రక్షణ గోడ లేకపోవడంతో ఆవరణ చుట్టూ వేసిన మొక్కలను పశువులు నాశనం చేస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ జిల్లా కలెక్టరుకు నివేదించినట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్షా జేఈ వచ్చి రూ.2 లక్షల అంచనాలతో ప్రతిపాదనలు తయారు చేశారని, నిధుల మంజూరుకు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. -న్యూస్‌టుడే, వేపాడ

ఎంఆర్‌హెచ్ రైతుబజారు రింగురోడ్డుకు తరలింపు

ధర్నా చేస్తున్న పట్టణ పౌర సంక్షేమ సంఘ సభ్యులు, రైతులు

విజయనగరం వ్యవసాయవిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఎంఆర్‌హెచ్ రైతుబజారును రింగురోడ్డుకు తరలించనున్నట్లు మార్కెటింగ్‌శాఖ ఏడీ రవికిరణ్ తెలిపారు. ఎంఆర్‌హెచ్ స్థలాన్ని పూసపాటి రాజులకు అప్పగించనున్న నేపథ్యంలో రైతులంతా అక్కడ స్టాళ్లు ఏర్పాటు చేసుకునేలా చూస్తామన్నారు. దుకాణాల నుంచి రైతులను ఖాళీ చేయించి, వారిని రోడ్డు పాలు చేయవద్దని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు రెడ్డి శంకరరావు కోరారు. ఎంఆర్‌హెచ్ రైతుబజారు వద్ద పలువురు దుకాణదారులతో కలిసి ధర్నా చేపట్టారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, సీఐటీయూ నగర కార్యదర్శి బంగారం తదితరులు పాల్గొన్నారు.

మోహన్ మాస్టారు సేవలు స్ఫూర్తిదాయకం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సాహిత్యరంగానికి మోహన్ మాస్టారు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, చిరస్మరణీయమని రచయిత సుభాషిణి పేర్కొన్నారు. ఉడాకాలనీలోని మోహన్ స్మారక గ్రంథాలయంలో గురువారం మాస్టారు జయంతి కార్యక్రమం జరిగింది. నరసింహం ఫౌండేషన్, సరోజినీ మహిళా మండలి ఆధ్వర్యంలో పలువురు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వార్డెన్ పూర్వపు గవర్నర్ కొత్తలి ఎర్రినాయుడు, రచయిత్రి సుభాషిణిని సత్కరించారు.

మోహన్ మాస్టారు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

సమస్యల పరిష్కారానికి చర్యలు

వైద్యవిభాగం, న్యూస్‌టుడే: పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని పలువురు ఆశాలు కోరారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి అధ్యక్షతన గురువారం పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి, డీపీహెచ్‌ఎన్‌వో జీవీ శాంతి, డీసీఎం బి.మహాలక్ష్మి పాల్గొన్నారు. ● లైంగిక దాడులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన అవగాహన కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ కె.పద్మలీల సూచనలు చేశారు.

సీఎం సహాయనిధి అందజేత

నెల్లిమర్ల: నెల్లిమర్ల 15వ వార్డుకు చెందిన ధర్మాన అప్పారావుకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,52,000 చెక్కును తెదేపా మండల అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ గురువారం అందజేశారు. కౌన్సిలర్ కల్యాణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

జామి: జామి పంచాయతీలో గురువారం 'నమస్తే' కార్యక్రమంలో సర్పంచి చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచి అల్లు పద్మలు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈవో ప్రసాద్, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కేల్లో అర్హుల జాబితా

కొత్తవలస: అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి అర్హుల జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ఉంచామని కొత్తవలస ఏడీఏ బి.భానులత తెలిపారు. జాబితాలో లేనివారు మీసేవ కేంద్రాలు, సచివాలయాల్లో ఆధార్ సీడింగ్ చేయించుకోవాలని, అయిదు మండలాల్లో 600 మంది పేర్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ఎలక్ట్రికల్ దుకాణంలో అగ్నిప్రమాదం

కొత్తవలస: పట్టణంలోని విజయనగరం రోడ్డులో విద్యుత్తు ఉపకరణాల దుకాణంలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి సుమారు రూ.25 వేల విలువచేసే ఆస్తి నష్టం కలిగిందని అగ్నిమాపక అధికారి అశోక్‌కుమార్ గురువారం తెలిపారు.

భీమసింగి సుగర్స్ ఎండీకి మాతృవియోగం

జామి: భీమసింగి సుగర్స్ ఎండీ వేమలి సన్యాసినాయుడు తల్లి వేమలి ఆదినారాయణమ్మ (75) గుండెపోటుతో గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈమె భర్త అప్పలనాయుడు తెదేపా సీనియర్ నాయకుడు. ఈమె మృతికి సంతాపం తెలిపి, సుగర్స్ ఎండీని పరామర్శించారు.

బాధితులకు ఎమ్మెల్సీ పరామర్శ

నెల్లిమర్ల: మొయిద నారాయణపట్నంలో జనసేన మండల నాయకుడు దౌర్జన్యంగా సామంతుల రమణపై దాడికి దిగడంతో గాయపడిన బాధితులను ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు గురువారం పరామర్శించారు. సమస్యలుంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. యడ్ల కృష్ణ, మీసాల అప్పారావు, డి.లక్ష్మణరావు, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం'

డెంకాడ: హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా గురువారం చింతలవలస, బొడ్డవలస, జొన్నాడ, మోదవలస గ్రామాల్లో ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విజయనగరం పట్టణం, గ్రామీణం, లక్కవరపుకోట: నిర్వహణ పనుల నేపథ్యంలో **విజయనగరం**లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, **మండలం**లో ఉదయం 7 నుంచి ఒంటి గంట వరకు, **ఎల్.కోట** 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల వల్ల శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ త్రినాథరావు, ఇంజినీరింగు అధికారి చప్ప సూరిబాబు తెలిపారు.

వినియోగించుకుంటే అదనపు ఆదాయమే

రైతులకు ఉచితంగా కంది విత్తనాలు

కంది విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏడీఏ భానులత

కొత్తవలస, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వరి సాగుచేసే అన్నదాతలు అదనపు ఆదాయం పొందేందుకు పొలంగట్ల చుట్టూ కంది పంట సాగుచేసుకోవడానికి వీలుగా విత్తనాలను వ్యవసాయశాఖ ఉచితంగా అందజేస్తోంది. జాతీయ ఆహార భద్రత మిషన్(ఎన్ఎఫ్ఎస్ఎం)లో భాగంగా వీటిని సమకూర్చుతున్నారు. కొత్తవలస వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో మొత్తం 1560 కిలోలు పంపిణీ చేస్తున్నారు. ఇందులో ఎల్ఆర్‌జీ 105 రకం 520 కిలోలు, ఎల్ఆర్‌జీ 52 రకం 260 కిలోలు ఇస్తున్నారు. వీటిని మినీ కిట్ల రూపంలో సరఫరా చేస్తున్నారు. ఒక్కో దానిలో నాలుగు కిలోలు ఉండటంతో నలుగురు రైతులకు కలిపి ఒక కిట్ అందిస్తున్నారు. నియోజకవర్గానికి మొత్తం 1040 కిట్లు వచ్చాయని ఏడీఏ బి.భానులత తెలిపారు. ఈ విత్తనాలను వరి వేసిన పొలం గట్లపై నాటుకుంటే పంటకు రక్షణగా ఉండటమే కాకుండా రైతుకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుతుందని చెప్పారు. మండల వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో వీటిని రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

మండలాల వారీగా కేటాయించిన మినీ కిట్లు...

మండలం	ఎల్ఆర్‌జీ 105	ఎల్ఆర్‌జీ 52
కొత్తవలస	--	30
జామి	40	40
ఎల్.కోట	40	50
వేపాడ	30	--
ఎస్.కోట	20	140
మొత్తం	130	260

సమష్టిగా ముందుకెళ్లాలి

నేరవార్తా విభాగం: జిల్లాలో బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్‌ను నగరంలోని పోలీసు కార్యాలయంలో గురువారం పలువురు అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమష్టిగా, సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డీఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, జి.భవ్యారెడ్డి, రాఘవులు, ఆర్.గోవిందరావు, ఎం.వీరకుమార్, వై.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ వకుల్ జిందాల్‌ను సత్కరిస్తున్న పోలీసు అధికారులు

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి

డెంకాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంచాలని డీఈవో యు.మాణిక్యం నాయుడు ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని అక్కివరం జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులు పరిశీలించి.. విద్యార్థులతో మాట్లాడి విద్యాప్రమాణాల స్థాయిని తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఇస్తున్న రాగిజావను పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో మాణిక్యంనాయుడు

ఉపాధ్యాయుడికి ఉద్యోగ విరమణ సత్కారం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస-డాబాలు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు మజ్జి నాగభూషణరావు, రమణమ్మ దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సన్మానించి వీడ్కోలు పలికారు. స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాలులో బుధవారం రాత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు. కొత్తవలస, లక్కవరపుకోట మండలాల ఎంఈవోలు జి.శ్రీదేవి, కూర్మరావు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పీఆర్టీయూ జిల్లా నాయకులు వి.రవీంద్రనాయుడు, డి.శ్రీనివాసరావు, ఎ.రాంబాబు, మండల నాయకులు సీహెచ్.ఈశ్వర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నాగభూషణరావు దంపతుల్ని సన్మానిస్తున్న ఎంఈవోలు

శ్మశానానికి స్థలం కేటాయించండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : మండలంలో కొండమల్లిపూడి, రామన్నపాలెం గ్రామాల్లో శాశ్వత శ్మశానాలకు స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం ఉదయం తహసీల్దారు డి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. సీపీఎం జిల్లా నాయకులు గాడి అప్పారావు, సీహెచ్ ముత్యాలు ఆధ్వర్యంలో కొండమల్లిపూడి గిరిజనులు, రామన్నపాలెం దళితులు శ్మశానం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్మశానాలకు స్థలం కేటాయించకపోతే ఆందోళనకు దిగుతామన్నారు. దీనిపై తహసీల్దారు మాట్లాడుతూ స్వయంగా వచ్చి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

పునాది తీస్తున్న వ్యక్తిపై దాడి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని చినబత్తివలసలో పునాది పనుల్లో ఉన్న ఓ వ్యక్తిపై కుటుంబ సభ్యులే దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాలు మేరకు.. గురువారం ఉదయం గ్రామానికి చెందిన గొంప నరసయ్య తన ఇంటి పునాది పనులు చేపట్టారు. ఈ సమయంలో నరసయ్యపై అతని తమ్ముడు, కుమారుడు రాము దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. నరసయ్య కొడుకు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని గంటస్తంభం, మార్కెట్ ప్రాంతాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఓ దుకాణంలో సుమారు రూ.12 లక్షల విలువైన ఎరువుల నిల్వ ప్రదేశంలో ప్రమాణాలు పాటించకపోవడంతో అమ్మకాలు రద్దు చేసినట్లు ఆదేశించారు. విజిలెన్సు సీఐ టి.అప్పలనాయుడు, ఏడీఏ ఎం.రామారావు, ఏవో ఎ.శ్రీనివాస్, ఏఈవోలు పి.కుర్మారారావు, సుధాకర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

స్మార్ట్ మీటర్లను విరమించుకోవాలి: సీపీఎం

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండు చేశారు. గురువారం నగరంలోని ఎల్బీజీ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. కేంద్రం ఒత్తిడితో గత వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రద్దు చేయాలన్నారు.

రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస, నెల్లిమర్ల, భోగాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక చీపురువలసలో రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చెప్పారు. ఈ గ్రామంలో గురువారం ఆమె పర్యటించి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదార్లను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతులిచ్చారు. నాయకులు కోళ్ల వెంకటరమణ, గొరపల్లి రాము, సూరిబాబు, బి.రమేష్, ఎం.సీతారామపాత్రుడు, లెంక శ్రీను, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ● గ్రామాల్లో కూటమి ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి సాధ్యమని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ పేర్కొన్నారు. గురువారం గరికిపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సంక్షేమ పథకాలు వివరించారు. జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కాళ్ల రాజశేఖర్, చింతపల్లి సత్యనారాయణ, శ్రీను, నల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ● భోగాపురం మండలంలో పోలిపల్లిలో ఇంటింటికీ తెదేపా మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ వెళ్లి.. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కర్రోతు రామునాయుడు, మామిడి శ్రీనివాసరావు, కర్రోతు అప్పలరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న బంగార్రాజు, రవిశేఖర్

పారిశుద్ధ్య నిర్వహణపై సీఈవో ఆరా

కొత్తవలస, న్యూస్‌టుడే: చింతలపాలెంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ ఆరా తీశారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ఈ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై 33 శాతం ప్రజలు మాత్రమే సంతృప్తి వ్యక్తం చేయడంతో గురువారం ఉదయం గ్రామాన్ని సందర్శించారు. వీధుల్లో తిరిగి పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. మహిళలతో మాట్లాడారు. గ్రామంలోని పరిస్థితిని స్వయంగా చూసిన సీఈవో సంతృప్తి చెందారు. సర్పంచి ఎం.సీతారామపాత్రుడు (నవీన్)తో మాట్లాడారు.

మహిళలతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

జిందాల్ రైతులకు న్యాయం చేయాలి

కలెక్టర్ అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాబ్జీ

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జిందాల్ కర్మాగారం కోసం భూములిచ్చి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. గురువారం కలెక్టర్ అంబేడ్కర్‌ను కలిసి, వినతిపత్రాన్ని అందించారు. కిల్తంపాలెం, చినకుండేపల్లి, ముషిడిపల్లి, మూలబొడ్డవర, చీడిపాలెం, పెదఖండేపల్లి గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నానని చెప్పారు. పది అంశాలతో కూడిన వివరాలను కలెక్టర్‌కు అందజేశానన్నారు. కాండ్రేగుల ప్రసాద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

భళా భవానీ

విజయనగరం అర్బన్, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: జిల్లా క్రీడాకారిణి, వెయిట్ లిఫ్టర్ రెడ్డి భవానీని అశోక్ గజపతిరాజు అభినందించారు. ఇటీవల జరిగిన ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు స్వర్ణాలు గెలిచిన ఆమె గురువారం గజపతిరాజును కలవగా.. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరారు. ఆమెకు ఆర్థిక సాయం చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ జిల్లా అధికారులను కోరారు.

క్రీడాకారిణిని అభినందిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు

సమస్యల పరిష్కారానికి నిరసన దీక్ష

ఎల్.కోటలో దీక్ష చేపట్టిన పారిశుద్ధ్య కార్మికులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎల్.కోట ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గురువారం నిరసన దీక్షలు ప్రారంభించారు. సిటు మండల అధ్యక్షుడు తరిణి వెంకటరమణ, వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి అప్పారావు ఆధ్వర్యంలో ఈ దీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. సమస్యలు పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామని, పనులు చేపట్టబోమన్నారు. 9 నెలలుగా వేతనాలు లేక అవస్థలు పడుతున్నట్లు వివరించారు. పలు రకాల డిమాండ్లతో నిరసన దీక్షలో నినదించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY.
O.S.No: 176 OF 2025

Between:
Smt. Penmetcha Lata, & another. ...**Plaintiffs**
Vs.
The Tahsildar, Kukatpally Mandal & 5 others...**Defendants**
To,
All Concerned.

Please take notice that the above-named Plaintiffs have filed the above suit to declare them as the legal heirs of the deceased Late Penmetcha Subba Raju, R/o. Flat No.402, Plot No.109 -110, Srinivasa Towers, Opp: Rami Reddy Chicken Center, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad, Telangana State and for the mutation of the below mentioned property:

All that the Vacant site residential Plot No.333 in parts of S. No. 112/1,2,3,4,5, Survey No.113/1,2,3 and S.No.46 in "ROYAL VALLEY" in Jarajapupeta Village, Jarajapupeta Gram Panchayat in Nellimarla Mandal of Nellimarla Sub-District in Vizianagaram District, bearing Block No.1, Ward No.1 of Ravichettu Veedhi area measuring as follows, MEASUREMENTS: East to West: 50 Feet (15.20 Mtrs.), North to South: 36 Feet (11.01 Mtrs.), the total extent 200 Sq. Yds.(Sq. Mtrs. 167.227) and the same as bounded by: **North:** Plot No.332, **South:** Plot No.334, **East:** Lay-out Road, **West:** Plot No.348.
If anybody has got any objection for the same, they may file their objections on 19-08-2025 before the above-mentioned Hon'ble Court at 10.30 AM and if no objection is received on that day, then the Hon'ble Court will decide / adjudicate the matter on merits.

// By Order of the Hon'ble Court //
M/s. **S. LEO RAJ & ASSOCIATES,** Advocates
#304, 3rd Floor, H.No.6-2-941, Moghal Emami Mansion, Khairatabad, Hyderabad - 04
Mobile No.**9700001700**
(COUNSEL FOR THE PLAINTIFFS)

(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి
శుక్రవారం జులై 18, 2025

ఆయిల్‌పామ్ రైతులకు తీపి కబురు
నాలుగేళ్ల బకాయిలు విడుదల

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటల సాగు మంచి ఆదాయ మార్గమైనా గత వైకాపా ప్రభుత్వం ప్రోత్సాహం నిర్లక్ష్యం చేసింది. ఎక్కువైనా సాగు బాగుండేది రైతన్నకు లాభం... ఆర్థిక వ్యవస్థకు ఊతం... జిల్లా స్థూల ఉత్పత్తి పెంపుదల లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. కూరగాయల రైతులను ప్రోత్సహించేందుకు వివిధ రాయితీలను ప్రకటించడంతో పాటు గత వైకాపా ప్రభుత్వం విస్మరించిన ఆయిల్‌పామ్ రైతుల బకాయిలను సైతం విడుదల చేసింది.

రూ.2.3 కోట్ల విడుదల.. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్‌కేవీవై, ఎంఐడీహెచ్, నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తుంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వాటాధనం కొంత కలిపి రైతులకు అందజేయాలి. వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లు ఈ ప్రోత్సాహకాల్లో ఒక్క రూపాయి చెల్లించలేదు. జిల్లాలో 2021-22 నుంచి 2024-25 మధ్యకాలంలోని సుమారు 2వేల మంది రైతులకు రూ.2.35 కోట్ల బకాయిలు ఉండిపోయాయి. దీంతో ఉద్యాన సాగుకే కొందరు దూరంగా కాగా, మరికొందరు అప్పుల పాలయ్యారు. దీంతో కూటమి ప్రభుత్వం ఉద్యాన రైతుకు ఊతమివ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను విడుదల చేసింది. మరో పది రోజుల్లో వారి ఖాతాల్లో జమ కానున్నాయి. ★ ఆయిల్ పామ్ మొక్కల నిర్వహణకు హెక్టారుకు రూ.29 వేలు, ఎరువులు, పురుగు మందులకు రూ.5,250 ఇవ్వనున్నారు.

మూడు ఏఎంసీలకు ఛైర్మన్లు

భీమవరం అర్బన్, భీమవరం వన్ టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం గురువారం ప్రకటించింది. వీటిలో ఒకటి మహిళకు కేటాయించారు. భీమవరం ఏఎంసీ ఛైర్మన్‌గా కలిదిండి సుజాత, నరసాపురం-ఇబ్బాల శ్రీమన్నారాయణ, పెనుగొండ-బడేటి వీరబ్రహ్మం నియమితులయ్యారు. పాలకవర్గం డైరెక్టర్లను త్వరలో ప్రకటించనున్నారు.

పట్నం మెరిసె.. స్వచ్ఛతలో మురిసె
స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో ర్యాంకులు

పట్టణాల వారీగా	రాష్ట్రస్థాయి ర్యాంకు
భీమవరం	57
పాలకొల్లు	60
తణుకు	64
తాడేపల్లిగూడెం	99
నరసాపురం	112
ఆకివీడు	119

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిల్లాలోని పట్టణాలు రాష్ట్రస్థాయి ర్యాంకుల పట్టికలో మెరిశాయి. కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ, స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ఏటా పట్టణాలు, నగరాల శుభ్రతపై సర్వే నిర్వహిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓడీఎఫ్, స్వచ్ఛత యాప్‌లో అభిప్రాయాలు, ఇంటింటా చెత్త సేకరణ, తడి, పొడి నిర్వహణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాయి. ఆ మేరకు తాజాగా ర్యాంకులు ప్రకటించారు.

వైకాపా హయాంలో ఇంటింటా చెత్త సేకరణ పేరిట పన్ను వసూలు చేశారు. అయినా స్వచ్ఛత కానరాలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో శుభ్రతపై దృష్టి సారించింది. గత కొన్నేళ్లుగా ఉన్న చెత్త గుట్టలను తరలిస్తోంది. పట్టణాల శుభ్రతకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు ఆక్విక్షణంగా తనిఖీలు చేశాయి. ఏ రోజు ఏ ప్రాంతంలో పరిశీలిస్తాయో, ఏ పట్టణంలో పరిశీలిస్తున్నాయో తెలియనంతగా రహస్యంగా వ్యవహరించాయి. రాత్రి వేళల్లో పట్టణాల్లో చెత్త సేకరణ, శౌచాలయాల పర్యవేక్షణ, ప్రజాభిప్రాయం తీసుకున్నాయి.

ఇటుక పెట్టలేదు.. ఇటు వైపే చూడలేదు

అసంపూర్తిగా గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలు

మార్టేరు, వీరవాసరం, పెనుగొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో డ్వాక్రా మహిళల కార్యకలాపాల నిర్వహణకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన సాధించేందుకు వీలుగా గతంలో ప్రభుత్వం మండల సమాఖ్య వ్యవస్థను తీసుకొచ్చింది. దీని ద్వారా మహిళలు తమ సమస్యలను చర్చించుకోవడం, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవడం, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వ్యాపార పరమైన ఆలోచన చేయడం వంటి ఎన్నో నిర్ణయాలు ఇక్కడ చేసేవారు. ఇవన్నీ సత్ఫలితాలు ఇవ్వడంతో గత తెదేపా ప్రభుత్వం వీటిని విస్తరించేందుకు ప్రతి పంచాయతీలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 2017లో ఉపాధి పథకం నుంచి రూ.7 లక్షలు, డీఆర్‌డీఏ నుంచి రూ.6 లక్షలతో నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. కొన్ని చోట్ల వీటి నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురాగా.. మరికొన్ని చోట్ల నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.

పిల్లర్ల దశలో కనిపిస్తున్న ఈ నిర్మాణం పెనుగొండ మండలం ములపర్రులోని గ్రామ సమాఖ్య భవనం. సుమారు ఆరేళ్ల కిందట దీని నిర్మాణం చేపట్టారు.. ప్రభుత్వం మారడంతో ఇలా వదిలేశారు. బేస్‌మెంట్‌తో పాటు పిల్లర్లు సైతం పాడయ్యాయి.

గాలికి వదిలేసిన వైకాపా ప్రభుత్వం.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని పూర్తిగా విస్మరించింది. దీంతో పలు చోట్ల భవనాలు శిథిల దశకు చేరుకోగా, మరికొన్ని చోట్ల పిచ్చి మొక్కలు మొలిచాయి. కొన్ని చోట్ల ఈ అసంపూర్తి భవనాలను స్థానికులు తమ అవసరాలకు వినియోగించుకుంటూ క్రమంగా ఆక్రమించుకుంటున్నారు.

వాటికి కేటాయించడంతో.. వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయినా మహిళలు ఉపయోగించుకునే అవకాశం లేకుండా పోయింది. సచివాలయం, ఆర్బీకేల వ్యవస్థ పేరుతో వీటి కార్యకలాపాలను ఈ భవనాల్లో ప్రారంభించారు.

జిల్లాలో పరిస్థితి ఇదీ	
మంజూరైన భవనాలు-	372
కేటాయించిన నిధులు-	రూ.48.36 కోట్లు
నిర్మాణం పూర్తయినవి	-144
గ్రామ సమాఖ్యలకు ఉపయోగించినవి	-81
ఇతర శాఖల వినియోగిస్తున్నవి	-43
ఇంకా ప్రారంభం కానివి	-20
వివిధ దశల్లో ఉన్నవి-	228

ఇది వీరవాసరం మండలం వడ్డిగూడెంలోని గ్రామ సమాఖ్య భవనం. కొద్దిపాటి పనులు చేసి వినియోగంలోకి తెచ్చే అవకాశం ఉన్నా.. దీనిని పట్టించుకోలేదు. ఫలితంగా ప్రాంగణం గడ్డి, ఇతర వ్యర్థాలతో నిండి విష సర్పాలు, కీటకాలకు ఆవాసంగా మారింది.

దీంతో డ్వాక్రా సమావేశాలన్నీ గుడులు, చెట్లగుట్టు, మండపాల్లో నిర్వహించుకుంటున్నారు. ప్రైగా గ్రామ సమాఖ్య కార్యకలాపాల కోసం కొనుగోలు చేసిన కంప్యూటర్లు, ఇతర కార్యాలయ సామగ్రి సైతం సచివాలయాలకు అప్పగించారు. ఈ భవనాల పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు.

మావుళ్లమ్మ హుండీ ఆదాయం రూ. 88.69 లక్షలు

నగదు లెక్కిస్తున్న సిబ్బంది, అధికారులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 114 రోజులకు నగదు రూ.88,69,425, బంగారం 92 గ్రాములు, వెండి 623 గ్రాములు, కొన్ని విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి వి.హరిసూర్యప్రకాష్, యనమదుర్రు ఆలయ ఈవో డీవీ కృష్ణంరాజు, కొణితివాడ గ్రూపు ఆలయాల ఈవో కె.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ప్రధానార్చకుడు మల్లికార్జున శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ధరల వివరాలు ప్రదర్శించాలి : డీఎంహెచ్‌వో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో అందుతున్న వైద్యసేవలు, అందుకు వసూలు చేస్తున్న ధరల వివరాలను ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి ఆదేశించారు స్థానిక, ఆంగ్లభాషల్లో ఏర్పాటు చేయాలని, వాటి వివరాలను వారంలోగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

గుర్తింపు శిబిరాలు వాయిదా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలు అందించేందుకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించాల్సిన గుర్తింపు శిబిరాలను అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకుడు బి.రామ్‌కుమార్ తెలిపారు. తదుపరి తేదీలను త్వరలో ప్రకటిస్తామని, విభిన్న ప్రతిభావంతులు గమనించాలని ఒక ప్రకటనలో సూచించారు.

సాంకేతికతతో నేరస్థులపై నిఘా : ఐజీ

ఐజీ అశోక్‌కుమార్‌కు వినాయక ప్రతిమ అందిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి.అశోక్‌కుమార్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా అర్ధ సంవత్సర నేర సమీక్షను భీమవరంలో విష్ణు విద్యాసంస్థల ప్రాంగణంలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని పాత నేరస్థులపై నిఘా ఉంచి నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ క్రైమ్ డిటెక్షన్‌లో రాష్ట్రస్థాయిలో జిల్లా పోలీసు శాఖ ప్రథమ బహుమతి అందుకోవడం గర్వకారణమన్నారు. పి-4 కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చెప్పారు. మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, గంజాయి, మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా ఉందన్నారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, అబ్కారీ జిల్లా పర్యవేక్షకుడు ఆర్.ఎస్ కుమారేశ్వరన్, డీఎంహెచ్‌వో డాక్టర్ జి.గీతాబాయి, డీటీవో టి.ఉమామహేశ్వరరావు, ఎఫ్.ఎస్.ఎల్ అదనపు డైరెక్టర్ ఫణిభూషణ్, డీఈవో ఇ.నారాయణ, డీఎస్పీలు ఎం.వి.వి సత్యనారాయణ, ఆర్.జి.జయసూర్య, జి.శ్రీవేద, డి.విశ్వనాథ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వాసవీ మాతకు ఆషాఢ సారె

పెనుగొండ, న్యూస్‌టుడే: ఆషాఢం సందర్భంగా వాసవీ క్లబ్స్ అంతర్జాతీయ 32 జిల్లాలకు చెందిన వాసవీయన్లు స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 32 రకాల సారెను సమర్పించారు. ఉదయం నుంచి పెనుగొండలో ఆధ్యాత్మిక శోభ విరాజిల్లింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

గత ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన
కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

కరపత్రం అందజేస్తున్న చంద్రశేఖర్, పక్కన ఎమ్మెల్యే వెంకటరాజు తదితరులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కమీషన్లకు కుక్కుర్తి పడి కల్తీ మద్యం అమ్మకాలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గపు, అవినీతి పరిపాలన జగన్ హయాంలో సాగిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. మద్యం అమ్మకాల్లో నల్లధనమంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని ఆరోపించారు. ద్వారకాతిరుమలలో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి గ్రామంలో పర్యటించి గత ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకు, పలు దుకాణదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాలన బేషుగ్గా ఉందని కితాబునిచ్చారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా గంజాయిని పెంచి, పిల్లల్ని బానిసలను చేయడంతోపాటు చదువులకు దూరం చేసి వారి భవిష్యత్తును కాలరాసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ తమది రైతులు, కార్మికులు, కర్షకులు ఎక్కువగా ఉండే నియోజకవర్గమని, దాని అభివృద్ధికి మీ సహకారం కావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

భూ లావాదేవీలను బట్టి పరిహారం : జేసీ

రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా శృంగవృక్షం, పెన్నాడ, విస్సాకోడేరు రైతులు చేసిన అభ్యంతరాలపై జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి గురువారం తన ఛాంబర్‌లో విచారణ నిర్వహించారు. భూములు ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని తమకు నష్టం లేకుండా పరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. ఆయన స్పందిస్తూ మూడేళ్లలో సమీప ప్రాంతాల్లో జరిగిన భూలావాదేవీలను బట్టి సరాసరి నష్టపరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. రైతులు వ్యక్తం చేసిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ శ్రీనివాస్ విజయలక్ష్మి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి పనులు పూర్తవ్వాలి: కలెక్టర్

నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: భవ్య భీమవరం పేరిట చేపట్టిన పనులన్నీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులు, దాతలతో ఆమె సమీక్ష నిర్వహించారు. పాతబస్టాండ్ నిర్మాణం, ఉద్యానాల అభివృద్ధి పనులు ఏ దశలో ఉన్నాయో ఆరా తీశారు. పనులు త్వరగా పూర్తి చేసి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మంత్రులతో వాటిని ప్రారంభిస్తామన్నారు. మారుతీనగర్‌లో మూడెకరాల విస్తీర్ణంలో నడక మార్గం, సుందరీకరణ, ఈత కొలను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పట్టణంలో ఆరు నెలల కిందటే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రారంభించినా కట్టుదిట్టంగా ఎందుకు అమలు చేయలేకపోతున్నారు? ప్రజలకు సురక్షిత మంచినీరు అందించలేరా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ సంచులు ఎక్కడ కనిపించినా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పింక్ టాయిలెట్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తున్నారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

రహదారులకు మంచిరోజులు
మరమ్మతులకు రూ.20.65 కోట్లు విడుదల

ప్రధాన రహదారిలో ఎక్కడ ఎంత..

కిలోమీటర్లు		నిధులు (రూ. కోట్లలో)
వాంద్రం- సీసలి	2	2.65
ఉరదాళ్లపాలెం-దువ్వ దువ్వ- ఆరుళ్ల	8.8	3.50
రాష్ట్ర పరిధిలో..		
మార్టేరు-పక్కిలంక	5.90	3
నరసాపురం-అశ్వారావుపేట	2.90	2.50
పాలకొల్లు-దొడ్డిపట్ల	11.60	5
పెనుమంట్ర-వీరవాసరం	4.30	2.50
పాలకొల్లు-ఆచంట	1.50	1.50

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో అధ్వానంగా ఉన్న రహదారుల మరమ్మతులకు రూ.20.65 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో రెండు ప్రధాన మార్గాలకు రూ.6.15 కోట్లు, ఐదు రాష్ట్ర రోడ్లకు రూ.14.50 కోట్లు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మొదటి ఏడాదిలోనే రూ.కోట్ల వ్యయంతో అనేక రహదారులకు మరమ్మతులు చేయించింది. త్వరలోనే టెండర్లు పిలిచి మరమ్మతులు వేగంగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ నాగరాణి తెలిపారు.

రెండో విడత కౌన్సెలింగ్‌కు 573 మంది

హాజరైన విద్యార్థులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్‌ఐటీలో గురువారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్‌కు 573 మంది హాజరయ్యారని రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. 803 మందికి కాల్ లెటర్లు పంపామన్నారు. మిగిలిన సీట్లను మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

పంట పొలంలోకి బడి బస్సు బోల్తా 6లో

నిపుణుల సూచనలతో సాగు లాభసాటి

'ఈనాడు ఫోన్‌ఇన్'లో మత్స్యశాఖ జిల్లా అధికారి

ఈనాడు మీతో మేము

మాట్లాడుతున్న నాగలింగాచారి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జాగ్రత్తలు పాటిస్తూ నిపుణుల సలహాలు, సూచనలతో రొయ్యలు, చేపలు సాగు చేస్తే లాభసాటిగా ఉంటుందని మత్స్యశాఖ జిల్లా అధికారి నాగలింగాచారి తెలిపారు. శాస్త్రీయంగా చెరువును సిద్ధం చేసి పిల్ల వేయడం నుంచి మేతలు అందించడం వరకు ప్రతి దశలో మెలకువలు పాటించాలని సూచించారు. వాతావరణంలో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందుకెళ్లాలని, అలా చేయకపోవడం వల్లే నష్టపోతున్నట్లు చెప్పారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి సాగుదారులు ఫోన్ చేయగా వారికి సలహాలు, సూచనలు అందించారు.

? జోన్‌తో సంబంధం లేకుండా విద్యుత్తు రాయితీ ఇప్పటి వరకు అమల్లోకి తేలేదు. దీని వల్ల విద్యుత్తు బిల్లులకే ఎక్కువ పెట్టాల్సి వస్తోంది.
- సత్యనారాయణరాజు (వెంప), మోహనరావు (నరసాపురం), గంగాధరరావు (అత్తిలి), పెద్దిరాజు (భీమవరం).

✓ ఆ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. త్వరలో పరిష్కారమయ్యే అవకాశముంది.

? నా పొలం పక్కన ఉన్న రొయ్యల చెరువుల వల్ల పంట మొత్తం పాడవుతుంది. దీనికి పరిష్కారం చూపాలి.
- కాకర నర్సింహారావు, ఉప్పులూరు (ఆకివీడు), సత్తిబాబు (మార్టేరు)

✓ ఏడీని పంపించి పరిశీలన చేయిస్తా. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం.

? సమస్య: నా చెరువు చుట్టూ ఉన్న చెరువులన్నీ ఆక్వాజోన్ పరిధిలో ఉండగా నాది మాత్రం దానికి వెలుపల ఉంది. దాని వల్ల నాకు నష్టం జరుగుతుంది.
- సోమశేఖర్, లంకలకోడేరు

✓ అధికారి: ప్రస్తుతం ఆక్వా జోన్ రీసర్వే జరుగుతోంది. దానిలో భాగంగా గ్రామసభ నిర్వహించినప్పుడు మీ సమస్య పరిష్కారమవుతుంది.

? మా ప్రాంతంలో రెండు పంటలు సమృద్ధిగా పండుతాయి. ఆక్వా జోన్‌లోకి తెస్తారని ప్రచారం జరుగుతోంది. ఇది నిజమేనా? - పీఎన్‌వీ గోపాలకృష్ణంరాజు, యండగండి

✓ ఎక్కడైనా వరి సాగుకు ఉపయోగపడని చౌడు భూములు ఎక్కువగా ఉన్న ప్రాంతాలనే ఆక్వా జోన్‌లోకి తెస్తాం. సారవంతమైన భూముల్ని చేర్చే ప్రసక్తి లేదు. ఎవరూ ఆందోళన చెందవద్దు.

? ఎగువన ఉన్న చెరువుల రైతులు వ్యర్థపు నీటిని కాలువలోకి వదులుతున్నారు. ఆ కలుషిత నీటిని తోడటం వల్ల మా చెరువులో రొయ్యల సాగుకు నష్టం జరుగుతుంది.
- బాలాజీ (బొండాడ)

✓ స్థానిక అధికారిని పంపి సమస్య లేకుండా చూస్తాం.

? నా పొలంలో పంట సరిగా పండక ఊడ్చటం మానేశాను. ఆక్వాసాగు చెరువు తవ్వాలంటే అనుమతి ఎలా పొందాలి? - జె.వెంకటేశ్వరరావు, పాలకోడేరు

✓ మీ సచివాలయంలో డిజిటల్ సహాయకుడి ద్వారా దరఖాస్తు చేసుకోండి. ఆక్వా జోన్‌లో ఉండి అన్నీసవ్యంగా ఉంటే ఆరు రోజుల్లో అనుమతి ఇస్తాం. జోన్ వెలుపల ఉండి అర్హత ఉంటే అనుమతి రావడానికి 15 రోజులు పడుతుంది.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme® People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

ట్రక్కులు ఇవ్వాలి.. ట్రాక్టర్లు కదలాలి

నవుడూరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ట్రాక్టర్

ట్రాక్టర్లు	వాటి విలువ
71	రూ. 4.61 కోట్లు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంది. రహదారుల వెంబడి చెత్తకుప్పలు లేకుండా నిత్యం గ్రామాల్లో ఇంటింటి సేకరణ చేయిస్తోంది. కొన్ని గ్రామ పంచాయతీల్లో వాహనాలు లేకపోవడంతో పాలకులు, అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గతేడాది డిసెంబరులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని పలు పంచాయతీలకు ట్రాక్టర్లు సమకూర్చింది. నెలలు గడుస్తున్నా అధికారులు వీటిని వినియోగంలోకి తీసుకురాక పంచాయతీల వద్ద నిరుపయోగంగా ఉన్నాయి. అదేమని.. అడిగితే ట్రక్కులు లేకుండా ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా 71 పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లు సమకూర్చింది. ఒక్కొక్కటి రూ.6.50 లక్షలు. మొదట్లో ట్రాక్టర్లు ఇచ్చిన కొన్నిరోజులకు ట్రక్కులు అందజేస్తామని చెప్పినట్లు అధికారులు అంటున్నారు. నెలలు గడుస్తున్నా సమకూర్చకపోవడంతో చెత్త సేకరణ భారంగా మారింది. జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో ట్రక్కులు అందజేసే అవకాశం ఉందన్నారు. అప్పటివరకు స్థానిక దాతల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఆ విధంగా జరుగుతుందన్నారు.

పల్లెల్లో మ్యాజిక్ డ్రెయిన్లు
- మురుగు సమస్యలకు మోక్షం
- భూగర్భజలాల వృద్ధితో కటాక్షం

పాలకొల్లు, న్యూస్‌టుడే:

☛ పాలకొల్లు మండలం లంకలకోడేరు పరిధిలోని వెదుళ్లపాలెం, యలమంచిలి మండలం మేడపాడులో సీసీ డ్రెయిన్ల నిర్మాణం, కచ్చా డ్రెయిన్ల ఏర్పాటు జరగలేదు. దీంతో ఏ పక్కకు వెళ్లినా రహదారులపై మురుగే దర్శనమిస్తోంది. గ్రామం అంతటా డ్రెయిన్లు నిర్మించాలంటే రూ.కోట్లలో నిధులు అవసరం. పల్లెల్లో ఇటువంటి మురుగు సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఇప్పుడు మ్యాజిక్ డ్రెయిన్లు అందుబాటులోకి వచ్చాయి. జాతీయ ఉపాధి హామీ నిధులు వినియోగించుకుని జిల్లాలో మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేయడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు.

వెదుళ్లపాలెం ప్రధానరహదారిలో రోడ్డుపై మురుగునీరు

పైలట్‌గా కుంచనపల్లి.. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామాన్ని జిల్లాలో నమూనా గ్రామంగా ఎంపిక చేశారు. 6 వేల జనాభా గల గ్రామంలో 1650 వరకు ఇళ్లు ఉన్నాయి. 4.42 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉన్న కుంచనపల్లిలో మురుగునీరు బహిరంగంగా ప్రవహిస్తుంటుంది. కొన్ని ప్రాంతాల్లో జలవనరుల్లో మురుగునీరు కలిసి జల కాలుష్యం జరుగుతోంది. చెత్త సేకరించే పంచాయతీ సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఇక్కడ మురుగు సమస్యకు పరిష్కారం చూపేందుకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని సంకల్పించారు.

అసలు ఇది ఎక్కడ మొదలైంది.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరంలో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించింది. అక్కడ ఆశించిన ఫలితాలు రావడంతో ప్రతి జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇంకుడు గుంతల నమూనాలో నిర్మించే కచ్చా డ్రెయిన్లనే మ్యాజిక్ డ్రెయిన్లుగా పిలుస్తున్నారు. వీటిని ఏర్పాటు చేస్తే ఎప్పటి మురుగు అప్పుడే భూమిలోకి ఇంకిపోతుంది. నిత్యం నిర్వహణ చూడాల్సిన అవసరం ఉండదు. అన్ని ప్రాంతాల్లోనూ భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి. ఈ విషయమై డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు మాట్లాడుతూ.. కుంచనపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

పాత బకాయిలకు మినహాయించుకోవద్దు : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తల్లికి వందనం పథకంలో పిల్లలకు జమైన సొమ్మును బ్యాంకర్లు తల్లిదండ్రుల పాత బకాయిల కోసం మినహాయించుకోకూడదని కలెక్టర్ నాగరాణి స్పష్టం చేశారు. ఆ పథకంపై ప్రభుత్వ/ప్రైవేటు బ్యాంకర్లతో గురువారం గూగుల్‌మీట్ ద్వారా సమీక్షించారు. పథకం సొమ్మును విద్యార్థుల ఫీజుల చెల్లింపు కోసం మాత్రమే వినియోగించాలన్నారు. పేద పిల్లలందరు చదువుకునేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ స్టేట్ బ్యాంక్
పాలకొల్లు ముఖ్య శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ వారికి

TO
1) శ్రీమతి అడబాల సుబ్బలక్ష్మి, భర్త. వీరన్న
2) శ్రీ అడబాల బాలాజీ, తండ్రి. వీరన్న, డోర్ నెం.4-105/1, బ్రోడి పేట పార్వతి నగర్, మెయిన్ రోడ్, పాలకొల్లు - 534 260.

శ్రీమతి అడబాల సుబ్బలక్ష్మి ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని తనఖాగా ఉంచి మా బ్యాంకు నుండి ఋణ సౌకర్యం పొందియున్నారు. సదరు Housing Term Loan A/c.No.35108879896 -Rs.3,40,580/- and Term Loan A/c.No. 37092706480 - Rs.2,67,627/- total being Rs.6,08,207/- నందు ది.05-07-2025 తేది నాటికి బకాయి మొత్తం రూ. 6,08,207/- (అక్షరాల ఆరు లక్షల ఎనిమిది వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) మరియు సదరు బకాయి మొత్తము పై ది.06-07-2025 తేది నుండి అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంక్ ఛార్జీలు బకాయి ఉన్నవి.

తనఖా పెట్టిన ఆస్తి వివరము

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, ఉల్లంపర్రు గ్రామం, ఉల్లంపర్రు గ్రామ పంచాయతీ ఏరియా, బ్రాడి పేట, పార్వతి నగర్, మెయిన్ రోడ్ డోర్.నెం:4-105/1తో ఉన్న 40 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందుగల ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నివాస భవనము. యావత్తు ఆస్తునకు ఈ దిగువ హద్దులు **హద్దులు: తూర్పు:** రోడ్, **దక్షిణం:** అసలుమినాహ యొక్క ఆస్తి, **పడమర:** నెం.4/53 ఆస్తి, **ఉత్తరం:** జాయింట్ లేన్.

మీరు బ్యాంకునకు బాకీవున్న మొత్తమునకు పైన ఉదహరించిన ఆస్తిని మీరు తనఖా పెట్టినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద **డిమాండ్ నోటీసును ది.05-07-2025** తేదిన బ్యాంక్ మీకు జారీ చేసినది. కానీ మీకు పంపినట్టి నోటీసు వాపసు వచ్చినది. **అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది.** మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి, ఆర్.బి.ఐ. మార్గదర్శకాల మేరకు ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది. **ది.06-07-2025** నుండి అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంక్ ఛార్జీలతో పైన తెలిపిన సదరు మొత్తంను ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 60 దినములలో తిరిగి చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది లేని యెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13 (4) క్రింద, పైన తెలిపిన సెక్యూరిటీ పైన **SARFAESI** చట్టంలోని నిబంధనలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులౌతారు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండ ఇది జారీ చేయడమైనది.

తేది : 16-07-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : పాలకొల్లు — భారతీయ స్టేట్ బ్యాంక్, పాలకొల్లు ముఖ్య శాఖ

భారతీయ స్టేట్ బ్యాంక్
పాలకొల్లు ముఖ్య శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ననుసరించి
(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద **భారతీయ స్టేట్ బ్యాంక్**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.31617486524** నందు **ది.13-05-2025** తేది నాటికి మొత్తం బకాయి **రూ.4,27,781/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల యనభై ఒక రూపాయలు మాత్రమే)** + సదరు మొత్తంపై **ది.14-05-2025** నుండి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ, ఇతర ఖర్చులు, మరియు ఛార్జీలుతో సహా సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **1) శ్రీ హోత హరి నారాయణ, తండ్రి. వెంకట రమణరావు, 2) శ్రీమతి హోత ప్రవల, భర్త. హోత హరి నారాయణ**, వార్లను కోరుతూ **ది. 14-05-2025** తేదిన ఒక డిమాండ్ నోటీసును జారీచేసినారు. సదరు నోటిసు ఋణగ్రహీతలచే ధృవీకరించబడింది.

ఋణగ్రహీతలు/హామీదారు సదరు రుణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదే ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.16-07-2025** తేదిన **ప్రతీకాత్మక స్వాధీనత** తీసుకున్నారు. ముఖ్యంగా ఋణగ్రహీతలు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **రూ.4,27,781/-** మొత్తానికి మరియు **ది.14-05-2025** నుండి రుణం రాబట్టు తేదీ వరకు సదరు మొత్తంపై కాంట్రాక్టువల్ రేట్ వడ్డీ + ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా **భారతీయ స్టేట్ బ్యాంక్, ముఖ్య శాఖ, పాలకొల్లు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఇందుమూలముగా 2002 చట్టం యొక్క సెక్షన్ రూల్స్ 8(5) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు ఋణగ్రహీతను హెచ్చరించునది ఏమనగా సదరు బకాయిని పేపర్లలో యీ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30రోజులలో సదరు ఋణమును చెల్లించ వలయును. లేనిచో ఈ దిగువ సంతకముదారు సదరు ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్స్ 8&9 లో పేర్కొన ఏదో ఒక విధమైన విధానం ద్వారా విక్రయించెదరు.

స్థిరాస్తి వివరము

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, లజపతిరాయిపేట, గణేష్ నగర్ కాలనీ సమీపంలో టి.యస్ నెం. 2/1, ప్లాట్ నెం.15 కలిగి 275-5-0 చ॥గ॥లలో స్థలం మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్.సి.సి. రెసిడెన్షియల్ భవనంతో కలిపి శ్రీమతి హోత ప్రవల, భర్త. హోత హరి నారాయణకు చెందినది. దీనికి సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.19 సైట్, **దక్షిణం:** ప్లాట్ నెం.14 సైట్, **పడమర:** లే అవుట్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.16 సైట్.

అధీకృత అధికారి
తేది : 16-07-2025 — భారతీయ స్టేట్ బ్యాంక్
స్థలము : పాలకొల్లు — పాలకొల్లు ముఖ్య శాఖ

పంట పొలంలోకి బడి బస్సు బోల్తా
తప్పిన పెను ప్రమాదం

ఆసుపత్రిలో విద్యార్థిని పరామర్శిస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి పంట పొలంలో బోల్తా కొట్టిన ఘటన గురువారం ఇరగవరం మండలం రేలంగి శివారు గుమ్మడిదల గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో తణుకు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. తణుకులోని ఒక విద్యాసంస్థ బస్సు ఉదయం పెనుమంట్ర నుంచి బయలుదేరి విద్యార్థులను ఎక్కించుకుంటూ గుమ్మడిదల శివారు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి రోడ్డు అంచుకు దిగడంతో చక్రాలు జారి వరిచేలో బోల్తా కొట్టింది. అక్కడే వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు బస్సు అద్దాలు పగులగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. బస్సులో 23 మంది విద్యార్థులు ఉండగా.. వీరిలో పల్లవి, శ్రీదేవి, అశోక్, దేవుళ్లకు స్వల్పగాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బస్సు నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్సై జానకీ సతీష్ తెలిపారు. తాడేపల్లిగూడెం ఆర్టీవో ఐటీఓ కొసర్ బాబు తణుకు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈమె వెంట ఇరగవరం తహసీల్దార్ సుందరరాజు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ.. బస్సు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బస్సుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించే యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు బస్సు డ్రైవర్లు చరవాణి మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

వివాహిత దారుణ హత్య

● వ్యభిచారానికి ఒప్పుకోలేదని ప్రియుడి ఘాతుకం
● కోనసీమ జిల్లాలో ఘోరం

రాజోలు, న్యూస్‌టుడే: కోనసీమ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తనతో సహజీవనం చేస్తున్న వివాహితను ప్రియుడు కత్తితో పొడిచి చంపేశాడు. వ్యభిచారం చేయడానికి ఒప్పుకోకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను రాజోలు ఎస్సై బి.రాజేష్ కుమార్ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చెందిన పుష్ప(26)కు అయిదేళ్ల క్రితం డ్యాన్సర్ టీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం సఖినేటిపల్లితో వివాహమైంది. కొంతకాలానికి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. ఈమెకు నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. తల్లి అంగాని గంగ, కుమారుడు, సోదరుడితో కలిసి రాజోలు మండలం బి.సావరంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పుష్ప రెండేళ్ల నుంచి రాజోలుకు చెందిన ఎస్‌కే మోనిక్ షేక్ షమ్మత్‌తో సహజీవనం చేస్తోంది. కొద్దికాలంగా వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన షేక్ షమ్మి కత్తితో పుష్ప ఛాతీపై బలంగా పొడవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. అడ్డు వచ్చిన తల్లి గంగ, సోదరుడు వినోద్‌పైన దాడి చేసి గాయపరిచాడు. మద్యానికి బానిసై డబ్బు కోసం తన కుమార్తెను వ్యభిచారం చేయాలని శారీరకంగా హింసిస్తున్నాడని మృతురాలి తల్లి విలపిస్తోంది. ఘటనా స్థలాన్ని కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, సీఐ నరేష్‌కుమార్ పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

మనస్తాపంతో ఆత్మహత్య

ఉండి, ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: కాపురానికి రావడానికి భార్య నిరాకరించిందన్న సమాచారంతో మనస్తాపానికి గురైన భర్త గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటనపై గురువారం కేసు నమోదైంది. మృతుడి సోదరి ఎన్నారై శ్రీలక్ష్మి(గ్రామీణ) గ్రామానికి చెందిన అల్లూరి జ్యోతి ఫిర్యాదు మేరకు.. వక్కలంక శ్రీను (33)కు కృష్ణవేణితో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరి మధ్య మనస్పర్థలు రావడంతో కృష్ణవేణి హైదరాబాద్‌లోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. శ్రీను తన సోదరి జ్యోతి వద్దే ఉంటున్నారు. వీరి కాపురాన్ని చక్కదిద్దేందుకు శ్రీను బావ దుర్గాప్రసాద్ ఇటీవల హైదరాబాద్ వెళ్లి ఆమెతో మాట్లాడగా ఆమె నిరాకరించిందని చెబుతున్నారు. అది తెలిసి శ్రీను బుధవారం ఉదయం ఉండిలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వెంటనే 108లో తొలుత భీమవరం, తర్వాత ఏలూరు ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. ఏలూరులో గురువారం మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు.

చోరీ కేసుల్లో నలుగురికి శిక్ష

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో నేరం రుజువు కావడంతో నలుగురు వ్యక్తులకు తాడేపల్లిగూడెం న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామానాయుడు వరానికి చెందిన మంగిరి సాయిసాగర్.. మేకల నాగలక్ష్మికి చెందిన ద్విచక్ర వాహనాన్ని గత ఏడాది చోరీ చేశాడు. నేరం రుజువు కావడంతో జడ్జి కె.లలిత నిందితుడికి ఐదు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. అలాగే నాయని శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెంకు చెందిన మోహా దుర్గారావు పట్టణంలోని ఓ ఇంటి వద్ద ఉన్న వాహనాన్ని దొంగిలించారు. నేరం రుజువు కావడంతో వీరిద్దరికీ ఎనిమిది నెలల జైలు, రూ. వెయ్యి జరిమానా విధించారు. ఇంటి దొంగతనం, ద్విచక్ర వాహనం చోరీ కేసుల్లో గుంటూరుకు చెందిన తిరువీధుల మహేశ్‌కు ఒక్కొక్క కేసులో ఎనిమిది నెలల జైలు, రూ.2 వేల జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.

రహదారి ప్రమాదంలో భార్య మృతి, భర్తకు గాయాలు

నందిని (పాత చిత్రం)

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు- పెనుమదం రహదారిలోని రైస్ మిల్లు సమీపంలోని మలుపు వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా, భర్త స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. పెనుమదం శివారు ఎస్‌ఆర్‌పేటకు చెందిన మల్లిపూడి నందిని(25) భర్త రత్నరాజుతో కలిసి ద్విచక్ర వాహనంపై పాలకొల్లు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని ఇంటికి వస్తున్న వీరిని పెనుమదం నుంచి పాలకొల్లు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో నందిని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. రత్నరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. వీరికి ఇద్దరు కుమారులున్నారు. రత్నరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో మలుపు వద్ద గుబురుగా చెట్లు పెరిగాయని, దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదం జరిగిందని, కేవలం రెండు నిమిషాల వ్యవధిలో ఇంటికి చేరుకునే వాళ్లమని, మృత్యువు తన భార్యను కబళించిందని రత్నరాజు కన్నీరుమున్నీరవుతున్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలి మండలం ఖండవల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నిరోధించడానికి ఉపయోగించిన డ్రమ్ములే ఒక డ్రైవర్ ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. గురువారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌ను నడుపుతున్న వ్యక్తి నర్సాపురం వెంకటేశ్వరరావు(42) అదే ట్రాక్టర్ ట్రక్కు చక్రాల కింద పడి మృతి చెందారు. అతనిది ఆచంట మండలం వల్లూరుగా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. డ్రైవర్ వెంకటేశ్వరరావు మెటల్ తీసుకురావడానికి ట్రాక్టర్‌తో వల్లూరు నుంచి పంగిడి వెళుతుండగా ఖండవల్లిలో ప్రమాదానికి గురయ్యారు. జాతీయ రహదారిపై ఖండవల్లి వద్ద వాహనాల వేగాన్ని నిరోధించడానికి డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఆ డ్రమ్ములను తప్పించే సమయంలో అదుపుతప్పి రోడ్డుపై అతను పడిపోయారు. దీంతో ట్రాక్టర్‌కు వెనుక ఉన్న ట్రక్కు అతనిపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై పెరవలి ఎస్సై ఎం. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో జారిపడి వ్యక్తి..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణం దుర్గాపురానికి చెందిన ఒ.భవాని దుర్గాప్రసాద్ (29) ప్రమాదవశాత్తు యనమదుర్రు కాలువలో జారిపడి మృతి చెందినట్లు ఎస్సై రెహమాన్ తెలిపారు. ఈ నెల 15న బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లేదు. కాగా దుర్గాప్రసాద్ మృతదేహాన్ని యనమదుర్రు కాలువలో గురువారం గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

మోసం చేసిన.. నిందితులకు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : వ్యాపారంలో మోసం చేయడంతో పాటు, కులం పేరిట దూషించిన నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు నాలుగేళ్ల చొప్పున జైలుశిక్ష, రూ.10వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ 11వ అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ ఎస్సీ, ఎస్టీ(అత్యాచారాల నిరోధక న్యాయస్థానం) న్యాయమూర్తి పి.శ్రీసత్యదేవి తీర్పు ఇచ్చారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి గురువారం అందించిన కేసు వివరాలివి. విజయవాడకు చెందిన భోగరాజు చైతన్య స్వరూప్, సీహెచ్.ఉదయ్‌కుమార్, తాడేపల్లిగూడేనికి చెందిన జె.సూర్యనారాయణమూర్తి, జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్‌రావు కలిసి పళ్లరసాల వ్యాపారంలో భాగస్వాములు. విశాఖలోని మురళీనగర్ ప్రాంతానికి చెందిన లింగంకోటి రవిబాబు, భోగరాజు చైతన్యస్వరూప్ చిన్ననాటి స్నేహితులు. దీంతో 2012లో రవిబాబు వారి వ్యాపారంలో భాగస్వామి అయ్యారు. కొంతకాలం తర్వాత భేదాభిప్రాయాలు రావడంతో.. రవిబాబు తన పెట్టుబడి సొమ్ము వెనక్కి ఇవ్వాల్సింగా కోరారు. దీంతో మిగిలిన సభ్యులంతా 2015 ఏప్రిల్ నెలలో రవిబాబు ఇంటికి వెళ్లి గొడవ పడ్డారు. ఆయన కుటుంబీకుల్ని కులం పేరిట దూషించారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదుతో కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా నిందితులు జె.రామకృష్ణశాస్త్రి, ఎం.రామ్మోహన్‌రావు మరణించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి మిగిలిన నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

దారి అధ్వానం.. ముప్పు ఆహ్వానం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది భక్తులు ప్రయాణం చేసే రహదారి ప్రమాదాలకు స్వాగతం పలుకుతోంది. ప్రమాద సూచిక బోర్డులు పూర్తిగా పాడైపోయి ఎక్కడా కనిపించని పరిస్థితి. గతంలో ఉండేవి అన్నట్లు ఎక్కడో కొన్ని ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయి. పలు చోట్ల భారీ గుంతలు పడ్డాయి.

పంగిడిగూడెం వద్ద సూచిక ఇలా..

ద్వారకాతిరుమలకు వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిగా వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా భీమడోలు -ద్వారకాతిరుమల రహదారిని గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్లతో 16.2కిలో మీటర్ల మేర నాలుగు వరుసలుగా విస్తరించారు. డివైడర్‌కు ఉన్న ఖాళీల వద్ద రెండు వైపులా త్రికోణం ఆకృతిలో ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లతో కూడిన ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇవెక్కడా కనిపించడంలేదు. ప్రమాదకర మలుపుల వద్ద కూడా హెచ్చరిక బోర్డులు పలు చోట్ల లేవు. 'రోడ్డు నిర్వహణకు నాలుగేళ్ల నుంచి నిధులు రాలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది నిర్వహణకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. టెండర్ ప్రక్రియ పూర్తవగానే రోడ్డుకు అన్ని విధాలా మరమ్మతులు చేపడతాం' అని ర.భ.శాఖ డీఈ గోవింద్ మోహన్ తెలిపారు.

ద్వారకాతిరుమలలో గుంతలమయంగా రహదారి

గంజాయి స్వాధీనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలోని గునుపూడి రైల్వే అండర్‌పాస్ వద్ద మంచినీటి సర్వీసు రిజర్వాయరు సమీపంలో రూ.60 వేలు విలువైన 2.862 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కరుణాకర్, దుర్గాప్రసాద్, ప్రభుకుమార్, నాగార్జునను అదుపులోకి తీసుకున్నారు. సీఐ ఎం.నాగరాజు పర్యవేక్షణలో ఎస్సై కృష్ణాజీ దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారిలో కరుణాకర్ స్వస్థలం ఒడిశాలో రాయగడ. అక్కడి నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకొచ్చి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణం, మండలంలోని ఎరువులు, పురుగు మందుల గోదాముల్లో గురువారం విజిలెన్స్, వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని జయలక్ష్మి ఫెర్టిలైజర్స్, రైల్వేస్టేషన్ రోడ్డులోని నారాయణ అగ్రికేమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లలో తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకపోవడంతో రూ.61,61050 విలువైన సరకు అమ్మకాలు నిలుపుదల చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బుల్లిబాబు, నరేంద్ర, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ పోలీస్ గోపాలకృష్ణ, వ్యవసాయాధికారులు రాజేంద్ర ప్రసాద్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు: రఘురామ

ఉప సభాపతిని సత్కరిస్తున్న విద్యుత్తు ఐకాస నాయకులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. భీమవరంలో విడిది కార్యాలయంలో ఆయన్ను ఉమ్మడి జిల్లా విద్యుత్తు ఉద్యోగుల జీపీఎఫ్ సాధన సమితి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఏఈలకు ఏడీఈలుగా ఉద్యోగోన్నతి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పని చేస్తున్న పలువురు ఏఈలకు ఏడీఈలుగా ఉద్యోగోన్నతి కల్పించి పోస్టింగ్‌లిచ్చారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు కన్‌స్ట్రక్షన్ విభాగం ఏఈ యువరాజుకు ఏడీఈగా ఉద్యోగోన్నతి కల్పించి జంగారెడ్డిగూడేనికి, ఏలూరు కమర్షియల్ విభాగం ఏఈ భీమేశ్వరరావును ఉంగుటూరు, ఉంగుటూరు ఏడీఈ శ్రీనివాస్‌ను అమలాపురం, పోలవరం ఏడీఈ గోపాలకృష్ణను రంపచోడవరానికి బదిలీ చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గునుపూడి బ్రాంచ్ (018307), భీమవరం, ప.గో.జిల్లా-534201

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత మరియు చట్టరీత్యా వారసులు : శ్రీ కొండేటి ఫణి వెంకట సూర్యనారాయణ, తండ్రి : ఆనంద రావు (మరణించిన ఋణగ్రహీత), 1. శ్రీమతి కొండేటి రామ లక్ష్మి, భర్త : కొండెంట్ ఫణి వెంకట సూర్యనారాయణ, డోర్ నెం. 9-1-17/3ఎ, కముజు వారి పాలెం, మారుతీ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా: 534201. 2. కొండేటి మోహన ఆనంద అలేఖ్య (మైనర్) తండ్రి : కొండేటి ఫణి వెంకట సూర్యనారాయణ, డోర్ నెం. 9-1-17/3ఎ, కముజు వారి పాలెం, మారుతీ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా: 534201. 3. కొండేటి సుషమాజ (మైనర్) తండ్రి : కొండేటి ఫణి వెంకట సూర్యనారాయణ, డోర్ నెం. 9-1-17/3ఎ, కముజు వారి పాలెం, మారుతీ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా: 534201.

బకాయి మొత్తం : తేది.03.06.2024 నాటికి రూ.32,21,293.00 (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు : 119-44 చదరపు గజాల విస్తీర్ణంలో 104-62 చదరపు గజాల విస్తీర్ణంలో మధ్యస్థం 149-02 చదరపు గజాల విస్తీర్ణంలో పశ్చిమ వైపు 2662 చదరపు గజాల విస్తీర్ణంలో 610-25 చదరపు గజాల విస్తీర్ణంలో ఎ.0-5 ఎకరాల విస్తీర్ణంలో 50 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఆర్.యస్.సం. 222/3ఎ, ఆర్.యస్. 222/7ఎలో ఎ.0-03 సెంట్లు, ఆర్.యస్.సం. 222/7సిలో ఎ.0-06 సెంట్లలో ఎ.0-02 సెంట్లు కొత్తగా నిర్మించిన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనంతో పాటు సమీప డోర్ నెం.9-1-17 కొత్త డోర్ నెం.9-1-17/3ఎ మునిసిపల్ అసిస్టెంట్ నెం.1074037033 భీమవరం మండలం గునుపూడిలో మరియు పశ్చిమ గోదావరి జిల్లా రిజిస్ట్రార్ భీమవరంలోని యస్ఆర్ఓ పరిధిలో ఉంది. డీడ్ డాక్యుమెంట్ నెం:2087/2017, తేదీ:26.07.2017 ప్రకారం **హద్దులు : ఉత్తరం** : యర్రంశెట్టి శ్రీనివాసరావు స్థలం-అడుగులు 26'-9, **దక్షిణం** : ఎర్రంశెట్టి సత్యవతి స్థలం -అడుగులు 35'-3", **తూర్పు** : 20 అడుగుల వెడల్పు రోడ్డు-అడుగులు 26'-9", **పడమర** : చేకూరి విజయ రామ్ వర్మ స్థలం-అడుగులు 35'-6".

రిజర్వు ధర : రూ.32,21,000/-	ధరావత్తు : రూ.3,22,100/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 19.08.2025 , సమయం : ఉ॥ 11.నుండి మ॥ 02.00 గం॥ వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేది.21.07.2025 నుండి తేది.18-08-2025 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారు వారు నిర్ధారణ చేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్ము అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డు ధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25%ను వెంటనే జమ చేయవలెను మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ 15వ దినము లోపు చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరు దారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించిన విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.

అమ్మకము బ్యాంకు సూచించిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క ఆఫరు అయినా / అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలదు.

తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance వారి వెబ్ పోర్టల్ https://baanknet.in/eauction-psb/bidder-registration, ఫోన్ నెం.8291220220 నందు సంప్రదించవచ్చును మరియు ఈ ఆస్తికి చెందిన విచారణ కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గునుపూడి బ్రాంచ్ (018307), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, అధీకృత అధికారి, శ్రీ టి.బాలసుబ్రహ్మణ్యం, మొబైల్ నెం. : 9381557335, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం. : 73370 18307, ఇ-మెయిల్ ఐడి : sbi.018307@sbi.co.in మరియు బ్యాంక్ ఆమోదం పొందిన రిజల్యూషన్ ఏజెన్సీ : మెస్సర్స్ రత్నం సర్వీసెస్, ఫోన్: 93944 42626 వారిని ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.

ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక 1): ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషం ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకొవాలనీ సూచించటమైనది.

2). ఆదాయపు పన్ను చట్టం 1961లో సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత/సహా బాధ్యత గల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 17.07.2025, ప్రదేశం : గునుపూడి — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మొక్క నాటుతున్న కమిషనర్ ఏసుబాబు, శశి కళాశాల యాజమాన్యం

తాడేపల్లి గూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కమిషనర్ ఏసుబాబు పిలుపునిచ్చారు. వనమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా శశి విద్యా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గణేశ్‌నగర్ నుంచి కొండ్రుప్రోలు జాతీయ రహదారి వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమిషనర్ ఏసుబాబు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శశి కళాశాల యాజమాన్యం 'వన్ వీధి అభివృద్ధి' కార్యక్రమం పేరిట సుమారు 1500 మొక్కలు నాటేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇతర విద్యా సంస్థలు కూడా తమ పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శశి విద్యాసంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి ఉందా.. వాడుతున్నారా..

పోడూరు, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఏ విధమైన రోగాలు దరిచేరవని స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృంద సభ్యులు సూచించారు. బుధవారం సాయంత్రం కేంద్ర బృంద సభ్యులు ఎం.మధుమతి, టీజీ నాగరవి పోడూరు మండలం కవిటంలో పర్యటించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామంలోని పలు గృహాలను స్వయంగా పరిశీలించి సంబంధిత వ్యక్తులతో మాట్లాడారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉందా, దాన్ని సక్రమంగా వాడుతున్నారా అని ఆరా తీశారు. ఇంటి పెరట్లో కాయగూరలు, పండ్ల మొక్కలు ఏమైనా పెంచుతున్నారా అని తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ జిల్లా కన్సల్టెంట్ ఎం.సంతోష్‌కుమార్, సర్పంచి చుట్టుగుళ్ల పూర్ణిమ, ఎంపీడీవో బీఎస్ఎల్ మంగకుమారి, డిప్యూటీ ఎంపీడీవో కేవీఎం వైభవతి, పంచాయతీ కార్యదర్శి కేఆర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 210.

దూరవిద్యతో చదువు కొనసాగింపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చదువును మళ్లీ కొనసాగించేందుకు దూర విద్య విధానం చక్కటి అవకాశం కల్పిస్తుందని డీఈవో ఇ.నారాయణ అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఏర్పాటు చేసిన 37 స్టడీ సెంటర్ల సమన్వయకర్తలతో సమావేశం భీమవరంలో ఏఆర్‌కేఆర్ పురపాలక పాఠశాలలో గురువారం నిర్వహించారు. అందరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూరవిద్య విధానంలో నేరుగా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లోకి ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమన్వయకర్త సుధాకర్, జిల్లా సమన్వయకర్త సత్యనారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

20న బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా నగరపాలకోన్నత పాఠశాలలో ఈ నెల 20న ఉమ్మడి జిల్లా బాలికల బాస్కెట్‌బాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసరావు తెలిపారు. 2007 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికయ్యే క్రీడాకారులు ఆగస్టు 14 నుంచి పిఠాపురంలో నిర్వహించనున్న జూనియర్ బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram (ఈ FM 92.7 Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

JOBS

ప్రముఖ స్మాల్ బ్యాంకు నందు పనిచేయుటకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, క్లస్టర్ హెడ్స్, B.M., B.D.M., B.D.O., B.D.E., J.O., క్యాషియర్ కావలెను. బ్యాంకింగ్ / NBFC వారికి ప్రాధాన్యత, జీతం + ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. Cont: 99120 88777.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

SML ISUZU జయలక్ష్మి మోటార్స్ ఏలూరు నందు మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్, తాడేపల్లి గూడెంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94405 80868, 90598 55445.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.00 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం

• భీమవరం • ఉండి

పోతే పోనీ.. చూస్తూ ఉంటాం

వృథాగా పోతున్న జలం

పైపు నుంచి లీకవుతున్న నీరు

ఓ వైపు ఆకివీడు ప్రజలు దాహంతో అల్లాడుతుంటే.. మరో వైపు పిల్లర్లవద్ద, వాల్వ్, పైపులైన్ల ద్వారా నీరు వృథాగా పోతోంది. భుజబలరాయుడు చెరువు వద్ద వాల్వ్ లీకు కారణంగా ట్యాంకు నుంచి వచ్చే నీరు కారిపోతోంది. ఈ విషయాన్ని ఏఈ సురేష్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆకివీడు

నేటి నుంచి గ్రామసభలు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో గతంలో చేసిన పి-4 సర్వే డేటా పునపరిశీలన నిమిత్తం ఈ నెల 18, 19 తేదీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగాధరరావు తెలిపారు. 25 గ్రామాల్లో సర్పంచులు, పర్యవేక్షణాధికారి సమక్షంలో జరుగుతాయని చెప్పారు.

పోలేరమ్మకు సారె సమర్పణ

వాండ్రం (ఉండి), న్యూస్‌టుడే: వాండ్రం గ్రామదేవత పోలేరమ్మకు క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం మహిళలు ఆషాఢం సారె సమర్పించారు. సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో సారెను మహిళలు ఊరేగింపుగా తీసుకొచ్చారు. మార్గమధ్యలో దుర్గాదేవి, సీతాదేవి, మహంకాళమ్మ, అన్నపూర్ణదేవి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. శాకంబరిగా పోలేరమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మిఠాయిలు, పండ్లు, పసుపు, కుంకుమ తదితరాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.

పేరుకే పేదల ఆసుపత్రులు

నిరుపయోగంగా ఎంక్యుబేటర్

స్టోర్‌రూమ్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన సామగ్రి

భీమవరం, న్యూస్‌టుడే: ప్రజలకు 24 గంటలు వైద్యసేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు గగనంగా మారింది. రాత్రిళ్లు ఏదైనా అనారోగ్య, అత్యవసర పరిస్థితులు తలెత్తితే ప్రాణాలు ఇక గాలిలో కలిసినట్లే. దీనికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాతాశిశు సంరక్షణలో భాగంగా అందించిన రూ.లక్షల విలువ చేసే వైద్య పరికరాలు ఎక్కడా వినియోగిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు.

భీమవరం నియోజకవర్గంలోని భీమవరం, వీరవాసరం గ్రామీణ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కింది స్థాయి సిబ్బంది మినహా డాక్టర్లు, వైద్యులకు ఒక్కొక్కరు మాత్రమే ఉన్నారు. వారు కూడా 104, ప్రత్యేక వైద్య శిబిరాలకు వెళ్తే రోగులకు కింది స్థాయి సిబ్బందే వైద్యం చేయాల్సి వస్తోంది. వీరవాసరంలో ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, కొణితివాడలో ల్యాబ్ టెక్నీషియన్, తుందుర్రులో ఫార్మసిస్టు, స్టాఫ్‌నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు పెద్దగా కనిపించడం, కొణితివాడలో ఇద్దరు రోగులు ఆసుపత్రికి వచ్చినా అవసరమైన వైద్య పరీక్షల కోసం రోగులు ప్రైవేటు పరీక్షా కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 47 ఉప ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటిలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు నిత్యం ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ఎంపీహెచ్‌వోలు వైద్య పరీక్షలు

నియోజకవర్గంలోని గ్రామీణ మండలాల్లో జనాభా	1.70 లక్షలు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	4
ఉప ఆరోగ్య కేంద్రాలు	47 (విలేజ్ సెంటర్లు)

ఎందుకు ఇచ్చారో..

వీరవాసరం పీహెచ్‌సీలో సుమారు 10 ఏళ్ల క్రితం సుమారు రూ.6 లక్షలతో అందుబాటులోకి తీసుకొచ్చిన బేబీ వార్మర్ పరికరం వినియోగించిన దాఖలాలు లేవు. సాగురుడులు పురుగు మందులు వికటిస్తే వెంటిలేటర్లు ప్రాణాలు నిలిపేందుకు వెంటిలేటర్ పై ఉంచేసారు. ఎంక్యుబేటర్ నిరుపయోగంగా ఉంది. వీటితో పాటు మరికొన్ని పరికరాలు, విలువైన వైద్య సామగ్రి వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గీతాబాయి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల నియామకాలు చేపట్టిందని, త్వరలోనే అన్ని పీహెచ్‌సీలకు వస్తారని చెప్పారు. ఫార్మసిస్టులు, ల్యాబ్‌టెక్నీషియన్ పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల వైద్య సేవలు అందజేయడంలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. చేసి అవసరమైతే పీహెచ్‌సీలకు రిఫర్ చేస్తుంటారు. అక్కడ పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
భీమవరం పట్టణం: 80085 74471 | వీరవాసరం: 80085 74475
భీమవరం గ్రామీణ: 80085 74533 | ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525 | పాలకోడేరు: 80085 74467
కాళ్ల: 80085 74474

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

? 18వ వార్డులో కుక్కల సంచారంతో భయపడుతున్నాం. పిల్లల్ని బయటకు పంపాలంటే భయమేస్తోంది. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. - మహాలక్ష్మి, స్థానికురాలు

? పీపీరోడ్డు, రెస్ట్‌హౌస్‌రోడ్డు, బుధవారం మార్కెట్, గునుపూడి కూడలిలో ఎక్కువగా కుక్కలు ఉంటున్నాయి. - ఆర్.విజయకుమార్, చిరు వ్యాపారి

✔ కుక్కల సంతతి పెరగకుండా శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందుగా చర్యలు చేపట్టాం. - కె.రామచంద్రారెడ్డి, పురపాలక కమిషనర్

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొవ్వాడ పంచాయతీ ప్రధాన రహదారి వెంబడి చెట్ల కొమ్మలు నిలిచిపోతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - శారమ్మ కుమార్, కొవ్వాడ

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శ్యాం, పంచాయతీ కార్యదర్శి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే

? భీమవరం 22వ వార్డు సింహాద్రి అప్పన్న ఆలయం ఎదుట డ్రెయిన్ లో నీరు నిలిచిపోతోంది. రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. - నిమారిలు

✔ మురుగు పైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. కల్వర్టు నిర్మించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - ఎన్.చంటి బాబు, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వీరవాసరం హిందూ శ్మశానవాటిక వద్ద చెత్తకుప్పలు పేరుకుపోయాయి. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - నాగేశ్వరరావు

✔ సమస్య నా దృష్టికి రాలేదు. పరిశీలించి చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - కె.శ్రీను, పంచాయతీ కార్యదర్శి, వీరవాసరం

? వడ్డిగూడెం రహదారిలో నిత్యం ఆటోలు నిలిపి ఉంచడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడుతోంది. - వాహన చోదకులు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఎం. రాజ్‌కుమార్, ఎస్సై వీరవాసరం

ఉండి, న్యూస్‌టుడే: ? ఉప్పుగుంట వెళ్లే రహదారి పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. చర్యలు తీసుకోవాలి. - దావీదు, అర్తమూరు

✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - అనిల్‌కుమార్, కార్యదర్శి, ఉండి

త్వరగా వంతెన నిర్మాణం

పనులు పరిశీలిస్తున్న సర్పంచి, అధికారులు

పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే: పెదఅమిరంలో సత్యం ఎదుట సుమారు రూ.5 లక్షలతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులను సర్పంచి బొండా సోమేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గతంలో తాము లేఖ ద్వారా వంతెన ఉండేదని, శిథిలావస్థకు చేరడంతో ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మిస్తున్నట్లు చెప్పారు. త్వరగా పూర్తి చేసి గ్రామస్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ కార్యదర్శి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు

ప్రశంసాపత్రం అందుకుంటున్న డాక్టర్ రంగనాయుడు

కాళ్ల, న్యూస్‌టుడే: జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా కాళ్ల ఆరోగ్య కేంద్రం డాక్టర్ చినిమిల్లి రంగనాయుడు అవార్డు అందుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా భీమవరం కలెక్టరేట్‌లో జరిగిన సభలో కలెక్టర్ నాగరాణి, వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ గీతాబాయి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం, రూ.7 వేల చెక్కు తీసుకున్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యుడు ఎస్.సునీల్, సిబ్బంది గురువారం అభినందించారు.

వ్యాపారులకు సొమ్ము.. విద్యార్థులకు ఇక్కట్లు

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు శివారు గుత్తులవారిపాలెంలో గడిచిన నాలుగు నెలలుగా అనుమతులు లేకుండా మట్టిని తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ల రద్దీతో రహదారి మట్టి గుట్టలతో నిండిపోయింది. దీంతో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారి బురదమయంగా మారిపోయింది. గుత్తులవారిపాలెం నుంచి మోగల్లు ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నానాయాతన పడుతున్నారు. తక్షణమే రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి సుజాత తెలిపారు.

రెండు నెలల్లో 72 మైక్రోఫిల్టర్ బెడ్లు

వాండ్రం: మైక్రోఫిల్టర్ బెడ్‌ను ప్రారంభించిన రఘురామ

ఉండి, న్యూస్‌టుడే: రాజీయ రెండు నెలల్లో 72 గ్రామాల్లో మైక్రోఫిల్టర్ బెడ్ల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నామని ఉపసభాపతి, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలిపారు. గురువారం వాండ్రం సర్పంచి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్, రహదారి, కల్వర్టుల పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కలుషిత జలం తాగడంతో క్యాన్సర్ తదితర రోగాలతో ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. రొయ్యల ఎరువులకు వేస్తున్న మందులతో జలాలు కలుషితమై ప్రాణాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణరాజు సహకారంతో 27 చోట్ల, తన మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో మిగిలిన చోట్ల ఈ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇప్పటికే సగానికి పైగా వినియోగంలోకి వచ్చాయని, రెండు నెలల్లో మిగిలినవి పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. సర్పంచి ఆధ్వర్యంలో హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలను అభినందించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు కమిరెడ్ల నాగరాజు, తెదేపా గ్రామ మాజీ అధ్యక్షుడు గాదె రాజు బలరామ్, జనసేన మండల అధ్యక్షుడు వంటెద్దు వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ హరనాధరాజు, కార్యదర్శి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన భవనానికి కృషి

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు వెంకటేశ్వరస్వామిని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ దంపతులు గురువారం దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప సర్పంచి నడింపల్లి ప్రదీప్‌రాజు పాఠశాలకు హిందీ ఉపాధ్యాయుడు పోస్టు భర్తీ చేయాలని, పాఠశాలకు అదనపు భవనం అవసరమని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందించి ప్రస్తుతానికి తాత్కాలికంగా వారంలో 2, 3 రోజులు హిందీ ఉపాధ్యాయుని పంపే విధంగా చూడాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. నూతన భవనానికి కృషి చేస్తానని తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు పి.సోమేశ్వరరావు, సర్పంచులు సాయి శ్రీదేవి, కె.దుర్గారావు, ఎంఈవో ఎ.రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దూరప్రాంత విద్యార్థులకు చేయూత

బస్సు పాసులతో చిన్నారులు, లయన్స్ ప్రతినిధులు

ఉండి, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల్లోని విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరేందుకు బస్సు పాసులు అందించిన దాతలు అభినందనీయులని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు అన్నారు. గురువారం లయన్స్ ఆధ్వర్యంలో కోలమూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 54 మంది విద్యార్థులకు దాతలు గాదిరాజు రాజేష్‌వర్మ, రఘు రవివర్మల ఆర్థిక సహకారంతో పాసులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో లయన్స్ క్లబ్ పరిపాలన అధ్యక్షుడు రుద్రరాజు నరసరాజు, ఉపాధ్యక్షుడు ముదునూరి శివరామరాజు, డీసీ మాజీ ఛైర్మన్ కన్నెగంటి రూత్‌కళ పాల్గొన్నారు.

బాబా ఆలయంలో అన్నసమారాధన

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి వేడుకలు ముగింపు సందర్భంగా బైపాస్ రోడ్డులో షిర్డీ సాయిబాబా రథం మందిరంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. సుమారు మూడు వేల మంది పాల్గొన్నట్లు ఆలయ నిర్వాహకులు పానుగంటి చంద్రశేఖర్ గుప్తా, చల్లా రాము తెలిపారు.

బీటలు వారి.. పగుళ్లిచ్చి



ఎన్నార్పీ అగ్రహారం లోని గృహ ఉప నిర్మాణ కేంద్ర భవనం శిథిలావస్థకు చేరింది. కలప రహిత సామగ్రితో పక్కా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులను ఆకట్టుకునేందుకు సుమారు 25 ఏళ్ల క్రితం దీనిని నిర్మించారు. తర్వాత పెద్దగా శ్రద్ధ చూపకపోవడంతో భవనం గోడలు బీటలు వారి, ఫ్లోరింగ్ పగుళ్లు ఇచ్చాయి. గృహ నిర్మాణ శాఖ డీఈఈ శివరామరాజు మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. - న్యూస్‌టుడే, ఉండి

జాగ్రత్త సుమీ

రాయకుదురు లింగాకార సెంటర్లో ప్రధాన రహదారి పక్కనే తాగునీటి పైపులైను వాల్వు గుంత ప్రమాదకరంగా ఉంది. రోడ్డు పక్కనే ఉన్న వాల్వు గుంతపై సిమెంటు పలకలు లేవు. వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరగవచ్చని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ సిమెంటు పలకలు ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, రాయకుదురు (వీరవాసరం)

రక్షణ దేవుడెరుగు

రాయకుదురు తూర్పు పంట కాలువపై వంతెనకు రక్షణ గోడ లేక పోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. ఇక్కడ రహదారి వెడల్పు తక్కువగా ఉండటం, వంతెన కింద భాగం పగుళ్లు ఏర్పడటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ డీఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ వంతెనను పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, రాయకుదురు (వీరవాసరం)

తీగలపై విరిగిపడ్డ చెట్టుకొమ్మ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని జూపూడి సుబ్బన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలో భారీ వృక్షం పెద్దకొమ్మ గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఒక సారిగా విరిగి విద్యుత్తు తీగలపై పడింది. పెద్ద శబ్దం రావడంతో విద్యార్థులు కంగారు పడ్డారు. వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది కొమ్మను తొలగించి, విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

బలిపీఠం చిత్రానికి 50 ఏళ్లు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: నటుడు శోభన్‌బాబు నటించిన బలిపీఠం చిత్రం విడుదలై 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా వెంకట్రామ థియేటర్ కాంప్లెక్స్‌లో అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి అధ్యక్షుడు భట్టిప్రోలు శ్రీనివాసరావు కేకు కోసి మాట్లాడారు. అభిమానులు బి.రాంబాబు, కె.భాస్కరరావు, ఎల్.వేణు, కె.భాస్కరగుప్త తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఒకటో పట్టణానికి చెందిన వి.సాయిరమ్యను ఆమె భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఫిర్యాదు చేయగా ఎస్సై కృష్ణాజీ కేసు నమోదు చేశారు. 2019లో వివాహం కాగా ఆ సమయంలో రూ.2 లక్షల నగదుతో పాటు బంగారు, వెండి కట్నంగా ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

తూడు తొలగించాలని విజ్ఞప్తి

ఉండి, న్యూస్‌టుడే: బొండాడ మేజర్ డ్రెయిన్‌లోని తూడు, గుర్రపుడెక్క ఇతర వ్యర్థాలను తొలగించి రైతులను ఆదుకోవాలని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పీవీఎస్ గోపాలకృష్ణంరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జల వనరుల శాఖ ఎస్ఈ, ఈఈ, డీఈలకు పంపిన వినతి పత్రాలను గురువారం విడుదల చేశారు. పులుగుమ్మ, పాములపర్రు, వెలివర్రు వంతెనలతో పాటు ఉండి అక్విడెక్టుల వద్ద వ్యర్థాలు మేట వేయడంతో మురుగు పారుదలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని వాపోయారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని రామ్‌లక్ష్మణ్ నగర్, లెక్చరర్స్ వీధి, గొల్లవానితిప్ప రోడ్డు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండలం పెదగరువు, గొల్లవానితిప్ప ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలతో పాటు ఆక్వా చెరువులకు శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ చెప్పారు.

కాళ్ల, న్యూస్‌టుడే: బోసుకాలనీ, కలవపూడి, మోడీ, మాలవానితిప్ప, గోగుతిప్ప, మేకలదిబ్బ, ఆనందపురం, ఇసుకలంక, గూట్లపాడు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

కోలమూరు, యండగండి (ఉండి), న్యూస్‌టుడే: కోలమూరు, పాములపర్రు, ఉప్పులూరు, పాందువ్వ, కలిగొట్ల, ఆరేడు, యండగండి, ఉణుదుర్రు గ్రామాలతో పాటు ఇండస్ట్రియల్, ఆక్వా లైన్లకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: అయిభీమవరం, అజ్జమూరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

వైకాపా కార్యకర్తల సమావేశం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యనారాయణ

కాళ్ల, న్యూస్‌టుడే: కూటమి నేతలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పెదఅమిరంలోని నిర్మలా దేవి ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన ఉండి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎల్ నరసింహరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, పార్టీ ప్రతినిధులు గూడూరి ఉమాబాల, ముదునూరి మురళీకృష్ణంరాజు, చినమిల్లి వెంకట్రాయుడు, పాతపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

చెత్త తొలగించరు.. సంపద సృష్టించరు

కాళ్లలో సంపద కేంద్రం వద్ద దుస్థితి ఇదీ

కాళ్ల, ఉండి, పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా వేధిస్తోంది. కాళ్ల మండలంలోని 21 గ్రామాల్లో సుమారు 68 వేల మంది జనాభా ఉంది. మండల కేంద్రం కాళ్లలో నిత్యం చెత్త తొలగింపు పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చెత్త రిక్షాలు, హరిత వాహనాలు మూలన పడ్డాయి. కాళ్లకూరు, దొడ్డనపూడిలో సంపద కేంద్రాలు లేవు. సీసలిలో సంపద కేంద్రం ఊరు శివారు ఉండడంతో రహదారులపైనే చెత్త దర్శనమిస్తుంది. కోపల్లెలో బొండాడ మురుగు కాలువ పొడవునా చెత్త వేస్తున్నారు.

● నియోజకవర్గ కేంద్రం ఉండిలో 16 వేల మంది జనాభా ఉంది. ఇక్కడ చెత్త సేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. తాత్కాలిక ప్రాతిపదికన 21 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. నెలకు సుమారు రూ.3 లక్షలు జీతభత్యాలు కింద చెల్లించాలి. సరైన వాహనాలు లేవు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చెత్త రిక్షాలు, గ్రీన్ వెహికల్స్ మూలన పడ్డాయి. వాహనాల సమస్య ప్రధానంగా ఉందని గ్రామ కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు.

● పాలకోడేరు మండలం శృంగవృక్షంలో సుమారు 10 వేల మంది జనాభాకు చెత్త సేకరణకు ఆరుగురు కార్మికులు పనిచేస్తున్నారు. సిబ్బంది కొరతతో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉంటుంది. రోడ్డు పక్కన చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు.

● భీమవరం మండలం గొల్లవానితిప్పలో జనాభా సుమారు 8 వేల మంది. ఇక్కడ చెత్త సేకరణకు ముగ్గురు ఉద్యోగులు పనిచేస్తున్నారు. నాలుగు రిక్షాల ద్వారా చెత్త సేకరిస్తున్నారు. అది వేసేందుకు సరైన చోటు లేదు. దీంతో గ్రామంలోని ప్రధాన కాలువలు, రహదారులు వెంబడి వేస్తున్నారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి

నేలపోగుల (వీరవాసరం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి పనులు జరుగుతాయని ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం నేలపోగులలో ఇంటింటికీ వెళ్లి కూటమి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో పంట కాలువపై జడ్పీ నిధులు రూ.10 లక్షలతో ఇటీవల నిర్మించిన వంతెనను పరిశీలించారు. వంతెనకు అనుసంధాన రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని స్థానికులు ఆమెను కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, మాజీ సర్పంచి లంక సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆకివీడు 7వ వార్డు పరిధిలో తెదేపా నాయకులు గంధం ఉమా, కిమిడి నాగరాజు, జంగారెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న ప్రగతి గురించి తెలియజేశారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, తోలేరు వీరవల్లిపాలెం గ్రామ కాపురస్తులు కోడి లక్ష్మి W/o కోడి శ్రీహరికి చెందిన పాస్‌పోర్టు నెం. Y5009319 గల ఒరిజినల్ పాస్‌పోర్టు ది. 14-07-2025 తేదీన వీరవల్లిపాలెం మా ఇంటి వద్ద నుండి వీరవాసరం మెయిన్ రోడ్డు వద్ద గల ఆన్‌లైన్ సెంటర్ వద్దకు స్కాన్ చేసి మెయిల్ చేయించుటకు బైక్‌పైన వెళ్ళుచుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పెట్టిన కవరు జారిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

కోడి లక్ష్మి

CHANGE OF NAME

I, PULLETIKURTHI SUBRAHMANYAM S/o. P. Narasimha Murthy, D.No.5-20, Kummarla Street, Pennada Agraharam, Palakoderu Mandal - 534 243, W.G.Dist., A.P. Have Changed my Name from PULLETIKURTHI SUBRAMANYAM RAO (Old Name) to PULLETIKURTHI SUBRAHMANYAM (New Name) Henceforth I am being called as PULLETIKURTHI SUBRAHMANYAM (New Name) for all purposes.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత

కుప్పనపూడి(ఆకివీడు), న్యూస్‌టుడే: మాజీ డీసీసీబీ ఛైర్మన్, జనసేన నాయకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం) పుట్టిన రోజు వేడుకలు గురువారం కుప్పనపూడిలోని ఆయన స్వగృహంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన సోదరి కాశీవిశాలాక్షి ఐదుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి ముత్యాల అనురాధ పాల్గొన్నారు.

మురికి కూపం.. పల్లెకు శాపం

రాయకుదురు కవురువారి వీధి రహదారిపై మురుగు

వీరవాసరం, న్యూస్‌టుడే: మండలంలో 23 పంచాయతీలు, 40కి పైగా ఆవాస ప్రాంతాలు ఉన్నాయి. గొంతేరు, పొలమూరు, బసవరాజుకోడు వంటి ప్రధాన డ్రెయిన్లు ఉన్నప్పటికీ మురుగునీటి సమస్యకు మోక్షం కలగడం లేదు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో డ్రెయిన్లు నిర్మించి ప్రధాన మురుగు డ్రెయినేజీలకు అనుసంధానిస్తే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు.

మండలంలోని అన్ని పంచాయతీల్లో నిధులు లేక అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారు. పన్నుల ద్వారా, ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధులు పారిశుద్ధ్య నిర్వహణ పనులకే సరిపోతున్నాయి. గ్రామాల్లో సీసీ డ్రెయిన్లు నిర్మించాలంటే రూ.లక్షల్లో నిధులు కావాలి. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఉపాధి హామీ లేదా ఇతర నిధులు సమకూరిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. వీరవాసరం, మత్స్యపురి, రాయకుదురు, నవుడూరు, తోలేరు, పెర్కిపాలెం, మడుగుపోలవరం, బాలేపల్లి, తదితర గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వర్షం వచ్చిందంటే చాలు రహదారులపై రోజుల తరబడి నీరు నిలిచిపోయి దోమల వృద్ధికి కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ విస్తరణ అధికారి ఫణికుమార్ మాట్లాడుతూ నిధుల లేమి కారణంగా రహదారులపై ఎక్కడైనా నీరు నిలిచిపోతే కచ్చా డ్రెయిన్లు తవ్వించాల్సిందిగా కార్యదర్శులకు ఆదేశాలిస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తానని చెప్పారు.

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
తణుకు & భీమవరం లో
20 జులై 2025 | 10 AM - 1:30 PM
భాగ్యశ్రీ ఆసుపత్రి, నాదెళ్ల వారి వీధి, తణుకు.
20 జులై 2025 | 2:30 PM - 5:30 PM
కృష్ణ హాస్పిటల్, ఉండి రోడ్, భీమవరం.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా కిరణ్ వర్మ ఉద్దరాజు
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్
MBBS, MS (Orthopaedics)
• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు • మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.
అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

నరసాపురం

●నరసాపురం ●పాలకొల్లు ●ఆచంట

హారతి తీసుకుంటున్న భక్తులు

ముగిసిన మహారుద్ర యాగం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో వారం రోజుల పాటు నిర్వహించిన చండీ సహిత మహారుద్ర యాగం క్రతువు గురువారంతో ముగిసింది. మహా పూర్ణాహుతిలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు పులకించారు. యాగాలు, హోమాల్లో పాల్గొన్న భక్తులకు జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ ఆశీస్సులు అందించారు. ఈసందర్భంగా గురువారం అన్నప్రసాద వితరణ చేశారు.

ఈవోపీఆర్డీగా రాంబాబు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మండల ఈవోపీఆర్డీగా వి.రాంబాబు నియమితులయ్యారు. ఈయన దగ్గులూరు పంచాయతీలో గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు పెనుమంట్ర పంచాయతీ కార్యదర్శి సీతారామరావు ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీగా బాధ్యతలు నిర్వర్తించారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట: 91212 29087

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు ఫిల్టర్ చేయకుండా సరఫరా చేస్తున్నారు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. - గంగరాజు, సరిపల్లి

✔ నీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తా. - కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ, నరసాపురం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? వలవపేటలోని డ్రైన్లలో పూడిక తీయడంలేదు. అపరిశుభ్రతతో పాటు దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. - టి.నాగసాయి, నరసాపురం

✔ చర్యలు చేపడతా. - ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్

? పట్టణంలోని వినాయమిడిపల్లి రోడ్డులో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. - కె.శ్రీనివాసరావు, నరసాపురం

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఏ.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆచంట, న్యూస్‌టుడే: ? కోడమంచిలిలో సాగు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నాట్లు వేసిన పొలాలు ఎండిపోతున్నాయి. - చిలుకూరి రామచంద్రరావు

✔ బ్యాంక్ కెనాల్‌కు అదనంగా 400 క్యూసెక్కుల నీరు పెంచాం. - నరేశ్ జలవనరుల శాఖ ఏఈ

బాబాకు ప్రత్యేక పూజలు

పెనుగొండ, న్యూస్‌టుడే: వడలి శిర్డీ సాయిబాబా ఆలయంలో ఆషాఢ మాసం గురువారం బాబా వారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయి అగస్త్యేశ్వర సేవా సమితి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అడ్డం పెట్టేసి.. అడ్డంకులు సృష్టించి

● పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే వాహనాలు ● ట్రాఫిక్‌తో పట్టణవాసుల సతమతం

పాలకొల్లు బ్యాంక్ వీధిలో రోడ్డుపైనే వాహనాలు నిలిపిన చిత్రమిది. పలితంగా మరో వాహనం వెళ్లే స్థలం లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకొల్లు పట్టణంలో ప్రధానంగా పార్కింగ్ సమస్య తలెత్తుతోంది. దీని కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. రహదారులపైన ఉన్న దేవాలయాలు, వ్యాపారసంస్థల వద్ద పార్కింగ్ లేక వాహనాలను రోడ్లపైనే నిలుపుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు వాపోతున్నారు.

పాలకొల్లు మార్కెట్, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. వాహనాల రద్దీ పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చోదకులు వాపోతున్నారు. ప్రధాన కారణం పార్కింగ్ స్థలాలు లేకపోవడంగా తెలుస్తోంది. అంతేకాక ఎక్కడికక్కడ ఆక్రమణలు కూడా అధికంగా కనిపిస్తున్నాయి. దీంతో పట్టణ నలుమూలల కొన్ని సందర్భాల్లో వాహనం బయటకు రావడానికి వీలు లేక సమస్యలు తలెత్తుతున్నాయి.

ఎక్కడెక్కడ అంటే.. పాలకొల్లు పట్టణంలో బ్యాంక్ వీధి, పావురాల పేట, లయన్స్ క్లబ్ కూడలి, బస్టాండ్ వంటి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. నరసాపురం పట్టణంలో ప్రధాన రహదారులైన స్టీమర్ రోడ్డు, గాంధీ బొమ్మ రోడ్డు, బస్టాండ్, పంజా సెంటర్ ఇంకా పలు ప్రాంతాల్లో సమస్య అధికంగా ఉంది.

నరసాపురం పట్టణంలో అంతర్గత రహదారులు నిత్యం రద్దీగా ఉంటున్నాయి. ప్రధాన రహదారులపై చిరు వ్యాపారుల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరిగ్గా విద్యా సంస్థలు వదిలే సమయానికి వాహనాలు రహదారి నిలపడంతో ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ఇరుకు సందుల్లోనూ..

ప్రధాన రహదారులు రద్దీని తట్టుకోలేక కొంతమంది చోదకులు సందులు వెతుక్కుంటున్నారు. అయితే వాటిలోనూ వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఇరుకుగా మారాయి. దీంతో పాటు అక్రమ నిర్మాణాలు ఉండటంతో అక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. పలితంగా స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై నరసాపురం పట్టణ సీఐ బి.యాదగిరి మాట్లాడుతూ.. ట్రాఫిక్ ఉన్న సమయాల్లో సిబ్బందితో సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్, ట్రాఫిక్‌కు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు.

అమ్మవార్లకు సారె సమర్పణ

ఆచంట, న్యూస్‌టుడే: పెదమల్లంలోని మాచేనమ్మ, పల్లాలమ్మ, కోట్లమ్మ, మారెమ్మ అమ్మవార్లకు గురువారం పెద్ద సంఖ్యలో మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. గ్రామ వీధుల్లో కళశాలతో ప్రదర్శన జరిపారు. ఆలయాలకు చేరుకుని పండ్లు, మిఠాయిలు, పసుపు-కుంకుమ, పూలు, చలిమిడి పానకాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: వడలి శిర్డీ సాయిబాబా ఆలయం నుంచి సుమారు 200 మంది భక్తులు మేళతాళాలతో వెళ్లి వడలి గ్రామ దేవత మండాలమ్మకు సారెను సమర్పించారు. అనంతరం పూజలు చేసి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు గురువారం జరిగినట్టు ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా దేవాదాయశాఖ తనిఖీ అధికారి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో లెక్కించారు. 3 నెలల 29 రోజులకు రూ.13,31,554 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీసు, స్వచ్ఛంద సంస్థలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మండలంలో గురువారం తెల్లవారుజామున కుండపోత వర్షం పడింది. సుమారు రెండున్నర గంటల పాటు ఏకధాటి వానతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. పలు చోట్ల నారుమడులు సైతం నీటమునిగాయి.

కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాలకు ప్రాధాన్యం

నరసాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 30, 34 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 పథకాల హామీల అమలును తెలియజేశారు. మత్స్య సహకార సంఘాల ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తెన్నేటి శారద, తిమిరి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఇస్తున్న రామరాజు తదితరులు

రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమ నిర్వహణలో సీతారాంపురం సౌత్ తెదేపా గ్రామ శాఖ నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం తెలిపారు. సీతారాంపురం సౌత్‌లో ఆయన నివాసం వద్ద గురువారం తెదేపా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకు కోసి అందరికీ పంచారు. జంపన రాజు, ఝాన్సీ, శాంతి, మెర్సీ, భవానీ, రోజా, గురవయ్య, సుబ్బలక్ష్మి, నాగేశ్వరరావు, రెడ్డియ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళా సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎన్సీలో ఈ నెల 23న రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నిరుద్యోగ యువతకు సూచించారు. గురువారం ఆయన 'ఉద్యోగ మేళా' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, హెచ్ఆర్‌డీ డైరెక్టర్ చినిమిల్లి శ్రీనివాసరావు పలువురు అధ్యాపకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకర్

రీ సర్వేతో రైతులకు మేలు: ఆర్డీవో

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: రీ సర్వేతో రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని నరసాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. సిద్ధాంతం పంచాయతీ వద్ద గురువారం రీ సర్వేపై గ్రామసభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ల్యాండ్ పార్సిల్ మ్యాప్(ఎల్‌పీఎం) నంబర్ ఇద్దరు రైతులకు కలిపి ఒకటే ఉండటంతో తల్లికి వందనం తల్లుల ఖాతాల్లో జమ కావడానికి సమస్య తలెత్తుతున్నాయని అన్నారు. సిద్ధాంతంలో ఇటువంటి సంయుక్తంగా కలిసి ఉన్న ఖాతాలు 133 ఉన్నాయని, ఎల్‌పీఎం నంబర్‌ను ఒక్కొక్కటిగా విడదీసుకోవడానికి రైతులు స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న దాసి రాజు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందుల దుకాణాల యాజమానులు అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఐ.గోపాలకృష్ణ హెచ్చరించారు. గురువారం పెనుగొండ మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్న తరుణంలో ఎరువులు, పురుగు మందుల నిల్వలు, అమ్మకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు ఏవిధంగా నిర్వహిస్తున్నారో పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించామన్నారు. వివిధ దుకాణాల్లో సరైన పత్రాలు లేని రూ.8.28 లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాలను నిలిపివేసినట్లు వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎస్.బుల్లియ్య, మండల వ్యవసాయాధికారి పి.స్పందన పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ములపర్రు ది హిందూ ముస్లిం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఛైర్మన్‌గా గుత్తుల లోకేశ్వరరావు, పర్సన్స్‌గా నెక్కంటి భాస్కరరావు, ఉటాల వెంకటేశ్వరరావు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ.. సంఘాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో సంఘం బలోపేతం, రైతులకు మరింత సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తమ్మినీడి నాగు, సంకురాత్రి నాగేంద్ర చౌదరి, బొక్కా విశ్వనాథం, షేక్ సయ్యద్ బాజి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

మార్టేరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం గురువారం మార్టేరులో పర్యటించింది. బృందం ప్రతినిధులు ఎం.మధుమతి, ఎం.సంతోష్‌కుమార్ పంచాయతీ, పీహెచ్‌సీ, ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, చర్చి కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు, గుణ్ణం చెర్వు, డ్రైయిన్ల అవుట్‌లెట్లు పరిశీలించారు. పంచాయతీలో పలు రికార్డులను పరిశీలించి పలు అంశాలపై ఆరా తీశారు. బాసంతిదేవి ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణపై బృంద ప్రతినిధి మధుమతి అసంతృప్తి వ్యక్తం చేశారు. బృందం వెంట ఈవోపీఆర్డీ రాంబాబు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అంకితభావానికి పట్టం

నరసాపురం, పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్ల నియామకం

నరసాపురం, పెనుగొండ, న్యూస్‌టుడే: నరసాపురం, పెనుగొండ ఏఎంసీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది.

శ్రీమన్నారాయణ

వీరబ్రహ్మం

● నరసాపురం ఏఎంసీ ఛైర్మన్‌గా జక్కం శ్రీమన్నారాయణ పేరును ఖరారు చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన తెదేపాలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కొన్నేళ్లుగా తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడిగా పనిచేస్తూ ఆ పార్టీ పటిష్ఠం, గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేశారు. క్లిష్ట సమయంలో కూడా పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ అంకితభావంతో పని చేశారు. ఆయన శ్రమను గుర్తించిన అధిష్ఠానం ఏఎంసీ ఛైర్మన్‌గా ఎంపిక చేసింది.

● పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్‌గా పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు బడేటి వీరబ్రహ్మం(బ్రహ్మాజీ) నియమితులయ్యారు. గతంలో ఈయన రామన్నపాలెం పంచాయతీ వార్డు సభ్యుడిగా, పెనుగొండ ఏఎంసీ ఉప ఛైర్మన్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

సాగు నీటి కష్టాలు ఆరంభం!

పాలకొల్లు ఆధ్యాత్మికం, గ్రామీణ, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగు పనులు ఆరంభం నుంచి నీటి కష్టాలు ఎదురయ్యాయి. వాతావరణంలో మార్పులు రావడంతో చాలా మంది రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే కొన్ని రోజులుగా ఎండలు మండుతున్నాయి. వాన జాడ కనిపించడం లేదు. మండలంలో పలు గ్రామాల్లో రైతులు దుక్కులు చేయిస్తున్నారు. మరికొందరు నారుమడులు సిద్ధం చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో నీటి ఇబ్బంది ఎక్కువగా ఉంది. దీంతో కొన్ని చోట్ల రైతులు ఇంజిన్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడుకుంటున్నారు. అదిలోనే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల ప్రక్షాళన పనులు జరిగాయి. సాఫీగా నీరు చేరుతుందని అనుకునే సరికి ఎద్దడి పెరగడంతో నాట్లు ఎండిపోతాయని భయపడుతున్నారు.

వడ్లవానిపాలెంలో ఇంజిన్ సాయంతో చేనుకు నీరు

అదనపు భారమవుతోంది.. 'సాగు నీరు అందక మోటార్ల ద్వారా నీరు పెడుతున్నాం. తోడకానికి గంటకు 4 లీటర్ల ఆయిల్ ఖర్చు వుతోంది. ఒకసారి ఎకరానికి నీరు తోడితే రూ.300 పైమాటే అవుతోంది. పెట్టుబడి ఖర్చులకు తోడు ఇది అదనపు భారమవుతోంది.'

- సత్యనారాయణ, రైతు, చింతపర్రు

ఇబ్బంది లేకుండా చూడాలి

'కాలువల్లో నీటి మట్టం తక్కువగా ఉంది. పంట పనులు ప్రారంభ దశలో నీరు ఎంతో అవసరం. ఓ పక్క ఎండలు మండిపోతున్నాయి. ఇంజిన్లతో నీరు పెట్టినా.. ఒక్క రోజులోనే నేల ఆరిపోతోంది. దీంతో నారుమడ్లు ఎండిపోతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో నీరు అందించాలి.'

- నాగేశ్వరరావు, రైతు, దగ్గులూరు

పుస్తకాల పంపిణీ

పాలకొల్లు గ్రామీణ న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం కాపవరం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన్యం జగ్గమ్మ సత్రం వారు గురువారం రాత పుస్తకాలను అందించారు. ప్రధానోపాధ్యాయురాలు వి.బేబీ సరోజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రులను ఉద్దేశించి కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పురపాలక మాజీ కౌన్సిలర్ రామకృష్ణ మృతి

నరసాపురం, న్యూస్‌టుడే: పురపాలక మాజీ కౌన్సిలర్, సొసైటీ మాజీ ఛైర్మన్ బూపతి రామకృష్ణ(84) వృద్ధాప్యం ప్రభావంతో గురువారం మృతి చెందారు. రామకృష్ణ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నరసాపురం పట్టణం, గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం పుష్కర్ ఘాట్ ఎస్.ఎస్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్టీమర్ రోడ్డు, పొన్నపల్లి రామాలయం రోడ్డు, పంటిరేవు, సబ్‌రిజిష్టర్ ఆఫీస్ ఏరియా, టైలర్ హైస్కూలు రోడ్డు, రాయసం వారి వీధి, వైఎన్ కాలేజీ రోడ్డు, బాపు ఘాట్, జోస్యుల వారి వీధి, కొండాలమ్మ గుడి, పాతబజార్, పంజా సెంటర్, చర్చి రోడ్డు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వివరించారు.

● పెదమైనవానిలంక, తూర్పుతాళ్లు గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం, కొత్తపాలెం, ముత్యాలపల్లి, వారతిప్ప, కొత్తోట, కోమటితిప్ప, జగన్నాథపురం, పాతపాడు, కాళీపట్నంతూర్పు, కాళీపట్నంపడమర గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నామని ఈఈ తెలిపారు.

పాలకొల్లు మార్కెట్, పోడూరు న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలోని శ్రీరామ్‌పేట, బస్టాండ్, మావుళ్లమ్మపేట, శాంతినగర్, వడ్లవానిపేట, కెనాల్ రోడ్డులో శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, పోడూరు మండలం పెనుమదం, గుమ్మలూరు, పైడావ, బండారుచెరువు, అప్పనచెరువు, రాజులగరువు ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

సాంకేతిక సమస్యతో..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు విద్యుత్తు ఉపకేంద్రంలో తలెత్తిన సాంకేతిక సమస్యలతో బుధవారం రాత్రి నుంచి మండల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తరచూ సరఫరా వస్తూ నిలుస్తూ ఉండటంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. రాత్రి 11 గంటలకు గాని పూర్తిస్థాయిలో సరఫరా పునరుద్ధరించలేదు. తీరా ఉదయం సమయంలో వర్షం కారణంగా మరోసారి సరఫరా నిలిపివేశారు.

వినియోగదారులకు చీకట్లు.. సిబ్బందికి ఇక్కట్లు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట, వల్లూరు ఉపకేంద్రాల పరిధిలోని 12 గ్రామాల ప్రజలకు వారానికి రెండు రోజులు కంటి మీద కునుకు ఉండటం లేదు. బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత పోయిన కరెంటు రెండు మూడు గంటలైనా రాకపోవడంతో ఆచంట మండలంలోని వినియోగదారులు ఉక్కబోతతో ఇబ్బంది పడ్డారు. వారం రోజులుగా ఎండల తీవ్రతతో వేసవి మాదిరిగా వినియోగం పెరిగింది. పెనుగొండ నుంచి ఆచంట వరకూ ఉన్న ప్రధాన విద్యుత్తు లైను పాతబడటంతో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. గత నెలలో నాలుగైదు సార్లు తీగలు వేడెక్కి కరిగిపోయి తెగిపోవడం, స్తంభాలకు ఉన్న పింగాణీ పరికరాలు పగిలిపోవడం వంటి సంఘటనలు జరిగాయి. కరెంటు పోయిన ప్రతిసారి సిబ్బందికి కూడా ఇక్కట్లు తప్పడంలేదు. కొత్త లైన్లు వేయడమే ఆచంటకు శాశ్వత పరిష్కారంగా అధికారులు చెబుతున్నారు. గురువారం రాత్రి కూడా కరెంట్ పోయింది. పెనుగొండలో సాంకేతిక లోపం కారణంగా ఆచంట, పోడూరు మండలాలకు రాత్రి 8 గంటల నుంచి సరఫరా నిలిచిపోయింది.

అర్ధరాత్రి మరమ్మతులు చేస్తూ..

వైఎన్సీలో బోధనోపకరణాల కార్యశాల

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎన్సీ బీఈడీ కళాశాలలో ప్రిన్సిపల్ పిట్టా శాంతి అధ్యక్షతన రెండ్రోజులు నిర్వహించనున్న బోధనోపకరణాల కార్యశాల గురువారం ప్రారంభించారు. విద్యార్థులను ఆకట్టుకుని మనసుకు హత్తుకునేలా పాఠ్యాంశాల బోధనల ఉపకరణాలు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ అందె రామసతీశ్ అన్నారు. కార్యక్రమంలో వైఎన్సీ ప్రిన్సిపల్ సీహెచ్ కనకారావు, వైస్ ప్రిన్సిపల్ ముత్యాల కల్యాణ్, అధ్యాపకులు జి.రాధ, సీహెచ్ రుద్రమదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో మృతి

యలమంచిలి, న్యూస్‌టుడే: మండలంలోని పెదలంకకు చెందిన గెద్దాడ నాగేశ్వరరావు(57) గురువారం ఉదయం పశుగ్రాసం కోస్తుండగా పాముకాటుకు గురై మృతి చెందినట్లు స్థానిక సర్పంచి తాళ్ల నాగరాజు తెలిపారు. చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

చికిత్స పొందుతూ..

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన యలమంచిలి మండలం కాజలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరానికి చెందిన కొల్లాబత్తుల సాల్మన్‌రాజు(60) తన ద్విచక్రవాహనంపై ఈనెల 13న పని నిమిత్తం పాలకొల్లు బయలుదేరాడు. కాజ పెట్రోల్ బంకు సమీపంలోకి వచ్చేసరికి పొక్లెయిన్ చోదకుడు నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న సాల్మన్‌రాజును ఢీకొట్టాడు. దీంతో అతనికి బలమైన గాయాలు కావడంతో అమలాపురంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీనిపై భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్.సీ ఈ.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువతి అదృశ్యం.. పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం ఉల్లంపర్రు సత్యసాయి కాలనీకి చెందిన యువతి అదృశ్యమైనట్లు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. యువతి ఈ నెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. స్నేహితులు, బంధువులు ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపారు.

మానవ అక్రమ రవాణా అరికట్టడంలో భాగస్వాములు కండి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మహిళలను మోసం చేస్తున్నారని సీపీడీవో సిహెచ్.ఇందిర అన్నారు. పాలకొల్లు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో అక్రమ రవాణాపై గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా అరికట్టడంలో అందరు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, చెన్నకేశవులు, సూపర్‌వైజర్స్ మంగ, సుధ, మల్లేశ్వరి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇందిర

'ఉద్యమాన్ని తీవ్రం చేస్తాం'

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంనార్తులో ఈ నెల 15న పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న యువకులపై దాడి చేసిన నిందితుల మీద చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న మొగల్తూరు పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ప్రదర్శనగా నరసాపురం వెళ్లి డీఎస్పీ, ఆర్డీవోలకు వినతిపత్రాలు అందిస్తామని దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఘంటా సుందరకుమార్ అన్నారు. మొగల్తూరు పోలీసు స్టేషన్ వద్ద గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దాడికి పాల్పడిన వ్యక్తులతో పాటు బాధితులపై కూడా కేసు నమోదు చేశారన్నారు. కాకిలేటి అనంద్, వర్ధనపు సుధాకర్, దాసరి రాజు, పిల్లి నవరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణానికి చెందిన లోక్‌నందన్ అనే మూడేళ్ల చిన్నారి కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఈయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న స్థానిక వాకర్స్ క్లబ్ స్పందించి చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30వేల ఆర్థిక సాయాన్ని అందించారు. క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు, సభ్యులు గురువారం చిన్నారి కుటుంబానికి నగదును ఇచ్చారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మొగల్తూరుకు చెందిన పి.మోహనరావు, భీమవరానికి చెందిన జి.బలరామరాజు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వసుధా ఫౌండేషన్ వీరి ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. ఆర్థిక సహాయాన్ని కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం పాలకొల్లులో అందించారు.

దివ్యాంగుల వేదిక వాయిదా

నరసాపురం, న్యూస్‌టుడే: దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రభుత్వం అందించే ఉపకరణాల గుర్తింపునకు ఈ నెల 18న నరసాపురం పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించనున్న వేదిక అనివార్య కారణాలతో వాయిదా వేశామని దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుడు రామకుమార్ తెలిపారు. తదుపరి ఎప్పుడు నిర్వహించేది తొందరలోనే తెలియజేస్తామని, దీన్ని గమనించాలని ఆయన దివ్యాంగులకు సూచించారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా. మా క్లయింటు శ్రీ బోళ్ళ నర్శింహమూర్తి గారి కుమార్డు వెంకటస్వామి మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు వారి కోర్టులో ఈ దిగువ సూచించిన ఆస్తిపై Declaration and Possession కొరకు ఒ.యస్.నెం. 96/2024 అను దావా గ్రంథంను శ్రీయుతులు 1. బొల్లంపల్లి రమేష్, S/o. సత్యనారాయణ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, నౌడూరు, వీరవాసరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా నివాసితుడు అయినను ప్రస్తుతము అమెరికా దేశం మరియు ఆయన మామగారు శ్రీ నేమాని వీరవెంకట సత్యనారాయణ, S/o. నాగన్న, డోరు నెం. 15-7ఎ-2/ఎ, చర్చి వీధి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా అనువార్ల మధ్య జరిగిన దావా ఆస్తి కొనుగోలు దస్తావేజు నెం. 1122/2013, పాలకొల్లు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో ది. 28-02-2013న రిజిష్టరు కాబడిన ఈ దిగువ ఆస్తికి సంబంధించి కొనుగోలు వ్యవహారం చెల్లదని ప్రతివాదులుగా వారిని చూపిస్తూ అలాగే ఐ.ఎ.నెం. 339/2024 సదరు గ్రంథం నందలి పిటీషన్‌లో "స్టేటస్‌కో" అను మధ్యంతర ఉత్తర్వులు ది. 08-07-2024న వారిపైన ఈ దిగువ సూచించిన భూమిపై పొందియున్నారని అటువంటి పరిస్థితులలో కోర్టు వారి ఎదుట విచారణ కొరకు ఉన్న ఈ దావా గ్రంథం దాఖలా ఆస్తిని ప్రతివాదులు ఇరువురు ఉద్దేశ్యపూర్వకంగా జనులను నమ్మించి, గుట్టుచప్పుడు కాకుండా అమ్ముటకు యత్నిస్తున్నారని మా క్లయింటునకు తెలియవచ్చినది. కోర్టు విచారణలో ఉన్న ఆస్తిపై కొనుగోలు, బదలాయింపులు చట్టప్రకారం చెల్లనేరవని మా క్లయింటుపై అటువంటివి BIND కావని, అలాంటి వారిపై మా క్లయింటు చట్టప్రకారం తీసుకొనే చర్యలకు మీరు సంజాయిషీదారులు కాగలరని తెలియజేయడమైనది.

దావా ఆస్తి వివరం: పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ రిజిస్ట్రారులో చేర్చి, పాలకొల్లు రూరల్ వడ్లవానిపాలెం గ్రామ పరిధిలోని ఆర్.యస్.నెం. 4/4ఎను చేర్చి య. 0.18 సెంట్లు జిరాయితీ పల్లం భూమి ఈ క్రింది హద్దుల మధ్య.

తూర్పు: కసుకుర్తి సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** బోళ్ళ పేరయ్య గారి భూమి, **పడమర:** బోళ్ళ పేరయ్య గారి భూమి, **ఉత్తరం:** మా క్లయింటుకు చెందిన 4/2లోని భూమి.

యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

పాలకొల్లు సం/- **బొంతు నాగభూషణరావు (గాంధీ),** బి.ఎస్సీ, బి.ఎల్.
12-07-2025 **బొంతు ప్రతిభ,** బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్స్, పాలకొల్లు

(c) eenadu

తాడేపల్లిగూడెం

● తాడేపల్లిగూడెం ● తణుకు

గోగులమ్మకు విశేష పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామదేవత గోగులమ్మవారికి గ్రామస్థులు గురువారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాఢ మాసం పురస్కరించుకుని అమ్మవారికి సారె సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ క్రతువులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలి

అవగాహన కల్పిస్తున్న శ్రీతేజ

తణుకు, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడే చీకటి శక్తులపై పోరాటం చేయాలని విజయవాడకు చెందిన డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీతేజ పేర్కొన్నారు. గురువారం ఆ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొమరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారె సమర్పణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో కొలువైన ముసలమ్మ వారికి గురువారం వైభవంగా ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పుష్పాలతో అలంకరించి, ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రకరకాల పిండి వంటలు, స్వీట్లు, పండ్లను అమ్మవారికి సారెగా సమర్పించారు.

అమ్మవారికి సమర్పించిన పిండి వంటలు, స్వీట్లు, పండ్లు

ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

కూడళ్లు.. నరకానికి నకళ్లు

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 216ఏపై తణుకు వద్ద కూడళ్లు ప్రమాదకరంగా మారాయి. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు వీటి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. వాహనాలు మలుపు తిరిగే సమయంలో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. దీంతో పాటు రద్దీ నియంత్రణకు విభాగినులు కూడా లేకపోవడంతో సమస్య మరింత జటిలమవుతోందని చోదకులు వాపోతున్నారు.

ఈ ప్రాంతాల్లో.. జాతీయ రహదారిని ఆనుకుని దువ్వ, తేతలి గ్రామ కూడలి, తేతలి ఇండస్ట్రియల్ కూడలి, తేతలి వైజంక్షన్, షర్మిష్ఠ, ఉండ్రాజవరం, మహిళా కళాశాల కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిలో ఉండ్రాజవరం జంక్షన్, తేతలి వైజంక్షన్‌ను 2014- 19 తెదేపా ప్రభుత్వ హయాంలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించడంతో వీటి వద్ద పైవంతెన నిర్మాణాలు చేపడుతున్నారు. కోర్టు కేసు నేపథ్యంలో తేతలి వైజంక్షన్ వద్ద పిల్లర్ల దశలో పనులు నిలిచిపోగా.. ఉండ్రాజవరం జంక్షన్ వద్ద మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ప్రమాదకర కూడళ్లలో రహదారికి, రహదారికి మధ్యలో నిలుచునేందుకు కనీస స్థలం లేకపోవడంతో వాహనాలు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. జాతీయ రహదారి భద్రతా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

తేతలి ఇండస్ట్రియల్ కూడలి వద్ద మలుపులో ఢీకొన్న లారీలు (పాత చిత్రం)

తేతలి కూడలి మలుపు వద్ద

ఇవీ ఘటనలు

✶ తేతలికి చెందిన వీరవల్లి త్రిమూర్తులు తణుకు నుంచి వస్తూ తేతలి గ్రామ కూడలి వద్ద మలుపు తిరుగుతుండగా తాడేపల్లిగూడెం నుంచి వస్తున్న బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

✶ తేతలికి చెందిన గుత్తుల సత్యనారాయణ పనికి వెళ్లేందుకు జాతీయ రహదారి వైపు తిరుగుతుండగా తాడేపల్లిగూడెం నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందారు.

✶ తేతలి ఇండస్ట్రియల్ కూడలి వద్ద లోడుతో వస్తున్న లారీ మలుపు తిరుగుతుండగా మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 79950 67078
పెంటపాడు	: 79939 36123
తణుకు	: 85558 50851
అత్తిలి	: 91548 46774

పెంటపాడు, న్యూస్‌టుడే: ? పెంటపాడులోని ప్రధాన మురుగు కాలువ వ్యర్థాలతో పూడిపోయింది. ఫలితంగా ఎక్కడి మురుగు అక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. **-రాజేశ్, స్థానికుడు**

✔ వ్యర్థాలను తొలగిస్తాం. **-బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

? ముదునూరు ఎస్సీ కాలనీలోని పలు వీధుల్లో డ్రెయిన్లు వ్యర్థాలతో పూడిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. **- లక్ష్మణ్, స్థానికుడు**

✔ డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. చెత్త సేకరణ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. **- భావన ధాన్యలక్ష్మి, సర్పంచి**

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ? పట్టణంలోని భాగ్యలక్ష్మిపేట సంతాన గణపతి వీధిలో సీసీ రోడ్డు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో రోడ్డు ముంపునకు గురవుతోంది. **-నాగేశ్వరరావు, స్థానికుడు**

✔ సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం. **-ఏసుబాబు, కమిషనర్**

? స్థానిక తాళ్లముదునూరుపాడులో కుళాయిల నుంచి నీళ్లు రావడం లేదు. ట్యాంకర్లు సైతం రాకపోవడంతో తాగునీటికి అవస్థలు పడుతున్నాం. **-గోపాలకృష్ణ, స్థానికుడు**

✔ తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. **-ఏసుబాబు, కమిషనర్**

ఆర్వోఆర్లు సిద్ధం చేయండి

సిబ్బందికి సూచనలు చేస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అర్బన్ రీసర్వేకు సంబంధించి ఆర్వోఆర్ (రికార్డు ఆఫ్ రైట్స్) సిద్ధం చేయాలని కమిషనర్ ఏసుబాబు, తహసీల్దార్ సునీల్ కుమార్ సూచించారు. స్థానిక పురపాలక కార్యాలయంలో రీ సర్వేపై సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం పట్టణంలో భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టనున్నారు. రీ సర్వే వివరాలను కచ్చితత్వంతో అర్బన్ ల్యాండ్ రికార్డుల్లో ఆన్‌లైన్ చేసి ప్రజలకు ఆర్వోఆర్ అందించాలని సూచించారు. ఆగస్టు 2వ తేదీ ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ ఎంపికలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలో ఫార్మసీ విద్యార్థులకు ప్రిన్సిపల్ టి.అశోక్ ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ పలు విభాగాల్లో ముఖాముఖి నిర్వహించగా.. 50 మంది విద్యార్థులు కొలువులు సాధించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలువులు సాధించిన విద్యార్థులతో ప్రతినిధులు

ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

తణుకు, న్యూస్‌టుడే: మానవ గౌరవాన్ని కాపాడేందుకు న్యాయం ఎంతో అవసరమని సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకుడు తాడినాడ భాస్కరరావు, తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేశ్ అన్నారు. సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో గురువారం స్థానిక స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనం వద్ద అంతర్జాతీయ న్యాయదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్, సీనియర్ న్యాయవాది గొల్లపల్లి అంబేడ్కర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ప్రభాకర్, నాగేశ్వరరావు, పవన్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సత్కార గ్రహీతలతో నిర్వాహకులు

ఈతకొలను నిర్మాణానికి విరాళం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని కడకట్లలో నిర్మించిన ఈత కొలను అభివృద్ధికి దాతలు ముందుకొస్తున్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ రూ.లక్ష విరాళాన్ని అభివృద్ధి కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి పుర ప్రజలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూచిపూడి అనిల్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీకి నగదు అందజేస్తున్న శ్రీధర్

జగనన్న కాలనీ పేరుతో వైకాపా మోసం: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఇరగవరం మండలంలోని అయినపర్రు, ఓగిడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణులైన 36 మంది ఇన్‌పుట్ డీలర్లకు హెరిటేజ్ హోటల్‌లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించే ఇన్‌పుట్ డీలర్స్ పెస్టిసైడ్ దుకాణాల యజమానులు రైతులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ

ఆవులకు టీకాలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలోని పట్టింపాలెం, కొమ్ముగూడెం గ్రామాల్లో మండల పశువైద్యాధికారి టీవీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవులకు లంపీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల్లో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలంలోని మాధవరం, జగన్నాథపురం, కుంచనపల్లి, మెట్టఉప్పరగూడెం, ఇటుకులకుంట, తాళ్లముదునూరుపాడు, సీతారాంపేట, భాగ్యలక్ష్మీపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ● వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎపీఎస్ కాలనీ, గ్యాస్ ఏజెన్సీ పేట, కోట బొమ్మ కూడలి, గణేశ్ నగర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: తణుకు, ఇరగవరం, అత్తిలి విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ కె నరసింహమూర్తి తెలిపారు. తణుకు పట్టణంతో పాటు మండలంలోని పైడిపర్రు, మండపాక, ఇరగవరం మండలంలోని కంతేరు, కత్తవపాడు, పొదలాడ, కాకిలేరు, అత్తిలి మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వార్షిక మరమ్మత్తుల కారణంగా అత్తిలి మండలంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ కె.నరసింహమూర్తి తెలిపారు.

మనస్తాపంతో డ్రైవర్ బలవన్మరణం

దెందులూరు, న్యూస్‌టుడే: ఏలూరు కొత్తపేటకు చెందిన గొన్నబత్తుల శ్రీరామనాగ గణేశ్(38) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు పదిహేనేళ్ల క్రితం పెళ్లయింది. సంతానం లేకపోవడంతో ఎనిమిదేళ్ల కిందట భార్య నుంచి విడాకులు తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితం ఏలూరు ఆంధ్రా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమె కొన్నాళ్లుగా గణేశ్‌తో మాట్లాడటం మానేశారు. బుధవారం రాత్రి సదరు మహిళ ఇంటికెళ్లి గొడవ చేయడంతో.. ఆమె కుటుంబ సభ్యులు అతడిని కొట్టి స్తంభానికి కట్టేశారు. పెద్దలు సర్దిచెప్పడంతో వదిలేశారు. మనస్తాపానికి గురైన గణేశ్ గురువారం ఉదయం సోమవరప్పాడు జాతీయ రహదారి వద్ద లారీ క్యాబిన్‌లో ఉరేసుకున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'కూటమి చేసిన మోసాన్ని ప్రజలకు చెప్పాలి'

తణుకు, న్యూస్‌టుడే: అమాయక ప్రజలను చంద్రబాబు నమ్మించి మోసం చేసిన వైనాన్ని ప్రజలందరికీ తెలియజెప్పేందుకు వైకాపా శ్రేణులు కృషి చేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. గురువారం తణుకులోని ఆయన నివాసంలో పట్టణ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సవరణ నోటీసు

ది. 17-07-2025న పేజీ నం.7, తాడేపల్లిగూడెం జోన్ పేజీలో నా క్లయింట్ పట్నాల దుర్గారావు తరపున ప్రచురించిన మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో క్రెడిటర్ I.P.No. 29/2025 ప్రకటన creditor IP కి బదులుగా పొరపాటున డెటార్ ఐ.పి. సదేశం వలె ప్రచురణ కాబడినది. కావున సదరు ప్రకటనను ఉపసంహరించుకోవడమైనది అని యావన్మందికి బహిరంగంగా తెలియజేయడమైనది. సరియైన ప్రకటన ఈ రోజున ప్రచురణ చేయడమైనది.

సం/- వెదుళ్లపల్లి లీలాకృష్ణ
Advocate for Petitioner
Tadepalligudem, Cell: 94949 55662

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
క్రెడిటర్ I.P. No. 29/2025

బిట్వీన్:
పట్నాల దుర్గారావు, S/o పాపారావు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా ... పిటీషనర్
మరియు
1. అడ్డగర్ల శ్రీహరిబాబు, S/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా
2. అడ్డగర్ల అనసూయ, W/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా
3. అడ్డగర్ల నాగవెంకట సాంబశివరావు, S/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా
4. టంకల తులసి, W/o సత్యనారాయణ, పెద్దింటి వారి వీధి, భీమవరం, ప.గో.జిల్లా
5. ది అఫిషియల్ రిసీవర్, ఏలూరు, ప.గో.జిల్లా ... రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్ గ్రంధములోని దాఖలా 1వ రెస్పాండెంటు వారు పిటిషనర్‌కు ది. 07-07-2024న వ్రాయించి ఇచ్చిన ప్రోనోటు బాకీ తీర్చకుండా తనకు గల తాడేపల్లిగూడెం SRO, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ తాలూకు రి.స.నెం. 32/10లో గల డోర్ నెం. 12-06-5/8 కలిగిన 26.5 గజాల ఆర్‌సీసీ పైకప్పు గల షాపు, అసెస్మెంటు నెం. 10800013395, విద్యుత్తు సర్వీసు నెం. 03818 ఆస్తిని రెస్పాండెంట్-4 పేరిట ది. 13-03-2023వ తేదీన క్రయ దస్తావేజు నెం. 1656/2025రు దస్తావేజును భీమవరం SRO నందు రెస్పాండెంట్స్- 1 to 3 కలిసి రిజిస్టర్ చేసియున్నారు. సదరు దస్తావేజు రద్దు పరచుచూ 1వ రెస్పాండెంట్ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనర్, పై పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ నోటీసు ఇవ్వడమైనది. అందుపై ఎట్టి అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న ఎడల ది. 29-08-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలియపర్చవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

సం/- వెదుళ్లపల్లి లీలాకృష్ణ
తాడేపల్లిగూడెం Advocate for Petitioner
తేది: 18-7-2025 Tadepalligudem, Cell: 94949 55662

భాగస్వామ్య పింఛన్ల కోసం ఎదురుచూపులు

✪ పెంటపాడు మండలం పరిమెళ్లలోని పేద కుటుంబానికి చెందిన జల్లి పద్మ భర్త 13 నెలల క్రితం మృతిచెందారు. ఆమె కంటికి సంబంధించిన మందులు వాడుతున్నారు. ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లకు అవకాశం ఇవ్వడంతో దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పటికీ మంజూరు కాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

✪ పెంటపాడుకు చెందిన లక్ష్మి భర్త సత్యనారాయణ మృతిచెంది 10 నెలలు అవుతోంది. గత నెలలోనే పింఛను ఇస్తామని చెప్పినా ఇవ్వలేదు. ఈ నెలైనా ఇస్తారని ఆశపడినా మళ్లీ నిరాశే ఎదురైంది.

పెంటపాడు, న్యూస్‌టుడే: స్పౌజ్ పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. గ్రామాల వారీగా అర్హుల జాబితా సిద్ధం చేసి మూడు నెలలు దాటుతున్నా.. నేటికీ నగదు అందలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ భరోసా పథకంలో స్పౌజ్ పింఛను విభాగాన్ని ప్రవేశపెట్టింది. సామాజిక పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే ఆయన భార్యకు మరుసటి నెల నుంచే స్పౌజ్ పింఛను అందించాలని నిర్ణయించింది.

అనివార్య కారణాలతో..

2023 డిసెంబరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య స్పౌజ్ విభాగంలో పింఛను మంజూరు చేసేందుకు అర్హుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో 754 మందిని అర్హులుగా తేల్చింది. వీరికి జూన్ 12న రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పింఛన్లు అందజేయాలని నిర్ణయించారు. అనివార్య కారణాలతో కార్యక్రమాన్ని వాయిదా వేశారు.

రెండు నియోజకవర్గాల్లో వివరాలు ఇలా..

కొత్తగా మంజూరైన పింఛన్లు	
తాడేపల్లిగూడెం పట్టణం	103
తాడేపల్లిగూడెం మండలం	144
పెంటపాడు	109
తణుకు	93
తణుకు గ్రామీణం	97
ఇరగవరం	117
అత్తిలి	91

నగదు విడుదలైనా..

జులై ఒకటి తర్వాత పింఛన్లు పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ఆశించారు. రెండు నియోజకవర్గాల్లో 754 మందికి రూ.30.16 లక్షలు విడుదలైంది. నగదు అందజేతకు ఆదేశాలు రాకపోవడంతో.. మళ్లీ నిరాశ తప్పలేదు. 'ఉన్నతాధికారుల ఆదేశానుసారం తర్వాతనే స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేస్తాం. లబ్ధిదారులు ఆందోళన పడొద్దు' అని పెంటపాడు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు.

ఉరేసుకొని ఆత్మహత్య

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం రామచంద్రాపురానికి చెందిన జోగి వెంకట సత్యనారాయణ(45) గురువారం ఉదయం ఉరి వేసుకొని మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగి వెంకట సత్యనారాయణ కొద్దిరోజులుగా మద్యానికి బానిసై మతిస్థిమితం లేకుండా ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఇంట్లో ఫ్యానుకి ఉరి వేసుకున్నాడు. అతన్ని కుటుంబ సభ్యులు తణుకు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదుపై ఎస్సై స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

తణుకు, న్యూస్‌టుడే: అత్యవసర సమయాల్లో విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ ఏడుకొండలు కోరారు. గురువారం స్థానిక ఎస్సీఐఎం డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ యూనిట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ యూనిట్ సమన్వయకర్త సూర్య, వైస్ ప్రిన్సిపల్ ఫణిధర్, అధ్యాపకులు భూపాల్, విజయ్‌కుమార్, నాగభూషణ్ రెడ్డి, డా ఐవీ నారాయణ, వై విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఏడుకొండలు

ఎస్సీ జాబితాలో చేర్చాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రజకులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అడ్డాల నరసింహారావు, రజక జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూపూడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక రజక సామాజిక హాలులో ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 343 సవరణ చేసి రజకులకు న్యాయం చేయాలన్నారు. ప్రముఖ దేవాలయాల్లో పాలక మండలి కమిటీలో రజకులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యండమూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న నాయకులు

టిడ్కో ఇళ్లు అందజేయాలని డిమాండ్

తణుకు, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నరేంద్ర కూడలి వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా టిడ్కో నిర్మాణాలు పూర్తి చేయకపోవడం అన్యాయమన్నారు. లబ్ధిదారులకు బకాయిలు చెల్లించాలని బ్యాంకు నుంచి నోటీసులు వస్తున్నాయన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పీవీ ప్రతాప్, కేతా గోపాలన్, పెద్దిరాజు, బాబూరావు, నాగేశ్వరరావు, అజయకుమారి, త్రిమూర్తులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

చిత్రకారుడికి పురస్కారం

తణుకు, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్‌లో తాను పురస్కారం అందుకున్నట్లు తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డా వెంపటాపు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ సామల లక్ష్మయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైన్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 'ఇఫ్ ఐ వర్ టూ బి బోర్న్ టుమారో' శీర్షికతో గీసిన ఆయన చిత్రాన్ని ఈ నెల 14, 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించారు. దీనికి రూ.10 వేల నగదుతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రముఖులు అభినందించారు.

జ్ఞాపికను అందుకుంటున్న వెంపటాపు

కనీస వేతనాలు చెల్లించాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహా సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు బీమా సౌకర్యం కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తాడేపల్లిగూడెం ప్రాజెక్టుకు సంబంధించి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలిగా జె.శ్యామల కుమారి, కార్యదర్శిగా ఎండీ హసీనా బేగం, కోశాధికారులుగా ఆర్.అనురాధ, వి.కనకమహాలక్ష్మి ఎన్నికయ్యారు.

సమావేశంలో పాల్గొన్న యూనియన్ నాయకులు

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
తణుకు & భీమవరం లో

Apollo HOSPITALS

20 జులై 2025 | 10 AM - 1:30 PM
భాగ్యశ్రీ ఆసుపత్రి, నాదెళ్ల వారి వీధి, తణుకు.
20 జులై 2025 | 2:30 PM - 5:30 PM
కృష్ణ హాస్పిటల్, ఉండి రోడ్, భీమవరం.

ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.

డా కిరణ్ వర్మ ఉద్దరాజు
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్
MBBS, MS (Orthopaedics)

• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు • మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.

అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

IN THE DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayan Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh

Case No.OA.No.26/2025
Summons under Sub Section 4 of section 19 of the Act, read with sub rule 2 of rule 5 of RDBI Rules, 1993.

Between :
State Bank of India, Tanuku Branch, West Godavari District,
Rep by its Chief Manager ... Applicant Bank
AND
Smt. Mandru Kusuma ... Defendant
To
Def. Smt.Mandru Kusuma, D/o. M.George, H.No.9-224, Opp.Panchayathi Devarapalli (M), Yernagudem Village, East Godavari District-534313

SUMMONS TO THE DEFENDANT BY THE WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA -26/2025 filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on 24/07/2025.

WHEREAS, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, OA-26/2025 filed against you for recovery of debts of Rs.88,31,481/- ps (Application and copies of document enclosed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 24/07/2025 at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this date : 09-07-2025
Signature of the Officer
Authorized to issue Paper Publications

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
శుక్రవారం జులై 18, 2025
5

యాప్‌తో ఆకతాయిల ఆట కట్టించు

◆ హాట్ స్పాట్‌లపై నిఘా బృందాల కళ్లు
◆ ఆపదలో రక్షణ కవచంలా 'శక్తి' బృందాలు

చరవాణుల్లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న మహిళా పోలీసులు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళలు, యువతులపై ఆగడాలకు ఇంకా అడ్డుకట్ట పడటం లేదు. ఆకతాయిలు రెచ్చిపోతూనే ఉన్నారు. ఈలలేస్తూ.. గోల చేస్తూ అతివలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వెకిలి చేష్టలతో వేధిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు రక్షణ కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. అందులో భాగంగా వారికి కొండంత అండగా నిలిచేందుకు శక్తి బృందాలను ఏర్పాటు చేసింది. సాంకేతికంగానూ రక్షణ కవచాన్ని అందించింది. శక్తి యాప్‌తో పాటు పోలీసు అధికారులతో కూడిన శక్తి బృందాలను ఏర్పాటు చేసింది. సమస్యాత్మక, జన సమూహ ప్రాంతాల్లో(హాట్ స్పాట్) నిత్యం నిఘా ఉంచి విద్యార్థినులు, మహిళలకు రక్షణగా నిలుస్తున్నారు.

● మొత్తం ఆరు బృందాలు: జిల్లాలో ఏప్రిల్ 16న మొత్తం ఆరు శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక ఎస్సై, ఇద్దరు మహిళా, ముగ్గురు పురుష కానిస్టేబుళ్లు ఉంటారు. కడప డివిజన్‌లో రెండు, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్లకు ఒక్కో శక్తి బృందాన్ని నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఇందులో మొత్తం 42 మంది సిబ్బంది, ఏడుగురు ఎస్సైలు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రత్యేకంగా స్కూటీ వాహనాలనూ కేటాయించారు.

● వేధిస్తే స్టేషన్‌కు తరలింపు: శక్తి బృందాలు పాఠశాలలు, కళాశాలలు, హోటళ్లు, బస్టాండ్లు, మార్కెట్, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సాధారణ దుస్తుల్లో సంచరిస్తుంటారు. ఎక్కడైనా ఆకతాయిలు అల్లరి చేష్టలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన వెంటనే అదుపులోకి తీసుకొని సమీప స్టేషన్‌లకు తరలిస్తారు. సదరు చేష్టల తీవ్రతను బట్టి కేసులు నమోదు చేస్తున్నారు. చిన్నపాటివైతే కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నారు.

● శక్తి బృందాలకు జిల్లా వ్యాప్తంగా మార్చిలో 327, ఏప్రిల్(159), మే(191), జూన్(210), జులైలో ఇప్పటి వరకు 90 ఫోన్ కాల్స్ వచ్చాయి. వీటిల్లో మహిళలను వేధిస్తున్నారనే ఫోన్ కాల్సే ఎక్కువ.

● అయిదు లేదా పది నిమిషాల్లో వస్తారు: ఫోన్ కాల్ వచ్చిన అయిదు లేదా పది నిమిషాల్లో శక్తి బృందాలు ఘటనా స్థలానికి చేరుకుంటాయి. మహిళలు, విద్యార్థినులకు శక్తి యాప్, బృందాలు భరోసా కల్పిస్తున్నాయి. ఇందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలలు, వర్కింగ్ ఉమెన్ వసతి గృహాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

\- అశోక్ కుమార్, ఎస్పీ

విస్తృతంగా అవగాహన సదస్సులు: శక్తి బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికి సుమారు 1,500 వరకు అవగాహన సదస్సులు నిర్వహించాయి. బాలికల చరవాణుల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. వారి సాయంతో గృహిణులు, ఇతర యువతుల చరవాణుల్లోనూ డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఏ సమయంలో ఆపద ఎదురైనా యాప్ ద్వారా పోలీసులను సంప్రదిస్తే క్షణాల్లోనే సంఘటన స్థలానికి చేరుకుంటామని భరోసా కల్పిస్తున్నారు.

తిరుపతి- చర్లపల్లెకు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తిరుపతి- చర్లపల్లె మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలు(07481)ను ఆగస్టు మాసంలో నడపనున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఆగస్టు 3, 10, 17, 24 తేదీల్లో ఉంటుందని పేర్కొన్నారు. తిరుపతిలో రాత్రి 9.10 గంటలకు బయలుదేరి రాజంపేటకు రాత్రి 10.45, కడప 11.30 గంటలకు, ఎర్రగుంట్ల అర్ధరాత్రి 12.20కి చేరుకుని తాడిపత్రి, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల్, వనపర్తి రోడ్, మహబూబ్‌నగర్, ఉందానగర్, కాచిగూడ మీదుగా చెర్లపల్లెకు మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుందని వివరించారు. తిరుగు ప్రయాణంలో ప్రత్యేక రైలు(07482) ఆగస్టు 4, 11, 18, 25 తేదీల్లో చెర్లపల్లె నుంచి తిరుపతికి వెళ్తుందని తెలిపారు. చెర్లపల్లెలో రాత్రి 7.20 బయలుదేరి ఎర్రగుంట్లకు తెల్లవారుజామున 4.40, కడప 5.25కు, రాజంపేట 6.30 గంటలకు చేరుకుని తిరుపతి మంగళవారం ఉదయం 9.30 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ఇంతకీ ఆమెను చంపిందెవరు!

◆ హత్య కేసులో వీడని చిక్కుముడులు
◆ ఆధారాల వేటలో పోలీసు అధికారులు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- జమ్మలమడుగు: జమ్మలమడుగు మండలం గండికోటలో ఈ నెల 14న ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైంది. అప్పటి నుంచి అనుమానితులు, బాధితులను పోలీసులు పలుమార్లు విచారిస్తున్నారు. అయినా ఈ హత్యకు గల కారణాలు అంతుబట్టడం లేదు. హత్యోదంతం కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో చిక్కుముడులు విప్పేందుకు పోలీసులు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఓ కొలిక్కి రావడం లేదు. 'హత్య కేసులో కీలక ఆధారం లభించింది. సాయంత్రం లోపు వివరాలు తెలుపుతాం' అంటూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ చెప్పారు. ఆ తర్వాత నిర్ధారణ కాకపోవడంతో పోలీసులు మళ్లీ మొదటి నుంచి విచారణ ప్రారంభించారు. యువతి సోదరుడిని గురువారం ఉదయం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే రోజు గండికోట వెళ్లిన అతని ఫోన్ కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు.

విద్యార్థిని మృతదేహం పడి ఉన్న స్థలాన్ని మళ్లీ పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

గండికోట వెళ్లిన సోదరుడు

లోకేశ్ అనే యువకుడు విద్యార్థినిని ద్విచక్ర వాహనంపై గండికోటకు వెళ్లిన సమయాన్ని కళాశాల యాజమాన్యం నుంచి ఆమె సోదరుడు తెలుసుకున్నారు. ప్రొద్దుటూరు నుంచి 40 కి.మీ దూరంలో ఉన్న గండికోటకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. మార్గమధ్యంలో లోకేశ్‌తో పాటు అతని బంధువులకు ఫోన్లు చేశారు. ఉదయం 8.30 గంటలకే లోకేశ్‌తో పాటు విద్యార్థిని గండికోటకు చేరుకున్నట్లు టోల్‌గేట్ వద్ద సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. యువతి సోదరుడు వస్తున్నారనే అనుమానంతో లోకేశ్ యువతిని వదిలేసి ద్విచక్ర వాహనంపై ఒంటరిగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు విద్యార్థిని సోదరుడు అక్కడికి చేరుకున్నారు. పదిహేను నిమిషాల పాటు ఉండి గండికోటలోనే ఉన్నారు. లోకేశ్ అక్కడ లేడని తెలుసుకుని వెనుదిరిగినట్లు చెబుతున్నారు. గండికోటలో 12 గంటల వరకు బతికే ఉన్న విద్యార్థిని.. ఆ తర్వాత ఎలా హత్యకు గురైందనే కోణంలో పోలీసులు ఇప్పుడు విచారిస్తున్నారు.

జమ్మలమడుగులోనే మకాం

లోకేశ్ వెళ్లిపోయిన తర్వాత విద్యార్థిని ఒంటరిగా మిగిలింది. దీంతో అల్లరిమూకలు ఈ అమ్మాయిపై కన్నేసి ఏమైనా పాల్పడ్డాయా అనే కోణంలోనూ పోలీసులు విచారణ సాగిస్తున్నారు. నిందితులను గుర్తించడానికి సరైన సాంకేతిక ఆధారం లేకపోవడంతో గురువారం ఉదయం నుంచి మళ్లీ కేసు పునర్విచారణ చేపట్టారు. కడప నుంచి క్లూస్‌టీం, సాంకేతిక బృందాలు, స్పెషల్ పార్టీ పోలీసులు గండికోటలో మృతదేహం లభించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఎస్పీ అశోక్ కుమార్ మూడు రోజులుగా జమ్మలమడుగులోనే మకాం వేసి దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. పోలీసు సాంకేతిక బృందం సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. గండికోటలో 150కి పైగానే ఉన్న ప్రైవేట్ అద్దె గదులు, లాడ్జిల యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే దాదాపు 60 మంది వరకు అనుమానితులను పోలీసులు విచారించారు.

మృతదేహంపై కమిలిన గాయాలు

ఇంటర్ విద్యార్థిని పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో పలు విస్తుగొలిపే అంశాలు వెలుగుచూశాయి. ఆ అమ్మాయి మృతదేహం లభ్యమైనప్పుడు ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. శరీరంపై పలుచోట్ల కమిలిన గాయాలు కనిపించాయి. భుజంపై రెండుచోట్ల పెద్దగా కమిలిన గాయాలున్నాయి. ముక్కు, పెదవులపై కనిపించింది. అరికాళ్లు కమిలిపోయి ఉన్నాయి. పొట్ట లోపల కాలేయం పగిలిపోయిందని పీఎం నివేదికలో తేలింది. నిందితులు పిడిగుద్దులు కురిపించి, రాళ్లు, కర్రలతో దాడి చేసి చంపి ఉంటారని పోలీసులు అంచనాకు వచ్చారు.

ప్రతి ఎకరాకు నీరు కూటమితోనే సాధ్యం

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రతి ఎకరాకు సాగు నీరందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద అధికారులతో కలిసి ఆయన కేసీ కాలువకు గురువారం నీటిని విడుదల చేశారు. తొలుత గంగమ్మ తల్లికి పూజలు చేసి జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కమలాపురం, కడప నియోజకవర్గాల్లోని వేల ఎకరాలకు కాలువ ద్వారా నీరందుతుందన్నారు. జీఎన్ఎస్ఎస్ కాలువ పనులు కూడా పూర్తయితే నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరందుతుందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ చిన్నపుల్లయ్య, ఏఈ గంగిరెడ్డి, కేసీ కాలువ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు, వల్లూరు మండలాల రైతులు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి

ప్రమాదాల పెరుగుదల ఆందోళనకరం

రాయచోటి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రహదారులపై గుర్తించిన బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రమాద రహిత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. 2024 ఏడాదితో పోలిస్తే 2025లో ప్రమాదాలు, మరణాలు, క్షతగాత్రుల సంఖ్య పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల మధ్య ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు.

చరవాణులు గోడ దూకుతున్నాయట!

◆ నెపం నెట్టేసేందుకు సిబ్బంది యత్నం
◆ రెండో రోజూ కొనసాగిన విచారణ పర్వం

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప కేంద్ర కారాగారాన్ని చరవాణుల గోల వీడటం లేదు. ఇక్కడ శిక్ష అనుభవిస్తున్న కొందరు ఖైదీల వద్ద ఇటీవల తరచూ దొరుకుతుండటం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఉదంతాలపై 'ఈనాడు'లో 'కడప జైలులో ఇంటి దొంగలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన రాజమహేంద్రవరం జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ బుధవారం ఇక్కడికి వచ్చారు. రెండో రోజైన గురువారం కూడా విచారణ కొనసాగించారు. జైలులోకి చరవాణులు ఎలా చేరుతున్నాయనే విషయాలపై క్షుణ్ణంగా ఆరా తీస్తున్నారు.

● సిబ్బందిని శాసిస్తున్న ఖైదీ!: ప్రహరీ అవతల నుంచి చరవాణులను జైల్లోకి విసిరివేస్తున్నారని విచారణలో భాగంగా కొందరు సిబ్బంది డీఐజీకి తెలిపారు. దీంతో ఆయన తీవ్ర స్థాయిలో ప్రతిస్పందించారు. గోడ అవతలి వైపు నుంచి లోపలికి విసరడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సిబ్బందిలోని కొందరు ఖైదీలకు అందజేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ వద్ద దొరికిన చరవాణిని రిమ్స్ ఠాణాలో అప్పగించామని అధికారులు డీఐజీకి వివరించారు. ఆ చరవాణి నుంచి అతను ఎవరికి ఫోన్ చేశారనే వివరాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. జైలులో శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీని పిలిపించి మాట్లాడగా.. తాను జైలు సిబ్బందికి డబ్బులిస్తున్నానని.. తన వద్దకు రాకుండా ఆపడం మీవల్ల కాదని తెలిపినట్లు సమాచారం. గత నాలుగు నెలల నుంచి సదరు ఖైదీ వద్దనే 11 చరవాణులను గుర్తించడం గమనార్హం. కడప కేంద్రకారాగారంలో అధీనంలో నడుస్తున్న పెట్రోల్ బంకు కూడా ప్రస్తుతం ఓ ఖైదీ కనుసన్నల్లోనే సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మన కడప.. స్వచ్ఛ గడప

కడప నగరపాలక, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో కడప నగర పాలక సంస్థకు మెరుగైన ర్యాంకులు దక్కాయి. జాతీయ స్థాయిలో 31వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో విశాఖపట్టణం, రాజమహేంద్రవరం తర్వాత మూడో స్థానాన్ని దక్కించుకుంది. 3- 10 లక్షల్లోపు జనాభా గల పెద్ద నగరాల్లో చేపట్టిన సర్వేలో ఈ ర్యాంకులు లభించాయి. ఇంటింట చెత్త సేకరణలో 100 శాతం, చెత్త సేకరణ దశలోనే తడి చెత్త, పొడి చెత్తగా(సెగ్రిగేషన్) వేరు చేసే అంశంలో 48 శాతం పనితీరును కనబరిచింది. గార్బేజ్ రహిత నగరాలకు(జీఎఫ్‌సీ) ఇచ్చే రేటింగ్‌లో సింగిల్ స్టార్‌ను, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన(ఓఎఫ్‌డీ) అంశంలో డబుల్ స్టార్ రేటింగులను సాధించింది. రాష్ట్ర స్థాయిలో కడప మూడో స్థానంలో నిలవడంపై కమిషనర్ మనోజ్‌రెడ్డి, వైద్యాధికారి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలోనూ మెరుగైన ర్యాంకును సాధించడానికి ఇప్పటి నుంచి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాలోని కొన్ని పురపాలకాలు మెరుగైన ఫలితాలు సాధించగా.. మరికొన్ని వెనుకబడి ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.



ఉమ్మడి జిల్లాలోని నగర, పురపాలక సంస్థలు.. ర్యాంకులు...

నగర, పురపాలక సంస్థ	జాతీయ స్థాయి ర్యాంకు	రాష్ట్ర ర్యాంకు	ఇంటింట చెత్త సేకరణ (శాతం)	సెగ్రిగేషన్	జీఎఫ్‌సీ	ఓడీఎఫ్ స్టార్లు
కడప	31	03	100	48	01	02
పులివెందుల	368	12	68	32	–	02
రాయచోటి	518	25	60	22	–	01
ప్రొద్దుటూరు	626	43	70	11	–	ఓడీఎఫ్
మదనపల్లి	708	70	75	29	–	ఓడీఎఫ్
యర్రగుంట్ల	1,314	72	76	09	–	ఓడీఎఫ్
బద్వేల్	722	75	70	35	–	ఓడీఎఫ్
రాజంపేట	1,428	95	78	01	–	01
జమ్మలమడుగు	1,460	102	74	30	–	01
మైదుకూరు	1,462	104	57	21	–	01
కమలాపురం	1,508	117	77	24	–	ఓడీఎఫ్

ఇదేం పని నాయనా!

● భూములు బొక్కిన ఎమ్మెల్సీ తమ్ముడు
● స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

ఈనాడు, కడప: జగన్ రాజ్యంలో ఊరికొక భూబకాసురుడు తయారయ్యాడు. అధినేత ఆశీస్సులతో జనం భూములను లెక్క పెట్టలేనంతగా మింగేశారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని వందల ఎకరాల్లో పాగా వేశారు. ఈ విషయంలో కొందరు ప్రజాప్రతినిధులు ఇంకొన్ని ఆకులు ఎక్కువ చదివారు. ప్రజా ప్రయోజనాన్ని గాలికొది స్వార్థానికి పెద్దపీట వేసుకున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆక్రమిత భూముల్లో ఏకంగా ఎస్టేట్‌లు నిర్మించుకున్నారు. ఈ తరహా వ్యవహారంలో వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సోదరుడు, కాశినాయన జడ్పీటీసీ సభ్యుడు డి.సత్యనారాయణరెడ్డికి ఇప్పుడు భంగపాటు ఎదురైంది. అధికారంలో ఉండగా బొక్కిన భూములను రెవెన్యూ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు.

నాయనపల్లె వద్ద భూముల చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్ తదితరులు

● విద్యుత్తు సర్వీసులు.. అరటి తోటలు: కాశినాయన మండలం నాయనపల్లె వద్ద సర్వే నంబరు 130, 129/1, 217 సర్వే నంబర్లలో 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూముల్ని జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, మరికొందరు ఆక్రమించుకుని ఎస్టేట్ నిర్మించుకున్నారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ అధికారులు గత ఏప్రిల్‌లో సర్వే నిర్వహించారు. దాదాపు 316.5 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు గుర్తించారు. అతనితో పాటు బినామీల ఆధీనంలో దాదాపు 500 ఎకరాల వరకు ఉన్నట్లు గుర్తించారు. ఆక్రమిత భూముల్లో అరటి తోటల సాగు చేపట్టారు. జలకళ కింద బోర్లు ఏర్పాటు చేయించుకున్నారు. ఎస్పీడీసీఎల్ నుంచి విద్యుత్తు సర్వీసులు కూడా అక్రమంగా తీసుకున్నారు. సర్వేలో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్‌కు బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ నివేదించారు.

● హెచ్చరిక బోర్డుల ఏర్పాటు: వైకాపా నేత భూదందాను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించారు. భూముల్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఆర్డీవోతో పాటు తహసీల్దార్ తదితర రెవెన్యూ బృందం భూముల్లోకి గురువారం ప్రవేశించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసింది. వ్యవసాయ విద్యుత్తు సర్వీసులను తొలగించడంతో పాటు ఇకపై భూముల్లోకి ప్రవేశించే పక్షంలో పోలీసు కేసు పెట్టాలని సిబ్బందిని ఆర్డీవో ఆదేశించారు. యంత్రాలు భూముల్లోకి వచ్చే పక్షంలో సీజ్ చేయాలని, పంటల సాగుకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో ఎస్టేట్‌కు రెవెన్యూ యంత్రాంగం తాళం వేసినట్లైంది.

ప్రాణాన్ని క్షయం కానీయొద్దు

◆ ముందస్తు గుర్తింపు చికిత్సతో నివారణ
◆ అంతమే పంతమంటూ పాలకుల కార్యాచరణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మారిన జీవన శైలి.. కొన్ని దురలవాట్లు.. ఇంకొన్నిచోట్ల పనిచేసే ప్రదేశాలు క్షయకు కారణమవుతున్నాయి. జిల్లాలో 3,05,972 మందికి పరీక్షలు చేయాలని వైద్య శాఖాధికారులు నిర్ణయించారు. ఇప్పటికే 29,125 మంది నుంచి గళ్ల నమూనాలు సేకరించి పరీక్షించారు. అందులో 210 మంది క్షయ బారిన పడినట్లు నిర్ధారించారు. ప్రతిరోజూ 350- 400 వరకు నమూనాలకు పరీక్షలు చేస్తుండగా అందులో 8-12 మంది బాధితులున్నట్లు వెలుగుచూస్తోంది. కొందరు సకాలంలో గుర్తించలేక మృతి చెందుతున్నారు. క్షయ బారిన పడితే ప్రాణాలు కోల్పోవడమే అనే భయం నిన్నటి వరకు ఉండేది. అభివృద్ధి సాధించిన శాస్త్ర, సాంకేతిక, వైద్య రంగం ఇప్పుడు ప్రాణాలకు భరోసా ఇస్తోంది. ఇదే క్రమంలో క్షయ ముక్త్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. 2027 నాటికి క్షయ అంతం.. మన పంతం అనే నినాదంతో పూర్తిగా అరికట్టేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాయి. ఇందుకుగాను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

క్షయ నివారణపై ప్రచారం చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

◆ ఇవీ లక్షణాలు: రెండు వారాలుగా ఎడతెగని దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గి బక్కచిక్కిపోవడం, నీరసం, అలసట, ఛాతీలో నొప్పి, ఆయాసం, దగ్గితే రక్తం రావడం, రాత్రి పూట చెమటలు పట్టడం, మెడ, చంకలు, గజ్జల్లో వాపు, గడ్డలు రావడం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా పరీక్షలు చేయించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

◆ పరీక్షలకు ఆదేశాలు: అరవై ఏళ్ల వయసు పైబడిన వారికి, ధూమపానం, మద్యం సేవించడం, మధుమేహం, అన్ని రకాల క్యాన్సర్లు, గత అయిదేళ్లలో మందులు వాడి నయమైన, ఖైదీలు, పాఠశాలలు, కళాశాల వసతి గృహాలు, కుటీర, భారీ పరిశ్రమలు, ఇటుక బట్టీలు, గనుల్లో పనిచేస్తూ పోషకాహార లోపంతో బాధపడుతున్న వారికి వైద్యసిబ్బంది క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తారు.

◆ అభయమిస్తున్న పాలకులు: క్షయ బాధితులకు ఆరు నెలలకు సరిపడా ఖరీదైన మందులను ఉచితంగా అందిస్తారు. పోషకాహారం తినడానికి ప్రతినెలా రూ.వెయ్యి చొప్పున ఆరు నెలల పాటు బాధితుడి వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తారు. ఈ విషయాలపై జిల్లా క్షయ నివారణ అధికారి ఎస్. రవిబాబు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నిర్మూలనపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. లక్షణాలున్నవారు పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరించాలని కోరారు.

జిల్లాలో సాధారణ పరీక్షలు.. నమోదైన కేసుల వివరాలు...

సంవత్సరం	చేసిన పరీక్షలు	నిర్ధారణ	మందుల పంపిణీ	మృతులు
2021	45,330	4,395	4,395	183
2022	36,250	4,938	4,938	136
2023	41,999	4,385	4,385	105
2024	70,958	4,168	4,168	98
2025 (జూన్ వరకు)	30,592	1,953	1,953	12

పచ్చి మిర్చి.. కొనబోతే కళ్లు తేలేసి

◆ పక్షం రోజుల్లో కిలో రూ.100కి చేరిన ధర

లింగాల, న్యూస్‌టుడే: పచ్చి మిర్చి ధర ఘాటెక్కింది. బహిరంగ విపణిలో కిలో పక్షం రోజుల కిందట రూ.20 పలికింది. ప్రస్తుతం రూ.100కు చేరింది. కొనబోతే వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. నిన్నటి వరకు అంతగా ధరలు లేకపోవడంతో పలువురు రైతులు తోటలను తొలగించారు. ఇప్పుడు అనూహ్యంగా పైకి ఎగబాకడంతో దిగుబడులు సాధించిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వేముల, వేంపల్లె, సింహాద్రిపురం, తొండూరు మండలాలతో పాటు నల్లపురెడ్డిపల్లె, అంబకపల్లె, నల్లగొండువారిపల్లె, మురారిచింతల, లింగాల, ఇప్పట్ల, యరమరెడ్డిపల్లె, ఎగువపల్లె, దిగువపల్లె, కోమన్నూతల గ్రామాల్లో పచ్చి సాగు ఎక్కువ. ఎకరా పచ్చిమిర్చి సాగుకు సేద్యం, నారు, కలుపుతీత, మందుల పిచికారీ, సేంద్రీయ ఎరువులు, సస్యరక్షణ మందులకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. 150 నుంచి 200 బస్తాల దిగుబడులు వస్తాయి. ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచి దిగుబడులు రాగా వ్యాపారులు 53 కిలోల బస్తా రూ.500 కొనుగోలు చేశారు. తరుగు, సంచి పేరుతో 300 గ్రాముల వరకు ఉచితంగా వారికి రైతులు ఇవ్వాల్సి వస్తోంది. జులై మొదటి వారం నుంచి మొదటి కోతలో నాణ్యమైన ఉత్పత్తులు ఉండటంతో బస్తా రూ.3 వేలు పలకగా.. రెండో కోతలో రూ.2,500 పలుకుతోంది.

మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసిన పచ్చిమిర్చి దిగుబడులు

బరువులెత్తారు.. సత్తా చాటారు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అస్మిత లీగ్ పోటీలు ఉద్యంతం ఉత్కంఠగా సాగుతున్నాయి. కడపలోని వైఎస్సార్ క్రీడా పాఠశాలలో రెండో రోజైన గురువారం మహిళలకు వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు గెలుపు కోసం తలపడ్డారు. తొలుత స్టెప్ సీఈవో సాయిగ్రేస్ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మహిళలు క్రీడల్లో రాణిస్తుండడం అభినందనీయమన్నారు. మహిళల భాగస్వామ్యం మరింత పెంచేందుకు అస్మిత లీగ్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందించారు. క్రీడలను క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి జగన్నాథరెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ సంఘం ఉపాధ్యక్షుడు జిలానీబాషా, క్రీడా పాఠశాల శిక్షకులు, ఖేలో ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

చల్లంగ చూడు గంగమ్మ

సిద్దవటం, న్యూస్‌టుడే: శీతల గంగమ్మ శోభాయాత్ర సిద్దవటం మండలం మాధవరం పరిధి పార్వతీపురంలో గురువారం కనులపండువగా సాగింది. తొలుత గంగమ్మకు ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. మహిళా భక్తులు పొంగళ్లు సమర్పించారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, తెదేపా రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భారీ జనసందోహం మధ్య అమ్మవారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1.GUNTUR 4.KADAPA
2.E.GODAVRI 5.NELLORE
3.W.GODAVRI 6.ANANTAPUR
CONTACT
Supreme®
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

జ్ఞాపకాల మదిలో..
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : ✆ 99899 97626

(c) eenadu

ప్రభుత్వ పథకాలపై సంతృప్తి స్థాయి పెరగాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి జిల్లా అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేసి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కడప కలెక్టరేట్ నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీరో పావర్టీ, పీ-4 పాలసీ, బంగారు కుటుంబాలు, మార్గదర్శకాలు, గ్రామసభలు వంటి పలు అంశాలపై కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఎంఎస్‌ఎంఈ పార్కుల స్థల పరిశీలన పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. సేవలపై ప్రజల నుంచి సానుకూలత పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, కమిషనర్ మనోజ్‌రెడ్డి, పరిశ్రమల శాఖజీఎం చాంద్‌బాషా, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, జిల్లా రిజిస్ట్రార్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో సమీక్ష చేస్తున్న ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్

పనుల జాప్యంతో ఆగిన నీటి సరఫరాపై ఎంపీ ఆరా

చాపాడు, న్యూస్‌టుడే: కృష్ణపట్నం-హుబ్లీ రహదారి నిర్మాణంలో భాగంగా చాపాడు మండలం ఏటూరు కాల్వ వద్ద నిర్మిస్తున్న వంతెన పనులను అనకాపల్లి ఎంపీ, రిత్విక్ సంస్థ అధినేత సీఎం. రమేష్ పరిశీలించారు. గురువారం సీఎం. రమేష్ స్థానిక ఇంజినీర్లతో రోడ్డు పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కేసీ కాలువ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ గురివిరెడ్డి ఆయన్ను శాలువతో సత్కరించారు. కేసీ కాలువకు నీరొదిలి మూడు రోజులైనా ఏటూరు కాల్వ ద్వారా లక్ష్మీపేట తూముకు నీరందకుండా పోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఇందుకు కారణమైన కొత్త తూము నిర్మాణ పనుల జాప్యంపై ఎంపీ ఆరా తీశారు. త్వరగా పనులు పూర్తిచేసి లక్ష్మీపేట తూముకు నీరొచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు వీరశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

TMB తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
నంద్యాల శాఖ, నం.25/629-a, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస నగర్, టీటీడీ రోడ్, నంద్యాల, ఏపీ - 518501.
ఫోన్ 9177701974 ఈమెయిల్ ఐడి: nandyal@tmbank.in
L65110TN1921PLC001908

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.75,00,000/-
ధరావతు: రూ.7,50,000/-

అమ్మకం తేదీ: 21.08.2025 మ.3.00 గం.

[illegible]

ప్రదేశం: నంద్యాల
తేదీ: 15-07-2025
అధీకృత అధికారి
తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ

TMB తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
నంద్యాల శాఖ, ఐంటి నం. 25/629-a, రామ్‌సాయి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాసనగర్, టీటీడీ రోడ్, నంద్యాల, ఏపీ - 518501.
ఫోన్ నం.9177701974, ఈమెయిల్ ఐడి: nandyal@tmbank.in
L65110TN1921PLC001908

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net
రిజర్వు ధర: రూ.1,25,00,000/-
ధరావతు: రూ.12,50,000/-
ఇ-వేలం తేదీ: 21-8-2025

[illegible]

ప్రదేశం: నంద్యాల
తేదీ: 15-7-2025
అధీకృత అధికారి
తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ

ఉపాధి శిక్షణ... భవితకు నిచ్చెన

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : వారంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు. ఇంటర్, డిగ్రీ వరకు చదువుకొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి పొందాలని భావించారు. అందులో భాగంగా కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో కారు డ్రైవింగ్, ఫొటోగ్రఫీలో ఉచితంగా శిక్షణ పొందుతున్నారు. శిక్షణానంతరం పలు బ్యాంకుల ద్వారా రుణసాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వారిని 'న్యూస్‌టుడే' పలుకరించింది. వివరాలు వారి మాటల్లోనే..!

ఫొటోగ్రఫీలో మెలకువలు నేర్చుకుంటున్న యువకులు

ఫొటోగ్రఫీ అంటే ఇష్టం

మాది చిట్వేల్ మండలంలోని కె.ఎస్.అగ్రహారం. డిగ్రీ పూర్తి చేశాను. నాకు చిన్నప్పటి నుంచి ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలుసుకున్నాను. 20 రోజులుగా శిక్షణ పొందుతున్నాను. ఫొటోలు, వీడియోలు తీయడంలో మెలకువలు నేర్చుకున్నాను. శిక్షణ అనంతరం బ్యాంకు రుణంతో ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకుంటాను. **- సిద్దేశ్వర్, చిట్వేల్**

డ్రైవింగ్‌లో శిక్షణ

మాది చాపాడు మండలంలోని చిన్నవరదాయపల్లె. పదో తరగతి వరకు చదువుకున్నాను. నాన్న మల్లేష్ వ్యవసాయం చేస్తున్నారు. శిక్షణ సంస్థలో డ్రైవింగ్ నేర్పించడంతో పాటు కారుకు మరమ్మతులు చేయడంపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం సొంతంగా కారు తీసుకుని ఉపాధి పొందుతాను. దీని ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తాను. **- నాగమల్లేష్ యాదవ్**

అవకాశాలు మెరుగు

మాది రాజంపేటలోని వెంకటపల్లె. నేను ఇంటర్ పూర్తి చేశాను. నాకు ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంటే ఇష్టం. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శిక్షణ పూర్తయిన అనంతరం హైదరాబాద్ వెళ్లి యుట్యూబ్ ఛానల్స్ ప్రారంభిస్తాను. సినిమా రంగంలో ఉపాధి పొందేందుకు ప్రయత్నం చేస్తాను. **- అరవింద్**

శిక్షణ బాగుంది..!

మాది ముద్దనూరు మండలం. నేను ఐటీఐలో ఎలక్ట్రికల్ ట్రేడ్ పూర్తి చేశాను. అనంతరం చిన్న చిన్న ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్నాను. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో డ్రైవింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని ఇక్కడ చేరాను. శిక్షణ బాగుంది. శిక్షణ ముగిశాక సొంతంగా కారు కొనుగోలు చేసి ఉపాధి పొందుతాను. **- నాగేంద్ర ప్రసాద్**

14 వేల మందికి పైగా శిక్షణ

కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా 2003 నుంచి ఇప్పటి వరకు 14,628 మందికి వివిధ రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చాం. ఇందులో 11,017 మందికి స్వయం ఉపాధి కల్పించాం. చాలా మందికి బ్యాంకుల ద్వారా రుణ సాయం వచ్చేలా చూశాం. ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా స్థిరపడవచ్చు. **- ఆరీఫ్, కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్**

నీళ్లు అడుగుతాడు... గొలుసులు లాక్కెళ్తాడు

☆ చోరీల కేసులో నిందితుడి అరెస్టు
☆ రూ.10 లక్షల విలువైన నగలు స్వాధీనం

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : దాహంగా ఉంది. . నీళ్లు ఇవ్వమని మహిళలను అడుగుతాడు.. నీళ్ల కోసం వారు ఇంట్లోకి వెళ్తుండగా వెనకాలే వెళ్లి మెడలోని బంగారు గొలుసును లాక్కుని పరారవుతాడు. ఇలా ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రాంతాల్లో ఆరు గొలుసు చోరీలకు పాల్పడిన నిందితుడిని పెండ్లిమర్రి పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ. 10 లక్షలు విలువైన ఆరు బంగారు గొలుసులు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఈ నెల 2న గంజాయి అక్రమ రవాణా కేసులో వైవీయూ వద్ద అరెస్టు చేసి 1,500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కోర్టు అనుమతితో పెండ్లిమర్రి పోలీసులు ఈ నెల 16న అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించగా ఆరు గొలుసు చోరీలు చేసినట్లు అంగీకరించాడు. ఈ మేరకు గురువారం కడప డీఎస్పీ కార్యాలయంలో నిందితుడిని మీడియా ఎదుట హాజరు పరిచారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరాల మేరకు.. జమ్మలమడుగు మండలం దేవగుడికి చెందిన పట్టనేతి నవీన్ కూరగాయల వ్యాపారం చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో డబ్బుల కోసం మహిళ మెడల్లో బంగారు గొలుసులు లాక్కెళ్లడం, గంజాయి అక్రమ రవాణా చేయడం మొదలు పెట్టాడు. ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా ఎంచుకుని గొలుసులు లాక్కెళ్లేవాడు. ఇప్పటి వరకు తొండూరు, చెన్నూరు, పులివెందుల, వీఎన్.పల్లె, కమలాపురం, పెండ్లిమర్రి తదితర ప్రాంతాల్లో ఆరు గొలుసు చోరీలకు పాల్పడ్డాడు. బంగారు గొలుసులను ఎక్కడా విక్రయించకుండా తన ఇంట్లోనే భద్రపరిచాడు. నిందితుడి నుంచి బంగారు గొలుసులు, ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పెండ్లిమర్రి సీఐ చల్లనిదొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కాశీప్రసాద్ (54) గురువారం మృతి చెందారు. నంది మండలం గ్రామానికి చెందిన కాశీప్రసాద్ బుధవారం రాత్రి ద్విచక్రవాహనంపై కడపకు వెళ్తుండగా యోగివేమన విశ్వవిద్యాలయం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

గొర్రెల కాపరి మృతదేహం లభ్యం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని సోమశిల ముంపు గ్రామం కుడమలూరు శివారు మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద పెన్నానదిలో గల్లంతైన దవంతరంపల్లికి చెందిన గొర్రెల కాపరి తోడేటి నరేష్ (29) మృతదేహం గురువారం లభ్యమైంది. గొర్రెలు, పొట్టేళ్లను మేత కోసం నాలుగు రోజుల కిందట ముంపు గ్రామాలకు తోలుకొని వలస వెళ్లారు. స్నానం చేసేందుకు బుధవారం పెన్నానదిలోకి దిగి గల్లంతయ్యారు. బంధువులు, స్థానికులు, పోలీసులు గాలించినా ఆచూకీ లభించలేదు. రెండో రోజు నది పరివాహక ప్రాంతంలో సీఐ బాబు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టి నరేష్ మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప సర్వజన ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నకిలీ నోటరీలపై కేసు నమోదు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలో గత రెండేళ్ల నుంచి నకిలీ నోటరీలు తయారు చేస్తున్న రమాదేవి, హెల్పర్ సిద్దయ్యపై గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. బద్వేలు పట్టణంలో నరసింహులు అడ్వకేట్, నోటరీలు తయారు చేస్తారు. ఆయన పేరుతో పోరుమామిళ్లలో గత రెండేళ్లుగా నకిలీ నోటరీలు తయారు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

హత్య కేసులో అన్నాచెల్లెళ్లు అరెస్టు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలో మంగళవారం రాత్రి జరిగిన హత్య కేసులో అన్నాచెల్లెళ్లను అరెస్టు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఎర్రముక్కపల్లెకు చెందిన సుబ్బరాయుడు (31) మద్యం మత్తులో భార్య హరితను చిత్రహింసలకు గురి చేసేవారు. ఈ నెల 15న రాత్రి భార్యాభర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో హరిత తన భర్త సుబ్బరాయుడును బలంగా నెట్టేయడంతో ఆయన తల గోడకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు హరిత, ఆమె సోదరుడు హరికృష్ణను అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరుపరచగా రిమాండు ఆదేశించినట్లు సీఐ పేర్కొన్నారు.

'వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేకే నా భర్త ఆత్మహత్య'

మృతుడు అమర్నాథ్ భార్య గంగాదేవి ఆరోపణ

సింహాద్రిపురం, న్యూస్‌టుడే : వడ్డీ వ్యాపారుల ఒత్తిడి భరించలేకే తన భర్త ఆత్మహత్య చేసుకున్నారని మండలంలోని అగ్రహారానికి చెందిన గంగాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పులివెందులలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక తన భర్త సాకే అమర్నాథ్ (43) ఈ నెల 9న విషద్రావణం తాగి ఆత్మహత్యకు యత్నించారన్నారు. చికిత్స కోసం పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా గురువారం మృతి చెందారన్నారు. వ్యవసాయం, జేసీబీ నిర్వహణ కోసం తన భర్త సుమారు రూ.15 లక్షల వరకు అప్పులు చేశారన్నారు. వడ్డీ వ్యాపారులు తన బంగారం, ఇల్లు, పొలాన్ని స్వాధీనం చేసుకోవటంతో పాటు వడ్డీలపై వడ్డీలు వేయడంతో ఒత్తిడి భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఈ ఘటనపై ఎస్‌ఐ రవికుమార్ మాట్లాడుతూ.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాఠశాల మరమ్మతులకు చర్యలు

స్పందనకు వందనం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని నర్వకాటిపల్లె పంచాయతీ అరుంధతీ కాలనీ (రైల్వేకాలనీ)లో దెబ్బతిన్న ప్రాథమిక పాఠశాల తరగతి భవనానికి మరమ్మతులు చేయిస్తామని మండల ప్రత్యేకాధికారి వల్లూరు బ్రహ్మయ్య పేర్కొన్నారు. పాఠశాల శిథిలావస్థలో ఉండటంపై 'ఈనాడు'లో ఈ నెల 8న 'తలపై గండం. . తలపుల్లో పాఠం' అనే శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎంఎస్‌ఓ బ్రహ్మయ్యతో పాటు ఎంఈవో వెంకటసుబ్బయ్య గురువారం పాఠశాలను పరిశీలించారు. పైకప్పు పాడై సిమెంటు పెచ్చులు రాలిపోయి ఇనుప చువ్వలు బయట పడినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి బ్రహ్మయ్య స్పందించి సమగ్ర శిక్ష అభియాన్ అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. అనంతరం నర్వకాటిపల్లె ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మనబడి నాడు-నేడు రెండో విడతలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నట్లు ఉపాధ్యాయుడు చెప్పారు. పైకప్పు దెబ్బతినడంతో వర్షం కురిస్తే ఉరుస్తుందని వివరించారు. ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని ఎంఎస్‌ఓ తెలిపారు.

దెబ్బతిన్న తరగతి గదిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి బ్రహ్మయ్య, ఎంఈవో వెంకటసుబ్బయ్య

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-16 పురుషుల మల్టీ డే రెండో రౌండ్ క్రికెట్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. గురువారం మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 65.3 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. రుత్విక్ కల్యాణ్ 40, వెంకట కార్తిక్ 34 పరుగులు చేశారు. కడప బౌలర్లలో చెన్నకేశవ 5, కశ్యప్‌రెడ్డి, జయప్రణవశాస్త్రి చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఛేదనలో కడప జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది.

★ కేఓఆర్‌ఎం మైదానంలో నెల్లూరు - అనంతపురం జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన నెల్లూరు జట్టు 59.5 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌటైంది. అలెన్‌లియో 61, సుశాంత్ 42 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లలో కిరణ్‌కుమార్ 5, సంజయ్, దేవాన్ష్ చెరో రెండేసి వికెట్లు తీసుకున్నారు. ఆపై అనంతపురం బ్యాటింగ్ చేసి తొలి రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. నెల్లూరు బౌలర్ నేత్రానంద 3 వికెట్లు తీసుకున్నారు.

చెన్నకేశవ

అలెన్‌లియో

కిరణ్‌కుమార్

యూరియా నిల్వల తనిఖీ

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : జిల్లాలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు, వ్యవసాయశాఖ అధికారుల బృందం గూడ్స్‌లో వచ్చిన ఎరువుల నిల్వను తనిఖీ చేసింది. గురువారం కడప రైల్వేస్టేషన్‌లో అన్‌లోడ్ చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. యూరియాలో జిల్లాకు 991 టన్నులు రాగా ప్రైవేటు డీలర్లకు 591, మార్క్‌ఫెడ్‌కు 400 టన్నులు కేటాయించారు. అన్నమయ్య జిల్లాకు వచ్చిన 348 టన్నుల్లో ప్రైవేటు డీలర్లకు 79 టన్నులు, మార్క్‌ఫెడ్‌కు 269 టన్నులు పంపారు.

బద్వేలు ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా విజయలక్ష్మి

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు వ్యవసాయ మార్కెట్టు యార్డు కమిటీ ఛైర్‌పర్సన్‌గా భాజపాకు చెందిన పి.విజయలక్ష్మి పేరును ఖరారు చేశారు. గురువారం సాయంత్రం 66 వ్యవసాయ మార్కెట్టు కమిటీలకు కూటమి ప్రభుత్వం నామినేటడ్ పదవులను భర్తీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు బద్వేలు ఏఎంసీకి కూడా ఛైర్‌పర్సన్‌గా పి.విజయలక్ష్మి పేరును ప్రకటిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

మంత్రి లోకేశ్‌ను విమర్శిస్తే ఊరుకోం..!

పులివెందుల, న్యూస్‌టుడే : మంత్రి లోకేశ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డిపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. పులివెందులలోని తన నివాసంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2005 అక్టోబరు 18న జరిగిన జంట హత్యకేసులో అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన విషయాన్ని మర్చిపోయి జగన్ మంచివారని భజన చేయడం సరికాదన్నారు. వైఎస్ కుటుంబం తెదేపా నాయకుల ఇళ్లను, పులివెందులలో జరిపిన విధ్వంసకర దృశ్యాలను మీడియాకు చూపించి విమర్శించారు. పులివెందులలో రాజకీయం చేయాలంటే తెదేపాలో కీలకంగా ఉన్న వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయాలని అప్పట్లో మాజీ సీఎం వైఎస్సార్‌కు జగన్ ఫోన్ చేసి చెప్పిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దీంతో తమపై హత్యాయత్నం కేసులు పెట్టారని వాపోయారు. పోలీసులను అడ్డుపెట్టుకుని వైఎస్ కుటుంబం రాజకీయం చేస్తోందని విమర్శించారు. మీకు అండగా నిలిచిన మంత్రి లోకేశ్‌ను విమర్శించడం సరికాదని హితవు పలికారు. జగన్ వద్ద మంచి పేరు తెచ్చుకునేందుకు సతీష్‌రెడ్డి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. అనంతరం సీఎం సహాయనిధి కింద 39 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.27,45,081 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. తెదేపా నాయకులు అంకిరెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, మైసూరారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జ్ఞానేశ్వరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

మార్కెటింగ్ శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఏపీ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జేసీ అదితిసింగ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒప్పంద పద్ధతిలో ఉద్యోగ నియామకం ఉంటుందన్నారు. బీఎస్సీ హార్టీకల్చర్, అగ్రికల్చర్, ఎంబీఏ విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా దేవుని కడప రోడ్డులోని సహాయ మార్కెటింగ్ సంచాలకుల కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు..

మారుతీనగర్ : నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్)లో పలు విభాగాలకు సంబంధించి అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్, చరిత్ర, ఎకనామిక్స్, జియాలజీ, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్ సబ్జెక్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీన ఉదయం 10.30 గంటలకు కళాశాలలోని ప్రిన్సిపల్ కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : బదిలీలు పొందిన ఉపాధ్యాయుల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం కడప నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏపీటీఎఫ్ నాయకులు డీఈవో షంషుద్దీన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల బదిలీలు పొందిన సగం మంది ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు లేని కారణంగా జూన్ నెల వేతనాలు చెల్లించలేదన్నారు. రిలీవర్లు రాని కారణంగా పాత పాఠశాలల్లోనే పని చేస్తున్న ఉపాధ్యాయులందరినీ తక్షణమే రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షుడు గురయ్య, జిల్లా కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, నరసింహులు, గురయ్య, మణికుమార్ పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయాలు లేకుండా చర్యలు

తొండూరు, పులివెందుల, న్యూస్‌టుడే : నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ రమణ సూచించారు. మండల పరిధిలోని మదార్ల విద్యుత్తు కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొండూరు, సింహాద్రిపురం మండలాల సిబ్బందితో తొండూరు విద్యుత్తు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం పులివెందుల డివిజన్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలిచ్చారు. పెండింగులో ఉన్న బకాయిల వివరాలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, డీఈఈ జయసుధాకర్‌రెడ్డి, ఏఈ బాలసుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ వద్ద పరికరాలను పరిశీలిస్తున్న విద్యుత్తు శాఖ ఎస్‌ఈ రమణ

హామీల అమలులో నిర్లక్ష్యం తగదు

బద్వేలు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బద్వేలు బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయుల ప్రాంతీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలను ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఈ నెల నాటికి నాలుగు డీఏలు, సీపీఎస్ ఉద్యోగులకు 2018 జులై, 2019 జనవరి డీఏల బకాయిలు పెండింగులో ఉన్నాయన్నారు. పెన్షనర్ల సమస్యలను కూడా తీర్చలేదన్నారు. మరణిస్తే అంత్యక్రియల ఖర్చులకు ప్రభుత్వం సాయం చేయడం లేదన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారానే పాఠశాలలోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవీ. సుబ్బారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతంరెడ్డి, రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలుకు డిమాండ్

కడప విద్య, న్యూస్‌టుడే : 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్రప్రభుత్వ ఉత్తర్వు 57 ప్రకారం పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్షుడు శెట్టెం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానం అమలుకు ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జరగనున్న నిరసనల్లో పాల్గొంటామని తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tractor for Sale 1) AP39UR4337 - New Holand 3230 Model-2023. 2) AP40BR8927 - TAFE MF 6028 Model-2023 ఎక్కడ ఎలా ఉన్న కండీషన్‌లో అమ్మకమునకు కలవు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, కడప Cell: 8500667209, 9440909832.

JOBS

FACULTY/ TEACHERS

శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయ, తిరుపతి CBSE సంస్థలో పనిచేయుటకు మహిళా వైస్ ప్రిన్సిపాల్ (CBSE పాఠశాల అనుభవం అవసరం) హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ రెసిడెన్షియల్ మహిళా వార్డెన్ జీతం అనుభవానికి అనుగుణంగా ఉంటుంది. ✆ 7997555530, 7997557999, 9000256532.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

మఠానికి రూ.లక్ష విరాళం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి మఠ కల్యాణ మహోత్సవానికి ఆస్ట్రేలియా దేశ వాస్తవ్యులు స్వాతి, మంజునాథ్ రూ.లక్ష విరాళాన్ని మఠం సిబ్బందికి అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

దువ్వూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికెళ్లాక చరవాణిలో యూట్యూబ్, ఆటలు, ఇన్‌స్టాగ్రామ్, టీవీలు చూడటంలాంటివాటికి దూరంగా ఉండి చదువుతో పాటు క్రీడలు, యోగ, ధ్యానాన్ని అలవర్చుకోవాలని ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎస్.కవితాప్రసన్న సూచించారు. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మానసిక రుగ్మతలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడూ కూడా ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా నిర్భయంగా రాయాలని తెలిపారు.

కేసీ కాలువకు నీరు విడుదల

పెద్దముడియం, న్యూస్‌టుడే: కేసీ ప్రధాన కాలువకు అధికారులు నీరు వదలడంతో చివరి ఆయకట్టు గ్రామాలైన సుద్దపల్లె, జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు ఎండుముఖం పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో కేసీకి నీరు విడుదల కాగా ఆనందంగా ఉన్నారు.

సుద్దపల్లె-జంగాలపల్లె కేసీ కాలువలో ప్రవహిస్తున్న నీరు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

దువ్వూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ఖాజామొహిద్దీన్ పిలుపునిచ్చారు. దువ్వూరు మండలం కృష్ణంపల్లెలో గురువారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ ఆస్తిలో మహిళలకు కూడా సమాన వాటా, ఆస్తి క్రయ, విక్రయాల్లోని సమస్యలను చట్టాల ద్వారా ఎలా పరిష్కరించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. కేసులను సామరస్యపూర్వకంగా రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వై.సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణయ్య, ఎస్సై వినోద్‌కుమార్, ఏపీజీ డైరెక్టర్ వడ్డాని వెంకటరమణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ఖాజామొహిద్దీన్

పారిశుద్ధ్యం అధ్వానం.. కాలువలు అస్తవ్యస్తం

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

అయోధ్యనగర్ వీధిలోని కూడలి వద్ద తొలగించిన ఇనుప చువ్వలు

ప్రొద్దుటూరుపట్టణం రామేశ్వరం పరిధిలోని వరలక్ష్మి అపార్టుమెంటు, నేతాజీనగర్ 1,2,3 వీధులు, గురవయ్యతోట, అయోధ్యనగర్, బంగారయ్యకొట్టాల వీధుల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. వరలక్ష్మి అపార్టుమెంటు, అయోధ్యనగర్‌లోని కూడళ్ల వద్ద కాలువలపై ఇనుప గ్రిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నట్లు ఆ ప్రాంతాలవాసులు ఆవేదనను తెలిపారు. వీటిని సరిచేయాలని పురపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా ఏర్పాటులో జాప్యం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కూడళ్ల వద్ద ప్రమాదం జరగకుండా కొందరు బండరాళ్లను ఏర్పాటు చేశారు. నేతాజీనగర్ ఒకటి, మూడో వీధి, బంగారయ్యకొట్టాల వీధుల్లో మురుగుకాలువలు దెబ్బతిన్నాయి. దీంతో వ్యర్థాల పారుదల కష్టంగా మారింది. కాలువలు అడుగుభాగంలో దెబ్బతిని ఉండడంతో పూడిక తొలగిస్తున్నా దుర్వాసన వస్తోంది. అయోధ్యనగర్‌కు ఎదురుగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్తడబ్బా ఏర్పాటు చేయాలని గృహస్థులు చాలా సార్లు పురపాలక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లలోని చెత్త తరలించేందుకు ప్రతిరోజూ నిర్దేశిత సమయం నిర్ణయించాలని అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అయోధ్యనగర్‌ను మూడు వీధులుగా విభజించాలని పురాధికారులకు విన్నవించారు. వసంతపేటలోని సాయిబాబా దేవాలయం ఎదురుగా ఉన్న వీధిలో కాలువను నిర్మించినా వర్షాకాలంలో నీరు వెళ్లే పరిస్థితి లేక కొద్దిసేపు నిలిచిపోతోంది.

బంగారయ్యకొట్టాలవీధిలో దెబ్బతిన్న మురుగుకాలువ

ఎట్టకేలకు బోర్డు ఏర్పాటు

కొండాపురం, న్యూస్‌టుడే: కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని కొండాపురం మండలం చౌటిపల్లె గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల (బాలికల) విద్యాలయానికి వెళ్లేందుకు గతంలో నూతన బైపాస్ రోడ్డు పక్కన సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ బోర్డును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బోర్డు పడిపోయింది. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై బోర్డు లేకపోవడంతో విద్యాలయం దారి అర్థం కాక ఇబ్బంది పడుతున్నారని గత నెల 22వ తేదీ 'ఈనాడు'లో 'సూచిక బోర్డు లేక.. దారి తెలియక..' శీర్షిక కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యాలయం సిబ్బంది ప్రధాన రహదారిపై బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

న్యాయం చేయాలని బాధితుల వినతి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక మీనాపురం రోడ్డులో కొన్న ప్లాట్లకు పాసుపుస్తకాలు ఇవ్వడంతో బాధితులకు అన్యాయం, మోసం జరిగినట్లు కొత్తపల్లె సర్పంచి శివచంద్రారెడ్డి గురువారం బాధితులతో కలిసి తమకు న్యాయం చేయాలని తహసీల్దారు గంగయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. జాతీయ రహదారి పరిధిలో ఉన్న వెంచర్ భూములకు పరిహారం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టాలని కోరారు. ఈ భూ వివాదంపై కోర్టును ఆశ్రయించాలని తహసీల్దారు బదులిచ్చారు.

పంట కాలువల నిర్మాణం పూర్తి చేయరూ..

మైదుకూరు, న్యూస్‌టుడే: తెలుగుగంగ ప్రాజెక్టు మైదుకూరు డివిజన్ పరిధిలోని పంట కాలువలు, పిల్లకాలువల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణ డీఈఈ గోపీనాథ్‌ను కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో అధికారితో చర్చించారు. తెలుగుగంగకు అనుబంధంగా ఉన్న చెరువులకు నీరు విడుదలపై చర్చించినట్లు తెలిపారు.

పేదలకు చీరల పంపిణీ

మహిళకు చీర అందజేస్తున్న సినీ నటుడు రాజ్‌కుమార్, రమాదేవి దంపతులు

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురంలోని రామసుబ్బారెడ్డి కాలనీలో ప్రముఖ సినీ నటుడు రాజ్‌కుమార్ ఆయన భార్య రమాదేవి పేదలకు చీరలను గురువారం పంపిణీ చేశారు. రమాదేవి సోదరుడు, రాజ్‌కుమార్ బావమరిది సీఎం రవీంద్రనాథరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం పేదలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎం రవీంద్రనాథరెడ్డిని కోల్పోవడం తీరని లోటని మండల ప్రజలు బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం ఇందిరమ్మ, సీఎం సురేష్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో పూడిక పనులు ప్రారంభం

మైదుకూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని గాంధీనగర్, మాబునగర్‌లో పరిసరాలు బాగు, పారిశుద్ధ్య మెరుగుకు కమిషనర్ ఎం.శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 10 మంది కార్మికులను రంగంలోకి దింపారు. మంగళవారం నిర్వహించిన వాక్ విత్ 'ఈనాడు'లో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. పరిసరాల్లో చెత్తా చెదారం తొలగించడంతోపాటు మురుగుకాలువలో పూడికతీత పనులు మొదలు పెట్టారు. దీంతో స్థానికులు సంతోషించారు.

గాంధీనగర్‌లో పనులు చేస్తున్న కార్మికులు

చలో విజయవాడ కరపత్రాల ఆవిష్కరణ

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలోని డిస్కం, జెన్‌కో, ట్రాన్స్‌కోలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఈనెల 21న చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఏఐటీయూసీ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. గురువారం ఈ మేరకు స్థానిక ఈఆర్వో కార్యాలయం వద్ద గోడ పత్రాలను వారు విడుదల చేశారు. నాయకులు లక్ష్మీనారాయణ, ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను విడుదల చేస్తున్న కార్మిక నాయకులు

ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే చర్యలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రావతి హెచ్చరించారు. దుకాణాల్లో శానిటరీ కార్యదర్శులతో కలిసి ఆకస్మిక దాడులు చేసి 40 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకుని రూ. 12,300 జరిమానా విధించామన్నారు. గురువారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మైకుల ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించామన్నారు. ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే ఆ దుకాణాన్ని జప్తు చేస్తామని చెప్పారు.

దుకాణాల్లో జప్తు చేసిన కవర్లు

చురుగ్గా తాగునీటి పైపులైను పనులు

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏటూరు గ్రామ సమీపంలోని చిత్రావతి నది నుంచి పునరావాస కాలనీలకు తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పనులను భాజపా సీనియర్ నాయకుడు శివనారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. చిత్రావతి నది నుంచి తాళ్లప్రొద్దుటూరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి రూ.1.74 కోట్లు, కె.సుగుమంచిపల్లెకు రూ.1.98 కోట్లు, ఓబన్నపేటకు రూ.1.94 కోట్లు, కొండాపురం పునరావాస కాలనీలకు రూ.1.50 కోట్లతో చేపట్టిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నాయకులు శంకర్‌రెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నేడు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలక కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరగనుంది. తమ వార్డులోని పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయల కల్పనకు సంబంధించి 99595 55838 చరవాణికి చేసి పురజనులు తెలిపి పరిష్కరించుకోవాలని కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంగారిమఠం తహసీల్దారు కార్తీక్ బాధ్యతలు స్వీకరించారు. మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యాలయంలోకి పనులకోసం వచ్చే వారిని గౌరవించి పనులను చేయాలని సూచించారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

ఎరువు దుకాణాల్లో తనిఖీ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: నాణ్యత, అనుమతి కలిగిన ఉత్పత్తులను విక్రయించాలని కర్నూలు డీఆర్డీ ఏడీఏ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని పలు ఎరువులు, మందుల దుకాణాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు

బద్వేలు, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని డీసీహెచ్ హిమదేవి క్షేత్రస్థాయి వైద్యాధికారులను ఆదేశించారు. బద్వేలు ప్రభుత్వాసుపత్రిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లోని రోగులను పరామర్శించారు.

సంక్షేమ పథకాల అమలేది?

కలసపాడులో కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా, తదితరులు

కలసపాడు, న్యూస్‌టుడే: చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నలు అడగాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి డి.ఆదిత్యరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కల్యాణ మండపంలో వైకాపా శ్రేణులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీ' క్యూఆర్ కోడ్ కరపత్రాలను విడుదల చేశారు. తల్లికివందనం, ఉచిత గ్యాస్ వంటి హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదన్నారు. నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, సుదర్శన్, గురివిరెడ్డి, ఎస్.రామకృష్ణారెడ్డి, బి.నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి అసమ్మతి వర్గం నాయకులు, అనుచరులు పాల్గొనలేదు.

అవిశ్వాసానికి మద్దతిస్తాం

మైదుకూరు, న్యూస్‌టుడే: పురపాలక ఛైర్మన్ మాచనూరు చంద్రపై అవిశ్వాసం పెట్టి ఛైర్మన్ పదవి నుంచి దించి తెదేపా వారిని ఛైర్మన్‌గా చేసుకుంటే వైకాపా సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. తెదేపా కార్యకర్తలను రక్షించుకోవాలనే చిత్తశుద్ధి సుధాకర్‌యాదవ్‌కు ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టి దించాలని సవాల్ విసిరారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ పురపాలక ఎన్నికల్లో తెదేపా తరపున పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయిన ధనపాల జగన్‌కు కూటమి ప్రభుత్వం వచ్చాక ఏఎంసీ ఛైర్మన్ పదవి ఏమైనా ఇచ్చావా అంటూ సుధాకర్ యాదవ్‌ను ప్రశ్నించారు. వైకాపాకు రాజీనామా చేసిన చంద్రా నుంచి డబ్బు తీసుకోలేదంటే అతన్ని ఛైర్మన్ పదవి నుంచి దించాలని డిమాండు చేశారు. మైదుకూరు పురపాలకలో అవిశ్వాస తీర్మానం పెట్టి ఎందుకు చంద్రాను దింపలేక పోతున్నారని ప్రశ్నించారు.

మీ కౌన్సిలర్లతో రాజీనామా చేయిస్తే చాలు

మైదుకూరు, న్యూస్‌టుడే : మీ మద్దతు మాకు అవసరం లేదు. దమ్ము ధైర్యం ఉంటే మీ కౌన్సిలర్లను రాజీనామా చేయించు. మా తెదేపా వారిని ఛైర్మన్‌గా చేస్తానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి సవాల్ విసిరారు. పురపాలకలో ఛైర్మన్ విషయంలో మాజీ ఎమ్మెల్యే గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విసిరిన సవాల్‌కు ఎమ్మెల్యే ప్రతి సవాల్ విసురుతూ వీడియో సందేశం పంపారు. పురపాలక ఎన్నికల్లో ఛైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన జగన్‌పై మాజీ ఎమ్మెల్యేకు ప్రేమ పుట్టుకొచ్చిందని, ఎన్నికల సందర్భంగా చేసిన జగన్‌పై చేసిన అరాచకం మరచిపోయారా అని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా డబ్బు తీసుకున్నారని చంద్ర చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా తెదేపా వారి మధ్య వర్గపోరును సృష్టించే ప్రయత్నం చేయడం మాజీ ఎమ్మెల్యేకు సరికాదన్నారు. రఘురామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న 2011-19 మధ్య పురపాలకలో అవినీతి జరిగిందని అవినీతిపై ఆరోజు ప్రశ్నించక పోవడంతో అందులో ఆయనకు భాగం ఉందని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే వైకాపా లక్ష్యం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం, కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడమే లక్ష్యంగా వైకాపా పనిచేస్తోందని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆరోపించారు. గురువారం ఆయన ప్రొద్దుటూరులో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న వ్యాపారులు, పెట్టుబడిదారులను మాజీ సీఎం జగన్ బ్యాచ్ అడ్డుకుంటోందని ఆరోపించారు. బనకచర్ల లాంటి నీటి ప్రాజెక్టులపై జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. నాయకులు గోమేధికం సుదర్శన్, కూనపురి రామునాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, పక్కన నాయకులు

కంకర వాహనాల అడ్డగింత

కేశలింగాయపల్లె వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

మైదుకూరు, న్యూస్‌టుడే : గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల కోసం కంకర తరలించే వాహనాలతో రహదారి దుమ్ము రేగుతున్నా చర్యలు చేపట్టక పోవడాన్ని నిరసిస్తూ గురువారం రాత్రి మైదుకూరు పురపాలక కేశలింగాయపల్లె గ్రామం వద్ద టిప్పర్లను గ్రామస్థులు అడ్డుకున్నారు. పలుమార్లు హెచ్చరించినా చర్యలు చేపట్టక పోవడంపై ఆగ్రహించారు.

జమ్మలమడుగు గ్రామీణ: జీవో నంబరు 36 ప్రకారం వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇప్పించాలని, మృతి చెందిన కార్మికులకు మట్టి ఖర్చులు పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎంప్లాయీస్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం జమ్మలమడుగు పాతబస్టాండ్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు ఏసుదాసు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శివన్న, మైకల్ బాబు, చెన్నయ్య, యాకోబు, జయలక్ష్మి, ప్రభావతి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని..

జమ్మలమడుగు గ్రామీణ: గండికోటలో ఈ నెల 14వ తేదీన జరిగిన ఇంటర్ విద్యార్థిని హత్యకు కారుకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థినులు, అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిరసన చేపట్టారు. గండికోటలో పటిష్ఠ భద్రత లేపోవడంతో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైందన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

డిజిటల్ గదుల పరిశీలన

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాజులగురివాయపల్లె గ్రామ ప్రజలు పాఠశాలను అభివృద్ధి చేసేందుకు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారని, కాన్వెంట్ రహిత గ్రామంగా ముందుకు సాగడం ఎంతో శుభపరిణామమని డీఈవో షంషుద్దీన్ గ్రామ ప్రజలను అభినందించారు. పీ4 మార్పులో భాగంగా ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డీఈవో సందర్శించారు. అందులో భాగంగా డిజిటల్ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేశారు. పిల్లలు సమాధానం చెప్పడంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరనాయక్, హెచ్ఎం దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణ శివార్లలోని దొండపాడు రోడ్డు వంక సమీపంలో (ఎస్టీపీ) సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు తహసీల్దారు శోభన్‌బాబు, కమిషనర్ శేషఫణి గురువారం స్థల పరిశీలన చేశారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు వంక సమీపంలోని వలసపల్లె గ్రామ పరిధిలోని 194 సర్వే నంబర్ 50 సెట్ల స్థలాన్ని పరిశీలించారు. పెద్దనపాడు సమీపంలో చెత్తను వేరు చేసే పరిశ్రమల ఏర్పాటుకు స్థలాన్ని వారు పరిశీలించారు.

యువకుడికి తీవ్రగాయాలు

క్షతగాత్రుడు మాణిక్యరాజు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: అనంతగిరి గ్రామ సమీపంలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొన్న సంఘటనలో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు.. కొండాపురం మండలం చౌటిపల్లె గ్రామానికి చెందిన మాణిక్యరాజు గురువారం సెల్‌ఫోన్ కోసం ద్విచక్రవాహనంలో జమ్మలమడుగుకు వచ్చి తిరిగి వెళ్తుండగా అనంతగిరి మలుపు వద్ద ముద్దనూరు వైపు నుంచి కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన మాణిక్యరాజును స్థానికులు తొలుత జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అనంతరం నంద్యాలకు తరలించారు.

PUBLIC NOTICE

Under the instructions of client Patan Rahamathun, W/o Late Rasool Khan, resident of D.No.6/42-1, Mydukuru Village & Mandal, Kadapa District. I am issuing the following notice to the general public that my client is going to mortgage the below mentioned property as security by way of registered mortgage. The original registered link document bearing Sale deed document No. 553/1974 dated 21.03.1974 executed by Chinna Subbamma in favor of Jadava Venkata Ramoji was misplaced. If any one has claims objections shall be informed to the below mentioned address within 7 days from the date of issuance of the notice along with undersigned necessary documentary evidence. If no objections are received from public, further action will be taken concluding that the property is free all claims an objections from the public.

SCHEDULE

Vacant site property situated at Kadapa District, Mydukuru Sub District, Mydukuru Mandal, Mydukuru Grama Panchayath, Ward No.11, Residential area in Plot No.19 in the village fields of Mydukuru in S.No. 131/1 pyki an extent of Ac.0.10 cents.

Bounded by: East : Rastha, **West :** Rastha, **North :** Site in plot No.18, **South :** Site in plot No.20.

Yours faithfully,
V.SUNIL KUMAR REDDY
B.Sc.(Comp), L.L.B.,
Advocate, Proddatur.

LOSS OF PASSPORT

I, **BEPARI FEROZ,** S/o BEPARI MAHABOOB HUSSAIN, Residing at H.No. 6/628-C, Arts College Road, Proddatur, YSR District. Loss my Emergency Certificate (Passport) bearing No. W5803308 in July 2025 while shifting to other home. If found kindly contact at the above address.

Mobile No : 9676197963

సమస్యల నెలవు.. సౌకర్యాలు కరవు

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ఏళ్లు గడుస్తున్నా అధ్వాన రహదారులు

నియోజకవర్గ కేంద్రం.. ప్రొద్దుటూరు మండలంలోని పల్లె వీధులు సౌకర్యాలకు నోచుకోవడంలేదు. పట్టణ ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న అనేక వీధులు అధ్వానంగా మారాయి. చాన్నాళ్లుగా లోతట్టు ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు, సీసీ రోడ్లు, కాలువలు లేక ప్రజలకు నరకయాతనపడుతున్నారు. కట్టడాలు లేని చోట్ల రూ.లక్షల్లో సిమెంటు రహదారుల ఏర్పాటుతో మమఅన్పిస్తున్నారు. కానీ 15 ఏళ్లకు పైగా తమ ఇళ్ల ముందు మట్టిదారిపై కనీసం కంకర రోడ్డు, కాలువలు లేక వర్షాలు వస్తే మోకాటి లోతులో మడుగులు, బురదలో వెళ్తున్న చోదకులు, పాదచారులు అదుపుతప్పి కిందపడుతున్నారు. తమ బాధలు పట్టించుకోవాలని గోపవరం, ఇడమడక ప్రాంతాలవాసులు కోరుతున్నారు. ఊరంతా మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. అధ్వానంగా ఉన్న ఈ వీధిలో కరెంటు స్తంభాలు ఏర్పాటు కాని దుస్థితి. దీంతో వెనకవైపు వీధిలోని స్తంభాల నుంచి ఇతరుల ఇళ్ల మీదుగా కరెంటు మీటర్లకు కెబుల్ వైర్లు తీసుకుపోవాలంటే విద్యుదాఘాతంతో భయపడుతున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం వీధి దీపాలు ఉండగా ఇక్కడ మాత్రం అందుకుభిన్నంగా స్తంభాలు, తీగలు లేక రాత్రి వేళల్లో విష పురుగుల నుంచి ప్రాణాలకు ప్రమాదం ఉందంటున్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యల పరిశీలనకు వచ్చిన పాలకులు, అధికారులు చేసింది ఏమీ లేదని స్థానికులు మండిపడుతున్నారు.

రోడ్డు, కాలువ దుస్థితి ఇలా..

నీళ్లు కొనలేకపోతున్నాం



ఏళ్లు గడుస్తున్నా మా వీధిలో కాలువలు, సీసీ రోడ్లు లేవు. వర్షాలు వస్తే కొన్ని రోజులపాటు మడుగులు, చిత్తడితో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుంది. జవకుల నీటిని తాగేందుకు వీలులేక రక్షిత నీటి డబ్బాలకు ఆర్థిక భారంగా ఉంది. అభివృద్ధి పనులు చేయాలి. **-వెంకటలక్షుమ్మ, గోపవరం**

రాత్రిళ్లు భయాందోళన

కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. రాత్రిల్లో ఇళ్లకు వెళ్లాలంటే పాములు, తేళ్ల సంచారంతో భయంగా ఉంది. కరెంటు మీటర్లకు కేబుల్ వైరింగ్ ఇతరుల గృహాలపై తీసుకుపోవాలంటే అసౌకర్యంగా ఉంది. పెళ్లి సంబంధాలకు వస్తున్న వారు తమ వీధిలోని సమస్యలను చూసి శుభ కార్యాలను వద్దంటున్నారు. **-ఉమాదేవి, గోపవరం**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

పంచమ వర్ధంతి

మంచికి మారుపేరు, కపటం లేని వ్యక్తిత్వం, సహనశీలి, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా మీ చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది, మాకు ఆదర్శంగా నిలిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమై 5 సంవత్సరముల కాలం గడిచినను మీ మధుర స్మృతులు మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచే ఉన్నాయి.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయంతో...

భార్య : శీలం వనజాక్షమ్మ

కీ.శే. శీలం కోటిరెడ్డి గారు
ఫౌండర్: సీకో బయోటెక్, కోనసీ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
జననం: 01-07-1958 మరణం: 18-07-2020

కుమారులు – కోడళ్లు
శీలం జయరామిరెడ్డి – కళ్యాణి
శీలం రామసుబ్బారెడ్డి – రూప్సి రాణి
శీలం శివకోటిరెడ్డి (లేట్) – అనిత దుర్గ

మనుమలు, మనుమరాళ్లు : శీలం ఈశ్వర్ ఇందు, శీలం కోటిరెడ్డి, శీలం కార్తీక్ రెడ్డి, శీలం మనీష్ రెడ్డి, శీలం ప్రజ్వల్‌రెడ్డి

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్

నిరసన చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు

కమలాపురం, న్యూస్‌టుడే : విద్యుత్తు ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులరెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం కమలాపురం సెక్షన్ కార్యాలయ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆగస్టు 7న యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు వర్కర్స్, సీఐటీయూ ఆధ్వర్యంలో చలో సౌదా విద్యుత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

సమావేశంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సీకేదిన్నె మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులకు, తల్లిదండ్రులకు గురువారం ఓరియంటేషన్ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి డిప్లొమా కోర్సు వారధిగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు మురళీమోహన్ నాయక్, మురళీకృష్ణ, శశికుమార్, రామ్మోహన్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. కడప : 8008573428, 8688701384 పులివెందుల: 8008573466, 8008573474 కమలాపురం : 8008573475

మ్యాన్‌హోల్‌పై కప్పు ఏర్పాటు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : అనునిత్యం రద్దీగా ఉండే కడప పాతబస్టాండులో దెబ్బతిన్న మ్యాన్‌హోల్‌పై ఎట్టకేలకు నగరపాలక అధికారులు మూతలు ఏర్పాటు చేశారు. 'ఈనాడు'లో ఈ నెల 14న 'సంపుతున్నా.. పట్టించుకోరా' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పాత బస్టాండులో రెండు మ్యాన్‌హోళ్లపై మూతలు ఏర్పాటు చేశారు.

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని పెండ్లిమర్రి ఏపీ కార్యాలయం సమీపంలో చెత్తాచెదారం పేరుకుపోవడంపై ఇటీవల మేమున్నాం మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి సిబ్బందిని పంపించి చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు.

?: కడప అగాడి వీధిలోని నివాసాల వెనుక వైపు ఉన్న కాలువల్లో పూడికలు తీయడం లేదు. **- రఫి, అగాడివీధి**

?: రవీంద్రనగర్‌లోని బుగ్గవంక ప్రహరీ పక్కన షహమిరియా మసీద వద్ద కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయింది. **- కిరణ్**

✓: కాలువలోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేయిస్తాం.

- చంద్రశేఖర్, వైద్యాధికారి, నగరపాలక - న్యూస్‌టుడే, చిన్నచౌకు

అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

✦ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

కమలాపురం, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ రోశన్ సూచించారు. గురువారం కమలాపురంలోని పీవీఎస్ ఆర్‌ఎం జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, విదేశాల నుంచి బహుమతి వచ్చిందని, ఖాతా పనిచేయడం లేదని, ఆధార్ అప్‌డేట్, డెబిట్ కార్డు అప్‌డేట్ చేస్తామని సైబర్ నేరస్థులు ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని మోసం చేస్తున్నారన్నారు. ఎవరికీ కూడా ఓటీపీ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సైబర్ నేరాలపై అవగాహన లేకపోవడంతోనే విద్యార్థులు, మహిళలు మోసపోతున్నారన్నారు. విద్యార్థులు, మహిళలు పరిచయం లేని, సామాజిక మాధ్యమాలలో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. సైబర్ నేరస్థుల చేతిలో మోసపోతే మొదటి గంటలోనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. 1930, 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే సొమ్ము రికవరీకి అవకాశం ఉంటుందన్నారు. ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ.. వాట్సప్‌కు వచ్చే ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయొద్దని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ రోశన్, చిత్రంలో ఎస్సై విద్యాసాగర్, కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి

హాజరైన విద్యార్థులు

అప్రమత్తంగా ఉంటాను

సైబర్ నేరాలకి గురైతే ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలిసేది కాదు. పోలీసు అధికారులు 1930, 112 నంబర్లకు ఫోన్ చేయాలని వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని స్నేహితులకు చెబుతాను. ఓటీపీ బయటివారికి తెలియకుండా జాగ్రత్త పడతాం. సెల్ నెబర్లు, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు ఎవరికీ పంపకూడదని ఈ సదస్సు ద్వారా నాకు అర్థమైంది. **- షాహిరా విద్యార్థిని**

చాలా ఉపయోగకరం

సైబర్ నేరాలపై ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులతో ఎన్నో విషయాలు తెలుసుకున్నా. సైబర్ నేరాలపై అవగాహన లేక మోసాలకు గురవుతున్నారు. ఈ సదస్సులో తెలుసుకున్న విషయాలను మా స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తాను. **- జయశ్రీ, విద్యార్థిని**

బలవంతపు భూసేకరణ అన్యాయం

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : భూ సమస్యలపై ఈ నెల 20న నంద్యాలలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి సూచించారు. గురువారం సీకేదిన్నెలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ పేరుతో చేపడుతున్న బలవంతపు భూసేకరణను ఆపాలన్నారు. రైతుల అనుమతి లేకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా బలవంతంగా భూ సేకరణ చేయడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, మండలాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి సిద్దయ్య పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలకు వినతి

చక్రాయపేట, న్యూస్‌టుడే : పాపఘ్ని నదిని ఆక్రమించి పంటలు సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో పాపఘ్ని నదిని ఆక్రమించుకుని పంటలు సాగు చేస్తుండటంతో నది విస్తీర్ణం తగ్గి కుంటలా కనిపిస్తోందన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు యామయ్య, బద్రీనాథ్, రామాంజనేయులురెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

గండిలో శ్రావణమాస ఉత్సవాలకు ఆహ్వానం

చక్రాయపేట, న్యూస్‌టుడే : గండిక్షేత్రంలో ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శ్రావణమాస ఉత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె తెదేపా మండల పరిశీలకుడు రఘునాథరెడ్డిని గండి ఈవో వెంకటసుబ్బయ్య ఆహ్వానించారు. గురువారం వారిని వేర్వేరుగా కలిసి శ్రావణమాస బుక్‌లెట్ అందజేశారు. ప్రధాన అర్చకులు కేసరి, రాజారమేష్, ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో హుండీ అపహరణ

కమలాపురం, న్యూస్‌టుడే : పందిళ్లపల్లెలోని బోగాదమ్మ తల్లి ఆలయంలో హుండీని బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులు ఆలయ తాళాలు పగులగొట్టి హుండీని పక్కనున్న భవనంలోకి తీసుకెళ్లి కానుకలను దొంగిలించారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

చింతకొమ్మదిన్నె : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. సీకేదిన్నె మండలం మద్దిమడుగు సమీపంలోని రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గువ్వలచెరువు కొత్తరోడ్డుకు చెందిన సాంబశివుడు ద్విచక్రవాహనంపై కడప నగరానికి వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా మద్దిమడుగు వద్ద మినీ లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయనను రిమ్స్‌కు తరలించారు.

కడప, నేరవార్తలు: కడప తాలూకా ఠాణా పరిధిలోని ఊటుకూరు వద్ద ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జూదరుల అరెస్టు

చెన్నూరు, న్యూస్‌టుడే : ఉప్పరపల్లె సమీపంలోని కడప-కర్నూలు జాతీయ రహదారి వద్ద జూదమాడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికుల నుంచి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు.

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలోని నగరిగుట్టలో జూదమాడుతున్న ఆరుగురిని గురువారం అరెస్టు చేసినట్లు పులివెందుల పట్టణ సీఐ చాంద్‌బాషా తెలిపారు. నిందితుల నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతోనే మండలాభివృద్ధి సాధ్యమని ఈవోపీఆర్‌డీ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్య, వైద్యం, ఉపాధి, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, వెలుగు తదితర శాఖల అధికారులు ఆయా శాఖల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్

సిద్దవటం, న్యూస్‌టుడే : భాకరాపేట-ఒంటిమిట్ట మార్గంలో గురువారం రాత్రి ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సిద్దవటం మండలం మాధవరం-1 పరిధి పార్వతీపురంలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కడప-చెన్నై జాతీయ రహదారి పైకి స్థానికులు భారీగా తరలివచ్చారు. కొందరు యువకులు డీజే పాటలకు రహదారిపైనే కేకలు వేస్తూ, నృత్యాలు చేస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అంబులెన్స్‌లకు దారి ఇవ్వకపోవడంతో జాతీయ రహదారిపైనే నిలిచిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రైతుబజారులో కూరగాయల ధరలు



కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతు బజారులో కూరగాయలు కిలో ధరలు **(నిన్నటివి)** బంగాళదుంప- 35, క్యాబేజీ-25, క్యారెట్-60, బీన్స్- 75, బీట్‌రూట్-40, కీర-40, దోస-35, దొండకాయలు -40, ముల్లంగి - 35, అల్లం - 70, కాలీఫ్లవర్ -40, క్యాప్సికం - 60, టమాట - 24, మిరపకాయలు - 58, వంకాయలు - 25, బెండకాయలు - 25, బీర - 40, కాకర - 40, మట్టిక్కాయ - 40, చిక్కుడు- 60, అలసందకాయలు - 40, అనపకాయలు - 60, ఉల్లిపాయలు - 25, మునగకాయలు - 50

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రోడ్డు బాగు చేయండి సారూ..!

కడప శివారు అలంఖాన్‌పల్లెలోని రెండో వీధి చివరలో ఉన్న సిమెంటు రోడ్డు ధ్వంసమైంది. చాలా కాలంగా రోడ్డు ఇలాగే ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఈ మార్గంలో వెళ్లేందుకు పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కడప (నేరవార్తలు)

పేరు మారినా మార్పు లేదు

కూటమి ప్రభుత్వం ఇటీవల వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఇప్పటి వరకు చాలా ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై వైఎస్సార్ జిల్లా అనే పేరుంది. కడప డీఎస్పీ కార్యాలయానికి వైఎస్సార్ జిల్లా అని అలానే ఉంచారు. అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై వైఎస్సార్ కడప జిల్లా అని మార్పులు చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే: కడప(చిన్నచౌకు)**

దాతల స్థలం.. అక్రమార్కులకు వరం

కొండపేటలో ప్రాథమిక పాఠశాల

కొండపేట(చెన్నూరు), న్యూస్‌టుడే : పాఠశాల కోసం ఓ దాత దానం చేసిన స్థలాన్ని కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ల కిందట కొండపేట గ్రామంలోని సర్వే నంబరు 185-6లో కుప్పిరెడ్డి ఎర్రసుబ్బయ్య, ఖాదర్‌వల్లీ తమకు చెందిన 12.5 సెంట్ల స్థలాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. కొంత స్థలంలో పాఠశాలను ఏర్పాటు చేసి తరగతి గదులు నిర్వహిస్తున్నారు. ఇందులో కొంత స్థలం తమదంటూ అక్రమార్కులు అడ్డుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు దస్త్రాలు పరిశీలించి, అది పాఠశాలకు చెందిన స్థలంగా గుర్తించి న్యాయం చేయాలని గ్రామస్థులు ఇటీవల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత ఆదేశించినా ఫలితం లేకుండా పోతోంది. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల స్థలాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

'వేంపల్లె అల్లర్ల కుట్ర వైకాపా పనే'

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె పోలీసుస్టేషన్ వద్ద ఈ నెల 7న జరిగిన అల్లర్ల కుట్ర వైకాపా వారిదేనని తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆరోపించారు. మాజీ సీఎం జగన్ పులివెందులలో ఉన్న రోజే ఆయన మెప్పుకోసం వైకాపా నాయకులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేశారని ధ్వజమెత్తారు. గురువారం ఆయన వేంపల్లె పంచాయతీ పరిధిలోని పక్కీరుపల్లెలో పర్యటించారు. అక్కడ కేసులు ఉండి పోలీసుల భయంతో పారిపోయిన వారి కుటుంబాల మహిళలతో మాట్లాడారు. అమాయకులకు రక్షణ కల్పిస్తామన్నారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నేత ఖాద్రితో కలిసి విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం జగన్ అదే రోజు పులివెందులకు వచ్చారని, ఆయన వస్తే రాజకీయం చేయడం నానుడేనన్నారు. బాలికను చంపేశారని వైకాపా వారే ప్రచారం చేసి పోలీసుస్టేషన్ వద్దకు వందలాది మంది యువకులు చేరేలా చేశారన్నారు. ఈ వ్యవహారంలో వైకాపా ప్రజాప్రతినిధులైన ఇరువురు జడ్పీటీసీ సభ్యులు అక్కడే ఉన్నారని, వారి సమక్షంలో పోలీసుస్టేషన్‌పై దాడి జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయన్న విషయంలో మతాలను రెచ్చగొట్టి స్టేషన్‌పై దాడులు చేయించి కేసుల్లో ఇరికించారన్నారు. తెదేపా పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, నాయకులు నామా వేమకుమార్, డక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు నాగసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏపీ ట్రాన్స్‌కో (శంకరాపురం) సీఈ కార్యాలయ ఆవరణలో చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు కృపాకర్, మల్లికార్జున, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : సమష్టి కృషితోనే క్షయ నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురువారం కడప నగరంలోని తన కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజుతో కలిసి క్షయ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాల గోడపత్రాలు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షయపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ముందస్తు పరీక్షలు చేయించుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. అనంతరం కడపలోని తన నివాసంలో ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోయా విత్తనాల పంపిణీ

సింహాద్రిపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వం మంజూరు చేసిన నాణ్యమైన సోయా విత్తనాలను గురువారం ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి రైతులకు అందించారు. మండలంలోని సుంకేసుల ఆర్ఎస్‌కే, లోమడ, రావులకోలను, సుంకేసుల గ్రామాలకు చెందిన పలువురు రైతులకు సోయా విత్తనాలను ఉచితంగా అందించారు.

PASSPORT LOST

I, Sanapureddy Mounika Reddy, D/o Venkata Sivareddy, Residing at D.No. 4/136, Pakkirpalli, Kadapa City, YSR Kadapa District, A.P. have lost my Indian Passport bearing No. S6253702, issued on 06-09-2018 by the Passport Office, while going to a xerox centre near District Court Complex, Kadapa on 16-07-2025. If found kindly return it.

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : తెదేపాతోనే సామాజిక న్యాయం లభిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురువారం కడప నగరంలోని వైఎస్సార్ కాలనీలో పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చర్యలు చేపట్టారన్నారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ.. వైఎస్సార్ కాలనీలోని స్థలాలను వైకాపా నాయకులు కబ్జా చేశారన్నారు. ఇలాంటి వాటిని ఎదుర్కోవాలంటే ఇక్కడ తెదేపా జెండా ఎగరాలన్నారు.

కమలాపురం : ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. గురువారం వల్లూరు మండలం మిట్టపల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా పులివెందుల నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి పేర్కొన్నారు. వేంపల్లె పట్టణంలోని శ్రీరాంనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా, లేదా అని ఆరా తీశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.



తెదేపాలో చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి, తదితరులు

వేంపల్లెలో మహిళకు కరపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

అప్రకటిత విద్యుత్తు కోతలు.. అవస్థల్లో రైతులు



పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వేముల, న్యూస్‌టుడే : పులివెందుల నియోజకవర్గంలోని పలు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో అప్రకటిత విద్యుత్తు కోతలతో రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రేక్‌డౌన్‌తో విద్యుత్తు సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. రోజుకు నాలుగు నుంచి అయిదుసార్లు విడతల వారీగా సరఫరా నిలిపేస్తున్నారు. ఏడాదిగా ఇదే పరిస్థితి నెలకొంది. పంటలకు నీటి తడులు అందించేందుకు వెళ్లే రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. వ్యవసాయ బోరుబావులకు ప్రభుత్వం తొమ్మిది గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నా ఒక్క వేముల గ్రామంలో అందుకు విరుద్ధంగా ఉంది. సరఫరా ఎప్పుడు ఆగిపోతుందో తెలియని దుస్థితి నెలకొంది. సమస్య శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లైన్లు సక్రమంగా లేకపోవడం కూడా సమస్యగా మారింది. ఉపకేంద్రం నుంచి దూర ప్రాంతానికి లైన్లు ఉండడంతో తరచూ ట్రిప్ అవుతోంది. బోరుబావులకు సమీపంలో ఉపకేంద్రాలున్నా వేముల ఉపకేంద్రం నుంచే కనెక్షన్లు ఇచ్చారు. దీంతో ఏదో ఒక ప్రాంతంలో తరచూ లైన్లు మరమ్మతులకు గురవుతున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో పాటు ఎందుకు బ్రేక్‌డౌన్ అవుతోందో అధికారులు గుర్తించలేకపోతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఆందోళన చేయాల్సి వస్తుందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఉపముఖ్యమంత్రి చిత్రం లేకపోవడంపై నిరసన

వేంపల్లె, న్యూస్‌టుడే : గండిక్షేత్రంలో నిర్వహించే శ్రావణమాస ఉత్సవాల ఆహ్వానపత్రికలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఫొటో లేకపోవడంపై గురువారం జనసేన పార్టీ నాయకులు గండిలో నిరసన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జి హరీష్ మాట్లాడుతూ.. ఉత్సవాల ఆహ్వానపత్రికలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఫొటో లేదని, దీంతో తమ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ విషయమై తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు ఇడుపులపాయ జయచంద్రా, శ్యామ్, మల్లికార్జున, కొండాలపల్లె ఉదయ్, సాయి, దేవ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక వినియోగించకూడదని హెచ్చరిక

లింగాల, న్యూస్‌టుడే : పార్నపల్లె దళితవాడ శ్మశానవాటిక సర్వే నెంబరు 5ఏ 1ఏలో 1.83 ఎకరాల విస్తీర్ణం గల భూమి తనదని గ్రామానికి చెందిన సంటోళ్ల రామయ్య హైకోర్టుకు వెళ్లారని, విచారణ పరిధిలో ఉన్నందున తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించకూడదని తహసీల్దార్ ఈశ్వరయ్య గురువారం తెలిపారు. పోలీసు, రెవెన్యూ సంయుక్త ఆధ్వర్యంలో శ్మశాన వాటికలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు.

రెండో విడతలో 60 మందికి ప్రవేశాలు

విద్యార్థి సనత్‌కుమార్‌కు ప్రవేశపత్రం అందిస్తున్న ఏవో రవికుమార్

వేంపల్లె, న్యూస్‌టుడే : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో రెండో విడతగా గురువారం నిర్వహించిన ప్రవేశాల్లో 60మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. పరిపాలనా అధికారి రవికుమార్ నేతృత్వంలో ప్రవేశాల ప్రక్రియ నిర్వహించారు. సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగులు, స్పోర్ట్స్, గైడ్స్, సైనికోద్యోగుల పిల్లల కోటా కింద ఎంపికైన విద్యార్థులు ప్రవేశాలకు హాజరయ్యారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము డి.నెం.9/3-ఎ3, ఆంధ్రాబ్యాంక్ మిద్దెపైన,మెయిన్‌రోడ్డు, పులివెందుల- 516390, కడప జిల్లా

స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3 తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించ వలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్ఎఫ్ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, గౌరవనీయ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను తేది. 16.07.2025న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) డి.భవ్య భర్త వై.యస్. గణేష్‌రెడ్డి, డి.నెం.4-2-122, మాధురి ఐస్ ఫ్యాక్టరీ, పులివెందుల, కడప జిల్లా - 516390
2) వై.యస్.గణేష్‌రెడ్డి భార్య డి.భవ్య, అక్కాయపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా - 530016
3) కె.సాయిప్రదీప్‌కుమార్ రెడ్డి తండ్రి కె.చెన్నక్రిష్ణారెడ్డి, డి.నెం.2-45-ఎ, తాతిరెడ్డిపల్లి, పులివెందుల, కడప జిల్లా - 516396

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.51,20,702/- (యాభై ఒక్క లక్షల ఇరవై వేల ఏడు వందల రెండు రూపాయలు మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : PLDVLTF2308280004
డిమాండ్ నోటీసు తేది: 28.10.2024

స్థిరాస్తుల వివరములు:-
వైయస్‌ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, పులివెందుల సబ్ జిల్లా భాకరాపురం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.5/2, ప్లాటు నెం.57 & 58 భాగంలో స్థలం యొక్క విస్తీర్ణం 500 చ.గ.లు. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.56 మరియు 55, పడమర: 30అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.58 పార్ట్ దక్షిణం: 30అ. వెడల్పు గల రోడ్డు, ఈ హద్దుల మధ్య స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.288మీ. ఉత్తరం నుండి దక్షిణం: 75అ. లేదా 22.860మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 500 చ.గ.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పులివెందుల
తేది: 16.07.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్